
రామాయణం

సీతారామాంజనేయ సంవాదము



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్
www.freegurukul.org

సదాశివ సమారంభాం


గురు దక్షిణామూర్తి


గురు వేదవ్యాస మహర్షి



గురు శుక మహర్షి


గురు నారద మహర్షి


గురు వాల్మీకి మహర్షి


గురు శ్రీకృష్ణ

శంకరాచార్య మధ్యమాం


గురు దత్తాత్రేయ


గురు బాబాజి


గురు గౌతమ బుద్ధ


గురు ఆదిశంకరాచార్య


గురు రామానుజాచార్యులు


గురు జ్ఞానేశ్వర్


గురు రవిదాస్


గురు కబీర్ దాస్


గురు చైతన్య మహా ప్రభువు



గురు నానక్


గురు రాఘవేంద్ర స్వామి


గురు వీరబ్రహ్మేంద్ర స్వామి


యోగి వేమన

అస్మదాచార్య పర్యంతాం


గురు త్రైలింగ స్వామి


గురు లాహిరి మహాశయ


గురు రామకృష్ణ పరమహంస


అమ్మ శారదా దేవి


గురు వివేకానంద


గురు సాయిబాబా


గురు అరబిందో


గురు రమణ మహర్షి


గురు యోగానంద


గురు భక్తివేదాంత ప్రభుపాద


గురు మళయాళ స్వామి


గురు విద్యాప్రకాశానందగిరి


గురు చంద్రశేఖర పరమాచార్య

వందే గురుపరంపరాం..





Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని భారత ప్రభుత్వపు వెబ్ సైట్(డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా) నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్చంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్థం ఉచితంగా eBook రూపంలో భారత ప్రభుత్వపు డిజిటల్ లైబ్రరీ సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org Mobile App: Free Gurukul email: support@freegurukul.org
Facebook: www.facebook.com/freegurukul Help Line / WhatsApp: 904 202 0123

" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.




రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని జళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజూ పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014



సీతా రామాంజనేయసంవాదము.



వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్

All Rights Reserved.

శ్రీ రస్తు

విషయసూచిక

విషయము.	పుట.
పీఠిక.	
ఇష్టదేవతాస్తోత్రము	1
వ్యాఖ్యాతృకృతస్తుతి	1
సంస్కృతకవిస్తోత్రము	11
సుకవివర్ణనము	12
ఆంధ్రకవినుతి	14
కుకవినిందనము	14
కృతికర్తృభాగ్యప్రశంస	21
గురుపరంపరాభివర్ణనము	23
షడధ్వములనివరణము	30
చతుష్షష్టికలావివరణము	33
చతుర్దశవిద్యలు	34
అజ్ఞానభూమికావివరణము	37
మహాత్యాగిలక్షణము	38
జ్ఞానభూమికావివరణము	39
ప్రథమాశ్వాసము.	
కథాప్రారంభము	42
కైలాసపర్వతవర్ణనము	42
బ్రహ్మపరమైనయర్థము	43
ప్రమాణవివరణము	59
చతుర్విధశుశ్రూషావివరణము	59
షట్ఛాస్త్రములు	60
అష్టాదశపురాణములు	60
షడ్విధసమాధులవివరణములు	60
పంచమహాపాపములవివరణము	62
త్రివిధపాకవివరణము	62
శ్రీరామనామార్థము శివుండు పార్వతికిఁ దెలుపుట	64
శ్రీరామనామప్రభావము	67
శ్రీరామనామమంత్రాధికారివివరణము	73
అష్టభోగములవివరణము	76
శ్రీరామనామమంత్రోపాసనాఫలము	77
అన్వీక్షక్యాదిచతుర్విద్యావివరణము	79
పంచక్లేశవివరణము	81
అష్టపాశవివరణము	,,
అష్టకష్టములవివరణము	,,
పార్వతీసంశయ వివరణము	85
రామాయణకథాసంగ్రహము	86
శ్రీరామపట్టాభిషేకము	88
సీత హనుమంతునకుఁ దారకయోగంబు బోధించుట	93
అభ్యాసాదియోగనిర్ణయము	105
అహింసాలక్షణము	111
సత్యలక్షణము	112
అస్తేయలక్షణము	,,
బ్రహ్మచర్యలక్షణము	,,
అపరిగ్రహలక్షణము	113
శౌచలక్షణము	113
త్రివిధతపోలక్షణము	,,
సంతోషలక్షణము	114
స్వాధ్యాయలక్షణము	,,

విషయము.	పుట.
ఈశ్వరప్రణిధానలక్షణము	115
యోగాసనములలక్షణము, వీరాసనము	115
స్వస్తికాసనము	116
పద్మాసనము	,,
మతాంతరపద్మాసనము	,,
యోగాసనము	117
కూర్మాసనము	,,
ఉత్తానకూర్మాసనము	,,
భద్రాసనము	118
సిద్ధాసనము	,,
మతాంతరసిద్ధాసనము	,,
సింహాసనము	119
కుక్కుటాసనము	,,
గోముఖాసనము	,,
ధనురాసనము	,,
మయూరాసనము	120
కపాలాసనము	,,
ముక్తాసనము	121
టిట్టిభాసనము	,,
పశ్చిమతానాసనము	,,
పూర్వతానాసనము	,,
ఆర్ధకాసనము	,,
కామదహనాసనము	122
ప్రాణాయామలక్షణము	,,
బంధత్రయవివరణము	123
సమాధిలక్షణము	124
ప్రత్యాహారలక్షణము	125
ధ్యానలక్షణము	,,
ధారణాలక్షణము	126
అష్టైశ్వర్యములవివరణము	127
యోగాభ్యాసఫలనిరూపణము	133
యోగాభ్యాసులకు ముఖ్యము లగునాహారాదినియమములు	134

విషయము	పుట.
యోగమతలక్షణము	135
పంచముద్రాలక్షణము	138
సూర్యచంద్రమండలకళానిర్ణయము	142
చిత్కళాసాక్షాత్కారము	162
జ్ఞానసూర్యోదయవర్ణనము	168
మానసికస్నానవిధి	171
జ్ఞానచంద్రోదయవర్ణనము	174
ముక్తికాంతాసమాగమము	176
మహాభోగిలక్షణము	179
హంసతత్త్వోపదేశము	193
శరీరగతములగు నిడాపింగళాదుల వివేచనము	195
నాదబిందుకళావివరణము	207
హంసశబ్దార్థవిచారము	211
అష్టదళపద్మమున హంస తిరుగునప్పుడు గలిగెడుగుణవిశేషములవివరణము	213
హంసాదిలయస్థానసూచనము	217
రేచక పూరక కుంభకముల వివరణము	219
షట్కమలములనిర్ణయము	221
హంసస్థానసూచనము	225
బిందునాదకళాప్రకారాంతరసూచనము	228
ఆమనస్కనిరూపణము	230
అధికారితారతమ్యమున యోగసిద్ధి యగుటకుఁ గాలనిర్ణయముఁ దెలుపుట	233

ద్వితీయాశ్వాసము.

పరబ్రహ్మస్వరూపనిర్ణయము	241
భావాభావపదార్థనిర్ణయము	250
మాయాస్వరూపనిర్ణయము	258
ఈశ్వరవిచారఘట్టము	270
విశ్వమునకు నుపాదాననిమిత్తకారణములు	275
జీవనిర్ణయము	277

విషయము.	పుట.
సూక్ష్మశరీరసృష్టిప్రకారము	282
సూక్ష్మశరీరపంచీకరణచక్రము	288
జీవసూక్ష్మదేహతత్త్వాదులే యీశ్వర సూక్ష్మదేహతత్త్వములు	289
స్థూలశరీరపంచీకరణచక్రము	291
జీవస్థూలదేహతత్త్వాధిదేవతలే యీశ్వర స్థూలదేహతత్త్వములు	291
బ్రహ్మప్రణవ చక్రము.	292
స్థూలశరీరనిర్ణయము	296
సూక్ష్మశరీరనిర్ణయము	298
ఈశ్వరశరీరవివేచనము	300
జీవేశ్వరైక్యవిచారఘట్టము	309
ఆప్తపురుషులవివరణము	312
తత్త్వమసి యనుసామవేదమహావాక్యార్థ నిర్ణయము	317
జీవబ్రహ్మైక్యవిచారము	322
ఓంకారస్వరూపనిరూపణము	326
పంచకోశములవివేచనము	332
పంచకోశాదిక మనాత్మ యని నిరూపించుట	333
దృగ్దృశ్యవివేకము	357
సాక్షిత్వమననము	385
భగవద్గీత	392
ఆరూఢునిలక్షణము	401
ఆరురుక్షునిలక్షణము	418
తత్తోపదేశార్హ్మండగునారురుక్షుని లక్షణము	,,
సాధకునిలక్షణము	420
సద్రూపలక్షణము	429
పంచప్రళయములవివరణము	435
చిద్రూపలక్షణము	442

విషయము.	పుట
ఆనందలక్షణము	446
అఖండలక్షణము	449

తృతీయాశ్వాసము.

ఆంజనేయుఁడు శ్రీరామునిఁ బ్రస్తుతించు దండకము	461
శ్రీరాముఁడాంజనేయుని కమనస్కయోగంబు దెలుపుట	494
సమాధియందు మనస్సు కలదా లేదా యని ప్రశ్నవేయుట	518
సమాధియందు మనస్సుకలిగినను తద్వికారంబు లంటవనుట	523
అమానిత్వాదివివరణము	546
గుణాతీతలక్షణములవివరణము	547
సర్వము బ్రహ్మమనువానివర్తనము	550
బ్రహ్మవిద్బ్రహ్మవిద్వర బ్రహ్మవిద్వరీయ బ్రహ్మవిద్వరిష్ఠులలక్షణము	562
వైరాగ్యబోధోపరతుల తారతమ్యకారణ రూప కార్యాచారప్రకారము	567
వైరాగ్యశబ్దార్థవిమర్శనము	572
బోధశబ్దార్థవివరణము	578
గురువేపరబ్రహ్మమనిబోధించుట	579
గురుశుశ్రూష ముఖ్యంబని చెప్పుట	,,
మహావాక్యార్థవివరణము	581
స్థితప్రజ్ఞునిలక్షణము	589
పంచదశయోగాంగములవిభాగము	598
చిత్తలయము గలపురుషునిలక్షణము	614
వైరాగ్యబోధోపరతులు గలయోగి లక్షణము	617
జీవన్ముక్తునిలక్షణము	627
ఆంజనేయుఁడు శ్రీరామునిఁ బ్రస్తుతించుట	638

నిఘంటువులు

చావిళ్లనిఘంటువు (అ-ఔ వఱకు) 1-వ సంపుటము	...	10	0
డిటో (క-ఞ వఱకు) 2-వ సంపుటము	...	12	0
డిటో (ట-క్ష వఱకు) 3-వ సంపుటము		అచ్చు	
శ్రీవేంకటేశాంధ్రము, పద్యకావ్యము	...	0	6
బాలచంద్రోదయము	...	1	0
షడ్భాషామంజరి, (ఆరుభాషల ఒకేబ్యులరి)	...	2	8
తెలుగుసామెతలు with English Translation by Captain Carr	...	2	0
శబ్దార్థచంద్రిక, శ్రీమహాకాళి సుబ్బారాయకృత ఆంధ్రనిఘంటువు		10	0
Sankaranarayana's English Telugu Dictionary, శంకరనారాయణగారినిఘంటువు (ఇంగ్లీషుపదములకు తెనుఁగు అర్థముగలది)	...	15	0
,, (తెనుఁగుపదములకు ఇంగ్లీషు అర్థముగలది)		12	0
English-Telugu Pocket Dictionary ఇంగ్లీషు-తెనుఁగు పాకెట్టు డిక్షనరి	...	5	0
Translation Guide[English to Telugu & Vice Versa]		2	8
సంస్కృతాంధ్రనిఘంటువు	...	5	0
త్రికాండశేషము, సటీక	...	1	12
విశ్వకోశము, (విశ్వనిఘంటువు) సటీక	...	2	8
మేదినీకోశము ,,	...	4	0
హారావళి, ఏకాక్షరీకోశము ,,	...	1	0
అమరము, ప్రథమకాండము మూలము పెద్దచ్చు	...	0	4
,, ,, టీక	...	0	10
ఆంధ్రనామసంగ్రహము, మూలము	...	0	3
,, టీకతో	...	0	10
అమరము 3 కాండలు, మూలము	...	1	0
ధనంజయనిఘంటువు	...	1	4

వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్,
పోస్టుబాక్సు 1372, మద్రాసు. 1.

శ్రీహయగ్రీవాయ నమః

శ్రీసీతారామాంజనేయసంవాదము

టీకాతాత్పర్యవిశేషార్థము

పీఠిక

ఇష్టదేవతాస్తోత్రము

అవతారిక. పరశురామపంతుల లింగమూర్తి గురుమూర్తి యను గ్రంథకర్త శిష్టులయాచారము ననుసరించి మంగళము నాచరించుచు గ్రంథార్థమును గూడ సూచించుచున్నాడు —

శా. శ్రీమద్దివ్యనిజాంఘ్రిపద్మములు సంసేవించుచుక్ భక్తిచే
ధీమంతుం డగునాంజనేయుని నసద్దేహేంద్రియాతీతచి
ద్ధామానందుఁడ వీవ నే నని కృప నొ్బధించు శ్రీజానకీ
రామబ్రహ్మము నంతరంగమున నారాధింతు నశ్రాంతమున్. 1

వ్యాఖ్యాతృకృతస్తుతి

శా. శ్రీలోకేశుఁ డెవండు సర్వమునఁ దాఁ జెల్వొందియున్ సర్వమున్
ఆలోకించుట నన్యఁ డయ్యును సమస్తాధారతన్ సర్వమై
లీలన్ వెల్గు విచారదృష్టి నసయన్ లే దన్య మెవ్వానికిన్
జాలం గొల్చెద నయ్యనాదిసిధను న్నచ్చిత్ప్రమోదాత్మునిన్.

ఉ. సుందరమానవున్ ప్రథితసుప్రతనున్ పరదేశమంత్రికిన్
నందనుఁడన్ రమేశకరుణాపరిలబ్ధకవిత్వశక్తిని
స్పందుఁడ రామదాసబుధపౌత్రుఁడ వెన్నెలకంటివంశ్యుఁడన్
సుందరరామనామకుఁడ సూరిజనైకవిధేయచిత్తుఁడన్.

తే. శంకరాచార్యపదముల సాఁగి మ్రొక్కి
యస్మదీయగురుశ్రేణి నభినుతించి
యెసఁగ వివరింతు శ్రీరామహృదయ మేను
ఘనులకరుణచె విన్నంత గనినయంత.

చ. అనిశము పామునఁజేరి విషమై చెడుపాలుపబోలె సద్గుణం
బును గుణహీనుఁ జేరి చెడుఁ బొల్పుగఁ దోయపుబిందువైన శు
క్తినిఁ బడి ముక్య మైనగతిఁ గిల్బిషహీనునిఁ జేరి దోషమై
నను మహనీయమై తగుఁ గనక జగతీస్థలి నిట్టితత్వమున్.

క. కని నిశ్చయించి సాహస,ముకు బూనితి నప్రబుద్ధముగ్ధాత్ముఁడ న
య్యును నివి యార్యుల యాదృతిఁ, గని వర్ధిలు నాపయోధిగగనార్కముగాన్.

టీక. శ్రీమ...ములు-శ్రీమత్ = శోభాయుక్తములైన, దివ్య = శ్రేష్ఠములైన (లేక, అతీతీక్షములైన,) నిజ = తన, అంఘ్రిపద్మములు = పాదకమలములను (ఇచ్చట ద్వితీయార్థమునందు ప్రథమ), భక్తిచేత=అపరోక్షజ్ఞానమునకు సాధనమగు అనన్య భక్తిచే [బాహ్యభక్తి, అనన్యభక్తి, ఏకాంతభక్తి అని భక్తి మూఁడు విధములు. అందు బాహ్యభక్తి పరోక్షజ్ఞానమును (అనఁగా: తనకంటె నధికుఁడగుపరమేశ్వరుఁడు ఒకడున్నాఁడనుజ్ఞానమును) కలిగించును. అనన్యభక్తి అపరోక్షజ్ఞానమును (అనఁగా: తనకును ఈశ్వరునకును భేదము లేదనుజ్ఞానమును) కలుగఁజేయఁగలదు. ఏకాంతభక్తి పరమానందానుభవమును గలిగించును], సంసేవించుచుక, ధీమంతుండు=వివేకముగలవాఁడు (పరబ్రహ్మము నిత్యమనియు ప్రపంచ మనిత్యమనియు జ్ఞానము గలవాఁడు), అగునాంజనేయునిక = ఐనహనుమంతుని, అస...డవు-అసత్ = లేని (అసత్యమైన), దేహ= (స్థూలము సూక్ష్మము కారణము మహాకారణము అను) దేహములను, ఇంద్రియ = ఇంద్రియములను, అతీత=అతిక్రమించిన (దేహేంద్రియాదులకంటె వేఱైన), సత్ = సత్యస్వరూపుఁడవును, చిత్ = జ్ఞానస్వరూపుఁడవును, భూమానందుఁడవు = పరమానంద స్వరూపుఁడవును అగు, ఈవ=నీవే, నేను (జీవుఁడే బ్రహ్మమనుట), అని, కృపక = పరమానుగ్రహముచే, బోధించు = తెలిసికొనునట్లుచేయు, శ్రీ...బ్రహ్మక-శ్రీ=అష్టైశ్వర్యయుక్తమగు, జానకీరామబ్రహ్మక = సీతాసహితరామబ్రహ్మమును (ఇచ్చట సీతను మాయఁగాను, రాముని పరబ్రహ్మముఁగాను జెప్పియున్నాఁడు), అంతరంగమునక = మనసునందు, అశ్రాంతమక =సర్వకాలములయందును, ఆరాధింతుక = సేవింతును (ధ్యానింతు ననుట).

తాత్పర్యము. అనన్యభక్తిచే దనపాదముల నెప్పుడును సేవించుచుఁ దత్పభావమువలన దృఢమగు వివేకవైరాగ్యములు గలిగి యుత్తమాధికారియై యున్న హనుమంతునకు "తత్త్వమసి" = "ఆబ్రహ్మమే నీవు" అను మహావాక్యమునొక్క యర్థమును గరుణవెలయ నుపదేశించు సాసీతారామబ్రహ్మమును సర్వకాలములయందును ధ్యానించెదను.

అవ. ఇట్లు తన యిష్టదైవ మగు శ్రీరాముని పరబ్రహ్మరూపునిఁగా వర్ణించి యీ పద్యమున సీతాదేవిని మూలప్రకృతిరూపముతో నభివర్ణించుచున్నాఁడు.—

సీ. తనరజోగుణముచేఁ దనరంగ నేదేవి
గల్పించు నఖిలలోకములనెల్లఁ
దనసత్త్వగుణముచే నొసరంగ నేలోమ్మ
పోషించు నీసర్వభూతములను
దనతమోగుణముచేఁ దగ నేవధూమణి
జగములనెల్ల సంక్షయముఁజేయుఁ
బాశుద్ధసత్త్వప్రధానయై యేరామ
రామాంకమున నజస్రము వసించు

తే. నట్టిభువనైకమాత దయాసమేత, సద్గుణవ్రాత నిర్మలస్వాంతపూత
భక్తజనమానసోద్యానపారిజాత,సీత కరుణించి నన్నురక్షించుఁగాత.

టీ. ఏదేవి = మూలప్రకృతియగు నేసీతాదేవి, తనరజోగుణముచేఁ = తనకుఁగల రజోగుణముచేత, తనరంగఁ =ఒప్పునట్లుగా, అఖిలలోకములనెల్లఁ =నానావిధము లగు భేదములుగల యీబ్రహ్మాండములనెల్లను, కల్పించుఁ = సృష్టించునో (ఇచ్చట కల్పించు ననుటచే వాస్తవముగ నీప్రపంచము బ్రహ్మమునకంటె వేఱు కాకున్నను వేఱుగానున్నట్లు తోఁపఁజేయుచున్నది యని భావము.); ఏలోమ్మ = ఏస్త్రీ, తనసత్త్వగుణముచేఁ = తనకుగల సత్త్వగుణముచేత (శుద్ధసత్త్వమనియు, మలినసత్త్వమనియు సత్త్వగుణము రెండువిధములు: అందు రజస్తమోగుణములతోఁ గొంచె మైనను సంబంధపడనిది శుద్ధసత్త్వము; అట్లుకానిది మలినసత్త్వము. ప్రకృతమున నమలినసత్త్వమును గూర్చియే చెప్పఁబడియున్నది యని తెలిసికొనవలయును.), ఒనరంగఁ = ఒప్పునట్లుగా, ఈసర్వభూతములను, పోషించుఁ, ఏవధూమణి=ఏనారీరత్నము, తనతమోగుణముచేఁ = తనకుఁగల తమోగుణముచేత, తగఁ = ఒప్పునట్లుగా, జగములనెల్లఁ = లోకముల నంతయు, సంక్షయముఁ చేయుఁ =నశింపఁజేయునో,ఏరామ=ఏయువతి, తాఁ = తాను, శుద్ధసత్త్వప్రధాన+ఐ, = శుద్ధసత్త్వమే ప్రధానముగాఁ గలదియై (శుద్ధసత్త్వస్వరూపిణి యై యనుట.), రామాంకమునఁ = పరబ్రహ్మస్వరూపుఁడగు శ్రీరామునితొడపైఁ, అజస్రముఁ = సర్వకాలములయందును, వసించుఁ = నివసించునో (మాయాశక్తి పరబ్రహ్మమునకు నిత్యానపాయిని. అనఁగా: అగ్నియందున్న యుష్ణశక్తియునుం బోలె నెప్పుడును పరబ్రహ్మమును విడువకుండునది యని భావము.) అట్టిభువనైకమాత= ఆలోకజననియు, దయాసమేత = దయగలదియు, సద్గుణవ్రాత = శ్రేష్ఠము లగుగుణసమూ

హమ్ములు గలదియు, నిర్మలస్వాంత = పవిత్ర మగుహృదయము గలదియు, పూత=నిర్మ
కారస్వరూపము గలదియు బ్రహ్మము మాయము నొక్కటియే కావున నిట్లు చెప్ప
బడెను.) భక్త...పారిజాత-భక్తజన = భక్తజనులయొక్క, మానస = మనస్సులనియెడు
ఉద్యాన = ఉద్యానవనమునందు, పారిజాత = పారిజాతవృక్షమువంటిదియు (తన
ధ్యానించినవారికి కోరినకోర్కెల నొసంగునది యనుట), అగు, సీత, నన్నుక, కర
ణించి = దయఁజూచి, రక్షించుక కాతక = రక్షించుటకొరకై! (ఆపదలనుండి నొ
గించుట కొరకు.)

తా. గుణసామ్యము (సత్త్వరజస్తమోగుణములు ఎక్కువతక్కువలు లేక
సమానములుగా నుండుట.) స్వరూపముగా గలది యగుచుండు నవరతస్సత్త్వ
గుణములచేతనమున సృష్టిస్థితిసంహారములను జేయుచు శుద్ధసత్త్వస్వరూపముతో
బరబ్రహ్మమునందు భేదముగా నిలిచియుండు నాదికజనని మూలప్రకృతి (మూల
ప్రకృతి యగు సీతాదేవి) కోరినకోర్కెల నొసంగి నన్ను రక్షించుట కొరకై (ఓం కా
రమునందు అకార ఉకార మకారము లను మూడువర్ణములు కలవు. ఇవి మూడును
క్రమముగ సత్త్వరజస్తమోగుణము లనియు, మకారము పైనున్న యర్ధమాత్ర గుణ
సామ్యస్థితి యనియు, ఇవియన్నియుఁ గలిసి యేర్పడిన "ఓమ్" అను అక్షరము ప్రకృతి
యనియు, ఆ యక్షరముయొక్కయర్థము పరబ్రహ్మమనియు నుపాసింపవలయును అని
చెప్పఁబడి యున్నది. దీనిచేఁ బ్రకృతికిని బ్రహ్మమునకును గలసంబంధమును బాలసు
లూహింతురు గాక.)

అవ. ఇట్లు ప్రకృతిపురుషుల వినుతించి, బ్రహ్మ విష్ణు రుద్ర లనుపేళ్లతో
సత్త్వరజస్తమోగుణములు ఉపాధులు (ఆవరణములు)గాఁ గలిగి విలసిల్లుపరమాత్మ ప్రతి
బింబముల వినుతించుచున్నాఁడు.—

సీ. తతశుద్ధసత్త్వప్రధానవిగ్రహుల నిమ్ముల రజస్సత్త్వతమోగుణకుల
స్వసుధర్మ శృంగార వైరాగ్యవేషుల విశ్వోద్భవస్థితివిలయకరులఁ
దప్తకాంచన నీరధర చంద్రవర్ణుల శుభకమండలుచక్రశూలధరుల
ఘనసత్య వైకుంఠ కైలాసవాసుల వరహంసఖగవృషవాహనులను

తే. షడ్గుణైశ్వర్యయుక్తుల భాషావధూప్ర
సన్నమంగళదేవతాసర్వమంగ
ళాధిపతుల సాక్షాత్పరమాత్మమయుల
బ్రహ్మవిష్ణుమహేశులఁ బ్రస్తుతింతు. 3

టీ. తత...విగ్రహులక్ - తత = వ్యాపించిన, లేక, ప్రసిద్ధ యైన, శుద్ధసత్త్వ ప్రధాన = శుద్ధసత్త్వరూప యగుమాయయే, లేక, త్రిగుణములును లయము నొందు స్థానమైనచిత్ప్రకృతియే, విగ్రహులక్ =శరీరములుగాఁ గలిగినట్టియుం (మాయామయము లగుశరీరములు గలవారు, లేక, సర్వమునకు నధిష్ఠాన మైనప్రకృతితో నభిన్నులై యుండువారు అని భావము.) రజస్సత్త్వతమోగుణకులక్ =రజోగుణము సత్త్వగుణము తమోగుణము (ఈగుణములకు కార్యము లగుఘోరవృత్తి, శాంతవృత్తి, మూఢవృత్తి) కలిగినట్టియును (ఆసృత్తులవలన ప్రపంచము గా సృష్టిస్థితిసంహారములు జరుగు నని భావము) స్వ...వేషులక్ -స్వ = స్వకీయ మైన, సుధర్మ = శ్రేష్ఠ మగుధర్మము (వర్ణధర్మములు, ఆశ్రమధర్మములు మొదలగునని.), శృంగార = పుష్పాభరణాస్త్రాలంకారములు, లేక శృంగారరసము, వైరాగ్య = విరక్తి, ఇవియే, వేషులక్ = వేషములుగాఁ గలిగినట్టియు (బ్రహ్మ ధర్మపరుఁడనియును, విష్ణువు శృంగారపరుఁడనియును, ఈశ్వరుఁడు వైరాగ్యపరుఁడనియు భావము.), విశ్వ...కరులక్ -విశ్వ=ప్రపంచమునొక్క, ఉచ్చృప = సృష్టిని, స్థితి=రక్షణమును, విలయకరులక్ =ప్రళయమును ఆచరించునట్టియు, తప్త...వర్ణులక్ - తప్త=పుటము వేయఁబడిన, కాంచన=సువర్ణమునొక్కయు (కాంతియొక్క యాధిక్యమును జెప్పుటకై ఇచ్చట "తప్త" అనువిశేషణము వేయఁబడినది), నీరధర=మేఘము యొక్కయు (నీటితోఁగూడియున్న మేఘము మిగులఁ గాంతి గలదై యుండును గావున నిట "నీర" పదము ప్రయోగింపఁబడినది.), చంద్ర = చంద్రునియొక్కయు, వర్ణులక్ =వర్ణమువంటి వర్ణముగలిగినట్టియు (ఇవి క్రమముగా రజస్తమస్సత్త్వగుణముల వర్ణములు కావున త్రిమూర్తులకును ఇవి బాహ్యోపాధులని తెలిసికొనవలయును. బ్రహ్మకు లోపలను వెలుపలను గుడ రజోగుణమే; విష్ణువునకు లోపల సత్త్వమును, వెలుపల తమస్సు; రుద్రునకు లోపలఁ దమస్సు, వెలుపల సత్త్వము ఆవరణము లని యొఱుంగు నది.), శుభకమండలు చక్ర శూలధరులక్ = శుభకరము లగు కమండలువు చక్రము శూలము ధరించినట్టియు, ఘనసత్యలోకాంత కైలాసవాసులక్ = శ్రేష్ఠములగు సత్యలోక మొదలగు కైలాసములయందు నివసించువారును, పరహంసఖగవృషవాహనులక్ = శ్రేష్ఠ ములగు హంస గరుడ నందికేశ్వరులు వాహనములుగాఁ గలిగి నట్టియు, షడ్గుణైశ్వర్య యుతులక్ = షడ్గుణముల సమృద్ధి గలిగినట్టియుం (అధికమగుప్రభావము, ధైర్యము, కీర్తి, సంపద, జ్ఞానము, వైరాగ్యము, అనునివి షడ్గుణములు), భాషా...పతులక్ - భాషాధరా=సరస్వతీదేవికిని, ప్రసన్నమంగళదేవతా=ప్రసన్నురాలగు, లేక, దయయే స్వభావముగాఁగల లక్ష్మీదేవికిని, సర్వమంగళా = పార్వతీదేవికిని, అధిపతులక్ = ప్రభువు లయినట్టియు (గుణత్రయశక్తులను స్వాధీనముగాఁ జేసికొనియుండుటా

వాఙ్మలు గలదియు, నిర్మలస్వాంత = పవిత్ర మగుహృదయము గలదియు, పూత=నిర్వికారస్వరూపము గలదియు (బ్రహ్మము మాయము నొక్కటియే కావున నిట్లు చెప్పఁబడెను.) భక్త... పారిజాత-భక్తజన = భక్తజనులయొక్క, మానస = మనస్సులనియెడు, ఉద్యాన = ఉద్యానవనమునందు, పారిజాత = పారిజాతవృక్షమువంటిదియు (తనను ధ్యానించినవారికి కోరినకోర్కెల నొసఁగునది యనుట), అగు, సీత, నన్నిక, కరుణించి = దయఁజూచి, రక్షించుక కాతక = రక్షించుటకొరకే! (ఆపదలనుండి కాపాడుము గాక.)

తా. గుణసామ్యము (సత్త్వరజస్తమోగుణములు ఎక్కువతక్కువలు లేక సమానములుగా నుండుట.) స్వరూపముగా నిలిచి యుండుటచే నానారూపస్థావరజంగమ గుణములమూలమున సృష్టిస్థితిసంహారములను జేయుచు సుస్థిరసత్త్వస్వరూపముతోఁ బరబ్రహ్మమునందు భేదముగా నిలిచియుండు నాద్యంతరహితమైన మూలప్రకృతి (మూలప్రకృతి యగు సీతాదేవి) కోరినకోర్కెల నొసంగి నన్ను రక్షించుట గాక! (ఓంకారమునందు అకార ఉకార మకారము లను వర్ణత్రయములు కలవు. ఇవి మూఁడును క్రమముగ సత్త్వరజస్తమోగుణము లనియు, మకారము పైనున్న యర్ధమాత్ర గుణసామ్యస్థితి యనియు, ఇవియన్నియుఁ గలిసి యేర్పడిన "ఓమ్" అను అక్షరము ప్రకృతి యనియు, ఆ యక్షరముయొక్కయర్థము పరబ్రహ్మమనియుం గ్రహింపవలయునని చెప్పఁబడి యున్నది. దీనిచేఁ బ్రకృతికిని బ్రహ్మమునకును గలసంబంధమును బాగుగ లూహించుకొనుము గాక.)

అవ. ఇట్లు ప్రకృతిపురుషుల వినుతించి, బ్రహ్మ విష్ణు రుద్ర లనుపేళ్లతోఁ సత్త్వరజస్తమోగుణములు ఉపాధులు (ఆవరణములు)గాఁ గని విలసిల్లుపరమాత్మ ప్రతిబింబముల వినుతించుచున్నాఁడు.—

సీ. తతశుద్ధసత్త్వప్రధానవిగ్రహుల నిమ్ముల రజస్సమ్మిశ్రితమోగుణకుల
స్వసుధర్మ శృంగార వైరాగ్యవేషుల విశ్వోద్భవస్థితివిలయకరులఁ
దప్తకాంచన నీరధర చంద్రవర్ణుల శుభకమండలుచక్రశూలధరుల
ఘనసత్య వైకుంఠ కైలాసవాసుల వరహంసఖగవృషవాహనులను

తే. షడ్గుణైశ్వర్యయుక్తుల భాషావధూప్ర
సన్నమంగళదేవతాసర్వమంగ
ళాధిపతుల సాక్షాత్పరమాత్మమయుల
బ్రహ్మవిష్ణుమహేశులఁ బ్రస్తుతింతు. 3

టీ. తత...విగ్రహులక్ - తత = వ్యాపించిన, లేక, ప్రసిద్ధ యైన, శుద్ధసత్త్వ ప్రధాన = శుద్ధసత్త్వరూప యగుమాయయే, లేక, త్రిగుణములను లయము నొందు స్థానమైనచిత్ప్రకృతియే, విగ్రహులక్ =శరీరములుగాఁ గలిగినట్టిరు (మాయామయము లగుశరీరములు గలవారు, లేక, సర్వమునకు నధిష్ఠాన మైనప్రకృతితో నభిన్నులై యుండువారు అని భావము.) రజస్సత్త్వతమోగుణకులక్ =రజోగుణము సత్త్వగుణము తమోగుణము (ఈగుణములకు కార్యము లగుఘోరవృత్తి, శాంతవృత్తి, మూఢవృత్తి) కలిగినట్టిరు (ఆస్త్రీపురుషులను ప్రధానము నా సృష్టిస్థితిసంహారములు జరుగు నని భావము) స్వ...వేషులక్ -స్వ = స్వకీయు మైన, సుధర్మ = శ్రేష్ఠ మగుధర్మము (వర్ణధర్మములు, ఆశ్రమధర్మములు మొదలగునవి.), శృంగార = పుస్త్రీపురుషాన్యోన్యాలంకారములు, లేక శృంగారరసము, వైరాగ్య = విరక్తి, ఇవియే, వేషులక్ = వేషములుగాఁ గలిగినట్టిరు (బ్రహ్మ ధర్మపరుఁడనియును, విష్ణువు శృంగారపరుఁడనియును, మహేశ్వరుఁడు వైరాగ్యపరుఁడనియు భావము.), విశ్వ...కారులక్ -విశ్వ=ప్రపంచమునుయొక్క, ఉప్పత్తి = సృష్టిని, స్థితి=రక్షణమును, విలయకారులక్ =ప్రళయమును ఆచరించుచున్నట్టిరు, తప్త...వర్ణులక్ - తప్త=పుటము వేయఁబడిన, కాంచన=సువర్ణముయొక్కయు (కాంతియొక్క యాధిక్యమును జెప్పుటకై ఇచ్చట "తప్త" అనువిశేషణము వేయఁబడినది), నీరధర=మేఘము యొక్కయు (నీటితోఁగూడియున్న మేఘము మిగులఁ గాంతి గలదై యుండును గావున నిట "నీర" పదము ప్రయోగింపఁబడినది.), చంద్ర = చంద్రునియొక్కయు, వర్ణులక్ =వర్ణమువంటి వర్ణముగలిగినట్టిరు (ఇవి క్రమముగా రజస్తమస్సత్త్వగుణముల వర్ణములు కావున త్రిమూర్తులసంబంధులు ఇవి బాహ్యోపాధులని తెలిసికొనవలయును. బ్రహ్మకు లోపలను వెలుపలను గూడ రజోగుణమే; విష్ణువునకు లోపల సత్త్వము, వెలుపల తమస్సు; రుద్రునకు లోపల దమస్సు, వెలుపల సత్త్వము ఆవరణము లని యొఱుంగు నది.), శుభకమండలు చక్ర శూలధరులక్ = శుభకరము లగు కమండలువు చక్రము శూలము ధరించినట్టియు, సనకసత్యవైకుంఠ కైలాసవాసులక్ = శ్రేష్ఠములగు సత్యలోక వైకుంఠ కైలాసములయందు నివసించువారును, పరహంసఖగవృషవాహనులను = శ్రేష్ఠ ములగు హంస గరుడ నందికేశ్వరులు వాహనములుగాఁ గలిగి నట్టియు, షడ్గుణైశ్వర్య యుతులక్ = షడ్గుణముల సమృద్ధి గలిగినట్టియుఁ (అధికమగుప్రభావము, ధైర్యము, కీర్తి, సంపద, జ్ఞానము, వైరాగ్యము, అనునివి షడ్గుణములు), భాషా...పతులక్ - భాషావధూ=సరస్వతీదేవికిని, ప్రసన్నమంగళదేవతా=ప్రసన్నురాలగు, లేక, దయయే స్వభావముగాఁగల లక్ష్మీదేవికిని, సర్వమంగళా = పార్వతీదేవికిని, అధిపతులక్ = ప్రభువు లయినట్టియు (గుణత్రయశక్తులను స్వాధీనముగాఁ జేసికొనియుండువా

రనుట), సాక్షాత్...మయులక్ - సాక్షాత్ = ప్రత్యక్షమైన, పరమాత్మనుయులక్ = నిర్వికారపరబ్రహ్మమే స్వరూపముగాఁ గలిగినట్టియు ('పరమాత్మవిభాగస్థా' అను శాస్త్రమును అనుసరించి యీ బ్రహ్మ విష్ణు మహేశ్వరులు పరమాత్మరూపులే. సృష్ట్యాదియందు గుణములు మూఁడును విజృంభింప నారంభించినపుడు ఆనీటిలో ప్రతిబింబించి సర్వవ్యాపకమగు నాపరబ్రహ్మము మూఁడువిధములుగాఁ జెప్పఁబడు చున్నది. ఆని తెలిసికొనవలయును.), బ్రహ్మవిష్ణుమహేశులక్, ఇమ్ములక్ = అధికముగా, ప్రస్తుతింతున్ = స్తోత్రముచేయుచున్నాను.

తా. సత్త్వరజస్తమోగుణములు లయము నొందుటను (ఉత్పత్తిస్థితిలయములుగా జెందుటకు అని కూడ గ్రహింపవలయును. వస్తువైనను తా నుత్పత్తి జెందుట స్థలము నందె, అనఁగా ఉపాదానకారణమునందె, లయమునొందును గదా!), స్థానమగు చిత్ప్రకృతియే, లేక, మాయయే, దేహములుగాఁ గలిగి రజస్సత్త్వతమోగుణవృత్తుల నాశ్రయించుచు వర్ణాశ్రమధర్మములు, శృంగారము, వైరాగ్యము అనునవియే వేషములుగాఁ గలిగి నామరూపాత్మక మగుసకలప్రపంచమును (ఈ ప్రపంచమునందు పేర్లును రూపములును దప్పఁ బరబ్రహ్మమునకంటె నన్యమగుపదార్థ మేదియును లేదు.) పుట్టించుచు రక్షించుచు సంహరించుచు, ఎఱుపు నలుపు తెలుపు అనుశరీరచ్ఛాయ గలిగి, కమండలు చక్రశూలములు ధరించుచు, సత్యలోక వైకుంఠ కైలాసములయందు వసిల్లువారును, హంసగరుడవృషభవాహనులును, ప్రభావము ఐశ్వర్యము మొదలగు షడ్గుణములచే నొప్పువారును, సరస్వతీ లక్ష్మీ పార్వతీనాయకులును, పరబ్రహ్మరూపులును అగు బ్రహ్మవిష్ణుమహేశ్వరుల నినుతించెదను.

అవ. ఇట్లు బ్రహ్మవిష్ణుమహేశ్వరుల నుతించి, వారలయనిసత్రయంనుండి వారికి సృష్ట్యాదికార్యములు చేయఁగల సామర్థ్యముల నిచ్చి త్రిగుణశక్తులఁ బ్రార్థించు చున్నాఁడు —

కా. బ్రహ్మాండంబు సృజింపఁ బెంప సమయింపం జాలుసామర్థ్యముల్
బ్రహ్మోపేంద్రనగేంద్రచాపులకు సంపాదించుచు న్వారికిన్
బ్రహ్మైక్యవివేక మిచ్చుచును సంభావించుచుం బ్రోచునా
బ్రహ్మీ మంగళదేవతాగిరిజలం బ్రార్థింతు నశ్రాంతమున్. 4

టీ బ్రహ్మాండంబున్ = ప్రపంచమును, సృజింపన్ = సృష్టిచేయుటకును, పెంపన్ = వృద్ధిఁ జెందించుటకును, సమయింపన్ = నశింపఁజేయుటకును, చాలు...ముల్ - చాలు = తగిన, సామర్థ్యముల్ = శక్తులను, బ్రహ్మ...చాపులకున్ - బ్రహ్మ=చతుర్ముఖుడు, ఉపేంద్ర = విష్ణుమూర్తికును, నగేంద్రచాపులకున్ = శివునకును (త్రిపురసంహార

మున రుద్రుఁడు మేరుపర్వతమును ధనుస్సుగా ధరించె నని పురాణగాథ కలదు. దానింబట్టి, నగేంద్రచాపుఁడు=పర్వతము ధనుస్సుగాఁ గలవాఁడు, అనుపదము ప్రయోగింపఁబడెను.), సంపాదించుచుక్ = కలుఁగఁజేయుచు (ఈత్రిమూర్తులు నిర్వికారులే కావున వీరలకు సృష్ట్యాదికార్యములు చేయఁసామర్థ్యము స్వయముగా లేదు. వీరి సాన్నిధ్యమువలన త్రిగుణశక్తులే యీకార్యములను జేయును. అవి శక్తియుక్తులగు నీ త్రిమూర్తులయం దారోపింపఁబఁడును. అని తెలిసికొనవలయును.), వారికిక్ =ఆత్రిమూర్తులను, బ్రహ్మైక్యవివేకముక్ = నిర్గుణపరబ్రహ్మజ్ఞానము (తామును ఒక్కటియే అనుజ్ఞానమును), ఇచ్చుచును సంభావించుచుక్ = ఇచ్చి గౌరవించుచు (అవిద్యజీవులను స్వాధీనముకాఁ వారిని లోఁబఱుచుకొని వారికి బంధములు గలిగించును. ఈగుణశక్తులట్లుగాక బ్రహ్మవిష్ణుమహేశ్వరులకు లోఁబడి వారలను బంధమును గలిగింపకున్నవి యనియు, అట్లగుటచే వారలకు బ్రహ్మైక్యజ్ఞానమును దృఢముగా నున్నదనియు భావము.), ప్రచుమాబ్రాహ్మీమంగళదేవతాగిరిజలక్ = రక్షించునట్టి యీ సరస్వతీలక్ష్మీపార్వతులను (ఇచ్చట రక్షించుటకు ననఁగా బంధము గలుఁగఁజేయకుండుటయే యని తెలిసికొనవలయును.), అశ్రాంతముక్ = ఎల్లప్పుడును, ప్రార్థింతున్.

తా. చతుర్ముఖునకు సృష్టిజేయఁటయందును, విష్ణువునకు రక్షించుటయందును, రుద్రునకు సంహరించుటయందును సామర్థ్యమును గలుగఁజేయుచు, తమవికారములచే బంధమును గలిగింపక వారికి "అహం బ్రహ్మాస్మి"="నేనే బ్రహ్మయును" అనుజ్ఞానమును దృఢముచేయుచు నుండు త్రిగుణశక్తులగు వాణీలక్ష్మీపార్వతుల ధ్యానించెదను.

అవ. గణేశుని పరబ్రహ్మరూపునిగా స్తోత్రముఁ జేయుచున్నాఁడుఁ—

క. వరవిశ్వోద్గతిహేతువు
పరముఁడు పురుషుండు ప్రకృతి బ్రహ్మము పరమే
శ్వరుఁ డంచుఁ దజ్జ్ఞు లెవ్వనిఁ
బరికింపుదు రగ్గణాధిపతి నర్పింతున్. 5

టీ. ఎవ్వనిక్ =ఏమహాత్మని, వరవిశ్వోద్గతిహేతువు = ప్రపంచోత్పత్తికిఁ గారణభూతుఁడు (ఉత్పత్తిస్థితిలయములకుఁ గారణ మనుట.), పరముఁడు = ప్రకృతికిని పురుషునకును అధిష్ఠుఁడగువాఁడు, పురుషుఁడు=జీవస్వరూపుఁడు, ప్రకృతి = ఉపాదానకారణభూతుఁడు ("వరవిశ్వోద్గతి" అనుటచే నిమిత్తకారణభూతుఁ డనుటనుగూర్చి చెప్పఁబడెనని తెలియునది. లేక, మాయారూపుఁడును; పరబ్రహ్మమునకును, మాయకును భేదములేదు గావున నిట్లు చెప్పఁబడెను.), బ్రహ్మము=చతుర్ముఖుఁడు, పరమేశ్వరుఁడు = రుద్రుఁడు, అంచుక్ =అని, తజ్జ్ఞులు=తత్త్వవేత్తలు, పరికింపుదురు = విచారింతురో, లేక, ధ్యానిం

తురో (చిత్తశుద్ధికొఱకై యాయారూపములతో ధ్యానింతురో, యనుట.), గణాధిపతిక్=అవిఘ్నేశ్వరుని, అర్చింతుక్=పూజించెదను.

తా, ఈప్రపంచమునకు నిమిత్తకారణముగాను, ఉపాదానకారణముగాను ఉన్న ప్రకృతిపురుషాతీతమగు పరబ్రహ్మమనియు, జీవరూపుడనియు, బ్రహ్మరుద్రాదిస్వరూపములతో నున్నాడనియు తత్త్వజ్ఞానము గలవారిచే సర్వకాలములయందును ధ్యానింపఁబడుచున్న (లేక, అధికారభేదములచే నానేకవిధములుగా సేవింపఁబడుచున్న) యుగవిఘ్నేశ్వరుని బూజించుచున్నాను.

ఆవ. ఇట్లు దేవతల ప్రార్థించి, దేవతల నుపాసించుసట్లు త్రిస్థుత్తనుగాఁడ నుపాసించుట చిత్తశుద్ధికర మని ధ్యానించుచున్నాఁడు:—

మ. తనరం గాయముచేత రామచరణద్వంద్వైక దాస్యంబు దా
చ్చినభక్తిం దగువాక్కుచే ననిశముఁ శ్రీరామనామప్రకీ
ర్తనముం జిత్తముచేత రామపరతత్త్వధ్యానముం జేయు శ్రీ
హానుమంతుఁ సముపాశ్రయింతు మదభీష్టార్థంబు సిద్ధింపఁగన్. 6

టీ తనరక్=ఒప్పునట్లుగా, కాయముచేకక్=శరీరముచే, రామ...దాస్యంబుక్=రామ=శ్రీరామునియొక్క, చరణద్వంద్వ=పాదయుగ్మమునొక్క, దాస్యంబుక్=సేవను, తగువాక్కుచేక్=యుక్తమైన (వేదాధ్యయనము, సత్యభాషణము మొదలగు వాఙ్మయతపస్సుతో కూడిన వాక్కుచేత, అనిశముక్=ఎల్లప్పుడును, శ్రీరామ...కీర్తనముక్-శ్రీరామ=శ్రీరాముసియొక్క, నామ=నామధేయము యొక్క, ప్రకీర్తనముక్=జపమును, చిత్తముచేతక్=మనస్సుచేత, రామ...ధ్యానముక్-రామ=ఆశ్రీరామునిసంబంధమైన, పరతత్త్వ=యథార్థస్వరూపము యొక్క(బ్రహ్మస్వరూపముయొక్క), ధ్యానముక్=ధ్యానించుటను, తగు చిన్నభక్తితోక్, చేయంగాహనుమంతుక్, మదభీష్టార్థంబు మత్=నాచేత, అభీష్ట=కోరఁబడిన, అర్థంబు=విషయము, సిద్ధింపఁగక్=సిద్ధించునట్లుగా (ఈగ్రంథము సిద్ధింపకున్నముగాఁ బరిసమాప్తి యగుటకై యనుట.) సముపాశ్రయింతుక్=ఆశ్రయించెదను.

తా. మిగుల భక్తిగలవాఁడై తన శరీరముచే శ్రీరామపాదసేవయును వాక్కుచేఁ దన్నామస్మరణంబును మనస్సుచేఁ బరమార్థస్వరూపధ్యానంబును గావించుచుఁ ద్రికరణశుద్ధిగా నాశ్రీరాముని సేవించుచున్న యాహానుమంతుని భక్తాగ్రేసరుని నాశ్రయించెదను. అవ్విభుఁడు నాకభీష్టార్థముల సమకూర్చును గాక!

అవ. "యస్య దేవే పరాభక్తిః యథా దేవే తథా గురౌ"="ఎవనికి దేవుని యందు అధికముగ భక్తియుండునో, గురువునందుఁ గూడ నట్లే యుండునో వానికిని" అనున్యాయము ననుసరించి కవి గురుపుల వినుతించుచున్నాఁడు:—

క. ఆరయ మద్బాల్యంబున, గారవమునఁ జిత్తశుద్ధికరముగ నాకుం [క్. దారక యోగముఁ దెలిపిన, నారాయణగురువులనుమనంబునఁగొలుతు

టీ. ఆరయక్ = విచారింపఁగా (లేక, పరతత్త్వస్వరూపమును విచారించుటకు, విచారించుశక్తిగలుగుటకు), మద్బాల్యంబునక్-మత్ = నాయొక్క, బాల్యంబునక్ = బాల్యమునందు ('చెప్పిన విషయములను గ్రహించి వానిని మనస్సునందు నిలుపుకొనఁగలవాఁడు బాలుఁడు' అనువాక్యము ననుసరించి యిచ్చట బాల్యశబ్దమునకు అర్థము చెప్పఁబడియున్నది. లేకున్న బాలుఁడు వేదాంతశాస్త్రోపదేశమునకుఁ దగియుండఁడుగదా!,) గారవమునక్ = ప్రేమతో, చిత్తశుద్ధికరముగక్ = మనసును బరిశుద్ధముచేయునట్లుగా, నాకుక్, తారకయోగముక్ = అక్షిపురుషు నుపాసించువిధమును (యోగస్వరూపము ఈ ప్రథమాశ్వాసమునందు వివరింపఁబడును.) తెల్పిన నారాయణగురువులను = ఉపదేశించిన నారాయణుఁడను గురువును, మనంబునక్ = మనస్సునందు, తలఁతుక్ = స్మరించెదను.

తా. నేను బ్రహ్మవిద్యార్థి నై యున్నకాలమున నన్నుగ్రహించి మనసును బరిశుద్ధము చేయఁజాలు తారకయోగము నుపదేశించి పరమార్థతత్త్వమును దెలిసికొనుట యందు శక్తిని గలిగించిన నారాయణగురువును మఱిలోఁ దలంచెదను.

అవ. మఱియొకగురువునకు వందన మాచరించుచున్నాఁడు.—

సీ. ఘనపాపమును మాపఁ దనుతాపమును బాపఁ
దనరూపమును జూపఁ దనరువాని
దనుకాయమును ద్రోయఁ బెనుమాయ నొగి మాయ
మునుఁగఁ జేయ గుటీ డాయఁ దగినవాని
మును కారణశరీరమును జీఱి నవికార
వరకారణముఁ జేరఁ బరఁగువానిఁ
దనయందు జగమందుఁ దాఁ బొందుగా నొందు
చెలు వొందువిందుగాఁ దెలియువాని

తే. నిగమనిగదితసుగుణము లగణితముగ
మిగుల నిగుడఁగ సగుణుఁడై యగుణుఁ డగుచుఁ
బగలు రే యన కొకరీతి నెగడువాని
శ్రీమహాదేవగురుని భజింతు నెపుడు. 8

టీ. ఘనపాపమునుక్ = అధికమైనపాపమును (బ్రహ్మజ్ఞానమునకుఁ బ్రతిబంధకమ్మై యుండువానిని), పాపక్ = పోఁగొట్టుటకును, తనుతాపమును = శరీరమునంచలి

సంతాపములను (ఆధ్యాత్మికము, ఆధిభౌతికము, ఆధిదైవికము అను తాపత్రయమును; వాతపైత్యాదులవలనఁ దనకుఁ గలుగువ్యాధులు ఆధ్యాత్మికతాపము, ఇతరజంతువులవలనఁ గలుగుబాధ యాధిభౌతికతాపము; ఎండ వాన గాలి మొదలగువానివలనఁ గలుగు తాపము ఆధిదైవికతాపము అని యెఱుఁగునది.), మాపక్ = వశింపఁజేయుటకును, తన రూపమును = తనయథార్థస్వరూపమును (బ్రహ్మస్వరూపమును), చూపక్ = కనఁబఱుచుటకును (అపరోక్షబ్రహ్మసాక్షాత్కారమును గలిగించుటకు), తనరువానిక్ = శక్తిగలవానిని, తనుకాయమును = సూక్ష్మశరీరమును, త్రోయక్ = నశింపఁజేయుటకుఁగా (హృదయ గ్రంథిని ఛేదించుటకు, అనఁగాఁ తనకంటె బ్రహ్మము వేఱనుభ్రాంతిని తొలఁగించుకొనుటకు), మెనుమాయక్ = గొప్పదియగుశక్తి (సకలలోకములను దనకు వశములను గావించుకొని త్రిప్పునట్టి సామర్థ్యము గల) మాయను, ఒగిక్ = సంపూర్ణముగ, మాయముగక్ = కనుపడనిదానినిగా, చేయక్ = చేయుటకును, గుఱిడాయతగినవానిక్ = లక్ష్యముగా నాశ్రయింప నర్హుండైనవానిని (ఈయన నాశ్రయించిన హృదయగ్రంథియు, అవిద్యయు నశించుట కేసంశయమును లేదనుట.), మును = మొట్టమొదట, కారణశరీరమును = అవిద్యాస్వరూపమైన కారణశరీరమును, బోఁక్ = నశింపఁజేయఁగాను, అవికారవరకారణమున్ = నిర్వికారమగు నుత్తమమైన పరబ్రహ్మమును, చేరక్ = పొందుటకును, పరఁగువానిక్ = తగినవాని (లేక, సమర్థుఁడగువానిని), పరబ్రహ్మమును అపరోక్షానుభవపూర్వకముగఁ దెలిసికొనినవానిని, తనయందుక్ = తనలో, జగము = ప్రపంచము (కలసు). అందు = ఆప్రపంచమునందు, తాక్ = తాను, పొందుగా నొందుచెలువుక్ = బాగుగా చెందునట్టిసమృద్ధిని (తా నాప్రపంచమునం దుండుటను), ఒందువిందుగాక్ = ఒందుచున్నసంతోషముతో, తెలియువానిక్ = తెలిసికొనువానిని (తనయందు ప్రపంచ మున్నదనియు, తా నా ప్రపంచమం దున్నాఁడనియు బాగుగఁ దెలిసికొనియున్నవానిని), నిగమ...ములు = నిగమ = వేదములందు, నిగదిత = చెప్పఁబడిన, సుగుణములు, అగణితముగక్ = లెక్కకుమిక్కిలియై, మిగులక్ = అధికముగ, నిగుడఁగక్ = నిలిచియుండుటచేత, సగుణుఁడై = గుణవంతుఁడై, అగుణుఁడు = నిర్గుణుఁడు, అగుచుక్ (పరబ్రహ్మరూపముతో వర్ణింపఁబడుచుండుటచేనిట్లు చెప్పఁబడినది.), పగలు రే యనక = పగలు రాత్రి అను భేదము లేక (కాలపరిచ్ఛేదమనఁగా ఈకాలమునఁ గలఁడు, మఱియొక కాలమున లేఁడు అనుభేదము లేక), నీకరీతిక్ = ఒకటేవిధముగా, నెగడువానిక్ = విహరించువానిని, శ్రీమహాదేవ గురునిక్ = శోభాయంక్తుఁడగు మహాదేవుఁ డనుగురువర్యుని, ఎప్పుడుక్, భజింతుక్ = సేవించెదను.

తా. బ్రహ్మజ్ఞానమునకువిఘ్నములైయుండు నానావిధములగుపాపములను నశింపఁజేయుము ఆధ్యాత్మికాదితాపములను బోఁగొట్టి తనసత్యస్వరూపమును బ్రత్యక్షముగ

చూపఁగలసామర్థ్యము గలవాఁడును, సూక్ష్మశరీరమును ధ్వంసము చేసి అవిద్యను తొలఁగించి కృతార్థులుగాఁ దలంచువారలకు శరణ్యుఁడును, కారణశరీరమును ధ్వంసము గావించి నిర్వికారపరబ్రహ్మముతోఁ జైక్యముఁ బొంది యుండువాఁడును. ''మయ్యేవ సకలం జాతం మయి సర్వం ప్రతిష్ఠితం, మయి సర్వం లయం యాతి తదబ్రహ్మాద్వయ మస్మ్యహమ్'' ''ప్రపంచము నాయందే జనించినది. నాయందే నిలిచియున్నది. నాయందే లయమగును. సర్వకారణభూతుఁడగు పరబ్రహ్మము నేనే'' అనువిషయమును జక్కఁగ నెఱిఁగి యున్నవాఁడును, నిర్గుణస్వరూపుఁడయ్యును శాస్త్రోక్తములగు సకల సద్గుణములును గలవాఁ డగుటఁ జేసి సగుణుఁడై కూడఁ దుండువాఁడును, కాలపరిచ్ఛేదము లేక యొకరీతిగ నుండువాఁడునగు నామహాదేవగురువును సేవించెదను. (ఈకవికి నారాయణుఁడు అనియుఁ, మహాదేవుఁడనియు నిరువురు గురువులు. అందు నారాయణుఁడు పైపద్యమున వర్ణింపఁబడి యున్నాఁడు. ఈపద్యమున మహాదేవగురువు విజ్ఞానవంతుఁడుగఁ గొన్నిచోట్లను శివుఁడే పరబ్రహ్మరూపుఁడుగ మఱికొన్నిచోట్లను వర్ణింపఁబడి యున్నాఁడని తెలిసికొనఁబడియెను.)

సంస్కృతకవిస్తోత్రము

అవ. ఈక్రింద నాలుగుపద్యములచేఁ గవిప్రశంస చేయుచున్నాఁడు.—(ఇది యాంధ్రకవులయాచారము),

శా. లోకాలోకపరీతభూచరమహాలోకోపకారంబుగా
శ్రీకల్యాణకరోరుకావ్యచయముల్ సిద్ధంబుఁ గావించి సు
శ్లోకుల్ పుణ్యమతుల్ జగద్గురువు లై శోభిల్లుచున్నట్టి వా
ల్మీకివ్యాసమయూరబాణకవికాళీదాసులం గొల్చెదన్. 9

టీ. లోకా ... ఉపకారంబుగాఁ - లోకాలోక = చక్రవాళపర్వతమువఱకు (ఇది 'సప్తసముద్రములకు ఆవల నున్నపర్వతపంక్తి' అని పౌరాణికులు చెప్పుదురు. ఈ లోకాలోకపర్వతముల కావల భూమి లేదు.) పరీత=వ్యాపించిన, భూ=భూమియందు, చర=సంచరించుచున్న, మహత్=అధికమైన (ఎక్కువ మిక్కిలి యగు,) లోక=జనులకు, ఉపకారంబుగాఁ = ఉపకార మగునట్లుగా, శ్రీ ... చయముల్ - శ్రీ = శోభాయుక్తము లైనవియుం (ప్రసిద్ధిఁజెందిన), కల్యాణకర = శుభమును కలిగించునవియుం (జ్ఞానము నొసంగునవి యనుట.) ఉరు = విశాలములయినవియంనగు, కావ్య=రామాయణము మొదలగుకావ్యములయొక్క, చయముల్ = సమూహములను, సిద్ధంబుఁగావించి= నిర్మించి, సుశ్లోకుల్=చక్కనికీర్తి గలవారును ('పద్యే యశసి చ శ్లోకః' శ్లోకమనఁగాఁ బద్యము, కీర్తి' అని అమరము.) పుణ్యమతుల్ = నిర్మలమైన హృదయములు గల

వారును, జగద్గురువులు = త్రిభువనములకును గురువులును, ఐ=అగుచు, శోభిల్లుచున్నట్టి, వాల్మీకి వ్యాస మయూర బాణకవి కాళిదాసులన్ = వాల్మీకి వ్యాసుఁడు మయూరుఁడు బాణుఁడు కాళీదాసుఁడు మొదలగుసంస్కృతకవులను, కొల్చెదన్ = సేవించెదను (కొనియాడెద ననుట.)

తా. సకలజనులకును పరిపూర్ణజ్ఞానము నొసంగుచుఁ బరలోకసౌఖ్యములను గూడఁ గలిగించుచు మిగులఁ బ్రసిద్ధిఁ బొందియున్న విశాలము లగుకావ్యముల నిర్మించి సప్తసముద్రముద్రిత మగునీభూమండలమునం దున్నవారల కందఱికి మహోపకారమును గావించి లోకగురువులై పరిశుద్ధము లగుచిత్తములతో రాజిల్లుచుఁ దమకీర్తిచే లోకముల నెల్లఁ బావనముఁ జేయుచున్న వాల్మీకి వ్యాస మయూర బాణ కాళిదాసాదుల నభినుతించెదను.

అ సుకవివర్ణనము

తే. మహితగురులఘువర్ణధర్మములు నియమ
ములుఁ గలితకర్తృకర్మక్రియలను దెలిసి
నామరూపావ్యయవిలక్షణంబు లాత్మ
నెఱిఁగినకవీశ్వరుండె కవీశ్వరుండు. 10

టీ. మహిత . ములు-మహిత = ఒప్పుచున్న (లేక, గౌరవార్హములైన) గురు = గురువులును, లఘు=లఘువులైనట్టియు, వర్ణ = అక్షరములయొక్క (“దీర్ఘుస్సంయుక్తాభ్యాం పూర్ణానుస్వారపూర్వవర్ణశ్చ” దీర్ఘుమును, విసర్గలున్నయక్షరమును, సంయుక్తాక్షరమునకును బూర్ణానుస్వారమునకును ముందున్నయక్షరమును గురువు లనఁబడును. మిగిలినవి లఘువులు.) ధర్మములు = స్థితులును, నియమములు=యతిప్రాసనియమములును, కలిత ... క్రియలను-కలిత = ఒప్పుచున్న, కర్తృ=కర్తలను, కర్మ=కర్మలను, క్రియలను = ధాతువులను, తెలిసి= తెలిసికొని, నామ ...లక్షణంబులు - నామ = ప్రాతిపదికములయొక్కయు, (ప్రాతిపదిక మనఁగా విభక్తిప్రత్యయములుగాని, వానికి సంబంధించిన వికారములుగాని కలుగక ముందున్నశబ్దరూపము; రామ, కృష్ణ మొ.) రూప=విభక్తిరూపములయొక్కయు అవ్యయ = అవ్యయములయొక్కయు, విలక్షణములన్ =చక్కనిలక్షణములను (అనఁగా: స్వరూపములను), ఆత్మన్ = తనలోఁ, ఎఱిఁగిన-కవీశ్వరుండె = తెలిసికొనిన కవీశ్వరుఁడె, కవీశ్వరుండు=కవి యనుటకుఁ దగినవాఁడు.

ఈపద్యమునందు బ్రహ్మవేత్తృపరముగ మఱియొకయర్థము కూడ స్ఫురించుచున్నది:—

టీ. గురు...ధర్మములు గురు = ఉత్తమములును, లఘు = అధమములైన, వర్ణ = జాతులయొక్క, ధర్మములు = ఆచారనియమములను, నియమములు = యోగాంగము

లగుకౌచము, తపస్సు మొదలగువానిని (నియమము లనుటచే యోగము సమగ్రముగ అని అర్థము. కేవలము నియమములనుమాత్రమె తెలిసికొనుటమన నంత ప్రయోజనము లేదుగదా.) కలిత కర్తృ కర్మ క్రియలను - కలిత = ఒప్పుచున్నట్టి (అనగా: ప్రసిద్ధము లైన), కర్తృ=చేయువాడు, కర్మ=చేయబడినది, క్రియ = చేయుట అను వానిని (వీనియర్థస్వరూపము నెరుగుట. ఇచ్చట 'క్రియ' అనగా ఫల మని కొందము. అది విచారింపవలసియున్నది), తెలిసి, నామరూపా...ముల - నామరూప = నామ రూపములయొక్కయు (అనగా: నామరూపాత్మక మగు నీప్రపంచముయొక్కయు, అవ్యయ = ఈ నామరూపములవలన వికారముఁజెందని పరబ్రహ్మముయొక్కయు, విలక్షణములక్ = చక్కనిలక్షణములను, ఆత్మక్ = త్రనలో, ఎఱిగిన కవీశ్వరుండు = తెలిసిన పండితోత్తముఁడె (ప్రపంచము మిథ్య యగుటచేత అది సర్వకాలములయందును గనఁబడుచునే యుండును గావున, పరబ్రహ్మము తనకంటె వేఱైనవాఁడు గావున నచ్చటఁ జేయవలసిన కార్య మేదియును లేకపోవుటచేతను, ఈప్రపంచబ్రహ్మములలక్షణములఁ జక్కఁగ నెఱుఁగుటయె పురుషార్థమని భావము.), కవీశ్వరుఁడు = పండితశ్రేష్ఠుఁడు (బ్రహ్మజ్ఞాని యనఁదగినవాఁడనుట.)

తా. గురువులు, లఘువులు, యతిప్రాసములు, కర్తృ కర్మ క్రియలు, ప్రాతిపదికములు, విభక్తిరూపములు, అవ్యయములు మొదలగువానిధర్మముల బాగుగ నెఱింగి చక్కఁగఁ బ్రయోగింపఁ గలకవియె కవి. (బ్రహ్మవేత్తృపరమునందు) మాయాకల్పిత మగు ప్రపంచముయొక్కయు నిర్వికారుఁడగు పరమాత్మయొక్కయు లక్షణముల బాగుగ నెఱింగి భ్రాంతిరహితుఁడై, చేయువాఁడు, చేయంట, చేయఁబడునది అను త్రిపుటియొక్క యథార్థతత్త్వమును (అనఁగా: ఈత్రిపుటి పరబ్రహ్మమునకంటె వేఱు కాదనువిషయమును, లేక, దీనినలనఁ గలుగుఫలము లనిత్యములు గావున ఈకర్తృత్వాదులను బరిత్యజింపవలయు ననుటను) బాగుగ నెఱింగి చిత్తము స్థిరమగుటకై (లేక, పరమానందానుభవ మెప్పుడు జరుగుచుండుటకై) ధ్యానయోగము నాచరించుచు "నైవ తస్య కృతే నార్థో నాకృతే నేహ కశ్చన" "జ్ఞాని కర్మనుజేసినను జేయకున్నను సమానమే" అను గీతావాక్యము ననుసరించి తన కేర్పడున్నను బాధ లేదు గాన లోకసంగ్రహము కొఱకై (అనఁగా: లోకులను జక్కనిమార్గమునందు నడిపించునిమిత్తముగ తనకులమున కుచిత మగు ధర్మముల బాగుగ. తెలిసి యాచరించుచు నుండు బ్రహ్మజ్ఞానియె బ్రహ్మజ్ఞాని. ఇతరులు లోకవంచకులు.

వ. అట్లు గావునన్.

11

టీ. అట్లుగావునన్ = పైపద్యమునందు చెప్పఁబడినవాఁడె కవీశ్వరుఁడుగావున.

ఆంధ్రకవినుతి

ఉ. నన్నయభట్టు నాంధ్రకవినాథుని: దిక్కనసోమయాజినిం
బన్నుగ సోమసత్కవిని భాస్కరబమ్మెరపోతరాజులక్
మున్ను ప్రసిద్ధి గాంచుకవిముఖ్యుల నందఱి నెన్నుతంబులో
నెన్ని నమస్కరించెద నభీష్టఫలాప్తి ఘనార్చనట్లుగాన్. 19

టీ. ఆంధ్రకవి నాథునిక్ = ఆంధ్రకవులలో నగ్రేసరుడగు, నన్నయభట్టును, దిక్కన సోమయాజిని, పన్నుగక్ = ఒప్పునట్లుగా, సోమసత్కవిని = చక్కనికవి యగు నాంధ్ర సోమన యనువానిని, భాస్కరబమ్మెరపోతరాజులక్ = పాలపిట్టబాస్కరుని (భాస్కర రామాయణకవి), బమ్మెరపోతరాజును, మున్ను = పూర్వమున, ప్రసిద్ధిగాంచు కవి ముఖ్యులక్ = ప్రసిద్ధిఁజెందిన కవిశ్రేష్ఠులను, అందఱిక్ = అందఱిని (వ్రేఁజెప్పినవారిఁ గాక తక్కినవారల నందఱినిఁ గూడ), నెమ్మెనంబులోక్ = మనసు నందు, ఎన్ని = పొగడి, అభీష్ట ఫలాప్తి = కోరినఫల (గ్రంథనిర్వాహసామర్థ్యము) లాభము, ఘనార్చనట్లుగాక్ = కలుగునట్లుగా, నమస్కరించెదన్.

తా. ఆంధ్రకవుల లోన ముఖ్యుఁడగు నన్నయభట్టును, తిక్కనసోమయాజిని, ఉత్తమకవి యగు నాంధ్రసోమని, పాలపిట్ట భాస్కరుని, బమ్మెరపోతరాజును, మఱియుఁ బూర్వకాలమందుఁ బ్రసిద్ధిగాంచినకవిశేఖరుల నందఱను వినుతించి నమస్కరించెదను. వారియనుగ్రహమువలన నా కీగ్రంథరచనయందుఁ దగినసామర్థ్యము కలుగును గాక!

కుకవినిందనము

క. శుద్ధపదయుక్తిఁ దొఱఁగి యబద్ధమును నిబద్ధిగా నిబద్ధినొగి మహా
బద్ధముగాఁ గనుకుకవుల, నౌద్ధత్యమునూనుకొఱకునభినందింతున్. 18

టీ. శుద్ధపదయుక్తిక్ = చక్కనిపదములను ప్రయోగించుటను, తొఱఁగి = విడిచి, అబద్ధమున్ = వ్యాకరణనిబంధము లేనియపశబ్దమును, నిబద్ధిగాక్ = పరిశుద్ధమైనదానిగా, నిబద్ధిక్ = పరిశుద్ధమైనదానిని, ఒగిక్ = వరుసగా, మహాబద్ధముగాక్ = మిగుల సపరిశుద్ధముగాను, కుకవులక్ = (భ్రమించు) కుకవులను (భాషాజ్ఞానము లేనికవులను), ఔద్ధత్యము = గర్వమును (పరులకావ్యములను దిరస్కరించుటను), మానుకొఱకు = విడుచుటకై, అభినందింతున్ = కొనియాడెదను.

తా. సుశబ్దములఁ బ్రయోగించుట మాని యపశబ్దముల సుశబ్దములుగను, సుశబ్దముల నపశబ్దములుగను భ్రమించుచుఁ బరు లొనరించినగ్రంథములఁ దిరస్కరించుటయే పనిగా సంచరించుచుండు కుకవులఁ గొనియాడెదను. వారు నాగ్రంథమువైపునకు రాకుండెదరుగాక!

అవివేకిపరమైన యర్థము:—

టీ. శుద్ధపదయుక్తికిఁ బడిశుద్ధమగు మోక్షమును జెందుటకు (మోక్ష మనఁగా తనరూపమును దాఁ దెలిసికొనుటవలన కలుగుభ్రాంతినివృత్తి కావున మోక్షము సర్వకాల ములయందును తనకు సిద్ధించియే యున్నది. ఇట్లున్నను, ఆమోక్షమును జెందుటకు ప్రయత్నింపక అజ్ఞానులు చెడుచున్నారని యభిప్రాయము.) తొఱఁగి, అబద్ధముక్ = అసత్యమగుదానిని (ప్రపంచమును), నిబద్ధిగాక్ = సత్యముగాను, నిబద్ధిక్ = సత్యమును (పరబ్రహ్మమును), ఒగిక్, మహాబద్ధముగాక్ = మిగుల నసత్యమైనదానినిగాను, కనుకవులక్ = (భ్రమభ్రాంతినలన) మాచుమన్న (లేక, భావింపుచున్న) సుమ్మండితులను (యథార్థజ్ఞానము లేకున్నను, పండితులనుని యభిమానించుకొనుచుండు నజ్ఞానులను), సౌద్ధత్యముక్ = కుతర్కనిర్జ్ఞాపణములను, మాకుకొఱకుక్, అభినందింతుక్.

తా. నిర్మలమై స్వభావసిద్ధమై యున్న మోక్షమువైపునకు పోక యసత్యమగు ప్రపంచమునే సత్యముగాను, పరబ్రహ్మము నసత్యముగాను తలంచుచు నీవిషయసుఖ ములే సత్యము లనియు నింతకంటె నితరములగు సౌఖ్యములు లేవనియు భ్రాంతిఁజెంది పరమానందరూప మగుమోక్షమును గూడ ధిక్కరించుచుఁ దమ కేమియుఁ దెలియ కున్నను సర్వమును దెలిసితిమని విఱ్ఱవీఁగుచుఁ గుతర్కముల నాచరించుచుండు నవివేకులకు నమస్కారము. వా రీదెసకు రాకుండుదురు గాక!

అవ. ఈకవి యిష్టదేవతాప్రార్థనము ముగించువాఁడై యీక్రిందిపద్యమున సకల భూతములకును నమస్కారము నాచరించుచున్నాఁడు:—

మ. గరిమక్ స్వర్ణ మనేకభూషణము లై కన్పట్టుచందంబునం
బరమాత్ముం డఖిలప్రపంచమయుఁ డై భాసిల్లు న ట్లౌటచే
సురసిద్ధోరగయక్షకిన్నరనరస్తోమాదిశశ్వచ్చరా
చరరూపోజ్జ్వలసర్వభూతములకున్ సద్భక్తితో మ్రొక్కెదన్. 14

టీ. గరిమక్ = గౌరవముచేత, స్వర్ణము = బంగారు (ఒక్కటియైనను), అనేక భూషణములు ఐనానావిధములగు (నామములును రూపములును గల)భూషణములుగా నేర్పడి, కన్పట్టుచందంబునక్ = కనఁబడునట్లు, పరమాత్ముండు = నిర్గుణ నిర్వికార పర బ్రహ్మము, అఖిలప్రపంచమయుండు ఐ=అనేకవిధములగు భేదములుగల యీప్రపంచ మంతయును దానేయై, భాసిల్లుక్ = ప్రకాశించుచున్నాఁడు. అట్లుఁబొటచేక్ = కాఁబట్టి, సుర...భూతములకుక్ - సుర, సిద్ధ, ఉరగ = నాగకుమారులు, యక్ష, కిన్నర, నర (వీరియొక్క),స్తోమ = సమూహములే, ఆది = మొదలుగాఁగల, శశ్వత్ = పలుమాఱు తిరుగు (జన్మపరంపరల నొందు), చర=జంగమములను (సంచరింపఁగలిగినవి), అచర= స్థావరములును (కదలనేరనివి) అగు, రూప=మనుష్యులు మృగములు పక్షులు కొండలు

వృక్షములు మొదలగురూపములతో, ఉజ్జ్వల=ప్రకాశించుచున్న, సర్వ=సమస్తములైన, భూతములకున్ = జంతుజాలమునకు, సద్భక్తితోన్=మిగులభక్తితో, మ్రొక్కెదన్ = నమస్కరింతును.

తా. సువర్ణ మొక్కటియయ్యును అనేకభేదములు గల భూషణములై యున్నట్లు పరబ్రహ్మ మొక్కఁడయ్యును, నానాభేదములు గల ప్రపంచమై తోఁచుచున్నాఁడు. కావున నీప్రపంచములో నెద్దియు నాబ్రహ్మమునకంటె నితరము కాదు. కాబట్టి దేవసిద్ధనాగయక్షకిన్నరమనుష్యసమూహములకును, మఱియు ననేకవిధములై జంగమస్థావరరూపములగు సకలభూతసంఘంబులకును నమస్కారము చేసెదను. (ఈ భూతములు బ్రహ్మరూపము లగుటచే సత్యములయ్యును గల్పితమగు కర్మసంబంధముచే పలుమాఱు జన్మించుచు, మృతినొందుచు, ఒకదేహమును బరిత్యజించుచు, మఱియొక దేహమును గైకొనుచు తిరుగుచుండును. కావున భూతభవిష్యద్వర్తమానకాలములయందలి సకల ప్రపంచమునకును నేను మిగుల భక్తితో వందనము నాచరించెదననుట.)

అవ. తా నీప్రబంధము నొనర్చుటకుఁ గల కారణము నిక్కించ వివరించుచున్నాఁడు.—

వ. అని యిష్టదేవతా ప్రార్థనంబును సద్గురుకీర్తనంబును సంస్కృతాంధ్ర సత్కవిస్తోత్రంబును గావించి యేను ముముక్షుజన హితంబును సంసారసాగరోత్తారకంబును దారకసంఖ్యామనస్కాత్మకంబును జీవ బ్రహ్మైక్యసాక్షాత్కారసాధారణకారణంబు నైన రాజయోగం బంతయు నొక్కప్రబంధంబుగా రచియింప నిశ్చయించి పరమైకాం తంబు శ్రీగురుమంత్రదేవతాతత్త్వానుసంధానంబు సేయుచున్న సమయంబున.

టీ. అని = ఇట్లు, ఇష్టదేవతాప్రార్థనంబును = ఇష్టదేవతలను వేడుటయును, సద్గురుకీర్తనంబును=సద్గురువుల నుతించుటయు, సంస్కృతాంధ్రసత్కవిస్తోత్రంబును= సంస్కృతకవుల నాంధ్రకవుల నుతించుటయును, గావించి=చేసి, ఏను=నేను, ముముక్షు...హితంబును—ముముక్షు = మోక్షమునుగోరి, జన = మనుష్యులకు, హితంబును = మేలుసేయునదియు, సంసార...బును-సంసార = సంసారమనియెడు, సాగర = సముద్రమునుండి, ఉత్తారకంబును = తరింపఁజేయునదియు, తారక...కంబును-తారక = తారకయోగము, సాంఖ్య=సాంఖ్యయోగము, అమనస్క=అమనస్కయోగము, ఆత్మకంబును=స్వరూపముగాఁ గలదియును, జీవ...కారణంబును-జీవ=జీవునకును, బ్రహ్మ = పరబ్రహ్మమునకునుగల, ఐక్య = అభేదమును, సాక్షాత్కార = ప్రత్యక్షముగాఁ దెలిసికొనుటయందు, సాధారణ = సుఖమైన, కారణంబును = సాధనంబును, అని, రాజ

యోగంబుఁ అంతయుఁ = రాజయోగమును సంపూర్ణముగా, ఒక్కఁ ప్రబంధంబుగా = ఒక్కఁ కావ్యముగా, రచియింపఁ = చేయుటకు, నిశ్చయించి, పరమై...బునఁ -పరమ= శ్రేష్ఠమైన, ఏకాంతంబునఁ = విజనస్థలమునందు, శ్రీ ..అనుసంధానంబుఁ -శ్రీ = శోభాయుక్తుఁడైన, గురు = గురువగుమహాదేవాచార్యుఁడె స్వరూపముగాఁగల, మంత్ర దేవతా = తారకమంత్రాధిదేవత (యగు శ్రీరామమూర్తి) యొక్క, తత్త్వ = పరమార్థ పరబ్రహ్మస్వరూపమునొక్క, అనుసంధానంబుఁ = ధ్యానమును, చేయుచుఁ, ఉన్న సమయంబునఁ.

తా. ఇట్లు ఇష్టదేవతలఁ ప్రార్థించి సద్గురువులఁ గొనియాడి సంస్కృతాంధ్ర కవులకు నమస్కరించి సంసార మనుసముద్రమును దరింపఁజేయుటకును, జీవునకును బ్రహ్మమునకును భేదము లేదనువిషయము ప్రత్యక్షముగఁ దెలియఁజేయుటకును, సుఖమగుసాధనమై, మోక్షాపేక్ష గలవారలకు మిగుల మేలుచేయు రాజయోగమును దారకసాంఖ్యామనస్కాము లగు మూఁడు భేదములు గలదానిని సమగ్రముగాఁ గావ్యముచే వర్ణింపఁ బూని నే నేకాంతస్థలమునందుండి మహాదేవగురురూపుఁ డగు శ్రీరామునిపరమార్థరూపమును (నాకును బ్రహ్మమునకును భేదము లేదు; అను విషయమును) ధ్యానించుచుండఁగా (వైపద్యముతో నన్వయించుకొనవలయును.)

సీ. కమనీయవరదివ్యకాంచనచేలంబుఁ గాషాయవస్త్రంబుగా ధరించి
చాపబాణంబులుచంచత్కమండలు దండముల్గాఁగ హస్తములఁబూని
రమణీయరత్నహారంబురుద్రాక్షమాలికగా గళంబున లీలఁ దాల్చి
సీతావధూటిని శ్రీరాజయోగాహ్వ యుథ్యాత్మవిద్యగానవధరించి

తే. ప్రేమ మీఱంగ శ్రీరాము రాము రాము
యనుచుఁ దనపేరు నుడువుచు నద్భుతముగ
శ్రీమహాదేవగురుఁ డైనరామవిభుఁడు
గరుణతోడుత నెదుర సాక్షాత్కరించె. 16

టీ. కమనీయ...చేలంబుఁ -కమనీయ = రమ్యమైన, వర=శ్రేష్ఠమైన, దివ్య=దేవలోకసంబంధమైన, కాంచనచేలంబుఁ = సువర్ణవస్త్రమును, కాషాయవస్త్రంబుగాఁ = కాషాయవస్త్ర మగునట్లుగా (కాషాయవస్త్రమువలె) ధరించి, చాపబాణంబులు = ధనుస్సునుబాణములును, చంచత్...దండముల్ - చంచత్=ప్రకాశించుచున్న, కమండలు = కమండలమును, దండముల్ = దండమును, ఇవి, కాఁగఁ = అగునట్లుగా, హస్తములఁ = చేతులయందు, బూని=ధరించి, రమణీయరత్నహారంబుఁ = మనోహర మగురత్నాలహారములను, రుద్రాక్షమాలికగాఁ, గళంబునఁ = కంఠమునందు, లీలఁ = విలాసముగా, తాల్చి = ధరించి, సీతావధూటినిఁ = సీతాదేవిని, శ్రీ...విద్యగాఁ -

శ్రీ=ఒప్పుచున్న, రాజయోగ = రాజయోగ మనియెడు, ఆవ్యా = పేరుగల, ఆధ్యాత్మ విద్యగాక్ = ఆత్మవిద్యగా, అవధరించి = స్వీకరించి (పార్శ్వమునందుంచుకొని), ప్రేమ మీఱంగక్ = ప్రీతి యధికమగుచుండఁగా (న న్నను గ్రహించి), శ్రీరామరామరామ, అనుచుక్, తనదు పేరుక్ = తనదివ్యనామమును, నుడువుచుక్ = చెప్పుచు, అద్భుత ముగక్ =ఆశ్చర్యము గలుగునట్లుగా శ్రీమహాదేవ గురుఁడు అయిన = శ్రీమహాదేవ గురు స్వరూపుఁ డైన, రామవిభుఁడు=శ్రీరామమూర్తి, కరుణతోడుతక్ =దయతో, ఎమిరక్, సాక్షాత్కరించెక్ = ప్రత్యక్షమయ్యెను.

తా. మనోహర మగుపీతాంబరము కాషాయవస్త్రముగ, ధనుర్బాణంబులు కమండలు దండములుగ, రత్నహారంబులు రుద్రాక్షమాలికలుగ, సీతామహాదేవిరూపమును దాల్చిన వేదాంతవిద్యగా, తననామధేయము నెఱిఁగించుట తారకజపముగ నా శ్రీరామమూర్తి మహాదేవగురుస్వరూపముతో నాపైఁ గరుణ వెలయఁ బ్రత్యక్షమయ్యెను.

(ఇచ్చట శ్రీరామమూర్తికిని, మహాదేవాచార్యునకును అభేదము చెప్పఁబడి యున్నది. శ్రీరామునకుఁ గలపీతాంబరము మొదలగునవి అన్నియు మహాదేవయతీం ద్రునకుఁ గలకాషాయవస్త్రము మొదలగునవిగా వర్ణింపఁబడి యున్నవి. కావున ప్రత్యక్ష మైనవాఁడు రామమూర్తియే యనియు, ఆయనను గురుస్వరూపునిగా నీ కవి భావించె ననియుం పాఠకులు తెలిసికొందురు గాత.)

వ. ఇట్లు శిష్యవాత్సల్యంబున సాక్షాత్కరించి మదీయదీర్ఘదండనమ స్కారంబులు చతుర్విధపురుషార్థప్రద చతురక్షరసమన్విత నారా యణస్మరణపూర్వకంబుగా నంగీకరించి కలకల నవ్వుచు శరీరత్రయ విలక్షణావస్థాత్రయసాక్షీ పంచకోశవ్యతిరిక్తసచ్చిదానందస్వరూప ప్రత్యగాత్ముండవైననీవ సత్యజ్ఞానానందస్వరూపపరమాత్ముండనైన నేను; సత్యజ్ఞానానందస్వరూపపరమాత్ముండ నైన నేన సచ్చిదా నందస్వరూపప్రత్యగాత్ముండవైననీ వని సర్వోపనిషత్సారభూతార్థం బైన పరమతత్త్వరహస్యార్థంబుపదేశించి యీయభేదవిజ్ఞానదృష్టి చేత నిరంతరంబు న న్నవలోకించుచు జీవన్ముక్తిసుఖం బనుభవిం పుము. ప్రారబ్ధభోగావసానసమయంబున ఘటాకాశంబు మహాకాశం బునం గలసినవిధంబున నాయందు విదేహకైవల్యంబు నొందెదు సందేహంబు లే దని యాజ్ఞాపించి యిప్పు డీవు బ్రహ్మాండపురాణం బునం దథ్యాత్మరామాయణం బుమామహేశ్వర సంవాదరూపంబై యొప్పునందు శ్రీరామహృదయం బను నితిహాసంబు సీతాధామాంజ

నేయసంవాదం బనం బ్రవర్తిల్లు నది సంక్షేపరూపంబు గావున నయ్యర్థంబు విస్తరించి యొక్క ప్రబంధంబుగా రచియించి నావేన నంకితంబు నేయుము సర్వపాపవినిర్ముక్తుండవై కృతార్థుండ వయ్యెద వని యానతిచ్చి తిరోహితుండయ్యె నంతట మేల్కొని పరమానంద భరితాంతఃకరణుండనై. 17

టీ. ఇట్లు = ఈప్రకారముగ, శిష్యవాత్సల్యంబునన్ = శిష్యునియందలి ప్రీతి చేత, (గురుజనులయందున్నప్రేమకు భక్తి అనియు, స్త్రీలయందున్నప్రీతి కనురాగ మనియుఁ, సోదరీ సోదర పుత్రశిష్యాదులయందుఁగల ప్రీతికి వాత్సల్య మనియుఁ బేరు.) సాక్షాత్కరించి = ప్రత్యక్షమై, మదీయదీర్ఘదండనమస్కారంబులు = నా సాష్టాంగ నమస్కారములను, చతు...గాన్ - చతుర్విధ = నాలుగువిధములైన, పురుషార్థ = ధర్మార్థకామమోక్షము లనుపురుషార్థములను (పురుషార్థము లనఁగాఁ పురుషునిచే నవ శ్యము సాధింపఁబడవలయుఁ నవి. వీనిఁగో దేనినైనను సాధింపకుండిన జన్మము నిరర్థకము. అందు ధర్మమోక్షములు ప్రధానము; అర్థకామము లప్రధానములు. అనఁగాఁ అర్థ కామముల విడిచియైనను ధర్మమోక్షముల నార్జింపవలయును. ధర్మమోక్షములకు విరుద్ధకామములు వనికిరా వనుట.) ప్రద=ఇచ్చునట్టి, చతురక్షర=నాలుగుఅక్షరములతో, సమన్విత = కూడిన, నారాయణ=నారాయణ అనెడు పేరయొక్క, (ఈనారాయణ పదమునందలి నాలుగు అక్షరములును, క్రమముగ నాలుగుపురుషార్థములకు గలుగఁ జేయు ననిభావము.) స్మరణపూర్వకంబుగాన్ =స్మరించుటయే (లేక, ఉచ్చరించుటయే) మొదలగునట్లుగా ఉచ్చరించుచు, అంగీకరించి, కలకలనవ్వుచున్, శరీర ..ఆత్ముఁడవు- శరీరత్రయ = స్థూలసూక్ష్మకారణము లనుమూఁడు శరీరములకును, విలక్షణ = లేనట్టియు, అవస్థాత్రయ = జాగ్రత్ స్వప్నము సుషుప్తి అనియెడు మూఁడు అవస్థలకును, సాక్షీ= చూచునట్టి, పంచకోశ = అన్నమయము, ప్రాణమయము, మనోమయము, విజ్ఞాన మయము, ఆనందమయము అనునైదుకోశములకంటెను, (కోశ మనఁగాఁ ఆవరించు నది. పరమాత్మస్వరూపము తెలియకుండునట్లు ఆవరించుచున్నవి గావున ఈ అన్నమయా దులకుఁగూడఁ గోశము లని పేరు గలిగెను.) వ్యతిరిక్త = వేఱైనట్టియుఁ సత్ = సత్తా మాత్రస్వరూపుఁడైనట్టియు, (సత్త అనఁగాఁ ఊనికి. ఇదియే పరబ్రహ్మమునకును జీవు నకును స్వరూపము. చిత్ = చైతన్యము, ఆనంద = ఆనందము, స్వరూప = స్వరూపము గాఁగల, ప్రత్యగాత్ముండవు అయిన = జీవుఁడవైన, (సర్వదేశములయందును, సర్వకాల ములయందును, సర్వవస్తువులయందును. ఉండుట అనునొక స్వరూపముతో నిలిచి యుండుట.) చైతన్యము = (జ్ఞానము) ఆనందము (ఇదియె జీవునియాకారము.), నీవ =

నీవే, సత్యజ్ఞానానందస్వరూప పరమాత్ముఁడను = సచ్చిదానంద స్వరూపము గాఁగల పర బ్రహ్మస్వరూపుఁడను, అయిన, నేన = నేనే, సచ్చిదానందస్వరూప ప్రత్యగాత్ముండవు, అయిన, నీవు, అని, సర్వ ..అర్థంబు-సర్వ=సారాంశమును, ఉపనిషత్సారసూత్ర = ఉపనిషత్తులయొక్క పరమాభిప్రాయము, అర్థంబు అయిన = విషయమైన, పరమతత్త్వరహస్యార్థంబున్ =పరతత్త్వమనియెడు రహస్యవిషయమును, ఉపనేశించి, ఈ...దృష్టిచేత్-ఈ=వైనవివరింపఁబడిన, అభేదవిజ్ఞానదృష్టిచేతన్ =జీవబ్రహ్మైక్యము నెఱింగిన యట్టిదృష్టిచేత, నిరంతరంబున్ = సర్వకాలములయందును, నన్నున్ = పరబ్రహ్మస్వరూపుఁడగు నన్ను, అవలోకించుచున్ = చూచుచు (నేను పరబ్రహ్మమును ఒక్కటియే యని నిదిధ్యాసనముచేయుచు), జీవన్ముక్తిసుఖంబున్ = బ్రతికియుండియె మోక్షమునుఁ బొందుట (భ్రాంతినివిడుచుట) వలనఁ గలుగునానందమును, ('నేను మనుష్యుఁడను బ్రాహ్మణుండను' అనుమొదలగు నభిమానము లున్నంతకాలము బహువిధము లగుదుఃఖములు కలుగును. 'నా కీప్రపంచమునందలి వికారము లంటవు. నాకును పరబ్రహ్మమునకును భేదము లేదు' అనుజ్ఞానము దృఢముగఁ గలిగెనేని యీ దుఃఖములు చానిని బాధింపవు. ఇదియే జీవన్ముక్తి) అనుభవింపుము, ప్రా...సమయంబున-ప్రారబ్ధ = ప్రస్తుతశరీరమునందు సుఖదుఃఖ ఫలముల నొసఁగుట కారంభించిన కర్మముయొక్క, భోగ = అనుభవముయొక్క, అవసానంబునన్ = అంతమునందు (మరణసమయమునందు ప్రారబ్ధకర్మ మనుభవించిన నే యీశరీరము తొలఁగిపోవును. ఇదియే మరణము.) ఘటాకాశంబు = కుండలోని యాకాశము, మహాకాశంబునన్ =సర్వవ్యాపక మగునాకాశమందు, కలిసినరీతిఁబునన్ = అప్రయత్నముగనే ఐక్యమును బొందినట్లు, (ప్రతిష్ఠలమునందును ఆకాశము కలదు గదా! కుండలోపల నున్నయాకాశము, లేక, కుండలోపల జలములోఁ బ్రతిబింబించిన యాకాశము ఆకుండపగిలిపోవఁగానే మహాకాశములో నప్రయత్నముగఁ గలసి పోవుట ప్రత్యక్షము.) నాయందున్ =పరబ్రహ్మస్వరూపుఁడ నగునాలోన, విదేహకైవల్యంబున్ = దేహోపాధి లేకపోవుటచేతఁ బరిపూర్ణ మగునైక్యమును (మోక్షమును), ఒందెదు = పొందఁగలవు. సందేహంబు లేదు, అని ఆజ్ఞాపించి, ఇప్పుడు ఈవు = నీవు, బ్రహ్మాండ పురాణంబునందున్, అధ్యాత్మరామాయణంబు, ఉమామహేశ్వరసంవాదరూపంబై = పార్వతీపరమేశ్వరుల ప్రశ్నోత్తరరూంబుగ, ఒప్పున్ = కలదు, అందున్ =ఆ అధ్యాత్మ రామాయణంబునందు, శ్రీరామహృదయంబు, ఇతిహాసంబు=కథ, సీతారామాంజనేయ సంవాదంబున్ =సీతారామహనుమంతులసంవాదముతో, ప్రవర్తిల్లున్ =ఉన్నది. (సీతా మాంజనేయులసంవాదమే ఆశ్రీరామహృదయమునందలివృత్తాంతము అనుట.) అది = ఆకథ, సంక్షేపరూపంబు = మిగులసంగ్రహంబుగా నున్నది, కావునన్, అయ్యర్థంబున్ = ఆకథయందలివిషయంబును, విస్తరించి, ఒక్కప్రబంధంబుగాన్ = ఒకకావ్యముగా, రచి

యించి=చేసి, వాపేరక్=నాపేరుతో, అంకితంబునీయుము=నాకు కృతి యిమ్ము, సర్వ పాపవినిర్ముక్తుండవు ఐ=పాపరహితుండవై, కృతార్థుండవు అయ్యెదవు, అని, ఆనతిచ్చి = ఆజ్ఞాపించి. తిరోహితుండు = అంతర్ధానముఁ బొందినవాఁడు, అయ్యెక్, అంతటక్ = తర్వాత, మేల్కని = ధ్యానమును జాలించి, పరమ...నై-పరమ = అధికమగు, ఆనంద= సంతోషముతో, భరిత = నిండిన, అంతఃకరణుఁడను ఐ = మనస్కులవాఁడ నై, (ఉత్తర పద్యముఁతో నన్వయము.)

తా. ఇట్లానామహాదేవగురురూపుఁ డగుశ్రీరామమూర్తి శిష్యునియందలి ప్రేమాతిశయముచేఁ బ్రత్యక్షు నైమై, ధర్మార్థకామమోక్షముల నొసంగఁజాలునక్షరములు గల నారాయణనామము నుచ్చరించుచు నే నొనర్చు సాష్టాంగనమస్కారముల నంగీకరించి పకపక నవ్వుచు, "నాకంటె నీవు గాని నీకంటె నేను గాని వేఱుకాము. నీవు స్థూలసూక్ష్మకారణశరీరములకంటె వేఱై జాగ్రదాది లగునవస్థలఁ జూచుచుఁ బంచ కోశముల నతిక్రమించి సచ్చిదానందస్వరూపుఁడవై యున్నావు. నేనును అట్లే యున్నాను. కావున మన కిరువురకును భేద మించుకైనను లేదు. ఈఅభేదదృష్టిని మనసునందు స్థిరముగ నిలిపికొని జీవన్ముక్తి ననుభవింపుము. ప్రారబ్ధానుభవము ముగిసినపిదప ఘటాకాశము మహాకాశమునం దైక్యముఁ బొందినట్లు నాయం దైక్యము నొందెదవు" అని సర్వోపనిషత్సార మగువిషయము నుపదేశించి, మరల "ప్రస్తుతము నీవు చేయవలసినకార్య మొకటి కలదు. బ్రహ్మాండపురాణంబునఁ బార్వతీపరమేశ్వర సంవాదరూపముగ నధ్యాత్మరామాయణము కలదు. దానియందు సీతారామాంజనేయ సంవాదరూప మగుశ్రీరామహృదయ మను నితిహాసము మిగుల సంక్షేపముగ నున్నది. దానినివిస్తరించి యొకకావ్య మొనరించి నాకుం గృతి యిమ్ము. దీనిచే సకల పాపరహితుఁడవై కృతకృత్యుఁడ వగుదువు." అని యాజ్ఞాపించి యంతర్ధానమును బొందెను. తర్వాత నేనును సమాధిని విడిచి యాచార్యుని పరమానుగ్రహమువలన నుల్లాసముఁ బొందుమనస్సుతో.

కృతికర్తృభాగ్యప్రశంస

శా. శ్రీవిశ్వేశ్వరపార్వతీప్రియదముక్ శ్రీజానకీరామవా
క్యావిర్భూతము మారుతాత్మజసుబోధ్యం బై తగన్ శ్రీరుచా
దేవాచార్యవరాంకితంబుగను ధాత్రి న్రాజయోగంబు సం
భావింపన్ రచియింపఁగల్గె నిఁక నాభాగ్యంబు సామాన్యమే? 13

టీ. శ్రీ.. దమున్ - శ్రీ = సంపద్యుక్తులైన. విశ్వేశ్వర = ఈశ్వరునకును, పార్వతీ = పార్వతీదేవికిని, ప్రియదమున్ = సంతోషము గలిగించునట్టియు, శ్రీ...

భూతము-శ్రీజానకీ = సీతాదేవియొక్కయు, రామ = శ్రీరామునియొక్కయు, వాక్య= వాక్యములనుండి, ఆవిర్భూతము = పుట్టినట్టియు, మారుతాత్మజసుబోధ్యంబు = ఆంజనేయునకు బాగుగఁ దెలుపఁ దగినదియుం (ఆంజనేయున కుపదేశించినది.) ఐ=అయిన, రాజయోగంబుఁ = తారకసాంఖ్యామనస్కరూప మగురాజయోగమును, తగఁ = ఒప్పునట్లుగా, శ్రీ...గను-శ్రీమహాదేవాచార్యవర=మహాదేవయతి యను నాచార్యశ్రేష్ఠునకు, అంకితంబుగను=సమర్పితంబుగ, ధాత్రిఁ=భూమియందు, సంభావింపఁ = సర్వజనులును గౌరవించునట్లుగా, రచియింపఁ గల్గెఁ = చేయుటకుఁ బటుస్థమయ్యెను. (కావ్యముగా రచించుట తటస్థ మయ్యె ననుట.) ఇఁక=ఇప్పుడు (లేక ఇట్లగుటచేత), నాభాగ్యంబు= నాయదృష్టము, సామాన్యమే = స్వల్పమైనదా?

తా. పార్వతీపరమేశ్వరులకు సంతోషకర మై, మహానుభావుఁ డగు హనుమంతునకు సీతారాములు చేసినయుపదేశమే స్వరూపముగాఁ గలిగిన యీ రాజయోగమును, ఒక ప్రబంధముగా రచియింప సమకూరెను. అందును సదాచార్యులలోనుత్తమోత్తముఁ డగుమహాదేవాచార్యుఁడు కృతిపతి యయ్యెను. ఇఁక నాభాగ్యమునకు మితి గలదా?

క. దివ్యము భవ్యంబగు,మతాఁకవ్యము సంతతము మోక్షకాములచేఁ
తవ్యము వక్తవ్యమునుం,తవ్యము భావ్యమునుగీర్తితవ్యముగాదే?

టీ. దివ్యము = శ్రేష్ఠమయినదియు, భవ్యంబు = క్షేమకర మైనదియు, అగు మతాఁకవ్యము = అయిన నాకావ్యము, సంతతముఁ = ఎల్లప్పుడును, మోక్షకాముల చేఁ = మోక్షేచ్ఛగలవారిచే, శ్రోతవ్యము=వినఁదగినదియు, వక్తవ్యము = పఠింపఁ దగినదియుఁ, మంతవ్యము = మననము, (లేక విచారణము చేయఁ దగినదియు), భావ్యమును = అన్నింటిలో నుత్తమమని తలఁపఁదగినదియు, కీర్తితవ్యము = కొనియాడఁదగినదియు, కాదే=కాకుండునా? (అగుననుట)

తా. వైపద్యమునందు వర్ణింపఁబడినవిధముగ నుపదేశ మొనర్చినవారు, దాని గ్రహించినవారును, ఆచరిత్రమును మిగుల నాదరముతో గ్రహించినవారును, కృతిపతియును, ఉత్తమోత్తము లై యుండుటచే నేను రచింపఁబోవుకావ్యము పరమపవిత్ర మైనదియుఁ లోకులకు క్షేమము కలిగింపఁ జాలినదియుఁ గాఁగలదు. మోక్షేచ్ఛగల ప్రతిమనుజుఁడును సదా దీని నాకర్ణించుచుఁ బఠించుచు దీనియర్థమును మననము సేయుచు దీనికంటె నుత్తమ మైనది మఱియొకటి లేదని ప్రశంసింపఁగలరు. దీనికి సంశయము లేదు.

వ. అని విచారించి సంతోషభరితచిత్తుండ నై యదీయాచార్యపరంపరావతారంబు నభివర్ణించెద. 23

టీ. ఆని = పైనఁ జెప్పినవిధముగ, విచారించి, సంతోషభరితచిత్తుండను ఐ= సంతోషముచేఁ బూర్ణ మగుమనస్సు గలవాఁడ నై, మదీయ...అవతారంబుఁ - మదీయ = నాసంబంధముగల, ఆచార్య = గురువులయొక్క, పరంపరా=వరుసయొక్క, అవతారంబుఁ = క్రమమును, అభివర్ణించెదఁ=వర్ణించెదను. (గ్రంథారంభమునకు ఊప క్రమించితి నని భావము.)

తా. పైన వర్ణించినవిధముగా నామహాభాగ్యమును గూర్చియుఁ గావ్యము యొక్క మాహాత్మ్యమును గూర్చియుం విచారించి మిగుల సంతోషముతోఁ దత్క్షణమే కావ్యము నుపక్రమించి దానిమొదట నలంకారంబుగ నాగురుపరంపరను వర్ణింప నారం భించినాఁడను —

గురుపరంపరాభివర్ణనము

అవ. వంశము రెండువిధములు:—విద్యావంశము, జన్మచేఁగలుగువంశము. అందు శరీరమును మాత్ర మొసంగఁగలజన్మవంశముకంటె సర్వవ్యవహారసాధన మగుజ్ఞాన మొసంగిన విద్యావంశ ముత్తమ మను నభిప్రాయమును సూచించుచు కవి మొట్టమొదట గురుపరంపర నభివర్ణించుచున్నాఁడు:

శా. సత్తామాత్రుఁడు నిర్విశేషు డు తనూసర్వేంద్రియప్రాణహృ
చ్చిత్తాహంకృతిధీప్రకాశకుఁడు సచ్చిత్తోషకాయుండు వి
ద్వత్తాపాంధతమఃప్రదీపయుయు: డాత్మస్వామి భాసిల్లె శ్రీ
దత్తాత్రేయగురుం డనంగ జగదంతర్యామి రై మున్నిలన్. 21

టీ. సత్తామాత్రుఁడు=సత్తయె. (ఉనికియె, లేక దేశకాలవస్తువులవలనఁగలుగు మార్పులు లేక పోవుటయే) స్వరూపముగాఁ గలవాఁడును, నిర్విశేషుఁడు=భేదములు, విచారములు, ధర్మములు లేక ఏకస్వరూపు:డై యుండువాఁడును, తను ..ప్రకాశ కుఁడు-తను=స్థూలసూక్ష్మకారణశరీరములను, సర్వేంద్రియ=సమస్తములగు నింద్రియము లను, ప్రాణ=ప్రాణములను, హృత్=మనస్సును (సంకల్పముఁజేయునంతఃకరణము), చిత్త, (సందేహించునట్టియంతఃకరణము) అహంకృతి=అహంకారమును, (ఇది. "ఈపని నెట్టి నను జేయుదును" అని యుక్తాయుక్తవిచార ణముకూడఁ జేయక త్వరపడు నంతఃకరణము), ధీ=బుద్ధిని (ఇది యుక్తాయుక్తవిచారపూర్వకముగఁ గార్యములను నిశ్చయించు నంతఃకరణము. అంతఃకరణ మొక్కటియేయైనను, ఆయావృత్తులచే, అనఁగాఁ ఆయావృత్తులు గలిగినసమయములయందు ఆయాపేర్లచే వ్యవహరింపఁబడుచున్నది. అని తెలిసికొనవలయును). ప్రకాశకుఁడు=ప్రకాశింపఁజేయువాఁడును, సత్ ...కాయుండు-సత్ = సత్యమును, చిత్ =జ్ఞానము, తోష=ఆనందమును, కాయుండు=స్వరూపముగాఁ గలవాఁడును,

విద్వత్...మయుఁడు-విద్వత్=జ్ఞానులయొక్క, తాప=తాపత్రయ మనియెడు, ఘంధ తమిస్ర=గాఢాంధకారమునకు, ప్రదీపమయుఁడు=దీపముతో సమానుఁడు (స్తోఁగొట్టు వాఁడు) అగు, ఆత్మస్వామి=పరబ్రహ్మరూపుఁడు, శ్రీదత్తాత్రేయగురుండు అనంగక్ = శ్రీదత్తాత్రేయాచార్యుఁ డనుపేర, జగదంతర్యామి యై = సర్వజగత్తులను నియమించు వాఁడై, ఇలక్ = ఈభూమియందు, మున్ను=పూర్వకాలమున, భాసిల్లెక్ = ప్రకాశించెను. (కలఁ డనుట.)

తా. దేశకాలవస్తువులచేఁ గల్గుభేదములు లేక (సర్వదేశములయందును, సర్వకాలములయందును సర్వవస్తువులయందును ఒక్కరూపముగ నుండుచు) మనోబుద్ధి చిత్తాహంకారములకు సాక్షియై సచ్చిదానందరూపుఁ డై యాశ్రితులనువారి తాపత్రయములఁ బడఁంచుచు, నొక్కకూటస్థపరబ్రహ్మము (భ్రాంతి లేనిదేవుఁడు) సకల జగంబుల నియమించుచు, దత్తాత్రేయాచార్యుఁ డనుపేర భూమిపై వలుఁగొందు చుండెను.

క. ఆదత్తాత్రేయగురు, శ్రీదివ్యపదారవింద సేవాదిశ్రీ
మోదుఁడు ప్రత్యక్షప్ర, హ్లాదుండన శ్రీజనార్దనాహ్వాయుఁ డొప్పున్.

టీ. ఆదత్తా...దుఁడు - ఆ దత్తాత్రేయగురు = దత్తాత్రేయాచార్యునియొక్క, శ్రీ=మంగళకరము లైనట్టియు, దివ్య=ఉత్తమోత్తమము లైనట్టియు, పదారవింద=పాదకమలములయొక్క, సేవాది=సేవ మొదలగునవియే (లేక, సేవ మొదలగుదానిసలనఁ గలిగిన), శ్రీమోదుఁడు=సంపదచే సంతోషించువాఁడు, (లేక, సంపదయే సంతోషముగాఁ గలవాఁడు) అగు, శ్రీజనార్దనాహ్వాయుఁడు=జనార్దనుఁడనుయోగి, ప్రత్యక్ష ప్రహ్లాదుండు అనక్ = ప్రత్యక్షముగాఁ గానవచ్చుచున్న ప్రహ్లాదుఁడో యనునట్లు, ఒప్పున్=ప్రకాశించుచుండెను.

తా. ఆదత్తాత్రేయగురువునకు శిష్యుఁ డై యమ్మహానుభావుని పాదసేవయే తనకు మహోన్నతపదవిగ నానందించుచుఁ బ్రత్యక్షముగాఁ గానవచ్చు ప్రహ్లాదుఁడో యన జనార్దనయోగి జగత్ప్రసిద్ధుఁ డై యుండెను.

మ. తనసౌశీల్యము శాస్త్రచింతనము నాత్మజ్ఞానముం జూచి హె
చ్చినకూర్మి న్నిజదివ్యరూపములతో శ్రీభారతీమోక్షకా
మిను లేతెంచి యహర్నిశంబుఁ దను నెమ్మిం గొల్వఁగా శ్రీజనా
ర్దనయోగీశ్వరుఁ డొప్పె నెల్లెడ నవిద్యాధ్వాంతమార్తాండుఁ డై. 25

టీ. తనసౌశీల్యము=తనసత్ప్రవర్తనము, శాస్త్రచింతనమున్ = శాస్త్రవిచారమును, ఆత్మజ్ఞానమున్ =ఆత్మజ్ఞానమును, చూచి, హెచ్చినకూర్మిన్ =అధికమైనప్రేమచేత, నిజ

నివ్యరూపములతోఁ = తమలోఁకోత్తరము లగునాకారములతో, శ్రీ భారతీమోక్షకామినులు=లక్ష్మీ-సరస్వతీ-పార్వతులు. (సదాచారమును జూచి లక్ష్మీయు, శాస్త్రజ్ఞానమును జూచి సరస్వతియుం బ్రహ్మజ్ఞానమును చూచి పార్వతియుం చెంతఁజేరి రనియుఁ, ఈజనార్దనయోగి విష్ణుబ్రహ్మమహేశ్వరరూపుఁ డనియు భావము.) ఏతెంచి = వచ్చి, అహర్నిశంబుఁ = రేయుం బవలు, తనుఁ = తనను, నెమ్మిఁ = ప్రేమతో, కొల్వఁగాఁ = సేవించుచుండఁగా, శ్రీజనార్దనయోగీశ్వరుఁడు, ఎల్లెడఁ = అంతటను, అవిద్యాధ్వాంతమార్తాండుఁడై=అవిద్య యనెడి (లేక, అజ్ఞాన మనెడి) చీఁకటికి సూర్యునివంటివాఁడై, (జీవులకు అవిద్య యనునది ఆవరణము. కావున దానినిఁ దొలఁగించి వారిని ముక్తులను జేయుఁచు అనుట.) ఒప్పెఁ = ప్రకాశించెను.

తా. ఆజనార్దనయోగీశ్వరునిధర్మప్రవర్తనమును జూచి లక్ష్మీయుఁ, విద్యాసమృద్ధిని జూచి సరస్వతియుఁ, బ్రహ్మజ్ఞానమును జూచి పార్వతియు నాయన నాశ్రయించి స్త్రీస్వరూపములతో మిగుల ననురాగవతులై సేవించుచుండిరి. ఇట్లపరిమిత మగు ప్రభావముతోఁగూడి త్రిమూర్తులస్వరూపము గలవాఁడై యాశ్రితులయజ్ఞానమును ధ్వంసముగావించి, మోక్షము నొసంగుచు నాథుఁడు ప్రకాశించుచుండెను.

తే. ఆజనార్దనగురున కత్యద్భుతముగ
శ్రీమదేకోగురుస్వామి శిష్యుఁడయ్యె
మును వసిష్ఠమహామునీంద్రునకు నర్థి
దాశరథి భక్తుఁ డైనచందంబు దనరు. 24

టీ. ఆజనార్దనగురునకుఁ, అత్యద్భుతముగఁ = మిగుల నాశ్చర్యముగ, శ్రీమదేకోగురుస్వామి = బ్రహ్మజ్ఞానము గలయేకోగురుస్వామి యనునతఁడు, మును = పూర్వకాలమున, వసిష్ఠమహామునీంద్రునకుఁ = వసిష్ఠమహర్షికి, అర్థిఁ = ఆదరముతో, దాశరథి = శ్రీరాముఁడు, భక్తుఁ డైనచందంబు = శిష్యుఁడైనవిధము, తనరఁ = ఒప్పునట్లుగా, శిష్యుఁడు, అయ్యెఁ.

తా. మున్నారామభద్రుఁడు వసిష్ఠమహామునికి శిష్యుఁ డైనట్లు బ్రహ్మవేత్తలలో నగ్రేసరుం డగు నేకోగురుస్వామి యాజనార్దన యోగీంద్రునకు శిష్యుఁడయ్యెను.

సీ. తనదువై రాగ్యంబుఁ గనుఁగొని సిగ్గుచే
సనకాదిమును లజుఁ వెనుక నొదుగఁ
దనదుసద్భక్తిచేఁ దగఁ గట్టువడి యింట
శ్రీకృష్ణుఁ డాత్మీయసేవఁ జేయఁ
దనదువిజ్ఞానతీర్థమునందుఁ గ్రుంకుచు
గంగాదినదులెల్ల గంతు లిడఁగఁ

దనదు పూర్ణాత్మసంతతసమాధినిఁ జూచి
ప్రహ్లాదుఁ డాశ్చర్యపరతనొంద
తే. స్వకృతగీతాదిశాస్త్రభాష్యంబు లెల్ల
వేదతుల్యంబు లై ధాత్రి వెలయుచుండ
వామదేవశుకార్జునవ్యాసభీష్మ
సదృశుఁ డోగోజనార్దనస్వామి వెలసె. 25

టీ. తనదువైరాగ్యంబుఁ = తనకుఁగలవైరాగ్యాతిశయమును, గనుఁగొని = చూచి, సిగ్గుచేఁ = తమకట్టివైరాగ్యము లేదనునవమానముచేత, సనకాదిమునులు = బ్రహ్మయొక్క మానసపుత్రులగు (సంకల్పముచేతనే జనించినవార లగు) సనకసనందనాది ఋషులు, అజువెనుక = బ్రహ్మదేవుని వెనుకభాగమున, ఒదుఁగఁ = దాఁగుచుండఁగా, (ఇచ్చట బ్రహ్మమానసపుత్రులగువారు బ్రహ్మకుసమీపమునందుండుట స్వభావమేయైనను, ఏకోగురుస్వామియొక్క వైరాగ్యమును జూచి, సిగ్గుచెందుటచేఁ గలిగినదిగా నుత్ప్రేక్ష చేయఁబడెను.) తనదుసద్భక్తిచేఁ = తనయొక్క అత్యుత్తమమైనభక్తిచేత, తగఁ = ఒప్పునట్లుగా, కట్టువడి, ఇంట = తనగృహమునందు, నిలిచి, శ్రీకృష్ణుఁడు, ఆత్మీయసేవ = తనయొక్కసేవను, చేయ = చేయుచుండఁగా, తనదువిజ్ఞానతీర్థమునందుఁ = తనయొక్క బ్రహ్మజ్ఞాన మనియెడుతీర్థమందు, క్రుంకుచుఁ = స్నానముచేయుచుఁ, గంగాదినదు లెల్ల = గంగమొదలగు లోకపావనము లైననదులన్నియు, గంతులిడఁగ = విజృంభించుచుండఁగా, (గంగాదినదులు లోకమును బావనముసేయుట స్వాభావికమే యైనను అది యేకోగురుస్వామియొక్క జ్ఞానతీర్థమునందు మునుంగుటవలనఁ గలిగినదిగా నిచట నుత్ప్రేక్షింపఁబడెను.) తన...సమాధిని-తనదు = తనయొక్క, పూర్ణ = సర్వవ్యాపకుఁడైన, ఆత్మ = పరబ్రహ్మమునకు సంబంధించిన, సంతత = అధికమగు (లేక, సర్వకాలసర్వావస్థలయందు నొక్కటేరీతిగా నున్న), సమాధిని = ధ్యానమును, చూచి, (పరమాత్మ సర్వవ్యాపకుఁడు గావున ఆయన నెఱింగినయోగి ఏయేవిషయముల సంకల్పించినను సర్వము సమాధి నాచరించినట్లే యగు నని తెలిసికొనవలయును.) ప్రహ్లాదుఁడు, ఆశ్చర్యపరత = మిగుల నాశ్చర్యము గలిగియుండుటను, ఒందఁ = పొందుచుండఁగా, స్వకృతగీతాదిశాస్త్రభాష్యంబులు ఎల్ల = తనచే రచియింపఁబడిన భగవద్గీతాభాష్యము మొదలగునవి యన్నియు, (ఏకోగురుస్వామిచే రచియింపఁబడిన వ్యాఖ్యానము లేవియును గానరావు. కావున బ్రకృతమున నీకవి శంకరభగవత్పాదులకును ఏకోగురుస్వామికిని అభేదము చెప్పినాఁడని తోఁచుచున్నది) ధాత్రి = భూమియందు, వేదతుల్యంబులు ఐ = వేదములతో సమానములై, వెలయించు = ప్రకాశించుచు (లేక, ప్రసిద్ధిఁ జెందుచు), ఉండఁ = ఉండఁగా, వామదేవ-శుక-అర్జున-వ్యాస-భీష్మ-సదృశుఁడు = వామ

దేవాదులతో సమానుఁడు అగు. ఏకోజనార్దనస్వామి=జనార్దనయోగీంద్రుని శిష్యుఁడగు ఏకోగురుస్వామి, (కుమారుని పేరుతోఁగూడ తండ్రి పేరును, శిష్యుని పేరుతోఁగూడ గురువు పేరును కలిపి చెప్పుట కొన్ని దేశములలో నాచారము. ఆంధ్రకావ్యములలోఁ బలుచోట్ల నిట్టిప్రయోగములను జూడవచ్చును.) వెలసెన్ = ప్రసిద్ధుఁడై యుండెను.

తా. తనవైరాగ్యమును జూచి సిగ్గుపడి సనకసనందనాదులు సత్యలోకమును విడిచివచ్చుటకు సందేహించుచుండ, తనభక్తిచేఁ గట్టువడి భక్తపరాధీనుఁడగు శ్రీకృష్ణుఁడు తనగృహమునందే వసియించి సర్వవిధముల తోడ్పడుచుండఁ, ద్రిభువనపావనము లని ప్రఖ్యాతిఁ జెందియున్న గంగాదిపుణ్యనదు లన్నియుఁ దన బ్రహ్మజ్ఞానతీర్థ మున నోలలాడి మిగులఁ బ్రభావమును సంపాదించుకొనుచుండఁ, దా రచించిన గీతా భాష్యాదులు వేదములట్లు పరమప్రమాణములై తనరారుచుండ, నజ్ఞానార్దనయోగీంద్ర శిష్యుఁ డగు ఏకోగురుస్వామి వామదేవుఁడు, శుకుఁడు, అర్జునుఁడు, వ్యాసుఁడు, భీష్ముఁడు మొదలగువారితో సమానుఁడై ప్రసిద్ధిగాంచెను. (ఆమహాత్ముని పరబ్రహ్మ నిష్ఠను జూచి ప్రహ్లాదుఁడు సైతము ఆశ్చర్యపడుచుండె ననుట.)

క. ధరలో నారాయణునకు, నరుగతి నేకోజనార్దనస్వామికి శ్రీ
నరహరిమహేశగురుఁడ, చ్చెరువుగసద్భక్తిమెఱయశిష్యుండయ్యెన్.

టీ. ధరలోన్ = భూమిపై, నారాయణునకున్ = శ్రీకృష్ణునకు, నరుగతిన్ = అర్జునుని యట్లు. ఏకోజనార్దనస్వామికిన్ = జనార్దనయోగీంద్రుని శిష్యుఁడగు ఏకో గురుస్వామికి, నరహరిమహేశగురుఁడు = నరహరి మహేశ్వరుఁడను మహాత్ముఁడు, (ఇచ్చట మహేశ్వరుఁ డనునది నరహరి యనునాతని తండ్రిపేరుగా నుండు నని యూహింపవలసియున్నది. అట్లు గాకున్నను యతులకు శివవాచకములును విష్ణువాచ కములును అగుపదములును ఉపపదములుగ చేర్చుట కలదు. ఉదా:—శివనారాయణ. తీర్థుఁడు మొదలగునవి.) అచ్చెరువుగన్ = ఆశ్చర్యముకలిగించునట్లుగ, సద్భక్తి మెఱయన్ = మిగులభక్తితో, శిష్యుండు అయ్యెన్, (భక్తితో నాయేకోగురుస్వామి నాశ్రయించె ననుట.)

తా. శ్రీకృష్ణునికి అర్జునుఁడు శిష్యుఁడైనట్లు ఆయేకోగురుస్వామికి నరహరి మహేశ్వరుఁ డనుమహాత్ముఁడు మిగుల భక్తియుక్తుఁడై శిష్యుఁడయ్యెను. (ఈగురు శిష్యులు లోకమున కాశ్చర్యము గలిగించుచుండి రనుట.)

చ: అతఁడు సమస్తభూతబహిరంతరనావృతబోధమూర్తియై
వితతసమాధి నుండునెడ వేల్పులు సూచి యితం డయారె యా
శతధృతియో రమావరుఁడొ శంకరుఁడో శుకుఁడో యటంచు న
ద్భుతమును బొందుచుండఁ బరిపూర్ణత నొప్పె ధరాతలంబునన్.

టీ. అతఁడు = ఆనరహరిగురువు, సమస్త...మూర్తి-సమస్తభూత = ఆకాశాది పంచభూతములయొక్కయుఁ, లేక, పంచభూతవికారములగు సకల ప్రాణులయొక్కయుఁ, బహిరంతఃకృ = లోపల వెలుపల, అసావృత = ఆవరింపఁబడని (అజ్ఞానావరణము లేని), బోధ = అపరోక్షజ్ఞానమే (బ్రహ్మమే తా నని యెఱుంగుటయె), మూర్తి ఐ=స్వరూప ముగాఁగలవాఁడై (స్వప్రకాశస్వరూపుఁడై యనుట), వితతసమాధిక్ = ఎక్కు డైన ధ్యానమునందు (ధ్యాననిష్ఠుఁడై యనుట), ఉండునెడక్ = ఉన్నప్పుడు, వేల్పులుఁ = దేవతలు, చూచి, ఇతండు=ఈయోగి, అయ్యారే=ఆహా! ఆశతథృనియో = ఆబ్రహ్మమో, రమావరుఁడో = విష్ణువో, శంకరుఁడో = రుద్రుఁడో, శుకుఁడో = శుకమహర్షియో, (అగునుగాని సామాన్యుఁడు కాఁడు. అని ఆధ్యాహార్యము.) అటంచుక్ =ననుచుక్, అసంభావ్యమునుక్ = ఆశ్చర్యమును, పొందుచుక్, ఉండక్ =ఉండఁగా, పరిపూర్ణుఁడక్ =సంపూర్ణుఁడై, (సర్వగుణములచేత సంపూర్ణుఁడై, లేక, పరబ్రహ్మరూపుఁడై యనుట.), ధరాతలంబునక్ =భూమియందు, ఒప్పెక్ = ప్రసిద్ధిగాంచెను.

తా, సర్వప్రపంచమునకును లోపల వెలుపల నిండియున్నట్టియు, అజ్ఞానావరణము లేనట్టియు, స్వప్రకాశస్వరూపము గలిగి నిర్వికల్పసమాధియందు (ధ్యానించువాఁడు, ధ్యానము, ధ్యానింపఁదగినది అనుభేదములు లేనిసమాధియందు) ఉండునప్పుడు నరహరియోగినిఁ జూచి దేవత లందఱు, 'అహా! యీతఁడు బ్రహ్మమో, విష్ణువో, రుద్రుఁడో, శుకమహర్షియో కాని సామాన్యుఁడు కాఁడు' అని యాశ్చర్యపడుచుందురు. ఇట్లు సర్వభూతములకు నాశ్చర్యకరము లగు సద్గుణసమృద్ధితో ప్రత్యక్ష పరబ్రహ్మమో యన నాతఁడు భూమియందుఁ బ్రసిద్ధిఁ బొందియుండెను.

క. ఆనరహరిసద్గురునకు, శ్రీనాగోరామగురుఁడు శిష్యుండై వి
జ్ఞానంబునఁ బ్రత్యక్షుఁ, శ్రీనారాయణుఁ డనం బ్రసిద్ధి వహించెన్. 23

టీ. ఆనరహరి సద్గురునకున్ =నరహరి యనుగురువునకు, శ్రీనాగోరామగురుఁడు= బ్రహ్మజ్ఞానవంతుఁ డగునాగోరాముఁ డనువాఁడు, శిష్యుండు ఐ, విజ్ఞానంబునన్ = పరబ్రహ్మమే తానని తెలిసికొనుటయందు, శ్రీనారాయణుఁడు = నారాయణమహర్షి, లోకోత్తమ మగు (ధర్మము నశించినప్పుడు దాని నుద్ధరించుటకు నారాయణమహర్షి యను పేర నవతరించిన విష్ణువు), అనక్ = అనఁగా, ప్రసిద్ధిక్ = విఖ్యాతిని, వహించెన్ = పొందెను.

తా. నాగోరామగురువనువాఁడు ఆనరహరిగురునకు శిష్యుఁడై బ్రహ్మజ్ఞానప్రభావముచే నారాయణమహర్షియొక్క యపరావతారమో యన ప్రసిద్ధిఁ బొందెను.

శా. రాజన్మూర్తులతోడఁ బెంపెసఁగువారాగోర్యపరశ్యాళు లు
తేజం బొప్ప సహాయు లై మెఱయ నద్దివ్యప్రబోధస్ఫు

బ్రాజాస్య న్వరియించి మోక్షసుఖసామ్రాజ్యంబుతోనొప్పె నా
గోజీనామగురుండు పండితులు కోర్కి ల్దీర్చ సేవింపగన్. 29

టీ. రాజన్మూర్తులతోడక్ = ప్రకాశించుచున్న యాకారములతో (మనుష్య
రూపమును దాల్చియనుట), వెంపు ఎసఁగు=వృద్ధిపొందుచున్న, వై ..ఆళులు-వైరాగ్య=
ఇహపరలోకములయందు ఇచ్ఛలేకపోవ్రట (చిత్తవిశ్రాంతి) అనెడు, ఆళులు =
చెలులు, ఉత్తేజంబు = అధిక మగుతేజస్సు, ఒప్పుక్ = ప్రకాశింపఁగా (సకలలోకముల
యందును ప్రసిద్ధికలుగునట్లు), సహాయము ఐ=సహాయభూతురాండ్రై, మెఱయక్ =
ప్రకాశింపఁగా (వైరాగ్యము, ఉపరతి యనియెడు చెలికత్తెలతోఁగూడి. అనుట.),
అద్వి ..స్యక్-అద్వివ్య=ఆయుత్తమమైన, ప్రబోధ = బ్రహ్మజ్ఞాన మనియెడు, స్ఫురత్ =
ప్రకాశించుచున్న (సౌందర్యముగల), రాజాస్యక్ = స్త్రీని, వరియించి = వివాహమాడి,
నాగోరామగురుండు = నాగోరామగురువు, పండితులు = విద్వాంసులు (లేక, బ్రహ్మ
జ్ఞానులు). కోర్కుల్ దీరక్ = కోరిన కోర్కులు సిద్ధించుటకై. సేవింపఁగక్ = సేవించు
చుండఁగా, మోక్ష...తోక్ - మోక్షసుఖ = బ్రహ్మానంద మనియెడు, సామ్రాజ్యంబు
తోక్ = చక్రవర్తిత్వముతో (పరమానందమే రాజ్య మనుట.) ఒప్పెక్ = ప్రకాశించు
చుండెను.

తా. ఆనాగోరామగురువు వైరాగ్యోపరతులు చెలికత్తియలుగాఁ గలిగి, జగ
త్ప్రసిద్ధిఁ బొందియున్న బ్రహ్మజ్ఞాన మను నుత్తమకాంతను వివాహమై, మోక్షసుఖ
మనియెడు సామ్రాజ్యమునకుఁ బ్రభువై బ్రహ్మవేత్త లగువారలకోర్కుల నెఱవే
ర్చుచు తత్త్వార్థమును బలుమాఱు వివరించి, సంశయములనెల్లఁ దొలఁగించి జ్ఞానమును
దృఢము చేయఁచు సుప్రసిద్ధుఁడై యుండెను.

క. ఆనాగోరామునకుక్, శ్రీనారాయణున కజుని చెలువున భక్తుం
డై నెగడె నెల్లదిక్కులఁ, గోనేరుగురుండు తత్త్వకోవిదుఁ డగుచున్.

టీ. ఆనాగోరామునకుక్ = ఆనాగోరామగురువునకు, శ్రీనారాయణునకుక్ =
శ్రీవిష్ణునకు, అజునిచెలువునక్ =బ్రహ్మవలె ("నారాయణం పద్మభవం వసిష్ఠం" అని
వేదాంతవిద్యాసంప్రదాయమునకు మొదటిగురువు విష్ణువు; ఆయనకు శిష్యుఁడు బ్రహ్మ
దేవుఁడు; ఆయనకు వసిష్ఠుఁడు అని చెప్పఁబడి యున్నది దాని ననుసరించి ఇచ్చట
నీయుపమానము ప్రయోగింపఁబడిన దని తెలిసికొనునది.) కోనేరుగురుండు = కోనేరుఁ
డనుగురువు, భక్తుండు ఐ (శిష్యుఁడై యనుట), తత్త్వకోవిదుఁడు అగుచుక్ = తత్త్వ
జ్ఞానముకలవాఁడై, ఎల్లదిక్కులక్ = అన్నిదిక్కులయందును, నెగడెక్ = ప్రసిద్ధి
నొందెను.

తా. శ్రీమన్నారాయణమూర్తికి బ్రహ్మదేవుఁడు శిష్యుఁ డైనట్లు ఆనాగోబీ రామగురువునకుఁ గోనేరుగురువు శిష్యుఁ డయ్యెను. బ్రహ్మవేత్తలలో నుత్తముఁ డైత్రిలోకములయందును బ్రసిద్ధిఁగాంచెను.

శా. ఆకాశీతలసేతుమధ్యకలితజ్యాధీశ్వరోద్యచ్ఛిర
శ్శ్రీకోటీకమణిప్రభార్చితనిజాంఘ్రిద్వాంద్వపంకేరుహుం
డాకాశాదిసమస్తతత్త్వసముదాయాతీతవిశ్వేశుఁ డై
శ్రీకోనేరుగురుండు మోక్షవరలక్ష్మీకాంతుఁ డై రంజిలెన్. 31

టీ. ఆ...పంకేరుహుండు - ఆకాశీతలసేతుమధ్య = కాశీక్షేత్రము మొదలు సేతువువఱకుఁ గల మధ్యదేశమునం దంతటను, కలిత = ప్రకాశించుచున్న, జ్యా అధీశ్వర = ప్రభువులయొక్క, ఉద్యత్ = ప్రకాశించుచున్న, శిరః = శిరస్సులయందలి, శ్రీకోటీర=కాంతిగల కిరీటములయందలి, మణి = రత్నములయొక్క, ప్రభా = కాంతులచేత, అర్చిత = పూజింపఁబడిన (అలకరింపఁబడినది అనుట.) నిజ = స్వకీయ మైన, ఆంఘ్రిద్వాంద్వ పంకేరుహుఁడు = కమలములవంటి పాదములు గలవాఁడును (సకల ప్రభువులచేతను నమస్కరింపఁబడువాఁడును), ఆకాశ...విశ్వేశుఁడు - ఆకాశాది = ఆకాశము మొదలగు, సమస్త=సకలములైన, తత్త్వసముదాయ = పంచభూతముల యొక్కయు వానివలనఁ బుట్టిన సకల ప్రాణులయొక్కయుం సమూహమును, అతీత = అతిక్రమించినవాఁడును, విశ్వేశుఁడు = ప్రపంచమును నిరసమించువాఁడును ఐ, మోక్ష ...కాంతుఁడు - మోక్ష = మోక్షమనియెడు, వరలక్ష్మీ = లక్ష్మికి (మోక్షలక్ష్మికి), కాంతుఁడు=ప్రియుఁడు-భర్త ఐ, ఆకోనేరు గురుఁడు = ఆకోనేరుఁ డను గురువు, రంజిలెన్ = ప్రకాశించుచుండెను.

తా. ఆకోనేరుగురువు కాశీరామేశ్వరమధ్యదేశమునం దున్నసకల ప్రభువుల చేతను సాష్టాంగముగా నమస్కరింపఁబడుచు ఆకాశాదిసమస్తప్రపంచమునకును అతీతుఁడై, శుద్ధపరబ్రహ్మరూపుఁడై సర్వదా మోక్షసుఖము ననుభవించుచుఁ దేజరిల్లు చుండెను.

పరబ్రహ్మము షడధ్వాతీతుఁ డయినను తత్త్వాధ్వాతీతుఁ డనిమాత్రము శ్లోకపద్య మునఁ జెప్పుటకు హేతు వేమన ; తత్త్వాధ్వము కడపటి యైదధ్వముల యుత్పత్తికిని కారణ మగుటచే నిట్లు చెప్పఁబడెను.

షడధ్వములవివరణము

మంత్రాధ్వము పదాధ్వము వర్ణాధ్వము తత్త్వాధ్వము భువనాధ్వము కళాధ్వము అని అధ్వములు ఆఱువిధములు. అందు—

౧. మంత్రాధ్వము:—సద్యోజాతము, వామదేవము, అఘోరము, తత్పురుషము, ఈశానము, హృదయము, శిరస్సు, శిఖ, కవచము, నేత్రము, అస్త్రము అని పదునొకండు విధములు.

౨. పదాధ్వము:—మహాదేవ పద్మావేశ్వర మహాతేజ యోగాధిపతి మంచ మంచ ప్రథమప్రథమ సర్వసర్వ భవభవ భవోద్భవ సర్వభూత సుఖప్రద సర్వ సాన్నిధ్యకర బ్రహ్మ విష్ణురుద్రహర అనార్చితానార్చిత అస్తుతాస్తుత పూర్వస్థితి సాక్షి సాక్షి తురుతురు పతంగ పతంగ పింగ పింగ జ్ఞాన జ్ఞాన శబ్ద శబ్ద సూక్ష్మ సూక్ష్మ శివ సర్వనర్వ ఓం నమశ్శివ ఓం నమోనమ నమశ్శివ ఓం నమరూపి అరూపి ప్రథమ ప్రథమ తేజస్తేజ జ్యోతిర్జ్యోతి అరూప జనన్ని అధూమ అభస్మ అనాది నా బానా భూభూధూ ఓంభూః ఓం భువః ఓగ్ంసువః అనిధన నిధన నిధనోద్భవ శివసర్వ పరా పరాత్మ భువనేశ్వర ధ్యానహార ఓంనమశ్శివ సర్వ ప్రభు శివ ఈశానామూర్ధ్న తత్పు రుషవక్త్ర అఘోరహృదయ వామదేవగుహ్య సద్యోజాతపాద ఓంనమః గుహ్యాతి గుహ్య గోప్త అనిధన సర్వయోగాధీకృత సర్వవిద్యాధిప జ్యోతిరూప పరమేశ్వర పరమే శ్వర అచేతనాచేతనా వ్యోమ్నిక్ వ్యోమిక్ వ్యోమ్నివ్యాపిక్ వ్యాపిని వ్యోమవ్యాపిని వ్యోమరూప సర్వవ్యాసిని శివానంత అనాధ అనాశ్రితధ్రువ శాశ్వతయోగ పీఠ సంస్థిత నిత్యయోగి ధ్యానహార ఆవ్యోంకారము లని ఎనుబదియొకటి.

౩. వర్ణాధ్వము:—అం ఆం ఇం ఈం ఉం ఊం ఋం ౠం ఌం ౡం ఏం ఐం ఓం ఔం అం అఃు కం ఖం గం ఘం ఙం చం ఛం జం ఝం ఞం టం ఠం డం ఢం ణం తం థం దం ధం నం పం ఫం బం భం మం యం రం లం వం శం షం సం హం ళం క్షం అని ఏఁబది యొకవిధము.

౩. తత్త్వాధ్వము—పృథివి ప్రకృతి బుద్ధి అహంకార మన శ్రోత్ర త్వక్ చక్షు ర్జిహ్వాఘ్రాణ వాక్ పాణి పాద పాయు గుహ్య శబ్ద స్పర్శ రూప రస గంధ ఆకాశ వాయం వహ్ని జల మాయ కాల నియతి కాలా విద్యా రాగ పురుష సదాశివ ఈశ్వర శుద్ధవిద్య శివశక్తి లనుతత్త్వములు ముప్పదియాఱు. లేక, భూతపంచక జ్ఞానేం ద్రియపంచక కర్మేంద్రియపంచక ప్రాణపంచక శబ్దాదిపంచకములును నాది చతుష్టయ మును శరీత్రయమును అవస్థాత్రయమును అజ్ఞానమును. ఇవియే ముప్పదియాఱు తత్త్వ ములు. జ్ఞానేంద్రియ కర్మేంద్రియ ప్రాణశబ్దాదివిషయపంచకములు మానసాది చతుష్టయ మునుగూడి యిరువది నాలుగు తత్త్వములు. పైఁజెప్పిన ముప్పదియాఱుతత్త్వములును షడ్భావవికార షట్కౌశికషడూర్మి అరిషడ్వర్గములును, జీవత్రయ గుణత్రయ కరణత్ర యములును, వచనాదానగమనవిసర్గానందములును, సంకల్పాధ్యవసాయాభిమానావథా రంబులును, వైచిత్ర్యాదిచతుష్టయమును, దిగ్వాగార్కాదిచతుర్దశేంద్రియాధిష్ఠానదేవత లును అనునవి యన్నియుంగూడి తొంబదియాఱు తత్త్వములు.

౫. భువనాధ్వము:—భద్రకాళి వీరభద్ర త్రిలోచసనభ లిప్సువివాహసంవాహ త్రిదశేశ్వరత్రయక్ష విభుశంభుసంత్రవజ్రఫణీంద్ర ఉదుంబరగ్రసన మాయతాసనక్రోధన అనంత వృషధర వృషబలి ప్రియ భూతపాల జ్యేష్ఠ శర్వసురేశ్వర పీఠపారగజ్ఞానభూ సర్వజ్ఞ ఈశానవిద్యాధిపప్రకామవప్రసాద శ్రీధర రత్నధర లక్ష్మీధర ఓంకారాధర సోమ్య ధర ధుర్యకూప నిధీశ మేఘవాహన కపర్దిపంచశిఖ పంచాంతక షడ్యాంతక తీక్ష్ణ సూక్ష్మ వాయువేగ లఘు శీఘ్ర సునాదమేఘనాదజలాంతక దీర్ఘ బాహు జయభద్ర శ్వేత మహా బల పాశహస్త అతిబల బలదంష్ట్ర లోహిత ధూమ్రవిరూపాక్ష ఊర్ధ్వకేశ భయాంతక క్రూరదంష్ట్రదంష్ట్రి మారణ నిర్వృతి ధర్మపతి అధర్మపతి వియోక్తసంయోక్తకర్త విధాత ఘాతహార మృత్యు ధర్మఅక్షయాంతక భస్మాంతక వజ్రబాహు దహనజ్వలనహరధూతుక పింగళహరితాశన అగ్నిరుద్ర త్రిదశాధిప పినాకిశాంత అవ్యయ విభూతి వివర్ధన వజ్ర దేహాబుధ అజకపాలీశ రుద్ర విష్ణు బ్రహ్మ హాటకేశ్వర కూష్మాండ కాలాగ్నిరుద్ర కీర్ణ కౌమకౌమారవైష్ణవ బ్రాహ్మ్యభైరవకృత అకృతస్థలేశ్వర సుబ్రాహ్మ్య పాజేశసౌమ్య ఇంద్రగాంధర్వ యక్షరాక్షసపైశాచ సుస్థలేశ్వర శంఖకర్ణ కాలాంజన మండలేశ్వర మహాండ ద్విరండ సకలాండస్థాణు సర్వాక్ష భద్రకర్ణగోకర్ణ మహాలయ అవిముక్త రుద్ర కోటివస్త్రాపద భీమేశ్వర మహేంద్ర అట్టహాస విమలేశ్వర నకుల నాకుల కురుక్షేత్ర గయాక్ష మహాభైరవ కేదార శ్రీశైల మహాకాళ మధ్యమేశ్వర అమ్రాతికేశ్వర జలేశ్వర హరిశ్చంద్ర ఆకులేశ్వర డుండిముండి భారభూతి కౌశికపుష్కరనైమిష అమరేశ్వర అంగుష్ఠమాత్రార్క ఈశాన ఏకేక్షణ ఏకపింగళ ఉద్భవ అభవ వామదేవ మహాద్యుతి శిఖేద ఏకవీర క్రోధ చండ ఘోర పంచాంతక సంవర్తజ్యోతిష మహాక్రోధ మహాచండ ఏకశివ అనంత అజ ఉమాపతి ప్రచండ ఏకపాద ఈశాన భవ ఉగ్ర భీమ అనంత సూక్ష్మ శివోత్తమ ఏకనేత్ర ఏకరుద్ర త్రిమూర్తిశ్రీకంఠ శిఖండి చామజ్యేష్ఠరాత్రి కాళ లనికర్ణ బలవికర్ణ బలప్రమథన సర్వభూతదమన మనోన్మని అనార్తిత అనాథున అనంత వ్యోమరూపవ్యాపిని ఊర్ధ్వగామిని రోచిక మోచిక దీపిక ఇందిర శాంత్యతీత శాంతి విద్యాప్రతిష్ఠనివృత్తి అని భువనములు ఇన్నూటయిరువదినాలుగు.

౬. కళాధ్వము:—నివృత్తి, ప్రతిష్ఠ, విద్య, శాంతి, శాంత్యతీత మని కళలు ఐదు. ఈ పంచ కళలలో మంత్ర పద వర్ణ తత్త్వ భువనములును, ఈతత్త్వములలో భువనములు చేరియున్నవి వీనివిశేషవివరము కైవల్యనవనీత ప్రథమప్రకరణమున అటువదియొక పద్యమునం జూడవలెను.

మఱియం సర్వసమయమంత్రములును సప్తకోటిభేదములు కలవై ఉండఁగా మత్రాధ్వమందు పదునొకండు మంత్రములుమాత్రము చెప్పుటకు హేతు వేమనిన:—భరమళివుని పంచముఖములయందే సకలాగమమంత్రములును పుట్టుటచేత సద్యోజాతాది

పంచమంత్రములును ఆమంత్రములకు ముఖ్యములయిన షడంగదేవతామంత్రములును చేరి పదునొకండుమంత్రము లని చెప్పఁబడెను.

మఱియు—శ్లో. 'మకారం మనసం చైవ త్రకారం త్రాణముచ్యతే, మనస్త్రాణ మిత్యాహు ర్మంత్రమిత్యభిధీయతే.' అను న్యాయముచేత పరబ్రహ్మము మననమునకును రక్షణమునకును విలక్షణ మగుటవలన మంత్రాధ్వాతీతమును, సర్వదేశవ్యాపకత్వము గలు గుటవలన పదాధ్వాతీతమును, అవర్ణమగుటవలన వర్ణాధ్వాతీతమును, సర్వతత్త్వవిలక్షణ మగుటవలన తత్త్వాధ్వాతీతమును, సర్వస్వామి యగుటవలన భువనాధ్వాతీతమును, నిష్కళ మగుటవలన కళాధ్వాతీతమును అగును.

తా. ఆకోనేరుగురూత్తముం గొలిచి దివ్యాధ్యాత్మయోగంబు దా
శ్రీకల్యాణగుణప్రసిద్ధుఁడగుచుఁ శ్రీమన్మహాదేవలో
కైకాచార్యుఁడు సంగ్రహించె నతిసౌఖ్యం బొప్ప సాందీపనిఁ
శ్రీకృష్ణుండు భజించి విద్య లొనరం జేకొన్న చందంబునన్. 32

టీ. శ్రీకృష్ణుండు సాందీపనిఁ=సాందీపని యను గురువును, భజించి = సేవించి, విద్యలు = అఱువదినాలుగువిద్యలను, ఒనరఁ = ఒప్పునట్లుగా, చేకొన్నచందంబునఁ = గ్రహించిన విధమున, శ్రీమన్మహాదేవలోకైకాచార్యుఁడు=బ్రహ్మవేత్త యగుమహాదేవుఁడను లోకగురువు, ఆకోనేరుగురూత్తమున్ = ఆకోనేరుగురుశ్రేష్ఠుని, కొలిచి = సేవించి, తాఁ = తాను, శ్రీ...ప్రసిద్ధుఁడు శ్రీ = మోక్షసమృద్ధిగల, కల్యాణగుణ = శాంతి, ఇంద్రియ నిగ్రహము మొదలగు సద్గుణములతో, ప్రసిద్ధుఁడు అగుచున్ = ప్రసిద్ధిఁ జెందుచు, అతిసౌఖ్యంబు = అధికమగునానందము (లేక, మోక్షసుఖము), ఒప్పఁ = కలుగునట్లుగా, దివ్యాధ్యాత్మయోగంబున్ = ఉత్తమమగు జీవబ్రహ్మైక్యమును (లేక దానికి సాధన మగురాజయోగమును), సంగ్రహించెఁ = తెలిసికొనెను.

తా. శ్రీకృష్ణమూర్తి సాందీపని సేవించి అఱువదినాలుగువిద్యలను గ్రహించినట్లు బ్రహ్మవేత్తయగు మహాదేవుం డనుగురువరుండు మనోనిగ్రహము, ఇంద్రియనిగ్రహము మొదలగు సమస్త సద్గుణములకు నిధియైన యాకోనేరుగురువు నాశ్రయించి జీవబ్రహ్మైక్యమును దెలిసికొనుటకు ముఖ్యసాధన (సుఖసాధన) మగురాజయోగమును గ్రహించి బ్రహ్మానందమును గైకొనియెను.

చతుష్షష్టికలావివరణము

అఱువదినాలుగు విద్యలు:—శ్లో. ఇతిహాసాగమా శ్చైవ కావ్యాలంకార నాటకమ్, గాయకత్వం కవిత్వం చ కామశాస్త్రం దురోదరమ్. దేశభాషాలిపిజ్ఞానం లిపికర్మచ వాచనమ్, సర్వాణి చావధానాని స్వరశాస్త్రం చ శాకునమ్. సాముద్రికం రత్నశాస్త్రం

రథాశ్వగజకౌశలం, మల్లశాస్త్రం సూదకర్మ భూరుహాణాం చ దోహదమ్. గంధ వాదో ధాతువాదః, ఖనివాదో రసస్యచ, జాలవాదోఽగ్నిసంస్తంభో ఖడ్గస్తంభో జలస్య చ. వాచస్తంభో వయస్తంభో వశ్యాకర్షణమోహనం, విద్వేషణోచ్చాటనం చ మారణం కాలవంచనమ్. పరకాయప్రవేశశ్చ పాదుకాసిద్ధి రేవ చ, వాక్సిద్ధి ర్ఖటికాసిద్ధి రైంద్ర జాలిక మేవ చ. అంజనం పరవృష్టే స్తు వంచనం స్వరవంచనం, మణిమంత్రౌషధా దీనాం సిద్ధయ శ్చోరకర్మ చ. చిత్రలోహాశ్మమృద్దారు వేణుచర్మాంబరక్రియాః, అదృశ్య కరణం దండకరణం మృగయావిధిః. వాణిజ్యం పాశుపాల్యంచ కృషి రానన కర్మచ, లావకుక్కుటమేషాది యుద్ధకారక కౌశలం, చతుష్షష్టికలా స్త్వేతాః కలావిద్భిః ప్రకీర్తితాః.

చతుర్దశవిద్యలు

పదునాలుగువిద్యలు: — శ్లో. 'అంగాని వేదా శ్చత్వారో మీమాంసాన్యాయ విస్తరః, పురాణం ధర్మశాస్త్రం చ విద్యా హ్యేతా శ్చతుర్దశ.'

అష్టాదశవిద్యలు

పదునెనిమిదివిద్యలు: — శ్లో. 'ఆయుర్వేదో ధనుర్వేదో నీతిశాస్త్రార్థశాస్త్రయోః వేదాంగాని చ వేదాని మీమాంసా న్యాయవిస్తరః, ధర్మశాస్త్రపురాణం చ విద్యా హ్యష్టాదశాయితి.'

సీ. అఖిలభూతంబుల నాడించుమాయను
సొంపుగా నెవ్వాఁ డాడింపుచుండు
గురుజనంబుల కెల్ల గురువులై తగువారి
హారుల కెవ్వాఁడు గురు వగుచు నుండు
వివిధలోకంబుల వెలిఁగించువెలుఁగుల
మించి యొవ్వాఁడు వెలిఁగించు చుండుఁ
బ్రభువుల కెల్ల సత్ప్రభు వైన బ్రహ్మకుఁ
బ్రభుఁ డౌచు నెవ్వాఁడు పరఁగుచుండు
తే. సగుణనిర్గుణరూపుఁ డై నెగడుచుండు
నమ్మహాదేవగురువరు నభినుతింప
సకలనిగమాగమాంతశాస్త్రంబు లోప
వనఁగ మముబోంట్లకు నుతింప నలవి యగునె? 33

టీ. ఎవ్వాఁడు = ఏమహానుభావుఁడు అఖిలభూతంబులన్ = సమస్తజీవులను, ఆడించుమాయ్ను = శరీరాదులయందు ఆత్మ యను బుద్ధిని గలిగించి భ్రమింపఁజేయు

నట్టిమాయను, సొంపుగాఁ = అందముగ, ఆడించుచుఁ ఉండుఁ = నటింపఁజేయు చుండునో (సర్వకార్యములయందు ప్రవర్తింపఁ జేయుచుండునో), ఎవ్వఁడు, గురు జనంబుల కెల్లఁ = గురువు లగువారలకందఱికిను, గురువులు ఐ = ఆచార్యులై (లేక జనకులై), తగుహరిహరులకుఁ = ఒప్పునట్టి విష్ణురుద్రులకు, గురువు అగుచుఁ = ఆచార్యుఁడై (లేక జనకుఁడై), ఉండుఁ = ఉండునో, ఎవ్వఁడు, వివిధలోకంబులఁ = సకలవిధము లగుప్రపంచములను, వెలిఁగించువెలుఁగులఁ = ప్రకాశింపఁజేయు సూర్య చంద్రాగ్నులను, మించి = అతిశయించి (సూర్యాదులకంటె నధిక మగుప్రకాశముగల వాఁడై యనుట.), వెలిఁగించుచుఁ ఉండుఁ = ప్రకాశింపఁ జేయుచుండునో (పర బ్రహ్మముయొక్క ప్రకాశమువలననే చంద్రుఁడు సూర్యుఁడు అగ్ని మొదలగు తేజస్సులు ప్రకాశించుచున్నవి యనిభావము.), ఎవ్వఁడు = ఏమహానుభావుఁడు, ప్రభువులకుఁ ఎల్లఁ = ఇంద్రుఁడు మొదలగు లోకపాలకులకందఱికిఁగూడ, సత్ ప్రభువు = ప్రధానాధికారి, అయినబ్రహ్మకుఁ = అగునట్టిహిరణ్యగర్భునకు, ప్రభుఁడుఅగుచుఁ = నియామకుఁడై (అధికారియై), పరఁగుచుఁ ఉండుఁ = ప్రకాశించుచుండునో (ఇట్లు చెప్పుటచే, బ్రహ్మ విష్ణువు రుద్రుఁడు ఈశ్వరుఁడు సదాశివుఁడు అనునట్టి పంచభూతసృష్టి కర్తలందఱికిను నియామకుఁడు అనినట్లయ్యెనని తెలిసికొనునది.), ఎవ్వఁడు. సగుణ... డై-సగుణ = శాంతి మొదలగుసద్గుణములతోఁగూడి (ఉపాసనచేయుటకుఁ దగినదియై, చిత్తశుద్ధినిఁ గలిగింప సాధ్యమైనట్టియు), నిర్గుణ = గుణము లేవియును లేనిదై (నిర్వికల్పముగ ధ్యానించుటకుఁ దగినదియై యుండునట్టియు), రూపుఁడు ఐ = రూపములుగలవాఁడై, నెగడుచుండుఁ = ప్రకాశించుచుండునో, అమ్మహాదేవ గురువరుఁ = అట్టిమహాదేవాచార్యుని, అభిస్తుతింపఁ = స్తోత్రముచేయుటకు, సకల ...ఖులు-సకల=సమస్తము లైన, నిగమ = వేదములయొక్కయు, ఆగమ = కామికము మొదలగు నిరువదియెనిమిది యాగములయొక్కయు, అంత = తుదలు, (వేదములకు అంతములగు నుపనిషత్తులును, ఆగమముల కంతము లగుచర్యా, క్రియా, యోగ, జ్ఞాన పాదము లనునాల్గింటియందును జెప్పఁబడు షడధ్వములతోఁ గూడిన కర్మసాదాఖ్య కర్తృసాదాఖ్య అమూర్తిసాదాఖ్య మూర్తిసాదాఖ్య శివసాదాఖ్య మహాసాదాఖ్యములును), శాస్త్రంబులు = బ్రహ్మసూత్రములు మొదలగువేదాంతశాస్త్రములును, ఓపవు = సమర్థములుకావు (ఈపద్యమున మహాదేవాచార్యునకును పరబ్రహ్మమునకును అభేదమును జెప్పెను). అనినఁ = అని చెప్పఁగా, మమబోంట్లకుఁ = మాయట్టి యల్పజ్ఞులకు, నుతింపఁ = స్తోత్రము చేయుటకు, అలవి అగునె = శక్యమగునా?

తా. ఆమహాదేవాచార్యుఁడు సకలజీవులను సంసారభ్రాంతిలోఁ బిక్కించి త్రిప్పి నట్టి మాయను దనచేఁ బిక్కించుకొని త్రిప్పుచున్నాఁడు, గురువు లని చెప్పఁదగువారల

కందఱికు నాచార్యులై సకలజగత్తులకును గారణభూతులై యుండు వారిహారులకుఁ గూడ జ్ఞానోపదేశకుఁడై కారణభూతుఁడై యున్నాఁడు. నానావిధములగు ప్రపంచములను గూడ నపరిమిత మగుశక్తితోఁ బ్రకాశింపఁజేయు సూర్యాదులకుఁగుండఁ గాంతి నొసఁగు చున్నాఁడు. ఇంద్రుఁడు యముఁడు మొదలగు సమస్తలోకపాలకులకునుగుండ నాజ్ఞా పించుచు వారల కధిపతియై యున్న చతుర్ముఖునకుఁ గూడ ప్రభువై యున్నాఁడు. ఆయాచార్యుని రూపము సగుణ మై ఉపాసకుల ననుగ్రహించుచుండును. నిర్గుణమై నిర్వి కల్పముగ ధ్యానింపఁబడుచు, నపరోక్షజ్ఞానమునకు విషయమై మోక్షమును గోరువారిని దయతోఁ జూచుచుండెను. ఇట్టి మహాప్రభావసంపన్నుఁడగు నాగురుశ్రేష్ఠుని వేదాంగము లో నుపనిషత్తులు గాని ఆగమాంతము లగు షడధ్వసహితములైన కర్మసాధ్యము మొద లగునవిగాని బ్రహ్మసూత్రము మొదలగు శాస్త్రములు గాని వర్ణింపనేరవు. ఇట్లుండ నమ్మహ త్ముని వర్ణింప నే నెంతవాఁడను?

అవ. ఇట్లు విద్యావంశమును వర్ణించి మిగుల సంక్షేపముగ జన్మవంశమును వర్ణించు చున్నాఁడు.—

తే. అమ్మహాదేవగురుచరణారవింద
వరపరాగాంశభజనతత్పరుఁడఁ బరశు
రామపంతులకులజాత రామమంత్రి
మౌళితిమ్మాంబికాప్రియాత్మజుఁడ నేను. 34

టీ. అ...రుఁడఁ-అమ్మహాదేవగురు = కోనేరుగురునను శిష్యుఁ డైన యామహా దేవాచార్యునియొక్క, చరణారవింద = పాదపద్మముయొక్క, వర=శ్రేష్ఠమైన, పరాగ= రేణువుయొక్క, అంశ = అల్పభాగమును (స్వల్ప మగుపాదధూళిని), భజన = సేవించుట యందు, తత్పరుఁడఁ = ఆసక్తిగలవాఁడను (ఆమహాదేవాచార్యుని శిష్యుఁడను గాను.), పరశు...జుఁడఁ = పరశురామపంతులకులమందుఁ బుట్టిన (ఈకవి యింటిపేరు పరశు రామపంతులవారు), రామమంత్రి మౌళి = మంత్రులలోఁ నుత్తముఁడగు రామయ్య నను వానికిని, తిమ్మాంబికా=తిమ్మాంబ యనునామెకును. ప్రియాత్మజుఁడఁ=ప్రియపుత్రుఁడను (ఈకవిపేరు లింగమూర్తి గురుమూర్తి), అయిన నేను.

తా. కోనేరుగురుశిష్యుఁ డగునామహాదేవాచార్యునకు శిష్యుఁడనై పరశురామ పంతుల రామయ్యకును తిమ్మాంబికకును పుత్రుఁడనైయున్న నేను. (ఈపద్యము మధ్యంత ములతోను వానికావల నుండు వచనముతోను జేర్చి యేకవాక్యముగా నన్వయించుకొన వలయును.)

క. శ్రీరామనామమంత్రా, కారునకు నసంగనిర్వికారునకు మహా
కారునకు నిర్జితాహం, కారున కజ్ఞానభూమికాధారునకున్. 35

టీ. శ్రీరా...నకుఁ-శ్రీరామ = రామునియొక్క, నామ=పేరు గలిగినట్టియు, మంత్ర=తారకమంత్ర మే, ఆకారనకుఁ = స్వరూపముగాఁ గలిగినట్టియుం (రామదేవతా స్వరూపుఁడైనట్టియు, తారకమంత్రరూపుఁడైనట్టియు), అ...నకుఁ-అసంగ = ప్రపంచ వికారములతో సంబంధము లేనట్టియు, నిర్వికారనకుఁ = షడ్వికారములు లేనట్టియు, (అస్తి=కలఁడు, జాయతే=పుట్టుచున్నాఁడు, వర్ధతే = వృద్ధిఁజెందుచున్నాఁడు, విపరిణమతే=మార్పునొందుచున్నాఁడు, అపక్షీయతే = క్షీణించుచున్నాఁడు. నశ్యతి=నాశనమును జెందుచున్నాఁడు. అని చెప్పుటకు వీలైనస్థితులు ఆఱును వికారము లనఁబడును.) మహాకారనకుఁ = సర్వవ్యాపకమైన (లేక విరాట్పురుషరూపమైన) ఆకారము గలిగినట్టియు, (ఇచ్చట మహోంకారనకుఁ అని పాఠాంతరము గలదు. అప్పుడు "పూజనీయమైన ఓంకారమే స్వరూపముగాఁ గలవాఁడు" అని యర్థము.) ని...నకుఁ-నిర్జిత = జయింపఁబడిన, అహంకారనకుఁ = అహంకారము గలిగినట్టియు, అ...నకుఁ-అజ్ఞాన భూమికా = ఏడువిధము లగు అజ్ఞానభూమికలకు, దూరనకుఁ = దూర మైనట్టియు (అజ్ఞాన భూమికలు లేనట్టియు).

తా. శ్రీరామస్వరూపుఁడును, తారకమంత్రమే యాకారముగఁ గలవాఁడును, ప్రపంచముతోఁ గాని, యందలివికారములతోఁ గాని సంబంధము లేనివాఁడును, గర్భస్థుఁడగుట పుట్టుట వృద్ధిఁజెందుట మార్పునొందుట (లేక, మఁసలితనమునొందుట) క్షీణించుట చచ్చుట యనియెడు నాఱువికారములు లేనివాఁడును, విరాట్పురుషరూపుఁడును, అహంకారమును జయించినవాఁడును, అజ్ఞానభూమికలయందుఁ జిక్కుఁబడనివాఁడును.

అజ్ఞానభూమికావివరణము

బీజజాగ్రము, జాగ్రము, మహాజాగ్రము, జాగ్రత్స్వప్నము, స్వప్నము, స్వప్నజాగ్రము, సుషుప్తి అని అజ్ఞానభూమికలేడు. 1. అందు నామరూపరహితాఖండ పరిపూర్ణసచ్చిదానంద పరబ్రహ్మమందు జగత్సృష్టికి కారణముగఁ గలిగిన తెలివియే బీజజాగ్రము; 2. అవిభక్తమగు నా తెలివికి ముందులేని భేదము సూక్ష్మముగఁ గలిగి ప్రపంచాభిముఖమగుట జాగ్రము; 3. ఆలోకవాసన ప్రబలుట మహాజాగ్రము; 4. జాగ్రద్దశయందు చూడనివి సంకల్పించి, నిష్ప్రయోజకముగ మనోరాజ్యమేలుట జాగ్రత్స్వప్నము; 5. ఆజాగ్రమందు కల్పితస్వరూపములఁ జూచుట స్వప్నము; 6. మఱచినదానిఁ దలఁచుట స్వప్నజాగ్రము; 7. ఆత్మ ప్రతిబింబముగాఁ దోఁచుచున్న జగద్విషయము సుఖ మని దాన మునుఁగుట సుషుప్తి.

క. ధీరునకు భక్తజనమం,దారునకు నిరంతరాత్మ్యదారునకు నిరా
ధారునకు నిఖిలజగదా, ధారునకు ననాద్యఖండితశరీరునకున్. 36

టీ. ధీరునకుఁ = ఆత్మానాత్మజ్ఞానముగలిగినట్టియు, భక్త...నకుఁ - భక్తజన = భక్తులగువారికి (శిష్యు లగువారికి) మందారునకుఁ = కల్పవృక్షమువంటివాఁ డగునట్టియు (తత్వార్థమును జక్కఁగ నుపదేశించి బ్రహ్మానందానుభవము నొసఁగునట్టియు అనుట.) నిరం...నకుఁ -నిరంతర = ఎప్పుడును, అత్యుదారునకుఁ =మిగుల దానము చేయునట్టియు (మహాత్యాగియైనట్టియు), నిరాధారునకుఁ = వేఱొకపదార్థము తన కాధారముగ లేనట్టియు, సకల జగదాధారునకుఁ = సమస్తప్రపంచమునకు ఆధారభూతుఁడైనట్టియు, అనా...నకుఁ - అనాది = పుట్టుక లేనట్టియు, అఖండిత = నాశనము లేనట్టియు, శరీరునకుఁ = శరీరముగలవాఁడును.

తా. స్వయముగ సంపూర్ణ మగు పరబ్రహ్మజ్ఞానము గలిగి కల్పవృక్షమునలె నాశ్రితు లగుశిష్యులఁ గృతార్థులఁజేయుచు, మహాత్యాగి యైయుండువాఁడును, తాను మఱియొకయాధారము నపేక్షింపక స్వతంత్రుఁడై నిలిచి తనయందు సకల ప్రపంచమును స్థిరముగ నిలుపుకొని యుండువాఁడును, ఉత్పత్తివినాశములు లేనివాఁడును.

మహాత్యాగిలక్షణము

క. జనియును మృతియును ధర్మంబు నధర్మము సౌఖ్యదుఃఖములు లే వని నె
మ్మనమునఁ దలంచు నెవ్వం, డనఘుమతీ యత్తఁడపో మహాత్యాగి ధరన్.
క, వ్యాపకునకుఁ త్రిశరీరా, లేపకునకు నిర్జితావలేపకునకు ధీ
దీపకునకు సచ్చిత్సుఖ,రూపకున కనంతవిశ్వరూపాత్మునకున్. 37

టీ. వ్యాపకునకుఁ = సర్వమును వ్యాపించియున్నవాఁడును, త్రి...నకుఁ - త్రిశరీర = స్థూలసూక్ష్మ కారణశరీరములను (లేక, శరీరములయందు), అలేపకునకుఁ = సంబంధము లేనివాఁడును, నిర్జిత అవలేపకునకుఁ =జయింపఁబడిన గర్వము గలవాఁడును (ఇచ్చట గర్వ మని చెప్పుటచే, సర్వార్థము లగుదుర్గుణములను గూర్చియుఁ జెప్పునట్లై యని యూహించునది.) ధీ దీపకునకుఁ = తన జ్ఞానశక్తిచే బుద్ధిని ప్రకాశింపఁజేయు వాఁడును, సత్ చిత్ సుఖరూపకునకుఁ =సచ్చిదానంద స్వరూపుఁడును, అ...నకుఁ - అనంత = తుదిలేని, విశ్వ=ప్రపంచమే, రూప = స్వరూపముగాఁగల పరబ్రహ్మమే, ఆత్మ నకుఁ = శరీరముగాఁగలవాఁడును, (పరబ్రహ్మరూపుఁడును అనుట.)

తా. సకలలోకములను వ్యాపించి, స్థూలసూక్ష్మ కారణశరీరములతో (మాని వికార ములతో) సంబంధపడక గర్వము మొదలగు సకల దుర్గుణములను జయించి యుండు వాఁడును, తనజ్ఞానశక్తిచే బుద్ధినిఁ ప్రకాశింపఁజేయువాఁడును, సచ్చిదానంద స్వరూపుఁ డును, సకలప్రపంచమయుండును అయిన పరబ్రహ్మమే తానై యుండువాఁడును.

క. శ్రీదత్తాత్రేయుఁడు, మామునిసద్మృగునకు శ్రీగురుదేవగురు
స్వామికిఁ దతసర్వాంత, ర్యామికి విజ్ఞానభూమికాధామునకున్. 33

టీ. శ్రీమత్ = ...నకుక్-శ్రీమత్=సంపద్యుక్తుఁడైన, దత్తాత్రేయమహాముని= దత్తాత్రేయుఁడను యోగీశ్వరునితోడ, (వైదికసంప్రదాయము నశించినకాలమున దానిని మరల నుద్ధరించుటకై యత్రిమహామునికి దత్తాత్రేయుఁడనుపేర విష్ణువు జన్మించెనని యొకగాథ కలదు), సదృశునకుక్ = సమానమైనవానికి, తత...కిక్-తత = విస్తారమైన, సర్వ=సమస్తమునకును (నానావిధము లగు సకలప్రపంచమునకును అనుట) అంతర్యామికిక్=లోపల నుండి నియమించినవాఁడును (అనఁగాఁ ప్రతిభూతములకు వాని వాని కార్యములయందుఁ బ్రవర్తింపఁజేయువాఁడును), వి...కుక్-విజ్ఞానభూమికా = (ఏడు)విశేషజ్ఞానమొసంగుప్రదేశములు,ఆరామునకుక్=విహారస్థానములుగాఁ గలవాఁడును (జ్ఞాననిష్ఠుఁడు ననుట), ఆగు, శ్రీమ...కిక్-శ్రీ = శోభాయుక్తుఁడైన (లేక బ్రహ్మజ్ఞాన వంతుఁడైన), మహాదేవగురుస్వామికిక్=ఆచార్యస్వామి యగు మహాదేవునకు.

తా. అత్రిమహాముని దత్తాత్రేయరూపముతో నవతరించిన శ్రీమన్నారాయణునితో సమానుఁడు, సకలలోకములకు నంతర్యామిస్వరూపుఁడును, జీవబ్రహ్మైక్య సమాధినిష్ఠుఁడును ఆచార్యులలో నుత్తముఁడు నగుమహాదేవాచార్యునకుం.

జ్ఞానభూమికావివరణము

శుభేచ్ఛ, విచారణ, తనుమానస, సత్త్వాపత్తి, సంసక్తినామిక, పదార్థభావని, తుర్యగ అని జ్ఞానభూమిక లేడు. అందు శుభేచ్ఛ యనఁగాఁ: బహుజన్మార్జిత సుకృత పరిపాకమువలనఁ గాకతాళీయన్యాయముగ దైవికముచేత జ్ఞానముగలవాఁడై, "అయ్యో నేనేల మూఢుఁడ నయితిని? ఈయపార సంసారసాగర మెట్లు దాఁటఁగల" నని పరితపించి సజ్జనులచేరువఁ జేరి వారి యపారకరుణాపూరసేవనంబున దురాపంబు లగుతాపంబులు దీఱి పిమ్మట వారలయంపచేశబలంబున సత్కర్మాచరణమును వేదాంతశాస్త్రపరిజ్ఞానమును ఇహపరలోకభోగవిరక్తియుఁ గలిగి మోక్షము నపేక్షించుట. విచారణ యనఁగాఁ: అద్వైతశాస్త్రపరిజ్ఞానంబును సత్సంగమంబును వైరాగ్యంబును గలిగి బ్రహ్మమెయ్యది యని విచారించుట. తనుమానసయనఁగాఁ:—ఈరెండు భూమికలసాధన పూర్ణముగఁ గలిగి దారుణము లగు విషయేంద్రియముల త్రిప్పలోఁ దగులక, మనసును క్షీణింపఁజేయుట. దీనికి అసంగమ మని మఱియొకపేరు గలదు. ఆయసంగమము సామాన్యమని విశేషమని ద్వివిధము. మఱియు నది సామాన్యవిశేషభేదములచేత నాల్గువిధములు. అందు సామాన్యాసంగమ మనఁగాఁ శబ్దాదివిషయములయందు నేను కర్తను భోక్తను గురువును శిష్యుఁడను బాహ్యుఁడను బాధకుఁడను గాను. సుఖదుఃఖము లీశ్వరాధీనములు. యోగవియోగభోగరాగాదులు కాలవశము లని యెంచి దేనియం దాశలేక యుండుట. సామాన్యసంగమ మనఁగాఁ సంచితకర్మములచేత లభ్యములైన సుఖ

దుఃఖములయందు ప్రియాప్రియములులేక, వాని నంటకముందు విచారించిన వేదాంత మహావాక్యార్థనిశ్చయమందుఁ జేరుట. విశేషాసంగమ మనఁగాఁ సత్సహవాసమువలనను, అపరోక్షజ్ఞానమువలనను, పురుషప్రయత్నములవలనను, జ్ఞానశాస్త్రములసంగతాభ్యాసము వలనను, పరమవస్తువు కరతలామలకమై కనఁబడుచుండఁగా, సంసారసాగరోత్తారక మై, పరతత్త్వస్థితిఁజెందు, సకలమునీశ్వరాధీనమనుటను, కర్మమే సుఖదుఃఖములకుఁ గారణమగు టను మాని మౌనియై పరమశాంతి గలిగియుండుట. విశేషవిశేషాసంగమ మనఁగాఁ బాహ్యాభ్యంతరములను ఊర్ధ్వాధఃప్రదేశములను దిక్కులను ఆకాశమును స్థావరజంగమజాతువులను చీఁకటి వెలుతురులను చిజ్జడములను సకలవస్తువులను అవస్థానుభవములను వేఱుగాఁ జూడక అఖండాకారముగఁ జూచుచు చిత్తవిశ్రాంతి గలిగి నిస్సంకల్పుఁడై ముందు దర్శించిన యాత్మయందు మనస్సు కరుగుట. ఈమూఁడు భూమికలలోఁ దేనినైన సభ్యాసముచేయుతఱిని మృతులైనయోగులు దేవవిమానములయందు దేవతాస్త్రీలతో కూడి స్వర్గవైకుంఠకైలాసాది పుణ్యలోకములయందు సకలదివ్యభోగములు చిరకాలమనుభవించినమీదుక, శ్లో. "శుచీనాం శ్రీమతాం గేహే యోగభ్రష్టో హి జాయతే, అథవా యోగినా మేవ కులే భవతి ధీమతామ్" అను గీతావచనప్రకారముగ భూలోకంబున శ్రీమంతులయింటఁబుట్టి పూర్వము తాను విడిచిన నెలవునఁ జేరి క్రమముగా నాల్గు భూమిక నెక్కును. మూఁడు భూమికలవఱికు జన్మము గలదు. తక్కిన భూమికలయందు జన్మము లేదు. సత్త్వాపత్తి యనఁగాఁ ఈమూఁడుభూమికల నభ్యసించి యింద్రియార్థములయం దాశ మాని శుద్ధాంతరంగుఁడయి యితరసంకల్పములు లేక బ్రహ్మనిష్ఠ గలిగియుండుట. సంసక్తినామిక యనఁగాఁ ఈనాల్గుభూమికల యభ్యాసమువలన విషయసంగమ గుణత్రయసంగమంబులు లేక బ్రహ్మనిష్ఠయందు పట్టుదప్పక యుండుట. పదార్థభావనయనఁగాఁ ఈయైదుభూమికల యభ్యాసవిశేషముచేత నంతర్బహిర్మధ్యదృశ్యములు లేక స్వాత్మారాముఁ డయి బ్రహ్మము నే ననుట. తుర్యగ యనఁగాఁ ఈయాఱుభూమికల మార్గముల నెఱిఁగి యేమిట భేదములేమిఁ దెలిసి పరబ్రహ్మమాత్రముగా నుండుట. దీనిలో మొదటిమూఁడుభూమికలు జగద్వ్యాపారముగలవి గనుక జాగ్రదవస్థ యగును. నాల్గవభూమికయందు నామరూపములుగల జగత్తు స్వప్నమువలె తోఁచును గాన అది స్వప్నావస్థ యగును. ఇట్టి యనుభవముగలవాఁడే బ్రహ్మవిదుఁడు. ఐదవభూమిక నిర్వికల్పమై సుషుప్తివలె సుఖముగా జగము తోఁచుటవలన అది సుషుప్త్యవస్థ యగును. అట్టి యనుభవముగలయోగియే బ్రహ్మవిద్వరుఁడు. ఆఱవభూమిక సర్వావాసనాక్షయమైనది. గనుక గగనమున మునిఁగిన ఘటమువలె బాహ్యాభ్యంతరములులేనిదై సముద్రమున మునిఁగినకుండవలె లోపల వెలుపల పరిపూర్ణమై జగము పరమాత్మ ప్రకాశముగాఁ దోఁచుటవలన, అదియే తురీయావస్థ. ఇట్టి అనుభవము గలవాఁడే బ్రహ్మవిద్వరీయుఁడు. ఇదియే

జీవన్ముక్తి సప్తమభూమిక అవాఙ్మానసగోచరము. దానిని బ్రహ్మ విష్ణు రుద్ర జీవ శూన్య కాల ప్రధానాదినామములచే వెక్కుండ్రు వెక్కుగతులఁ బోల్కొందురు. అది నామ రూపములు లేనిదైనను కల్పితనామరూపములచేఁ జెప్పఁబడును. అట్టి యనుభవముగల యోగియే బ్రహ్మవిద్వరిష్ఠుఁడు; అదియే విదేహముక్తి.

వ. సమర్పితంబుగా నాయొనర్పం బూనిన శ్రీసీతారామాంజనేయసంవా
దం బను వేదాంతగ్రంథమునకుఁ గథాప్రారంభం బెట్టి దనిన. 39

టీ. సమర్పితంబుగాన్ = సమర్పణము చేసి (కృతియిచ్చి), నాయొనర్పంబూనిన = నేను రచించుటకుఁ బూనుకొన్న, శ్రీసీతారామాంజనేయసంవాదం బను వేదాంతగ్రంథ మునకున్ = శోభాయుక్త మగుసీతారామాంజనేయసంవాద మను పేరు గలయద్వైత గ్రంథమునకు, కథాప్రారంభంబు = కథయొక్క యారంభము (లేక, క్రమము = గ్రంథము నందలి విషయములు విచారించుట), ఎట్టిది అనినన్ = ఏవిధమైన దనఁగా.

తా. ఇట్లు గురుపరంపర నభివర్ణించి, పరశురామపంతుల రామయామాత్యపుత్రుఁడగునేను (లింగమూర్తి గురుమూర్తి యనువాఁడను) నాగురువగు మహాదేవాచార్యునకుఁ గృతి యిచ్చి సీతారామాంజనేయసంవాద మను పేరుగల యొక యద్వైతగ్రంథమును రచియింప నుపక్రమించితిని. దానియందలి విషయములు నీక్రిందఁ గ్రమక్రముగా వివరించెదను.

శ్రీ ర స్తు

శ్రీ సీతారామాంజనేయసంవాదము

ప్ర థ మా శ్వా స ము

కథా ప్రారంభము

కైలాసపర్వతవర్ణనము

ఆవ. ఈగ్రంథమున వర్ణింపఁబడుచరిత్ర బ్రహ్మాండపురాణములోని గౌరీ శంకర సంవాదము గావున నావిషయమును మొట్టమొదట వర్ణించుటకై యీ క్రిందఁ గైలాసపర్వతమును వర్ణించుచున్నాఁడు—



సుఖదశుద్ధసత్త్వా
వాసము శివపార్వతీనివాసము సుమహా
భాస మనాభాసము కై
లాసము తనరాయఁ జిద్విలాసం బగుచున్. 1

టీ. శ్రీసు...సము - శ్రీ=సమృద్ధిగల, సుఖ = ధర్మార్థకామమోక్షములనియెడి పురుషార్థములవలనఁ గలుగుసుఖమును (లేక ఇహలోకమునందును, పరలోకమునందును, పరిపూర్ణ మగునానందమును), ద=ఇచ్చునట్టి, శుద్ధసత్త్వ=పరిశుద్ధ మగుసత్త్వగుణముగల (రజోగుణమును తమోగుణమును విడిచి పరిశుద్ధమగు సత్త్వగుణము నాశ్రయించి యున్న అనుట) మునులకు, ఆవాసము=నివాస మైనదియు, శివ...సము-శివ = శంకరునకును, పార్వతీ = పార్వతీదేవికిని, నివాసము=ఉనికిపట్టు అయినదియు, సు...సము - సుమహాత్ =మిక్కిలి యధిక మైన, భాసము (లేక ఆభాసము)=కాంతిగలదియు, అనాభాసము = తనపై నివసించువారలకుఁ గలదుర్గుణములను నశింపఁజేయునట్టిదియు, (అగు) కైలాసము = కైలాసపర్వతము, చిద్విలాసంబు అగుచుక్ = సత్యజ్ఞానానందస్వరూపుఁ

డగు పరబ్రహ్మమయొక్క విలాసములవంటి విలాసములు గలది యై (పరబ్రహ్మమువలె ననుట), తనరారుక్ = ఒప్పుచుండును, కే (శివయోః)లాసః యస్యసః = శిరస్సునందు (పార్వతీపరమేశ్వరుల) విలాసము గలది కేలాసము. కేలాస ఏవ కైలాసః = కేలాసమే కైలాసము, 'కీలయోః ఆసనం యస్యసః కీలాసః' = భూమియందును జలమునందును నివసించునది కీలాసము. అనఁగాఁ స్ఫటికము (తస్య అయం కైలాసః = ఆస్ఫటికమునకు సంబంధించినది కైలాసము, స్ఫటికమయమైనది యనుట.)

తా. ధర్మార్థకామమోక్షంబుల నొసంగఁ జాలు సత్త్వగుణము నాశ్రయించి, పరమశాంతులై యున్నమునులకు నివాస మై తన్నాశ్రయించినవారలకుఁ గల అహం కారము మమకారము డంబము మొదలగు సకలదుర్గుణముల నడంచుచు, పరబ్రహ్మ మునుంబోలె కైలాస మనునొకపర్వతము మిగుల ప్రకాశించుచుండును. దానిపై పర మానందముతో పార్వతీపరమేశ్వరులు నివసించుచుందురు. (వైపద్యమునందు చిద్విలా సము అనుటచేత కైలాసపర్వతమును పరబ్రహ్మముతో పోల్చి యున్నాఁడు. కావున నీ పద్యమునందుఁ బరబ్రహ్మపరముగ రెండవయర్థముకూడఁ గలదు. 'కేళీనాం సమూహః కైలం' కేళి యనఁగా నానందము. వానియొక్క సమూహము కైల మనఁబడును. "కైలేన ఆస్యశ ఇతి కైలాసః, కైలం ఆసో యస్య సః కైలాసః" కైలముచే నిలుచు వాఁడు, కైలమఁ దనికి గాఁ గలవాఁడు, ఆనందరూపుఁ డనుట. ఈవ్యుత్పత్తిచే కైలాస పదము పరబ్రహ్మమునందు కూడ వర్తించును.)

బ్రహ్మపరమైన యర్థము

టీ. శ్రీ=ధర్మార్థకామము లను సంపత్తును, సుఖ = పరమానందరూపమగు మోక్ష మును, ద = (కర్మమార్గముచేతను, జ్ఞానమార్గముచేతను, తనను సేవించువారలకు) ఇచ్చు నట్టి, శుద్ధసత్త్వ = రజోగుణములతోఁ గాని తమోగుణములతోఁ గాని కొంచె మైనను సంబంధములేని (లేక తిరస్కరింపఁబడని పరిశుద్ధ మగుసత్త్వగుణమె స్వరూప ముగాఁ గలమాయకు), ఆవాసము = నివాస మైనట్టియు (మాయకంటె వేఱుగాక తనను కర్మయోగముచే సేవించువారలకు ధర్మార్థకామములను, జ్ఞానయోగముచే సేవించు వారలకు మోక్షమును ఇచ్చునట్టి అని భావము.) శివ = ఆనందస్వరూపుఁడగు (లేక మంగళకరుఁడగు) పురుషునకును (జీవునకును), పార్వతి = మలినసత్త్వప్రధాన యగు నవిద్యకును, (జీవుఁడు బ్రహ్మమునకంటె వేఱుకాఁడు. అవిద్యయు మాయకంటె వేఱుకాదు. అగ్నికంటె దానియం దున్న యుష్ణశక్తియు, యుష్ణశక్తికంటె నగ్నియు వేఱు కానట్లు పరబ్రహ్మముకంటె మాయయు మాయకంటె పరబ్రహ్మంబును వేఱు కాదు. కావున నిచ్చట "జీవుఁడును అవిద్యయును బ్రహ్మయం దున్నవి" అని చెప్పఁబడియున్నది.

పార్వతీశబ్దమునకు అవిద్య యని యర్థము చెప్పుట జౌపచారిక మని తెలిసికొనవలయును.) నివాసము, సుమహాభాసము = సూర్యుడు చంద్రుడు అగ్ని మొదలగువానిని ప్రకాశింపఁజేయఁజాలు తేజస్సుగలదియు, అనాభాసము = ఈశ్వరుఁడు జీవుఁడు ప్రపంచము అను మొదలగువికారము లేనియును లేనిదియు, అగు కైలాసము=పరబ్రహ్మము (లేక పర్వతము. ఇది యుపమాలంకారము కావున విశేషణములయందు మాత్రము శ్లేష యుండినఁజాలును. విశేష్యమగు కైలాసపదమునందుకూడ అర్థద్వయము నంగీకరించినచో శ్లేషాలంకార మగును) చిద్విలాసంబు అగుచున్, అపరోక్షజ్ఞానమే రూపముగాఁ గలదియై, తనరారుచున్.

తా. శుద్ధసత్త్వప్రధానమగుమాయకు నాశ్రయమైతనను కర్మయోగముచే నుపాసించువారలకు (బ్రహ్మము వేఱు; తాను వేఱు అనుభేదదృష్టి కలిగి సుఖములు కావలయునని పరబ్రహ్మమును సగుణరూపముతో సేవించువారలకు అనుట.) ధర్మార్థకామములనొసంగుచు, జ్ఞానయోగముచే నుపాసించువారలకు, జీవబ్రహ్మైక్యమును తెలిసికొనినవారలకు మోక్షము నిచ్చుచు, జీవావిద్యలు తానేయై, నిర్వికారుఁడై సూర్యచంద్రాగ్నుల సహితము ప్రకాశింపఁ జేయఁజాలుదివ్యతేజస్సు జ్ఞానరూపుఁడగు నాపరబ్రహ్మము ప్రకాశించుచున్నది.

వ. అది మఱియు నాదిమధ్యాంతవిహీనంబును స్వజాతీయవిజాతీయ స్వగత భేదశూన్యంబును నిత్యాపరోక్షస్వప్రకాశాపహాసితానంత కోటిసూర్యచంద్రానలాలోకంబును వేదశాస్త్రపురాణేతిహాసాగమాగమ్యంబును బహువిధవర్ణధర్మకర్మగుణనామరూపవికారశక్తి విరహితంబును బ్రహ్మేంద్రాద్యమరాసురోరగగరుడగంధర్వకిన్నర కింపురుష సిద్ధసాధ్య విద్యాధర చారణాప్సరోయక్షగుహ్యకభూత ఖేచర దేవర్షి బ్రహ్మఋషీశ్వర యోగీశ్వర మునీశ్వర యతీశ్వర కవీశ్వరాద్యుపాస్యంబును నిత్యనిర్గుణ నిర్వికల్ప నిర్వికార నిరంజన నిర్విషయాతీంద్రియావాఙ్మానసగోచరాప్రమేయ శుద్ధ బుద్ధ ముక్త కేవలాఖండ సచ్చిదానందమయంబునైన తురీయాతీత పరతత్త్వ కైలాసంబున నవ్యక్తమహాదాది సప్తావరణపరివేష్టితంబును జతుర్దశలోక కందర మందరంబును సార్వభౌమాది హిరణ్యగర్భాంతానంద గండశైలభాసురంబును భానుసోమనక్షత్ర తారాగ్రహ పావక సౌదామన్యాది వివిధ తేజోరత్న శర్కరిలంబును బ్రవిమల వైరాగ్యోపరత్యేకాంతాత్యంత ముముక్షుతాధిత్యకాధ్యాత్మానంద జీవనాభిషిక్తనిర్మల నిశ్చలతాకలికా కలితఫలిత నిష్కామకర్మో

పాసనా యాగయోగ జపతప స్సత్యశౌచదయాశీల వ్రతదానాది
నానావిధానోకహోద్యానవిరాజితంబును శాస్త్రపుష్పోపేత నిగ
మాగమాంత కల్పలతావిలసితంబును షడ్విధసమాధి సౌధవిభా
జితంబును బరమాత్మాత్మ విద్యానంద జలాభిషిక్త నిర్మల చిత్త
వృత్త్యంగణ శమదమోపరతితితిక్షాశ్రద్ధాసమాధానాదిత్వా
దంభిత్వాది కల్యాణగుణమణిగణ రంగవల్లీప్రకాశితంబును నిరతి
శయకైవల్యభాండాగారశోభితంబును ఫలకామనాభావస్వభావ
నియతకర్మాచరణ చిత్తశుద్ధి సర్వకర్మపరిత్యాగ గురుభక్తి వేదాంత
శ్రవణ మనన నిదిధ్యాసనజ్ఞానాది సోపానసమన్విత విజ్ఞానరాజ
మార్గలలితంబును బంచాక్షరీ మహామంత్ర మాణిక్యతోరణాలం
కృతంబును బ్రణవనాద మంగళవాద్యరవ పూరితంబును నగు
తురీయ మహాస్థాన మంటపాంతరంబున సరోపనిషత్సారభూత
బ్రహ్మాత్మైకత్వదర్శనరూపోంకారసింహాసనాసీనుండై శుద్ధసత్త్వప్ర
ధానమాయామయదివ్యశోభన విగ్రహుండును సర్వజ్ఞత్వ సర్వే
శ్వరత్వసర్వాంతర్యామిత్వసర్వప్రభుత్వసర్వరక్షకత్వ సర్వసంహారక
త్వాద్యగణితసమగ్రసుగుణపరిగ్రహుండును సత్యజ్ఞానానందస్వరూ
పుండును సర్వవ్యాపకుండును దేవదేవుండు నగు శ్రీరుద్రదేవుండు
మూర్తిమంతంబు లైనచతుర్వింశతి తత్త్వంబులును నిచ్ఛాజ్ఞాన
క్రియాదిశక్తులును హృషీకేశ్వరవాణీశ్వర సురేశ్వర నంకేశ్వర
భృంగీశ్వర విఘ్నేశ్వరకుమారాదిప్రమథగణాధీశ్వరులును బ్రాహ్మీ
మాహేశ్వరాదిసప్తమాతృకలును స్వసాన్నిధ్యంబున నిజకరుణా
కటాక్షనీక్షణంబు నవేక్షించి కొలువ స్వస్వరూపావలోకనంబు
సేయుచు నాత్మారాముండై యున్నసమయంబునఁ దదీయవామార్ధశరీ
రిణియుఁ బరాపరప్రకృతిస్వరూపిణియు నిఖిలజగదుపాదానకారణ
భూతయు నఖిలలోకైకమాతయుఁ ద్రిభువనగేహినియు విశ్వమోహి
నియు ధీముఖియు జ్ఞానవిజ్ఞానలోచనయు విషయవిరక్త్యధరయు
విచారమందస్మితయు నిర్మమతానిరహంతాహాస్యయు యోగబోధస్త
నియు సందేహామధ్యయు సంసారచక్రనాభియు రాగద్వేషజఘనయుఁ
గామలోభోరుయుగళయు సంకల్పవికల్పచరణయుఁ గాలానుగత
కర్మయానయు వేదాంతవిద్యావ్యసనవసనోపరతికంచుకధారిణియు

రజస్సత్వతమోగుణగ్రంథినీవీబంధకంచుకబంధ వేణీబంధ సుచి
రయు ఘృతాభ్యగపూర్వవర్ణాశ్రమోచితధర్మానుష్ఠానేశ్వరప్రణిధా
నాచారోపాసనేంద్రియాత్మనిగ్రహస్థిత ప్రజ్ఞత్వాది సాత్త్విక
గుణభూషణాలంకారిణియు శుద్ధవాసనాప్రకాసితయు నిత్యానపాయి
నియు దేవదేవియు నగుశ్రీమహాదేవి యతిప్రీతిపూర్వకంబుగా
జతుర్విధశుశ్రూషలు గావించుచు సేవించుచుఁ బూజించుచు భావిం
చుచు నమస్కరించుచు నారాధించినం బ్రసన్నురాలై మెచ్చి నీకు
నెయ్యది యిష్టం బిచ్చెద నడుగు మనిన సంతోషభరితచిత్తనై
యమ్మత్తకాశిని చిఱునవ్వు నగుచు ని ట్లనియె. 41

టీ. అది = ఆమహాకైలాసపర్వతము, (పరబ్రహ్మమనియుఁ రెండవయర్థము కలదు. ఈవచనమునందు పరబ్రహ్మమునకును, కైలాసమునకును అభేదమును వర్ణించుచున్నాఁడు.) మఱియుంక, ఆది...నంబును-ఆది = మొదలు, మధ్య=నడుమ, అంత=తుదియు, విహీనం బును = లేనిదియు (పర్వతపక్షమునందు మిగుల విశాల మైన దనియు, బ్రహ్మపక్షము నందు ఉత్పత్తిస్థితివినాశములు లేనిదనియు నర్థము.), స్వజా...బును - స్వజాతీయ = తనజాతికి సంబంధించినవానివలనఁ గాని, విజాతీయ = మఱియొకజాతికి సంబంధించిన వస్తువులవలనఁ గాని, స్వగత = తనయందేయున్న యనేకపదార్థములవల్లఁ గాని కలుగు, భేద = భేదముతో, శూన్యంబును = లేనిదియును, ('ఏక మే వాద్వితీయం బ్రహ్మ' అను శ్రుతిప్రకారము ఆ పరబ్రహ్మమునకు తనజాతిలోఁ జేరిన మఱియొక బ్రహ్మావలనఁ గాని యితరజాతిలోఁ జేఁరిన మాయాప్రపంచము మొదలగువానివలనఁ గాని, శమలోపలనే యుండు నింద్రియములు మనస్సు మొదలగువానివల్లఁగాని భేదము లేదు. అనఁగా: ఆయన యొక్కఁడే యనుట. ఈవిశేషణమునకు పర్వతపక్షమున నంతచక్కని యర్థము దొరకుట లేదు. అయినను అనేకపర్వతములును, వృక్షములును, భేద మేర్పఱుచుటకు వీలులేకుండ చుట్టు నావరించియున్న వనియు, ఆపర్వతముపై మొలచియున్న తీఁగెలు మొదలగునవి కూడ నట్లే దాని నావరించి యున్నవని కాని; లేక, ప్రపంచమునందున్న సకల పర్వతములును, వృక్షములు రాళ్లు మొదలగునవి యును, ఆపర్వతమున్నందు మొలచియున్న తీఁగెలు మొదలగునవియును అనఁగా: ప్రపంచ మంతయు, ఆకైలాసపర్వతముయొక్క కాంతిచే తెల్లనై యేది కైలాసమో యేది యితరపదార్థమో అను భేదమును కనిపెట్టుటకు వీలులేక యున్నది అని కాని చెప్ప వచ్చును.) నిత్య...లోకంబును - నిత్య = శాశ్వతమైన, అపరోక్ష = సకల జీవులకును ప్రత్యక్షమైన (బ్రహ్మపక్షమునందు జ్ఞానులకు ప్రత్యక్షమైన), స్వప్రకాశ = తనయొక్క

కాంతిచే, అపహసిత = తిరస్కరింపఁబడిన, అనంతకోటి = లెక్కలేనికోట్లసంఖ్యగల, సూర్య = సూర్యులయొక్కయు, చంద్ర = చంద్రులయొక్కయు, అనల = అగ్ని హోత్రములయొక్కయు, ఆలోకంబును = కాంతి గలదియు (రెండుపక్షములయం దును 'అపరోక్ష' అను స్థలమునతస్స తక్కినచోట్ల సమానమే. అచ్చటినిశేషమును అచ్చటనే చూపియున్నాను.) వేద...బును-వేద = చతుర్వేదములచేతను, శాస్త్ర = ఆఱు శాస్త్రములచేతను, పురాణ = పదునెనిమిది పురాణములచేతను. ఇతిహాస = భారతరామా యణాదియితిహాసములచేతను, ఆగమ = కామికము మొదలగు నిరువదియెనిమిది ఆగమముల చేతను, అగమ్యంబును = చక్కఁగాఁ దెలియఁదగినదియును (పరబ్రహ్మపరమున, అగ మ్యంబును = తెలియ నలవికానిదియంను అనియర్థము), బహు ..ఖును-బహువిధ = అనేక విధములగు, వర్ణ = నలుపు పసుపు మొదలగువర్ణములు, ధర్మ = (పొడుగగుట పొట్టియగుట మొదలగు) ధర్మములును, కర్మ = (కదలుట, నడచుట మొదలగు) పనులును, గుణ = (స్వభావసిద్ధములైన గుణములకంటె వేఱైన) గుణములును, నామ = (కైలాసము లను పేరుకంటె వేఱగు) పేర్లును, రూప = సహజమై యుండు తెలుపునకంటె వేఱైన) రూపంబును, వికార = (సిద్ధముగా నుండుట అనుదానికంటె వేఱగు) వికా రములును, శక్తి = కఠినముగా నుండుట అనుదానికంటె నితరములగు) శక్తులును, (శిలయొక్కకఠినత్వము, అగ్నియొక్కవేఁడిమి, మంచుయొక్క చల్లఁదనము, ఇవి యన్నియు వానివానిశక్తు లనఁబడును.) విరహితంబు = లేనిదియు, (బ్రాహ్మణాదివర్ణ ములును, ఆవర్ణములకుఁ దగిన ధర్మములు, ఆచారములు, సత్త్వరజస్తమోగుణములు, సకలవిధము లగునామరూపములు, ఉండుట పుట్టుట మొదలగువికారములు, సర్వస్వతం త్రుఁడును, దేనితోను సంబంధపడక యుండుట, నాశరహితుఁడగుట, అనాది యగువిజ్ఞానమే స్వరూపముగాఁ గలిగి యుండుట, సర్వమును దెలిసికొనుట, సర్వ కాలములయందును తృప్తిగలిగి యుండుట అనునట్టి యాఱుశక్తులును, లేనివాఁడు అని పరబ్రహ్మపక్షమునం దర్థము.) బ్రహ్మ...బును-బ్రహ్మ = చతుర్ముఖుఁడును, ఇంద్ర = దేవేంద్రుఁడును, ఆది మొదలుగాఁగల, అమర = దేవతలును, అసుర = రాక్షసులును, ఉరగ = అనంతుఁడు (వాసుకి మొదలగుసర్పములు)ను, గరుడ = గరుడులును, గంధర్వ గంధర్వులును, కిన్నర = అశ్వముఖు (మనుష్యశరీరము గలకిన్నరు)లును, కింపురుష = (నరముఖము అశ్వశరీరము గల విశ్వవసు పరావసు ప్రభృతు లగు) కింపురుషులును, సిద్ధ, సాధ్య, విద్యాధర, చారణ (దేవేంద్రునిచారులు లోకవృత్తాంతమును దెలిసి కొనివచ్చి, యాయనకుఁ జెప్పువారు.) అప్సర = అప్సరసలు (రంభ ఊర్వశి మొదలగు వారు), యక్ష = (కుబేరుఁడు మొదలగు) యక్షులును, గుహ్యక = (మాణిభద్రుఁడు మొదలైన) గుహ్యకులును, భూత = గ్రహములును (ఉరగ అనుపదము మొద లిచ్చటి

వఱకుఁ జెప్పఁబడినవారందఱకు దేవతలేయైనను, వేఱువేఱుజాతులు గలవాఁడగావున ప్రత్యేకముగాఁ జెప్పఁబడిరి). ఖేచర = సూర్యాదులు, దేవర్షి = నారదాదులును, (వీరు దేవతలలోఁ బుట్టి మునులైరి గావున దేవర్షు లనఁబడుచున్నారు.) బ్రహ్మఋషీశ్వర సనకాదులకు, (భక్తి యోగాదుల నవలంబింపక కేవలజ్ఞాననిష్ఠులై పరబ్రహ్మనిష్ఠు లై యున్నమునులు గావున వీరలకు బ్రహ్మఋషు లని పేరు. బ్రాహ్మణులై జన్మించి ఋషు లైనవారికిఁ గూడ నీపేరు గలదు. గాని యీవిశేషణమునందు మునీశ్వర అని సామాన్యమునివాచికమగు పదము కలదు. గావున నిచ్చట నాయర్థముఁ జెప్పుటకు వీలులేదు. ఈపదము మొదలు విశేషణాంతరమువఱి ప్రతిపదమునందును గానవచ్చు ఈశ్వరశబ్దము శ్రేష్ఠవాచక మని తెలిసికొనవలయును) యోగీశ్వర = కపిలుఁడు దత్తాత్రేయుఁడు మొదలగుమహాయోగులును, మునీశ్వర = అగస్త్యాదులును, యతీశ్వర = గోవిందభగవత్పాదులు శంకరాచార్యులు మొదలగు యతులును, కవీశ్వర = వాల్మీకిలోనగుకవులును, ఆది = మొదలగువారిచేత, ఉపాస్యంబును = సేవింపఁదగినదియును (ఈవిశేషణమునకు పరబ్రహ్మపక్షమునందును, పర్వతపక్షమునందును అర్థ మొక్కటియే.), నిత్య...ఖును - నిత్య = భూతభవిష్యద్వర్తమానకాలములందు నాశనమును జెందక సర్వకాలములందును స్థిరమై యుండునట్టియు, నిర్గుణ = సత్త్వము రజస్సు మొదలగు గుణములు లేనిదియఁ, నిర్వికల్ప = చిత్తము లేనిది యగుటచే, సంకల్పించుట, సంశయించుట మొదలగునవి లేనిదియు, నిర్వికార = వికారములులేనిదియు, నిరాకార = రూపము లేనిదియు, నిరంజన = ఇతరసాధనములతో పనిలేక తనకు తానే యొఱుంగునదియు (స్వప్రకాశమైనది అనుట), నిర్విషయ = శబ్దము స్పర్శము మొదలగువిషయములు లేనిదియు (విషయములతో సంబంధపడనిదియు, లేక విషయములు కూడ తనకంటె వేఱుగాక పోవుటచే, "విషయములను దెలిసికొనుట" అనుమాట లేనిదియు), అతీంద్రియ = ఇంద్రియములకు గోచరము గానిదియు, అవాఙ్మానసగోచర = వాక్కుచే చెప్పుటకును, మనస్సుచే భావించుటకును గూడ వీలు కానిదియు, అప్రమేయ = ఇంత యని పరిమితిఁ జెప్పుటకు వీలులేనిదియు (ప్రత్యక్షము మొదలగు నేప్రమాణములకును గోచరము కానిదియు), శుద్ధ = నిర్మల మైనదియు, బుద్ధ = జ్ఞానముచే తెలియఁదగినదియు, ముక్త = ఇతరపదార్థములతో సంబంధము లేక స్వతంత్రమై యుండునదియు ఇచ్చట స్వతంత్ర మనఁగా, "ఏపదార్థముతోఁ గాని, యేగుణముతోఁ గాని సంబంధము లేక యున్నది" అని అర్థము. మైన నొకవిశేషణములో "పరబ్రహ్మమునకు స్వతంత్రశక్తి లేదు" అని చెప్పఁబడియున్నది. దానికి "తన్ను ప్రేరేపించువాఁడు లేక తాను యథేచ్ఛముగా ప్రపంచమును ఆజ్ఞాపించుట, మానుశక్తి లేదు" అని యర్థము.) కేవల = తనకంటె రెండవపదార్థము లేనివాఁడును, అఖండ విభాగములు చేయుటకు వీలులేనిదియును,

సచ్చిదానందమయంబును = సత్యజ్ఞానానందస్వరూపంబును, ఐన, తురీ...బునక్ - తురీయ=సుషుప్త్యవస్థకంటె నావలకుండు తురీయావస్థను (జాగ్రత్స్వప్న సుషుప్త్యవస్థలు క్రమముగ సత్త్వరజస్తమోగుణస్వరూపము లనియం, ఆయవస్థల కావలకుండు తురీయావస్థ శుద్ధసత్త్వస్వరూప మైనదనియు తెలిసికొనవలయంను), అతీత = అతిక్రమించిన, ఐదవయవస్థకంటె, (ఈయయిదవ యవస్థ, వైనఁ జూపఁబడిన నాల్గవయవస్థలలోని కడభాగమేకాని ప్రొత్తదికాదు.) పర = మిగిలిన, తత్త్వ=పరబ్రహ్మ మనెడు, కైలా సంబునక్ = కైలాసమునందు, అవ్య...బును-అవ్యక్త=మూలప్రకృతియంను, మహత్ = ప్రపంచోత్పత్తికి ప్రథమావస్థ యగు మహత్తత్త్వము, ఆది = మొదలుగాఁ గల, సప్తావరణ = ఏడుప్రాకారములచేత, పరివేష్టితంబును = ఆవరింపఁబడినదియంను, మూలప్రకృతి, మహత్తత్త్వము, శబ్దస్పర్శరూపరసగంధము లనియెడు నేమను పరబ్రహ్మమునకు ఆవరణములు అనఁగా. పరబ్రహ్మమును దెలిసికొనకుండునట్లు చేయునవి. ఈయేడింటిని ఆస్థానమంటపమునొక్క ప్రాకారములుగా చెప్పియున్నాఁడు. ఇట్లే యీవిశేషణములయం దంతటను, వేదాంతమునకు సంబంధించిన విషయముల నన్నిటిని, వృక్షములు గుహలు మొదలగువానినిగాఁ జెప్పియున్నాఁడు.) చతు...బును-చతుర్దశలోక = పదునాలుగులోకము లనియెడు, కందర = గుహలచే, సుందరంబును = మనోహర మైనదియు, సార్వ...బును - సార్వభౌమాది = చక్రవర్తిమొదలు, హిరణ్యగర్భాంత=చతుర్ముఖబ్రహ్మవఱకు నుండువారియొక్క, ఆనంద = సుఖము లనెడు (అనేక తారతమ్యములతో నున్న ఆనందము లనియెడు), గండశైల = జాఱుడురాళ్లచేత, భాసురంబును=ప్రకాశించు చున్నదియంను (అనఁగా: చక్రవర్తి, మనుష్యగంధర్వులు, ఆదేవతలలోని గంధర్వులు, పితృదేవతలు, ఆజానజానులను దేవతలు, కర్మదేవతలు, దేవతలు, ఇంద్రుఁడు, బృహస్పతి; నవబ్రహ్మలు, చతుర్ముఖబ్రహ్మ. వీరియానందములు క్రమముగా, నొకరియానందముకంటె నొకరియానందము నూఱురెట్లధికము.) భాను..రిలంబును-భానుసూర్యుఁడు, సోమచంద్రుఁడు, నక్షత్ర=నక్షత్రములు, తారఅశ్వని మొదలగు నిరువదియేడునక్షత్రములు. (అశ్వని మొదలగు నిరువదియేడునక్షత్రములు తప్ప మిగిలినవి నక్షత్రములని సామాన్యముగాఁ జెప్పఁబడును. అశ్వినీన్యాదులకు తారలు అనిపేరు.) గ్రహకుజాదిగ్రహములును (చంద్రసూర్యులఁగుఱించి యిదివఱకే చెప్పఁబడియున్నది.) పావకఅగ్నియంను, సౌదామని = మెఱుపులును, ఆది = మొదలుగాఁగల, వివిధనానావిధములైన, తేజోదీప్తులనెడు, రత్న=మణులచే, కర్కరిలంబును=గండిసుకగలదియును, ప్రవి...బును-ప్రవిమల=నిర్మలమైన, వైరాగ్య, ఉపరతి = చిత్తవిశ్రాంతియును, ఏకాంత = నిశ్చలచిత్తమును, అత్యంతముముక్షుతా = శీఘ్రముగ మోక్షమునావలయు ననుదృఢనిశ్చయమును (లేక స్థిరమగు కోర్కియును), అనెడు, అధిష్ఠానా =

పర్వతము పైభాగమునందలి (పర్వతము పైభాగమునందు మొలచి యున్న అనుట.) అధ్యాత్మానంద=బ్రహ్మానంద మనియెడు, జీవన=జలముచేత, అభిషిక్త=తడుపఁబడినట్టియు, నిర్మలనిశ్చలత్వ కలికా = చాంచల్యము లేక యుండుట అనియెడు మొగ్గలచేత (లేక పిందెలచేత), కలిత=ఒప్పుచున్నట్టియు, ఫలిత=పరిపక్వములైనట్టియు, నిష్కామ=ఫలాపేక్ష లేని కర్మ=కర్మలును, (కర్మము ఇష్ట మనియును, పూర్త మనియును రెండువిధములు. అం దిష్టములక్షణాలు శ్లో. 'అగ్నిహోత్రం తపః సత్యం వేదానాం చానుపాలనం, ఆతిథ్యం వైశ్వదేవం చ ఇష్టమి త్యభిధీయతే'='అగ్నిహోత్రము చేయుట, జపము నాచరించుట, సత్యము పలుకుట, వేదాధ్యయనము చేయుట, అతిథిపూజ, వైశ్వదేవము అనునవి ఇష్టకర్మలు శ్లో. వాపీకూపతటాకాదిదేవతాయతనాని చ, అన్నప్రదాన మారామ పూర్త మిత్యభిధీయతే.' = 'చెఱువులు బావులు మొదలగువానిని ద్రవ్వించుట, దేవాలయంబులు కట్టుట, అన్నదానము తోఁటలు వేయించుట అనునవి పూర్తకర్మలు) ఉపాసనా=మంత్రజపపూర్వకముగా దేవతలను ధ్యానించుటయు, యాగ=యజ్ఞములును, యోగ = అష్టాంగములతోఁ గూడిన రాజయోగము మొదలగు యోగములును, జప = గాయత్రి మొదలగుమంత్రముల జపించుటయును, తపః=శరీరమును శోషింపఁ జేయఁగనట్టి కృచ్ఛ్రము చాంద్రాయణము మొదలగు వ్రతంబులును, సత్య=యథార్థముఁ బెప్పుటయును, శౌచ = లోపల వెలుపల పరిశుద్ధముగా నుండుటయును, దయా = భూతములయందు ప్రేమతోనుండి వానికష్టముల నోర్వలేక పోవుటయును, శీల = సత్స్వభావంబును, వ్రత = బ్రహ్మచర్యాది వ్రతంబులును, దాన = ఈవియు, ఆది=మొదలైనవి యనియెడు, నానావిధ = అనేకవిధములైన, అనోకహ = వృక్షములతోఁగూడిన, ఉద్యాన=ఉపవనములచేత, విరాజితంబును = ప్రకాశించుచున్నదియంను, శాస్త్ర...బును - శాస్త్ర = తర్కము మొదలగుశాస్త్రము లనియెడు, పుష్ప = పూవులతోడ, ఉపేత = కూడిన, నిగమ = వేదములయొక్కయు, ఆగమ=కామికము మొదలగునాగమములయొక్కయు, అంత = కొన లనియెడు (వేదముయొక్క కొనలు ఉపనిషత్తులు. ఆగమముల యొక్క కొనలు చర్య, క్రియ, యోగ, జ్ఞానపాదములయందుఁ బెప్పఁబడు కర్మసాదాఖ్య కర్తృసాదాఖ్య మొదలగునవి అని తెలిసికొనవలయును.) కల్పలత = కల్పవృక్షముల చేత విలసితంబును, షడ్వి...బును - షడ్విధ = ఆఱువిధములైన, సమాధి = సమాధు లనియెడు (మనసు నొకవస్తువునం దేకాగ్రముఁజేసి యావస్తువును రూపసహితముగాఁ గాని రహితముగాఁ గాని ధ్యానించుట సమాధి యనఁబడును.), సౌధ = రాజగృహములచేత, విభ్రాజితంబును = మిగుల ప్రకాశించుచున్నదియంను, పరమ...బును - పరమ=నిరతిశయమైన (దీనికంటె నధికమగునది లే దనుట.), అధ్యాత్మవిద్య = బ్రహ్మజ్ఞానమువలనఁగలిగిన, ఆనంద = బ్రహ్మానంద మనియెడు, జల = నీటిచేత, అభిషిక్త=తడు

పఁబడిన, నిర్మల = పరిశుద్ధమైన, చిత్తవృత్తి=మనోవృత్తి యనియెడు (మనస్సుఅనుట.) అంగణ = ముంగిటియందున్న, శమ = మనోనిగ్రహము, దమ=ఇంద్రియములజయించుటు, ఉపరతి = చిత్తవిశ్రాంతి (లేక సన్యాసము), తితిక్షా = శీతోష్ణాదుల సహించుట, శ్రద్ధా = శ్రద్ధ, సమాధాన = గురువుపదేశించిన విషయములను శాస్త్రములఁ జూచియుం తనబుద్ధిచే విచారించియుం నిశ్చయించుకొనుట, అమానిత్వ = నిరభిమానము, అదంభిత్వ=డంబము లేకపోవుట, ఆది = మొదలైన, కల్యాణగుణ = సద్గుణములనియెడు, మణిగణ = రత్నములతో నమర్చియున్న, రంగవల్లీ=ముగ్గులచేత ప్రకాశితంబును, నిరతి...ఖను-నిరతిశయ = మహత్తరమైన, కైవల్య = మోక్షమనెడు, భాండాగార = బొక్కసముచేత, శోభితంబును = ప్రకాశించునదియును, ఫలకామ...లలితంబును - ఫలకామనాభావ = ఫలములనుగోరని, స్వభావనియత = ఆయాగుణస్వభావములనుబట్టి శాస్త్రములయందు విధింపఁబడిన, కర్మ = తమతమకులములకుఁ గలకర్మలను, ఆచరణ = ఆచరించుటవలనఁగలిగిన, చిత్తశుద్ధి = మనశ్శుద్ధికిని, సర్వకర్మ పరిత్యాగ=సకలములగు దుష్కార్యములను విడచిపెట్టుటయును, గురుభక్తి, వేదాంత = వేదాంతవాక్యములను, శ్రవణ = వినుట, మనన=మననునందు విచారణసేయఁట, నిదిధ్యాసన = నిశ్చయించిన విషయమును ఏకాగ్రచిత్తముతో ధ్యానించుట, జ్ఞాన=స్వస్వరూపజ్ఞానంబును, ఆది = మొదలైనవనెడు, సోపాన = మెట్లతోడ, సమన్విత=కూడిన, విజ్ఞాన = బ్రహ్మానుభవమనెడు, రాజమార్గ=రాజవీథులలో, లలితంబును = మనోహరమైనదియఁను, పంచ...ఖను-పంచాక్షరీ = 'నమశ్శివాయ' అను అయిదక్షరములు గల, మహామంత్ర = గొప్పమంత్రమనెడు, మాణిక్య = మాణిక్యమైనఁ తోరణ = వెలుపలివాకిండ్లచేత, అలంకృతంబును = అలంకరింపఁబడినదికమును, ప్రణవ...తంబును - ప్రణవనాద = పదివిధములగు ఓంకారనాదము లనియెడు (ఈనవవిధనాదములను కూర్చి ముందు గ్రంథకర్తయే సవిస్తరముగ వివరింపఁగలఁడు.), మంగళవాద్య = శుభకరములైనవాద్యముల, రవ = ధ్వనిచేత, పూరితంబును = నిండింపఁబడినదియుం, అగు = అయినట్టి, తురీయ ..బునక్-తురీయ = ఉన్మన్యవస్థయనియెడు (జాగ్రదాది మూఁడవస్థలవలె సహజముగా వచ్చునది గాక యపరోక్ష బ్రహ్మజ్ఞానమువలనఁ గలుగునట్టి యీయున్మన్యవస్థయే బ్రహ్మానందానుభవ మనియును నిర్వికల్పసమాధి యనియును జెప్పఁబడినది.), మహాస్థాన మంటప=గొప్పకొలువుకూటమునొక్క-, అంతరంబునక్=లోపల, (ఇచ్చట ఈ యున్మన్యవస్థకును, పరబ్రహ్మమునకును నామములందుఁ దప్ప రూపములందు భేదము లేదు. కావునఁ బరబ్రహ్మమునకును ఆవరణములగు మూలప్రకృతి మొదలగువానిని ఈ ఆస్థాన మంటపమునకు ప్రాకారములు గాను మఱియు నాయావస్తువులను సోపానాదులు గాను వర్ణించియున్నారు.) "కందరసుందరఁబును, గండశైల భాసురంబును" అనుచో

రమణీయం బగునొకానొక కైలాసగుహాంత రాళ మున్న దనియం, ఒకానొకవిశాలమగు బండపై నమర్పఁబడిన దసియు "ఆధిక్యక...ఉద్యాన" అను విశేషణబలమువలన నా గుహాయం బండయం పర్వతమునయొక్క పైభాగమునందు (శిఖరమునకంటె కొంచెము క్రింద) యున్న వనియం, అర్థముచెప్పుట యుక్తమని తోఁచుచున్నది, లేకున్న నాస్థాన మంటపమందు గుహలు గండశైలములుండుటకు వీలులేదు గదా. "అగుహ శిఖరమున కంటె గొంత క్రిందనున్న." అని చెప్పకున్నయెడల సచ్చట గండశైల ముండుటకు వీ లుండదని తెలియునలయఁకు.) సరో్వ ..నుండై.సర్వ = అశేషమునైన, ఉపనిషత్ = వేదాంతములయొక్క, సారభూత = సారాంశమైన, బ్రహ్మాత్మకత్వ = జీవుఁడును బ్రహ్మ యును ఒక్కటియే అనువిషయమును, దర్శక = చూపునట్టి, గూఢ = స్వగూఢముగల, ఓంకార=ప్రణవ మనియెడు, ఓంకారమును ధ్యానించినవారు శీఘ్రముగ జీవబ్రహ్మైక్యమును దెలిసికొందు రనిభావము ఓంకారమునకు అర్థ మాపరబ్రహ్మమే కావున "తజ్జ పస్తదర్థభావనం" = "దానిని జపించుట దానియర్థమును మనసున ధ్యానించుట" సాక్షాత్కారమునకు సాధనములు. "అది యనఁగా ఓంకారము" అను యోగసూత్ర మునుబట్టి జపకాలమునందు ఆపరబ్రహ్మమును (అనఁగా: ఆయన యథార్థస్వరూపమును) స్మరించుచుండుట యత్యావశ్యక మగుటచేతను, దీనికి శ్రవణాదులుగూడ సాహాయ్య మయ్యేనేని జీవబ్రహ్మైక్యజ్ఞాన మతిశీఘ్రములోఁ గలఁగు ననుటకు సంశయమే లేదని తెలిసికొనవలయును. సింహాసన = సింహాసనమునందు, ఆసీనుండై = కూర్చున్నవాఁడై, శుద్ధ...డును - శుద్ధసత్త్వ = శుద్ధసత్త్వ మే, (లేక గుణసామ్యావస్థయే) గుణసామ్య మనఁగా: మూఁడుగుణములును ఎక్కువ తక్కువలులేక యుండుట; లేక గుణసామాన్య సత్త్వరజస్తమము లను భేదములు లేక, వాని కన్నిటికి నాధారమైయుండు గుణత్వ జాతి) ప్రధాన = ముఖ్యముగాఁగల (అదియే స్వరూపముగా గల యనుట.) మాయామయ = మాయయె ఆకారముగాఁ గలిగినట్టియు, దివ్య = శ్రేష్ఠమై నట్టియు (ఆమాయ ఆవరణము కాఁగలది అయినను, దానివికారములతోఁ గొంచె మైనను సంబంధపడ కుండునట్టి అనుట.), శోభన = ఉపాసకులకు శుభముల నొసంగు నట్టియు, విగ్రహుండును = శరీరము గలవాఁడును, ("మాయాం తు ప్రకృతిం విద్యా న్మాయినం తు మహేశ్వరమ్" = "మాయయె ప్రకృతి. ఆమాయ ఉపాధిగాఁ గల వాఁడు ఈశ్వరుఁడు" అను శ్రుతి ననుసరించి, యిచ్చట ఈశ్వరస్వరూపము వర్ణింపఁబడె నని చెప్పవలయు.) సర్వ...డును - సర్వజ్ఞత్వ = సమస్తమును దెలిసికొనుట, సర్వే శ్వరత్వ = సమస్తమునకును ప్రభు వగుట (లేక సమస్తప్రపంచమును ఆజ్ఞాపించుట), సర్వాంతర్యామిత్వ = సమస్తప్రపంచమునందును వ్యాపించి తనమాయాశక్తిచే వానిని స్వకర్మానుగుణముగా నడుపుట ("ఈశ్వర స్సర్వభూతానాం హృద్దేశేఽర్జున తిష్ఠతి,

భ్రామయన్ సర్వభూతాని యంత్రారూఢాని మాయయా" = "శరీర మనుయంత్రమువై నెక్కియున్న యీసకలజీవులను, దనమాయాశక్తిచే తత్తత్కర్మానుగుణముగ ద్రిప్పుచు, నాపరమేశ్వరుఁడు సర్వభూతములహృదయములయందును ఉన్నాఁడు" అను గీతావాక్య మీవ్యాఖ్యానమునకుఁ బ్రమాణము). సర్వసృష్టృత్వ = సకలమును సృష్టిచేయుట, సర్వరక్షకత్వ = సమస్తమును బొలించుట, సర్వసంహారకత్వ = సర్వమును లయింపఁ జేయుట, ఆది = మొదలగు, అగణిత = లెక్కపెట్టఁగూడని, సమగ్ర=సంపూర్ణములైన, సుగుణపరిగ్రహుండును = సద్గుణములు గలవాఁడును, సత్యజ్ఞానానంద స్వరూపుఁడును, సర్వవ్యాపకుండును, దేవదేవుండును - దేవ = ఇంద్రియాదిదేవతలకు, (లేక ఇంద్రాది దేవతలకు), దేవుండును = దేవత యగువాఁడును (అనఁగా: నియామకుఁ డగువాఁడును, లేక తనప్రకాశముచే నింద్రియములఁ బ్రకాశింపఁ జేయువాఁడును,) అగు శ్రీమహా దేవుఁడు = అయినశోభాయుక్తుఁడగు సాంబమూర్తి, మూర్తిమంతంబులు = ఆకారము లను ధరించినవి, అయిన చతుర్వింశతితత్త్వంబులును = స్థూలశరీరమునందుండు నిరువది నాలుగుతత్త్వములును (ఆకాశాదిభూతము లైదు. జ్ఞానేంద్రియములు అయిదు, కర్మేంద్రియములు అయిదు, ప్రాణము లయిదు, మనోబుద్ధి చిత్తాహంకార ములు నాలుగు, అని యిరువది నాలుగుతత్త్వములు.), ఇచ్ఛా ..లును - ఇచ్ఛా = సృష్టి చేయవలయునని తలంచుట అనుశక్తియును, జ్ఞాన = జీవరూపమును ప్రవేశించి సమస్త మును దెలిసికొనుచుండుశక్తియును, క్రియా = ప్రాణరూపముతో శరీరమనందుండి సమస్తము లగుకర్మేంద్రియములచేతను పనులఁజేయించునట్టిశక్తియును, ఆదిశక్తులును = మొదలగు నానావిధము లగుశక్తులును (సత్త్వశక్తి రజశ్శక్తి, తమశ్శక్తి మొదలగునవి యనుట.). హృషీ ..లును-హృషీకేశ్వర = విష్ణువు, వాణీశ్వర = బ్రహ్మ, సురేశ్వర = ఇంద్రుఁడు, నందికేశ్వర = నంది, భృంగీశ్వర = భృంగి, విఘ్నేశ్వర = వినాయకుఁడు, కుమార = కుమారస్వామి, ఆది = మొదలైన, ప్రమథగణ = ప్రమథులసమూహము యొక్క (ప్రమథులు శివునిసభయందు సభ్యులు), అధీశ్వరులును = ప్రభువులఁను, బ్రాహ్మీ . లును - బ్రాహ్మీమాహేశ్వర్యాది = బ్రాహ్మి మాహేశ్వరి మొదలగు సప్తమాతృ కలును, (బ్రాహ్మి, మాహేశ్వరి, కౌమారి, వైష్ణవి, వారాహి, ఇంద్రాణి, చాముండి అనువా రేడుగురు మాతృక లనఁబడుదురు.) స్వసాన్నిధ్యంబునన్ = తనసమీపమున, నిజ...బుక్-నిజ = తన (రుద్రుని) యొక్క, కరుణా = దయతోఁగూడిన, కటాక్షవీక్ష ణంబుక్ = కడగంటిచూపును, అపేక్షించి = కోరి (దయారసపూర్ణముగ నారుద్రుఁడు తమవైపుఁ జూచునా యని కోరుచు అనుట.), కొలువన్ = సేవించుచుండఁగా, స్వస్వ రూపావలోకనంబు = తనస్వరూపమును (అనఁగా: పరబ్రహ్మస్వరూపమును) చూచు టను (లేక అనుభవించుటను), చేయుచున్ = బ్రహ్మానుభవము చేయుచు (పరమానంద

సముద్రమున మునిఁగి అని భావము,), ఆత్మారాముండు ఐ=తనలోఁ దాను ఆనందించు చున్నవాఁడై, ఉన్నసమయంబునక్ = ఉన్నప్పుడు, తదీ...యుక్ - తదీయ=ఆయీశ్వరునియొక్క, వామార్ధ=ఎడమదగుసగభాగమే, శరీరిణియుక్ = శరీరముగాఁ గలదియు, పరాపరప్రకృతి స్వరూపిణియుక్ = పరాప్రకృతి అపరాప్రకృతి పరాపరప్రకృతి అను మూఁడుప్రకృతులును స్వరూపముగాఁ గలదియు (ఈప్రకృతులను గూర్చి మూలమునందే స్పష్టము చేయఁబడును.) నిఖిలజగదుపాదానకారణభూత్రయుక్ =సమస్త జగత్తునకు ఉపాదానకారణమైనట్టియు, నిఖిల ... యుక్ - నిఖిల = సమస్తమైన, లోక = లోకములకు; ఏక = ముఖ్యమైన, మాతయుక్ = తల్లియును, త్రిభువనగేహినియుక్ = మూఁడులోకములును దనకుఁ గుటుంబముగాఁ గలదియు, విశ్వమోహినియుక్ = ప్రపంచమును మోహింపఁజేయునదియు, ధీముఖముక్ = పరిశుద్ధమగు బుద్ధియే ముఖముగాఁగలదియు, జ్ఞాన...యుక్ - జ్ఞాన = పదపదార్థవిజ్ఞానము (మహావాక్యములయందలి పదములయొక్క వాక్యార్థము. అనఁగా: వైకిఁ దోఁచునర్థము యొక్కయు లక్ష్యార్థము. అనఁగా: వాక్యార్థములయందున్న విరోధములను బోఁగొట్టుటకై యూహింపవలసిన యర్థముయొక్క జ్ఞానము.), విజ్ఞానము = అనుభవపూర్వకమైన జ్ఞానమును, లోచనయుక్ = కన్నులుగాఁగలదియును, విషయ...యుక్ -విషయ= శబ్దస్పర్శాదివిషయములందలి, విరక్తి=వైరాగ్యమే, అధరయుక్ = పెదవిగాఁ గలదియును (వైరాగ్యముకంటె నధికమగునానందము లేదు గావునను అధరామృతము నాస్వాదించుట పరమానందకరము గావునను ఇట్టియుపమానము చెప్పఁబడినది. ఇట్లైక్యతకుఁ జాలుచోట్లను అచ్చటసందర్భముల కనుకూలముగ పోలిక గల దని యూహింపవలయును.), విచార మంద...యుక్ -విచార = బ్రహ్మవిద్యావిచార మనునదియే, మందస్మితయుక్ = చిఱునవ్వుగాఁ గలదియును (పరిశుద్ధముగా నుండుటయే ఇచ్చట బ్రహ్మవికారమునకు చిఱునగవునకును పోలిక.) నిర్మ...యుక్ - నిర్మమతా = ఇది నాది యను నభిమానము లేకుండుట, నిరహంతా=నేను అను అభిమానము లేకుండుట (అనునవియే), హస్తయుక్ = హస్తములుగాఁ గలదియఁను (సర్వకార్యములును జేయఁటకు హస్తమే ముఖ్యసాధనమైనట్లు ముక్తినిజేందుటకు అహంకార మమకారముల విడుచుటయె ప్రధానసాధనము గావున నిట్లు పోల్పఁబడెను) యోగబోధస్తనియుక్ = రాజయోగంబును (లేక కర్మయోగంబును) జ్ఞానంబును స్తనములుగాఁ గలదియుఁ, (క్షీరమును అమృతమును వర్షించు స్తనములతో బ్రహ్మానందామృతమును వర్షించు యోగజ్ఞానములకుఁ దగినపోలిక గలదని యెఱుఁగునది.) సందేహమధ్యయుక్ =నేను జీవుఁడనో, బ్రహ్మంబునో అనునట్టిసందేహమే నడుముగాఁ గలదియఁను (ఇచ్చట "కలదా లేదా అను సందేహమునకు ఆశ్రయము మనుమిగల సన్ననగునడుము గలది" అని రెండవయర్థము గలదు.) సంసారచక్రనాభియుక్ =

సంసార చక్రమే బొడ్డుగాఁ గలదియును (సంసార మనఁగాఁ పురుషుని బహువిధము లగుకార్యములయందుప్రవర్తింపఁజేయు అహంకారము. అది చక్రమువలె ఆద్యంత ములు లేనిది కావున ఆద్యంతములు లేకుండుట అనునది అహంకారచక్రములకును, గుండ్రముగా నుండుట అనునది చక్రనాభులకును క్రమముగా పోలిక లని యెఱుంగు నది.), రాగ...యుక్-రాగ = తనకుఁ గావలసిన వస్తువులయందుఁ బ్రేమ, ఆవస్తువును సంపాదింపవలయు నని త్వర, ద్వేష=తన కక్కఱలేనివస్తువుల వైరమూ, వానిని బరిత్యజిం చుట, జఘనయుక్ = కటిపురోభాగముగాఁ గలదియు ("స్త్రీ బే తు జఘనం పురః" "జఘన మనునది కటిపురోభాగమునకు పేరు. అది నపుంసకలింగము" అని అమరము.), కామ...యుక్ = పరస్త్రీ పరధనాదులను గోరుటయు, లోభ = తనధనమును బరుల కీయక తానైనను అనుభవింపకయుండుటయు, అను నవియే, డోరుయుంగళయుక్ = తొడలుగాఁ గలదియును, సంకల్పవికల్పచరయుక్ = సంకల్ప వికల్పములే పాదము లుగాఁ గలదియును, (సంకల్పవికల్పములే సకలవిధములగు ప్రవర్తనములకును సాధన ములు గావునఁ జరణములతోఁ బోల్పఁబడినవి. దుర్గుణములన్నియును బరిత్యజింపవలసిన వని సూచించుటకై యధఃకాయరూపముగ వర్ణింపఁబడియున్నవి.) కాలా...యుక్-కాల = కాలములచేత, ఆవగత = వచ్చిన, పుణ్యపాప మిశ్రకర్మములే, యూనయుక్ = నడకలుగాఁ గలదియును, వేదాం...యుక్-వేదాంత విద్యావసన = బ్రహ్మవిద్య యని యెడు వస్త్రమును, ఉపరతికంచుక = చిత్తవిశ్రాంతి యనియెడు ఱవికను, ధారి ణియుక్ = ధరించినదియు, రజస్సత్త్వ...సురుచిరయుక్ - రజః = రజోగుణము యొక్కయు, సత్త్వ = సత్త్వగుణముయొక్కయు, తమః = తమోగుణముయొక్కయు, గ్రంథి = ముడులను, (సత్త్వగుణము జాగ్రదవస్థ, దానికిని రజోగుణ మను స్వప్నావస్థ కును మధ్యమందు సంధియును, ఇట్లే తమోగుణరూపమగు సుషుప్త్యవస్థకును స్వప్నావస్థ కును మధ్యనుండు సంధియు, ఇట్లే జాగ్రదవస్థకును సుషుప్తికిని మధ్యనుండు సంధి యును అను నీ మూఁడుసంధులును, అనఁగాఁ ముళ్లును.) నీవీబంధ = పోకముడియు, కచుకాబంధ = ఱవికముడియు, వేణీబంధ = జడముడియు, కొప్పును, ఒగునట్లుగా, సుర చిరయుక్ = ప్రకాశించుచున్నదియును (వైన వర్ణించియున్నమూఁడుముడులును, ఈ పార్వతీదేవికిఁ గల పోకముడి మొదలగు మూఁడుముడులుగా నున్నవి యనుట.) ఫలత్యాగ...కారిణీయుక్-ఫలత్యాగపూర్వక = ఫలమును గోరకుండుటయె ప్రధానము గాఁగల, వర్ణ = బ్రాహ్మణాదివర్ణములకును, ఆశ్రమ = బ్రహ్మచర్యము మొదలగు ఆశ్రమము లకును, ఉచిత = తగిన (అనఁగాఁ వేదమునందు విధింపఁబడిన); (ధర్మ = స్నానము సంధ్య మొదలగు నిత్యకర్మములతోను, శ్రాద్ధము మొదలగు నైమిత్తికకర్మములతోను గూడిన సకలవిధముల ధర్మములు, అనుష్ఠాన = వాని నాచరించుటయు (లేక ఫలత్యాగపూర్వక

ముగ సర్వధర్మములను ఆచరించుటయు). ఈశ్వరప్రణిధాన = భగవద్ధ్యానమునకు, ఆచార్యోపాసన=సద్గురుసేవ, ఇంద్రియ = జ్ఞానేంద్రియములయొక్కయు కర్మేంద్రియ ములయొక్కయు, ఆత్మ = మనస్సుయొక్కయు, వినిగ్రహ = జయించుట, స్థితప్రజ్ఞత్వ = దృఢమగు పరమార్థజ్ఞానము కలిగియుండుట, ఆది = మొదలైన, సాత్త్వికగుణ = సత్త్వ గుణమును సంపాదించుకొనుటవలనఁ గలిగిన చక్కని మనోవృత్తులు (దీనికే దైవసంపద యని పేరు.) అనియెడు, భూషణ = నగలు, అలంకారిణియఁక్ = అలంకారముగాఁ గలదియును, శుద్ధవాస...యఁక్ - శుద్ధ = సత్త్వరజస్తమోగుణములులేని (లేనఁగా: శుద్ధసత్త్వమయ మైన), వాసనా = మనోవృత్తులచేతను, చందనము పుష్పములు మొద లగు సుగంధములచేతను, ఈరెంటికిని శుద్ధసత్త్వము సమానమే. వాసితయఁక్ = పరిమ ళించు చున్నదియఁను, (నివసింపఁబడినదియఁను అనగా: పరిశుద్ధము లగు మనోవృత్తుల కాధారమైనదియును అని రెండవయర్థము, "వ సనా ద్వివిధా ప్రోక్తా శుద్ధాచ మలినా తథా, మలినా జన్మ కృతోఽక్తా శుద్ధా జన్మ వినాశనీ" "శుద్ధవాసన యనియు మలిన వాసన యనియు, వాసన మనోవృత్తి, లేక మనస్సునం దున్నసంస్కారము రెండువిధ ములుం అందు శుద్ధవాసన పునర్జన్మమును నశింపఁ జేయును. మలినవాసన దానిని గలిగిం చును" అని తెలిసికొనవలయును.) నిత్యానపాయినియఁక్ = శివుని వెప్పుడు నెడఁబాయ నిదియును, దేవదేవియఁక్ = స్వప్రకాశరూపుఁడగు పరమశివునకు భార్యయును గాను, శ్రీ మహాదేవి = బ్రహ్మవిద్యాస్వరూపిణి యగుపార్వతీదేవి, అతిప్రియపూర్వకంబుగాఁక్ =మిగుల ప్రీతితో, చతుర్విధశుశ్రూషలు = నాలుగువిధములగుసేవలను (శిష్యులు గురువులకు చేయుం సేవకు శుశ్రూష యని పేరు.), కావించుచుఁక్ = చేయఁచు, సేవించుచుఁక్ = పూజించుచు, భావించుచఁక్ = ధ్యానము చేయఁచు, నమస్కరించుచుఁక్, ఆరాధించినఁక్ = ఆపర మేశ్వ రునివననునకు సంతసమును గలిగింపఁగా, ప్రసన్నుండు ఐ=అనుగ్రహాదృష్టిచేఁ జూచుచు, సుముఖుఁడై, మెచ్చి, నీకుఁక్ ఎయ్యది ఇష్టంబు = నీ కేమి కావలయును, ఇచ్చెదఁక్, అడుగుము, అనినఁక్ = అని చెప్పఁగా, సంతో .. ఐ-సంతోష = ఆనందముచేత, భరిత=నిం డింపఁబడిన, చిత్తయై=మనస్సుగలదై, అమ్మత్తకాశిని=ఆపార్వతీదేవి, చిఱునవ్వునగుచుఁక్, ఇట్లు అనియెఁక్ = ఈక్రిందఁ రాఁబోవువిధముగా చెప్పెను.

తా. మొదలు నడుమ తుది యనునవి లేక యేవిధ మగునితరవస్తువులవలనఁగూడ భేదములు చెందక, స్థిరమై ప్రత్యక్షమై యుండు తనకాంతిచే నసేకకోట్టి సూర్యచంద్రా గ్నులఁ దిరస్కరించుచు వేదశాస్త్రాగమాదులయందు సుప్రసిద్ధమైన బహువిధము లగు వర్ణములచేతఁ గాని, తనకు విరుద్ధములగు పొట్టితనము మొదలైన ధర్మములచేతఁ గాని, నడక మొదలగు పనులచేతఁ గాని, యితరగుణములచేతఁ గాని, కైలాస మనుప్రసిద్ధమైన యొకపేరు తప్ప నితరములగు పేర్లచేతఁగాని, తెలుపుగాని యితరరూపములచేతఁగాని,

వికారములచేతఁ గాని, కఠినత్వము అనునదితప్ప తక్కినశక్తులచేతఁ గాని ఆశ్రయింపఁ బడక (కైలాస మని మిగుల ప్రసిద్ధిఁజెందిన తెల్లనివర్ణము గలదియై అనుట) బ్రహ్మ, దేవేంద్రుఁడు మొదలగుదేవతలును, సిద్ధ సాధ్య విద్యాధర చారణ గంధర్వాదులును, నారదాదులగు దేవమునులును, దత్తాత్రేయుఁడు మొదలగు యోగీశ్వరులును, అగస్త్యాది మహర్షులును, సనకసనందనాదులును, సర్వకాలములయందును సేవించుచుండ నాకైలాస పర్వతము నాశరహితంబును రూపము గుణములు వికారములు సంకల్పములు మొదలగు నవి లేనిదియుఁ, ఏసాధనముచేతనైనను తెలిసికొనుటకు వీలుకానిదియు, శబ్దాదివిషయ ములతోఁగూడ సంబంధపడనిదియు ఇంద్రియములకుఁ గాని మనస్సునకుఁగాని గోచరము గాక, ప్రత్యక్షాదిప్రమాణములచేతఁ దెలియ రానిదియుఁ, ఇది యింతయని పరిమితి చెప్పు టకు వీలులేనిదియుఁ, పరిశుద్ధమై సకలప్రపంచమునకంటె వేఱై అనుభవసహిత మగు జ్ఞానమునకుం దక్క మఱి దేనికిని గోచరముగాక సచ్చిదానందరూపమైయుండు నా తురీయాతీతపరబ్రహ్మమో యనఁ బ్రకాశించుచుండును. పరబ్రహ్మరూపమగు నాకైలాస పర్వతమున అవ్యక్తము మొదలగు నేడు ప్రాకారములచేత నలంకరింపఁబడినదియు, పదునాల్గు లోకములను గుహాయందు నిర్మింపఁబడినదియుం చక్రవర్తిమొదలు చతుర్ముఖునివఱకు ననేకతారతమ్యములతో నున్నయానందము లనియెడురాళ్లచేఁ గట్టఁబడి నదియు, సూర్యుఁడు, చంద్రుఁడు, అగ్ని, నక్షత్రములు, మెఱుపులు మొదలగు జ్యోతులే రత్నములుగా, నారత్నములయొక్క చూర్ణమే యిసుకగాఁ గలదియునై, బ్రహ్మానుభవ మనియెడు నొకకొలువుకూటమున రాజిల్లుచుండెను. దానిసమీపమున పరిశుద్ధమగు వైరాగ్యమే యేకాగ్రచిత్తముతో ధ్యానము చిత్తవిశ్రాంతి, మిగుల త్వరగా మోక్షము కావలయు ననియిచ్ఛ అను పడ్వతాగ్రభాగమున మొలచి బ్రహ్మానందమను నీరు పోయు టచే పెరిగి నిష్కామకర్మము యోగములు యోగములు జపములు కృచ్ఛ్రము చాం ద్రాయణము మొదలగు తపస్సులు ఉపాసనలు సత్యమునలుకుట పరిశుద్ధత్వములు దయ మంచిస్వభావము దానము వ్రతము మొదలగు ఫలవృక్షములు మనసు నిశ్చలముగా నుం డుట యనియెడు పిందెలతో నొప్పి ఫలించుచునుండును. వేదాంతములును, ఆగమాంత ములును అనియెడు కల్పవృక్షపుతీఁగెలును శాస్త్రములనియెడి పుష్పములచే నొప్పుచుం డును. ఇట్టిఫలవృక్షములతోడను, పూఁదీఁగెలతోడను రాజిల్లునుపవనంబులు లెక్కకు మిక్కిలియై యాకొలువుకూటమునకుఁ జుట్టును గ్రమ్మికొని యుండును. షడ్వికారసమాహ్వ లనియెడు మేడలు, దానిపార్శ్వములయందొగలవు. మఱియుఁ, పరిశుద్ధమగు చిత్తవృత్తి యనియెడు దానిముంగిలి, బ్రహ్మానందమనియెడు జలముచేఁ దడుపఁబడి మనోనిగ్రహము ఇంద్రియనిగ్రహము చిత్తశాంతి ఓర్పు శ్రద్ధ తృప్తి గర్వము లేకపోవుట డంబము లేక పోవుట మొదలగు సద్గుణములే రత్నములుగా, నారత్నములచే మ్రుగ్గులు పెట్టి యలంక

రింపఁబడి యుండును. అచ్చట సర్వాధిక మగుమోక్ష మనియెడుబొక్కసము మొకటి గలదు. ఫలమును గోరక వేదోక్తకర్మల నాచరించుటయు, మనశ్శుద్ధియు, సర్వకర్మల శాస్త్రోక్తవిధానంబున విడుచుటయు, గురుభక్తియు, వేదాంతవాక్యముల వినుటయు, విచారించుటయు, వానియర్థమును ధ్యానించుటయు, బ్రహ్మ నెఱుంగుటయు ననుసోపానములచే నలంకరింపఁబడి, అనుభవజ్ఞాన మనియెడు రాజవీథియొకటి దానిసమీపమునను బోవుచుండును. పంచాక్షరీమంత్ర మనియెడు మాణిక్యములచేఁ జెక్కఁబడి నవ్వారములు మిగులఁ బ్రకాశించుచుండును. పదినిధములగు ఓంకారధ్వనులు మంగళవాద్యములై యెప్పుడును అచ్చట మ్రోయుచుండును. ఇట్టి కొలువుకూటమున, ఉపనిషదర్థమగుజీవబ్రహ్మైక్యమును ప్రత్యక్షముగఁ జూపఁబాలు ఓంకార మనియెడు సింహాసనముపై శుద్ధసత్త్వప్రధాన మగుమాయయే యాకారముగాఁ గలిగి సర్వజ్ఞత్వ సర్వేశ్వరత్వ సర్వాంతర్యామిత్వ సృష్టిస్థితి సంహారకత్వనులు మొదలగు సకలకల్యాణగుణములచే నొప్పుచు, సత్యజ్ఞానానందస్వరూపుఁడై, దేవతలకు దేవతయై యుండు నా మహాదేవుఁడు కొలువు దీఱి యుండెను. అమ్మహాత్ముని దయారసపూర్ణము లగు కటాక్షములఁ గోరుచు, స్వరూపములఁ దాల్చిన యిరువదినాలుగుతత్త్వములును. ఇచ్ఛాశక్తి, జ్ఞానశక్తి, క్రియాశక్తి అనుశక్తులును. విష్ణువు బ్రహ్మ ఇంద్రుఁడు మొదలగుదేవతలును, నందికేశ్వరుఁడు భృంగీశ్వరుఁడు విఘ్నేశ్వరుఁడు మొదలగు ప్రమథులును, బ్రాహ్మి మొదలగు సప్తమాతృకలును, కుమారస్వామియును సేవించు చుండిరి. అప్పరమశివుఁడు బ్రహ్మానుభవము సేయుచు పరమానందపరవశుఁడై యుండెను. అట్లున్నసమయంబున, నమ్మహాత్ముని శరీరమునండలి వామభాగమే తనశరీరముగాఁ గలదియు, పరాప్రకృతి అపరాప్రకృతి పరాపరాప్రకృతి అనియెడు మూఁడు ప్రకృతులును స్వరూపముగాఁగలదియు, సకలప్రపంచమునకు ఉపాదానకారణ మైనదియుం (కార్యరూపముగాఁ బరిణామములు చెందుకారణము ఉపాదానకారణ మనఁబడును. కుండకు మట్టి ఉపాదానకారణము; గుడ్డకు నూలు ఉపాదానకారణము), సకలలోకములకుఁ దల్లియు, మూఁడులోకములు తనకుఁ గుటుంబముగాఁ గలదియు, సకలప్రపంచమును మోహింపఁ జేయునదియు, బ్రహ్మజ్ఞానముచేఁ బ్రకాశించుబుద్ధియే ముఖముగాజ్ఞానమును అనుభవసహితజ్ఞానమును నేత్రంబులుగ వైరాగ్యము వెదవిగ వేదాంతవిచారము చిఱునగవుగ మమకారములు లేకుండుట అహంకారములు లేకుండుట అనునవి హస్తములుగ రాజయోగము జ్ఞానము అనునవి స్తనములుగ సంశయము నడుముగ సంసారచక్రము బొడ్డుగ అభిలాష వైరము అనునవి కటిపురోభాగముగ కామము లోభము అనునవి తొడలుగ సంకల్ప వికల్పంబులు పాదములుగ కాలముననుసరించి వచ్చుప్రారబ్ధకర్మములు నడకలుగఁ బ్రకాశించుచు, బ్రహ్మజ్ఞాన మనియెడు చీరెయు, చిత్తవిశ్రాంతి యనియెడు అవికయు, జాగ్రత్స్వప్నసుషుప్త్యవస్థాసంధు

లనియెడు కోకముడి అవికముడి కొప్ప అనునవియు, ఫలాపేక్ష లేకుండ తనవర్ణమునకును ఆశ్రమమునకును దగినకర్మల నాచరించుట పరమేశ్వరధ్యానము గురుసేవ ఇంద్రియము లను మనస్సును జయించుట దృఢమగు విజ్ఞానము అను మొదలగు షడ్గుణములు అనియెడు భూషణములును, తనసౌందర్యమునకు సొంపు గూర్చుచుండఁ బరిశుద్ధ మగు మనోవృత్తి లనియెడు సువాసనలచేఁ గలుగు పరిమళము వ్యాపించుచుండ నప్పార్వతి సర్వకాలముల యందును ఆపరమశివుని విడువక యాశ్రయించియే యుండునది యైనను అధిక మగు భక్తిని అనురాగమును జూపుచు నాలుగువిధము లగు(అనఁగాఁ స్థానశుశ్రూష మొదలగు) శుశ్రూషలఁజేసి సేవించుచుఁ బూజ లొనర్చుచు, మనసున తదేకనిష్ఠతో ధ్యానము చేయుచు మ్రొక్కుచు, నామహాత్మునకు మిగుల సంతోషమును గలిగించెను. అప్పు డనుగ్రహదృష్టితో నాశంకరుఁడు పరమేశ్వరిం జూచి "నీ కిష్ట మేమి? ఇచ్చెదను అడుగుము" అనుటయు నద్దేవి యానందభరితాంతరంగయై చిఱునగ వొప్ప నీక్రిందఁ జెప్పఁబోవువిధంబునఁ బ్రశ్నచేసెను.

ప్రమాణవివరము

ప్రత్యక్షము, అనుమానము, ఉపమానము, శబ్దము, అర్థాపత్తి, అనుపలబ్ధి అని వేదాంతు లంగీకరించు ప్రమాణములు ఆఱు. ప్రమాణ మనఁగాఁ ఒకవస్తువు కల దని నిర్ధారణ చేయుటకుఁ దగినయంపాయము ఇందు ప్రత్యక్ష మనఁగా చెవి కన్ను మొదలగు నింద్రియములతో నేవస్తువునైనను తెలిసికొనుట. అనుమాన మనఁగా ఏదియైన గుఱుతునుబట్టి యిచ్చట నీవస్తువు కల దని నిర్ణయించుట. పొగను జూచి యిచ్చట నగ్ని యున్న దని చెప్పుట; చల్లఁదనమును జూచి యావస్తువు పచ్చి ది యని నిర్ణయించుట. ఉపమాన మనఁగాఁ తానొకమాఱు చూచి యున్నవస్తువును బట్టి, దానిని పోలియున్న మఱియొక వస్తువును గ్రహించుట; శబ్దమనఁగాఁ ఆప్త లగు వారు, లేక సర్వజ్ఞులగువారు చెప్పిన దానినిబట్టి వస్తుతత్త్వమును నిర్ణయించుకొనుట; అర్థాపత్తి అనఁగాఁ కారణమునకు విరుద్ధ మగుకార్యమును జూచి దానికిఁ దగినకారణము నూహించుట; దేవదత్తుఁడు బలిసి యున్నాఁడుగాని వాఁడు పగలు భోజనము సేయఁడు అను మొదలగు సందర్భముల యందు భోజనము బొత్తిగా లేకయుండిన బలియుట సంభవింపదు గావున వాఁడు రాత్రి భోజనము చేసి తీరవలయును అని నిర్ణయించుకొనుట; అనుపలబ్ధి అనఁగా ఈవస్తువు లేదు గనుక కానరాలేదు. కావున నిచ్చట దాని యభావ మున్నది యని యభావముల నిర్ణయించుట.

చతుర్విధశుశ్రూషావివరణము

౧. గురుని గృహారామక్షేత్రపశుధనధాన్యాదులను రక్షించుట స్థానశుశ్రూష.

ఎ. దేశికునకు అభ్యంగనస్నానపాదసంవాహనాదులఁ జేయుట అంగశుశ్రూష.

3. గురుఁడె తల్లి దండ్రి చుట్టము స్నేహితుఁడు విద్య ధనము దాత దైవము రక్షకుఁ డని తలఁచుట భావశుశ్రూష.

ర. గురువున కిష్టములగు పదార్థము లడుగక మునుపే తుష్టిగఁ దెచ్చియిచ్చుట యాత్మశుశ్రూష.

షట్శాస్త్రములు

"తర్క వ్యాకరణౌ ధర్మశాస్త్ర మీమాంస మిత్యపి, వైద్యశాస్త్రం జ్యోతిషం చ షట్శాస్త్రాణీతి కథ్యతే"

అష్టాదశపురాణములు

"బ్రాహ్మం పాద్మం వైష్ణవం చ శైవం భాగవతం తథా, తథాన్యం నారదీయం చ మార్కండేయం చ సప్తమమ్. ఆగ్నేయ మష్టమం చైన భవిష్య మ్నవమం స్మృతం, దశమం బ్రహ్మకైవర్తం లైంగ మేకాదశం స్మృతమ్. వారాహం ద్వాదశం చైవ స్కాందం చాత్ర త్రయోదశం, చతుర్దశం వామనం చ కౌర్మం పంచదశం తథా. మాత్స్యం చ గారుడం చైవ బ్రహ్మాండం చ తత్పరమ్."

షడ్విధసమాధుల వివరణము

శ్లో. "సవికల్పో నిర్వికల్ప స్సమాధి ర్ద్వివిధా భవేత్,
దృశ్యశబ్దానువిద్ధోఽయం సవికల్పః పునర్ద్విధా."

"సమాధి సవికల్పమని నిర్వికల్పమని ద్వివిధము. అందు సవికల్పము దృశ్యానువిద్ధసవికల్పమని శబ్దానువిద్ధసవికల్పమని యిరుతెఱఁగులు గలది యగును." ఈరెండును నిర్వికల్ప మొక్కటియునుగూడి మూఁడువిధములయ్యెను. ఈ మూఁడును బాహ్యాంతరభేదములచేత 1. బాహ్యదృశ్యానువిద్ధసవికల్పకసమాధి యని, 2. బాహ్యశబ్దానువిద్ధ సవికల్పకసమాధియని, 3. బాహ్యనిర్వికల్పకసమాధియని, 4. అంతరదృశ్యానువిద్ధసవికల్పక సమాధి యని, 5. అంతరశబ్దానువిద్ధసవికల్పకసమాధియని, 6. అంతనిర్వికల్పకసమాధియని ఆఱువిధములు. అందు 1. తనకంటె అన్యములుగ తోఁచెడు బ్రహ్మవిష్ణురుద్రేశ్వరసదాశివాది పిపీలికాంతమగు సమస్తచేతనములును తృణాదిమేరుపర్యంతమైన అచేతనములును తన తెలివియందే పుట్టిగిట్టినవి కాఁబట్టి అవి తనప్రజ్ఞానకల్పితము లని, ఆజ్ఞానమే పరబ్రహ్మమని, ఆపరబ్రహ్మ మే తానని చూచుట బాహ్యదృశ్యానువిద్ధసవికల్పకసమాధి. 2. శివరామగోవిందనారాయణ వాసుదేవ మహాదేవాది సకలనామములలో తనచెవి వినఁబడిన నామము తాను గా నని విడిచి సర్వనామవిలక్షణమయిన పరబ్రహ్మ వస్తువు తా నని భావించుటే బాహ్యశబ్దానువిద్ధసవికల్పక సమాధి. 3. కామాదిస్వజ్ఞప్తి వఱకుఁ గల

వృత్తులు తనయందుఁ గలిగినప్పుడు వానిన్నిటిని అప్పుడప్పుడు ఒక్కటొక్కటిని క్రమముగా నేను గా నని నిగ్రహించి వీని కన్నిటికిని విలక్షణమైన పరబ్రహ్మము తానని భావించుటే అంతర్ద్రశ్యానువిద్ధసవికల్పకసమాధి. 4. రాగద్వేషకామక్రోధలోభ మోహమదమాత్సర్యేర్ష్యాదర్పావమానాదారాది స్వప్నప్తిపర్యంతమైన సకలాంతర వస్తునామ ములను నేను గానని విడిచి సర్వవిలక్షణమైనపరమాత్మ తా నని యూహించుటే అంతర శబ్దానువిద్ధసవికల్పకసమాధి. 5. ఈచతుర్విధసవికల్పకసమాధులయందు సుస్థిరత గలిగి అంతరబాహ్యాములయందు తనకు నన్యమేమియు తోఁపక, తోఁచినను సముద్రము నందు మించినకుండ లోపల వెలుపల పరిపూర్ణమై ఆకాశమందుంచిన కుండ లోపల వెలుపల శూన్యమైనట్లుండుటే బాహ్యనిర్వికల్పకసమాధి. 6. పైనఁజెప్పినవృత్తులేవియు లేక అఖండపరిపూర్ణసచ్చిదానందపరబ్రహ్మస్వరూపమయి ఉండుటే ఆంతరనిర్వికల్పక సమాధి.

ఆ. ప్రాణనాథ తనదుపతిని గొల్చుటకంటె, వేఱుపనులు గలవెచారుమతికి
గాననీదుసేవఁగావించుటయొకాని,యొండుకోర్కి లేదఖండమూర్తి.

టీ. ప్రాణనాథ = ఓప్రాణేశ్వరా ! చారుమతికిన్ = మంచిమనస్సుగలస్త్రీకి, తనదుపతినిన్ = త్రనభర్తను, కొల్చుటకంటెన్ = సేవించుటకంటెను, వేఱుపనులు, కలవె=ఉన్నవా? (లేవు అనుట), కానన్ =కావున, అఖండమూర్తి = ఓసర్వవ్యాపకా ! నీదుసేవన్ కావించుట ఎ కాని=నీకు సేవ చేయుటయే తప్ప (నాసేవను ప్రేమతో స్వీకరింపవలయు ననుటయే తప్ప), ఒండుకోర్కి = మఱియొకయిచ్ఛ, లేదు.

తా ఓసర్వవ్యాపకా ! ప్రాణనాయకా ! పతివ్రత లగుస్త్రీలకుఁ బతిని సేవించుటకంటె కావలసినది వేఱేమియు లేదుగదా? కావున నాకును మిమ్ము సేవించు చుండవలయు ననుటకంటె వేఱొకకోర్కి లేదు.

ఆ. అయివ నీ కభీష్టమడుగుమిచ్చెద నని,యానతిచ్చితిరిమహాత్మ యిపుడు
గాననాకునెల్లమానవులకు మేలు, గలుగనొకటియడుగవలసెననఘు.

టీ. ఐనన్ = అట్లు అయినప్పటికిని, మహాత్మ, ఇపుడు, నీకున్, అభీష్టమున్ = కావలసినదానిని, అడుగుము, ఇచ్చెదను, అని, ఆనతిచ్చితిరి = ఆజ్ఞచేసితిరి. కానన్, అనఘా=పాపరహితుఁడ వైనయోమహాత్మా ! ఎల్లమానవులకున్ = సకల జనులకును, మేలు కలుగన్ = మేలగునట్లుగా, ఒకటిన్ =ఒకదానిని, నాకున్ అడుగన్, వలసెన్.

తా. ఓపాపరహితా ! మహానుభావా ! భర్త సేవకంటె నితరమైనది పతి వ్రతల కక్కఱ లేకపోయినను పతియాజ్ఞను పరిపాలించుట ముఖ్యధర్మము కావున నాకు లోకహితార్థముగా, నొక్కదాని నడుగవలసివచ్చినది. 'నీ కిష్టమైనదాని నడు

గుము ఇచ్చెదను' అని మీరు నన్ను ఆజ్ఞాపించియుంటిరి గదా ! దాని మీఱుట సరి యగునా ?

అవతారిక. ఇట్లు గౌరీప్రశ్నమునకుఁ గారణమును వర్ణించి యీక్రింద ప్రశ్న స్వరూపమును వర్ణించుచున్నాఁడు.—

క. నిఖిలకలుషసంక్షయకర, మఖిలాభీష్టప్రదం బనంతావ్యయచి [మా. త్సుఖదమజగదధిపత్యభి,ముఖకరయగుమంత్ర రాజముం గృపఁ జెపు

టీ. నిఖిల...ముఁ-నిఖిల = సమస్తమైన, కలుష = పాపములయొక్క (పంచ మహాపాపములయొక్క, లేక అంహాము మొదలగు త్రివిధపాపములయొక్క), సంక్షయ=నాశనమును, కరముఁ = చేయునట్టిదియు, అఖిల...దంబుఁ-అఖిల = సమస్తములగు, అభీష్ట=కోరినపదార్థములను, ప్రదంబుఁ = ఇచ్చునట్టిదియు, అనంత...చముఁ - అనంత=మితిలేనిదియుఁ, అవ్యయ = నాశనము లేనిదియు (ఎంత అనుభవించినను తరుగనిదియు), చిత్ =జ్ఞానస్వరూపమువలన (బ్రహ్మస్వరూపమును దెలుసుకొనుటవలనఁ)గలిగిన, సుఖ=మోక్షసుఖమును, దముఁ =ఇచ్చునట్టిదియు, జగ...రముఁ-జగత్ = మూలకమూలకును, అధిపతి=ప్రభువైనపరబ్రహ్మమును, అభిముఖకరముఁ =ఎదుటనుండునట్లుగాఁ జేయునదియును, అగుమంత్రరాజముఁ =అయిన మహామంత్రమును, కృపఁ =దయతో, చెప్పుమా=ఉపదేశింపుము.

తా. సకలపాపములను నశింపఁజేసి యైహికాముష్మికములగు సకలభోగముల నిచ్చుటయేకాక శాశ్వతమగు బ్రహ్మానంద సుఖమును గూడ నొసఁగి పరబ్రహ్మసాక్షాత్కారమునుగూడఁ గలిగించుచు నుపాసకుల నుద్ధరింపఁజాలు నొకమహామంత్రమును నాకు దయతో నుపదేశింపవలయును.

పంచమహాపాపములవిపరము

కల్లుద్రావుట, గురుపత్నినిఁగవయంటు, విప్రుఁజంపుట, బ్రహ్మస్వవిషయమైన మ్రుచ్చిమియుఁ; ఇవి గలిగినక్రూరజనులఁ బ్రీతిఁ బొందుటయును మహాపాతకములు. (బ్రహ్మస్వవిషయము=బ్రాహ్మణధనమునకు సంబంధించిన, మ్రుచ్చిమి=దొంగతనము.)

త్రివిధపాపనివరణము

శ్లో. "విహిత స్యాననుష్ఠానా న్నిషిద్ధస్య చ సేవనాత్, అనిగ్రహాచ్చేంద్రియాణాం నరఃపతన మృచ్ఛతి."

తా. "విధింపఁబడిన కర్మల నాచరింప కుండుట, నిషేధింపఁ బడిన వాని నాచరించుట, ఇంద్రియముల నిగ్రహింప కుండుట, (అనఁగాఁ ధర్మమునకు విరుద్ధ మని తలంపక యేయింద్రియ మెట్లు పోయిన నట్లు పోనిచ్చుట) అను నీమూటివలనను పురుషుఁడు

పతితుఁ డగును." (పతితుఁ డనఁగాఁ బహిష్కారము చెందినవారికంటె నెక్కువగా, నెవ్వరితోడను ఏవిధముగా నైనను సంబంధపడనివాఁడు. పైపర్ణింప బడిన మూఁటిలో మొదటి పాపమునకు అంహమనియు, రెండవదానికి అగము అనియు మూఁడవదానికి వీనము అనియు సంకేతనామములు.)

తే॥ అనిన విని నవ్వి గిరిజ కిట్లనియెఁ శంభుఁ
డడుగరానిరహస్యార్థ మడిగితీవు
దగ నిది మదీయనిక్షేప మగుపదార్థ
మైన నెఱిఁగింతు నీకు నెయ్యంబువలన. 45

టీ. అనిన్ = అని-పార్వతి ప్రశ్నింపఁగా, విని, నవ్వి, శంభుఁడు, ఇట్లు, అనియె్, ఈవు=నీవు, అడుగరానిరహస్యార్థంబున్ = అడుగకూడని మిగుల రహస్యమగు విషయమును (సంపూర్ణమగునధికారము గలవానికిఁ గాని చెప్పకూడదు. అని దాచియుంచినవిషయమును), అడిగితివి, తగన్ =ఒప్పునట్లుగా, ఇది=నీకుఁ జెప్పఁబోవు విషయము, మదీ...పము-మదీయ=నాసంబంధమైన, నిక్షేపము = నిధి, అగుపదార్థము= అయినవస్తువు (ఒకనిధివలె నాచే మిగుల ప్రేమింపఁబడువస్తువు), ఐనన్ =అయినప్పటికిని, నెయ్యంబువలనన్ = నీయందున్న ప్రేమాతిశయమువలన, నీకున్, ఎఱిఁగింతున్ = ఉపదేశించెదను.

తా. పైన చూపఁబడినవిధముగాఁ భార్వతీదేవి ప్రశ్నచేయఁగా, దానిని విని "ఏదియో అడుగు నని తలంచు చుంటిని. అట్లుగాక చక్కనిప్రశ్న చేసినది" అని నవ్వి, యా యీశ్వరుఁ డిట్లని చెప్పెను. ఓపార్వతీ! అడుగఁ గూడనివిషయమును అడిగితివి. నీప్రశ్ననునకుఁ జెప్పవలసినయుత్తరము అది రహస్యమైనది. సర్వసాధారణముగ బయలు పఱుపఁ దగినదికాదు. ముఖ్యముగ నాచే పెన్నిధివలె ప్రేమింపఁబడుచుండునది. అట్లయినను, నీయందు ప్రేమ యధికము గావున నీకు సవిస్తరముగా నెఱిఁగించెదను వినుము.

అవ. ప్రశ్ననునకు శివుఁ డిచ్చినయుత్తరమును వర్ణించుచున్నాఁడు.—

తే. శ్రీ మనో రామ శ్రీరామరామరామ
యనుచు రమియింతు రామునియంద రామ
నామము వరానన సహస్రనామతుల్య
మట్లు గావున దీని నీ వవధరింపు. 46

టీ. వరానన=సుందరమగుముఖము గలిగినట్టియు, శ్రీ...రామ-శ్రీ=బ్రహ్మజ్ఞాన మను సంపదతోఁ గూడిన, మనః = (నా) మనస్సును, రామ = రమింపఁజేయునట్టి (అనఁగాఁ ఆనందపఱుచునట్టి), ఓపార్వతీ, శ్రీరామరామరామ అనుచున్ = శ్రీరామ రామరామ అని జపము చేయుంచు, రామునియంద = పరమానందరూపుఁడగు నాథ

బ్రహ్మమనంచే (లేక రామపదముచేఁ జెప్పఁబడు మహావిష్ణువునంచే). నేను, రమి యింతున్ = క్రీడించుచుండుదును. (అనఁగా: ఆనందము నొందుచుందును.) నామము = ఈరామనామము, సహస్రనామ తుల్యము = కృష్ణ విష్ణు మొదలగు వేయ్యింటితో (లేక ప్రసిద్ధములగు విష్ణుసహస్రనామములతో) సమానము. అట్లు కావునన్, నీవు అవధరింపు = తెలిసికొనుము. (ఈపద్యమున మొదటిపాదమందు, రామనామమును మూఁడుమాఱులు చెప్పుట స్థూల సూక్ష్మ కారణములను మూఁడుశరీరములకును దానినభిమానించు మువ్వురు జీవులకును, జాగ్రత్తు మొదలగుమూఁడవస్థలకును, పవిత్రతకలిగించుటకును, ఆధ్యాత్మికము మొదలగు మూఁడుతాపములను శాంతి నొందించుటకును, శక్తిగలదై యుండుననియు నీవిషయమును సూచించుటకే అట్లు చేయఁబడిన దనియు తెలిసికొనవలయును.)

తా. ఓసుందరాసనా! మనోహారిణీ! పార్వతీ! నేను శ్రీరామరామరామ యని జపముచేయుచు, సర్వకాలములయందు నారామునియందే నిలిచి యానందించు చుండెదను. ఈరామనామ మితరనామములు వేయింటికంటె నధికమై జపించినవారలకు భోగ మోక్షముల నొసంగును. కావున దీనిని గ్రహింపుము. రామరామమంత్రమే సకలమంత్ర ములలో నుత్తమము.

శ్రీరామనామార్థము శివుండు పార్వతికిఁ దెలుపుట

అవ ఈరామనామమంత్రముయొక్క యర్థమును వివరించి, 'ఈమంత్రమె యన్నిటిలో నుత్తమము' అనువిషయమును ఈక్రింద మూఁడుపద్యములచే నిరూపించు చున్నాఁడు:—

క. ఆదిపర బ్రహ్మ ప్రతి, పాదక మత్యంతపరమపావనము సుమీ
యీదివ్యమంత్ర రాజము, మోదితధర్మార్థకామమోక్షప్రదమున్. 47

టీ. ఈ...జము-ఈదివ్య=శ్రేష్ఠమైన, మంత్రరాజము = మంత్రములలోనుత్తమ మగు రామమంత్రము, ఆ...కము-ఆది=ప్రపంచమునకు నాదికారణమగు, లేక "అహ మాదిశ్చ మధ్యం చ భూతానా మంత యేవ చ "నేను (పరబ్రహ్మమును) సమస్తభూత ములకును, ఆది మధ్య అంత స్వరూపుఁడను" (అనఁగా: ఈభూతములుపుట్టుటకును, నిలుచుటకును స్థానభూతుఁడను) అనుగీతావాక్యమునుబట్టి ఉత్పత్తిస్థితిప్రళయకారణ భూతుఁడగు ఇచ్చట ఆదిశబ్దముచే మధ్యాంతములుకూడ చెప్పఁబడిన వని తెలిసికొను నది) పరబ్రహ్మ=పరబ్రహ్మమును, ప్రతిపాదకము = తెలియఁజేయునది (రామనామము పరబ్రహ్మవాచక మనుట), అత్యంతపరమపావనము=మిక్కిలి పవిత్రము లని చెప్పఁదగిన వస్తువులలోనెల్లఁ బవిత్రమైనది. మోది...దమున్-మోదిత=మంత్రజపముచే సంతసించు

వారికి (అనఁగా: సర్వకాలములయందును రామనామధ్యానమును జేయుటయే యానంద ముగాఁ గలవారికి), ధర్మార్థకామమోక్ష=ధర్మము మొదలగు నాలుగు పురుషార్థములును, ప్రదముక్ = ఇచ్చునది.

తా. ఓపార్వతీ! ఈరామనామమంత్రము సకలమంత్రములలోను శ్రేష్ఠమైనది. ఏల యనఁగా: ఇతరమంత్రము లన్నియును ఉపాధివశమున ననేకవికారములు చెందినట్లు తలంపఁబడుచున్న పరబ్రహ్మమునుగూర్చి (అనఁగా: బ్రహ్మేంద్రుద్రేంద్రాదిదేవతలను గూర్చి) చెప్పును. ఈమంత్రమట్లుగాక పరమానందస్వరూపుఁడై జ్ఞానయోగుల కండఅికును, విశ్రమస్థాన మైనవా రందఱును క్రీడించుస్థాన మైన శుద్ధపరబ్రహ్మమును గూర్చి చెప్పును. ఈకారణమువలన సర్వకాలములయందును మిగుల ప్రీతితో నీమంత్ర ముపా సన చేయువారలకు ధర్మార్థకామమోక్షము లనియెడునాలుగుపురుషార్థములును గలుగును.

అవ. ఇట్లు సామాన్యముగా మంత్రార్థమును జెప్పి దానిని వివరించువాఁడై రామ శబ్దము పరబ్రహ్మను జెప్పువిధమును నిరూపించుచున్నాఁడు:—

క. సత్యజ్ఞానానంద, ప్రత్యగ్భిన్నాత్మునందు బ్రహ్మాదిబుధుల్ [బరునకున్.
నిత్యము రమించుచుండఁగఁ, గాత్యాయని! రామపదము గలిగెఁ

టీ. ఓకాత్యాయనీ=పార్వతీ! సత్య ..నందున్=సత్య=కాలమువలనఁగాని, దేశము వలనఁగాని, వస్తువులవలనఁగాని భేదముఁ జెందక (అనఁగా: సర్వకాల సర్వదేశ సర్వావస్థల యందు నొక్కరీతిగ నిలిచి) సత్యమై యుండునట్టియు, జ్ఞాన = ఒకదానిచే తెలిసికొనఁబడక తా నన్నిటిని జూచుచు స్వయంప్రకాశస్వరూపముతో నుండునట్టియు, ఆనంద = ఏదుఃఖములతోను సంబంధము లేక పరమానందగూఢుఁడైనట్టియుఁ, ప్రత్యక్ అభిన్న=ప్రత్యఙ్మూటస్థునికంటె (అనఁగా: ఘటాకాశమువలె శరీరోపాధియం దున్న అభిన్న బ్రహ్మమున కంటె) జీవునికంటె వేఱుగాని, ఆత్మునందున్=పరమాత్మునియందు, బ్రహ్మాదిబుధుల్=బ్రహ్మ మొదలగుదేవతలు (లేక జ్ఞానయోగులు), నిత్యమున్=సర్వకాలములయందును, రమించు చుండఁగన్=క్రీడించుచుండఁగ (అనఁగా: జీవబ్రహ్మైక్యజ్ఞానము కలిగి యాజ్ఞానముచే మోక్షరూప మగు పరమానందము ననుభవించుచుండుటచేత), పరునకున్ = ఆపరబ్రహ్మ మునకు, రామపదము = రామనామము, ("రమయతీతి రామః, రమంతే అస్మిన్ ఇతి రామః=రమింపఁజేయువాఁడు గాన రాముఁడు, లేక యాతనియందు రమింతురు కావున రాముఁడు" అనువ్యుత్పత్తిచే, రామశబ్దము పరబ్రహ్మవాచక మగు నని తెలిసికొనవలయును.) కలిగెన్. (రామశబ్దముచే పరబ్రహ్మమును చెప్పుచున్నా రనుట.)

తా. ఓపార్వతీ! చతుర్ముఖుఁడు మొదలగుజ్ఞానయోగులందఱును జీవాభిన్నుఁడగు నాపరమాత్మునియందే సర్వావస్థలయందును క్రీడించుచుందురుగదా! ఇట్లు సకలయోగు లకును క్రీడాస్థాన మగుటవలన నాపరబ్రహ్మమునకు రామనామము కలిగెను.

సీతారామా—లీ

కావున రామనామమంత్రము శుద్ధపరబ్రహ్మమును బోధించునదియే యని నిశ్చయించు కొనవలయును.

అవ. రామనామము విష్ణువొక్క యవతారములలో నొక్కటి యగురామావతారమునుగూర్చి చెప్పు నని లోకమునఁ బ్రసిద్ధి కలదు గదా ! ఇది పరబ్రహ్మవాచకమే యని నిర్ణయించుట యెట్లు? అను సంశయము నీక్రిందిపద్యమునలో నివారించు చున్నాఁడు.—

తే. రామపదవాచ్యుఁ డాదినారాయణుండె
యతనికిని నాకు భేద మింతైనఁ గలుగ
దద్వయబ్రహ్మమయుల మట్లగుటఁబలన
నింతి నాయంద నేను రమింతు నెపుడు. 49

టీ. రామపదవాచ్యుఁడు = రామపదముచే చెప్పఁదగినవాఁడు, ఆదినారాయణుండు ఎ=ఆదిపురుషుఁడగువిష్ణువే, అగును. (విష్ణుమూర్తియవతారములలో నొక్కఁడానిని చెప్పునది యగుటచే నారామనామము విష్ణువాచక మగు నటులకు సంశయము లేదనుట.) అతనికిని=ఆవిష్ణువునకును, నాకున్, భేదము, ఇంత యైనన్ = కొంచెమైనను, కలుగదు = లేదు. అద్వయబ్రహ్మమయులము = మే మిరువురము కేవలపరబ్రహ్మస్వరూపులము (అనఁగాఁ ఉపాధు లగుశరీరములు వేఱువేఱుగా నున్నను, ఆశరీరములయందున్న పరమాత్మునకు భేదము లేను కావున మే మిరువురము నొక్కటియే మఱియుఁ, ఈరామనామము విష్ణువును చెప్పునదియే యనినను విష్ణుశరీరోపాధియం దున్న పరబ్రహ్మమును గూర్చియే చెప్పును గాని దేహమునుగూర్చి చెప్పదుగదా ! ఈరామనామముమాత్రమే కాదు. పేరైనను కేవలశరీరమును గూర్చి చెప్పు ననుట సంభవింపదు. నేను అనుశబ్దము నకు అర్థ మగునట్టిజీవస్వరూపమే నీవు వాఁడు అనుమొదలగుపదములకుఁగూడనర్థమగునని విచారణచే స్పష్ట మగుచుండుటచేత, లోకమునందలి యే పేరు గాని శరీరమును గూర్చి చెప్పుటయే సంభవింపదు. "ఇది శరీరము" అను మొదలగు స్థలములయందు వ్యవహరింపఁబడుశరీరాదినామములు కూడ ఆయాభూతముల స్వరూపములతోనున్న పరబ్రహ్మమునే చెప్పవలయును. పరబ్రహ్మభిన్న మగువస్తువే లేదుగదా ! కావున వాచ్యార్థము (వైఁకితోఁచునట్టియర్థము.) విష్ణువే యైనను లక్ష్యార్థము (ఊహింపఁదగినయర్థము, లేక విచారణచే నిర్ణయింపఁదగినయర్థము.) పరబ్రహ్మమే యగును. అట్లు అగుటవలన్, ఇంతి = ఓపార్వతీ !, నేను, నాయంద = ఆత్మస్వరూపమునందే, (నలువదియేనవపద్యమున "రమియింతు రాముని యందు" అని చెప్పఁబడియున్నది. దాని కిది వ్యాఖ్యాన మని తెలుసుకొనవలయును.) ఎపుడున్, రమియింతున్ = క్రీడించెదను.

తా. ఓపార్వతీ! ఈరామనామము రామావతారమును గూర్చి చెప్పునది యగు టచే విష్ణువాచక మనుటలో సంశయము లేదు. అట్లైనను ఇది విష్ణుశరీరోపాధియం దున్నపరబ్రహ్మమునుగూర్చియే చెప్పును గాని శరీరమును గూర్చి యెన్నటికిని జెప్పదు. ఆపరబ్రహ్మమునకు స్వభావముగ నేయుపాధులును లేవు కావున రుద్రనామముగల నేనును, విష్ణునామము గలయావారియును నొక్కటియే. కావున నీరామనామము విష్ణువాచక మైనట్లె రుద్రవాచక మగును. ఇంత యేల? భ్రాంతివలనఁ గనుఁగొన నేరక పోవుటయే కాని చక్కఁగ విచారించిన లోకమున వ్యవహారమునందున్న సర్వనామములు నిట్టివేకదా! అనఁగాఁ పరబ్రహ్మము నెఱిఁగించునవియేకదా! ఇట్లగుటచేత నేను సర్వ కాలములయందును రామపదవాచ్యుఁడగుపరబ్రహ్మమనంచే, అనఁగాఁ శాయుఁదే క్రీడించుచుందు నని తెలిసికొనుము. "రమియింతు రామునియందు" అని చెప్పుట "రామునకును నాకును భేదము కలదు" అని నిరూపించుటకుఁ గా దనియు, "పరబ్రహ్మ మును దెలిసికొనవలయును" అను మొదలగువాక్యములయందువలెనే ఆరామపదము పర బ్రహ్మవాచకముగా మాత్రమే యుపయోగింపఁబడిన దనియుఁ దెలిసికొనుము. మైనిరూ పించినయుక్తివలన "రామనామము పరబ్రహ్మమును జెప్పును" అనువిషయములోఁ గొంచెమైనను సంశయింపవలసినపని లేదు.

శ్రీరామనామప్రభావము

అవ.-ఇట్లు రామనామమంత్రార్థమును వివరించి, సాధకులకు దానియం దభి రుచిని గలిగించుటకై యర్థవాద ముపక్రమించుచున్నాఁడు:—

తే. రామ తారకపావనరామనామ
మెంతపాపంబు నడగించు నంతయఘము
శ్వపచుఁ డైనను జేయఁగాఁ జాలఁ డనఁగఁ
దత్ప్రభావంబు నెన్నంగఁ దరమె నాకు. 50

టీ. రామ = పార్వతీ! తారకపావనరామనామము = సంసారమును దరింపఁజేయఁ గల (లేక, ఓంకారార్థమైనపవిత్రమగు రామనామము.) ఎంతపాపంబుఁ, అడఁగించుఁ = పోఁగొట్టునో, అంతయఘముఁ = అంత పాపమును, శ్వపచుఁడు ఐనను = కుక్కమాంసము తినుచండాలుఁడైనను, (ఈజాతి మిక్కిలి యధికమగుత మోగుణము గలది యగుటచేత నిట్లు చెప్పఁబడెను.) చేయఁగాఁ చాలఁడు=చేయలేఁడు, అనంగఁ =అని చెప్పుచుండఁగ, తత్ప్రభావంబుఁ =ఆమంత్రముయొక్క సామర్థ్యమును, నాకుఁ వర్ణింపఁ తరము ఎ = నేను వర్ణింపఁగలనా?

తా. ఓపార్వతీ! ఈరామనామ మెంతపాపమును బోఁగొట్టఁగలదో యంతపాప మును జండాలుఁడు కూడఁ జేయలేఁ డని చెప్పుచుఁరు. ఇట్లుండ నీనిప్రభావమునుగూర్చి నే నేమని వర్ణింపఁగలను? కాయినను నాశక్తికొలఁది కొంత వర్ణించి చెప్పెదను.

క. ఈరేడుజగములందును, సారీమణి విమల రామనామము చేతం
బేరఁబడనిఘనపాపం, బూరేమహాఘంబు లేదు కోరి వెదకినన్. 51

టీ. సారీమణి = స్త్రీరత్న మగు ఓపార్వతీ! ఈరేడుజగములచేఁ = ఈపదు నాలుగులోకములయందును, విమల .. చేతఁ - విమల = పవిత్రమైన, రామనామము చేతఁ = రామనామమంత్రముచేత, బీర...ఘంబు - బీరఁబడని = నశింపఁజేయఁబడని, ఘన = అధికమైన, దుర్భర = ఓర్వరాని, ఘోర = భయంకరమైన, మహత్ = గొప్పదైన, అఘంబు = పాపము, కోరివెదకినన్ = కావలయం నని వెదకినప్పటికిని, లేదు = దొరకదు.

తా. ఓపార్వతీ! ఈపదునాలుగులోకములయందు నెచ్చట వెదకినను, ఎంత శ్రద్ధతో వివర్శించినను, రామనామజపము నశింపఁజేయలేని పాపమే లేదు. (ఘనఁగా: ఎంతగొప్ప దైనను, ఎంతభయంకరమైన దైనను, ఎన్నిమాఱులు మనఃపూర్వకముగాఁ జేయఁబడిన దైనను పాపము రామనామజపముచేఁ దక్షణమే ధ్వంస మగును.)

తే. బ్రహ్మహత్యాయుతము మద్యపానదశశ
తమును గుర్వంగ నాకోటిగమనదురిత
మపరిమిత హేమచౌర్యంబు లనవరతము
రామనామాభిహతము లోరాజవదన. 52

టీ. ఓరాజవదన = చంద్రునివంటి ముఖము గల యోపార్వతీ! బ్రహ్మహత్యా యుతము = పదివేలబ్రహ్మహత్యలును, మద్యపానదశశతంబు = వేయిమద్యపానదోషము లును, గుర్వంగనాకోటిగమనదురితము = కోటిసంఖ్యగల గురుపత్నులఁ గవయుదోషంబును (ఇచ్చట అయుతాదిశబ్దములకు "లెక్కకు మిక్కిలి యైనవి" అనియే యర్థముగాని, అయుతసంఖ్యలుమాత్ర మే యర్థములు గావని తెలిసికొనవలయును.) అపరిమిత హేమ చౌర్య ములు=లెక్కకు మిక్కిలియగుస్వర్ణస్తేయమహాపాపములును (స్వర్ణస్తేయ మనఁగా: కంగారమును దొంగిలించుట (పరులధనము నపహరించుట,) ఈవిధముగ పంచమహాపాత కములలోని నాలుగుపాపములను గూర్చియు చెప్పఁబడియుండుటచే నైనాలుగుపాపము లలో దేనినైనను చేసినవారితో స్నేహముచేయుట యనునైదవపాపమునుగూర్చి కూడ చెప్పఁబడియెను.) అనవరతము = ఎల్లప్పుడును, రామ...ములు-రామనామ = రామ మంత్రముచేత, అభిహతములు = పోఁగొట్టఁబడినవి, (ఈపాపము లన్నిటిని రామమంత్రము పోఁగొట్టు ననుట.)

తా. ఓపార్వతీ! పదివేలబ్రహ్మహత్యలు గాని, లెక్కకు మిక్కిలి యగు మద్యపానదోషములు గాని, గురువధూసంగమదోషములు గాని, సువర్ణస్తేయములు గాని, ఇట్టిపాపులతో సహవాసము చేయుటవలనఁ గలుగుదోషములుకాని (అనఁగాఁ మహాపాపములు అని చెప్పఁబడు అయిదును), రామమంత్రజపముచే నిమిషమాత్ర మున తొలఁగిపోవును. ఈపాపము లన్నియుం, రామమంత్రమును జూచిన నెప్పుడును భయపడుచుండును.

సీ. బ్రహ్మహత్యాఖ్యపాపతమోర్కబింబంబు
మధుపానదోషాభ్రమారుతంబు
తపనీయచౌర్యపాతకశైలభిదురంబు
గురువధూగమనాఘకుంజరహరి
జననీపితృభ్రాతృవనితార్భకాచార్య
గోవధారణోర్వీరుదావవహ్ని
పరసతీసంగమపరధనహరణాది
ఘోరపంక్తోరగక్రూరబర్హి

తే. యన్మృతభాషణవల్లీమహాలవిత్ర
మార్యదూషణపంకేరుహద్విపేంద్ర
మఖిలకలుషాంబునిధిబడబానలంబు
రామనామంబు హిమశైలరాజతనయ. 51

టీ. హిమశైలరాజతనయ = పర్వతరాజగు హిమవంతునకుఁ బుత్రిక వగు నో పార్వతీ! రామనామంబు = రామమంత్రము, బ్రహ్మ...బంబు - బ్రహ్మహాఖ్యాఖ్య = బ్రహ్మహత్య యనియెడు పేరుగల, పాప = పంచమహాపాతకములలో మొదటిదగు పాప మను, తమ = చీఁకటికి, అర్కబింబంబు = సూర్యబింబమువంటిది. (సూర్యుఁడుదయింపఁగానే, యెంతగాఢ మగు చీఁకటియు విచ్చిపోవునట్లు ఈ రామనామము స్మరింపఁబడినతోడనే బ్రహ్మహత్య తొలఁగిపోవు ననుట.) మధు...తంబు - మధుపాన దోష = మద్యపాన మనియెడు, అభ్ర = మేఘమునకు, మారుతంబు=ప్రబలమగువాయువు వంటిది. తప...రంబు - తపనీయచౌర్యపాతక = స్వర్ణస్తేయపాప మనియెడు, శైల=పర్వతమునకు, భిదురంబు = వజ్రాయుధమువంటిది. గురు ..హరి - గురువధూగమన ఘాఘ=గురువధూగమనపాప మనియెడు, కుంజర = ఏనుఁగునకు, హరి = సింహమువంటిది, జనని...వహ్ని-జనని = తల్లియొక్కయుఁ, పితృ=తండ్రియొక్కయుఁ, భ్రాతృ = అన్నదమ్ములయొక్కయు, వనితా = స్త్రీలయొక్కయుఁ, అర్భక = శిశువులయొక్కయుఁ,

ఆచార్య=గురువులయొక్కయు, గో = గోవులయొక్కయు, వధ = సంహారమునియెడు, అరణ్య=అరణ్యమునకు, ఉరుదావవహ్ని = గొప్ప (అరణ్యమునంతయును దహింపఁగల) దావానలమువంటిది. పర...బర్హి - పరసతీసంగమ = పరస్త్రీసమాగమము, పరధన హరణ=ఇతరులధనముల నపహరించుట, ఆది = మొదలుగాఁగల, ఘోర = భయంకరము లైన, పంక = పాపము లనియెడు, ఉరగ = సర్పములకు, క్రూరబర్హి = క్రూరమైన నెమలివంటిది. (నెమలి సర్పముల కెంతశత్రు వైనను గొంతశాంతగుణముగలదియయ్యే నేని యొకానొకసర్పము నొకానొకప్పుడు చంపక విడిచినను విడువవచ్చును గావున నట్టిశంక కవకాశము లేకుండుటకై ఇచ్చట క్రూరపదము ప్రయోగింపఁబడినది.) అనృ...త్రము-అనృతభాషణ = అసత్యమాడుట యనియెడు, వల్లీ=తీఁగెకు, మహా లవిత్రము=గొప్ప (మిగులపదునుగల) కొడవలినంటిది. ఆర్య...ద్రము - ఆర్యదూషణ= పెద్దలఁదిరస్కరించుట యనియెడు, పంకేరుహ = పద్మములకు, ద్విపేంద్రము = గజ శ్రేష్ఠమువంటిది. అఖి...లంబు-అఖిల = సమస్తమైన, కలుష = పాపములనియెడు, అంబునిధి=సముద్రమునకు, బడబానలంబు=బడబాగ్నివంటిది.

తా. ఓపర్వతరాజపుత్రీ ! ఈరామనామము సూర్యుఁడు చీఁకటిని పోఁగొట్టు నట్లు బ్రహ్మహత్యను బోఁగొట్టును. గాలి మేఘముల చెదరఁగొట్టునట్లు మద్యపాన మహాపాపమును చెదరఁగొట్టును. వజ్రాయుధము కొండల నురుమాడునట్లు స్వర్ణస్తేయ మహాపాపమును ధ్వంసము చేయును. సింహము మదగజమును బరిమార్చునట్లు గురు వధూసంగమమహాపాపమును రూపుమాపును. దావానలము మహారణ్యములఁ గాల్చు నట్లు తల్లితండ్రి యన్న తమ్ములు శిశువులు స్త్రీలు గురువులు మొదలగువారిని వధించు పాపములఁ గాల్చివేయును. క్రూరస్వభావము గల నెమలి తాఁ జూచినపాములనెల్ల వధించునట్లు పరస్త్రీసంగమ పరధనాపహారాదిమహాపాపములఁ దలలెత్తకుండునట్లు చేయును. మిక్కిలి పదను గలకొడవలి మృదువగుతీఁగెను అతిసులభముగ ఛేదించు నట్లు అసత్యభాషణదోషమును ఛేదించును. మదపుటేనుఁగు తామరతీఁగెల నున్మూలించు నట్లు సజ్జనదూషణ మనియెడు పాపము నున్మూలించును. ఇంత యేల? బడబానలము మహాసముద్రముల నింకించునట్లు సకలవిధము లగుపాపముల నింకించును. దీనితో సమాన మగునది మఱియొకటి లేదు

తే. రమణి యవళమువేనైన రామనామ
మమర వర్తింపఁబడుచుండ నఖిలపాత
కములచే విడ్వఁబడుసుమ్ము సుమతి యపుడె
సింహ మతిభీతమృగములచేతఁ బోలె. 54

టీ. రమణి = ఓపార్వతీ! అవశముచేత = మనఃపూర్వకముగాఁ గాక నేదియో యొకకారణముచేత నైనను, రామనామము, అమరత = ఒప్పునట్లుగా, కీర్తింపఁబడుచుండత = ఉచ్చరింపఁబడఁగా, సుమతి = ఆరామనామము నుచ్చరించిన మహోత్ముఁడు, సింహము, అతిభీతమృగములచేత = పోలెత = తన్ను చూచినతోడనే మిగుల భయముఁజెందుస్వభావము గలట్టిచేతవలె, అపుడె = రామనామోచ్చారణఁ జేసినసమయమునందే, అఖిలపాతకములచేత = సమస్తము లైనపాతకములచేతను, విడ్వఁబడుత = నుమ్ము=విడిచిపెట్టఁబడును సుమా!

తా. ఓపార్వతీ! రామనామమును జపింపవలయుం ననియు ఆట్లు జపించిన సకలపాపములును దొలఁగి పోవు ననియుఁ దెలియక పోయినను, ఆజపమునందు శ్రద్ధ లేక పోయినను, ఏదియైన నొకకారణమువలనఁ బ్రమాదమువలన నైనను రామనామము నొక్కమాఱైనను స్మరించినఁజాలును. సింహ మనినపేరు వినినతోడనే భయముఁజెంది పరుగిడులేక్ట్లు ఆసింహమును బ్రత్యక్షముగాఁ జూచిన నచ్చట బొత్తిగనే నిలువనియట్లు, రామనామ మనినతోడనే భయము నొందుపాపములు ఆనామము నుచ్చరించినక్షణము ననే సంపూర్ణముగ తొలఁగిపోవును.

తే. అనవరత రామనామకీర్తనపరుండు
వెనుకటియఘుంబులఁ దలంచి వెఱువ వలదు
ఘనత నేనుఁగు నెక్కి కుక్కలను గాంచి
భయపడఁగ నేల మనుజుఁ డోపంకజాక్షీ. 55

టీ. ఓపంకజాక్షీ = పద్మములవంటినేత్రములు గలపార్వతీ! అన ..రుండు-అనవరత=ఎల్లప్పుడును, రామనామ = రామనామమునొక్క, కీర్తన = జపించుటయందు, పరుఁడు = ఆసక్తిగలవాఁడు. (లేక, రామనామకీర్తనమే ముఖ్యముగాఁగలవాఁడు; అనఁగా: మనఃపూర్వకముగా నాజపము నాచరించువాఁడు) వెనుకటియఘుంబులత = తా నంతకు పూర్వము చేసిన పాపములను, తలంచి, వెఱువత = వలదు=భయపడనక్కఱ లేదు, (ప్రమాదముగా రామనామమును జపించినను, సకలపాపములు పోవుచుండ సర్వకాలములయందును భక్తియుక్తుఁడై యీజపము నాచరించువానికి పాపభయము గల్గునా? కల్గ దనిభావము.) మనుజుఁడు = మనుష్యుఁడు, ఘనతత = గొప్పగా, నేనుఁగును, ఎక్కి, కుక్కలను, గాంచి=చూచి, భయపడఁగత = ఏల=ఏల భయపడవలయును?

తా. ఓకమలలోచనా! రామనామమును జపింపవలయు ననుసంకల్పమే లేక ప్రమాదమువలన నొక్కమాఱు "రామ" యనినను, సకలపాపములు తొలఁగిపోవు చుండ సర్వకాలములయందును భక్తియుక్తుఁడై రామమంత్రజపము నాచరించువాఁడు

"ఇంతకుముందు నే ననేక పాపముల నాచరించితినే' అని ఏల భయపడవలయును? ఏనుఁగుపై నెక్కినవాఁడు క్రింద నున్నకుక్కలు తన్ను కఱచు నని భయపడునా? ఎప్పటికిని భయపడఁడు.

క. ఇలలోనఁ రామనామము, సులభంబై వెలుఁగుచుండఁ జొలకఁగఁబలుకం
గలనాలుక కలుగఁగ నల్పులుమిన్నక నరకములను బోలఁదెన రకటా.

టీ. ఇలలోనక = భూమియందు, రామనామము, సులభంబు ఐ = సుఖముగ దొరకునదియై, వెలుఁగుచుక ఉండక = ప్రకాశించుచుండఁగా, చులకఁగక, పలుకఁగల నాలుక = ఉచ్చరించుశక్తి గలనాలుక, కలుగఁగక = ఉండఁగ, అల్పులు = జ్ఞానహీనులు, మిన్నక = నిరర్థకముగ, నరకములనుక, పోఁదెపరు, అకటా = అయ్యో!

తా. ఇట్లు రామనామము సర్వజనులకును అనాయాసముగనె దొరకునది యై యున్నను, దానిని సుఖముగ నుచ్చరింపఁగలవారలు యుండినను (అనఁగా: దాని ననాయాసముగనే యుచ్చరింపఁ గలిగి యున్నను) జ్ఞానహీను లగువారు ఆమంత్రమును జపముచేయక పాపములకు లోఁబడి నరకములఁ బొందుచున్నారు. ఆహా! ఇంత కంటె వే రాశ్చర్య మేమి గలదు!

ఉ. ప్రాపుగ రామనామము నిరంతరముక భజియించువారికిం
బాపము లేదటఁచుఁ బెనుపామును బట్టఁగవచ్చు నగ్నిసం
దీపితలోహఖండమునఁ నతిత్వరితంబుగ మ్రింగవచ్చు బ
లోపమునఁ బెంచు పెద్దపులికోఱలు దీయఁగవచ్చు నిద్ధరన్. 57

టీ. ఇద్ధరక = ఈభూమియందు, ప్రాపుగక = ఆశ్రయ మగునట్లుగ, (అనఁగా: ఆరామునే శరణముగా నమ్మి) రామనామముక, నిరుతరముక = ఎల్లప్పుడును, భజియించువారికిక = సేవచేయువారికి (అనఁగా: జపము సేయుచు, దానియర్థమును, పరబ్రహ్మమును, మనసున ధ్యానము చేయువారికి పాపము లేదు.), అటంచుక = అని చెప్పుచు, పెనుపామునుక = పెద్దపామును, పట్టఁగక వచ్చుక =(శపథముచేయుటకై పట్టుకొనవచ్చును. అగ్ని...డముక -అగ్ని=అగ్నిహోత్రముచే, సందీపిత = బాగుగ గాల్పఁబడిన, లోహఖండమునక = ఇనుపతునుకను, అతిత్వరితంబుగక = మిగుల త్వరతో, మ్రింగక, వచ్చుక, బల్...ఱలు - బల్=కోపము = విశేష మగుకోపమును, పెంచు=వృద్ధిఁజెందించు, పెద్దపులికోఱలు, తియ్యఁగక పచ్చుక.

తా. రామనామమే శరణ మని నమ్మి దానిని సర్వదా జపించుచు దానియర్థ మగు పరబ్రహ్మమును సర్వదా ధ్యానించుచు నుండువారలకుఁ బాప మేమాత్రము నంటదు. అట్టివా రెట్టిఘోర ప్రతిజ్ఞలనైన జేయవచ్చును. అత్యుగ్ర మగుసర్పమును

జేతితో పట్టుకొనవచ్చును. బాగుగఁ గాలినయినుపతునక నైనను మ్రింగవచ్చును. మిగులఁ గోపము కలిగియున్న పెద్దపులిని సమీపించి దానికోరలను గూడ బలాత్కారముగ నూడఁబెరుకవచ్చును. ఇట్లెన్నిసాహసములు చేసినను సత్యప్రభావమువలన నాపురుషున కేమియును బాధ కలుగనేరదు.

క. ఏపాపమునైనఁ దగం, బాపఁగలదు రామసామభజనపరునకున్
బాపము గలదనిపలుకుము, మహాపాతకియగుమునడఁపఁజనదియోపదిలన్.

టీ. అది = ఆరామనామము, ఏపాపమును ఐనన్ = ఎట్టిమహాపాపమునైనను, తగన్ =ఒప్పునట్లుగా, పాపఁగలదు=పోఁగొట్టఁగలదు. (అయినను) ఇలన్ = ఈ భూమియందు, రామ...నన్-రామనామ = రామనామమును, భజన = సేవించుటయే, పరునకున్ =ప్రధానముగాఁగల పురుషునకు (ఎప్పుడును రామనామజపము సేయుపురుషునకుకూడ) పాపము, కలదు, అని, పలుకు...అఘమున్-పలుకు = చెప్పునట్టి, మహాపాతకి = మహాపాపాత్మునియొక్క, అఘమున్ = పాపమును, అడఁపన్ =పోఁగొట్టుటకు, ఓపదు = సమర్థముకాదు.

తా. ఇట్టిప్రభావము కలదియైనను ఆరామనామము సకల పాపములను హరింపఁగలదే కాని "రామనామజపము చేయువానికిఁ గూడఁ బాపము కలదు" అని చెప్పి పాపాత్ముని పాపమును మాత్రము పోఁగొట్టనేరదు.

శ్రీరామమంత్రాధికారివివరణము

అవ. ఈరామమంత్రము సకలమంత్రములలో శ్రేష్ఠ మనుటకు మఱియొకకారణమునుగూడఁ జూపుచు తజ్జపమున కధికారుల నిరూపించుచున్నాఁడు.

సీ. ద్విజనరేణ్యులకును విప్రోత్తములకు యో
గీశ్వరులకును యతీశ్వరులకు
భక్తివైరాగ్యసంపద్విశిష్టులకు నే
కాంతవాసులకు వేదాంతులకును
జండాలపుల్కసశ్వపచకంకకిరాత
శబరహూణాంగనాసంగతులకు
బ్రహ్మహత్యాసురాపాన హేమస్తేయ
గురువధూసంగమకరవరులకు
తే. సుందరీతీర్థ యోగవ్యశూద్రులకును
మఱియు నానావిధానేక మానవులకుఁ
బరమపావన మై శుభప్రదము నైన
రామనామంబు శరణంబు రాజవదన!

టీ. ఓరాజవదన = చంద్రునివంటిముఖము గలయోపార్వతీ ! ద్విజవరేణ్యుల కును = ('జన్మనా జాయతే శూద్రః కర్మణా జాయతే ద్విజః' పుట్టినప్పుడు కేవల బ్రాహ్మణుఁడనునామ మొక్కటియే యుండును గావున నప్పుడు ఆశిశువు శూద్ర ప్రాయుఁడగును. పిదప నుపనయనసంస్కారము జరుగఁగానే ద్విజుం డని చెప్పఁబడును. అనువాక్యముల ననుసరించి ఉపనయనసంస్కారసంస్కృతు లగు) బ్రాహ్మణోత్తములకును, విప్రోత్తములకుఁ ("వేదపాఠేన విప్రః స్యాత్" "వేదాధ్యయనమువలన విప్రుఁడగును" "విశేషేణ పరాన్ పాతీతి విప్రః" "విశేషముగఁ బరులఁ గడతేర్చువాఁడు." ఇవి సర్వ పురుషార్థసాధన మగు వేదాధ్యయనము వలనం గాని కలుగదుగదా? అను మొదలగు వాక్యములం బట్టి) విప్రు లనఁదగినవారిలో శ్రేష్ఠులగువారికిని, యోగీశ్వరులకుఁ = యోగము చేయువారిలో (అనఁగా జీవబ్రహ్మము లొక్కటియే యని తెలిసికొనువార లలో, లేక, తారకాదియోగముల నభ్యసించువారలలో) శ్రేష్ఠులగువారలకును, యతీశ్వ రులకుఁ = బ్రహ్మజ్ఞానమునకై యత్నించు సన్యాసిశ్రేష్ఠులకును, భక్తి=గురువేదాంతవాక్య ములయందు శ్రద్ధయనునట్టియు (లేక, వైపభక్తియనునట్టియం.) వైరాగ్య ఇహాముత్ర భోగములయం దిచ్ఛలేకపోవుట యనునట్టియు,సంపత్ =సంపదలచేత, విశిష్టులకుఁ =మూడి కొనినవారికిని, ఏకాంతవాసులకుఁ =ఏకాంతస్థలము లగునరణ్యము మొదలగువానియం దుండి పరమేశ్వరసాక్షాత్కారము కొఱకుఁగాని చిత్తవిశ్రాంతికొఱకుఁగాని ప్రయత్నించు వారికిని, వేదాంతులకుఁ = వేదాంత శాస్త్రజ్ఞానము కలిగి (అనఁగాఁ సరోక్షజ్ఞానము కలిగి) యున్నవారికి, చండాల...కుఁ -చండాల=మాలవాఁడు, పుల్కస = పుటీయుల యందలి మాంసమును దినువారు, శ్వపచ=కుక్కమాంసమును దినువారు, కంక=పక్షులను తినువారు, కిరాత=బోయలు, శబర=ఎఱుకులు, హూణ=హూణులు, (అనఁగా ఆంగ్లేయులు=ఇంగ్లీషువారు) వీరియొక్క, అంగనా=స్త్రీలతో, సంగతులకుఁ =సమాగమము జేసినవారికిని (అనఁగాఁ అనాచారపరులై యుండువారికిని,) బ్రహ్మ...కుఁ, బ్రహ్మ హత్యా=బ్రహ్మహత్య, సురాపాన=కల్లుద్రాగుట,హేమస్తేయ = సువర్ణమును దొంగిలిం చుట, గురువధూసంగమ, (ఈమహాపాపములను) కర=చేసినవారిలో, వరులకుఁ =శ్రేష్ఠు లైనవారికిని, (అనఁగాఁ కేవలమనాచారపరులగుటయేకాక, పంచమహాపాపములనఁబడు బ్రహ్మహత్యాదులఁ బలుమాఱు లొనరించిన వారికిని), సుంద...కునుఁ -సుందరీ=స్త్రీలు, క్షత్రియ = క్షత్రియులు, వైశ్య = వైశ్యులు, శూద్రులకును, (సర్వవర్ణములవారికిని అనుట, ఇతరమంత్రములకు అన్నివర్ణములవారు నధికారులు కారు. అని తెలిసికొనవల యును) మఱియుఁ, నానా...లకుఁ -నానావిధ=అనేక విధములైన, (అనఁగా. ఆచార ములయం దనేకభేదములు గల,) అనేక=లెక్కకు మిక్కిలియగు (అనఁగా. అనేకజాతి భేదములు గల,) మానవులకుఁ = మనుష్యులకును, పరమపావనము పవిత్రము లగు

పదార్థములలోనెల్లఁ బవిత్రమై, శుభప్రదమును ఐన రామనామంబు = సకలశుభముల నిచ్చునట్టిదియు నైనఆరామనామమే, శరణంబు = రక్షకము.

తా. ఓపార్వతీ! ఉపనయన సంస్కారమును మాత్రముఁ జేసి నిష్ఠాపరులై ద్విజశ్రేష్ఠు లనిపించుకొనువార లైనను, సకలవిధము లగుజ్ఞానములకు నాధార మగువేద మును బాగుగ నభ్యసించి దానియందుఁ జెప్పఁబడిన స్నానసంధ్యాది కర్మల నాచరిం చుచుఁ దాము కడతేరి పరులం గడతేర్చుసామర్థ్యము గల విప్రులైనను, తారకసాంఖ్య మనస్కయోగ మగుయోగము నభ్యసించుచు, నిశ్చలచిత్తు లగుమహాత్ములైనను, బ్రహ్మజ్ఞాన మునకై ప్రయత్నించుచు శాస్త్రోక్తప్రకారముగ సకలకర్మలఁ బరిత్యజించిన సన్న్యాసు లైనను, గురువులయందును దైవమునంచును మిగుల భక్తిగలిగి రహఃపాసనలఁ జేయువారై నను, పరిపూర్ణ మగువైరాగ్యము గలిగి మోక్షమును గోరువారైనను, వనములు మొద లగునేకాంతస్థలములయం దుండి చిత్తవిశ్రాంతికై ప్రయత్నించుచుఁ గాని తనకత్యధిక మగుస్థితి గలుగవలయు నని పర్వమేశ్వరసాక్షాత్కారము గోరుచుఁగాని యుండువా రైనను, పరోక్షజ్ఞానము (పరబ్రహ్మమొక్కఁ డున్నాఁడు అనుజ్ఞానములేక, పరబ్రహ్మమే నేను అనుజ్ఞానము) కలిగి యది యనుభవపూర్వకముగ దృఢము కావలయుం ననిప్ర య త్నించువారు అయినను, ఈరామనామమునే ఆశ్రయింపవలయును. పరబ్రహ్మము నెఱింగించు నీరామమంత్రమునకంటె శ్రేష్ఠమగునది వైఁ జూపఁబడిన యధికారులస్థితి నభివృద్ధినీయఁగలది వేఱొక్కటిలేదుగదా! వీరే కాదు. మిగుల నసాచారపరులైనమాల వారు, పుఱియలలోని మాంసము తినువారు, పక్కలఁ దినువారు, పశువులఁ దినువారు, బోయలు, ఎఱుకులు, హరిజనులు, మొదలగు (తాఁకుటకు సైతము వీలులేని) జాతుల వారిస్త్రీలతో సంబంధముకలవారైనను, కేవల మనాచారముమాత్రమేకాదు, బ్రహ్మహత్య మద్యపానము, సువర్ణమును దొంగిలించుట, గురువధూసంగమము అనుమహాపాపములను సైతము పలుమాఱాచరించినవారైనను, తమపరిశుద్ధికై రామనామమునే యాశ్రయింప వలయును. స్త్రీలుగాని క్షత్రియాదిజాతులవారు గాని, యీమంత్రజపమునం దధికా రులే! ఇంత యేల? పరమపవిత్రమై సకలశుభములఁ గల్గించునది యై యున్న ఈరామ నామ మెట్టిమనోవైకల్యము కలవారి నైనను, ఏజాతికలవారి నైనను, క్రోవఁగలదు. ఇట్లు నభివృద్ధిఁజేయఁ గలదు. ఇట్లు అధికారిభేదము లేక సకలవిధము లగువారును, సకల జాతులవారును ఈమంత్రజపమున (లేక, నామజపమున) నధికారులై యుండుటయె దీనికిని ఇతరమంత్రములకును గలభేదము. ఇతరమంత్రములకు నధికారినియమము కలదు. దీని కానియమము లేదు. వీఁడు వాఁడు అనక యిది సర్వజనుల నుద్ధరించును కావున నిది సర్వమంత్రములలో నుత్తమ మనుటకు సందియము లేదు.

చ. కనదురురామనామమునకంటె ఘనం బగుపాపనాశసా
ధనము నిరంతరేష్టఫలదాయక మైనవిశేషకారణం
బును మఱి లేదు లోకమున మూఢులెఱుంగరు దాని నాశ్రయిం
చిన సకలార్థసంపదలు చేకుఱు సిద్ధము శైలనందనా. 60

టీ. శైలనందనా = పార్వతీ! కన...కంటెక్ - కనత్ = ప్రకాశించుచున్న, ఉరు=గొప్పది యైన, రామనామమునకంటెక్, ఘనంబు = శ్రేష్ఠమైనది, అగుపాపనాశ సాధనము = విసట్టిపాపముల నశింపఁ జేయఁగలయుపాయము, నిరం...కము-నిరంతర = సర్వకాలములయందును, (లేక, ఆటుక మేమియును లేకుండ) ఇష్ట = కోరిన, ఫల = ఫలములు, దాయకము = ఇచ్చునట్టిదియు, విసవిశేషకారణంబును = అగుసట్టిముఖ్యమైన కారణంబును, (అనఁగాఁ ఉపాయంబును,) లోకమునక్, మఱి=మఱియొక్కటి, లేదు, మూఢులు, ఎఱుఁగరు = ఈవిషయమును తెలిసికొనలేరు. దానిక్ = ఆరామనామమును, ఆశ్రయించినక్, సకలార్థసంపదలు = సకలవిధము లగునిష్టఫలసమృద్ధులు, చేకుఱుక్ = కలుగును, సిద్ధము = యథార్థము.

తా. ఓపార్వతీ! ఈలోకమున సకలపాపముల నశింపఁజేయఁగలసాధనము గాని, కోరిన కోర్కెల నొసంగుటకుఁగాని, రామనామమునకంటె శక్తిగలపదార్థము వేఱొకటి లేదు. అయినను, ఈవిషయమును మూఢులు తెలిసికొనజేరరు. వివేకవంతులై యీరామనామము నాశ్రయించిరేని వారు పొందరాని చెడ్డియును లేదు. ఇది యథార్థము.

అష్టభోగములవివరణము

శ్లో. "దాసో భృత్యస్సుతో బంధుర్వస్తు వాహనమేవ చ,
ధనధాన్యసమృద్ధిశ్చాప్యష్టభోగాఃప్రకీర్తితాఃి."

ఇచ్చట దాసుఁడనఁగా, తనవలన జీతము తీసికొనుచు సేవచేయువాఁడు, భృత్యుఁడనఁగా తనయనుగ్రహమును కోరి కాని, లేక తనయం దున్నగౌరవమువలనఁగాని తనకు లోఁబడి తనకార్యములఁ జక్కఁజెట్టువాఁడు; ఈ అష్టభోగములకంటె కోరతగినది మఱి యేదియు నుండదు కావున వీని నిచ్చట వివరించియున్నాము.

తే. అబల శ్రీరామరామనామాఖ్యమంత్ర
మీప్సితంబుల నర్థుల కిచ్చుచుండఁ
గాంచి నెఱి సిగ్గుపడుచుండుఁ గల్పతరువు
కామధేనువు నలఘుచింతామణియుసు. 61

టీ. అబల = పార్వతీ! శ్రీ...త్రము-శ్రీ = బ్రహ్మవిద్యారూపముగలచిత్పకృతికి, (లేక, లక్ష్మికి,) రామ = మనోహరుఁడైన, రామ = రామునియొక్క, (లేక విష్ణువు

యొక్క, లేక, పరబ్రహ్మమునొక్క,) నామ = పే రని, ఆఖ్య = ప్రసిద్ధిఁ జెందియున్న (రామనామమనియెడు) మంత్రము. (మంతారం త్రాయత ఇతి మంత్ర = ధ్యానించువానిని రక్షించునది), అర్థులకున్ = యాచకులకు, ఈప్సితంబులన్ = కోర్కెలను, ఇచ్చు చుండన్ = ఇచ్చుచుండఁగా, కాంచి = చూచి, కల్పతరువు = కల్పవృక్షంబును, కామధేనువు = కోరినకోర్కెల నీయఁ బాలు కామధేనువును, అలఘు = గొప్పది యగు (అనఁగా: కోరిన కోర్కెల నిచ్చువానిలో నుత్తమ మగు) చింతామణియును, మెఱయన్ = మిగుల, సిగ్గు పడుచుండున్.

తా. ఓపార్వతీ! మూలప్రకృతికి మనోహరుం డగు, (లేక, లక్ష్మీనాయకుఁడగు) నా రాముని నామమంత్రము తన్ను సేవించువారలకు కోరినకోర్కెల నెల్ల—(మోక్ష మునుసహితము) నిచ్చుచుండుటను జూచి, "మన కట్లన్ని కోర్కెలిచ్చుటకు శక్తి లేదు కదా! నిరర్థకముగా కల్పవృక్షము కామధేనువు చింతామణి అను ప్రసిద్ధినిమాత్రము చెంది యున్నాము; ఈ ప్రసిద్ధి హాస్యకారణ మగుచున్నది" అని కల్పవృక్షాదులు మితి లేని లజ్జచే బాధింపఁబడుచుండును, (అనఁగా: కల్పవృక్షమునకంటెను, కామధేనువున కంటెను, చింతామణికంటెను అధికముగా ఈరామనామము భక్తులయభీష్టముల నొసంగు ననుట.)

శ్రీ రామనామమంత్రోపాసనాఫలము

సీ. ధర్మార్థులకు సర్వధర్మంబులొనగూర్చు
నర్థార్థులకుఁ జేయు నర్థములను
గామార్థులకు నెల్లకామంబుల నొసంగు
నాత్మజార్థుల కిచ్చు నాత్మజులను
శ్రీస్మృతిస్మృతిమేధశ్శ్రేయస్సుఖప్రమా
విద్యార్థులకు వాని మెలయ నిచ్చు
ఛత్ర చామరగజాశ్వ ప్రభుత్వార్థుల
కవియు సంపాదించు ననవరతముఁ

తే. జంద్రసూర్యాలయంబుల స్వర్గలోక
సత్యవైకుంఠ కైలాససదనములను
గోరువారల కవియుఁ జేకూఱుఁ జేయు
రామనామంబు విలసిల్లి రాజవదన. (2

టీ. రాజవదన = పార్వతీ! రామనామంబు, విలసిల్లి = ప్రకాశించి, అనవర తమున్ = ఎల్లప్పుడును, ధర్మార్థులకున్ = ధర్మమును కోరువారికి (అనఁగా: స్వకులా

చారధర్మముల నేకాగ్రచిత్తముతో నాచరించి దానిచే కృతార్థులు కాఁదలంచు వారికి), సర్వధర్మంబులు = సమస్తమైన ధర్మములను, ఒసఁగూర్చున్ = కలిగించును (అనఁగా చారిత్రలంపుప్రకారము ధర్మముల చక్కఁగ నాచరించుసామర్థ్యమొసఁగి దానిమూలమున వారి నుద్ధరించును). అర్థార్థులకున్ = ధనము గోరువారికి, అర్థములను=ధనములను, చేయున్ = కలిగించును, కామార్థులకున్ = సకలవిధము లగుభోగములనుభవింపఁదలంచువారికి, ఎల్లకామంబులనున్ = కోర్కలనెల్లను (అనఁగా: భోగసాధనములను), ఒసంగున్ = ఇచ్చును, ఆత్మజార్థులకున్ = సంతానమును గోరువారికి, (లేక, సత్పుత్రులను గోరువారికి), ఆత్మజులనున్ =పుత్త్రులను, ఇచ్చున్, శ్రీ...లకున్ -శ్రీ=సంపత్తు, ధృతి = ధైర్యము, (అనఁగా: ఆపదలు కలిగినను జలింపకుండుట) స్మృతి=సర్వవిషయములను బాగుగ జ్ఞప్తియం దుంచుకొని సమయోచితముగ స్మరింపఁగల సామర్థ్యము, యశ=కీర్తి, శ్రేయ = సర్వకాలములయందును, శుభపరంపరలు, సుఖ = శరీరమునకును, మనస్సునకును, సుఖము, క్షమా=ఓర్పు, (అనఁగా: క్రోధము లేకుండుట ఇట్లు చెప్పుటవలన కామాదిశత్రువుల జయించుసామర్థ్యము. అని కూడ నర్థము.) విద్యా=సకలవిద్యలు (అనఁగా: వేదాదిచతుర్దశవిద్యలు లేక, ఆన్వీక్షకి మొదలగు రాజ విద్యలు) వీనిని, అర్థులకున్ =కోరువారికి,వానిన్ =వారిచేఁజెప్పినధనాదులను, వెలయన్ =ఒప్పునట్లుగా, (లేక, యభివృద్ధియగునట్లుగా) ఇచ్చున్, ఛత్ర...లకున్ -ఛత్ర=శ్వేతచ్ఛత్రము, చామర=వింజామరములు, గజ=ఏనుఁగులు, అశ్వ = గుఱ్ఱములు, ప్రభుత్వ=రాజ్యాధిపత్యము (వీనిని అర్థులకున్ = కోరినవారికి,) అవియున్ = ఆఛత్రాదులనుగూడ, సంపాదించున్ = కలిగించును, (ఇచ్చట ఛత్రాదులు ప్రభుత్వమునకు అంగములే అయినను, మరల ప్రత్యేకముగాఁ జెప్పఁబడి యున్నని కావున ప్రభుత్వమునకు "స్వల్పరాజ్యాధిపత్యము" అనియును, ఛత్రాదిపదములకు "ఏకచ్ఛత్రాధిపత్యము" అనియును అర్థము.) చంద్రసూర్యాలయంబులన్ = చంద్రలోక సూర్యలోకములను స్వర్గ...లనున్ - స్వర్గలోక, సత్య = బ్రహ్మలోకము, వైకుంఠ, కైలాస, సదనములనున్ = స్థానములను, కోరువారలకున్, అవియున్, చేకూరన్ చేయున్ = ఇచ్చును.

తా. ఓపార్వతీ ! ఈరామనామమంత్రము సర్వకాలములయందును, ఇతరసాధనములతోఁ బనిలేకయే ధర్మములఁ గోరువారికి ధర్మముల నొసంగును. (అనఁగా: మనసును నిర్మలము చేసి ధర్మమునందు స్థిరతఁజేయును.) ధనములను గాని సకలవిధములగు భోగములను గాని సత్పుత్రులను గాని, గోరువారలకు అవియెల్ల నొసంగును. సకలవిధములగు సమృద్ధులును గావలయు ననిగాని, చిత్తము స్థిరముగ నుండవలయు ననికాని, చక్కని ధారణాశక్తి కావలయు ననికాని, కీర్తి కావలయు ననికాని, సర్వకాలములయందును శుభములు కలుగుచుండవలయు ననికాని, శరీరమున కారోగ్యసుఖము

మనమునకు విశ్రాంతిసుఖము కలుగవలయునని కాని, కామక్రోధాదులబాధ తొలంగ వలయు నని కాని, విద్యాభివృద్ధి కావలయు నని కాని, తన్నాశ్రయించినవారి కెల్ల వాని నొసంగును. ఇంతమాత్రమే కాదు. రాజ్యము కావలయునన్నను, అశ్వసమృద్ధి గజ సమృద్ధి కావలయు నన్నను, కట్టకడకు ఏకచ్ఛత్రము వింజామరములు (అనఁగాఁ చక్ర వర్తిత్వము) కావలయుఁనన్నను, వాని నొసంగును. ఇంతియే కాదు. ఏపుణ్యముల నాచ రింపకయే, చంద్రసూర్యలోకములను గాని, స్వర్గ సత్య వైకుంఠ కైలాసలోకములను గాని కావలయు నని కోరినను నన్నిటిని ఒసంగును.

అన్వీక్షక్యాదిచతుర్విద్యావివరణము

"అన్వీక్షకీ త్రయీ వార్తా దండనీతిశ్చ శాశ్వతీ,
విద్యా హ్యేతా చతస్రస్తు లోకసంస్థితి హేతవః."

అన్వీక్షకి, త్రయి, వార్త, దండనీతి, అని లోకాధారములగు విద్యలు నాలుగు. ఇవి శాశ్వతములైనవి.

"అన్వీక్షక్యాంతు విజ్ఞానం దండనీత్యాం నయానయౌ,
అర్థానర్థౌ చ వార్తాయాం ధర్మాధర్మౌ త్రయీ స్థితౌ."

అన్వీక్షకియందు సకలవిధములగు (తర్క-వేదాంతాదిసంబంధములైన) జ్ఞానములు, దండ నీతి (అర్థశాస్త్రము) యందు నీతి దుర్నీతులు, వార్త (ఆర్థికవిషయములని వ్యవహరింపఁ బడుచున్నది.) యందు మనుష్యులకు హితములును అహితములును అనువిషయములును త్రయి (వేదములు) యందు ధర్మాధర్మములును విమర్శింపఁబడియుండును. ఈనాలుగింటిని సమకూర్చుకొని పురుషుఁడు తనజీవయాత్ర నడుపవలయును.

వ. అదియునుంగాక. 63

టీ. అదియునుఁ గాక=ఇట్లు కోరినకోర్కుల నిచ్చుటయే గాక.

సీ. నిఖిలరోగంబుల నిర్మూలముఁగఁ జేయు
భవభయంబులనెల్లఁ బాఱఁదోలు
బంధనంబులఁ బటాపంచలీ గావించి
నొలయునాపదలను నులిమివైచు
శాత్రవవిజయంబు సతతంబు సమకూర్చుఁ
దూలించు బహువిధదుఃఖములను
దలఁ జూప కుండ దుర్దశలను దొలఁగించు
సకలశుభంబుల సంగ్రహించు

తే. బరమపావనమంగళప్రదము గానఁ
గలితధర్మార్థకామమోక్షములలోన
నెసఁగుభక్తుల కొసఁగని దెద్ది లేదు
ఏమి చెప్పొదు శ్రీరామనామమహిమ. 64

టీ. నిఖిలరోగంబులక్ = సమస్తమైనవ్యాధులను. నిర్మూలముగక్ = నిశ్శేషము లగునట్లుగా చేయుక్ (పోఁగొట్టు ననుట) భవభయంబులక్ = జన్మములవలన (అనఁగా: జననమరణములవలన, లేక, సంసారమువలన) కలుగుభయములను, ఎల్ల = అన్నిటిని; పాఱిక్ తోలుక్ = పోఁగొట్టును. బంధనంబులక్ = సకలవిధములగు నిర్బంధములను (అనఁగా; అష్టపాశములవలనఁ బనకుఁ గలిగినట్లు తోఁచుచున్న నిర్బంధములను.) పటాపంచలు గావించుక్ = చెదరి పోవునట్లు చేయును. ఒలయు నాపదలను = వచ్చుచున్న యష్టకష్టములను, నులిమివైచుక్ = నశింపఁజేయును. సత్రవంబుక్ = ఎల్లస్వామును, శాత్రవవిజయంబుక్ = శత్రుజయమును, సమకూర్చుక్, బహునిధదుఃఖములను = అనేకవిధములైనదుఃఖములను, (లేక, సర్వదుఃఖములకును కారణము లైన పంచక్లేశములను,) తూలించుక్ = ధ్వంసముచేయును. దుర్దశలనుక్ = హీనములైనస్థితులను, తలఁపఁగాపకుండక్ = కొంచెమైనను పుట్టకుండ, తొలఁగించుక్ = అణఁచివేయును. సకలశుభంబులక్ = సమస్తవిధములగు శుభములను, సంగ్రహించుక్ = సంపాదించును. పర...దము-పరమపావన = పవిత్రము లగువానిలో నెల్ల పవిత్రంబును, మంగళప్రదము = సకలము లగుశుభముల నిచ్చునదియు, కానక్ = కావున, కలి...లోనక్ = కలిత = ప్రసిద్ధములైన, ధర్మార్థకామమోక్షములలోనక్, ఎసఁగుభక్తులకుక్ = ఒప్పుచున్న (లేక, మిగుల శ్రద్ధగల) భక్తులకు (అనఁగా: తన్ను సేవించువారలకు) ఒసఁగనిది = ఇయ్యకుండునది, ఎద్ది = ఏదియును, లేదు. (అనఁగా: నాలుగుపురుషార్థములలో దేనిని కోరినను దాని నిచ్చు ననుట) శ్రీరామనామమహిమక్ = రామనామప్రభావమునుగూర్చి, ఏమి చెప్పొదుక్ = ఏమనిచెప్పఁగలను.

తా. అట్లు అన్నికోర్కెలను నిచ్చుటయే కాక సాధకునకుఁ (అనఁగా: జపము చేయువానికి) గల సకలవిధవ్యాధులను నిశ్శేషముగ ధ్వంసముఁజేయును. జన్మమరణ రూప మగుసంసారమువలన జనించిన భయమును నివృత్తిచేయును. (అనఁగా: ముక్తిని గలిగించును. సకలవిధనిర్బంధములను జెదరఁగొట్టును. అష్టకష్టములను దొలఁగించును. సకలశత్రువుల జయింపఁగల సామర్థ్యము నిచ్చును. ఇంతయేకాక యేవిధములగు దుఃఖములున్నను సర్వదుఃఖములకు మూలకారణములగు పంచక్లేశములతోఁగూడఁ దొలఁగించును. (అనఁగా; మఱియెప్పటికిఁగూడఁ గలుగకుండునట్లుచేయును.) సకలదుర్దశలను పోఁగొట్టి శుభములఁ గలిగించును. ఈరామనామము పవిత్రములగువానిలోనెల్లపవిత్ర మైనదియు,

సకలవిధములగు మంగళముల సంపాదించుసామర్థ్యము గలదియం నగుటచేఁ దన్నాశ్ర యించిన భక్తులు ధర్మార్థకామమోక్షములలో దేనిని గోరినను దాని నొసఁగును. ధర్మార్థ కామమోక్షములకంటె వేఱై కోరఁదగినవస్తు వేదియును లోకమున లేదు కదా! కావున, ఓపార్వతీ! శ్రీరామనామప్రభావము నెంత యని వర్ణింపఁగలను? నా కీవర్ణన మలవి గాదు.

పంచక్లేశవివరణము

అవిద్యాక్లేశము, అభినివేశక్లేశము, అస్మితక్లేశము, రాగక్లేశము, ద్వేషక్లేశము అని క్లేశము లైదువిధములు. అందు నేను జీవుఁడ నని నిర్ణయించుట అవిద్యాక్లేశము. సంసార మును, దానికి కారణమయిన మనస్సును పరిత్యజింపకుండుట అభినివేశక్లేశము. విషయాభి లాష కలిగి విజృంభించుచుండుట అస్మితక్లేశము. అర్థములయందు అధికానురక్తి కలిగి యుండుట రాగక్లేశము. ఉదరపోషణార్థము పరుల నాశ్రయించి చారివలన తనయభి మతము కొనసాగనందున వారల దూషించుట ద్వేషక్లేశము.

అష్టపాశవివరణము

క. దయయు జుగుప్సయు మోహము, భయమును సంశయము గులము బలశీలము ల
న్నియుఁ గూడ నష్ట పాశము, లయి వెలయును వాని నాత్మఁ డంటకయుండున్.

(శుకచరిత్రము.)

అష్టకష్టములవివరణము

శ్లో. "ఋణం యా చ్ఞా చ వృద్ధత్వం జారచోరదరిద్రతా,
రోగశ్చ భుక్తశేషశ్చాప్యష్టకష్టాః ప్రకీర్తితాః."

క. అచ్చటనె సరస్వతియును, నచ్చటభాగీరథియును యమునానదియున్
నచ్చట సమస్తతీర్థము, లెచ్చట శ్రీరామనామ మెప్పుడు కలుగున్.65

టీ. శ్రీరామనామము, ఎచ్చటన్ = ఏస్థలమునందు, ఎప్పుడున్, కలుగున్ = జపింపఁబడుచుండునో, అచ్చటనే=ఆస్థలమునందే, సరస్వతియున్=సరస్వతీనదియును, అచ్చటన్=ఆస్థలమునందే, భాగీరథియున్ = గంగానదియును, అచ్చటన్, సమస్తతీర్థ ములు, (కలుగున్) యమునానదియున్, (కలుగున్ అని అధ్యాహార్యము.)

తా ఏస్థలమునందు రామనామజపము సర్వకాలములయందును జరుగుచుండునో ఆస్థలమునందే సర్వతీర్థోత్తమము లని చెప్పఁదగిన గంగాయమునాసరస్వతులు, వటవియు లోకమునఁగల సకలతీర్థములును ఎప్పుడును నివసించుచుండును. కావున నాస్థలము సర్వ తీర్థమయమై చూచువారలకును గూడ మోక్షమును గలిగించుచుండును.

తే. తవిలి శ్రీరామనామసుధారసంబు
నమృతులై గ్రోలుభక్తుల కమృత మేల?
నమర నమృతాంధసులచేత నదియె మిగులఁ
గోరఁబడుచుండుఁ గావున వారిజాక్షీ. 66

టీ. వారిజాక్షీ = కమలములవంటి నేత్రములు గల యోపార్వతీ! అమరఁ = ఒప్పునట్లుగా, అమృతాంధసులచేతఁ = అమృతమును పానముచేయుచున్నట్టి దేవతలచేత నూడ, అదియె=ఆరామనామమే, మిగులఁ=అధికముగ, గోరఁబడుచుండుఁ, గావునఁ, (దేవతలు అమృతమును పానము చేసినవా రయ్యును, ఆరామనామమును మిగుల శ్రద్ధతోఁ గోరుచుందురు కావున), తవిలి = తత్పరులై (అనఁగా: రెండవపని లేకుండ అమృతులై రామనామమంత్రప్రభావమువలన మరణము లేనివారై, అనఁగా: జనన మరణరూప మగు సంసారమునుండి ముక్తులై) శ్రీరామనామసుధారసంబుఁ = శ్రీరామనామామృతమును, గ్రోలు భక్తులకుఁ = పానము చేయు నుపాసకులకు, అమృతము=క్షీరసముద్రమునుండి చిలికి సంపాదించియున్న యమృతము, ఏల=ఎందుకు?

తా. కమలములవలె విశాలనేత్రములుగల యోపార్వతీ! సంసారబంధ విముక్తులై (అనఁగా: అహంకార మమకారములబాధవలన బహుముఖములుగఁ దిరుగుచుండు మనసును నిలిపి పరమశాంతిని బొంది) సర్వకాల సర్వావస్థలయందును రెండవపని లేక యీ శ్రీరామనామామృతమును పానముచేయుచుండు భక్తులకు, ప్రసిద్ధ మగు నమృతమునుతో పనియే లేదనుట నిశ్చయము. ఏల యనఁగా: మిగుల శ్రమపడి యమృతమును సంపాదించి, దానిని పానము చేయుంటవలన జరామరణ భయంబులనుండి తొలఁగినవారైనను, దేవతలు ఆయమృతము మోక్షప్రదము కాకపోవుటచే నీ శ్రీరామనామామృతమునే సర్వకాలములయందును గోరుచుందురు. ఇట్లుండ రామనామమంత్రసాధనకు, క్షీరసముద్రములోఁ బుట్టిన యాయమృతముతో పనియే లేదుకదా!

తే. కోరి మును గాననిమనుష్యుఁ బేరు వాడి
చీరిన నతం డతనిచెంతఁ జేరినట్లు
త న్నెఱుంగక తనపేరుఁ దలఁచినంతఁ
గరుణచే రాముఁ డపుడె సాక్షాత్కరించు. 67

టీ. కోరి=ఇష్టపడి, మునుఁ = ఇంతకుపూర్వము, గానని మనుష్యుని = చూడని మనుష్యుని, పేరువాడి చీరినఁ = పేరుపెట్టిపిలువఁగానే, ఆతండు = ఆమనుష్యుఁడు, అతనిచెంతఁ = పిలిచినవానిసమీపమునకు, చేరునట్లు, తనుఁ (రాముని), ఎఱుంగక = తెలిసికొనకయున్నను, తనపేరుఁ, తలఁచినంతఁ = స్మరింపఁగానే, అపుడె = ఆక్షణమునఁనే, రాముఁడు, కరుణతోఁ=దయతో, సాక్షాత్కరించుఁ = ప్రత్యక్షమగును.

తా. ఒక మనుష్యుని, మన మెఱుంగకున్నను పేరుపెట్టి పిలిచినచో వాఁడు మన దగ్గరకు వచ్చునట్లు, ఆరామునిని మన మెఱుంగ కున్నను, (అనఁగా నారామునిని రూపము లేక యారామునిని తత్త్వము మన కింత్రకుముందు ప్రత్యక్షము కా కున్నను) అమ్మహాత్ముని నామమును జపించినయెడల నాదయారామయుఁడు తత్క్షణమె ప్రత్యక్షమగును.

సుగంధివృత్తము. రామ రామ రామ రామ రామ రామ యంచు శ్రీ
రామ రామ రామ రామ రామ రామ యంచు శ్రీ
రామ రామ రామ రామ రామ రామ యంచుఁ ద
న్నామకీర్తనంబుఁ జేసినం గలుంగు మోక్షమున్. 68

టీ. తన్నామకీర్తనంబున్ = ఆ రామనామముయొక్క స్మరణను, (తక్కిన యర్థము సులభము.)

తా. "త్రిషట్కాని చ నామాని పఠేద్రామస్య యో నరః, స త్రయోపాధి రహితో మోక్షంసమధిగచ్ఛతి"="ఏమనుష్యుఁడు రామనామమును పదునెనిమిదిమాఱులు (అనఁగాఁ ఒక్కొక్కపర్యాయమునకు ఆఱునామములుగా మూఁడుమాఱులు) జపించునో వాఁడు క్రమముగా స్థూలసూక్ష్మ కారణశరీరములను మూఁడు ఉపాధుల నతిక్రమించి మోక్షమును బొందును." అను వాక్యము ననుసరించి, రామనామజపమువలన మోక్ష మవశ్యముగ సిద్ధించును.

క. నిరతంబు రామనామ, స్మరణంబునకంటె మోక్షసాధన మితరం
బరయంగ లేదు ధరలోఁ, బరమసులభ మైనలసదుపాయం బబలా.

టీ. ఆబలా = ఓపార్వతీ!, నిరతంబున్ = ఎల్లప్పుడును, రామనామస్మరణంబున కంటెన్ = రామనామజపము నేయుంటకంటెను, ఇతరంబు = వేఱైన, మోక్షసాధనము = మోక్షమును సాధింపఁగలిగినట్టియు, పరమసులభము=మిగుల సులభమైనదియు, ఐన లస దుపాయము=ఐనట్టి శ్రేష్ఠమైనయుపాయము, ధరలోన్ = ఈభూమిలో, అరయంగన్ = విచారింపఁగా, లేదు.

తా. పార్వతీ! మనస్సునకును, శరీరమునకును శ్రమ కలిగించు మోక్షసాధనము లనేకము లున్నను ఈ రామనామజప మంత్రసులభమైనవి, ఇంత దృఢముగా మోక్ష ఫలము నిచ్చునవి ఎవ్వియును లేవు. కావున నీరామనామము సకల మనుష్యులచేతను ఉపాసింపఁదగినది.

వ. అని యిట్లు శ్రీరామమంత్రంబును దత్ప్రభావంబు నుపదేశించిన
నాకర్ణించి పరమానందభరితస్వాంత యై యక్కాంతామణి
యత్యంత భక్తిపూర్వకంబుగా ననేక ప్రణామంబు లాచరించి విను

ంచి స్వామీ తన్మంత్రాధిష్ఠానదేవతా శ్రీరామతత్త్వస్వరూపం
బెట్టిది యొక్కతీఁగింపు మనిన నొక్కింత విచారించి శ్రీరామహృదయం
బను బరమేతిహాసంబు గల దందు శ్రీరామతత్త్వం బతివిస్పష్టంబుగా
విలసిల్లునది యతిరహస్యంబు గావున నెవ్వరికి గోచరంబు గాకుండు
దాని నేఁ దెలియం జెప్పెద వినుమని శ్రీమహాదేవుం డప్పార్వతీ
దేవి కిట్లనియె. 70

టీ. అని, ఇట్లు, శ్రీరామమంత్రంబును, తస్యభావంబుక్ = ఆరామమంత్రము యొక్క సామర్థ్యమును, ఉపదేశించినక్ = తెలియఁజేయఁగా. ఆకర్ణించి=విని, పర... యై=పరమ = అధికమగు, ఆనంద = సంతోషముచేత (అనఁగా: లోనుల నుద్ధరించుటకు చక్కనియుపాయము దొరకెకు గదా యను సంతసముచేత). భరిత = సంపూర్ణమైన, స్వాంతయై=మనస్సు కలదియై, ఆద్యాంతామణి=ఆస్త్రీరత్న మగు పార్వతీదేవి, అత్యంత భక్తిపూర్వకంబుగాక్ =అధికమగు భక్తితో, అనేకప్రణామంబులు = అనేక నమస్కారములను ఆచరించి=చేసి, వినుతించి=స్తోత్రముచేసి, "స్వామీ=ఓ ప్రభువా! త...పంబు-తన్మంత్ర=ఆ శ్రీరామనామమంత్రమునకు, అధిష్ఠానదేవతా = దేవతయగు (అనఁగా: మంత్ర మెవ్వానినిఁగూర్చి జపింపవలయునో ఆదేవత యగు), శ్రీరామ = శ్రీరాముని యొక్క, తత్త్వస్వరూపంబు = యథార్థస్వరూపము, ఎట్టిది (రాముని యథార్థస్వరూప మేమి!) ఎఱింగింపుము = తెలియఁజేయుము" అనిగ్ = అని చెప్పఁగా, ఒక్కింత = కొంచెము, విచారించి = ఆలోచనచేసి, (అనఁగా: అతిరహస్య మగు నీ శ్రీరామతత్త్వ స్వరూపము నీయమకుఁ జెప్పవచ్చునా కూడదా? అది చెప్పుట కీయమ తగినయధికారిణి యగునా కాదా? అని కొంత విచారించి) "శ్రీరామహృదయం బను=శ్రీరామ హృదయ మను పేరుగల, పరమ...ఇతిహాసంబు=శ్రేష్ఠమగు నొక్క పూర్వకథ గలదు, అందుక్ =ఆకథయందు, శ్రీరామతత్త్వంబు=శ్రీరాముని యథార్థస్వరూపము, (అనఁగా: ఆ యథార్థస్వరూపమును గూర్చిన వివరము), అతివిస్పష్టంబుగాక్ =మిగుల స్పష్టముగ, విలసిల్లున్ = ప్రకాశించుచుండును, అది = ఆకథ, (లేక, ఆ తత్త్వస్వరూపము) అతిరహస్యంబు = మిక్కిలి రహస్యమైనది. (అనఁగా: మిగుల సుత్తమములగు నధికారులకుఁ గాని, చెప్పరానిది), కావునక్ = కాఁబట్టి, ఎవ్వరికిక్, గోచరంబు కాక ఉండుక్ = తెలియకుండును. (అనఁగా: దాని నెవ్వరు నెఱుంగరు.) దానిక్ =ఆ తత్త్వస్వరూపమును (లేక, కథను), నీక్ = నేను, తెలియక్ చెప్పెదక్ = బాగుగ బోధపడునట్లుగా నీకు చెప్పెదను, వినుము" అని, శ్రీమహాదేవుండు = శోభాయమాన్ముఁడగు నా యీశ్వరుఁడు, పార్వతీదేవికిక్, ఇట్లు=ఈక్రిందరీతి విధముగ, అనియెక్ =చెప్పెను.

తా. పైఁ జెప్పినవిధముగ నాపరమేశ్వరుఁడు రామమంత్రము నుపదేశించి దాని సామర్థ్యము తెలుపఁగానే "లోకుల నుద్ధరించుటకు చక్కని యుపాయము దొరకెను గదా" అని మిగుల సంతసించి యాపార్వతీదేవి తనప్రియునిఁ గొనియాడి పలుమాఱు నమస్కరించి యిట్లనియె. "ఓ స్వామీ! మీరు మంత్రమును దాని ఫలమును దెలియఁ జేసితిరి; గాని ఆమంత్రమునకు అధిదేవత యగు శ్రీరాముని తత్త్వస్వరూపమునుగూర్చి వివరింపలేదు. కావున దానిని వివరించి యనుగ్రహింపవలయును" అని వేఁడుకొనఁగానే, ఆపరమేశ్వరుఁడు మొదట కొంత సంశయించియు పార్వతీదేవి మిగుల జ్ఞానవతి యగుట చేత శ్రీరామతత్త్వస్వరూపమును ప్రకటింప నిశ్చయించి యిట్లనియె. "ఓపార్వతీ! రామహృదయ మను నొక కథ గలదు. అది సాధారణముగ నందఱికిను తెలియఁనది కాదు. అట్లయినను నీవు జ్ఞానవతి వగుటచే, నీకు దానిని వివరించి చెప్పెదను. అందు నీ వడిగిన విషయమంతయు స్పష్టము కాఁగలదు." అని చెప్పి క్రింద రాఁబోవువిధముగ శ్రీరామహృదయమును జెప్పుట కారంభించెను.

పార్వతీసంశయవివరణము

శ్రీరాముని యథార్థస్వరూపమునుగూర్చి పార్వతికి సంశయము కల దని యుథ్యాత్మరామాయణమునం దున్నది.

"వదంతి రామం పర మేక మాద్యం నిరస్తమాయాగుణసంప్రసారమ్,
భజంతి చాహర్నిశమప్రమత్తాః పరం పదం యాంతి తథైవ సిద్ధాః."

"ఓపరమేశ్వరా! ఈరాముఁడు అద్వితీయుఁడగు పరబ్రహ్మ మనియు; సకల జగత్తులకును కారణభూతుఁడనియు, మాయతోఁగాని దానిగుణములగు సత్త్వరజస్తమస్సులతోఁగాని, సంబంధ మేమియును లేని పరిశుద్ధుఁడనియు చెప్పుచున్నారు. ఇంత మాత్రమేకాక నారామునిపై వర్ణింపఁబడిన స్వరూపముతోనే శేయుంబవ లొక్కరీతిగ మనసును రెండవదానిపైకిఁ బోనీయక సేవించుచున్నారు. ఆసేవయందు సిద్ధిఁజెందినవారు పునరావృత్తి రహితమగు మోక్షమును గూడఁ బొందుచున్నారు. ఇది భక్తజనులలో ప్రత్యక్షమయియే యున్నది.

"వదంతి కేచిత్పర మాఽపరామ స్యావిద్యయా సంవృతమాత్మసంజ్ఞమ్,
జానాతి నాత్మాన మతః పరేణ సబోధితో వేద పరాత్మతత్త్వమ్.
యది స్మ జానాతి కుతో విలాప సీతాకృతే తేన కృతః పరేణ,
జానాతి నైనం యది కేన దేవ సమోఽపి సర్వైరపి జీవజాలైః."

"ఇట్లున్నను మఱికొందఱు మఱియొక విధముగఁ జెప్పుచున్నారు. ఈ రాముఁడు పరబ్రహ్మస్వరూపుఁడగుటలో సంశయము లేదు; కాని అట్లయినను అయన

తనయథార్థస్వరూపము నెఱుంగలేడు. అజ్ఞానము ఆవరించి యుండుటచేత తాను సామాన్యుఁడనియే తలంచెను గాని, పరమాత్మరూపుఁడని యెఱుంగఁడు. ఈకారణము వలనే ప్రతిష్ఠలమునం దుండును. రామునకు యథార్థస్వరూపము దెలియుటకై ఇతరులగు అగస్త్యుఁడు మొదలగువారే బోధించుచుండినట్లు ఆరామాయణమువలనఁ దెలియుచున్నది. మఱియు ఆరామునకు స్వయముగానే తనయథార్థస్వరూపము తెలిసియుండిన యెడల నిర్వికారుఁడైనతాను సీతానిమిత్తమై దుఃఖించునా! ఆయనకు తన స్వరూపమే ఎప్పటికిని తెలియ వనిన సకలజీవులతో సమానుఁడే యగును గదా! అప్పుడాయన పరబ్రహ్మ మగుట ఎట్లు? కావున రాముఁడు పరబ్రహ్మమే యైనను అజ్ఞానావరణము దొలిగియున్నాఁడనవలయును."

"ఓపరమేశ్వరా! ఈరెంటియుంచును వీరి సత్యమేమో యని (అనఁగా: రామునకు మాయాగుణములతో సంబంధము కలదా లేదా? యని) నాకు సంశయముకలుగుచున్నది. ఈసంశయమును పోఁగొట్టుఁడు." అని పార్వతీదేవి ప్రశ్నచేసి నని తెలిసికొనవలయును.

రామాయణకథాసంగ్రహము

ఆవ. పైన వర్ణించినవిధముగ శ్రీరామహృదయమును జెప్పెద నని ప్రతిజ్ఞ చేసి దాని కుపోద్ఘాతముగ రామాయణమును సంక్షేపముగా వర్ణించుచున్నాఁడు.

సీ. ఆదినారాయణుం డార్తరక్షణపరా
యణుఁడు లోకోపకారార్థముగను
శ్రీరామచంద్రుఁడై క్షితిపై నవతరించి
ప్రేమతో సీతను బెండ్లియాడి
సాకేతపురమున సంభ్రమించుచు నుండి
జగముల రక్షింప జననివరము
జనకునివాక్యంబు సమకూర్చి చెల్లింపఁ
దమ్ముఁడు భార్యయుఁ దాను గూడి
తే. తాపసుల వేషములు దాల్చి తాల్మిమీఱి
దండకారణ్యభూములఁ దగఁ జరించి
సకలరాక్షసగణముల సంహరించి
యరిగి సీతానిమిత్తమై యంతమొందఁ. 71

టీ. ఆర్త...నుఁడు-ఆర్త = ఆధ్యాత్మికాది తాపత్రయమువలన బాధపడువారిని, రక్షణ=రక్షించుటయే, పర=శ్రేష్ఠమగు, అయనుఁడు = గతి (పని)గాఁగల, ఆదినారాయ

ణుండు=సకలజగత్తులకు నాదికారణభూతుఁ డగు మహావిష్ణువు, లోకోపకారార్థముగను= దుష్టుల శిక్షించి శిష్టుల రక్షించి లోకమున కుపకారము చేయుటకై, శ్రీరామచంద్రుఁడు ఐ=రాముఁడను పేర దశరథునకుఁ బుత్రుఁడై, క్షితిపైక్ = భూమియందు,అవతరించి=పుట్టి, ప్రేమతోక్ = అనురాగముతో, సీతను, పెండ్లియాడి, సాకేతపురమునక్ = అయోధ్యాపట్ట ణమునందు, సంభ్రమించుచుక్ = సంతసించుచు, ఉండి = పండ్రెండుసంవత్సరము లుండి, (వివాహమైనపిదప రాముఁడు పండ్రెండుసంవత్సరములకు అరణ్యమునకు పోయె ననుట రామాయణమున ప్రసిద్ధము.) జగములక్ = ప్రపంచములను, రక్షింపక్ = రావణబాధ లేకుండ రక్షించుటకును, జననివరముక్ = కైకకు దశరథుఁడంతకు పూర్వ మిచ్చియున్న వరములను, జనకునివాక్యముక్ = జనకునిమాటను, (లేక, ప్రతిజ్ఞను,) సమకూర్చి చెల్లింపక్ =సిద్ధించునట్లుచేయుటకును, తమ్ముఁడు = లక్ష్మణుఁడు, భార్యయుక్ = సీతాదేవి యును, తానుక్, కూడి, తాపసులవేషములు = ఋషులవేషములను (అనఁగా: నారచీరలు మొదలగువానిని), తాల్చి=ధరించి,తాల్మి=ఓర్పు,మీఱి=అతిశయించునట్లుగా, (అనఁగా: ఈవనవాసము చేయవలసివచ్చెనే యని కొంచెమైనను నిసిగికొనక), దండకారణ్య భూములక్ = దండకారణ్యమునందు,తగక్ = ఒప్పునట్లుగా, చరించి = తిరిగి, సకలరాక్షస గణములక్ = సమస్తరాక్షసులను, (అనఁగా: విరాధఖరదూషణాదులను,) సంహరించి, (ఈరాక్షసవధయే రావణునకు రామునిపై క్రోధము కలిగించినది కావున సీవధను చెప్పు టచే రావణసంహారమునకుఁ గారణము. సీతాపహారాదులను కూర్చి చెప్పినట్లే యని యూహించునది.)అంతమోఁదక్ =అటుతర్వాత (అనఁగా: సీత రావణునియంతఃపురమున నున్నదని ఆంజనేయుఁడలన వినిపించినపిదప) సీతానిమిత్తమై = సీతను గొనివచ్చుటకై, అరిగి = లంకకుఁ జని.

తా. భక్తులతాపత్రయమును జల్లార్చుటయే ముఖ్యమగు కార్యముగాఁ గలిగి సంచరించు నామహావిష్ణువు దేవతలప్రార్థనమువలన రావణసంహారముచేసి లోకమున కుప కారము చేయుటకై రామఁ డనుపేర దశరథపుత్రుఁడై భూలోకమున జన్మించి, భూమికి పుత్రికయై సీత యనుపేర జనకునియింటఁ బెరుగుచున్న లక్ష్మీదేవిని వివాహమయ్యెను. ఆవివాహమున కనంతరము పండ్రెండు సంవత్సరములు సకలభోగముల ననుభవించుచు నయోధ్యయం దుండి తాను వచ్చిన పనిని (రావణసంహారమును) శీఘ్రముగ నిర్వహించు తలంపునఁ దనతండ్రియగు దశరథుని ప్రతిజ్ఞలు బరిపాలింపవలయుం ననియఁ దల్లి కిచ్చిన వరములఁ జెల్లింపవలయుం ననియు మిషచే సీతాలక్ష్మణులతోఁగూడి ఋషివేషము ధరించి దండకారణ్యమును ప్రవేశించెను. అచ్చట విరాధుఁడు ఖరదూషణాదులు మొదలగు రాక్షసుల ననేకులను సంహరించి యావృత్తాంతమువలనఁ గోపించి, రావణాసురుఁడు మాయచే సీతాదేవిని లంకకుఁ గొనిపోవ, సుగ్రీవసహాయమువలన సాయమును వెదకించి,

హనుమంతునివలన లంకలో నాయమ యుండుట నెఱింగి యాలంకకు వానరసైన్య సమేతుఁడై చనియెను.

మ. రణభూమిం దగ రావణాసురునిఁ బుత్ర భ్రాతృబంధూరువా
రణగంధర్వశతాంగయుక్తముగ నస్త్రశ్రేణిచేఁ ద్రుంచి ల
క్ష్మణసుగ్రీవహనూమదాదిసుతుఁడై కాంక్షించి సీతావధూ
మణితో వచ్చి సయోధ్య కార్యులు నుతింపం బుష్పకారూఢుఁడై.

టీ. రణభూమిక్ = యుద్ధభూమియందు, దగ = ఒప్పునట్లుగా, పుత్ర...ముగ = పుత్ర = పుత్రులతో, భ్రాతృ = సోదరులతో, బంధు = బంధువులతో, ఊరు = గొప్పవియగు, వారణ = ఏనుఁగులతో, గంధర్వ = గుఱ్ఱములతో, శతాంగ = రథములతో, యుక్తముగ = కూడినట్లు, రావణాసురునిక్, అస్త్రశ్రేణిక్ = బాణసమూహముచేత, త్రుంచి = సహరించి, లక్ష్మణ...తుఁడై - లక్ష్మణ, సుగ్రీవ, హనూమత్ = హనుమంతుఁడు, ఆది = మొదలగువారితో (ఇచ్చట ఆదిశబ్దమువలన విభీషణుఁడు మొదలగురాక్షసులుకూడఁ జెప్పఁబడిరి), యుతుఁడై = కూడినవాఁడై, కాంక్షించి = కోరి, పుష్పకారూఢుఁడై = పుష్పక మనువిమానము నెక్కి (ఇది కుబేరుని గెలిచి రావణుఁడు సంపాదించిన విమానము), సీతావధూమణితో = స్త్రీరత్నమగు సీతాదేవితో, ఆర్యులు = మహాత్ములు, నుతింపక్ = స్తోత్రములఁ జేయుచుండ, అయోధ్యకుక్ = (తనరాజధాని యగు) అయోధ్యాపట్టణమునకు, వచ్చెన్.

తా. ఇట్లు సీతను గొనితెచ్చుటకై లంకాపట్టణమునకుఁ జని, అచ్చట రావణాసురుని పుత్రమిత్రబంధుసహితముగాఁ జతురంగసైన్యసమేతముగా రూపుమాపి లోకముల భయముఁ బాపెను. తమ్ముఁడగు లక్ష్మణునితోను, సుగ్రీవుఁడు హనుమంతుఁడు మొదలగు వానరులతోను, విభీషణాదిరాక్షసులతోను, దనకు ప్రాణసమానమగు సీతాదేవితోను గూడి పరమానందభరితస్వాంతుఁడగుచు పుష్పకవిమానము నధిష్ఠించి యయోధ్యాపట్టణమును జేరెను. మహాత్ములందఱు తన శౌర్యధైర్యాదుల వినుతించుచుండఁ జిరనియోగము వలన నాతురులైయున్న పురజనుల పరమానందభరితులఁ గావించెను.

తే. ఇట్లరుగుదెంచి రాముఁడు హితపురోహి
తార్యబాంధవసచివ భృత్య ప్రభృతులు
ననుజులును గొల్వ సక్తుఁడై జనకజాభి
యుక్తుఁ డై యంతఁ బట్టాభిషిక్తుఁ డయ్యె. 73

టీ. అంతక్ = పిమ్మట, రాముఁడు, ఇట్లు = పైఁజెప్పినట్లు అరుగుదెంచి = అయోధ్యాపట్టణమునకు వచ్చి, హిత...లును - హిత = మిత్రులును, పురోహిత = పురోహితులును (లేక, గురువులును), ఆర్య = పెద్దలును, బాంధ = బంధువులును, సచివ = మంత్రులును, భృత్య =

సేవకులును, ప్రభృతులును=మొదలగునందఱును, అనుజులును=తమ్ములగు లక్ష్మణ, భరత, శత్రుఘ్నులును, కొల్వ=సేవించుచుండఁగా, సక్తుఁడై=ప్రీతిగలవాఁడై (లోకము ననుగ్రహించు నిచ్ఛగలవాఁడై అనుట.) జనకజాభియుక్తుఁడై=సీతాదేవితోఁ గూడినవాఁడై, పట్టాభిషిక్తుఁ డయ్యె=పట్టాభిషేకముఁ జేసికొనియెను.

తా. పైవర్ణించినవిధముగా నయోధ్యాపురముఁ జేరినపిమ్మట మంత్రిపురోహిత బంధుగురుమిత్రసేవకాదిజనంబులును దమ్ములును కాలోచితమగురీతి సేవించుచుండిరి. రాఘవభద్రుండును ప్రజల ననుగ్రహింపవలయు ననుతలంపున సీతాసమన్వితుఁడై పట్టాభిషేక మహోత్సవము ననుభవించి కులక్రమాగత మగు రాజ్యభారము వహించెను.

శ్రీరామపట్టాభిషేకము

సీ. శృంగార మేపార సీతాంగనామణి
మును నిజవామాంకమున వసింపఁ
దనపాదుకలు శిరంబున మోచి ముందట
హనుమంతుఁ డతిభక్తి ననుసరింప
ధళధళాతపత్ర మాతతధనుర్బాణముల్
దాల్చి లక్ష్మణుఁడు కైదండ నలర
సరి నిరుగడల వింజామరంబులు ధూని
భరతశత్రుఘ్నులు పరిఢవింప

తే. ననుపమోజ్జ్వలరత్నసింహాసనమున
నమరఁ గూర్చుండి కోటిసూర్యప్రకాశుఁ
డై వసిష్ఠాదిమునిసమూహాములచేతఁ
జెలఁగి రాముండు పట్టాభిషిక్తుఁ డయ్యె. 74

టీ. సీతాంగనామణి = సీతాదేవి, శృంగారమేపార=శృంగారము = శృంగార రసము, (లేక సౌందర్యము), ఏపార=అభివృద్ధియగుచుండఁగా, మును = ముందు, నిజవామాంకమున=, నిజ = తనయొక్క, వామాంకమున=ఎడమతొడపై, వసింప = ఉండఁగా, హనుమంతుఁడు, అతిభక్తి=మిగులభక్తితో, తనపాదుకలు=తనపావుకోళ్లను, శిరంబున మోచి=తలపై నుంచుకొని, ముందట=ఎదుట, అనుసరింప=నిలిచియుండఁగా (లేక, సేవించుచుండఁగా), లక్ష్మణుఁడు, ధళధళాతపత్రము=తెల్లనిగొడుగును, ఆత... ములు-ఆతత=గొప్పనియగు, ధనుర్=ధనువును, బాణములు=బాణములును, దాల్చి=ధరించి, కైదండ=చేతిప్రక్కన, అలర=ఉండఁగా, భరతశత్రుఘ్నులు, సరి=సమముగా, ఇరుగడల=రెండుపార్శ్వములయందును, వింజామరంబులు=సురటీలను, ధూని=ధరించి,

పరిష్ఠవింపక=ఒప్పుచుండఁగా, అను...మునక-అనుపమ=సరిలేని, ఉజ్జ్వల=ప్రకాశించు చున్న, రత్న=నవరత్నఖచితమైన, సింహాసనమునక=సింహాసనముపై, అమరక=బాగుగా కూర్చుండి, కోటిసూర్యప్రకాశుఁడై=కోటిసూర్యులకు సమానమైన కాంతిగలవాఁడై, వసిష్ఠాదిముని సమూహములచేతక = వసిష్ఠుఁడు మొదలగుఋషుల సమూహములచేత (అనఁగా: వెక్కుండ్రుమునులచేత), చెలఁగి=ప్రకాశించి, రాముండు, పట్టాభిషిక్తుఁడయ్యెక=పట్టాభిషేకముఁ జేయఁబడియెను. (వసిష్ఠాదిమునులందఱు నారామునికి సభిషేకించి రని భావము.)

తా. ఆపట్టాభిషేకసమయమున సౌందర్యరాశి యగుసీతాదేవి రాముని యెడమతొడపైఁ గూర్చుండి యుండెను. అగ్రభాగమున పరమభక్తుఁడగు నాంజనేయుఁడు డస్మత్ప్రభుని పాదుకల శిరమునఁ దాల్చి సేవించుచుండెను. శ్వేతచ్ఛత్రంబును ధనుర్బాణంబులును గూడ ధరించి లక్ష్మణుఁడు చేది ప్రక్క నిలిచి యుండెను. భరతశత్రుఘ్నులును సుర టీల వీచుచు నుభయపార్శ్వముల నలంకరించు చుండిరి. ఇట్టి మహావైభవముతోఁ బన రారుచు కోటి సూర్యప్రకాశుఁ డై యొప్పుచున్న యారాజచంద్రుని నవరత్నఖచిత సింహాసనముపై నిలిపి వసిష్ఠాదిమహామునులు అభిషేకము నొనర్చిరి.

అవ. ఇట్లు పట్టాభిషేకమును వర్ణించి యామహోత్సవమును ఉపసంహరను చేయుచు రామహృదయము నుపక్రమించుచున్నాఁడు.—

వ. ఇట్లు పట్టాభిషిక్తుం డై శ్రీరామచంద్రుండు హితపురోహితామాత్యసుహృద్విద్వద్బ్రాహ్మణదాసదాసీజనంబులకును నానాదేశాధీశ్వరులకును విభీషణ·సుగ్రీవ జాంబవ తార్క్ష్య నలనీలగజగవయగవాక్షగంధమాదనాదులకును నందిమాగధపాఠకలోకంబునకును దక్కినవారలకందఱకును మనోరథంబులు దీరం దగినరథతురగవారణగోభూహిరణ్యాగ్రహారరత్న దివ్యవస్త్రాభరణ గంధమాల్యాదు లొసంగి సత్కరించి యంతటఁ దనపురోభాగవర్తియుఁ బుణ్యకీర్తియు నిటలతటఘటితాంజలియును గృతకార్యుండును నిరాకాంక్షుండును నిత్యానిత్యవస్తువివేకయుక్తుండును సకలవిద్వైహికాముష్మికభోగవిరక్తుండును శమాదిషట్కసంపత్తియుక్తుండును ముముక్షుతాసమన్వితుండును మహాబుద్ధిమంతుండు నైనహనుమంతుం గనుంగొని కరుణారసంబు పొంగార జనకజాంగనామణి నెమ్మొగంబుఁ జూచి మన నిత్యభక్తుండును ఋదీయజ్ఞానాసక్తుండును బరమభాగవతశిఖామణియు నైన యితనికి ముద్దివ్యతత్త్వ

స్వారూపం ముపదేశింపు మునిన బంగారంబునకుఁ బరిమళంబుగలిగిన తెఱంగున నుప్పొంగి ముందస్మితముఖారవింద యై విశ్వమోహిని యైనసీతామహాదేవి యాంజనేయుని కభిముఖియై యి ట్లనియె. 75

టీ. ఇట్లు = పైనఁజెప్పినవిధముగా, శ్రీరామచంద్రుఁడు, పట్టాభిషిక్తుండై = పట్టాభిషేకము నొనర్చుకొని, హిత...లకున్ -హిత=ఇష్టులకు, పురోహిత = పురోహితులకు, అమాత్య=మంత్రులకు, సుహృత్=స్నేహితులకు (మొట్టమొదటఁ గొంచె మనిష్టముగాఁ దోఁచునట్లున్నను శంకింపక యుత్తరకాలమున శుభముఁ గూర్పఁగల బోధసేయు వారు హితులు; ఇతరులు సుహృత్తులు), విద్వల్=విద్వాంసులకు, బ్రాహ్మణ = బ్రాహ్మణులకు, దాస=సేవకులకు, దాసీజనంబులకున్=దాసీజనులకును, నానాదేశాధీశ్వరులకున్ = సకలదేశముల ప్రభువులకును, విభీషణసుగ్రీవజాంబవత్సుషేణనలనీలగజగవయగవాక్ష గంధమాదనాదులకున్ = విభీషణుఁడు మొదలగు రాక్షసులకును సుగ్రీవుఁడు జాంబవంతుఁడు సుషేణుఁడు నలుఁడు నీలుఁడు గదుఁడు గవయుఁడు గవాక్షుఁడు గంధమాదనుఁడు మొదలగు వానరభల్లూకశ్రేష్ఠులకును, వంది...లకున్ - వంది = స్తుతిపాఠకుల యొక్కయు, మాగధ=రాజవంశావళినిఁ గొనియాడువారియొక్కయు, పాఠక=గాయకులయొక్కయు, సమీకంబులకున్ = సమూహములకును, తక్కినవారలకందఱికున్ = మిగిలిన సకలవిధము లగుజనులకును, మనోరథంబులు దీరన్=కోర్కెలు దీరునట్లు (సమృద్ధిగా), తగి...దులు-తగిన = వారివారియోగ్యతకు నుచితములగు, రథ=రథములు, తురగ=గుఱ్ఱములు, వారణ=ఏనుఁగులు, గో=గోవులు, భూ=భూమి, హిరణ్య=సువర్ణము, అగ్ర హార=అగ్రహారములు, రత్న=నవరత్నములు, దివ్యశ్రేష్ఠములైన, వస్త్ర = వస్త్రములు, ఆభరణ=సొమ్ములు, గంధ=గంధము, మాల్య=పుష్పమాలికలు, ఆదులు=మొదలగువానిని, ఒసఁగి=ఇచ్చి, సత్కరించి=గౌరవించి, అంతటన్ = తర్వాత (వారలనందఱిను స్వస్థానములకుఁ బంపిన పిదప), తనపురోభాగవర్తియున్ = తనయగ్రభాగమున నుండునట్టి వాఁడును, పుణ్యకీర్తియున్ = పవిత్ర మగుకీర్తి గలిగినట్టివాఁడును (ధర్మపరుఁడగుటచే లోకమున మిగులఁ బ్రశంసింపఁబడుచున్నట్టియు), నిటు...లియున్-నిటులతట = ఫాల భాగమున, ఘటిత=కదియింపఁబడిన, అంజలియున్=చేమోడ్పుఁ గలిగినవాఁడును, కృత కార్యుండును=తనకార్యమును సాధించినవాఁడును, నిరాకాంక్షుండును = ఆశయేమియుం లేనివాఁడును (సువర్ణఅగ్రహారాదులలో దేనిని గోరనట్టియు), నిత్యానిత్యవస్తువివేక యుక్తుండును = బ్రహ్మము నిత్యము ప్రపంచ మనిత్యము అను వివేకము గలిగినట్టి వాఁడును, సకల...మును-సకలవిధ = సమస్తవిధములగు, ఐహిక=పూర్వజన్మకర్మమువలనఁ గలిగి అనిత్యమై యిహలోకమున ననుభవింపఁబడుచున్నవియు, ఆముష్మిక భోగ=యజ్ఞాదులవలనఁ బుట్టి స్వర్గాదులయందు ననుభవింపఁ బడుచున్నవియు నగుభోగములయందు

విరక్తుండును = వైరాగ్యముకలవాఁడును, శమా ..డును-శమాది = శమము మొదలగు (శమ, దమ, ఉపరతి, తితిక్ష, శ్రద్ధ, సమాధానము లను), షట్క్ = ఆఱుగుణముల యొక్క, సంపత్తి = సంపదతో, యుతుండును = కూడియున్నవాఁడును, ముము...డును - ముముక్షుతా = మోక్షేచ్ఛచే, సమన్వితుండును = కూడియున్నవాఁడును (సాధనచతుష్టయ సంపత్తిగలవాఁడును), మహోబుద్ధిమంతుండును = అధిక మగు సూక్ష్మ బుద్ధి గలవాఁడును, ఐన హనుమంతుక్ = అయిన యాంజనేయుని, కనుంగొని=చూచి, కరుణారసంబు = దయారసము, పొంగారక్ = అభివృద్ధియగుచుండ, జనకజాంగనా మణిమొగంబుక్ =సీతాదేవిముఖమును, చూచి, మనకుక్, నిత్యభక్తుండును = ఎప్పుడును మిగులభక్తితో సేవయొనర్చువాఁడును, మదీ...ను - మదీయ = నాదగు (నాసంబంధమైన), జ్ఞాన = యథార్థజ్ఞానమునందు (నాస్వరూపమును యథార్థముగాఁ దెలిసికొనుటయందు), ఆసక్తుండును=ఇచ్ఛ గలవాఁడును, పర...యుక్-పరమ = శ్రేష్ఠులగు, భాగవత=భగవద్భక్తులలో, శిఖామణియుక్ = శిరోరత్నమువంటివాఁడును ఐనయితనికిక్ = అగు నీహనుమంతునికి, మద్ది...పంబుక్-మత్ = నాయొక్క, దివ్య=శ్రేష్ఠమగు (లేక, లోకోత్తరమైన), తత్త్వస్వరూపంబుక్ = యథార్థస్వరూపమును (బ్రహ్మస్వరూపమును), ఉపదేశింపుమనినక్ = ఉపదేశింపవలయునని చెప్పఁగానె, బంగారంబునకుక్ =సువర్ణమునకు, పరిమళంబు = సువాసన, కలిగిన తెఱఁగునక్ = కలిగినవిధంబున, ఉప్పొంగి = సంతోషించి, మంద...దయై-మందస్మిత = చిఱునగవుతోఁ గూడిన, ముఖారవిందయై= ముఖపద్మము కలదియై (సర్వసాక్షి, సర్వవ్యాపకుఁడై, "జీవునికంటె నభిన్నుఁడైయున్న బ్రహ్మమును దెలిసికొనుట కింతప్రయత్నము కావలయునా" అను నభిప్రాయముచే సీతాదేవి నవ్వె నని తెలిసికొనవలయును), విశ్వ = సకలప్రపంచమును, మోహినియై = మోహింపఁజేయునది యైన (మాయాస్వరూపిణి యైన) సీతామహాదేవి, ఆంజనేయునికిక్, అభిముఖియై = ఎదురై, ఇట్లనియెక్ = ఈక్రింద రాఁబోవు విధముగా నుపదేశించెను.

శ్రీ. రామభద్రుఁడు పట్టాభిషేకోత్సవము పైన వర్ణించినవిధముగా మహావైభవముతో ముగియఁగానే హితపురోహితమంత్రిమిత్రదాసదాసీజనులకును అభిషేకోత్సవమును జూడవచ్చిన రాజులకును విభీషణాదిరాక్షసులకును సుగ్రీవాదివానరులకును జాంబవదాదిభల్లూకవరులకును వందిమాగధాదులకును మఱియు సకలవిధము లగు వారికిని, వారివారిమనస్సులు తృప్తిఁ జెందునట్లు రథగజతురగసువర్ణాగ్రహారాదిబహువిధ బహుమానముల నొసంగి వీడ్కొల్పెను. వానుమంతుఁడు మాత్రము నిత్యానిత్యవస్తువివేకము వైరాగ్యము శమాదిషట్కసంపత్తి మోక్షేచ్ఛ యనుజ్ఞానసాధనములచేఁ బ్రకాశించుచు రామునియొక్క యథార్థస్వరూపము దెలిసికొనఁ గోరుచు నుండువాఁ డగుటచేత

సమ్మహోత్సాహుడిచ్చు బహుమానములను నపేక్షింపక ఫలభాగంబునఁజేమోడ్పుఁగదియించి యెదుట నిలిచియుండెను. ఇట్లు తన కంతటి మహాకార్యమును సాధించియు నేమియుఁ గోరకున్న సత్త్వభావుఁడగు హనుమంతుని మహాబుద్ధిమంతుని నవలోకించి యాతని మనోరథము నూహించి దయారసము మతిలయు నుబ్బొంగ సీతాదేవితో నిట్లనియె. "దేవీ! ఈతఁడు పునరెడల మిగుల భక్తికలవాఁడు. పరమభాగవతులలో శిరోరత్నమం బోలువాఁడు. నాయథార్థస్వరూపము సెఱుంగఁ దలంచుచున్నాఁడు. కావున నీతనికి లోకోత్తరమగు నాయథార్థస్వరూపము సెఱిఁగింపుము" అని యిట్లు రామచంద్రుఁ డాజ్ఞాపింపఁగానే జగన్మోహిని యగు నాసీతాదేవియు బంగారమునకు సుగంధముఁ గలిగి నట్లు సంతసించి యీయాంజనేయుని కెదురై ముఖకమలంబున చిఱునగవు తళుకొత్త నిట్లని యంపడేలింప నారంభించెను.

సీత హనుమంతునకుఁ దారకయోగంబు బోధించుట

ము. సుమతీ! రాముఁడు నిర్వికారము సదా శుద్ధంబు బుద్ధం బచిం
త్య మవాచ్యం బతులం బతీంద్రియము సత్తామాత్రముక్ స్వప్రకా
శము నిర్ద్వంద్వము నిర్వికల్ప మజముక్ సత్సంవిదానందరూ
ప మమూర్తం బజరంబు కేవలపరబ్రహ్మంబు చింతింపఁగన్. 76

టీ. సుమతీ = ఓ సూక్ష్మబుద్ధిగల హనుమంతుఁడా!, చింతింపఁగన్ = బాగుగ విచారించినయెడల, రాముఁడు, నిర్వికారము = షడ్వికారములు లేనట్టియుఁ, సదా = ఎల్ల ప్పుడు, శుద్ధంబు=దేనితోను సంబంధము లేక స్వచ్ఛమై యుండునట్టియు, బుద్ధంబు = జ్ఞానస్వరూపమైనదియు, అచింత్యము = మనసుచే తలంపరానిదియు, అవాచ్యంబు = నోటిచే పచింపరానిదియుఁ, అతులంబు=తనతో సమానమగు మఱియొకవస్తువు లేనిదియు (లోకోత్తర మైనదియు), అతీంద్రియము = ఇంద్రియములకు గోచరము కానిదియుఁ, సత్తామాత్రముక్ = సర్వకాలములందును సర్వదేశములందును సర్వవస్తువులయందును ఒక్కటే విధముగ నుండుటయే స్వరూపముగాఁ గలదియుఁ (నిత్యమైనదియును), స్వప్రకాశము = పరునిసహాయము లేక స్వతంత్రమై ప్రకాశించునదియు (అనఁగాఁ దెలిసికొనఁబడునదియు, పరబ్రహ్మమును దెలిసికొనువాఁడు మఱియొకఁడు లేఁడని భావము), నిర్ద్వంద్వము = సుఖదుఃఖములు శీతోష్ణములు మొదలగుద్వంద్వములు (ఒకటి విడచిన మఱియొకటి పురుషుని నాశ్రయించియే యుండుస్వభావము గలగుణములు) లేనిదియుఁ, (వానిచే బాధింపఁబడనిదియు) నిర్వికల్పము = సంకల్ప వికల్పములు లేనిది యును, అజముక్ =ఉత్పత్తిలేనిదియు,సత్సం...పము-సత్ = సత్యము, సంవిత్ =జ్ఞానము, ఆనంద= ఆనందము, రూపము = స్వరూపముగాఁ గలదియుఁ, అమూర్తంబు = ఇంద్రియము

లకు గోచర మగునాకారము లేనిదియు, అజకంబు=ముదిమి లేనిదియునగు, కేవల...బు-కేవల=అద్వితీయమైన (తనకంటె నన్య మగు వస్తువు లేని), పరబ్రహ్మంబు = పరబ్రహ్మ స్వరూపుఁడే.

తా. ఆంజనేయా! రాముని సామాన్యమనుష్యునిగా భావింపుచున్నా వేమో ఆమునుని యథార్థస్వరూపమును దెల్పెద వినుము. ఉంకుట పుట్టుట అభివృద్ధి యగుట పరిణామముఁ జెందుట క్షీణించుట నశించుట యనురూపములతో ప్రత్యక్షములైయున్న వికారములతో సంబంధముఁ జెందనిదనియు, నిర్మలమైయుండునదనియు, జ్ఞానగమ్యమనియు, లేక, వివేకు లగుమహాత్ముల కెఱుంగవచ్చునని యనియు, 'ఇది యిట్టిది' యూహింపరానిదనియు, వాక్కుల కగోచర మైనదనియు, దృష్టాంతములఁ జేసి నిరూపింప సశక్యమైనదనియు, ఇంద్రియములకు గోచరముకానిదనియు, ఊనికియే స్వరూపముగా గలదనియు, పరులచే నెఱుంగఁబడుఁ దన్ను తానే యెఱుంగునది (అనఁగా: తనంతఁదానే ప్రకాశించునది) యనియు, సుఖదుఃఖాదిద్వంద్వములతోఁ గాని లేక భేదవాదు లొనర్చు నానావిధములగు వికల్పములతోఁగాని (అనఁగా: "చైతన్యరూపునియాత్మ జీవబ్రహ్మభేదముకలదు; జ్ఞాన మాత్మకు గుణమేకాని స్వరూపముకాదు." అను మొదలగు విరుద్ధకల్పనలతోఁగాని) పుట్టుక ముదిమి మొదలగువానితోఁగాని సంబంధములేనిదనియును, సత్యజ్ఞానానందరూపమైనదనియు, వేదము లేపరబ్రహ్మమునుగూర్చి యుద్ఘోషించుచున్నవో అట్టిబ్రహ్మమే యీరాముఁడని తెలిసికొనుము.

అవ. ఇట్లీరాముఁడు నిర్వికారుఁడగునేని యీతనివలనఁ బ్రపంచము పుట్టుననుట సంభవింపదుకదా. అట్లైన రాముని (పరబ్రహ్మమును) జగత్కర్తనుగాఁ జెప్పు శ్రుతులప్రమాణములు కావచ్చును. శ్రుతి యప్రమాణ మగుట సమ్మతముగాదు కదాయని సమాధానము చెప్పుచున్నాఁడు.—

క. అవికారుఁడయ్యుఁ గనకము వివిధాభరణంబులైనవిధమున నితఁడే
దివియై భువియై రవియై, కవియై సర్వాత్ముఁడై ప్రకాశించుఁదగన్.

టీ. అవికారుఁడయ్యుక = స్వయముగ నెట్టిమార్పును జెందనివాఁడయ్యును, కనకము = సువర్ణము, వివిధాభరణములైనవిధమునక = అనేక విధము లగు నాభరణము లైనట్లు, ఇతఁడే = ఈపరబ్రహ్మ మగురాముఁడే, దివియై = ఆకాశరూపుఁడై, భువియై = భూస్వరూపుఁడై, రవియై = సూర్యస్వరూపుఁడై, కవియై=బ్రహ్మస్వరూపియైన చంద్రుఁడై (లేక, శుక్రగ్రహస్వరూపుఁడై), సర్వాత్ముఁడై = సర్వప్రపంచరూపుఁడై, తగక = ఒప్పునట్లుగా, ప్రకాశించుక = ప్రకాశించుచున్నాఁడు.

తా. పరబ్రహ్మము నిర్వికారుఁడని చెప్పుట కాక్షేపమేమియుఁలేదు. ప్రపంచమాబ్రహ్మమునకంటె వేఱుగునేని యప్పుడు ఆప్రపంచముయొక్క యుత్పత్తివలనఁగాని,

వినాశమువలనఁ గాని అపరబ్రహ్మమునకు వికారములు కలుగు నని చెప్పవచ్చుఁ గాని ప్రకృతవిషయముమాత్ర మట్టిదికాదు. ప్రపంచమునకును పరబ్రహ్మమునకును భేదము కొంచె మైనను లేదు. ఎంత విచారించి చూచినను ఈప్రపంచమున నామరూపములకంటె నితర మగుపదార్థ మేదియుంను గానవచ్చుట లేదుగదా! కావున, సువర్ణముచేఁ జేయఁ బడిన భూషణములు ఎన్నిరూపభేదములు కలవి యైనను వానికిఁ గారణమగుసువర్ణమున కంటె వేఱుకానట్లు ఈప్రపంచము ఎన్ని నామరూపభేదములు కలదియైనను కారణభూత మగు పరబ్రహ్మమునకంటె వేఱిగునది కానేరదు. ఆభూషణములయందలి వికారములవలన సువర్ణమున కేమియు వికారముఁ గలుగనట్లు ప్రపంచమునందలి వికారములవలనఁగూడ నాపరబ్రహ్మమునకు వికారములు గలుగనేరవు. కావున నోయాంజనేయా! మనకెన్ని భేదములతోఁ గానవచ్చుచున్నను పృథ్వి ఆకాశము మొదలగు భూతములుగాని, సూర్యచంద్రాదిగ్రహములు గాని, జంగమస్థావరములు గాని యీరామునికంటె బ్రహ్మము వేఱు కా దని తెలిసికొనుము!

అవ. ఇట్లు చెప్పినచో 'పరమాత్మ కర్త' అని చెప్పుశ్రుతులకేకాదు. 'పరబ్రహ్మమునందు సత్త్వరజస్తమోగుణరూప మగు నొకశక్తి గలదు. ఆశక్తి ప్రపంచమును బుట్టించును.' అని చెప్పుశ్రుతులకుఁ గూడ నప్రామాణ్యము వచ్చును, అనిన సమాధానమును జెప్పుచున్నాఁడు.—

క. త్రిగుణాత్మికయై యనిశము,జగములఁబుట్టింపఁ బెంపసమయింపంగాఁ
దగుమూలప్రకృతియు నే, నగుదుఁజుమీ సత్యముగమహాగుణశాలీ.

టీ. మహాగుణశాలీ = సద్గుణవంతుఁడ వగు నోయాంజనేయా! త్రిగుణాత్మికయై= సత్త్వరజస్తమోగుణములే స్వరూపముగాఁ గలిగి, అనిశముక్ = ఎల్లప్పుడును, జగములక్ = లోకములను, పుట్టింపక్, పెంపక్, సమయింపఁగాక్ = నశింపఁజేయుటకును, (అనఁగా: సృష్టిస్థితిసంహారములఁ జేయుటకు), తగు...ప్రకృతియ-తగు = సామర్థ్యము గల, మూలప్రపకృతి = మూలప్రకృతియే (మాయశక్తియే), సత్యముగక్ =నిజముగా, నే నగుదుఁజుమీ = నేను అయి యున్నానను సుమా!

తా. మూలప్రకృతి యనుశక్తి పరబ్రహ్మమునందు కల దనియు ఆశక్తియే ప్రపంచమును సృజించుచు సంహరించుచు నున్న దనియు వేదములు చెప్పుచున్నవనుట సత్యము. మూలప్రకృతి యనినను, అవిద్య యనినను, అజ్ఞాన మనినను, మాయ యనిన నొక్కటియే. ఆశక్తిని నేనే యని తెలిసికొనుము. వేద మిట్లు చెప్పినను పరబ్రహ్మమునకు మాత్రము వికారము కలుగ నక్కఱలేదు. యథార్థస్థితిలో నీమూలప్రకృతి కూడ నాబ్రహ్మమునకంటె వేఱుకానేరదు. వేఱైయుండినచో కాని యాయనకు వికారమును గలిగింపనేరదుగదా, ఆపరబ్రహ్మ మొక్కఁడే సత్తాస్వరూపుఁ డగుటచేతను (ఉనికియే

స్వరూపముగాఁ గలవాఁ డగుటచేతను) మఱియొకసత్త (ఈనికి) యగ్నిదనిన రెండుసత్త లకుఁ గల భేదమును నిరూపించుటకు వీలులేకపోవుట చేతను పరబ్రహ్మమునకంటె నితర మగుపదార్థముఁడుటకే వీలులేదు.

మఱియుఁ ఉత్పత్తి వినాశము అనుపదములయర్థమునుగూర్చి విచారణీయాం శము కొంత గలదు. ఎట్లనిన: ఉత్పత్తి యనఁగా నింతకుఁ బూర్వము లేనిపదార్థము క్రొత్తగా పుట్టుటయా? లేక అంతర్ధానమైయుండునది ప్రకాశించుటయా? క్రొత్తగాఁ బుట్టుట యుత్పత్తి శబ్దార్థమనిన నది యుక్తియుక్తము కానేరదు. అభావమునుండి భావ ముత్పత్తి యగుననుట ప్రత్యక్షవిరుద్ధముగదా! కావున నీవిషయమున నవశ్యముగ రెండవ పక్షమునే యంగీకరింపవలయును. (అనఁగా: ఏదియో యొకకారణమునఁ గొంతకాలము నుండియుఁ బ్రకాశింపకున్న పదార్థము ప్రకాశించుటయే యుత్పత్తి శబ్దార్థమనఁబడ యును.) ఈయుక్తి ననుసరించియే విచారించిన, అంతర్ధానమునుఁ బొందుటయే వినాశ శబ్దార్థ మని చెప్పవలసివచ్చును. కొంతకాల మవిచ్ఛిన్నముగఁ బ్రకాశించుచుండుటయే స్థితశబ్దమునకుఁ గూడ నర్థ మని యేర్పడును.

ఇప్పు డాలోచించి చూడుము. మూల ప్రకృతిచే ప్రపంచము పుట్టింపఁబడును. (అనఁగా: మూలప్రకృతిచే ప్రపంచముతోఁచునట్లు చేయఁబడును.) అని యర్థ మేర్ప డును. మూలప్రకృతి యనినను అజ్ఞానమనినను ఒక్కటియే యని యిదివఱకే చెప్పి యున్నాను. కావున "మూలప్రకృతి ప్రపంచమును సృష్టించును." అనిన "అజ్ఞానముచే ప్రపంచ మున్నట్లు తోఁచును" అనియే యర్థము. అజ్ఞానులకుఁ గూడ ప్రారబ్ధనశమునఁ గొంతకాలమువఱకు (అనఁగా: బ్రళయమగునంతవఱకు) ఇహపరలోకరూప మగుప్రపం చము తోఁచుచు మఱికొంతకాలము (అనఁగా: వారివారికర్మలు ఫలముల నిచ్చుట కభి ముఖము లగునంతవఱకు) దోఁపము. కావున ప్రపంచాంతర్ధానరూపమగు వినాశముగూడ మూలప్రకృతిచేతనే చేయఁబడుచున్న దని శ్రుతులు చెప్పుచున్నవి. ఈప్రపంచ మంతయు నజ్ఞానకల్పిత మే యని యెఱిగినవారలగుటచేత, వారి కది బ్రహ్మాభిన్నముగా నెప్పటికిని తోఁపదు. కావున నెట్లు చూచినను పరబ్రహ్మమునకు వికారములు కలుగ నక్కఱలేదని తెలిసికొనుము. ఆమూలప్రకృతియు నేనే యని నిశ్చయించుకొనుము.

అవ. ఇట్లు చెప్పినను పరబ్రహ్మము కర్త యగుటకు వీలులేకపోవుటచే శ్రుతికి విరోధము వచ్చియే తీరును. సృష్టి యనఁగా నుత్పత్తియైనను, వికాస మైనను, దాని కొక కర్త యవశ్య ముండితీరవలయును గదా. అజ్ఞానమే దానికి కర్త యనిన పరబ్రహ్మము జగత్కారణమని చెప్పు శ్రుతులకు విరోధము వచ్చును. కావున మూలప్రకృతి పరబ్రహ్మ మునకంటె వే ఱనియుఁ, ఆపరబ్రహ్మము దానిమూలమున ప్రపంచమును సృజించు చున్నాఁడనియుఁ, ఇట్టివాఁ డగుటచే నాబ్రహ్మము సవికారమే యగునియుఁ, కర్తయనియుఁ

జెప్పితీరవలయును. పరబ్రహ్మమునకుఁ గలశక్తియే ప్రకృతి యని శ్రుతులు చెప్పు చున్నవిగదా! అనిన సమాధానముఁ జెప్పుచున్నాఁడు:—

క. అమలుఁ డగునితనిసాన్ని
ధ్యమువలన సృజింతు జగ మతంద్రితనై యి
ట్లమర జడులచేఁ దత్సృ
ష్టము కల్పింపఁబడు నీయసంగునియందున్. 79

టీ. అమలుఁడు=నిత్యసిద్ధుఁడు (నిర్వికారుఁడు), అగునితనిసాన్నిధ్యమువలనఁ = అయినయాపరబ్రహ్ముయొక్క సామీప్యమువలన (అనఁగాఁ ఈశ్వరాముఁడు నాసమీప మున నుండుటచేత), అతంద్రితనై = ఏమఱుపాటులేనిదానినై, జగము = లోకము, సృజింతుఁ=సృష్టిచేయుఁచున్నాను, ఇట్లమరఁ = ఈవిధముగా నుండఁగా, జడులచేఁ = అజ్ఞానులచేత, తత్సృష్టము=నాచేఁజేయఁబడిన సృష్టి, ఈయసంగునియందుఁ = నిర్వికారుఁ డగు (లేక, దేనితోఁ సంబంధము లేని) యీరామునియందు, కల్పింపఁబడుఁ = ఆరోపింపఁబడును.

తా. ఇట్లాత్మ నిర్వికారుఁడైనను శ్రుతులయందుఁ గొన్నిచోట్ల నాయనయే జగత్కర్త యని చెప్పఁబడియున్నది. మూలప్రకృతికిని ఆబ్రహ్మమునకును భేదము లేదని యిదివఱకే నిరూపించియున్నాను. పారమార్థికస్థితి యిదియే యైనను, వేదము జనుల క్రమక్రమముగ నుద్ధరించుతలంపుచే నారంభమున నిట్లు చెప్పుచున్నది. తిమిరరోగము గలవాఁ డొకచంద్రబింబమును రెండుగాను మూఁడుగాను చూచినట్లు లోకులును తమభ్రాంతివలనఁ బరబ్రహ్మమునందు భేద మున్నట్లు తలంచుచున్నారు. వేదముకూడ తత్త్వస్వరూపము వానికి సుఖముగ గోచర మగుటకై మొట్ట మొదట వా రవలం బించియున్న భేదమునే యాధారము చేసికొని యుపదేశించుచుఁ గ్రమక్రమముగ యుక్తులచే దానిని నిరాకరించి పరమార్థతత్త్వమును మనసున నాటింపఁ బ్రయత్నించు చున్నది. ఇంతియేకాని ఆశ్రుతికి భేదమును జెప్పుటయందుఁ దాత్పర్యము లేదు. ఒకని కొకగొప్పవిషయము బోధింపవలయు ననిన మొట్టమొదట వారికిఁ గలజ్ఞానమును తలం పులను గమనించి వానికిఁ దగినట్లు బోధ యొనర్చుఁ గ్రమక్రమముగఁ జిత్తమును బరి శుద్ధముఁ జేసియే కదా యావిషయము నుపదేశింపవలయును! ఇట్లు చేయక యొక్క మా ఱిట్టివిషయముల నుపదేశించిన వారిమనసు (శిష్యులమనసు) దానిని, సంపూర్ణముగ గ్రహింపలేక, నాకు సర్వముఁ దెలిసె నని యభిమానించుచు ముందున్నస్థితియందు నిలువనొల్లక యుభయభ్రష్టమై చెడిపోవు ననుటయు ప్రత్యక్షసిద్ధమే కదా! కావున మూలప్రకృతి పరబ్రహ్మమునకంటె వే ఱనియు, అది పరబ్రహ్మశక్తి యనియుఁ, ఆశక్తి

మూలమనసే పరబ్రహ్మము సృజించుచున్నాఁడనియుఁ జెప్పుటవలన దోష మేమియుఁను లేదు.

యథార్థస్థితిలో నిట్లు చెప్పినను పరబ్రహ్మమాత్రము సవికారుఁడు కానక్కఱ లేదు. ఏల యనిన; లోకమునందు కర్తృత్వము రెండు తెఱఁగులై యున్నది. కొందఱు స్వయముగఁ గొన్నిసాధనములఁ గైకొని కార్యముల సాధించుచున్నారు. మఱికొందఱు తా మేమియుఁ జేయకయే పరులచే సర్వకార్యములఁ జేయించుచున్నారు. ఈరెండు తెఱఁగులవారిని కూడ లోకమునఁ గర్తలనియే చెప్పుచున్నారు. ఇందు మొదటిది సాధనసాధ్యకర్తృత్వము (సాధనములఁ గైకొనియే కార్యముల సాధించుట వలనఁ గలుగు కర్తృత్వము), రెండవది సాన్నిధ్యమాత్రసాధ్యకర్తృత్వము (స్వయముగ సాధనములఁ గైకొన కున్నను తనసామీప్యమువలనఁ బరులచేఁ గార్యముల సాధింపఁజేయుటవలనఁ గలుగుకర్తృత్వము) ఈరెండవకర్తృత్వము పరబ్రహ్మమునకుఁ గలదు. ఆమనయుఁ దనకంటె వేఱుగా నున్నప్రకృతిచేఁ బ్రపంచసృష్టినిఁ జేయించుచుండ వచ్చును గదా!

ఈప్రకృతి పరబ్రహ్మమునకు శక్తియే యైననుగూడ నీకర్తృత్వమునకు భంగము రాదు. పురుషునికంటె వానియం దున్నశక్తి వే ఱనుటలో సంశయ మేమియును లేదు. శక్తికిని శక్తిగలవానికిని సమవాయసంబంధము (అనఁగా: నిత్యసంబంధము) కలదని తార్కికు లందురు గాని అది వేదాంతులకు సమ్మతము కాదు గదా! యథార్థస్థితిలో పదార్థములు రెండైనప్పుడు అవి యొక్కటిగానే యున్నట్లు భ్రాంతివలనఁదోఁపవచ్చునేకాని అట్టినిత్యసంబంధము కూడ నొకటి కల దనుట యుక్తిశూన్యముకదా! ఇట్లు సర్వమును విమర్శించిన భ్రాంతిసిద్ధ మగుభేదము నాశ్రయించి పరబ్రహ్మమునందు కర్తృత్వ మారోపింపఁబడుచున్నను ఆపరబ్రహ్మమునకు మాత్రము వికారములు కలుఁగ నక్కఱలేదు.

ఈతత్త్వము నెఱుంగలేక యజ్ఞానులగువారు నాచేఁ (మూలప్రకృతిచేఁ) జేయఁబడుచున్న సకలకార్యములను నిర్వికారుఁడగునాపరబ్రహ్మమునం దారోపించుచున్నారు. అమ్మహాత్మునకు దేనితోను సంబంధము లేకుండినను, ఆకాశమువలె సర్వవ్యాపకుఁడై యుండుటచేత నాప్రకృతియందుఁగూడ వ్యాపించియే యున్నాఁడు. కావున నట్లు కల్పించుచున్నారు. మాయ ఆబ్రహ్మమున కుపాధి యనియు, పరబ్రహ్మము తన యందుండుటచే నామాయయే సర్వమును సృజించుచున్న దనియు, బ్రహ్మమునకు నీసృష్టితో నేమియు నంబంధము లేదనియుఁ దెలిసికొన లేకున్నారు. కావుననే యీయనకుఁ గల సాన్నిధ్యమాత్రసాధ్యకర్తృత్వమును, సాధనసాధ్యకర్తృత్వమునుగా భావించి పరబ్రహ్మమునకూడ సవికారమే యనుచున్నారు. "బ్రహ్మమునకు సాన్నిధ్యమాత్ర సాధ్య

కర్తృత్వము గలదని చెప్పినను, ఆయన నిర్వికారుఁడగుటకు వీలులేదు, పరులచేఁ గార్యములఁ జేయింపవలయుఁ నన్నను, గర్తయగువాఁగికి సంకల్పము మొదలగునవి యుండి యే తీరవలయునను గదా!" అనుటయుఁ యుక్తియుక్తము గాదు. అయస్కాంతశిల యినుమును నాకర్షించుచున్నది కదా! ఆశిలకు సంకల్పను గల దనుట శవకాశము గలదా? కావున సాన్నిధ్యమాత్రసాధ్యకర్తృత్వము గలవాఁడు సంకల్పము మొదలగు వికారములు కలిగియుండవలయు ననుట నియమము గాదు. కావున నీవేదాంతసిద్ధాంతమే శ్రుతికిఁ గూడ విరుద్ధము కాదని తెలిసికొనవలయును.

అవ. పైనిరూపించినవిషయమును అనుభవసిద్ధముగ నిరూపించి చూపుచున్నాఁడు.-

వ. అది యెట్లనిన నాకర్ణింపు మయోధ్యానగరంబున నతినిర్మలం బయిన రఘువంశంబునం దితనిజన్మంబును విశ్వామిత్రసహాయత్వంబును దన్మఖరక్షణంబు నహాల్యాశాపశమనంబును హరధనుర్భంగంబును మత్స్యాదిగ్రహణంబును పరశురామపరాక్రమభంజనంబును బుర ప్రవేశంబును దండకారణ్యగమనంబును విరాధవధంబును శూర్ప ణఖాకర్ణనాసికాచ్ఛేదనంబును ఖరదూషణత్రిశిరః ప్రముఖ రాక్షస ఖండనంబును మాయామారీచహరణంబును మాయాసీతాపహర ణంబును జటాయుకబంధమోక్షలాభంబును శబరీపూజనంబును సుగ్రీవసమాగమంబును వాలినధంబును సీతాన్వేషణంబును సముద్ర సేతుబంధనంబును లంకానిరోధంబును భీమసంగ్రామంబున భ్రాతృ పుత్రపౌత్రబాంధవహితజనాదిసహితంబుగా రావణహరణంబును విభీషణరాజ్యప్రదానంబును బుష్పకారోహణంబును మత్స్యమేతం బుగా సాకేతపురగమనంబును రాజ్యాభిషేకంబును మొదలుగాఁ గలకార్యంబు లన్నియు నాచేత నాచరితంబు లయ్యి సట్లగుచుండ నిర్వికారుం డఖిలాత్మకుం డైసయీరామునియం దజ్ఞానులచే నారోపింపఁ బడుఁ గావున. 90

టీ. అది యెట్లనినన్ = అయారోపణ యెట్లనఁగా, ఆకర్ణింపుము = వినుము, అయోధ్యానగరంబునన్ = అయోధ్యాపట్టణమునందు, అతినిర్మలంబైన = మిగులపరి శుద్ధ మగు, రఘువంశంబునందున్ = రఘుమహారాజుయొక్క వంశమునందు, ఇతని జన్మంబు = ఈరాముఁడు పుట్టుటయుం, విశ్వామిత్రసహాయత్వంబును = విశ్వామిత్రునికి సహాయుండగుటయు, తన్మ...బును - తత్ = ఆవిశ్వామిత్రమహాముని యొక్క, మఖ= యజ్ఞమును, రక్షణంబును = రక్షించుటయు, అహా...బును-అహల్యా = అహల్య యొక్క, శాపశమనంబును = శాపమును బోఁగొట్టుటయు, హరధనుర్భంగంబును=

శివునివిల్లు విఱిచుటయు, మత్పా...బును-మత్ = నాయొక్క, పాణిగ్రహణంబును = వివాహంబును (అనఁగాఁ నన్ను వివాహముఁ జేసికొనుటయు), పర...బును - పరశురామ=పరశురాముని యొక్క, పరాక్రమ=శౌర్యమును (లేక, బలమును), భంజనంబును =అడంచుటయు, పురప్రవేశంబును=మరల అయోధ్యాపట్టణమునకు వచ్చుటయు, దండకారణ్యగమనంబును = దండకారణ్యమునకుఁ బోవుటయు, విరాధవధంబును = విరాధుఁడనురక్కసుని సంహరించుటయు, శూర్ప...బును - శూర్పణఖా = రావణాసురుని చెల్లియగు శూర్పణఖయొక్క, కర్ణ = చెవులను, నాసికా = ముక్కును, ఛేదనంబును= గోయుటయు, ఖర ..బును-ఖర=ఖరుఁడు, దూషణ=దూషణుఁడు, త్రిశిర=త్రిశిరుఁడు, ప్రముఖ=మొదలుగాఁగల, రాక్షస=రాక్షసులయొక్క ఖండనంబును=ఖండించుటయును, మాయా మారీచ హరణంబును=మాయలేడియై వచ్చినమారీచుని సంహరించుటయు, మాయాసీతాపహరణంబును=రావణుఁడు మాయా సీత నెత్తికొని పోవుటయు (రావణుఁడు మాయాసీతను గొనిపోయె ననుట యధ్యాత్మరామాయణ సంప్రదాయము. వాల్మీకిరామాయణమున నీవిషయము ప్రత్యేకముగ ఖండింపఁబడియుండకపోవుటచేత నామునికికూడ నిదియే యభిప్రాయమని తోఁచుచున్నది ఒకవిషయము సామాన్యముగా నొకచోటఁ జెప్పఁబడినప్పుడు మఱియెచ్చట నైనను దానిని గూర్చిన విశేషమున్న యెడల గ్రహింపవచ్చు ననుట సుప్రసిద్ధము.), జటా ..ను-జటాయు=గృధ్రరాజగు జటాయువునకును, కబంధ = కబంధుఁడగు రాక్షసునకును, మోక్షలాభంబును=మోక్షము నిచ్చుటయు, శబ ..బును-శబరీ=శబరి యనుబోయవనిత, పూజనంబును : పూజించుటయు (లేక, శబరి ననుగ్రహించుటయు), సుగ్రీ...బును-సుగ్రీవ=సుగ్రీవునితో, సమాగమంబును=స్నేహముఁ జేయుటయు, వాలివధంబును=వాలినిసంహరించుటయు, సీతాన్వేషణంబును-సీతా=సీతయొక్క (ను), అన్వేషణంబును=వెదకుటయు (లేక, వెదకించుటయు), సముద్రసేతుబంధనమును = సముద్రమునసేతువుం గట్టుటయుం, లంకానిరోధంబును=లంకను ముట్టడించుటయుం, భీమ...బునన్-భీమ=భయంకరమైన, సంగ్రామంబునన్=యుద్ధమునందు, భ్రాతృ ..గాన్-భ్రాతృ = తమ్ములు, పుత్ర=కుమారులు, పౌత్ర=మనుమలు, బాంధవ=బంధువులు, హితజన=ఇష్టజనులు, ఆది=మొదలగువారితో, సహితంబుగాన్=కూడునట్లుగా, రావణహరణంబును=రావణునిసంహరించుటయు, విభీషణరాజ్యప్రదానంబును = విభీషణునికి లంకారాజ్యమొసంగుటయు, పుష్పకారోహణంబును = పుష్పకవిమానము నెక్కుటయు, మత్సమేతంబుగాన్ = నాతోఁ గూడి, సాకేతపురగమనంబును = అయోధ్యా పట్టణమునకు వచ్చుటయు, రాజ్యాభిషేకంబును= పట్టాభిషేకముఁ జేసికొనుటయం మొదలుగాఁ గలకార్యంబు లన్నియంన్, నాచేత నాచరితంబులయ్యెన్ = నాచే నాచరింపఁబడినవి. అట్లగుచుండన్ = ఇట్లీకార్యముల

సన్నిటిని నేనే చేసియున్నను, నిర్వికారుండు = ఏవికారములును లేనివాఁడును, అఖిలాత్మ కుండు = సకలప్రపంచరూపుఁడును, ఐన, ఈరామునియందుఁ, అజ్ఞానులచేతఁ, ఆరో పింపఁబడుఁగావువఁ = ఆరోపణ చేయఁబడుచున్నది గాన (అనఁగాఁ ఈకార్యముల నన్నిటిని రాముఁడే చేసె నని జ్ఞానశూన్యు లగువారు తలంచుచున్నారు గావున ననుట.)

తా. నేను (మూలప్రకృతి) చేయుకార్యముల నీరామునియందు (పరబ్రహ్మము నందు) నారోపించువిధమును వివరించెదను వినుము. ఈరామునకు పుట్టుకగాని, కామ క్రోధాదులతో సంబంధము గాని లేదు. శత్రువులుగాని, మిత్రులుగాని లేరు. హర్ష శోకములులేవు. ఈవికారములన్నియు నాచే (జ్ఞానముచేఁ) గల్పింపఁబడినవి. ఇట్లున్నను అజ్ఞానులగువారు ఈరాముఁడే రఘువంశమున జనించి, విశ్వామిత్రునకుఁదోడ్పడి యమ్మ హాత్మునియజ్ఞమును గొనసాగించి, అహల్యాశాపమును దీర్చి, శివుని విల్లువిఱిచి, నన్ను బెండ్లి యాడెననియు, పరశురాముని భంగపఱిచి యయోధ్యకుఁజేరి యచ్చట కొంతకాలముండి లక్ష్మణునితోను నాతోను గూడి దండకారణ్యమును ప్రవేశించెననియుఁ జెప్పుచున్నారు. అచ్చట విరాధుఁడు మొదలగురాక్షసుల నసేకుల సంహరించి, మునుల కభయ మిచ్చి, మాయచే బంగరులేడియై వచ్చినమారీచుని సంహరించె ననియు, మరలి యాశ్రమమునకు వచ్చునప్పటికి, మాయామయమగు రూపముతోనున్న నన్ను రావణుఁడు గొనిపోవఁగా నాకై బహువిధముల విలపించెననియు, నన్ను వెదకుచు నరణ్యములఁ దిరిగి తిరిగి జటాయు కబంధులకు మోక్ష మిచ్చి, శబరిచే పూజలఁగొని, వారు చెప్పినచొప్పున సుగ్రీవునితో మైత్రిఁ జేసె ననియు భావించుచున్నారు. సుగ్రీవునకుఁ బ్రియంబుగా వాలిని ద్రుంచి, వానరరాజ్యమును సంపాదించి యిచ్చి వానిసహాయముచే నన్ను వెదకించి తెలిసికొని లంకాపురమును నిరోధించి రావణుని సంహరించి, యారాక్షసరాజ్యమును విభీషణున కిచ్చెననియు, పుష్పకారూఢుఁడై నాతోఁగూడి యయోధ్యకువచ్చి పట్టాభిషిక్తుఁడయ్యె ననియుఁ దలంచుచున్నారు. ఈకార్యముల నన్నిటిని నే నాచరించితినిగాని రాముఁ డాచరింపలేదు. ఇట్లైనను భ్రాంతివలన నజ్ఞానులగువారు నిర్వికారుఁడై సర్వమయుఁడై యున్న యీరాముని యందే వీనిన్నెల్ల నారోపించుచున్నారు. పైన నిరూపింపఁబడి యున్నట్లు ఈతనిసాన్నిధ్యమువలన నే నీకార్యములన్నెల్ల నాచరించుచుండుట నెఱుంగ లేక యిట్లు భ్రాంతి నొందుచున్నారు. కావున,

అవ. ఈక్రిందిరెండుపద్యములచే రామతత్త్వస్వరూపవ్యాఖ్యానము సుసంపా రించుచున్నాఁడు —

ఉ. రాముఁడు నిర్వికారుఁడు నిరామయుఁ డవ్యయుఁ డచ్యుతుండు ని
ష్కాముఁ డతీంద్రియుం డజుఁ డకృత్రయభోక్తృయసంగుఁడంతరా

రాముఁడు నిర్వికల్పుఁడు నిరంజనుఁ డవ్యయుఁడైన యాపరం
ధాముఁడు గాని చారుగుణ ధాముఁడు గాఁడు సమీరనందనా! 81

టీ. సమీరనందనా = వాయుపుత్రుఁడవగు నాంజనేయా! రాముఁడు, నిర్వికారుఁడు=వికారములు లేనివాఁడును, నిరామయుఁడు=శరీరము లేనివాఁడు నగుటచే రోగములు లేనివాఁడును, అన్యుఁడుఁడు = నాశము లేనివాఁడును (లేక, స్త్రీపురుషాదిలింగభేదములు లేనివాఁడును, అక్షరుండు = నశింపనివాఁడును. నిష్క్రియుఁడు=కొరఁతగినది లేనివాఁడును (పరమానందమే యాయనకు స్వరూప మగుటచేతను జనులచేఁ గోరఁబడునదియు నానందమే యగుటచేతను, పరబ్రహ్మము కోరవలసినపదార్థ మేదియు నుండదనిభావము) అతీంద్రియుఁడు = ఇంద్రియములకు గోచరముకానివాఁడును, అజుఁడు = ఉత్పత్తిలేనివాఁడును, అకర్త=వికార్యమును జేయనివాఁడును, అభోక్త = ఫలమును అనుభవింపనివాఁడును, అసంగుఁడు=దేనితోను సంబంధపడనివాఁడును, అంతరారాముఁడు=సకలభూతములయందు అంతర్యామియై విహరించువాఁడును, నిర్వికల్పుఁడు = సంకల్పవికల్పములు లేనివాఁడును, నిరంజనుఁడు = మఱియొకదాని సహాయము లేకయే స్వయముగఁ బ్రకాశించువాఁడును, అద్వయుఁడు=తనకంటె వేఱగు పదార్థము లేనివాఁడును, అయిన=అయినట్టి, అపరంధాముఁడుగాని = అపరమాత్ముఁడేకాని, చారు...గాడు-చారు=మనోహరములైన, గుణ=గుణములకు, ధాముఁడుగాఁడు=ఆధారభూతుఁడు కాఁడు. (అనఁగా: సగుణుఁడును శరీరవిశిష్టుఁడును కాఁడనుట.)

తా. ఓ ఆంజనేయా! వికారములు లేనివాఁడును, దేనితోను సంబంధములేనివాఁడును, అద్వితీయుఁడును, శరీరము మొదలగునవి లేనివాఁడగుటచేరోగములు మొదలగునవి లేనివాఁడును, కామక్రోధాదులు లేనివాఁడును, ఇంద్రియములకు గోచరము కానివాఁడును, ఒకపనిని జేయఁటగాని, దానిఫలము ననుభవించుటగాని లేనివాఁడును, అంతర్యామి యగువాఁడును, జాతిభేదములు వినాశము లేనివాఁడును, ప్రత్యక్షాదిప్రమాణములకో నక్కఱలేకయే స్వయముగఁ బ్రకాశించువాఁడునగు నాపరబ్రహ్మమీరాముఁడు లోకు లనుకొనునట్లు శరీరాదియుక్తుఁడు కాఁడు అని తెలిసికొనుము.

క. మాయాగుణానుగతుఁ డై, పాయక నానావిధప్రపంచం బితఁడే
చేయు ననితోఁచు నేమియుఁ, జేయఁడసంగుండకర్తసిద్ధమువఁ్న! 82

టీ. వఁ్న=బిడ్డా! మా...డై-మాయా=మాయయొక్క, గుణ=సత్త్వరజస్తమోగుణములను, అనుగతుఁడై = అనుసరించువాఁడై, పాయక = విడువక, నానా...చంబు-నానావిధ=అనేకవిధములైన, ప్రపంచంబు=లోకములను, ఇతఁడే=ఈరాముఁడే, చేయు ను = చేయుచున్నాఁడని (అనఁగా: సృష్టించుచున్నాఁడని), తోఁచున్, ఏమియుఁ

జేయఁడు=యథార్థస్థితిలో ఈరాముఁ డేకార్యమును జేయువాఁడుకాఁడు, అసంగుండు= వాస్తవములో నాయనకు దేనితోను సంబంధము లేదు. అకర్త = ఇట్లగుటచే నేమియుఁ జేయఁడు, సిద్ధము=ఈవిషయము సిద్ధాంతమైనది.

తా. ఓహనుమంతుఁడా! సత్త్వరజస్తమోగుణముల వికారమునలన (అనఁగా: సత్త్వరజస్తమోగుణములే మాయ కావున నదిచేయుఁచుండుకార్యమువలన (సర్వవ్యాపకుఁడగునీరాముఁడు కర్తయైనట్లు తోఁచుచుండును. ఆగుణముల నందువ్యాపించియున్న పరమాత్మునిసహాయముచే నాగుణములే యిట్లు సృష్ట్యాదులను చేయుచున్నవని తెలిసికొనలేక జను లిట్లు భ్రాంతి గాంచుచున్నారు. పరబ్రహ్మమాత్ర మేమియును జేయువాఁడు కాఁడనుట సిద్ధాంతము.

అవ. ఇట్లాపరమేశ్వరుఁడు సంక్షిప్తముగ సీతాకృతోపదేశరూపమున రామతత్త్వము నెఱింగించి పార్వతీదేవికిఁ గలిగినసంశయము నివారించి యాతత్త్వమునసే విస్తరించి చెప్పనుద్దేశముతో నాంజనేయకృత ప్రశ్న మిక్రింద నభివర్ణించుచున్నాఁడు.—

వ. అనిన విని హనుమంతుండు సీతాదేవి కిట్లనియె. 93

టీ. అనినవిని=అని చెప్పఁగా విని, హనుమంతుండు, సీతాదేవి కిట్లనియె=సీతాదేవిని జూచి యిక్రిందివిధముగా ప్రశ్నఁజేసెను.

తా. ఓపార్వతీ! ఈవిధముగ సీతాదేవి శ్రీరామతత్త్వము నుపదేశించిన విని హనుమంతుఁ డామెతో నిట్లనియెను.

తే. రామచంద్రుఁడు తారక బ్రహ్మ మగుట
సత్య మగుఁ గాని యిమ్మహాసర్వమయుని
సులభముగఁగాంచు పరమసుసూత్ర మెద్ది
నా కెఱిఁగింపవమ్మ లోకైకజవని! 94

టీ. లోకైకజనని-లోకైక=సకలలోకములకును ముఖ్యమైన, జనని=తల్లీ! (సీతాదేవీ!) రామచంద్రుండు, తారక బ్రహ్మమగుట = సంసారమును తరింపఁజేయఁగల పరబ్రహ్మస్వరూపుఁడై యుండుట, సత్యమగుఁగాని=యథార్థమే యగుటగాని, ఇమ్మహాసర్వమయునిక్=సకల ప్రపంచరూపుఁడగు నీసర్వవ్యాపకుని, సులభముగక్, కాంచు... త్రము-కాంచు=తెలిసికొనుటకు వీలగు, పరమ = శ్రేష్ఠమైన, సుసూత్రము=సుఖమగు సుపాయము, ఎద్ది=ఏది, (కలదు) నా కెఱిఁగింపవమ్మ.

తా. ఓలోకమాతా సీతా! నీవాక్యములవలన రాముఁడు పరబ్రహ్మమనువృత్తాంతము బాగుగఁ దెలియవచ్చెనుగాని యనుభవసిద్ధముగ స్పష్టముగాలేదు. కావున దానిని స్పష్టముగాఁ జేసికొనుటకుఁ దగినయుపాయము కలదేని దయచే నానతిమ్ము. ఆయుపా-

యము మిగులఁ గష్టసాధ్యముగాక సులభముగ నుండవలయును. అట్లుండినఁగాని మముఁ బోంట్లకు సాధ్యము కాదు గదా.

అవ. వైప్రశ్నమునకు సీతాదేవి చెప్పినయుత్తరము నభివర్ణించుచు నాత్మతత్త్వ మును బ్రకటింప నుపక్రమించుచున్నాఁడు.—

వ. అనిన విని నవ్వుచు సీతాదేవి హనుమంతున కి ట్లనియె. 85

టీ. అనిన విని, నవ్వుచుక్, సీతాదేవి, హనుమంతునకుక్ = హనుమంతునితో, ఇట్లనియెక్ = ఈక్రిందివిధముగాఁ జెప్పెను.

తా. ఇట్లు హనుమంతుఁడు ప్రశ్నఁజేయఁగా విని ఆతనియజ్ఞానమునకు (అనఁగా: తనకంటె వేఱుగాని పరబ్రహ్మమును వేఱుగానున్నట్లు భావించుచుండుటకు) నాశ్చర్యపడి నవ్వి క్రమక్రమముగా నాతనిచిత్తమును నిర్మలముఁజేసి జీవబ్రహ్మైక్యము నుపదేశించు నదియై సీతాదేవి యాతని కి ట్లనియె.

తే. ప్రత్యగాత్మస్వరూపుఁ డై పరఁగుతనకు
రమణపరమాత్ముఁ డైనశ్రీరామునకును
సమరసై క్యానుసంధానసరణి యెద్ది
యదియ యోగంబు సదుపాయ మాంజనేయ! 86

టీ. ఆంజనేయ! ప్రత్యగాత్మస్వరూపుఁడై=జీవరూపుఁడై, పరఁగుతనకుక్-పరఁగు=ఒప్పుచున్న, తనకుక్, రమ...త్ముఁడు-రమణ=సర్వేశ్వరుండై, పరమాత్ముఁడు=పరబ్రహ్మ రూపుఁడు, ఐనశ్రీరామునకుక్, సమ...సరణి-సమరస = వేఱుపఱుపరాని (అనఁగా; స్వాభావికమైన), ఐక్య=భేదమును (అనఁగా; 'నేను' అనుపదమున కర్థమైనజీవుఁడును పరమాత్మయు నొక్కటియే యనువిషయమును), అనుసంధాన=ధ్యానించుటకు (అనఁగా. శరీరాభిమానము మొదలగుదోషములవలన' కలుగు సంశయముల నివారించుకొనుచు జీవ బ్రహ్మైక్యజ్ఞానమును మనసునఁ దృఢము చేసికొనుటకు), సరణి=తగినమార్గము, ఎద్ది=ఏది, (కలదో) అదియ=ఆమార్గమే, యోగంబు = యోగ మని చెప్పఁబడును. అదియ=అదే, సదుపాయము=పరమాత్ముని యథార్థరూపము తెలుంగుటకుఁ జక్కనియుపాయము.

తా. ఓ ఆంజనేయా! వినుము. నీవు పరబ్రహ్మము నాకంటె వేఱని తలంచు చుండుటచే, నమ్మహాత్ముని దెలిసికొనుట కుపాయ మేది యని ప్రశ్నఁజేయఁజున్నావు. యథార్థస్థితిలో నీకంటె (జీవునికంటె) రాముఁడు (బ్రహ్మము) వేఱు కాఁడు. కావున అనాదినుండియుఁ వచ్చుచున్నభ్రాంతిచే వేఱువేఱుగాఁ గానవచ్చుచుండు జీవబ్రహ్మము లిరువురు నొక్కటియే యని శాస్త్రసిద్ధాంతములచేతను, గురూపదేశముచేతను, యుక్తుల చేతను నిశ్చయించుకొని యావిషయమును మనసునందు దృఢముఁ జేసికొనుటకై పలు మాఱు ధ్యానమా మాత్రము చేయఁబడుచుండవలయునే కాని మఱియేమియు నక్కఱ

లేదు. ఈ ధ్యానమున కనుకూల మగుమార్గ మేది కలదో అది యోగమని చెప్పఁబడును. ఈయోగ మొక్కటియే పరమాత్ముని యథార్థస్వరూపము నెఱుంగుటకుఁ జక్కని యుపాయ మని తెలిసికొనుము.

అభ్యాసాదియోగ నిర్ణయము

అవ. సీతాదేవి సవ్వుటకుఁ గలకారణమును విశదముచేయుచు నాయమచేఁ జెప్పఁ బడిన యుత్తరమును వివరించుచున్నాఁడు.

వ. ఆయోగం బభ్యాసయోగంబు జ్ఞానయోగం బన ద్వివిధం బై యొప్పునం దభ్యాసయోగంబు ప్రాణాయామంబన విలసిల్లు నదియుఁ బ్రాకృతంబు వైకృతంబు గేవలకుంభకంబు ననం ద్రివిధంబయ్యె నందుఁ బ్రాకృతంబు మంత్రయోగంబు వైకృతంబు లయయోగంబు గేవలకుంభకంబు హఠయోగం బీత్రివిధ ప్రాణాయామయోగులకు యమనియమాసన ప్రాణాయామంబులు పూర్వాంగంబులు ప్రత్యా హార ధ్యానధారణాసమాధు లుత్తరాంగంబు లగు నందహింసా సత్యాస్తేయ బ్రహ్మచర్యాపరిగ్రహంబులు యమంబులు శౌచతప స్సంతోషస్వాధ్యాయేశ్వరప్రణిధానంబులు నియమంబులు వీరాసన స్వస్తి కాసన పద్మాసన యోగాసన కూర్మాసన భద్రాసన సిద్ధాసన సింహాసనాదికంబులు చతురుత్తరాశీత్యాసనంబు లగు నీమూఁడింటి నభ్యసించి యంతటఁ బ్రాణనిరోధంబు సేయం దగు నందు స్వభావ నియతరేచక పూరకకుంభక క్రమంబులచేత నేకవింశతిసహస్రషట్ శ తాధికసంఖ్యాజపాయం త్రానుష్ఠానంబుమంత్ర యోగంబు ప్రతిదివసా భ్యస్తరేచకాదిత్రివిధానిలసంయమనపూర్వకంబుగాఁ బ్రాణవృత్తి యం దపానంబు సపానవృత్తియందుఁ బ్రాణంబును లయంబుగావిం చుట లయయోగంబు. మూలబంధోడ్యాణబంధజాలంధరబంధ పూర్వకంబుగా రేచకపూరకంబుల నుడిగించి ప్రాణాపానంబుల రెంటిని రేయింబగ లొకచందంబునఁ గుంభించుట హఠయోగం బివి త్రివిధప్రాణాయామంబులు విషయంబులవలన నింద్రియంబుల మరలించుట ప్రత్యాహారంబు సగుణనిర్గుణాత్మకవస్తుచింతనంబు ధ్యానంబు. మూలాధారాదిదేశంబులఁ జిత్తంబు నరికట్టుట ధారణా యోగంబు. నిశ్చలనిశ్చలచిత్తవృత్తి నిర్గుణబ్రహ్మత్వంబు సంపాదిం చుట సవికల్పనిర్వికల్పాత్మకసమాధియోగం బిట్లష్టాంగంబులు గలిగి

యభ్యాసయోగంబు బ్రకాశించు నదియ పరిపక్వచిత్తులను యోగ్యం
బతిదుర్లభం బిది యణిమాదష్టైశ్వర్యంబుల నొసంగుచు నాత్మ
జ్ఞానంబు ప్రకటంబుగాఁజేయు మఱియుఁ బ్రవిమలచిత్తులను జీవ
బ్రహ్మైక్యజ్ఞానమాత్రంబు నిచ్చు నతిసులభం బైనవిజ్ఞానయోగంబు
రాజయోగం బనంబడు నీరెంటికి శ్రీరామచరణకమలభక్తి కారణంబు. దానికి వైరాగ్యంబు మూలంబు వినుము. 87

టీ. ఆయోగంబు=జీవబ్రహ్మైక్యజ్ఞానమును మనసున దృఢముఁ జేసికొనుట మార్గ మని చెప్పఁబడినయోగము, అభ్యాసయోగంబు = అభ్యాసయోగము (మనసునకుఁ దగిన పరిపాకము లేనప్పుడు దానినిఁ గ్రమక్రమముగా నభ్యాసమువలన నిగ్రహించి పరి పక్వముఁజేయుట కుపయోగించుయోగ మభ్యాసయోగము. పరిపక్వమైన పిదప దానిని జ్ఞానబలమువలనఁ బరమాత్మునితో నేకముసేయ నుపయోగింపఁబడుయోగము జ్ఞాన యోగము అని తెలిసికొనవలయును.) జ్ఞానయోగంబు = జ్ఞానయోగము, అనక్ = అని, ద్వివిధంబై = రెండువిధములుగలదై, ఒప్పుక్ = ఉన్నది. అందుక్ = ఈ అభ్యాసజ్ఞాన యోగములలో, అభ్యాసయోగంబు = అపరిపక్వచిత్తులకై చెప్పఁబడిన యభ్యాస యోగము, ప్రాణాయామంబునక్ =ప్రాణాయామ మను పేర (వాయువును బంధించుట), విలసిల్లుక్ = ప్రకాశించుచున్నది. (వాయువును బంధించుటయే మనోనిగ్రహమునకుఁ బ్రధానోపాయము గావున నభ్యాసయోగమునకు ప్రాణాయామ మను పేరు కలిగిన దని తెలిసికొనవలయును.) అదియంక్ = ఆ ప్రాణాయామము, ప్రాకృతంబుక్ = స్వభావసిద్ధ మైన ప్రాణాయామ మనియు, వైకృతంబు=వైకృతప్రాణాయామ మనియు (స్వభావము గాక ప్రయత్నమువలనఁ గలిగినప్రాణాయామ మనియు), కేవలకుంభకంబు = కుంభక ప్రాణాయామ మనియు (బలాత్కారముగా వాయువును స్తంభించుటవలనఁ గలిగిన ప్రాణాయామ మనియు), అనక్, త్రివిధంబ్యయెక్ = మూఁడువిధములై యున్నది. అందుక్ =ఆ మూఁడువిధము లగుప్రాణాయామములలో, ప్రాకృతంబు = ప్రాకృతప్రాణా యామమనునది, మంత్రయోగంబు = అజపామంత్రము ననుష్ఠానము చేయఁటయేస్వరూ పముగాఁగల మంత్రయోగము. వైకృతంబు = వైకృతప్రాణాయామ మనఁగా, లయ యోగంబు=ప్రాణవాయువులలో ఒకదానిని మఱియొకదానియందు లయము చేయు టయే స్వరూపముగాఁగల లయయోగము. కేవలకుంభకంబు = కుంభకప్రాణాయామ మనఁగా, హఠయోగంబు=(వాయువును వెలికి రానీక బలాత్కారముగా లోన బంధిం-చి బంధములచే నాభి మొదలగు బ్రహ్మరంధ్రమువఱకు నచ్చటచ్చట నరికట్టుచునుండుటయే స్వరూపముగాఁగల హఠయోగము, ఉడ్యాణబంధము మొదలగు బంధములనుగూర్చి

వెనుక వివరింపఁబడును.) బంధములచే నాళి మొదలగు బ్రహ్మరంధ్రమువఱకు నచ్చ టచ్చట సరికట్టుచునుండుటయే స్వరూపముగాఁ గల వాతయోగము. ఈ త్రివిధప్రాణా యామయోగులకుఁ = మూఁడువిధములగు నీప్రాణాయామయోగము నభ్యసించువారికి, యమనియమాసనప్రాణాయామంబులు = యమము, నియమము, ఆసనము, ప్రాణాయా మము అనునవి, పూర్వాంగంబులు=యోగమునకుఁ బూర్వమె యభ్యసింపఁబడవలసినవి. ప్ర త్యాహారధ్యానధారణసమాధులు=ప్ర త్యాహారము, ధ్యానము, ధారణము, సమాధి అను నవి, ఉత్తరాంగంబులగుఁ = యోగాభ్యాసమునకు ప్రారంభించిన పిదప నభ్యసింపఁబడ వలసినవి అగుచున్నవి. అందుఁ = ఆయమనియమాదులలో, అహిం ..బులు-అహింసా= పరుని హింసింపకుండుట, సత్య=సత్యముఁబల్కుట, అ స్తేయ=పరధనమును హరింపకుండు టయు, బ్రహ్మచర్య=బ్రహ్మచర్యవ్రతమును, అపరి గ్రహంబులు=ఒకనియీవిని గ్రహింప కుండుటయు, యమంబులు = అనునివి యమము లనఁబడును. శౌచం...బులు=శౌచ= వెలుపల లోపల పరిశుద్ధముగ నుండుట, తపః = కృచ్ఛ్రము చాంద్రాయణము మొదలగు వ్రతముల నాచరించుట, సంతోష = తనకు భగవంతుఁ డిచ్చినదానికిఁ దృప్తిపడుట, స్వాధ్యాయ=వేదాధ్యయనముఁ జేయుఁట, ఈశ్వరప్రణిధానంబులు = ఈశ్వరధ్యానము, నియమంబులు=ఇవి నియమము అనఁబడును. వీరాసన, స్వస్తికాసన, పద్మాసన, యోగా సన, కూర్మాసన, భద్రాసన, సిద్ధాసన, సింహాసనాదికంబులు=వీరాసనము, స్వస్తికాసనము, పద్మాసనము, యోగాసనము, కూర్మాసనము, భద్రాసనము, సిద్ధాసనము, సింహాసనము మొదలగునవి (యోగముఁజేయునప్పుడు శరీరము నుంచుకొనవలసిన భేదములే యీ పేర్లతో వ్యవహరింపఁబడుచున్నవి), చతురశ్రాశిత్యాసనంబులుఁ = ఆసనము లని చెప్పఁబడును. ఇవి 84. ఈమూఁడింటఁ = ఈయమమనియమాసనముల, అభ్యసించి=అల వఱచుకొని, అంతటఁ =పిదప, ప్రాణనిరోధంబు = ప్రాణవాయువునాటంకపఱుచుటయే స్వరూపముగాఁ గలప్రాణాయామమును (లేక, ప్రాణాయామ మని పిలువఁబడుచున్న యోగమును), ఆందుఁ =ఆయోగమునందు, స్వభా...చేతఁ - స్వభావనియత = మను జులకు స్వాభావికముగా దైవముచే నియమింపఁబడియున్న, రేచక=వాయువును వెలు పలికివదలుట (నిశ్శ్వాసము), పూరక=వాయువును లోనికిఁ బీల్చుట (ఉచ్ఛ్వాసము), కుంభక=వాయువును లోపలనిలుపుకొనుట (ఇది యుచ్ఛ్వాస, నిశ్శ్వాసములకు నడుమ నుండుస్థితి), (ఊర్ధ్వకుంభకము అధఃకుంభకము ఈరెండును కుంభకములలోని భేదములు.) పీనియొక్క, విక్రమంబులచేతఁ =వడిసలచే, ఏక...నంబు = ఏకవింశతిసహస్రషట్శతా ధికసంఖ్య = ఇరువదియొక్కవేయునాఱునూఱుసంఖ్యగల, అజపామంత్రానుష్ఠానంబు = అజపాగాయత్రీమంత్రమును అనుష్ఠించుట (స్వభావసిద్ధములైన రేచక, పూరక, కుంభక ములు, అనఁగాఁ నిశ్శ్వాసోచ్ఛ్వాసములు. స్వస్థుఁడగువానికి దినమున కిరువదియొక్క

వేల నాఱునూఱుమాఱులు తిరుగుచుండును. ఇవి "హంస"అను మంత్రమును జపించు, చున్నవి యని యోగి భావింపవలయును. హంసమంత్రమునకు "అహం సః = నేనే బ్రహ్మను" అని యర్థము. ఈమంత్రమునకే అజపామంత్ర మనిపేరు. పైఁ జెప్పినవిధ ముగా భావించుటయే అజపామంత్రానుష్ఠానము. ఇదియే మంత్రయోగ మని తెలిసికొన వలయును.) మంత్రయోగంబు=మంత్రయోగ మనఁబడును. [ఇదియే (ప్రాకృత స్వాభా విక) ప్రాణాయామయోగము] ప్రతి...బుగాఁ - ప్రతిదివస = ప్రతిదినమునందును, అభ్యస్త=అలవాటు చేయఁబడిన, రేచకాది = రేచకము మొదలగు, త్రివిధ = మూఁడు విధములైన, అనిలసంయమనపూర్వకంబుగాఁ = వాయునిరోధముతో ప్రధానముగా (అనఁగాఁ వాయువును నిరోధించుటవలన), ప్రాణవృత్తియందుఁ = ప్రాణవాయువు చేయునట్టికార్యమునందు, అపానంబును = అపానవాయువును, అపానవృత్తియందుఁ = అపానవాయువుచేయునట్టి కార్యమందు, ప్రాణంబును = ప్రాణవాయువును, (నాసిక యందును గుదమునందును జనించువాయువులు ప్రాణాపానములు. యోగమువలన వాని స్థానములను మార్చుటయే లయయోగము.) లయంబుగావించుట = లీనమగునట్లుచేయు టయే, లయయోగంబు=లయయోగ మని చెప్పఁబడును. [ఇదియే వైకృత (అస్వాభా విక) ప్రాణాయామయోగము] మూలబంధోడ్యాణబంధజాలంధరబంధపూర్వకంబుగాఁ = మూలబంధము, ఉడ్యాణబంధము, జాలంధరబంధము అను బంధములమూలమున, రేచక పూరకకుంభకములఁ = నిశ్శ్వాసోచ్ఛ్వాసములను, ఉడిగించి = నశింపఁజేసి, ప్రాణాపానం బులఁ - ప్రాణ=నిశ్శ్వాసరూపమగు ప్రాణవాయువును, అపానంబులఁ = ఉచ్ఛ్వాస రూప మగునపానవాయువును, రెంటిఁ = ఈరెంటిని, రేయింబగలొక్కచందంబునఁ = రాత్రింబగలు నొక్కటేవిధముగనే, నికుంభించుట = లోపలవాయువును స్తంభించుట, కేవలయోగంబు = కేవలయోగ మని చెప్పఁబడును. (ఇదియే కేవలకుంభక ప్రాణాయామ యోగము.) ఇవి త్రివిధప్రాణాయామంబులు = ఈ చెప్పఁబడిన మంత్రలయకేవల యోగ ములే కేవలకుంభకము లని చెప్పఁబడిన మూఁడువిధములగు ప్రాణాయామయోగములు, లేక యోగమునకు పూర్వాంగ మనిచెప్పఁబడిన ప్రాణాయామయోగములు, విషయంబుల వలనఁ = శబ్దస్పర్శరూపరసగంధము లనియెడువిషయములనుండి (అనఁగాఁ ఆవిషయ ములపైకిఁ బోనీక), ఇంద్రియంబులఁ = జ్ఞానేంద్రియములను (జ్ఞానేంద్రియముల సహా యము లేనిది కర్మేంద్రియములు సంచరింపవు కావున జ్ఞానేంద్రియములను నిరోధించి నచోఁ గర్మేంద్రియములు కూడ విరుద్ధము లగును.) మరలించుట=త్రిప్పుట, ప్రత్యా హారంబు = ప్రత్యాహార మనఁబడును. (ఇది యోగముల కుత్తరాంగము లని చెప్పఁబడిన వానిలో మొదటిది.) సగుణ...నంబు-సగుణ గుణంబులతోఁ గూడినట్టిగాని, నిర్గుణా త్మక=గుణము లేనట్టిగాని స్వరూపముగల, వస్తు=పరమాత్మవస్తువును, చింతనంబు=మనసున

భావించుట (విష్ణ్వాదిరూపములతోఁ గాని శుద్ధస్వరూపముతోఁ గాని ఆపరమాత్మను ధ్యానించుట), ధ్యానంబు = ధ్యాన మనఁబడును. మూలా...ములక్ - మూలాధార = మూలాధారచక్రము, ఆది=మొదలగు, దేశంబులక్ = స్థలములయందు, చిత్తంబుక్ = మనసును, నిరికట్టుట=నిరోధించుట (లేక, నిలుపుట), ధారణయోగంబు = ధారణాయోగ మనఁబడును. నిర్మల...వృత్తిక్-నిర్మల = పరిశుద్ధమైనట్టియు, నిశ్చల = చలింపనట్టియు, చిత్తవృత్తిక్ = మనోవ్యాపారముచేత, నిర్గుణత్వంబుక్ = త్రిగుణశూన్యమైన పర బ్రహ్మభావమును, సంపాదించుట = కలుగఁజేసికొనుట (అనఁగా : ధ్యానించువాఁడు ధ్యానము ధ్యానింపఁబడునది అను భేదములులేక యేకరూపముతో నిలుచుట), సవి..గంబు-సవికల్ప = భేదసహిత మైనదియు, నిర్వికల్పాత్మక = భేదరహిత్రమైనదియుం (అనురూపములు గలది), సమాధియోగంబు=సమాధియోగము అని చెప్పఁబడును. (సగుణపదార్థమును గాని, నిర్గుణపదార్థమును గాని ధ్యానింప నారంభించినప్పుడు యోగచిత్తమునకు ధ్యాతృధ్యానధ్యేయభేదములును బాహ్యము లగు మఱికొన్ని భేదములును గూడఁ దోఁచుచుండును. కావున ప్రథమావస్థయం దీసమాధికి సవికల్పసమాధియనియు నై భేదమున్నియుం తోఁపకుండు నట్టి యంత్యావస్థయందు నిర్వికల్పసమాధియనియుఁ బేరని తెలిసికొనవలయును.) ఇట్లు = ఈవిధముగా, అష్టాంగంబులు = శమాదు లగు నెనిమిదియవయవంబులును గలిగి, అభ్యాసయోగంబు = అభ్యాసయోగము, ప్రకాశించుక్ = ఒప్పుచుండును. అది=ఆ అభ్యాసయోగము, అపరిపక్వచిత్తులకుక్ = బరిశుద్ధము గాని మనసు గలవారికి, యోగ్యంబు = తగినది, అతిదుర్లభంబు = సాధించుటకు మిగుల నశక్యమైనది. ఇది = ఈ యభ్యాసయోగము, అణిమాద్యష్టైశ్వర్యంబులక్ = అణిమ మొదలైన యష్టసిద్ధులను, ఒసంగుక్ = ఇచ్చును. ఆత్మజ్ఞానంబుక్ = బ్రహ్మజ్ఞానమును, ప్రకటంబుగాఁజేయుక్ = విస్తారముగాఁ జేయును (అనఁగా: దృఢముఁ జేయును.) మఱియుక్, ప్రవిమలచిత్తులకుక్ = నిర్మలమగు మనసు గలవారలకు, జీవ...బుక్ - జీవ = 'నేను' అను పదమునకు అర్థమగుచున్న జీవునకును, బ్రహ్మ = సర్వేశ్వరుఁడగు పరమాత్మకును గల, ఐక్యజ్ఞానమాత్రంబుక్ = అభేదమును 'తెలిసికొనుటను మాత్రమే, ఇచ్చుక్, అతిసులభంబైన=సాధించుటకు మిగుల సులభమగు, విజ్ఞానయోగంబు = జ్ఞానయోగము, రాజయోగంబనంబడుక్ = రాజయోగ మని చెప్పఁబడును. (రాజయోగ మనఁగాఁ: యోగములలో నుత్తమమైనది.) ఈరెంటికిక్ =ఈయభ్యాస జ్ఞానయోగములకు రెంటికిని, శ్రీరామచరణకమలభక్తి కారణంబు=రాముని పాదపద్మములయందలి భక్తియే హేతువు (అనఁగాఁ: శ్రీరామభక్తివలన నీయోగములు సిద్ధించు ననుట.) దానికిక్ = ఆ రామభక్తికి, వైరాగ్యంబు = ఇహపరలోకభోగములయం దిచ్ఛలేకుండుట, మూలంబు = కారణము, వినుము.

తా. ఆయోగము అభ్యాసయోగ మనియు, జ్ఞానయోగ మనియు రెండువిధములై యున్నది. అభ్యాసయోగమునకు ప్రాణాయామ మనికూడ వ్యవహారము గలదు. ప్రాణాయామ మనగా వాయునిరోధము. ఈయభ్యాసయోగమునందు వాయునిరోధమే ప్రధాన మగుటచే దీని కీపేరు వచ్చినది. ఆయభ్యాసయోగము, లేక ప్రాణాయామయోగము, ప్రాకృతప్రాణాయామయోగ మనియు, వైకృతప్రాణాయామయోగ మనియు, కేవలకుంభకప్రాణాయామయోగ మనియు మూడువిధములై యున్నది. ఈ మూడిటిలో ప్రాకృతప్రాణాయామము మంత్రయోగమనియు, వైకృతప్రాణాయామము లయయోగ మనియు, కుంభకప్రాణాయామము హఠయోగ మనియు జెప్పబడు చున్నవి.

ఈమూడువిధము లగుప్రాణాయామయోగములను, లేక అభ్యాసయోగములను అనుష్ఠించువారు యమము, నియమము, ఆసనము, ప్రాణాయామము ననువానిని పూర్వమున నభ్యసింపవలయును. ప్రత్యాహారము, ధ్యానము, ధారణ, సమాధి యను వానిని పిదప నాచరింపవలయును. ఈచెప్పిన యష్టాంగములలో పరుల హింసింప కుండుట, సత్యమునే పలుకుట, దొంగలింపకుండుట, ఒకరిధనమును వాంఛించిసను గైకొన కుండుట అను గుణములు యమము లనబడును. లోపల వెలుపల పరిశుద్ధముగ నుండుట, కృచ్ఛ్రము చాంద్రాయణము మొదలగు తపముల నాచరించుట, తనకు భగవంతుడిచ్చినదానితో దృప్తి జెందియుండుట, వేదాధ్యయనము నొనర్చుట, పరమేశ్వరుని యందలిభక్తి, లేక పరమేశ్వరుని ధ్యానించుట అనునివి నియమము లనబడును. ప్రాణాయామమున జేయునప్పుడు వాయువు నెచ్చటెచ్చట నరికట్టవలయునో, ఎట్లెట్లు విడువవలయునో వానికన్నిటికి ననుకూలముగ నుండునట్లు చేతులు కాళ్లు మొదలగు నవయవముల నమర్చికొనుటయే యాసన మనబడును. ఆయాసనములు వీరాసనము, స్వస్తికాసనము, భద్రాసనము మొదలగు ననేకభేదములతో నెనుబదినాలుగు విధములై యున్నవి. ఇట్టియమనియమాసనముల బాగుగ నభ్యసించినపిదప ప్రాణాయామము నభ్యసింపవలయును. ప్రాణాయామ మనగా వాయువును నిరోధించుటయే. అదియే యభ్యాసయోగస్వరూప మటికూడ నిదివఱకే చెప్పియున్నాను. ఆప్రాణాయామము మూడువిధము లనికూడ దెలియజేసియున్నాను. అందు మంత్రయోగ మని చెప్పబడు ప్రాకృతప్రాణాయామమును వివరించెద వినుము. లోకమునందలి ప్రతిభూతమును సాధారణముగ వెలుపలనుండి లోనికి లోపలనుండి వెలుపలికిని వాయువు నాకర్షించుచు విడుచుచు నున్నదికదా ? వెలికివచ్చుదానిని నిశ్శ్వాస మనియు, లోనికిఁ బోవుదానిని యంచ్ఛ్వాస మనియుఁ జెప్పుచున్నాము. శాస్త్రమునందు వీనికే క్రమముగ రేచక పూరకము లనుసామధేయములు గలవు. రేచకపూరకముల మధ్యమునఁ గొంతకాలము

వాయువు లోన నిలుచుచున్నది. దానికే కుంభక మని పేరు. ఇట్లు స్వాభావికమునై యున్న రేచకపూరకకుంభకములలో హంస మంత్రాక్షరముల నిలిపి ధ్యానించుట మంత్ర యోగము, ఇదియే ప్రాకృత ప్రాణాయామము. కుంభకములలో నూర్ధ్వకుంభక మనియు, అధఃకుంభక మనియుఁ గూడ భేదములు గలవు. ఇఁక వైకృతప్రాణాయామ మనఁగా దినదినమును ప్రాణముల నిరోధించుట యభ్యాసముఁ జేసిచేసి ప్రాణమునం దపానమును, అపానమునందు ప్రాణమును (అనఁగా: ఉచ్ఛ్వాసములలో నొకదాని యందు మఱియొకదానిని) లయము గావించుట. ఇదియే లయయోగము. వాయువును బలాత్కారముగ లోపల నిలిపి రేచకపూరకముల సంపూర్ణముగ నశింపఁజేయుట కేవల కుంభకము. ఇదియే హఠయోగము. రేచకపూరకముల నశింపఁజేసి ప్రాణాపానముల (అనఁగా: నిశ్శ్వాసోచ్ఛ్వాసముల) బంధించుటకు మూలబంధము, ఉడ్డ్యాణ బంధము, జాలంధరబంధము నను నుపాయములు కలవు. ఈవిధముగ నభ్యాసయోగమునకు పూర్వాంగము లగుయమనియమాసనప్రాణాయామములు వివరింపఁబడెను. ఇఁక నుత్తరాంగంబుల వివరించెద వినుము.

శబ్దస్పర్శాది విషయముల ననుసరింపనీక శ్రోత్రాదీంద్రియముల నిర్బంధించుట ప్రత్యాహారము. సగుణరూపముగాఁగాని, నిర్గుణరూపముగాఁగాని పరమాత్మని ధ్యానించుట ధ్యాన మనఁబడును. మూలాధారము, స్వాధిష్ఠానము మొదలగు స్థలములయందు వాయుసహితముగ మనసును నిర్బంధించుట ధారణ యనఁబడును. ధ్యానింపఁబడుచున్న వస్తువునందు చిత్తముఁ జేర్చుట సమాధి. అది రెండువిధములు. ధ్యానించువాఁడు ధ్యానము ధ్యానింపఁబడునది అనుభేదము లేసమాధియందుఁ గానఁబడునో, అది సవికల్పకసమాధి. ఏసమాధియందుఁ గానరాదో అది నిర్వికల్పకసమాధి. ఇట్లభ్యాసయోగమునకుఁ గల యష్టాంగములస్వరూపములను క్రమముగ వివరించితిని. ఈయభ్యాసయోగము చిత్తపరిపాకము లేనివారికిఁ గావలయును. దీనిని సాధించుట మిగులఁ గష్టము. ఇది సాధింపఁబడియెనేని అణిమామహిమాదులగు నష్టసిద్ధుల నొసంగును. బ్రహ్మజ్ఞానమును బ్రకటించును పరిశుద్ధమగు మనసుగలవారల కీయోగముతోఁ బనిలేదు. వారలు జ్ఞానయోగమునే యాశ్రయించినఁ జాలును. ఆయోగమునకే రాజయోగ మనికూడఁ బేరు గలదు. ఇది వారలకు బ్రహ్మజ్ఞానమాత్ర మొసంగును. ఈ రెండుయోగములలో నేది సిద్ధింపవలయు నన్నను శ్రీరామపాదపద్మములయందు భక్తి యత్యావశ్యకము. ఆ భక్తియు వైరాగ్యము లేక గలుగనేరదు. ఈ జ్ఞానయోగమును వివరించెద వినుము.

అహింసాలక్షణము

ఉత్సాహ. "ఈరు వేను నల్లి చీమ యీఁగ మొదలుజంతులక
క్రూరసర్పవృశ్చికాదిగురువిషప్రదావళిక

ఘోరమృగముల స్వాధీనఁ గోర కునికి నాగమో
క్రోరహింస సేయ రెండు నొప్పు నాయహింసకున్."

తా. 'ఈరు పేరు నల్లి కీఁగ చీమ లాదిగు స్వల్పజంతువులను, క్రూరము లయిన పాములు తేళ్లు మండ్రగబ్బలు మొదలగు విషజాతువులను, భయంకరములయిన శరభములు సింహములు ఏనుఁగులు పులులు చిఱుతపులులు అడవిపందులు మొదలగు మృగములను చంపకయుండుటయు, వేదోక్తములగు యజ్ఞములయందు పశువులఁ జంపుట యును శరీరెండును అహింసయే"

సత్యలక్షణము

క. "ఉన్నది కన్నది విన్నది
యున్నట్లుగఁ బలుకుటయును నొరునకు నత్యా
పన్నత గలుగఁగఁ గల్యా
ణోన్నతి గలకల్లమాటయును సత్య మగున్."

తా. "ఉన్నసంగతి యున్నట్లుగను, చూచినసంగతి చూచినట్లుగను, విన్నసంగతి విన్నట్లుగను తప్పక చెప్పుటయును, ఒకనికి సంభవించిన ఆపద దప్పి మేలు గలుగుటకై యాడిన కల్లమాటయును సత్యమే యగును"

అస్తేయలక్షణము

క. "ప్రస్తుతిగ నెట్టిదశపర
వస్తువులం ద్రికరణముల వర్జించుట తా
నస్తేయ మనుచుఁ జెప్పుదు
రస్తమితాజ్ఞానతంత్రు లయినమునీంద్రుల్."

తా. "ఎట్టికష్టకాలము దయినను పరులసొమ్ము నపహరింప మనసునఁ దలఁపక అపహరింపు మని నోటఁ జెప్పక చేత ముట్టక యండుటే అస్తేయము."

బ్రహ్మచర్యలక్షణము

క. "కాంతల నందఱి నామర
ణాంతకముగఁ బరిహరించు టది మే లొండే
నెంతయు నిజ భార్యావ్రత
సంతుష్టిని జెంద బ్రహ్మచర్యంబ యగున్."

తా. "స్త్రీసంపర్కంబు మరణించుదనుక లేకయైనను, ఋతుకాలములయందు తనభార్యం గలిసి తనివినొందుచున్ననయినను బ్రహ్మచర్యంబు."

అపరిగ్రహలక్షణము

ఆ. దానపూర్వకంబుగా నెవ్వ రేమైన
నొసఁగ సంగ్రహింప కునికి సత్కృ
తముఁగ శిష్యు లొసఁగు ద్రవ్యంబుఁ గొనుట యా
ననఘ ! తదపరిగ్రహంబు నత్స.

తా. "ధనధాన్యాదులను దానపూర్వకంబున నెవ్వ రిచ్చినను పుచ్చుకొనక శిష్యు లిచ్చిన పుచ్చుకొనుట అపరిగ్రహము."

శౌచలక్షణము

తే. శౌచములు రెండు తెలుఁగున్లై చసుఁ బ్రసిద్ధి
మృత్తికాజలములచేత మెఱిఁగియుబాహ్య
మయమలి నాభ్యంతఁరపుశౌచ మనఁగ భావ
శుద్ధి యనికద యుచియింతు రిద్ధమతులు.

తా. "బాహ్యాపరిశుద్ధియని ఆంతరపరిశుద్ధియని పరిశుద్ధి రెండువిధములు. వానిలో మృత్తికచేతను జలముచేతను చేయఁబడునది బాహ్యాపరిశుద్ధి. కామక్రోధలోభ మోహ మదమత్సరదంభములు మొదలయిన దుర్గుణముల సంపూర్ణముతోడను, ఆణవకార్మిక మాయిక మాయ యతిరోధానము లనెడుపంచమలములతోడను గూడక మనస్సు నిర్మలమైయుండుటే ఆంతరపరిశుద్ధి యని విజ్ఞానసంపన్నులగు పండితులు పలుకుదురు."

త్రివిధతపోలక్షణము

శ్లో. దేవ ద్విజ గురు ప్రాజ్ఞపూజనం శౌచ మార్జవమ్,
బ్రహ్మచర్య మహింసా చ శారీరం తప ఉచ్యతే.
అనుద్వేగకరం వాక్యం సత్యప్రియహితం చ యత్,
స్వాధ్యాయాభ్యసనం చైవ వాఙ్మయం తప ఉచ్యతే.
మనఃప్రసాదసౌమ్యత్వం మౌన మాత్మవినిగ్రహః,
భావసంశుద్ధి రిత్యేత త్తపో మానస ముచ్యతే.

తా. "దేవతలను బ్రాహ్మణులను గురువులను పండితులను పూజించుట, బాహ్యపరిశుద్ధి; అణుకువయు, బ్రహ్మచర్యవ్రతమును అహింసయుఁ గలిగియుండుట శరీరసంబంధమైనతపస్సు; మనోవేదనగలుగఁజేయనివి గాక సత్యమై విన సొంపై మేలు గలుగఁజేయునవియై యుండుమాట లాడుటయును, వేదమూలమంత్రములను పఠించుటయును, వాక్సంబంధమైన తపస్సు; మనస్సునకు సమాధానమయిన మంచినడవడియును,

వాఙ్నియమనమును, మనోనిగ్రహమును, మనశ్శుద్ధిగలిగియుండుటయును మనస్సంబంధ మైనతపస్సు."

క. మనమున వాక్కునఁ గాయం
బునఁ దలఁపులఁ బలుకులను బ్రబుద్ధత నుపవా
సనిరూఢి యిద్ధపూర్వో
క్తనియతిఁ బ్రచరించు టిదియ తప మగుఁ బేర్మిఁ.

సంతోషలక్షణము

క. ఆపదలను శోభనముల
నాఁపక చనఁ జూచుచును స్వయం స్వాగతవి
స్తాపత్తిని ముద మందుట
దీపితసంతోష మని కథింతురు ప్రాజ్ఞుల్.

తా. శుభాశుభకార్యములను నిలుపక తగిన కాలములయందే జగిపించుమపేరాశ పడక తనకు లభించిన ద్రవ్యముతోడనే తృప్తిపొందుట సంతోషము.

స్వాధ్యాయలక్షణము

తే. మఱియు స్వాధ్యాయ మన మూలమంత్రపఠన
మది విచారింప వాచిక మని యుపాంశు
వనియు మానసికం బని యనఘ మూఁడు
తెఱఁగు లై యుండుఁ దెలిపెదఁ దెలియ వినుము.

క. ఒరులు వినఁ గొనుట వాచిక
మొరులు వినక యుండఁ గొనుటయు నుపాంశువు న
ట్లరవిరళముఁ గొని మది సం
స్మరియించుట మానసికము స్వాధ్యాయ మగున్.

తే. అందు వాచికజపమున కధికతర ము
పాంశుజప మయ్యు పాంశుజపమున కధిక
తరము మానసజప మగుదాని కధిక
తరము లే దని తెలియు మోధర్మనిరత.

తా. స్వాధ్యాయము వాచికమని ఉపాంశువని మానసికమని మూఁడువిధములు. అందు అన్యునికి వినఁబడునట్లు పఠించుట వాచికము; అన్యునికి వినఁబడకుండునట్లు పఠించుట ఉపాంశువు; ప్రత్యక్షరమును విరళించి మనసునందే జపించుట మానసికము.

ఈశ్వరప్రణిధానలక్షణము

సీ. కర్పూరంబు లఖిలోపకరణంబులును గాఁగ
బ్రాణంబు లుపచారభటులు గాఁగ
గంగాప్రముఖనాడికలు జలంబులు గాఁగ
షట్కమలములు పుష్పములు గాఁగ
జఠరాగ్నిహోత్ర ముజ్జ్వలధూపముం గాఁగ
బటుజీవకళలు దీపంబు గాఁగ
నందితానందంబు నైవేద్యముం గాఁగ
రవిశశిజ్యోతు లారతులు గాఁగ
తే. నంగదేవాలయమున సహస్రకమల
పీఠమున శాంతిజనకజోవేతుఁ డగుచుఁ
జెలఁగుపరమాత్ము రాము నర్చించుచుండఁ
దత్త్వవిదు లీశ్వరప్రణిధాన మండ్రు.

తా. జ్ఞానేంద్రియములును కర్మేంద్రియములును అంతరింద్రియములును పూజా పాత్రములుగాను, దశవిధప్రాణములు పనివాండ్రుగాను, గంగాయమునాసరస్వత్యాది నామములుగల ఇడ పింగళ సుషుమ్న మొదలగు నాడులు అభిషేకాదిజలములుగాను, ఆధారాదిషట్కమలము లుపచారములుగాను, జఠరాగ్ని ధూపముగాను, చిత్కళలు దీపములుగాను, బ్రహ్మానందము నైవేద్యముగాను, సూర్యచంద్ర మండలజ్యోతు లారతులుగాను, శరీర మనెడు దేవాలయమందలి సహస్రారకమల మనెడిసింహాసనమున శాంతియను సీతతోఁగూడిన పరబ్రహ్మ మను శ్రీరాముని నెల్లప్పుడు పూజించుచుండుటయె యీశ్వరప్రణిధాన మని బ్రహ్మవాదులయిన పెద్దలు పలుకుదురు.

యోగాసనముల లక్షణములు

౧. వీరాసనము.

క. ఒకతొడపై నొకపాదము, నొకపాదము మీఁదఁ దొడయునునిచిళకీరం
బకుటిలగతి నిల్పినఁద, క్కిక యది వీరాసనంబు కైవడి యయ్యెన్.

తా. ఒకతొడమీఁద నొకపాదమును మఱియొకపాదముమీఁదఁ దక్కిన తొడయంను చేర్చి శరీరము వంకర లేకుండ నిల్పినేని వీరాసన మగును.

2. స్వస్తికాసనము

క. పిక్కలతొడలనడుములం
దొక్కటఁ బదతలము నిడి సమున్నతి నొడలిఁ
నిక్కించిన నీయాసన
మక్కజముగ స్వస్తికాహ్వయం బగు జగతిఁ.

తా. జంఘోరువులనడుమ పాదములఁ గొనిసి శరీరము చక్కఁగ నిక్కించె నేని స్వస్తికాసన మనుట.

3. పద్మాసనము

శా. వామాంకంబున దక్షిణాంఘ్రియును దద్వామేతరాంకంబునఁ
వామాంఘ్రిన్ ఘటియించి పశ్చిమదిశాద్వ్యాస్థంబులో చేతులఁ
సేమం బొరఁగఁ గాళ్లయంగుళములం జేకొన్నఁ బద్మాసనం
బౌ ముక్కుంగొనఁ జూపునుం జుబుకహృద్వ్యోమసంగమున్ గద్దినఁ.

తా. ఎడమతొడమీఁద కుడిపాదమును కుడితొడపై ఎడమపాదమును నిగిడి, వెనుక ప్రక్కగ కుడిచేత నెడమతొడమీఁదనున్న కుడికాలి పెద్దవ్రేలును ఎడమచేత కుడితొడ మీఁదనున్న ఎడమకాలిపెద్దవ్రేలును పట్టుకొని, ముక్కుమీఁది గడ్డమునం చి భ్రూమధ్యమందు దృష్టి నిలిపెనేని పద్మాసన మగును.

4. మత్స్యాంతరపద్మాసనము

సీ. అది పద్మబంధంబె యగు నైన నుత్తాన
చరణాబు లూరుసంస్థములు గాఁగ
నూరుమధ్యంబున నుత్తానకరతల
ద్వయమును రాజదంతముల మొదట
మా త్తియుండెడిరసనాగ్రంబుఁ దొంటిభా
తినయున్న చుబుకంబు దృష్టి గలిగి
మారుతం బల్లనఁ బూరించు చుండిన
నది పద్మ మగు మత్స్యాంతరమునందు

తే. మఱియు నిది మత్స్యమతము పద్మమునఁ బూర్వ
మట్ల యుండుచు సంస్ఫుటహస్తయుగ్మ
మున గుదాకుంచనముఁ జలదనిలపూరి
తము విసర్జనవిధియు ధ్యానమును వలయు.

తా॥ ఎడమతొడపయిన కుడిపాదమును, కుడితొడపై నెడమపాదమును, వెలికిల నుంచి హస్తములు రెండుతొడలపయి వెలికిలనుంచి నాసాగ్రమందు లక్ష్యముంచి దంత మూలమున నాలుక హత్తించి వక్షమందు గడ్డంబుంచి మెల్లమెల్లగవాయువునుపూరించు చుండె నేని మత్తాంతరపద్మాసనమగును. మఱియును మునుపటివలె పద్మాసనమందుండి చుబు కంబు వక్షంబున హత్తించి చిత్తంబుసందు ధ్యానంబుచేయుచు అపానమును ఊర్ధ్వ ముగా రేచించి కుండలీశక్తియుక్తముగ నిలిపి ప్రాణవాయువును విడువఁగా నధికజ్ఞానబోధ కలుగును. దీనిచేత నాడీద్వారమందు గాలి నిల్చును. మృతులగువారు ముక్తులగుదురు. ఇదే బద్ధపద్మాసనము. ఇదే ముక్తపద్మాసనము.

౫. యోగాసనము

క. యోగవటజానుయుగసం
యోగంబునఁ బదతలంబు లుద్వి నిలిపి లో
నీఁగినకరముల నుండిన
యోగాసన మంద్రు దీని యోగ విధిజ్ఞుల్.

తా. హంసదండము మోకాళ్లక్రిందనుంచుకొని పాదముల నేలపయి నిలిపి, తొడలనడుమ చేతులఁ జొనిపి పిక్కలఁబట్టుకొని, ఆత్మావలోకనముఁ జేయుచుండె నేని యోగశాస్త్రవేదులు దీనిని యోగాసన మందురు.

౬. కూర్మాసనము

క. వీడఁబడినగుల్ఫంబులఁ
గూడఁగ సంధించి పట్టి గుద మలవడఁగాఁ
బీడించిసఁ గూర్మాసన
మీడితమతి నెఱుఁగుదురు యవిహాంద్రులు దీనిన్.

తా. ఆధారమునకు ఉభయపార్శ్వములయందు రెండుకాళ్లమడమలు హత్తించి నిక్కి చక్కఁగా గూర్చుండె నేని కూర్మాసనము.

౭. ఉత్తానకూర్మాసనము

తే. కుక్కుటాసనబంధంబుఁ గూర్చిసట్టి
కరయుగంబుల మెల్లనఁ గసుదరంబు
బంధనముఁ జేసి వెలికిలఁబడినకూర్మ
మట్ల పడఁగ నుత్తానకూర్మాసనంబు.

తా. కుక్కుటాసనస్థుఁడైయుండి రెండుచేతులతో కంఠమువట్టుకొని కూర్మముపలె వెలికిలఁబడియుండె నేని యుత్తానకూర్మాసనము.

౮. భద్రాసనము

తే. అండములక్రిందనెలవులయందు సుభద్రము
పార్శ్వములు రాయి రెండుగుల్బమునఁ బట్టి
పార్ణిపదములఁ గరములఁ బట్టి నిశ్చ
లాత్ముఁడై యుండెనేని భద్రాసనంబు.

తా. అండములకు క్రింద ప్రక్కలయందు గుల్బమండలమునిచి, మడిమలు రెంటిని రెండుచేతులఁబట్టి కదలకుండఁగ భద్రాసనస్థుఁడగువాఁడు సర్వరోగములను వ్యాధులను బాపుచుండును.

క. భానుపద్మాసనసిద్ధాసనము గృహస్థవర్తనాతీతులకుఁ (?)

తా. గృహస్థాశ్రమస్థులు పద్మాసనస్థులై యుండుట యుక్తము కాదను గృహస్థులకు పద్మాసనమును తక్కినయాశ్రమస్థులకు సిద్ధాసనమును మే లనుట.

౯. సిద్ధాసనము

శా. యోసిద్ధాసనముఁ బార్ష్ణిభాగఘటనాయుక్తిన్ బ్రబంధించుచుఁ
దాసద్వేడ్రమువీఁద నోజ నొక పాదం బూన సిద్ధాసనం
బౌ సం దింద్రియనిగ్రహంబును సుదేసస్థాణుభావంబు యో
గానందైకమనంబు భూర్భియుగళమధ్యాలోకమున్ గల్గిక.

తా. ఎడమకాలిమడమ మూలాధారమందు, కుడికాలిమడమ లింగస్థానమందుంచి శిరోగ్రీవభుజంబులఁ జక్కగా నికుంచి భ్రూమధ్యావలోకనముఁ జేయుచుండిన సిద్ధాసనమగును. దీనిచే నింద్రియనిగ్రహము శరీరపాటవము నిర్మలచిత్తవృత్తి గలుగును.

౧౦. మతాంతరసిద్ధాసనము

క. వెండియనుసవ్యగుల్బము, దండమువైఁ బెట్టి మీఁద దక్షిణగుల్బం
బుండఁగ నవక్రముగఁ గూర్చుండిన సిద్ధాసనంబయకాఁబట్టుమునక్క.

తా. లింగమువీఁద నెడమ మడమనుంచి దానిపై కుడిమడమనుంచి, ముందువలె సాసాగ్రమునీక్షించుచుండిన నిది మతాంతరసిద్ధాసనమనుట. దీనిని వజ్రాసనమని ముక్తాసనమని గుల్ఫాసనమని బహువిధములఁ జెప్పుదురు. ఇది సకలాసనములలోఁ మేలైనది. ముక్తిద్వారకవాటపాటనపటువైనది.

౧౧. సింహాసనము

శా. అండాభస్థ్నలి మూరుపార్శ్వముల సవ్యాసవ్యాగుల్భద్వయం
బొండొంటిం గ్రమహీనభంగి నిడి దోర్యగ్జాంగుళ్ళు ల్జానులం
దుండం వ్వే ప్రసరించి నిక్క వివృతాస్యం డైనసింహాసనం
బొండేమిం గనఁ బోక నాసికముఁ దా నోలిం బరీతింపఁగన్.

తా. అండములక్రిందనెలవులయందు తొడలనెసటి భాగములు సోఁకునట్లు కుడి యెడమమడమల మార్చియుంచి కుడియెడమచేతులవ్రేళ్లను మోఁకాళ్లమీఁద సవ్యంబుగ వడల్పుగ నుంచి నిక్కకూర్చుండి నోరుదెఱచికొని భ్రూమధ్యమందలి చిద్బిందువును తిలకించుచున్న సింహాసన మనుట.

౧౨. కుక్కుటాసనము

క. జలజాసనంబునం గర,ములు జానూరువులమధ్యమునఁ జొనిపి ధరణీ
నిలిపి గగనమున నంగం,బులవడనిలువంగఁగుక్కుటాసనమయ్యెన్.

తా. పద్మాసనముననుండి మోఁకాళ్లతొడలసందుల చేతులను దూర్చి హస్తముల నేలనూని పైనెగసిన ట్లుండిన కుక్కుటాసన మగును.

౧౩. గోముఖాసనము

క. వామదిశ పృష్ఠపార్శ్వము, ధామముగా దక్షగుల్భతలమును నట్లే
వ్యాపుగుల్భముపలనిడ, గోవదనమిదాయాససంబుగోముఖభాతిన్.

తా. ఎడమకాలిమడమ కుడివీఁపుప్రక్కను, కుడికాలిమడమ నెడమవీఁపుపైపు గాను మోఁకాలిమీఁద మోఁకాలు గదియనుంచి యొడలు చక్కగ నిక్కించి భ్రూమధ్యావలోకనము చేయుచుండెనేని గోముఖాసనంబగును.

౧౪. ధనురాసనము

క. మునుపాదాంగుష్ఠంబులు
దనచేతులు చెవులు దాఁక ధనువు దివియున
య్యనువున నెడమ: గుడిఁ దివియ
ధనురాసన మండ్రు యోగతత్త్వవిధిజ్ఞుల్.

తా. పాదాంగుష్ఠములు రెంటిని రెండుచేతుల ధనురాకృతిగ వీఁపు వెనుక కెత్తుఁచు, సరిగాఁ బట్టియుండిన ధనురాసన మగును.

౧౫. మయూరాసనము

మహాప్రస్థర. ధరణిస్థాస్థలంబుల్దగులనిలుపుచున్దండమువంబోలెదత్కూ
ర్పరయుగ్మ న్యస్తనాభీభవనతలయుగోద్భాసియై యున్నతాస్య
స్థిరఁ డైయాకాశదేశస్థితి నిలిచినఁ దా శ్రీమయూరాసనం బౌ
హరియించున్రోగదోషాయతనవిషసమూహంబుల న్రంహాయు క్తిన్.

తా. చేతుల మేలనూని మోచేతుల నాభియురప్రక్కలనుంచి ముఖము పైకెత్తి కాళ్లు చాచి నెమలితోకవలె పైకెత్తిన మయూరాసనమగును. దీనిచే నుదరగుల్మాది రోగములును సర్వపాపములును వేగముగా నశించును. జఠరాగ్ని ప్రజ్వరిల్లి విషము నయిన జీర్ణింపఁ జేయంను.

౧౬. కపాలాసనము

సీ. ఊర్ధ్వసంస్థితనాభియును నధస్తాలువు
నూర్ధ్వభానుఁడు నధోయు క్తిశశియు
నూర్ధ్వపాదంబులు నొగి నధశ్శిరమును
గలయఁది విపరీతకరణసంజ్ఞ
గలకపాలాసనక్రమ మయ్యె గురువాక్య
మున నది సిద్ధించు జనుల కెలమి
నిత్యంబు నభ్యాసనిరతున కీకపా
లాసనం బఖిరోగాళి జెఱిచు

తే. జఠరవహ్ని వర్ధిలఁ జేయు జగతి నట్టి
సాధకులకు నాహారంబు సంగ్రహింప
జను బహుళముగ నల్పభోజనముచేత
ననిలవేగంబు విడిపించు నతనితనుపు.

తా. ఈయాసనము ప్రతిదినము యామమాత్రమభ్యాసము చేయుచుండిన మూఁడు నెలలకు పిదప వలీకలితవిరహితాంగుండును మృత్యుంజయుండు నగును.

శ్లో. 'నాభిస్థానే వసే దగ్ని ర్హృదయ స్థానే దివాకరః,
భ్రూమధ్యే వర్తతే చంద్ర శ్చంద్రాగ్రే చ వసే న్మనః.''

తా. తలక్రిందుగ నిలిచి భ్రూమధ్యమునందలి చిద్బిందువును చూచుచుండెనేని కపాలాసన మనుట.

౧౭. ముక్తాసనము

క. పదగుల్బంటిస గుబమున్, గదియంగా నిల్చి యంకగతమ్మై యుండం
బద మొకటి సంఘటించిన, నదిముక్తాసనమవ్వ ప్రపుగుఁజేఁ నమురక్.

తా. ఎడమకాలి మడమచే మూలాధారమును గప్పి తుడియడుగు నెడమతొడ మీఁదు నుంచిన అది ముక్తాసన మగును.

౧౮. టిట్టిభాసనము

క. పైలికిలఁ జరణాతలంబుల్ పిలుచుం దేచ్చి ధరణితిత్తంబున సిలుమం
గలిగెడు కట్లుగఁ గరమున్, గలపశ్చిమతానమ్ము టిట్టిభాసన మయ్యెక్.

తా. పాదములు పైలికిలనుండ శిరస్సుపైఁ గదియించి చేతులతోఁ బూనికగా నిలిచి వెనుకటిభాగము పైకెత్తఁగాఁ డిట్టిభాసన మగును.

౧౯. పశ్చిమతానాసనము.

చ. పదముల భూమి దండములభాతిగఁ జూచి కరాంగుళంబులక్
బదయుగళాగ్రము ల్బిగియఁబట్టి లలాటము జానుయుగ్మముం
బదిలముగా ఘటింప నిది పశ్చిమతానము దీనరోగము
ల్దదియవు పశ్చిమంబునను గాలియగున్ జఠరాగ్ని కార్శ్యముల్.

తా. నేలమీఁద రెండుకాళ్లు చక్కఁగాఁ జాచి, రెండుకాళ్లబొటనవ్రేళ్లు రెండు చేతులఁ బట్టికొని మోఁకాళ్లమీఁద లలాట మించునేని పశ్చిమతానాసనము. ఇందున వాయువు పశ్చిమమార్గముగా నడుచుటవలన జఠరాగ్ని ప్రజ్వరిల్లి కడుపుపల్చనై రోగములు నశించును.

౨౦. పూర్వతానాసనము.

తే. వరుస మోఁగాళ్లు నేల మోపంగ మడిచి
మడమలును బిఱుఁదులును గూర్చి హస్తకంబు
నడుముఁ గరకూర్పరంబుల నదిమి మోపి
నడు మెగయ నున్నఁ బూర్వతానం బటండ్రు.

తా. కాలివ్రేళ్లు మడిచి భూమిమీఁద నిల్పి మడమలును పిఱుఁదులును జేర్చి శిరస్సునఁ జేతులతోడను నడుమును మోఁచేతులతోడను అదిమిపట్టుకొని నడుమును నిక్కించిన పూర్వతానాసన మగును.

౨౧. ఆర్ధకూర్మాసనము

చ, పదతలము ల్ధరాతలము పైఁ గడుఁడగ్గఱి నిల్పి లోతొడల్
గదిసిన జంఘలున్ హస్తకీలలాటము మోపినజానుయుగ్మము

బ్రిదులక యుండుమా స్థపరిపీడితజానువు గల్గియుండెనే
నిది యగు నర్భకాసన మహీనసుఖాస్పదమండ్రు సంయములో.

తా. పిఱుఁదులు క్రింద మోపియైనను గొంతు మార్చుండి మోకాళ్లను చేతులతో చుట్టి పట్టుకొనిన అర్భకాసనము. ఇది యత్యంత సుఖాస్పదము.

౨౭. కామదహనాసనము

చ. అవనితలంబు బొందఁగఁ బదాంగుళిమూలములోన నిల్పి జా
నువులు సభస్థలంబునన సూలోకన బొందియుగంబు యోనిపై
దవులఁగ యోగదండఘటనాస్థితి మా స్థతలంబు లుండెనే
నవికళ మైనకామదహనాసన మండ్రిది యోగతత్పరుల్.

తా. మునిప్రేక్ష నేలమీఁద నిల్పి మోకాళ్లక్రింద నూనక పిఱుఁదులు మడమలు నొరయున ట్లుండి నాంసదండములమీఁదఁ జేతుల నూని నిక్క భుగ్నమధ్యాలోకనము చేయుచున్న యోగశాస్త్రవేదులు కామదహనాసన మని పల్కుదురు.

౨౮. ప్రాణాయామలక్షణము

తే. ప్రణవపంచాక్షరాష్టాక్షరాదికముల
మాత్రగాఁ జేసి పూరకమాత్రలకును
రెట్టికుంభకమున నిల్పి రేచకంబు
నాడిశోధన మట్ల చేయంగవలయు.

తే. సోముదెస గాలిఁ గొనుచు సుషుమ్నఁ బట్టి
సూర్యదెస వీడి క్రమ్మఱి సూర్యవలని
పింగళంబునఁ గొనిపట్టి పిదప నిగుడ
విడువవలయు యథాశక్తి నుడుగ కెపుడు.

తా. ఓంకారము పంచాక్షరము అష్టాక్షరము మొదలగుమంత్రములలో ఒక్కమంత్రమును ఒక్కమాత్రగాఁజేసి పూరకమందు నిర్ణయములగు మాత్రలకంటె రెట్టిగా కుంభకమునందు నిలిపి, రేచకమునందు పూరకమందలిమాత్రలలో సగము నిర్ణయించి సుషుమ్నానాడియందలి వింతలఁ జూడవలయును. మఱి యెడమముక్కున ప్రాణవాయువును పూరించి సుషుమ్నయందు నిల్పి కుడిముక్కున విడిచి మరల కుడిముక్కునపూరించి సుషుమ్నయందు నిల్పి యెడమముక్కున విడుచుచు, నీతీరున నెల్లప్పుడు యథాశక్తిఁ ప్రాణాయామము సేయుచు నుండవలయును. ఈప్రాణాయామము ప్రాకృత మని వైకృత మని కుంభక మని త్రివిధము. అందు నేటిదినము సూర్యోదయము మొదలు రేపటి

సూర్యోదయమువఱకు మూలాధార కమలంబున గణపతికి ఆఱునూఱును, స్వాధిష్ఠాన కమలమున బ్రహ్మకు ఆఱువేలును, మణిపూరకకమలంబున విష్ణుదేవునకు ఆఱువేలును, అనాహతకమలంబున రుద్రునకు ఆఱువేలును, విశుద్ధకమలంబున నీశ్వరునకు సహస్రంబును, ఆజ్ఞేయకమలంబున సదాశివునకు సహస్రంబును, సహస్రారంబున గురువునకు సహస్రంబును, అజపాగాయత్రీమంత్రజపమును సమర్పించుటే ప్రాకృతప్రాణాయామము. రేచక పూరక కుంభక క్రమములచేత తొలుత అధస్సంచారముగల ప్రాణవాయువునందు ఊర్ధ్వసంచారముగల యపానమును, రెచుక అపానమందు ప్రాణమును చేర్చుట వైకృతప్రాణాయామము మూలబంధ ఉడ్యాణబంధ జాలంధరబంధముల గావించి రేచక పూరకములను నిలిపి ప్రాణాపానములను రెంటిని రేయింబవ లొక్కఫక్కగ నిలుపుట కుంభకప్రాణాయామము. రేచక మనఁగా ప్రాణవాయువును మూలాధారమునుండి బ్రహ్మరంధ్రపర్యంతము సుషుమ్నానాళద్వారముగ నుత్థాపనముచేయుట; పూరకమనఁగా: బ్రహ్మరంధ్రపర్యంతము రేచించిన వాయువును మరల సుషుమ్నానాళద్వారముగ మూలాధారమునఁ జేర్చుట. కుంభకమనఁగా రేచించిన వాయువును బ్రహ్మరంధ్రమందు మాత్రాసంఖ్యగ నిలుపుట. ఇదే యూర్ధ్వకుంభకము. పూరించిన వాయువును మాత్రాసంఖ్యగ మూలాధారమున నిలుపుట అధోకుంభకము.

బంధత్రయనివరణము

తే. గుహ్యమున వామపాదంబుఁ గూర్చి యితర
పాదమూలంబు నాభినిఁ బరగఁ జొబుక
మురమునను జేర్చ నిది బంధవరము లంద్రు
ఆర్యనుత వీనిఁ దెలియుము మీ వాత్మయందు.

క. మడమను యోనిస్థానము, విడువక బంధించి యూర్ధ్వవీథికపానుఁ
వడి నాకుంచనమునఁ గొని, పడ నాకర్షింప మూలబంధం బయ్యెన్.

తే. కృత్రిమము లేక నాభికిఁ గ్రిందు మీఁదు
బలిమి మై బంధనము సేయ వలయు దీనిఁ
బరమయోగీంద్రు లుడ్యాణబంధ మంద్రు
బంధములలోన నుత్తమం బంద్రు దీని.

తే. కంఠ మాకుంచనము చేసి కడు దృఢముగ
హృదయమునఁ జొబుకము నిల్ప నిదియ కాదె
భవ్యజాలంధరాభిఖ్యబంధ మూర్ధ్వ
భాగమున నున్న యమృతనిబంధకంబు.

తా. అంఘ్రిమూలమున మూలాధారచక్రంబుఁ బీడించి ప్రాణంబు బిగియఁబట్టి అని శివయోగసార భాగవతాది గ్రంథములలోఁ జెప్పఁబడియున్నది గనుక గుదగుహ్యములయం దపానుని సంచార మగుటవలన మెడమమడమచేత గుదస్థానమును బంధించుటయే మూలబంధము. కుడిమడమచేత నాభిని బంధించుటే ఉడ్యాణబంధము. గడ్డము ఱొమ్మునందుంచుటే జాలంధరబంధము. ఈబంధత్రయమందు సుస్థిరులై హఠయోగసిద్ధిగల యోగీంద్రులు వార్ధక్యవ్యాధిమృత్యు భయములు లేక మోక్షసామ్రాజ్యపట్ట భద్రులయి యుందురు. సత్యము.

సమాధిలక్షణము

సమాధి సవికల్పక మని నిర్వికల్పక మని ద్వివిధము. అందు సవికల్పకము దృశ్యానువిద్ధసవికల్పక మని, శబ్దానువిద్ధసవికల్పక మని యిరు తెఱంగులు కలది యగును. ఈరెండును నిర్వికల్ప మొక్కటియును గూడి మూఁడునిధము లయ్యెను. ఈమూఁడును బాహ్యాంతరభేదములచేత బాహ్యదృశ్యానువిద్ధ సవికల్పకసమాధి యని, బాహ్యశబ్దానువిద్ధ సవికల్పకసమాధి యని, బాహ్యనిర్వికల్పకసమాధి యని, అంతరదృశ్యానువిద్ధ సవికల్పక సమాధి యని, అంతరశబ్దానువిద్ధ సవికల్పకసమాధి యని, అంతరనిర్వికల్పకసమాధి యని ఆఱువిధములు.

ఆ. ఎదుటఁ గానుపించు నెల్లచిదాభాస
కళలు తనకు వేఱు గా వటంచుఁ
దెలియు తెలివి నెపుడుఁ దెలియుట బాహ్యదృ
శ్యానువిద్ధ మనఁగ నలరు వత్స.

క. అంతర మగు ద్వాదళంబున, వింతగఁ జూఱట్టుకళల వీక్షించుచుఁ దా
సంతసమందుచు నుండుట, యంతర్దృశ్యానువిద్ధ మనఁబడు సుమతీ.

తే. బాహ్యమునఁ బెక్కుగా వినఁబడెడిశబ్ద
తతులఁ దెలిసెడు తెలివిరీతి నటంచుఁ
దెలిసి యానందరసమునఁ దేలుచుంట
బాహ్యశబ్దానువిద్ధమై పరఁగు వత్స.

క. అంతర్హృదయనభంబున, సంతత మొగిమ్రోయు ప్రణవశబ్దంబుల నా
ద్యంతమువినుతను దెలియుట, యంతర్దృశ్యానువిద్ధ మనఁబడుంబుర్వీ.

ఆ. బాహ్యదృశ్యశబ్దపటలంబుఁ గనునాత్ముఁ
గనుట బాహ్యనిర్వికల్ప మాంత

రస్థదృశ్యశబ్దరాశిం గన్గొనునాత్ముం
గనుట లోనినిర్వికల్ప మనఘు,

తా. మఱియొకవిధమగు ప్రాణాయామము. కుడిముక్కు ఇడ, ఇదే సూర్యనాడి. ఎడమ ముక్కు పింగళ, ఇదే చంద్రనాడి. వీనియందు సంచరించు ప్రాణవాయువును బ్రహ్మ బీజమైన ప్రణవమునందలి అకార ఉకార మకారములను మూటిని మూడుమాత్రలనుగా జేసికొని వానిలో అకారముచేత సూర్యనాడిని పండ్రెండుమాత్రలకాలమును, మకారముచేత చంద్రనాడిని పదియాఱుమాత్రలకాలమును భరించు ఉపకారముచేత రెండునాడులును చేర్చి పదిమాత్రలకాలము సుషుమ్నయందు డుంభించి, పిదప నడినాళంబుచేత క్రమంబుగా భరించుట ప్రాణాయామము. ఇట్లు బాల్యకౌమారయౌవన వృద్ధనిమిత్తంబులనెడు చేష్టలకు ప్రాతఃకాలము మధ్యాహ్నకాలము సాయంకాలము అర్ధరాత్రకాలము వీనియందు ప్రతిదినమును ప్రతిపేళను ఇరువదిమార్లు తప్పక ప్రాణాయామము చేయుచుండెనేని వాయువు స్థిరపడి వెనుక కేవల కుంభకమునకు పూర్వమగును. ఈ ప్రాణాయామలక్షణము లనేకవిధములుగ నుండును గావున, గురూపదేశమునఁ దెలిసికొనవలయును.

ప్రత్యాహారలక్షణము

వర్ణరూప ధ్వనిస్పర్శములయిన సకలశబ్దములను వినుట, మృదుత్వ కఠినము ఉష్ణము శీతము మొదలగు స్పర్శములను తెలిసికొనుట, పొట్టి పొడుగు లావు సన్నము నలుపు తెలుపు ఎఱుపు ఆకుపచ్చ మిశ్రము లని పదివిధము లయిన రూపములఁ జూచుట, ఉప్పు పులుపు కారము తీపు చేదు ఒగరు అనుమ్రడసములును ఎఱుఁగుట, సుగంధ దుర్గంధ మిశ్రగంధములను మూరుకొనుట, సుశబ్దములను అపశబ్దములను పలుకుట, ఇచ్చుట పుచ్చుకొనుట లోనగుపనులను జేయుట, నమచుట ఎగురుట పరుగెత్తుట మొదలగు పనులను గావించుట, మలవిసర్జనముచేయుట, సురతాదులచేత సానందించుట, సంశయించుట, నిశ్చయించుట, చంచలించుట, అభిమానించుట అనుగుణములనుండి శ్రోత్రము త్వక్కు చక్షువు జిహ్వ ఘ్రాణము వాక్కు హస్తము పాదము పాయువు గుహ్యము అనెడు పదునాలుగింద్రియములను త్రిప్పుట ప్రత్యాహారము.

ధ్యానలక్షణము

క. మానసకమలమునందున, శ్రీనారాయణునిమూర్తిఁ జింతించుచు లో
ధ్యానము నేయుట సగుణ, ధ్యానంబనియంద్రు సుజను లమలవివేకా.

సీ. కమలాసనస్థుఁడై కాయంబు నిక్కించి
కపము లూరులఁ జేర్చి కనులు మూసి

దేహేంద్రియప్రాణధీమనాదిక మెల్ల
దృశ్య మే గాను దద్భక్కు నేను
దృశ్య మే: గాను దద్భక్కు నే ననువృత్తి
దృశ్యంబ కానఁ దద్భక్కు నేన
యని విజాతిప్రత్యయనివృత్తిగా సజా
తిప్రత్యయప్రవృత్తిక్రమమున
తే. నాత్మ తానైనయందాఁక నయ్యనేక
దృశ్యపృగ్వృత్తులను నిషేధించుకొనుచు
ననిశ మాత్మావలోకన మందుచుంట
నిర్గుణధ్యాన మనఁ జెల్లు నిర్మలాత్మ.

తా. ధ్యానము సగుణధ్యానము నిర్గుణధ్యానము అని రెండువిధములు. అందు హృదయపద్మమందు తటస్థలక్షణస్వరూపుఁడయిన విరాట్పురుషుని నిలిపి మనస్సుచేత సమస్తవస్తువులను గల్పించి షోడశోపచారములను జేసి ధ్యానించుటయే సగుణధ్యానము. పద్మాసనంబుననుండి శరీరంబు నిక్కించి మస్తకంబుపయి నోడలపై నుంచి నేత్రములు మూసి స్థూల సూక్ష్మ కారణశరీరములును పంచవాయు గింద్రియంబులును సకలవిధ ప్రాణంబులును దృశ్యములు. ఆ దేహేంద్రియప్రాణంబులు నేనుగాను. వీనిని వీక్షించు సాక్షిని. సాక్షిని నే ననెడు వృత్తియందును దృశ్యమే గనుక ఆవృత్తిని బాధసాక్షిని అని మాయాకల్పితమై విజాతీయములగు యీయస్మత్ప్రతీతిప్రత్యయగోచరాదులనెడు బహిర్దృశ్యములను, సజాతీయములగు అస్మత్ప్రతీతిప్రత్యయగోచరాదులనెడి యంతర్దృశ్యములను, ఆదృశ్యములకు సాక్షి ననెడు వృత్తిని నిషేధించుచు, సత్యజ్ఞానానంద నిర్మలాఖండస్వరూపమై సర్వదృక్కగు పరబ్రహ్మము తా ననెడు దార్ఢ్యము గలుగుదాఁక ఎల్లప్పుడు నిర్వికల్పబ్రహ్మనిష్ఠ గలిగియుండుటే నిర్గుణధ్యానము.

ధారణాలక్షణము

మూలాధారము స్వాధిష్ఠానము మణిపూరకము అనాహతము విశుద్ధము ఆజ్ఞేయము సహస్రారము అనెడు కమలములయందు వానికి నధిదేవతలైన గణపతి బ్రహ్మ విష్ణు రుద్ర ఈశ్వర సదాశివ గురుచరణములను అక్కడక్కడ ధ్యానించునపుడు మనస్సును నిలుపుటే ధారణాయోగము. ప్రత్యగాత్మనైన నేనే పరమాత్మను; ఆ పరమాత్మయే ప్రత్యగాత్మ అని నిశ్చయించుండుటే సమాధి; అని ఈవిధముగ అభ్యాసయోగము ఎనిమిదంగములు కలిగియుండును. అది చిత్తపరిపాకము లేనివారికి తగినది. మిక్కిలి కష్టతరమైనది. ఈ అభ్యాసయోగమును వాడుక చేసినవారికి అణిమాద్యష్టసిద్ధి

శ్వర్యముల నిచ్చును. బ్రహ్మజ్ఞానమును వృద్ధిఁబొందించును. చిత్తపరిపాకము గలవారికి జీవేశ్వరైక్యజ్ఞానము నిచ్చును. అతి సులభమైన జ్ఞానయోగమే రాజయోగ మని చెప్పఁ బడును. ఈయభ్యాసయోగ జ్ఞానయోగసిద్ధికి శ్రీరాముని పాదారవిందములయందు భక్తి గలిగియుండుటే కారణము అని తాత్పర్యము. ఈ తాత్పర్యముం దుదాహరింపఁబడిన పద్యములు శుకచరిత్రము శివయోగసారమునందలి వని యెఱుఁగవలయును.

అష్టైశ్వర్యముల వివరణము

సీ. అణుజంతువులయందు నణువై చరించుట
యణిమాహ్వాయైశ్వర్య మలఘుచరిత
యబ్జజాండాదిమహాన్మహాం డై యుంట
మహిమాఖ్యభూతి నిర్మలవిచార
బ్రహ్మాండమునకంటె భార మై యుండుట
గరిమాఖ్యసంపత్తి కలుషదూర
యమురాద్రిసదృశుఁడై యతిసూక్ష్మగతి నుంట
లఘిమావిభూతి సల్లలితహృదయ

తే. వాంఛితార్థావలంబసావాప్తి ప్రాప్తి
గగనగమనాదిసిద్ధి ప్రాకామ్య మొప్ప
శశిముఖ నియామకత్వ మీశత్వ మఖిల
జీవవశ్యప్రవృత్తివశిత్వ మనఘ.

తా. అణుప్రమాణములైన ప్రాణులయందు పరమాణుప్రమాణుఁడై యుండుట అణిమ. బ్రహ్మ విష్ణు రుద్ర మహేశ్వర సదాశివ విరాట్పురుషాండములకంటె పెద్ద వాఁడైయుండుట మహిమ. బ్రహ్మాండములకంటె భారమైయుండుట గరిమ. మేరు వంతటి బరువు గలిగియుండి దూది లేశమువలెఁ దేలికయై యుండుట లఘిమ. ఇట్టి పదార్థములను లభింపఁజేసికొనుట ప్రాప్తి. గగనగమనాదిసిద్ధి ప్రాకామ్యము. సూర్య చంద్ర మహేంద్ర ఉపేంద్ర అగ్ని ప్రముఖ దేవతలను పనులలో నియమించుట యీశత్వము. సకల జంతువులను వశముచేసికొనుట వశిత్వము.

శా. ప్రత్యక్షోపగమంబుఁ బొందనమ నభ్యాసంబుఁ గావింపఁగా
నత్యంతోరుసుఖంబు ధర్మ మతిగుహ్యం బుత్తమం బొద్యనుఁ
సత్యం బాగమసిద్ధ మాదిమునిరాట్సంస్తుత్యము న్వేద్యమున్
నిత్యానందము రాజయోగము మహానిర్వాణమార్గం బగున్. 87

టీ. ప్రత్యక్షోపగమంబుక్ - ప్రత్యక్ష=ప్రత్యక్షముగా గానవచ్చు ప్రపంచమును, (అనఁగాఁ ప్రపంచభ్రాంతిని,) అపగమంబు=నశింపఁజేయునదియు, పావనమును = పరిశుద్ధమైనదియుఁ నగు, అభ్యాసంబుఁ గావింపఁగాక్ =అభ్యాసము నాచరించిన్నట్లైన, అత్యం...ఖంబు-అత్యంత=నశింపని, ఉరు = అధికమైన, సుఖంబు = చిత్తశాంతిని గలిగించునదియు, ధర్మము=పుణ్యరూపమైనదియుఁ, అతిగుహ్యంబు = మిగుల రహస్యమైనదియుఁ, ఉత్తమంబు-శ్రేష్ఠమైనదియు, ఆద్యమున్ = అనాదిసిద్ధమైనదియు, సత్యంబు = శాశ్వతమైనదియు, ఆగమసిద్ధము-ఆగమ=శాస్త్రము మొదలగు నిరువదినొనిమిది యాగమంబులందును, సిద్ధము=ప్రసిద్ధమైనదియును, ఆది మునిరాట్సంస్తుత్యమును-ఆదిమునుల = పురాతనులగు సనకాది మహామునులను, రాట్ = ప్రభువులైన (లేక, గురువులైన) దక్షిణామూర్తి మొదలగువారలచే, సంస్తుత్యమున్ = స్తోత్రము చేయఁబడఁగలదియును, వేద్యమును = మోక్షేచ్ఛగలవారిచే నవశ్యము తెలియఁబడఁదగినదియుఁ, నిత్యానందమును-నిత్య = ఎడతెగని, ఆనందము = బ్రహ్మరూపమగు పరమానందము నొసఁగునదియు, ఐన రాజయోగము = యోగములలోఁ నుత్తమమగు జ్ఞానయోగము అయిన, మహాసిద్ధాంతమార్గంబు=ప్రసిద్ధమగు మోక్షమార్గమై, అగున్ =సిద్ధించును. (ఈ రాజయోగమే మోక్షమునకు చక్కని త్రోవ.)

రా. ఈజ్ఞానయోగమునకే రాజయోగ మని పేరు. ఇది మిగుల పరిశుద్ధమైనది. మోక్షేచ్ఛ గలవారిచే నవశ్యము తెలియఁబడినది. అనాదిసిద్ధమై దక్షిణామూర్తి హయగ్రీవుఁడు మొదలగు జగద్గురువులచే స్తోత్రపూర్వకముగా నాచరింపఁబడుచుండినది. వేదములలోను ఆగమములలోను ప్రసిద్ధమై "ఇదియే సర్వయోగములలో శ్రేష్ఠతమమైనది సత్యమైనది ఆనందస్వరూపమైనది" అని కొనియాడఁబడుచుండునది. రహస్యములలోఁ నెల్ల రహస్యతమమైనది. దీని నభ్యాసముచేయఁగా నవిద్యాప్రభావమువలనఁ దనకంటె వేఱుగాఁ గానవచ్చు నీ ప్రపంచము నశించును. (తనకంటె నన్యముగాఁ గానరాదు.) నిరతిశయమగు బ్రహ్మానందము (తానే బ్రహ్మ మని తెలిసికొనుటవలనఁ గలుగు నానందము) కలుగును. ఈ రాజయోగమే మోక్షమనను మార్గ మని తెలిసికొనుము.

ఆ. రాజగుహ్య మైనరాజయోగంబును
శ్రద్ధ లగుచు జనము లెల్ల
సంశ్రయింప లేక సంసారనసధిలో
మునుఁగుచుండుదురు విమూఢు లగుచు. 98

టీ. జనములెల్లన్ =మనుష్యులందఱును, శ్రద్ధానులగుచున్ = శ్రద్ధగలవారలై, రాజగుహ్యమైన=రహస్యములలోనెల్ల రహస్యమగు, రాజయోగంబును = జ్ఞానయోగ

మును, సంశ్రయింపలేక = ఆశ్రయింపక, విమూఢులగుచున్ = అజ్ఞానులై, సంసార వనధిలోన్ =సంసారసముద్రమున, మునుఁగుచుండుదురు.

తా. ఇట్లు పరమరహస్య మగు నీరాజయోగమును సద్గురువుల యనుగ్రహము వలన నెటింగి శ్రద్ధావంతులై యభ్యాసముచేసి కడతేర నిచ్చగింపక సంసారసముద్ర మున మునుఁగుచుఁ దేలుచు బాధ నొందుచున్నారు. ఈయోగ మెంత సులభమైనను వారు దాని నాశ్రయింప లేకున్నారు. వారి యజ్ఞానమున కేమందుము?

క. ఈరాజయోగమార్గం, బీరేడుజగంబులందు నెవ్వ రెఱుఁగ రా
త్మారామలసదపాంగా, పారకృపాయుక్తు లైనభక్తులు దక్కన్. 89

టీ. ఈరాజయోగమార్గంబు=ఈజ్ఞానయోగపద్ధతిని, ఈరేడు జగములందున్ = పదునాలుగు లోకంబులందును, ఆత్మా...క్తులు-ఆత్మారామ = సర్వాంతర్యామియగు శ్రీరాముని యొక్క, లసత్ =ప్రకాశించుచున్న, అపాంగ = కడగంటి చూపులయొక్క, (అపాంగశబ్దమునకు నేత్రాంత మనియే యర్థమైనను లక్షణావృత్తిచే కడగంటిచూ పని యర్థము చెప్పఁబడెను.) కృపాయుక్తులు = దయతోఁగూడిన, ఐనభక్తులు, తక్కన్ = తప్ప, ఎవ్వరెఱుఁగరు=ఎవ్వరును తెలిసికొనలేరు.

తా. ఈరాజయోగ మెంతరహస్యమైన దైనను ఆంతర్యామిస్వరూపుఁ డగు నీ రాముని యందు భక్తి కలిగి యీతని దయారసమునకుఁ బాత్రులై యుండువారలకుఁ గరతలామలకంబుగఁ దెలియఁబడును. ఇతరు లెవ్వరు నట్లు ఎఱుంగ లేరు. కావున ఈ యోగము సిద్ధించుటకు భక్తి ప్రధానము.

అవ. ఇట్లు రాజయోగమును సామాన్యముగాఁ బ్రశంసించి విశేషముగ వివరించు టకై మొట్టమొదట దానిని విభాగించుచున్నాఁడు:—

తే. రాజయోగంబు ముక్తికి రాజపథము
రాజగుహ్యంబు పరమంబు రాజవిద్య
యదియు మూఁడువిధంబుల నలరుచుండు
సాంఖ్య తారక స దమనస్కము లనంగ. 90

టీ. రాజయోగంబు = ఈజ్ఞానయోగము, ముక్తికిన్ = మోక్షమునకు, రాజ పథము=రాజమార్గమువంటిది, రాజగుహ్యంబు = మిగులరహస్యమైనది, పరమంబు = శ్రేష్ఠ మైనది, రాజవిద్య=సకలవిద్యలలో నుత్తమమైనది. అదియున్ = ఆరాజయోగముకూడ, సాంఖ్య...ములు సాంఖ్య=సాంఖ్యయోగము, తారక = తారకయోగము, సత్ = శ్రేష్ఠ మైన, అమనస్కములు = అమనస్కయోగము, అనఁగన్ =అని, మూఁడువిధంబులన్ = మూఁడుభేదములు గలదియై, అలరుచుండున్ =ఒప్పుచుండును.

తా. ఈరాజయోగమే మోక్షమునకు రాజమార్గము. అది రహస్యము. సర్వోత్తమము. విద్యలలో నెల్ల శ్రేష్ఠతమ మైనది. సాంఖ్యము, తారకము, అమనస్కము అను భేదములు కలిగి యీరాజయోగము మూఁడువిధములై యొప్పుచున్నది.

అవ. ఈవైఁదెప్పిన మూఁడింటిని అభ్యసించుటవలనఁ గలుగు ప్రయోజనముల వివరించుచు, సహేతుకముగా తారకయోగమును వివరింప నుపక్రమించుచున్నాఁడు:—

తే. తారకంబు మనశ్శుద్ధికారకంబు
సాంఖ్య మాత్మస్వరూపవిచారకంబు
అనుభవజ్ఞాన మమనస్క మట్లు గాన
నాద్య మెఱిఁగింతు మొదల నీ వవధరింపు. 91

టీ. తారకంబు=తారకయోగమనునది, మన...కంబు-మనః = మనస్సుయొక్క, శుద్ధి = శుద్ధిని, కారకంబు = చేయునది, సాంఖ్యము = సాంఖ్యయోగము. ఆత్మస్వరూప విచారకంబు-ఆత్మస్వరూప=జీవస్వరూపమును (లేక బ్రహ్మస్వరూపమును), విచారకంబు = విచారించునట్టిది, అమనస్కము=అమనస్కయోగము, అనుభవజ్ఞానము = అపరోక్షానుభవజ్ఞానమును కలిగించునది, అట్లుగావునన్ = అట్లగుటచేత, మొదలన్ = మొట్టమొదట, ఆద్యము=మొట్ట మొదటిదైన తారకయోగమును, ఎఱిఁగింతున్ = తెల్పెదను నీవు, అవధరింపుము = వినుము.

తా. పైన వర్ణింపఁబడిన మూఁడింటిలోఁ దారకయోగమువలనఁ జిత్తశుద్ధి కలుగును. సాంఖ్యయోగమువలన నాత్మతత్త్వము తేటపడును. అమనస్కయోగమువలన నపరోక్షానుభవము కలుగును. అన్నిటికంటె మొదటఁ జిత్తశుద్ధి కావలయును గావున దానికి సాధన మగుతారకయోగమును మొట్టమొదట వివరించుచున్నాను.

అవ. తారకయోగమునం దభిరుచిఁ గలిగించుటకై యర్థవాదము నుపక్రమించుచున్నాఁడు:—

ఉ. తారక ముద్భవాంబునిధితారక మంబుజసంభవాదిబృం
దారకసన్నుతం బఘవిదారక మంచితరాగరోషసం
హారకమున్ బ్రథానపరిహారక మాత్మసుఖానుభూతివి
స్తారక మాగమాంతసువిచారక మై తనరారు మారుతీ. 92

టీ. మారుతీ=ఆంజనేయా! తారకము=తారకయోగము, ఉద్భ...మును-ఉద్భవ=జన్మమునియొడు (లేక సంసార మునియొడు), అంబునిధి = సముద్రమును, తారకము = తరింపఁజేయునది, అంబు...బును-అంబుజసంభవాది=బ్రహ్మ మొదలగు, బృందారక = దేవతలచేత, సన్నుతంబు=స్తోత్రము చేయఁబడునది. అఘు...ఘును-అఘ = పాపమును, విదా

రకము = ధ్వంసముచేయునది, అంచిత...మును-అంచిత=ఒప్పుచున్న, రాగ, = కామ మును, రోష=ద్వేషమును, సంహారకమును=పోఁగొట్టునది, ప్రధా...మును-ప్రధాన= మాయను, పరిహారకమును = ధ్వంసముచేయునదియుం, ఆత్మ...మును-ఆత్మసుఖ = బ్రహ్మా నందమునొక్క, అనుభూతి = అనుభవమును, విస్తారకమును = విస్తరింపఁజేయునది' అగ...కమై-ఆగమ = వేదములయొక్క [illegible] మజ్ఞానకాండమును (లేక, అచ్చట నొప్పఁబడు బ్రహ్మమును), సుపచారకమై=బాగుగవిచారించునదియై, తన రారుక్ =ఒప్పుచుండును.

తా. ఓఆంజనేయా ! ఈతారకయోగము సంసారసముద్రమును తరింపఁజేయు నది. సకలపాపములను ధ్వంసముఁ జేయునది. బ్రహ్మ విష్ణువు మొదలగుసకలదేవతల చేతను గొనియాడఁబడునది. అజ్ఞానము హరించి రాగద్వేషముల నడంచి యాత్మజ్ఞాన మును విస్తరింపఁ జేయునది. అతిసూక్ష్మమగు వేదాంతార్థమును కరతలామలకముఁ జేయునది.

క. తారకయోగము దెలియఁగ, నేరక వేదాంతవాక్యనికురుంబముచే
నూరక వాదించుచుఁ జెడు, వారికిమోక్షంబుగల దెవానుకుమారా!

టీ. వానుకుమారా=ఆంజనేయా! తారకయోగమున్=తారకయోగమును, తెలి యఁగనేరక=తెలిసికొనలేక, వేదాం...ముచేన్-వేదాంతవాక్య = వేదాంతవాక్యముల యొక్క, నికురుంబముచేన్ = సమూహముచేత, ఊరక=నిరర్థకముగా, వాదించుచున్ = వాదముచేయుచు; చెడువారికిన్ = చెడిపోవుచున్నవారికి, మోక్షంబు కలదె=ముక్తి యున్నదా ?

తా. ఓవానుపుత్రా! ఇట్లు తారకయోగము మహోపకారముఁ జేయునదియై యుండ దీనిని తెలిసికొని యభ్యసింపలేక ఊరక కొన్ని వేదాంతవాక్యముల నేర్చు కొని వాదములఁ జేయుచుండిన మోక్షము దొరకునా ?

తే. రాజయోగంబుఁ బూని నిరంతరంబు
పట్టుగా నభ్యసింపంగఁ బ్రాలుమాలి
కొన్ని వేదాంతయుక్తులు గూడఁబెట్టి
పలుక నేర్చిన బ్రహ్మానుభవము గలదె? 94

టీ. రాజయోగంబు = రాజయోగమును, బూని = అవలంబించి, నిరంతరంబు = ఎల్లప్పుడును, పట్టుగాన్ = ఉత్సాహముతో, అభ్యసింపంగన్ = అలవాటుచేయుటకు, ప్రాలుమాలి, కొన్ని వేదాంతయుక్తులు, కూడఁబెట్టి, పలుకనేర్చినన్ = నిరర్థకముగా వాదమునేయుంటకు తెలిసినంతమాత్రమున, బ్రహ్మానుభవము కలదె ?

తా. అపరోక్షబ్రహ్మానుభవము (నేనే పరబ్రహ్మ మని యనుభవపూర్వకముగఁ దలిసికొనుట.) మోక్ష మని చెప్పఁబడును. పూనికతో నీరాజయోగమును అభ్యాసముఁ జేయుటకు ప్రాలుమాలి వేదాంతయుక్తులను మాత్రము కొన్నిటిని గూర్చికొని మాట లాడనేర్చినవారికందఱికును బ్రహ్మానుభవము (మోక్షము) కలుగునా? ఓపికతోఁ బ్రయత్నించి కార్యమును నిర్వహించినయెడల ఫలము కలుగును గాని మాటలతోఁ గలుగునా? కావున నీతారకయోగమును అవశ్యముగా నభ్యసింపవలయును.

సీ. ధారుణగాఢాంధకారం బడంగునే వసుధపైఁ గృతదీపవార్తవలన
నాఁకొన్నమనుజునియాఁకలి దీఱునే ఘనసరసాన్నవర్ణనమువలన
నెఱివేదవాని వేదఱికంబు వోవునే ద్రవ్యప్రభావకీర్తనమువలన
రోగపీడితుని బల్‌రోగంబు దీఱునే కలితౌషధప్రసంగంబువలన

తే. జండిపడి బుద్ధి లోవెలి నిండి మిగుల
దట్టమైనట్టియజ్ఞానతమము దెగునె
తర్కితవిచిత్రశబ్దబోధంబువలన
ఫలితయోగానుభవదృష్టివలనఁ గాక. 95

టీ. వసుధపైక్ = భూమిమీఁద, కృత...లనక్-కృత = చేయఁబడిన, దీప = దీపములనుగూర్చిన, వార్తలవలనక్ = ప్రసంగమువలన (అనఁగా: దీపవృత్తాంతమును చెప్పఁగానే), దారు...బు-దారుణ=భయంకరమైన, గాఢ=దట్టమైన, అంధకారంబు = చీఁకటి, అడంగునే=పోవునా? ఘన...లనక్-ఘన = శ్రేష్ఠమగు, సరస=రుచిగల, అన్న= అన్నమును, వర్ణనమువలనక్ = వర్ణించుటవలన, ఆఁకొ...కలి-ఆఁకొన్న = ఆఁకలిగొనిన, మనుజుని=మనుష్యునియొక్క, ఆఁకలి, తీఱునె = పోవునా? ద్రవ్య...లనక్-ద్రవ్య= ధనముయొక్క, ప్రభావ = సామర్థ్యమును, కీర్తనమువలనక్ = చెప్పుటవలన, నెఱి... కంబు-నెఱివేదవాని=మిక్కిలి బీదయైనవాని, వేదఱికంబు = బీదతనము, పోవునే = పోవునా! కలి...లనక్-కలిత=ఒప్పుచున్న, ఔషధ=ఔషధములయొక్క, ప్రసంగంబు వలనక్ = వృత్తాంతమువలన (అనఁగా: ఔషధములనుగూర్చి మాట్లాడుటచేత), రోగ...బు-రోగపీడితుని=రోగముచే బాధపడుచున్నవానియొక్క, బల్‌రోగంబు=అధిక మైనరోగము, తీఱునే=పోవునా? జండిపడి=మొండియై, బుద్ధి=బుద్ధియందు, లోక్ = లోపలను, వెలిక్ = వెలుపలను, నిండి = మిగులదట్టమై, జినట్టియజ్ఞానతమము = జిన యజ్ఞాన మనియెడుచీఁకటి, ఫలి...గాక-ఫలిత = ఒప్పుచున్న, యోగ = రాజయోగము యొక్క, అనుభవ=అనుభవముయొక్క (లేక, అనుభవమువలనఁ గలిగినదృష్టివలనఁగాక జ్ఞానమువలనఁదప్ప), తర్కి...లనక్-తర్కిత = విచారింపఁబడిన (లేక, వాదింపఁబడిన),

విచిత్ర = నానావిధములగు, శబ్ద = శబ్దములయొక్క, బోధంబువలన్ = జ్ఞానమువలన (అనఁగా: వేదాంతవాక్యములను విచారించుటవలన), తెగునె = నశించునా? (నశింప దనుట.)

తా. ఏఫలమైనను కార్యమును నిర్వహించినప్పుడే సిద్ధించునుగాని మాటలవలన సిద్ధింపదు. దీపమును వెలిఁగింపక, "ఈదీపము లిట్టివి. ఆదీపము లట్టివి. వానిప్రకాశము మిగుల నధికమైనది." అని యూరక మాటలు చెప్పుచుండిన చీఁకటి నశించునా? భోజనముఁ బెట్టక "ఆపూరలు మిగుల రుచి గలవి. ఈపిండివంటలు మిగుల మనోహర ములైనవి" అని యాహారపదార్థములను గూర్చి ప్రశంసఁ జేయుచుండిన నాఁకలి తీఱునా? ధనము నొసంగినచో పేదఱికము పోవునుగాని అట్లుగాక "ధన మున్న యెడల నెన్నియో మహాకార్యముల సాధింపవచ్చును." అని ధనమునొక్క మాహా త్మ్యముఁ గొనియాడినమాత్రమున దరిద్రులు ధనవంతు లగుదురా? ఔషధములను గూర్చియు వానిశక్తులను గూర్చియుఁ బ్రశంసించిన రోగములు కుదురునా? వీనియంను మాటలవలనఁ గానేరవు. శ్రమ కోర్చి కార్యముల సాధింపవలయును. అనాదినుండియు బుద్ధియందు వ్యాపించి స్థిరమై యేయుపాయముచేతఁ గూడ నశింపని యీయజ్ఞానాంధ కారము గూడ పైఁజెప్పినట్టే మాటలతోఁ దీఱునదికాదు. చిత్రచిత్రము లగువాద ములతోఁ దీఱునదికాదు. శ్రమ కోర్వవలయును. తారకయోగము నభ్యసింపవలయును. మనస్సును శబ్దాదివిషయములనుండి మరల్పవలయును. అపరోక్షబ్రహ్మజ్ఞానమును బొందవలయును.

యోగాభ్యాసఫలనిరూపణము

క. యోగాభ్యాసమువలన స,దాగతిచి త్తేంద్రియములదర్పము లడఁగున్
రాగద్వేషాదులు చను, బొగుగ నాత్మకుసుఖానుభవముం గలుగున్.

టీ. యోగాభ్యాసమువలన్ = ఈరాజయోగము నభ్యసించుటవలన, సదా... ములు - సదాగతి = ప్రాణవాయువు, చిత్త = మనస్సు, ఇంద్రియముల = జ్ఞానేంద్రియ కర్మేంద్రియములయొక్క, దర్పములు = గర్వములు (అనఁగా: విజృంభమును కలిగించునట్టి స్వభావములు), అడఁగున్ = నశించును. రాగద్వేషాదులు = కామము క్రోధము మొదలగునవి, చనున్ = పోవును. బొగుగన్ = చక్కఁగా, ఆత్మకున్ = తనకు (లేక జీవునకు), సుఖానుభవమున్ = బ్రహ్మానందానుభవము, కలుగున్.

తా. ఈతారకయోగము నభ్యసించినయెడల మొట్టమొదట ప్రాణవాయువు స్వాధీన మగును. వాయువునకును మనస్సునకును సంబంధ ముండుటచేత వాయుజయము తోఁగూడ మనోజయము కలుగును. ఇంద్రియముల కన్నిటికి మనసే ప్రభువు కావున

వెంటనే యింద్రియజయముకూడఁ జేకూరును. ఇట్టిన్నియుం జయింపఁబడెనేని సంసారమునకు ముఖ్యకారణము లగుకామక్రోధములు నశించి జీవునకు బ్రహ్మానందసుఖము కలుగును.

అవ. ఇట్లు తారకయోగమును బ్రశంసించి దానివలనఁ గలుగుఫలమును విస్తరించి చెప్పుచు దానిని వివరింప నుపక్రమించుచున్నాఁడు.—

వ. అట్లు గావున యోగాభ్యాసంబు ముముక్షువున కవశ్యకర్తవ్యంబట్లగుట తత్ప్రకారం బెఱింగించెద సావధానచిత్తుండవై వినుము. 97

టీ. అట్లుగావునక్ = యోగాభ్యాసము మిగుల నుపయోగకారి యగుటచేత, యోగాభ్యాసంబు = రాజయోగాభ్యాసము, ముముక్షువునకుక్ = మోక్షేచ్ఛగలవానికి (డు,) అవశ్యకర్తవ్యంబు = ముఖ్యముగ చేయవలసినది, అట్లగుటక్, తత్ప్రకారంబు = ఆరాజయోగాభ్యాసవిధమును (లేక, తారకయోగాభ్యాసవిధమును), ఎఱింగించెదక్ = చెప్పెదను. సావధాన-చిత్తుండవై = శ్రద్ధగలవాఁడవై (లేక, ఏకాగ్రచిత్తుఁడవై), వినుము.

తా. ఇట్లు అభివృద్ధికి మిగుల నాధార మగుటచే మోక్షేచ్ఛగలవారందఱు నీతారకయోగము నభ్యసించి తీరవలయును. కావున దీనిస్వరూపమును వివరించెద వినుము

యోగాభ్యాసులకుఁ ముఖ్యము లగునాహారాదినియమములు

అవ. ఈ క్రిందిరెండుపద్యములచే యోగాభ్యాసమునకుఁ దగినయధికారుల నిరూపించుచున్నాఁడు:—

చ. వనరుచు నేమియుం దిననివానికి మిక్కిలి వెక్కసంబుగాఁ
దిని యొగఁబోయువానికిని దీఱనినిద్దుర యెల్లప్రొద్దుఁ బై
కొనఁబడియుండువానికిని గొంకక రేపగ లొక్కరీతి మే
ల్కొని వసియించువానికి నగోచరము ల్వరయోగలక్ష్యముల్. 93

టీ. వర...ముల్-వర = శ్రేష్ఠములగు, యోగ = తారకయోగముయొక్క, లక్ష్యముల్ = గుఱులు, వనరుచుక్ = కృచ్ఛ్రచాంద్రాయణాదులచే శరీరమును శోషింపఁ జేయుచు, ఏమియుం దిననివానికిక్ = కొంచెమైనను ఆహారమును తీసికొనని వానికి, మిక్కిలి వెక్కసంబుగాక్ = అధికముగా, తిని, ఎగఁబోయువానికిక్ = నిట్టూర్పులు నిగుడ్చువానికిని, తీరనినిద్దుర=ఎప్పటికిని ముగియనినిదుర, ఎల్లప్రొద్దుక్ = అన్నికాలముల యందును, పైకొనక్ = క్రమ్ముకొనుచుండఁగా, పడియుండువానికిక్ = శయనించియుండు వానికిని, కొంకక = సంశయింపక (లేక, ఆలయక), రేపగలొక్కరీతిక్ = రాత్రిం

బగ లొక్క టే విధముగా, మేలొక్కని వసియించువానికిఁ = నిదురింపకయే యుండు వానికిని, అగోచరములు=గోచరములు కావేరవు (ఇట్టివా రాయోగమును సాధింప లే రనుట.)

తా. మిలిలేక భోజనముసేయువాఁడును, బొత్తిగ భోజనముసేయక నుపవాసము చేయువాఁడును, ఎప్పుడు నిదురించుస్వభావముకలవాఁడును, బొత్తిగ నిదురయే లేని వాఁడును, ఈయోగము నభ్యసింపనేరరు.

క. యుక్తాహారవిహారుఁడు,యుక్తస్వప్నావబోధుఁడురుకర్మములక్ [మై.
యుక్తవిచేష్టుం డగుఘున,యుక్తున కగుఁ బరమరాజయోగము సుఖ

టీ. యుక్తా...రుఁడు-యుక్త = మితమగు, ఆహార = ఆహారము, విహారుఁడు= సంచారము గలవాఁడును, యుక్త...ధుఁడు-యుక్త=మితమగు, స్వప్న=నిదురయు, ఆవబోధుఁడు=జాగ్రతయుఁ గలవాఁడును, ఉరు...లక్-ఉరు = అధికములగు, కర్మ ములక్ = పనులయందు, యుక్తవిచేష్టుఁడు = మితమగుప్రవృత్తిగలవాఁడు (అనఁగా: తన పనులను జేయంటలో మితముగ శ్రమపడువాఁడు), అగుఘునయుక్తునకుక్ = అయిన యోగనిష్ఠునకు, పర...గము పరమ = శ్రేష్ఠమగు, రాజయోగము = తారకయోగము (లేక, తారకసాంఖ్యామనస్కరూపమగురాజయోగము), సుఖమై = ఆనందరూపమై అగుక్ =సిద్ధించును.

తా. మఱి యేమనిన, యోగాభ్యాసము సేయువానికి ఆహారము, నిదురయు, విహారంబును పరిమితములై యుండవలయును. అంత యధికములుగాఁ గాని మిగుల స్వల్పములుగాఁగాని యుండరాదు. వాఁ డేపనిని జేసినను తగినంతశ్రమను తీసికొనవల యును; గాని అధికముగ నాయాసపడఁగూడదు. ఇ ట్లన్నివిషయములయందును మితి గలిగి యుండుపురుషునకు యోగము సులభముగ సిద్ధించును.

◆ యోగ మ ర్థ ల క్ష ణ ము ◆

అవ. యోగము నాచరించునప్పు డుండవలయునియమముల నీక్రిందిరెండు పద్య ములచేఁ జెప్పుచున్నాఁడు:—

సీ. వితతమై విజనమై విమలమై సుఖమై పొ
సంగువివిక్తదేశమ్మునందు
సమభూమియందు నిశ్చలముగా మిట్టుప
ల్లములు గాకుండఁ బేలవముగాఁగ
వరుసఁ గుశాజిన వస్త్రంబు లనువుగాఁ
బఱిచి యొప్పుగ వానిపైఁ దిరముగ

బూని పద్మాసనాసీనుఁడై యామోదఁ
గాయమధ్యమును గళము శిరముఁ
తే. జక్కఁగా నిక్కి దృక్కులు ముక్కు చక్కఁ
జిక్కఁ దక్కించి తక్కినదిక్కుఁ గనక
మిక్కిలి దశేంద్రియంబుల స్రుక్కఁ జేసి
ఫలితముగ యోగ మభ్యసింపంగ వలయు. 100

టీ. వితతమై=విశాలమై, విజనమై = సందడిలేనిదై, విమలమై = పరిశుద్ధమై, సుఖమై=ఈఁగలు దోమలు మొదలగువాని బాధలేక సౌఖ్యము గలుగునట్లు చేయునదియై, పాసంగు=ఉన్న, వివిక్త=ఏకాంతమగు, దేశమ్మునందున్ = స్థలమునందు, సమభూమియందు, నిశ్చలముగాన్ = స్థిరముగా, మిట్టుపల్లములుగాకుండన్ = ఒకపార్శ్వమున ఎత్తుగను మఱియొకపార్శ్వమున తగ్గుగ నుండకుండునట్లును, పేలవముగాఁగన్ = మృదువుగానుండునట్లును, వరుసన్ = క్రమముగా, కుశా...బులు-కుశ = దర్భాసనము, అజిన=కృష్ణాజినము, వస్త్రంబులు=వస్త్రము (వీనిని), అనువుగాన్ = చక్కఁగా, పఱచి, ఒప్పుగన్, వానిపైన్ = ఆదర్భాసనాదులమీఁద, తిరముగన్=స్థిరముగా, పూని=యత్నముతో, పద్మా...నుఁడై-పద్మాసనా=పద్మాసనమునందు, ఆసీనుఁడై=కూర్చుండి, ఆమోదన్ =తదుపరి, కాయమధ్యమమున్ = నడుమును, గళమున్=కంఠమును, శిరమున్=తలను, చక్కఁగా నిక్కి=వక్రత లేకుండ నిక్కి, దృక్కులు=చూపులను, ముక్కుచక్కిన్ = ముక్కుపైపునకు, చిక్కన్=ప్రసరించునట్లు, తక్కించి = కూర్చి, తక్కినదిక్కుఁ గనక=రెండవపైపునఁజూడక, దశేంద్రియంబులున్ = జ్ఞానకర్మేంద్రియములఁబదింటిని, మిక్కిలి, స్రుక్కఁజేసి = అడంచి (అనఁగా: వానివిషయములనుగూర్చి పోనీక నిలిపి), ఫలితముగన్=సిద్ధియగునటుల, యోగము = రాజయోగమును, అభ్యసింపంగవలయున్=అభ్యాసము చేయవలయునను.

తా. విశాలముగాను, నిర్మలముగాను, జనశూన్యముగాను, ఈఁగలు, దోమలు మొదలగు వానిబాధ లేనిదిగాను ప్రకాశించుచుండు రహస్యస్థలము నొకదానిని యోగాభ్యాసస్థలముగా నేర్పఱుచుకొనవలయును. ఆప్రదేశము సమభూమియై యుండవలయును. అందు క్రమముగ దర్భాసనకృష్ణాజినవస్త్రముల నొకదానిపై నొకదానిఁబఱిచి యాయాసనమును సమముగ నమరింపవలయును. దానిపైఁ గూర్చుండి యోగాభ్యాసమున కారంభించునప్పుడు నడుము, మెడ, శిరస్సు అను వానిని జక్కఁగ నిలిపి తన దృష్టులను నాసాగ్రమునందుఁ జేర్చి రెండవపైపునకు జలింపనీక నిలుపవలయును.

మ. యతధీచి త్తమరుద్ద శేంద్రియతనువ్యాపారుఁడై మూని యై
హతకామాదివికారుఁడై గతభయుం డై బ్రహ్మచారివ్రత
స్థితుఁడై శాంతమనస్కుఁడై స్వగురుమూ ర్తిప్రోక్తలక్ష్యార్థసం
గతి యామద్వ్యయ మభ్యసింపఁ దగు యోగం బంచితోద్యోగుఁడై.

టీ. యత...రుఁడై = యత = నియమింపఁబడిన, ధీ = బుద్ధి, చి త్త = మనస్సు, మరుత్ = ప్రాణము, దశేంద్రియ = జ్ఞానేంద్రియకర్మేంద్రియములు, తను = శరీరము, (వీనియొక్క,) వ్యాపారుఁడై = వృత్తులుగలవాఁడై, మూనియై = మానముగలవాఁడై, హత...రుఁడై-హత=పోఁగొట్టఁబడిన, కామ= కామము, ఆది=మొదలగు, వికారుఁడై = వికారములుగలవాఁడై (కామక్రోధాదులను జయించి అనుట), గతభయుండై=ఆధ్యాత్మికము మొదలగు తాపములవలనఁ గలుగు భయములేనివాఁడై, బ్రహ్మచారివ్రతస్థితుఁడై, బ్రహ్మచర్యవ్రతమును బూనినవాఁడై, శాంతమనస్కుఁడై=చిత్తశాంతి గలవాఁడై, స్వగు ...గతిన్-స్వగురుమూ ర్తి=తనకు గురువగుమహాత్మునిచే, ప్రో క్తం = ఉపదేశింపఁబడిన, లక్ష్య=గుఱియొక్క, అర్థ = విషయముతో (అనఁగా: తనగురువు తన్ను ధ్యానింపు మని చెప్పిన విషయముతో), సంగతిన్ = సంబంధము గలుగునట్లుగా, యోగంబు = ఆత్మారక యోగమును, అంచి...గుఁడై-అంచిత = ఒప్పుచున్న, ఉద్యోగుఁడై = ప్రయత్నముఁగల వాఁడై, యామద్వ్యయము=రెండుజాముల కాలము, అభ్యసింపఁదగున్.

తా. ఇట్లు మిగులనియమము గలిగి బుద్ధి,(నిశ్చయించునంతఃకరణము), చిత్తము (సంశయించునంతఃకరణము), ప్రాణవాయువు, దశేంద్రియములు అనువానివృత్తుల నడంచి దానిమూలమున శరీరచాంచల్యమును నిలిపి మౌనవ్రతమును బూని కామక్రోధాది వికారములఁ దొలఁగించి చిత్తశాంతి గల్గి నిర్భయుఁడై బ్రహ్మచర్యమును బూని తనకు గురు వుపదేశించినలక్ష్యమువైఁ జిత్తమును నిలిపి రెండుజాముల కాలము భూనికతో యోగాభ్యాసము సాచరింపవలయును.

క. మారుతి యానియమంబులు
తారకసాంఖ్యామనస్క- తత్పరులకు సా
ధారణము లగుచు వెలయుం
దారక యోగుల కతిప్రధానము లందున్. 102

టీ. మారుతి=ఆంజనేయా! ఈనియమంబులు = వైఁజెప్పఁబడిన అధికారిదేశము మొదలగునియమములు, తారకసాంఖ్యామనస్క-తత్పరులకున్=తారక, సాంఖ్య ఆమన స్క-ము లనుమూఁడువిధములగు రాజయోగము సాచరించువారలకుఁ గూడ, సాధార ణములగుచున్=సమానములై, వెలయున్ = ఒప్పుచున్నవి. (తారక సాంఖ్యామనస్క-ములలో దేని సాచరించినను వైనియమముల నవలంబింపవలసినదే యనుట.) అందున్ =

ఆమూఁడువిధము లగుయోగముల నాచరించువారలలో, తారకయోగులకున్ = తారక యోగము నాచరించువారలకు, అతిప్రధానములు=మిగుల నావశ్యకములు (వా రీనియమ ముల తప్పక నవలంబింపవలయుం ననుట.)

తా. ఓఆంజనేయా! పైనఁ జెప్పియున్న ఆహారదేశ కాలాదినియమములు తారక యోగము నభ్యసించువారలకుఁ గాని, సాంఖ్యయోగము నభ్యసించువారలకుఁగాని, అమ నస్కయోగము నభ్యసించువారలకుఁగాని యావశ్యకములే. ఇతరులవిషయ మెట్లున్నను తారకయోగము నభ్యసించువారుమాత్రము వీని నవశ్య మాదరింపవలయుంను.

పంచముద్రాలక్షణము

అవ. ఇట్లు నియమవిభాగమును జెప్పి తారకయోగమును వర్ణించువాఁడై మొట్ట మొదట నాదబిందుకళాసాక్షాత్కారమునకు ననుకూలము లగుటచేత యోగాంగములలో ప్రధానములని చెప్పఁదగినముద్రల నుద్దేశపూర్వకముగా వివరించుచున్నాఁడు:—

క. వరుస ఖేచరి యన భూ, చరి యన మధ్యమయనంగ షణ్ముఖయనఁగా
వరశాంభవి యనఁ గల వీ, ధరలోపల ముద్రలైదు తారకమునకున్.

టీ. ఈధరలోపలన్ = ఈభూమియందు, తారకమునకున్ = తారకయోగమునకు, వరుసన్ = క్రమముగా, ఖేచరియనన్ = ఖేచరియనియుం, భూచరియనన్ = భూచరి యనియుం, మధ్యమయనఁగన్ =మధ్యమయనియుం, షణ్ముఖియనఁగాన్ =షణ్ముఖి యనియుం, వరశాంభవి యనన్ -వర=శ్రేష్ఠమగు, శాంభవియనన్ =శాంభవియనియుం, ముద్రలైదు = అయిదుముద్రలు (కలవు). (ఖేచరిమొదలగు నైదింటికిని ముద్రలనిపేరు. వీనిలక్షణ ములు క్రమక్రమముగఁ జెప్పఁబడును.)

తా. తారకయోగ మనఁగా, నాదము బిందువు కళ అనువానిని ప్రత్యక్షముగ ననుభవించి పిదప వానికి లయస్థానమగు పరబ్రహ్మమునం దైక్యమగుటయే. ఈనాదబిందు కళలు సాధారణములైనయింద్రియవ్యాపారమునకు గోచరము లగునవి కావు; కావున వాని ననుభవించుటకై యనుకూలము లగునట్లు యింద్రియములమనస్సును నంతర్ముఖములఁ జేయుటకు ముద్రయనిపేరు. ఈముద్రలైదువిధములు. 1. ఖేచరి, 2.భూచరి,3. మధ్యమ, 4. షణ్ముఖి, 5. శాంభవి యనునవి.

ఆ. సద్గురూపదేశసరణి చే నీయైదు
ముద్రలను విశేషముగ నెఱిఁగి
యభ్యసింపవలయు నటమీఁద దారకం
బొందుఁ బ్రణవనాదబిందుకళల. 104

టీ. సద్గు...చేన్ -సత్ =శ్రేష్ఠుఁడగు, గురు=గురువుయొక్క, ఉపదేశసరణిచేన్ = ఉపదేశమార్గముచేత (గురు పుపదేశించినట్లు), ఈయైదుముద్రలన్ = పైఁ జెప్పఁబడిన

యయిదుముద్రలను, విశేషముగ=చక్కఁగా, ఎఱింగి=తెలిసికొని, అభ్యసింపవలయున్=అభ్యాసము చేయవలయును. ఆటమీఁదట్=ఇట్లభ్యాసము చేసినపిదప, ప్రణ... శలన్-ప్రణ = ఓంకారరూపములైన, నాద = దశవిధనాదముల యొక్కయు, బిందు=జ్ఞాత (సర్వమును తెలిసికొనుచుండునంతర్యామి), మనస్సు, బుద్ధి, చిత్తము, అహంకారము (ఈనాలిగింటిని అంతఃకరణమని పేరు.) వీనియొక్కయు, కళలన్=సమష్టిజీవుఁడు (సర్వ ప్రపంచము నభిమానించుచు నవిద్యచే నావరింపఁబడియుండుచైతన్యము.) వ్యష్టిజీవుఁడు (తా నున్న యొక్కశరీరమును మాత్రమే యభిమానించుచుండు జీవుఁడు.) వీరి యథార్థ స్వరూపములయొక్కయు మూలమున(అనఁగా: ఈనాదబిందుకళలను పరిశోధించుటచేత), తారకంబు=ఓంకారమున కర్థమగు శుద్ధపరబ్రహ్మము (లేక, పరబ్రహ్మమును), పొందున్=పొందును. (సాధకుఁడే బ్రహ్మమగును, లేక బ్రహ్మసాక్షాత్కారము గలుగును అనుట.)

తా. గురూపదేశముచే నీయైదుముద్రలయొక్క స్వరూపమును బాగుగఁ దెలిసికొని యభ్యసింపవలయును. యోగమున కివియే ముఖ్యాంగములు. ఇట్లు అభ్యాసము చేసినయెడల మొట్టమొదట నాదబిందుకళలు గోచరములగును. వానిని విమర్శింపఁగా విమర్శింపఁగా పరబ్రహ్మము శేషించును. తనకును బ్రహ్మమునకును భేదము లేదనువిషయము స్పష్టమగును. శ్రద్ధాయుక్తుఁడై యీముద్రలలో నొక్కదాని నభ్యసించినను ఈఫలము కలుగుటలో సంశయము లేదు.

వ. అది యెట్లంటేని. 105

టీ. అదియెట్లంటేని = ఆబ్రహ్మప్రాప్తి యెట్లు కలుగు ననఁగా.

ఆ. కనులు మూసి రైనఁ గనువిచ్చి రైన భ్రూ
మధ్యమమునఁ జూపు మఱఁచి నిలిపి
యూర్ధ్వముఖము గాఁగ నొనరఁ జూచిన నది
ఖేచరి యనుముద్ర కీశవర్య. 106

టీ. కీశవర్య=వానరశ్రేష్ఠుఁడవగు నోయాంజనేయా! కనులు మూసిరైనన్, కనువిచ్చిరైనన్=బాగుగ కనులఁ దెఱిచుకొనికాని, భ్రూమధ్యమమునన్=కనుబొమలనడిమి భాగమునందు, చూపున్=దృష్టిని, మఱఁచి = మరలించి (సామాన్యముగ నన్నివైపులకును ప్రసరించుదృష్టిని భ్రూమధ్యమువైపునకుఁ ద్రిప్పి), నిలిపి=స్థిరముఁజేసి, ఊర్ధ్వముఖముగన్ = పైఁగా, ఒనరన్=లెస్సగా, చూచినన్ = చూచినట్టయిన, అది = ఆచూపు, ఖేచరియను ముద్ర=ఖేచరిముద్ర (అగున్).

తా. కనులను సంపూర్ణముగా మూసికొనికాని బాగుగఁ దెఱిచికొనికాని బొమల నడిమిభాగమున దృష్టి నిలిపి పైభాగమునకుఁ జూచుట ఖేచరీముద్ర యని చెప్పఁబడును.

దృష్టి భ్రూమధ్యమునకుఁ బ్రసరించుటయే కష్టము. కనులు తెఱిచియున్నప్పుడొకవేళ ప్రసరించినను ప్రసరింపవచ్చునుగాని, మూసియున్నప్పు డెట్లు ప్రసరించును? అని సంశయించెదవేమో. బాహ్యదృష్టివిషయమున నిట్టిసంశయము కలుగవచ్చును కాని యంతర్దృష్టివిషయమునఁ గాదు. కనులు మూసి భ్రూమధ్యము జూచుట యనఁగా చూచుచున్నామని సంకల్పించుటయే కాని మఱి యేమియుం కాదని తెలిసికొనవలయును.

క. లోచనములు గదలింపక, యాచార్యోక్తస్వనాసికాగ్రం బెపుడుఁ
గోచరముగఁ జూచినన, భూచరియనుముద్రయగునుబోధశరణ్యా.

టీ. బోధశరణ్యా-బోధ=జ్ఞానమే, శరణ్యా=రక్షకముగాఁ గలయోయాంజనేయా! (బ్రహ్మజ్ఞానమును గోరుచున్నవానుమంతుఁడా) లోచనములు = కన్నులను, కదలింపక = చలింపఁజేయక (రెప్ప లార్పక దృష్టినిఁ జెదరనీక), ఆచా...గ్రంబుఁ-ఆచార్యోక్త = గురువుచే నుపదేశింపఁబడిన, స్వనాసికాగ్రంబుఁ = తనముక్కుకొనను, ఎపుడుఁ = యోగాభ్యాసము చేయునంతకాలము, గోచరముగఁ = కనఁబడునట్లుగా, చూచిన = చూచినట్లయిన, అది = ఆచూపు, భూచరియనుముద్ర = భూచరియనెడుముద్ర, అగుఁ.

తా. ఓవివేకవంతుఁడా! కనులు కదలనీక ముక్కుకొనపై దృష్టిని నిలిపి చూచునట్టిముద్రకు భూచరిముద్ర యనిపేరు.

ఆ. కనులు సగము మూసి ఘసనాసికామధ్య
సీమయందుఁ జూపుఁ జెదరనీక
నిలిపి మీఁద నున్న నిటలంబు గాంచిన
మధ్యలక్ష్య మగుఁ గుమారతిలక! 108

టీ. కుమారతిలక = పుత్రరత్నమా! (సీతాదేవిచే హనుమంతుఁడు పుత్రునివలెఁ బ్రేమింపఁబడుచుండుఁ గావున నిట్లు సంబోధింపఁబడియెను.) కనులు సగముమూసి=కన్నులను సగభాగము మూసి సగము తెఱిచి, ఘస...దుఁ-ఘస = గొప్పదియగు, నాసికా= ముక్కుయొక్క, మధ్యసీమయందుఁ = నడుమ, చూపుఁ=దృష్టిని, చెదరనీక, నిలిపి, మీఁదనున్న=పైభాగమునందున్న, నిటలంబుఁ=భ్రూమధ్యమును, గాంచినఁ = చూచినట్లయిన, మధ్యలక్ష్యమగుఁ = మధ్యమాముద్ర యగును.

తా. ఓ పుత్రరత్నమా! అట్లే కనులను సగము మూసి సగము తెఱిచి ముక్కుయొక్క నడిమిభాగమునందు దృష్టిని నిలుపవలయును. అచ్చటనుండి పైభాగమునన్నున్న భ్రూమధ్యమును గాంచవలయును. ఇట్లు చూచుటకు మధ్యమాముద్ర యని పేరు.

తే. కర్ణలోచన నాసాయుగంబు మూసి
మలఁచి భ్రూమధ్యమునఁ జూపులను మనము

నిలిపి వరనాదబిందుచిత్క్‌ళలఁ గనుట
షణ్ముఖీముద్ర యండ్రు సజ్జ . లు నన్న! 109

టీ. వత్స=కుమారా! సజ్జనులు = సత్పురుషులు, కర్ణ ..గంబుఁ-కర్ణ = చెవులఁ యొక్క్‌యు, లోచన = నేత్రములయొక్క్‌యు, ఁనాసా = ముక్కు్‌ల యొక్క్‌యు, యుగంబుఁ = జతలను, మూసి, మలఁచి=త్రిప్పి, భ్రూమధ్యమమునఁ = కనుబొమల నడుమ, మూపులను=దృష్టులను, మనము=మనస్సును; నిలిపి, వరనాదబిందుచిత్క్‌ళలఁ = శ్రేష్ఠములగు నాదబిందుకళల, కనుట = చూచుట, షణ్ముఖీముద్ర యండ్రు = షణ్ముఖీ ముద్రయని చెప్పుదురు.

తా. పుత్రకా! చెవులను గన్నులను ముక్కు్‌లను మూసి దృష్టిని మనసుతోఁ గూడ భ్రూమధ్యమునందు స్థిరముగ నిలిపి నాదబిందుకళల ననుభవించుటకు షణ్ముఖీ ముద్ర యని పేరు. ఈముద్రయండే కాదు. అన్నిముద్రలయందును గూడ దృష్టి యే యేస్థలమునం దుండునో మనసుకూడ నాస్థలమునందే యుండవలయు ననుట నియమము.

క. అంతర్లక్ష్యము బహిర, త్యంతవినిశ్చలసుదృష్టి యపగతపవన
స్వాంతవికారముగలయది, యింతయగుచునొప్పుశాంభవీముద్రయనన్.

టీ. అంతర్లక్ష్యము-అంతఃలోపల, లక్ష్యము=గుఱియము (ఱనఁగాఁ కనులు సంపూర్ణముగ మూసి మనసును, చూపును, నాదబిందుకళలయం దుంచుట మనసు భావించుచున్న లక్ష్యమునందే చూపుకూడ నున్నట్లు తలంచుట, అనఁగాఁ తా నాలక్ష్యమును చూచుచున్నట్లు తలంచుట.), బహి...దృష్టి బహిఃవెలుపల, అత్యంత = మిగుల, వినిశ్చల=చలింపని, సుదృష్టి=చక్క్‌నిచూపును (బాహ్యమునందున్న పదార్థములలో నేదియో యొకదానిని తెప్పవేయక చూచుచు మనసునుకూడ నచ్చటనే నిలుపుట. ఇది వెలిచూపనఁబడును. ఇంతకుముందు వివరింపఁబడియున్నది లోచూపు), అప...రము-అపగత = నశించిన, పవన=ప్రాణవాయువుయొక్క్‌యు, స్వాంత = మనస్సుయొక్క్‌యు, వికారము= వికారములను (నిశ్చలమగు ప్రాణవాయుంవు నిశ్చలమగు మనస్సు), కలయది = కలిగి యుండునది (లోచూపుగాని వెలిచూపుగాని స్వరూపముగాఁ గలిగి వాయువికారములను వానితోఁగూడ చిత్తవికారములను ధ్వంసము చేయునది), వింతయగుచుఁ = ఆశ్చర్యకరమైనదగుచు, శాంభవీముద్రయనఁ = శాంభవీముద్రయను పేరు, ఒప్పుఁ = ప్రకాశించును.

తా. ఒకపదార్థమునందు దృష్టినిలుపుట యనునియమము లేక కేవలము వెలుపలికిఁగాని లోపలికిఁగాని చూచుచు (వెలుపలికి చూచుట యనఁగా కనులు తెఱచి చూచుట, లోపలికి చూచుట యనఁగా కనులు మూసి చూచుట. మూసి చూచుట

యనుట కర్థము నిదివఱకే వివరించియున్నాము.) మనసు స్థిరముచేసి ప్రాణాయామాభ్యాసమువలన వాయువును బంధించి నాదబిందుకళల ననుభవింపవలయును. ఇట్టిచూపులకు శాంభవీముద్ర యని పేరు. వాయునిరోధము కూడ నీ శాంభవీముద్రయంసు మాత్రమేకాక నన్నిముద్రలయందు నావశ్యకమే యని తెలిసికొనవలయును.

సూర్యచంద్రమండల కళానిర్ణయము

అవ. ఇట్లు పంచముద్రలయొక్క స్వరూపమును వివరించి యిదివఱకు సంక్షేపముగాఁ జెప్పఁబడియున్న ముద్రాభ్యాసఫలమును వివరించుచున్నాఁడు.—

మ. అమరేం ద్రార్చితపూర్వవర్ణితనితాం తాం తర్బహిర్మధ్యల
క్ష్యము లుద్యద్వరమండలత్రయకళాసందర్శనాభ్యాసయో
గము లీరెండును నాదబిందురుచిసాక్షాత్కారసద్ధేతుభూ
తము లై యొప్పు నిరంతరం బలఘుతర్ ధ్యానంబు గావించినన్.

టీ. అమ...ములు-అమరేంద్రార్చిత = దేవేంద్రునిచేఁ బూజింపఁబడునట్టియు, పూర్వ = ఇంతకుముందు, వర్ణిత = వర్ణింపఁబడిన, నితాంత = అధికములైన, అంతః = లోచూపు, బహిః = వెలిచూపు, మధ్యలక్ష్యములు = నడిమిచూపు, ఈయవియు (అంతర్బహిర్మధ్యలక్ష్యరూపములైన పంచముద్రలును.), ఉద్య...ములు - ఉద్యత్ = ప్రకాశించుచున్న, వర=శ్రేష్ఠములైన, మండలత్రయ = సూర్యచంద్రాగ్నిమండలములయొక్క, కళ=చిత్కళలను (ఈచిత్కళలు 3ర. శ్లో. "ధూమ్రార్చి రుష్ణా జ్వలినీ జ్వాలినీ విస్ఫులింగినీ, సుశ్రీస్వరూపా కపిలా హవ్యకవ్యవహా దశ" ఇవి పదియు నగ్నికళలు. శ్లో. "తపినీ తాపినీ ధూమ్రా మరీచి ర్జ్వాలినీ రుచిః, సుషుమ్నా భోగదా విశ్వా బోధినీ ధారిణీ క్షమా" ఇవి ఁఒ ను సూర్యకళలు శ్లో. "అమృతా మానదా పూషా తుష్టిః పుష్టీ రతిర్ధృతిః, శశినీ చంద్రికా కాంతి ర్జ్యోత్స్నాశ్రీ ప్రీతి రంగదా, పూర్ణా పూర్ణామృతా కామదాయిన్యః స్వరజాః కలా." ఈ ఁఒ చంద్రకళలు. వీనిలక్షణములను త్రిపురార్ణవాదిగ్రంథములలో చూచుకొనవలయును.) సందర్శన = చూచుటకు కారణమైన, అభ్యాసయోగములు=ఇంతకుముందు వివరింపఁబడియున్న యమనియమాదులును, ఈరెండును=ముద్రలు యమనియమాదులు ననునీరెంటిని, నిరంతరంబు = సర్వకాలము, అలఘుతర్ = అధికముగా, ధ్యానంబు గావించినన్ = ధ్యానించునట్లయిన (అనఁగాఁ అభ్యసించిన), నాద...ములై-నాద = దశవిధనాదములయొక్కయు, బిందు = అంతఃకరణముయొక్కయు, రుచి = అంతఃకరణమునుండి ప్రతిఫలించి యున్న యాత్మచైతన్యముయొక్కయు, సాక్షాత్కార=చూపునకు (వానిని ప్రత్యక్షముఁ జేసికొనుటకు), సత్ = చక్కని, హేతుభూతములై=కారణము లై, ఒప్పున్=ప్రకాశించును.

తా. దేవతలచేతఁ గూడ వినుతింపఁ దగిన యోయాంజనేయా! పైవివరింపఁబడిన ముద్రలలో ఖేచరి, శాంభవి, షణ్ముఖి అనునవి అంతర్లక్ష్యము (లోపలిచూపు కలవి.) భూచరియును శాంభవియును బహిర్లక్ష్యములు (వెలుపల చూపుకలవి). మధ్యమ మధ్య లక్ష్యము. (మధ్యలక్ష్య మనఁగా: సంపూర్ణ మగువెలిచూపు గాక సంపూర్ణ మగు లోచూపు గాక నుండుమధ్యస్థమైన చూపు కలది.) ఇంతకుఁ బూర్వమే వివరింపఁబడి యున్న యమ నియమాదులు మనసును పరిశుద్ధము చేయఁగలిగినవి. మనసు పరిశుద్ధ మైనచో దాని స్థిరమై సూర్యచంద్రఅగ్నిమండలములయందలి ముప్పదియెనిమిదిచిత్ర్ఘళ లను జూడనేరదు. కావున మనశ్శుద్ధికై ప్రయత్నించుతారకయోగికి సూక్ష్మపదార్థములఁ జూచుటకై ముద్ర లెట్లావశ్యకములో అట్లే సూక్ష్మపదార్థములఁ జూచునప్పుడు మన స్సును నిశ్చలముగఁ జేయుటకై యమనియమాదిరూప మగునభ్యాసయోగము కూడ ముఖ్యమే. ఈరెంటిని శ్రద్ధాయుక్తుఁడై యలవాటు చేసినయెడల శీఘ్రకాలమున నాద బిందుకళాసాక్షాత్కారము కలుగును.

ఆ. నాదబిందుకళల నయమొప్పఁ జూచుచు
నింద్రియముల మనము నివురుఁ జేసి
సత్కవీశ్వరుండు స్వప్రకాశాత్మచి
త్సుఖముఁ గాంచుఁ బరమసులభముగను. 112

టీ. సత్క...రుండు-సత్=శ్రేష్ఠుఁడైన, కవీశ్వరుండు = విద్వాంసుఁడు (జ్ఞాని), ఇంద్రియములన్ = దశేంద్రియములను, మనమున్ = మనస్సును, నివురుఁజేసి=నిశ్చల ములుగఁజేసి, నాదబిందుకళలన్, = నాదబిందుకళలను, నయమొప్పన్ = బాగుగ, చూచుచున్, స్వప్ర...మున్ - స్వప్రకాశ = స్వయంప్రకాశుఁడైన, ఆత్మ=జీవుని యొక్క, చిత్సుఖమున్=బ్రహ్మానందమును (జీవబ్రహ్మము లొక్కటియే యని తెలుసు కొనుటవలనఁ గలుగు నానందము), పరమసులభమునన్=మగుసులభముగా, కాంచున్ = చూచును.

తా. కట్టు నాదబిందుకళాసాక్షాత్కారము కలుగఁగానే మనసు అచ్చటిచిత్ర ములఁ జూచుచు చూచుచు నితరవ్యాపారముల మాని యందే లీనమైపోవును. సాధకుఁ డగుజీవుఁడు వాస్తవముగ పరబ్రహ్మమునకంటె వేఱుకాకపోవుటచేతను అజ్ఞానముచే నావరింపఁబడియున్న మన సొక్కటియే భేదభ్రాంతికిఁ గారణ మగుటచేతను (ఆయోగి) ఆప్రయత్నముగనే పరబ్రహ్మమునందు లీనుఁ డగును.

చ. లలితనినాదబిందుకళలన్ గుటిఁ జేసిన మానసేంద్రియం
బులు వెలిలోపలం దిరుగఁబోవక వానిని జూచుచుండ ని

శ్చల మగుదేహ మయ్యెడ విచారముచేఁ బరమాత్మతత్త్వముఁ
సులభముగా నెఱుంగఁబడు సుమ్మిది చక్కనిత్రోవ యాగయన్.

టీ. లలిత ..శలఁ-లలిత = ఒప్పుచున్న, నినాద = దశవిధప్రణవనాదములను, బిందు = అంతఃకరణమును, కళలఁ = చిత్కళలను, గుఱిఁజేసినఁ = లక్ష్యములుగాఁ జేసినచో (ముద్రలసహాయమున ఆ నాదబిందుకళలనే చూచుచుండినచో), మాన... బులు-మానస = మనస్సు, ఇంద్రియంబులు = దశేంద్రియములు, వెలిలోపలఁ = వెలుపలికిఁగాని లోపలికిఁగాని, తిరుగఁబోవక = సంచారముచేయఁబోక (బాహ్యము లగు శబ్దాదులనుగాని, అంతరములగు ప్రాణాదులనుగాని చూడక), వానిని = ఆనాదబిందు కళలనే, చూచుచుండఁ = చూచుచుండఁగా, అయ్యెడఁ = ఆసమయమున, దేహము, నిశ్చలమగుఁ = చలింపనేరదు. విచారముచేఁ = బాగుగ విచారించి, పరమాత్మ తత్త్వముఁ = పరమాత్మయొక్క యథార్థస్వరూపము, సులభముగాఁ, ఎఱుంగఁబడు సుమ్ము = తెలిసికొనఁబడును సుమా!, ఆరయఁ = విచారింపఁగా, ఇది = ఈ వర్ణింపఁబడినది, చక్కనిత్రోవ = మంచిమార్గము.

తా. నాదబిందుకళలను గుఱిఁజేసి చూచినయెడల మనసుగాని యింద్రియములు గాని లోపలను వెలుపలను సంచరింపక నా నాదబిందుకళలనే చూచుచు నిలిచి యుండును. అప్పుడు శరీర మించుకయైనను చలింపదు. బాహ్యము లగుశీతోష్ణాదులవలనఁ గలుగు దుఃఖములుగాని ఆంతరము లగుమనోవ్యాధులు మొదలగువానివలనఁ గలుగు దుఃఖములుగాని ఆయోగిని బాధింపనేరవు. కావున మనస్సు నీవిధముగా నిశ్చలముచేసి శాస్త్రసహాయముచేతను గురూపదేశముచేతను స్వబుద్ధిచేతను పరమాత్మస్వరూపమును గూర్చి విచారించినయెడల నది స్పష్టమగును. జీవబ్రహ్మము లొక్కటియే యనువిషయము అనుభవపూర్వకముగ గోచర మగును. ముక్తి కలుగును. కావున నీ రాజయోగమునకంటె చక్కని ముక్తిమార్గము మఱేమియును లేదు.

అవ. ఇట్లు ఫలములతోఁగూడ యోగాభ్యాసప్రకారమును నిరూపించి దానియం దభిరుచి కలిగించుటకై యర్థవాదము నుపక్రమించుచున్నాఁడు:—

ఆ. నాదబిందుకళల నాదరింపనియోగి
యింద్రియములు మనము నిట్టునట్టుఁ
బరువు లిడఁగ వానిఁ బట్టుఁజాలక యుండు
నిట్టివాఁడు పరము నెట్టు గాంచు. 114

టీ. నాదబిందుకళలఁ = నాదబిందుకళలను, ఆదరింపనియోగి = అంగీకరింప కుండుయోగి (అనఁగాఁ వాని నభ్యాసము చేయనివాఁడు), ఇంద్రియములు, మనముఁ, ఇట్టు నట్టు పరువులిడఁగఁ = ఇటునటు పరుగులెత్తుచుండ, వానిఁ = ఆ ఇంద్రియమనస్సు

లను, పట్టఁజాలక = నిలిపికొనజేరక, ఐనమ్ = ఆ మహాపరుషుని ఇట్టివాఁ.ము పరమున్ = పరబ్రహ్మమును, ఎట్లుగాంచున్ = ఎట్లు చూడఁగలడు?

తా. ఇట్లు మహోపకారములగు నాపదిందుకళల నాశ్రయింపకుండినవాఁడు ఇంద్రియములనుమనసును నిగ్రహింపఁజాలఁడు. అవి బాహ్యములైన శబ్దాదివిషయములఁ గూర్చి పరుగులిడుచుండఁ బట్టుకొనజేరఁడు. ఇట్లు చిత్తస్థాయిలేనివాఁడు అతిసూక్ష్మమగుపరమాత్మతత్త్వమునుగూర్చి విచారించుటయు దానిని గ్రహించుటయు అనుభవించుటయు నెట్లు సంభవించును? ఎట్లు చూచినను వాఁడు నిరర్థకుఁడు కావలసినదియే.

సీ. గాలంబు లేనిచో జాలకాగ్రణిచేత:
వీనీనజాలముల్ పట్టువడునె?
సరియురి లేనిచో శకునాంతకునిచేతఁ
జొక్కంపుఁబక్షులు చిక్కువడునె?
యోపంబు లేనిచో నొగి మావటీనిచే
గజరాజకులు నరికట్టువడునె?
తగుఁగోల లేనిచో మృగయావినోదిచే
ఘోరమృగంబులు కొట్టువడునె?
తే. రాజితానందతారక రాజయోగ
పావనసమాధి లేనిచోఁ బరమశుష్క-
తర్క-వేదాంతవాదతత్పరులచేత
నింద్రియమనంబులు వినిగ్రహింపఁబడునె? 115

టీ. జాల...చేతక్-జాలక = వలవేయువారిలో, అగ్రణిచేతక్ = శ్రేష్ఠుఁడగువానిచేత (వలవేయంటలోఁ బురుషున కెంతనేర్పున్నను అనుట), గాలంబులేనిచోక్ = గాలము లేక పోయిన యెడల, వీనీనజాలములు = మత్స్యసమూహములు, పట్టువడునె=చిక్కు-నా? సరియురిలేనిచోక్=తగిన ఉచ్చులేనియెడల, చొక్కంపుపక్షులు=అందమైనపక్షులు, శకునాంతకునిచేతక్ = పక్షులవేఁటాడువానిచే, చిక్కువడునె = పట్టుకొనఁబడునా? మావటీనిచేక్ = మావటివానిచేత, ఓదంబు = అంకుశము, లేనిచోక్ = లేకుండినయెడల, ఒగిక్=బాగుగ, గజరాజములు = ఏనుఁగులు, అరికట్టువడునె=నిర్బంధింపఁబడునా? మృగయావినోదిచేక్ = వేఁటయం దాసక్తిగలవానిచేత, తగుఁగోలలేనిచోక్=తగినబాణము లేకుండినయెడల, ఘోరమృగంబులు = భయంకరమృగములు, కొట్టువడునె=సంహరింపఁబడునా? రాజి...సమాధి-రాజిత=ప్రకాశిరచుచున్న, ఆనంద = ఆనందరూపమైన, తారక=తారక మనుపేరుగల, రాజ=శ్రేష్ఠమైన,

యోగ=యోగముయొక్క, పావన=పరిశుద్ధమైన, సమాధి = నిష్ఠ, లేనిచోట = లేక పోయినయెడల, పర...చేతన్-పరమ = మిగుల, శుష్క = నిరర్థకములైన (లేక, నిస్సారములైన), తర్క=తర్కశాస్త్రసంబంధ మైనట్టియు, వేదాంత = వేదాంతశాస్త్ర సంబంధమైనట్టియు, వాద = వాదములయంచే, తత్పరులచేతన్ = ఆసక్తిగలవారిచేత, ఇంద్రియమనంబులు, నిగ్రహింపబడునె = లోబఱుచుకొనబడునా ?

తా. ఇంద్రియములను మనసును నిగ్రహించుటకు నీరాజయోగముతప్ప వేఱొక యుపాయమే లేదు. ఎన్ని వేదాంతయుక్తులను సంపాదించిన నెన్ని వాదములఁ జేసినను ప్రయోజనము లేదు. తారకయోగమునే యాశ్రయించి తీరవలయును. అనాదినుండియు బహువిధము లగువాసనలచే నాక్రమింపఁబడియున్న చిత్తము మాటలతో స్వాధీన మగునా! చేపలఁబట్టఁబోయినవాఁడు చక్కని గాలమును సంపాదించి జలమునవైచకున్న నామత్స్యములు చిక్కునా? దృఢమైనయురిని సంపాదింపక బోయవాఁడు పక్షులఁ జిక్కించుకొనఁగలుగునా? మూటివానియొద్ద వాఁడియగునంకుశము లేనియెడల మదగజంబులు మాటలచే స్వాధీనము లగునా? కానేరవు గదా! ఇట్లే యింద్రియములును మనస్సును గూడ నాపబిందుకళల నాశ్రయింపనివానికి స్వాధీనములు కానేరవు.

క. జన మంజనంబుఁ గైకొని
ఘనమగుధనమును నెఱుంగుకైవడిని నిరం
జనతారకయోగముఁ జే
కొని పరతత్త్వమును దెలియ గుతీపడునంతన్. 116

టీ. జనము=మనుష్యులు, అంజనంబున్ = కాటుకను, కైకొని = తీసికొని, ఘన మగు=అధికమగు, ధనమున్ = ద్రవ్యమును, ఎఱుంగుకైవడిన్ = తెలిసికొనునట్లు, నిరంజనతా...మున్-నిరంజన = రెండవపదానితోఁ బనిలేక స్వయముగనే బ్రహ్మసాక్షాత్కారమును గలిగింపఁజాలు, తారకయోగమున్=తారకయోగమును (లేక, జ్ఞానయోగమును), చేకొని=స్వీకరించి, అంతన్=పిమ్మట, పరతత్త్వమున్ = పరబ్రహ్మముయొక్క యథార్థ స్వరూపమును, తెలియన్ = తెలిసికొనుటకు, గుతీపడున్ = ఇంద్రియమనంబులు నిశ్చలము లగును. (జ్ఞానయోగప్రభావమువలన నింద్రియములును మనస్సును గుదిరి, పురుషునకు బ్రహ్మము నెఱుంగఁ గలసామర్థ్యము గలుగఁజేయుం నని భావము. మోక్షమునకు జ్ఞానమే ప్రధానసాధనము—శ్లో. 'బోధోఽన్యసాధనేభ్యోహి సాక్షాన్మోక్షైకసాధనమ్, పాకస్య పవ్హినవద్ జ్ఞానం వినా మోక్షో న సిధ్ధ్యతి." "కర్మ మొదలగు నితరసాధనములు జ్ఞానమును కలిగించునే కాని మోక్షము నియ్యవు. మోక్షమునకుఁ బ్రత్యక్షసాధనము జ్ఞానమే. వీని కన్నిటికంటె నగ్నియే ప్రధాన మైనట్లు మోక్షమున కీజ్ఞానమే ప్రధానము" అని యాత్మబోధ.)

తా. లోకమున భూమిలో నిక్షేపింపఁబడినధనమును తెలిసికొనఁగోరువారు దానికి సాధన మగుధనాంజనమును సంపాదించునట్లు పరమాత్ముని యథార్థస్వరూపమును ఎఱుంగఁగోరువారు తారకయోగాభ్యాసమును దప్పక చేయవలయును. అట్లు చేసిన యెడలఁ బరమాత్ముని యథార్థరూపమును (అనఁగా: ఆయనకును తనకును భేదము లేదను విషయమును) సులభముగఁ దెలిసికొనవచ్చును.

తే. పలలమును జూపి డేగను బట్టురీతి
నమృతసమనాదబిందుకళానుభూతి
సుఖము నొందించి మరిగించి చొక్కఁజేసి
యింద్రియమనంబుల వినిగ్రహింపవచ్చు. 117

టీ. పలలమున్ = మాంసమును, చూపి, డేగను, పట్టురీతిన్ = పట్టుకొనునట్లు' అమృ .. ఖమున్ -అమృతసమ = అమృతముతో సమాన మగు, నాదబిందుకళ = నాద బిందుకళలయొక్క, అనుభూతి=అనుభవ మనియెడు, సుఖమున్ =సుఖమును, ఒందించి = పొందించి, మరిగించి=ఆసుఖమునం దాసక్తి కలిగించి, చొక్కఁజేసి=పరవళము లగునట్లు చేసి, ఇంద్రియమనంబుల్, వినిగ్రహింపవచ్చున్ =జయింపవచ్చును

తా. మాంసమును జూపి దానిపై నాసచే వచ్చినడేగను ఎంతసులభముగాఁబట్టు కొనవచ్చునో ఈనాదబిందుకళలు చూపికూడ యింద్రియములను మనసును అంతసుల భముగా నిగ్రహింపవచ్చును. ఈనాదబిందుకళలు అమృతసమానములు. అమృతమును బానముఁ జేయుదాని కెంతకాలమునకైన మెట్లు తృప్తికలుగదో అట్లే నాదముల వినఁ నప్పుడుకాని బిందుకళలను చూచునప్పుడుకాని మనసునకుఁ దృప్తి జనింపదు. కావున నామనస్సునకు వానినిఁ జూపి యందు రుచిని కలిగించినయెడల నది (మనస్సు) యచ్చట నుండి చలింపక తన్మయ మగును. కొంతకాలమునకు శూన్యమై కూడ పోవును. ఆమన సుతోఁగూడ యింద్రియములును తన్మయత్వమును బొంది శూన్యములగును. ఇంతకంటె చక్కని మనోనిగ్రహోపాయ మేది కలదు?

ఆ. వేద మట్లు గాన నాదబిందుకళాను
భవముఁ దెలిపె మొదలఁ బండితులకుఁ
దత్ప్రకార మెల్లఁ దగ నెఱిఁగించెద
విస్తరించి తెలియ వినుము వత్స! 118

టీ. వత్స = బాలుఁడా! వేదము, మొదలన్ = మొట్టమొదట, పండితులన్ = జ్ఞానులగువారికి (లేక, మోక్షేచ్ఛగలవారికి), నాదబిందుకళానుభవమున్ = నాదబిందు కళలయొక్క యనుభవము, తెలిపెన్ =చెప్పెను. కానన్ =అట్లగుటచేత, అట్లు=వేదోక్త

ప్రకారముగా, తత్ప్రకారమెట్లన్ = ఆనాదబిందుకళలవిధము నంతయును, తగన్ = ఒప్పునట్లుగా, విస్తరించి=వివరించి, ఎఱిఁగించెదన్ = తెలియఁజేసెదను, తెలియువిధము = చక్కఁగ విని గ్రహింపుము.

తా. ఈకారణమువలన మోక్షేచ్ఛగలవారు మొట్టమొదట నాదబిందుకళల నభ్యసింపవలయు నని వేదము చెప్పుచున్నది. కావున యానాదబిందుకళల నీక్రింద వివరించెదను వినుము.

తే. సద్గురు ప్రోక్తముద్రచే శ్రవణయుగము
మూసి యాలింపఁ బ్రణవంబు మ్రోయు మొదలఁ
జిణి యనుచు నంతటను జిణిజిణి యటంచు
మించి రెండవమాఱు ఘూోషించు ననఘ! 119

టీ. అనఘ=పాపరహితుండ వగునోయాంజనేయా! సద్గురుప్రోక్తముద్రచేన్ = గురు వుపదేశించినముద్రనాశ్రయించి, శ్రవణయుగమున్ = రెండుచెవులను, మూసి, ఆలింపన్ =వినఁగా, మొదలన్ = మొట్టమొదట, ప్రణవంబు=ఓంకారము, చిణి యనుచున్ =చిణియనుచు, మ్రోయున్ = ధ్వనించును. అంతటన్ = పిదప, మించి = అధికముగ, రెండవమాఱు, చిణిచిణియటంచున్ = చిణిచిణి యనుచు (చిరిగజ్జెల మ్రోఁతవలె), ఘూోషించున్ =ధ్వనించును.

తా. గురు వుపదేశించినమార్గము ననుసరించి చెవుల మూసి వినినచో నోంకార నాదము 'చిణి' యని యొకమాఱును 'చిణి, చిణి,' యని చిఱుగజ్జెలమ్రోఁతవలె మఱి యొకమాఱును మ్రోఁగును. శరీరమునందుఁ బ్రాణవాయువుల సంచారమువలనఁ బుట్టు ధ్వనియే నాదమనియుం నిది యోంకారరూపమున నుండుటచే నోంకారనాద మనిచెప్పఁబడు ననియు అదియే పదివిధములుగా వినవచ్చు ననియు తెలిసికోవలయును.

అవ. ఇట్లు నాదబిందుకళల ప్రభావమును జెప్పి వానిస్వరూపముల నిరూపించు వాఁడై మొట్టమొదట దశవిధనాదముల వర్ణించుచున్నాఁడు:—

శా. కంటి న్నెమ్మది గంటి సద్గురుని నింకన్ మేనిలోఁ బువ్వు లా
ఱంటన్ బూజ లొనర్తు నంచుఁ గర మర్థిన్ దేహిఁ దా మున్నుగా
ఘంటానాదముఁ జేసెనో యనఁగ నోంకారంబు హృద్వీథియన్
మింటన్ మ్రోయుఁ దదారవంబుగతి నామీఁదన్ విజృంభించుచున్.

టీ. దేహి=జీవుఁడు, సద్గురునిన్ =సద్గురుస్వరూపుఁ దగుపరబ్రహ్మమును, కంటిన్ = చూచితిని, నెమ్మదిగంటిన్ =చిత్తశాంతినిఁ బొందితిని. ఇఁకన్ =ఇంక, మేనిలోపువ్వులా ఱంటన్ =శరీరమునం దున్నయాఱుకమలములచే (ఆధారకమలము, స్వాధిష్ఠానకమలము,

మణిపూరకమలము, అనాహతకమలము, విశుద్ధకమలము, ఆజ్ఞాకమలము - ఈ ఆఱును షడాధారకమలము లనియు షడాధారచక్రము లనియుఁ జెప్పఁబడుచున్నవి.) పూజ లొనర్తున్ = పూజను చేసెదను, అంచున్ = అని, కరము=మిక్కిలి, అర్థిన్=ప్రీతితో, తాన్ = తాను, మున్నుగా = పూజ నారంభించుటకుముందు, ఘంటానాదముఁజేసెనో యనఁగన్ =ఘంటానాదము నొనరించెనో యనునట్లు, హృద్వీథి యన్మింటన్ =హృదయ మనియెడునాకాశమున, ఓంకారము =ఓ ంకారము, తదారవంబుగతిన్ = ఆఘంటా నాదమువలె, ఆమోదన్ =చిఱుగజ్జెలధ్వని వినఁబడినపిదప, విజృంభించుచున్ = అభివృద్ధి యగుచు, మ్రోయున్ = మ్రోఁగును.

తా. "నాకు సద్గురురూపుఁ డగుపరమాత్మునిదర్శన మైనది. ఇఁక నమ్మహాత్మునకు శరీరమునం దున్నయాఱుకమలములలోను బూజఁజేయవలయును." అని తలంచుచు జీవుఁడు మొట్టమొదట "ఆగమార్థం తు దేవానాం గమనార్థం తు రక్షసాం, కురు ఘంటారవం తత్ర దేవతాహ్వానలాంఛనమ్" అని ఘంటను వాయించునో యనునట్లు హృదయాకాశమునం దోంకారధ్వని మూఁడవమాఱు మ్రోయును.

ప్రగ్గర. కామక్రోధాద్యసద్రాక్షసగణవిజయాకాంక్షి యై ప్రత్యగాత్మ
శ్రీమన్నారాయణుం డంచితవిమలమహాచిత్తశంఖంబు నిండన్
నేమం బారంగఁ బూరించినగతి మొఱయుఁ జిత్కళాదర్శకంబై
భూమానందప్రదంబై స్ఫుటనిగమశిరోభూషణోంకార మంతన్.

టీ. అంతన్, ప్రత్య...ణుండు - ప్రత్యగాత్మ = జీవుఁడను, శ్రీమన్నారాయ ణుండు, కామ...క్షియై-కామక్రోధాది = కామము క్రోధము మొదలగు, అసత్ = దుష్టులైన, రాక్షసగణ = రాక్షససమూహములయొక్క, విజయ = విజయమును (రాక్షసుల జయించుటకు), ఆకాంక్షియై=కోరుచున్నవాఁడై, అంచి...ఱన్-అచింత = ఒప్పుచున్న, విమల = పరిశుద్ధమైన, మహా = గొప్పదైన, చిత్త = మనస్సు అనియెడు, శంఖంబున్ = శంఖమును, నిండన్ = నిండునట్లుగా, నేమంబారంగన్ = క్షేమ మభివృద్ధియగునట్లు, పూరించినగతిన్ = ఊఁదెనో యనునట్లు, చిత్కళాదర్శకంబై-చిత్కళా = చిత్కళలమ, దర్శకంబై = చూపునదియై, భూమానందప్రదంబై = బ్రహ్మానందము నొసంగునదియై, స్ఫుట...రమ-స్ఫుట=ప్రసిద్ధమైనట్టియు, నిగమశిర = వేదాంతములకు, భూషణ=అలం కారభూతమైనట్టియు, ఓంకారము, అంతన్ =పిదప, మొఱయున్ =ధ్వనించును.

తా. జీవుఁడనునారాయణమూర్తి కామక్రోధాదులనురాక్షసుల సంహరింప నెంచి వారితో యుద్ధము చేయువాఁడై మొట్టమొదట మన స్సనియెడుశంఖమును పూరించెనో యనునట్లు నాభినమా తాయోంకారము శంఖనాదమువలె మ్రోయునను.

ఆనాదమును వినునప్పుడు చిత్కళలు కానఁబడును. మనసునకు పరమానందము కలుగును. వేదములయందేమి యాగములయందేమి యీనాదము (దశవిధనాదములు) మిగులఁ బ్రశంసింపఁబడియున్నది.

మ. నలువొప్పం దగుబ్రహ్మదండి నొకవీణాదండమున్ జేసి ష
ట్కలజాతంబుల మెట్లుగా నిలిపి పంచప్రాణముల్ తంతు లై
యలరంగాఁ గొని ముక్తికామిని సహస్రారంబునం దుండి ని
చ్చలు వాయించె ననంగ నొప్పుఁ బ్రణవస్వానంబు దానంతటన్.

టీ. అంతటన్ = తర్వాత, ముక్తికామిని = మోక్షమనియెడు స్త్రీ, నలువొప్పన్ = పొంపుమీఱఁగా, తగు...డిన్ = తగు = యుక్తమైన, బ్రహ్మదండిన్ = బ్రహ్మదండి యను పేరుచే వ్యవహరింపఁబడువెన్నెముకను, ఒకవీణాదండమున్ = ఒకవీణగా, చేసి, షట్కల జాతంబులన్ = షడాధారకమలములను, మెట్లుగా నిలిపి = మెట్టుగా పొందుపఱిచి, పంచప్రాణములు = ప్రాణవాయువు లైదును, తంతు లై = తీఁగలై, అలరంగాన్ = ఒప్పుచుండఁగా, కొని = గ్రహించి, సహస్రారంబునందుండి = సహస్రారచక్రమునఁ దాను గూర్చుండి (ఈచక్రము శిరమునందు కలదని శాస్త్రము), నిచ్చలు = మిక్కిలి, వాయించె ననంగన్, తాన్ = తాను, ప్రణవసాన్వంబు = ఓంకారధ్వని, ఒప్పున్ = ప్రకాశించును.

తా. వీఁపునందు పొడుగై వ్యాపించియున్నదియెముకను బ్రహ్మదండి యని యోగ శాస్త్రమునందుఁ బేరు. ఇడా, పింగళ, సుషుమ్న మొదలగు నాడులును మూలాధారము మొదలగు షడాధారచక్రములును (ఈనాడులనుగూర్చియుం చక్రములను గూర్చియుం గ్రంథమునఁ బే వివరింపఁబడును.) ఈ బ్రహ్మదండి నాశ్రయించియున్న వనిచెప్పుదురు. మోక్ష మనియెడు స్త్రీ సహస్రారకమలమునందుఁ గూర్చుండి యీబ్రహ్మదండిని వీణగాను దాని నాశ్రయించియున్న షడాధారకమలములను మెట్లుగాను ఇడాపింగళాది నాడులు తంత్రులుగానుచేసి వాయించెనేమో యన నా ప్రణవనాదము వీణానాదరూపమై యొదవమాఱు మ్రోయుఁను.

తోటకవృత్తము:—

అమృతాంగన బోధమయాత్మని శుద్ధమనఃపవనంబులు తాళముగా
నమరం గొని పాడుచు నాడినయ, ట్లమలప్రణవారవమంతఁ దగున్.

టీ. అంతన్ = అటుపిమ్మట, అమృతాంగన = ముక్తికాంత, బోధ...,ఐలు-బోధ మయ = జ్ఞానరూపుఁడైన, ఆత్మని = జీవునియొక్క, శుద్ధ = నిర్మలమగు, మనఃపవనంబులు = మనస్సును, ప్రాణవాయువులను, తాళముగాన్, అమరంగొని = బాగుగ గ్రహించి, పాడుచున్, ఆడినయట్లు = ఆడుచున్నదో యనునట్లు, అమలప్రణవారవము-అమల =

నిర్మలమైన, ప్రణవ = ఓంకారముయొక్క, ఆరవము = ధ్వని, తగుక్ = ఒప్పును (తాళ నాదమువలె వినవచ్చు ననుట.)

తా. మఱియు ఆఱవమాఱు ఆ ప్రణవనాదము తాళనాదమువలె వినవచ్చును. అప్పుడు, జ్ఞానరూపుడగుజీవుని పరిశుద్ధమైనమనస్సును ప్రాణవాయువును తాళములనుగాఁ గైకొని పాడుచు ముక్తికాంత పరమానందముతోఁ బాడుచున్న దేమో యని తలంప వీ లగుచుండును.

సీ. సలలితేంద్రియగోపికలు వరప్రీతిచేఁ
జనుదెంచి తనుఁ బొంది సంతసింప
బ్రహ్మాండమండలతావిభాస్వదాధారాది
కపికావళి మహావికాస మొందఁ
బ్రస్ఫుటీకృతపటుస్ఫుటఁ గుండలీంద్రుఁ డ
త్యానందకరముగా నాడుచుండఁ
బొందుగా భ్రూమధ్యబృందావనమ్మునఁ
బ్రత్యక్షబోధగోపాలమూర్తి

తే. విమలమానసపవనహస్తములచేతఁ
దనసుషుమ్నాము�రళి లీలఁ దాల్చి మధుర
గాన మొనరించె ననఁగ నోంకార మలసు
వేణునాదస్వరూపమై వెలయు నంత. 128

టీ. అంతక్ = పిమ్మట, ప్రత్య...మూర్తి-ప్రత్యక్ష=తనకంటె వేఱుకాని, బోధ = జ్ఞానస్వరూపమగుపరబ్రహ్మమనియెడు, గోపాలమూర్తి = శ్రీకృష్ణుఁడు, భ్రూమ...మ్మునక్-భ్రూమధ్య=బొమలనడిమిభాగ మనియెడు, బృందావనమ్మునక్ = బృందావనము నందు, సల...గోపికలు-సలలిత=మిగులమనోహరములైన, ఇంద్రియ = ఇంద్రియములను, గోపికలు=గోపికాస్త్రీలు, వరప్రీతిచేఁ=ప్రియుఁడనుననురాగముచేత (లేక, పరబ్రహ్మమును భక్తిచేత పకారపకారములకు భేదము లేదు కావున పరప్రీతి యనుచోట వరప్రీతి అనికూడ నన్వయింపవచ్చును. ఇచ్చట ఇంద్రియములకు నాయకుఁడు పరబ్రహ్మమనియు గోపికలకు శ్రీకృష్ణమూర్తి యనియం తెలియునది.) చనుదెంచి = వచ్చి, తనసమీపమునకువచ్చి యనుట.) తనుక్ = తనను, పొందిన=ఆశ్రయించి, సంతసింపఁ = సంతోషించునట్లుగాను, బ్రహ్మ...వళీ-బ్రహ్మాండమండి=బ్రహ్మాండమండి యనిచెప్పఁబడు వెన్నెముక యనియెడు, లతా = తీఁగెయందు (లేక, వృక్షశాఖయందు), విభాస్వత్ = ప్రకాశించుచున్న, ఆధారాదిక=మూలాధారము మొదలగు షట్చక్రము లనియెడు, కికావళి=కోకిలసంపు, మహా

వికాసమొందక = మిగులసంతోషించుచుండఁగా; కుండలీంద్రుఁడు=కుండలి యనుశక్తి ఆధారభూతుఁడుగనున్న సర్పరాజు, ప్రస్ఫు..టక - ప్రస్ఫుటీకృత = విచ్చఁబడిన, పటు=స్పష్టమైన, స్ఫటక=పడగతో, అత్యానందకరముగాక=మిగుల నానందముకలుగు నట్లుగా, ఆడుచుండక, విమ...చేతక-విమల=నిర్మలమగు, మానస=మనస్సు, పవన=ప్రాణ వాయువను, హస్తములచేతక=చేతులతో, పొందుగాక=చక్కఁగా, తన...శిక-తన= తనయొక్క, సుషుమ్నా=సుషుమ్నా నాడి యనెడు, మురళిక=వేణువును, లీలక=విలాస ముగా, తాల్చి=ధరించి మధు...ముక-మధుర=మనోహరమగు, గానముక = గానమును, ఒనరించెననఁగక=చేసెనో యనునట్లు, ఓంకారము, అల..మై-అలఘు=అధికమగు, వేణు నాదస్వరూపమై=వేణునాదమే యాకారముగాఁగలదై, వెలయుక=ప్రకాశించును.

తా. ఇంద్రియము లనియెడుగోపికలకు తన (జ్ఞానస్వరూపుఁడైనకృష్ణుని యొక్క) సాన్నిధ్యముచే పరమానందమును గల్గించుచు బ్రహ్మాండమి యనెడు వృక్ష శాఖ నాశ్రయించి యున్నమూలాధారము మొదలగుషట్చక్రములనెడు కోయిలలు సంతసముతో మారుపల్కునట్లుచేయుంచు మూలాధారచక్రమునందు అధఃకుండలియు శిరసునం దూర్ధ్వకుండలియుఁగలదని యోగులు చెప్పుదురు. వీనిని గూర్చికూడ ముందు ముందు వివరింపఁబడును. ఇచ్చటమాత్రము కుండలిశబ్దమునకు సర్ప మని యర్థముకావు నను యోగులుకూడ నీకుండలులు సర్పస్వరూపములే యని చెప్పియుండుటచేతను కుండలీంద్రుఁడు సర్పరాజు అని కవి చెప్పియున్నాఁడు.) ఊర్ధ్వకుండలి యధఃకుండ లియు నమనాగేంద్రునకు స్వయముగనే పడగవిప్పి యూడునంతప్రదమును జనింపఁ జేయుంచు జ్ఞానరూపుఁడైన (అనఁగా: పరబ్రహ్మమును) శ్రీకృష్ణుఁడు భ్రూమధ్యభాగ మనెడుబృందావనమునఁజేరి ప్రాణము మనసు అనెడు రెండుచేతులతో సుషుమ్నా నాడి యనువేణువును బట్టికొని గానము చేసెనో యనునట్లు ప్రణవనాదము పిదప వేణునాద రూపముతోఁ బ్రకాశించును.

సుగంధివృత్తము:—

క్రూరరాగరోషవైరికోటి సెల్లఁ ద్రుంపఁగాఁ
గోరి యాత్మరాముఁ డుండ ఘోరసంగరార్థి మై
భూరిభేరికారవంబుఁ బోరుకొల్పినట్టు లోం
కారనాద మొప్పు వింతగాఁ గుమార! యంతటన్. 124

టీ. కుమార=పుత్రా! అంతటక = తదనంతరము, ఆత్మరాముఁడు = అంతర్యామి యగు జీవుఁడు (లేక, పరబ్రహ్మము), క్రూర...సెల్లక - క్రూర=భయంకరులగు, రాగ = క్రోధము, రోష=క్రోధము మొదలగు, వైరి = శత్రువులయొక్క, కోటిసెల్లక=సమూ

హామునంతయును, త్రుంపఁగాఁగోరి=సంహరింపఁదలఁచి, ఘోర ..ర్థమై-ఘోర = భయం కరమగు, సంగరార్థమై=యుద్ధముకొఱకై, ఉండక్ = తగినసన్నాహముతో నుండఁగా, భూరిభేరికారవంబుక్-భూరి=అధికమగు, భేరికా=భేరియొక్క, ఆరవంబుక్ = ధ్వనిని, బోరుకొల్పినట్టులు=కలిగించినట్లు, వింతగాక్ = విచిత్రముగా, ఓంకారనాదము=ఓంకార ధ్వని, ఒప్పుక్ = భేరీనాదసమానమై ప్రకాశించును.

తా. ఓపుత్రా! పిమ్మట కామము రాగము (తన కున్నవానిని దానే యనుభ వింపవలయు ననునిచ్ఛ) ద్వేషము మొదలగు శత్రువుల సంహరింపఁ బ్రయత్నించుచు యథార్థమై అంతర్యామిరూపుఁ డగుజీవుఁడు మొట్టమొదటఁ బ్రస్థానభేరి (రాజులు యుద్ధమునకుఁ బోవునప్పుడు మ్రోయింపఁబడుభేరి) గంభీరముగ మ్రోయించునో యను నట్లు ఎనిమిదవమాఱు ప్రణవనాదము భేరిధ్వనిరూపముతో విజృంభించును.

ము. అమరేంద్రాదుల గెల్చుసొంపలరు మాయాకాంత నాడింపఁగా
నమలాత్ముం డగునల్ల మాప్రభువరుం డాత్మీయవిద్యామృదం
గము వాయించె ననంగ నొప్పులలితోంకారస్వనం బంత హృ
ద్య మచింత్యం బతులం బవాచ్య మయి నిత్యానందమై మారుతీ!

టీ మారుతీ=ఓఆంజనేయా! అంతక్ = పిమ్మట, అమలాత్ముండగు = నిర్మలహృద యుఁడగు, అల్లమాప్రభువరుండు=అల్లమాప్రభురాయుఁడనఁబడు నీశ్వరుడు (ఈతనిని గూర్చి ప్రభులింగలీలయందుఁ జెప్పఁబడియున్నది లేక లక్ష్మీదేవికి నాయకుఁడగు నాపురుషోత్తముఁడు, ఇచ్చట అల్ల, మాప్రభువరుఁడు అని పదచ్ఛేదము.) అమరేం ద్రాదులక్=ఇంద్రుఁడు మొదలగుసమస్తదేవతలను, గెల్చు...కాంతక్-గెల్చు=గెలు వఁగలిగిన, సొంపు=సామర్థ్యముచే, అలరు=ప్రకాశించునట్టి, మాయాకాంతక్ = మాయ యనెడు స్త్రీని, ఆడింపఁగాక్ = నృత్యముచేయించుటకై, ఆత్మీ...గమున్ - ఆత్మీయ= తనదగు, విద్యా = జ్ఞాన మనెడు, మృదంగమున్ = మద్దెలను, వాయించె ననంగక్ = మ్రోయించెనో యనునట్లు, హృద్యము=మనోహరమై, అచింత్యంబు = తలఁపనశక్యమై, అతులంబు = ఉపమానములేనిదై, లలి...నంబు - లలిత = సుందరమైన, ఓంకారస్వ నంబు = ఓంకారధ్వని, అవాచ్యమై = ఇది యిట్టి దని చెప్పుటకు నశక్యమైనదై, నిత్యా నందమై - నిత్య = శాశ్వతమగు, ఆనందమై = ఆనందమే రూపముగాఁగలదై, ఒప్పుక్ = మృదంగనాదస్వరూపముతో ప్రకాశించును.

తా. ఓఆంజనేయా! వినుము- శైవశాస్త్రములయందు అల్లమాప్రభుఁ డని పేర్కొనఁబడుచున్న పరమేశ్వరమూర్తి యొకఁడు కలఁడు. సర్వమూర్తులను బరబ్రహ్మ మయముఁ జేయుచున "అల్లమాప్రభుఁడు" అనుపదమునకుఁ గూడ 'పరబ్రహ్మము' అనియే యర్థమగును. ఆపరబ్రహ్మము, దేవేంద్రుఁడు మొదలగుదేవతలనుగూడ లోఁబఱిచుకొను

సామర్థ్యముగల మాయాశక్తిచే నృత్యము చేయింపవలయు ననునిచ్ఛచే జ్ఞాన మనియెడుమృదంగమును జేఁబూని వాయించుచున్నాఁడో యనునట్లు తొమ్మిదవమా ఙ్ఞాప్రణవనాదము మృదంగనాదరూపముతో శ్రవణగోచరంబగును

సీ. నిఖలేంద్రియములను నీలకంఠంబుల
త్యంతసంతోషనృత్యములు సలుప
ధర్మామృతార్ద్రీకృతమనోవనీస్థలి
శమముఖసుగుణసస్యము లిగుర్ప
సమరసానందనిర్ఝరముచేఁ దాపదా
వానలం బెల్లఁ జల్లార్పఁబడఁగ
భ్రూమధ్యదేశనభోవీథిఁ జిత్కళా
విద్యుల్లతాతతుల్ వెలయుచుండఁ

తే. దతచిదాకాశమధ్యసంగతసమగ్ర
రాజయోగసమాధిధారాధరంబు
మోదవర్షంబు గురియుచు మోగ్రిసె ననఁగఁ
బ్రణవదశమనినాద మొప్పారు నంత. 126

టీ. అంతట=తదనంతరంబున, తత...రంబు-తత=విశాలమగు, చిదాకాశ = జ్ఞానమనియెడు నాకాశముయొక్క, మధ్య = నడుమ, సంగత=నిలిచియున్న, సమగ్ర=పరిపూర్ణమగు, రాజయోగ=జ్ఞానయోగముయొక్క, సమాధి=నిష్ఠయనియెడు, ధారాధరంబు =మేఘము, నిఖి...చులు-నిఖిల=సమస్తములగు, ఇంద్రియములు, అనునీలకంఠంబులు= అనియెడు నెమళ్ళు, అత్యంత సంతోషనృత్యములు=పరమానందమువలన నధికములగు నృత్యములను, సలుపట=చేయుచుండఁగా, ధర్మా...స్థలిట-ధర్మ=ధర్మమనెడు, అమృత = జలముచే, ఆర్ద్రీకృత=తడుపఁబడిన, మనః=మనస్సనియెడు, అవనీస్థలిట = భూమియందు, శమ...ములు-శమ=శమము, ముఖ=మొదలగు, సుగుణ=సద్గుణము లనియెడు, సస్యములు= పంటలు, ఇగుర్పట = చిగిరింపఁగా, సమ...చేట-సమరసానంద=జీవబ్రహ్మము లొక్కటియే యనుజ్ఞానమువలన కలిగెడు బ్రహ్మానందమును, నిర్ఝరముచేట = ప్రవాహముచేత, తాపదావానలంబెల్లట = తాపత్రయమనుదావాగ్ని యంతయు, చల్లార్పఁబడఁగట = నశింపఁజేయఁబడుచుండఁగా, భ్రూ...వీథిట-భ్రూమధ్యదేశ = బొమలనడిమిభాగమనియెడు, నభోవీథిట = ఆకాశమునందు, చిత్క...తులు-చిత్కళా=చిత్కళలనెడు (ఇవి మొనక వివరింపఁబడును). విద్యుల్లతా=మెఱపుతీఁగెలయొక్క, తతులు = సమూహములు, మెలయించుండట = ప్రకాశించుచుండఁగా, మోదవర్షంబు=ఆనంద మనియెడు వర్షమును కురియించుట, మోగ్రిసెనఁగట =ధ్వనిచేసెనో యనునట్లు, ప్రణ...దము-ప్రణవ = ఓం

కారమునొక్క, దశమ=పదియవదియగు, నినాదము=ధ్వని, ఒప్పారుచ్=మేఘధ్వనివలె ప్రకాశించును.

తా. ఇంద్రియము లనియెడుమయూరముల కపరిమితమగు నానందమునుఁ గలిగించి వానిచే మనోహరములగు నృత్యములఁ జేయించుచు ధర్మ మనియెడు జలముచే నంతకు మున్న తడిసి పదునైయున్న మనఃక్షేత్రమునందు సుగుణము లనియెడునైరు చిగుర్చునట్లు చేయించు ఆనందమనెడు జలప్రవాహముచే తాపత్రయమనియెడు దావాగ్నిని జల్లార్చుచు రాజయోగనిష్ఠ మనియెడుమేఘము భూమధ్యస్థాన మనియెడు నాకాశమున నిల్చి (మేఘము చిదాకాశమునం దున్న దని మూలమునందుఁ జెప్పఁబడియున్నది. మెఱుపులు మాత్రము భూమధ్యాకాశమునందు కలవని చెప్పియున్నాఁడు. మేఘ మొకచోటను మెఱుపులు మఱియొకచోటను నుండుట సంభవింపదు. కావున "భూమధ్యస్థానమునునాకాశమునందు నిలిచి" అని చెప్పియుఁన్నాను. వీనివలన మూలమునకు విరోధముగాదు. చిదాకాశ మనఁగా జ్ఞానమే కావున నది 'యొన్నిచోట్లనుండవచ్చును కదా! చిత్కళ లనుమెఱుపులతో రాజిల్లుచు బ్రహ్మానంద మనెడు వర్షమును గురియుచు ధ్వనిచేయించున్నదో యనఁగ మేఘధ్వనిరూపమై ప్రణవనాదము పదియవ మాఱు మ్రోఁగును.

వ. ఇట్లు చిణీనాదంబు చిణిచిణీనాదంబు ఘటానాదంబు శంఖనాదంబు వీణానాదంబు తాళనాదంబు వేణునాదంబు భేరీనాదంబు మృదంగనాదంబు మేఘనాదం బనం బరఁగు దశవిధప్రణవనాదంబుల శ్రీగురూపదేశ పూర్వకంబుగా శ్రుతియుక్త్యనుభవంబులచేత నెఱుంగవలయు మఱియును. 127

టీ. ఇట్లు=ఈవిధముగా, చిణినాదంబు=చిణియనుధ్వని, చిణిచిణీనాదంబు=చిఱుగజ్జెలవంటిమ్రోఁత, వీణానాదంబు = వీణాధ్వని, ఘంటానాదంబు = ఘంటాధ్వని, శంఖనాదంబు=శంఖధ్వని, తాళనాదంబు = తాళమునొక్కధ్వని, వేణునాదంబు=పిల్లనగ్రోవియొక్కధ్వని, భేరీనాదంబు=భేరియొక్కధ్వని, మృదంగనాదంబు = మద్దెలయొక్కధ్వని, మేఘనాదంబు=మేఘధ్వని, అనఁబరఁగు=అనుపేర్ల తోనొప్పు, దశవిధప్రణవనాదంబులన్=పదివిధములగు ఓంకారములను, శ్రీగురూపదేశపూర్వకంబుగాన్ = గురువుపదేశించినవిధముగా, శ్రుతి . చేతన్-శ్రుత = వేదవాక్యములచేతను, యుక్తి=(వేదమునందుఁ జెప్పఁబడిన యర్థమును నిరూపించుచు నచట కలుగుసంశయముల నివారింపఁ జాలు) యుక్తుల చేతను, అనుభవంబులచేతన్ = స్వానుభవంబులచేతను, ఎఱుంగవలయున్=తెలిసికొనవలయును. మఱియున్=ఇదియును గాక.

తా. ఓఆంజనేయా! గురూపదేశక్రమమున వేదవాక్యములయొక్కయు యుక్తుల యొక్కయు సహాయముచే, 1. చిణీనాదము, 2. చిణిచిణీనాదము (చిఱుగజ్జలమోఁత వంటిది), 3. ఘంటానాదము, 4. శంఖనాదము, 5. వీణానాదము, 6. తాళనాదము, 7. వేణు నాదము, 8. భేరీనాదము, 9. మృదంగనాదము, 10. మేఘనాదము నను పది తెఱంగులై ప్రణవనాదము రాజిల్లుచున్నదని నిశ్చయించుకొనవలయును. మఁద్రాభ్యాసముచే వాని నన్నిటి ననుభవింపవలయును. ఇదియును గాక.

అవ. ఇట్లు నాదభేదముల నిరూపించి ఈక్రింద ప్రణవార్థమును వివరించి నాదానుభవఫలమును నిరూపించుచున్నాఁడు:—

తే. భూరినాదం బకారంబు పుణ్యపురుష!
విమలబిందువు లసదుకారము గపీంద్ర!
కళ మకార మీమూఁడును గలియఁ గూర్ప
ఘనతరోంకార మగు సదాగతికుమార! 128

టీ. పుణ్యపురుష=పుణ్యాత్మా! భూరినాదంబు-భూరి=గొప్పదగు, నాదంబు=వైన వివరింపఁబడిన పదివిధము లగునాదము, అకారంబు=ఓంకారమునకు అవయవమగు నకారము (అనఁగా: అకారార్థమగుట; అకారము, ఉకారము, మకారము అను మూఁడును ఓంకారమున కవయవములు) కపీంద్ర=వానరశ్రేష్ఠా; విమల=నిర్మలమగు, బిందువు (అంతఃకరణము), లసత్=ప్రకాశించుచున్న, ఉకారము=ఓంకారావయవభూతమగు నుకారము (అనఁగా: ఉకారార్థము), సదాగతికుమార = వాయుపుత్రా! కళ=చిత్కళ, మకారము=ఓంకారమునకు అవయవమగు మకారము (అనఁగా: మకారార్థము.), ఈ మూఁడును, కలియఁగూర్ప=చేర్పఁగా, ఘనతరోంకారమగున్ - ఘనతర=ప్రసిద్ధమగు ఓంకారమగున్ = ప్రణవమగును, (అనఁగా: అకార ఉకార మకారములుగలసి ప్రణవ మగును. నాదబిందుకళలు దానియర్థము. అకారము, ఉకారము, మకారము అను మూఁడును ఓంకారమున కవయవములు.)

తా. ఓపుణ్యాత్మా! వానరశ్రేష్ఠా! వాయుకుమారా! ఓంకారమునకు అకారము ఉకారము మకారము అను మూఁడవయవములు కలవు. అందుఁ బ్రవర్తింపఁబడియున్న దశవిధనాదములే అకారమున కర్థము. ఉకార మనఁగా బిందువు, చిత్కళలే మకారమున కర్థము. బిందుకళలనుగూర్చి క్రమక్రమముగ వివరింపఁబడును. ఈకారణమువలన ఓం కారమునకు నాదబిందుకళ లని యర్థ మేర్పడుచున్నది.

వనమయూరవృత్తము:—

గౌరవయకారము నుకారము మకారం
కారయఁగఁ గూడి యొక యక్షర మనాదోఁ్కం

కార మనఁగా నిఖిలకారణము నై ఘుం
టారవమురీతి హృదయాబ్జమున మ్రోయున్. 129

టీ. గౌరవ...ముక్ - గౌరవ = ఘనమైన, అకారముక్, ఉకారమును, మకారంబు, అరయఁగక్ = విచారింపఁగా, కూడి = ఈమూఁడువర్ణములు గలసి, ఒకయక్షరము = ఒకవర్ణమగు, అనాద్యోంకారము-అనాది = అనాదిసిద్ధమైన, ఓంకారము = ప్రణవము, అనఁగా = అయి, నిఖి...మునై-నిఖిల = సమస్తమునకు, కార ణమునై = కారణభూతమై, ఘుంటారవమురీతిక్ = ఘుంటాధ్వనివలె, హృదయాబ్జమునక్ = హృదయకమలమునందు, మ్రోయుక్ = ధ్వనించును. (దశవిధనాదములును వినఁబడిన పిదప చెవ్వులుమూసినను మూయకుండినను గూడ నొకటేరీతిగ ప్రణవము ఘుంటానాదమువలె మ్రోఁగుచునే యుండునని తెలిసికొనవలయును.)

తా. పైనవివరించినట్లుగా పదివిధములగు ప్రణవనాదముల వినినయోగి తుద కయ్యోంకారము ఘుఁటానాదమువలె సర్వకాలములయందు నొకటేతీరుగ హృదయ కమలమున మ్రోఁగుచుండును. ఈఘుంటానాదము పైన వర్ణింపఁబడియున్న ఘుంటా నాదమువలె నశించునది కాదు. శంఖనాదము మొదలగురూపములతో మార్పుఁ జెందు నదికాదు. పై వర్ణింపఁబడియున్న ఘుంటానాదము ప్రణవావయవమైన అకారమునకు అర్థమగునది: ఇప్పుడు చెప్పఁబడిన ఘుంటానాదము అవయవి (అకార, ఉకార, మకార ములు చేరఁగా నేర్పడినది) యైన యోంకారమే స్వరూపముగాఁ గలది. కావున దశ విధనాదముల ననుభవించుటవలన, నాదబిందుకళాత్మకమైన యనాదిసిద్ధమగు నోం కారము సర్వకాలములయందును సాక్షాత్కరింపఁ గలయట్టిసామర్థ్యము సాధకునకుఁ గలుగును.

అవ. ఇట్లు నాదానుభవమువలని ప్రయోజనమును నిరూపించి దానియం దభిరుచి గలిగించుటకై యర్థవాదము నారంభించుచున్నాఁడుఁ—

క. హృదయసదనమునఁ బొదలెడి
సదమలనాదామృతంబు చవి గొన కున్నక్
మది గదలుచుఁ గుదురదు గలు
గదు మొదలిటిపదము ముదము గదుర దుదయ మై. 130

టీ. హృదయసదనమునక్ = హృదయ మనెడుగృహమునందు, పొద...న్నక్ = పొదలెడి=ఒప్పుచున్న, సత్ = శ్రేష్ఠమైన, అమల = నిర్మలమైన, నాద = నాదమనియెడు (దశవిధనాదములకును బిదప చెవ్వులుమూసినను తెలిసినను ఘుంటానాదమువలె వినఁబడు ప్రణవ మనియెడు) అమృతమును, చవిగొనకున్నక్ = రుచి చూడకపోయినయెడల, మది=మనస్సు, కదలుచుక్ = చలించుచు, కుదురదు = స్థిరము కాదు, మొదటిపదము

అనాదిసిద్ధమైన మోక్షము, కలుగదు = లభింపదు. ముదము=బ్రహ్మానందము, ఉదయమై= పుట్టి. కదురదు=అభివృద్ధిఁ జెందదు.

తా. ఓపుత్త్రకా ! మైన వివరింపఁబడినట్టియుం అవయవియైనట్టియుం నాదబిందు కళాస్వరూపమైనట్టియు ఓంకారము తెలిసికొనినను దెలిసికొనకున్ననుగూడ హృదయ కమలమున నెప్పుడును మ్రోఁగుచునేయున్నది. నాదానుభవముపలనఁగాని దానియంనికి తెలియరాదు. ఇట్లు ప్రయత్నపూర్వకముగ దానియంనికిని దెలిసికొనకున్న మనసు నిశ్చలముకాదు. ఆహుంటానాదము అమృతమువలె మనసున కానందమును గలిగించును. అట్టి యానందము ననుభవించుటకును మరగకున్న మనసునకు శాంతి కలుగు టెట్లు? మన శ్శాంతిసాధ్యమైన మోక్షము దొరకు టెట్లు? కావున సర్వవిధములను నాదానుభవమున్నకై ప్రయత్నింపవలయును.

క. వాదం బంచితపరమా, హ్లాదము చిత్తప్రసాద మపగతగురుసం
వాదము గతభేదం బని, వేదంబులు పలుకు వేదవేదాంతజ్ఞా! 131

టీ. వేదవేదాంతజ్ఞా - వేద = వేదములను, వేదాంత = వేదాంతశాస్త్రమును (ఉపనిషత్తులను), జ్ఞా= తెలిసిన యోహానుమంతుఁడా! వేదంబులు=వేదములు, నాదంబు= ఈప్రణవనాదము, అంచి...దంబు - అంచిత = ఒప్పునట్లు చేయఁబడిన, పరమ = శ్రేష్ఠమగు, ఆహ్లాదము = సంతోషము గలది యనియు (అనఁగాఁ సంతోషింపఁజేయునది యనియం), చిత్తప్రసాదము - చిత్త = మనసును, ప్రసాదము = నిర్మలముఁ జేయంనది యనియు, అప...దము-అపగత=పోయిన, గురు=అధికమగు, సంవాదము = వివాదములు గలది యనియు (అనఁగాఁ వివాదములు లేనిదనియం, నాదము కల దనువిషయముఁ గూర్చి కాని అది చిత్తమును పరిశుద్ధముఁజేయం ననువిషయమునుగూర్చి కాని యేమతస్థులకుఁ గూడ వివాదములేదు అందఱు నీవిషయము నేకవాక్యముగ నంగీకరించి యున్నారని భావము), గతభేదంబు = భేదములు లేని దనియం (పదివిధములుగాఁ గానవచ్చుటయే కాని వాస్తవస్థితిలో నాదమునం దాభేదములు లే వని భావము), అని = ఈవిధముగా, పలుకున్ = చెప్పుచున్నవి.

తా. వేదవేదాంతములఁ జెఱిఁగిన యో యాంజనేయా ! యీనాదము మిగుల నానందమును గలిగించునది యనియుఁ, మనస్సును నిర్మలముఁ జేయంనది యనియు, దీని కిట్టిసామర్థ్యము కల దనువిషయము ఏమతస్థులు కాని యూహింపఁ రనియం, మైనఁ జూపఁబడియఁున్న పదిభేదములును మనోవైకల్యము ననుసరించి వచ్చినవేకాని యీనాదమునకు (ఘంటానాదమునుగూర్చి 129-వ పద్యమునందుఁ జెప్పఁబడి యున్నది.) వాస్తవస్థితిలో నాభేదము లేవియం లేవనియం పదములు చెప్పుచున్నవి.

తే. ప్రణవనాదరసామృతపానరతుని
వివిమలనయనము లనివిషత్వము వహింప
మనసుదేవాలయంబున మనికి మరగి
సలలితకళావిభూతిచే వెలయుచుండు. 132

టీ. ప్రణ...ములు-ప్రణవనాద = ఓంకారనాదమువలన గలిగిన, రస=ఆనంద మనియెడు, అమృతపాన=అమృతమును పానముచేయుటయందు, రతుని = ఆసక్తిగల పురుషునియొక్క, విమలనయనములు = నిర్మలములగుకనులు, అనిమిషత్వముక్ = రెప్ప పాటులేకుండుటను (దేవత గానుండుటను అనికూడ రెండవయర్థము), వహింపక్ = ధరిం పుగా, మనసు = ఆతనిమనసు, దేవాలయంబునక్ = దేవగృహమునందు (పురుషుడు అమృతపానముచేయువాడు కావునను, కన్నులుకూడ ననిమిషత్వము కలవి కావునను ఆపురుషుని శరీరము దేవగృహము అని భావము), మనికిని మరగి=ఉండుటయందు రుచి గలిగి, సల...తిచేక్-సలలిత = ఒప్పుచున్న, కళావిభూతిచేక్ = చిత్కళాసంపదచేత (తేజస్సమృద్ధితో అని రెండవయర్థము. దేవలోకమున నివసించుటచే దేవతలతో సమాన మయ్యె నని భావము.), వెలయించుండుక్ = ప్రకాశించుచుండును.

తా. ప్రణవనాదామృతమును బానముసేయంపురుషుడు అమృతమును పానము చేసిన దేవతవంటివాడు అగును. వానికన్నులకుఁ గూడ నిమేషము (రెప్పపాటు) లేకుం డును; ఇట్టినిమిషుఁ డగు నాపురుషునిమనస్సు దేవలోకమున నున్నట్లు పరమానంద మనుభవించుచు నత్యద్భుతము లగుకళలచే (ఇచ్చట కళ లనఁగా విద్యలును చిత్కళలును) ప్రకాశించును. పురుషుఁడు దేవతయైనప్పుడు వానిశరీరము దేవలోక మనుటలో సంశయ మేమి?

సీ. అనిమిషుం డజరుండు నమృతుండు పటుశక్తి
ధరుఁడు సిద్ధుండు విద్యాధరుండు
యోగీశ్వరుండు సాధ్యుం డింద్రుఁడును శుచి
సమవర్తియును బుణ్యజనుఁడు భువన
పతియును వరసదాగతియును సుకృతార్థుఁ
డభవ్యుఁ డనంతుండు నఖిలమిత్రుఁ
డతికళాశాలి మహాబుధుండు కవీశ్వ
రుండును సుమనోగురుండు ఘనుఁడు
ఆ. హంసవాహనుండు నచ్యుతుండు శివుండు
పరమపురుషుఁ డగుచుఁ బరఁగు ఛుండుఁ

భవనతనయ ! వినుము ప్రణవనాదామృత
పానతృప్తుఁ డైనపావనుండు. 133

టీ. పవనతనయ = ఆంజనేయా! వినుము. ప్రణ...డైన - ప్రణవనాద = ఓంకారనాద మనియెడు, అమృతపాన = అమృతమును పానముచేయుటచేత, తృప్తుఁ డైన = తృప్తి చెందిన, పావనుండు = పరిశుద్ధుఁడు, అనిమిషుండు = దేవత యని యర్థము (రెప్పపాటులేనివాఁడని భావము). అజరుండు=ముసలితనము లేనిదేవత యని యర్థము (నశింపనిస్వభావము గలవాఁడని భావము). అమృతుండు=మరణము లేనిదేవత యని యర్థము (ముక్తుఁడని భావము). పటుశక్తిధరుఁడు-పటు = అధికమైన, శక్తి = సర్వజ్ఞత్వము మొదలగు సకలవిధములగుశక్తులను, ధరుఁడు=ధరించినవాఁడు (శక్తి యీయంధముగాఁ గలకుమారస్వామి యని యర్థము.) సిద్ధుండు=సిద్ధుఁడను దేవజాతివాఁడు (ముక్తి సిద్ధినిఁ బొందినవాఁడని భావము). విద్యాధరుండు = విద్యాధరజాతివాఁడు (జ్ఞానముకలవాఁడని భావము.) యోగీశ్వరుండు = సప్తఋషులలోనివాఁడు (యోగులలో నుత్తముఁడని భావము). సాధ్యుండు = సాధ్యజాతిలోనివాఁడు (బ్రహ్మజ్ఞానము సాధించినవాఁడని భావము). ఇంద్రుండు = దేవరాజగునింద్రుఁడు (పరబ్రహ్మము తానే యని యొఱింగిన వాఁడు కావున సాక్షాత్పరమేశ్వరుఁడే యని భావము. 'ఇది పరమైశ్వర్యే' అనుధాతువు నుండి ఇంద్రశబ్దము జనించెను. కావున దానికి పరమేశ్వరుఁడని యర్థము). శుచి = అగ్ని (పరిశుద్ధుఁడని భావము). సమవర్తియును = యముఁడు (సర్వభూతసముఁడై వర్తించువాఁడని భావము). పుణ్యజనుఁడు = నిర్ఋతి (పుణ్యాత్ముఁ డని భావము). భువనపతియుం = జలమునకుఁ బతియగు వరుణుఁడు (లోకనాయకుఁ డని భావము). వరసదాగతియును-వర = శ్రేష్ఠులగు, సత్ =సత్పురుషులకు, ఆగతియును=ఆశ్రయుఁ డగువాఁడు (వాయుదేవుఁడని యర్థము.) సుకృ...సుకృత=బాగుగ నొనరింపఁబడిన, అర్థుఁడు= యోగరూఢమగు (అనఁగాఁ మనోనిగ్రహరూపమగు కార్యముగలవాఁ డని భావము). బాగుగ సంపాదింపఁబడిన కుబేరుఁడని యర్థము. అధ్వుఁడు = ఈశాన్యదిక్కున కధిపతియగు నీశ్వరుండు, జన్మరహితుఁ డని భావము. (ఇంద్రాదులనుగూర్చి క్రమముగఁ బెప్పుటవలన జ్ఞానయోగికిని దిక్పాలకులకు సామ్యముఁ జూపవలయునని కవికి నభిప్రాయమున్నట్లు తోఁచుచున్నది). అనంతుఁడు = శేషుఁడు (సర్వవ్యాపకుఁ డని భావము). అఖిలమిత్రుఁడు=సూర్యుఁడు (సర్వభూతములకును హితుఁడని భావము.) అతికళాశాలి= చంద్రుఁడు (విద్యావంతుఁడు, లేక, చిత్కళలఁ జూచువాఁడని భావము). మహాబుధుండు = బుధగ్రహము (విద్వాంసుఁ డని భావము.), కవీశ్వరుండు=శుక్రగ్రహము (జ్ఞానియని భావము.), సుమ...ధు -సుధనుఁ = దేవతలకు, గురుండు=ఆచార్యుఁ డగు

బృహస్పతి యని యర్థము (చక్కని మనసుగలవారిలో నుత్తముఁ డని భావము.) హంస వాహనుండు = హంసయే వాహనముగా గల చతుర్ముఖుఁడు (భ్రాంతిని తొలఁగించి బ్రహ్మమును ప్రకటింపఁజాలు హంసమంత్రమును నాధారముగాఁ జేసికొనినవాఁడని భావము.), అచ్యుతుండు=విష్ణువు (నాశరహితుఁ డని భావము), శివుండు=త్రిమూర్తుల లోని రుద్రుఁడు (ఆనందస్వరూపుఁ డని భావము), పరమపురుషుఁడు=పరబ్రహ్మము, అగుచున్, పరఁగుచుండును = ప్రకాశించుచుండును.

తా. ఓ ఆంజనేయా! వినుము. ప్రణవవాద మనెడునమృతమును పానముఁ జేసి తృప్తినిఁజెందిన పరిశుద్ధుఁడు లోకోత్తరుం డగును. ముద్రాభ్యాసబలమువలన నాతనికి రెప్పపాటు కలుగదు. శరీరమునకంటె భిన్నుఁ డగుటచే జరామరణములతో నాతనికి సంబంధము లేదు. పరబ్రహ్మమునకంటె వేఱుకానివాఁ డగుటచే (అనఁగా: అభేద జ్ఞానము కలవాఁ డగుటచే) సకలవిధము లగుసామర్థ్యములు నాతనియందే యుండును. మఱియు నాతఁడు మోక్షసిద్ధి నొందినవాఁడును బ్రహ్మజ్ఞానము కలవాఁడును రాజయోగ మును జక్కఁగ నభ్యసించువాఁడును ఆ యోగసిద్ధినిఁ జెందినవాఁడు సై యుండును. పరబ్రహ్మమునకంటె భిన్నుఁడు కాకపోవుటచే నాతఁడే సర్వేశ్వరుఁడు. శత్రుమిత్రులు సుఖదుఃఖములు మొదలగువానియందు రాగద్వేషములు లేనివాఁడు. నిర్మలుఁడు, పుణ్యమయుఁడు. సకలలోకములను వానివానికార్యములయందుఁ బ్రవర్తింపఁజేయు వాఁడు, సత్పురుషుల కాశ్రయణీయుఁడు, కృతార్థతను జెందినవాఁడు. పుట్టుక లేనివాఁడు, నాశనము లేనివాఁడు, సకలభూతములయందును మైత్రి కలవాఁడు, కాంతిశాలి, విద్వాంసుఁడు, జ్ఞానవంతుఁడు; సద్గుణవంతు లని చెప్పతగినవారలలో నెల్ల నుత్తముఁడు; ప్రపంచమున కంతకును శ్రేష్ఠుఁడు. ఈతఁడు మంత్రమాత్రము నాధారముగాఁ జేసికొని మోక్షార్థమై ప్రయత్నించుచుండును ఇట్లగుటచే వీని కెప్పటికిని నాశము లేదు. పరమానందస్వరూప మగుమోక్షమే యీతని స్వరూప మగును. కావున ఆ పరబ్రహ్మమే యీ సాధకుఁడు. (సర్వజీవులును పరబ్రహ్మమునకంటె వేఱుకానివారేయైనను యేజీవుని యజ్ఞానము తొలంగునో వానికిమాత్రమే యీ యభేదజ్ఞానము కలుగును. కావున వాఁడుమాత్రమే బ్రహ్మభిన్నుఁ డయ్యె నని వ్యవహరింపఁబడుచున్నాఁడు.) ఇట్టివాఁ డగుటచేత నాసాధకుఁడు అనిమిషుఁడును అజరుఁడును అమృతుఁడును (దేవత) శక్తిధరుఁడును (కుమారస్వామియును) వృష్ణుఁడును విద్యాధరుఁడును యోగియు సాధ్యుఁడును (ఇది దేవతలలోనియొకజాతి) ఇంద్రుఁడును అగ్నియు యముఁడు పుణ్యజనుఁడును (నైరృతి) వరుణుఁడును వాయువు కుబేరుఁడు ఈశానుఁడు శేషుఁడు సూర్యుఁడు చంద్రుఁడు బుధుఁడు శుక్రుఁడు బృహస్పతియు మేఘుఁడును బ్రహ్మ విష్ణు రుద్రులును పరబ్రహ్మంబు సై సకలదేవమయుఁడుగా నున్నాఁ డని చెప్పఁబడుచున్నాఁడు.

చిత్కళాసాక్షాత్కారము

అవ. ఇట్లు నాదానుభవమును ప్రశంసించి కళలనుగూర్చి చెప్పుటకై ప్రతిజ్ఞ చేయుచున్నాఁడు —

ఆ. ఆంజనేయ! యింక నంతర్బహిర్మధ్య
దృగ్విలోకితప్రదీప్తచిత్క-
ళావిభూతి యెల్ల భావించి చెప్పెద
నాదరించి చూడు మాత్మయందు. 134

టీ. ఆంజనేయా, ఇంక = ఇప్పుడు, అంతః...యెల్ల = అంతః = లోపలి, బహిః=వెలుపలి, మధ్య = నడిమి, దృక్ = దృష్టులచేత (అనఁగా: పంచముద్రలచేత,) విలోకిత = చూడఁబడిన, ప్రదీప్త = ప్రకాశించుచున్న, చిత్క-ళావిభూతియెల్ల = చిత్క-ళలసంపద నంతయును, భావించి = వివరించి, చెప్పెద, ఆత్మయందు = మనసు నందు, ఆదరించి=గౌరవించి, చూడుము=విచారింపుము. (లేక అనుభవమునకుఁ దెచ్చి కొనుము.)

తా. ఓ ఆంజనేయా! పైన నిరూపింపఁబడియున్న పంచముద్రల నభ్యసించి చూడఁగాఁ గానవచ్చునట్టి చిత్కళలను గూర్చి వివరించెదను. చక్కగఁ దెలిసికొనుము.

అవ. ఆచిత్కళలు పుట్టుస్థానమును చెప్పుచున్నాఁడు.—

ఆ. కనులు రెండు గురునియనుమతిఁ గొని మూసి
బొమలనడిమిద్విదళకమలమునను
విమలదృష్టి నిలిపి శమలలితాత్ముఁడై
చూడవలయు లక్ష్యశోభనముల. 135

టీ కనులురెండు = రెండునేత్రములను, గురునియనుమతి = గురువుయొక్క-యాజ్ఞను, కొని = పొంది, మూసి, బొమ...నన్ = బొమలనడిమి = కనుబొమలకు మధ్య భాగమందున్న, ద్విదళకమలమున = రెండుదళములు గలయాజ్ఞాకమలమునందు, విమల దృష్టినిలిపి=పరిశుద్ధమగుచూపును నిలిపి, శమలలితాత్ముఁడై=శమ=శాంతిచేత, లలిత=మనోహరమైన. ఆత్ముఁడై = మనసుగలవాఁడై, లక్ష్య...ములన్ - లక్ష్య = గురులనియెడు (అనఁగా: చిత్కళ లనియెడు), శోభనములన్ = శుభకరపదార్థముల, చూడవలయున్.

తా. సాధకుఁ డగువాఁడు చిత్తశాంతి గల్గి గురూపదేశబలమువలన కనులనుమూసి (అనఁగా: అంతర్లక్ష్యముచే భ్రూమధ్యమునందున్న రెండుదళముల కమలమునందు మనసును చూపును నిలిపి) చూడవలయును. చిత్కళ లన్నియుం నచ్చటఁ గానవచ్చును.

క. మునుపుగ హృదయాకాశము
గనుపట్టుం జూపు లగుచుఁ గన్నులవెంటం
జనునది మన మగుఁ గావునఁ
గనఁదగు నాకాకపంచకంబందుఁ దగన్. 136

టీ. మునుపుగన్ = అట్లు చూచునపుడు మొట్టమొదట, హృదయాకాశము = చిత్తాకాశము, కనుపట్టున్ =కనఁబడును. చూపులగుచున్ = చూపెడియాకారముగాఁ గలిగి, కన్నులవెంటన్ =నేత్రముల మూలమున, చనునది=పోవునట్టిది. (అనఁగాఁ జూపని చోప్పఁబడుచున్నది). మనమగున్ = మనస్సేయగును. (అనఁగాఁ మనము చూపని వ్యవహరించునది మనస్సే కాని వేఱు కా దని భావము. ఈమనస్సునకే హృదయాకాశమని పేరు). కావునన్ = కాఁబట్టి, అందున్ = ఆచూపునందు (అనఁగాఁ ఆమనస్సునందు,) తగన్ =ఒప్పునట్లుగా, ఆకాశపంచకంబు=క్రిందఁ జెప్పఁబోవు నైదువిధము లగునాకాశములను, కనఁదగున్ =చూడవలయును.

తా. అట్లు చూచునప్పుడు మొట్టమొదట హృదయాకాశము కానవచ్చును. నేత్రేంద్రియములమూలముగా వెలికిఁ బ్రసరించునట్టి చిత్తవృత్తియే హృదయాకాశమను పేరఁ బిలువఁబడుచున్నది. లోకమున దానికే "చూపు" అనువ్యవహారము కలదు. సైవిమర్శ ననుసరించి చూచిన హృదయాకాశ మనఁగాఁ జిత్తవృత్తియే కావున దానికిని మనసునకును భేదము కలుగదు. కావున ముద్రనభ్యసించువానికి మొదటఁ గానఁబడునది మనస్సు. ఆమనసునందు అయిదువిధము లగు నాకాశములు గానవచ్చును.

వ. ఇట్లు తనలోచనంబులకుఁ గనుచూపుమేర గోచరంబైనహృదయాకాశంబునందుఁ గేవలనిరాకారం బైనగుణరహితాకాశంబు నిబిడనిష్ఠురనీరంధ్రగాఢాంధకారంబైన పరాకాశంబు ప్రళయకాలప్రజ్వలజ్వాలాభీలదావానలాకారం బైనమహాకాశంబు వివిధవిచిత్రవితతాపరిమితద్యుతిభరితం బైనతత్త్వాకాశంబు ప్రచండమార్తాండమండలశతకోటిప్రభాభాసురం బైనసూర్యాకాశంబు నా పంచాకాశంబుల నవలోకింపనలయును. 137

టీ. ఇట్లు=ఈవిధముగా, కనుచూపుమేరన్ = చూచినంతవఱకును; తనలోచనంబులకున్ =తనకన్నులకు, గోచరంబైన=కానవచ్చిన, హృదయాకాశంబునందున్ = మనస్సనియెడు నాకాశమునందు, కేవలనిరాకారంబైన=ఇది యిట్టిదనిచెప్పరాని, గుణరహితాకాశంబు = స్వభావసిద్ధ మగుశబ్దగుణము లేని యాకాశమును, నిబి...బైన - నిబిడ = దట్టమైనట్టియు, నిష్ఠుర=భయంకర మైనట్టియు, నీరంధ్ర=ఎడము లేనట్టియు, గాఢాంధకారంబైన=అపరిమిత మగుచీఁకటియే స్వరూపముగాఁగల, పరాకాశంబును=పరాకాశ

మనఁబడునాకాశము, ప్రళ...రంబు-ప్రళయ = ప్రళయకాలమునందు, ప్రజ్వలత్ = మండుచున్న, జ్వాలా=జ్వాలలచే, ఆభీల=భయంకర మగు, దావానలాకారంబు=దావాగ్ని వంటిరూపముగలది, ఐనమహాకాశంబు = ఐనట్టిమహాకాశం బనునాకాశంబును, వివి... తంబు-వివిధ=అనేకవిధములై, విచిత్ర=చిత్రములై, వితత=వ్యాపించునవియై, అపరిమిత= మితినిమీఱినవి యైయున్న, ప్రభ్రాంతులచే భరితంబు=నిండియుండబడినది, ఐనతత్త్వా కాశంబు = ఐనట్టితత్త్వాకాశ మనునాకాశంబును, ప్రచం...రంబు-ప్రచండ=తీవ్రము లగునట్టి, శతకోటిమార్తాండమండల · నూఱుకోట్లసంఖ్యగల సూర్యమండలములయొక్క, ప్రభా=కాంతులచే, భాసురంబు = ప్రకాశించుచున్నది, ఐనసూర్యాకాశంబు = ఐనట్టి సూర్యాకాశ మనియెడు నాకాశంబును, అనుపంచాకాశంబులన్=అను పేరుగల యైదాకాశములను, అవలోకింపవలయున్ = చూడవలయును. (ఇదియే వియన్మండలము.) మఱియున్.

తా. అవి యేవనిన; శబ్దగుణరహిత మగునాకాశము పరాకాశము మహాకాశము తత్త్వాకాశము సూర్యాకాశము ననునవియే. అందు శబ్దగుణరహిత మగునాకాశమునందు గుణము లేకపోవుట యొక్కటియేకాని యితరము లగురూపము భేదము లేవియును లేవు. పరాకాశ మనునది దట్టమై భయంకరమై యున్నయంధకారముచే వ్యాపింపఁబడి యుండును. మహాకాశ మనునది ప్రళయకాలమునందలియగ్నివలె నతిభయంకరముగా నుండును. తత్త్వాకాశమునందు లెక్కకు మిక్కిలిగ బహువిధము లగుకాంతులు తేజరిల్లు చుండును. అనేకకోట్లసంఖ్యగలసూర్య లొక్కమాఱే యందయించినట్లు సూర్యాకాశము రాజిల్లుచుండును. ఇట్టిరూపములతో నున్న యీయైదాకాశములను బాగుగఁ జూడ వలయును.

ఆ. ఆంజనేయ! వినుము తదాకాశపంచక
మధ్యమమున వెలుఁగుమహితకళల
చంద మెల్ల నీకు ముందుగా వినిపింతు
సందియములు మాని పొందు వాని. 138

టీ. ఆంజనేయ! వినుము. తదా...మునన్-తదాకాశపంచక=పైనఁజెప్పిన యైదు యాకాశములయొక్క, మధ్యమమునన్ = నడుమ (అనఁగా ఒకయాకాశము కనఁబడి రెండవయాకాశము కనఁబడుటకుఁ బూర్వము), వెలుఁగు...మెల్లన్-వెలుఁగు = ప్రకా శించునట్టి, మహిత=ఒప్పుచున్న, కళలచందమెల్లన్ = చిత్కళలయొక్కవిధమునంతయు, నీకున్, ముందుగాన్, వినిపింతున్, వానిన్=ఆకళలను, సందియములుమాని = సంశయ ములఁ భోఁగొట్టుకొని, పొందు=ఆశ్రయింపుము.

తా. ఇట్లీయైదాకాశములఁ జూచునప్పుడు వానిమధ్యభాగమునందు చిత్ర్కళలనేకవిధములుగఁ గానవచ్చును. ఓ ఆంజనేయా! వానిని వివరించెదను వినుము. ప్రత్యక్షముగఁ గనుఁగొనుము.

అవ. ఇట్లు సర్వచిత్ర్కళలకును ఆధారములైన యాకాశముల నిరూపించి యందుఁ గానవచ్చు కళలను వర్ణించుచున్నాఁడు:—

సీ. మందాకినీసుధానందోహదుగ్ధాబ్ధి
సౌందర్యలహరులచందమునను
మందారమల్లికాకుందారవిందోరు
చందనపుష్పరుక్ప్రయముపగిది
నిందిరాసుందరీమందిరాంతర్వక
రందనిర్ఝరరుచిప్రతతిరీతి
నింబుభృన్నందిసంక్రందనకరిమృగేం
ద్రఫణీంద్రదీప్తిబృందములభాతి
తే. హారనీహారడిండీరశారదాభ్ర
హారకర్పూరతారకా కారకాంతి
కరణి నాకాశపంచగాంతరమునందు
మండితము లగుఁ జిత్ర్కళామండలములు. 139

టీ. చిత్ర్కళామండలములు = చిత్ర్కళాసమూహములు, మంద ... మునక్, మందాకినీ = ఆకాశగంగయొక్క, సుధానందోహ = అమృతసమూహముయొక్కయు-దుగ్ధాబ్ధి=క్షీరసముద్రముయొక్కయు, సౌందర్య=సుందరములైన, లహరులచందమునక్ = అలలయట్లును, మంద ...గిదిక్ =మందార = కల్పవృక్షముయొక్కయు, మల్లికా=మల్లెతీఁగెయొక్కయు, కుంద = మొల్లతీఁగెయొక్కయు, అరవింద = తామరయొక్కయు, ఊరుచందన = చందనవృక్షముయొక్కయు, పుష్ప = పుష్పములయొక్క, రుక్ప్రయము పగిదిక్ = కాంతిసమూహమువలెను; ఇంది ...రీతిక్-ఇందిరాసుందరీమందిర = లక్ష్మీదేవికి గృహ మగుపద్మముయొక్క (పద్మములలో మిగుల నుత్తమమైన దనియు, శ్రేష్ఠమగు మకరందము అమితముగా గలదనియు సూచించుటకై యీవిశేషణ ముపయోగింపఁ బడెను. మహాత్ములాదరించుపదార్థము లోకోత్తరమైయుండు నని భావము.) అంతర్ = లోపలనున్న, మకరంద = తేనెయయొక్క, నిర్ఝర = ప్రవాహముయొక్క, రుచిప్రతతి రీతిక్ = కాంతిసమూహమువలెను, ఇందుక్ ...భృతిక్ - ఇందుభృత్ = ఈశ్వరుని యొక్కయు, నంది = నందికేశ్వరునియొక్కయు, సంక్రందనకరి = ఇంద్రునిగజముయు

సైరావతమువొక్కయు, మృగేంద్ర = సింహమువొక్కయు, ఫణీంద్ర = సర్పరాజగు శేషునివొక్కయు, దీప్తబృందములభాతిక = కాంతిసమూహములవలెను, హార...రణిక-హార = ముత్యాలహారమువొక్కయు, నీహార = మంచువొక్కయు, డిండీర = నురుగువొక్కయు, శారదాభ్ర = శరత్కాలమేఘమువొక్కయు, హీర = వజ్రరత్నమువొక్కయుం, కర్పూర = పచ్చకర్పూరమువొక్కయు, తారకా = నక్షత్రములవొక్కయు, ఆకార = రూపములవొక్క, కాంతికరణిక = తేజస్సులవలెను, ఆకాశపంచకాంతరమునందు = పైఁజెప్పఁబడిన యైదుఆకాశములనడుమ, మండితము లగుక = ప్రకాశించును, (తెల్లనివై ప్రకాశించు ననుట.) (ఇదియే తారకామండలము.)

తా. ఆయాకాశపంచకమువొక్క నడుమఁ గానఁబడుకళలు ఆకాశగంగ వొక్కయు నమృతమువొక్కయు పాలసముద్రమువొక్కయు తరంగములవలె నతి స్వచ్ఛము లగుచుఁ బ్రకాశించును. కల్పవృక్షములు మల్లెలు మొల్లలు తామర శ్రీగంధము నను వృక్షములయందలి పుష్పములవొక్క కాంతులవలె రాజిల్లును. లక్ష్మీదేవికి నాశ్రయమగుటచే లోకోత్తరమై యంనకమలమునందలి మకరందధారవలె మిగుల నానందకరము లై స్వచ్ఛము లై తనరారును. ఈశ్వరునియట్లు నందికేశ్వరునివలె నైరావ తమురీతి సింహమువొక్రియ శేషునిభంగి శోభిల్లును. ముత్యములు మంచు నురుఁగు శర త్కాలమేఘములు వజ్రరత్నము కర్పూరము నక్షత్రములు వీనియట్లనేకవిధములగు నాకారములతో నొప్పుచుండును.

సీ. సదస్తమోనాశఖద్యోతమానస
ద్విద్యుల్లతాప్రభావీథిపగిది
హృదస్తపాపవేద్యఖద్యోతసందోహ
విద్యమానద్యుతివితతికరణి
ఘోరాంధకారకృద్ఘోరినీలసవారి
వారివాహచ్ఛటప్రజమురీతి
నీలవైడూర్యప్రవాళాబ్జరాగము
క్తాఫలగోమేధికములభాతి

తే. శుద్ధమాణిక్యమరకతశోణరత్న
తప్తతపనీయరుచులచందమున హృదయ
మండితాకాశపంచకమధ్యమునఁ
గానఁబడుచుండుఁ జిన్మయకళలు వత్స ! 140

టీ. వత్స = పుత్రకా! చిన్మయకళలు=చిత్కళలు, హృద...మున-హృదయ= హృదయాకాశమునందు (మనసునందు), మండిత = ఒప్పుచున్న, ఆకాశపంచక = భిదా

కాశములయొక్క, మధ్యమమునక్ =నడుమ, సద్య...గిడిక్ -సద్యః=తత్ క్షణమే, తమో నాశ = చీఁకటినిఁ బోఁగొట్టినదియు, ఖద్యోతమాన=ఆకాశమునఁ బ్రకాశించుచున్న ట్టియు, సత్ = శ్రేష్ఠమైనట్టియు, విద్యుల్లతా = మెఱుపుతీఁగెలయొక్క, ప్రభావీథి పగిదిక్ =కాంతిసమూహమువలెను, హృ...రణిక్ -హృద్య = మనోహరము లైనట్టియుఁ, ఋపా=రాత్రులయందే, వేద్య=తెలియఁదగినట్టియు (మిడుఁగుఱుఁబురుగులకాంతి పగలు కానరాదు కావున నిట్లు చెప్పఁబడెను.) ఖద్యోత = మిడుఁగుఱుఁబురుగులయొక్క, సంచోహ=సమూహమునందు, విద్యమాన=ఉన్న, ద్యుతివితతికరణిక్ = కాంతిసమూహము వలెను, ఘూరా...రీతిక్ -ఘోర = భయంకరమైన, అంధకారకృత్ = చీఁకటినిఁజేయుచున్న, భూరి=అపరిమితములైన, నీల=నల్లనైన, సవారి = జలముతోఁగూడిన (ఇది హేతుగర్భవిశేషణము. మేఘమునందు నీరున్నప్పుడు మిగుల నల్లగనుండును). వారివాహ=మేఘములయొక్క, ఛవి=కాంతులయొక్క, వ్రజమురీతిక్ =సమూహమువలెను (ఈమూఁడు పాదములచే విద్యున్మండలమేఘమండలములు చెప్పఁబడెను) నీల...భాతిక్ -నీల=ఇంద్ర నీలమయొక్కయుం (ఇది నల్లనిరత్నము), వైడూర్య = వైడూర్యరత్నమయొక్కయుం (ఇది పిల్లికన్నులవలె నుండురత్నము), ప్రవాళ=పగడము యొక్కయుం, అబ్జరాగ=పద్మరాగమయొక్కయుం, ముక్తాఫల=ముత్యములయొక్కయుం, గోమేధికముల=గోమేధికరత్నములయొక్కయుం, భాతిక్ =కాంతివలెను, శుద్ధ..మునక్ -శుద్ధమాణిక్య = పరిశుద్ధమగు మాణిక్యమయొక్కయు, మరకత=మరకతరత్నమయొక్కయు. (ఇది ఆకుపచ్చరత్నము) కోణరత్న = కెంపులయొక్కయుఁ, రుచులచందమునక్ =కాంతులవలెను (దీనిచే జ్యోతిర్మండలము చెప్పఁబడెను.) కానఁబడుచుండుక్.

తా. మఱియుఁ, నంధకారమును బోనాడుచు క్షణక్షణమునకు మేఘముచేఁ బరిపూర్ణముగఁ గప్పఁబడిన యాకసమునందు మెఱయు మెఱుపులవలెను, రాత్రులయందే కాని ప్రకాశింపని మిడుఁగుఱుఁబురుగులయొక్క కాంతులవలెను, చీఁకటిఁ గ్రమ్మునట్లు చేయుచు జలసహితములై యాకసమంతయు వ్యాపించియున్న మేఘములరీతిగను, ఇంద్రనీలము వైడూర్యము పగడము పద్మరాగము ముత్యము గోమేధికము మొదలగు రత్నములకైవడి మాణిక్యము మరకతము శ్రేష్ఠమగు సువర్ణము మొదలగువానిపోలికను ఆచిత్రకళలు వైఁ జెప్పఁబడిన యైదాకాశముల మధ్యభాగమునందును సాధకునకుఁ గానవచ్చును.

శా. చండాంశుప్రభ లుట్టిపడ్డగతి భాస్వచ్చిత్రకాశాకోటులు
ద్దండస్ఫూర్తి లఖండఖండములునై తండోపతండంబులై
నిండారం గనుపట్టు వెండియును హ్యానీ రేజమధ్యాంచికా
ఖండాకాశపటంపరాంతరమునక్ గమ్యంబులై యంతటన్. 141

టీ. వెండియుఁ=మఱియును, హృన్నీ...మునఁ-హృన్నీరేజ = హృదయకమలముయొక్క (మనస్సుయొక్క), మధ్య=నడుమ, అంచిత=ఒప్పుచున్న, అఖండ = విచ్ఛేదములేని, ఆకాశపరంపరా = పైఁజెప్పఁబడిన పంచాకాశములవరుసయొక్క, అంతరమునఁ=మధ్యభాగమునందు, గవ్యంబులై = తోఁచుచున్నవియై, చండాంశుప్రభలు = సూర్యకాంతులు, ఉట్టిసడ్డగతిఁ=ఆకస్మికముగఁ దోఁచినట్లు, భాస్వ...టులు-భాస్వత్ = ప్రకాశించుచున్న, చిత్కళాకోటులు = చిత్కళాసమూహములు, ఉద్దండసూచ్యర్తులఁ = అమితము లగుకాంతులచే, ఖండఖండములునై=విచ్ఛేదములు గలవి యగుచు (అనఁగాఁ ఒకదానికిని మఱియొకదానికిని నడుమ నవకాశ ముండునట్లు), తండోపతండంబులై = లెక్కకు మిక్కిలియై, నిండారఁగ = సంపూర్ణముగ (సర్వవ్యాపకములై అనుట), కనుపట్టుఁ=కానవచ్చును. (ఈపద్యమునందు కూడ జ్యోతిర్మండలమును గూర్చియే చెప్పఁబడె నని తెలిసికొనవలయును.) అంతటఁ = ఆపిదప.

కా. ఇంతమాత్రమే కాదు. ఆయాకాశపంచకములనడుమ సూర్యకిరణములు లెక్కకు మిక్కిలియై యాకస్మికముగ నుదయించి తమకాంతిచే దృష్టులను జెదరించుచు తండోపతండములుగ తాను జూచుచున్న యాకాశమునం దంతటను వెల్లివిరిసినట్లు గానఁబడును.

జ్ఞానసూర్యోదయవర్ణనము

సీ. తరుణబోధారుణోదయదీప్తి నజ్ఞాన
గురుతమ మజ్ఞహృద్గుహాల నడఁగ
ఫుల్లపద్మలజాతములమ్రోఁద నిక్కి హం
సము త్రివేణీసంగమమున మెలఁగ
వివిధేంద్రియేందీవరములెల్ల ముకుళింప
మన మనుశశి సుఖవనధి జూఱ
సలితజ్ఞానవిజ్ఞానకోశంబు ల
న్యోన్యసంగతము లై యనఁగి పెనఁగి
తే. నాతతాజాండపిండాండజాతములను
బూని వెలిఁగించుఁ బటుతరస్ఫూర్తితోడ
ఘనతరాంతర్హృదాకాశమున వెలుంగు
మండితాఖండచిద్భానుమండలంబు. 14

టీ. ఘనత...మునక్ - ఘనతర=శ్రేష్ఠమైన, అంతర్హృదాకాశమునక్ = లోపల నుండు హృదయాకాశమునందు, వెలుం...లంబు-వెలుంగు = ప్రకాశించుచున్న, మండిత= ఒప్పుచున్న, అఖండ=సర్వవ్యాపకమైన, చిద్భానుమండలంబు = జ్ఞానమనియెడు సూర్య మండలము, తరు...దీప్తిక్ - తరుణ=కోమల మైన, బోధ=జ్ఞానమనెడు, అరుణోదయ = అరుణోదయముయొక్క (ఇది సూర్యోదయమునకు ముందు కలుగును అని సర్వలోక ప్రసిద్ధము.), దీప్తి=కాంతిచేత, అజ్ఞానగురుతమము = అజ్ఞాన మనియెడు గొప్ప యంధ కారము, అజ్ఞహృద్గుహాలక్ = అజ్ఞానులయొక్క హృదయము లనెడుగుహాలయందు, అడంగక్ = దాగుచుండగా, ఫుల్ల ..మోదక్ - ఫుల్ల = వికసించిన, షడ్జలజాతముల మోదక్ = షడాధారకమలములమోద, నిక్కు=నిలిచి (లేక, తలయెత్తి; అజ్ఞానకమలము నకుఁ బై నున్నసహస్రారకమలమునఁ జేరి యనుట), హంస = హంసపక్షి, (ఓంకారము నకు హంస యను నొకయవయవము కలదు. అదియె జీవుఁడని కూడఁ జెప్పుదురు. ఆహంస కును హంసపక్షికినిఁ గవి యభేదాధ్యవసాయమును జేసినాడు.) త్రివేణీసంగమములక్ - త్రివేణీ=ఇడా, పింగళా, సుషుమ్నానాడులకు (ఇవియే) గంగాయమునాసరస్వతు లని యోగశాస్త్రజ్ఞులు చెప్పుదురు). సంగమమునక్ = చేరిక యగు భ్రూమధ్యమునందు, మెలఁగక్ = సంచరించుచుండఁగా, విమత ..ములు-విమత = శత్రువులగు, ఇంద్రియ= ఇంద్రియము లనెడు, ఇందీవరములెల్లక్ = కలువలన్నియు, ముకుళింపక్, మనస్సనుశశి = మన స్సనియెడు చంద్రుఁడు, సుఖసనధిక్ = ఆనందమనుసముద్రమునందు, జాఱక్ = పడఁగా (అస్తమింపఁగా), సల ..ఖలు-సలలిత = మనోహారము లగు, జ్ఞాన=జ్ఞాన మను నట్టియు (ఇది సామాన్య మగుతెలివి), విజ్ఞాన = అనుభవపూర్వకజ్ఞాన మనునట్టియు, కోకంబులు=చక్రవాకపక్షులు, అన్యోన్యసంగతములై=ఒకదానితో నొకటి చేరి, ఆనఁగి= లోఁబడి, పెనఁగక్ = క్రీడింపఁగా, ఆత...ములక్ - ఆతత = వ్యాపించియున్న, అజాండ = బ్రహ్మాండములయొక్కయు, పిండాండ = ఆబ్రహ్మాండములయందలి జనుల యొక్కయు, జాతములక్ =సమూహాములను, పటు...తోడక్ -పటుతర = మిగుల నధిక మైన, స్ఫూర్తితోడక్ = స్వకీయమైన ప్రకాశముచే, పూనివెలిఁగించుక్ = ప్రయత్న పూర్వకముగఁ బ్రకాశింపఁజేయును.

తా. ఇట్లు బహువిధములగు కళలు కానఁబడినపిదప బ్రహ్మాండముల నన్నిటి నొక్కమాఱే వెలిఁగింపఁజాలు మహాప్రకాశముతో నైవర్ణింపఁబడిన హృదయాకాశము యొక్క మధ్యభాగమున జ్ఞానసూర్యుఁ డుదయించును. ఇదియు నొక చిత్కళయే. ఈ సూర్యోదయమునకు కొంచెముఁ బూర్వమున, (అనఁగాఁ ఆప్రకాశము సంపూర్ణముగ వెలికి రాకమునుపే) అజ్ఞాన మనియెడు గాఢాంధకారము విచ్చి బ్రహ్మజ్ఞానశూన్యుల హృదయములనెడు గుహాలలోఁ డాఁగును. మఱికొత్యుత్తమునఁగూడ సూర్యోదయప్ర

ఖార్వము అరుణోదయముననే చీఁకటి విచ్చిపోవుటయు పర్వతగుహలలోఁ దప్ప నితర స్థలములం దెచ్చట నది కానరాకపోవుటయుఁ గలదు కదా. మఱియు జీవరూపుఁడగు హంస షడాధారకమలముమీఁద నొక్కి హంసపక్షివలె సంచరించుచుండును. కలువలును బోలె నింద్రియములన్నియుం వానివాని వృత్తుల మాని ముకుళించును. మన స్సనెడి చంద్రుఁడును ఆనందసముద్రమున మునిఁగి యస్తమించును. పరోక్షజ్ఞానము, అపరోక్ష జ్ఞానము ననెడు చక్రవాకములు (బ్రహ్మము కలఁడని తెలిసికొనుట పరోక్షజ్ఞానము; ఆబ్రహ్మము నేనే యని తెలిసికొనుట యపరోక్షజ్ఞానము) ఒకటితో నొకటి కలసి యానందించును. చక్రవాకములు రాత్రులయందెల్ల విరహతాపముచే బాధింపఁబడు చుండు ననియం సూర్యోదయము కాఁగానే ఒకదానితో నొకటి చేరు ననియం ప్రత్యక్ష ముగనే తెలియఁబడుచున్నదికదా. ఇట్లు జ్ఞానసూర్యోదయముకాఁగానే మనస్సును ఇంద్రియములును శాంతినొందును. అనుభవజ్ఞానము చేకూరును అజ్ఞానము తొలంగును.

ఆ. సకలకర్మములకు సాక్షీయై స్వప్రకా
శతఁ దమోఘ్నుఁ డగుచుఁ జక్షురాది
కప్రవర్తకత్వగరిమ భాసిలు సత్స్వ
భావుఁ డగుచుఁ జిద్విభావసుండు. 143

* టీ చిద్విభావసుండు=జ్ఞానసూర్యుఁడు, సత్స్వ...గుచుక్-సత్ = త్రికాలముల యందు నాశములేక నిలుచునట్టి, స్వభావుఁడగుచుక్ = స్వభావముగలవాఁడగుచు, సకలకర్మములకుక్ = ఇంద్రియములును మనస్సును జేయుం కర్మముల కన్నిటికిని, సాక్షీయై = సాక్షిరూపుఁడై (వాని నన్నిటిని తెలిసికొనుచు), సర్వప్రకాశతక్ = పరుల సహాయములేక స్వతంత్రముగఁ బ్రకాశించువాఁ డగుటచే, తమోఘ్నుఁడగుచుక్ = అజ్ఞానమును బోఁగొట్టువాఁడగుచు (చీఁకటిని బోఁగొట్టువాఁ డని యర్థాంతరము. తనకు మఱియొకని ప్రకాశముతో నావశ్యకము లేదనుటచే నితర పదార్థములన్నియుఁ దన ప్రకాశముచేతనే ప్రకాశించుచున్నవని యర్థ మేర్పడుచున్నది. అజ్ఞాన మున్నయెడల వస్తువులు ప్రకాశించుట సంభవింపదు. కావున 'తమోఘ్నుఁడు' అని చెప్పఁబడి యున్నది.) చక్షు...గరిమక్ - చక్షురాదిక = నేత్రములు శ్రోత్రములు మొదలగు నింద్రియములను, ప్రవర్తకత్వగరిమక్ = ప్రవర్తింపఁజేయుంవాఁ డను గౌరవముచే (కన్నులనుండిగాని చెవులనుండిగాని వెలుపలికిఁ బ్రసరించి విషయములఁ బ్రకాశింపఁ జేయం జ్ఞానమే పరబ్రహ్మము, ఆయనయే జ్ఞానసూర్యుఁడుం. వాస్తవస్థితిలో నాయనకంటె వేఱగు వస్తువే లేదు కదా!) భాసిలుక్ = ప్రకాశించును.

తా. ఆజ్ఞానసూర్యుఁడు సర్వకార్యములకును (అనఁగాఁ మనసుగాని యింద్రియములుగాని ఏయేకార్యములు చేసినను వానికెల్ల) సాక్షి యగుచు స్వయంప్రకాశ

స్వరూపుఁడగుటచే నజ్ఞానాంధకారమును దొలగించుచు నేత్రములు మొదలగు నింద్రియ ముల నన్నిటిని వాని కార్యములయందుఁ బ్రవర్తింపఁజేయుచుఁ బ్రత్యక్షసూర్యునివలెఁ బ్రకాశించును.

క. భ్రూమధ్యోదయశైలము
పై మొదలం దోఁచి యంతఁ బ్రవిమలహృదయ
వ్యోమారూఢుం డింద్రియ
తామరసానందకరుఁడు దానై వెలుఁగున్. 144

టీ. మొదలన్ = మొట్ట మొదట, భ్రూ...నుపైన్ - భ్రూమధ్య = భ్రూమధ్యమనెడు, ఉదయశైలముపైన్ = ఉదయపర్వతముమీఁద, తోఁచి=ఉదయించి, అంతన్ = తర్వాత, ప్రవి...ఢుండు-ప్రవిమల = నిర్మలమగు, హృదయ = హృదయాకాశమును, ఆరూఢుండు = అధిష్ఠించినవాఁడుగాను, (ఆక్రమించినవాఁడుగాను), ఇంద్రి...రుఁడు - ఇంద్రియ=ఇంద్రియములనెడు, తామరస=కమలములకు, ఆనందకరుఁడు = ఆనందమును కలిగించువాఁడుగాను, తానై=తానే, వెలుఁగున్ = ప్రకాశించును.

తా. ఆజ్ఞానసూర్యుఁడు భ్రూమధ్యమనెడు నుదయపర్వతమునపై మొట్టమొదట నుదయించును. ఇంద్రియము లను పద్మములకు నానందమును కలిగించుచు నంతకంతకు హృదయాకాశమధ్యభాగము నధిష్ఠించును.

మానసికస్నానవిధి

సీ. అంతకు మున్నె నీ వపరోక్షవిజ్ఞాన
చక్షువుల్ దెఱచి యజ్ఞానమోహా
నాంగి తాదాత్మ్యరూపాలింగనము మాని
చయ్యనఁ దనువనుశయ్య డిగ్గి
చారువై రాగ్యవిజ్ఞానోపరతులచే
మానసస్నానకర్మములఁ దీర్చి
యనిశంబు బుద్ధీంద్రియప్రేరకుండైవ్వఁ
డా దేవసవిత్రమహాప్రకాశ

తే. మెలసి నే నంచు లోచనాంజలులచేత
ఘనతరానందబాష్పార్ఘ్యంబు లిచ్చి
మొదల సందేహమందేహాముఖవరప్ర
ణాళ మొనరించి యంత నానంద మలర. 145

టీ. అంతకుమున్ను=ఆసూర్యోదయమునకంటె కొంచెము ముందుగానె, నీవు=జీవుఁడవైన నీవు, అప...వులు..అపరోక్షవిజ్ఞాన = జీవబ్రహ్మములొక్కటియే యను నపరోక్షజ్ఞానమనియెడు, చక్షువుల్=నేత్రములను, తెఱచి (మేల్కని.) అజ్ఞా...నము-అజ్ఞాన = అజ్ఞానమనియెడు, మోహాంగి = స్త్రీయొక్క (లేక, స్త్రీని), తాదాత్మ్యరూప = తాదాత్మ్యస్వరూపమైన, (ఎట్లగఁ గాలిన యినుపముద్దయందు అగ్నియుండుటచే కాల్చుట మొదలగు నగ్నిగుణము లాయినుమునకే యున్నట్లు భ్రాంతిచే భావింపఁబడుచున్నది. వాస్తవస్థితిలోనాగుణములకును ఇనుమునకును సంబంధమే లేదుగదా. ఇట్లుబొత్తిగ సంబంధములేని రెండుపదార్థముల నెడతెగని సంబంధమునకే తాదాత్మ్యసంబంధ మని పేరు. ప్రకృతము జీవావిద్యలకుఁగల సంబంధ మిట్టిదేకాని స్వభావసిద్ధమైనది కాదని తెలిసికొనవలయును.) ఆలింగనముక్=కౌఁగిలిని (లేక, కౌఁగిలించుకొనుటను), మాని = విడిచి, చయ్యనక్=శీఘ్రముగ, తనువనుశయ్య డిగ్గి=శరీర మను పాన్పునుదిగి (శరీరాభిమానమును వదలి (అనుట), చారు...లచేక్-చారు = మనోహరములగు, వైరాగ్య = వైరాగ్యము చేతను, విజ్ఞాన = అనుభవజ్ఞానముచేతను, ఉపరతులక్ = చిత్తశాంతిచేతను, మాన...ములక్-మానస = మానసికమైన (మనస్సునందుమాత్రమే సంకల్పపూర్వకముగఁ జేయఁదగిన) స్నానకర్మములక్ = స్నానమును, తీర్చి=ముగించి (వైరాగ్యజ్ఞానశాంతులచేఁ బరిశుద్ధుఁడవై అనుట), అనిశంబు = ఎల్లప్పుడును, బుద్ధీం...కుండు-బుద్ధీంద్రియ = బుద్ధిని ఇంద్రియములను, ప్రేరకుండు = ప్రేరేపించువాఁడు, ఎవ్వఁడు = ఎవ్వఁడు గలఁడో, ఆదేవ...శము ఆదేవ=స్వయంప్రకాశస్వరూపుఁడైన, సవితృ = సూర్యునియొక్క (పరమాత్ముఁడను సూర్యునియొక్క), మహత్ = గొప్పదియగు, ప్రకాశము = తేజస్సు (ఇది గాయత్రీమంత్రార్థము సవితృశబ్దమునకు సూర్యుఁడని యర్థముఁ జెప్పి ఈమంత్రమును సూర్యపరముగ నన్వయింతురు ఆశబ్దమునకే "సృష్టికర్త=పరబ్రహ్మము." అని యర్థముఁ జెప్పి దీనినే పరబ్రహ్మపక్షమునందుఁగూడ నన్వయింతురు. ఇచ్చట జ్ఞానసూర్యుఁడని చెప్పుటచేత నీ రెండర్థములను సమన్వయించుకొనవలయును. విష్ణు రుద్రాదిదేవపరములగు నర్థములు ఈమంత్రమున కనేకములు గలవు. తఱుచుగా నవియన్నియుం సవితృశబ్దమునకుఁ జెప్పఁబడు సృష్టికర్తయను నర్థము నాశ్రయించియే వచ్చుచున్నవి. విశేషములు భావ్యమనఁదగుచునది.) ఎలమిక్ = సంతోషపూర్వకముగ (ఈపదము కేవలము పాదపూరణార్థ ముపయోగింపఁబడె ననిన లెస్సగ నుండును.) నే నంచుక్ = నేనే యని తలంచుచు (అజ్ఞానసూర్యుఁడగు పరబ్రహ్మమునకు నాకును, అనఁగా, జీవునకును, భేదము లే దని నిశ్చయించుకొని), లోచనాంజలులచేతక్ = నేత్రములనియెడు దోయిళ్లచే, ఘన...ఐలు ఘనతర=అధికములగు, ఆనంద=ఆనందమువలనఁబుట్టిన, బాష్పక = కన్నీరు కల్గిన (కన్నీటితో నింపఁబడిన), అర్ఘ్యంబులు=అర్ఘ్యములను, ఇచ్చి, మొదలక్ = మొట్ట

మొదట, సందే...శము-సందేహ=సంశయముల నెడు (పరబ్రహ్మము నెట్లగునను? అను మొదలగు సంశయముల నెడు), మందేహాము ఖవర = మందేహుఁడు మొదలగు అఱువది యూఱుకోటి రాక్షసవీరుల మొక్క, ప్రణాశము = నాశనమును, ఒనరించి=చేసి అర్ఘ్య ప్రదాన మనఁగా గాయత్రీమం త్రాభిమం త్రితమగు నాయుదకము సూర్యశత్రువులగు మందేహాదిరాక్షసులను ఒకద్వీపమునఁ బడవేయు నని శ్రుతి చెప్పుచున్నది ఈజ్ఞాన సూర్యునియందును గవి సూర్యధర్మముల నారోపించుచున్నాఁడు గావున నర్ఘ్యప్రదాన మునుగూర్చి కూడ చెప్పినాఁడు. ఈ అర్ఘ్యప్రదానమునం దానందబాష్పములే యందక మనిన్నుఁ, అనుభవజ్ఞానమునకు విఘ్నకారకము లగు సంశయములే మందేహాది రాక్షసు లనియుఁ జెప్పుటచే, జ్ఞానసూర్యోదయమువలన నానంద మధికమగు ననియు, సంశయము దీఱు ననియుం తాత్పర్య మేర్పడుచున్నది.) అంతర్=పిమ్మట, ఆనందము, ఆలర్=అభి వృద్ధియగుచుండఁగా.

తా. అట్లా సూర్యుఁడాకాశమధ్యము నధిష్ఠించుటకుఁ బూర్వమే యపరోక్షజ్ఞాన మనెడు కన్నులఁ దెఱచి మేల్కాంచి యజ్ఞాన మనియెడు భార్యతోఁ గ్రీడించుట మాని శరీర మనెడు శయనముమీఁది డిగ్గి వైరాగ్యజ్ఞానము చిత్తశాంతి అను నిర్మలజలములచే మనోమయమగు స్నానము నాచరించి వీసూర్యుఁడు బ్రహ్మము బుద్ధి యింద్రియములు మొదలగువానిని ప్రేరేపించుచున్నాఁడో అట్టి స్వప్రకాశ స్వరూపుఁడగువాని (జ్ఞాన సూర్యుని) ప్రకాశమునకు నమస్కారము అని పలుకుచు కన్నులను దోయిళ్ళయందు ఆనందబాష్పములను జలము నింపి యర్ఘ్యమొసఁగుము. ఆయర్ఘ్యముచే సందేహాము లనియెడు మందేహాదిరాక్షసుల నాశమొనరింపుము. (సూర్యునితో నుపయాస్తమయ కాలములయందు, మందేహాదులను పేరుగల అఱువదియూఱుకోట్ల రాక్షసులు యుద్ధము సేయుదు రనియుం, గాయత్రీమాత్రముచే నభిమంత్రిత మగు నర్ఘ్యజలము వజ్రా యుధమై వారిని ద్వీపాంతరమునఁ బడవైచిసూర్యునకు కల్గుబాధను తప్పించు ననియుం వేదము చెప్పుచున్నది.) ఇట్లు అర్ఘ్యప్రదానమైన పిమ్మట సంతోషయుక్తుఁడవై.

క. మౌనజపము నిర్వృత్తి
ధ్యానముఁ గావించి యక్రియాత్మార్చనముం
బూని యొనరించి చిన్మయ
మానందం బనుభవింపవయ్య! మహాత్మా! 146

టీ. మహాత్మా=గొప్పబుద్ధిగల యాంజనేయా, మౌనజపమున్ · మౌన = మౌనమని యెడు, జపమున్ (గాయత్రీజపమును), నిర్వృ ..నమున్-నిర్వృత్తి=అంతఃకరణవృత్తులు లేకుండుట యనియెడు, ధ్యానమున్, కావించి = చేసి, అక్రియాత్మార్చనమున్-

అక్రియా = నిష్క్రియుండగను (అనగా: కార్యములను జేయని, లేక, నిష్క్రియత్వమనియెడు) ఆత్మార్చనమున్ = ఆత్మయొక్క (లేక, బ్రహ్మమునొక్క) పూజను, పూని=ప్రయత్నముతో (దేవతార్చనను). ఒనరించి=చేసి. చిద...దంబు-చిత్ = జ్ఞానము చేత, (లేక, బ్రహ్మముచేత, లేక, జ్ఞానస్వరూపమగు, లేక, బ్రహ్మమయమగు.) అఖండ= పరిపూర్ణమైన, ఆనందంబు = బ్రహ్మానందమును, అనుభవింపవయ్య. (ఇదియే భోజనము సేయుట.)

తా. ఓ బుద్ధిమంతుడా! పిమ్మట మాన మనెడు గాయత్రీజపమును ముగించి మన స్సంతర్ముఖ మగుట యనెడు దేవతాధ్యానము నాచరించి యింద్రియవ్యాపారములు లేకపోవుట యనెడు దేవతార్చనను దీర్చి బ్రహ్మానంద మను నాహారమును భుజింపుము.

తే. అ ట్లఖండసుఖామృతావాప్తిఁ జెంది
చిత్తవిశ్రాంతితాంబూలసిద్ధిఁ గాంచి
మురిసి యసమానమూర్తివై ముక్తికాంత
తో వినోదింపవయ్య! వాతూలతనయ!

టీ. వాతూలతనయ=వాయుపుత్రుడవగు నాంజనేయా, అట్లు = పైఁజెప్పినవిధముగా, అఖం...వాప్తిన్-అఖండ=పరిపూర్ణమగు, సుఖ=బ్రహ్మానంద మనిగొనుడు,అమృతావాప్తిన్=అమృతమును పొందుటను (లేక, అమృతలాభమును), చెంది=పొంది, (అనగా: భుజించి,) చిత్త...సిద్ధిన్ - చిత్తవిశ్రాంతి = చిత్తశాంతియనెడు, తాంబూలసిద్ధిన్ = తాంబూలలాభమును, కాంచి=పొంది, మురిసి = సంతోషించి, అస...ర్తివై-అసమాన= సాటిలేని, మూర్తివై = స్వరూపముగలవాడవై, ముక్తికాంతతోన్ = ముక్తి యనెడు స్త్రీతో, వినోదింపవయ్య = క్రీడింపవయ్యా!

తా. ఆంజనేయా! యీవిధముగ బ్రహ్మానంద మనునమృతమును భుజించి చిత్త విశ్రాంతి యనెడుతాంబూలమును స్వీకరించి సాటిలేని యానందముతో ముక్తికాంతతోఁ గూడి విహరింపుము.

జ్ఞానచంద్రోదయవర్ణనము

సీ. కామాదిఖగములగబిబిజొ లడఁగ దే
హాభిమానాదిత్యుఁ డస్తమింప
సలయవిజ్ఞేపకషాయరసాస్వాద
ధీంద్రియాబ్జములు నిద్రించుచుండ
విలసదాత్మాకారవృత్తికైరవజాత
మింపొంది వికసింప నెఱుకమఱపు

లనుచక్రయుగమున కతివియోగము గల్గ
ఖండవిజ్ఞాననక్షత్రతతుల
తే. తెలివి వెల్వాలఁబోవ నిర్మలమనశ్చ
కోరతృష్ణానలంబు చల్లాఱ నంతే
ననితరముగ హృదాకాశమున వెలుంగు
మండితాఖండచిచ్చంద్రమండలంబు. 148

టీ. అంతర్=తర్వాత, కామా...ములు కామాది = కామము మొదలగు, ఖగ ముల=పక్షులయొక్క, గజిబిజులు = సందడి, అడఁగన్ = నశింపఁగా, దేవాభిమానా దిత్యుఁడు=దేవాభిమాన మనెడు సూర్యుఁడు, అస్తమింపన్ = అస్తమానమును జెందఁగా, సలయ...ములు-సలయ = ఆవరణము, (స్వయంప్రకాశ మగు బ్రహ్మస్వరూపమును లేని దానినిగాఁ దలంచుట), విక్షేప = విక్షేపము, (పరబ్రహ్మవైపునకుఁ బోవుట వదలి ప్రపం చాభిమానము కలిగియుండుట), కషాయ=పరబ్రహ్మమువైపునకుఁ గాని ప్రపంచమువైపు నకుఁ గాని తిరుగక చిత్తము స్తంభితమైయుండుట, రసాస్వాద=చిత్తము భూతరూపము, లతోఁ బరిణామమునుజెంది యాశబ్దాదులయనుభవమే పరమానంద మని భావించుట, ధీం...ములు-ధీ=బుద్ధి, ఇంద్రియ = ఇంద్రియములు అనియెడు, అబ్జములు=కమలములు, నిద్రించుచుండన్ = ముకుళింపఁగా, విల...తము-విలసత్ = ప్రకాశించుచున్న, ఆత్మా కార=బ్రహ్మాకారరూపములగు, వృత్తి = చిత్తవృత్తులనియెడు, కైరవజాతము = కలువల సమూహము, ఇంపొందిన=అందముగా, వికసింపన్ = వికసింపఁ గాను, ఎఱుకమఱపులు= జ్ఞానాజ్ఞానములు, అనుచక్రయుగమునకున్ = అనియెడు చక్రవాకపక్షులజతకు, అతి వియోగముగల్గన్ = మిగుల వియోగము గల్గఁగా, ఖండవిజ్ఞాన = భేదజ్ఞానమనెడు,నక్షత్ర తతుల తెలివి = నక్షత్రముల కాంతి, వెల్వెలఁబోవన్ =నశింపఁగాను, నిర్మల...బు-నిర్మల= పరిశుద్ధమగు, మనఃమనస్సనెడు, చకోర = చకోరపక్షియొక్క, తృష్ణ = దప్పిక యని యెడు (ఆశ యనియెడు అని భావము) అనలంబు = అగ్ని, చల్లాఱన్ = కాంతింపఁ గాను, మండి ..లంబు - మండిత = ప్రకాశించుచున్నట్టియు, అఖండ = సర్వవ్యాపక మైనట్టియు, చిత్=జ్ఞానరూప మైనట్టియు, చంద్రమండలంబు=చంద్రబింబము, హృదా కాశమునన్ = హృదయాకాశమునందు, అనితరముగన్ = సాటిలేనిదిగా, వెలుంగున్ = ప్రకాశించును.

తా. పిదప నాహృదయాకాశమునందే వర్ణింప సళక్య మగుకాంతితో జ్ఞాన చంద్రమండల ముదయించును. అప్పుడు కామక్రోధాదు లనెడు పక్షులయంద్రేకము నశించిపోవును దేవాభిమాన మనెడు సూర్యుఁడు సంపూర్ణముగ నస్తమించును. ఆవర

ణము నిక్షేపము కషాయము రసాస్వాదము బుద్ధి యింద్రియములు అనునవి కమలముల యట్లు ముకుళించును. (అనఁగాఁ వ్యాపారరహితములై నిలుచును.) అంతర్ముఖము లైన చిత్తవృత్తులు కలువలవలె బాగుగ వికసించును. జ్ఞానాజ్ఞానము లనెడు చక్రవాకము లకు సంపూర్ణ మగు వియోగము కలుగును. భేదజ్ఞాన మనెడు నక్షత్రములు కాంతి శూన్యము లగును. నిర్మలచిత్తము చకోరపక్షియట్లు ఆచంద్రునికిరణములచే ఆశ యను దాహమును చల్లార్చుకొనును. కావున నీ జ్ఞానచంద్రోదయముచేత దేహాభిమానము సంపూర్ణముగ నశించును. కామక్రోధాదులు బొత్తిగ నశించును. తనకును బ్రహ్మము నకును భేదము లేదనుజ్ఞానము దృఢ మగును. అజ్ఞానమనునది బొత్తిగనే కానరాదు. తాపత్రయము నశించును.

ముక్తికాంతాసమాగమము

వ. అయ్యవసరంబున సుషుమ్నాంతఃపురంబున నప్రమేయతురీయ శయ్యాతలంబున హంసయానయు దుర్నిరీక్ష్యకళాభాసమానయు మూలాధారమంజీరయు స్వాధిష్ఠానకింకిణీసమన్వితమేఖలయు మణి పూరక కాంచీకలాపయు హృదయకీలితానాహతరత్నభూషితయుఁ గంఠవిభ్రాజితవిశుద్ధమంగళసూత్రాలంకృతయు భ్రూమధ్యప్రకాశ మానసపద్మలద్విదళలాలాటికాశోభితయు సూర్యచంద్రమండలతా టంకయుగళవిరాజితయు భగద్భగాయమానసౌదామనీలతాశరీరిణి యు శుద్ధసత్వదుకూలావృతయు సచ్చిదానందస్వరూపిణియు నైన ముక్తికాంతను యోగజ్ఞానకరంబుల గాఢాలింగనంబుచేసి నానావిధ ప్రణవనాదంబులను కంకణమేఖలామంజీరశింజితగళరవమణితాద్యా రవంబులు చెలంగ విచారజనితజ్ఞానానందరసమధురాధరామృతం బనుభవించుచుఁ బరమళమం బనుచిఱుచెమట వొడమి నిర్నిద్రా క్షుద్రముద్రాలక్ష్యదృగ్వచనమదోభావనాజ్ఞానంబుల నేకరూపంబు లు గావించి వితతాపరిమితానుపమితపరమోపరతిసుఖరసికుండవు సమాత్తరతుండవు సంస్పృష్టాత్యంతమర్మస్థానుండవు సందర్శితానంత కలాయుండలుండవు ప్రగళితబిందుండవు నై యూనంవింపుము. 149

టీ. అయ్యవసరంబునన్ = ఆసమయమునందు, సుషుమ్నాంతఃపురంబునన్ = సుషుమ్నానాడియనెడు నంతఃపురమునందు, అప్ర...బునన్ - అప్రమేయ=ప్రమాణము లకు గోచరముగాని (చూచుటకుఁ గాని యూహించుటకుఁ గాని పొల్చుటకుఁ గాని వీలు లేని ఎవ్వరిచేతను చెప్పఁబడుటకు నశక్యమైన), తురీయ = ఊన్మన్యవ[12] యనెడి

సుషు ప్త్యవస్థ మూఁడవది. దానికి తర్వాత కలుగు నాల్గవయవస్థ కున్మన్యవస్థ యని పేరు. లేక, సంకల్పవికల్పములు లేకుండ మనసు నిశ్చలమై యుండుస్థితికి నున్మన్యవస్థ యని పేరు. శయ్యాతలంబునక్ = శయనమునందు, హంసయానమునక్ = హంసవలె మనోహర ముగ నడచునది. (ఓంకారమున కవయవ మగుహంసయే యాధారముగాఁ గలదియనుట.) దుర్ని...యం - దుర్నిరీక్ష = చూచుట కశక్యమైన, కళా = చిత్కళలచే, (కాంతిచే,) భాసమానయంక్ = ప్రకాశించుచున్నదియును, మూలా ..యుక్ -మూలాధార=మూలా ధారకమలమే, మంజీరయుక్ = అందియలుగాఁ గలదియు, స్వాధి...లయుక్ - స్వాధి ష్ఠాన = స్వాధిష్ఠానకమల మనెడు, కింకిణీసమన్విత = చిఱుగజ్జలతోఁ గూడిన, మేఖ లయుక్ = ఒడ్డాణము గలదియు, మణి...యుంక్ -మణిపూరక=మణిపూరకకమల మని రెండు, కాంచీకలాపయుక్ = మొలనూలుగలదియు, హృద...యుక్ -హృదయ=వక్ష స్థలమునందు, కీలిత = ఉంచఁబడిన, అనాహత = అనాహతకమల మనెడు, రత్నభూషి తయుక్ = రత్నముచే నలంకరింపఁబడినదియు, కంఠ...తయుక్ -కంఠ = కంఠమునందు, విభ్రాజిత = ప్రకాశించుచున్న, విశుద్ధ = విశుద్ధకమల మనెడి, మంగళసూత్ర = మంగళ సూత్రముచే, అలంకృతయుక్ = అలంకరింపఁబడినదియు, భ్రూమ...తయుక్ - భ్రూమధ్య = బొమలనడిమిభాగమునందు, ప్రకాశమాన = ప్రకాశించుచున్న, సదమల= నిర్మలమైన, ద్విదళ = రెండుదళములు గల యాజ్ఞాకమల మనెడి, లలాటికా = రా వి రేకతో, శోభితయుక్ = ప్రకాశించుచున్నదియు, సూర్య...తయుక్ - సూర్యచంద్ర మండల = సూర్యచంద్రబింబములనెడు, తాటంకయుగళ=కర్ణభూషణములజతచే, విరాజి తయుక్ =ప్రకాశించుచున్నదియు, భగ...యుక్ -భగద్ధగాయమాన = మెఱయుచున్న, సౌదామనీలతా=మెఱుపుఁదీఁగెవంటి, శరీరిణియుక్ =శరీరముగలదియు, శుద్ధ...యుక్ - శుద్ధసత్త్వ = నిర్మల మగుసత్త్వగుణ మనెడి, దుకూల=సన్ననివస్త్రముచే, ఆవృతయుక్ = ఆవరింపఁబడియున్నదియై, సచ్చి...ణియుక్ - సత్ = త్రికాలములయందు నేకరూప ముతోనుండుట, చిత్ = జ్ఞానము, ఆనంద=పరమానందము (ఇవియే), స్వరూపిణియుక్ = స్వరూపముగాఁ గలదియు, ఐనముక్తికాంతను = ఐనట్టి మోక్షమనెడుస్త్రీని, యోగ ...లక్ -యోగ = యోగ మనునట్టియు, జ్ఞాన=బ్రహ్మజ్ఞాన మనునట్టియు, కరంబులక్ = హస్తములచేత, గాఢాలింగనంబుచేసి = బాగుగఁ గౌఁగిలించుకొని, నానా...బులు - నానావిధ = అనేకవిధములగు, ప్రణవనాదంబులు = ప్రణవధ్వనులు, అను...బులు - అను.. = అనెడి, కంకణ = కంకణముయొక్కయు, మేఖలా = ఒడ్డాణముయొక్కయు, మంజీర=అందియలయొక్కయు, శింజిత=ధ్వనులను (భూషణధ్వనికి శింజిత మని పేరు.) గళరవ=రతిసమయమున కంఠమునందు పుట్టుధ్వనియగు, మణిత = మణితధ్వనియు, ఆది= మొదలగు, ఆరవంబులు = ధ్వనులు, చెలంగక్ = అభివృద్ధియగుచుండఁగా, విచార...

తంబుల్-విచార = బ్రహ్మవిచారమువలన, జనిత = పుట్టిన, జ్ఞాన = జ్ఞానమునొక్కయు, ఆనందరస = బ్రహ్మానందమునొక్కరసముచేత, మనుర=తిగ్యునైన, అధరామృతంబుల్ = అధరమునందలి యమృతమును, అనుభవించుచుల్, పరమళమంబు - పరమ = అధిక మగు, శమంబు = శాంతి, అను = అనెడి, చిఱుచెమట. పొడమగా = పుట్టగా, నిర్ని...బులల్ = నిర్నిద్రా - సర్వకాలములయందును బ్రకాశించుచున్నట్టియు, అక్షుద్ర=అధిక మైనట్టియు, ముద్రా = సత్యజ్ఞానానందరూపము నిత్యత్వము పరిశుద్ధత్వము అనుచిన్మా ములచేత, లక్ష్య = ఊహింపదగినట్టియు, పృక్ = నేత్రమునొక్కయు, నచన = చూపునొక్కయు, మనః = మనస్సునొక్కటియు, భావనా - కార్యములను, జ్ఞానం బులల్ = ఆకార్యములయందు ప్రతిఫలించి నిమయములం బ్రకాశింపఁ జేయుంచున్న జ్ఞానశక్తిని, ఏకరూపముగావించి = ఒక్కటిగాఁ జేసి, (సర్వేంద్రియములను జేయు వ్యాపారములు వానియందు ప్రతిఫలించియున్న జ్ఞానమునకంటె వేఱుగావని నిశ్చ యించుకొని), విశ్రుత = విస్తారమైనట్టియు, అపరిమిత = మితి లేనట్టియు, అనుపమిత = సాటిలేనట్టియు, పరమ = శ్రేష్ఠమైనట్టియు, ఉపరతి=చిత్తశాంతి యనియెడు (రతి యని యెడు అని భావము.) సుఖరసికుండవు = సుఖము ననుభవించువాఁడవును, సమరసాత్మ రతుండవు = అధికుఁ డనియు స్వల్పుఁడనియు భేదము లేనివాఁడవును, సంస్పృ...డవు-సంస్పృష్ట = తాఁకఁబడిన (గ్రహింపఁబడిన యని భావము.) అత్యంత = మిగులరహస్య మైన, స్థానుండవు = స్థానమునకలవాఁడవును (పరబ్రహ్మమునకలవాఁడవనిభావము.), సంద ...డవు-సందర్శిత = చూపఁబడిన, అనంత = అపరిమితమైన, కలా = విద్యయొక్క (తేజ స్సులయొక్క యని భావము. ఇచ్చట కలాశబ్దమునకు నొకపక్షమున కామశాస్త్రప్రసిద్ధము లగుబంధములనియు, రెండవపక్షమునఁ జిత్కళ లనియు నర్థము). మండలుండవు= సమూహము కలవాఁడవును, ప్రగ...డవై-ప్రగళిత = బాఱిన (అనఁగాఁ సంకల్పరహిత మైన), బిందుండవై = బుద్ధిగలవాఁడవై, ఆనందింపుము = సుఖింపుము.

తా. ఇట్లు చంద్రోదయ మైనప్పుడు నీవు సుషుమ్న యనెడు నంతఃపురమున చేరి యచ్చట తురీయావస్థ (మనోలయము) యనుశయనముపైఁ బరుండుము. అప్పుడు జీవరూపుఁ డని చెప్పఁబడిన హంసపక్షియే వాహనముగాఁ గలిగి (లేక, హంసపక్షి వలె మందగమనము కలదియు), అపరిమితమై చూచుటకుఁగూడ నశక్యమైన దివ్య తేజస్సుగలదియు, మూలాధారచక్రము అనెడు నందియలతోను స్వాధిష్ఠాన మనెడు ఒడ్డాణముతోను మణిపూరక మను మొలనూలుతోను, హృదయమునం దనాహత మనెడు శ్రేష్ఠమగు రత్నమాతోను, కంఠమునందు విశుద్ధచక్ర మనెడు మంగళసూత్రము తోను, భ్రూమధ్యమునందు రెండునళములుగల యాజ్ఞాచక్రమనెడు రాపిరేకతోను ప్రకాశించునదియు, ప్రత్యక్షములగు సూర్యచంద్రమండలములే కర్ణభూషణములుగాఁ

గలదియు, మిగులఁ బ్రకాశించుచున్న మెఱుపుతీవియువంటి జేహ్నము కలదియు, రజస్తమోగుణసంసర్గము లేనిశుద్ధసత్త్వ మనెడు బ్రహ్మస్థానము ధరించినదియు, సత్య జ్ఞానానందములే స్వరూపములుగాఁ గలదియు అగుముక్తికాంత భార్యయై నిరుఁజేరుము. నీవు రాజయోగము జ్ఞానము అనహస్తములచే నాకుంవతిని గాఢాలింగనముఁ జేసి కొని దశవిధప్రణవనాదములే అందియలు మొదలగు భూషణములనాదములుగాను కంఠధ్వని మణిహారము మొదలగు నితరధ్వనులు గాను వెలుంగ బ్రహ్మవిచారమువలన జనించినయపరోక్షానుభవమువలన కలిగినబ్రహ్మానంద మనెడు నఖరాగ్రక్షతము లొనరుచు నీయుంచు రతిక్రీడలం దేలుము. అప్పుడు చిత్తశాంతియనెడి చెమ్మట మొదలెన్నో శాక్ర మించును. మఱియుం మిగుల జాగ్రత్తుడవై శ్రేష్ఠములగు ముద్రాలక్ష్యములు వానిని జూచుపృష్ఠిని వాక్కును మనస్సును మనోరథములగువాసనలను జ్ఞానమును వీనిన్నిటి నొక్కటిగాఁ జేసి యాముక్తికాంతయొక్క మనస్సును నీమనస్సును ఒక్కటిచేసి యొప్పార నధికమై సాటిలేనిదై యున్నచిత్తశాంతి యనెడు రతిసుఖము నీకు పరమా నందకర మగును. సర్వభూతములయందును పరబ్రహ్మరూపము సమానమయియె యున్న దనుట నీకు మిగులసంతసముఁ గలిగించును. వీడీవులకుఁ గూడ లేనిసుఖము నీకు దొర కదుగదా! నీ కప్పుడు సకలచిన్మయమును (రహస్యములలో నెల్ల రహస్యమగు బ్రహ్మము మన్మథకళాస్థానము) గోచరము లగును. బహువిధము లగునిద్యలఁ (మన్మథశాస్త్రముల) జూప నవకాశము దొరకును. బుద్ధి లయమును జెందును. ఇట్లు చంద్రోదయసమయమున పరమానందము ననుభవింపుము.

మహాభోగిలక్షణము

ఆ. ఆత్మరతిని మరగి యంతంత కుపరతి
సుఖములను జెలంగి సురుచిరాత్మ
సమరతులను బొంగి సంపూర్ణకామత
రాజభోగి వగుము రాజయోగి! 150

టీ. రాజయోగి = రాజయోగమును ఆచరించుచున్న, యోగిరాజనేయా!, ఆత్మ రతిక్ - ఆత్మ=పరబ్రహ్మమునందు, రతిక్ = ప్రీతిగలిగియుండుటకు, మరగి=అభ్యాసపటుచు కొని, అంతంతకుక్ = అప్పటప్పటికి, ఉపరతిసుఖములక్ = చిత్తశాంతియనియెడుపర మానందముచేత, చెలంగి = సంతోషించి. (లేక, అభివృద్ధి నొంది), సురుచిర = మనో హరమగు, ఆత్మ=జీవాత్మ పరమాత్మలయొక్క, సమరతులక్ = అభేదజ్ఞానరూపము లగు క్రీడలచేత, పొంగి=సంతోషించి, సంపూర్ణకామతక్ - సంపూర్ణ=నిండిన, కామతక్ = కోరిక్కలు గలవాఁడ వగుటచేత ఆత్మయే పరమానందరూపుఁడు కావునను, ఆనందమున

కంటె వేఱగు నితరవస్తువేదియుఁ గోరఁబడఁదగినది లేదుకావునను, ఆత్మయే, లేక, బ్రహ్మమే తానని యెఱింగినవానికిఁ గోర్కలుండుటకే యవకాశము లేదని భావము. (రాజువలె సుఖము ననుభవించువాఁడవు.) అగుము.

మహాభోగిలక్షణము:—

"క. సమభావన నెందు విరోధము వడయుక కోర్కలెల్లఁ దా వీడొక్కని స్రా
ష్టమ ననుభవించు నెవ్వం, డమలమతీ యతఁడ పో మహాభోక్త ధరన్."

(జ్ఞానవాసిష్ఠము.)

తా. కావున నోయాంజనేయా! రాజయోగము నాచరించుచున్న నీవిధముగా చంద్రోదయసమయమునకు జీవబ్రహ్మైక్యజ్ఞానము దృఢపడ నాత్మస్వరూపమునంద కృష్టిఁ జెంది యప్పటప్పటికిఁ జిత్తశాంతి యధిక మగుచుండ సర్వభూతములయందును సమభావముఁ గలిగి కోర్కలేమియును లేనివాఁడవై రాజభోగివి కమ్ము. కోర్కలెన్ని విధములుగా నున్నను సర్వజనులచేతను గోరఁబడునది యానందమొక్కటియే. ఆయా నందమే నీకు స్వరూపము. ఇట్లుండ నీవు కోరవలసినపదార్థ మేది యుండును?

ఆ. ఫాలమునను దృష్టిపైఁ గుండలీంద్రుండు
మస్తకమునఁ జంద్రమండలంబు
సమర నమృతమయత హతధర్మ కామార్థ
పరుఁడ వగుము త్రిపురహరుఁడ వగుచు. 151

టీ. ఫాలమునక్ = భ్రూమధ్యమునందు, దృష్టి=కన్నును (చూపును అనిభావము.) పైక్ =ఆదృష్టికి పైఁగా, కుండలీంద్రుండు = శేషుఁడు (ప్రణవకుండలి యను పేరు గల సర్పరాజు అని భావము). మస్తకమునక్ = శిరస్సునపై (సహస్రారమందు అని భావము), చంద్రమండలంబును = చంద్రబింబంబును (జ్ఞానచంద్రమండలమును అని భావము.) అమరక్ = ప్రకాశించుచుండఁగా, త్రిపురహరుఁడ వగుచుక్ -త్రిపుర=త్రిపురాసురుల పురములను (జాగ్రత్స్వప్నసుషుప్తుల నని భావము), హరుఁడవగుచుక్ = పోఁగొట్టిన వాఁడవై, (రుద్రునివంటివాఁడవై యనుట.) అమృతమయతక్ =మోక్షస్వరూపము గల వాఁడవగుటచేత, హత...డవు-హత = పోఁగొట్టఁబడిన, ధర్మకామార్థపరుఁడవు = ధర్మ కామార్థాదులు కలవాఁడవు, అగుము=కమ్ము.

తా. ఇట్లు చిత్కళలఁ జూచునప్పుడు నీదృష్టి (నేత్రము, చూపు) భ్రూమధ్యమునందుండును. ఊర్ధ్వకుండలి (సర్పము, కుండలియనెడిశక్తి) శిరమునందుండును. భ్రూమధ్యమున నుదయించిన దగుటచే శిరస్సునపైఁ జంద్రమండలముకూడ నిలచియుండును. ఇట్లు మూఁడవకన్ను సర్పభూషణము చంద్రుఁడు అనువానితోడఁ బ్రకాశించువాఁడ వగు

టచేఁ బ్రత్యక్షముగ నీవు రుద్రుఁడవే యగుదువు. . ఇంతయేకాదు, ఆయీశ్వరునివలె నీవును త్రిపురముల (శరీరత్రయమును, లేక, జాగ్రత్స్వప్నసుషుప్త్యవస్థలను) ధ్వంసము చేసినవాఁడవే కదా! ఇట్లు రుద్రతుల్యుఁడవై మోక్షస్వరూపుఁడవే యగుటచేత ధర్మార్థ కామములఁ దిరస్కరించి వర్తింపుదువు.

చ. తొలుత ననాదికాలకృతదుష్కృతపుణ్యవిమిశ్రకర్మకో
టు లనుసమిచ్చయంబులఁ గడు న్బసితంబుగఁ జేయుచుక్ సము
జ్జ్వలసదఖండచిద్వరసువర్ణమయామలదివ్యవహ్నిమం
డలము వెలుంగు నంతట విడంబితహృద్గగనాంతరంబునన్. 152

టీ. అంతటక్ = అనంతరము, విడం...ఖునక్-విడంబిత = విశాలమైన, హృద్గగనాంతరంబునక్ = హృదయాకాశమధ్యమందు, తొలుతక్ = ముందుగా, సము... లము-సమజ్జ్వల=మిక్కిలితేజరిల్లుచున్న, సత్ = ప్రసిద్ధమైన, అఖండ = అపరిచ్ఛిన్న మైన (అనఁగా సర్వవ్యాపకమైన, చిత్ = జ్ఞానస్వరూపమైన, వర=శ్రేష్ఠమైన, సువర్ణ మయ = బంగారువియం, అమల = నిర్మలమును, దివ్య = అప్రాకృతమైన, వహ్నిమండ లము=అగ్నిమండలము, అనా...టులు-అనాదికాల = ప్రపంచనిర్మాణసంకల్పకాలము నకుఁ బూర్వము, కృత = చేయఁబడిన, దుష్కృత = పాపముల నొసఁగెడు (అనఁగా దుఃఖమునిచ్చు, పుణ్య=పుణ్యముల నొసఁగెడు (అనఁగాఁ సుఖము నిచ్చు), విమిశ్ర = పుణ్యపాపములనొసఁగెడు (అనఁగాఁ కేవలము సుఖముగాని దుఃఖముగాని కాని మధ్య ఫలము నిచ్చు.) కర్మకోటులు = కర్మసముదాయములు, అనుసమిచ్చయంబులక్ - అను=అనునట్టి, సమిత్=ఇంధనములయొక్క (లేక, సమిధలయొక్క), చయంబులక్ = గుంపులను, కడుక్=మిక్కిలి, భసితంబుగఁజేయఁచుక్=బూదిచేయఁచు, వెలుంగుక్ = ప్రకాశించును.

తా. ఇట్లు చంద్రమండలము కానవచ్చినపిదప జ్ఞానరూపమైసువర్ణముతోసమాన మగుకాంతి కలిగి రాజిల్లునగ్నిమండలము లోచనగోచరం బగును. అది ప్రత్యక్షమైన తోడనే అనాదినుండియుఁ జేయఁబడుచు పలుమాఱు శరీరములఁ దాల్చి యనుభవింపఁ బడుచునున్న సుఖదుఃఖమిశ్రఫలముల నిచ్చుపుణ్యపాపమిశ్రకర్మములు అగ్నియందు వేల్వఁబడిన సమిధలయట్లు భస్మమగును.

ము. ఉరురాగాదిగుణాజసంఘము ననాద్యోంకారమంత్రంబుచే
త రయం బార వధించి యాత్మవిషయేచ్ఛాశ్రేణితోఁ గూడఁ జె
చ్చెర నానావిధవాసనాజ్యములతోఁ జిద్వహ్నిమధ్యంబునన్
వరుస న్వ్రేల్చి సౌఖ్యసోమరసపానం బంతఁ గావింపవే. 153

టీ. అంతక్ = పిమ్మట, ఊరు...ఘముక్ - ఊరు = అధికమును లైన, రాగాదిగుణ = కామక్రోధాదిగుణము లనెడు, అజసంఘమున్ = మేకలగుంపును (యజ్ఞపశువులను) అనా... బుచేక్ - అనాది = పురాతన మైన, ఓంకారమంత్రంబుచేక్ = ఓంకార మనెడు మంత్రముచేత, రయంబొరక్ = శీఘ్రముగ, ఎదిరించి = సంహరించి, ఆత్మ...బుతోక్ - ఆత్మ = మనస్సుసకుసంబంధించిన, విషయ = శబ్దాదివిషయము లనెడు, ఇష్మ = సమిధల యొక్క, స్రేణితోక్ = సమూహముతో, కూడిక్, చెచ్చెరక్ = శీఘ్రముగ, నానా... లతోక్ - నానాధ = అనేకనిష్ఠములైన, వాసనా = సంస్కారముల నెడు, (పుణ్యకర్మ ములఁ జేయువానికిఁగాని పాపకర్మములఁ జేయువానికఁ గాని ఆయాభావివయిపుట్టుచుండు దీవిసంకల్పములు మనసు నెప్పటికిని విడిచి పోకుండును, ఇట్లు మనసున స్థిరములై యుండి దేశకాలానుగుణముగా కార్యములఁ జేయుంపుప్రవృత్తులకు వాసన లని పేరు. దేహవాసన శాస్త్రవాసన లోకవాసన అనుమూఁడును అందు ముఖ్యములు.) ఆజ్యములతోక్ = నేతు లతో, చిద్వ...ఖినక్ - చిత్ = జ్ఞానస్వరూపమైన, వహ్ని = అగ్నియొక్క, మధ్యం ఖినక్ = నడుమ, వరుసక్ = క్రమముగ, వ్రేల్చి = హోమముచేసి, సౌఖ్య = బ్రహ్మా నందమనియెడు, సోమరస = సోమరసముయొక్క, పానంబుక్ = త్రాగుటను, కావిం పవే = చేయుమా! (సోమయాజివి కమ్మనుట.)

తా. అప్పుడు నీవు చేయవలసినకార్య మొకటి గలదు. కామక్రోధలోభమో హాదులైనదుర్గుణము లనెడుయజ్ఞపశువ్రల నోంకారమంత్రముచే వధించి శబ్దస్పర్శాది విషయము లనుసమిధలతోఁ జేర్చి శాస్త్రవాసన లోకవాసన మొదలగువాసనలే ఘృత ధారలుగ నాయగ్నిమండలమున హోమముఁ గావింపుము. బ్రహ్మానంద మనుసోమరస మును పానముచేసి సోమయాజి వగుము.

తే. అమ్మహోజ్జ్వలసూర్యసోమాగ్నిమధ్య
సీమయం దంతఁ గనుపట్టు శీతధామ
చండధామానలాత్మ కాఖండధామ
మండలాదిహిరణ్మ యమండలంబు. 154

టీ. అంతక్ = తర్వాత, అమ్మ...యందుక్ - అమ్మహోజ్జ్వల = ఆప్రకాశమానము లైన, సూర్య = సూర్యమండలముయొక్కయు, సోమ = చంద్రమండలముయొక్కయు, అగ్ని = అగ్నిమండలముయొక్కయు, మధ్యసీమయందుక్ = నడుమ, శీతధామ = చంద్రుని యొక్కయు, చండధామ = సూర్యునియొక్కయు, అనల = అగ్నిహోత్రునియొక్కయు, ఆత్మక = స్వరూపముగల, ఆఖండధామ - ఆఖండ = అపరిమిత మైన, ధామ = కాంతి గలిగి నట్టియు, మండలాది = ఈసూర్యచంద్రాగ్నిమండలముల కుత్పత్తిస్థానమగునట్టియు, హిర

ణ్మ యమండలంబు = హిరణ్మ యమండల మను నొక్క-దివ్య తేజస్సు, కనుపట్టుక = కాన వచ్చును.

తా. ఇట్లీసూర్యచంద్రాగ్నిమండలములు కానవచ్చినపిదప నామండలములకెల్ల నుత్పత్తిస్థాన మగుహిరణ్మ యమండలము తోచును. అది సూర్యచంద్రాగ్నులకాంతుల కంటె నధిక మగుకాంతి గలిగి తేజరిల్లును.

సీ. మహనీయమై వైశాఖమధ్యాహ్న కాండసం
కలితమార్తాండమండలముపగిదిఁ
జారునిర్మలశరత్సమయరాకాసము
జ్జ్వలపూర్ణచంద్రమండలముపగిదిఁ
దప్తహేమాభిదీప్తజ్వాలికాజాల
విలయకాలాగ్నిమండలమురీతి
నీలతోయదమధ్యనిర్గతకమనీయ
వితతసౌదామనీలతికభాతిఁ
తే. బరఁగి నీవారశూకంబుకరణి సూక్ష్మ
మై విమలమై యవర్ణమై యప్రమేయ
మై యచింత్యప్రకాశ మై యలరుచుండుఁ
జండరుచుల హిరణ్మ యమండలంబు. 155

టీ. మహ...గిరిక్-మహనీయ = తీవ్రమైన, వైశాఖ = వైశాఖమాసమునందలి, మధ్యాహ్న కాండ = మధ్యాహ్నసమయముతో, సంకలిత = కూడియున్న. మార్తాండమం డలముపగిదిక్ = సూర్యమండలమువలెను, చారు...భంగిక్-చారు=మనోహరమై, నిర్మల = పరిశుద్ధమైయున్న, శరత్సమయ = శరత్కాలమునందలి, రాకా = పూర్ణిమయందు, సముజ్జ్వల=ప్రకాశించుచున్న, పూర్ణచంద్రమండలముపగిదిక్ = షోడశకలాసంపూర్ణ మా చంద్రబింబమువలెను, తప్త...మండలమురీతిక్-తప్తహేమ = పుటముచేయఁబడినబంగా రమువలె, అభిదీప్త=బాగుగఁ బ్రకాశించుచున్న, జ్వాలికా = జ్వాలలయొక్క, జాల = సమూహము గల, విలయకాల = ప్రళయకాలమునందలి, అగ్నిమండలముఱీతిక్ = అగ్ని మండలమువలెను. నీల...భాతిక్-నీల=నల్లనైన, తోయద=మేఘముయొక్క, మధ్య = నడుమనుండి, నిర్గత=వచ్చిన, కమనీయ = మనోహరమైన, వితత=విస్తారమైన, సౌదామ నీలతికభాతిక్ = మెఱపుతీవియవలెను, పరగి = ఒప్పి, నీవార శూకంబుకరణిక్ = వరి ముంటివలె, సూక్ష్మమై=స్వల్పపరిమాణముగలదియై, విమలమై=నిర్మలమైనదై, అవర్ణమై = దీని కీవర్ణము కలదు అని చెప్పుటకు వీలులేనిదై, అప్రమేయమై = ప్రమాణమునకు

గోచరముకానిదై, అచింత్యప్రకాశమై=మనసుచేత నూహించుటకైన నలవికాని కాంతి కలదియై, చండరుచులక్=తీవ్రములైనకాంతులచే, హిరణ్మయమండలంబు = ఆహిరణ్మయమండలము, అలరుచుండుక్=ప్రకాశించుచుండును.

తా. మఱియు వైశాఖమాసమునందలి మధ్యాహ్నకాలమున వెలుఁగుసూర్యమండలమువలెను, నిర్మలమైనశరత్కాలమునందలి పున్నమనాఁటిపూర్ణచంద్రమండలమురీతిని, పుటము వేయఁబడి మిగులఁ బ్రకాశించుసువర్ణమువలెను దనరారుజ్వాలలుగలిగి ప్రళయకాలమున నత్యుగ్రమై పెంపొందు నగ్నిమండలముకైవడి నీలవర్ణముకలిగి చీఁకటులఁ గ్రమ్మఁజేయుచు నాకసమున దట్టమైనిలచియున్న మేఘమునుండి నిర్గమించు మెఱుపువలె అహిరణ్మయమండలము ప్రకాశించును. దానిపరిమాణముమాత్రము పరిముల్లుభ్రాంతిని నతిసూక్ష్ముము. దాని కీవర్ణముగల దని వర్ణించుటకుఁగాని దానిప్రకాశ మింతయని పరిమాణమును చెప్పుటకుఁ గాని ప్రత్యక్షము మొదలగు నేప్రమాణముచేతనైనను గోచరము చేసికొనుటకుఁ గాని శక్యము కాదు. ఈహిరణ్మయమండలము మిగుల నిర్మలమైనది అని మాత్రము చెప్పవచ్చును.

క. అది యాపోజ్యోతి యనం
గదలక ద్విదళమునఁ దనరుకళ యామీఁదఁ
మొదలిటి వెలుఁగు వెలుఁగు న
ల్లదె యాత్మా రామతత్త్వ మగు ననిలసుతా, 156

టీ. అనిలసుతా=ఓఆంజనేయా! అది = ఆహిరణ్మయమండలము, ఆపోజ్యోతియనఁ=అమృతజ్యోతియను పేరుతో, కదలక=చలింపక, ద్విదళమునఁ = రెండుదళములుగలయాజ్ఞాకమలమునందు, తనరుకళ = ఒప్పుచున్నచిత్కళ, (ఈహిరణ్మయమండలము కానవచ్చినచో చిత్కళ ముగియును) ఆమీఁదఁ = ఆహిరణ్మయమండలమున కనంతరమున, మొదలిటివెలుఁగు = సర్వమునకుఁ గారణమగు ననాదిసిద్ధమైన ప్రకాశము, వెలుఁగఁ=ప్రకాశించును. అల్లదె=ఆప్రకాశమే, ఆత్మా...త్వము-ఆత్మ = తనయందు, (లేక, తాను జీవుఁడు), ఆరామ = క్రీడించుసట్టి (లేక, ఉద్యానముగాఁగల), (అంతర్యామియైయున్న పరబ్రహ్మముయొక్క) తత్త్వము=యథార్థస్వరూపము, అగున్.

తా. ఓ వాయుపుత్రుఁడా! ఈహిరణ్మయమండలమునకే ఆపోజ్యోతి యనిపేరు. ఇది పూర్వము చెప్పఁబడియున్న వియన్మండల, నక్షత్రమండలాదులవలె శీఘ్రముగాని నశింపక చిరకాలము భూమధ్యమున నిలిచియుండును. ఇట్లు నిలిచియున్నంతమాత్రమున దీనిఁ బరమాత్మునిగా భావింపవలదు. అది కొంతకాలము నిలిచియుండి తుదకు నశించును.

ఇదియును కళయే. దీనినాశమున కావల నేప్రకాశము జ్ఞాననేత్రమునకు గోచరమగునో, అదియే శ్రీరామునియథార్థస్వరూప మని (బ్రహ్మమని) తెలిసికొనుము.

అవ. ఇట్లు చిత్కళల వర్ణించి అచిత్కళలు లయము నొందినస్థానమే పరమాత్మ తత్త్వమని నిరూపించి దాని నీక్రింద వర్ణించుచున్నాఁడు.—

మత్తకోకిల:—

కోటిసూర్యులు కోటిచంద్రులు కోటికోటితటిల్లత
లూనటిగాఁ బరిపాటిగా నొకచోట నిల్చినరీతి న
మ్మేటివెల్గుఁ దగం ద్రికూటముమీఁదఁ జూడుము దృశ్యముఁ
దాఁటి మాయను మాటిమాటికిఁదాల్మిచే నటు మీటుచున్. 157

టీ. అమ్మేటివెల్గుఁ = ఆయపరిమితమగు నాత్మప్రకాశమును, కోటిసూర్యులు = కోటిసంఖ్య గలసూర్యబింబములును, కోటిచంద్రులు = కోటిసంఖ్య గలచంద్రబింబములును, కోటికోటితటిల్లతల్ = కోటికోట్లసంఖ్యగల మెఱుపుతీఁగెలును, నూటిగాఁ = గుఱిగా, పరిపాటిగాఁ = క్రమముగా, (లేక, అన్నియుంగలిసి) ఒకచోట నిల్చినరీతిఁ = ఒక్కస్థలమునందున్నయట్లు, దృశ్యముఁ = చూడఁబడుచున్నపదార్థమును, దాఁటి = అతిక్రమించి, తాల్మిచేఁ = ధైర్యముచేత, మాటిమాటికిఁ = పలుమాఱు, మాయఁ = మాయను (లేక, అజ్ఞానమును), ఆటమీటుచుఁ = తొలఁగించుకొనుచు, త్రికూటముమీఁదఁ = భ్రూమధ్యభాగమున, తగఁ = ఒప్పునట్లుగా, చూడుము—(దానినే యాత్మస్వరూపముగా నెఱుంగు మనుట.)

తా. అపరబ్రహ్మమయొక్క కాంతిని వర్ణించుట యశక్యము. ఐనను గొంత వర్ణించెదను వినుము. భ్రూమధ్యమునం దాకాంతి కానవచ్చునప్పుడు సూర్యుఁడును చంద్రుఁడును మెఱుపులును అనేకకోట్ల సంఖ్యలు గలవియై తమతమసంపూర్ణకాంతులు వెల్లివిరియ నొక్కచోట నిలిచియున్నట్లు కానవచ్చును. ఇది యంత దివ్యతేజ మైనను మాయావశంగతులై ప్రపంచభ్రాంతి గలిగి యుండువారలకు నంధకారప్రాయమై యుండును. కావున నో యాంజనేయా! నీవు నామరూపాత్మక మగు నీప్రపంచము నందలి యభిమానమును వదలి మాయను గెలిచి జీవాభిన్నమైయుండు నాదివ్యతేజమును జ్ఞాననేత్రముచే వీక్షింపుము.

అవ. ఇట్లు పరబ్రహ్మమును గూర్చి సామాన్యముగా వర్ణించి తదీయస్వరూప స్వభావముల వివరించుచున్నాఁడు:—

వ. ఇట్లు భ్రూమధ్యవీథియందలి హృదయాకాశంబునం గనిపించు వియ
న్మండల తమోమండల మేఘమండల విద్యున్మండల తారామండల

జ్యోతిర్మండల సూర్యమండల చంద్రమండల వహ్నిమండల హిర
ణ్మయమండలంబు లనుదశవిధమండలంబులును బూర్వోక్తదశవిధ
నాదంబులును పద్మకోణబిందుకోశాత్మకమంసత్త్రయంబును మహా
కాశవ ధ్యంబునం గనిపించు జీవాతంబులచందంబున నెవ్వనియందుం
దోంచు నసిలాదిభూతనతుష్టయంబునం బత్కార్యంబున నంటని
మింటిపగిది నిన్నింటి నెవ్వండంటకుండునాదిత్యుం డఖిలరూపంబులం
బ్రకాశింపంజేయుకైవడి నెవ్వండు చిన్మాత్రుండై యిన్నింటి నేర్పాటి
విభజించి యెఱుంగు నతండ యీబిందునాదకళాతీతస్వప్రకాశనిత్య
శుద్ధబుద్ధముక్తపరిపూర్ణసచ్చిదానందస్వరూపప్రత్యగభిన్నపరమాత్మ
రాముం డగుఁశుద్ధసత్త్వప్రధానయుఁ బరమవైరాగ్యబోధోపచిత
స్వరూపిణియు బిందునాదకళాత్మకయుఁ గేవల బ్రహ్మాత్మైక్యవిద్యా
మయ మైన నన్నాశ్రయించి యద్వితీయాపరోక్షబ్రహ్మచైతన్యస్వ
రూపము డైసయియాయాత్మారామునియం బాహ్యాకారాకారితవృత్తి
గతచిదాభాసకుండవైన నీవు ప్రచండాతపప్రధ్వంసిత్తదీపకళికవిధం
బున జ్ఞానకర్మేంద్రియపవనమనోవృత్తివిలయపూర్వకంబుగా నేకీభూ
తుండవై నివాతదీపంబుభంగి నిస్తరంగసముద్రంబుపోలిక విగతా
శేషపర్ణపాదపంబుచాడ్పున నీలపీతాదివర్ణశూన్యగగనంబుకరణి
స్వాప్నజ్ఞానపునరుత్థానవిరహిత సుషుప్తిరీతి నిశ్చలుండవు నిశ్శేషుం
డవు నిశ్శబ్దుండవు నిర్వికల్పనిరాకార సుఖస్వరూపుండవు బాహ్యా
భ్యంతరములు మఱచి నిరుపమరాజయోగతురీయసమాధిం బొందు
మని యుపదేశించి వెండియు ని ట్లనియె. 158

టీ. ఇట్లు=పైని నిరూపింప బడినవిధముగా, భూ=మధ్యవీథియందలి హృదయా
కాశంబునక్=భూ=మధ్యమునందు కనఁబడుచిత్తాకాశమునందు, కని...బులు-కనిపించు,
పెయన్మండల = ఆకాశపంచకమండలంబును (మండలశబ్దమునకు సమూహ మని యర్థము.)
తమోమండల = అంధకారమండలంబును, మేఘమండల = మేఘమండలంబును, విద్యు
న్మండల = మెఱుపులమండలంబును, తారామండల = నక్షత్రమండలంబును, జ్యోతి
ర్మండల=కాంతిమండలంబును, సూర్యమండల = సూర్యమండలంబును, చంద్రమండల =
చంద్రమండలంబును, వహ్నిమండల = అగ్నిమండలంబును, హిరణ్మయమండలంబులు =
హిరణ్మయమండలంబును, అను దశవిధమండలంబులు=అనెడు పది తెఱంగులైన మండలం
బులును, పూర్వోక్త దశవిధనాదంబులును = ఇంతకుఁ బూర్వమే వివరింపఁబడియున్న చిణి

నాదిము మొదిలగు దశవిధ ప్రణవనాదములును, వక్ష్య...బును-వక్ష్యమాణ = ఇఁక, మీఁద వివరింపఁబడఁబోవు, బిందుకోశాత్మక = బుద్ధియనెడు నావరణమే స్వరూపము గాఁగల, హంసత్వంబును = జీవుని యథార్థస్వరూపమును, మహాకాశమధ్యంబునన్ = ప్రసిద్ధమగు నాకాశమునందు, కనిపించు మేమూలంబుల చందంబునన్ = కనఁబడుచున్న మెఱుమువలె, ఎవ్వనియంచన్ = ఏపదార్థమునందు, తోఁచున్ = కనుపించుచుండునో = అని...యంబున్ -అనిల=వాయువు, ఆది=మొదలగు, భూతచతుష్టయంబున్ = నాలుగు భూతములను, తత్కార్యంబులన్ = వానివలనఁబుట్టిన సర్వసదర్థములను, అంటని మింటి పగిదిన్ =స్పృశింపని ఆకాశ మట్లు (అనఁగా: సర్వవ్యాపకమయ్యు నాకాశము ఇతర భూతములతోఁగాని వానినుండి పుట్టిన సదార్థములతోఁ గాని సంబంధింపనట్లు.) ఇన్నింటిన్ =ముందుఁజెప్పఁబడిన మండలాదుల నన్నింటిని, ఎవ్వాఁడు=ఏపురుషుఁడు, అంటకుండున్, ఆదిత్యుండు = సూర్యుఁడు, అఖిలరూపంబులన్ = సమస్తవిధములగు రూపములను, ప్రకాశింపఁజేయుచైవడిన్ =ప్రకాశింపఁజేయునట్లు, ఎవ్వండు, చిన్మాత్రుండై = జ్ఞానమాత్రస్వరూపుఁడై, ఇన్నింటిన్ =ఈచెప్పఁబడినవానినన్నిటిని, వేర్వేఱన్ = ప్రత్యేకముగా, విభజించి = విభాగముచేసి (ఇది దీనికంటె వేఱు, ఇది దీనికంటె వేఱు అని) ఎఱుంగున్ = తెలిసికొనుచున్నాఁడో, అతండ=వాఁడే, ఈబిం...ముండు-ఈబిందునాద కళాతీత=పైఁ జెప్పఁబడిన నాదబిందు కళల నతిక్రమించి, స్వప్రకాశ = ఇతరులసహాయము లేక తనంతఁ దానే ప్రకాశించుచు, నిత్య=నాశము లేనివాఁడై, శుద్ధ=నిర్మలుఁడై: బుద్ధ=జ్ఞానరూపుఁడై (లేక, జ్ఞేయరూపుఁడై, జ్ఞేయ మనఁగా జ్ఞానముచే నెఱుంగఁబడఁదగినది), ముక్త=సంసారబంధ విరహితుఁడై, పరిపూర్ణ = సర్వవ్యాపకుఁడై, సత్ = దేశకాలములవలన భేదము లేని యొసికియం. చిత్ = ఇతరసాధనములతోఁ బని లేకయే ప్రకాశించుచు, పరులఁ బ్రకాశింపఁజేయుచునుండు సామర్థ్యముగల జ్ఞానంబును, ఆనంద=సుఖంబును, స్వరూప = స్వరూపముగాఁ గలవాఁడై, ప్రత్యగభిన్న-ప్రత్యక్ = జీవునికంటె, అభిన్న=వేఱుకానివాఁడై, పరమ = శ్రేష్ఠుఁడైయున్న, ఆత్మారాముండు = అంతర్యామి (పరబ్రహ్మము), అగున్ =అవును, విశుద్ధ..సయన్ -విశుద్ధసత్త్వ=నిర్మలమగు (అనఁగా; రజస్తమోగుణ సంస్పర్శలేని) సత్త్వగుణమే, (ప్రసిద్ధములగు సత్త్వరజస్తమోగుణములుకాక గుణసామ్యావస్థ యనునది. అనఁగా త్రిగుణములు నెక్కువతక్కువలులేక సమానముగానుండు స్థితి యనునది యొకటి కలదనియం, అదియే శుద్ధసత్త్వమనియఁ జెప్పదురు. మఱి కొందఱు త్రిగుణముల లయస్థానమే శుద్ధ సత్త్వమందురు. ఎట్లన్నను "రజస్తమోగుణముల సంస్పర్శలేని సత్వగుణమునకు శుద్ధ సత్త్వమనిపేరు." అను సిద్ధాంతమునకు భంగములేదు. అన్నియఁను సమానములుగా నున్నప్పు డొకదాని నొకటి యేమియఁ జేయఁజాలవు. లయసమయమున రజస్తమోగుణములు వికారము

లగుటచే, లేక, మాలిన్యములగుటచే, శుద్ధమగు తత్త్వమే శేషించును.) ప్రధా
నయుక్ = ముఖ్యస్వరూపముగాఁగలదియుఁ, పర...ణియుక్ - పరమ = శ్రేష్ఠమగు,
వైరాగ్య = వైరాగ్యము, బోధ=జ్ఞానము, ఉపరతి = చిత్తశాంతి (అనునవియే,)
స్వరూపిణియుక్ = స్వరూపములుగాఁ గలదియుఁ. బిందునాదకళాత్మికయుక్ =
నాదబిందుకళలే దేహముగాఁ గలదియు, కేవల..యయుక్ - కేవల = పరి
పూర్ణమైన (లేక, అద్వితీయమైన,) బ్రహ్మ = పరబ్రహ్మమునకును, ఆత్మ = జీవు
నకునుగల, ఐక్య=అభేదము, విద్యామయయుక్ = తెలిసికొనుట యను స్వరూ
పముగల బ్రహ్మజ్ఞానమే యాకారముగాఁ గలదియు (మూలప్రకృతికిఁ జిచ్ఛక్తి)కృతి
యనియుఁ జిచ్ఛక్తియనియుఁ బేర్లుగలవు. ఈశక్తికి జ్ఞానమే యాకారము. వైరాగ్యము
లౌకికజ్ఞానము చిత్తశాంతి అనునవికూడ జ్ఞానాకారములోని భేదములే యగుటచేత,
లేక జ్ఞానమునకు సాధనములుగాను దానిచే సాధింపఁబడఁ దగినవిగాను ఉన్నవిగా
కావున, నవికూడ యాశక్తికి స్వరూపములేయగును. వాస్తవస్థితిలో నీప్రపంచమంతయు
జ్ఞానముకంటె వేఱుకాదు. కావునను, ప్రపంచమే మాయ కావునను వైపర్ణింపఁబడిన
నాదబిందుకళ లన్నియునుగూడ ఆశక్తికి స్వరూపములే యగునని భావము.) ఐన =
ఐనట్టి, ననాశ్రయించి (సీతాదేవి తానే మూలప్రకృతియని చెప్పిన విషయమును
జ్ఞప్తికిఁ దెచ్చికొనవలయును), అద్వి...కుండు-అద్వితీయ = తనకంటె నితరమగు పదా
ర్థములేనట్టియుఁ, అపరోక్ష = ప్రత్యక్షమైనట్టిదియుఁ, బ్రహ్మచైతన్య = సర్వవ్యాపకమైన
జ్ఞానమే, స్వరూపకుండు = స్వరూపముగాఁ గలవాఁడు, ఐన యీ యాత్మారాముని
యందుక్ = అగు నీరామునియందు, ఆత్మా...డవు - ఆత్మాకారకారిత = పరబ్రహ్మ
రూపముతో నేర్పఱుపఁబడిన (మనోవృత్తి యేయేపదార్థమును గ్రహించునో ఆయా
రూపము గలది యగును. కావున పరబ్రహ్మసాక్షాత్కారమునకై ప్రసరించుచున్న చిత్త
వృత్తి పరబ్రహ్మాకారము గలదియే యగు నని భావము.) వృత్తి = మనోవృత్తిని, గత =
పొందియున్న, చిత్ = జ్ఞానముయొక్క, ఆభాసకుండవు = ప్రతిబింబస్వరూపుఁడవు,
(మనస్సు) జడము, దానివృత్తులు నట్టివే. ఆత్మజ్ఞానస్వరూపుఁడు, సర్వవ్యాపకుఁడు,
కావున నీచిత్తవృత్తులయందుఁగూడ వ్యాపించి వానికి పదార్థములఁ బ్రకాశింపఁ
జేయుశక్తి నొసంగుచున్నాఁడు. వెలుపలనున్న ఘటాదిపదార్థములను గాని స్వస్వరూప
మగుబ్రహ్మమును గాని గ్రహింపవలయు ననియు, నైన నిరూపింపఁబడినవిధముగా పరబ్రహ్మ
ప్రకాశమే ఆచిత్తవృత్తిని ప్రకాశింపఁజేయవలయును. ఈకారణమునవలన బ్రహ్మసాక్షా
త్కారసమయమునఁదు "నేను బ్రహ్మము నెఱింగితిని." అని తలంచుట భ్రాంతి.
బ్రహ్మము నెఱుంగువాఁడు (అనఁగా: నప్పటి చిత్తవృత్తినిఁ బ్రకాశింపఁజేయువాఁడు)
కూడ బ్రహ్మమే యగును కదా? కావున భేదమేమియును లేదని భావము.) ఐన నీవు=

ఐనట్టి జీవస్వరూపుఁడవు నీవు, ప్ర...బునక్ - ప్రచండ = తీవ్రమైన, ఆతప = ఎండ యొక్క, మధ్య = నడుమ, నిఱీ క్ష = ఉంచఁబడిన, దీపకళికవిధంబునక్ = దీపమువలె, జ్ఞాన...ఖుగాక్ -జ్ఞాన=జ్ఞానరూపములైన, (లేక, జ్ఞానాశ్రయములైన), కర్మేంద్రియ= శ్రోత్రాదులైనట్టియు, కార్యములఁజేయం వాగాదిరూపములైనట్టియు, దశేంద్రియముల= యొక్కయం, పవన = ప్రాణములయొక్కయము, మనః = మనస్సుయొక్కయం, వృత్తి = వ్యాపారములయొక్క, విలయపూర్వకంబుగాక్ =నాశముతోఁగూడ, ఏకీభూతుండవై = ఐక్యమునుజెంది, నివాతదీపంబుభంగి - నివాత = గాలిలేని స్థలమునందలి, దీపంబు భంగిక్ = దీపమువలెను, నిస్త...కక్ -నిస్తరంగ = అలలులేని, సముద్రంబుపోలిక్ = సముద్రమువలెను, విగ...డ్పునక్ -విగత=పోయిన, అశేష=సమస్తమైన, పర్ణ = ఆకులు గల, పాచపంబుచాడ్పునక్ = చెట్టువలెను, నీల...రణిక్ -నీల = నలుపు, పీత = పసుపు, ఆది = మొదలగు, వర్ణశూన్య = వర్ణములులేని, గగనంబుకరణిక్ = ఆకాశమువలెను, స్వప్నా...రీతిక్ - స్వప్న = కలయు, అజ్ఞాన = ఏమియు, దెలియకుండుటయు, పున రుత్థాన=మరల మేల్కొనుటయు, విరహిత=లేని, సుషుప్తిరీతిక్ =సుషుప్తియవస్థయట్లును, నిశ్చలుఁడవు = చలనము లేనివాఁడవును, నిశ్శేషుండవు = రెండవపదార్థము లేనివాఁడవును, నిశ్శబ్దుండవు=శబ్దగుణము లేనివాఁడవును (పంచభూతములకంటె వేఱుగువాఁడవు ననుట.) నిర్వి...వునై -నిర్వికల్ప = సంకల్పవికల్పములులేక, నిరాకార = ఆకారములేక, సుఖస్వరూపకుండవు నై = కేవలము ఆనందమే స్వరూపముగాఁగలవాఁడవును నై, బాహ్యా...లు-బాహ్యా = వెలుపలనున్నపదార్థములను, ఆభ్యంతరంబులు = లోపలనున్న పదార్థములను, మఱిచి, నిరు...మాధిక్ -నిరుపమ = సాటిలేని, రాజయోగ = తారక యోగరూపమైన, తురీయసమాధిక్ =ఉన్మన్యవస్థ యనెడునిష్ఠను (ఉన్మన్యవస్థ యనఁగా మనోలయము) పొందుము, అని, ఉపదేశించి, = చెప్పి, వెండియుక్ = మఱియు, ఇట్లనియెక్ =ఇట్లు చెప్పెను.

తా. పదివిధములైన ప్రణవనాదములనుగూర్చియు వియన్మండల, తమోమండల, మేఘమండల, విద్యున్మండల, తారామండల, జ్యోతిర్మండల, సూర్యమండల, చంద్ర మండల, వహ్నిమండల, హిరణ్మయమండలము లను పదివిధముల (ఈ మండలములను గూర్చి యాయాస్థలములందే వివరింపఁబడియున్నది.) వెలసిల్లు కళలనుగూర్చియు నిది వఱకే చెప్పియున్నాము. వీని కన్నిటికి నాధార మగుపదార్థ మొక్కటి యుండవలయు ననియం, నది వీనికంటె వేఱుగా నుండవలయు ననియం నెట్టివానికైనఁ దోఁపకమానదు. ఈ నాదములును, గళలును వచ్చుచుఁ బోవుచుండినను వాని కాధారభూత మగుపదా ర్థము చంచలము కానక్కఱ లే దనుటయుఁ బ్రత్యక్షసిద్ధమే. మనుష్యులు పశువులు మొదలగుపదార్థములు వచ్చుచుఁ బోవుచుండినను పుట్టుచు నశించుచుండినను వాని

కాధార మగుభూమికి మూర్ధన్యమిముం గలుగ దమట సర్వజనవిగిహమేకదా? కావున నీ నాదబిందుకళ లుత్పత్తివినాశములు కలవి గానున్ను నీని కాధారభూత మగుపదార్థము నకు చలనము లేదు. చేసనులు పచ్చుచు: బోన్నచుండిరను వాని కాధారమయ్యు నేమాత్రపు జొందకుండు నాకసమువలె నేపదార్థము ఈ నాదబిందుకళల యుత్పత్తి వినాశములవల్ల మూర్ఖుండొనక నీని కాధారభూతనుగుచు నున్నదో అదియే పరబ్రహ్మము. మఱియును ఆకాశము సకలభూతభౌతికములయుగును వ్యాపించియుం, వానితో సంబంధపడకుండునట్లు పరబ్రహ్మముకూడ నీనాదబిందుకళలయందు వ్యాపించియుం వీని వికారములతో సంబంధపడదు. ఆధార మగుపదార్థమునకు నాధేయపదార్థ (ఆధేయ మనగా ఒకవస్తువు నాధారముచేసికొనియుండునది. గృహమాధారము, దానియందు నివసించియున్నపురుషుడు ఆధేయుండును) గతనికారములతో సంబంధము గలుగుటకే వీలులేదు. పురుషుడు డుంగహీనుడైన వాని కాధార మగుగృహముకూడ నంగహీనమగు నటు ప్రత్యక్షవిరుద్ధముకదా. కావున మీమాంసకులు నంగీకరించుక నామధేయపదార్థమునకుం గల యుత్పత్తివినాశాదివికారము లన్నియు నాధారమునకుం గూడ కలవనిన నట్టిదిమాధార మాధారమే కానేరదు. తాను పుట్టుటకంటెం బూర్వమునకు వినాశమునగంటెం నావలను గూడ స్థిరమైయొకపదార్థ ముండునేని తాను ఆపదార్థము నాశ్రయించి పుట్టవచ్చును, నశింపవచ్చును; గాని ఈరెంటితోనూడ నుత్పత్తి నొందుచు నశించుచు నున్నపదార్థము నాశ్రయించియే తానుండుట సంభవింపనేరదు కదా! ఉత్పత్తివినాశము . లనగా ఆవిర్భావ (కనఁబడుట) తిరోభావ (కనఁబడకుండుట)ములే యని యారంభమునసే యుక్తియుక్తముగ నిరూపించియున్నాము. కావున నేయామధేయపదార్థమైనను పుట్ట వలయం నన్నను నశింపవలసిను నన్నను దానియాధారము మాత్రము స్థిరముగానుండవల యును. త్రాటియందు సర్పభ్రాంతికలిగినను తొలగినను త్రాడుమాత్రము వికారములు లేక స్థిరముగ నుండుటయుం, అందు తోచినసర్పమునకు మాత్రమే యుత్పత్తివినాశము లతో సంబంధముండుటయుం బ్రత్యక్షముగఁ జూచుచునే యున్నాముకదా! కావున నీనాదాదుల కెన్నివికారము లున్నను వానియాధార మగుపరబ్రహ్మమునను దేనితోను సంబంధము లేదు. ఇదియంతు గాక నాపరబ్రహ్మము జ్ఞానరూప మగుటచే నీనాదబిందు కళల నన్నిటిని బ్రత్యేకముగాఁ దెలిసికొనుచున్నాఁడుం. సూర్యప్రకాశముచే సర్వపదార్థ ములును ప్రకాశించునట్లు పరమేశ్వరునిశక్తిచేతనే యన్నిగూడ వెలుఁగుచున్నవి. చూచువారికిఁ జూడఁబడుపదార్థములయందలి వికారములు కలుగుననుట సంపూర్ణముగనే సంధవింపదుకదా. రోగినిఁ జూచుపురుషునికి రోగము కలుగునా? కావున సర్వసాక్షి యగుటచే నుత్పత్తివినాశములు కూడ నీయనకు గోచరములు కావలసినవియే. కావున నీయన నిత్యుఁడుం. నిర్వికారుఁడుం. సకలప్రపంచమునకు నాధారభూతుఁడుం. ముద్రా

భ్యాసపాటవమువలన గోచరములైన నాదబిందుకళ లెట్టివో ప్రత్యక్షాదులవలన గోచర ములగు నీబాహ్యాపదారములుకూడ నట్టివే. కావున నాదబిందుకళల కాధారభూతుఁడును వానివికారములతో సంబంధములేనివాఁడును వానికి సాక్షియు నగునీపరబ్రహ్మమే పర్వ ప్రపంచమున కాధారభూతుఁడును సర్వప్రపంచగతవికారములతో సంబంధింపనివాఁడును సర్వప్రపంచసాక్షియునై యున్నాఁడని తెలిసికొనవలయును. సర్వాధారుఁ డగుటచే సర్వవ్యాపియును, నిర్వికారుఁ డగుటచే పరిశుద్ధుఁడును, సకలబంధవిముక్తుఁడును, సర్వసాక్షి యగుటచే స్వప్రకాశస్వరూపుఁడును నాదబిందుకళలు మొదలగు సకలప్రపంచమున కంటె వేఱైనవాఁడునై యీపరమేశ్వరుఁడు తనరారు చున్నాఁడు. ఈబ్రహ్మమే శ్రీరాముఁడు. సత్యజ్ఞానానందస్వరూపుఁడును, అంతర్బ్యామికంగ సగు నీమనుజుఁ డిట్టివాఁడై నను సర్వజనులకును గోచరుఁడు కాఁడు. ఈమహాత్మునిస్వరూపము జీవునికంటె వేఱగునది కాదు. ఇట్లైనను ఈజ్ఞానమును సంపాదించుకొనుటకు ఘనాశ్రయింపవలయును. వైరా గ్యము జ్ఞానము చిత్తశాంతి అనునవియే నాయాకారము. నాదేహ మంతటను జీవ బ్రహ్మైక్యజ్ఞానమునకంటె వేఱగుపదార్థమే లేదు. రజస్తమోగుణములలో సంబంధములేని నిర్మలతత్త్వగుణమే నాకు ముఖ్యమైనది. ఇట్టి నన్నాశ్రయించిన (వైరాగ్యాదులనాశ్ర యించిన) తత్త్వము సుఖముగ గోచరమగును. అది యెట్లనిన వినుము. ఈరామునికంటె నితర మగుపదార్థమేదియు లేదు. నీకంటె నాఘనుని రూపము వేఱుకాకపోవుటచే నీవు ఆయనను ప్రత్యక్షముఁ జేసికొనుట యనునదియే సంభవింపదు. తనరూపము తనకు ప్రత్యక్షము కాదనుటయు కలదా? కావున నీవిషయమునందు జ్ఞానమొక్కటియే కావలయును. "నేను వేఱు, రాముఁడు (బ్రహ్మము) వేఱు" అని భ్రాంతిచే భావించు చున్నావు; దానిని విడిచి "మాకిరువురకును భేదము లేదు." అని తెలిసికొనుటమాత్రమే చాలును. అప్పు డంతర్ముఖమైనచిత్తవృత్తియందుఁ బ్రతిబింబించియున్న బ్రహ్మప్రతి బింబ మగునీవు ఆపరబ్రహ్మమునందే యైక్యమగుదువు. అది యెట్లనిన వినుము. ఏవస్తువు నైనను చూచునప్పుడు గాని వినునప్పుడుకాని చిత్తవృత్తి యాయాయింద్రియములమూల మున వెలికివచ్చి యాయాపదార్థములతోఁ బరిణామమునుజెందును. అది పంచభూతముల వలనఁ బుట్టినది కావున జడపదార్థము. స్వయముగాఁ బ్రకాశించుశక్తిగాని యితరపదార్థ ములంబ్రకాశింపఁజేయుశక్తిగాని దానికిలేదు. పరమాత్మజ్ఞానస్వరూపుఁడును సర్వవ్యాపకుఁ డును గావున నాచిత్తవృత్తులయందుఁగూడఁ బ్రతిబింబించి వానిమూలమున బాహ్యాపదా ర్థములను ప్రకాశింపఁ జేయును. 'ఇది ఘటము' అని బాహ్యాపదార్థమును గూర్చినజ్ఞానము కలిగినప్పుడు చిత్తవృత్తియు దానియందలి యాత్మప్రతిబింబమును ఎట్లు నియతముగ నుండునో అట్లే 'ఇది బ్రహ్మము.' అని బ్రహ్మమును గూర్చినజ్ఞానము కలిగినప్పుడు కూడ చిత్తవృత్తియం దందలి బ్రహ్మప్రతిబింబమును అవశ్యముగ నుండును. జ్ఞాన మనఁగా

బ్రహ్మ ప్రతిబింబసహిత చిత్తవృత్తియే కాని వేఱొకటి గాదు. ఓహనుమంతుఁడా! ఇప్పుడు గ్రహింపుము బ్రహ్మజ్ఞానరూపమై బ్రహ్మవస్తువును వ్యాపించి బ్రహ్మాకారముతోఁ బరిణమించిన చిత్తవృత్తియందలి బ్రహ్మప్రతిబింబమే నీవు (జీవుఁడు). నీకును ఆపరబ్రహ్మమునకును భేదమేమికలుగును? పరబ్రహ్మము నిరాధారమనియుఁ బ్రపంచమంతయుం నాధేయమనియుం భేదమును జెప్పితివిగదా యనెదవేమో! వినుము. సూక్ష్మమగుపరమాత్మతత్త్వము సుఖముగఁ దెలియఁటకై లోకదృష్టి ననుసరించి మొట్టమొదట భేదము నంగీకరించితిని గాని వేఱేమియులేదు పైన నిరూపింపఁ బడినవిధముగా జ్ఞానము నాశ్రయించియే నామరూపాత్మక మగునీప్రపంచమంతయు నావిర్భావతిరోభావములఁ జొందుచున్నది. కావున నిదియంతయు నాజ్ఞానమునకంటె వేఱు కానేరదు. స్వప్నమునందుఁ దోఁచుపదార్థములు జ్ఞానము నాశ్రయించి జనించుచు నశించుచు నుండుటచే నెట్లసత్యము లని చెప్పబడుచున్నవో అట్లే జాగ్రదవస్థయందలిపదార్థములుకూడ నసత్యములే కావున బ్రహ్మమునకంటె నితరమగుపదార్థము లేదనుట నిశ్చయము. ఇట్లు బ్రహ్మప్రతిబింబభూతుఁడవగు నీవు ఎండయందలి దీపమువలె నాపరబ్రహ్మమునం దైక్యమగుదువు. అప్పుడు నీకుఁ గర్మేంద్రియములవలనఁగాని జ్ఞానేంద్రియములవలనఁగాని ప్రాణమనోవృత్తులవలనఁగాని చాంచల్యము కలుగదు. అవి యన్నియుం నీకంటె ముందుగానే యాపరబ్రహ్మమునందు లీనములగును. కావున నీవు గాలిలేనిచోట నున్న దీపమువలె, తరంగములేని సముద్రమువలె, ఆకులు లేనివృక్షమట్లు, నలుపు పసుపు మొదలగువర్ణములు లేనియాకసమురీతి, స్వప్నములుగాని జాగ్రతగాని యజ్ఞానము గాని లేనిసుషుప్త్యవస్థవలిక, చలనము లేనివాఁడవును రెండవపదార్థము లేనివాఁడవును శబ్దగుణరహితుఁడవును ఇదియిట్టిది అని తలంచుటకశక్యమైనదియుం రూపమేమియుం లేనిదియు నగుపరమానందమే స్వస్వరూపముగలవాఁడవు నగుదువు. అట్లు బ్రహ్మైక్యముఁ జెంది వెలుపల లోపల ననుభేదములేక సర్వమును నీవయై తురీయ మను పేరుగలరాజయోగనిష్ఠం బొంది సుఖింపుము. అని యిట్లు సీతాదేవి తత్త్వార్థము నుపదేశించి బిందుస్వరూపము నింతవఱకు జెప్పకుండుటచే దానిని గూర్చి వివరించునది యై యిట్లనియె.

అవ. ఇట్లు రాజయోగనిష్ఠ నభివర్ణించి యీక్రింద బిందుస్వరూపమును వివరించుచు దానికిఁ గలహేతువును జెప్పుచున్నాఁడు:—

తే. అట్టి పూర్ణసమాధి మనోనిలముల
చలన ముడుగక కాని గోచరము గాదు
అవియు బిందువు చాంచల్య ముడఁగ కున
నిశ్చలంబులు గావు వినిశ్చితాత్మ ! 159

టీ. వినిశ్చితాత్మ = మనోనిగ్రహము గలయోయాంజనేయా, అట్టి...మాధి - అట్టి = పూర్వోక్తమైన, పూర్ణసమాధి = సంపూర్ణ మగుయోగనిష్ఠ, మనఃప్రాణ = మనస్సు యొక్కయు, అనిలముల = ప్రాణవాయువులయొక్కయు, చలనము = చాంచల్యము, ఉడుగక కాని = నశించినచేకాని, గోచరము గాదు. అవియాక = అచంచలప్రాణములు బిందు...ల్యము-బిందువు = బుద్ధియొక్క, చాంచల్యము, పడగ = నశింపక, కవకపోయెనేని, నిశ్చలంబులుగావు = చలనము లేకయుండవు.

తా. ఆత్మజ్ఞానము గలయోయాంజనేయా ! మనస్సు ప్రాణవాయువు అనునవి కదలక నిలిచినచే కాని యసంపూర్ణయోగనిష్ఠ సిద్ధింపదు. అమనఃప్రాణంబులును బిందువునకుఁ గలచాంచల్యము నశింపకుండినచో నిశ్చలంబులు కావు. కావున యోగి యగువాఁడు మొట్టమొదట బిందురూపమును దెలిసికొని దానిని స్థిరముఁజేయఁబ్రయత్నింపవలయును. ఇట్లు చేసిన మనఃప్రాణములు స్థిరము లగును. యోగనిష్ఠవలనఁ గలుగు పరమానందము కూడ చేకూరును.

హంసతత్త్వోపదేశము

అవ. ఇట్లు బిందుస్వరూపము నెఱుంగుట యావశ్యక మని చెప్పి దానికంటెఁ బూర్వము హంసస్వరూపము నెఱిఁగించువాఁడై దానికి హేతువును నిరూపించుచున్నాఁడుఁ—

తే. అట్టిబిందువుచాంచల్య మడఁగ దెందు
హంసతత్త్వంబు నెఱుఁగక యట్లు గాన
దాని వివరింతు వినుమది గానఁబడిన
గాలి బిందువు మనమును గదల కుండు. 160

టీ. అట్టి = పూర్వోక్తమైన, బిందువుచాంచల్యము = బుద్ధియొక్కచపలత్వము, హంసతత్త్వంబున్ = జీవునియథార్థస్వరూపమును, ఎఱుఁగక = తెలిసికొనక పోయిన, ఎందున్ = ఎప్పటికిని, అడఁగదు = నశింపదు, అట్లుగానన్ = కావున, దానిన్ = ఆజీవతత్త్వమును, వివరింతున్ = తెలియఁజేయుదును వినుము, అది కానఁబడినన్ = ఆస్వరూపము తెలిసినచో, గాలి = ప్రాణవాయువును, బిందువు = బుద్ధియును, మనమును = మనస్సును, కదలకుండున్ = చలింపవు.

తా. పైన వివరింపఁబడిన కారణమువలన బిందుస్వరూపము నెఱుంగుటయు దానిని స్థిరముఁ జేయుటయు మిగుల నావశ్యకము. అయినను హంసతత్త్వమును దెలిసికొనకపోయినయెడల నాబిందువు స్థిరము కానేరదు. కావున నాహంసతత్త్వము నెఱిఁగించెద వినుము.

తే. కంజపుంజానుగతసౌఖ్యగతుల మెలిసి
యాతతబ్రహ్మసంస్థాన మగుచు లలిత
మానసానందకరమై సమత్వ మమర
సత్యరతి నొప్ప నీహాంసచక్ర మనఘ! 161

టీ. అనఘ = పాపరహితుఁడా. ఈహాంసచక్రము = ఈక్రింద వివరింపఁబడఁ బోవుహాంసచక్రము, కంజ...తునక్ - కంజపుంజ = షడాధారకమలములను, అనుగత= అనుసరించుటచేతఁ గలిగిన, సౌఖ్యగతులక్ = సుఖములచే, మెలిసి = ప్రకాశించి, ఆత...నము-ఆతత = సర్వవ్యాపకమైన, బ్రహ్మ=పరబ్రహ్మమే, సంస్థానము = ఊనికిపట్టుగాఁ గలది, అగుచుక్, లలి...మై-లలిత = మనోహరమై, మానస = మనస్సునకు, ఆనంద కరమై=ఆనందమును గలిగించునదియై, సమత్వము = భేదములు లేకుండుట (త్రికాలముల యందు నొకటేరీతిగా నుండుట), అమరక్ = ఒప్పుచుండఁగా, సత్యరతిక్-సత్య = పర బ్రహ్మముయొక్క, రతిక్ =సంబంధముచే, ఒప్పుక్ = ప్రకాశించును.

తా. పాపరహితుఁడా! పరబ్రహ్మమున కాధారమై షడాధారచక్రముల ననుస రించి బహువిధములగుసుఖములఁ గలిగించుచు మనసునకు లౌకసంబంధమైనట్టియు బ్రహ్మసంబంధమైనట్టియు నానందము నిచ్చుచు హంసకు విహారస్థాన మగు నొక యష్ట దళపద్మము హృదయస్థానమునఁ గలదు. ఆచక్రము హంసమునికంటె వేఱుకాదు. శిష్యు లకు సుఖముగఁ దెలియంటకై హంసముకంటె నది వేఱనియు దీనియందు హంస విహ రించుచున్న దనియుం చెప్పఁబడుచున్నది గాని వేఱేమియుం లేదు.

అవ. ఇట్లు హంసతత్త్వజ్ఞాన మావశ్యక మని చెప్పి దానివలనఁ బ్రయోజనమును నిరూపించుచున్నాఁడు:—

ఆ. వినుము పాలు నీళ్లు విభజింప నేర్చిన
పరమహంసపగిదిఁ బ్రనిది తాద్య
పరమహంసుఁడైన పరమహంసుఁ డసార
సారములను బంపఁ జాలు ననఘ.

టీ. అనఘ = పాపరహితుఁడా! వినుము, పాలునీళ్లన = పాలను-నీళ్లను, విభ జింపక్ = వేఱుచేయుంటకు, నేర్చిన = సమర్థమైన, పరమహంసపగిదిక్ = శ్రేష్ఠమగు హంస పక్షివలె, ప్ర...సుఁడు-ప్రవిదిత = తెలియఁబడిన, ఆద్య = అనాదిసిద్ధమగు, పరమ = శ్రేష్ఠమైన, హంసుఁడు = పరబ్రహ్మస్వరూపము గలవాఁడు (జీవస్వరూపముగలవాఁడు), ఏనపరమహంసుఁడు = ఏనట్టి బ్రహ్మవేత్త (ఇచ్చట పరమహంసశబ్దముచే పరమహంసా శ్రమమును స్వీకరించిన సన్యాసి చెప్పఁబడెఁ), అసారసారములక్-అసార = నిస్సారమగు

ప్రపంచమును, సారములన్=సారభూతుఁడగు పరబ్రహ్మమును, పంపఁజాలున్=వేఱుపఱుప సమర్థుఁడగును.

తా. పరిశుద్ధహృదయములగల యోయాంజనేయా! లోకమునందు హంస నీటి నుండి పాల నెట్లు వేఱు చేయఁగలదో, అట్టే పరబ్రహ్మరూపమగు నీహంస నెఱింగిన మహాత్ముఁడు నిస్సారమగు ప్రపంచమునుండి సారభూతుఁడగు పరమాత్మని వేఱుచేసి యెఱుంగఁగలఁడు.

తే. చటులసంసారదుఃఖనాశనకరంబు
హంసతత్త్వార్థవిజ్ఞాన మతిరహస్య
మట్లు గావునఁ జెప్పెద నవధరింపు
పరమభాగవతో త్తమ భక్తవరద. 163

టీ పరమ...త్తమ-పరమ=శ్రేష్ఠులను, భాగవత = భగవద్భక్తులలో, ఉత్తమ = ముఖ్యుఁడవగు నాంజనేయా! భక్తవరద-భక్త=భక్తులకు, వరద=వరముల నిచ్చువాఁడా! అతిరహస్యము=మిక్కిలి రహస్యమైన, హంస...నము-హంస = జీవస్వరూపమగు హంస యొక్క, తత్త్వ=యథార్థస్వరూప మను, అర్థ=విషయము యొక్క, విజ్ఞానము = తెలివి, చటు...రంబు-చటుల=దుస్సహమైన, సంసార=సంసారరూపమగు, దుఃఖ=దుఃఖమును, నాశనకరంబు = నశింపఁజేయునది, అట్టు గావునన్=కాఁబట్టి, చెప్పెదన్,అవధరింపుము= వినుము.

తా. భగవద్భక్తులలో శ్రేష్ఠుఁడగునట్టియుం శరణన్నవారిఁ గరుణించునట్టియుం నీవానుమంతుఁడా! యీహంసతత్త్వము నెఱింగినఁబలన క్షణమాత్రముననే యతి తీవ్రమగు సంసారదుఃఖము నశించును. కావున నాహంసతత్త్వమును వివరించెద వినుము

శరీరగతములగు నిడాపింగళాదుల వివేచనము

అవ. ఇట్లు సహేతుకముగాను స్తోత్రపూర్వకముగాను ఉపక్షేప (వస్తునిరూపణ కారంభించుట) సహితముగాను ప్రతిజ్ఞచేసి దానిని విస్తరించువాఁడై ఈపోద్ఘాతరూప ముగా దేహసన్నివేశము నభివర్ణించుచున్నాఁడు:—

వ. మాతృపితృభుక్తాన్నసంభూతరక్తశుక్లబిందుజనితంబై త్వఙ్మాంసరుధిర మజ్జాస్థిస్నాయువు లనుపటోత్కరంబులు గలిగి యొప్పునీస్థూలశరీ రంబునందు డెబ్బది రెండువేలనాడులు గల వందు గుదంబునకంటె రెండంగుళంబులమీఁదట లింగంబునకంటె రెండఁగుళంబుల క్రిందట నధోముఖాగ్రంబై మూఁడుకోణంబులు దనర దేహమధ్య

మస్థానంబున మూలాధారచక్రంబలరు నదిమొదలు సహస్రారంబు
తుదగాఁ బృష్ఠభాగంబున వీణాదండంబుభంగి సమస్తనాడికామూల
కందంబై మూలోర్ధ్వచ్ఛిన్నవంశాభంబై షడాధారసమన్వితంబై
యుండు దీర్ఘాస్థిబ్రహ్మదండి యనం బరఁగు. నా బ్రహ్మదండి మూలా
ధారాగ్ర కోణాస్థియై కుండలీనామపరాశక్తియుక్తయై ప్రాణాగ్ని
బిందునాదనిలయయైు సావిత్రీసరస్వతీనామికయై బ్రహ్మరంధ్రగతయై
సుషుమ్నానాడి ప్రవర్తిల్లుఁ దదాద్యామదక్షిణపార్శ్వంబులయం దాధా
రంబు మొదలుకొని నాసికాగ్రపర్యంతంబు వ్యాపించి నాడీచక్రసం
స్థాత లైపిత్రయాన దేవయాన సంజ్ఞికలై చంద్రసూర్యమండలం
బులంబొంది యిడాపింగళ లనునాడులొప్పుచుండు; నాభిమండలంబు
నాశ్రయించి కుక్కుటాండంబువిధంబున నాడీచక్రం బమరు నా
నాడిక లన్నాడీచక్రసముదితలట్లుగావున గాంధారిహస్తిజిహ్వా యను
నాడులు నేత్రాంతవ్యాపినులు పూషాలంపూషానాడులు కర్ణద్వ
యానుగతులు శుక్లాఖ్యనాడి భూమ్యధ్యంబునొందు ఘ్రాణరంధ్రయు
గ్మంబుక్రోత్రరంధ్రయుగ్మంబు భూమ్యధ్యంబు దిగువం గలసి యుండు
నచోట్లు శృంగాటకంబు చతుష్పథం బన విలసిల్లు గంగాయమునా
సరస్వతు లనుపేళ్లు గలయిడాపింగళాసుషుమ్నలు గూడినభూమ్య
ధ్యస్థానంబు త్రికూటం బనఁ ద్రివేణీసంగమం బనఁ దగు వాక్ప్రసారిణి
యైన సరస్వతీనాడి జిహ్వాంతగామిని యగు విశ్వోదరినాడి చతు
ర్విధాన్నంబుల భక్షించుచుఁ గంఠస్థయైనపయస్వినీనాడి తృప్తుల
నొదవించుచు జలపానం బాచరించి మతియు నాడీచక్రసముద్భూత
లైనమూఁడునాడు లధోముఖలై యుండు నందు రక్తాహ్వాయనాడి
శుక్లంబును సినీవాలీనాడి మూత్రంబును కుహూనాడి మలంబును
బహిర్గతంబుగఁ జేయు శంఖినీదామినీనాడులు భక్షితాన్నరసంబుల
గ్రహించి కపాలకుహరంబు నొంది శిరంబున నమృతంబు గావించు
నదియునుంగాక హృదయంబున నేకోత్తరశతనాడులు దనర్చునందొ
క్కనాడి యూర్ధ్వగామిని యగు ననన్నాడిమార్గంబు మోక్షమార్గం
బని వేదాంతంబులు పలుకు నిట్లు వివరించిచెప్పినవెల్ల ముఖ్యనాడులు
వీనిలో నిడాపింగళాసుషుమ్నలు శ్రేష్ఠనాడు లందు బ్రహ్మనాడిసకల
నాడికాశిరోమణి యగు నిత్తెఱుంగునం దిర్యగూర్ధ్వాధఃప్రసృతలై

పరమసుషిరప్రథానలైన ద్విసప్తతిసహస్రనాడులయందుఁ జలనథా
వనకంపనాకుంచనశోషణధర్మంబు లైనదశవిధప్రాణంబులు మెలంగు
నందు హృదయస్థానంబున వసియించి ప్రాణుం డిడాపింగళాఖ్య
నాడికారంధ్రద్వయంబువలన నుచ్ఛ్వాసరూపంబుచేత బాహ్యంబు
నకు నిర్గమించి ద్వాదశాంగుళపర్యంతం బరుదెంచి యచ్చట నడంగు
గుదస్థానంబునందుండి యపానుండు నిశ్శ్వాసరూపంబుచేతఁ బ్రాణు
నకు నధోముఖంబుగా నెదురునడుచుచు నధోముఖనాడీత్రితయంబు
వలన మలమూత్ర శుక్లంబుల వెడలించుచుండుఁ గంఠదేశంబున
వసించి యుదానుండు మనంబునందలి సంకల్పవికల్పంబుల జిహ్వా
ద్వ్యష్టస్థానంబులవలన శబ్దరూపంబుగాఁ బలికించుచు సుషుప్త్యవసరం
బున సకలేంద్రియంబుల సంగ్రహించి, యుషశ్శమింపఁజేయుచుఁ
బ్రబోధసమయంబున వానినెల్ల నెప్పటిచోట్ల నుంచుచు మఱియు
లోకాంతరగమనాగమనంబుల సమర్థుండై యొప్పుచు నగ్నిష్టోమమ
యుండై సుషుమ్నారంధ్రంబు నాశ్రయించి బ్రహ్మరంధ్రంబున కుద్గ
మించుచుండు సర్వశరీరంబునవ్యాపించి వ్యానుండు బాహ్యాశీతోష్ణం
బుల నభ్యంతరంబునకు నాంతరశీతోష్ణంబుల బాహ్యంబున కిచ్చుచు
భక్షితాన్నరసంబు నంతటఁ బ్రసరింపఁ జేయుచుండు నాభిస్థానస్థితుఁ
డగు సమానుండు జఠరానలంబులఁ బ్రజ్వలింపఁజేసి ప్రాణ్యుపభుక్త
చతుర్విధాన్నంబులం బచనంబుచేసి యెల్లనాడులకుం బంచిపెట్టు నా
గుండుద్గారంబుఁ గూర్మం డున్మీలనంబుఁ గృకరుండు క్షుతంబు దేవ
దత్తుండు విజృంభణంబు సర్వవ్యాపి యైనధనంజయుండు మృతంబైన
విడువక దేహస్థౌల్యంబుఁబుట్టించుచుండు నిటులదశవాయువులతోఁ
గూడి దశేంద్రియాన్వితంబై కామరాగద్వేషాదివికారసహితంబై
విషయసుఖగ్రహణంబుకొఱకు నధోముఖంబై శ్రవణేంద్రియంబు
వలన ద్వివిధశబ్దంబులఁ ద్వగింద్రియంబువలనఁ బంచవిధస్పర్శంబుల
నేత్రేంద్రియంబువలన షడ్వర్ణంబుల జిహ్వేంద్రియంబువలన షడ్విధ
రసంబుల ఘ్రాణేంద్రియంబువలనఁ ద్రివిధగంధంబుల ననుభవించుచు
వెండియు వాక్పాణిపాదపాయూపస్థలతోడం గూడి వచనాదాన
గమనవిసర్జానందకర్మంబుల నొనర్చుచు మనంబు ప్రవర్తించుచుండు
నమ్మనంబుఁ గరణంబుగాఁ గైకొని తత్పవనమనోగ్రస్థితయుఁ గర్త్ర

త్వభోక్తృత్వాదిధర్మసమేతయునైనబుద్ధి విలసిల్లు నదియొ బిందువనం
బరఁగు నది సర్వకార్యకారణాశ్రయయు నిఖిలవాసనావాసితయు
నగుం గావున నమ్మానసమారుతేంద్రియశరీరంబులతోఁ గూడి విష
యాభిముఖియై తచ్చాంచల్యంబువలనఁ దానుం జలించుచు బహిరం
తర్విషయానుభవంబు చేయుచు సుషుప్తియం దజ్ఞానాకారం బగుచు
జాగ్రత్స్వప్నంబులయందు బుద్ధ్యాద్యాకారంబైతోఁచుచు ననాది
కాలంబుననుండి ముక్తిపర్యంతం బనంతకర్మంబు లాచరించుచుఁ
దత్ఫలంబు లగు సుఖదుఃఖంబుల భుజించుచు సవిచారరూపిణియై
నిరంతరపర్యటనశీలయై యుండు మతీయును. 164

టీ. మాతృ...తంబై మాతృపితృ=తల్లిదండ్రులచేత, భుక్త=భుజింపఁబడిన, అన్న సంభూత=ఆహారమువలనఁబుట్టిన, రక్త=శోణితముయొక్కయు,శుక్ల=వీర్యముయొక్కయు, బిందు=బిందువులచేత, జనితంబైన = పుట్టినది.యును, త్వఙ్మాం...వులు.త్వక్ = చర్మము, మాంస=మాంసము, రుధిర=రక్తము, మజ్జా=కొవ్వు (ఇది యెముకలలోపల నుండునది), అస్థి=ఎముకలు, స్నాయువులు=నరములు, అనుషట్కోశంబులుకలిగి=అనేడు ఆఱుకోశ ములును గలిగినట్టిదియునై, ఒప్పు నీస్థూలశరీరంబునందుక్ = ప్రకాశించుచున్న యీస్థూల శరీరమున, డెబ్బదిరెండువేలనాడులు గలవు. అందుక్ = ఆశరీరమునందు, గుదంబున కంటెక్ =గుదస్థానమునకంటె, రెండంగుళంబులమీఁదటక్ = రెండంగుళములపైఁగా, లింగం బునకంటెక్, రెండంగుళములక్రిందుగాను, అధోముఖాగ్రంబై=క్రిందివైపునకుఁ దిరిగి, మూఁడుకోణంబులుతనరక్ = మూఁడుకోణములుకలిగి, దేహమధ్యమస్థానంబునక్ = దేహ మధ్యభాగమునందు (త్రికోణాకారమగు స్థానమునకే దేహమధ్యమని పేరు.), మూలా ధారచక్రంబు=మూలాధార మను పేరుగల చక్రము, అలరుక్ = ప్రకాశించుచుండును. అదిమొదలుకొని, సహస్రారంబుతుదగాక్ =సహస్రారమువఱకు, పృష్ఠభాగంబునక్ = వెనుకభాగమునందు, వీణాదండంబుభంగిక్ = వీణవలె, సమస్తనాడికామూలకందంబై = అన్ని నాడులకును ఆధారమై, మూలో...భంబై -మూల=మొదటను, ఊర్ధ్వ=పైభాగము నందును, ఛిన్న=తెగఁగొట్టఁబడిన, పంకాభంబై=వెదురుబొంగుతో సమానమై, షడా ధారసమన్వితంబై -షడాధార=షడాధారచక్రములతో, సమన్వితంబై=కూడినదై, ఊందు దీర్ఘాస్థి=ఊన్నట్టిగొప్పయెముక (వెన్నెముక), బ్రహ్మదండియనంబరఁగుక్ = బ్రహ్మదండి యను పేరుతో నొప్పుచుండును, ఆబ్ర...స్థయై-ఆబ్రహ్మదండి = ఆవెన్నెముకయొక్క మూల=మొదటనున్న, ఆధార=మూలాధారచక్రముయొక్క, అగ్రకోణ=పైకొనయందు, స్థయై=ఉన్నదియై, కుండ...యై-కుండలీనామ=కుండలియను పేరుగల,పరాశక్తియుక్తయై =శక్తితోఁగూడినదియై (ఒకసర్పము మూలాధారమునందు పడగనుంచుకొని శిరసునందు

తోఁకనుంచుకొని యున్న దని ప్రసిద్ధిగలదు. వెన్నెముకయొక్క సన్నిహేశము చూచుట కట్లే యుండునుగదా. మూలాధారమున కథకుండలి యనియు, శిరమున కూర్ధ్వకుండలి యనియుఁ బేరు) ప్రాణా...యై=ప్రాణ = ప్రాణవాయువులకును, అగ్ని = జఠరాగ్నికిని, బిందు=బుద్ధికిని, నాద=ప్రణవనాదములకును, నిలయమై = ఆధారమైనదియై, సావిత్రీ సరస్వతీనామికయై=సావిత్రి, సరస్వతి అను పేర్లుగలదియై, బ్రహ్మరంధ్రగతయై=బ్రహ్మరంధ్రము నాశ్రయించినదియై సుషుమ్నానాడి=సుషుమ్నయను నొకనాడి, ప్రవర్తిల్లఁగ = ఉండును, తదాత్మ దక్షిణ పార్శ్వంబులయందుఁ = ఆనాడికి రెండవకుడిభాగముల యందు, ఆధారంబు మొదలుకొని=మూలాధారచక్రము మొదలు, నాసికాగ్రపర్యంతంబు= ముక్కుకొనవఱకు, వ్యాపించి, నాడీచక్రసంస్యూతలై=నాడీచక్రమునకు సంబంధించినవై, పితృయాన దేవయానలనెడు=పితృయానము దేవయానము అను (ఎడమ ముక్కునందలి యూపిరికి ఇడానాడి యని పేరు. ఆనాడీమూలమున యజ్ఞాదికర్మల నాచరించువారు నిర్గమింతురు. స్వర్గాదులయందు ఫలముల ననుభవించి భూలోకమునకు మఱలి వత్తురు. కుడిముక్కునందలి శ్వాసకు పింగళనాడి యని పేరు. ఉపాసకులగువారు ఆనాడీమార్గమున నిర్గమించి చతుర్ముఖుని లోకము:జేరి యచ్చట నపరోక్షజ్ఞానమును సంపాదించి యా చతుర్ముఖునితోఁగూడ ముక్తులగుదురు. భూలోకమునకు మఱలి రారు. ఈరెండు నాడుల కును క్రమముగా పితృయాన మనియు దేవయాన మనియు పేర్లుగలవు. వీనినే ధూమాది మార్గ మనియు నర్చిరాదిమార్గ మనియుంగూడఁ జెప్పుదురు.) సంజ్ఞికలై=పేర్లుగలవియై, చంద్రసూర్యమండలంబులంబొంది=చంద్రసూర్యమండలముల నాశ్రయించి, ఇడాపింగళ లను నాడు లొప్పుచుండుఁ, నాభిమండలంబుఁ ఆశ్రయించి=నాభినాశ్రయించి,కుక్కు టాండంబువిధంబునఁ=కోడిగుడ్డువలె, నాడీచక్రం బమరుఁ=సకలనాడులకు నాధార మగు నాడీచక్రముగలదు. ఆనాడికలు=ఆ యిడాపింగళానాడులు, అన్నాడీచక్రసముది తలు=ఆనాడీచక్రమునుండి పుట్టినవి. అట్లుగావునఁ=కాఁబట్టి, గాంధారి=గాంధారి, హస్తి జిహ్వా అనునాడులు = అను పేర్లుగల రెండునాడులు, నేత్రాంతవ్యాపినులు = కండ్లకొన వరకు వ్యాపించియుండునవి (ఎడమకంటియందు గాంధారి కుడికంటియందు హస్తిజిహ్వా), పూషాలంపూషానాడులు=పూషాలంపూషలను పేర్లుగలనాడులు, కర్ణద్వయానుగతలు = చెవుల నాశ్రయించియుండును. శుక్లాఖ్యనాడి=శుక్లయను పేరుగలనాడి, భ్రూమధ్యంబు నొందుఁ = భ్రూమధ్యమునాశ్రయించియుండును.ఘ్రాణరంధ్రయుగ్మంబు=ఘ్రాణరంధ్ర ములురెండును, శ్రోత్రరంధ్రయుగ్మంబు = శ్రోత్రరంధ్రంబులురెండును, భ్రూమధ్యంబు దిగువఁ=బొమలక్రిందిప్రదేశమున, కలసియుండుఁ=చేరియుండును, అచ్చోటు=ఆకలసి యున్నస్థలము, శృంగాటకంబు=శృంగాటకము, చతుష్పథంబు = చతుష్పథము (నాలుగు త్రోవలు కలయుచోటు), అనఁ = అను పేర, విలసిల్లుఁ = ప్రకాశించును. గంగా

యమునా సరస్వతులు అనుపేళ్లఁ, కల యిడాపింగళసుషుమ్నలు = కలిగిన (పూర్వోక్త యిడాపింగళా సుషుమ్నానాడులు, కూడిన భ్రూమధ్యస్థానంబు = కలయునట్టిబొమల నడిమిప్రదేశము, త్రికూటంబునక్ = త్రికూట మనియు, త్రివేణీసంగమంబనక్ = త్రివేణీ సంగమ మనియు, తగుక్ = చెప్పఁబడుచున్నది. వాక్ప్రసారిణి = మాటలాడుటకు శక్తిని గలిగించునది, ఐనసరస్వతీనాడి = ఐనట్టిసరస్వతి యనునాడి, జిహ్వాంతగామిని యగుక్ = నాలుకయొక్క కొనను బొందియుండును. విశ్వోదరీనాడీ = విశ్వోదరి యను పేరు గలనాడి, చతుర్విధాన్నంబులక్ - చతుర్విధ = నాలుగువిధములగు (భోజ్య, లేహ్య, చోష్య, పానీయములు చతుర్విధాహారములు) అన్నంబులక్ = ఆహారములను, భక్షించుక్, కంఠస్థ=కంఠమునందుండునది, ఐనపయస్వినీనాడి = ఐన పయస్విని యను పేరు గలనాడి, క్షుత్తృష్ణలక్ = ఆఁకలిదప్పులను, ఒదవించుచుక్ = కలుగఁజేయుచు, జలపానం బొచరించుక్ = నీరు త్రాపును, మఱియుక్, నాడీచక్రసముద్భూతలు = నాడీచక్రమునుండి పుట్టినవి, ఐనమూఁడునాడులు, అధోముఖములైయుండుక్ = క్రిందికి వ్యాపించియుండును. అందుక్ = ఆమూఁటిలో, రక్తాహ్వాయనాడి = రక్తాహ్వాయ మను పేరుగలనాడి శుక్లంబుక్ = వీర్యంబును, సినీవాలినాడి = సినీవాలి యను పేరుగలనాడి, మూత్రంబుక్ = మూత్రమును, కుహూనాడి=కుహూయను పేరుగలనాడి, మలంబుక్ = మలమును, బహిర్గతంబుగఁజేయుక్ = వెలికిఁగొట్టును, శంఖినీ దామినీనాడులు = శంఖిని, దామిని యను పేరుగలనాడులు, భక్షీ...రసంబుక్ - భక్షీత = భక్షింప.బడిన, అన్న = ఆహారమయొక్క, రసంబుక్ = రసమును (శరీరమునం దన్నము పరిపాకమును బొందినపిదప ద్రవరూప మగును. దానికే యన్నరస మని పేరు.) గ్రహించి = తీసికొని, కపాల కుహరంబుక్ -కపాల=కపాలమయొక్క, కుహరంబుక్ = రంధ్రమును, ఒంది = పొంది, శిరంబునక్ = శిరస్సునందు, అమృతంబుక్ = అమృతమును, కావించుక్ = చేయించుండును. అదియునుంగాక, హృదయంబునక్ = ఱొమ్మునందు, ఏకోత్తరశత = నాడులు=నూటఒక్కనాడులు, తనర్చుక్ = ఉన్నవి. అందుక్ = ఆనాడులలో, ఒక్క-నాడి, ఊర్ధ్వగామినియగుక్ -ఊర్ధ్వ = పైకి, గామిని యగుక్ = వ్యాపించునదియగును. అన్నాడిమార్గంబు = ఆనాడియొక్కమార్గము, మోక్షమార్గంబని = మోక్షములకు మార్గ మని (ఆనాడిమార్గముగ నిర్గమించిన జీవుఁడు మోక్షమును బొందునని; ఇచ్చట మోక్ష మనఁగా దేవయానమార్గము నాశ్రయించి చతుర్ముఖునిలోకమునకుఁ బోయి కల్పాం తమునందు నారాయణతోఁగూడ ముక్తినిఁబొందుటయే.) వేదాంతంబులు పలుకుక్ = వేదాంత శాస్త్రములు చెప్పును. ఇట్లు వివరించి చెప్పినవెల్లక్, ముఖ్యనాడులు = నాడులలో ముఖ్యములగునవి. వీనిలోక్ = ఈముఖ్యనాడులలోఁగూడ, ఇడాపింగళాసుషుమ్నలు, శ్రేష్ఠనాడులు = శ్రేష్ఠతమములైనవి. అందుక్ = ఆనాడులలో, బ్రహ్మనాడి=హృదయ

మునందున్న నూటయొక్కనాడులలోఁ బైకి ప్రసరించియున్నదని చెప్పఁబడియున్న మోక్షమార్గమగునాడి, సకలనాడికాశిరోమణియగుఁ=అన్ననాడులలోను శిరోరత్నమువంటిదై యున్నది. ఇత్తెఱఁగునఁ = ఈవిధముగా, తిర్య...లై = తిర్యక్ = అడ్డముగాను, ఊర్ధ్వ = పైఁగాను, అధః = క్రిందుగాను, ప్రసృతలై = వ్యాపించినవై, పరమ...నలు - పరమ = సూక్ష్ముములైన, నుషిర = రంధ్రములే, ప్రధానలు = రూపములుగాఁగలవి, ఐన ద్విసప్తతిసహస్రనాడులయందుఁ = ఏనట్టి డెబ్బదిరెండువేల నాడులలోను, చలన...ములు చలన=కదలుట, ధావన=పరుగెత్తుట (లేక వ్యాపించుట), కంపన=వణఁకుట ఆకుంచన = ముడుచుకొనుట, శోషణ = ఎండునట్లుచేయుంట (అనఁగా: బడలికను చెందించుట, లేక చెందుట), ధర్మకంబులు = అనుధర్ములుగల, ఐనదశవిధ ప్రాణంబులు = ఏనట్టి పది ప్రాణవాయువులలో, మెలఁగుఁక = సంచరించుచుండును. అందుఁక = ఆదశవిధప్రాణవాయువులలో, ప్రాణుండు=ప్రాణమనియెడువాయువు, హృదయస్థానంబున వసియించి = వక్షస్థలమునందుండి, ఇడా...లనఁక-ఇడాపింగళాఖ్య = ఇడాపింగళ అనుపేర్లుగల, నాడికా = నాడులయొక్క, రంధ్రద్వయంబువలనఁక=రెండురంధ్రముల మార్గమున, ఉచ్ఛ్వాసరూపంబుచేతఁక = శ్వాసగా (ఉచ్ఛ్వాసనిశ్శ్వాసశబ్దములను యథేచ్ఛముగా వాడుకొనుటకూడఁగలదు. నిశ్శ్వాసశబ్దమునకు "వెలికివచ్చుగాలి" యనియు నుచ్ఛ్వాసశబ్దమునకు "లోనికిపోవుగాలి" యనియుం నర్థమైనను ఇచ్చట నుచ్ఛ్వాసపదము నిశ్వాసార్థమున నుపయోగింపఁబడియున్నది కదా), నిర్గమించి = వెలుపలకువచ్చి, ద్వాదశాంగుళపర్యంతంబు=పన్నెండు అంగుళముల దూరమువఱకు,అరుదెంచి= వచ్చి, అచ్చటఁక = ఆస్థలమునందు, అడంగుఁక = నశించిపోవును. గుదస్థానంబునంచుండి, అపానుండు = అపానవాయువు, నిశ్వాసరూపంబుచేతఁక = నిశ్వాసరూపముతో, ప్రాణంబునకుఁక = ప్రాణవాయువునకు, అధోముఖంబుగాఁక = క్రిందిభాగముగా, ఎదురు నడుచుఁక, అధోముఖనాడీత్రితయంబువలనఁక = నాడీచక్రమునుండి అధోముఖముగఁ బ్రసరించియున్న మూఁడునాడుల మార్గమున, మలమూత్రశుక్లంబులఁక, వెడలించుచుండఁక, కంఠదేశంబునఁక=కంఠమునందు, వసియించి = నిలిచియుండి, ఉదానుండు = ఉదానవాయువు, మనంబునందలిసంకల్పవికల్పంబులఁక, జిహ్వ్యాద్యష్టస్థానంబువలనఁక = జిహ్వ మొదలగు నెనిమిదిస్థానంబులమూలమున (జిహ్వ కంఠము దంష్ట్రములు దవుడలు శిరస్సు నాసిక కొండనాలుక పెదవులు ఇవియే శబ్దములు పుట్టునట్టియష్టస్థానములు.), శబ్దరూపంబుగాఁక = పదరూపములుగా, పలికించుచుఁక=చెప్పునట్లుచేయించు, సుషుప్త్యవసరంబులఁక = సుషుప్తిసమయములయందు, సకలేంద్రియంబులఁక = సమస్తేంద్రియములను, సంగ్రహించి = తనలోనికిఁ దెచ్చుకొని, ఉపసంహరించుచేయించుఁక=విశ్రమించు

నట్లుచేయుచు, ప్రబోధసమయంబునన్ = మరలమేల్కాంచినప్పుడు, వానినెల్లన్ = ఆయింద్రియములన్నిటిని, ఎప్పటిచోట్ల నుంచున్, మఱియున్, లోకాంతరగమనా గమనంబులన్ = పరలోకమునకుఁబోవుట అచ్చటనుండి మరలివచ్చుట అనువానియందు, సమర్థుండై = శక్తిగలవాఁడై, ఒప్పుచున్, అగ్నిష్టోమమయుండై = అగ్నిష్టోమయజ్ఞ రూపుఁడై, సుషుమ్నారంధ్రంబున్ =సుషుమ్నానాడియొక్క రంధ్రమును, ఆశ్రయించి, బ్రహ్మరంధ్రంబునన్ = సహస్రారచక్రమువఱకు, ఉద్గమించుచుండున్ = పైకిపోవు చుండును, వ్యానుండు = వ్యానవాయువు, సర్వశరీరంబునన్ = శరీరమునందంతయు, వ్యాపించి, బాహ్యాశీతోష్ణంబులన్ -బాహ్య=వెలుపలనుండు, శీత = చలి, ఉష్ణంబులన్ = వేఁడి (వీనిని), అభ్యంతరంబునకున్ = లోనికిని, ఆంతరశీతోష్ణంబులన్ = లోపలనుండు శీతోష్ణములను, బాహ్యంబునకున్ = వెలుపలికిని, ఇచ్చుచున్, భక్షితాన్నరసంబున్ = భుజింపఁబడిన యన్నరసమును, అంతటన్ = శరీరమునందంతటను, ప్రసరింపఁజేయుం చుండున్ = వ్యాపించునట్లు చేయించు నుండును. నాభిస్థానస్థితుండగు సమానుండు = నాభియందున్న సమానవాయువు, జఠరానలంబున్ = జఠరాగ్నిని, ప్రజ్వలింపఁజేసి, ప్రాణ్యు...బులన్ -ప్రాణి=జీవులచేత, ఉపభుక్త=భుజింపఁబడిన, చతుర్విధాన్నంబులన్ = నాలుగువిధములైన యాహారములను, పచనంబుచేసి=పక్వములఁజేసి. ఎల్లనాడులకున్ = సమస్తములగు నాడులకును, పంచిపెట్టున్ =పంచియిచ్చును. నాగుఁడు = నాగవాయువు, ఉద్గారంబును=తేనుపును, కూర్ముండు=కూర్మవాయువు, ఉన్మీలనంబును = కనులు తెఱచుటను, కృకరుండు = కృకరవాయువు, జృంభణము=ఆవులింతను, సర్వవ్యాపియైన ధనంజయుఁడు=శరీరమునం దంతయుం వ్యాపించియున్న ధనంజయవాయువు, మృతంబైనన్ = మరణమును బొందినను, విడువక=ఈ శరీరమును విడువక, దేహస్థౌల్యంబున్ = శరీరమునకు వాపును, పుట్టించు చుండున్, ఇటులన్ =ఈవిధముగా, దశవాయువులతోన్ = పదివాయువులతో, కూడి, దశేంద్రియాన్వితంబై = జ్ఞానేంద్రియములైదు కర్మేంద్రియములైదును గలసి పది యింద్రియములతోఁ గూడినదియై, కామ...తంబై-కామరాగద్వేషాదివికార = కామము రాగము ద్వేషము మొదలగువికారములతో (కామ మనఁగా తనకు లేనిదానిని కావలయు ననికోరుట; రాగ మనఁగా తన కున్నదానినే సర్వకాలములయందు ననుభవింపవలయు ననికోరుచుండుట; ద్వేష మనఁగా తన కనిష్టమగు విషయమునందుండు నసూయ), సహితంబై = కూడినదియై, విషయ...తున్ -విషయ = శబ్దాదివిషయములవలనఁ గలిగిన, సుఖ = ఆనందమునొక్క, గ్రహణంబుకొఱకున్ = గ్రహించుటకై, అధోముఖంబై, శ్రవణేంద్రియంబువలనన్ = చెవులవలన, ద్వివిధశబ్దంబులన్ -రెండువిధము లగు శబ్దము లను, (శబ్దము ధ్వన్యాత్మకమనియం అక్షరాత్మకమనియం రెండువిధములై యున్నది.), త్వగింద్రియంబువలనన్ =చర్మమువలన, పంచవిధస్పర్శంబులన్ = ఐదువిధము లగుస్పర్శ

ములను (చల్లదనము వేఁడిమి సమత్వము కాఠిన్యము మృదుత్వము అను నివి పంచవిధ స్పర్శములు), నేత్రేంద్రియంబువలనన్ = నేత్రమువలన, షడ్వర్ణంబులన్ = ఆఱురూప ములను (నలుపు పసుపు ఆకుపసుపు తెలుపు చెంగావి లేక, ఊదా చిత్రము అను నివి షడ్విధరూపములు), జిహ్వేంద్రియంబువలనన్ = నాలుకవలన, షడ్విధరసంబులన్ = ఆఱువిధము లగు రుచులను, ఘ్రాణేంద్రియంబువలనన్ = నాసికవలన, త్రివిధగంధం బులన్ =మూఁడువిధము లగు వాసనలను (సుగంధము దుర్గంధము మిశ్రగంధము ఇవి త్రివిధగంధములు), అనుభవించుచున్, వెండియున్ =మఱియు, వాక్పా...డన్ -వాక్ = వాక్కుతోను, పాణి=హస్తములతోను, పాద = పాదములతోను, పాయు = పాయువు తోను, ఉపస్థలతోడన్, కూడి, వచ...బులన్ -వచన = మాటలాడుట, ఆదాన = ఒక దానిని స్వీకరించుట, గమన=నడచుట, విసర్జ = మలవిసర్జనము చేయుట, ఆనంద = ఆనం దించుట, కర్మంబులన్ =ఈను కార్యములను, ఒనర్చుచున్ = చేయించు, మనంబు=మనస్సు, ప్రవర్తించుచుండున్ =సంచరించుచుండును. అమ్మనంబున్ =ఆమనస్సును, కరణంబుగాన్ = సాధనముగా, కైకొని = అంగీకరించి, తత్ప..తయున్ -తత్ = ఆ, పవన=ప్రాణమునకు, మనఃమనస్సునకును, అగ్రస్థితయున్ = పైభాగమునందు ఉన్నదియు, కర్తృత్వభోక్తృ త్వాది ధర్మసమేతయున్ = ఒకకార్యమును జేయుట దానిఫలము ననుభవించుట అను ధర్మములు గలదియు, ఏనబుద్ధి=ఏనట్టిబుద్ధి, విలసిల్లున్ = ప్రకాశించుచున్నది. అదియే= ఆ బుద్ధియే, బిందు వనం బరఁగున్ = బిందువని చెప్పఁబడుచున్నది. అది=ఆ బిందువు: సర్వ...యున్ -సర్వ = సమస్తములైన, కార్య = కార్యములకును, కారణ = కారణము లకును, ఆశ్రయయున్ = ఆధారమైనదియు, నిఖి...యున్ - నిఖిల = సమస్తమైన, వాసనా=సంస్కారములచేత, వాసితయున్ = ఆశ్రయింపఁబడినదియు, అగున్ = అగు చున్నది. కావునన్ =కాఁబట్టి, అమ్మా...తోన్ -అమ్మానస = ఆమనస్సుతోను, మారుత= వాయువులతోను, ఇంద్రియ=దశేంద్రియములతోను, శరీరంబులతోన్ = శరీరములతోను, విషయ=శబ్దాదివిషయములకు, అభిముఖియై=ఎదురై (అనఁగా విషయములను గ్రహించు నదియై), తచ్చాంచల్యంబువలనన్ = ఆవిషయములును, లేక విషయముల గ్రహించునట్టి యింద్రియములు, లేక మనోవృత్తులు చలించుచుండుటచేత, తానును=ఆబిందురూపమైన బుద్ధియుఁను, చలించుచున్ = కదలుచు, బహి...చున్ -బహిస్ = వెలుపలనుండునట్టియు, అంతస్=లోపలనుండునట్టియు, విషయ=విషయములయొక్క(ను), అనుభవంబు = అనుభవిం చుటను, చేయించున్, సుషుప్తియందున్ = సుషుప్త్యవస్థలో, అజ్ఞానాకారంబగుచున్ = అజ్ఞానస్వరూపము గలదియై, జాగ్రత్స్వప్నంబులయందున్ = జాగ్రత్స్వప్నావస్థల యందు, బుద్ధ్యాద్యాకారంబై తోఁచుచును = బుద్ధి మొదలగు రూపములతో కనఁబడు చును, అనాదికాలంబుననుండి, ముక్తిపర్యంతంబున్ = మోక్షము కలుగునంతవఱకు, అనంత

కర్మంబు లాచరించుచుక్ = మిలిలేనికర్మలఁ జేయంచు, తత్ఫలంబులను=వానియొక్క ఫలములను, భుజించుచుక్ = అనుభవించుచు, అవిచారరూపిణియై = బ్రహ్మవిచారము లేక పోవుట అనునదియే స్వరూపముగాఁ గలదియై, నిరంతరపర్యటనశీలయై-నిరంతర = సర్వకాలములయందును, పర్యటన = సంచరించుచుండుటయె (అనఁగా: చరించుచుండుటయే), శీలయై=స్వభావముగాఁ గలదియై, ఉండుక్, మఱియుక్.

తా. తలిదండ్రులు భుజించిన యాహారరసమువలన నేర్పడు శోణితశుక్రబిందువులవలన నీదేహము జనించును. చర్మము మాంసము రక్తము మజ్జ (ఎముకలలోపలనుండు "మూలగ" యని వ్యవహరింపఁబడుచున్న కొవ్వు) యెముకలు నరములు అను నాఱు కోశములతో నిది యొప్పుచుండును. ఇట్టి యీ స్థూలశరీరమునందు డెబ్బదిరెండువేల నాడు లున్నవి. వానిస్థితి యెట్లనిన: గుదస్థానమునకంటె రెండంగుళములమీఁద లింగస్థానమునకంటె రెండంగుళములక్రిందనుండు ప్రదేశమునకు దేహమధ్య మని పేరు. అచట మూలాధార మను పేరుగల యొకచక్రము గలదు. అది త్రికోణాకారమై యుండును దానియగ్రము క్రిందివైపునకుఁ దిరిగియుండును. అచ్చటనుండి బ్రహ్మరంధ్రమువఱకు వెన్నుకభాగమున వీణాదండ మను పేర నొకయెముక వ్యాపించియున్నది. అది మూలము నందును అగ్రమునందునుకూడ ఛేదింపఁబడిన వెదురుగొట్టమువలె నుండును. అదియే యీ చెప్పిననాడులకు నాధారము. దాని నాశ్రయించియే యీనాడు లన్నివైపులకును వ్యాపించుచున్నవి. షడాధారచక్రములును నిలిచియున్నవి.

ఇఁక నాడులనుగూర్చి వినుము. అన్నిటిలోను ముఖ్యతమమగు సుషుమ్న యను నాడి వై పర్ణింపఁబడియున్న మూలాధారమునందలియుంచు నాశ్రయించి బ్రహ్మదండి మూలమున నాసికాగ్రమువఱకు వ్యాపించియున్నది. ఆనాడినే సావిత్రి యనియుఁ, సరస్వతి యనియుఁ జెప్పుదురు. ఊర్ధ్వకుండలియుఁ, నధఃకుండలియుఁ, ననుశక్తులును(సర్పాకారముతో కుండలి యను పేరుగల యొకశక్తి కల దనియుఁ దాని కధోభాగమున పడగయు నూర్ధ్వభాగంబున పుచ్ఛంబునుం గల దనియుఁ వానికిఁ గ్రమముగా నధఃకుండలి యూర్ధ్వకుండలి యను పేర్లు గల వనియుఁ బోగులు చెప్పుదురు.) ప్రాణవాయువులును జఠరాగ్నియుఁ బిందునాదములును ఆ నాడియందే కలవు. ఈ సుషుమ్నానాడికి వెడమ భాగమునం దిడి యనునాడియుఁ గుడిభాగమునఁ బింగళ యనునాడియుఁ గలవు. ఇవియుఁ మూలాధారము మొదలు నాసికాగ్రమువఱకు వ్యాపించియుండును. వీనినుండియే నిశ్వాసము వచ్చును. ఎడమముక్కునుండి వచ్చునిశ్వాసము ఇడానాడినుండి వచ్చును. కుడిముక్కునుండి వచ్చునది పింగళానాడినుండి వచ్చును. ఈనాడులకుఁ గ్రమముగా పితృయాన మనియుఁ దేవయాన మనియుఁ బేర్లు గలవు. వీనిలో ధూమాదిమార్గ మనియు

అర్చిరాదిమార్గ మనియుఁ గూడ నందురు. యజ్ఞాదికర్మనిష్ఠులు ధూమాదిమార్గమునఁ బరలోకమునకుఁ బోవుదురు. కర్మఫలము ననుభవించి భూలోకమునకు మఱలివత్తురు. ఉపాసనలఁ జేసినవారు అర్చిరాదిమార్గమున (అనఁగా : పింగళానాడిమూలమునఁ బరలోకమునకుఁ బోవుదురు. అచ్చటఁ జతుర్ముఖునితోడ ముక్తు లగుదురు. కావున నీ రెండునాడులుకు ప్రధానములైనవి. ఇందు మొదటిది చంద్రమండలము నాశ్రయించియున్నది. రెండవది సూర్యమండలము నాశ్రయించియున్నది. కావుననే వీనికిఁ గ్రమమున చంద్రనాడియనియుఁ సూర్యనాడియనియుఁ బేర్లు. ఈ నాడులుకూడ మూలాధారమునుండియే యూర్ధ్వముగా వ్యాపించియున్నను సుషుమ్నానాడివలె నచ్చటనే జనించినవి కావు. నాభినాశ్రయించి కోడిగ్రుడ్డువంటియాకారముతో నాడీచక్రమను పేర నొకచక్రము కలదు. డెబ్బదిరెండువేలనాడులును ఆచక్రమునుండియే జనించుచున్నవి. పైఁజెప్పిన ఇడాపింగళానాడులు కూడ నిట్టివే.

మఱికొన్ని నాడులనుగూర్చి చెప్పెద వినుము. గాంధారి హస్తిజిహ్వా యను రెండు నాడులును నాడీచక్రమునుండి నేత్రమువఱకు వ్యాపించి దృష్టిని గలిగించుచున్నవి. పూష, అలంపూష యనునాడులు కర్ణములవఱకు వ్యాపించి వినునట్టిశక్తిని గలిగించును. శుక్లయనునాడి భ్రూమధ్యము నాశ్రయించియుండును. ఆభ్రూమధ్యమునకు క్రింది భాగము నాసికారంధ్రములు రెండును శ్రోత్రరంధ్రములు రెండును కలసి యొక్కటిగాయె యుండును. ఆస్థలమునకు శృంగాటక మనియుఁ జతుష్పథ మనియుఁ బేరు. ఇడాపింగళానాడులకు గంగాయమునలని పేర్లు గలవు. సుషుమ్నానాడికి సరస్వతి యని పేరుగల దని యిదివఱకే చెప్పియున్నాము. ఈమూఁడునాడులును భ్రూమధ్యమునఁగలయును. కావున నాస్థానమునకుఁ ద్రికూట మనియుఁ ద్రివేణీసంగమ మనియుఁ బేరు; మఱియును సరస్వతి యనునాడి నాడీచక్రమునుండి నాలుకకొనవఱకు వ్యాపించి మాటలాడించును. విశ్వోదరి యనునాడి యాహారమును భుజించును. పయస్విని యనునాడి కంఠమునం దుండియాఁకలి దప్పులఁ గలిగించుచు జలపానము నాచరించును. ఇవియుంనుఁగాక యానాడీచక్రమునుండి క్రిందికి వ్యాపించునాడులు కొన్నిగలవు. అందు మూఁడు ప్రధానములు. వానిలో రక్తా హ్వాయ మనునాడి శుక్రశోణితములను, సినీవాలినాడి మూత్రమును, కుహూనాడి మలమును వదలించును. శంఖినీ దామినీ యనురెండునాడులు అన్నరసమును గొనిపోయి శిరసునందుఁ జేర్చి యచ్చట దాని నమృతముగాఁ జేయించుండును. లంబికాయోగము నాచరించువారు ఆయమృతము జిహ్వాకు సోకుటచేతనే జరామరణములు లేనివార లగుచున్నారు.

ఇవి యన్నియును గాక హృదయస్థానమునందు నూఱునొక్కనాడులు గలవు. అం దొక్కనాడిమాత్రము బ్రహ్మరంధ్రమువఱకు వ్యాపించియుండును. దానికి బ్రహ్మ

నాడి యని పేరు. దానిమూలమునఁ బ్రాణత్యాగముఁజేసినవారు మోక్షము నొందుదు రని వేదాంతశాస్త్రములయందుఁ బ్రసిద్ధమై యున్నది. ఈవిధముగా వర్ణింపఁబడియున్న నాళములు డెబ్బదిరెండువేలనాడులయందును ప్రధానములై యున్నవని తెలిసికొనవల యును. ఇవి ఁగాక యూర్ధ్వముఖముగాను అధోముఖముగాను దిర్యఙ్ముఖముగాను ప్రసరించి యుండునాడు లెన్నియో గలవు. వీవిధరింపఁబడి యున్న నాడులలోఁగూడ నిడాపింగళా సుషుమ్నలు ముఖ్యములు. మోక్షమార్గమనిచెప్పఁబడియున్న బ్రహ్మనాడి యన్నినాడుల కును శిరోరత్నమువంటిదని తెలిసికొనవలయును.

ఈ విధముగాఁ బైకిని క్రిందికిని ప్రక్కకును వ్యాపించి సూక్ష్మమగురంధ్రములే స్వరూపముగాఁ గల డెబ్బదిరెండువేల నాడులయందును ప్రాణాదిదశవిధవాయువులును సంచరించుచు కదలుట కదలించుట పరుగెత్తుట ముడుచుట చూచుట ఎండునట్లుచేయుట అనుకార్యముల నాచరించుచున్నవి. ఆవాయువులలోఁ బ్రాణ మనువాయువు హృదయ స్థానమునం దుండి యిడాపింగళానాడులమూలమున పండ్రెండంగుళములవఱకు వెలికిఁ బోవుచు వచ్చుచుండును (ఇదియే నిశ్వాసము). అపానవాయువు గుహ్యస్థానమునందుండి యధోముఖముగ సంచరించుచు నచటనుండు నాడులమూలమున మలమూత్రశుక్లశోణిత ముల వెలివడఁజేయించుండును. ఉదాన మనువాయువు కంఠదేశమునం దుండి సుషుమ్నా నాడి నాశ్రయించి బ్రహ్మరంధ్రమువఱకు నూర్ధ్వముఖముగా వ్యాపించుచుండును. మనమునందు పుట్టినసంకల్పవికల్పముల నాలుక దవుడలు మొదలగునవయవములచేఁ బలి కించును. సుషుప్త్యవస్థయందు ఇంద్రియముల నన్నింటిని తనకడకుఁజేర్చి భద్రముగనుంచి మరల జాగ్రదవస్థ రాఁగానే వానినన్నిటిని స్వస్థానములయందు నిలుపును. జీవుఁడు దేహ మును విడిచిపోవునప్పుడును మరల శరీరమునందుఁ బ్రవేశించునప్పుడు నీవాయువే యాధా రము. దీని కన్నిష్టోమమే స్వరూపము. వ్యాన మనువాయువు సర్వశరీరమును వ్యాపించి వెలుపలి శీతోష్ణముల లోనికి నీడ్చుచు లోపలి శీతోష్ణముల వెలికిఁ దరుముచు నుండును. అన్నరసమును శరీరమున కంతకుఁ బంచియిచ్చుచుండును. సమాన మనువాయువు నాభి స్థానమునసుండి జఠరాగ్నికి జ్వాలఁగలిగించి భుజించివయూహారమును బక్వముఁ జేసి దానిరసమును నాడుల కన్నిటికిని బంచియిచ్చును. నాగ మనువాయువు త్రేనుపును గలి గించును. కూర్మ మనువాయువు కన్నులమూయంనట్లుఁ దెఱిచునట్లుఁజేయును. కృకర వాయువు తుమ్మునట్లుచేయును. దేవదత్తవాయువు వావులింతను గలిగించును. ధనంజయ మనువాయువు మృతమైనశరీరమును సహితము విడుపక యుబ్బునట్లు చేయును.

ఈ చెప్పఁబడినదశవిధవాయువులతోను పదియింద్రియములతోను గూడి మనస్సు శ్రోత్రేంద్రియమువలన శబ్దమును గ్రహించుచు, నేత్రేంద్రియమువలన సకలవిధములగు

రూపులను జూచుచు, త్వగింద్రియమువలన స్పర్శలను గ్రహించుచు, ఘ్రాణేంద్రియము వలన గంధము నాఘ్రాణించుచు, జిహ్వేంద్రియమువలన రుచుల నాస్వాదించుచు నుండును. అదియే హృదయకమలము. విషయానుభవుల గ్రహించుటకై యది యధో ముఖముగా నున్నది. కర్మేంద్రియములసహాయమువలన మాటలాడుట యిచ్చట నడచుట విసర్జించుట యానందించుట యను కార్యములనుగూడ నదియే చేయును. హృదయకమల మును స్థానముగాఁగైకొని బుద్ధి సంచరించుచుండును. అది ప్రాణవాయువునకును మనసు నకు నగ్రభాగమునం దుండును. దానికే బిందు వని పేరు. సకలవిధములగువాసనలకును కార్యకారణములకును అదియే యాశ్రయము. సుషుప్త్యవస్థయం దది యజ్ఞానరూప మును జెందును. జాగ్రదవస్థయందు అంతఃకరణరూపమును జెందును; దానికి స్వభావ ముగఁ జలనము లేదు. అయినను ప్రాణవాయువులయొక్కయు మనసుయొక్కయు కదలికచే నదియుంఁ గదలిన ట్లుండును. అనాదికాలమునుండియు మోక్షము గలుగువఱకు బహువిధము లగుకర్మల నాచరించునదియు వానిఫలముల ననుభవించునదియు నాబిందువే. కర్తృత్వ, భోక్తృత్వములు ఆబిందువునకేకాని యాత్మకు లేవు. ఇదియునుఁగాక.

నాదబిందుకళావివరణము

అవ. ఇట్లు బిందువును వర్ణించి నాదబిందుకళల యథార్థస్వరూపమును జెప్పు చున్నాఁడు:—

క. ప్రతనుప్రాణమనోగ్ర, స్థితబుద్ధియె బిందు వందుఁ జెలఁగెడియాత్మ
ప్రతిబింబమెకళ పవనో,న్నతఘోషమెసుమ్ము ప్రణవనాదముపత్నా.

టీ. పత్నా=బిడ్డా! ప్రత...ద్ధియె-ప్రతను=స్థూల సూక్ష్మకారణము లనుభేదములు గల శరీరములయొక్కయు, ప్రాణ=దశవిధప్రాణవాయువులయొక్క, మనః = మనస్సు యొక్కయు, అగ్ర=పైభాగమునందు, స్థిత=ఉన్న, బుద్ధియె, బిందువు=బిందువనఁబడును; అందుక్ =దానియందు (ఆబుద్ధియందు), చెల...బింబమే-చెలఁగెడి=ప్రకాశించునట్టి, ఆత్మ=పరబ్రహ్మమయొక్క, ప్రతిబింబమె=బింబమే, కళ=చిత్కళ యనఁబడును. పవనో ...మె-పవన = ప్రాణవాయువులయొక్క, ఉన్నత-అధికమైన, ఘోషమే = సంచార ధ్వనియే (అనఁగాఁ వాయువు నాడులయందు సంచరించుధ్వనియే), ప్రణవనాదము సుమ్ము=దశవిధప్రణవనాదము లనఁబడును సుమా! (వాయువు ధ్వనియే అన్ని తెఱంగుల వినవచ్చు నని భావము.)

తా. ఓపుత్రా! అతిసూక్ష్మము లగుప్రాణవాయువులయొక్కయుం మనసు యొక్కయుం నగ్రమునసుండుబుద్ధియే (జాగ్రదవస్థయందు బుద్ధి యనియుం సుషుప్త్యవస్థ యందు సర్వేంద్రియ లయస్థానమగుజ్ఞానమనియుం వ్యవహరింపఁబడుచున్న పదార్థమే) బిందు వనఁబడును. దానియందు ప్రతిఫలించియున్న పరమాత్మప్రతిబింబమే చిత్కళ.

పైవివరింపఁబడియున్న నాడులయందు ప్రాణవాయువులు సంచరించుటవలనఁ గలుగు శబ్దమే ప్రణవనాదము. ఇట్టు వీనిస్వరూపములను బాగుగ నెఱుఁగుము.

క. ఆనాదబిందుకళలం, గానంబడుచుండువానిఁ గనుపురుషుఁడై ప్ర
జ్ఞానఘనుఁడైన రాముఁడు, నానావిధతత్త్వములకు నాథుఁడు పుత్రా.

టీ. పుత్రా=పుత్రుఁడా! ఆనాదబిందుకళల్=పైనవివరింపఁబడిన నాదబిందుకళల యందు, కానంబడుచుండువాని=కనఁబడుచుండుపదార్థముల నన్నిటిని, కనుపురుషుఁడై=సర్వసాక్షియై చూచుచున్నవాఁడే, ప్రజ్ఞా...డు-ప్రజ్ఞాన=జ్ఞానమే (లేక జ్ఞానము యొక్క), ఘనుఁడైన = ఘనీభావముఁ బొందినట్లున్న (లేక ముద్దయైన, ఉప్పురాతి యందు ఎచ్చటఁ జూచినను లవణరసమునకంటె నితర మేదియుం లేనట్లు, ఆపరబ్రహ్మమునం దెచట జూచినను జ్ఞానముకంటె వేఱగు పదార్థము లేదని భావము.), రాముఁడు =పరబ్రహ్మస్వరూపుఁడైన శ్రీరాముఁడు, నానా ..ములకుక్ - నానావిధ = అనేకవిధములైన, తత్త్వములకుక్=ప్రాణములు ఇంద్రియములు మొదలగు సకలపదార్థముల కును, నాథుఁడు=ప్రభువైనవాఁడు.

తా. ఓకుమారా! ఈనాదబిందుకళలయందు నేవేవి కానవచ్చునో వాని నన్నిటిని చూచుచుండు సాక్షియే శ్రీరాముఁడు. జ్ఞానమే స్వరూపముగాఁ గలవాఁడు. స్థూలములును సూక్ష్ములు నగుభూతభౌతికముల కన్నిటికిని ప్రభు వగువాఁడు.

అవ. ఇట్లు ప్రసంగమువలన నాదబిందుకళలపరమార్థస్వరూపమునుగూర్చియుఁ బరమాత్మనిస్వభావమును గూర్చియుఁ జెప్పి తదుపసంహారపూర్వకముగాఁ బ్రకృతము నుపక్రమించుచున్నాఁడు:—

సీ. అట్టిశ్రీరాయతత్త్వాభాసకళతోడ
నెనసినయాబిందు వెల్లప్రొద్దు
మార్తాండచంద్రాగ్నిమండలాన్వితసూక్ష్మ
చతురగ్రమునకు సరి నధోము
ఖంబుగా నున్న హృత్కమలంబుతో బహి
ర్ముఖమై స్వవిషయానుభూతిఁ దగిలి
మానక పవమానమానసేంద్రియదేహా
సంగతి నూరక సంచరించు

తే. నట్లు గావున దశనాడి కాంతరస్థ
దశవిధేంద్రియపవనచిత్తముల నెల్ల
వాంసతత్త్వానుభవమున నడఁచి నిలిపి
యచలముగఁ జేయు మంతట నాంజనేయ. 167

టీ. ఆంజనేయ, అట్టి...తోడక - అట్టి = పూర్వోక్తమైన, శ్రీరామతత్త్వ = రాముని యథార్థస్వరూపమగు పరబ్రహ్మముయొక్క,ఆభాస=ప్రతిబింబమైన, కళతోడక = చిత్కళతో, ఎనసినయాబిందువు-ఎనసిన=కూడియున్న, ఆబిందువు=ఆబుద్ధి, ఎల్లప్రొద్దుక = సర్వకాలమునందును, మార్తా...నకుక - మార్తాండ = సూర్యునియొక్కయు, చంద్ర = చంద్రునియొక్కయు, అగ్నిమండల = అగ్నియొక్కయు మండలముతో, అన్విత = కూడుకొనియున్న, సూక్ష్మచక్షుఃజ్ఞానేత్రముయొక్క, అగ్రమునకుక = చివరకు (భ్రూ మధ్యమునకు), సరిక = సూటిగా, అధోముఖంబుగానున్న = క్రిందివిపునకుఁ దిరిగియున్న, హృత్కమలంబుతోక = హృదయకమలముతోఁగూడ (మనస్సుతో హృదయకమల మను పేరఁ గమలాకారమై యధోముఖమగుమాంసపిండ మొకటి హృదయమునఁ బ్రత్యే కముగ మన్నది. అదియే మనసున కాధారమని యోగులు చెప్పుదురు), బహిర్ముఖమై = వెలుపలికివచ్చి (బాహ్యవృత్తి కలదియై యుంట), స్వవి...గిలి-స్వవిషయ = తనకు విష యము లగుశబ్దాదులను, అనుభూతిఁదగిలి = అనుభవించుటయందు మరగి, మానక = విడు వక, పవ...పతిక -పవమాన=ప్రాణవాయువులతోను, మానస=మనస్సుతోను, ఇంద్రియ= ఇంద్రియములతోను, దేహ = స్థూలసూక్ష్మశరీరములతోను (కారణశరీరము సర్వ వృత్తులకును లయస్థానము గావున నీబిందువునకు (అనఁగా బుద్ధికి) ఆశరీరముతో సంబంధ మున్నను చలనము గల్గుటకు వీలులేదు కావున నాశరీరమునుగూర్చి యిచట చెప్పఁబడ లేదు.) సంగతిక =సంబంధించి, ఊరకసంచరించుక =నిష్కారణముగ లోపలికిని వెలుపలి కిని దిరుగుచుండును. కావునక, దళ...నెల్లక-దళనాడికా = ముఖ్యములైనపదినాడుల యొక్కయు, అంతర=లోపల, స్థ=ఉన్న, దళవిధ = పదివిధము లగు, ఇంద్రియ=ఇంద్రి యములు, పవన=ప్రాణవాయువులు, చిత్తములనెల్లక = మనసు వీని నన్నిటిని, హంస తత్త్వానుభవమునక = అనుభవపూర్వకముగ జీవుని యథార్థస్వరూపమును తెలిసికొనుటచే, అడఁచి = నశింపఁజేసి, నిలిపి = నిశ్చలనముచేసి, అచలముగక = కొంచెమైనను కదలకుండునట్లుగ, చేయుము. అంకటక =విడవు.

తా. ఓఆంజనేయా ! పరమాత్మప్రతిబింబ మని చెప్పఁబడి యున్నకళతోఁ గూడి, యాబిందువు సర్వకాలములయందు భ్రూమధ్యమునకుఁ జక్కఁగఁ గ్రింద పఱ్ఱ స్థలమునం దధోముఖముగా నున్నహృదయకమలముయొక్కయగ్రమున నిలిచియుండును. ఆహృదయకమలమూలమున వెలికి వచ్చుచు సకలవిధము లగువిషయానుభముల ననుభ వించుచుఁ బ్రాణవాయువులతోను మనస్సుతోను ఇంద్రియములతోను గూడి సర్వదా సంచరించుచుండునే కాని యొక్కచో నిలువదు. అది నిలువకున్న మనఃప్రాణములు స్థిరము లగుటయుఁ దారకయోగనిష్ఠ కుదురుటయుఁ సంభవింపదు కదా! కావున హంస

తత్త్వస్వరూపము నెఱింగి యూఁపింపువును స్థిరముగఁ జేయుమ. మైన వర్ణింపఁబడి యున్నపదినాడులలోను విహరించునింద్రియప్రాణమనంబుల నిశ్చలములఁ జేయుము.

అవ. హంసతత్త్వానుభవము నభివర్ణించుచున్నాఁడుఁ—

ఆ. ఇంద్రియముల నిగ్రహించి ప్రాణములతోఁ
మానసమును గూర్చి వానితోడ
హంస యనఁగ నొప్పు నక్షరద్వయము యో
జించి సంతతము భజింపవలయు. 168

టీ. ఇంద్రియములక్, నిగ్రహించి=జయించి, ప్రాణములతోక్=ప్రాణవాయువులతో, మానసముక్=మనస్సును, కూర్చి=చేర్చి, వానితోడక్=ఆప్రాణములతోను, మనసుతోను, హంసయనఁగక్=హంసయనెడు, ఒప్పునక్షరద్వయంబుక్=ఒప్పుచున్న రెండక్షరములను, యోజించి=చేర్చి, సంతతము=ఎల్లప్పుడును, భజింపవలయఁక్=జపింపవలయును. అది ఎట్లంటేని=ఆజపించుట యెట్లనఁగా.

తా. మొట్టమొదట నింద్రియముల వానివానివృత్తులనుండి మరలించి వానితోఁ బ్రాణములఁ జేర్చి యందు మనస్సును సంధించి (అనఁగాఁ నన్నిటి నేకాగ్రముగఁ జేసి) యాప్రాణమనస్సులతోఁగూడ హం, స అను రెండక్షరములను జేర్చి సర్వకాలములయందును సేవింపవలయును. (ధ్యానింపవలయును అనుట. ఇదియే హంసతత్త్వానుభవము. ఇదియే అజపాగాయత్రి.)

అవ. సంక్షేపముగాఁ జెప్పఁబడిన హంసతత్త్వానుభవమును (లేక హంసమంత్ర జపప్రకారమును) విస్తరించుచున్నాఁడుఁ—

సీ. అనిశంబు పద్మాసనాసీనుఁడై చూపు
లమరంగ నాసికాగ్రమున నిలిపి
యింద్రియంబుల నెల్ల నిట్టట్టు వోనీక
మదిచేతఁ దిరముంగాఁ గుదియఁబట్టి
ప్రాణాదిదశవిధపవనంబులను వికా
రము లంటకుండఁ జొక్కముగ నునిచి
కామరాగాదిసంకల్పవర్ణనము గా
స్వాంతంబు నరసి నిశ్చలముఁ జేసి
తే. యనిలమానసములతోడ హంసమంత్ర
ముమురఁ గూర్చి జపించుచు నంతమీఁద
హృదయనభమున బిందువు గదల కుండఁ
బెంపుగా నాదకళల వీక్షింపవలయు. 169

టీ. అనిశంబు=ఎల్లప్పుడు, పద్మాసనాసీనుఁడై=పద్మాసనమునఁగూర్చుండి, చూపులు, అమరంగక్=చక్కఁగ, నాసికాగ్రమునక్=ముక్కుకొనయందు, నిలిపి=ఉంచి, ఇంద్రియంబులన్నెల్లన్, ఇట్టట్టుపోనీక=చలింపనీక, మదిచేతక్=మనోబలముచేత, తిరముగాఁ=నిశ్చలముగా (లేక దృఢముగా), కుదియఁబట్టి = నిర్బంధించి, ప్రాణా...లక్-ప్రాణాది=ప్రాణము మొదలగు, దశవిధపవనంబులక్=పదివిధములగు వాయువులను, వికారములు=మార్పులు, ఆంటకుండక్=కలుగకుండ, చొక్కముగ నునిచి=బాగుగ నిలిపి, కామ...ముగాక్-కామరాగాది=కామము రాగము మొదలగు, సంకల్పవర్జనముగాక్=సంకల్పములు లేకుండునట్లుగా, స్వాంతంబుక్=మనసును, అరసి = విమర్శించి, నిశ్చలముచేసి=చలనము లేకుండఁజేసి, అనిలమానసములతోడక్-అనిల=ప్రాణవాయువులతోను, మానస=మనస్సుతోను, హంసమంత్రము=హంసయనెడు మంత్రమును, అమరక్=ఒప్పునట్లుగా, కూర్చి=చేసి, జపించుచుక్ = జపముచేయించు, అంతమీఁదక్ = తర్వాత, హృదయనభమునక్ = హృదయాకాశమునందు, బిందువు కదలకుండక్ = బుద్ధి చలింపకుండఁజేసి, పెంపుగాక్=దినదినమున కభివృద్ధి యగునట్లుగా, నాదకళలక్-నాద = దశవిధ ప్రణవ నాదములను కళలక్ = చిత్కళలను, వీక్షింపవలయున్క్=చూడవలయును.

తా. సాధకుఁడగువాఁడు పద్మాసనస్థితుఁడై కూర్చుండి దృష్టిని నాసికాగ్రమునై నిలిపి (లేక నాసికాగ్రమును జూచువానివలె దృష్టినిఁగదలక నిలిపి) ఇటునటు వీక్షింపక దశవిధేంద్రియములఁ జలింపనీక మనశ్శక్తిచే స్థిరములఁ గావించి యామనస్సునుగూడ కామము రాగము మొదలగు సంకల్పవికల్పములచేఁ జెదరకుండనట్లు వికాగ్రభావమునొందించి ప్రాణవాయువులకు వికారములులేకుండునట్లుచేసి ఆమనఃప్రాణములతోఁ హంసమంత్రమునుగూర్చి జపింపవలయును. (అనఁగాఁ ప్రాణముతోఁజేర్చి హంసమంత్రమును జపించుచు మనసు నామంత్రాధిదేవతయందే నిలుపవలయును.) ఇదియే హంసతత్త్వానుభవము. ఇట్లు సర్వకాలములయందు నాచరించుచు హృదయాకాశమునందున్న బిందువు చలింపకుండునట్లు చేయవలయును. హంసతత్త్వానుభవము కలుగఁగానే బిందువు తనంతఁదానే నిలుచును. అచట సాధకుఁడాచరింపవలసిన ప్రయత్న మేదియును లేదు. ఇట్టాబిందువు స్థిరముకాఁగానే నాదకళలు గోచరము లగును. కావున నీహంసతత్త్వానుభవము రాజయోగికి ప్రథమకర్తవ్యము.

అవ. ఇట్లు మంత్రము నెఱింగించి దానియర్థమును వివరించుచున్నాఁడు:—

హంసశబ్దార్థవిచారము

ఆ. నాదబిందుకళల కాదిరై ద్రష్ట రై
సర్వదృశ్యములకు సాక్షి యగుచుఁ

జిత్స్వరూప మైనశ్రీరామతత్త్వమా
నమల మగుహాకార మాంజనేయ! 170

టీ. ఆంజనేయ! నాదబిందుకళలకున్ - నాద = ప్రణవనాదములకు, బిందు= బుద్ధికి, కళకున్ =చిత్కళకు, ఆదియై=కారణభూతుఁడై, ద్రష్టయై=ఆనాదబిందుకళలను జూచువాఁడై, సర్వ...లకున్ -సర్వ=సమస్తములైన, దృశ్యములకున్ = ఈకనఁబడుపదార్థముల కన్నిటికిని, సాక్షియగుచున్ = ప్రకాశకుఁడగుచు, చిత్స్వరూపము=జ్ఞానస్వరూపము, ఐనశ్రీరామతత్త్వము ఐన=ఐనట్టి, శ్రీ = శోభాయుక్తుఁడైన, రామతత్త్వము = శ్రీరామునియొక్క యథార్థస్వరూపము (అనఁగాఁ బ్రహ్మము), అమలము = పరిశుద్ధము, అగుహాకార మాన్ -అగు=ఐన, హాకారమాన్ = హాకార మగును. (అనఁగాఁ పరబ్రహ్మస్వరూపము హాకారార్థ మనుట.)

తా. ఓఆంజనేయా! ఆహంసమంత్రమును జపించునప్పుడు దానికర్థమగు పదార్థమును భావించుచుండవలయునను గావున దాని నెఱిఁగించెద వినుము. ఆమంత్రమునందు హాకారము, సకారము అనుస్వారము అనునవి కలవు. అందు నాదబిందుకళల కుత్పత్తిస్థానమైనట్టియుఁ వానిని వేఱువేఱఁ దెలిసికొనునట్టియు, వానినే యన నేల? సకలప్రపంచమును: దనజ్ఞానశక్తిచేఁ బ్రకాశింపఁజేయునట్టియుఁ నాశ్రీరామునకుఁ (బ్రహ్మమే)హాకారమున కర్థమైయుండున్నాఁడుఁ.

తే. మహితదేహేంద్రియప్రాణమానసాది
దృశ్యరూపిణియును జడాత్మికయుఁ త్రిగుణ
కలితయు ననాదియు మహావికారి యైన
ప్రకృతి యగును సకారంబు పరమపురుష. 171

టీ. పరమపురుష=పురుషశ్రేష్ఠా ! ఆంజనేయా, మహి...ణియంను-మహిత=ఒప్పుచున్న, దేహ=దేహము, ఇంద్రియ=ఇంద్రియములు, ప్రాణ=ప్రాణములు, మానసాది = మనస్సు మొదలైన, దృశ్య=దృశ్యములే (కనఁబడుప్రపంచమే), రూపిణియంను=స్వరూపముగాఁ గలదియుఁ, జడాత్మికయున్ =చైతన్యశక్తి లేనిదియుఁ, త్రిగుణకలితయున్ =సత్త్వరజస్తమోగుణములతోఁ గూడినదియుఁ, అనాదియున్ = అనాదిసిద్ధమైనదియుఁ, మహావికారి=లెక్కకుమిక్కిలియగు మార్పులుకలదియుఁ, ఐనప్రకృతి=ఐనమాయాశక్తి, సకారంబు=సకారము, అగున్ =అవును. (ప్రకృతియే సకారార్థ మనుట.)

తా. పురుషరత్నమా ! దేహము ఇంద్రియములు మనసు మొదలగుదృశ్యపదార్థములే స్వరూపముగాఁ గలిగినట్టియుఁ, అచేతన యైనట్టియుఁ, సత్త్వరజస్తమోగుణమయయైనట్టియుఁ, నానావిధములగు వికారముల కాశ్రయమైనట్టియుఁ మూలప్రకృతియే యీమంత్రమునందలి సకారమున కర్థము.

అవ. ఈక్రిందిపద్యమున ననుస్వారార్థనిర్ణయపూర్వకముగ పదార్థవివరణమును ముగించి వాక్యార్థమును వివరించుచున్నాఁడు:—

క. వినుమా పురుషప్రకృతుల
ఘనతాదాత్మ్యంబు మధ్యగతబిందువు గా
వున హంస యనఁగ జీవుఁ
డనిలమనోయుక్తుఁ డగుచు నతఁడు వెలుంగున్. 172

టీ. వినుము. ఆపు...ఱు-ఆ పురుషప్రకృతుల = ఆమాయాబ్రహ్మములయొక్క, ఘన=అధికమైన, తాదాత్మ్యంబు=తాదాత్మ్యసంబంధము, మధ్యగతబిందువు = హకార సకారములకు నడుమ నున్న యనుస్వారము. (అనఁగా: హంసమంత్రమునందలి హకార సకారములకు నడుమనున్న యనుస్వారమునకు మాయాబ్రహ్మలసంబంధమే యర్థ మనుట.) కావునన్, హంస యనఁగన్ = హంస యనఁగా, జీవుండు (హంసపదమునకు జీవుఁడర్థ మనుట మాయ యనిన నవిద్య యనిన నొకప్రకృతియే కావునను దానిచే నావరింపఁబడియున్న బ్రహ్మమే జీవుఁడు కావునను ఇట్లు చెప్పఁబడెను.) అతఁడు = ఆజీవుఁడు, అనిలమనోయుక్తుఁడగుచున్=ప్రాణములతోను మనసుతోను గూడినవాఁడై, వెలుఁగున్ ప్రకాశించును.

తా. ఆజీవబ్రహ్మల కనాదినుండియుఁ గలయభేదసంబంధమే యనుస్వారమున కర్థము. కావున హంస యను మంత్రమునకు జీవుఁ డని సముదాయార్థము. మాయచే నావరింపఁబడియున్న బ్రహ్మమునేకదా జీవుఁడనుచున్నాము. ఆజీవుఁడే ప్రాణవాయువ్రుల తోను మనసుతోను గూడి విహరించుచుండును.

అష్టదళపద్మమున హంస తిరుగునప్పుడు గలిగెడు గుణవిశేషముల వివరము.

అవ. ఈహంసను పక్షీరూపముగా వర్ణించుచున్నాఁడు:—

వ. ఇట్లు నిర్వికారుం డైనపురుషునకుఁ గేవలజడాత్మిక యైనప్రకృతి కిం బ్రత్యేకంబుగాఁ గర్తృత్వభోక్తృత్వాదిరూపసర్వసంసారంబు ఘటింప దట్లు గావున హకారస్వరూపకుం డైనయాత్ముం డాత్మశక్తి యైనసకారంబుతో ననోన్యతాదాత్మ్యథ్యానరూపంబునఁ గూడి హంసస్వరూపకుం డైనజీవుం డై నవద్వారపురంబునం బ్రవేశించి వివిధేంద్రియ ప్రాణమనోయుక్తుం డై పంజరాంతరంబున మెలంగు పులుంగు తెఱంగునం జిక్కి వెడల నుపాయంబు గానక నానావిధ భోగంబు లనుభవించుచుం గ్రీడించునట్టిహంసకు సగ్గిపోమ్ములు

పట్టుంబు లోంకారంబు శిరంబు ద్రినేత్రంబు ముఖంబు రుద్రరుద్రా
ణులు చరణంబుల్గై యొప్పార భానుకోటిప్రతీకాశంబై కాష్ఠంబుల
యందు వహ్నియుఁ దిలలయందుఁ దైలంబు తీరంబులయం
దాజ్యంబు వ్యాపించి యున్నచందంబున బ్రహ్మాది స్తంబపర్యంత సర్వ
భూతంబులయందు హృదయకమలం బధిష్ఠించియుండు నందుఁ
బూర్వదళంబునఁ బుణ్యమతియు నాగ్నేయదళంబునఁ నిద్రాల
స్యాదులు యామ్యదళంబునఁ గ్రౌర్యశేముషియు నైరృతిదళంబునఁ
బాపబుద్ధియుఁ బశ్చిమదళంబునఁ గ్రీడయు వాయవ్యదళంబున గమ
నాదిమనీషయు సౌమ్యదళంబున రతిప్రీతియు నీశాన్యదళంబున
ద్రవ్యాదానంబు మధ్యంబున వైరాగ్యంబుఁ గేసరంబుల జాగ్రదవ
స్థయుఁ గర్ణికయందు స్వప్నంబులింగంబునసుషుప్తియుఁబొందుచుండు
మఱియు నెప్పుడు పద్మత్యాగి యగు నప్పుడు నాదంబున విలీనం
బగునది తురీయం బన్నాదం బాధారాదిబ్రహ్మరంధ్రపర్యంతంబు
శుద్ధస్ఫటికసంకాశం బై నిండియుండు నదియె పరమార్థతత్త్వ
రహస్యం బని యోగీశ్వరులచేతఁ జెప్పంబడు నట్లగుటం జేసి. 173

టీ. ఇట్లు=ఈవిధముగా, నిర్వికారుండు = మార్పులు లేనివాఁడు, ఏనపురుష
నకున్=ఏనట్టి బ్రహ్మమునకును, కేవలజడాత్మక - కేవల = సంపూర్ణముగా, జడాత్మక =
చైతన్యము లేనిది, ఏనప్రకృతికిన్=ఏనట్టి మాయకును, ప్రత్యేకంబుగాన్=వెవ్వేఱుగా,
కర్తృత్వ ..రంబు-కర్తృత్వ = ఒకదాని నాచరించుట, భోక్తృత్వ=దానిఫలము ననుభ
వించుట, ఆదిరూప=మొదలైన యాకారముగల, సర్వ = సమస్తమైన, సంసారంబు,
ఘటింపదు=కలుగనేరదు, అటుగావునన్=కాఁబట్టి, హకారస్వరూపకుండు = హకార మే
స్వరూపముగాఁ గల (హకారమున కర్థమైన), ఏనయాత్ముండు = ఏనట్టి బ్రహ్మము, ఆత్మ
శక్తి = తనశక్తి (పరబ్రహ్మయొక్క శక్తియే ప్రకృతి యని మునుపే నిరూపించి
యుంన్నాము.) ఏనసకారంబుతోన్=ఏనట్టి సకారముతో, అన్యో...ఖునన్.అన్యోన్య=
ఒకదానితో నొకదానికిఁగల, తాదాత్మ్య=తాదాత్మ్యమును (తాదాత్మ్యమనఁగా భ్రాంతి
సిద్ధసంబంధ మని మునుపే నిరూపించియుంన్నాము), ధ్యానంబునన్=ధ్యానించుట యను
స్వరూపముతో, కూడి=చేరి (సంబంధపడి),(ఆనఁగా: పురుషునితో ప్రకృతియుఁ బ్రకృ
తితోఁ బురుషుండును చేరినట్లు తోఁచి) హంసస్వరూపకుండు = హంసమంత్రరూపుఁడు,
ఏనజీవుఁడై=ఏనట్టి జీవుఁడుగా (మాయతో సంబంధించుటవలన బ్రహ్మమునకు జీవత్వము
కలిగె నని భావము), నవద్వారపురంబునన్=తొమ్మిదిద్వారములుగల యీ దేహమందు,

ప్ర వేశించి, వివి . భ క్తుండు-వివిధ = అనేకము లైన, ఇంద్రియ=ఇంద్రియములతోను, ప్రాణ=ప్రాణవాయువులతోను, మన=మనస్సుతోను, యు క్తుండై=కూడినవాడై, పంజ రాంతరంబునన్ =పంజరములోపల, మెలఁ...గునన్ -మెలఁగు=ఉన్న,పులుఁంగు లెఱుఁగునన్ =పక్షివలె, చిక్కి, వెడలన్ = వెలికిఁబోవుటకు, ఉపాయంబు, కానక = తెలిసికొనలేక, నానావిధభోగంబులు-నానావిధ = అనేకవిధములైన, భోగంబులు = పుణ్యపాపమిశ్ర కర్మములవలనఁ బుట్టిన సుఖదుఃఖ మిశ్రఫలముల యనుభవములను, అనుభవించుచున్, క్రీడించునట్టి హంసకున్ =క్రీడించుచున్న హంసకు (జీవునకు), అగ్నీషోములు = అగ్ని యమును, జంద్రుఁడును, పక్షంబులు = రెక్కలు, (ఈజీవుని హంసపక్షిగా వర్ణించు చున్నాఁడు.), ఓంకారంబు=ప్రణవము, శిరంబు=శిరస్సు, త్రినేత్రంబు=జ్ఞాననేత్రమును ముఖంబు=మొగము, రుద్రరుద్రాణులు-రుద్ర = ఈశ్వరుఁడును, రుద్రాణులు = పార్వతి యును, చరణంబులై=పాదంబులై, ఒప్పారన్ = ఒప్పుచుండఁగా, భానుకోటి = కోటి సూర్యులతో, ప్రతీకాశంబై=సమానుఁడై, కాష్ఠంబులయందున్ =కట్టెలయందు, వహ్ని యున్ =అగ్నియును, తిలలయందున్ =నువ్వులయందు, తైలంబున్ =నూనెయు, క్షీరంబుల యందున్ =పాలయందు,ఆజ్యంబు=ఘృతంబును, వ్యాపించియున్నచందంబునన్ =వ్యాపించి యున్నట్లు, బ్రహ్మాది...యందున్ -బ్రహ్మాది = చతుర్ముఖుఁడు మొదలు, స్తంబపర్యంత = గడికపోఁచవఱకుఁగల, సర్వభూతంబులయందున్ = సకలజంతుజాలయందును, హృదయ కమలంబు=హృదయపద్మమును, అధిష్ఠించియుండున్ = ఆశ్రయించియుండును (జీవుఁ డగు నీహంస లేనిచోటే లే దనుట). అందున్ = ఆ హృదయకమలమునందు, పూర్వ దళంబునన్ = తూర్పుదిక్కునందున్న రేకుపై నాహంస సంచరించునప్పుడు పుణ్య మతియన్ = పుణ్యములఁ జేయవలయుం నను నిచ్ఛయు, ఆగ్నేయదళంబునన్ = అగ్ని దిక్కున నుండుదళమున సంచరించునప్పుడు, నిద్రాలస్యాదులు-నిద్ర = నిదురయును, ఆలస్య = సోమరితనమును, ఆదులు = ఱంకలి దప్పి మొదలగునవియును, యామ్యదళం బునన్ =దక్షిణపుపైపునన్న రేకునందు, క్రౌర్యకేముషియున్ =క్రూరబుద్ధియు, నైఋతి దళంబునన్ = నైఋతిపార్శ్వమునన్న రేకునందు, పాపబుద్ధియున్ = పాపము చేయ వలయుంనను తలంపును, పశ్చిమదళంబునన్ = పడమటిరేకునందు, క్రీడయున్ = ఆట యందలి యిచ్ఛయు, వాయవ్యదళంబునన్ = వాయుపుదిక్కునన్న రేకునందు హాస తిరుగునప్పుడు, గమ...షయున్ -గమన=నడచుట, ఆది = మొదలగువానియందలి, మతీ షయున్ = బుద్ధియును, సౌమ్యదళంబునన్ = ఉత్తరపుదిక్కునందున్న రేకునందు, రతి ప్రీతియున్ =రతియందలి యిచ్ఛయు, ఈశాన్యదళంబునన్ = ఈశాన్యదిక్కునం దున్న రేకునందు, ద్రవ్యాదానంబున్ -ద్రవ్య=ద్రవ్యమును, ఆదానంబున్ = ఇయ్యవలయుంనని (లేక తీసికొనవలయుంనని)తలంపును, మధ్యంబునన్ =పద్మమొయొక్క నడిమిభాగమునందు

హంసనిలిచియున్నప్పుడు, వైరాగ్యంబుక్ = వైరాగ్యమును, కేసరంబులక్ = పద్మ కేసరముల యందు, జాగ్రదవస్థయం, కర్ణికయందుక్ = దుద్దులయందు, స్వప్నంబు = స్వప్నావస్థయం, లింగంబునక్ = తామరదుంపయందు, హంసయున్నప్పుడు, సుషుప్తియంక్ = సుషుప్త్యవస్థయం:ను, పొందుచుండుక్ = కలుగుచుండును. మఱియంక్, ఎప్పుడు = ఏ సమయము నందు, పద్మత్యాగియగుక్ = ఆ హంసపద్మమును విడుచునో, అప్పుడు = ఆసమయమున, నాదంబుక్ = ప్రణవనాదంబునందు (ప్రణవమునకు పరబ్రహ్మ యర్థము. కావునను సాక్షి యగుజీవునకు నాదమునందు నిలయము సంభవింపదు కావునను ఇచ్చటినాదశబ్దముచే పర బ్రహ్మమే చెప్పఁబడెనని యూహించునది), విలీనంబగుక్ = లయమునొందును. అది = ఆద్వైక్యము, తురీయంబు = తురీయావస్థ, అనాహతంబు = ప్రణవార్థమగునాపరబ్రహ్మము, ఆధారాదిబ్రహ్మరంధ్రపర్యంతంబు = ఆధారము మొదలు బ్రహ్మరంధ్రమువఱకు, శుద్ధ... శంబై-శుద్ధ=నిర్మలమైన, స్ఫటిక = స్ఫటికరత్నముతో, సంకాశంబై = సమానమైనదై, నిండియుండుక్ = వ్యాపించియుండును, అదియే=ఆబ్రహ్మమే, పర...బని-పరమార్థ = సత్యమైన, తత్త్వ=స్వరూపమయొక్క (జీవనస్వరూపమయొక్క), రహస్యంబని=గోప్య విషయమని (అనఁగా: నందఱికిను తెలియశక్యమగుజీవయథార్థస్వరూపమని), యోగీశ్వ రులచేతక్ = శ్రేష్ఠు లగుయోగులచే, చెప్పఁబడుక్ = పలుకఁబడుచున్నది. (బ్రహ్మ సర్వ వ్యాపకుఁడే యైనను యొకదేశమునందే యున్నాఁడని చెప్పుట శిష్టులకు సుఖముగాఁ దెలియకొఱకని యెఱుంగునది). అట్లగుటంజేసి = కావున.

తా. పరబ్రహ్మము నిర్వికారుఁ డగుటచేతను మాయయం చేతన మగుటచేతను కర్తృత్వ భోక్తృత్వాదిరూప మగునీసంసార మిం దెవ్వరికిని సంభవింపదు. సంసార మన్ననో యనుభవసిద్ధముగనున్నది. కావున నీమాయాబ్రహ్మలకేనియో సంబంధమొకటి యుండితీరవలయును. ఆసంబంధముకూడ సత్యమైనచో నెప్పటికిని నశింపదు. కావున ముక్తి యనునదియే లేకపోవలసివచ్చును. కావున నాసంబంధము తాదాత్మ్యసంబంధ ముగా నుండవలయును. సంయోగసంబంధ మనినయెడల పరమాత్మ నవికారుఁడు కావలసి వచ్చుటచేత నదియుక్తము కానేరదు. (సమవాయసంబంధము వేదాంత మతములోలేదు.) కావున నధ్యాసరూపమగు తాదాత్మ్యసంబంధమే యిచ్చటఁ జెప్పనొప్పియున్నది. మాయా బ్రహ్మ లనాదులగుటచే వారలకుఁ గలసంబంధముకూడ ననాదియే కావలసివచ్చుచున్నది. ఇట్టితాదాత్మ్యసంబంధముచే నాపరబ్రహ్మము మాయానహితుఁడై శరీరమునఁ బ్రవేశించి సకలసంసారము ననుభవించుచు హంస (జీవుఁడు) యని పేర్కొనఁబడుచున్నాఁడు. ఆహంస పంజరమునందుఁ జిక్కినహంసపక్షివలె వెలికిఁ బోనేరక, శరీరమునందే విహరించు చున్నది. ఆహంసకు చంద్రాగ్నులు రెక్కలు, ఓంకారము శిరస్సు, జ్ఞానక్షేత్రము ముఖము. శశ్వధుఁడును పార్వతియుఁ బాదములు. ఇట్టిరూపముతో నాహంస తిలలయందు తైలం

ఖను తీరమునందు ఘృతంబును వ్యాపించియున్నట్లు చతుర్ముఖబ్రహ్మము మొదలు గఱిక పోచవఱకుఁగలసర్వపదార్థములయందును వ్యాపించియున్నది. హృదయకమలము నాశ్ర యించి కోటిసూర్యులవలె వెలుఁగుచున్నది. ఆహృదయకమలమున నెనిమిదిదళములుగలవు. అందుఁ దూర్పున నున్నదళముపై నీహంస విహరించు చుండునేని మనమునందు పుణ్య కార్యవిషయములగు సంకల్పములు జనించును. ఆగ్నేయదిశయందలి దళమున నిద్రయుం నాలస్యము మొదలగునవియుం కలుగును. దక్షిణదళంబున క్రూరబుద్ధియు, నైరృతిదిశయందలి దళమున పాపవృత్తులు నుద్భవించును. పశ్చిమదళమున నాహంస విహరించునప్పుడు క్రీడ యందలి యభిరుచియు, వాయవ్యదళమున నిలిచి యున్నప్పుడు నడువవలయుం ననుతలం పును, ఉత్తర దళముననున్నప్పుడు రతియందలి యిచ్ఛయు, ఈశాన్యదళమున ధనధాన్యము నందలి సంకల్పమును సంభవించును. కమలమధ్యమునం దున్నప్పుడు వైరాగ్యము పుట్టును. కేసరములందును గర్ణికయందును తొడిమెయందును క్రమముగ జాగ్రత్స్వప్నసుష్ప్త్యవస్థ లనుభవింపఁబడును. ఇదియుంనుఁగాక నాహంస పద్మము నెప్పుడు విడుచునో యప్పుడు ప్రణవార్థ మని యిదివఱకుఁ జెప్పఁబడియున్న ఘంటానాదమునందు లయము నొందును. ఆనాదము మూలాధారము మొదలు బ్రహ్మరంధ్రమువఱకు నేకవిధముగ వ్యాపించియున్నది. అదియే పరబ్రహ్మతత్త్వరహస్య మని యోగులు చెప్పుదురు. కావున.

హంసాదిలయస్థానసూచనము

క. దేశికనాథునిమహదుప, దేశమువలనఁ బివేకదృష్టివలనఁ ద
న్నాశస్థలము సుషుమ్నా, దేశంబని దానికీలుఁ దెలియఁగవలయున్.

టీ. దేశి...నఁ-దేశికనాథుని = సద్గురునియొక్క, మహత్ = గొప్పదియగు, ఉపదేశమువలనఁ=బోధవలనను, వివేకదృష్టివలనఁ=జ్ఞానదృష్టివలనను, తన్నాశస్థలము= ఆజీవరూప మగుహంసయొక్క లయమునకు (అనఁగా: ఆహంస పరబ్రహ్మమునందు లీన మగుటకు) స్థానము. సుషుమ్నాదేశం బని=సుషుమ్నానాడి మధ్యభాగమని (హృదయకమ లమునందు దహరాకాశమనుపేర నొకయాకాశముకలదని శ్రుతులయందు చెప్పఁబడి యున్నది. యోగశాస్త్రమునందు సుషుమ్నానాడిమధ్యభాగమే దహర మని చెప్పఁబడి యున్నది. ఆసుషుమ్నానాడికూడ మూలాధారము మొదలు బ్రహ్మరంధ్రమువఱకు నున్నది కావున నట్లుచెప్పినను విరోధము కలుగ దని తెలిసికొనవలయును.) దానికీలు = దాని రహస్యమును, తెలియఁగ వలయుఁ=తెలిసికొనవలయుఁను.

తా ఆచార్యునియుంపదేశము ననుసరించియుం బహువిధము లగుయుక్తుల ననుస రించియుఁ బాచిన నాహంస లయము నొందునట్టిస్థానము సుషుమ్నానాడిమధ్యప్రదేశ మని తెలిసికొనవలయుంను.

ఆ. సర్వభూతహృదయజలజాతములయందు
సమతఁ బవనమానసములతోడ
హంస యనుచుఁ బలుకునతఁడె నే నను కీలుఁ
దెలిసి తలఁప నదియుఁ బోలియు నంత. 175

టీ. అంతక్ = పిదప, సర్వ...యందుక్ - సర్వభూత = సమస్తప్రాణుల యొక్క, హృదయజలజాతములయందుక్ = హృదయకమలములయందు, లేక సుషుమ్నానాడీమధ్యభాగములయందు, సమతక్ = భేదము లేకుండ, పవనమానసములతోడక్ - పవన = ప్రాణములతోను, మానసములతోడక్ = మనస్సుతోను కూడి, హంస యనుచుక్ = హంస యని, పలుకునతఁడె = జపముసేయునాఁడె (బ్రహ్మాభిజ్ఞుఁడగు పురుషుఁడె), నేక్ అనుకీలు తెలిసి = నేను (జీవుఁడు)అనునట్టిమర్మమును గ్రహించి(అనఁగా బ్రహ్మమునకు జీవునకును భేదము లేదని గ్రహించి), తలఁపక్ = ధ్యానింపఁగా, అదియుక్ = 'జీవుఁడు సుషుమ్నానాడిమధ్యమున పరబ్రహ్మముతో నైక్యమగుచున్నాఁడు. కొంతకాల మాయనతో వేఱుగనుండెను' అను మొదలగుభావనలు, పోలియుక్ = నశించిపోవును.

తా. సమస్తభూతములయొక్కయుం హృదయకమలముల నాశ్రయించి 'హంస' యని పలుకుచు సంచరించువాఁడనే నేను. వానికిని నాకును భేదము లేదు. అని మర్మమును దెలిసికొని ధ్యానము చేసె నేని తాను వేఱు, హంసమంత్రాధిదేవత యగుజీవుఁడు వేఱు, తా నాజీవుని ధ్యానము చేయించుచున్నాఁడు అను భేదము లన్నియుం నశించును. జీవుఁడు బ్రహ్మమునందు లయ మగుచున్నాఁడు. సుషుమ్నానాడిమధ్యమునఁ దేలుచున్నాఁడు అనునట్టిభావనయే నశించును.

అవ. ఈవిధముగా మంత్రమును మంత్రార్థమును ప్రత్యక్షముగ నామంత్రార్థమును భావింపలేనివారికి నుపకారముగ నాహంసను పక్షిరూపముగ భావనచేయవచ్చునని యం నుపదేశించి యీధ్యానము తుద కెట్టిఫలము నొసంగునో దానినిఁ గూడ వివరించి యీక్రింద నుపసంహరించుచున్నాఁడుఁ—

ఆ. ఈరహస్య మెఱిఁగి యేకాగ్రచిత్తుఁ డై
సంతతము భజింపఁ జాలునేని
యనిలమానసములు హంసంబుతోఁ గూడ
విలయ మొందు మొదలివేలుఁగునందు. 176

టీ. ఈరహస్యమెఱిఁగి = ఈవివరింపఁబడిన రహస్యవిషయమును దెలిసికొని, ఏకాగ్రచిత్తుఁడై=స్థిరమగుమనస్సుకలవాఁడై, సంతతమున్ =సర్వకాలములందును, భజింపఁ జాలునేనిక్ = పేరింపనేర్చినచో, అనిలమానసములు = ప్రాణవాయువును మనస్సును,

హంసంబుతోఁగూడక - హంసపక్షివలె వర్ణింపఁబడియున్న జీవునితోఁగూడ, మొదలి వెలుఁగునందుక = అనాదిసిద్ధ మగుపరబ్రహ్మప్రకాశమునందు, విలయమొందుక = నశించును.

తా. ఈరహస్యవిషయమును గ్రహించి ఏకాగ్రమగుమనస్సుతో నెప్పుడును ధ్యానించు నేని వానిమనఃప్రాణములు జీవరూప మగుహంసతోఁ గూడ అనాదిసిద్ధమగు పరబ్రహ్మమునందు లీనము లగును. (అనఁగా మోక్షము కలుగును.)

రేచక పూరక కుంభకముల వివరణము

అవ. హంసమంత్రము ప్రాణాపాయువుతోఁగూర్చి జపింపఁబడవలయు ననిచెప్పఁ బడియున్నదికదా! దానివిధానము నీక్రింద వివరించువాఁడై మొట్టమొదట రేచక పూరక కుంభక స్వరూపములను జెప్పుచున్నాఁడుఃఁ—

సీ. హృదయగతప్రాణుఁ డే తెంచునాసికా
వివరంబువలనను వెలికి ద్వాద
శాంగుళపర్యంత మది రేచకం బగు
నరుదెంచునంతలో నరసుయ
మచ్చోట లయ మగు నది బహిఃకుంభకం
బారీతి లోపలి కరుగునదియె
పూరకం బననొప్పుఁ బూరించునంతలో
నర్ధకాలంబు దా నడఁగు నచట

తే. నదియె యాంతరకుంభకం బనఁగఁ దనరుఁ
బొసఁగ నిబ్భంగి రేచకపూరకాది
గతులచే విహరించు నీగాలి వానిఁ
గలసి మదితోడ హంసంబు మెలఁగునపుడు. 177

టీ. హృదయగతప్రాణుఁడు = హృదయస్థానమునం దున్న ప్రాణవాయువు, నాసి...వలన్ = నాసికా = ముక్కుయొక్క, వివరంబువలన్ = ద్వారమునుండి, వెలి కిన్ = వెలుపలికి, ద్వాదశాంగుళపర్యంతము = పండ్రెండంగుళములదూరమువఱకు, ఏతెం చున్ = వచ్చును, అది = ఆవచ్చుట, రేచకంబగున్ = రేచక మని చెప్పఁబడును. అరు దెంచునంతలోన్ = వచ్చునంతసమయములో, అర్ధసమయము = సగముకాలము (అనఁగా వచ్చుట కెంతకాలము పట్టునో దానిలో సగముకాలము.), అచ్చోటన్ = బయట, లయ మగున్ = లీనుఁడైయుండును (అనఁగాఃఁ లోనికిఁ బోకనిలిచి యుండు ననుట.) అది = అనిలిచియుండుట, బహిఃకుంభకంబు = బహిఃకుంభకము (వెలుపలఁ గలుగునట్టికుంభకము)

ఆరీతిన్ = ఆవిధముగా, లోపలికరుగునదియె = లోపలికిఁ బోవుటయే, పూరకం బన నొప్పున్ = పూరకమని చెప్పఁబడును, పూరించునంతలోన్ = పూరించుటకు పట్టినంత కాలములో, అర్ధకాలంబు = సగముసమయము, అచటన్ = ఆస్థలమునందు (లోపల), తానడఁగున్ = కదలక నిలిచియుండును, అదియె = ఆలోపల నిలుచుటయె, అంతర కుంభకం బనఁగఁదనరున్ = అంతఃకుంభక (లోపలజరుగు కుంభకము) మని చెప్పఁబడును. పొసఁగన్ = అందముగా, ఇబ్భంగిన్ = ఈవిధముగా, రేచకపూరకాదిగతులచే = రేచకము పూరకము మొదలగువానిచే, ఈగాలి = ఈప్రాణవాయువు, విహరించు = తిరుగుచున్న, వానిన్ = ఆ రేచకపూరక కుంభకములను, కలసి, మదితోడన్ = మనసుతోఁ గూడి, హంసంబు = హంసమంత్రము (లేక హంస), మెలఁగునపుడు = సంచరించుచున్నప్పుడు (అనఁగా ఆ రేచక పూరక కుంభకములతోఁ గలసి మనసు తిరుగుచుండుటయు, దానితోఁ గూడి హంసము సంచరించుటయుం స్వాభావిక మనుట. ఉత్తరపద్యముతో నన్వయము.)

తా. హృదయమునం దున్నప్రాణవాయువు నాసికనుండి పండ్రెండంగుళములు వెలికివచ్చును. అదియే రేచక మనఁబడును. వచ్చినకాలములో నర్ధభాగము వెలుపల నిలుచును. దానికి బహిఃకుంభక మని పేరు. ఇట్లే లోపలికిఁ జనుటకు పూరక మనియు నర్ధసమయములో నడంగియుండుటకు నాంతరకుంభక మనియుఁ బేరు. ఈవిధముగా సంచరించుచున్నగాలి నాశ్రయించి మనసు సంచరించును. దానితోఁగూడి హంసయం విహరించుచుండును.

తే. పూరకము నహంకారంబు పొందుపఱచి
కుంభకంబున బిందువుఁ గూర్చి యంత
రేచకమున సకారంబుఁ జూచి వానిఁ
దెలియుఁ దెలివియుఁ నే నని తెలియవలయు. 178

టీ. పూరకమున్ = పైవివరింపఁబడిన పూరకమునందు, హకారంబు = హంసమంత్రమునందలి "హ" యను నక్షరమును, పొందుపఱచి = చేర్చి (ఉన్నట్లు సంకల్పించియనుట), కుంభకంబునన్ = కుంభకమునందు, బిందువున్ = హకారమునకు పార్శ్వముననున్న అనుస్వారమును, కూర్చి = చేర్చి, అంతన్ = పిదప, రేచకమునన్ = పైన వివరింపఁబడియున్న రేచకమునందు (నిశ్శ్వాసమునందు), సకారంబున్ = హంస మంత్రమునందలి "స" యను వర్ణమును, చూచి = ఉన్నట్లు భావించి, వానిన్ = ఆ రేచక పూరక కుంభకము లనువానితోఁ గూడి విహరించుమనస్సును ఆ రేచకాదులతోఁ జేర్పఁబడిన హంసమంత్రమును, తెలియుం తెలివియె = తెలిసికొనునట్టిజ్ఞానమే (వీని నన్నిటిని), నే నని తెలియవలయున్ = జీవస్వరూపమని తెలిసికొనవలయునను.

తా. హంసమంత్రము నీ ప్రాణవాయువుతోఁగూర్చి జపింపవలయును. ఎట్లనిన: పూరకమునందు హకారము కలదనియు ఆంతరకుంభకమునందు అనుస్వారము కల దనియు రేచకమునందు సకారము కలదనియు భావింపవలయును. ఇట్లు భావించి జపించు నప్పుడు "ఆ జపమును దెలిసికొనుజ్ఞానమే నా యథార్థస్వరూపము" అని తెలిసికొను చుండవలయును.

షట్కమలములనిర్ణయము

అవ. ఇట్లు మంత్రానుష్ఠానప్రకారమును వివరించి సాధకులకు నుపకారముగ నుండుటకై దానిసంఖ్యను వివరించుచున్నాఁడు:—

తే. ఇట్లనీలమానసములతో నెనసి హంస
యాఱుకమలంబులందు నవార్నిశంబు
లీలచే నిరువదియొక్కవేలయాఱు
నూఱుమాఱులు విహరించు మేరతోడ. 179

టీ. ఇట్లు=ఈవిధముగా, హంస=హంసపదమును, అనిలమానసములతో=వాయువు తోను, మనసుతోను, ఎనసి=కూడి, ఆఱుకమలంబులయందుక్=మూలాధారము మొద లగు నాఱుకమలములయందును, అవార్నిశంబు=రేయుంబవలు, లీలచేక్=విలాస ముతో, ఇరువదియొక్కవేల యాఱునూఱుమాఱులు, మేరతోడక్=మితితో, విహ రించుక్=తిరుగును. (మనుష్యునకు, లేక జంతువునకు, ఒకసూర్యోదయము మొదలు రెండవసూర్యోదయము లోపల ఇరువదియొక్కవేల ఆఱునూఱుమాఱులు శ్వాస తిరు గును. ఇది స్వస్థుని విషయము. జాడ్యగ్రస్థుడైకాని పరుగెత్తుట మొదలగువానివలన నలసటఁగాని యున్నప్పుడు ఈపరిమితిని శ్వాససంచారము మించును. తగ్గుటమాత్ర మెప్పటికిని లేదు.)

తా. ఇ ట్టీహంస వాయువుతోఁగూడి యన్నికమలములయందును విహరించు చుండును సూర్యోదయము మొదలు మరల సూర్యోదయమువఱకు నావిహారములసంఖ్య యిరువదియొక్కవేలు నాఱునూఱులై యున్నది. పురుషునకు దినమున కిరువదియొక్క వేల యాఱునూఱుమారులు శ్వాస తిరుగుచుండు ననియు దానితోఁగూర్చి హంసమంత్ర మును జపింపవలసివచ్చుటచే నదియు నన్నిమాఱులు జపింపఁబడునదియే యగు ననియు తెలిసికొనవలయును.

వ. అట్లు గావున నుదస్థానంబున వశిష్ఠసవర్ణగంబై, చతుర్దళయుక్తంబై, తప్తకాంచనపుష్పకసన్నిభంబై, మహీనిలయంబై, ఘూర్ణికారణంబై, మూలాధారచక్రంబు విలసిల్లు, నందు వినాయకున కాఱునూఱు

లును; లింగస్థానంబున బభమయరలవర్ణగంబై, షడ్దళసమన్వితంబై, రక్తవర్ణంబై, జలాలయంబై, రసనాకారణంబై, స్వాధిష్ఠానచక్రంబు రంజిల్లు, నందుఁ జతుర్ముఖున కాఱువేలును, నాభిస్థానంబున డఢణ తథదధనపవర్ణగం బై, దళదళో పేత, బై, తేజోనివాసం బై, పీతవర్ణంబై, నేత్రకారణంబై, మణిపూరచక్రంబు ప్రకాశించు; నందు శ్రీమహావిష్ణున కాఱువేలును; హృదయస్థానంబున కఖగఘుజ చఛజఝఞ టఠవర్ణగంబై, ద్వాదశదళో పేతంబై, శ్వేతవర్ణంబై, మరున్మందిరంబై, త్వగింద్రియకారణంబై, యనాహతచక్రంబు దనరు; నందు రుద్రున కాఱువేలును; గంఠస్థానంబునం దకారాదిషోడశ స్వరగంబై, షోడశదళయుతంబై, నీలవర్ణంబై, గగనసదనంబై, శ్రోత్ర కారణంబై, విశుద్ధచక్రం బలరు; నందు జీవాత్మునకు సహస్రంబును; భ్రూమధ్యస్థానంబున హంక్షమ్మనువర్ణంబులుగలిగి, ద్విదళలలితంబై, మాణిక్యవర్ణంబై, యంతఃకరణభవనంబై యాజ్ఞాచక్రం బొప్పు; నందుఁ బరమాత్మునకు సహస్రంబును; బ్రహ్మరంధ్రస్థానంబున నోంకార వర్ణగంబై, సహస్రదళశోభితంబై, కోటిసూర్యప్రకాశమానంబై, ధీవిలయస్థలంబై, సహస్రారచక్రం బలరారు; నందు శ్రీగురుస్వామికి సహస్రంబును, శ్రీగురుద్దేశికోక్తాసనముద్రాలక్ష్యమంత్రధ్యానక్రమ పూర్వకంబుగా సమర్పించుసద్గురుభక్తుండు జీవన్ముక్తుం డగున ట్లొప్పించు నప్పుడు. 181

టీ. అట్లుగావునన్ = కాఁబట్టి, గుదస్థానంబునన్, వశషసవర్ణగంబై = వ, శ, ష, స, అనువర్ణములు గలవియై, చతుర్దళయుక్తంబై = నాలుగుదళములతోఁగూడి, తప్త... భంబై-తప్తకాంచన = పుటమువేయఁబడిన బంగారుయొక్క, పుష్ప = కమలముతో, సన్నిభంబై = సమానమై, మహీనిలయంబై = భూమి కాధారస్థానమై, భూతాకారంబై = పాసికకు కారణమై, మూలాధారచక్రంబు = మూలాధారమనుచక్రము, విలసిల్లున్ = ప్రకాశించుచుండును, అందున్ = ఆమూలాధారచక్రమునందు, వినాయకునకు = విఘ్నేశ్వరునకు (విఘ్నేశ్వరుఁడు మూలాధారచక్రమునకు నధిష్ఠానదేవత యని యర్థము.) ఆఱునూఱులును = పైన వర్ణింపఁబడిన హంసమంత్రజపములో ఆఱునూఱుమాఱు లొనర్చిన జపమును, లింగస్థానంబునన్, బభమయ రలవర్ణగంబై = బ, భ, మ, య, ర, ల, ఆనునక్షరములతోఁ గూడినట్టియం, షడ్దళసమన్వితంబై = ఆఱురేకులతోఁ గూడినట్టియం, రక్తవర్ణంబై = ఎఱ్ఱనిదై, జలాలయంబై = జలభూతముల కాశ్రయమై, రసనా

కారణంబై = జిహ్వేంద్రియమునకుఁ గారణమై, స్వాధిష్ఠానచక్రంబు=స్వాధిష్ఠాన మను పేరుగలచక్రము, రంజిల్లుఁ = ప్రకాశించును. అందుఁ = ఆస్వాధిష్ఠానచక్రమందు, చతుర్ముఖునకుఁ = దానియధిదేవతయైన బ్రహ్మకు, ఆఱువేలును = ఆఱుపేలజపంబును, నాభిస్థానంబుఁ = నాభియందు, డఢణతథదధనపఫవర్ణగంబై = డ, ఢ, ణ, త, థ, ద, ధ, న, ప, ఫ. అనునక్షరములు గలదియై, దశదళోపేతంబై = = పదిరేకులతోఁ గూడి, తేజో నివాసంబై = అగ్నిభూతమున కాశ్రయమై, పీతవర్ణంబై = పచ్చనివర్ణము గలదియై, నేత్రకారణంబై = నేత్రేంద్రియమునకు హేతువై, మణిపూరకచక్రంబు = మణిపూరక మను పేరు గలచక్రము, ప్రకాశించుఁ = ప్రకాశించును. అందుఁ = ఆమణిపూరక చక్రమునందు, శ్రీమహావిష్ణునకుఁ = అధిదేవతయై యున్న విష్ణువునకు, ఆఱువేలును = ఆఱువేలజపంబును, హృదయస్థానంబునఁ = వక్షస్థలమునందు, క ఖ గ ఘ ఙ చ ఛ జ ఝ ఞ ట ఠ వర్ణగంబై = క, ఖ, గ, ఘ, ఙ, చ, ఛ, జ, ఝ, ఞ, ట, ఠ అను నక్షరములు గలదియై, ద్వాదశదళోపేతంబై = పండ్రెండుదళములతోఁ గూడినదియై, శ్వేతవర్ణంబై = తెల్లనివర్ణము గలదియై, మరున్మందిరంబై = వాయుభూతమునకు ఆధారమై, త్వగింద్రియ కారణంబై = త్వగింద్రియమునకుఁ గారణమై, అనాహతచక్రంబు = అనాహత మను పేరుగలచక్రము, తనరుఁ = ఒప్పును. అందుఁ = ఆచక్రమునందు, రుద్రునకుఁ = అధిదేవతయైన యీశ్వరునకు, ఆఱువేలును=ఆఱువేలజపంబును, కంఠస్థానమందుఁ = కంఠమునందు, ఆకారాదిషోడశస్వర్ణకంబయి = ఆకారము మొదలు పదియాఱువర్ణములు గలదియై, షోడశదళయుతంబై = పదియాఱుదళములతోఁ గూడినదియై, నీలవర్ణంబయి = నల్లనివర్ణముగలదియై, గగనసదనంబయి = ఆకాశభూతములకు నాధారమై, శ్రోత్ర కారణంబయి=శ్రోత్రేంద్రియమునకుఁ గారణమై, విశుద్ధచక్రంబు = విశుద్ధ మను పేరు గలచక్రము, అలరుఁ = ఒప్పుచున్నది. అందుఁ = ఆవిశుద్ధచక్రమునందు, జీవాత్మ నకుఁ = అధిష్ఠానదేవతయై యున్న జీవునకు, సహస్రంబును = పదినూఱులును, భ్రూ మధ్యస్థానంబునఁ = బొమల నడిమిభాగమున, హంక్షమ్మను వర్ణంబులు గలిగి = హం, క్షం అను రెండక్షరములతోఁ గూడి, ద్విదళలలితంబై = రెండు దళములతోఁ బ్రకా శించు, మాణిక్యవర్ణంబై = మాణిక్యమువంటి వర్ణముగలదియై, అంతఃకరణభవనం బయి = అంతఃకరణమునకు నివాసస్థానమై, ఆజ్ఞాచక్రంబు = ఆజ్ఞ యను పేరు గల చక్రము, ఒప్పుఁ = ప్రకాశించును. అందుఁ = ఆయాచక్రమునందు, పర మాత్మునకుఁ = అధిష్ఠానదేవత యైన పరబ్రహ్మమునకు, సహస్రంబును = పదినూఱుల జపమును, బ్రహ్మరంధ్రస్థానంబునఁ = శిరస్సునందు, ఓంకారవర్ణగబయి = ఓం కారమనువర్ణముగలదియై, సహస్రదళశోభితంబయి = సహస్రదళములతోఁ గూడి, కోటిసూర్యప్రకాశమానంబయి = కోటిసూర్యులయట్లు కాంతికలిగి, ధీవిలయస్థలంబై =

ముద్ధిలయమునొందుటకు స్థానమై, సహస్రారచక్రంబు = సహస్రారమనుచక్రము, అల రారుచ్ = ఒప్పుచుండును. అందుచ్ =ఆసహస్రారచక్రమునందు, శ్రీగురుస్వామికిచ్ = గురువునకు (నిత్యసిద్ధుఁడగుపరబ్రహ్మమే గురుశబ్దముతోఁ జెప్పఁబడును.), సహస్ర జపంబును, శ్రీమ...గాచ్ -శ్రీమత్ = బ్రహ్మవిద్యాసంపన్నుఁడైన, దేశిక=సద్గురువుచేత, ఉక్త=చెప్పఁబడిన, ఆసన = యోగాసనము మొదలగునాసనములు, ముద్రాలక్ష్య = ముద్ర, మంత్ర = మంత్రము, ధ్యానక్రమపూర్వకంబుగాచ్ = వీనిని ధ్యానించుటయే ప్రధాన ముగా (అనఁగాఁ తన కుపదేశ మిచ్చినగురువు ఏయాసనమును చెప్పునో దాని నభ్యసించి, యేముద్రను చెప్పునో దానిని జూచుచు, ఏమంత్రమును జెప్పునో దానిని నుపాసించుచు, సము ..డు-సమర్పించు = ఇచ్చునట్టి (అనఁగాఁ అట్లు సంకల్పించునట్టి), సత్ = శ్రేష్ఠుఁడైన, గురు = గురువుయొక్క, భక్తుఁడు, జీవన్ముక్తుండు = బ్రతికియే మోక్షముఁ జెందువాఁడు, అగుచ్ = అవును. అట్లు = అనిధముగా, ఒప్పించునప్పుడు = జపమును ఆయాదేవతలకు సమర్పించునప్పుడు.

తా. ఈశ్వాస షడాధారచక్రములయందు విహరించుచుండును గావున నేయే చక్రము నాశ్రయించి యెంతెంతజపము జరుగునో దానినిగూర్చి చెప్పెద వినుము. గుదస్థానమునందు వ,శ,ష,స అను నాల్గక్షరములతోఁ గూడిన నాలుగుదళములు కల దియుఁ పుటము వేసినబంగారముతో సమాన మగుకాంతి గలదియు పృథ్వీభూతమున కాధారమైనదియుఁ ఘ్రాణేంద్రియమునకుఁ గారణ మైనదియుఁ నగుమూలాధార మను నొక చక్రము కలదు. దాని కధిదేవత విఘ్నేశ్వరుఁడు. ఆచక్రమునందు ఆఱునూఱు మూఱులు జపము జరుగును. ఆవినాయకున కది యర్పింపఁబడును; ఇట్లే లింగస్థానమున స్వాధిష్ఠాన మనుమఱియొక చక్రము కలదు. బ,భ,మ,య,ర,ల అను వర్ణములతోఁ గూడినయాఱుదళములు కలిగి రక్తవర్ణముతో నాచక్రము రంజిల్లుచుండును. అది జల భూతమున కాధారము జిహ్వేంద్రియమునకుఁ గారణము. దానికధిదేవత బ్రహ్మ. ఆ చక్రమునందు జరుగునాఱువేలజపము ఆబ్రహ్మకు సమర్పింపబడును. నాభియందు మణిపూరకచక్రము కలదు. అది పచ్చనివర్ణము కలిగి అగ్నిభూతమునకు నివాసస్థానమై నేత్రేంద్రియమునకుఁ గారణమై డ, ఢ, ణ, త, థ, ద, ధ, న, ప, ఫ అనుబీజాక్షర ములతోఁగూడినపదిదళములు గలదియై యొప్పుచుండును. దాని కధిదేవత విష్ణువు. ఆయన కాఱువేలజపము సమర్పింపఁబడును. హృదయస్థానమునం దనాహతమనుచక్రము కలదు. అది తెల్లనిది. వాయుభూతమునకు నివాసమైనది. త్వగింద్రియమునకుఁ గారణ మైనది. క, ఖ, గ, ఘ, ఙ, చ, ఛ, జ, ఝ, ఞ, ట, ఠ అనుపండ్రెండక్షరము లతోఁ గూడినపండ్రెండుదళములు దానికిఁ గలవు. దానికి రుద్రుఁ డధిదేవత. ఆయనకుఁ గూడ జపముతో నాఱువేలు సమర్పింపఁబడును. కంఠస్థానమునందు విశుద్ధ మను

చక్రముఁ బ్రకాశించుచున్నది. అకారముమొదలగు పదియాఱచ్చులతోఁ గూడిన పది యాఱుదళములతోను నీలవర్ణముతోను అది రాజిల్లును. ఆకాశమునకు నివాసస్థానమై శ్రోత్రమునకుఁ గారణభూతమై యున్నయాచక్రమునకు జీవుఁడధిదేవత. ఆతని కొక సహస్ర మచట నర్పింపఁబడును. భూమధ్యస్థానమునందు హాం, క్షం అనునక్షరము లతోఁగూడిన రెండుదళములతో నొప్పునాజ్ఞాచక్రము గలదు. అది మనసునకు నివాస స్థానము. మాణిక్యవర్ణము. దానియధిదేవత పరబ్రహ్మము. ఆయనకు నొక్కసహస్ర మర్పింపఁబడును. బ్రహ్మరంధ్రమునందు కోటిసూర్యప్రకాశమై ఓంకార మనుబీజముతోఁ గూడినసహస్రదళములతో నొప్పుచు సహస్రార మనుపేరుగలకమలము కలదు. సుషు ప్తియందు బుద్ధిమొదలగునవి లయ మగుస్థాన మదియే. దానికి గురు వధిదేవత. ఆయన కొకసహస్ర మర్పింపఁబడును. (అనఁగా : సర్వకాలములయందును వాయుసంచార మును గమనించుచు నాయాసంఖ్యలు ముగియఁగానే యాయాదేవతల కర్పించినట్లుగా భావింపవలయు నని తెలిసికొనుము. ఈవిధముగా సద్గురు వుపదేశించిన ముద్రలు లక్ష్యము జపము వీనిని ధ్యానించుచు నీహంసమంత్రము ననుష్ఠింపవలయును. ఈవిధముగా నర్పణనేయంనప్పుడు నింకొకవిశేషము గావచ్చును.

క. కుడియెడమనాడులందుఁ
నడుచు న్వాయువులు వాని నడువడి వెలి లోఁ
బొడగనుచు నెపుడు మెలఁగుఁ
నడిమినడక నంటి నెమ్మనంబు కుమారా. 181

టీ. కుమారా = పుత్రా ! వాయువులు = ప్రాణవాయువులు, కుడియెడమనాడు లందుఁ = కుడిభాగమునందును ఎడమభాగమునందును నున్నపింగళాఇడానాడులయందు, నడుచుఁ = సంచరించుచుండును. నెమ్మనంబు = మనస్సు, వానినడువడిఁ. = వానిసంచార మును, వెలిఁ = వెలుపలను, లోఁ = లోపలను, బొడగనుచుఁ = చూచుచు, ఎపుడుఁ = ఎల్లప్పుడు, నడిమినడకనంటి = ఆరెండునాడులకు మధ్యనున్నసుషుమ్నానాడి నాశ్రయించి, మెలఁగుఁ = సంచరించుచుండును.

తా. ఓపుత్రా ! నీవు హంసమంత్రానుష్ఠానము చేయునప్పుడును ఆజపము నాయాదేవతలకు సమర్పించునప్పుడును ప్రాణవాయువు కుడి, యెడమభాగములయం దున్నయిడా, పింగళానాడులమూలమున సంచరించుచుండును. మనస్సుమాత్రము నడుమ నున్న సుషుమ్నానాడియందు నిలిచి వానినిఁ జూచుచుండును.

హంసస్థానసూచనము

క. ఆరెంటికిని విలక్షణ, మై రాజిల్లెడుసుషుమ్నయం దమలాజ్ఞాం
భోరుహమున హంసుం డా, త్మారాముఁడుసర్వసాక్షియై వెల్గు సుతా!

టీ. సుతా = పుత్రా! ఆరెంటికిన్ = ఆమనఃప్రాణములకురెంటికిని, విలక్షణమై= వేఱై, రాజిల్లెడు=ప్రకాశించుచున్న, సుషుమ్నయందు=సుషుమ్నయందున్నట్టి, ఆమ... మునన్-అమల=నిర్మలమైన, ఆజ్ఞాంభోరుహమునన్=ఆజ్ఞాచక్రమునందు, హంసుండు = జీవుఁడు (లేక ఖరబ్రహ్మము), ఆత్మారాముఁడు=అంతర్యామిస్వరూపుఁడై, సర్వసాక్షియై= సకల ప్రపంచమునకును సాక్షియై (అనఁగాఁ తన స్వరూపభూత మగు జ్ఞానముచే సర్వము నెఱుంగువాఁడై), వెల్గున్=ప్రకాశించును.

తా. ఓపుత్రా! ఆ ప్రాణమనస్సులకంటె వేఱై సుషుమ్ననాడియం దున్న యాజ్ఞా చక్రమున నుండు పరమాత్మ సర్వమును గనుఁగొనుచుండును. ప్రాణవాయువులు సంచరించుచుండుటయు, సుషుమ్ననాశ్రయించి మనస్సు వానిం జూచుచుండుటయుఁగూడ నాబ్రహ్మమునకు గోచర మగుచుండును.

ఆ. అచలహంసరూప మెచట సంభవ మగు
నెచట సంచరించు నెచట నడఁగు
నదియె సూ సుషుమ్న యదియె పో ద్విదళాబ్జ
మదియ సూక్ష్మదృష్టి నరయు మనఘ! 183

టీ. అనఘ=పాపరహితుఁడా, అచ...పము-అచల = నిశ్చలమైన, హంస = వైన వర్ణింపఁబడిన హంసపక్షియొక్క, రూపము=స్వరూపము, ఎచటన్=ఏస్థలమునందు, సంభవ మగున్=పుట్టునో, ఎచటన్=ఏస్థలమునందు, సంచరించున్=తిరుగునో, ఎచటన్ అడఁగున్= ఎచ్చట నణించునో, సుషుమ్న=సుషుమ్ననాడి, అదియేనూ=ఆస్థలమేసుమా, ద్విదళాబ్జము= రెండుదళములుగల యాజ్ఞాచక్రముకూడ, అదియెపో=ఆస్థలమేసుమా, సూక్ష్మదృష్టిన్= జ్ఞాననేత్రముచే, అది అరయుము=దానిని విచారింపుము (ఇట్లు చెప్పుటవలన నీయాజ్ఞా చక్రంబును దీనితోఁగూడఁ జెప్పఁబడియుండుటచే మూలాధారాది సమస్తచక్రములు సుషుమ్ననాడియు అనునవి యన్నియు కల్పితము లని తోఁచుచున్నది. శారీరకములే (అనఁగాఁ నాయారూపముతో శరీరమునందున్నవే) యైనచో నిట్లు చెప్పుట సంభవింపదు గదా.

తా. హంసయును బరబ్రహ్మమే యనియుఁ మాయావలనఁదక్క నాహంసమున కును బ్రహ్మమునకును భేదమేమియుం లేదనియుం నిదివఱకే చెప్పియుఁన్నాము. కావున బాగుగ విచారించిన పైపర్ణింపబడినసర్వసాక్షి యగు పరబ్రహ్మమే హంస. అహంస జీవ రూపముతో నెచటఁ గానవచ్చునో బ్రహ్మస్వరూపసాక్షాత్కారము గలిగినపిదప నెచట నణించునో నాశమునకుఁ బూర్వ మెచట విహరించునో అదియే సుషుమ్ననాడి; అదియే యాజ్ఞాచక్రము. ఈవిషయము నతిసూక్ష్మమగు దృష్టిచేఁ దెలిసికొనుము. (అదియే బ్రహ్మ మని తోఁచుచున్నది.)

అవ. ఇట్లు సూక్ష్మతమమగు పరబ్రహ్మతత్త్వము నుపదేశించి దీనిని దెలిసికొనఁ గోరు ముముక్షువులకుఁ దారకయోగ మవశ్యకర్తవ్య మను విషయమును సయుక్తికముగా నిరూపించుచున్నాఁడుఁ:

చ. అది యతిసూక్ష్మదృష్టియు దృగాద్యవసానపదంబు ధీమన
స్సదనము స్వప్రకాశము నసంగము నిర్విషయంబు గాన న
ప్పదమున హంసనాదములభంగుల గూర్వఁ దదంతరంబునం
దుదయము నొంది చిత్కళ మహోన్నతి వాని నడంచునెంతయున్.

టీ. ఆది=ఆస్థానము, అతిసూక్ష్మదృష్టియుఁ=మిగులసూక్ష్మమైన జ్ఞానమే స్వరూపముగాఁగలదియు, దృగా...ఱును-దృగాది = నేత్రము మొదలగు నింద్రియములయొక్క- (లేక ద్రష్టృత్వము మొదలగుధర్మములయొక్క-), అవసానపదంబును = లయస్థానమును (ఇంద్రియము లన్నియు నచట లీనమగుటచే దానిని కనుఁగొనజేర వనియుం అపదార్థము మఱియొకదానినిఁ జూచుటయుఁగూడ సంభవింపదు). ధీ...మును-ధీ = బుద్ధికిని, మనః = మనస్సునకును, సదనమును=స్థానమును (అనఁగాఁ దాని నాశ్రయించియే బుద్ధి మొదలగు నవి ప్రవర్తించుచున్న వనుట), స్వప్రకాశమును = మఱియొకదాని సహాయము లేకయే స్వయముగ ప్రకాశించునదియు, అసంగమును=దేనితోఁ సంబంధపడనిదియు, నిర్విషయం బును = గోచరముకాఁదగిన రెండవపదార్థము లేనిదియుం, కాన = ఏ యున్నది కావున, అప్పదమున = ఆస్థలమునందు, హంస...ల = -హంసనాదముల=పూర్వము వర్ణింపఁబడిన దశవిధప్రణవనాదములయొక్కయుం హంసపక్షియొక్కయు, భంగుల = రీతులను (ఇచట హంసము కలదు నాదములు కలవు అని భావించి), కూర్వ = చేర్వఁగా (నిర్మలమగు పైవర్ణింపఁబడిన బ్రహ్మపదార్థము, వెలుంగలేనప్పుడు బ్రహ్మభిన్నములుగాఁ గానవచ్చు చున్న నీనాదహంసలచే ధ్యానించుచున్నప్పుడు), తదంతరంబున = ఆహంసనాదముల నడుమ, చిత్కళ = పూర్వము వర్ణింపఁబడు చిత్కళ (అనఁగాఁ బ్రహ్మకు స్వరూపభూత మైన జ్ఞానము. బుద్ధియందున్న బ్రహ్మప్రతిబింబమే కళ యని చెప్పఁబడియున్నది), ఉదయమునొంది=పుట్టి, మహోన్నతి = అధికమగుఁనభివృద్ధిచే, వానిన్ = ఆహంసనాదములను, ఎంతయున్ = సంపూర్ణముగా, అడంచున్ = పరబ్రహ్మమునందు లీన మగునట్లు చేయును.
(పిదప దానును స్వస్వరూపముతోఁ నిలుచు నని గ్రహింపవలయును.)

తా. ఆసుషుమ్న, లేక పరబ్రహ్మము మిగులసూక్ష్మమైనది. జ్ఞానరూపమైనది. చూచువాఁడు జూడఁబడునది చూపు అనుభేదములు నశించినఁగాని తెలియవచ్చునది కాదు. మనస్సు బుద్ధి మొదలగువానికెల్ల నాధారమైనది. (అనఁగాఁ వానినిఁగూడ దన కాంతిచేఁ బ్రకాశింపఁజేయునది.) ఇతరసహాయముతోఁ బనిలేక స్వయముగఁ బ్రకాశించు నది. దేనితోను సంబంధపడనిది. వాస్తవస్థితిలోఁ దానికంటె రెండవపదార్థము లేకపోవుట

చేత దానికి గోచరమగు విషయమే లేదు. ఇట్టి యాబ్రహ్మతత్త్వము నెఱుంగుట యశక్యము. గావున నచ్చట నాదబిందువుల నారోపించి ముద్రాభ్యాసపాటవమువలనఁ జూడ నారంభించినచో వానికి నడుమఁ జిత్కళ యుదయించును. చిత్కళ యనఁగా బిందువునందుఁ బ్రతిబింబించియున్న బ్రహ్మప్రతిబింబమే యని యిదివఱకే చెప్పి యున్నాము కదా. ఆబ్రహ్మతేజస్సు కానరాఁగానే నాదబిందువు లడఁగిపోవును.

ఆ. భూరిహంసనాదపూర్వోత్తరారణి
జనితచిత్కళాగ్ని ఘనత మెఱసి
స్వాదివస్తువులను స్వస్వరూపంబుగాఁ
జేయకున్నె పైనిఁ జేరునపుడు. 185

టీ. భూరి...ళాగ్ని-భూరి=అధికమైన, హంస=హంస మనునట్టియు, నాద=నాద మనుపట్టియు, పూర్వోత్తరారణి=రెండుఅరణులనుండియు (అరణి యనఁగా యజ్ఞాదుల యందు అగ్నిని మథించుదారువు, పూర్వారణి యనఁగా క్రిందనుంపఁబడునది), జనిత = పుట్టిన, చిత్కళా=చిత్కళ యనెడు, అగ్ని, ఘనత మెఱసి=అధికమై, స్వాదివస్తువులను-స్వ=తాను, ఆది=మొదలైన, వస్తువులను = సకలపదార్థములను, పైనిఁ = మీఁద, చేరునపుడు, స్వస్వరూపంబుగాఁ జేయకున్నె=తనస్వరూపము గలవిగాఁ జేయదా? (అనఁగా అరణులయందుఁ బుట్టునగ్ని తా నాక్రమించియున్న అరణులనుగూడ తనయట్లే అగ్ని మయములనుగాఁ జేసి తనయందు లయము నొందించునట్లు ఈచిత్కళగూడ హంస నాదమువలనఁబుట్టి తుదకు వానిని తనలోఁ జేర్చికొని స్వస్వరూపముతో (బ్రహ్మస్వరూప ముతో నిలుచు నని భావము.)

తా. అరణులయందుఁ బుట్టినయగ్ని తా నభివృద్ధియైనప్పుడు సకలపదార్థములను స్వస్వరూపముగాఁ జేయునట్లు ఈచిత్కళయను నగ్నికూడ నాదబిందువులను నరణుల యందుఁ బుట్టి యభివృద్ధి జెంది సర్వపదార్థములను స్వస్వరూపముగాఁ జేయును. ఆపర బ్రహ్మతేజస్సునందే తుదకు నాదబిందువులు కలయును. ఇందు సందియములేదు.

బిందునాదకళా ప్రకారాంతరసూచనము

అవ. శైవమతానుసారముగ నాదబిందుకళాస్వరూపము నభివర్ణించుచున్నాఁడు:-

క. అంగము నిర్మలబిందువు, లింగము నాదంబు పరమలింగాంగమహా
సంగమెమంగళకళయని, లింగాఁగులు దెలియుదురుచలింపనియుక్తిన్.

టీ. అంగము = ప్రణవాంగమైనజీవుఁడు, (ప్రణవము ప్రపంచస్వరూపమే కావున ప్రపంచాంతర్భూతుఁడగుజీవుఁడు కూడ దానియవయవమే యని భావము.) నిర్మల = పరిశుద్ధమైన, బిందువు = బిందువని చెప్పఁబడును, లింగము = ఆబిందువునందు ప్రతిబింబించియున్న పరమేశ్వరుని ప్రకాశమే, నాదంబు = "నాదము" అని చెప్పఁబడును- పర...

గమె-పరమ=శ్రేష్ఠమైన, లింగ=వైవర్ణింపఁబడిన పరమేశ్వరునిప్రకాశముయొక్కయు, అంగ=అంగస్వరూపుఁడైన జీవునియొక్కయు, మహాసంగమే=పరిపూర్ణమగునైక్యమే, మంగళకళయని=శుభకరమైనకళయని, లింగాంగులు=వైఁ జెప్పినలింగాంగజ్ఞానము గల వారు (అనఁగాఁ బ్రహ్మవేత్తలు; శైవమతస్థుఁడనికూడ నొకయర్థము స్ఫురించుచున్నది. వారిమతమునందు స్థూలసూక్ష్మకారణశరీరములఁ గ్రమముగ నభిమానించుచున్న విశ్వ తైజస ప్రాజ్ఞులకు నిష్టలింగ ప్రాణలింగ భావలింగములను వ్యవహారములు కలవు. సర్వశరీర ముల నభిమానించుజీవున కాత్మలింగ మనియుఁ శుద్ధపరబ్రహ్మమునకు మహాలింగ మనియు పేర్కొం. ఆత్మలింగమునందు ఇష్టలింగ ప్రాణలింగ భావలింగముల నేకముచేసి (అనఁగాఁ ఆత్మలింగమునకంటె వారు మువ్వురును వేఱు కా రని తెలిసికొని) ఆయాత్మలింగమునుగూడ మహాలింగమునందు (అనఁగాఁ శుద్ధపరబ్రహ్మమునందు)ఁ జేర్పవలయుఁ ననియుఁ (అనగాఁ నాత్మలింగమహాలింగములకు భేద మెప్పటికిని లేదని తెలిసికొనవలయుఁననియుఁ) వారి సిద్ధాంతము. ఈరహస్యము నెఱుఁగలేనివారికి నుపకారమొనర్చుటకై యుపాసనార్థము లింగధారణము వారిమతమున నేర్పడినది.) చలింపనియుక్తిక=స్థిర మగు జ్ఞానముచే, తెలియందురు=తెలిసికొనుచున్నారుఁ.

తా. శైవులు (లేక బ్రహ్మజ్ఞానులు) జీవుఁడు బిందు వనియుఁ బ్రహ్మము నాద మనియుఁ స్వతస్సిద్ధమగు జీవబ్రహ్మైక్యమే కళ యనియుఁ జెప్పుదురు. శరీరము బిందు వనియుఁ ధరింపఁబడుప్రాణలింగము (లేక జీవరూపుఁడగు నాత్మలింగమున కభిన్నుఁ డగు మహాలింగము) (పరమాత్మ) నాద మనియుఁ యీయాత్మలింగమహాలింగములకుఁ గలయ భేదమే కళ యనియుఁ శైవులు చెప్పుదురు. [అని మఱియొక యర్థము.]

ఆ. అట్లు గావునఁ గళహంసనాదంబుల
రూప మడఁచి తనదురూపుఁజేసి
తాను తాన రైన తత్త్వంబునం దైక్య
మొందు బయలు బయల నొందినట్లు. 187

టీ. అట్లుగావునక=వైనిరూపించిన హేతువువలన (బిందు వని చెప్పఁబడియున్న బుద్ధియందు ప్రతిబింబించియున్న పరబ్రహ్మమే కళ యగుటవలన), కళ=చిత్కళ, హంస నాదంబులరూపముక=హంసపక్షిరూపముగవర్ణింపఁబడియున్న జీవునియొక్కయు దశ విధములగు ప్రణవనాదములయొక్కయుఁ రూపము, అడఁచి=నశింపఁజేసి, తనదురూపుఁజేసి= తనస్వరూపమునందైక్యముచేసికొని, తానుతానయైనతత్త్వంబునందుక=తాను(ఆచిత్కళ) తనరూపమునకంటె వేఱుకాని పరబ్రహ్మమునందు, బయలుబయలనొందినట్లు=శూన్యా కాశము మహాకాశమునన లీనమైనట్లు, ఐక్యమొందుక=అభేదముగఁ గలసిపోవును. (బ్రహ్మమై నిలుచు ననుట.)

తా. ఇ ట్టనాదిసిద్ధ మగుజీవబ్రహ్మైక్యమే కళ గావున నది నాదబిందువుల నళింపఁజేసి తనయందుఁ జేర్చికొని ఘటాకాశము మహాకాశమున లీనమైనట్లు తనకంటె నభిన్నుఁడగుపరమాత్మునియం దైక్యమగును.

మ. కలహంసాన్వితనాదబిందు కళలైక్యంబెప్పు డౌ నప్పు డు
జ్జ్వలకర్పూరశిఖిప్రణాశముగతిఁ సర్వేంద్రియోపేతకా
నలచిత్తంబులు శూన్యమై చనఁగఁ దా నిర్వ్యాతదీపోపమా
చలసచ్చిత్సుఖవిగ్రహాత్ముఁ డలరుఁ సంపూర్ణుఁడై యంతటన్. 188

టీ. కల...ళలు-కల=మనోహర మైన, హంస = హంసపక్షి యని చెప్పఁబడిన జీవునితో, అన్విత=కూడిన, నాదబిందుకళలు = ప్రణవనాదములును బుద్ధియుఁ జిత్కళయం, ఐక్యంబెప్పుడౌ = ఏసమయమునఁ దనతో (బ్రహ్మతో), నేకీభవించునో, అప్పుడు=ఆసమయమున, ఉజ్జ్వల...గతిఁ-ఉజ్జ్వల=ప్రకాశించుచున్న, కర్పూరశిఖి =కర్పూరదీపమువొక్క, ప్రణాశముగతిఁ=నాశనమువలె (అనఁగా: కర్పూరదీవమును గర్పూరమునుగూడ నొకమాఱె నళించినట్లు, సర్వే...బులు-సర్వేంద్రియ = సమస్తేంద్రియములతో, ఉపేతక=కూడిన, (ఇచ్చట స్వార్థమందు కప్రత్యయము.) అనిల = వాయుంవులును, చిత్తంబులు = మనస్సును, శూన్యమైచనఁగఁ = స్వరూపరహితములై పోఁగా లయింపఁగా, తా = తాను, నిర్వ్యా..త్ముఁడు-నిర్వ్యాత=గాలి లేనిచోటనున్న, దీపోపమ=దీపముతో సమానమైనట్టియం, అచల=నిశ్చలమైనట్టియు, సత్ =సత్తామాత్ర మైనట్టియు, చిత్ =జ్ఞానరూపమైనట్టియు, సుఖ = ఆనందమైనట్టియం, విగ్రహాత్ముఁడు = రూపముగల (అనఁగా: ప్రపంచవిలక్షణుఁ డైన) పరబ్రహ్మము. (ఈప్రపంచము అసత్య, అజ్ఞాన దుఃఖరూపమైనది. బ్రహ్మము సత్యజ్ఞానసుఖరూపుఁ డైనవాఁడు. కావునఁ బ్రపంచ మునకంటె బ్రహ్మవేఱు. విలక్షణపదమునకు వే ఱనియే యర్థ మని తెలిసికొనవలయును) అంతటన్ =సర్వదేశములయందును, సంపూర్ణుఁడు ఐ=కొఱతఁలేక వ్యాపించియున్నవాఁడై (అనఁగా: నద్వితీయుఁడై), అలరుఁ =ప్రకాశించును.

తా. ఈవిధముగా హంసయు నాదబిందుకళలును దనలో నైక్యముఁ జెందఁ గానే యాపరబ్రహ్మము ఇంద్రియప్రాణమనస్సులు అగ్నియందుఁ గలసినకర్పూరము వలె రూపరహితములు కాఁగానే యాసత్యజ్ఞానానందస్వరూపుఁ డగుపరమాత్ముఁడు గాలిలేనిచోట నున్నదీపముకైవడి నిశ్చలుఁడై యద్వితీయుఁడై ప్రకాశించును.

అమనస్కనిరూపణము

వ. ఇట్లు హంసనాదబిందుకళతో సకలేంద్రియసమన్వితమనఃప్రాణంబు లెప్పుడు విలయం బగు నప్పు డయ్యవస్థ తురీయం బనియు నున్నని

యనియు సహజావనస్కం బనియుఁ జెప్పునొప్పు నట్టివూర్ణనిర్వికల్ప సమాధియం దద్వితీయాపరోక్షస్వయం ప్రకాశమానాఖండ సచ్చిదా నందస్వరూపపరమాత్మారాము చైతన్యమాత్రుండవై యుండు మని యుపదేశించి వెండియు నిట్లనియె. 189

టీ. ఇట్లు = ఈవిధముగా, హంస...తోడ్ -హంస = హంసపక్షిగా వర్ణింపఁబడి యున్న జీవునితోడను, నాదబిందుకళలతోడ్ = ప్రణవనాదబుద్ధిచిత్తకళలతోడను, సక ...లు-సకలేంద్రియ=సర్వేంద్రియములతోడను, సమన్వితకూడిన, మనకి=మనస్సును, ప్రాణంబులు=ప్రాణమును, ఎప్పుడు విలయంబగున్ = ఎప్పుడు పరబ్రహ్మమునందు లీనము లగునో, అప్పుడయ్యవస్థ=అప్పుడు అచిత్తాదిలయావస్థ, తురీయం బనియున్ = తురీ యావస్థయనియు (ఈతురీయావస్థ రెండువిధములు. అందు స్వభావసిద్ధముగానే ప్రతి దినమును ప్రతిజీవునకును సుషుప్త్యవస్థకఁ బిదప నంతకంటె మిగుల సుఖకరమై లభించు చుండు నది యొకటి. తారకయోగవిచారమునందుఁ జెప్పఁబడినరీతిగఁ మనసు మొదలగునవి పరబ్రహ్మమునందు లీనమైనపుడు శాశ్వతసుఖములు గలిగించుచు జీవ బ్రహ్మైక్యానుసంధానాభ్యాసపాటవమువలనఁ గలుగునది మఱియొకటి), ఉన్మనియ నియున్ =ఉన్మన్యవస్థ యనియు, సహజావనస్కంబనియున్ = స్వభావసిద్ధమైన యవ నస్క మనియు, చెప్పనొప్పున్ = చెప్పఁబడుచున్నది. అట్టి...దున్ -అట్టి = అటువంటి, పూర్ణ = కొఱంత లేనట్టియు, నిర్వికల్ప = ధ్యానించువాఁడు, ధ్యానింపఁబడునది, ధ్యానము అను మొదలగు భేదములు లేనట్టియు, సమాధియందున్ = నిష్ఠయందు, ఆద్వి ...తై-ఆద్వితీయ=రెండవవాఁడు లేనట్టియు, అపరోక్ష=ప్రత్యక్షమైనట్టియు, స్వయం ప్రకాశమాన=మఱియొకదానిసహాయము లేక తనంతఁ దానే ప్రకాశించునట్టియుం (ఇచ్చట ప్రకాశ మనఁగా జ్ఞానమే ప్రకాశించుట అనఁగా తెల్సికొనుటయే.) అఖండ = విభాగములు లేనట్టియు, సచ్చిదానందస్వరూప = సత్యజ్ఞానానందస్వరూపమైన, పరమ=శ్రేష్ఠమైన, ఆత్మారామ = అంతర్యామియైన, చైతన్యమాత్రుండవై=జ్ఞానమే స్వరూపముగాఁ గలవాఁడవై, ఉండుము అని ఉపదేశించి=ఉండుము అని బోధించి, వెండియున్ =మఱియుం, ఇట్లనియెన్ =ఈక్రిందివిధముగాఁ జెప్పెను.

కా. ఈవిధముగా ప్రాణేంద్రియసహితముగ మన స్సెప్పుడు పరబ్రహ్మమునందు లీనమగునో ఆస్థితికి తురీయావస్థ యనియు, నున్మన్యవస్థ యనియు, సహజావనస్క మనియుఁ బేర్లు. ఇదియే నిర్వికల్పసమాధి యనఁబడును. ఇట్టి సమాధియందుఁ నిలిచి సర్వ పరిపూర్ణుండును అద్వితీయుండును జీవునికంటె నభిన్నుండును స్వప్రకాశస్వరూపుండును అంతర్యామియగు శ్రీరామునితో నభిన్నుఁడ వై యుండుము. మోక్షమును జెందుము. అని యుపదేశించి యాసీతాదేవి మఱియు నిట్లనియె.

అవ. ఇట్లు సవిస్తరముగ రాజయోగము నెఱింగించి మరల దానినే సంక్షేపించి చెప్పుచున్నాఁడు:—

సీ. పరమహంసంబు రే పగలు చింతింపంగ
బిందు విందందుఁ గంపింపకుండు
దశవిధ ప్రణవనాదము లాలకింపంగఁ
దుదను ఘంటానాద మొదవి మ్రోయు
బహులలక్షలక్ష్యముల్ పరికించి చూడంగ
సురుచిరంబై స్వయంజ్యోతి యొప్పు
యామద్వయంబు యోగారూఢుఁడై వాని
ధ్యానింపఁ దన్మయత్వంబు గలుగు
తే. నట్టియున్మనియందు మనోనిలములు
వివిధవిషయేంద్రియములతో విలయ మొందు
నిదియె సూ సర్వవేదాంతవిదితపరమ
రాజయోగంబు దేవతారాజి వినుత! 190

టీ. దేవతారాజివినుత=దేవతాసమూహాములచే స్తోత్రములు చేయఁబడుచున్న సద్గుణములు కలయాంజనేయా, పర ..సంబుక్ -పరమ=శ్రేష్ఠమైన, హంసంబుక్ = హంసపక్షి యని చెప్పఁబడి యున్న జీవునిఁగూర్చి, రేపగలు = రేయుంబవలు, చింతింపం గక్ =ఆలోచన సేయఁగా (ఈజీవునకును బ్రహ్మమునకును భేదము లేదని ధ్యానింపఁగా), బిందువు=బుద్ధి, ఇందందుక్ =ఇటునటు, కంపింపకుండుక్ = కదలనేరదు, దశ ...ములు-దశవిధ=పదివిధము లగు, ప్రణవనాదములు = ఓంకారనాదములు, ఆలకింపంగక్ =వినుచుండఁగా, తుదక్ = అంతమునందు, ఘంటానాదము = ఘంటానాదరూప మగునోంకారధ్వని, ఒదవి మ్రోయుంక్ =పుట్టి మ్రోఁగును, బహులలక్షలక్ష్యములు-బహు = అనేకము లైన, లక్ష = లక్షసంఖ్యలు గల, లక్ష్యములు=గుఱులు (చిహ్నములు), పరికించి=విమర్శపూర్వకముగా, చూడంగక్ =చూచుచుండఁగ, సురుచిరంబై = మిగులఁ ప్రకాశించుచు, స్వయంజ్యోతి=స్వప్రకాశస్వరూపమగు పరబ్రహ్మము, ఒప్పుక్ =ప్రకాశించును. (కాన వచ్చు ననుట. ఇచ్చట కానఁబడుట యనఁగా నేత్రములకు గోచర మగుట కాదు. పర బ్రహ్మ మింద్రియములకు గోచర మగువాఁడు కాఁడుగదా! మఱియును, హంసనాద బిందుకళలు నశించినప్పుడుగాని పరబ్రహ్మము కానరాఁ దని చెప్పఁబడియుండుటచే పర బ్రహ్మము కానవచ్చునప్పటికి దానిని చూచుటకు మనస్సే యుండదుకదా! నాదాదుల తోపాటు మనసు కూడ లీనమగు నని రూపింపఁబడియే యున్నదికదా! కావున పర

బ్రహ్మము కానవచ్చు ననుట యనఁగా స్వస్వరూపముతో నిలుచుటయేకాని మఱే మియుఁ గాదు. అని తెలిసికొనవలయును. వాస్తవస్థితిలో సర్వసాక్షి యగుబ్రహ్మమును తెలిసికొనునది మఱియొకటి కల దనుటయే సంభవింపదు. సర్వసాక్షికి మఱియొకసాక్షి కలఁ డనిన వానికి మఱియొకసాక్షి వానికి మఱియొకసాక్షి యని లెక్కకు మిక్కిలిగ సాక్షుల నంగీకరింపవలసివచ్చుటచే ననవస్థాదోషము వచ్చును.) యామద్వయంబు=రెండు జాములకాలము, యోగారూఢుఁడై-యోగ = తారకయోగమును, ఆరూఢుఁడై = ఆరంభించినవాఁడై, వ·నిక్ = ఆనాదబిందుకళలను (వానికి ఫలము లగునిశ్చలబుద్ధిపుటా నాదపరబ్రహ్మములను), ధ్యానింపక్ = ధ్యానించినచో, తన్మయత్వంబు = ఆబ్రహ్మమే తానగుట, కలుగుక్, అట్టియున్న నియందుక్ = ఇట్లువివరింపఁబడినయున్మన్యవస్థయందు, మనోనిలములు = మనఃప్రాణములు, వివి...తోక్-వివిధ = బహువిధములైన, విషయ = శబ్దాదివిషయములతోను, ఇంద్రియములతోక్ = ఇంద్రియములతోను, విలయమొందుక్ =నశించును, సర్వ:...గంబు-సర్వ = సమస్తమైన, వేదాంత = వేదాంతములయందు, విదిత= తెలియఁజేయఁబడిన, పరమ = శ్రేష్ఠమైన, రాజయోగంబు = రాజయోగము, ఇది యసూ=ఇదియే సుమా!

తా. దేవతలచేఁ గూడ స్తోత్రముచేయఁబడఁదగిన గుణములుగల యోగీంద్రా నేమా? యీరాజయోగమును సంక్షేపముగాఁ జెప్పెద వినుము. రేయింబగలు లైన వర్ణించినవిధముగా నజపాగాయత్రి ననుష్ఠించిన బిందువు చలింపక నిలుచును. పలువిధములగు నాదముల వినుచుండినఁ దుదకు ఘంటానాదము మ్రోఁగును. బహువిధము లగుకళల వీక్షించిన నంతమునకు పరబ్రహ్మము నెఱుంగును. ఇట్లు యోగసిద్ధినిఁ గాంచి నిష్ఠతో రెండు జాము లభ్యసించినయెడల సాధకుఁడు తన్మయుఁ డగును. ఆతన్మయత్వమునకే యున్మన్యవస్థ యని పేరు. ఆయవస్థయందు యింద్రియప్రాణవిషయములతోఁగూడి మనస్సు లయమునొందును. ఆప్పు డప్రయత్నముగనే సర్వపరిపూర్ణ మగుస్వస్వరూపము శోషించును. ఇదియే రాజయోగము సర్వవేదాంతశాస్త్రములును దీనినే వినుతించుచున్నవి.

{ అధికారితారతమ్యమున యోగసిద్ధియగుటకుఁ గాలనిర్ణయముఁ దెలుపుట }

అవ. ఈవిధముగా తారకయోగస్వరూపమును దానివలన నసాయాసముగ మోక్షము సిద్ధించుటయును నిరూపించి యంపసంహరించుచు తత్సిద్ధికి కాలనియమమును జెప్పుచున్నాఁడుఁ—

వ. ఇవ్విధంబునఁ బ్రతిదివసంబు యామద్వయనియమంబు దప్పక యభ్యసించిన నిర్మలనిశ్చలచిత్తవృత్తి గలపురుషునకు షణ్మాసంబులకు

మంద ప్రజ్ఞానకు సంవత్సరంబునకుఁ గేవలమూఢాత్మునకు ద్వాదశ
వర్షంబులకుఁ బరమసూక్ష్మతారకయోగసిద్ధి యగునని యోగశాస్త్రం
బుల వినంబడు దివ్యజ్ఞాన విజ్ఞానసంపన్నుం డైన యాచార్యునిసాన్ని
ధ్యంబున వసియించి స్థానాంగభావాత్మ శుశ్రూషలు గావించుచు
నిరంతరంబు సేవించు సుభోనుభావునకు నిరంతరాయంబుగా శీఘ్ర
కాలంబున నిర్గుణబ్రహ్మసాక్షాత్కారం బగు సందేహింపవలదు. 191

టీ. ఇవ్విధంబునక్ = ఈవిధముగా, ప్రతిదివసంబుక్ = ప్రతిదినమును, యా...ఖుక్ - యామద్వయ = రెండుజాముల కాలము, నియమంబుక్ = నిష్కర్షను, తప్పక = విడువక, అభ్యసించినక్ = ఈ తారకయోగము నలవాటు చేసినయెడల, నిర్మ...నకుక్ - నిర్మల = పరిశుద్ధమైన, నిశ్చల = కదలని, చిత్తవృత్తిగల = మనోవ్యాపారముగల, పురుషునకుక్, షణ్మాసంబులకుక్ = ఆఱునెలలకును, మంద ప్రజ్ఞానకుక్ = అల్పబుద్ధిగలవానికి, సంవత్సరంబునకుక్ = పండ్రెండుమాసములకును, కేవలమూఢాత్మునకుక్ = మిగులఁ మూఢుఁడైనవానికిని, ద్వాదశవర్షంబులకుక్ = పండ్రెండుసంవత్సరములకును, పరమ...నని - పరమసూక్ష్మ = మిగుల సూక్ష్మమగు, తారకయోగ = తారకయోగము, సిద్ధియగు నని = సిద్ధించు నని, యోగశాస్త్రంబులక్ = యోగశాస్త్రములయందు, వినంబడుక్, దివ్య...డు దివ్య = శ్రేష్ఠమైన, జ్ఞాన = బ్రహ్మ మొకటి కలదను పరోక్షజ్ఞానముతోను, విజ్ఞాన = బ్రహ్మమే నే నని యనుభవపూర్వకమగు నపరోక్షజ్ఞానముతోను, సంపన్నుండు = కూడినవాఁడు, ఐన యాచార్యునిసాన్నిధ్యంబునక్ = ఐనట్టి సద్గురువునొద్ద, వసియించి = ఉండి, స్థానాంగ భావాత్మ శుశ్రూషలు = స్థానశుశ్రూష అంగశుశ్రూష భావశుశ్రూష ఆత్మశుశ్రూష లనియెడు చతుర్విధశుశ్రూషలును (స్థానశుశ్రూష యనఁగాఁ గురువునకుఁ గల గృహాక్షేత్రాదులను విచారించుట; అంగశుశ్రూష యనఁగాఁ నా గురువునకు అభ్యంజనము అలంకారము మొదలగునవి చేయుట; భావశుశ్రూష యనఁగాఁ ఆ గురువునే పరబ్రహ్మముగా భావించి ధ్యానించుట; ఆత్మశుశ్రూష యనఁగా గురువు కోరినదానిని, లేక గురువునకు నావశ్యక మగుదానిని తనశక్తిగలయంతవఱకు సంపాదించి తెచ్చియిచ్చుట.) చావించుచుక్ = చేయించు, నిరంతరంబు = సర్వకాలములయందును, సేవిం...నకుక్ - సేవించు = సేవచేయునట్టి, మహానుభావునకుక్ = మహాత్మునకు, నిరంతరాయంబుగాక్ = విఘ్నము లేకుండ, శీఘ్రకాలంబునక్ = త్వరలో, నిర్గు...గుక్ - నిర్గుణ = సత్త్వరజస్తమోగుణములు లేనట్టి, బ్రహ్మ = పరబ్రహ్మముయొక్క, సాక్షాత్కారంబు = ప్రత్యక్షానుభవము (అనఁగాఁ బ్రహ్మమే తా నను ననుభవము.) అగుక్ = అగును, సందేహంబువలదు = సందేహము లేదు.

తా. ఈవిధముగా దినమునకు రెండుజాముల కాలము యోగాభ్యాసమును జేయుం

చుండిన పరిశుద్ధ మగుమనస్సుగలవానికి నాఱుమాసములకు యోగసిద్ధి గలుగును. కొంత మందబుద్ధిగలవానికి సంవత్సరమునకును మిగులమూఢుఁ డగువానికి పండ్రెండుసంవత్సర ములకును యోగసిద్ధి గలుగును. ఇది యోగశాస్త్రసమ్మతము, అనుభవపూర్వక మగు బ్రహ్మజ్ఞానము గలగురువు నాశ్రయించి యమ్మహాత్ముని సేవించుచు స్థాన, భావ, అంగ, శుశ్రూషలు చేయుచు భక్తియుక్తుఁడైయుండు మహాత్మునికి షణ్మాసములకంటెఁ బూర్వ మునసే యోగసిద్ధి కలుగుటకూడ కలదు. గురుభక్తులకు నిర్విఘ్నముగఁ దత్సిద్ధి కలుగును.

అవ. తారకయోగవ్యాఖ్యానమును ముగించి సాంఖ్యయోగవ్యాఖ్యానమున కుపోద్ఘాతముగాఁ గవి పార్వతి ప్రశ్నము నభివర్ణించుచున్నాఁడు:—

ము. అని బోధించిన నాంజనేయుఁడు తురీయానందముంబొంది చ
య్యన సీతాలలనాశిరోమణికి సాష్టాంగ ప్రణామంబు చే
సి నటించుఁ బరమేశ్వరుండు కృపచే శ్రీపార్వతీదేవికిఁ
వినుపింప న్వాని రాముఁ డేమనియె నావృత్తాంతమున్ జెప్పవే. 192

టీ. అని బోధించినఁ=ఇట్లు బోధింపఁగా, ఆంజనేయుఁడు, తురీయానందమునఁ= తురీయావస్థయందు గలుగు బ్రహ్మానందమును, పొందిన, చయ్యనఁ = తత్క్షణమే, సీతా లలనాశిరోమణికిఁ = నారీరత్నమగు సీతాదేవికి, సాష్టాంగ...ము-సాష్టాంగ = అష్టాంగ యుక్తమగు, శ్లో. 'ఉరసా శిరసా దృష్ట్యా మనసా వచనా తథా, పద్భ్యాం కరాభ్యాం కర్ణాభ్యాం ప్రణామోఽష్టాంగఉచ్యతే.' 1. వక్షస్థలము, 2. లలాటము, 3. హస్తములు, 4. పాదములు, 5. చెవులు-ఈ అవయవములు నేలకుసోకునట్లు నమస్కరించుటయు, 6. నేత్రములతో భక్తియుక్తముగఁ జూచుటయు. 7. మనసుతోఁ జక్కఁగ ధ్యానించు టయు, 8. వాక్కుతో "నమస్కారము" అని చెప్పుటయుఁ, నీ వ్యాపారములతోఁ గూడి చేయఁబడు నమస్కారము సాష్టాంగనమస్కార మనఁబడును. ప్రణామంబు = నమస్కారము, చేసెఁ, అటించుఁ=అని, కృపచేఁ = దయతో, పరమేశ్వరుండు = ఈశ్వరుండు, శ్రీ పార్వతీదేవికిఁ, వినుపింపఁ=చెప్పఁగా, విని, రాముఁ డేమనియెఁ = నీదప రాముఁ డేమని చెప్పెను? ఆవృత్తాంతమున్ = ఆవిషయమును, చెప్పవే = ఓ పర మేశ్వరా! నాపై దయచే నానతిమ్ము, అని యడుగుటయుఁ=అని పార్వతీదేవి ప్రశ్న చేయఁగానే (ఈశ్వరుఁడు రెండవయాశ్వాసమునందలివిషయమును సమాధానముగాఁ జెప్పుచున్నాఁ డని శేషము.)

తా. ఈవిధముగా సీతాదేవి హనుమంతునకుఁ దారకయోగము నుపదేశింపఁగానే యామహాత్ముఁడును బరమనిష్ఠతో దాని నభ్యసించి తురీయావస్థయందలి బ్రహ్మానందము ననుభవించి యత్యంతభక్తితో సీతాదేవికి నమస్కరించెను. అని పరమేశ్వరుండు సర్వ

మును బోధింపఁగానే యప్పార్వతియుఁ బిదప రాముఁ డేమి చెప్పెను? దానిఁ గరుణతో నానతీయవలయుఁ నని ప్రశ్నించెను.

అవ. 193, 194, 195 పద్యములు మహాదేవాచార్యుని సంబోధనలు, ఆశ్వా సాంతమునం దిట్టిపద్యముల వ్రాసి కృతిపతికి సంబోధించుట యాంధ్రకవుల సంప్ర దాయము.—

చ. పరమదయాసముద్ర! గుణభద్ర! కరాంచితబోధముద్ర! భా
స్కరశతకోటిధామ! జితకామ! బుధాంబుధిసోమ! విస్ఫుర
న్నిరతిశయప్రభావ! ఘననిర్మలభావ! మహార్ద్రభావ! శం
కరహరిధాత్మరూప! చిదఖండకలాప! జగత్ప్రదీపకా! 193

టీ. పరమ...ద్ర-పరమ = అధికమైన, దయా=దయకు, సముద్ర = సముద్రము వంటివాఁడా, గుణభద్ర = సద్గుణములచే మనోహరుఁడగువాఁడా, కరాం...ద్ర-కర = హస్తమునందు, అంచిత=ఒప్పుచున్న, బోధముద్ర = జ్ఞానముద్ర కలవాఁడా, (అంగుష్ఠ తర్జనీసంయోగమునకు జ్ఞానముద్ర యని పేరు.) భాస్క...ధామ-భాస్కరశతకోటి = శతకోటిసంఖ్య గల సూర్యులతో సమానమగు, ధామ = కాంతిగలవాఁడా, జితకామ = జయించిన కామక్రోధాదులు గలవాఁడా, బుధాం...సోమ - బుధ = విద్వాంసు లని రొందు, అంబుధి=సముద్రమునకు, సోమ = చంద్రునివంటివాఁడా, (విద్వాంసు లితనిని జూచి సంతోషింతు రచట.) విస్ఫు . భావ - విస్ఫురత్ = ప్రకాశించుచున్న, నిరతి శయ = తనకంటె నధిక మైనది మఱియొకటి లేని (అనఁగా: సర్వాధిక మైన), ప్రభావ=సామర్థ్యము కలవాఁడా, ఘన నిర్మలభావ-ఘన = శ్రేష్ఠమైనట్టియు, నిర్మల = పరిశుద్ధ మైనట్టియు, భావ = మనస్సు గలవాఁడా, మ...ర్ద్ర-మహా = మిగుల, ఆర్ద్ర = మృదువగు, భావ = మనస్సుగలవాఁడా, శంకరహరిధాత్మరూప = రుద్రబ్రహ్మవిష్ణు రూపా! చిదఖండకలాప-చిత్ = జ్ఞానమే (బ్రహ్మమే,) అఖండ=అధికమైన, కలాప = భూషణముగాఁ గలవాఁడా! జగత్ప్రదీపకా-జగత్ = లోకమును, ప్రదీపకా = ప్రకా శింపఁ జేయువాఁడా!

క. జగదింద్రజాలకల్పక!, సగుణాగుణరూప! పరమ సత్యాలాపా!
నిగమాగమాంతవినుతా!, త్రిగుణాతీతస్వభావ! ధీనుతభావా! 194

టీ. జగ...క-జగత్ = ప్రపంచ మనియెడు, ఇంద్రజాల = ఇంద్రజాలమును, కల్పక=సృష్టించినవాఁడా, సగుణాగుణరూప = సగుణనిర్గుణస్వరూపా, పర...లాపా - పరమ=శ్రేష్ఠమైన, సత్య = యథార్థమైన, ఆలాపా = సంభాషణము గలవాఁడా! నిగ ...నుతా-నిగమ = వేదములయొక్కయు, ఆగమ = ఆగమములయొక్కయు, అంత =

అంతమఃబయందు, వినుతా = స్తోత్రములు చేయఁబడుచున్నవాఁడా! త్రిగు...వ-త్రిగుణ=సత్త్వరజస్తమోగుణములను, అతీత = అతిక్రమించిన, స్వభావ=స్వభావము కలవాఁడా! ధీయుతభావా-ధీ=జ్ఞానముచేత, నుత=స్తోత్రము చేయఁదగిన, భావా=మనస్సు గలవాఁడా.

మాలినిః—

కలుషచయవిరామా! ఖండితాశేషకామా!
సులభసుఖవిచారా! సూరిచేతోవిహారా!
విలయజననదూరా! విశ్వరూపావికారా!
సలలితశుభకీర్తి!. సచ్చిదానందమూర్తి! 195

టీ. కలు...రామా - కలుష = పాపముయొక్క, చయ = సమూహమునకు విరామా = నశింపఁజేయువాఁడా! ఖండితాశేషకామా-ఖండిత = జయింపఁబడిన, అశేష కామా=సకలవిధంబులగు కామములను గలవాఁడా! సులభసుఖవిచారా-సులభ = అనాయాసముగా లభించిన, సుఖవిచారా=బ్రహ్మానందవిచారము గలవాఁడా! సూరిచేతో విహారా-సూరి = విద్వాంసులయొక్క, చేతఃమనస్సులందు, విహారా = విహరించునట్టి వాఁడా! విలయజననదూరా-విలయ = నాశమును, జనన = పుట్టుకయు, దూరా = లేని వాఁడా! విశ్వరూప = సకలప్రపంచరూపుఁడ వైనవాఁడా! అవికార=నిర్వికారుఁడా ! సలలితశుభకీర్తీ-సలలిత=మనోహరమగు, శుభ=మంగళకరమగు, కీర్తి=కీర్తి గలవాఁడా ! సచ్చిదానందమూర్తీ = సత్యజ్ఞానానందస్వరూపుఁడా! (ఇవి యన్నియును గృతిపతి యగు మహాదేవగురువర్యుని సంబోధనలు. ఇట్టివాఁడ వగునో మహాదేవాచార్యా యీసీతారామాంజనేయసంవాదము నాకర్ణింపు మని శేషము.)

గద్య. ఇది శ్రీమన్నారాయణమహాదేవగురుకరుణాకటాక్షవీక్షణవిమలీకృతనిజహృదయకమలకర్ణికాంతస్సందర్శితాఖండ సచ్చిదానంద రసైక మూర్తిషట్చక్ర సీతారామమూర్తి పరశురామపంతుల లింగ మూర్తిగురుమూర్తిప్రణీతంబైన శ్రీసీతారామాంజనేయసంవాదం బనుయోగశాస్త్రంబునందుఁ దారకయోగానుభవవిచారం బను నది ప్రథమాఖ్యాసము.

టీ. ఇది, శ్రీ...మూర్తి-శ్రీమత్ = బ్రహ్మజ్ఞానయుక్తులగు, నారాయణ=నారాయణుఁ డను పేరు గలిగినట్టియు, మహాదేవగురు=మహాదేవుఁ డను పేరు గల గురువుల యొక్క, కరుణ = దయాయుక్తమైన, కటాక్షవీక్షణ = కడకంటిచూపుచేత, విమలీకృత=శుభ్రము చేయఁబడిన, నిజ=స్వకీయమైన, హృదయకమల = హృదయకమలమ

యొక్క, కర్ణికాంత=లోపల, సందర్శిత=చూపఁబడిన, అఖండ=పరిపూర్ణమైన, సచ్చిదా నందరస = సత్యజ్ఞానానందస్వరూపుఁ డగు పరమాత్మయొక్క, రస=ఆనందముయొక్క, ఏక=ముఖ్యమైన, స్ఫూర్తి = ప్రకాశము గలిగినట్టి, షట్చక్ర = షడాధారచక్రముల యందు విహరించుచున్న, సీతా=సీతాదేవితోఁ గూడిన (మాయాసహితుఁడగు), రామ మూర్తి = రాముఁడే స్వరూపముగాఁగల, పర...మైన - పరశురామపంతుల = పరశు రామపంతులు అను గృహనామముగల, లింగమూర్తి గురుమూర్తి = లింగమూర్తి గురు మూర్తి యను పేరుగల కవిచే, ప్రణీతంబైన = రచియింపఁబడిన, శ్రీ...దంబును - శ్రీ=శోభాయము క్తయైన, సీతా = సీతాదేవియొక్కయు, రామ = రామునియొక్కయు, ఆంజనేయ = హనుమంతునియొక్కయు, సంవాదంబు = సంవాదరూపముగు (లేక సీతా రామాంజనేయసంవాద మను పేరుగలది.) అనుయోగశాస్త్రంబునందు = ఐన యోగ శాస్త్రమందు, తార...నది-తారకయోగ = అక్షీపురుషునిఁగూర్చిన (లేక ప్రణవమును గూర్చిన) యోగముయొక్క. అనుభవ=అనుభవముయొక్క, విచారం బనునది = విచార మను పేరుగల, ప్రథమాశ్వాసము.

తా. ఈగ్రంథమును రచించిన కవీంద్రుఁడు లింగమూర్తి గురుమూర్తి యను పేరు గలవాఁడు; పరశురామపంతులకులమునందుఁ బుట్టినవాఁడు; అణిమాద్యష్టైశ్వర్య ములతో నొప్పుమహాత్ములు, నారాయణ మహాదేవాచార్యు లను నిరుపము నీయనఘ గురువులు వారి యనుగ్రహముచే స్వానుభవపూర్వకముగ జీవబ్రహ్మైక్యజ్ఞానము గల వాఁడై యీకవి సీతారామాంజనేయసంవాదరూప మగు (యోగమాయ, పరబ్రహ్మ, జీవసంవాదరూప మగు) నీ గ్రంథమును రచించెను. ఇందు ప్రణవార్థధ్యానరూప మైన తారకయోగమును వర్ణించునట్టి ప్రథమాశ్వాసము ముగిసెను.

ఇట్లు వెన్నెలకంటి సుందరరామశర్మచే వివరింపఁబడిన సీతారామాంజనేయ సంవాద తాత్పర్యమునందు ప్రథమాశ్వాసము ముగిసెను.

ప్రథమాశ్వాసము సంపూర్ణము.

శ్రీ ర స్తు

శ్రీసీతారామాంజనేయసంవాదము

ద్వి తీ యా శ్వా స ము

అవ. రెండవయాశ్వాసమును బ్రారంభింపఁబోవుచు కవి యాంధ్ర కవుల యాచారము ననుసరించి కృతిపతిని సంబోధించుచున్నాఁడుఃఁ—

దత్తాత్రేయగురు
ప్రాదుర్భూతాపరోక్షపరమజ్ఞాన
శ్రీసయిత! మహాదేవ! మ
హాదేవాచార్య! వినమితామరవర్య! 1

టీ. శ్రీద...దయిత-శ్రీ=శోభాయుక్తుఁడైన, దత్తాత్రేయ=దత్తాత్రేయుఁడనెడు పేరుగల, గురు = ఆచార్యునివలన, ప్రాదుర్భూత = పుట్టిన, అపరోక్ష = ప్రత్యక్షమైన (అనఁగాఃఁ జీవునకును బ్రహ్మమునకును భేదము), పరమ = అత్యుత్తమమైన, జ్ఞాన=జ్ఞాన మనెడు (బ్రహ్మజ్ఞానమనెడు, శ్రీ=సంపదకు, దయిత=ప్రియుఁడా! (ఆశ్రయభూతుఁడైనవాఁడా!) మహాదేవ=అధికమగుకాంతిగలవాఁడా! (దివ్ జిగీషావ్యవహారద్యుతిస్తుతి మోదమద స్వప్నకాంతిగతిషు అనుధాతుపాఠమువలన దివ్ ధాతువునకు కాంతి యనియర్థము కలదు.) మహాదేవాచార్య=నాకు గురువగు నోమహాదేవయతీంద్రా! వినమిత=నమ్రులైన, అమరవర్య = దేవతాశ్రేష్ఠులుకలవాఁడా!

తా. దత్తాత్రేయుఁడనుపేరుగల యాచార్యుని యనుగ్రహమువలన నపరోక్ష బ్రహ్మజ్ఞానమును సంపాదించి ప్రత్యక్షపరబ్రహ్మరూపుఁడవై వెలుఁగొందు చున్నట్టియు దేవతలచే నమస్కరింపఁబడునట్టియుం నో మహాదేవాచార్యా!

అవ. ప్రథమాశ్వాసాంతమునఁ జేయఁబడినపార్వతీప్రశ్నమునకు నుత్తర మొసఁగ మించుచున్నాఁడుఃఁ—

వ. అవధరింపుము శ్రీమహాదేవుం డమ్మహాదేవి కిట్లనియె. 2

టీ. అవధరింపుము = వినుము. మహాదేవుఁడు=ఈశ్వరుఁడు, అమ్మహాదేవికిఁ = ప్రథమాశ్వాసాంతమునందుఁ జూపఁబడిన విధముగా ప్రశ్నచేసినపార్వతీదేవికి, ఇట్లనియెఁ = ఈక్రింద రాఁబోవువిధముగా నుత్తరము చెప్పెను.

తా. ఈరెండవయాశ్వాసమునందుఁ జెప్పఁబోవువిషయమును దయతో నాకర్ణిం పుము. అట్లు తారకయోగమును చెల్పఁగనె పార్వతీదేవి పరమేశ్వరుని రాముఁడుపదేశిం చిన విషయ మే మని ప్రశ్నచేసి యుండెనుగదా! దానికీశ్వరుఁ డుత్తర మిట్లుచెప్పెను.

అవ. ఈయుత్తరమును వివరించుచున్నాఁడుఁ:—

క. శ్రీరాముఁ డపుడు శ్రీసీ
తారామముఖంబుఁ జూచి తలయూఁచి మహా
కారుణ్యకటాక్షముచే
మారుతవరసుతునిఁ గాంచి మందస్మితుఁ డైై. 3

టీ. అపుడు=సీతయుపదేశించినపిదప, శ్రీరాముఁడు=శ్రీరాముఁడు, శ్రీ...ఖ్=శ్రీ=శోభాయుక్తురాలైన, సీతారామ=నారీరత్న మగుసీతాదేవియొక్క, ముఖంబ్=చూచి, తలయూఁచి=నీవు చెప్పినది మేలుగ నున్నది అని యంగీకరించి, మహా...చేక్=మహాకారుణ్య = అధికమగుదయతోఁ గూడిన, కటాక్షముచేక్=క్రీగంటిచూపుతో, మారుతవరసుతునిక్=వాయుదేవునిపుత్రుఁడగుహనుమంతుని, కాంచి = చూచి, మందస్మితుఁడైై=చిఱునగవు నగుచు.

తా. ఓపార్వతీ! అట్లు తనయాజ్ఞచే హనుమంతునకు తారకయోగము నుపదేశిం చిన సీతాదేవిని జూచి మెచ్చుకొని యాశ్రీరాముఁడు హనుమంతునిదెస దృష్టి సారించి చిఱునగవుతో.

అవ. సాంఖ్యయోగంబుఁ జెప్పుటకుఁ బ్రతిజ్ఞఁ జేయఁచున్నాఁడుఁ:—

తే. తెలిసెనయ్యా! సీతా దేవి దెలియఁజెప్పఁ
గలితతారకయోగప్రకార మెల్ల
నింక నీపయిఁ గరుణచే నెఱుకపఱుతు
సాంఖ్యయోగంబు వినుమా ప్రసంగ మనఘ! 4

టీ. అనఘ = పాపరహితుఁడా! సీతాదేవి, తెలియఁజెప్పఁ = బాగుగ బోధిం పఁగా, కలి...ల్లఁ = కలిత = ఒప్పుచున్న, తారకయోగ = తారకయోగమునొక్క, ప్రకారమెల్లఁ = విధాన మంతయును, తెలిసెనయ్యా = చక్కఁగ బోధపడెను. ఇంకఁ, తరువాత, నీపయిఁగరుణచేఁ=నీపైనిదయచేత, సాంఖ్యయోగంబుఁ = సాంఖ్యయోగ మును, ఎఱుకపఱుతుఁ = తెలియఁజేయుందును, ఆప్రసంగముఁ = ఆవిపరమును, వినుము.

తా. సీతాదేవి వివరముగఁ జెప్పిన తారకయోగ మంతయును చక్కఁగ నీకుఁ దెలిసెను కదా! నీపై దయచే నిప్పుడు నేను సాంఖ్యయోగమును వివరింపఁబోవు చున్నాను, వినుము.

వ. సాంఖ్యామనస్కంబు లుపనిషదర్థప్రతిపాదకంబు లందుఁ దొలుత సాంఖ్యంబు తేటపడ వివరించెద నిశ్చలచిత్తుండ వై విను మని యిట్లనియె. 5

టీ. సాంఖ్యామనస్కంబులు = ఆత్మస్వరూపమును విచారము సేయునది యని చెప్పఁబడిన సాంఖ్యయోగమును; అనుభవజ్ఞాన మని చెప్పఁబడిన యమనస్కయోగమును ఈరెండును, ఉప...బులు - ఉపనిషదర్థ = ఉపనిషత్తులయొక్క యర్థమును, ప్రతిపాదకంబులు = తెలియఁజేయునవి, అందున్, తొలుతన్ = మొట్టమొదట, సాంఖ్యంబు = సాంఖ్యయోగమును, తేటపడన్ = స్పష్టమగునట్లుగా, వివరించెదన్, నిశ్చలచిత్తుండవై = ఏకాగ్రచిత్తముతో, విను మని, ఇట్లనియెన్.

తా. ఓహనుమంతుఁడా ! సాంఖ్యామనస్కయోగములు రెండును ఉపనిషత్తాత్పర్యమును వివరించునవి. అందు సాంఖ్యయోగమును మొట్టమొదట వివరించెదను. సావధానచిత్తుండవై వినుము అని చెప్పి ఈ క్రిందివిధముగా వివరింప నుపక్రమించుచున్నాఁడు.

పరబ్రహ్మ స్వరూపనిర్ణయము

అవ. ఈయోగమునందు బ్రహ్మస్వరూపమును వివరించుటయే ప్రధానము గావున నథ్యారోపాపవాదన్యాయము ననుసరించి దాని ప్రకటించువాఁడై మొట్టమొదట శుద్ధ బ్రహ్మస్వరూపమును దెలియఁజేయంచున్నాఁడుఁ —

సీ. ఏకమై పరమై విశోకమై సత్యమలోకమై వ్యాపకాలోక మగుచు
జ్ఞానమై జగదధిష్ఠానమై ముక్తినిదానమై మాయాపహీన మగుచు
నందమై కేవలానందమై సతతాస్పందమై శ్రుతిపద్మకంద మగుచు
సారమై చిదచిదాకారమై యతినిర్వికారమై విగతసంసార మగుచు
తే. జిలుఁగు మెలసులకలఁకలు గలిగికొనుచు
మెలఁగుప్రకృతినిఁ దగులక మిగిలి వెలుఁగు
వెలుఁగు వెలుఁగంగఁ జేయుచుఁ గలయవెలుఁగుఁ
బరమపరిపూర్ణనిర్గుణ బ్రహ్మ మనఘ ! 6

టీ. అనఘ = పరిశుద్ధుఁడ వగునాంజనేయా! పర...వ్రహ్మము-పరమ = శ్రేష్ఠమైన, పరిపూర్ణ=సర్వవ్యాపకమైన, నిర్గుణ = సత్త్వాదిగుణములులేని, బ్రహ్మము = పరబ్రహ్మము, ఏకమై=ఇనకంటె రెండవపదార్థము లేనిదై [అనఁగాఁ సజాతీయవిజాతీయస్వగత భేదములు లేనిదై; ఒకవృక్షమునకు మఱియొకవృక్షముతోఁ గలుగు భేదము సజాతీయభేదము. వృక్షత్వ మనుజాతి రెంటియందును సమానమే కదా. ఆవృక్షమునకే రాతితోఁ గలభేదము విజాతీయభేదము. వృక్షమునం దున్న వృక్షత్వజాతికంటె పాషాణ

మునం దున్న పాషాణత్వజాతి వేఱుకదా! అవృక్షమునందే యున్నపత్రపుష్పాదులలోఁ బరస్పరము గలభేదము స్వగతభేదము. పత్రత్వజాతికంటె పుష్పత్వజాతి వేఱు కావున వానికి పరస్పరము భేదము కలదు. అయినను వృక్ష మనుపదమున కివి యన్నియుం నర్థమే కావున నీభేదము స్వగత (తనయందే యున్న) భేదము] పరమై = ప్రపంచమున కంటె వేఱై, విశోకమై = దుఃఖము లేనిదై (పరమానందరూపమై), సత్యము-నాశము లేనిదై, అలోకమై = చూచువాఁడు చూడఁబడునది చూపు అను మొదలగు త్రిపుటులు లేనిదై (కర్త కారణము కార్యము; జ్ఞాత జ్ఞేయము జ్ఞానము; ద్రష్ట దృశ్యము దర్శనము; చేయువాఁడు చేయఁసాధనము చేత; తెలిసికొనువాఁడు తెలిసికొనఁబడు నది తెలివిఁ చూచువాఁడు చూడఁబడునది చూపు అను నీతొమ్మిదియుం కలిసి ప్రపంచ మగు నని కొందఱు చెప్పుదురు. మఱికొందఱు 1. పంచప్రాణములు, 2. పంచ కర్మేంద్రియములు, 3. పంచజ్ఞానేంద్రియములు, 4. మనోబుద్ధ్యహంకారచిత్తము లనెడు నాలుగువిధములగు నంతఃకరణములు, 5. పుణ్య, పాప, మిశ్రరూపము లైన (లేక ఆగామిసంచితప్రారబ్ధరూపము లైన) మూఁడువిధము లగుకర్మములు, 6. జాగ్ర త్స్వప్న సుషుప్త్యవస్థలు, 7. పంచభూతములు, 8. స్థూలశరీరము, 9. వీని కన్నిటి కిని కారణమైనయజ్ఞానము. ఈతొమ్మిదియుఁ గలిసి ప్రపంచ మగు నందురు. ఎట్లన్నను: ఈసర్వప్రపంచముతోను ఆపరబ్రహ్మమునకు సంబంధము లేదనుట ముఖ్యాంశము) వ్యాపకా...చుక్-వ్యాపక = అంతట నిండిన, ఆలోక మగుచుక్=(జ్ఞానమను) ప్రకా శమే స్వరూపముగాఁ గలదై జ్ఞానమై = చేతస్వరూపమై, జగదధిష్ఠానమై = ఈప్రపం చమున కంతయు నాధారమై (ప్రపంచము కల దని తోఁచుట భ్రాంతి. రజ్జుసర్పభ్రాంతి యందు రజ్జు వాధారమైనట్లు జగద్భ్రాంతియందుఁగూడ బ్రహ్మ యాధారము), ముక్తికి నిదానమై = మోక్షమునకు నాదికారణమై (బ్రహ్మజ్ఞానముపలనఁ గాని మోక్షము కలుగదు. కావున నిట్లు చెప్పఁబడెను,) మాయావిహీనమగుచుక్ = మాయాసంబంధము లేనిదై, అందమై = పరమానందరూప మగుటచే మనోహరమై, కేవలానందమై-కేవల = దుఃఖస్పర్శలేక నిర్మల మగు, ఆనందమై = సర్వాధిక మగునానందమే రూపముగాఁ గలదియై, సంతతాస్పందమై - సంతత = సర్వకాలమందును, అస్పందమై = నిశ్చలమై, శ్రుతిపద్మకందమగుచుక్-శ్రుతి=వేదమనెడు, పద్మ = కమలమునకు, కందమగుచుక్ = ఉత్పత్తిస్థాన మగుగడ్డయై (ఈబ్రహ్మము నాధారము చేసికొనియే వేదములు ప్రవ ర్తించుచున్న వని భావము.), సారమై = విచారింపఁగా సర్వజంతువులయందును సారాంశ ముగ నిలుచునదియై (విచారించిన బ్రహ్మమునకంటె వేఱగుపదార్థము లే దనుట.) చిద చిదాకారమై=చేతనాచేతనరూపమై, అతినిర్వికారమై = పుట్టుక మొదలగు సమస్తవిధము లగువికారములును లేనిదై, విగత...గుచుక్ - విగత = పోయిన, సంసారమగుచుక్ =

సంసారముగలదియై (సంసార మనఁగా నహంకారము - అది లేనిదై యనుట), జిలు... ననుచుఁ - జిలుగు - ళివి యిట్టి వనిచెప్పుటకు వీలులేని, మెలనుల=సంబంధములుగల, కల కలు=బహువిధము లగువికారములు, కలుగుకొనుచుఁ=పొందుచు, మెలఁగుప్రకృతిఁ - మెలఁగు = సంచరించునట్టి, ప్రకృతిఁ = మాయను, తగులక = ఆశ్రయింపక, మిగిలి...గుఁ - మిగిలి=ఆమాయకంటె వేఱై, వెలుఁగు = ప్రకాశించునట్టి, వెలుఁగుఁ = చిచ్ఛక్తిని (ఇది బ్రహ్మకు స్వస్వరూపమే), వెలుఁగంగఁజేయుచుఁ = ప్రకాశించునట్లు చేయుచును (అనఁగా స్వప్రకాశుఁ డగుచును), కలయవెలుఁగుఁ = సంపూర్ణముగ ప్రకాశించును.

తా. ఆంజనేయా! వినుము సృష్టికిపూర్వము పరబ్రహ్మమొక్కటియే కలదు. సృష్టి యనిన నామరూపములు ప్రకాశించుటయే యనియు బ్రహ్మమొక్కఁడే బహువిధములుగఁ (అనఁగా: బహునామరూపములతో నున్నట్లు) తోఁచుచున్నాఁడనియు నిదివఱకే చెప్పియున్నాను. ఈవిషయమునే వివరించెదను. జగత్ కారణ మగునాపర బ్రహ్మము సజాతీయ విజాతీయ స్వగతభేదములు లేనిది, ఎట్లు చూచినను త్రికాలముల యందును దానికంటె వేఱగురెండవపదార్థము లేదు. మఱియు అసత్యజడదుఃఖరూప మగు ప్రపంచమునకంటె నది భిన్నము సత్యస్వరూపమైనది, దుఃఖము లేనిది, అవయవ ములు లేని దగుటచేత సంకోచవికాసములు లేనిది. ఇట్లు చెప్పుటచే బ్రహ్మమునకంటె వేఱుగ ప్రపంచ మున్న దని తలంపవలదు. "ప్రపంచమునకంటె వేఱు" అనఁగా "బ్ర హ్మ మునకుఁగల ధర్మములు ప్రపంచధర్మములకంటె వేఱు" అనుట. ఈగుఱుతువలన బ్రహ్మ మును నిర్ణయింపవచ్చునని ఇట్లు చెప్పితిమి. ఆపరబ్రహ్మముయొక్క ప్రకాశమే యంత టను వ్యాపించియున్నది. ఆబ్రహ్మము జ్ఞానరూపము, ప్రపంచమును సృజించును, పెంచును, నశింపఁజేయును. సృష్టిప్రళయములు నామరూపముల యావిర్భావతిరోభావములే యనియు ప్రపంచ మనునది బ్రహ్మభిన్నముగాఁ దోఁచుట భ్రాంతియే యనియు మొట్ట మొదటనే నిరూపింపఁబడినది. ఆధారములేక భ్రాంతి పుట్టదు గావున ఈ ప్రపంచ భ్రాంతికి నధిష్ఠానము బ్రహ్మ. (అనఁగా: బ్రహ్మను జూచి ప్రపంచమని భ్రమించుచున్నారని తెలిసికొనవలయును). ఈభ్రాంతి తొలఁగుటయే ముక్తి కావున దానికి నీబ్రహ్మమే (అనఁగా: బ్రహ్మజ్ఞానమే) ముఖ్యసాధనము. కొంద ఱీబ్రహ్మమునందు మాయ కలదు అందురు. అదియు యుక్తముకాదు. బ్రహ్మము ప్రకాశస్వరూపుఁడు. మాయ తమో రూపిణి. సూర్యునికిని చీఁకటికిని సంబంధములేనట్లు బ్రహ్మ మాయలకు సంబంధము లేదు. ఆయన మిగుల మనోహరుఁడు. పరమానందస్వరూపుఁడు. నిశ్చలుఁడు. శ్రుతు లన్నియు నాయననుగూర్చియే బోధించును. కర్మలు మొదలగు నసేకవిషయములనుగూర్చి వేదము చెప్పుచున్నను దాని తాత్పర్యమును విచారించిన పరబ్రహ్మమును గూర్చియే చెప్పునది.

యగును. బ్రహ్మము నెఱుంగలేనివారలకుఁ జిత్తశుద్ధి గలుగుటకై కర్తాదులు చెప్పఁబడి యున్నవి. కాని వేఱుకాదు. సర్వప్రపంచములందును సారభూతమైన దిదియే. సర్వ వ్యాపకమగుటచే జ్ఞానాజ్ఞానములు (అనఁగా: చేతనాచేతనములు రెండును బ్రహ్మము యొక్క స్వరూపములే) పాత్రీయగుటచే నీయనకుఁ బ్రపంచవికారము లేవియుం నంటవు. ఈకారణములవల్లనే సంసారసంబంధములగు సుఖదుఃఖములతో నీయనకు సంబంధము లేదు. ప్రకృతము మనము తలంచునట్లు ఈయన సుఖికాఁడు, దుఃఖికాఁడు. మఱియు బహువిధములగు నల్లికల నల్లుకొని ప్రపంచరూపముతోనున్న మాయతో సంబంధింపక దానినిఁ బ్రకాశింపఁజేయుచున్న చిచ్ఛక్తిని (అనఁగాఁ జీవుని) బ్రకాశింపఁజేయుచు సర్వపరిపూర్ణుండై యీబ్రహ్మమే ప్రకాశించుచున్నాఁడు.

క. నిష్కారణము నిరీహము
నిష్కంపము నిష్క్రియంబు నిష్కల్మషముక్
నిష్కళము నిష్కళంకము
నైష్కర్మ్యప్రాప్యనిర్గుణ బ్రహ్మ మగున్. 7

టీ. నైష్క...హ్మము-నైష్కర్మ్య = ఫలేచ్ఛలేక కర్మలఁ జేయునట్టి నిష్ఠచేత (లేక శాస్త్రోక్తముగాఁ జేయఁబడిన సన్న్యాసముచేత), ప్రాప్య=పొందఁదగిన, నిర్గుణ = సత్త్వాదిగుణరహితుఁడైన, బ్రహ్మము, నిష్కారణము = కారణములేనిదియు (అనఁగాఁ బ్రహ్మ మొకదానినుండి పుట్టలేదనుట),నిరీహము=మనస్సులేనందున కోర్కలులేనిదియు, నిష్కంపము = సర్వవ్యాపియగుటచేఁ జలనము లేనిదియుం, నిష్క్రియంబు = ఇంద్రియాదులు లేని దగుటచేఁ గార్యములఁ జేయనిదియుం, నిష్కల్మషము = (సర్వసాక్షీయగుటచే నెట్టి మాలిన్యములతోను, అనఁగా పరమాణ్వాదిపరిమాణములతోను నుండుట కర్మసంబంధముచే సుఖదుఃఖాదుల ననుభవించుట మాయాసంబంధముఁ గలిగియుండుట అను మొదలగు) మాలిన్యములతో సంబంధములేనిదియుం, నిష్కళము = చిత్కళలకంటె వేఱైనదియుం (లేక 'కలాతు షోడశో భాగః' అను నిఘంటువువలన, కలాశబ్దమునకు పది యాఱవపాలు అని యర్థము. కావున లక్షణావృత్తిచే నిష్కళ మనఁగా విభాగములు లేని యఖండస్వరూపమైనదియుం అని కూడ నర్థము చెప్పవచ్చును), నిష్కళంకము= మాయ లేనిదియుం, అగున్=అగుచున్నది.

తా. మఱియుం నాపరబ్రహ్మమునకు సత్త్వరజస్తమోగుణములుగాని చేష్టలుగాని కామక్రోధాదులుగాని, మఱియుం నేనిధమగు దోషములుగాని విభాగములుకాని మాయగాని యేనిధమగు చాంచల్యముగాని లేవు. అది యొకదానివలన నొకప్పుడు పుట్టినది కాదు. భూతభవిష్యద్వర్తమానములయందు నొకటే విధముగ నుండునది. కర్తృత్వాభిమాన

మును వదలి జ్ఞానమును సంపాదించినచో నట్టిపురుషున కది దొరకును. భేదబుద్ధి యున్నంతకాలము దాని నెఱుంగుట యశక్యము.

క. హానాదానవిహీన, జ్ఞానాజ్ఞానాతిరిక్తసత్యానంద
జ్ఞానప్రధానతజ్జని, దానాధిష్ఠాన మానిధాన మదీనా. 8

టీ. అదీనా=ధైర్యశాలి వగు నోయాంజనేయా, అనిధానము = బ్రహ్మరూపమైన యానిక్షేపము, హా ..నుష్ఠానము-హాన = విడచుటగాని, ఆదాన = స్వీకరించుటగాని, విహీన = లేనిదియు (ఆబ్రహ్మము సర్వప్రపంచమయము కావున పరిత్యజించుటకుఁగాని యంగీకరించుటకుఁగాని దానికంటె రెండవది యగు పదార్థమే లేదనిభావము.) జ్ఞానా జ్ఞాన=జ్ఞానమునకంటెను అజ్ఞానమునకంటెను (ఇచ్చట జ్ఞానాజ్ఞాన శబ్దములచే బ్రహ్మ ప్రతి బింబసహితములై వెలికివచ్చి విషయములఁ బ్రకాశింపఁజేయునట్టియు అట్లు చేయ నట్టియు చిత్తవృత్తులు చెప్పఁబడెనని తెలిసికొనవలయును.) అతిరిక్త = వేఱైనట్టిదియు, సత్య = సర్వకాలములయందును సర్వదేశములయందు నొకటేరీతిగ నుండుట, ఆనంద = ఆనందము, జ్ఞాన=చైతన్యము, ప్రధాన=ముఖ్యముగాఁగలదియు, తజ్జ = ఆమూలప్రకృతి వలనఁబుట్టిన అవ్యక్త మహదహంకారాది సర్వప్రపంచమునకును, నిదాన = మూలకారణ మైన జ్ఞానశక్తికి, అధిష్ఠానము = ఆధారమైనదియునై యున్నది. (ఈప్రపంచమునందు నామరూపములకంటె నితరమగు పదార్థము లేదు కావునను, ఆ నామరూపములకు తత్త ద్విషయకమైన జ్ఞానమునకంటె నితరమగు స్వరూపము లేకపోవుటచేతను, సర్వప్రపంచ మునకును జ్ఞానమే మూలకారణ మని చెప్పఁబడెను. త్రాటియందుఁ జూచు పాము యొక్క నామరూపములకు నప్పటి భ్రాంతిజ్ఞానమునకంటె భిన్నమగుస్వరూపము లేనట్లు బ్రహ్మయందు తోఁచు జగమునకుఁగూడ జ్ఞానమునకంటె నన్యమగు స్వరూపము లే దని తెలిసికొనవలయును. భ్రాంతి జ్ఞానముకూడ జ్ఞానమే. భ్రాంతి యనునది మనోవికారము. కావున దానివలన జ్ఞానమునకు మార్పుగలుగదు.)

తా. ఓధైర్యశాలీ! ఆపరబ్రహ్మము సర్వమయ మగుటచే "ప్రపంచములో నీ పదార్థము బ్రహ్మముకాదు, ఈపదార్థము బ్రహ్మము" అని తిరస్కారమునకుఁగాని యంగీకారమునకుఁగాని విషయ మగునది కాదు. లోకమున వ్యవహారమునందున్న జ్ఞానా జ్ఞానములకంటె నది వేఱు. నిత్యవిజ్ఞానస్వరూపుఁడగు నాబ్రహ్మముయొక్క ప్రకాశముచే ప్రకాశించుచుఁ జిత్తవృత్తులు బాహ్యాంతరవిషయములఁ బ్రకాశింపఁజేయుచుండును. అప్పు డాచిత్తవృత్తులను మనము జ్ఞానము లనుచున్నాము. ఆచిత్తవృత్తులు జనింప నప్పుడు నిత్యవిజ్ఞానరూపుఁ డట్లేయున్నను విషయములు ప్రకాశించుట లేదని మనకు దోఁచుచున్నది. ఆస్థితిని యజ్ఞాన మనుచున్నాము. ఇవి రెంటను బ్రహ్మముకాదు. ఆయున

నిత్యవిజ్ఞానరూపుఁడు ఆనందరూపుఁడు సత్యస్వరూపుఁడు. ప్రకృతివలనఁ బుట్టిన దని చెప్పఁబడుచున్న ప్రపంచమునకు చిచ్ఛక్తియే మూలకారణము. సమస్త ప్రపంచమును భ్రాంతివలననే తోఁచుచున్నది కావున దానికి జ్ఞానమే స్వరూపము. ఎండమావులయందు తోఁచునీటికి భ్రాంతిజ్ఞానమునకంటె నితర మగు స్వరూపము లేదనుట ప్రత్యక్షసిద్ధమే కదా. ఇట్లు ప్రపంచమూలకారణమని సిద్ధాంతమైన జ్ఞానశక్తికిఁగూడ నిత్య విజ్ఞాన స్వరూపుఁడగుటచే నాబ్రహ్మమే యాధారభూతుఁడు.

క. ప్రస్థానత్రయవేద్యుఁ డ,వస్థాత్రయసాక్షి సర్వవస్తుస్తోమాం
తస్థుం డస్థిరవిశ్వభ,వస్థిత్యంతాదిమూర్తి వాయుకుమారా! 9

టీ. వాయుకుమారా=ఆంజనేయా ! ప్రస్థా...ద్యుఁడుఁ-ప్రస్థానత్రయ=ఉప నిషద్గీతా బ్రహ్మసూత్రములవలన, వేద్యుఁడు= తెలియఁదగినవాఁడును, అవస్థాత్రయసాక్షి-అవస్థాత్రయ=జాగ్రత్స్వప్నసుషుప్త్యవస్థలకు, సాక్షి = సాక్షియును (ఆయవస్థలయం దున్నవిషయములఁ బ్రకాశింపఁజేయువాఁడును), సర్వ...స్థుండు-సర్వ=సమస్తమైన, వస్తు =వస్తువులయొక్క, స్తోమ=సమూహముయొక్క, అంతస్థుండు = లోపల నున్నవాఁడును, అస్థి...మూర్తి-అస్థిర = (యథార్థమును విచారించిన) శూన్యమగు- విశ్వ = ప్రపంచము యొక్క, భవ=ఉత్పత్తికిని, స్థితి=ఉనికికిని, అంత=నాశనమునకును, ఆదిమూర్తి=కారణ మైన స్వరూపముగలవాఁడును, (ప్రక్క-పద్యముతో సంబంధము).

తా. వాయుపుత్రా ! ఉపనిషత్తులు గీతలు బ్రహ్మసూత్రములు మఱియు నితరము లగు శాస్త్రములన్నియు నాబ్రహ్మమునుగూర్చియే చెప్పును. జాగ్రత్స్వప్నము సుషుప్తి యనుమూఁడవస్థలును అపరబ్రహ్మముచేతనే (అనఁగా: నిత్యజ్ఞానముచేతనే) మనము తెలిసికొనుచున్నాము. ఆమహత్తుఁడే ప్రపంచమునందలి సర్వపదార్థములయందు నేక రూపముతో నున్నాఁడు. యథార్థస్థితిలో శూన్యమైనను ఈప్రపంచము పుట్టినట్లును నిలిచియున్నట్లును నశించినట్లును తోఁచుటకు నాబ్రహ్మమే కారణము (అనఁగా: శూన్యమయ్యును సర్పము భ్రాంతియందు ఉత్పత్తిస్థితి వినాశములతోఁ దోఁచిన ట్లీప్రపం చము బ్రహ్మమునందుఁ దోఁచుచున్న దనుట.)

పంచచామరము. ఇలాజలానలానిలాంబరేందుభానుమండలో

జ్వలాఖిలావిలామలాత్మజాలకాంతరస్థచం
చలాచలావిలాసశూన్యసంతకాపరోక్షచి
త్కళాకలాలితప్రకాశకుం డతం డగున్. 10

టీ. అతండు=అయిన ఆబ్రహ్మము, ఇలా...కుండు-ఇలా = భూమియొక్కయు, జల=ఉదకమునొక్కయు, అనల=అగ్నియొక్కయు, అనిల = వాయువుయొక్కయు,

అంబర = ఆకాశముయొక్కయు, ఇందు = చంద్రునియొక్కయు, భాను = సూర్యుని యొక్కయు,మండల=మండలమునునట్టియు, ఉజ్జ్వల=ప్రకాశించుచున్న, అఖిల=సమస్త మైన, ఆవిల = పరిశుద్ధ (పాప) జీవులయొక్కయు, అమల = నిర్మలమైన (పరిశుద్ధ) జీవులయొక్కయు, ఆత్మ = అంతర్యామియగునట్టియు (ఇచ్చట నంతర్యామి యనఁగాఁ ప్రత్యగాత్మ. మైనవ్రాయఁబడిన జీవపదమునకు జంతు వనియర్థము. ఇదివఱకు చెప్పఁబడిన పంచభూతములును చంద్రసూర్యులును ఇప్పుడు చెప్పఁబడినజీవుఁడును కలిసి యెనిమిదియు పరమేశ్వరుని మూర్తులు) జాలిక=సోరణగండ్లయొక్క, అంతరస్థ = లోపలనున్నట్టియు, చంచల=చలించునట్లు గానవచ్చునట్టియు, అచల=స్వభావముగా చంచలము కానట్టియు, అవిలాస=ప్రకాశింపకుండుట యనుధర్మముతో, శూన్య = రహితమైన (అనఁగాఁ చిత్త వృత్తులు జ్ఞానసహాయముచేతనే బాహ్యావస్తువులను ప్రకాశింపఁజేయుంచున్నవి గావున ఆజ్ఞానము ప్రతివానికిని స్పష్టముగనే తెలియుచున్నదని భావము.), సంతత=సర్వవ్యాపక మైన, అపరోక్ష చిత్ =అపరోక్షజ్ఞానమనెడు, (అపరోక్ష మనఁగాఁ ప్రత్యక్షము 'అహం బ్రహ్మాస్మి' అనుజ్ఞాన మపరోక్షజ్ఞానము.) (కళా=కళలయొక్క లేక కాంతులయొక్క) కలాప=సమూహాముయొక్క (జ్ఞానమునందు భేదము లేకపోయినను చిత్తవృత్తుల భేదము ననుసరించి మూఢులచే భేదము కల్పింపఁబడుచున్నవి. బాహ్యావస్తువులఁ దెలిసికొను సమయమునందువలెనే "అహంబ్రహ్మాస్మి" అని స్వస్వరూపము నెఱుంగునప్పుడుకూడ భేద ములు కల్పింపఁబడుచున్నవి. కావున "కళాకలాప" అని కవి ప్రయోగించియున్నాఁడు), లాలిత=మనోహరమైన, ప్రకాశకుఁడు=ప్రకాశముగలిగించువాఁడు (అనఁగాఁ కాంతి సమూహమును ప్రకాశింపఁజేయువాఁడు; "అహంబ్రహ్మాస్మి" అని చిత్తవృత్తికలిగినప్పుడు సాధకునకు "చిత్తవృత్తి బాహ్యావస్తువులను ప్రకాశింపఁజేసినట్లు పరబ్రహ్మమును ప్రకా శింపఁజేయునా? లేక ఆపరబ్రహ్మమే చిత్తవృత్తిని ప్రకాశింపఁజేయునా? సర్వసాక్షి యగుపరబ్రహ్మమును చిత్తవృత్తి ప్రకాశింపఁజేయుంట సంభవింపదు; ప్రకాశింపఁజేయ దని చెప్పినయెడల "అహంబ్రహ్మాస్మి" అని చిత్తవృత్తి జనించుటకే వీలులేదు. కావున నిందలినిశ్చయ మెట్లు? అని సంశయము కలుగును. చిత్తవృత్తికి రెండవదానివి ప్రకా శింపఁజేయగలసామర్థ్యము నిచ్చినదికూడ పరబ్రహ్మప్రకాశమే. కావున "పరబ్రహ్మము చిత్తవృత్తిని ప్రకాశింపఁజేయునేకాని చిత్తవృత్తి పరబ్రహ్మమును ప్రకాశింపఁజేయ నేరదు. అనుటయే సిద్ధాంత మనిభావము) అగును.

తా. పృథివ్యాపస్తేజోవాయ్వాకాశములు పుణ్యపాపమిశ్రకర్మవశగతులై దేవ స్థావరమనుష్యదేహములం దున్నజీవులను సోరణగండ్లయం దాబ్రహ్మమే యున్నాఁడు. "భూమి యను మొదలగు వ్యవహారము లన్ని పరబ్రహ్మకుఁ గల యాయా యుపాధు లను బట్టి వచ్చినవే కాని వేఱు కాదు. మఱియుం నాయన నిత్యప్రకాశస్వరూపుఁడై

యున్నను చిత్తవృత్తులయందుఁ బ్రతిఫలించి జ్ఞాన మని సర్వలోకప్రసిద్ధముగ వ్యవహరింపఁబడుచున్నను చంచలుఁడుగాఁ గానవచ్చుచున్నాఁడు. అది మనభ్రాంతియేకాని యాయనస్వరూపము కాదు. ఆమనోత్తుఁడు నిశ్చలుఁడు "అహం బ్రహ్మాస్మి" అను జ్ఞానముఁ బరబ్రహ్మముఁ బ్రకాశింపఁజేయుచున్నట్లు గానవచ్చుచున్నయది. కావున మనము వ్యవహరించుచుండు జ్ఞానము పరబ్రహ్మము కాదు అని సంశయింపవలదు. 'అహం బ్రహ్మాస్మి" యనునదికూడఁ జిత్తవృత్తియే. దానియందును పరబ్రహ్మప్రకాశము కలదు. అప్పుడును నాకు 'అహం బ్రహ్మాస్మి' అనుజ్ఞానము కలిగినది అను తెలివికూడఁ గలుగుచున్నది. ఇది సాక్షి లేకున్న సంభవింపదు కదా! జ్ఞానములు రెండు కల వనుటకు వీలు లేదు. కావునను సాక్షికూడ జ్ఞానస్వరూపుఁడే కావునను "అహం బ్రహ్మాస్మి" యను చిత్తవృత్తియందలి జ్ఞానమునకును సాక్షిభూతముగా నున్న జ్ఞానమునకును భేదముకలుగదు. కావున సర్వప్రకాశక మగుజ్ఞానమే పరబ్రహ్మ మని తెలిసికొనుము.

క. ఆద్యుం డపరిచ్ఛేద్యుఁ డ, విద్యాధ్వాంతద్యుమణిసువిద్యాసద్యో
వేద్యుఁడు గర్కశతర్కా, భేద్యుం డనవద్యుఁ డగున భేదాత్తుఁడజా!

టీ. అజా = జన్మరహితుఁ డగుపరబ్రహ్మమే స్వరూపముగాఁ గల యోయాంజనేయా! బ్రహ్మభేదము సర్వజీవులకు సాధారణమైనను ప్రస్తుత సందర్భము ననుసరించి యాంజనేయుని సంబోధించిరేకాని యాంజనేయునకుఁ దప్ప మఱియెవ్వరికిని ఈయభేదము లేదను నభిప్రాయమువలన కాదు. ఆద్యుండు=(ఆబ్రహ్మాములు) సృష్టి, స్థితి, సంహారము, తిరోధానము (కనఁబడకుండునట్లుచేయుంట, లేక కనఁబడకపోవుట), అనుగ్రహాము (సర్వభూతములును నిలుచుటకు సాధారమైసంగుట) అను నీయైదుకార్యములకును కారణభూతుఁడును బ్రహ్మ, విష్ణు, రుద్ర, ఈశ్వరసదాశివులను సృష్టికర్తలే స్వరూపముగా గలిగి వారలకుఁగూడ కారణభూతుఁడై యున్నవాఁడును) అపరిచ్ఛేద్యుఁడు = ఇంత యని పరిమాణమునుగల్పించుటకు శక్యముకానివాఁడును, అవిద్యాధ్వాంతద్యుమణి- అవిద్యా=అజ్ఞానమనెడు, ధ్వాంత=చీఁకటికి, ద్యుమణి=సూర్యునివంటివాఁడును (ఈయనను దెలిసికొనిన నజ్ఞానమునశించు,ననుట),సువిద్యా=చక్కనిజ్ఞానముచేత,సద్యఃతత్క్షణమే (స్వస్వరూపముకంటె వేఱుకానివాఁడు అగుటచే "నాకు సంసారముతో సంబంధము లేదు."అనుజ్ఞానము కలిగినవెంటనే), వేద్యుఁడు = తెలియఁదగినవాఁడును, కర్క...డు-కర్కశ=కఠినములైన, తర్క=తర్కములచే, అభేద్యుండు = భేదింపరానివాఁడును, (శ్లో. "యత్నే నానుమితోఽప్యర్థః కుశలై రనుమాతృభిః, అభియుక్తతరై ర్బాచైన్యై రన్యథై రోపపద్యతే. నైషాతర్కేణ మతిరపనేయా 'తర్కాప్రతిష్ఠానాత్" = "ఎంతసమర్థులైనవారు అనుమానముచేసినను ఈపరమాత్మతత్త్వమును యథార్థముగా తెలిసికొనజాలరు.

బ్రహ్మానుగుణించిన విరుద్ధాభిప్రాయములు తర్కముచేఁ దొలంగును. బ్రహ్మావిషయమున తర్కము ప్రవర్తింపదు" అను మొదలగు ప్రమాణముల ననుసరించిచూచిన కేవల తర్కవాదములచే పరబ్రహ్మము తెలియఁబడ దనుటయే సిద్ధాంత మని భావము.) అనవద్యుఁడు= ఏ విధములగు దోషములును లేనివాఁడును, అభేదాత్ముఁడు = జీవునితో అభేదము లేకపోవుటయే స్వరూపముగాఁ గలవాఁడును (లేక సాధ్యము సాధనము సాధకుఁడు మొదలగుభేదములు లేకపోవుటయే అనఁగా, సర్వపరిపూర్ణుఁడగుటయే, యాకారముగాఁ గలవాఁడును), అగుట.

తా. ఉత్పత్తివినాశములు లేనిపరబ్రహ్మస్వరూపుఁడ వగు నోయాంజనేయా! ఆబ్రహ్మమున కాద్యంతములు లేవు. ఆయన "ఇచ్చట నున్నాఁడు ఇచ్చట లేఁడు" అని చెప్పుటకు వీలు లేనివాఁడు (అనఁగా: సర్వపదార్థములయందు నొకటేవిధముగా సర్వకాలములయందు సర్వదేశములయందు నొకటే రీతిగా వ్యాపించియున్నాఁడు.) ఆయన నెఱిఁగిన నజ్ఞానము సూర్యసాన్నిధ్యమునఁ జీఁకటివలె ధ్వంసమగును. జ్ఞానము కలిగినయుత్తరక్షణంబునఁ యాయన గోచరుం డగును. ఆజ్ఞానమును సంపాదింపకముం దెన్ని తర్కములచే నెంతయత్నముతో విచారించినను ఆయన తెలియంబడువాఁడు కాఁడు. అద్వితీయస్వరూపుఁడు.

క. భూతానుభూతమిథ్యా, భూతద్వైతమయపంచభూతోత్థజగ
జ్జాతానుస్యూతాజా, ద్వైతాత్ముఁ డతండువాయుతనయ! మహత్తా!

టీ. మహత్తా-మహత్ = గొప్పది యైన, ఆత్తా=బుద్ధిగలవాఁడా, వాయుతనయ= వాయుపుత్రుఁడ వగునాంజనేయా, అతండు = ఆపరబ్రహ్మము, భూ...త్ముఁడు-భూత = సకలజంతువులచేతను, అనుభూత = అనుభవింపఁబడుచుండియు, మిథ్యాభూత = యథార్థములు కాకుండియుం నజ్ఞానమువలనఁదోఁచుచుండుటచే త్రికాలములయందు నసత్యము లని చెప్పఁదగిన, ద్వైతమయ = భేదరూపములైన (లేక పంచీకృత, అపంచీకృతము లనెడు రెండువిధములగుభేదములు గలిగిన), పంచభూత = పంచభూతములనుండి, ఉత్థ = పుట్టిన, జగత్ = ప్రపంచములయొక్క, జాత = సమూహములయందు, అనుస్యూత = వ్యాపించి యున్నవాఁడును, శ్లో. "అస్తి భాతి ప్రియం రూపం నామచే త్యంశపంచగం, ఆద్యత్రయం బ్రహ్మరూపం జగద్రూపం తతోద్వయం" "ఉండుట, ప్రకాశించుట, ప్రేమింపఁబడుట, రూపము, నామము అను నీయైదంశములును ఎల్లవారికి ననుభవములో నున్నవి. ("అందు మొదటిమూఁడంశములును సత్యజ్ఞానానందస్వరూపుఁ డగుపరమాత్మునిరూపములు. తక్కిన రెండంశములును ప్రపంచమయొక్కరూపములు." (అను ప్రమాణమును బట్టి పరబ్రహ్మము తన సత్య (ఉండుట) జ్ఞాన (ప్రకాశించుట; జ్ఞానమునకంటె నిరతమగుప్రకాశము లేనేలేదు.) ఆనంద (ప్రేమింపఁబడుట, సర్వజనులచేతను ప్రేమింప

బడునది యానందమేకాని మఱేమియు కాదు. రూపములతో ప్రపంచమునందు వ్యాపించియున్నాఁడని తెలియవచ్చుచున్నది. యని భావము.) అజ=పుట్టుక లేనట్టియుఁ, (లేక ప్రపంచరూపిణియైయున్న తనశక్తితో, "అజామేకాం" అనుశ్రుతి మాయకు నజ యని పేరుగలదని చెప్పుచున్నది.) అద్వైత = భేదము లేనట్టియు, ఆత్మఁడు=స్వరూపము గలవాఁడు, (రెండవయర్థమున బ్రహ్మమునకును దచ్ఛక్తియగు మాయకును భేదము లేదని భావము) అగును.

తా. ఓవాయుపుత్రా! సూక్ష్మబుద్ధి గలవాఁడా! వినుము. ఈప్రపంచమునందు సూక్ష్మస్థూలభేదములు లేక పరస్పరభేదములు గల పంచభూతములును మన కనుభవమునకు నున్నవికదా! అవి యజ్ఞానమున్నప్పుడే తోఁచును. కావున ఁ త్రికాలములయందు నసత్యములే యగును. ఈజ్ఞానము (అనఁగా: నజ్ఞానకార్యములగు నహంకారంబులు) విజృంభింప సుషుప్తియందు నివి కానకుండుటయే దీనికి (భూతనులు త్రికాలములయందు నసత్యములు అనుటకు) ప్రత్యక్షదృష్టాంతము. శుక్తియందు రజతమువలె నజ్ఞాన మున్నప్పుడు మాత్రము తోఁచుచు, నాయజ్ఞానము లేనప్పుడు తోఁపకనుండునట్టివస్తువులు ఆభాస మాత్రము తోఁచుటయేతప్ప యథార్థముగా లేనివేయని చెప్పుటలో సంశయమేమికలదు? అట్టిపంచభూతములవలనఁ బుట్టినదియగుటచేఁ బ్రపంచమునకూడ మిథ్యయే. ఈప్రపంచము నందు నామరూపములకంటె నితరమగుపదార్థము లేదని నిదివఱకె చెప్పియున్నానుగదా! అట్టిప్రపంచమునందుఁగూడ నీపరబ్రహ్మము వ్యాపించియున్నాఁడు. అదియుఁ బ్రత్యక్షమే. మన కనుభవములోనున్న ఊనికి ప్రకాశము ఆనందము "ఈప్రపంచ మున్నది. ప్రకాశించుచున్నది. దీనివలన మన కాసుఖము గలుగుచున్నది." అనువ్యవహారము బ్రహ్మ రూపములే. సత్యజ్ఞానానందస్వరూపుఁడగుటచేతను భ్రాంతిచేఁ బ్రపంచరూపుఁడైతోఁచు చుండుటచేతను ఆబ్రహ్మముయొక్కరూపములు ప్రపంచమునకేయున్నట్లుతోఁచుచున్నవి. ఆయన ఉత్పత్తిస్థితిప్రళయములు లేనివాఁడు. ప్రపంచకారణ మని చెప్పఁబడు మాయ కంటె వేఱు కాఁడు.

భావాభావపదార్థనిర్ణయము

క. భావాభావమయావి, ర్భావతిరోభావరహితభావుం డన్యా
భావసభ్యావుఁ డతులవి, భావసుపావకసుధాంశుభాప్రదుఁ డరయన్.

టీ. అరయక=విచారింపఁగా (ఆబ్రహ్మము), భావా...వుండు-భావ=ద్రవ్యాది భావపదార్థము లనునట్టియు(లేక ఉండుటయనునట్టియు), అభావ=ప్రాగభావము మొదలగు నభావము లనునట్టియు (లేక లేమి యనునట్టియు), మయుఁ=స్వరూపముగల, ఆవిర్భావ=ఉత్పత్తియు (లేక ప్రకాశించుటయు), తిరోభావ=నాశమును (లేక ప్రకాశింపకుండు

టయు), రహిత = లేని, భావుండు = ఉనికిగలవాఁడును, (న్యాయశాస్త్రప్రసిద్ధములగు
ద్రవ్యములు గుణములు కర్మలు జాతిభేదము నిత్యసంబంధము అనునవి భావములు,)
వస్తువుపుట్టుటకు పూర్వమునందును నశించుటకు పిదపను గలుగు నభావములు రెండు; ఒక
వస్తువు మఱియొకవస్తువు కాదను నభావంబును, ఒకవస్తువొత్తగనే లేదనుభావంబునుఁ—
ఈనాలుగు నభావపదార్థములు. వీనికిఁ గ్రమముగ ప్రాగభావ ప్రధ్వంసాభావ అత్యంతా
భావ అన్యోన్యాభావములనిపేరు. ఇవియన్నియు నభావములే. కావున నభావరూపమగు
పదార్థ మొక్కటియే యని యెన్నఁబడుచున్నది. ప్రపంచమునం దంతటను ఈద్రవ్యాది
సప్తకమునకంటె భిన్నమగుపదార్థము లేదని వారి (వైశేషికుల) సిద్ధాంతము. వేదాంత
మతమునందు సర్వదేశ, సర్వకాల, సర్వవస్తువులయం దుండుట భావ మనియం, అట్లు
లేకుండుట యభావ మనియం చెప్పఁబడియున్నది. మొదటిపక్షమున నీబ్రహ్మము భావ
రూపముగాఁగాని యభావరూపముగాఁగాని యుండువాఁడు కాఁడనిభావము. రెండవపక్ష
మున ఉండుట భావము లేకుండుట యభావము. ఈరెంటికిని ప్రకాశించుట ప్రకాశిం
కుండుట యనియే యర్థము. కావున నీబ్రహ్మమున కట్టి యావిర్భావ తిరోభావములు
లేవనుట (అనఁగాఁ: సర్వకాలములయందు నొకటేవిధముగ ప్రకాశించుచు సత్తనికాని
అసత్తనికాని (అనఁగాఁ: కలదనిగాని లేదనిగాని) చెప్పుటకు వీలులేనివాఁడై యున్నాఁడు.
బుద్ధికి గోచరమగు దానిని కలదనియఁు, కానిదాని లేదనియు చెప్పుచున్నాము. ఈపర
బ్రహ్మము బుద్ధికిఁగూడ సాక్షిగావునదానికి గోచరుఁడుకాఁడు. బుద్ధివృత్తి కంతర్ముఖమగు
శక్తికలదు గావున గోచరుఁడు కాకను పోఁడు. కావున నాయన నేశబ్దముతోఁగూడ
చెప్పుటకు వీలులేదనిభావము.) అన్యాభావస్వభావుఁడు=తనకంటె రెండవది లేకుండుటయే
స్వభావముగాఁ గలవాఁడు (అద్వితీయుఁడు). అతు...డు-అతుల=లోకోత్తరతేజోరూపు
లైన, విభావసు=సూర్యునకును, పావక = అగ్నికిని, సుధాంశు = చంద్రునకును, భా =
కాంతిని, ప్రదుండు=ఇచ్చువాఁడు.

తా. బాగుగఁ బ్రయత్నపూర్వకముగ విచారించిచూ "ఉన్నవి" అని చెప్పఁ
బడు పదార్థములును "లేవు" అని చెప్పఁబడు పదార్థములునుగూడ నాబ్రహ్మమే. మన
యింద్రియములకు గోచర మగువానిని "గలవి" అనియం నట్లుకానివానిని "లేవు"
అనియుఁ జెప్పుచున్నాము. ఇంద్రియములకు సాక్షియగు బ్రహ్మవిషయమున నిం దేవిధ
ముగాఁ గూడఁ జెప్పుటకు వీలు లేదు కదా! మఱియు, నావిర్భావ తిరోభావరూపము
లైన యుత్పత్తివినాశములు (అనఁగాఁ: "పుట్టుక" యనిన యావిర్భావము; "నాశము"
అనిన దిరోభావము. ఇదివఱకు లేనివస్తువు క్రొత్తగాఁ బుట్టుటకాని నశించుటకాని
యెన్నటికిని గలుగదు) ఆయనకు లేవు. ఆయనకంటె నితరమగునది యొద్దియును లేదు.
విశ్వమే యాయనకు స్వభావము. ప్రకాశరూపుఁ డగుటచే నాయన నాశ్రయిం

చియె సూర్యచంద్రాగ్నులు ప్రకాశించుచున్నారు. లోకమును ప్రకాశింపఁ జేయు చున్నారు.

క. ఆప్తసుషుప్తవిలుప్తా, లిప్తవ్యాప్తప్రదీప్తలింగరహితసం
ప్రాప్తాప్రాప్తవిహీన, జ్ఞప్తియే సర్వప్రపంచసాక్షీ మహాత్మా. 14

టీ. మహాత్మా=గొప్పబుద్ధిగలయోయాంజనేయా ! ఆప్త...ప్తియె-ఆప్త=పొందఁ బడిన (అనఁగా: అందఱికి ననుభవములో నున్న), సుషుప్తి=సుషుప్త్యవస్థయందు, అవి లుప్త=నశింపనిదియుఁ. (మనస్సే) సర్వవిషయములను గ్రహించుచున్నది. యనియుఁ అంత కంటె నితరమగు పదార్థమేదియును ఆమనస్సునకు మననశక్తిని గలిగించుటలేదనియుఁ దలంచుచున్నారు. సంకల్పవికల్పములే మనస్సునకు స్వరూప మనుట నిర్వివాదాంశము. సుషుప్తియం దాసంకల్పవికల్పములు లేవు గావున మనస్సు లేదు. అయినను నిదురనుండి మేల్కొంచినవాఁడు 'నేనింతవఱకు సుఖముగ నిదురించితిని' అని స్మరించుచున్నాఁడు. ఈస్మృతికి ననుభవసంస్కారము కారణమై యుండవలయునుకదా. కావున మనస్సు మొదలగునవి నశించినప్పు డేజ్ఞానము సుషుప్తిసుఖమును దెలిసికొనునియెనో అదియే బ్రహ్మము అనిభావము.) ఆలిప్త=దేనితోను సంబంధపడనిదియుఁ (తెలిసికొనునట్టిపదార్థము తెలియఁ బడువానితో సంబంధించు ననుట విరుద్ధముకదా యని భావము, వ్యాప్త=సర్వవ్యాపక మైనదియుఁ, ప్రదీప్త=మిగులఁ బ్రకాశించునదియుఁ, లింగరహిత=సూక్ష్మశరీరము; లేక గుఱుతులేనిదియుఁ (అనఁగా: సూక్ష్మశరీరమునకు అవస్థయగు స్వప్నావస్థలేనిదియు, లేక తనకుసాధించుటకు తగినగుఱుతులేనిదియుఁ అనుట), సంప్రాప్త=వచ్చుట (లేక పుట్టుట), అప్రాప్త=రాకుండుట (లేక నశించుట), విహీన=లేనట్టియుఁ (లేక కర్మవశగతమై పలు మాఱువచ్చుఁ బోవుచుండు స్వభావముగల స్థూలశరీరము; అనఁగా: దానికి సంబంధిం చిన జాగ్రదవస్థ లేనిదియు, మైనిరూపింపఁబడిన మనోవ్యతిరిక్తజ్ఞానము సుషుప్త్యవస్థయుం దెట్లు సర్వేంద్రియ లయమైనను స్వతంత్రముగ నాయవస్థయందలి యజ్ఞానమును దెలిసి కొనియెనో అట్లే సర్వేంద్రియవ్యాపారములుగల జాగ్రదవస్థయందును మనోవ్యాపార ములుమాత్రమేకల స్వప్నావస్థయందును సకలవిషయముల స్వతంత్రముగానే గ్రహించు చున్నది. ఇంద్రియములు మొదలగునవి ఆసర్వవ్యాపకమగు జ్ఞానముయొక్క సహాయము వలననే విషయముల గ్రహించునుగాని వేఱేమియుంకాదు. కావున జాగ్రదాద్యవస్థలెట్లు మాఱినను అజ్ఞానమునకు మాత్రము మార్పుకలుగ దని భావము.), జ్ఞప్తియె=అయినట్టి జ్ఞానమే, సర్వప్రపంచసాక్షి = భూతభవిష్యద్వర్తమానకాలములయందలి ప్రపంచమున కంతయును సాక్షియైనపరబ్రహ్మము (జాగ్రదాదులవలన జ్ఞానమునకు మార్పేమియుం లేదు గావునను జ్ఞాన మనిన ప్రపంచముయొక్కస్థితినిఁ దెలిసికొనుచుండినట్లే యుత్పత్తివినా శములనుకూడ తెలిసికొనవలసినదియే యగుటచేతను అది (అజ్ఞానము) నిత్యమైయుండి

తీరవలయం నని భావము. "ప్రజ్ఞానంబ్రహ్మ" అనుశ్రుతిజ్ఞానమే బ్రహ్మమయని చెప్పు చున్నది. "మాసాబ్దయుగకల్పేషు గతాగమ్యే వ్యనేకథా, నోదేతి నాస్తమే త్యేకా సంవి దేషా స్వయంప్రభా" "ఒకదివసమునందలి జాగ్రత్స్వప్నసుషుప్త్యవస్థలయందు జ్ఞాన మెట్లేకరూపమైయుండునో అట్లే మాసమునందును సంవత్సరయుగకల్పములయం దునుకూడ నది [జ్ఞానము] యేకరూపముతో నుండును. భూతభవిష్యత్తులయందును కూడ నుండును. కావున నీజ్ఞానము నిత్యము జ్ఞానమును చెలిసి కొనుటకు మఱియొకజ్ఞానము కల దనుట విరుద్ధము కావున నది స్వప్రకాశము" అని పంచదశి చెప్పుచున్నది.

తా. ఓమూర్ఖబుద్ధిగల యాంజనేయా! సర్వానుభవసిద్ధమైన సుషుప్త్యవస్థయందు సకలేంద్రియములును మనసుతోఁగూడ లయమునొందినప్పుడు గలసర్వాభావము నొక జ్ఞానము తెలిసికొనుచుండునట్లు మన యనుభవములోనున్నది. దీనికి నిదురనుండి మేల్కొనిన వాఁడు నిద్రయందలి చిత్తాభావమును స్మరించుటయే దృష్టాంతము. అనుభవము లేక స్మృతికలుగదు కదా! కావున నయ్యనుభవమునకుఁ గారణమగుజ్ఞాన మెద్దియో యదియే బ్రహ్మము. అది సర్వసాక్షి యగుటచే దృశ్యములగు పదార్థములతో సంబంధించదు. చూచునది చూడఁబడువానికంటె వేఱుగా నుండితీరవలయు ననుట నియమముకదా? ఈ విధముగనే యాబ్రహ్మమునకు స్వప్నజాగ్రదవస్థలతోఁగూడ సంబంధము లేదు. ఇంద్రి యాదులు లేనప్పుడుకూడ సర్వమును గ్రహింపఁగలజ్ఞాన మొకటియున్నదని సిద్ధాంత మయ్యెను. కావున నింద్రియాదు లున్నపుడుకూడ నాజ్ఞానమే సర్వమును గ్రహించు చున్నదని సిద్ధాంతముచేయుంట మిగుల యుక్తియుక్తమై యుండును. వేఱువేఱు లక్షణ ముల నిరూపించుటకు వీలు లేనప్పుడు "జ్ఞానములు రెండు లేక ననేకములు కలవు" అని చెప్పుటకంటె విరోధము వేఱొకటి యుండునా? కావున జ్ఞానమొక్కటియే తనశక్తిచే నింద్రియచిత్తంబులఁ బ్రకాశింపఁజేయించు నితరసహాయము లేక స్వయముగా ప్రకాశించు చున్నది. ఆజ్ఞానమే బ్రహ్మము. దానికి నుత్పత్తియు వినాశంబును లేవు. స్థూలసూక్ష్మ కారణశరీరంబులతో సంబంధము లేదు. అది నిర్గుణ మగుటచేతను యద్వితీయ మగుట చేతను దాని ననుమానప్రమాణముచే నూహించుటకు గురుతు లేవయంను లేవు.

అవ. బ్రహ్మమునకంటె నితరమగుపదార్థము లేదంటిరి కదా! మన యనుభవములో సంసారి యగుజీవుఁడు బ్రహ్మమునకంటె విరుద్ధలక్షణములు గలవాఁడుగాను ఈకారణము వలననే యాయనకంటె వేఱుగాను కానవచ్చుచున్నాఁడు. మాయకును ఆ బ్రహ్మమున కును భేదము లేదంటిరి. కావున మీతో జన్యమగుప్రపంచము ఆయనకంటె వేఱుకాక పోవచ్చునుగాని జీవుఁడుమాత్ర మట్లగుటకు వీలులేదు. ఇతఁడు చేతనస్వరూపుఁడు. కావున మాయాకార్యము కానేరఁడు. పరబ్రహ్మమయొక్క రూపభేదమే యాతఁడనుట సంభ

వింపదు. ఇతఁడు, సంసారి, సుఖి, దుఃఖి ఆ బ్రహ్మము నిర్వికారుండు కదా! వీ రిరువురికి ఐక్య మెట్లు కుదురును? అనినఁ జెప్పుచున్నాఁడుఃఁ—

క. వ్యక్తం బవ్యక్తాది, వ్యక్తావ్యక్తాతిరిక్తమగు బ్రహ్మమునుదాఁ
బ్రాక్తనకృతభాక్తనుయత,భోక్తనుసతతంబుసాక్షిపోలికఁజూచున్.

టీ.అవ్య ..ము-వ్యక్తాది=వ్యక్తమను ప్రకృతియే కారణముగాఁగల, వ్యక్త= స్థూల మగుటచే స్పష్టమైనట్టియు, అవ్యక్త = సూక్ష్మ మగుటచే నస్పష్టమైనట్టియు పంచ భూతమహాదహంకారాదులకంటె, అతిరిక్త=వేఱు, అగు బ్రహ్మము = అయినట్టి బ్రహ్మము, వ్యక్తంబు = స్పష్టముగ నున్నది. (జ్ఞానులకు సుఖముగఁ దెలియవచ్చు ననుట.) తాక్ = ఆబ్రహ్మము స్వయముగా, ప్రాక్త...క్తను-ప్రాక్ = మునుపటి, తను = శరీరమునందు, కృత = చేయఁబడినకర్మలను, భాక్ = పొందిన, తను = ప్రస్తుతశరీరముతో, యుత = కూడిన, భోక్తను = సుఖదుఃఖములను అనుభవించు (అనఁగా "నాకు సుఖదుఃఖములు కలవు" అని యభిమానించు) జీవుని, సతతంబు = ఎల్లప్పుడును, సాక్షిపోలికక్ = సాక్షి యట్లు (ఆజీవుఁడు యథార్థస్థితిలో తనకంటె వేఱుకాకున్నను కల్పితభేదము కలదు కావున నాభేదము నాశ్రయించి జీవోపాధియగు నంతఃకరణములకుఁ గలుగు దుఃఖానుభవములను చూచు ననియు "ఈసుఖాదు లంతఃకరణములకుఁ గలుగుచున్నవి." అనియుఁ దెలిసికొనలేకపోవుటచే జీవుఁడు తాను సుఖి యనియుం బ్రహ్మసాక్షి యనియుం తలంచు ననియును భావము.) చూచుక్.

తా. ఈప్రపంచము మాయవలనఁ బుట్టినది. సూక్ష్మస్థూలభేదములతో నున్నది. కావున నొకయంశమున నింద్రియములకు గోచరమగుచు మఱియొక యంశమున నట్లుగాక యున్నది. బ్రహ్మమునకంటె, ప్రపంచము వేఱు కాదు. కాని బ్రహ్మము మాత్రము ఆభాసమాత్ర మగుప్రపంచమునకంటె వేఱు. భ్రాంతివలన త్రాటియందుఁ బాము తోఁచినప్పుడు ఆత్రాడుకంటె దానియందుఁ దోఁచినపాము వేఱుకాదు; కాని భ్రాంతిసిద్ధమగు పాములకంటె త్రాడు వే ఱనుటకు సంశయము లేదు కదా! మఱియు బ్రహ్మము సాక్షి యగుటచేఁ బ్రపంచముకంటె వేఱుగా నుండియే తీరవలయును. ప్రత్యయం దృశ్యంబు నొక్కటి యగుట సంభవింపదుకదా! ఈవిషయము (అనఁగాఃఁ "బ్రహ్మము ప్రపంచమునకంటె వేఱుగా నున్నాఁడు" అనువిషయము) మనకుఁ బ్రత్యక్షానుభవమునందే యున్నది. ఈసర్వప్రపంచమును మనము తెలిసికొను చుండుటయే దీనికి దృష్టాంతము. జీవుఁడును బ్రహ్మమునొక్క రూపభేదమే. అయి నను అవిద్యావిజృంభణమునకు (అనఁగాఃఁ అవిద్యావరణమునకు) లోఁబడినవాఁడు కావున శరీరాదులయందు "నేను" అను నభిమానము గలిగియున్నాఁడు. అంతఃకరణాదులకుఁ గలుగుసుఖదుఃఖములను దనవానినిఁగా భావించుచున్నాఁడు. ఈ

కారణమువలన శరీరాభిమానయుక్తుఁడై కర్మలను జేయంచు సుఖదుఃఖాభిమాన యుక్తుఁడై యాకర్మఫలముల ననుభవించుచు (అనఁగాఁ "నేనే కర్మలఁ జేయంచున్నాను. వానిఫలముల ననుభవించుచున్నాను" అని యభిమానించుచు) శుద్ధ బ్రహ్మమును దన కంటె వేఱుగాఁ దనను సాక్షీయై చూచుచుండువానివిగాఁ దలంచుచున్నాఁడు. ఇట్లు అవిద్యాకల్పితభేదమువలన జీవబ్రహ్మములు భిన్నులుగాఁ దోఁచుచున్నారే కాని యథార్థస్థితిలో వారిరువురు నొక్కటియే.

అవ. పై జెప్పినవిషయము ననుభవసిద్ధముగ నిరూపించుచున్నాఁడుఁ—

తే. జాగ్రదాదివినిగ్రహానుగ్రహప్ర
తిగ్రహాసమగ్రజాగరూకాగ్రహోగ్ర
విగ్రహాత్యగ్రసాభాసవిశ్వహేతు
ధీప్రకాశకుఁ డతఁడె సందేహ మేల. 16

టీ. జాగ్రదా...కుఁడు - జాగ్రదాది = జాగ్రత మొదలగు మూఁడవస్థల యొక్క, వినిగ్రహ=నాశమునందును, అనుగ్రహ = ఉత్పత్తియందును, ప్రతిగ్రహ = స్థితియందును, సమగ్రజాగరూక = మిగులజాగ్రత గలిగి (అనఁగాఁ సత్త్వమయమైన), ఆగ్రహ = క్రోధరూపరజోగుణమయమైన, ఉగ్ర=భయంకరమగు తమోగుణమయ మైన, విగ్రహ=స్వరూపముగలిగి (నట్టియం), అత్యగ్ర=సర్వాధికమై (నట్టియం), సాభా స-స=మూలప్రకృతియొక్క (హంసమంత్రార్థమును వివరించునప్పుడు సకారమునకు ప్రకృతి యని యర్థము చెప్పఁబడియున్నది) ఆభాస=ప్రతిబింబమైన [లేక పరిణామ మైన, లేక, సాభాస=స్వ (బ్రహ్మ) ప్రతిబింబముతోఁగూడిన,]విశ్వ=ప్రపంచమునకు (అనఁగాఁ ప్రపంచసృష్టిస్థితిలయములకు లేక ప్రపంచరూపిణియగు మాయకు అనఁగాఁ మాయాకార్యమునకు), హేతు=కారణమైన, ధీ=బుద్ధిని అనఁగా మహత్తత్త్వమును "బుద్ధేర్జాగరణంస్వప్నం సుషుప్తిరితి వృత్తయః" అను ప్రమాణమునే నవస్థాత్రయరూప మగు ప్రపంచమునకు బుద్ధియే కారణము. లేక సృష్టిసంకల్ప మని చెప్పఁబడు చిచ్ఛక్తిని), ప్రకాశకుఁడు=ప్రకాశింపఁజేయువాఁడు, అతఁడె=ఆబ్రహ్మమే, సందేహమేల.

తా. జాగ్రదాద్యవస్థల మూఁటిని దెలియనివార లెవ్వరును లేరు. ఆయవస్థలు పుట్టుటకును నిలుచుటకును నశించుటకును బుద్ధియే కారణము. మఱియు జ్ఞానరూప మగుటచే జాగ్రదవస్థ సత్త్వమయము. మనోమాత్రమువలనఁ బుట్టునది యగుటచే స్వప్నావస్థ రజోగుణమయము; అజ్ఞానరూపమగుటచే సుషుప్త్యవస్థ తమోగుణమయము. బుద్ధియుఁ ద్రిగుణరూపిణి కావున నీయవస్థలకు నదియే కారణము. మనయనుభవ ములో నున్నంతవఱకు మాయ. (అనఁగాఁ బుద్ధి యని చెప్పవచ్చును.) ప్రపంచమునకుఁ గూడ పైనిరూపింపఁబడిన యవస్థలకంటె నితరమగురూపము లేనందున నీబుద్ధియే ప్రపంచ

కారణ మని కూడ ననవచ్చును. దీనియందు ప్రతిబింబించిన (అనఁగాఁ బాహ్య విషయ ముల నాంతరవిషయములఁ ప్రకాశింపఁజేయుచున్న; దీని వృత్తులయందుఁ బ్రతిబిం బించిన బ్రహ్మమె జీవుఁ డనఁబడుచున్నాఁడు. అట్టి బ్రహ్మప్రతిబింబముతోఁ గూడిన) చిత్తవృత్తిని మఁము జ్ఞాన మనుచున్నాము. ఆజ్ఞానముచే విషయములు గ్రహింపఁబడు చున్న వసువిషయముకూడ మననునకు గోచరమగుచునే యుఁన్నదనుట యనుభవ సిద్ధము. "నే నాగానమును వింటిని" అను మొదలగు వ్యవహారము లీవిషయమున దృష్టాంతములు. "గానమును వింటిని" అనఁగాఁ శ్రోత్రరూప మగు బుద్ధివృత్తిచే (శ్రోత్రేంద్రియమూలమునఁ బ్రసరించిన జ్ఞానముచే) గానము ప్రకాశింపఁజేయఁబడినది. అనుటయే కదా! కావున నేపదార్థమునకు నీబుద్ధి వృత్తులు (జ్ఞానములు) గోచరము లగుచున్నవో ఆపదార్థములు పరబ్రహ్మము అని నిశ్చయించుకొనుము. ఇంతయనుభవసిద్ధ మగువిషయమున సంశయ మేటికి?

అవ. పై నిరూపింపఁబడిన యనుభవమునే వివరించుచున్నాఁడను:—

ఆ. ఇదియు నదియు నట్టి దింతంతని
పలుక రాని దెద్ది బ్రహ్మ మదియె
యిదియు నదియు నట్టి దిట్టి దింతంతని
యరయు తెలివి యదియె యవియు నదియె. 17

టీ. ఇదియంఁ = ఎదుట ప్రత్యక్ష మగుచున్నది యనికాని, అదియంఁ = పరోక్ష మని(అనఁగాఁ ప్రపంచ మని కాని ప్రపంచమున కతీత మని) కాని, అట్టిది = గుణరహితమైన దని కాని (లేక నిరూపించుట శక్యమైన దనికాని) ఇట్టిది= గుణసహిత మైన దని కాని (లేక నిరూపించుటకు నశక్యమైన దని కాని), ఇంత = మనచే పరిమితి చెప్పఁదగినదనికాని, అంత = పరిమితి చెప్పఁదగనిదనికాని, అని, పలుక రానిదెద్ది = దేనినిగూర్చి చెప్పుటకు వీలులేదో, అదియే = అదే, బ్రహ్మము = పర బ్రహ్మము (అనఁగాఁ పరబ్రహ్మ మింద్రియములకుఁ గాని మనస్సునకుఁ గాని గోచరము కాని దగుటచే నాయననుగూర్చి యేమియుం చెప్పుటకు వీలు లే దని భావము), ఇదియంఁ = ఈప్రపంచము కానవచ్చుచున్నది. అదియంఁ = ఆబ్రహ్మము కాన వచ్చుటలేదు, అట్టిది = ఆపరబ్రహ్మము నిర్వికారమైనది, ఇట్టిది = ఈప్రపంచము సవి కారమైనది. ఇంత=ఈప్రపంచమునకు పరిమితి చెప్పఁగలము, అంత=ఆబ్రహ్మమునకు పరి మితి చెప్పనేరము. అని అరయుం=విచారించునట్టి, తెలివి = జ్ఞానముకూడ, అదియే = ఆ పరబ్రహ్మమే, అవియంఁ =ప్రత్యక్షమని చెప్పఁబడుచున్న ప్రపంచంబును ప్రత్యక్షము కాని చెప్పఁబడుచున్న పరాత్పరుఁడును కూడ; అదియె=ఆపరబ్రహ్మమే.

తా. ఇట్లు చెప్పినను "ఆబ్రహ్మ మెట్టిది" అని నిరూపించుటకు వీలు లే కున్నది యని యనియెదవేమో వినుము. నీకంటె నది భిన్నమై సర్వవ్యాపకముగాక యేదియో యొకప్రదేశమున మాత్ర ముండునదియై యుండునేని యప్పుడు కనఁబడుచున్న దని కాని కనఁబడుటలేదని కాని ఇంత పరిమాణముగలదియని కాని చెప్పఁబడవచ్చును. గుణ ములుకాని పనులుకాని జాతికాని కలదైనచో నేదియైన నొకవిశేషము నాశ్రయించి "అది ఇట్టిది, ఇట్టిది కాదు" అని చెప్పవచ్చును. లోకమున జరుగు వ్యవహారములన్నియు గుణ క్రియాజాతుల నాశ్రయించినవే కదా. ఈబ్రహ్మ మట్టిది కాదు. దానికంటె భిన్న మగు వస్తువే లేదు. కావున దానిని నిరూపించువా రెవ్వరు? దాని నెట్టును నిరూపించు టకు వీలు లేకున్నను నొకవిధముగాఁ దెలిసికొనవచ్చును. అది యాత్మయే యగుట యొక ప్రబలసాధనము. ఈ ప్రపంచమునందలి పదార్థముల నన్నింటిని మనము ప్రత్యేకముగా విభాగించి "ఇది ఇట్టిది, అది యట్టిది. ఇది కానవచ్చుచున్నది, అది కానవచ్చుట లేదు. దీనిప్రమాణ మింత దానిప్రమాణ మంత" అని తెలిసికొనుచున్నాము. ఈకార్య మింద్రియములచేతఁగాని మనసుచేతఁగాని కాదనియు సుషుప్త్యవస్థయందు నెవ్వఁడు సర్వాభావము నెఱుంగుచున్నాఁడో వాఁడే జాగ్రత్స్వప్నములయందుఁగూడఁ జిత్తేం ద్రియములమూలమున సర్వముఁ బ్రకాశింపఁజేయుచున్నాఁ డనియు నింతమముందే నిరూ పించియున్నాను. కావున నేజ్ఞానరూపుఁడు సర్వప్రపంచమును విభాగించి యెఱుంగు చున్నాఁడో వాఁడే బ్రహ్మము. వాఁడే నీవు. "నేను" అనుపదమున కర్థమును విచారించిన "జ్ఞానము" అనియె యేర్పడును. జ్ఞానభిన్నములగు సర్వపదార్థములును జడములె కావున "నేను" అను పదమునకు నాపదార్థములలో నేదియైన నర్థమైనచో మనకుఁ బ్రత్య క్షానుభవములో నున్న చేతనత్వమే యభావము కావలసివచ్చును. ఇట్లు చెప్పుటవలన బ్రహ్మమునకంటెఁ బ్రపంచముకూడా వేఱు కావలయు నందువేమో వినుము. మైన (15-వ పద్యమునందు) నిరూపింపఁబడినట్లు ప్రపంచబ్రహ్మములకు కల్పితభేదంబును వాస్తవ మగు నభేదంబును కలదు. కావున జ్ఞాన జ్ఞేయరూపమగు భేదము కానవచ్చినను పర మార్థస్థితిలో బ్రహ్మమునకంటెఁ బ్రపంచము వేఱుకాదు. క్రొటియందుఁ దోఁచు పాము నకు భ్రాంతిజ్ఞానమునకంటె భిన్నమగుస్వరూపము లేనట్లు ప్రపంచమునకుఁగూడ (భ్రాంతి) జ్ఞానమునకంటె భిన్నమగుస్వరూపము లేదు.

అవ ఇట్లు బ్రహ్మస్వరూపమును నిర్ణయించి సృష్టిక్రమమును జెప్పుచున్నాఁడుఁ—

తే. అట్టిపరిపూర్ణతత్త్వ మైనట్టినేను
బూర్వకల్పాంతమున నీయపూర్వవిశ్వ
జననమునకంటె మును నిరంజనుఁడు నగుచు
నద్వయుఁడనై వెలుంగుదు నాంజనేయ! 13

టీ. ఆంజనేయ ! అట్టి...నేను-అట్టి = వైన వర్ణింపఁబడినట్టి, పరిపూర్ణ = సర్వ వ్యాపకమైన, తత్త్వమైనట్టి నేను = పరమార్థమైన నేను (రాముఁడు), పూ...నక్ - పూర్వ=మునుపటి, కల్ప = ప్రళయమునొక్క, అంతమునక్ = కడపట, ఈ...టెక్-ఈ=ప్రస్తుతమునందున్న, అపూర్వ = నూతనమగు, విశ్వ=ప్రపంచమునొక్క, జననమున కంటెక్=పుట్టుటకంటె (అనఁగా: ఇంతకుముందున్న ప్రపంచము నశించినపిదప ప్రస్తుత ప్రపంచము జనింపకముందు), మును=ముందు, నిరంజనుం డగుచుక్ = ఏవిధమగు కల్మ, షము లేనివాఁడనగుచు (లేక స్వప్రకాశుఁడ నగుచు),అద్వయుఁడనై=ఏకస్వరూపుఁడనై వెలుంగుదుక్ = ప్రకాశించుచుందును.

తా. ఓ యాంజనేయా! యిట్లు నిర్వికారుఁడనైయున్న నాయందుఁ బ్రపం చము జనించినవిధమును వినుము. ఈప్రపంచ మనాది కావున "మొట్టమొదటిసృష్టి" యని యొక్కటి లేదు. ప్రతికల్పమునకును దుదియందు ఈజగము నశించుటయుం మరలఁ బుట్టుటయుఁ గలదు. కావున వర్తమానకల్పమునందలి ప్రపంచమునొక్క యుత్పత్తిని గూర్చి చెప్పెదను. దీనివలననే సర్వము నూహించుకొనుము. సృష్టికిఁ బూర్వమున నేను (శ్రీరాముఁడు) శుద్ధస్వరూపముతోఁ బ్రకాశించుచుందునఁ.

మాయాస్వరూపనిర్ణయము

తే. అట్టి నాయం దనాదిగా నాత్మశక్తి
యలరు నవ్యక్తమయి జగదాది యగుచుఁ
గలితమృత్తికయం దున్న కలశశక్తి
యేర్పడక కుంభహేతు వై యొనసినట్లు. 19

టీ. అట్టినాయందుక్ = అటువంటినాయందు, కలి...యందుక్-కలిత = ఒప్పు చున్న, మృత్తికయందుక్=మట్టియందు, ఉన్న...శక్తి-ఉన్న = ఉండునట్టి, కలశశక్తి= కుండయగునట్టిశక్తి, ఏర్పడక = ప్రత్యేకముగా తెలిసికొనుటకు శక్యముగాక, కుంభ హేతువై=కుండకు కారణమై, ఒనసినట్లు = ఉన్నట్లు, అనాదిగాక్ = మొదలులేకుండ, అవ్యక్తమై=విభజించుటకు వీలుగానిదై, జగదాదియగుచుక్ = ప్రపంచమునకు (అనఁగాఁ బ్రపంచోత్పత్తికి) కారణమగుచు, ఆత్మశక్తి-ఆత్మ = నాయొక్క, శక్తి, అలరుక్ = ప్రకాశించుచున్నది.

తా. నే నెప్పటికిని నిర్వికారుండనే యైనను భ్రాంతివలన నాకుఁ బ్రపంచసంబం ధము కలదని తలంచుచున్నావు. కావున నీకు స్పష్టముగాఁ దెలియఁజేయంటకై 'సృష్టికిఁ బూర్వమున నిర్వికారుండనై యుందును' అని చెప్పితిని. దీనివలన మోక్షము నొందకుము. సృష్టిక్రమమును వినుము. ఈసృష్టికి మాయయే కారణము. అదియు ననాదియే. కుండగా

నేర్పడునట్టి సామర్థ్యము మట్టియందేయుండి మట్టికంటె వేఱుగాకయున్న ట్లుదియుఁను నాకంటె వేఱుగాక నాయందేయున్నది.

సీ. వటబీజమున మహావటమహీరుహాశ క్తి
యుజ్జ్వలవహ్నాయం దుష్ణశ క్తి
యింద్రజాలకునియం దెపుడు మాయాశ క్తి
కలితోపలములందుఁ గఠినశ క్తి
సలిలజాతమునందు సలలిత్రద్రవశ క్తి
పవనంబునం దతిస్పందశ క్తి
పౌరిశుక్లశోణితంబులయందుఁ దనుశ క్తి
తగుశరీరములఁ జైతన్యశ క్తి
తే. దనరి యవ్యక్త మగుచుఁ తత్తన్నిదాన
మై యధిష్ఠానమునకంటె ననితరంబు
నగుపగిది నొప్పు నాయందు నాత్మశ క్తి
యేర్పడక యన్య మై విశ్వహేతు వగుచు. 20

టీ. వటబీజమునక్ =మట్టివిత్తనమందు, మహా...శ క్తి-మహత్ = గొప్పదైన, వట మహీరుహ=మట్టిచెట్టును కలుగచేయు, శ క్తి = సామర్థ్యమును, ఉజ్జ్వ...యందుక్ - ఉజ్జ్వల=జ్వలించుచుండు, వహ్నాయందుక్ =అగ్నియందు, ఉష్ణ=వేఁడిగానుండు, శ క్తి = సామర్థ్యమును, ఇంద్రజాలకునియందుక్ =ఇంద్రజాలముఁ జేయువానియందు, ఎపుడుక్ = సర్వకాలములయందును, మాయాశ క్తి-మాయా=ఒకపదార్థమును మఱియొకపదార్థముగాఁ గనుపటుపఁగల, శ క్తి=సామర్థ్యమును, కలి...లందుక్ -కలిత = ఒప్పుచున్న, ఉపలములందుక్ =రాళ్లయందు, కఠినశ క్తి = కఠినముగా నుండునట్టి సామర్థ్యమును, సలిలజాతమునందుక్ = నీటియందు, సలలిత్రద్రవశ క్తి-సలలిత = స్వభావసిద్ధమైన (సాంసిద్ధికమైన), ద్రవశ క్తి=పలుచగానుండు సామర్థ్యమును, పవనంబునందుక్ =వాయువునందు, అతి... శ క్తి-అతి=మిగుల, స్పంద=చలించు, శ క్తి=సామర్థ్యమును, పౌరిక్ = మిగుల, శుక్లశోణితంబులయందుక్ =శుక్లశోణితములందు, తనుశ క్తి = శరీరమును కలిగించు సామర్థ్యమును, తగు...లక్ -తగు=ఒప్పిదములైన, శరీరములక్ =శరీరములయందు, చైతన్యశ క్తి = చేష్టలు చేయునట్టి సామర్థ్యమును, తనరి = ఒప్పి, అవ్యక్తమగుచుక్ = విభాగించుటకు వీలులేక, తత్తన్నిదానమై=ఆయాకార్యములకు కారణమై, అధిష్ఠానమునకంటెక్ =తనకాధారమైన వటబీజాదులకంటె, అనితరంబగుపగిదిక్ =వేఱుగానట్లు, నాయందుక్, ఆత్మశ క్తి = ప్రపంచనిర్మాణహేతువగు మూలప్రకృతి, ఏర్పడక = నాకంటె వేఱని నిరూపింపఁ

టకు శక్యముకానిదై, అన్యమై = వేఱుగా తోఁచుచు, విశ్వహేతువగుచున్ = ప్రపంచమునకుఁ గారణమై (ప్రపంచసృష్టిచే బ్రహ్మమునకంటె వేఱుగా నున్నట్లు కానవచ్చుచుండియై యనుట), ఒప్పున్ =అలరారుచున్నది.

తా. మట్టివిత్తనమునందు మిగుల గొప్పదియగు మట్టిచెట్టును గలిగించు శక్తి కలదు. అగ్నియందు వేఁడిగానుండునట్టి సామర్థ్యముకలదు. ఇంద్రజాలము చేయువాని యందు సభికుల మోసగించునట్టిశక్తి కలదు. రాళ్ళయందు కఠినముగానుండుశక్తి కలదు. నీటియందు పలుచగానుండు సామర్థ్యముకలదు. వాయువునందుఁ జలించునట్టి శక్తికలదు. శుక్లశోణితములయందు శరీరమునుఁ గలిగించు శక్తియున్నది. శరీరములందు చేష్టలజేయు సామర్థ్యము కలదు. ఈ శక్తులన్నియు నీ స్థలములయందుండుట యనుభవ సిద్ధమేకదా. ఇవి తమ కాశ్రయభూతములగు వటబీజాదులకంటె వేఱుగాఁ గానవచ్చుట లేదు. అట్టున్నను వటవృక్షమును బుట్టించుట మొదలగు కార్యములను జేయించునే యున్నవి కదా! వటబీజాదులకంటె వేఱుగాఁ గానరాకుండుటచే వీనికిని వటబీజాదులకును భేదము లేదనవలయును. కార్యములవలన భేదము కల దనవలయును కదా! ఇట్లు ఆ మాయా శక్తియు నాయం దున్నది. నాకంటె వేఱనికాని వేఱు కాదనికాని చెప్పఁబడుటకు వీలు లేకున్నది. ప్రపంచమును బుట్టించుచున్నది.

అవ. పరబ్రహ్మమునందు మాయ యొకటి కలదనుట విరుద్ధముకదా! ఆయన యద్వితీయుఁ డని చెప్పియున్నారు. దానికి విరోధము వచ్చును కదా! యనిన సమాధానముఁ జెప్పుచున్నాఁడుఁ:—

సీ. సత్తుగా దాత్మవిజ్ఞానంబుచే నెం దభావమై బాధింపఁ బడుటవలన
నెలమి నసత్తుగా దేనజ్ఞుఁడ నటంచు నజ్ఞానభూత మైయలరు చునికి
సదసత్తు గాదు విచారింపలే దట్టి ద్రవ్యంబు గడు విరుద్ధంబు గాన
నిరవయవముగాదునిఖిలజగత్స్వరూపము చేతమిగుల నేర్పడుటవలన

తే. సావయవమును గాదు దృశ్యము సుషుప్తి
యం దడంగినఁ దాను శూన్యంబు గామి
నొనర నుభయాత్మకముగా దయుక్తముగుట
నాంజనేయ మదీయమాయాతమంబు. 21

టీ. ఆంజనేయ, మదీయమాయాతమంబు-మదీయ = నాసంబంధమైన, మాయా = 'మాయ' యనెడు, తమంబు = చీఁకటి (చీఁకటివలె ఆవరించునది కావున), ఆత్మవిజ్ఞానంబుచేన్ = బ్రహ్మానుభవముచేత, ఎందున్ = ఎచ్చటను, అభావమయి = లేనిదై, బాధింపఁబడుటవలనన్ = నశింపఁజేయఁబడుటవలన [వినాశము రెండువిధములు, ప్రత్యక్షములగు పదార్థముల విధిచి కాని కాల్చి కాని మఱియొక కార్యముచేత నైనఁ గాని నశింపఁ

కేయుంట మొదటిది. దీనికి 'ధ్వంస' మని పేరు. భ్రాంతిచే నొకవస్తువును మఱియొక వస్తువుగా గ్రహించి విదప జ్ఞానముచే నిజస్వభావమును గ్రహించుటచే భ్రాంతి సిద్ధమైన వస్తువునకు కలుగునాశనము రెండవది. దీనికి 'బాధ' యని పేరు. బ్రహ్మజ్ఞానమువలన మాయకుఁ గలుగునాశన మిట్టిదియే (అనఁగా 'బాధయే') అని తెలిసికొనవలెను.] సత్తు గాదు=యథార్థముగా నున్నదనుటకు వీలు లేదు. (యథార్థ మగు వస్తువుకు 'బాధ' లేదు గదా), ఎలమిన్=ప్రీతితో, ఏనజ్ఞుఁడనటంచున్ = నేను 'అజ్ఞాని'ని అను వ్యవహారము లోకమున నుంచుటచే, అజ్ఞానభూతమై=అజ్ఞానస్వరూపముతో, అలరుచునికిన్=ఉండుట వలన, అసత్తుగాదు=లేదని చెప్పుటకును వీలులేదు [శూన్యమునకు భావ (కలదను) వ్యవహారము లేదుకదా], విచారింపన్=సదసత్తుగాదు-సత్=ఉన్నదనియం (లేక ఉండియం), అసత్=లేనిదియం (లేక, లేదు), కాదు = అని చెప్పుటకు వీలు లేదు, అట్టిద్రవ్యంబు = ఉండియు లేనట్టిపదార్థము, కడువిరుద్ధంబుగానన్ = ప్రపంచమునకు మిగుల విరుద్ధ మగుటచే, లేమ=ఎచ్చటనుండదు, నిఖిల...చేతన్-నిఖిల = సమస్తమైన, జగత్ = ప్రపంచముయొక్క, స్వరూపముచేతన్ = ఆకారముతో, మిగుల నేర్పడుటవలనన్ = విశేషముగా నుండుటచేత (నానావిధము లగుప్రపంచమే స్వరూపముగా గలిగియుండుట చేత), నిరవయవముగాదు=అవయవములు లేనిదని చెప్పుటకును శక్యముకాదు, దృశ్యము=కనఁబడునట్టి యీ సకలపదార్థము, సుషుప్తియం దడఁగినన్ = సుషుప్త్యవస్థయందు నశింపఁగా, తాను శూన్యంబుగామిన్ =ప్రపంచరూపమగుటచే తానును నశింపవలసియుండినను అట్లు నశింపకపోవుటచేత, సావయవమును గాదు = అవయవసహిత మైనదనియు చెప్పుటకు వీలులేదు, ఒనరన్ =ప్రత్యక్షము ననుసరించి, అయుక్తమగుటన్ = యుక్తిశూన్య మగుటచేత, ఉభయాత్మకము = అవయవములతోఁ గూడియుఁ గూడక, కాదు=ఉన్నదని చెప్పుటకును వీలులేదు.

తా. ఓ యాంజనేయా! పరబ్రహ్మ మద్వితీయుఁడే. మాయవలన నాయనకు ద్వైత మేర్పడదు. మాయ బ్రహ్మమునకంటెవేఱుగా నున్నట్లు తోఁచుటయే కానివాస్తవ స్థితిలో నట్లు లేదని ఇదివఱకే చెప్పియున్నారు. ఇదియునుగాక రెండువస్తువులు వేఱు వేఱుగా నున్నవనిన రెండును స్వతంత్రములై యుండవలయును. "ఈనికి" అనునది యొక్కటియే కాని భిన్నము కాదు. ఈనుకులు రెండు కలవనుట యెట్లును యుక్తి యుక్తము కానేరదు. [దీనినిఁగూర్చి వివరము బ్రహ్మగీత అధ్యాయము అయిదు శ్లో. ఒకటి మొ. ముప్పది మ. ఇదియునుగాక భేద మనఁగా నేదియో తెలిసికొనవలసినప్పుడు మొట్టమొదట పదార్థములు 2 కల వనుట తెలియవలయును. పదార్థములు రెండు కల వనుటను తెలిసికొనుటకంటె ముందుగ "భేద మనఁగా నిది" యని తెలిసికొనవలయును. ఇట్లు భేదము తెలియకమునుపు పదార్థము ద్వైతమును గూర్చియుఁ బదార్థద్వైతమా

తెలియకమునుపు భేదమునుగూర్చియుం తెలిసికొనుటకు వీలులేదు. కావున ననోన్యాశ్ర యదోషము (ఒకదాని నొకటి యాశ్రయించియుండుట యను దోషము) వచ్చును. ఈదోషమువలన భేద మనునది యొకటి కల దనుటయే సిద్ధింపదు. (ఇది యటుండ మాయ స్వతంత్రము కాదనుట స్పష్టమే కదా! జ్ఞానము (బ్రహ్మము) లేనిది మాయ ప్రపంచము ప్రకాశింపను కదా! ఈనికి బ్రహ్మమే కావునను రెండవయునికి యుండదు కావునను మాయ యనునది బ్రహ్మకంటె వేఱనుటకే వీలులేదు. ఇది యిట్లున్నను ప్రపంచమునందలి 'నేను అజ్ఞానిని" అను ననుభవమును బట్టి యజ్ఞానులను గ్రమముగ నుద్ధరించుతలంపున మాయ యొకటి కల దని యంగీకరించుటయే కాని వాస్తవముల్గా మాయయే లేదు. ఎవ్వనినైనను ప్రస్తుత మున్న స్థితినుండి మార్చి మానసిక మగు నున్నత స్థితికిఁ దేవలయునన్నచో మొట్టమొదట వాని ప్రస్తుతస్థితి నవలంబించియే బోధనీయ వలయును. అట్లు నేయకుండిన వానిమనసు వికల మై యొన్నటికిని జక్కఁబడదు. యథార్థ జ్ఞానము పరిపూర్ణముగాఁ గలిగి మనసు తగినంత యున్నతస్థితికి వచ్చినప్పుడు సర్వమును వానికే తెలియును కావున యజ్ఞానుల (అనఁగా "మా కజ్ఞానము కలదు" అని తలంచు జీవుల) నుద్ధరించుటకై యిట్లు చెప్పుచున్నారు. ఇట్లు కాక వాస్తవముగానే మాయ యనునది కల దనిన ననేకవిరోధములు వచ్చును. మొట్టమొదట దానిని నిరూపించుటకే వీలులేదు. ఎట్లనిన మాయ యనఁగా నజ్ఞానమని చెప్పియే యున్నాను. అజ్ఞానము జ్ఞానము కలిగినతోడనే నశించును. కచ్చట మఱియొకవిశేషము కలదు. లోకమున ధ్వంస మనియుం బాధ యనియు నాశము రెండువిధములు. అందు సత్యములగు (వ్యావహారికసత్యములగు) పదార్థములో బ్రహ్మ మొక్కటియే తప్ప పారమార్థికసత్యము వేఱొకటి లేదు. పదార్థములకు ధ్వంసనాశంబును త్రికాలములందు నసత్యములై భ్రాంతివలనఁ దోచుపదార్థములకు బాధనుఁ గలుగుచున్న దనుట ప్రత్యక్షము. ఇం దీమాయకు జ్ఞానమువలనఁ గలుగునాశము బాధయే కాని ధ్వంసముకాదు అనుట స్పష్టమే కుండను పగులఁగొట్టిన యట్లజ్ఞానమును బగులఁగొట్టవలెఁ గదా! దీనివలన "మాయ కలదు" అనుటకే వీలు లేదు, "నాకు అజ్ఞానము కలదు" అని యాబాలగోపాలముఁగ సర్వప్రపంచమునకు నజ్ఞానానుభవము కలదు. కావున "మాయ లేదు" అనుటకును వీలులేదు. "మాయ యుండియుం లేనిది" యని చెప్పుద మనిన నది సంభవింపదు. అట్టి పదార్థము నెచ్చట నైన నెవ్వరైనఁ జూచియున్నారా? ఇదియునుగాక "కలదు"-అనఁబడినపదార్థము సావయవముగాఁ (అవయవములతోఁ గూడినదిగా) గాని నిరవయవముగాఁ (అవయవములు లేనిదిగా) గాని యుండవలయు. మాయనుగూర్చి ఈవిషయములలో నొక్కదానినైనను నిరూపించుటకు వీలులేదు. సుషుప్త్యవస్థయందు సర్వప్రపంచమును లయము నొందినను మాయ (అజ్ఞానము) నశింపను. ఒకదినమునందలి సుషుప్త్యవస్థయం దెట్లో యట్లే

భూతభవిష్య త్సుషుప్త్యవస్థలయందుఁగూడ నళింపదు. కావున నిత్యము కావలయును. సావయవపదార్థములు నిత్యములు కావనుట ప్రత్యక్షసిద్ధము కావునమాయ సావయవము కాదు" అని చెప్పవలయును. ఈ ప్రపంచమునకు భ్రాంతిజ్ఞానమునకంటె (అజ్ఞానము కంటె నితర మగుస్వరూపము లేదని చెప్పియున్నాను కదా? అజ్ఞానమే మాయ కావునఁ ప్రపంచమునందుఁ గానఁబడుభాగములు (అవయవములు) మాయకే యుండవలయును. కావున "మాయ నిరవయవము" అనుటకుఁగూడ వీలులేదు. ఇదివఱకు చూపిన యుక్తి ననుసరించియే "మాయ సావయవమును నిరవయవమును గూడ నై యున్నది" యనుటకు వీలు లేదు. కావున నీమాయ యనిర్వచనీయము. "ఇట్టిది" యని నిర్ణయించుటకు శక్యము కాని దయ్యి ననుభవమున మాత్ర ముండునది.] తోఁచుటయె కాని దీనికిఁ ప్రత్యేకమగు రూపము లేదు. కావున దీనివలన బ్రహ్మమునకు భేద మేర్పడదు.

తే. అరయ నాయున్కికంటె వే ఱైనయున్కి
లేదు గాన మద్భిన్నంబు గా దవిద్య
ప్రకృతి యజ్ఞాన మని పల్కఁ బడుటనలనఁ
గాదు మదభిన్నమును నాయనాదిమాయ. 22

టీ. అవిద్య=ఆమాయ, అరయక్ = విచారింపఁగా, నాయున్కికంటెక్ = నా సంబంధమైన సత్తకంటె, వేఱైనయున్కి లేదు = వేఱైనసత్త లేదు. (ఈనికికి స్వరూప మొక్కటియే కావున రెండుసత్తలు కల వని చెప్పుటకుఁ దగిన యాధారము లేదు. అట్లు చెప్పిన నాకారెంటికినిఁ గల పరస్పరభేదమును జూపవలసివచ్చును. దానిని జూపుట కెట్లును వీలుకాదు. కావున రెండవసత్త లేదనియే సిద్ధాంతమని తెలిసికొనవలయును.) కానక్ = కాఁబట్టి, మద్భిన్నంబుగాదు = నాకంటె వేఱని చెప్పుటకు వీలులేదు. (బ్రహ్మసత్తకంటె మాయాసత్త వేఱుగా నుండుటకు వీలులేదని భావము) నాయనాదిమాయ=నా పంబంధ మగు ఆద్యంతములు లేని యామాయ, ప్రకృతి=ఆసత్యము జడత్వము దుఃఖము ఇవియే స్వరూపముగాఁ గల ప్రపంచమున కుపాదానకారణ మనియు అచేతన మనియు మాయ యనియు, అజ్ఞాన మని = జ్ఞానస్వరూపమైనది కాదనియు, పల్కఁబడుటవలనక్ = వ్యవహరింపఁబడుచుండుటచేత, మదభిన్నమునుగాదు = నేనే యనుటకును వీలులేదు. (నేను జ్ఞానస్వరూపుఁడను, మాయ యజ్ఞానస్వరూపిణి, కావున మా కిరువురకు నైక్యము సంభవింప దని భావము.)

తా. మఱియొక విశేషము నాయునికికంటె వేఱైనయున్నికి లేదు. కావునే మాయ కాకంటె వేఱుకాదు. ఇదియును [అనఁగా: "బ్రహ్మమాయ లొక్కటియే" అను విషయముకూడ సిద్ధాంతమై నిలువదు. దానిని మాయ యనుచున్నారు. "యా మా సా మాయా" = "ఏది లేదో అది మాయ" అను వ్యుత్పత్తి ననుసరించి చూచిన నది లేనిది,

నేను ఉండువాఁడను (బ్రహ్మము ఉండునది.) మఱియుం నది యసత్య జడదుఃఖరూప మగు ప్రపంచమున కుపాదానకారణ మగుటచే నసత్యజడదుఃఖరూపమైనది. నేను సత్య జ్ఞానానందరూపుఁడను: ఆది యజ్ఞానము (లేక అచేతనము.) నేను జ్ఞానరూపుఁడను (లేక చేతనుఁడను) కావున నాకును [బ్రహ్మమునకును] మాయకును ఐక్యము సంభవింపదు.

క. భిన్నాభిన్నముగా దని,యొన్నంగా నేల ప్రకృతి యిట్లగుట సుసం
పన్న లనిర్వాచ్యం బని,మున్ను గణించిరి సమస్తముం దెలిసిసుతా.

టీ. సుతా=పుత్రా! ప్రకృతి=ఈ మాయ, భిన్నా...గాదని - భిన్న = నాకంటె వేఱైన, అభిన్నముగాదని = వేఱుకానిదైకూడ నున్నదని చెప్పుటకు వీలుకాదని, ఎన్నంగా నేల = మఱియొకమాఱు చెప్పనేటికి (ఇది సిద్ధాంతమే యనుట), ఇట్లగుటన్ = ఈవిధముగా నెట్లు చెప్పుటకు వీలు లేని దగుటచేత, సుసంపన్నులు = చక్కని జ్ఞానము కలవారు. సమస్తముం దెలిసి = ఈ చెప్పఁబడిన సర్వవిషయముల నెఱింగి, అనిర్వాచ్యంబని= అనిర్వచనీయమని (ఇది యిట్టిదని చెప్పుటకు వీలులేనిదని), మున్ను=పూర్వమున, గణించిరి=సిద్ధాంతముఁ జేసిరి.

తా. పుత్రా! ఆమాయ నాకంటె వేఱనుటకును వేఱుకాదనుటకును గూడ శక్యము కాదని చెప్పియున్నాను, భిన్నాభిన్నము (వేఱియున్నఁ గాకుండునది) కూడ కానేర దని మఱియొకమాఱు చెప్పవలయునా? ఈ విధముగా మాయనుగూర్చి ఏనిర్ణయమును గూడఁ జేయఁటకు వీలుకాకపోవుటవలన బుద్ధిమంతులగువారు "మాయ యనిర్వచనీయము" అని చెప్పియున్నారు. అనిర్వచనీయ మనఁగా నిరూపించుటకు వీలులేనిది యని కదా యర్థము. యథార్థముగ నున్న పదార్థమును నిరూపించుటకు వీలేల కలుగదు? కావున లోకము ననుసరించి చెప్పుటయే కాని మాయ యనునది త్రికాలముల యందును లేదు.

అవతారిక. ఇట్లు మాయాస్వరూపమును జెప్పి సారాంశమును సంగ్రహించు చున్నాఁడుఁ—

తే. అనుభవజ్ఞానదృష్టిచే నరయఁ దుచ్ఛ
మొగి ననిర్వచనీయమాయా క్తిదృష్టి
చేత లౌకికమయదృష్టిచే ననంత
మగుఁ దలంప మదీయమాయాతమంబు. 24

టీ. మదీ...తమంబు:మదీయ = నాసంబంధమైన, మాయా=మాయ యనెడు, తమంబు=అంధకారము, అరయన్ = విచారింపఁగా, అనుభవజ్ఞానదృష్టిచేన్ = బ్రహ్మానుభవజ్ఞాన మనెడుమూఁపుతోఁ జూచిన (అనఁగా: ప్రతిబంధత్రయముం లేక స్థిరమగు జ్ఞాన ముచే విచారించిన), తుచ్ఛము=సంపూర్ణముగ లేనిది (లేక నీచమైనదగును). ఒగిన్ =

లెస్సగా, యం_క్తిదృష్టిచేత్ = తర్క మనెడు చూపుతోఁ జూచిన, అనిర్వచనీయమూ = ఇది యిట్టి దని నిర్ణయించుటకు నశక్యమైనదగును. లౌకికమయదృష్టిచే = సామాన్యమగు లోకదృష్టిచేఁ జూచిన, తలంపన్ = భావించుటకు, అనంతమగున్ = ఆద్యంతములు లేక యంతట నిండిన దగును. (ఎచ్చటఁ జూచినను మాయకంటె వేఱగు పదార్థమే కనఁబడ దని భావము.)

తా. "పరబ్రహ్మమే నేను" అను నపరోక్షజ్ఞానముచేఁ జూచునేని ఈ మాయ బొత్తిగఁ గనరాదు. యుక్తులచేఁ జూచెనేని "ఇట్టిది" యని నిరూపించుటకు శక్యము కాదు. అనుభవమునకంటెను యుక్తులకంటెను వేఱుగఁ బదార్థములస్థితిని నిర్ణయించుటకుఁ దగిన ప్రబలసాధన మేదియును లేదు. పరమార్థస్థితిని తెల్పునది యగుటచే ననుభవ యుక్తులచే నీ మాయసిద్ధాంతము చేయ శక్యముకాదు. ఇఁక నే మనిన: లోకదృష్టిననుసరించి మాత్రము అపరిమితమై కానవచ్చును ఇంతమాత్రమువలన "మాయ కలదు" అని చెప్పుటకు వీలులేదుకదా! ఇట్లైనను "నేను ప్రపంచమును జూచుచున్నానే, ఇది యభావరూప మనిన నెట్లు?" అనువారలకుఁ జిత్తశుద్ధిని గలిగించి తత్త్వమును బోధించుటకై "మాయ యనిర్వచనీయరూపముతో నున్నది" యని చెప్పవలసివచ్చినది.

అవ. ఇట్లు సామాన్యముగా చెప్పి యనుభవపూర్వకముగా నా మాయయొక్క స్వరూపమును దెలుపుచున్నాఁడు:—

సీ. త్రాడు భుజంగమై స్థాణువు పురుషుఁడై
రాజిల్లుశుక్తిక రజత మగుచు
మరుమరీచికలు నిర్మలసలిలంబు లై
తోడరి మిన్నసిత మై తోఁచుపగిది
నద్వయామలసచ్చిదానందమయుఁడ నై
తగు నేను మిగుల నౌద్ధానివలనఁ
దొలుత నసజ్జడదుఃఖాత్మకము లైన
జగము లై కనుపింతు జనుల కెల్ల

తే. దృఢతరాద్వైతవిజ్ఞానదృష్టిచేతఁ
బండితులు పూర్ణనిర్గుణబ్రహ్మమయుఁడ
నైన ననుఁ గాంచినంత నెయ్యది యభావ
మగు నదియ సూ మదీయమాయాతమంబు. 25

టీ. త్రాడు, భుజంగమై = సర్పముగాను, స్థాణువు = స్తంభము, పురుషుఁడై = మనుష్యుఁడుగాను, రాజిల్లుశుక్తిక = ప్రకాశించుచున్న ముత్తెపుచిప్ప, రజతమగున్ = రజతమగును, మరుమరీచికలు = ఎండమావులు, నిర్మలసలిలంబు లై = తేటనీరుగా, తోడరి = కనబడి, మిన్నసితమై = ఆకాశమువలె, తోఁచుపగిది = కనబడు విధమున, నద్వయామలసచ్చిదానందమయుఁడ నై = అద్వయమును నిర్మలమును సచ్చిదానందమయమును నగు, తగు నేను = తగిన నేను, మిగుల నౌద్ధానివలనఁ = మిక్కిలి యజ్ఞానమువలన, దొలుత = మొదట, నసజ్జడదుఃఖాత్మకము లైన = అసత్తును జడమును దుఃఖమును నగు, జగము లై = ప్రపంచములుగా, కనుపింతు = కనబడుచున్నాను, జనుల కెల్ల = అందఱకును, దృఢతరాద్వైతవిజ్ఞానదృష్టిచేతఁ = మిక్కిలి దృఢమగు అద్వైతవిజ్ఞానదృష్టిచేత, బండితులు = పండితులు, పూర్ణనిర్గుణబ్రహ్మమయుఁడ నైన ననుఁ గాంచినంత = పరిపూర్ణమును నిర్గుణమును బ్రహ్మమయమును నగు నన్ను దర్శించినంత, నెయ్యది యభావమగు నదియ సూ = ఏది యభావమో అదియే, మదీయమాయాతమంబు = నా మాయయొక్క స్వరూపము.

వెండిగాను, మరుమరీచికలు = ఎండమావులు, నిర్మలసలిలంబులై = పరిశుద్ధజలములుగాను, తొడరి=పూనికతో, మిన్ను = ఆకాశము, అసితమై=నలుపై, తోఁచుపగిదిఁ = భ్రాంతి వలనఁ గానవచ్చునట్లు, అద్వ...డనై-అద్వయ = రెండవపదార్థము లేక (అనఁగాఁ ఏక స్వరూపుఁడనై), అమల=నిర్మలుఁడనై, సత్ = సత్తాస్వరూపుఁడనై, చిత్ =జ్ఞానస్వరూపుఁడనై, ఆనందమయుఁడనై =సుఖస్వరూపుఁడనై, తగునేను=ఒప్పుచున్న నేను,మిగులఁ = అధికముగ, ఎట్టానివలనఁ = ఏ పదార్థముయొక్క ప్రభావముచే, తొలుతఁ=మొట్ట మొదట (అజ్ఞానదశయందు), జనులకెల్లఁ = జీవుల కందఱికిను, అస...లైన-అసత్ = అసత్యము, జడ=అజ్ఞానము, దుఃఖ=దుఃఖము అనునవి, ఆత్మకములైన = స్వరూపములుగాఁ గలిగియున్న, జగములై = ప్రపంచరూపముగా, కనిపింతుఁ = కానఁబడుచున్నానో, పండితులు = జ్ఞానవంతులగువారు, దృఢ...చేతఁ-దృఢతర-స్థిరమైన, అద్వైత = అభేద రూపమగు, విజ్ఞానదృష్టిచేతఁ=అనుభవజ్ఞాన మనెడుచూపుతో, పూర్ణ...డఁ-పూర్ణ = సర్వపరిపూర్ణుఁడ నైనట్టియు, నిర్గుణ=గుణరహితుఁడనైనట్టియు, పరబ్రహ్మమయుఁడఁ = పరబ్రహ్మరూపుఁడనైనట్టియు, ఐన, నన్నుఁ = నన్ను, కాంచినంతఁ = చూచినతోడనే ("నేనే బ్రహ్మము" అని తెలిసికొనినతోడనే, ఎయ్యది = ఏపదార్థము, అభావమగుఁ = లేని దగునో, మదీ...తమంబు-మదీయ = నాసంబంధమైన, మాయ = మాయయనెడు, తమంబు=అంధకారము, అదియసూ=ఆపదార్థమే సుమా.

తా. స్తంభము పురుషుఁడుగాను త్రాడు సర్పముగాను మృత్యపుచిప్ప వెండిగాను ఎండమావులు జలములుగాను ఏవర్ణములును లేనియాకాశము నల్లనిది గాను గానవచ్చినట్లు నేను (పరబ్రహ్మము) అద్వితీయుఁడనయ్యి నిర్మలుఁడనయ్యి సత్యజ్ఞానానంద స్వరూపుఁడ నయ్యి భేదయుక్తమై అసత్యరూపమై జడమై దుఃఖరూపమైయున్న ప్రపంచముగాఁ దోఁచుచుండుట యనుభవసిద్ధము. ప్రపంచ మనఁగా నామరూపములు మాత్రమేకాని మఱేమియు లేదని ఇదివఱకే చెప్పియున్నాను. ఇట్లొకవిధముగానున్న నేను విరుద్ధ మగునటులేయొకవిధముగఁ దోఁచుటకుఁ గారణమెద్దియో! ఏది అభేదజ్ఞానము కలుగఁగానే యభావరూపమై (త్రికాలములయందును బొత్తిగ లేనిదై) కానరాదో అదియే మాయ (అజ్ఞానము) అని తెలిసికొనుము.

వ. అది మఱియు సర్వభూతసుషుప్తిసమష్టిరూపంబు సమస్తప్రపంచవాసనామయంబు సత్వరజస్తమోగుణాత్మకంబు స్వాంతర్లుప్తానంతకోటిజీవసంఘాతంబుఁ గేవలజడంబు మోహాత్మకంబు సకలజగదుపాదానకారణంబు నవిద్యావ్యక్తతమస్సుషుప్తిప్రకృతిప్రళయప్రధానమాయాజ్ఞానాదిశబ్దవాచ్యంబు నై యొప్పుచుండు ననియెఁ. 26

టీ. అది = అపదార్థము (ప్రకృతి), మఱియున్, సర్వ...బును - సర్వభూత = సర్వభూతములకు అనుభవములోనున్న, సుషుప్తిసమష్టి = సుషుప్తిసముదాయమే, (లేక సామాన్యమే. ప్రతిజంతువునకును ప్రత్యేకముగా ననుభవములో నున్నసుషుప్తికి వ్యష్టి సుషుప్తి యని పేరు, సర్వప్రపంచమును ఏకశరీరముగాఁ గైకొని వ్యవహరింతు మేని యప్పటిసుషుప్తికి సమష్టిసుషుప్తి యని పేరు. దీనిని సుషుప్తిసామాన్య మనికూడ వ్యవహరింపవచ్చును. ఇట్లొకసుషుప్తినేకాక జాగ్రత్స్వప్నములను ప్రాణాదులను గూడ ప్రత్యేకపదార్థములను గూర్చి మాటలాడునప్పుడు వ్యష్టి యనియుం సర్వప్రపంచము నేకశరీరముగాఁ గొని మాటలాడునప్పుడు సమష్టి యనియు వ్యవహరించుచున్నారు.) రూపంబును=స్వరూపముగాఁగలదియుం (ఇంద్రియములు మనస్సు మొదలగునవన్నియు సుషుప్త్యవస్థయందు లీనమగుచున్నవి. కావున నదియే వీనికి కారణము), సమ...బును - సమస్తప్రపంచ=నానావిధ మగునీప్రపంచమేరూపముగాఁగల, వాసనా = సంస్కారము లతో (ఒకసృష్టియందున్న ప్రపంచమువలెనే రెండవసృష్టియందున్న ప్రపంచముకూడ జనించు నని "ధాతా యథా పూర్వ మకల్పయత్" అనుశ్రుతి చెప్పుచున్నది. దాని ననుసరించి చూచిన మొదటిసృష్టియం దున్నప్రపంచము లయమైనపిదప తత్కారణ మగు ప్రకృతియందు ఆప్రపంచరూప మగుసంస్కారము నిలిచి యుండవలయు నని యేర్పడుచున్నది. కార్యములు తమకారణములయందే లయము నొందును గాని మఱి యొకచోట లయమునొంద వని తెలిసికొనవలయును.) మయంబును = నిండినదియును, సత్త్వరజస్తమోగుణాత్మకంబును = సత్త్వరజస్తమోగుణములే ఆకారముగాఁ గలదియును (సత్త్వరజస్తమోగుణములే ప్రకృతి యనియుం దానిని మనము సుషుప్తి యని చెప్పుచు ననుభవించుచున్నా మనియుం భావము.) స్వాం...బును-స్వాంతఃకృ = తనలోపల, గుప్త = దాచఁబడిన, అనంతకోటి=అపరిమితములైన, జీవ = జంతువులయొక్క, సంఘాతంబును = సమూహముగలదియు, కేవలజడంబును=సంపూర్ణముగ జడమైనదియుం (అనఁగాఁ నచేతన మైనదియుం), మోహాత్మకంబును = భ్రమరూపమైనదియు (సుషుప్తి యని చెప్పుటవలన సుషుప్త్యవస్థమాత్రమే ప్రకృతియును జాగ్రదాదులు ప్రకృతి కాదనియుం తలంతు రేమో యని మరల మోహాత్మక మని చెప్పఁబడియున్నది.) సక...బును - సకలజగత్ = సర్వప్రపంచమునకును, ఉపాదానకారణంబును = మట్టికుండకు కారణ మైనట్లు ప్రపంచ మున కుపాదానకారణమైనదియుఁను (భ్రాంతియే ప్రకృతిరూప మని చెప్పి "ఆదియే ప్రపంచమున కుపాదానకారణము, అనఁగాఁ "ప్రపంచవికారమైనది" అనుటవలన ప్రపంచపదార్థము కాదనియుం భ్రాంతిజ్ఞానమే యనియుం నిర్ణయించుచున్నది. ఎండమావులు నీరుగాఁ గనఁబడినప్పుడు ఆనీటికి భ్రాంతిజ్ఞానమునకంటె నితరమగురూపము లేదనుట ప్రత్యక్షసిద్ధ మగువిషయము కావున మైసిద్ధాంతమునందు దోషము లేదు. అవిద్యావ్యక్త

తమ స్సుషుప్తి ప్రకృతి ప్రళయ, ప్రధాన మాయాజ్ఞానాదిశబ్దవాచ్యంబు నై=అవిద్య, అవ్యక్తము, తమస్సు, సుషుప్తి, ప్రకృతి, ప్రళయ, ప్రధానము, మాయ, అజ్ఞానము అను మొదలగు శబ్దములచే వ్యవహరింపఁబడుచున్నదై, ఒప్పుచుండునని = ప్రకాశించుచుండు నని చెప్పి, వెండియుఁ = మఱియును (ఈక్రిందివిధముగాఁ జెప్పఁబోవుచున్నాఁ డని శేషము).

తా. ప్రతిజంతువునకును సుషుప్త్యవస్థ యనుభవములో నున్నది. మన మొక్కొక్క జంతువునుగూర్చి బ్రత్యేకముగాఁ జెప్పినప్పు డానుషుప్తికి వ్యష్టిసుషుప్తియని పేరు. సర్వ ప్రపంచము నొక్కటిగాఁ గాని వ్యవహరించునప్పుడు దానికి సమష్టిసుషుప్తి యని పేరు. ఈసమష్టిసుషుప్తియే నైనఁ జెప్పఁబడియున్నమాయకు స్వరూపము ఈప్రపంచ మనాది యని యిదివఱకే చెప్పియున్నాను. ఇది పూర్వకల్పంబునం దెట్లుండెనో యుత్తరకల్పము నందుఁ గూడ నట్లే యుండును. కావున నీప్రపంచసంబంధంబు లైనసంస్కారములు వానికిఁ గారణమగువస్తువునందె యుండును, సుషుప్త్యవస్థయందు నింద్రియములు మనసు మొదలగు ప్రపంచమంతయుం లీనమగుచున్నది. కార్యములు తమ యుపాదానకారణము నందుఁ దప్ప మఱి యెచ్చటను లయమును జెంద వనుట నియమముకదా! కావున సుషుప్త్యవస్థారూపిణి యగుమాయయే ప్రపంచసంస్కారముల కెల్ల నాశ్రయము. దాని యాకారము సత్త్వరజస్తమోగుణములే. ఈసమస్తజీవులును దానియందే యున్నారు. "సత్వంప్రకృతిజైర్ముక్తం యదేభిస్స్యాత్త్రిభిర్గుణైః = సత్వరజస్తమోగుణములులేని జంతు వొక్కటైనను లేదు." అనువాక్యముననుసరించి చూచిన సత్త్వరజస్తమోగుణాత్మకయైన ప్రకృతియే యీప్రపంచ మని స్పష్ట మగుచున్నది. బ్రహ్మస్వరూప నిరూపణమువలనఁ బ్రపంచ మజ్ఞానకార్య మని యిదివఱకే స్పష్టము చేయఁబడి యుండుటచేఁ నాయజ్ఞాన మునకు సత్త్వరజస్తమోగుణమువలె నాకారమనుటయును నైవాక్యమువలననే దృఢ మగుచున్నది. మఱియు బ్రహ్మప్రకాశము లేక ప్రకాశింపదుకావున నది జడపదార్థము. "సుషుప్తియే మాయ" యనుటవలన జాగ్రదాద్యవస్థలు మాయకానేర వని భ్రాంతి నొందకుము. సుషుప్తియే మాయ యనఁగా సుషుప్త్యవస్థవలె నుండునది యని మాత్రమె యర్థము. జాగ్రదవస్థయందుఁ గూడఁ దత్వము తెలియంటయే లేదు కదా! కావున భ్రాంతియే దాని యథార్థస్వరూపము. నేను (బ్రహ్మము) సత్యజ్ఞానానందస్వరూపుఁడను కావునఁ బ్రపంచమునకు నుపాదానకారణమును గానేరదు. కావున నసత్యజడదుఃఖరూపిణి యగు మాయయే దీనికి నుపాదానకారణము, అవిద్య యనినను అవ్యక్త మనినను తమ స్సనినను సుషుప్తి యనినను మాయ యనినను ప్రకృతి యనినను ప్రళయ మనినను ప్రధాన మనినను అజ్ఞాన మనినను ఒక్కటియే. అవియే కాక నీమాయకు మఱియుం నసేకనామ ధేయములతో వ్యవహారము కలదు. ఓ పార్వతీ! శ్రీరాముఁ డీవిధముగా నాంజనేయుం

నకు మాయాస్వరూపమును నిర్ణయించి చెప్పి సృష్టినిగూర్చి ఈక్రీదివిధముగా నుప దేశించెను.

అవ. సృష్టికిఁ గారణభూత మగుమాయాకార్యమును జెప్పుచున్నాఁడు:—

తే. ఆదిమధ్యాంతశూన్య మైనట్టిప్రకృతి
యాదిమధ్యాంతములు గల్గినట్లు తోఁచి
యాదిమధ్యాంతరహితాద్వయాత్మునకును
నాదిమధ్యాంతములు గల్గ నావరించె. 27

టీ. ఆది...ప్రకృతి-ఆది = మొదటను, మధ్య=నడుమను, అంత=తుదియందును (అనఁగా: సృష్టిస్థితి ప్రళయకాలములయం దనుట) శూన్యమైనట్టి=లేనట్టి, (సత్యజ్ఞానా నందస్వరూపుఁ డగుపరబ్రహ్మమునకు అసత్య, జడ, దుఃఖరూపిణి యగు ప్రకృతితో సంబంధ ముండుటకు వీలు లేదు కావునను, జడపదార్థము స్వతంత్రముగా నుండుటకును వీలు లేదు కావునను, ఆప్రకృతి త్రికాలములయందును లేని దనియే చెప్పఁబడు చున్నది.) ప్రకృతి=మాయ, ఆదిమధ్యాంతములన్ = సృష్టిస్థితి ప్రళయములయందు, కల్గినట్లతోఁచి = ఉన్నట్లు కనఁబడుచు (నిత్యమైనట్లు కనఁబడుచు), ఆది...కున్ - ఆది మధ్యాంతరహిత = ఉత్పత్తి స్థితి ప్రళయములు లేక సర్వకాలములయందు నిత్యుఁడగు నట్టియం, అద్వయ=అద్వితీయుఁడగునట్టియం, (అనఁగా: కనకంబె మాయయొకటి వేఱుగా నున్నదని చెప్పుటకు వీలు లేనట్టియం), ఆత్మునకున్ = స్వస్వరూపుఁడగుపరబ్రహ్మమునకు: ఆదిమధ్యాంతములు = ఉత్పత్తి స్థితి ప్రళయములు, కల్గన్ = కలుగునట్లుగా (అనఁగా, ఉత్పత్తిస్థితి ప్రళయములుగల ప్రపంచరూపముతోఁ దోఁచునట్లుగా), ఆవరించెన్ = కప్పెను. (అనఁగా: భ్రాంతిచే పాము త్రాఁడై తోఁచునట్లు తనశక్తిచే తనకుఁ దానే ప్రపంచరూపముతోఁ దోఁచుచున్నాఁ డనిభావము. ఎట్లైనను దనకంటెఁ దాను వేఱు కాఁడు కావునను, మైనఁ జూపిన యుక్తిప్రకారము మాయ శూన్య మని చెప్పఁబడి యుండుటచేతను "ఆబ్రహ్మము నిత్యసిద్ధుఁడు, శుద్ధుఁడు, నిత్యముక్తుఁడు" అని చెప్పఁ బడుచున్నాఁడు. . మఱియం వై నిరూపించినశక్తి (ఆశక్తి యెన్నిరూపములతో మార్పు నొందినను మనకు గోచర మగునట్టి పరిణామము మనస్సేకావున ఈశక్తిని మనస్సని వ్యవహరింపవచ్చును.) యందలి (అనఁగా: మనయనుభవములో నున్నమనస్సునందలి) రజస్తమోగుణములును సతతంబును గూడ లయించె నేని అనఁగా వా ప్రకృతి విజృం భించుట మాని నేని యప్పుడు తనకుఁ దానే ముక్తుఁడైనట్లు దోఁచును. శక్తివిజృంభించు చున్నకాలమున తనకుఁ దానే ప్రపంచరూపుఁడై తోఁచునప్పుడు చిత్తశుద్ధికరము లను నభిప్రాయముతో చేయఁబడు కర్మలవలన నాగుణములు నశించును.)

తా. పైనిరూపణమువలన మాయ యనునది మొదటఁగాని నడుమఁగాని తుది యందుఁ గాని వాస్తవముగా లే దనియుం నూరక తోఁచుచు మాత్రమే యున్న దనియు స్పష్టమైనది కదా! ఇట్లుండియు నది సర్వకాలములయందును వాస్తవముగానే యున్నట్లు తోఁచి ఆదిమధ్యాంతశూన్యుఁడ నైనట్టియుం నద్వితీయుఁడ నైనట్టియు నాకు (బ్రహ్మమునకు) నాదిమధ్యాంతములు కల వని తోఁచునట్లు చేయుచు ని న్నావరించినది.

అవ. ఇట్లు ప్రపంచమున కాదికారణ మగుమాయాావరణమును జెప్పి యా మాయను విభాగించుచున్నాఁడు:—

క. కవియన్మూలప్రకృతియు, ద్వివిధయగునుమాయయననవిద్యయనఁగనా
ద్యవిమలసత్త్వాత్మికయగు,నవిమలసత్త్వప్రధాన యగుననన్యతగన్.28

టీ. కవియన్ = ఈవిధముగా నావరించునప్పుడు, మూలప్రకృతియంన్ = పైజెప్పఁబడిన మూలప్రకృతి, మాయయనన్ = మాయ యనియుం, అవిద్యయనఁగన్ = అవిద్య యనియు, ద్వివిధయగున్ = రెండువిధము లైనదిగా నుండును. (ఈమాయావిద్యాశబ్దములు మూలప్రకృతివాచకములే యైనను ప్రధానముగా దాని భేదములనుగూర్చియే చెప్పునని తెలిసికొనవలయుఁను.) ఆద్య = అందు మొదటి దగుమాయ, విమలసత్త్వాత్మికయగున్ - విమల=నిర్మలమైన (అనఁగాఁ రజస్తమోగుణములతో సంబంధము లేని, లేక సర్వగుణముల కును లయస్థానమైన), సత్త్వ=సత్త్వగుణమే (లేక చిద్రూపమే), ఆత్మికయగున్ = స్వరూపముగాఁగలదియైయున్నది. అన్య=రెండవది యగునవిద్య, తగన్ = ఒప్పునట్లుగా, అవిమలసత్త్వప్రధాన-అవిమల = అపరిశుద్ధ మైన (అనఁగాఁ రజస్తమోగుణసంసర్గ గల, లేక త్రిగుణవిజృంభణరూపమైన), సత్త్వ = సత్త్వగుణమే (లేక స్వభావమే), ప్రధాన = ముఖ్యముగాఁ గలది (తదాకారమైనది), అగున్.

తా. ఆప్రకృతియు మాయ యనియు నవిద్య యనియు రెండువిధము లై యున్నది. అందు రజస్తమోగుణములసంబంధము లేనిపరిశుద్ధసత్త్వగుణమే (లేక త్రిగుణముల లయస్థాన మగుస్థితియే) ప్రధానస్వరూపముగఁ గలది మాయ యనఁబడును. రజస్తమోగుణసంబంధము కల యపరిశుద్ధసత్త్వగుణమే ప్రధానస్వరూపముగాఁ గలది యవిద్య యనంబడును. గావున ప్రకృతి న న్నావరించినపుడు నా కీమాయావిద్యల వలన రెండువిధములగు నావరణములును గలిగెను.

ఈశ్వరవిచారఘట్టము

అవ. ఇఁక సృష్టిని క్రమముగ వివరించువాఁడై మొట్టమొదట సమష్ట్యభిమాని యగునీశ్వరుని యుత్పత్తిని చెలుఁపుచున్నాఁడు:—

తే. అమలసత్త్వప్రధాన యైనట్టిమాయ
యందు దాని కధిష్ఠాన మైనవేను
బ్రతిఫలించితి మేఘసంగత జలచుల
నించి యాకాశ మమర బింబించినట్లు. 29

టీ. అమలసత్త్వప్రధాన యైనట్టిమాయయందుక్ = శుద్ధసత్త్వరూపిణి యగు మాయయందు (అనగా మాయ నన్నావరించినప్పుడు), దానికిక్ = ఆమాయకు, అధిష్ఠానమైనవేను = ఆధారమైయుండిన నేను (రాముడు, అనగా బ్రహ్మము.), ఆకాశము, మేఘసంగతజలములక్ = తానే (ఆకాశమే) ఆధారముగా గలిగియున్న మేఘోదకములయందు (మేఘమునకును దానియం దున్ననీటికిని ఆకాశమే యాధారము. అట్టి మేఘస్థితోదకమునందు), మించి = అధికముగా (లేక అనీ రుండినభాగమునకంటె మిగుల విశాలమై యుండియును), అమరక్ = చక్కగా, బింబించినట్లు = ప్రతిఫలించిన విధమున, ప్రతిఫలించితిక్ = (మాయయందు) ప్రతిబింబించితిని. (ఆకాశము తనయం దున్ననీటిలో తానే ప్రతిబింబించినట్లు నేనును తనయం దున్నమాయలో తానే ప్రతిబింబించితిని.)

తా. ఆరెండావరణములలో మాయావరణమువలన గలిగిన కార్యమును వినుము. ఆకాశము నిర్మల మయ్యును దేనితోను సంబంధపడని దయ్యును దనయందే నిలిచి యున్న మేఘములయందలి నీటిలోఁ బ్రతిబింబించిన విధమున నేనును (బ్రహ్మయును) నాయందే నిలిచి యున్నమాయయందుఁ బ్రతిబింబించితిని.

క. మాయాప్రతిబింబంబును
మాయాధిష్ఠానపరము మాయయుఁ గూడన్
మాయావి యైనయీశుఁ డ
మాయికుఁ డగునతఁడు బ్రహ్మమయుఁ డై యుండన్. 30

టీ. మాయా...బంబును-మాయా = (పైఁజెప్పఁబడినవిధముగా) మాయయందు ప్రతిబింబించిన, ప్రతిబింబంబును=బ్రహ్మప్రతిబింబమును, మాయాధిష్ఠానపరము-మాయా = మాయకు, ఆధిష్ఠా = ఆధారభూత మైన, పరము = పరబ్రహ్మము, మాయయుఁక్ = ఆయీశ్వరు (బ్రహ్మప్రతిబింబము) నకుపాధి యగుశుద్ధసత్త్వప్రధానయును, కూడక్ = కలసి, మాయావియైన = మాయకలవాఁడని వ్యవహరింపఁబడుచున్న, ఈశుఁడు = ఈశ్వరుఁడు, అగుక్, ("మాయాం తు ప్రకృతిం విద్యాన్మాయినం తు మహేశ్వరం" అనుశ్రుతి యిందుకు ప్రమాణము.) అతఁడు = ఆయీశ్వరుఁడు, బ్రహ్మమయుఁడై = బ్రహ్మరూపుఁడై, ఉండుటక్ = ఉండుటచేత, అమాయికుఁడగుక్ = (యథార్థమును విచారించిన)

మాయాసంబంధము లేనివాఁ డగును. (మాయ శుద్ధసత్త్వరూపిణి కావున నందు గుణ విజృంభణము లేకపోవుటచేత నందలిప్రతిబింబమునకు, లేక దాని యాధారమునకు భ్రాంతి లే దని భావము.)

తా. ఇట్లు ప్రతిబింబించుటవలన మాయయుం నందలిప్రతిబింబంబును దాని కాధార మగుశుద్ధచైతన్యంబును గలసి యీశ్వరశబ్దముచే వ్యవహరింపఁబడుచున్నవి. ఆయీశ్వరుఁడే మాయ కధిపతి యనియు మాయను ప్రేరేపించువాఁ డనియుఁ జెప్పఁబడుచున్నాఁడు. ఆమాయ శుద్ధసత్త్వప్రధాన కావున నాయీశ్వరునకు దానివలన నుపద్రవమేమియు లేదు. జీవునివలె నాయీశ్వరుఁడు మాయకు లోఁబడఁడు. బ్రహ్మ రూపుఁడైయే యుండును.

క. ఆయీశ్వరుండ నే నా
మాయయు సీతావధూటి మదిఁ దలఁప మహా
మాయుఁడనయ్య వశీకృత
మాయుఁడనై యవతరింతు మహిఁ నిట్లనఘా. 31

టీ. అనఘా = పాపరహితుఁడా! ఆయీశ్వరుండన్ = పైఁ జెప్పినయీశ్వరుఁడను, నేన్ = నేను, ఆమాయయే = పైఁ జెప్పినమాయ, సీతావధూటి = సీతయే, మదిన్ = మనస్సునందున్, తలంపన్ = విచారింపఁగా, మహామాయుఁడనయ్యున్ = అపరిమిత మగు మాయ గలవాఁడనయ్యును, వశీకృతమాయుండనై = ఆమాయను లోఁబఱిచుకొనినవాఁడనై (అనఁగా దానివలన నేవికారమును జెందక), (యథార్థస్థితిలో వానియం దే వికారములు లేవు.) మహిన్ = భూమియందు, ఇట్లు = ప్రస్తుతరామావతారమువలె, అవతరింతున్ = పుట్టుచుందును.

తా. ఓజ్ఞానవంతుఁడా! ఆంజనేయా! పైఁ జెప్పఁబడినయీశ్వరుఁడను నేను (శ్రీరాముఁడు). "న న్నావరించెను" అని చెప్పఁబడి యున్నమాయయే యీసీత. నేను మాయావి నయ్యును ఆమాయకు లోఁబడక దానిని లోఁబఱిచుకొని యీవిధముగా లోకోపకారార్థమై భూలోకమున నవతరించు చుందును.

వ. ఇట్లుశుద్ధసత్త్వప్రధానమాయోపాధికుండును సర్వేశ్వరుండునై ననేను వశీకృతమాయుండ నగుటంజేసి జగంబులు సృజియించిత ద్రక్షణంబు కొఱకుఁ దొల్లి మత్స్యకూర్మవరాహనారసింహవామనపరశురామావతారంబులు ధరియించి దుష్టనిగ్రహశిష్టానుగ్రహంబులం గావించి యిప్పుడు శ్రీరామరూపంబుచే నవతరించి రావణకుంభకర్ణాది రాక్షసుల సంహరించి భూభారంబు నివారించితి నింక నిటవిూఁదట బల

రామకృష్ణబుద్ధకల్కిరూపంబుల నే నవతరింపఁగలవాఁడ నాచరిత్రం
బులు లోకత్రయపవిత్రంబులు భవలతాలవిత్రంబులై యొప్పు నని
చెప్పి వెండియు. 32

టీ. ఇట్లు=ఈవిధముగా, శుద్ధ...ఖండుఁ=శుద్ధ = నిర్మలమైన, సత్త్వప్రధాన = సత్త్వగుణమే ప్రధానముగాఁ గల, మాయ=మాయయే, ఉపాధికుండుఁ = ఉపాధిగాఁ గలిగినట్టియు, సర్వేశ్వరుండుఁ = సకలప్రపంచమునకును ప్రభువైనట్టియు, ఐన నేను, వశీకృతమాయుఁడఁ = మాయను - స్వాధీనపఱచుకొనినవాఁడను, అగుటంజేసి = అయియుండుటచేత, జగంబులుసృజించి = జగత్తులఁ బుట్టించి, తద్రక్షణంబుఁజొఱకుఁ = దానిని రక్షించుటకొఱకై, తొల్లి = పూర్వమున, మత్స్యకూర్మవరాహనారసింహవామన పరశురామావతారంబులు = మత్స్య, కూర్మ, వరాహ, నారసింహ, వామన, పరశురామ రూపములను, ధరించి=తాల్చి, దుష్ట...లఁ - దుష్టనిగ్రహ = దుష్టసంహారమును, శిష్టా నుగ్రహంబులఁ=శిష్టరక్షణంబును, సేవించితిఁ = చేసితిని, ఇప్పుడు, శ్రీరామరూపం బుచేఁ=శ్రీరామరూపముతో, అవతరించి=పుట్టి, రావణకుంభకర్ణాదిరాక్షసులఁ = రావ ణుఁడు, కుంభకర్ణుఁడు మొదలగు రాక్షసులను, సంహరించి, భూభారంబు-భూ = భూమియొక్క, భారంబు = భారమును, నివారించితిఁ = పోఁగొట్టితిని. ఇఁక నిటమీఁ దటఁ = ఇంక నీపై, బలరామకృష్ణబుద్ధకల్కిరూపంబులఁ = బలరామకృష్ణబుద్ధకల్కి రూపములతో, ఏ నవతరింపంగలవాఁడఁ = నేను అవతరింపఁబోయెదను. నాచరిత్ర ంబులు = నానడవడులు, లోకత్రయపవిత్రంబులు - లోకత్రయ = మూఁడులోకములను (అనఁగా వర్ణించువారిని గాని వినువారిని గాని ప్రశ్నఁజేయువారిని గాని), పవిత్ర ంబులు=పవిత్రముఁజేయు సామర్థ్యముగలవి. భవలతాలవిత్రంబులై-భవ = సంసారమనెడు లతా = తీఁగెకు, లవిత్రంబులై = కొడవలివంటివియునై, ఒప్పుఁ = ప్రకాశించును, అనిచెప్పి, వెండియుఁ=మఱియును.

తా. ఈవిధముగా శుద్ధసత్త్వప్రధానయగుమాయావరణమునకుఁ జిక్కి యీశ్వ రుఁడ నైననాకు నామాయ స్వాధీనమైయున్నది. కావున దానినివశ్యమువలన సమస్త లోకములను సృజించితిని. దుష్టులవలన నాప్రపంచమునకుఁ గలుగుబాధను దొలఁగించి రక్షించుటకై పూర్వకాలంబున నాయాయవసరముల ననుసరించి మత్స్య కూర్మ వరాహ నృసింహ వామన పరశురామరూపములఁ దాల్చితిని. ప్రస్తుతము రామరూపమున జనించి దుష్టు లగురావణకుంభకర్ణాదుల వధించి భూభారమును దొలఁగించితిని. ఇఁకమీఁద కృష్ణబలరామబుద్ధకల్కిరూపములఁ దాల్పఁబోయెదను. ఆయాయవతారములయందలి నాచరిత్రలు వినినంతమాత్రముచే మూఁడులోకములఁ బవిత్రములఁ గావించును.

సంసారబంధమును ద్రెంచును. ఓపార్వతీ! రాముఁ డిట్లు తనతత్త్వము నెఱిఁగించి ప్రకృతానుగుణముగా నిట్లనియె.

చ. గురుఁడు హిరణ్యగర్భుఁ డని కొందఱు గొందఱిలన్న హరిరా
ట్పురుషుఁ డటంచుఁ గొందఱు ముఖప్రభుఁడంచు ముకుందుఁడంచుఁ
గొందఱు శివుఁడంచుఁ గొందఱు వినాయకుఁడంచును గొందఱుం బర
వరు ప స్మొఱుంగక యుపాస్తి యొనర్పఁగ నజ్ఞులై తగన్. 267

టీ. ఇలన్ = భూమియందు; కొందఱు = కొందఱుజీవులు (అవిద్యయందు ప్రతిబింబించుటచే అచ్చటి గుణవిజృంభణమువలన తనకుఁ దానే సంసారిగాఁ దోఁచునట్టి (బ్రహ్మప్రతిబింబము జీవుఁడు), పరాపరపరున్ = పరా = పరాప్రకృతికంటెను (వైఁజెప్పిన జీవునికే పరాప్రకృతి యని పేరు), అపర = అపరాప్రకృతికంటెను (జీవుఁడు తప్పఁ దక్కినప్రపంచమంతయుం నపరాప్రకృతి), వరున్ = శ్రేష్ఠుఁడ నగు, నన్నున్, అజ్ఞులై = అజ్ఞానవంతులై (అజ్ఞాన మనఁగాఁ నవిద్యయే కావున దానికి లోఁబడినవారై), ఎఱుంగక = తెలిసికొననేరక, గురుఁడు = బృహస్పతి యని, కొందఱు = మఱికొందఱు, హిరణ్యగర్భుఁ డని = చతుర్ముఖబ్రహ్మ యని, కొందఱు = మఱికొందఱు, మహావిరాట్పురుషుఁ డటంచున్ = విరాట్పురుషుఁ డని (ప్రపంచమంతయుం నేకశరీరముగాఁ గొని మాటలాడునప్పుడు దానికి విరాట్పురుషుఁ డని వ్యవహారము కలదు), కొందఱు = మఱికొందఱు, ముఁ..డంచున్ -ముఖ్ = దేవతలకు, ప్రభుఁడంచున్ = అధిపతియగు నింద్రుఁ డనియు, ముకుందుఁడంచున్ = విష్ణువనియు, కొందఱు = మఱికొందఱు, శివుఁడంచున్ = శివుఁ డనియు, కొందఱు = మఱికొందఱు, వినాయకుఁడంచున్ = విఘ్నేశ్వరుఁ డని, ఇగన్ = ఒప్పునట్లుగా, ఉపాస్తియొనర్పఁదురు = భూజింతురు. [తనకును నాకును (బ్రహ్మకును) భేదము కలదను తలంపుతో భూజను చేయుఁదురు.]

తా. ఇట్లు నేను (బ్రహ్మము) మాయయందుఁ బ్రతిబింబించిన ఈశ్వరుఁ డని పిలువఁబడుచున్నను మాయ యనునది వైశిరూపణ ననుసరించి యథార్థముకాదు. కావున (నేను) నిర్వికారుఁడను. సర్వమయుఁడను. ఇట్టి నన్నుఁ దెలిసికొనలేక యజ్ఞానులగువారు "తామువేఱు నేను వేఱు" అను నభిప్రాయముతో (నన్ను) నుపాసనఁ జేయుచున్నారు. ఒకవిధముగా కాదు. వారియిచ్ఛ వచ్చినట్లు కొందఱు బృహస్పతి యనియుం కొందఱు చతుర్ముఖుఁ డనియు కొందఱు విరాట్పురుషుఁ డనియు మఱికొందఱు నింద్రుఁ డనియు వేఱొకకొందఱు విష్ణు వనియుం శివుఁడనియుం వినాయకుఁ డనియుం నిట్లనేకు లనేకవిధములుగా నుపాసన చేయుచున్నారు. నాకంటె వేఱగుపదార్థ మేదియును లేదు. కావున నెవ్వ రెట్లు భావించినను నేనే (బ్రహ్మమే) యగుచున్నాను. వారితలంపుల [illegible] భేదము లన్నను పరాత్పరుఁడ నగు నే నొక్కఁడనే.

విశ్వమునకు నుపాదాననిమి త్తకారణములు

అవ. మాయను వర్ణించునప్పు డది ప్రపంచమున కుపాదానకారణ మని చెప్పఁ బడియున్నది. ఇట్లు చెప్పుటచే నీశ్వరుఁడు ప్రపంచమునకు నిమి త్తకారణము మా త్ర మే కావలసివచ్చుచున్నాఁడు. ఇదియే సిద్ధాంతమైనచో "అస్తిభాతి ప్రియం రూపం నామ చేత్యంశపంచకం, ఆద్యత్రయం బ్రహ్మరూపం జగద్రూపం తతోద్వయమ్" అను ప్రమాణము ననుసరించి సిద్ధాంతముచేయఁబడియున్న "ప్రపంచమనందు బ్రహ్మ రూపము లగు నస్తి భాతి ప్రియములు కానవచ్చుచున్నవి. కావున ప్రపంచబ్రహ్మలకు భేదము లేదు." అను విషయమునకు విరోధము వచ్చును. ఉపాదానకారణమునకును కార్యమునకును భేదము లేకుండునుగాని నిమి త్తకారణమునకును కార్యమునకు నట్లుండ వలసిన యావశ్యకత లేదు కదా? కావున నీ క్రిందిపద్యముతో నీ సంశయమును నివా రించుచున్నాఁడు:—

ఆ. వినుము నేను విశ్వమునకు నుపాదాన
కారణము నిమి త్తకారణంబు
నగుచు నూర్ణనాభిపగిది నొప్పుదు నింకఁ
గార్యములును నేన కపివరేణ్య! 34

టీ. కపివరేణ్య=వానరశ్రేష్ఠా! వినుము, నేను, విశ్వమునకున్ = ప్రపంచమునకు, ఉపాదానకారణమును=(మట్టి కుండ కుపాదానకారణమైనట్లు) ఉపాదానకారణముగాను (ప్రపంచము బ్రహ్మమునందు భ్రాంతిచేఁ గానవచ్చును. భ్రాంతి దోఁచు పదార్థ ములకు భ్రాంతికంటె వేఱుగుస్వస్వరూపము లేదు. భ్రాంతి యనఁగా నవిద్యయే కావున నది ప్రపంచమున కుపాదానకారణమని యింతకుముందుఁ జెప్పియున్నాము. ఎండమావుల యందుఁ దోఁచు నీళ్ల ఎండమావులకంటె వేఱుకానట్లు బ్రహ్మమునందుఁ దోఁచు జగము బ్రహ్మమునకంటె వేఱుకాదుగావున నాబ్రహ్మమునూడ ప్రపంచమున కుపాదానకారణమే యని యిచ్చట చెప్పఁబడె నని తెలిసికొనవలయును.). నిమి త్తకారణమును = కుండకు కుమ్మరివాఁడు కారణ మైనట్లు) నిమి త్తకారణముగాను (మాయ జడము గావున దానిని ప్రేరేపించు బ్రహ్మ నిమి త్తకారణమగును.), అగుచున్ = ఐ, ఊర్ణనాభిపగిదిన్ = సాలెపురుగు వలె, ఒప్పుదున్ = ఉన్నాను. (ఆపురుగు తననుండి వచ్చు దారమును కానే యల్లును గాన నాయల్లిక కుపాదానకారణము నిమి త్తకారణమునుకూడ నగును.) ఇంకన్ = మఱియు, కార్యములును = మాయవలనఁ బుట్టిన ప్రపంచమునకూడ, నేనే - (ఉపాదాన కారణ మగు మట్టికంటె కుండ వేఱుకానట్లు నాకంటె ప్రపంచము వేఱు కా దనుట.)

తా. ఓ వానరశ్రేష్ఠా! యీశ్వరుఁడు ప్రపంచమునకు నుపాదానకారణము కాకపోవు ననుసంశయము నీకు వలదు. మాయకును నాకును బ్రహ్మమునకును భేదము

కల దని చెప్పుటకే యవకాశము లే దని యిదివఱకే చెప్పియుంన్నాను కదా! ఎండమావు లందుఁ దోఁచు జలముతో శుద్ధజలమునకు భేదము కలుగనివిధమున త్రికాలములయందు నసత్యమై నాయం దూరక తోఁచుచున్న మాయతో నాకు భేదము కలుగదు. కావున నేనే ప్రపంచమున కుపాదానకారణభూతుఁడను. ఉపాదానకారణ మచేతనమైన యెడల దానినుండి కార్యము నుత్పత్తిచేయుటకై చేతన మగు నిమిత్తకారణము మఱి యొకటి కావలసివచ్చును. నేను (బ్రహ్మము) చేతనస్వరూపుఁడనే యగుటచేత నీ ప్రపంచమునకు వేఱొక నిమిత్తకారణముతోఁ బని లేదు. కావున నీప్రపంచమునకు నిమిత్తకారణభూతుఁడను కూడ నేనే. ఉపాదానకారణ మగుటచే కార్యరూపమగు నీ ప్రపంచముగూడ నేనే. ఉపాదానకారణమునకును గార్యమునకును భేద మెచ్చటను లేదు కదా!

వ. ఇట్లు సర్వేశ్వరుండ నైననాకు నవ్యాకృతంబు మహానందమయకోశంబు నగు, సమస్తభూతసమష్ట్యజ్ఞానంబు కారణశరీరంబు, మహాసుషుప్తియవస్థ, బ్రహ్మాది స్తంబపర్యంతంబులై నసకలభూతంబు లవయవంబులు,జగదుత్పత్తిస్థితిలయంబులు వ్యాపారంబులు, వేదశాస్త్రంబులు నిశ్వాసంబు లై యొప్పు నని చెప్పి వెండియు ని ట్లనియె. 35

టీ. ఇట్లు=ఈవిధముగా, సర్వేశ్వరుండ నైన నాకుక్ =సర్వమునకు ప్రభువునైన నాకు, అవ్యాకృతంబు = నామరూపములు లేనట్టియు మహానందమయకోశంబును = సమష్ట్యానందమయకోశంబును (సుషుప్తియందుఁ దోఁచు నానంద మానందమయకోశము. ఒకజీవునకు తోఁచునది వ్యష్ట్యానందమయకోశము. సర్వప్రపంచము నేకశరీరముగాఁ గొనినప్పుడు చెప్పఁదగిన యానందమయకోశము సమష్ట్యానందమయకోశము.), అగు... నంబు అగు = ఐనట్టి, సమస్తభూత = సర్వభూతములయొక్క, (ప్రపంచముయొక్క), సమష్ట్యజ్ఞానంబు = సర్వజీవులకుఁ గల యజ్ఞానము, కారణశరీరంబు = (నాకు) కారణ శరీరము. (జీవభ్రాంతి కజ్ఞానము కారణ మగుటచేతను జ్ఞానముచే నశించును గావునను కారణ శరీర మని చెప్పఁబడును. కీర్యతే ఇతి శరీరం = నశించును గావున శరీరము, అని యుత్పత్తి) మహాసుషుప్తి = సమష్టిసుషుప్తి (ఇది యిదివఱకే వివరింపఁబడియున్నది), అవస్థ = జాగ్రత్స్వప్నసుషుప్త్యవస్థలు (క్రమముగ స్థూలసూక్ష్మశరీర కారణములకు సంబంధించినవి కావున నీ యీశ్వరునకుఁ గల సమష్టి యజ్ఞాన కారణ శరీరరూపమునకు సంబంధించిన యవస్థ సమష్టిసుషుప్తి యని తెలిసికొనవలయును). బ్రహ్మా...ఐలు - బ్రహ్మాది=బ్రహ్మము మొదలు, స్తంబపర్యంతంబులు = గడ్డిపోఁచవఱకును గలవి, ఐన సకల భూతంబులు = ఐనట్టి సర్వజంతువులును, అవయవంబులు = అవయవములవంటివి (సకల ప్రపంచము నొక శరీరముగాఁ గొనిన-చో నందలి ప్రాణు లవయవము లగుటలో సంశ

యము లే దని భావము.) జగదుత్ప త్తి స్థితి లయంబులు = ప్రపంచసృష్టి స్థితి లయములే వ్యాపారంబులు = పనులు, వేదశా స్త్రంబులు-వేద=చతుర్వేదములును, శా స్త్రంబులు= వ్యాకరణాది సర్వశా స్త్రములును, నిశ్శ్వా సంబులై=నిట్టూర్పులవంటివై, ఒప్పున్=ఉన్నవి, అని చెప్పి వెండియు నిట్లనియె = మఱియుం నీ కిందివిధముగా చెప్పఁబోవుచున్నాఁడు.

తా. ఈవిధముగా సర్వమయుఁడనై సర్వనియాయకుఁడనైయున్న నాకు నామ రూపములు లేనట్టియు సమష్ట్యానందమయకోశరూప మైనట్టియుం (సుషు ప్త్యవస్థయం దనుభవింపఁబడు నానంద మానందమయకోశ మనఁబడును. అది యొక్క-జంతువునుగూర్చి మాటలాడునప్పుడు వ్యష్ట్యానందమయకోశ మనియుఁ బ్రపంచమునంతయు నేకశరీర ముగాఁ గొని మాటలాడునప్పుడు సమష్ట్యానందమయకోశ మనియుఁ జెప్పఁబడును. ఇట్లే వ్యష్టిసమష్టిపదములఁ బ్రయోగించిన స్థలములం దంతట నూహించుకొనునది); సమష్ట్య జ్ఞానమే కారణశరీరము. సమష్టిసుషు ప్తియే యవస్థ. సర్వభూతములు నవయవములు. సర్వవేదములును నిశ్శ్వాసములునై యున్నవి. ఓ పార్వతీ! ఇట్లు సంక్షేపముగా నీశ్వర రూపమును జెప్పి దానినే వివరించుచున్నాఁడు.

జీ వ ని ర్ణ య ము

అవ. ఇట్లు మాయావరణమువలనఁ గలిగిన కార్యమును నిరూపించి రెండవది యగు నవిద్యచేతఁ గలిగిన యావరణమువలన నైనకార్యమును నిరూపించుచున్నాఁడుఁ—

తే. మలినస త్త్వప్ర ధాన యా నలయవిద్య
దానియందు నధిష్ఠాన మైన నేను
బ్రతిఫలించితిఁ గలళసంగతజలముల
సాభ్రనక్ష త్ర ఖచ్ఛాయచందమునను. 36

టీ. ఆలయవిద్య = నైఁ జెప్పఁబడినయవిద్య (మాయ యనియుం నవిద్య యనియుం ప్రకృతి రెండువిధము లని యిదివఱకే నిరూపింపఁబడియున్నది.) మలినస త్త్వప్ర ధాన= అపరిశుద్ధమగు (అనఁగా: రజోగుణసంసర్గ గల) స త్త్వగుణమే స్వరూపముగాఁగలది, బొ్ = అగును, దానియందున్ = ఆయవిద్యయందు, అధిష్ఠానమైననేను = దాని కాధారభూతుఁడ నైనట్టి నేను (మాయావిద్యలు రెండును ప్రకృతియే కావున దాని కాధార మగుపరబ్రహ్మమే అవిద్యకుఁగూడ నాధార మని తెలిసికొనవలయును.), కలళ సంగతజలములన్ =కుండయం దున్ననీటిలోఁ,సాభ్రనక్ష త్ర ఖచ్ఛాయచందమునన్ = మేఘ ములతోను నక్షత్రములతోను గూడినయాకాశము ప్రతిబింబించినట్లు, ప్రతిఫలించితిన్ =ప్రతిబింబించితిని, "కార్యోపాధి రయం జీవఃకారణోపాధి రీశ్వరః" అనువాక్యమును బట్టి యిచ్చటఁ జూపఁబడినదృష్టాంతము సన్వయించుకొనవలయును. (ఎట్లనఁగాఁ మేఘము

లందున్న జలములు కలశమునం దున్న జలములకు కారణ మనుట స్పష్టముకదా! మేఘో దకమందును కలశోదకమందును గూడ నాకాశము ప్రతిబింబించును. ఈకారణకార్య రూపము లగురెం డుదకములకును ఆకాశమే యాధారము. అవకాశ మిచ్చునదిన్నే యాకాశము కదా? ఇట్లే బ్రహ్మము కూడ కార్యకారణరూపిణి లగువిద్యామాయలకు నాధారమై యుండియుఁను వానియందుఁ ప్రతిబింబించి క్రమముగ జీవేశ్వరసంజ్ఞలను బొందుచున్నాఁ డని భావము.)

తా. ఆకాశము సర్వాధార మనుట స్పష్టము. అది యసంగ మయ్యు మేఘ గతజలములందుఁ బ్రతిబింబించియుండియు మరల మేఘజలమునుండియే యుత్పన్నమై ఘటమం దునుపఁబడి యున్నజలమునందు మేఘనక్షత్రాదులతోఁ గూడఁ బ్రతిబింబించును. ఇట్లే నేనును కారణభూత మగుమాయకును గూడ నాధారభూతుఁడ నయ్యు మాయయందుఁ బ్రతిబింబించి యుండియు మరల నవిద్యయందుఁ గూడఁ బ్రతిబింబించితిని. ఆకాశ మెన్నిమాఱులఁ బ్రతిబింబించినను అసంగమె యగునట్లు నేనును (బ్రహ్మ యంను) ఎన్నిమాఱులు ప్రతిబింబించినను అసంగుఁడనే. అవిద్య యనిన సత్త్వప్రధాన యని యిదివఱకే చెప్పియుంన్నాను. నామరూపములే ప్రపంచము కావున నామరూపా త్మకములగు త్రిగుణములు ప్రకాశింపక లీనమై యుండునవస్థ మాయ యనియుం ప్రకా శింప నారంభించినస్థితి యవిద్య యనియు నీ కారణమువలన మాయ యవిద్యకుఁ గారణ మగు ననియుఁ దెలిసికొనవలయును.

క. జీవుం డగు నాతఁ డవి,ద్యావశుఁ డై స్థూలసూక్ష్మతను వాసవలన్
భావించుచు సేవించుచుఁ, గేవలమూఢప్రవృత్తిఁ గ్రీడించుమెయిన్.

టీ. అతఁడు = ఆబ్రహ్మప్రతిబింబము, జీవుం డగు = జీవుఁడనిచెప్పఁబడు చున్నాఁడు. అవిద్యావశుఁడై=తనకుపాధియగు నవిద్యకు లోఁబడి (అనఁగా: గుణముల యొక్క వికారములవలన తనకుఁ దానే ప్రపంచరూపముగఁ దోఁచును; గుణముల విజృంభణమే యవిద్య యనియుం, వికారశూన్యములై యవి సమముగ శుద్ధములుగ నొకదానితో నొకటి చేరనవిగ నుండుటయే మాయ యనియు తెలిసికొనవలయును. మూఁడుగుణములును సమానముగా నున్నప్పుడు అం దత్యుత్తమ మగుసత్త్వగుణమే మిగులఁ బ్రకాశించును. కావున "మాయ శుద్ధసత్త్వప్రధాన" అని చెప్పఁబడినది), స్థూలసూక్ష్మతనువాసనలన్ = స్థూలసూక్ష్మశరీరజన్య సంస్కారములచేత (అనఁగా: నవాది యగుదేహాభిమానముచేత), భావించుచున్ = ఆశరీరములే తానుగాఁ దలంచుచు, సేవించుచున్ = ఇంద్రియాదులచే బాహ్యవిషయముల గ్రహించి శరీరమనంబులకు పోషణముఁ గలిగించి అది తనకే కలిగె నను తలంపుతో సంతసించుచు దుఃఖము కలుగు

నట్లున్న నది తనకే కలుగు నను భయముతో (దానిని) నివారింపఁజూచుచు (ఇదియే జీవుఁడు దేహాముసకుఁ జేయుసేవ), కేవల మూఢప్రవృత్తిమెయిన్ = సంపూర్ణముగ మూఢునివలె కార్యములఁ జేయుంచు, క్రీడించుచున్ = విహరించుచుండును. (ఆజీవుఁడు పరమాత్మయే యగుటచేత నిది యాతనికిఁ గ్రీడ యగునే కాని బంధము కానేర దని భావము. "న నిరోధో న చోత్పత్తిః న వంద్యో న చ శాసనమ్, న ముముక్షో న ముక్తి శ్చ ఇత్యేషా పరమార్థతా." "ప్రళయము, సృష్టి, ప్రభువు, ఆజ్ఞాపించుట, మోక్షేచ్ఛ ముక్తి అనునివి యన్నియుం పరమార్థస్థితిలో లేవు," అను నుపనిషద్వాక్యముచే నుత్పత్తి ప్రళయాదులవలెనే బంధముకూడ వ్యావహారికమేకాని పారమార్థికము కా దని తెలియఁజేయఁబడుచున్నది. ముక్తి పారమార్థికము కాకున్న బంధ మెట్లు పారమార్థిక మగును?)

తా. అట్లు ప్రతిబింబించి నేనే జీవుఁడ నని చెప్పఁబడుచున్నాను. ఆయవిద్య మలినసత్త్వప్రధానము కావున దానిచే నాకు వికారములు గలిగినట్లు తోఁచుచున్నది. (అనఁగాఁ స్వయముగనే తోఁచుచున్నది.) దానికి నేను వశగతుఁడనైతిని. ఇట్లా యవిద్యకుఁ జిక్కి సూక్ష్మస్థూలసంస్కారముల నొంది యాస్థూలసూక్ష్మదేహాములయం దభిమానము గలిగి యవియే యాత్మగాఁ దలంచుచు వానిచే సేవించుచు నజ్ఞానివలె సంచరించుచున్నాను.

ఆ. అతఁడు ప్రాజ్ఞుఁ డనఁగ నానందమయుఁ డనఁ
బారమార్థికుఁ డనఁ బరఁగు చుండు
వ్యష్టికారణాంగవశుఁ డై సుషుప్తిసు
ఖానుభూతి మరగి యనిలతనయ! 33

టీ. అనిలతనయ = వాయుపుత్రా! అతఁడు=ఆజీవుఁడు, వ్యష్టికారణాంగవశుఁ డై=వ్యష్టికారణశరీరములగు (జీవులకు ప్రత్యేకముగ కారణశరీరమగు) నవిద్యకు స్వాధీనుఁడై, సుషుప్తిసుఖానుభూతిక్ - సుషుప్తి = సుషుప్త్యవస్థయందలి, సుఖ = సౌఖ్యము యొక్క, అనుభూతిక్ = అనుభవమునందు, మరగి = ప్రీతిగలవాఁడై, (ఈశ్వరుని కారణశరీరమునకు సమష్టి సుషుప్తియే రూప మని చెప్పఁబడెను. కావున జీవకారణ శరీరమునకు వ్యష్టి సుషుప్తియే రూప మని తెలిసికొనవలయును.) ప్రాజ్ఞుఁ డనఁగన్ = ప్రాజ్ఞుఁడను పేరుతోను (స్వప్రకాశుఁ డగుటచే నీపేరు వచ్చినది,), ఆనందమయుఁ డనన్ = ఆనందమయుఁడను పేరుతోను (ఆకారణశరీరమునొక్క యవస్థయు సుషుప్తిమే కావున నందలి యానందము ననుభవించువాఁడగుటచే నీపేరు గలిగినది.), పారమార్థికుఁ డనన్ = పారమార్థికుఁ డను పేరుతోను (పారమార్థికుఁ డనఁగా నిత్యుఁడు, సుషుప్త్యవస్థయం దెట్లో అట్లే జాగ్రత్స్వప్నములయందు కూడ నుండి ఆయవస్థలకు

మార్పు కలిగినపుడు స్వస్వరూపమునకు మార్పు లేక యుండువాఁడగుటచే నీపేరు వచ్చినది), పరఁగుచుండుఁ = వ్యవహరింపఁబడుచున్నాఁడు.

తా. ఓఆంజనేయా! ఆజీవునకు వ్యష్టిజ్ఞానము (అనఁగా నవిద్య) కారణశరీరము. వ్యష్టిసుషుప్తియె యవస్థ. ఆసుషుప్తియందలి యానందము ననుభవించువాఁడు కావున నానందమయుఁడనియు, స్వప్రకాశమున కెప్పటికిని వాని లేకపోవుటచేఁ బ్రాజ్ఞుఁడనియు నాతఁడు పిలువంబడుచున్నాఁడు. సుషుప్త్యవస్థయందలి యానందమే యానందమయాకాశ మనియు సమష్ట్యానందమయాకాశమే యీశ్వరునియానందమయాకాశ మనియు నావఱికే చెప్పియున్నాను. కావున వ్యష్ట్యానందమయాకాశము జీవుని యానందమయాకాశ మని ఇచ్చట తెలిసికొనవలయును. మఱియు నాతఁడు సుషుప్త్యవస్థయందువలెనే జాగ్రత్స్వప్నములయందుఁ గూడ సాక్షియై యున్నాఁడు కావున సు అవస్థలకు మార్పులు (అనఁగాఁ సుత్పత్తివినాశములు) కలిగినను స్వయముగ మార్పులం బొందఁడు. కావునను బారమార్థికుఁ డనునామధేయముతోఁ గూడ వ్యవహరింపఁబడుచున్నాఁడు.

ప. ఇట్లు విద్యయు నవిద్యాప్రతిబింబంబుఁ దదధిష్ఠానచైతన్యంబుం
గూడి జీవుం డనం బరఁగు నాజీవున కానందమయకోశసంజ్ఞికం బైన
వ్యష్టిజ్ఞానంబు కారణశరీరంబు సుషుప్తి యవస్థ యగు నాపైంటి
యందు నభిమానంబు గలయతండు ప్రాజ్ఞుం డన నొప్పు నతని కింత
మాత్రంబుచేత జీవత్వంబు పర్యాప్తంబు గామించేసి తదీయాదృష్ట
సహాయపూర్వక సూక్ష్మశరీరసృష్టిప్రకారంబు చెప్పెద వినుమని
యిట్లనియె. 39

టీ. ఇట్లు = పైఁజెప్పఁబడినరీతిగా, అవిద్యయుఁ = మలినసత్త్వప్రధాన యగు నాకార్యోపాధియు, అవిద్యాప్రతిబింబంబును = అందలి బ్రహ్మప్రతిబింబమును, తదధిష్ఠానచైతన్యంబును = దాని కాధారభూత మగు బ్రహ్మమును, కూడి = కలసి, జీవుం డనం బరఁగుఁ = జీవుఁడని చెప్పఁబడును. ఆజీవునకుఁ, ఆనందమయకోశసంజ్ఞికంబైన = ఆనందమయకోశ మనుపేరుగల (సుషుప్తియందు ఇంద్రియాదులు నశింపఁగా నిలిచియుండి సౌఖ్య మొసంగునది యజ్ఞానమే కావుననే దానికి కానందమయకోశ మని పేరు. కోశ మనఁగా నాచ్ఛాదనము. ఆయజ్ఞానము ఆనందరూపముతో జీవేశ్వరుల నాచ్ఛాదించును గావున వారల కది యానందమయకోశము), వ్యష్టిజ్ఞానంబు = ప్రత్యేకజ్ఞానము, కారణశరీరంబు = కారణశరీర మగును, సుషుప్త్యవస్థయగుఁ = వ్యష్టిసుషుప్తియే యాశరీరము నకు సంబంధించినయవస్థ, ఆపైంటి = ఆందుఁ = పైఁ జెప్పినశరీరమందును, అభిమానంబుగలయతండు = "నేను" అను నభిమానము గలవాఁడు (జీవుఁడు)

ప్రాజ్ఞుం డన నొప్పుఁ = ప్రాజ్ఞుఁ డనుచేర ప్రకాశించుచున్నాఁడు. అతనికిఁ = ఆప్రాజ్ఞునకు, ఇంతమాత్రంబుచేతఁ = ఒకకారణశరీరము కలిగినంతమాత్రమున, జీవత్వంబు = జీవధర్మము, ("ప్రాణానాంధారణా జ్జీవః" అను వాక్యముచేఁ బ్రాణవాయువుల ధరించుటయే జీవధర్మము. కారణశరీరమునందు ప్రాణములు లేవు. కావున నింతమాత్రముతో జీవత్వము పరిపూర్ణము కాదు.) పర్యాప్తంబు = సంపూర్ణము, కామించేసి = కాకపోవుటచేత, తదీ...రంబు - తదీయ = ఆజీవసంబంధమైన, అదృష్ట = కర్మయొక్క, (కర్మమను ప్రపంచమునకును ఆది యిప్పు డనియు నంత మిప్పు డనియు చెప్పుటకు వీలు లేదు. కావున సృష్టినిగుఱించి విచారింపవలసివచ్చినపుడు "మొట్టమొదటి సృష్టి యెట్లు జరిగెను" అని విచారించుటకు వీలు లేదు. "ప్రస్తుతప్రపంచము పూర్వకల్పాంతరమున మరల నెట్లుత్పన్నమయ్యెను" అని మాత్రమే విచారింపవలయును. ఈ విషయము కూడ ప్రకరణారంభమున గ్రంథకర్తచే వివరింపఁబడెను. కావున ప్రస్తుతమున నున్నజీవులకుఁ గలసూక్ష్మ, స్థూలశరీరములు మొదలగునవి పూర్వసృష్టియందు వారొనర్చియున్నకర్మలను బట్టియే జనించును. అని భావము.) సహాయపూర్వక = సహాయముతోఁగూడిన, సూక్ష్మశరీరసృష్టిప్రకారంబు = సూక్ష్మశరీరోత్పత్తియొక్క విధమును, చెప్పెదఁ = వినుము. అని, ఇట్లు అనియెఁ = ఈక్రిందివిధముగా చెప్పనారంభించెను.

తా. ఈవిధముగా మలినసత్త్వప్రధాన యగు నవిద్యయుం దానియందలి సా(బ్రహ్మ) ప్రతిబింబంబును వాని కన్నింటికి నాధారభూత మైన శుద్ధచైతన్యంబును గలసి జీవుఁ డని వ్యవహరింపఁబడుచున్నవి. ఆజీవునికి నానందమయకోశ మనఁబడుచున్న వ్యష్టిజ్ఞానమే కారణశరీరము. వ్యష్టిసుషుప్తియే యవస్థ. ఈరెంటియందును నభిమానము గలయాతనికి (లేక గలిగినప్పుడు) ప్రాజ్ఞుఁ డని పేరు. "ప్రాణానాం ధారణా జ్జీవః" అను మొదలగు ప్రమాణములవలనఁ బ్రాణముల కధికారి యగునంత వఱకు నాజీవునిజీవత్వంబు పరిపూర్ణము కాదు. కావున పిదప సూక్ష్మప్రపంచసృష్టి కలిగెను. ప్రపంచ మనాది యని చెప్పితిని కదా! అకారణమునకు నీసూక్ష్మసృష్టి కలుగుటకు నాజీవుల యదృష్టమే. (అనఁగా పూర్వకర్మలె) సహాయములు. ఈజీవత్వ మనాది కావున దేహాభిమానమువలనఁ బూర్వకల్పమున (వారిచే) నొనర్పఁబడి సంచితములై యున్నకర్మముల ఫలముల నొసంగుస్థితికి రాఁగానే యుత్తరకల్ప మారంభమై క్రమక్రమముగ సూక్ష్మస్థూలసృష్టులు కలుగుచుండును. ఓగౌరీ! ఇట్లు సూక్ష్మసృష్టికిఁ గారణము నిరూపించి ధత్పీకారము చెఱింగించువాఁడై రామచంద్రుఁ డాంజనేయుఁ నితో ని ట్లనియెఁ.

సూక్ష్మశరీరసృష్టిప్రకారము

తే. అమలసత్త్వప్రధాన మాయాసమన్వి
తేశ్వరుఁడ నగునేను సృష్టిచ్ఛచేతఁ
బూని వీక్షించితిఁ దమఃప్రధానమాయ
నఖిలచేతనకర్మ సహాయముగను. 40

టీ. అమల...డఁ - అమలసత్త్వప్రధానమాయా = అమలసత్త్వప్రధానమైన మాయతో, సమన్వితఁ = కూడిన, ఈశ్వరుఁడఁ = ఈశ్వరుఁడను, అగునేను = అయినట్టి నేను (బ్రహ్మము), సృష్టిచ్ఛచేతఁ = ప్రపంచమును సృజింపవలయు ననుతలంపుచే (మాయయందు ప్రతిబింబించుటయే సంకల్ప మని తెలిసికొనవలయును), తమఃప్రధాన మాయఁ = తమోగుణమే ముఖ్యముగాఁ గలిగినమాయను, (అనఁగాఁ అవిద్యను, మలినసత్త్వ మనినను తమ స్సనినను కొంచెమించుమించుగా నొక్కటియే. పేనఁబడిన దారమువలె సత్త్వాదిగుణము లొకదాని నొకటి దొప్పటికిని విడువవు. మాయయందున్న గుణము లొకదాని నొకటి తిరస్కరింపనేరవు. అవిద్యయం దున్నవి తిరస్కరించును. అని తెలిసికొనవలయును) అఖి...గఁ - అఖిలచేతన = సమస్తజీవులయొక్క, కర్మ = (పూర్వసృష్టినుండి వచ్చి మాయయందు వాసనారూపముతో నున్న) కర్మలకు, సహాయముగఁ = సహాయముఁ జేయుటకై (అనఁగాఁ కర్మానురూపము లగుబహువిధ భోగ పదార్థములను నిర్మించుటకై తోఁచునట్లుఁ జేయుటకై), పూనివీక్షించితిఁ = ప్రయత్న పూర్వకముగఁ జూచితిని.

తా. ఇఁక నాసూక్ష్మసృష్టి యైనరీతిం దెల్పెద వినుము. పూర్వకల్పమున జీవులచే సంచితము లైయున్నకర్మలు ఫలోన్ముఖములు కాఁగానే మాయావరణమునందుఁ బ్రతిబింబించి స్వతంత్రుఁడనై యీశ్వరశబ్దవాచ్యుఁడనై యున్న నాకు సృజింపవలయు ననుసంకల్పము కలిగెను. సృజించుట యనఁగా నామరూపములఁ బ్రకాశింపఁజేయుట యనియే యర్థము కాని నాకంటె వేఱుగా నొక్కదానిని గల్పించుట యని యర్థము కాదని యిదివఱకే చెప్పియున్నాను. కావున నేను స్వయముగానే యనేకనామరూప ములఁ గలవాఁడను కావలయు ననునిచ్ఛ నాకు జనించెను. అయిచ్ఛ పరిపూర్ణమగుటకు మలినసత్త్వప్రధాన యగుమాయను (అవిద్యను) ప్రేరేపించితిని. దానిసహాయములేక కర్మలమాత్ర మేకార్యమును (అనఁగా ప్రపంచసృష్టిని) సాధింపనేరవుకదా.

ఇట్లు చూచిన నాతమఃప్రధానసమష్ట్యజ్ఞానావచ్ఛిన్నచైతన్యంబువలన శబ్దగుణాకాశంబు నయ్యాకాశావచ్ఛిన్నచైతన్యంబువలన స్పర్శ

గుణకానిలంబు నయ్యనిలావచ్ఛిన్నచైతన్యంబువలన రూపగుణకాన లంబు నయ్యనలావచ్ఛిన్నచైతన్యంబువలన రసగుణకజలంబు నజ్జలా వచ్ఛిన్నచైతన్యంబువలన గంధగుణకపృథివియుం బుట్టె నివి యపంచీ కృతసూక్ష్మభూతంబు లనియుఁ బంచతన్మాత్ర లనియుం జెప్పంబడు నీభూతపంచక ప్రత్యేకస త్త్వగుణార్థంబులవలనఁ గ్రమంబున దిగ్వా తార్క ప్రచేతోశ్వినీదేవతాసమన్విత శ్రోత్రత్వక్చక్షుర్జిహ్వాఘ్రాణం బులు జనియించె. మిగిలినసత్త్వార్థసమష్టివలనఁ జంద్ర వాచస్పతిరుద్ర క్షేత్రజ్ఞ దేవతాయుక్తమనోబుద్ధ్యహంకారచిత్తంబులును సంభవించె నవ్వియదాదిపంచకరజోగుణార్థంబువలన వరుసం దోడన వహ్నీంద్రో పేంద్రమృత్యుప్రజాపతి దేవతాసమేతవాక్పాణిపాదపాయూపస్థలు జన్మించెఁ దక్కినరజోగుణార్థసమష్టివలన విశిష్టవిశ్వకర్తృవిశ్వాయో న్యజజయదేవతాకప్రాణాపానవ్యానోదానసమానంబు లుద్భవించె నివ్విధంబున నుత్పన్నంబు లైనజ్ఞానేంద్రియపంచకంబు నంతఃకరణ చతుష్టయంబుఁ గర్మేంద్రియపంచకంబుఁ బ్రాణాదిపంచకంబుం గూడి యేకోనవింశత్యవయవంబుల లింగశరీరంబు గలిగె నీసూక్ష్మదేహంబు వృక్షవనంబులభంగి నొక్కటి వ్యష్టి యనియు సర్వంబు సమష్టి యనియుం జెప్పనొప్పు. వీనికి వ్యష్టిసమష్టిస్వప్నంబు లవస్థలగు నీవ్యష్టి సూక్ష్మాంగస్వప్నంబులయం దాప్రాజ్ఞుం డభిమాని యై ప్రాతిభాసి కుండు స్వప్నకల్పితుండుఁ దైజసుండనం బ్రవర్తిల్లు నాసమష్టి సూక్ష్మ కాయస్వప్నవిశిష్టుండ నై యాశ్వరుండ నయిననేను హిరణ్య గర్భుఁడు సూత్రాత్మకుండుఁ బ్రాణుం డన సర్వజీవోపాస్యుండనై యుండుదు నిది సూక్ష్మసృష్టి తెఱఁగిం గింక స్థూలప్రపంచప్రకారంబు వినిపించెద వినుము మునీంద్రులారా. 41

టీ. ఇట్లు చూచినక్ = ఈవిధముగా నే నవిద్యను పీక్షించఁగానే, అత...లనక్ = అతమఃప్రధాన = పైఁజెప్పఁబడిన తమోగుణప్రధాన యగు (అనఁగా మలినసత్త్వప్రధాన యగు), సమష్ట్యజ్ఞాన = సమష్ట్యజ్ఞానరూపిణి యగుపవిద్యచే (సమష్టివ్యష్టులనుగూర్చి కాగుగ నిదివఱకే వివరింపఁబడియున్నది.), ఆవచ్ఛిన్న = ఆవరింపఁబడిన (అనఁగా దాని యందు ప్రతిబింబించియున్న), చైతన్యంబువలనక్ = బ్రహ్మమువలన, శబ్దగుణాకాశం బును = శబ్దమే గుణముగాఁగల యాకాశభూతంబును, అయ్యా...లనక్ = అయ్యాకాశ = అట్లు జనించినయాకాశభూతముచే, అవచ్ఛిన్న = ఆవరింపఁబడియున్న (పరబ్రహ్మ సర్వవ్యాపకుఁడుకావున నాకాశమువలె క్రొత్తగా నుత్పత్తి యగుపదార్థములయందు

కూడ వ్యాపించుచుండును. మనము క్రొత్తగా నొకబావి త్రవ్వినచో దానియందు కూడ నీయాకాశము నిండియే యుండునుకదా! (ఇదియే ఇట్లు వ్యాపించు చుండుటయే) యిచ్చట నవచ్ఛిన్నపదముచే వ్యవహరింపఁబడుచున్నది), చైతన్యంబువలనక్ = పరబ్రహ్మమునుండి, స్పర్శగుణకానిలంబును = స్పర్శయే గుణముగాఁ గలవాయుభూతంబును, అయ్య.. నక్-అయ్యనిల = ఆవాయుభూతముచేత, అవచ్ఛిన్న=ఆవరింపఁబడిన (అనఁగా దానియందు వ్యాపించిన), చైతన్యంబువలనక్ = పరమాత్మనుండి, రూప... బును-రూపగుణక = రూపమేగుణముగాఁగల, అనలంబును = అగ్నిభూతంబును, అయ్య నలావచ్ఛిన్నచైతన్యంబువలనక్ = ఆయగ్నిచేనావరింపఁబడినపరబ్రహ్మమువలన, రసగు... జలంబును-రసగుణక = రుచియే గుణముగాఁగల (మధురరసము గల జలమునందుఁ గాన వచ్చునితరరసములు పృథివీసంబంధమువలన వచ్చె నని తెలిసికొనవలయును), జలంబును = జలభూతంబును, అజ్జ..లనక్-అజ్జల=ఆజలభూతముచే, ఆవచ్ఛిన్న = ఆవరింపఁబడిన, చైతన్యంబువలనక్=పరబ్రహ్మమువలన, గంధ...యంక్ - గంధగుణక = గంధమే గుణముగాఁ గల (ఈచెప్పఁబడిన గుణములు ఆయాభూతములకుఁ గలవిశేషగుణములే యనియం నాకాశాదిగ క్రమమున శబ్దము శబ్దస్పర్శములును శబ్దస్పర్శరూపములును శబ్దస్పర్శరూపరసములును శబ్దస్పర్శరూపరసగంధములును భూతగుణము లని గ్రహింప వలయును.), పృథివియంక్ = పృథ్వీభూతంబును, పుట్టెక్ = సృష్టియయ్యెను. ఇవి = ఈపంచభూతములును, అప...బులు - అపంచీకృత = పంచీకరణముచేయఁబడని (పంచీకరణప్రకారము దిగువ గ్రంథమునందే వివరింపఁబడును), సూక్ష్మభూతములు = ఇంద్రియములకు గోచరము కానిభూతములు (ఆకాశాదులకు భూతము లని సంకేతనామము), ఆనియంక్, పంచతన్మాత్రలనియంక్ = పంచతన్మాత్రలని (తన్మాత్ర=ఆదియే); అనఁగా: రెండవపదార్థముతో సంసర్గలేనిది, చెప్పంబడుక్ = చెప్పఁబడుచున్నది. ఈ..వలనక్-ఈభూతపంచక = మైఁ జెప్పినపంచసూక్ష్మభూతములయొక్క, ప్రత్యేక = వ్యష్టియైన, సత్త్వగుణార్థంబువలనక్=సత్త్వగుణముతోఁ గూడినయర్థభాగమువలన (ఈభూతములు మలినసత్త్వప్రధానావచ్ఛిన్నచైతన్యమునుండి పుట్టినవి కావున వీనియందు సత్త్వరజస్తమోగుణభాగము లుండును. ప్రత్యేకముగలసత్త్వగుణము వ్యష్టిసత్త్వగుణ మనియు పంచభూతములయందు మొత్తముగా నున్న సత్త్వగుణము సమష్టిసత్త్వగుణ మనియుఁ జెప్పఁబడును. ఆందు వ్యష్టిసత్త్వగుణము నందలి యర్థభాగములవలన), క్రమంబునక్ = వరుసగా, దిగ్వా..బులు-దిక్=దిక్కులు, వాత = వాయువు, అర్క్ = సూర్యుఁడు, ప్రచేతః=వరుణుఁడు, అశ్వినీదేవతా=అశ్వినులు అనునధిదేవతలతో, సమన్విత=కూడిన, శ్రోత్ర=చెవి, త్వక్=చర్మము, చక్షుః=నేత్రములు, జిహ్వా=నాలుక, ఘ్రాణంబులు = నాసిక అనునింద్రియములు (ఈయింద్రియములు, క్రమముగా శబ్దస్పర్శరూపరసగంధములను గ్రహించునవి. ఏభూతమువలనఁ బుట్టినయింద్రియ మాభూతమునియొక్క గుణమునే గ్రహించు నని తెలిసికొనవలయును), జనియించెక్ =పుట్టెను. మిగిలిన...వలనక్-మిగిలిన = తక్కిన, సత్త్వార్ధ = సత్త్వగుణయుక్తార్థభాగములయొక్క, సమష్టివలనక్ = [illegible]నుండి, చంద్ర...చిత్తంబులు-చంద్ర=చంద్రుఁడు, వాచస్పతి = బృహ

స్పతి, రు ద్ర=ఈశ్వరుఁడు, క్షేత్రజ్ఞ=క్షేత్రజ్ఞుఁడు (జీవుఁడు), దేవతాయుక్త=అను నధి దేవతలతోఁగూడిన, మనః=మనస్సు, బుద్ధి, అహంకార=అహంకారము, చిత్తంబులును= చిత్తము అనునవి (ఈనాల్గింటికి అంతఃకరణ మని పేరు. సంకల్పించుట నిశ్చయించుట అభిమానించుట సందేహించుట అను వ్యాపారభేదములవలన పదార్థ మొక్కటియేయైనను దానికి మనస్సు మొదలగుపేర్లతో వ్యవహారము గలుగుచున్నది), సంభవించెన్=పుట్టి నవి; అవ్వి...వలన్-అవ్వియదాదిపంచక = ఆకాశాదిపంచభూతములయొక్క, రజో గుణార్ధంబువలన్ = రజోగుణసంబంధ మగునర్ధభాగమువలన, వరుసన్ = క్రమముగా, తోడనే=వెంటనే, వహ్ని...లు - వహ్ని=అగ్ని, ఇంద్ర = ఇంద్రుఁడు, ఉపేంద్ర= విష్ణువు, మృత్యు=మృత్యుదేవత, ప్రజాపతి=చతుర్ముఖుఁడు; దేవతాసమేత = అనునధిదేవ తలతోఁగూడిన, వాక్=వాక్కు, పాణి=హస్తములు, పాద=పాదములు, పాయు= గుదము, ఉపస్థలు=గుహ్యము అను కర్మేంద్రియములు, జన్మించెన్ = పుట్టెను. (ఏయే భూతమువలన నేయే యింద్రియము జనించెనో ఆయాభూతమువలననే దానిదాని యధి దేవత కూడ జనించె నని తెలిసికొనవలయును. ప్రతీంద్రియమునకును తనకృత్యము నాచ రింపఁగలసామర్థ్య మధిదేవతవలననే కలుగును.) తక్కిన...లన్ = తక్కిన = మిగిలి యున్న, రజోగుణ=రజోగుణమయమగు, అర్ధ=అర్ధభాగములయొక్క, సమష్టివలన్ = సముదాయమువలన (ఇట్లు చెప్పుటచే కర్మేంద్రియములు వ్యష్టివలన జనించె నని తెలిసి కొనవలయును.) విశిష్ట, విశ్వకర్తృవిశ్వయోన్యజజయదేవతాకప్రాణాపానవ్యానోదాన సమానంబులు=విశిష్టుఁడు విశ్వకర్త విశ్వయోని అజుఁడు జయుఁడు అనునధిదేవతలుగల (అనఁగా నధిదేవతలతోఁగూడిన) ప్రాణము, అపానము, వ్యానము, ఉదానము, సమానము అనుపంచప్రాణములు (వాయువొకటియేయైనను వృత్తిభేదమువలన నామభేదములకలిగెను. పంచప్రాణవృత్తులు ప్రథమాశ్వాసములో వివరింపఁబడియున్నవి.), ఉద్భవించెన్=పుట్టెను. ఇవ్విధంబునన్=ఈవిధముగా, ఉత్పన్నంబులైన= పుట్టిన, జ్ఞానేంద్రియపంచకంబును=శ్రోత్రాదులగు నైదు జ్ఞానేంద్రియములును, అంతఃకరణచతుష్టయంబును=మనస్సు మొదలగు నాలుగంతఃకరణములును, కర్మేంద్రియపంచకంబును=వాక్కు మొదలగు నైదుకర్మేంద్రియములును (జ్ఞానేంద్రియము లనఁగా తెలుసుకొనునింద్రియములు; కర్మేంద్రియము లనఁగా జ్ఞానశూన్యములై పనులనుమాత్రము చేయునవి); ప్రాణాదిపంచకంబునుగూడి =ప్రాణాదిపంచవాయువులను కలిసి, ఏకోన...బులన్-ఏకోనవింశతి = పందొమ్మిదియైన, అవయవంబులన్=అంగములతో నొప్పుచు (వీనినే తత్త్వము లని చెప్పుదురు.), లింగ శరీరంబు గలిగెన్ = సూక్ష్మశరీరము పుట్టెను. ఈసూక్ష్మదేహంబు ఈసూక్ష్మశరీరము, వృక్షవనములభంగిన్=ఒకవృక్షము అనేకవృక్షములతోఁ గూడిన యరణ్యము వీనివలె, ఒక్కటి వ్యష్టియనియున్=ఒక్కపదార్థము వ్యష్టి యనియు, సర్వంబు=ప్రపంచమం దున్నపదార్థము లన్నియుంనుఁగలిసి (సూక్ష్మశరీరములన్నియు), సమష్టియనియున్=సమష్టి యనియు, చెప్పంబడున్=వ్యవహరింపఁబడును. (ఒకవృక్షమును జూచి "ఇది వృక్షము" అనియును, అనేకవృక్షములను జూచి "ఇది వనము" అనియును ఎట్లు వ్యవహారము కలదో అట్లే ఒక్కపదార్థమునకు వ్యష్టి యనియు ననేకపదార్థములసముదాయమునకు

సమష్టి యనియు వ్యవహారము కలదు. దీని నెటింగి తగినస్థలములంచెల్ల వ్యవహరించు గొనవలయును.) వీనికిన్ = ఈవ్యష్టి సమష్టి సూక్ష్మశరీరములకుఁ గ్రమముగ, వ్యష్టి సమష్టిస్వప్నములు, అవస్థలగున్ = అవస్థలగుచున్నవి. (సూక్ష్మశరీరమునకు స్వప్నావస్థ గల దని యిదివఱకే వివరించియున్నాము.) ఈవ్యష్టిసూక్ష్మాంగస్వప్నంబులయందున్ = ఈవ్యష్టి సూక్ష్మశరీరమునందును వ్యష్టిస్వప్నావస్థయఁదును, ఆప్రాజ్ఞుఁడు (అనఁగా వ్యష్టికారణశరీరము నభిమానించుచున్న జీవుఁడు) అభిమానియై = అభిమానము గలవాఁడై, ప్రాతిభాసికుఁడు = ప్రాతిభాసికుఁ డనియు [ప్రతిభాస మనఁగా ప్రపంచరూపముతోఁ బరిణమించుచున్న చిత్తవృత్తి; అదియున్నప్పుడు (అనఁగా మనస్సు వ్యవహారముచేయు నట్టి జాగ్రత్స్వప్నావస్థలయందు) మాత్ర ముండువాఁడు కావున నాజీవుఁడు ప్రాతిభాసికుఁ డగును. సూక్ష్మశరీరమునందు అంతఃకరణమే ప్రధానావయవము గావున జీవునకు తదనుగుణముగానే పేరు కలిగినది.] స్వప్నకల్పితుండు = (స్వప్న మనఁగా నజ్ఞానము నిద్ర; దానిచే కల్పింపఁబడినవాఁడుకావున) స్వప్నకల్పితుఁ డనియు, తైజసుండు = (తేజోరూప మగునంతఃకరణమున ప్రతిబింబించియుండువాఁడు కావున) తైజసుఁ డనియు, అనన్, ప్రవర్తిల్లున్ =వ్యవహరింపఁబడుచున్నాఁడు; అసమష్టిసూక్ష్మకాయస్వప్నవిశిష్టుఁడనై =పైజెప్పిన సూక్ష్మశరీరములయొక్క సమష్టితోను స్వప్నావస్థల యొక్క సమష్టితోను కూడినవాఁడనై, ఈశ్వరుండైననేను, హిరణ్య గర్భుండు=(హిరణ్య మనఁగా జ్ఞానము, దానిచే ప్రకాశించువాఁడను కావున) హిరణ్యగర్భుండ ననియు, సూత్రాత్మకుండు = (మణులయందు దారమువలె సర్వభూతములయందును వ్యాపించి యున్నవాఁడను కావున) సూత్రాత్మకుండ ననియు, ప్రాణుండు అనన్ =(ప్రాణములకు ప్రేరకుఁడనై యింద్రియాదులచే సర్వకార్యములఁ జేయించుచు స్థూలశరీరమును చలింపఁజేయుచున్నాను గావున) ప్రాణుఁ డనియు, సర్వజీవోపాస్యుండనై =సర్వజీవ = సమస్తజీవులచే, ఉపాస్యుండనై = సేవింపఁబడువాఁడనై, ఉండుదున్ =ఉన్నాను. ఇది= ఈచెప్పినది, సూక్ష్మసృష్టి తెఱఁగు=సూక్ష్మప్రపంచ సృష్టిప్రకారము, ఇంక =ఇఁకమీఁద స్థూలప్రపంచము ప్రకారంబు=స్థూలప్రపంచము సృష్టియైనవిధమును, వినుపించెదన్ = చెప్పెదను, వినుము.

తా. ఇట్లు ప్రేరేపింపఁగానే తమోగుణప్రధాన యగునామాయచే నావరింపఁబడి యున్న బ్రహ్మమునుండి యాకాశము (అనఁగా నాకాశ నామరూపములు) గలిగెను. (అభివ్యక్తము లయ్యెను) ఆయాకాశమునకు శబ్దము గుణము. పిదప నాయాకాశముచే (అనఁగా నాయాకాశనామరూపములచే) నావరింపఁబడిన బ్రహ్మమునుండి స్పర్శగుణము కలవాయువును, దానిచే నావరింపఁబడిన చైతన్యమునుండి రూపగుణము కలయగ్నియు, దానినుండి (అనఁగా దానిచే నావరింపఁబడిన బ్రహ్మమునుండి) స్వగుణముగల జలంబులను, వానినుండి గంధగుణముగల పృథివియు జనించెను. జనించుట యనఁగా నంతకుఁ బూర్వ మప్రకాశములైయున్న నామరూపము లభివ్యక్తము లగుటయె. ఇట్లు జనించిన పైదును భూతములు. ఇవి సూక్ష్మములగుటచే నపంచీకృతభూతము లనియు పంచతన్మాత్ర లనియుఁ జెప్పఁబడుచున్నవి. ఆయవిద్యయందు లేక మాయయందు తమోగుణము

మాత్రమె సృష్టయ్యర్థము ప్రధానమైనను సత్త్వాదిగుణములు మూఁడును కలవు గావున వైఁజెప్పఁబడిన పంచభూతములయందును సత్త్వాదిగుణాంశములు మూఁడును కలవు. అందు పంచభూతములును గలసిన మొత్తమునకు సృష్టి యనియుఁ బూర్వోదాహరణ ప్రకారము తెలిసికొనఁబడియెను. దీనిపలన నీభూతములయందు సత్త్వగుణాంశసమష్టియు రజోగుణాంశసమష్టియు రజోగుణాంశ వ్యష్టియుం రజోగుణాంశసమష్టియుఁ జెప్పఁబడుటకు మఱియు సత్త్వగుణాంశవ్యష్టివలన శ్రోత్రత్వక్చక్షుర్జిహ్వాఘ్రాణంబు లను జ్ఞానేంద్రియములు తమతమ యధిదేవతలగు దిశలు వాయువు సూర్యుఁడు వరుణుఁడు అశ్వినులు అనువారలతోఁ గలసి క్రమముగ (అనఁగా "ఆకాశమునుండి శ్రోత్రము దిశలు" అను వరుసగ) జనించినవి. సత్త్వాంశ సమష్టివలన నంతఃకరణము జనించెను. అది యొక్కటి యయినను మనోబుద్ధి చిత్తాహం కారములను నాలుగు భేదములు కలిగియున్నది. కావునఁ జంద్రుఁడు బృహస్పతి జీవుఁడు రుద్రుఁడు అనువారంతఃకరణమున కధిదేవతలు. ఈయధిదేవతలుకూడ నంతఃకరణముతోఁ గలసి సత్త్వాంశసమష్టివలననే జనించిరి. సంకల్పించునప్పుడు మన స్సనియం, నిశ్చయించు నప్పుడు బుది యనియం, సంశయించునప్పుడు చిత్తమనియుం, నభిమానించునప్పు డహంకార మనియు నొక్క యంతఃకరణమునే వ్యవహరించుచున్నా రని తెలిసికొనుము. ఇఁక రజో గుణాంశవ్యష్టివలన వాక్పాణిపాదపాయూపస్థలను కర్మేంద్రియములును వానిఁకధిదేవత లగు అగ్ని యింద్రుఁడు విష్ణువు మృత్యుదేవత చతుర్ముఖుఁ డనువారలును క్రమముగ జనించిరి. రజోగుణాంశసమష్టివలన ప్రాణవాయువు కలిగెను. అదియుం వృత్తిభేదముల వలన ప్రాణాపానవ్యానోదానసమానములను నైదువిధములైయున్నది. కావున దానికిని వసిష్ఠుఁడు విశ్వకర్మ విశ్వయోని అజుఁడు జయుంఁడు ననువేవు రధిదేవతలు గలరు." ప్రాణమునకు వసిష్ఠుఁడు అను మొదలగునది వారల క్రమము. (ఈయధిదేవతలుకూడ ప్రాణముతో కలసి రజోగుణాంశసమష్టివలననే జనించిరి. ఇట్లు జనించిన జ్ఞానేంద్రియము లైదును కర్మేంద్రియములైదును ప్రాణము లైదును అంతఃకరణములు నాల్గును గలసి పం దొమ్మిదియుం సూక్ష్మశరీరమున కవయవములు. ఈసూక్ష్మశరీరముకూడ వృక్షవనములయట్లు ప్రత్యేకమై వ్యష్టిసూక్ష్మశరీర మనియుం సముదాయరూపమై సమష్టిసూక్ష్మశరీరమనియుఁ జెప్పఁబడును. ఈసూక్ష్మశరీరమునకు స్వప్నమవస్థ. అదియుం సమష్టివ్యష్టిభేదములచే రెండు విధములైయుండును. అందు వ్యష్టిసూక్ష్మస్వప్నముల నభిమానించి ప్రాజ్ఞుఁడు ప్రాతి భాసికుం డనియం, స్వప్నకల్పితుఁ డనియుఁ, తైజసుఁ డనియుఁ బిలువఁబడుచున్నాఁడు. ఈశ్వరుఁడ నగు నేనును సమష్టిసూక్ష్మస్వప్నముల నభిమానించి హిరణ్యగర్భుఁ డనియం ప్రాణుఁ డనియు సూత్రాత్మ యనియుఁ బిలువఁబడుచున్నాను. జీవు లందఱు బ్రహ్మవిష్ణ్వాదిరూపములతో సూక్ష్మశరీరవిశిష్టుఁడ నగు నన్నే యుపాసించుచున్నారు. ఓపార్వతీ, ఇట్లు రాముఁడు సూక్ష్మసృష్టిని వివరించి స్థూలసృష్టినిఁ జెప్ప నిట్లని యుపక్రమించెను.

సూక్ష్మశరీరపంచీకరణచక్రము

అపంచీకృత పంచసూక్ష్మభూతములు		ఆకాశము	వాయువు	అగ్ని	జలము	పృథివి	సత్త్వరజస్తమస్సూక్ష్మ భూతములు
సత్త్వసూక్ష్మ పంచభూతములు	సత్త్వసమష్టిసూక్ష్మ పంచభూతములు.		మనస్సు. చంద్రుఁడు.	బుద్ధి. బృహస్పతి.	చిత్తము. జీవుఁడు.	అహంకారము. రుద్రుఁడు.	అంతఃకరణములు. అధిదేవతలు.
	సత్త్వవ్యష్టిసూక్ష్మ పంచభూతములు	శ్రోత్రము. దిక్కులు.	త్వక్కు. వాయువు.	చక్షువు. అర్కుఁడు.	జిహ్వా. వరుణుఁడు.	ఘ్రాణము. అశ్వినులు.	జ్ఞానేంద్రియములు. అధిదేవతలు.
రజస్సూక్ష్మ పంచభూతములు	రజస్సమష్టిసూక్ష్మ పంచభూతములు	సమానము. జయుఁడు.	వ్యానము. విశ్వయోని.	ఉదానము. అజుఁడు.	ప్రాణము. పిశిష్టుఁడు.	అపానము. విశ్వకర్మ.	పంచప్రాణములు. అధిదేవతలు.
	రజోవ్యష్టిసూక్ష్మ పంచభూతములు	వాక్కు. వహ్ని.	పాణి. ఇంద్రుఁడు.	పాదము. విష్ణువు.	గుహ్యము. బ్రహ్మ.	పాయువు. మృత్యువు.	కర్మేంద్రియములు. అధిదేవతలు.

జీవసూక్ష్మదేహతత్త్వాదులే యీశ్వరసూక్ష్మదేహతత్త్వములు

సీ. తతతమోగుణక భూతములనై దింటిని
గ్రమమున రెండుభాగములు చేసి
తొలుతఁ బంచార్ధాంశములఁ బూని వేర్వేఱఁ
దునియలు నాల్గుగా ననువు పఱిచి
ముఖ్యార్థముల శేషభూతఖండచతుష్ట
యముల నొండొంటి నెయ్యమునఁ గూర్పఁ
బంచీకృతంబులై పటుతరస్థూలంబు
లై యభివ్యక్తంబు లయ్యె నొకట

తే. వాయునందన వినుమింక వానివలన
నఖిలజగములు నానాచరాచరములు
బహువిధాన్నంబులును ఘటపటగృహాది
సకలదృశ్యపదార్థము ల్సంభవించె. 42

టీ. వాయునందన = వాయుపుత్రుఁడా! వినుము, తత...నై దింటిని-తత=విస్తా రములైన, తమోగుణక=మలిన సత్త్వప్రధానమండలి తమోగుణాంశమువలనఁ బుట్టిన, భూతములనై దింటిని = పంచభూతములను (సత్త్వరజోగుణాంశములవలనఁ బుట్టినభూత ములనుండి సూక్ష్మసృష్టి యయ్యె ననిపైన చెప్పఁబడినది.) తమోగుణాంశమువలనఁ బుట్టినభూతమువలన స్థూలసృష్టికలిగినవిధము నిప్పుడు చెప్పుచున్నాఁడు. క్రమమునన్ = వరుసగ, రెండుభాగములుచేసి = ఒక్కొదానిని రెండుగా విభాగించి, తొలుతన్ = మొట్టమొదట, పంచార్ధాంశములన్ = అయిదుభూతములయందు నొక్కొక్కయర్ధ భాగమును, పూని=గ్రహించి, వేర్వేఱన్ = ప్రత్యేకముగా, తునియలు నాల్గుగాన్ = నాలుగుభాగములుగా (అనఁగా: నాకాశభూతమును రెండుగా) విభాగించి యందొక భాగమును అట్లేయంచి రెండవభాగమును నాల్గుగా నొనర్పవలయును. ఇట్లే సర్వభూత ములఁ గావింపవలెను. అనుగ్రహించి = చేసి, ముఖ్యార్థములన్ = అందేనిలుపఁబడియున్న యర్ధభాగములలో, శేషభూ...ములన్-శేష = మిగిలిన (అనఁగా: మన మేభూతమును పంచీకరణము చేయఁదలంచితిమో దానికంటె నితరములగు), భూత=భూతములయొక్క, ఖండచతుష్టయములన్ = నాలుగుభాగములను (అనఁగా: నొక్కొక్కభూతమువందలి యొక్కొక్కయష్టమాంశమును), ఒండొంటిన్ = ఒకదానితో నొకదానిని (అనఁగా: ఆభూతమునందు నిలిచియున్నసగముభాగము తక్కినభూతములయందలి యష్టమాంశ ములు నాలుగు వీని వన్నిఁటిని), నెయ్యమునన్ = చక్కఁగా, కూర్పన్ = చేర్చఁగా

(అనగా: ఆకాశమును రెండుభాగములుచేసి యందొకదాని నట్టేయనుంచి రెండవదానిని దూరఁ నాలుగుభాగములు చేయవలయును. ఇట్లే తక్కిన నాలుగుభూతములను గూడ గావింపవలయును. అప్పుడు ప్రతిభూతమునకును అర్ధాంశమొక్కటియు అష్టమాంశ ములు నాలుగును ఏర్పడును. ఇట్లు చేసినపిదప నొక్కొక్కభూతముగాఁ గైకొని దాని యందలి యష్టమాంశముల నాల్గింటిని తక్కినసాలుగుభూతములయర్ధాంశములతోడను చేర్పవలయునఁ. ఆకాశభూతమునందలి యష్టమాంశముల నాల్గింటిని క్రమముగ వాయ్వగ్ని జల పృథివీ భూతములయర్ధాంశములతోఁ జేర్పవలయును. ఇట్లే వాయుభూతము లోని యష్టమాంశముల నాకాశాగ్నిజలపృథివీభూతముల యర్ధభాగములతోఁ జేర్ప వలయును. ఇట్లే సర్వభూతములను విభాగించిన ప్రతిభూతమునందును తన యర్ధభాగ మొక్కటియు తక్కిన నాలుగుభూతములయొక్కయు నాలుగష్టమాంశములును జేరును. అప్పు డొక్కొక్కటియు పంచభూతాత్మికమగును: ఇదియే పంచీకరణము) పంచీకృతంబులై = పంచీకరణముచేయఁబడినవై, ఒకటక్ = ఒక్కటిగా (లేక ఒకటితో నొకటి కలియుటచేత), పటుతర...లై-పటుతర = మిక్కిలి, స్థూలంబులై = పెద్దవియై (ఇంద్రియగోచరములై అనుట), అభివ్యక్తంబులయ్యెక్ = ప్రకటములయ్యెను; ఇంకక్ =తర్వాత, వానివలనక్ = ఆపంచీకృతమహాభూతములవలన, అఖిలజగములను = సకల విధము లగుప్రపంచములను, నానా...లు-నానా = అనేకభేదములు గల, చర = జంగ మములును (సంచరించునవి), అచరములు = స్థావరములును (సంచరింపనివృక్షాదులు), బహువిధాన్నంబులును = నానావిధము లగు ఆహారపదార్థములును, ఘట...ముల్-ఘట= కుండలు, పట=వస్త్రములు గృహ = ఇండ్లు, ఆది=మొదలగు, సకల = సమస్తములైన, దృశ్య = కనఁబడునట్టి, పదార్థముల్ = వస్తువులును, సంభవించెక్ = పుట్టెను. (స్థూల సృష్టి యయ్యె ననుట.)

తా. ఓ ఆంజనేయా! ఆపంచీకృతభూతములలోని సత్త్వరజోగుణాంశముల వలనఁ గలిగినసూక్ష్మసృష్టిని వివరించితిని కదా! ఇఁక స్థూలసృష్టిని వినుము. ఆపంచ భూతములలోని తమోగుణాంశములఁ బ్రత్యేకముగ రెండుభాగములు చేయవలయును. అందొక్కొక్కభాగము నట్టే యుంచి తక్కినభాగములను బ్రత్యేకముగ నాల్గుగా భాగింపవలయును. ఇట్లు చేసినఁ బ్రతిభూతమునందు నొకయర్ధభాగంబును నాల్గష్టమాం శంబులు నేర్పడును. పిదప ప్రతిభూతమునందును గలయర్ధభాగముల నట్టే యుంచి యష్టమాంశముల నాల్గింటిని క్రమముగ నితరభూతములలోఁ జేర్చుచుండవలయును. ఇట్లు చేసిననాకాశమునందు తనలోని యర్ధభాగంబును, వాయుభూతములోని యష్టమాంశ మొకటియుఁ, తేజోభూతములోని యష్టమాంశ మొకటియుఁ, జలభూతములోని యష్ట

మాంశ మొకటియం, పృథ్వీభూతములోని యష్టమాంశ మొకటియుఁ గలసి నాల్గష్టమాం శంబులును ఉండును. ఇట్లే సర్వభూతములందును దమలోని యర్ధభాగంబులును ఇతర భూతములలోని యష్టమాంశంబులు నాల్గును గలయుచుండును. ఇ ట్లన్నియుఁ గలసియే యున్నను ఎచ్చటెచ్చట దేనిదేనిభాగ మధికమైయుండునో యాయాస్థలమున నా యాయావ్యవహారము (అనఁగాఁ 'ఇదియాకాశము, ఇదిభూమి' అను మొదలగువ్యవహారము) ప్రవర్తించుచున్నది. ఒక్కొకభూతము ఐదేసిభాగములుగాఁ జేయఁబడియుండుటవలన దీనికిఁ బంచీకరణ మని పేరు. ఈపంచీకరణమువలననే (అనఁగాఁ నొకదానియం దొకటి కలయంటచేతనే) సూక్ష్మభూతములు స్థూలములై యింద్రియగోచరములైనవి. ఈస్థూల భూతములవలననే సకలవిధములగు స్థావరజంగమములును సమస్తజంతువులును ఘటాది పదార్థములును మొదలగుదృశ్యము లన్నియుఁ (అనఁగాఁ నింద్రియగోచరములగు పదా ర్థములన్నియుఁ) జనించెను.

ఆత్మ.	స్థూలశరీరపంచీకరణచక్రము.			
ఆకాశము. అంతఃకరణము.	మనస్సు.	బుద్ధి.	చిత్తము.	అహంకారము.
సమానవాయువు	వాయువు. వ్యాన వాయువు.	ఉదాన వాయువు.	ప్రాణవాయువు.	అపాన వాయువు.
శ్రోత్రేంద్రియము.	త్వగింద్రియము.	తేజస్సు. చక్షురింద్రియము	రసనేంద్రియము.	ఘ్రాణేంద్రియము.
శబ్దము.	స్పర్శము.	రూపము.	(జలము) రసము.	గంధము.
వాగింద్రియము.	పాణీంద్రియము	పాదేంద్రియము	ఉపస్థేంద్రియము.	పృథివి. పాయ్వింద్రియము.

జీవస్థూలదేహతత్త్వాధిదేవతలే యీశ్వరస్థూలదేహతత్త్వములు.

బ్రహ్మ ప్రణవ చక్రము

అకారఉకారమకార అర్ధమాత్రా నోన్యమేళనవిభాగములు.	అకారమునందు అకారము	అకారమునందు ఉకారము	అకారమునందు మకారము	అకారమునందు అర్ధమాత్రము
అవిద్యావిద్యానందతురీయపాదా నోన్యమేళనవిభాగములు.	అవిద్యాపాదమున అవిద్యాపాదము	అవిద్యాపాదమున విద్యాపాదము	అవిద్యాపాదమున ఆనందపాదము	అవిద్యాపాదమున తురీయపాదము
స్థూలాదిదేహచతుష్టయానోన్యమేళనవిభాగములు.	స్థూలదేహమున స్థూలదేహము	స్థూలదేహమున సూక్ష్మదేహము	స్థూలదేహమున కారణదేహము	స్థూలదేహమున మహాకారణదేహము
అవస్థాచతుష్టయానోన్యమేళన విభాగములు.	జాగ్రత్తులో జాగ్రత్త	జాగ్రత్తులో స్వప్నము	జాగ్రత్తులో సుషుప్తి	జాగ్రత్తులో తురీయము
జీవచతుష్టయానోన్యమేళన విభాగములు.	విశ్వునిలో విశ్వుడు	విశ్వునిలో తైజసుడు	విశ్వునిలో ప్రాజ్ఞుడు	విశ్వునిలో ప్రత్యగాత్ముడు
ఈశ్వరచతుష్టయానోన్యమేళన విభాగములు.	విరాట్టులో విరాట్టు	విరాట్టులో హిరణ్యగర్భుడు	విరాట్టులో అవ్యాకృతుడు	విరాట్టులో పరమాత్మ
జీవేశ్వరచతుష్టయైక్యచైతన్యచతుష్ట యానోన్యమేళనవిభాగములు.	ఓతలో ఓత	ఓతలో అనుజ్ఞాత	ఓతలో అనుజ్ఞైకరసుడు	ఓతలో అవికల్పుడు

ప్రతిపాదింపబడినది. ఇట్లు బ్రహ్మప్రణవచక్రమందు ప్రతిపాదింపబడిన

(ఇట్లు బ్రహ్మప్రణవచక్రమందు ప్రతిపాదింపబడిన)

అకారఉకారమకారఅర్ధమాత్రా నోన్యమేళనవిభాగములు.	మకారమునందు అకారము	మకారమునందు ఉకారము	మకారమునందు మకారము	మకారమునందు అర్ధమాత్రము
అవిద్యావిద్యానందతురీయపాదా నోన్యమేళనవిభాగములు.	ఆనందపాదమున ఆవిద్యాపాదము	ఆనందపాదమున విద్యాపాదము	ఆనందపాదమున ఆనందపాదము	ఆనందపాదమున తురీయపాదము
స్థూలాదిదేహచతుష్టయానోన్యమేళనవిభాగములు.	కారణదేహమున స్థూలదేహము	కారణదేహమున సూక్ష్మదేహము	కారణదేహమున కారణదేహము	కారణదేహమున మహాకారణదేహము
అవస్థాచతుష్టయానోన్యమేళన విభాగములు.	సుషుప్తిలో జాగ్రత్తు	సుషుప్తిలో స్వప్నము	సుషుప్తిలో సుషుప్తి	సుషుప్తిలో తురీయము
జీవచతుష్టయానోన్యమేళన విభాగములు.	ప్రాజ్ఞునిలో విశ్వుడు	ప్రాజ్ఞునిలో తైజసుడు	ప్రాజ్ఞునిలో ప్రాజ్ఞుడు	ప్రాజ్ఞునిలో కూటస్థుడు
ఈశ్వరచతుష్టయానోన్యమేళన విభాగములు.	అవ్యాకృతునిలో విరాట్టు	అవ్యాకృతునిలో హిరణ్యగర్భుడు	అవ్యాకృతునిలో అవ్యాకృతుడు	అవ్యాకృతునిలో పరమాత్మ
జీవేశ్వరచతుష్టయైక్యమైతన్యచతుష్ట యానోన్యమేళనవిభాగములు.	అనుజ్ఞైకరసునిలో జీత	అనుజ్ఞైకరసునిలో అనుభూత	అనుజ్ఞైకరసునిలో అనుజ్ఞైకరసుడు	అనుజ్ఞైకరసునిలో అవికల్పుడు

బ్రహ్మప్రణవచక్రము

అకార ఉకారమకార అర్ధమాత్రా నోన్యమేళనవిభాగములు.	ఉకారమునందు అకారము	ఉకారమునందు ఉకారము	ఉకారమునందు మకారము	ఉకారమునందు అర్ధమాత్రము
అవిద్యావిద్యానందతురీయపాదా నోన్యమేళనవిభాగములు.	విద్యాపాదమున అవిద్యాపాధము	విద్యాపాదమున విద్యాపాదము	విద్యాపాదమున ఆనందపాదము	విద్యాపాదమున తురీయపాదము
స్థూలాదిదేహచతుష్టయానోన్యమేళనవిభాగములు.	సూక్ష్మదేహమున స్థూలదేహము	సూక్ష్మదేహమున సూక్ష్మదేహము	సూక్ష్మదేహమున కారణదేహము	సూక్ష్మదేహమున మహాకారణదేహము
అవస్థాచతుష్టయానోన్యమేళన విభాగములు.	స్వప్నములో జాగ్రత్తు	స్వప్నములో స్వప్నము	స్వప్నములో సుషుప్తి	స్వప్నములో తురీయము
జీవచతుష్టయానోన్యమేళన విభాగములు.	తైజసునిలో విశ్వుడు	తైజసునిలో తైజసుడు	తైజసునిలో ప్రాజ్ఞుడు	తైజసునిలో ప్రత్యగాత్మ
ఈశ్వరచతుష్టయానోన్యమేళన విభాగములు.	హిరణ్యగర్భునిలో విరాట్టు	హిరణ్యగర్భునిలో హిరణ్యగర్భుడు	హిరణ్యగర్భునిలో అవ్యాకృతుడు	హిరణ్యగర్భునిలో పరమాత్మ
జీవేశ్వర చతుష్టయైక్యచైతన్యచతుష్ట యానోన్యమేళననిభాగములు.	అనుజ్ఞాతలో ఓత	అనుజ్ఞాతలో అనుజ్ఞాత	అనుజ్ఞాతలో అనుజ్ఞైకరసుడు	అనుజ్ఞాతలో అవికల్పుడు

ప్రతిపదార్థతాత్పర్యసహితముగా, జ్ఞానప్రదాయకముగా, ప్రతిపదమునకు ఆధ్యాత్మికార్థములు, బ్రహ్మవిద్యాపరముగా, ప్రతిపదార్థములు, ప్రతిపదార్థతాత్పర్యములు

ఆకారఉకారమకారఅర్థమాత్రా నైక్యస్యమేళనవిభాగములు.	అర్థమాత్రమునందు అకారము	అర్థమాత్రమునందు ఉకారము	అర్థమాత్రమునందు మకారము	అర్థమాత్రమునందు అర్థమాత్రము
అవిద్యావిద్యానందతురీయపాదా నైక్యస్యమేళనవిభాగములు.	తురీయపాదమునన్దు అవిద్యాపాదము	తురీయపాదమున విద్యాపాదము	తురీయపాదమున ఆనందపాదము	తురీయపాదమున తురీయపాదము
స్థూలాదిదేహచతుష్టయానైక్యస్య మేళనవిభాగములు.	మహాకారణ దేహమున స్థూలదేహము	మహాకారణ దేహమున సూక్ష్మశరీరము	మహాకారణ దేహమున కారణశరీరము	మహాకారణ శరీరమున మహాకారణ శరీరము
అవస్థాచతుష్టయానైక్యమేళన విభాగములు.	తురీయమున జాగ్రత్తు	తురీయమున స్వప్నము	తురీయమున సుషుప్తి	తురీయమున తురీయము
జీవచతుష్టయానైక్యమేళన విభాగములు.	కూటస్థునిలో విశ్వుడు	కూటస్థునిలో తైజసుడు	కూటస్థునిలో ప్రాజ్ఞుడు	కూటస్థునిలో కూటస్థుడు
ఈశ్వరచతుష్టయానైక్యమేళన విభాగములు.	పరమాత్మలో విరాట్టు	పరమాత్మలో హిరణ్యగర్భుడు	పరమాత్మలో అవ్యాకృతుడు	పరమాత్మలో పరమాత్మ
జీవేశ్వరచతుష్టయైక్యచైతన్య చతుష్ట యానైక్యమేళనవిభాగములు.	అవికల్పునిలో ఓత	అవికల్పునిలో అనుజ్ఞాత	అవికల్పునిలో అనుజ్ఞైకరసుడు	అవికల్పునిలో అవికల్పుడు

ఇది శివతత్త్వము. శివతత్త్వమును శక్తితత్త్వములను మీఱినదే నిర్గుణపరబ్రహ్మము. అది - నిష్కళము - నిరీహము - నిష్ప్రపంచము - నిర్మలము - నిరంజనము - నిర్వికారము - నిరాలంబము - నిష్కృతము - నిత్యము - బుద్ధము - కేవలము - అఖండము - అప్రమేయము - ఆద్యంతవిహీనము - పరాత్పరము - అపరోక్షము - స్వయంజ్యోతి - సర్వవ్యాపకము - నిరతిశయానందము. ఓమ్.

అద్వితీయపరబ్రహ్మమువలన అవ్యక్తమును, దానివలన మహత్తత్వమును, అందున మహదహంకారమును, దానివలన పంచతన్మాత్రలును, వానివలన పంచభూతములును, వానివలన చతుర్దశభువనములును అది బాగుగఁ దెలియుటకై కలిగినవి. ఈబ్రహ్మాండపంచీకరణచక్రము తెలుపఁబడుచున్నది. స్థూలజగత్సృష్టికిముందు పంచభూతములు ప్రకృత్యవచ్ఛిన్నములై యున్నవి.

పంచతన్మాత్రలు

శబ్దము.	స్పర్శము.	రూపము.	రసము.	గంధము.
సత్వగుణాకాశము.	సత్వగుణవాయువు.	సత్వగుణాగ్ని.	సత్వగుణజలము.	సత్వగుణపృథివి.
రజోగుణాకాశము.	రజోగుణవాయువు.	రజోగుణాగ్ని.	రజోగుణజలము.	రజోగుణపృథివి.
తమోగుణాకాశము.	తమోగుణవాయువు.	తమోగుణాగ్ని.	తమోగుణజలము.	తమోగుణపృథివి.
తమోగుణాకాశార్ధభాగ మంతఃకరణచతుష్టయ గోళకమయినది.	తమోగుణాకాశార్ధభాగ చతుష్కలములలో ప్రథమ శకలము తామసవాయువులోఁ జేరి మనోగోళకమయ్యెను.	తమోగుణాకాశార్ధభాగ చతుష్కలములలో ద్వితీయ శకలము తామసాగ్నియందుఁగలసి బుద్ధిగోళకమయ్యెను.	తమోగుణాకాశార్ధభాగ చతుష్కలములలో 3 శకలము తామసజలమందుఁగలసి చిత్తగోళకమాయెను.	తమోగుణాకాశార్ధభాగ చతుష్కలములలో ర శకలము తామసపృథివిలోఁగలసి అహంకారస్థానమాయెను.
శేషార్ధము ర శకలమునై తమోగుణానిలాగ్నిజల భూతములఁ గలసి మానసాది స్థానము లయినవి.				

ಈ ಪ್ರಶ್ನೆಯಲ್ಲಿ ಒಂದು ಪದ ಅಥವಾ ಒಂದು ಸಾಲಿನಲ್ಲಿ ಉತ್ತರಿಸಬಹುದಾದ ಪ್ರಶ್ನೆಗಳಿವೆ. ಪ್ರತಿ ಪ್ರಶ್ನೆಗೆ ಒಂದು ಅಂಕವಿದೆ.	ಈ ವಿಭಾಗದಲ್ಲಿ ಪ್ರಬಂಧ ಮಾದರಿಯ ಪ್ರಶ್ನೆಗಳಿವೆ. ಪ್ರತಿ ಪ್ರಶ್ನೆಗೆ ೧ ಅಂಕವಿದೆ. ಇದಕ್ಕೆ ಸುಮಾರು ೧೦೦ ಪದಗಳಲ್ಲಿ ಉತ್ತರಿಸಬಹುದು.	ಈ ವಿಭಾಗದಲ್ಲಿ ಪ್ರಬಂಧ ಮಾದರಿಯ ೫ ಪ್ರಶ್ನೆಗಳಿವೆ. ಪ್ರತಿ ಪ್ರಶ್ನೆಗೆ ೨ ಅಂಕವಿದೆ. ಇದಕ್ಕೆ ಸುಮಾರು ೨೦೦ ಪದಗಳಲ್ಲಿ ಉತ್ತರಿಸಬಹುದು.	ಈ ವಿಭಾಗದಲ್ಲಿ ಪ್ರಬಂಧ ಮಾದರಿಯ ೩ ಪ್ರಶ್ನೆಗಳಿವೆ. ಪ್ರತಿ ಪ್ರಶ್ನೆಗೆ ೩ ಅಂಕವಿದೆ. ಇದಕ್ಕೆ ಸುಮಾರು ೩೦೦ ಪದಗಳಲ್ಲಿ ಉತ್ತರಿಸಬಹುದು.
ಈ ವಿಭಾಗದಲ್ಲಿ ಒಟ್ಟು ೨೦ ಪ್ರಶ್ನೆಗಳಿವೆ. ಪ್ರತಿ ಪ್ರಶ್ನೆಗೆ ೧ ಅಂಕವಿದೆ. ಇದಕ್ಕೆ ಸುಮಾರು ೨೦ ಪದಗಳಲ್ಲಿ ಉತ್ತರಿಸಬಹುದು.	ಈ ವಿಭಾಗದಲ್ಲಿ ಒಟ್ಟು ೫ ಪ್ರಶ್ನೆಗಳಿವೆ. ಪ್ರತಿ ಪ್ರಶ್ನೆಗೆ ೪ ಅಂಕವಿದೆ. ಇದಕ್ಕೆ ಸುಮಾರು ೧೫೦ ಪದಗಳಲ್ಲಿ ಉತ್ತರಿಸಬಹುದು.	ಈ ವಿಭಾಗದಲ್ಲಿ ಒಟ್ಟು ೫ ಪ್ರಶ್ನೆಗಳಿವೆ. ಪ್ರತಿ ಪ್ರಶ್ನೆಗೆ ೫ ಅಂಕವಿದೆ. ಇದಕ್ಕೆ ಸುಮಾರು ೨೫೦ ಪದಗಳಲ್ಲಿ ಉತ್ತರಿಸಬಹುದು.	ಈ ವಿಭಾಗದಲ್ಲಿ ಒಟ್ಟು ೩ ಪ್ರಶ್ನೆಗಳಿವೆ. ಪ್ರತಿ ಪ್ರಶ್ನೆಗೆ ೬ ಅಂಕವಿದೆ. ಇದಕ್ಕೆ ಸುಮಾರು ೪೦೦ ಪದಗಳಲ್ಲಿ ಉತ್ತರಿಸಬಹುದು.
ಈ ವಿಭಾಗದಲ್ಲಿ ಒಟ್ಟು ೧೦ ಪ್ರಶ್ನೆಗಳಿವೆ. ಪ್ರತಿ ಪ್ರಶ್ನೆಗೆ ೧ ಅಂಕವಿದೆ. ಇದಕ್ಕೆ ಸುಮಾರು ೨೦ ಪದಗಳಲ್ಲಿ ಉತ್ತರಿಸಬಹುದು.	ಈ ವಿಭಾಗದಲ್ಲಿ ಒಟ್ಟು ೫ ಪ್ರಶ್ನೆಗಳಿವೆ. ಪ್ರತಿ ಪ್ರಶ್ನೆಗೆ ೪ ಅಂಕವಿದೆ. ಇದಕ್ಕೆ ಸುಮಾರು ೧೫೦ ಪದಗಳಲ್ಲಿ ಉತ್ತರಿಸಬಹುದು.	ಈ ವಿಭಾಗದಲ್ಲಿ ಒಟ್ಟು ೫ ಪ್ರಶ್ನೆಗಳಿವೆ. ಪ್ರತಿ ಪ್ರಶ್ನೆಗೆ ೫ ಅಂಕವಿದೆ. ಇದಕ್ಕೆ ಸುಮಾರು ೨೫೦ ಪದಗಳಲ್ಲಿ ಉತ್ತರಿಸಬಹುದು.	ಈ ವಿಭಾಗದಲ್ಲಿ ಒಟ್ಟು ೩ ಪ್ರಶ್ನೆಗಳಿವೆ. ಪ್ರತಿ ಪ್ರಶ್ನೆಗೆ ೬ ಅಂಕವಿದೆ. ಇದಕ್ಕೆ ಸುಮಾರು ೪೦೦ ಪದಗಳಲ್ಲಿ ಉತ್ತರಿಸಬಹುದು.
ಈ ವಿಭಾಗದಲ್ಲಿ ಒಟ್ಟು ೧೦ ಪ್ರಶ್ನೆಗಳಿವೆ. ಪ್ರತಿ ಪ್ರಶ್ನೆಗೆ ೧ ಅಂಕವಿದೆ. ಇದಕ್ಕೆ ಸುಮಾರು ೨೦ ಪದಗಳಲ್ಲಿ ಉತ್ತರಿಸಬಹುದು.	ಈ ವಿಭಾಗದಲ್ಲಿ ಒಟ್ಟು ೫ ಪ್ರಶ್ನೆಗಳಿವೆ. ಪ್ರತಿ ಪ್ರಶ್ನೆಗೆ ೪ ಅಂಕವಿದೆ. ಇದಕ್ಕೆ ಸುಮಾರು ೧೫೦ ಪದಗಳಲ್ಲಿ ಉತ್ತರಿಸಬಹುದು.	ಈ ವಿಭಾಗದಲ್ಲಿ ಒಟ್ಟು ೫ ಪ್ರಶ್ನೆಗಳಿವೆ. ಪ್ರತಿ ಪ್ರಶ್ನೆಗೆ ೫ ಅಂಕವಿದೆ. ಇದಕ್ಕೆ ಸುಮಾರು ೨೫೦ ಪದಗಳಲ್ಲಿ ಉತ್ತರಿಸಬಹುದು.	ಈ ವಿಭಾಗದಲ್ಲಿ ಒಟ್ಟು ೩ ಪ್ರಶ್ನೆಗಳಿವೆ. ಪ್ರತಿ ಪ್ರಶ್ನೆಗೆ ೬ ಅಂಕವಿದೆ. ಇದಕ್ಕೆ ಸುಮಾರು ೪೦೦ ಪದಗಳಲ್ಲಿ ಉತ್ತರಿಸಬಹುದು.

సత్వగుణాకాశము.	సత్వగుణవాయువు	సత్వగుణాగ్ని.	సత్వగుణజలము	సత్వగుణపృథివి.
రజోగుణాకాశము.	రజోగుణవాయువు.	రజోగుణాగ్ని.	రజోగుణజలము.	రజోగుణపృథివి
సత్వగుణాకాశాదిపంచభూతార్ధ సమష్ట్యంశ మేకీభవించి ప్రత్యగాత్మాధిదేవతతోఁగూడి తమోగుణాకాశాది పంచభూతార్ధసమష్ట్యంశముచేఁగల్గినఆంతఃకరణగోళకమందుండిజీవుఁడను పేరుచేత సర్వేంద్రియప్రాణ భృత్వము నొసర్చుచున్నాఁడు.	సత్వగుణాకాశార్ధభాగ సమష్ట్యంశములో ఁ శకలము వలనఁ గల్గినమనస్సు చంద్రాధిదేవతతోఁజేరి తామసగుణాకాశార్ధభాగ చతుశ్శకలములలో ఁ శకలము తామసవాయువులోఁజేరి కల్గినమనోగోళమందు నిల్చి సంకల్పించుచున్నది.	సత్వ.. ములో ఁశకలము త...లోఁగలసి కలిగిన బుద్ధి బృహస్పత్యధిదేవతతోఁ జేరి తామసగుణాకాశార్ధ భాగములో ఁ శకలము తామసాగ్నియందుఁగలసి కలిగినబుద్ధిగోళకమందునిల్చి మనస్సందలిసంకల్పము దృఢపఱుచుచున్నది.	సత్వ . ములోమూఁడవ శకలము సత్వగుణజలములోఁ జేరికలిగినచిత్తము క్షేత్రజ్ఞాధిదేవతతోఁగూడి తామసగుణాకాశార్ధభాగ చతుష్కములో మూఁడవశకలము తామసజలమందుఁ జేరి కలిగిన చిత్తగోళమందు నిల్చి ఆలోచనచేయుచున్నది.	సత్వ.. ములో ర శకలము సత్వగుణపృథివిలోఁ గలసి కలిగినఅహంకారము రుద్రాధిదేవతతోఁజేరి తమోగుణార్ధభాగరశకలములలోర శకలము తామసగుణపృథివిలోఁజేరిపుట్టిన యహంకారగోళమందునిల్చిఅంతఃకరణక్రియాత్మక కార్యములను జేయుచున్నది.
రజోగుణానిలార్ధభాగసమష్ట్యంశములోఁభాగమురజోగుణాకాశమునఁ జేరికల్గిన సమానము జయాధిదేవతతోఁ జేరి తమోగుణానిలార్ధచతుర్భాగములలో నొకభాగము తమోగుణాకాశమున చేరికల్గిన సమానవాయుస్థానమందునిల్చి జఠరాగ్ని వెలిగించి భక్షితాన్నరస మెల్ల నాడులకు భాగించును.	రజోగుణానిలార్ధభాగ సమష్ట్యంశమువలనఁ గలిగిన వ్యానవాయువు విశ్వయోన్యధిదేవతతోఁ గూడిభక్షితాన్నరసమును శరీరమునం దంతట వ్యాపింపఁ జేయుచుండును.	రజో... లో ఁమము రజోగుణాగ్నిలోఁ జేరి కలిగినయుదాన మజాధిదేవతతోఁ జేరి తమోగుణానిలార్ధ చతు...ల లో ఁ భాగము తామసాగ్నిలోఁ జేరిఉదానగోళమందునిల్చి జిహ్వాద్యష్టస్థానములందు శబ్దరూపముగఁ బలికించుచు సుషుప్తియందు సర్వేంద్రియములను అవిద్యయందుఁ జేర్చి ప్రబోధవేళ వానివాని కెలవులనిల్పి నీరుద్రావుచుండును.	రజో...ములో మూఁడవశకలము రజోగుణజలములోఁ గలసి కలిగిన ప్రాణము విశిష్టాధిదేవతతోఁ గూడి తమోగుణానిలార్ధ భాగచతుష్కములో 3 శకలము తమోజలమునఁ జేరి కలిగిన ప్రాణగోళమందు నిల్చి ఉచ్ఛ్వాసముచేత వెలుపలికి వచ్చుచుండును	రజో...ములో ర శకలము రజోగుణ పృథివి యందుగలసి కలిగిన అపానుండు విశ్వకర్మయనుఅధిష్ఠాన దేవతతోఁగూడితమోగుణార్ధభాగర శకలములో ర శకలము తామసపృథివియందుఁ గలసికలిగినఅపానగోళమన్దు నిల్చి నిశ్వాసముచేత ప్రాణంబు బాహ్యమునకు నిర్గమింపఁ జేసినహంసను లోపలికి ప్రవేశింపఁ జేయుచును.

సత్వ...లో రెండవశకలము సత్వగుణాకాశమునఁ జేరి కల్గిన శ్రోత్రేంద్రియము. దిగధిదేవతతోఁగూడి తామసాని ర్ధభాగము లో ఁ భాగము తామసాకాశమందుఁ జేరి కల్గిన శ్రోత్రగోళమందునిల్చి శబ్దమును గ్రహించునది యగుచున్నది.	సత్వగుణా నలార్ధభాగము లో నొకశకలముసత్వగుణ వాయువునందుఁ జేరి కలిగిన త్వగింద్రియము వాయ్వధిదేవత తోఁగూడి తామసాగ్న్యర్ధ భాగములోఁ దామసవా యువులోఁ జేరికలిగిన త్వగింద్రియగోళకమందు నిల్చి శీతోష్ణాదిస్పర్శములను గ్రహించుచున్నది.	సత్వగుణానలార్ధభాగవ్యష్టిచేతఁ బుట్టినచక్షుస్సూర్యాధిదేవతతోఁగూడి తమోగుణాగ్న్యర్ధ భాగమువలనఁ గలిగిన చక్షుర్గోళమందునిల్చి రూపగ్రాహియగుచున్నది.	సత్వగుణానలార్ధ భాగ తృతీయ శకలము సత్వగుణ జలమందుఁగలసి కలిగినరసనేంద్రియము వరుణాధిదేవతతోఁగూడితామసానలార్ధభాగములో 3 శకలము తామసజలమందుఁ జేరి కలిగినరసనగోళమందునిల్చి షడ్విధ రసగ్రాహి యగుచున్నది.	సత్వగుణానలార్ధ భాగ ర శకలము సత్వగుణపృథివిలోఁ గలసి కలిగిన ఘ్రాణేంద్రియము అశ్వినీదేవతతోఁగూడి తామసానలార్ధభాగములో ర శకలము తామసపృథివియందుఁ గలసి కలిగిన ఘ్రాణగోళమందునిల్చి గంధగ్రాహి యగుచున్నది.
సత్వగుణాకాశమునఁ బుట్టినది శబ్దము.	సత్వగుణ వాయువునందుఁ గలిగినది స్పర్శము.	సత్వగుణాగ్నియందుఁ గలిగినదిరూపము.	సత్వగుణజలమందుఁ గలిగినది రసము.	సత్వగుణపృథివిపలఁ గలిగినది గంధతన్మాత్రము.
రజోగుణపృథివ్యర్ధభాగములోఁ భాగము రజోగుణాకాశమందుఁ గలిసి కల్గినవాగింద్రియము వహ్నినామకాధిదేవతతోఁగూడి తమోగుణపృథివ్యర్ధభాగములో ఁ శకలము తామసాకాశమును జేరికల్గినవాగ్గోళమందు నిల్చి శబ్దించుచున్నది.	రజో...లో ఁ శకలము రజోగుణానిలమందుఁ జేరికలిగిన పాణీంద్రియమింద్రాధిదేవతతోఁగూడి తమోగుణపృథివ్యర్ధభాగములో ఁ శకలము తామసవాయువునందుఁ జేరికలిగిన పాణిగోళకమందునిల్చి దానప్రతిగ్రహములఁ జేయుచున్నది.	రజో...లో రెండవశకలము రజోగుణానలమందుఁ జేరి కలిగినపాదేంద్రియము విష్ణ్వధిదేవతతోఁగూడితమోగుణపృథివ్యర్ధభాగములో 3 శకలము తామసాగ్నియందుఁ గలసి కలిగిన పాదగోళమునునిల్చి గమనక్రియను గణింపుచున్నది.	రజో...లో ర రజోగుణజలమందు గలసి కలిగినగుహ్యేంద్రియము బ్రహ్మాధిదేవతతోఁగూడి తమోగుణపృథివ్యర్ధభాగములో ర శకలము తామసజలమందుఁగలసి కలిగినగుహ్యగోళమందునిల్చి సురతానందము నొందుచున్నది.	రజోగుణభూమ్యర్ధ భాగమువలనఁ గలిగినపాయురింద్రియము మృత్యువు నధిదేవతతోఁగూడి తామసగుణభూమ్యర్ధభాగమువలనఁ బుట్టిన పాయుగోళమందు నిల్చి మలవిసర్జనము చేయుచున్నది.

ఈశ్వరశరీరవివేచనము

అవ. అట్లు స్థూలసృష్టిని సామాన్యముగఁ జెప్పి దానిని వివరించుచు నం దభి మానము గలజీవేశ్వరులనామముల నెఱిఁగించుచున్నాఁడుఁ—

వ. ఇట్లు గగనార్థంబున వాయుతేజోజలభూభాగంబుఁ, ననిలార్థంబున నాకాశానలసలిలేలాంశంబులఁ, బావకార్థంబున నభస్సమీరతోయ ధరణిఖండంబుఁ, నీరార్థంబున వియన్మరుత్కృశానుధాత్రీశకలంబుల, ధరార్థంబున వ్యోమపవనాగ్న్యబకంబులతునియల జీవాదృష్ట సహాయంబునం గూర్చిన క్రమంబుచేత శబ్దగుణకంబైనయాకాశంబు శబ్దస్పర్శగుణకంబైన పవమానంబు శబ్దస్పర్శరూపగుణకంబైన దహ నంబు శబ్దస్పర్శరూపరసగుణకంబైనయంబువులు శబ్దస్పర్శరూపరస గంధసమేతంబైన ధరణియుఁ బంచీకృతంబులై మహాస్థూలంబులై యభివ్యక్తంబులయ్యెనిమ్మహాభూతంబులవలన నతలవితలసుతలరసా తలతలాతలమహాతలపాతాళభూలోకభువర్లోకస్వర్లోక జనలోక తపో లోకసత్యలోకంబు లనుచతుర్దశ భువనంబులుఁ దత్తల్లోకోచితజరా యుజాండజస్వేదజోద్భిజ్జరూపచతుర్విధభూతగ్రామంబులుఁ దత్తత్ప్రా ణితోయాగ్న్యన్న పానాదికంబులు ఘటపటాది సర్వపదార్థంబులు సంభ వించె నింతవట్టునుం గూడి స్థూలప్రపంచం బగు. దీనికి వ్యష్టిసము ష్ట్యాత్మకం బైనజాగరం బనస్థ యగు; నం దొక్కొక్కవ్యష్టి స్థూల శరీరజాగరంబులయందాలింగదేహోపాధికుండైన తైజసుండభిమా నంబు చేసి చిదాభాసుం డన వ్యావహారికుం డన విశ్వుం డననొప్పు. హిరణ్యగర్భుండ నయిననేను సమష్టిస్థూల గ్రహాగ్రద్విశిష్టుండ నయి వైరాజసుం డన వైశ్వానరుం డన విరాట్పురుషుం డన సకల జగదాధ్యుండ నయి ప్రకాశించుచుండుదు మటేయును, 43

టీ. ఇట్లు = ఈవిధముగా, గగనార్థంబునన్ = ఆకాశమునందు నిలువఁబడి యున్న యర్ధభాగమున, వాయం తేజో జల భూభాగంబులన్ = వాయ్వగ్నిజల పృథివీభాగంబులను, అనిలార్థంబునన్ = వాయువునందు నిలిచియున్న యర్ధభాగము నందు, ఆకాశానలసలిలేలాంశంబులన్ = ఆకాశాగ్ని జల భూముల యష్టమాం శంబులను, పావకార్థంబునన్ = అగ్నిభూతమునందు నిలిచియున్న యర్ధభాగము

నందు, నభ...బులక్-నభః = ఆకాశముయొక్కయు, సమీర = వాయువుయొక్కయు, తోయ=ఉదకముయొక్కయు, ధరణి=భూమియొక్కయు, ఖండంబులక్ = అష్టమాంశములను, నీరార్ధంబునక్ =జలమునందు నిలిచియున్న యర్ధభాగమునందు, కృశా..లక్-కృశానుఁ=అగ్నియొక్కయు, ధాత్రీ = భూమియొక్కయు, కళలంబులక్ =అష్టమాంశములను, ధరార్ధంబునక్ =భూమియందు నిలిచియున్న యర్ధభాగమునందు, వ్యోమ...బులక్-వ్యోమ=ఆకాశముయొక్కయు, పవన=వాయువుయొక్కయు, అగ్ని=అగ్నియొక్కయు, ఉదకంబుల=జలములయొక్కయు, తునియలక్ =అష్టాంశములను, జీవ...నక్-జీవ=జీవుల యొక్క, అదృష్ట = పూర్వకల్పాంతమునఁ జేయఁబడి ప్రస్తుతకల్పమున ననుభవమునకు రాను న్న కర్మలయొక్క, సహాయంబునక్ =సహాయముచేత, కూర్చినక్రమంబుచేతక్ =కూర్చిన వరుసచే, శబ్దగుణకంబైన=శబ్దగుణముగల, ఆకాశంబును=ఆకాశము, శబ్దస్పర్శగుణకంబైన= శబ్దస్పర్శగుణములుగల, పవమానంబును=వాయువు, శబ్దస్పర్శరూపగుణకంబైన=శబ్దస్పర్శ రూపగుణములుగల, దహనంబును = అగ్నియు, శబ్దస్పర్శరూపరసగుణకంబైన = శబ్దస్పర్శ రూపరసగుణములుగల, అంబువులును=జలమును, శబ్దస్పర్శరూపరసగంధస మేతంబైన=శబ్ద స్పర్శరూపరసగంధములతోఁగూడిన, ధరణియుక్ =భూమియును, పంచీకృతంబులై = పంచీకరణముచేయఁబడి, మహాస్థూలంబులై=మిగుల పెద్దవియై, అభివ్యక్తంబులయ్యెక్ = ఇంద్రియములకు గోచరములయ్యెను, ఇమ్మహాభూతంబులవలనక్ = ఈపంచీకృతభూత ములవలన, అతల, వితల, సుతల, రసాతల, తలాతల, మహాతల, పాతాళ, భూలోక, భువర్లోక, స్వర్లోక, మహర్లోక, జనలోక, తపోలోక, సత్యలోకంబులు, అను చతుర్దశ భువనంబులును=ఈను పదునాలుగు లోకములును (ఇందు పాతాళమువఱకుఁ గల లోకము లేడును అధోలోకము లనియు, తక్కినవి యూర్ధ్వలోకము లనియు చెప్పఁబడును). తత్త...లుక్-తత్తల్లోకోచిత=ఆయాలోకములకు తగిన, జరాయుజ=మావివలనఁ బుట్టు నట్టియు, (మనుష్యాదులు జరాయుజములు.) అండజ = గ్రుడ్డువలనఁ బుట్టునట్టియు, స్వేదజ=చెమ్మటవలనఁబుట్టునట్టియు (పేను మొదలగునవి), ఉద్భిజ్జరూప = భూమిని పెల్ల గించుకొని పుట్టునట్టి స్వభావములుగల, చతుర్విధ = నాలుగువిధములైన, భూతగ్రామం బులక్ =జంతుసమూహములఁను, తత్త...లును-తత్తత్ప్రాణిదేహయోగ్య=ఆయాజంతువులకు తగిన, అన్నపానాదికంబులును=ఆహారము ఉదకము మొదలగునవియు, ఘటపటాది సర్వ పదార్థంబులును = ఘటములు పటములు మొదలగు సకలవిధములగు వస్తువులును, సంభ వించెక్ =పుట్టెను. ఇంతవట్టునుండూడి=ఇదియంతయుఁ గలసి, స్థూలప్రపంచంబగుక్ = స్థూలప్రపంచమని చెప్పఁబడును దీనికిక్ =ఈస్థూలప్రపంచమునకు, వ్యష్టిసమష్ట్యాత్మకం బైన=వ్యష్టిసమష్టిభేదములుగల, జాగరంబు=జాగ్రత, అవస్థయగుక్ =అవస్థయై యున్నది.

అందుక్ = ఆవ్యష్టిసమష్టులలో, ఒక్కొక్కవ్యష్టి స్థూలశరీరజాగరంబులయందుక్ = ఒక్కొక్కస్థూలశరీరమునందును దానికి సంబంధించిన వ్యష్టి జాగ్రదవస్థయందును, ఆ లింగదేహోపాధికుండైన = ఆసూక్ష్మశరీర ముపాధిగాఁగల, తైజసుం డభిమానంబు చేసి= తైజసుఁడను జీవుఁ డభిమానించి, చిదాభాసుండనక్ = చిత్తుయొక్క (అనఁగాఁ పర బ్రహ్మముయొక్క) లక్షణములు లేకున్నను చిద్రూపముతోఁ దోఁచువాఁడు గాన, చిదాభాసుఁడనియుం, (ఆభాస మనఁగాఁ లేనిది యున్నట్లుదోఁచుట) వ్యావహారికుం డనక్ = సకల వ్యవహారములను నిర్వహించును గావున వ్యావహారికుఁడనియుం, విశ్వుం డనక్ =(తనశరీరమునందేకాక సకల ప్రపంచమునందుకూడ "మమ" యను నభిమానము కలిగియుండువాఁడు గావున) విశ్వుఁడనియు, ఒప్పుక్ = ప్రకాశించును. హిరణ్యగర్భుఁడ నైన నేను=సమష్టిసూక్ష్మశరీరముననుండి హిరణ్యగర్భుఁడను పేరుగల నేను, సమష్టిస్థూల విగ్రహ జాగ్ర ద్విశిష్టుండనై=సమష్టిస్థూల శరీరమునందును సమష్టిజాగ్రదవస్థయందును అభిమానము కలిగినవాఁడనై, వైరాజుండనక్ = విశేషముగఁ బ్రకాశించుచున్నాను గావున వైరాజసుండ ననియు, వైశ్వానరుండనక్ = సకలజీవుల నభిమానించుచున్నాను గావున వైశ్వానరుండననియు, (విశ్వేచతే నరాశ్చ విశ్వానరాః, విశ్వానరాణాం అయం వైశ్వానరః) విరాట్పురుషుం డనక్ = బహు విధములఁ దోఁచుచున్నాను గావున విరా ట్పురుషుఁడ ననియు, (వివిధంరాజత ఇతి విరాట్, విరాట్చాసౌపురుషశ్చ) సకల జగదారాధ్యుండనై=సకలప్రపంచముచేతను పూజింపఁబడుచున్నవాఁడనై, ప్రకాశించు చుండుదుక్, మఱియుంను.

తా. వైఁ జెప్పినవిధముగా నాకాశమునందలి యర్ధభాగమున వాయుతేజోజల భూముల యష్టమాంశంబులును వాయుఁవర్ధంబున నాకాశతేజోజల భూముల యష్ట మాంశంబులును, నిట్లు ప్రతిభూతమునందును 'ఒక్క యర్ధభాగము· తనదియుం రెండవ యర్ధభాకమునకుఁ దక్కిన నాల్గుభూతములలోని యష్టమాంశంబులును గలియఁగాఁ బంచీకరణమయ్యెను. దీనికిని జీవుల కర్మలు ఫలోన్ముఖము లగుటయే కారణము. దీనివల ననే భూతములు (అనఁగాఁ శబ్దగుణముగల యాకాశము, శబ్దస్పర్శగుణములుగల వాయుఁవు, శబ్దస్పర్శరూపగుణములుగల యగ్ని, శబ్దస్పర్శరూపరస గుణములుగల జలము, శబ్దస్పర్శరూపరసగఁధములుగల పృథ్వియును) దృశ్యంబు లయ్యెను. మహాభూతము లయ్యెను. ఈమహాభూతములవలననే అతల, వితల, సుతల, రసాతల, తలాతల, మహాతల, పాతాళములను సధోలోకములును భూలోక, భువర్లోక, స్వర్లోక, మహర్లోక, జనలోక, తపోలోక, సత్యలోకము లనునూర్ధ్వలోకములును ఆయాలోకములయందలి చతుర్విధజంతుజాలంబులును వానికిఁ దగిన యాహారంబులును ఘటపటాదిపదార్థంబులును కలిగినవి. ఇదియంతయుఁ స్థూలప్రపంచము. దీనికిని సమష్టి వ్యష్టిభేదములు కలవు.

ఒక్కని శరీరము వ్యష్టి; ప్రపంచమంతయుం సమష్టి. దీనికి జాగ్రతయే యవస్థ. అదియుం సమష్టి వ్యష్టి భేదములు కలదియే. అందు సమష్టిస్థూల జాగ్రదవస్థలతోఁగూడిన నేను (ఈశ్వరుఁడు) వైరాజసుఁడనియుం వైశ్వానరుఁడనియు విరాట్పురుషుఁడనియుఁ బిలువఁ బడుచున్నాను. వ్యష్టిస్థూలజాగ్రతల నభిమానించి జీవుఁడును చిదాభాసుఁడనియుం వ్యావహారికుఁడనియు విశ్వుఁడనియుఁ బిలువఁబడుచు నన్నుఁ దనకంటె వేఱుగా భావించుచు నుపాసన చేయుచున్నాఁడు.

అవ. ఉపాసనార్థమై సమష్టిస్థూలప్రపంచాభిమాని యగు విరాట్పురుషుని యాకారమును జెప్పుచున్నాఁడు:—

చ. ధరణిపదంబులుఁ దివి తతం బగుమస్తక మంతరిక్షముఁ
సురుచిరనాభి చండకరసోములు లోచనము ల్దిశల్ శ్రుతుల్
వరదహనుండు నెమ్మొగము వాయువు ప్రాణములు న్మహావిరా
ట్పురుషుఁడనైన నాకుఁ గపిపుంగవ విశ్వశరీరి నౌటచేన. 44

టీ. కపిపుంగవ = వానరశ్రేష్ఠా! విశ్వశరీరినౌటచేఁ = ప్రపంచమే శరీరముగాఁ గలవాఁడనగుటచేత, మహావిరాట్పురుషుఁడుఁ = విరాట్పురుషుఁడను పేరుతో వ్యవహరింపఁబడుచున్న వాఁడను, ఐననాకుఁ = ఐనట్టినాకు, ధరణిపదంబులుఁ = భూమిపాదములును, దివి = ఆకాశము (లేక సత్యలోకము; దీనినే ద్యులోక మనికూడ నందురు.) తతంబు=విశాలము, అగుమస్తకము = అగునట్టిశిరస్సు, సురుచిరనాభి=ప్రకాశమైననాభిస్థానము, అంతరిక్షముఁ = ఆకాశము, (పంచభూతములలో నొకటి) లోచనములు = నేత్రములు, చండకరసోములు=సూర్యచంద్రులు, దిశల్ =దిక్కులు, శ్రుతుల్ = చెవులు, నెమ్మొగము=నోరు, వరదహనుండు = శ్రేష్ఠమైన యగ్నివహోత్రుఁడు, వాయువు=వాయుదేవుఁడు, ప్రాణములుఁ =పంచప్రాణములు.

తా. ఓవానరశ్రేష్ఠా! విరాట్పురుషుఁడ నైననేను ప్రపంచరూపుఁడ నగుటచే నాకు భూమిపాదంబులు, ద్యులోకము శిరస్సు, అంతరిక్షము (అనఁగాఁ భూమికిని ద్యులోకమునకును నడుమనుండు భాగము) నాభిప్రదేశము, చంద్రసూర్యులు నేత్రములు, దిక్కులు శ్రోత్రములు, అగ్ని ముఖము (లేక నోరు), వాయుదేవుఁడు పంచప్రాణములు. [ఈ మహాభూతములవలన జ్ఞానకర్మేంద్రియములును ప్రాణములు నంతఃకరణంబులును జనించినవి. ఇచ్చట సూక్ష్మభూతములవలన జనించిన కర్మేంద్రియాదులు అశక్తిగల (అనఁగాఁ మాటలాడుట మొదలగు శక్తులుగల) సూక్ష్మపదార్థము లనియుం స్థూలభూతములవలన జనించిన యింద్రియాదులు ఆసూక్ష్మపదార్థముల కాశ్రయములగు నేత్ర శ్రోత్రాదిగోళకము లనియుం జెఱుంగునది.]

సుగంధివృత్తము:—

ధారుణీసురుల్ముఖంబు ధాత్రిపు ల్భుజంబు లో
సూరి వైశ్యు లూరువు ల్సుశూద్రు లంఘ్రిలున్నహా

భూరుహౌషధిలతాళి భూరిరోమము ల్వీరా
ట్వీరుషండ నైననాకు బోధశుద్ధమానసా ! 45

టీ. బోధశుద్ధమానసా-బోధ = జ్ఞానముచేత, శుద్ధ=పవిత్రమైన, మానస=మనస్సు గలవాఁడా, ఓసూరి=ఓ విద్వాంసుఁడా ! విరాట్వీరుషండనైనాకున్ = విరాట్పురుషుఁడనైయున్న నాకు, ధారుణీసురులు=బ్రాహ్మణులు, ముఖంబు=ముఖము, ధాత్రిపుల్ = క్షత్రియులు, భుజంబులు=బాహువులు. వైశ్యుల్, ఊరువుల్=తొడలు, సుద్రులు= శ్రేష్ఠులగు శూద్రజాతివారు, అంఘ్రులు = పాదములు, మహా...ళి-మహాభూరుహ = గొప్పవృక్షములు, ఓషధి = మూలికలు, లతా=తీఁగెలు, ఆళి = పీనిసమూహము, భూరి రోమముల్ = అధికములగు వెండ్రుకలు.

తా. నిర్మలజ్ఞానము గల యో విద్వాంసుఁడా ! విరాట్పురుషుఁడ నైన నాకు ముఖము బ్రాహ్మణులు, బాహువులు క్షత్రియులు, ఊరువులు వైశ్యులు, పాదములు శూద్రులు, వృక్షములు ఓషధులును తీవియలును రోమములు.

వనమయూరము.——

శైలములు శల్యములు సన్నదులు నాడీ
జాలములు వార్ధులు పిచండము త్రిసంధ్యా
కాలములు చేలములు కాలజలదాళి
ల్వ్యాలములు విశ్వతనువర్తి నగునాకున్. 46

టీ. విశ్వతనువర్తినగునాకున్ =ప్రపంచరూప మగు శరీరమునందున్న (లేక సర్వ శరీరములయందున్న) నాకు, శైలములు=పర్వతములు, శల్యములు=ఎముకలు, సన్నదులు= శ్రేష్ఠములగు నదులు, నాడీజాలములు=నరములు, వార్ధులు = సముద్రములు, పిచండము= గర్భము, త్రిసంధ్యాకాలములు = ప్రాతర్మధ్యాహ్నసాయంకాలములు, చేలములు = వస్త్రములు, కాలజలదాళులు = నల్లనిమేఘములు, వ్యాలములు = శిరోజములు.

తా. మఱియుం నేను ప్రపంచరూపుఁడ నగుటచే పర్వతములు నాను ఎముకలు, నదులు నాడులు, (నరములు) సముద్రములు కుక్షి, ప్రాతర్మధ్యాహ్నసంధ్యాకాలములు వస్త్రములు, మేఘసమూహములు కేశములు, (వృక్షములు మొదలగునవి రోమము లని ఇదివఱకుఁ జెప్పఁబడియున్నవి. ఇప్పుడు మేఘములు కేశము లని చెప్పఁబడియున్నవి. మొదట చెప్పినది శరీరమునందలి రోమములనుగూర్చి యనియుఁ, నిప్పుడు చెప్పినది శిరోజములనుగూర్చి యనియుఁ దెలిసికొనునది.)

శా. ఆధారం బిల యై జలంబు మణిపూరాంభోజ మై వహ్ని యై
స్వాధిష్ఠాన మనాహతం బనిల మై చంచద్విశుద్ధంబు ఖం
బై ధీమానసరూపక ప్రకృతి యాజ్ఞాజ్ఞాత మై యొప్పు స
ర్వార్థారోన్నత విశ్వమూర్తి నగునా కాదిత్యసంపూజితా!

టీ. ఆదిత్యసంపూజితా - ఆదిత్య = దేవతలచేత, సంపూజిత = పూజింపఁబడిన వాఁడా! సర్వా...మూ ర్తిక్ -సర్వ=సమస్తమునకు, ఆధార=ఆధారమైనట్టియు, ఉన్నత= ఉత్తమమైనట్టియు, విశ్వమూ ర్తినగునాకుక్ =ప్రపంచస్వరూపముగల నాకు, ఆధారంబు= ఆధారచక్రము, ఇలయై=భూమియై, జలంబు=ఉదకము, మణిపూ రాంభోజమై=మణిపూ రక కమలమై, స్వాధిష్ఠానము = స్వాధిష్ఠానకమలము, వహ్నియై=అగ్నిహోత్రమై, అనా హతంబు=అనాహతచక్రము, అనిలమై=వాయుదేవుఁడై, చంచద్విశుద్ధంబు=ప్రకాశించు చున్న విశుద్ధచక్రము, ఖంబై =ఆకాశమై, ధీమా...కృతి-ధీ = బుద్ధి, మానస=మనస్సు అనునట్టి, రూపక = రూపముగల, ప్రకృతి = మాయ, ఆజ్ఞాబ్జాతమై = ఆజ్ఞాకమలమై, ఒప్పున్ =ప్రకాశించును.

తా. దేవతలచే వినుతింపఁబడుచున్న యాంజనేయా! సకలప్రపంచమున కాధారభూతుఁడ వైనట్టియు స్వరూపభూతుఁడ వైనట్టియు నాకు భూమి మూలా ధారకమలము; వహ్ని స్వాధిష్ఠానకమలము; జలము మణిపూరకకమలము; వాయు వనాహతకమలము; ఆకాశము విశుద్ధకమలము; మనోబుద్ధిరూపిణి యగు ప్రకృతి యాజ్ఞా కమలము.

క. మేరు వగు బ్రహ్మదండిరొ
యారయఁగా దక్షిణోత్తరాయణములు సొం
పార నిడాపింగళ లో
సూరి పరమపదము వరసుషుమ్న కుమారా ! 48

టీ. కుమారా = పుత్రా (లేక, కుత్సితు లగు కామక్రోధాద్యభ్యంతరశత్రువు లను బాహ్యశత్రువులను గూడ జయించిన), ఓసూరి = ఓ బ్రహ్మజ్ఞానీ, బ్రహ్మదండియే = బ్రహ్మదండి యను పేరు గల వెన్నెముకయే, మేరువగున్ = మేరుపర్వతమై యున్నది, సొంపారన్ =అందముగా, ఆరయఁగాన్ =విచారింపఁగా, ఇడాపింగళలు = ఇడాపింగళా నాడులు, దక్షిణోత్తరాయణములు = క్రమముగా దక్షిణాయనోత్తరాయణములు, వరసుషుమ్న = శ్రేష్ఠమగు సుషుమ్నానాడి, పరమపదము = కైవల్యము, అగున్ =అయి యున్నది.

తా. ఓ జ్ఞానీ! పుత్రా! మేరువు నాకు బ్రహ్మదండి (వెన్నెముక); దక్షిణాయన మిడానాడి; ఉత్తరాయణము పింగళానాడి; మోక్షము సుషుమ్నానాడి.

సీ. అతలంబు పదములూ వితలంబు గుల్భములో
సుతలంబు జంఘిక ల్సుజననివహా
నుత ! రసాతలము జానువులు దారుణరుచా
తల మూరువులు తలాతలము కటియు

నాగలోకము మహానాభ్యధోభాగంబు
భూర్భువస్స్వర్లోకములును నాభి
జఠరవక్షంబులు సరి మహర్లోకంబు
కంఠంబు సుజనలోకంబు ముఖము
తే. మఱి తపోలోక మరయ భ్రూమధ్యమంబు
సత్యలోకంబు విపులమస్తకము సుమ్ము
విశ్వరూపధరుండ నై వెలయునాకు
జలనిధిగభీర ! వీరకేసరికుమార ! 49

టీ. సుజననివహనుత = సత్పురుషసమూహముచే స్తోత్రము చేయఁబడుచున్న ట్టియు, జలనిధిగభీర-జలనిధి = సముద్రమువలె, గభీర=గాంభీర్యముగలవాఁడా! వీరకేసరి కుమార=పరాక్రమవంతుఁడగుకేసరి యను వానరునకుఁ బుత్రుఁడా, విశ్వరూపధరుఁడ నై=ప్రపంచమే స్వరూపముగా ధరించి, వెలయునాకున్ = ప్రకాశించుచున్న నాకు, అతలంబు = అతలలోకము, పదములు = పాదములు, వితలంబు = వితలలోకము, గుల్ఫములు=చీలమండలు, సుతలంబు = సుతలలోకము, జాఘికలు=పిక్కలు, రసాతలము=రసాతలలోకము, జానువులు = మోఁకాళ్లు, దారుణమహాతలము = ఘోరమైన మహాతలలోకము, ఊరువులు=తొడలు, తలాతలము = తలాతలలోకము, కటియున్ = పిఱుఁదులును, నాగలోకము=పాతాళలోకము, మహానాభ్యధోభాగంబు=నాభికి క్రిందిభాగము, భూర్భువస్స్వర్లోకములును=భూలోకము, భువర్లోకము, సువర్లోకమును క్రమముగ, నాభి జఠరవక్షంబులు-నాభి = నాభిస్థానము, జఠర = కుక్షి, వక్షంబులు = వక్షస్థలము అను నవయవములు, సరి=అవిషమమగు, మహర్లోకంబు = మహర్లోకమును, కంఠంబు=కంఠము, సుజనలోకంబు = శ్రేష్ఠుఁడగు జనలోకము, ముఖము, మఱి=ఇదియంతు గాక, అరయన్ = విచారింపఁగా, తపోలోకము, భ్రూమధ్యంబు = బొమలనడిమిభాగము, సత్యలోకంబు విపులమస్తకమున్ సుమ్ము = విశాలమగు శిరస్సునుమా !

తా. సముద్రునివలె మిగుల గాంభీర్యము గలిగినట్టియుఁ గేసరి యను వానరునకుఁ బుత్రుఁడ వైనట్టియు నాంజనేయా! విరాట్పురుషుఁడవై యున్న నాకు అతలలోకము పాదము, వితలలోకము చీలమండలు, సుతలలోకము పిక్కలు, సత్పురుషులచే సభివర్ణింపఁబడిన రసాతలలోకము మోఁకాళ్లు, మహాతలలోకము తొడలు, తలాతలలోకము కటిప్రదేశము, పాతాళలోకము వస్తి (బొత్తికడుపు), భూలోకము నాభి, భువర్లోకము గర్భము, సువర్లోకము వక్షస్థలము, మహర్లోకము కంఠము, జనలోకము ముఖము (నోరు), తపోలోకము భ్రూమధ్యప్రదేశము, సత్యలోకము శిరస్సు.

అవ. ఇట్లు ప్రపంచసృష్టిని దెల్పి యధ్యారోపముకు ముగించి జీవేశ్వరైక్య ప్రతిపాదనపూర్వకంబుగా నపవాదంబు నుపక్రమించుచున్నాఁడుఁ:—

వ. ఇట్లు సర్వాధిష్ఠానంబు సర్వపరిపూర్ణంబు నామరూపగుణధర్మకర్మ వికారరహితాఖండసచ్చిదానందపరబ్రహ్మంబు నైననేను సమష్టి కారణ సూక్ష్మస్థూలశరీరోపాధివిశిష్టత్వంబువలన నవ్యాకృతుం డన హిరణ్యగర్భుం డన విరాట్పురుషుం డన సకలజీవోపాస్యుండ నై ప్రకాశింపుదు. మఱియు వ్యష్టికారణసూక్ష్మస్థూలదేహోపాధితాదాత్మ్యాభిమానంబువలనఁ బ్రాజ్ఞుం డనఁ దైజసుం డన విశ్వుం డన సుషుప్తి స్వప్నజాగ్రదవస్థల ననుభవించుచున్నానవశుండనై జీవుండన నీశ్వరోపాసకుండనై ప్రవర్తించినచందమునం దోఁపుదు. నీజీవేశ్వరతత్త్వంబు లవిద్యాకల్పితంబు. లయ్యవిద్య శశవిషాణవన్ధ్యాపుత్ర గగనారవిందంబులభంగి నాయందు న న్నెఱింగిన నభావం బగునట్లు గావున నింక జీవేశ్వరైక్యం బుపదేశించెద సావధానచిత్తుండ వై యాకర్ణింపు మని యాత్రేయుం డాంజనేయున కిట్లనియె. 50

టీ. ఇట్లు = ఇవ్విధంబుగా, సర్వ = సమస్తమునకును, అధిష్ఠానంబును = ఆధార మైనట్టియు, సర్వపరిపూర్ణంబును=అంతట నిండినట్టియు, నామ...బును-నామ = పేరు, రూప=రూపములు, గుణ=గుణములు, ధర్మ = స్వభావములు, కర్మ=క్రియలు, వికార = అనువికారములు, రహిత=లేని, అఖండ=విభాగములు లేని సచ్చిదానంద = సత్యజ్ఞానానందరూపమైనట్టి, పరబ్రహ్మంబును=పరబ్రహ్మమును, ఐన నేను = ఐనట్టి నేను, సమ... వలనక -సమష్టి=సముదాయరూపములైన, కారణ=కారణశరీర మనునట్టియు, సూక్ష్మ = సూక్ష్మశరీర మనునట్టియు, స్థూలశరీర=స్థూలశరీరమనునట్టియు, ఉపాధి = ఉపాధులతో, విశిష్టత్వంబువలనక = కూడియుండుటచేత, అవ్యాకృతుం డనక = అవ్యాకృతుఁడ ననియు, హిరణ్యగర్భుండనక = హిరణ్యగర్భుఁడ ననియు, విరాట్పురుషుండ ననియు, సకలజీవోపాస్యుఁడనై = సర్వజీవులచే నుపాసింపఁబడువాఁడనై, ప్రకాశింపుదుక, మఱియుంక, వ్యష్టి ..లక - వ్యష్టి = భిన్నభిన్నరూపములైన, కారణ=కారణశరీరము లనునట్టియు, సూక్ష్మ = సూక్ష్మశరీరము లనునట్టియు, స్థూలదేహ = స్థూలశరీరము లనునట్టియు, ఉపాధి=ఉపాధులయందు, తాదాత్మ్యాభిమానంబువలనక = అదియే నేనను నభేదాభిమానమువలన, ప్రాజ్ఞుం డనక=ప్రాజ్ఞుఁడ నని యును, తైజసుఁడనక = తైజసుండ నని యును, విశ్వుండనక=విశ్వుఁడ నని యును, సుషుప్తిస్వప్నజాగ్రదవస్థలక - సుషుప్తి =

సుషుప్తి యనునట్టియు, స్వప్న=స్వప్న మనునట్టియు, జాగ్రత్=జాగ్రత యనునట్టియు అవస్థలన్=అవస్థలను, అనుభవించుచున్, అజ్ఞానవశుండనైన=అజ్ఞానమునకు లోఁబడి, జీవుండనన్=జీవుఁ డనుపేరుతో, ఈశ్వరోపాసకుండనై = ఈశ్వరు నుపాసనఁ జేయుచు, ప్రవర్తించినచందంబునన్ = ఉన్నట్లుగా, తోఁపుదున్=తోఁచుచున్నాను. ఈ జీవేశ్వరతత్త్వంబులు= ఈ జీవేశ్వరుల రూపములు, అవిద్యాకల్పితంబులు=అవిద్యచే కల్పింపఁబడినవి, అయ్యవిద్య=ఆ యవిద్య, శశవిషాణంగిన్-శశ=కుందేటియొక్క, విషాణ=కొమ్ము, వంధ్యాపుత్ర=గొడ్రాలికొడుకు, గగనారవిందంబులభంగిన్ = ఆకాశపుష్పము, అను వీని వలె, నాయందున్=పరబ్రహ్మస్వరూపుఁడ నైన నాయందు, నన్నెఱింగినన్=నా స్వరూపమును దెలిసికొనిన-చో, అభావంబగున్ = శూన్య మగును, అట్లు గావునన్ = కాఁబట్టి, ఇంకన్=ఇఁకమీఁద, జీవేశ్వరైక్యంబు-జీవ = జీవునకును, ఈశ్వర = ఈశ్వరునకును గల, ఐక్యంబు=అభేదమును, ఉపదేశించెదన్ = బోధించెదను, సావధానచిత్తుండవై = బాగ రూకతో, ఆకర్ణింపుము = వినుము. అని, ఆత్మారాముఁడు = అంతర్యామిస్వరూపుఁ డగు శ్రీరాముఁడు, ఆంజనేయునకున్, ఇట్లనియెన్.

తా. ఇట్లు బాగుగ విమర్శించిన-చో సర్వమునకు నాధారభూతుఁడ నైనసర్వవ్యాపకుఁడనై నామము రూపము గుణములు ధర్మాధర్మములు (లేక స్వభావములు) పనులు వికారములు మొదలగునవి లేనివాఁడనై యున్ననేనే ప్రపంచరూపుఁడ నై యున్నాను. అందును సమష్టి కారణ సూక్ష్మ స్థూలదేహో(ప్రపంచము)పాధులతోఁ గూడి యవ్యాకృత హిరణ్యగర్భ విరాట్పురుష నామములతో వ్యవహరింపఁబడుచు జీవులకు నుపాసనాయోగ్యుఁడనై యున్నాను. జీవులు నన్నుఁ దమకంటె వే ఱని తలంచి విష్ణు రుద్రాదిరూపములతో నుపాసించుచున్నారు. జీవు లనిన మాత్ర మెవరు? నేనే. వ్యష్టికారణసూక్ష్మస్థూలదేహో (ప్రపంచో) పాధులతోఁగూడి వానియం దాత్మాభిమానము కలిగి ప్రాజ్ఞతైజసవిశ్వనామములతోఁ బిలువంబడుచు జీవుఁడనై యీయవస్థల నుపాధించుచున్నట్లు తోఁచుచున్నాను. నాకు సుషుప్తి స్వప్నజాగ్రత్తల యనుభవము కూడఁ గల దని లోకమునకుఁ దోఁచుచున్నది. ఇట్లు నే నొక్కఁడనయ్యు జీవేశ్వర ప్రపంచరూపముతోఁ దోఁచునట్లు చెప్పునది యజ్ఞానము (అవిద్య) కావున నాయజ్ఞానము జ్ఞానము (పరబ్రహ్మతత్త్వము నెఱుంగుట) కలుగఁగానే నశించును. (అనఁగా: బాధనొందును. త్రికాలములయందును శూన్యములై యున్నవానికే కాని బాధ లే దని ఇదివఱకే చెప్పియున్నాను.) కావున నీయవిద్యకాని ప్రపంచజీవేశ్వరరూపములుకాని యెప్పటికిని లేవు. ఆవిషయమును స్పష్టముచేయుటకై ప్రస్తుతస్థితి నాశ్రయించి ప్రపంచసృష్టిని (అనఁగా ప్రపంచజీవేశ్వరులు కల రనియం వారు నాకంటె వేఱు కా రనియుఁ) జెప్పితిని. ఇదియే యధ్యారోపము (లేనిదాని నున్నయట్లు భావించి

యారోపించి చెప్పుట) అనఁబడును. ఇఁక నపవాదమును (వా స్తవ ప్రపంచజీవేశ్వరా భావము) ఆశ్రయించి తత్త్వమును వివరించెద. (అజ్ఞానాదు లెప్పటికి లేనివే కావున "ఈప్రపంచ మసత్యము" అని వేఱొకమాటు చెప్ప నక్కఱ లేదు. ఇఁక నే మనినఁ జీవుఁడు బ్రహ్మకంటె వేఱుగాఁ గానవచ్చుచున్నాఁడు. కావున వారి కిరువురకును అనఁగా జీవేశ్వరుల కిరువురకు) గల యైక్యమును వినుము. ఓ పార్వతీ! ఇట్లు ప్రతిజ్ఞ జేసి రామచంద్రుఁ డాంజనేయునితో నీక్రిందివిధముగాఁ జెప్పెను.

జీవేశ్వరైక్య విచారఘట్టము

అవ. జీవేశ్వరైక్యమును నిరూపించుటకై మొదట దృష్టాంతమును వివరించుచున్నాఁడుఁ—

క. కలశాంబుదములఁ దద్గత
జలములఁ గడఁద్రోయ నాకసము ప్రతిబింబం
బులు లేమి నొకటి యైయి
మ్ములనుండ నఖండ మై యమూర్తం బగుటన్. 51

టీ. కలశాంబుదములన్—కలశఘటమును, అంబుదములన్ = మేఘమును, తద్గత జలములన్ = వానియందున్ననీటిని, కడఁద్రోయన్ = తీసివేయఁగా, ప్రతిబింబములు లేమిన్ = ప్రతిబింబములు లేకపోవుటచేత, ఆకసము=ఆకాశము, అమూర్తం బగుటన్ = స్వయముగా రూపము లేనిది కావున (లేక శరీరములేనిది కావున, (అఖండమై = భేదములు లేనిదై (ఏకమై యనుట), ఒకటియై, ఇమ్ముల నుండున్ = చక్కఁగా నుండును) కలశోదకమునందు ప్రతిబింబించిన యాకాశమువలె జీవుఁడును మేఘోదకమునందలి యాకాశప్రతిబింబమువలె నీశ్వరుఁడును ఉన్నాఁ డని చెప్పఁబడియున్నది. రెండును ఆకాశప్రతిబింబములే కావున వానికి పరస్పరభేదము లెట్లు కలుగునో ఉపాధులు లేక పోయిన నాకాశమంతయు నెట్లేకరూపమో అట్లే యుపాధు లున్నసమయమునందు కూడ సర్వము నేకరూపమే. జీవేశ్వరుల విషయమునకూడ నిట్లే యూహింపవలయుం నని శ్లోకమున సూచించియున్నాఁడు. ఉపాధులను పరిత్యజించుట యనఁగా లే దని భావించుటయే యని తెలిసికొనవలయును).

తా. మేఘుంబులును దానియందలిజలంబును ఘటంబును దానియందలి జలంబులును (కారణకార్యములు) లేనిచో నాకాశ మారెంటియందును ప్రతిబింబింపదు కదా! (అప్పుడు ప్రతిబింబములు లేకపోవుటచే నాయాకాశమంతయుం నొక్కటియే యగును. ఆకాశమునకు భాగములు గాని యాకారము గాని లేదు కదా!)

అవ. పైదృష్టాంతమును దార్ష్టాంతికమునందు సంయోజనఁ జేయుచున్నాఁడుఁ—

క. ఆవిధమునఁ దనువులమా, యావిద్యలఁ దొలఁగఁద్రోయనంతటిలోనన్
జీవేశ్వరులు వెలుంగమిఁ, గేవలతత్త్వంబు వెలుఁగుఁ గీశాధీశా. 52

టీ. కీశాధీశా=వానరశ్రేష్ఠా ! ఆవిధమునన్=పైనఁ జెప్పినవిధముగా, తనువులన్=(వ్యష్టిసమష్టిభేదములు గల) కారణ, సూక్ష్మ, స్థూలదేహములను, మాయావిద్యలన్=జీవేశ్వరోపాధులైన మాయావిద్యలను, తొలఁగఁద్రోయన్=పరిత్యజించినయెడల (అనఁగా యథార్థముగా నామాయావిద్యలు అభావరూపములే కావున విచారదృష్టిచే వానిని పోఁగొట్టినయెడల), అంతటిలోనన్=తత్క్షణమే లేక యెచ్చటఁ జూచినను, జీవేశ్వరులన్=జీవేశ్వరరూపములు, వెలుఁగమిన్=కానరాకపోవుటచేత, కేవల తత్త్వంబు-కేవల=పరిశుద్ధమైన, తత్త్వంబు=బ్రహ్మము, వెలుంగున్=ప్రకాశించును.

తా. ఓవానరశ్రేష్ఠా ! పైదృష్టాంతమునందువలెనే దార్ష్టాంతికమునందు సమష్టి వ్యష్టిశరీరమును కార్యకారణరూపము లగు నవిద్యామాయలను సంపూర్ణముగ లేనిదే యగుటచే నండలి జీవేశ్వరప్రతిబింబములు గూడ నెప్పుడును లేవు ప్రతిబింబశూన్య మగు శుద్ధాకాశమువలెనే పరబ్రహ్మముకూడ నిర్వికారుఁ డై సర్వపరిపూర్ణుఁడై యపరిచ్ఛిన్నుఁడై ప్రకాశించుచున్నాఁడుఁ. ప్రపంచము స్పష్టముగాఁ గానవచ్చుచున్నది గదా! దీని నెట్లు త్రోసివేయనగును? ఎట్లాబ్రహ్మములు సాక్షాత్కరింపనగును? అని సంశయింపవలదుఁ. విచారచృష్టిచే భ్రాంతివలనఁ దోఁచుచున్నసర్వము నభావముగాఁ జూచి త్రాటిని గ్రహించునట్లు భ్రాంతివలనఁ దోఁచుజగమును (కారణ స్థూల సూక్ష్మవ్యష్టి సమష్టిశరీరమాయావిద్యలను) అభావముగాఁ జూచి జీవేశ్వరప్రతిబింబశూన్యమైన బ్రహ్మమును గ్రహింపవచ్చును.

వ. అది యిట్లంటేని. 53

క. కలశజలప్రతిబింబం, బులకు విలక్షణ మసంగము నమూర్తంబై
యలరుఘటాకాశము త, ద్దులకు మహాకాశ మదియె సుమి వివరింపన్.

టీ. కలశజలప్రతిబింబంబులకున్-కలశ=కుండకంటెను, జల=అందలినీటికంటెను, ప్రతిబింబంబులకున్=ఆనీటియందలి యాకాశప్రతిబింబమునకంటెను, విలక్షణము=వేఱై వదియం, అసంగము=(ఘటముతోఁగాని నీటితోఁగాని ప్రతిబింబముతోఁగాని సంబంధము లేనిదియు, అమూర్తంబై=శరీరము లేనిదియు నై, ఘటాకాశము=ఘటమునందున్న యాకాశము (అనఁగా ఘటమునందలి జలమునకు నవకాశమిచ్చుచున్న యాకాశము.),

అలరుక్ =ఒప్పుచున్నది. వివరింపక్ =బాగుగ విచారించినచో, తద్జ్ఞులకు=జ్ఞానవంతులగు వారికి, ఆదియె=అఘటాకాశమే, మహాకాశమునుమీ=సర్వపరిపూర్ణాకాశమై యున్నది. (మహాకాశమునకును దానికిని భేద మేమియును లే దనుట.)

తా. ఈవిషయమును వివరించెదను వినుము. ఘటమునకంటెను దానియందలి జలమునకంటెను అందలి ప్రతిబింబమునకంటెను వేఱుగ ఘటాకాశ మొక్కటి కలదు. ఆకాశము లేనిది ఘటముగాని ఘటమునందు జలముగాని జలమునందుఁ బ్రతిబింబముగాని యుండుటకు వీలులేదు. ఆకాశమే యవకాశ మనుట ప్రసిద్ధికదా! బాగుగ విచారించినచో నాఘటాకాశమే తత్త్వవేత్తలకు మహాకాశము. ఆఘటాకాశ మహాకాశములకు భేదమే లేదు సుమా!

తే. క్రమముతో స్థూలసూక్ష్మకారణములకును
సుకరజాగరణస్వప్న సుప్తులకును
ప్రభువు లగువిశ్వతైజసప్రాజ్ఞులకు వి
లక్షణుం డగు నాత్ముండు సాక్షి యగుచు. 55

టీ. క్రమముతోక్ =వరుసగా, స్థూలసూక్ష్మకారణములకును = వ్యష్టిస్థూలసూక్ష్మకారణశరీరములకును, సుక...కును-సుకర=సుస్వభావసిద్ధములైన, జాగరణ = వ్యష్టిజాగ్రదవస్థ, స్వప్న=వ్యష్టిస్వప్నావస్థ, సుప్తులకును = వ్యష్టిసుషుప్త్యవస్థ, వీనికిని, ప్రభువులను విశ్వతైజసప్రాజ్ఞులకుక్ =ఈశరీరములకును అవస్థలకును యజమానులైన, విశ్వతైజసప్రాజ్ఞులను జీవులకును, ఆత్ముండు = పరబ్రహ్మము, సాక్షి యగుచుక్ = ద్రష్టయై వీరలకంటె వేఱుగ నుండి వీరలఁ జూచుచు, విలక్షణుం డగుక్ = వీనితో సంబంధపడక వేఱుగ నున్నాఁడు. (చూచువానికిని చూడఁబడువానికిని సంబంధము కలుగుట విరుద్ధముకదా యని భావము.)

తా. పై దృష్టాంతమునందు నిరూపింపఁబడిన మహాకాశమువలె నిచ్చటను వ్యష్టి స్థూలసూక్ష్మకారణశరీరములకంటెను వానియం దున్న జాగ్రత్స్వప్నసుషుప్త్యవస్థారూపమైనట్టియు సత్త్వరజస్తమోగుణాత్మక మైనట్టియు నవిద్యకంటెను దానియం దభిమానము గలిగియున్న విశ్వతైజసప్రాజ్ఞులను జీవులకంటెను వేఱై, యీవ్యష్టిప్రపంచమునకంతయు సాక్షియై కూటస్థుఁ డున్నాఁడు. ఆయనయే యాత్మ.

తే. అతఁడు కూటస్థుఁ డనఁ బ్రత్యగాత్ముఁ డనఁగ
నక్షరుం డనఁ బురుషుఁ డనంగ సాక్షి
యనఁగ విలసిల్లుఁ బరమాత్ముఁ డగుచు
ప్రకృతిపురుషుల నంటక పరమపురుష! 56

టీ. పరమపురుష = పురుషశ్రేష్ఠా! అతఁడు=పైన వర్ణింపఁబడినయాత్మ, కూటస్థుఁడనక = పర్వతశిఖరమువలె నిర్వికారుఁడై చాంచల్యములేక యుండువాఁడు కావున కూటస్థుఁ డనియు, ప్రత్యగాత్ముఁడనఁగక = అంతర్యామి కావున ప్రత్యగాత్మ యనియు, అక్షరుం డనక =నాశరహితుఁడు కావున నక్షరుఁ డనియు, పురుషుం డనంగక =శరీరమునందు (లేక అష్టపురములయందు) సంచరించువాఁడు కావున పురుషుఁ డనియు, సాక్షి యనఁగక =తనజ్ఞానశక్తిచే సర్వమును ప్రకాశింపఁజేయువాఁడు కావున సాక్షి యనియు, తాఁక =తాను, ప్రకృతిపురుషులక = అవిద్యాజీవులను (తో), అంటక = సంబంధపడక, పరమాత్ముఁడగుచుక =సత్యజ్ఞానానందరూపుఁడై, విలసిల్లుక =ప్రకాశించును.

తా. పురుషశ్రేష్ఠా! నిర్వికారుఁ డగుటచేఁ గూటస్థుఁ డనియుం నింద్రియములకు గోచరుఁడుగాక లోపల నుండువాఁడగుటచేఁ ప్రత్యగాత్ముఁ డనియు నాశరహితుఁడగుటచే నక్షరుఁ డనియు శరీరములయందు లేక నష్టపురములయందు నుండువాఁడగుటచేఁ బురుషుఁ డనియుఁ, జ్ఞానరూపుఁడై సర్వము దెలిసికొనువాఁ డగుటచే సాక్షి యనియుఁ బిలువఁబడు చున్నాఁడు. అతఁడే పరబ్రహ్మము. దృష్టాంతమునందుఁ జూపఁబడిన ఘటాకాశమహా కాశములకు భేదము లేనట్లాతనికిని బరబ్రహ్మమునకును భేదము లేదు.

అష్టపురములవివరణము

శ్లో. జ్ఞానేంద్రియాణి ఖలు పంచ తథాపరాణి కర్మేంద్రియాణి మనఆదిచతుష్టయం చ,
ప్రాణాదిపంచకమథో వియదాదికం చ కామశ్చ కర్మచ తమః పున రష్టధాపూ:.

తా. 1. (ఐదు) జ్ఞానేంద్రియములు, 2. (ఐదు) కర్మేంద్రియములు, 3. (నాలుగు) అంతఃకరణములు, 4. (ఐదు) ప్రాణములు, 5. (ఐదు) భూతములు, 6. కామము, 7. కర్మ, 8. అజ్ఞానము. ఇవి యష్టపురములు.

క. జలదజలప్రతిబింబం, బులకు విలక్షణ మసంగము నమూర్తం బై
యలరు మహాకాశము కే,వలమై నలమై కవిప్రవరభావజ్ఞా! 57

టీ. కవిప్రవరభావజ్ఞా=కవిప్రవరజ్ఞానులలో శ్రేష్ఠులగువారియొక్క, భావజ్ఞా = అభిప్రాయముల నెఱింగిన వానునుంటఁడా, జలదజలప్రతిబింబంబులకుక - జలదజల= మేఘమునందున్న నీటికిని, ప్రతిబింబంబులకుక = ఆనీటియందలి ప్రతిబింబమునకును, విలక్షణము=వేఱై, అసంగమును=ఆ మేఘముతోఁగాని యందలి జలముతోఁగాని అందలి ప్రతిబింబముతోఁగాని సంబంధపడనిదై, అమూర్తంబై =ఆకారములేనిదై, కేవలమై = ఏకస్వరూపమై, నలమై=సర్వవ్యాపకమై, మహాకాశము = ఆకాశభూతము, అలరుక = ప్రకాశించుచున్నది.

తా. జ్ఞానులలో శ్రేష్ఠుడగువాఁడా (లేక శ్రేష్ఠులగువారి యభిప్రాయముల నెఱింగినవాఁడా) కలశమునందువలెనే మేఘమునందునుగూడ నా మేఘమునకంటెను వేఱై వానికన్నిటి కాధారమై యాకాశము వెలుంగుచున్నది కదా. అది మహా కాశమే.

క. జీవసమష్టితనుత్రిత, యావస్థాత్రితయములకు నఖిలాత్మకమా
యావిప్రాణవిరాట్పురు, షావలికి న్సాక్షియై పరాత్ముం డొప్పున్. 58

టీ. జీవ...లకుక్ -జీవసమష్టి = జీవసముదాయమునెయొక్క, తనుత్రితయ=స్థూల సూక్ష్మకారణశరీరములకును (అనఁగా: సమష్టి స్థూలసూక్ష్మ కారణశరీరములకును), అవస్థా త్రితయములకుక్ = సమష్టిజాగ్రత్స్వప్న సుషుప్త్యవస్థలకును, అఖి..లికిక్ - అఖి లాత్మక=సమష్టిరూపులైన, మాయావి = సమష్టికారణశరీరాభిమానియగు నవ్యాకృతుఁడను నీశ్వరునకును, ప్రాణ = సమష్టి సూక్ష్మదేహాభిమానియగు ప్రాణుఁడను నీశ్వరునకును, విరా ట్పురుష=సమష్టి స్థూలశరీరాభిమానియగు విరాట్పురుషునకును, ఆవలికిక్ = వీని సము దాయమునకును, సాక్షియై = ద్రష్టయై (అనఁగా: వీనికంటె వేఱై వీనిని జూచుచు), పర మాత్ముండు=పరబ్రహ్మము, ఒప్పుక్ = ప్రకాశించుచున్నాఁడు. (వ్యష్ట్యవచ్ఛిన్న బ్రహ్మ మునకు నాత్మ యనియుం సమష్ట్యవచ్ఛిన్నబ్రహ్మమునకు పరమాత్మ యనియుం వ్యవ హారము.)

తా. పైదృష్టాంతమునందు నిరూపించిన మహాకాశమువలెనే సమష్టిస్థూలసూక్ష్మ కారణ శరీరములకంటెను అదలిలి సమష్టి జాగ్రత్స్వప్న సుషుప్తులకంటెను (అనఁగా సత్త్వరజస్తమోగుణాత్మకయగు మాయకంటెను అందలి ప్రతిబింబములైన విరాట్పురుష హిరణ్యగర్భ అవ్యాకృతులకంటెను) వేఱై వానికెల్ల సాక్షియై పరమాత్ముండు ప్రకా శించుచున్నాఁడు.

తే. అతఁడు పరమాత్ముఁ డనఁగ బ్రహ్మం బనంగ
నలఘుపరిపూర్ణచైతన్య మనఁగ నొప్పు.
నిర్వికల్పుం డసంగుండు నిర్వికారుఁ
డద్వితీయుఁ డనంతుఁడై యాంజనేయ ! 59

టీ. ఆంజనేయ, అతఁడు = ఆయీశ్వరసాక్షి, నిర్వికల్పుండు = సంకల్ప ములులేనివాఁడు (లేక విభాగించుటకు వీలుకానివాఁడై), అసంగుండు = దేనితోను సంబంధపడనివాఁడై, నిర్వికారుఁడు = పుట్టుక మొదలగువికారములు లేనివాఁడై, అద్వి తీయుఁడు = తనకంటె నితర మగుపదార్థము లేనివాఁడై, అనంతుఁడై = నాశము లేని వాఁడై, పరమాత్ముండనఁగన్ = సర్వవ్యాపకుఁ డగునాత్మ కావున పరమాత్మ యనియు,

కంబు లైనవాచ్యార్థంబులతో లక్ష్యార్థంబుల కైక్యంబు సంభ
వింపదు గావున నొక్కదేశంబున నొక్కకాలంబున నొక్కరూపం
బున నున్న పురుషుని వేఱొక్కదేశంబున మఱియొక్క కాలంబున
గొండొకరూపంబుచే నుండం గనుంగొని తద్దేశతత్కాలతదవస్థావిశే
షంబుల నేతద్దేశతత్కాలతదవస్థావిశేషంబుల గణించి లక్ష్యంపక
లక్ష్యభూతుండైనయతం డితం డని యొక్కనిఁగా నెఱింగినతెఱం
గున జహదజహల్లక్షణచేత మాయికంబు లైనయుభయవాచ్యార్థం
బుల నిషేధించి ద్వివిధలక్ష్యార్థచైతన్యంబుల కైక్యంబు దెలియు.
మిదియ యసిపదార్థం, బిదియొ జీవేశ్వరైక్యజ్ఞానం, బిదియే మహా
వాక్యార్థం. బింక జీవబ్రహ్మైక్యం బుపదేశించెద నాకర్ణింపు మని
మఱియు ని ట్లనియె. 62

టీ. ఇట్లు=ఈవిధముగా, వ్యష్టి...బును-వ్యష్టి=ప్రత్యేకములైన, శరీర =స్థూల సూక్ష్మకారణశరీరములయొక్కయు, అవస్థాత్రితయంబును = జాగ్రత్స్వప్నసుషుప్త్యవస్థలయొక్కయు త్రితయము, విశ్వతైజసప్రాజ్ఞ నామకంబైన=విశ్వతైజసప్రాజ్ఞులను పేర్ల గల, జీవచైతన్యంబును = జీవుఁడును, కించి...లును-కించిజ్ఞత్వ = స్వల్పముగ విషయ ములను దెలిసికొనుట, కర్తృత్వ=కార్యములఁ జేయఁట, భోక్తృత్వ=వాని ఫలము ననుభ వించుట, ఆది=మొదలగు, గుణంబులును=గుణములును, కూడి=చేరి, త్వం పదవాచ్యా ర్థంబు=త్వం అనుపదమునకు సామాన్యముగఁ జెప్పఁదగిన యర్థము (లోకమున "త్వం = నీవు అనుపదమునకు కించిత్ జ్ఞత్వాదిగుణములు గలిగినట్టియం వ్యష్టిశరీరావస్థలయం దభిమానముగలిగినట్టియం జీవుఁడు" అని యర్థముచెప్పుచున్నారు). దేహత్రయవిలక్ష ణంబునను = స్థూలసూక్ష్మకారణమునకంటె వేఱైనదియు, అవస్థాత్రయసాక్షియుఁ = జాగ్రత్స్వప్నసుషుప్త్యవస్థలఁ జూచునదియు, పంచకోశవ్యతిరిక్తంబును, = శరీరత్రయ రూపము లైన అన్నమయ, ప్రాణమయ, మనోమయ, విజ్ఞానమయ, ఆనందమయము లనుపైదుకోశములకంటె వేఱైనదియు (చర్మమాంసాదులతోఁ గూడిన స్థూలశరీర మన్న మయకోశము; ప్రాణకర్మేంద్రియములు ప్రాణమయకోశము; మనస్సు జ్ఞానేంద్రియము కలసి మనోమయకోశము; బుద్ధిజ్ఞానేంద్రియములు విజ్ఞానమయకోశము; ఈప్రాణ మయాదిమూఁడుకోశములు కలసి సూక్ష్మశరీరము, సుషుప్తియందలి యానంద మానంద మయకోశము. అదియే కారణ శరీరము), సచ్చిదానందస్వరూపంబునైన సత్యజ్ఞానా నంద స్వరూపమైనదియు నగు, కూటస్థచైతన్యమాత్రంబు=జీవసాక్షి యని చెప్పఁబడి యున్న యాత్మమాత్రమే త్వంపదలక్ష్యార్థంబు="త్వం" అనుపదమునకు విమర్శపూర్వక

మేశులక్ = అందు ప్రతిబింబించియున్న జీవేశ్వరులను, విచారదృష్టిచేక్ = జ్ఞానము చేత, కని = చూచి (విమర్శించి), నిషేధించినయెడక్ = త్రోసివేసినయెడల, ప్రత్యగాత్మునకుక్ = జీవసాక్షి యని చెప్పఁబడియున్న కూటస్థునకును, ఆపరమాత్మునకుక్ = ఈశ్వరసాక్షి యని చెప్పఁబడియున్న పరబ్రహ్మమునకును, సమరసైక్యంబు = పరిపూర్ణమగునేకత్వము, ఘటియించుక్ = సంభవించును. (ప్రత్యగాత్మ పరమాత్మలకు భేదము లే దనువిషయము తెలియవచ్చు ననుట.) సత్య మనుచుక్ = ఇది నిశ్చయము అని, నిఖిల వేదాంతశాస్త్రములు=సమస్తము లగువేదాంతశాస్త్రములును, నిశ్చయించుక్ = సిద్ధాంతముఁజేయును. బుధులకుక్ =జ్ఞానులగుశిష్యులకు, గురువులు, ఇట్లు=ఈవిధముగానే, ఉపదేశింపుదురు=బోధింతురు. మదీయదివ్యాశయంబు-మదీయ = నాసంబంధమైన, దివ్య = శుభమైన, ఆశయంబు=అభిప్రాయము, ఇదియే=ఇదే.

తా. ఓదోషరహితుఁడా! ఇఁక జీవేశ్వరైక్యమును గూర్చి వివరమును వినుము. కలశంబును మేఘుంబును వానియందలి జలంబును అందలి ప్రతిబింబములను త్రోసివేసిన ఘటాదుల కాధారమగుఘటాకాశమునకును మేఘాదుల కాధార మగు మేఘాకాశమునకును నెట్లభేదము సిద్ధించునో (అనఁగా స్వతస్సిద్ధమగు నభేదము స్పష్టముగఁ దెలియవచ్చునో) అట్లే వ్యష్టిసమష్టులను (అనఁగా వ్యష్టిసమష్టి ప్రపంచములను) అవిద్యామాయలను అందలి బ్రహ్మప్రతిబింబములగు జీవేశ్వరులను దత్త్వజ్ఞానదృష్టిచే నిషేధించినయెడల వ్యష్టిసాక్షి యగుకూటస్థునకును సమష్టిసాక్షి యగుపరబ్రహ్మమునకును గల స్వతస్సిద్ధమగునైక్యము బయలుపడును. వాస్తవస్థితిలో మాయావిద్యలను దత్కార్యములగు వ్యష్టిసమష్టులును దత్ప్రతిబింబము లగునీశ్వరజీవులును అసక్యములే కదా! ఇదియే జీవేశ్వరైక్యము. సద్గురువులు తగినయధికారము గలశిష్యులకు దీనినే యుపదేశింతురు. నాకుఁ గల పరిపూర్ణాభిప్రాయ మిదియే.

అవ. ఇట్లు సవిమర్శగ జీవేశ్వరైక్యమును వివరించి యుపసంహరించుచున్నాఁడుఃఁ—

సీ. పరఁగ శరావకుంభకనామరూపముల్
ద్రోచి మున్నొకటిగాఁ జూచుపగిది
ఘటతటాకముల నొక్కట నిషేధించి త
ద్గతజల మొకటిగాఁ గాంచుకరణి
దీపప్రదీపవర్తియుగ మ్ముడంచి త
త్తేజంబు నొకటిగాఁ దెలియుభాతిఁ
గలశగృహాంబులఁ గడ నుంచి వానిలోఁ
గలమింట నొకటిగాఁ దలఁచురీతిఁ

తే. పాధ్యజీవేశ్వరత్ర యోపాధియుగముఁ
బ్రాకటవివేకదృష్టి నిరాకరించి
తనరఁపరిపూర్ణ శుద్ధచైతన్య మొకటి
గా విలోకింపవలయు మేధావి యనఘ. 61

టీ. అనఘ=ఆంజనేయా! పరఁగన్=బాగుగా, శరా.. ముల్-శరావ=మూఁకుడు యొక్కయు, కుంభక = కుండయొక్కయు, నామ = పేరును, రూపముల్ = రూపము లును, త్రోచి = తొలఁగించి, మన్ను = దానియందలి మంటిని, ఒకటిగాన్ = అభిన్న ముగా, చూచుపగిదిన్ = చూచునట్లును, ఘట...ములన్-ఘట = కుండను, తటాక ములన్ = చెఱువులను ఒక్కటన్ నిషేధించి = ఒక్కమాఱే తొలఁగించి, తద్గతజల ములన్=వానియందున్ననీటిని ఒకటిగాన్ = అభిన్నముగా, కాంచు కరణిన్ = చూచు నట్లును, దీప ..గము-దీప=దీపముయొక్కయు, ప్రదీప=దానినుండి వెలిఁగించిన రెండవ దీపముయొక్కయుం, వర్తియుగమున్=రెండువత్తులను, అడంచి=త్రోసివేసి, తత్తేజంబున్-తత్ = ఆదీపప్రదీపములయందలి, తేజంబున్ = అగ్నిని (లేక కాంతిని), ఒకటిగా, తెలియుభాతిన్ = అభిన్నముగా తెలిసికొనునట్లును, కలశగృహంబులన్ = ఘటమును గృహమును, కడతుంచి = విడిచి, వానిలోఁగలమింటిన్ = ఆఘటగృహములలోనున్న యాకాశమును, ఒకటిగాఁ దలఁచురీతిన్ = అభిన్నముగాఁ దలంచునట్లు, బాధ్య... గమున్-బాధ్య = యథార్థజ్ఞానముచేఁ దొలఁగింపవలసిన (భ్రాంతిజ్ఞానముచేఁ దోఁచిన వస్తువును యథార్థజ్ఞానముచే నశింపఁజేయుట బాధయని యిదివఱకే వివరించియున్నాము.) జీవ = (విశ్వ, తైజస, ప్రాజ్ఞులను) జీవులయొక్కయుం, ఈశ్వర = (అవ్యాకృత, ప్రాణ విరాట్పురుషులను) ఈశ్వరులయొక్కయు, త్రయ = త్రిక మను (అనఁగా ముగ్గురు జీవులను ముగ్గురు ఈశ్వరులను), ఉపాధి=వారి కుపాధు లగుస్థూలసూక్ష్మకారణశరీరముల యొక్క, యుగ్మమున్ = జతను (అనఁగా వ్యష్టిసమష్టిదేహములను), ప్రాకటవివేక దృష్టిన్-ప్రాకట = అధికమైన, వివేకదృష్టిన్ = బ్రహ్మజ్ఞాన మనెడు చూపుతో, నిరా కరించి = తిరస్కరించి, తన...ము-తనరు=ఒప్పుచున్న, పరిపూర్ణశుద్ధచైతన్యము = సర్వ పరిపూర్ణ మగునిర్మలబ్రహ్మమును, మేధావి = బుద్ధిమంతుఁడు, ఒకటిగాన్ = అభిన్నమైన దానినిగా, విలోకింపవలయున్ = చూడవలయును (తెలిసికొనవలయు ననుట. ఇట్లు చెప్పుటవలన బ్రహ్మజ్ఞాని యగువానికి జీవేశ్వరప్రపంచాదులు బొత్తిగనే కానరా వని యర్థముచేసికొనఁగూడదు. వాని కవి గానవచ్చినను అందు జీవేశ్వరాదిభావన తొలఁగి నిర్గుణబ్రహ్మభావన కలుగు నని మాత్రమే గ్రహించునది. "బాధ్య" అను పదముచే నీవివరణము మూలమున స్పష్టము చేయఁబడియే యున్నది.)

తా. కామాదిదోషములు లేని యోయాంబనేమా! పైఁజెప్పినవిధముగా వ్యష్టి సమష్ట్యుపాధుల వివేకదృష్టిచే నిరాకరించి పిదప నందలిప్రతిబింబములు రెండు నొక్కటియే యని తెలిసికొనవలయును. నామరూపములు వేఱైనంతమాత్రమున బదార్థములకు భేదము లేదు. కుండ మంత మూఁకుడు మొదలగువానికి నామరూపములతో భేదమున్నను పరార్థమును బట్టి చూచిన (అనఁగా నవి యన్నియు మృత్తికయే యని చూచిన) భేద మేమియుం లేదు కదా! కొంచెము వివేకముతో విచారించిన మృణ్మయ పాత్రము లన్నియుం మృత్తికయే యని తెలిసికొనవచ్చును. ఇట్లే కుండలకుందును చెఱువునందు నున్ననీటిని ఒకటిగాఁ దెలిసికొనవచ్చును. ఆనీటికి కుండలో నుండుట చెఱువులో నుండుట యని యుపాధిభేదము మాత్రమే తప్ప స్వరూపభేద మేమియు లేదు కదా! ఇట్లే రెండు దీపము లున్నప్పుడు ఆదీపములకు నుపాధు లగువత్తులను నిరాకరించి యారెండుదీపములను తేజస్సే యనియుం ఘటమునందును గృహమునందు నున్న యాకాశమొక్కటియే యనియుఁ దెలిసికొనవచ్చును. లోకమున మన మట్లే చేయుచున్నాము. ప్రకృతజీవేశ్వరప్రతిబింబముల విషయమునందు పైసంపర్కముల యందువలెనే వ్యష్టిసమష్ట్యుపాధులను జ్ఞానదృష్టిచేఁ దొలఁగించి (అనఁగా యథార్థ స్థితిలో నవి సంపూర్ణముగ లేనివే కావున జ్ఞానముచే దానిని బాధించి) యప్పుడు ప్రతిబింబములే లేవు కావున బుద్ధిమంతుఁడగువాఁడు పరబ్రహ్మమునకు వికార మెప్పటికిని లేదనియు నాయన సర్వపరిపూర్ణుం డనియుఁ దెలిసికొనవలయుఁను.

అవ. ఇట్లు సర్వము నుపదేశించి మహావాక్యార్థమును వివరించుచున్నాఁడుఁ—

తత్త్వమసి యనుసామవేదమహావాక్యార్థనిర్ణయము

వ. ఇట్లు వ్యష్టిశరీరావస్థాత్రితయంబు విశ్వతైజసప్రాజ్ఞనామకంబు నైన జీవచైతన్యంబుఁ గించిద్జ్ఞత్వకర్తృత్వభోక్తృత్వాదిగుణంబులుం గూడి త్వంపదవాచ్యార్థంబు. దేవాత్రయవిలక్షణంబు నవస్థాత్రయ సాక్షీయుఁ బంచకోశవ్యతిరిక్తంబు సచ్చిదానందస్వరూపంబు నైన కూటస్థచైతన్యమాత్రంబు త్వంపదలక్ష్యార్థంబు సమష్టిశరీరావస్థాత్రయాత్మక యైనమాయయు వైశ్వానరహిరణ్యగర్భావ్యాకృతనామకంబైన మాయాప్రతిబింబేశ్వరచైతన్యంబు సర్వజ్ఞత్వసర్వేశ్వరత్వ సర్వాంతర్యామిత్వాదిగుణంబులుంగూడి తత్పదవాచ్యార్థంబు. దేశకృతకాలకృతవస్తుకృతపరిచ్ఛేదశూన్యంబు స్వజాతీయ విజాతీయ స్వగతభేదరహితంబు సత్యజ్ఞానానందస్వరూపంబు నైనపరిపూర్ణాద్వితీయబ్రహ్మచైతన్యమాత్రంబు తత్పదలక్ష్యార్థం బగు. విరుద్ధధర్మ

కంబు లైనవాచ్యార్థంబులతో లక్ష్యార్థంబుల కైక్యంబు సంభ
వింపదు గావున నొక్కదేశంబున నొక్కకాలంబున నొక్కరూపం
బున నున్న పురుషుని వేఱొక్కదేశంబున మఱియొక్క కాలంబున
గొండొకరూపంబుచే నుండం గనుంగొని తద్దేశతత్కాలతదవస్థావిశే
షంబుల నేతద్దేశైతత్కాలైతదవస్థావిశేషంబుల గణించి లక్షింపక
లక్ష్యభూతుండైనయతం డితం డని యొక్కనిఁగా నెఱింగినతెఱిం
గున జహదజహల్లక్షణచేత మాయికంబు లైనయుభయవాచ్యార్థం
బుల నిషేధించి ద్వివిధలక్ష్యార్థచైతన్యంబుల కైక్యంబు దెలియు.
మిదియ యసిపదార్థం, బిదియొ జీవేశ్వరైక్యజ్ఞానం, బిదియే మహా
వాక్యార్థం. బింక జీవబ్రహ్మైక్యం బుపదేశించెద నాకర్ణింపు మని
మఱియును ని ట్లనియె. 62

టీ. ఇట్లు=ఈవిధముగా, వ్యష్టి...బును-వ్యష్టి=ప్రత్యేకములైన, శరీర =స్థూల సూక్ష్మకారణశరీరములయొక్కయం, అవస్థాత్రితయంబును = జాగ్రత్స్వప్ననుషుప్త్య వస్థలయొక్కయం త్రితయము, విశ్వతైజసప్రాజ్ఞనామకంబైన=విశ్వతైజసప్రాజ్ఞులను పేర్ల గల, జీవచైతన్యంబును = జీవుఁడును, కించి...లును-కించిజ్ఞత్వ = స్వల్పముగ విషయ ములను దెలిసికొనుట, కర్తృత్వ=కార్యములఁ జేయఁట, భోక్తృత్వ=వాని ఫలము ననుభ వించుట, ఆది=మొదలగు, గుణంబులును=గుణములును, కూడి=చేరి, త్వం పదవాచ్యా ర్థంబు=త్వం అనుపదమునకు సామాన్యముగఁ జెప్పఁదగిన యర్థము (లోకమున "త్వం = నీవు అనుపదమునకు కించిత్ జ్ఞత్వాదిగుణములు గలిగినట్టియం వ్యష్టిశరీరావస్థలయం దభిమానముగలిగినట్టియం జీవుఁడు" అని యర్థముచెప్పుచున్నారు). దేహత్రయవిలక్ష ణంబునకు = స్థూలసూక్ష్మకారణమునకంటె వేఱైనదియు, అవస్థాత్రయసాక్షియంబ్ = జాగ్రత్స్వప్నసుషుప్త్యవస్థలఁ జూచునదియు, పంచకోశవ్యతిరిక్తంబును, = శరీరత్రయ రూపము లైన అన్నమయ, ప్రాణమయ, మనోమయ, విజ్ఞానమయ, ఆనందమయము లనుపైదుకోశములకంటె వేఱైనదియు (చర్మమాంసాదులతోఁ గూడిన స్థూలశరీర మన్న మయకోశము; ప్రాణకర్మేంద్రియములు ప్రాణమయకోశము; మనస్సు జ్ఞానేంద్రియము కలసి మనోమయకోశము; బుద్ధిజ్ఞానేంద్రియములు విజ్ఞానమయకోశము; ఈప్రాణ మయాదిమూఁడుకోశములు కలసి సూక్ష్మశరీరము, సుషుప్తియందలి యానంద మానంద మయకోశము. అదియే కారణ శరీరము), సచ్చిదానందస్వరూపంబునైన సత్యజ్ఞానా నంద స్వరూపమైనదియు నగు, కూటస్థచైతన్యమాత్రంబు=జీవసాక్షి యని చెప్పఁబడి యున్న యాత్మమాత్రమే త్వంపదలక్ష్యార్థంబు="త్వం" అనుపదమునకు విమర్శపూర్వక

ముగ నిర్ణయింపఁదగిన యర్థము. (బాగుగ విచారించి చూచిన త్వం పదమునకు "కూట స్థుఁడు" అనియే యర్థ మేర్పడును గాని జీవుఁ డని యేర్పడదు.) సమ...త్మిక-సమష్టి= సముదాయరూపములైన, శరీర = దేహములయొక్కయు, అవస్థా త్రయ = అవస్థల యొక్కయుఁ, త్రయమే, ఆత్మిక = స్వరూపముగాఁ గలది. ఐ:మాయయుఁ = ఐనట్టి మాయయును, హైశ్వానరహిరణ్యగర్భావ్యాకృతనాయకంబు = వైశ్వానరుఁ డనియు హిరణ్యగర్భుఁ డనియు అవ్యాకృతుఁ డనియు పేర్లు గలది, ఐన మాయాప్రతిబింబేశ్వర ...ఖును-ఐన=ఐనట్టియు, మాయా=మాయయును, ప్రతిబింబ=ప్రతిబింబించిన, ఈశ్వర =ఈశ్వరుఁడును. చైతన్యంబును = బ్రహ్మప్రతిబింబమును, సర్వ...లును-సర్వజ్ఞత్వ=సకల మును దెలిసికొనఁ గలుగుట, సర్వేశ్వరత్వ=సకలమును నియమింపఁ గలుగుట, సర్వాంత ర్యామిత్వ = సర్వప్రపంచమునకును అంతర్యామియై యుండుట, ఆదిగుణంబులును=అను మొదలగు నీశ్వరగుణములును, కూడి=కలసి, తత్పదవాచ్యార్థంబు - "తత్ = అది" అను పదమునకు సామాన్యముగఁ జెప్పఁదగినయర్థము. (లోకమున నుపాసకులు మొదలగు వారు "తత్=అది" అనుపదమునకు సర్వజ్ఞత్వాదిగుణయుక్తుఁ డగుపరమేశ్వరుని నర్థముగాఁ జెప్పుచున్నారు.) దేశకృత కాలకృత వస్తుకృత పరిచ్ఛేదశూన్యంబును = దేశముచేతఁగాని కాలముచేఁగాని పదార్థములచేఁగాని యేర్పఱుపఁబడు భేదము లేనిదియుం(అనఁగా సర్వదేశ కాలవస్తువులయందు వ్యాపించియుండునదియుం), స్వజాతీయవిజాతీయస్వగతభేదరహితం ఐను=తనజాతివలనఁగాని యితరజాతివలనఁగాని తనయందే యున్నయవయవములవలనఁ గాని గలుగు భేదములు లేనిదియుం, సత్యజ్ఞానానందస్వరూపంబును=సత్యజ్ఞానానందములు స్వరూపముగాఁ గలదియుం, ఐన...త్రంబు-ఐనట్టి = ఐన, పరిపూర్ణ=నిండిన, అద్వితీయ= రెండవది లేని, బ్రహ్మచైతన్యమాత్రంబు=పరబ్రహ్మరూప మగువిజ్ఞానము మాత్రమే, తత్ప దలక్ష్యార్థంబగున్ = "తత్" అను పదమునకు లక్ష్యార్థము. (అనఁగా విచారించి నిర్ణ యింపఁదగినయర్థమై యున్నది. బాగుగ విచారించిన తత్పదమునకు పరబ్రహ్మమే యర్థ మగును గాని యీశ్వరుఁడు కానేరఁడు.) విరుద్ధ=ఐక్య మగుటకు వీలుకాని, ధర్మంబు లైన = కించిద్జ్ఞత్వసర్వజ్ఞత్వాదిధర్మములుగల, వాచ్యార్థంబులతోన్ = జీవేశ్వరులతో, లక్ష్యార్థంబులకున్ = కూటస్థపరమాత్మలకు (అనఁగా త్వంపదవాచ్యార్థ మగుజీవునితో తత్పదలక్ష్యార్థ మగుబ్రహ్మమునకుఁ గాని తత్పదవాచ్యార్థమగుఈశ్వరునితో త్వంపద లక్ష్యార్థ మగుకూటస్థునకుఁగాని, ఐక్యంబు=అభేదము, సంభవింపదు=కలుగదు, కావున = కాఁబట్టి, ఒక్కదేశంబునన్ =ఒక్కచోట, ఒక్కకాలంబునన్ = ఒక్కసమయమున, ఒక్కరూపంబుననున్నపురుషునిన్ =ఒకవిధముగానున్నమనుష్యుని, వేఱొక్కదేశంబునన్ =మఱియొకస్థలమున, మఱియొక్కకాలంబునన్ = మఱియొకసమయమున, కొండొక రూపంబుచేన్ = వేఱొకరూపముతో, ఉండఁ గనుంగొని = ఉండఁగాఁ జూచి తద్దే...

బులక్-తద్దేశ=అప్పటిస్థలమును, తత్కాల = అప్పటిసమయమును,తదవస్థావిశేషంబులక్ =అప్పటి స్థితిభేదములను, ఏత...బులక్-ఏతద్దేశ=ప్రస్తుతస్థలముయొక్క, ఏతత్కాల =ప్రస్తుత సమయముయొక్క, ఏతదవస్థా=ప్రస్తుతస్థితులయొక్క, విశేషంబులక్ = భేదములను, గణించి=విచారించియుఁ, లక్షింపక = ప్రధానముగాఁజేసికొనక, లక్ష్యభూతుండైన=ప్రధానుఁడైన, అతండితండనని=ఆపురుషుఁడేవీఁడని, ఒకనిగాక్ = అభిన్ననిగా, ఎఱిఁగిన తెఱంగునక్ = తెలిసికొనినట్లు, జహదజహల్లక్షణచేతక్ = జహదజహల్లక్షణావృత్తిచే (వాచ్యార్థంబులు సంబంధించినప్పుడు దాని కనుగుణముగా నొకయర్థము నూహించి వాక్యమును సమన్వయించుటకు లక్షణావృత్తి యని పేరు. అది జహల్లక్షణ యనియు నజహల్లక్షణయనియుం జహదజహల్లక్షణయనియు మూఁడువిధములు. అందు వాచ్యార్థమును సంపూర్ణముగ వదలి యన్యార్థము నూహించుట జహల్లక్షణ, దానిని కొంచెమైనను వదలక యూహించుట యజహల్లక్షణ. విడిచియుం విడువకయూహించుట జహదజహల్లక్షణ. ఈమూఁడవలక్షణ వేదాంతశాస్త్రమునందుతక్క మఱియెచ్చటఁ గానరాదు.), మాయికంబులు = మాయాసంబంధములు, ఐన...బులక్-ఐన = అయినట్టి, ఉభయ=తత్త్వంపదములయొక్క, వాచ్యార్థంబులక్ = వాచ్యార్థములను, నిషేధించి జ్ఞానదృష్టిచే తొలగించి, ద్వివిధ...కుక్-ద్వివిధ = రెండువిధములైన, లక్ష్యార్థ = త్వంతత్పదలక్ష్యార్థములగు, చైతన్యంబులకుక్=కూటస్థ శుద్ధచైతన్యంబులకు, ఐక్యంబు=అభేదమును, తెలియుము=తెలిసికొనుము. ఇదియే=ఇదే, అసిపదార్థంబు=అసి అను మూఁడవ పదముయొక్కయర్థము. ("తత్త్వమసి = ఆశుద్ధచైతన్యము కూటస్థరూపుఁడవగు నీవే యైయున్నావు" అనుమహావాక్యముయొక్క అర్థము వివరింపఁబడెను.) ఇదియే జీవేశ్వరైక్యజ్ఞానంబు = జీవేశ్వరులయభేదమును గ్రహించుట యన్న నిదియే. ఇదియే మహావాక్యార్థంబు = మహావాక్యమున కిదియే యర్థము. ఇఁకక్ = ఇఁక, జీవబ్రహ్మైక్యంబు = జీవునకును బ్రహ్మకును గలయభేదమును, ఉపదేశించెదను = బోధించెదను, ఆకర్ణింపుము=వినుము. అని, మఱియుక్, ఇట్లనియె.

తా. వేదములయం దీవిషయము మహావాక్యముల మూలమున వివరింపఁబడియున్నది. ఆమహావాక్యములు నాలుగు; అన్నియు సమానార్థముకలేయగుటచేతఛాందోగ్యోపనిషత్తునందలి 'తత్త్వమసి'="నీవే ఆయీశ్వరుఁడవై యున్నాఁడవు" అనునొకమహావాక్యముయొక్క యర్థమును వివరించెదను. ఆమహావాక్యమునందలి "త్వం"="నీవు" అనుపదముచే సామాన్యముగా వ్యష్టిస్థూలసూక్ష్మకారణశరీరములును వ్యష్టిజాగ్రత్స్వప్నసుషుప్త్యవస్థలును విశ్వతైజసప్రాజ్ఞులును భ్రాంతివలన నున్నట్లు తలంపఁబడుచున్న కించిద్జ్ఞత్వాది గుణంబులును (అనఁగా వ్యష్టిదేహములే) తానుగాఁ దలం

చుచు జాగ్రదాదుల ననుభవించుచుఁ గించిద్జ్ఞుఁడ ననుకొనుచు నుండువిశ్వతైజసప్రాజ్ఞ భేదములు గలజీవుఁడు చెప్పఁబడుచున్నాఁడు. ఈయర్థము (అనఁగా "త్వం" "జీవుఁడు" అను నర్థము) భ్రాంతులయనుభవమునుబట్టి చెప్పఁబడునదియేకాని విచారదృష్టిచే జూచిన సిద్ధాంతమగునది కాదు. అట్టి యర్థమునకే వాచ్యార్థ మని పేరు. బాగుగ విచారించినచో నీదేహాములు కాని యవస్థలు కాని కించిజ్ఞత్వాదిగుణములుకాని యథార్థములుకాక కేవలము భ్రాంతి సిద్ధములే. కావున నీదేహాముల కంటె వేఱై యవస్థలకు సాక్షియై పంచకోశములకు (ఈకోశములు క్రమముగ గ్రంథమునఁ జే వివరింపఁబడును.) నతీతుఁడై సత్యజ్ఞానానందస్వరూపుఁడై యున్నకూటస్థుఁడె యీత్వంపదమున కర్థము. ఇట్లు నిర్ణయింపఁబడిన (లేక ఊహింపఁబడిన) యర్థమునకు లక్ష్యార్థ మని పేరు. త్వంపద మును గూర్చి వివరించిన విధమునఁ జే "త్వత్" = "ఆఈశ్వరుఁడు" అనుపదమునకుఁగూడ సమష్టి స్థూలసూక్ష్మకారణశరీరంబులును సమష్టిజాగ్రత్స్వప్నసుషుప్తులును వాని నభిమానించువిరాట్పురుషహిరణ్యగర్భావ్యాకృతులును వారికి (లేక అభేదములు గల ఈశ్వరునకు) నున్న వని తలంపఁబడుచున్న సర్వజ్ఞత్వాదిగుణంబులును వాచ్యార్థము.

వీనితో సంబంధింపక నిర్గుణమై సర్వదేశసర్వకాలసర్వావస్థలయం దొక్కరీతిగ వ్యాపించి యద్వితీయమై యున్నపరబ్రహ్మమే లక్ష్యార్థము. అసి = అయియున్నాఁడవు అనుపదమునకు "పైఁజెప్పినరెండర్థములు నొక్కటియే" యనుటయే యర్థ మని స్పష్టము గనే తెలియుచున్నది.

ఇచ్చట నొకవిశేషము కలదు. ఒకవాక్యము నన్వయింపవలసినప్పుడు శక్తినిఁగాని లక్షణనుగాని యాశ్రయింపవలయును. శక్తి యనఁగా పదములకుఁ గలస్వతస్సిద్ధమైన యర్థము; లక్షణ యనఁగా కేవలము శక్తి నాశ్రయించినఁ దాత్పర్యమునకు వాని కలుగునేని యప్పుడు శక్య మగు శక్తిచే బోధింపఁబడిన పదార్థమునకు సంబంధించిన మఱి యొకదానిని తాత్పర్య మనుకూలముగ దెచ్చి కాని యర్థము చెప్పఁటఁ. అందును శక్యమును సంపూర్ణముగ నదలుటయుఁ, వదలకుండుటయుఁ గూడ కలదు. ఇట్టిలక్షణలకుఁ గ్రమముగ జహల్లక్షణ యనియుఁ నజహల్లక్షణ యఁటయుఁ బేర్లు. ప్రస్తుతవాక్యము నన్వయించుట కీరెండులక్షణములును బనికిరావు. ఎట్లనిన: ఇచ్చట శక్యములు (శక్తిచేఁ దెలియఁ జేయఁబడునవి.) వాచ్యార్థములే! అవి పరస్పరవిరుద్ధములు. కావున ఈపదార్థము (ఐక్యము) అన్వయింపదు. విరుద్ధముల కైక్యము కుదురదుకదా! ఈకారణమువలన ప్రస్తుతవాక్యము నన్వయించునప్పుడు శక్తి నాశ్రయించుటకు వీలులేదు. ఇఁక లక్షణ నాశ్రయింత మన్నను జహల్లక్షణ పనికిరాదు. వాచ్యార్థముల సంపూర్ణముగ వదలినచో నైక్యము స్వతస్సిద్ధమే కావునను, జీవేశ్వరులే యప్పుడు లేరు కావునను వాక్యమే నిర

ర్థకమగును. జీవేశ్వరులే లేకున్న "జీవేశ్వరైక్యము" అనునది ఎచ్చటనుండి వచ్చును? అజహల్లక్షణయును పనికి రాదు. వాచ్యార్థముల సంపూర్ణముగ విడువనిచో నైక్యము కుదురనని మొదటనే చెప్పియున్నానుకదా! కావున నీవాక్యమును (మహావాక్యముల సమన్వయించుటకై) వేదాంతశాస్త్రమున "శక్యమును విడిచియు విడువకుండుట" యను నదియే స్వరూపము గాగల మూఁడవలక్షణను "జహదజహల్లక్షణ" యను పేరుతో నంగీకరించి యున్నారు. ఇదియును లోకానుభవమునకు విరుద్ధము కాదు. ఒకపురుషుని నొకకాలమున నొకస్థలమున నొకవేషముతోఁ జూచినవాఁడు మఱియొకకాలమున మఱి యొకదేశమున మఱియొకవేషముతో నాపురుషునే చూచి "వాఁడే వీఁడు" అని గుఱు తించుచున్నాఁడు ఇది ప్రత్యక్షమే కదా! ఇచ్చట "వాఁడే వీఁడు" "వాఁడును వీఁడును ఒక్కటియే" అనువాక్యమును సమన్వయించుట ఎట్లు? "వాఁడు" అనఁగా: మొట్ట మొదటఁ జూడఁబడిన దేశకాలాదులతోఁ గూడినవాఁడు. "వీఁడు" అనఁగా ప్రస్తుత దేశకాలములతోఁ గూడినవాఁడు, ఇప్పుడు వాచ్యార్థములైన పూర్వప్రస్తుత దేశకాల యుక్తపురుషులకు నైక్యము జహదజహల్లక్షణలచేఁ గాని శక్తిచేఁ గాని కుదురదు. కావున దేశకాలములకు సంపూర్ణముగఁ ద్రోసివేయక వివేకదృష్టితోమాత్రము తొలఁగించి లక్ష్యార్థము లగుతూటస్థబ్రహ్మలకు జహదజహల్లక్షణచే నైక్యము చెప్పవలయును. ఇదియే మహావాక్యార్థము. ఓయాంజనేయా! జీవేశ్వరైక్యమును గూర్చి వేద మీవిధముగ "అహం బ్రహ్మాస్మి"=నేనే (కూటస్థుఁడనే) బ్రహ్మము నైయున్నాను" "అయమాత్మా బ్రహ్మ" = "ఈయాత్మయే (జీవుఁడే కూటస్థుఁడే) బ్రహ్మము" "ప్రజ్ఞానం బ్రహ్మ" = "జ్ఞానరూపుఁడగుజీవుఁడే (కూటస్థుఁడే) బ్రహ్మము" అను మహావాక్యములచేతఁ గూడ జీవేశ్వరైక్యమును బ్రకటించుచున్నది. యని తెలిసికొనుము. ఇఁకమీఁద జీవబ్రహ్మైక్య మును దెల్పెదను. ఓగౌరీ! శ్రీరాముఁడీవిధముగ సమస్తమును వివరించి జీవబ్రహ్మైక్య మునుంగూర్చి యాంజనేయునితో నిట్లనియె.

✦ జీవబ్రహ్మైక్యవిచారము ✦

సీ. గగనరజ్జుస్థాణుమృగతృష్ణికాశుక్తి
తత్తులాదిమధ్యమాంతములయందు
స్వస్వభానములచే వసియించి యన్నియు
వరుసతో నజ్ఞానవళయమువలన

నీలతా హిమనుష్యనీరరౌప్యంబు లై
కనుపట్టి వివరించి కాంచునెడలఁ
గల్పితరూపముల్ గడుమిథ్య లై పోవఁ
దత్త్వంబు లైనచందమున నాత్ముఁ
తే. డయ్యు నతఁడు ననాత్మవిద్యాత్మశక్తి
వలన జీవుఁడై తోఁచి కేవలనిజస్వ
రూపము నెఱుంగుచోఁ బూర్వరూప ముడిగి
యద్వయానందమూర్తియై యలరు ననఘ! 63

టీ. అనఘ = దోషరహితుఁడ వగునాంజనేయా! ౪౪...తతులు-గగన = ఆకాశము, రజ్జు=త్రాడు, స్థాణు=స్తంభము, మృగతృష్ణికా=ఎండమావులు, శుక్తి = ముత్యపు చిప్ప, తతులు = వీనిసమూహములు, ఆది...యందున్-ఆది = మొదటను, మధ్యము = నడుమను, అంతములయందున్ = తుదను (అనఁగా: ఉత్పత్తిస్థితినాశములయందు), స్వస్వభావములచేతన్ = తమస్వరూపములతో, వసియించి = ఉండి, అన్నియున్ = ఈవైఁ జెప్పినగగనాదు లన్నియును, వరుసతోన్ = క్రమముగా, అజ్ఞానవశమువలనన్ - అజ్ఞాన = భ్రాంతికి, వశమువలనన్ = లోఁబడియుండుటచేత (అనఁగా: పురుషునికి (ద్రష్టకు) భ్రాంతికలుగుటవలన), నీ...లై-నీలత=నలుపు, అహి = సర్పము, మనుష్య = మనుష్యుఁడు, నీర = నీరు, రౌప్యంబులై = వెండియునై (అనఁగా: ఆకాశము నల్లనిదిగాను త్రాడు సర్పముగాను స్తంభము పురుషుఁడుగాను, ఎండమావులు జలముగాను, శుక్తి రజతముగాను), కనుపట్టి = కనఁబడి, వివరించి = బాగుగ విమర్శించి, కాంచునెడలన్ = చూచినట్లైన, కల్పి...ముల్-కల్పిత = అజ్ఞానముచేఁ గల్పింపఁబడిన, రూపముల్ = నలుపు సర్పమువలె అగురూపములు, కడున్ = మిక్కిలి, మిథ్యలై = ఆభాసమాత్రములై (అనఁగా: ఉన్నట్లు దోఁచుచు లేనివై), పోవన్ = పోఁగా, తత్త్వంబులైనచందమునన్ = ఆయాకాశాదులు స్వస్వరూపములతో నిలుచునట్లు, ఆత్ముఁడు = పరబ్రహ్మము, ఆత్ముఁడయ్యున్ = ఎల్లప్పుడును స్వభావరూపముతో నుండువాఁడే యైనను, అనా...లనన్ - అనాది = ఆది లేని, అవిద్యా = అవిద్య యనెడు, ఆత్మ = తన యొక్క, శక్తివలనన్ = శక్తిచేత, జీవుఁడై తోఁచి=అవిద్యాప్రతిబింబ మగుజీవుఁడుగా తనకుఁదానే తోఁచి, కేవలనిజస్వరూపమున్-కేవల = నిర్మలమైన (లేక ఏక మైన), నిజస్వరూపమున్ = స్వస్వరూపమును, ఎఱుఁగుచోన్ = తెలిసికొనినప్పుడు, పూర్వ రూప ముడిగి = వెనుకటిభ్రాంతిసిద్ధరూపమును మాని, అద్వ . యై=అద్వయ = రెండవది లేని, ఆనందమూర్తియై = పరమానందమే రూపముగాఁ గలవాఁడై, అలరున్ = ఒప్పును.

తా. ఓ దోషరహితుఁడా! ఇదివఱకుఁ జేసినవివరణమువలననే జీవేశ్వరులవలె జీవబ్రహ్మలుకూడ భిన్నులు కారని స్పష్టము చేయఁబడియే యున్నది. అయినను ఱచ్చట అవిద్యామాయలును వానివలనఁ గలిగిన వ్యష్టిసమష్టులును కల వనియు వానిని జ్ఞానముచే బాధింపవలయుం ననియు నిష్కర్షు ప్రతిబింబములు లేవు. (అనఁగా: తోఁచుటయే కాని యథార్థస్థితిలో లేవు) కావున జీవేశ్వరు లొక్కటియే యనియుఁ జెలిసికొనవలయుం ననిచెప్పియున్నాను. ఇప్పుడు ప్రపంచసృష్టియే యసత్యము కావున ప్రతిబింబములు కలుగనే లేదని చెప్పుచున్నా నని తెలిసికొనవలయును. అది యెట్టి నిన: ఆకసము త్రాడు స్తంభము ఎండమావులు ముత్తెపుచిప్ప అనునవి త్రికాలములయందును స్వస్వరూపముతోనున్నవే కాని యేమార్పులను యథార్థస్థితిలోఁ బొందవు. ఇట్లుండియుం నజ్ఞానమువలన (లేక భ్రాంతివలన) నాకాశము నల్లనిదిగాను త్రాడు పామువగాను స్తంభము పురుషుఁడుగాను ఎండమావులు నీరుగాను ముత్యపుచిప్ప వెండిగాను తోఁచును. ఈనలుపు పాము మొదలగునవి యెప్పటికిని లే వనుటయు ఆకాశము త్రాడు మొదలగునవి ఎప్పటికిని స్వస్వరూపముతోనే యున్న వనుటయుం జ్ఞానమువలన నలుపు మొదలగు భ్రాంతి తొలఁగి యాకాశాదులతత్త్వము తెలియఁబడిన మరల నానలుపు పాము మొదలగునవి గానరా వనుటయు శూన్యములే యగు ననుటయు లోకానుభవమువలన నెల్లరకు స్పష్టమే. ఈవిధముగనే పరబ్రహ్మముకూడ సర్వకాలముల యందు స్వస్వరూపముతోనే యున్నాఁడు. ఆకాశాదులయందు నీలత్వాదులు లేనట్లాయనయందు జీవత్వాదులు లేవు. భ్రాంతివలన (అనఁగా: ననాది యని చెప్పఁబడియున్న మాయాశక్తివలన, లేక యవిద్యవలన) నాయనయం దిది (జీవత్వము) యారోపింపఁబడుచున్నది. కావున నా భ్రాంతి తొలఁగఁగనె భ్రాంతికల్పిత మగుజీవత్వము శూన్యమగును. అప్పుడు బ్రహ్మమునకంటె వే ఱగుజీవుఁడే యుండఁడు, సర్వము నొక్కటియే యని తెలిసికొనవలయును.

వ. ఇవ్విధంబున రజ్జ్వజ్ఞానంబువలన రజ్జువునందు భుజంగం బారోపితంబయి యాప్తవాక్యములచేతఁ దత్సర్పభ్రాంతివినాశం బగు చుండ రజ్జువు రజ్జు వైనతెఱంగున నఖండసచ్చిదానందస్వరూపుం డాత్మా జ్ఞానంబువలనఁ దనకుఁ దాన జీవుం డయి తోఁచి యనంతరంబున శ్రీగురువాక్యంబుచేత నీవు జీవుండవు గావు. పరిపూర్ణచైతన్యమాత్రుండవని యెప్పుడు బోధితుం డగు నప్పు డాతండు దేహేంద్రియప్రాణమనోబుద్ధిచిత్తాహంకారాత్మభ్రాంతి నివర్తించుచుండఁ బ్రత్యగభిన్నాద్వితీయబ్రహ్మచైతన్యమాత్రుం డగు నిదిజీవబ్రహ్మైక్యం బింకనోంకారస్వరూపం బెఱింగించెద వినుమని యిట్లనిరి. 64

టీ. ఇవ్విధంబునక్ = ఇట్లు, రజ్జ్వజ్ఞానంబువలనక్ = రజ్జువనుజ్ఞానము లేకపోవు టచే, రజ్జువునందుక్ =ఆ త్రాటియందు, భుజంగంబు=సర్పము, ఆరోపితం బయి = ఆరో పింపఁబడి, ఆప్తవాక్యములచేతక్ = హితులమాటలచే, తత్సర్పభ్రాంతి = సర్ప మనెడు భ్రాంతి, వినాశం బగుచుండక్ = నశింపఁగా, రజ్జువు రజ్జు వైనతెఱఁగునక్ = త్రాడు త్రాడే యైనట్లు (అనఁగా: స్వస్వరూపముతో నిలిచినట్లు), అఖం...డు-అఖండ = భేద ములు లేని, సచ్చిదానందస్వరూపుండు = సత్యజ్ఞానానందస్వరూపుఁ డగుపరబ్రహ్మము, ఆత్మాజ్ఞానంబువలనక్ =తనయం దున్నయజ్ఞానమువలన, తనకుక్, తాన = తానే, జీవుం డై తోఁచి=జీవరూపముతో కానఁబడి, అనంతరంబునక్ = తరువాత, శ్రీ...చేతక్-శ్రీ=జ్ఞానసంపన్నుఁడైన, గురు=సద్గురువుయొక్క, వాక్యంబుచేతక్ =ఉపదేశముచే, నీవు జీవుండవు గావు=ఈజీవస్వరూపము నీకు యథార్థ మైనదికాదు. పరిపూర్ణచైతన్యమాత్రుండ వని=సర్వపరిపూర్ణ మగుపరబ్రహ్మరూపమే నీ దని, ఎప్పుడు = ఏసమయమున, బోధితుం డగుక్ =బోధింపఁబడునో, అప్పుడు=ఆసమయమున, అతండు=ఆయాత్మ, దేహేం... భ్రాంతి-దేహ=దేహమునందును, ఇంద్రియ=ఇంద్రియములందును, ప్రాణ = ప్రాణము లందును, మన=మనస్సునందును, బుద్ధి=బుద్ధియందును, చిత్త = చిత్తమునందును, అహం కార = అహంకారమునందును గల, ఆత్మ = నే ననెడి (అనఁగా: శరీరాదులే నే ననెడి), భ్రాంతి=భ్రమ (లేక అజ్ఞానము), నివర్తించుచుండక్ = నశింపఁగా, ప్రత్య...డగుక్-ప్రత్యక్ = కూటస్థునకంటె, అభిన్న=వేఱుకాని, అద్వితీయ = రెండవది లేని, బ్రహ్మ మెలినిండొనవలయం ననుట) ఇంకక్ =ఇఁకమీఁద, ఓంకారస్వరూపంబు=ప్రణవముయొక్క-చైతన్యమాత్రుండగుక్ =జ్ఞానరూపుఁ డగుపరబ్రహ్మమే యగును. ఇది జీవ బ్రహ్మైక్యంబు= ఇదియే జీవునకును బ్రహ్మమునకును గలయభేదము. (అనఁగా: యిట్లు జీవబ్రహ్మైక్యమును తత్త్వమును, ఎఱిఁగించెదక్ = తెలియఁజేసెదను. వినుమని, ఇట్లు, అనియెక్.

తా. ఈవిధమున భ్రాంతివలన త్రాడు పామై తోఁచి యాప్తుఁ డగుపురుషుని వాక్యమువలన (అనఁగా: "ఇది పాము కాదు త్రాడు" అనువాక్యమువలన) భ్రాంతి తొలంగఁగానే యా త్రాడు త్రాడై స్వస్వరూపముతో నిలుచును. అట్లే అనాది యగు నవిద్యవలన నాత్మ తనకుతానే జీవుఁడై తోఁచుచున్నాఁడు. తనకంటె నన్య మగుపదా ర్థమే లేదు. కావున నవిద్యకుఁ గూడఁ దానే యాధారభూతుఁడు కావలయును. దానిచేఁ దానే తిరస్కరింపఁబడవలయును. మరల దానే (బ్రహ్మమే) దానిని జయింప వలయును కదా! ఇట్లగుటచేఁ "బ్రహ్మము తనకుఁ దానే జీవుఁడైతోఁచెను" అనుటవలన దోష మేమియును లేదు. అవిద్య యనునది సత్యబ్రహ్మమునకు వాస్తవ మగుతిరస్కార మును గలిగించునది యగునేని యిట్లు చెప్పుట దోష మగును కాని యిట్లు చెప్పుట లోకాను

భవము ననుసరించి శిష్యులఁ గ్రమక్రమంబుగా నుద్ధరించుటకై చెప్పఁబడినదేకాని వేఱు కాదు కదా. ప్రకృతము తనకుఁదానే జీవుఁడై తోఁచిన బ్రహ్మము సద్గురువాక్యముల వలన [అనఁగాఁ "నీవు జీవుఁడవు కావున సర్వపరిపూర్ణజ్ఞానస్వరూపుఁడవు(బ్రహ్మస్వరూపుఁడవు) "అది భ్రాంతివలన నిట్లు తోఁచుటయే కాని యిందు వాస్తవమేమియు లేదు" అనువాక్యములవలన] భ్రాంతి తొలంగఁగానే యంతకుమునుపు "దేహేంద్రియప్రాణ బుద్ధిమనోహంకారములె తాను" అని తలంచుచుండుటను మాని స్వస్వరూపమాత్రుఁడై నిలుచును. అజ్ఞానస్థితి ననుసరించియే గురుశిష్యభేదము చెప్పఁబడెనని తెలిసికొనవలయును. "చోద్యం వా పరిహారో వా క్రియతాం ద్వైతభావయా" "భేదము నాశ్రయించియే పూర్వపక్షములును సిద్ధాంతములును చేయఁబడవలయును" అను మొదలగు ప్రమాణముల వలన భేదము నాశ్రయింపనియెడల మాటలాడుటకే వీలులేదు. కర్మలును జన్మయు చిత్తశుద్ధియు బంధంబును మోక్షమును సర్వము నవిద్యాకల్పిత మగు నభిమానమువలనఁ గలిగినదియే కాని వేఱుకాదు. కావున జీవబ్రహ్మ లెప్పటికిని భిన్నులు కారు. ఓగౌరీ! ఈవిధముగా జీవబ్రహ్మైక్యము నుపదేశించి యుపాసనార్థమై యోంకారస్వరూపమును దెలుపు వాఁడై రామచంద్రుఁ డాంజనేయున కిట్లనియె.

ఓంకారస్వరూపనిరూపణము

సీ. ఘనతరదేహాజాగ్రద్విశ్వవై రాజ
సు లకారమాత్రమా సుగుణధుర్య !
తనువిగ్రహాస్వప్నతైజససూత్రాత్మ
కులు నుకారార్థ మో లలితచరిత !
పృథులకారణసుషుప్తిప్రాజ్ఞసర్వేశ్వ
రుల్మకారార్థ మా రుచిరవర్ణ !
సంతతపరిపూర్ణసచ్చిదానందాత్మ
తత్త్వ మోంకార మా సత్యమూర్తి !

తే. యట్లు గావున వర్ణత్రయాత్మకం బ
నాత్మ రూపక మైనవాచ్యార్థ మగుటఁ
గాను బ్రణవస్వరూపుఁడ నే నటంచుఁ
దెలిసి భావింపవలయు నిర్మలవిచార ! 65

టీ. సుగుణధుర్య = సద్గుణవంతులలో శ్రేష్ఠుఁడా! ఘన...నులు-ఘనతరదేహా= స్థూలమగఁ గానవచ్చునట్టివ్యష్టిసమష్ట్యాత్మక మగు స్థూలదేహాము, జాగ్రత్=వ్యష్టిసమ

ష్ట్యాత్మక మగుజాగ్రదవస్థ, విశ్వ = వ్యష్టిస్థూలజాగ్రదభిమాని యగువిశ్వుఁ డనుజీవుఁడు, వై రాజసులు = సమష్టిస్థూలజాగ్రదభిమాని యగువిరాట్పురుషుఁ డను నీశ్వరుఁడు, అను వీదందఱు, అకారమాత్రమూ = ప్రణవావయవమైన అకారమునకు అర్థమగును. తను ..లును-తనువిగ్రహా = వ్యష్టిసమష్ట్యాత్మకసూక్ష్మశరీరము, స్వప్న = వ్యష్టిసమష్ట్యాత్మకస్వప్నావస్థ, తైజస = వ్యష్టిసూక్ష్మస్వప్నాభిమాని యగుతైజసుఁ డనుజీవుఁడు సూత్రాత్మకులును = సమష్టిసూక్ష్మస్వప్నాభిమాని యగుసూత్రాత్ముఁడగు నీశ్వరుఁడును, గలసి, ఉకారార్థమూ=ప్రణవావయవ మగు నుకారమున కర్థమగును. రుచిరవర్ణ = మనోహర మగుశరీరకాంతిగలవాఁడా! పృథు...రుల-పృథుల = అధికమైన, కారణ = వ్యష్టిసమష్ట్యాత్మకకారణశరీరము, సుషుప్తి = వ్యష్టిసమష్ట్యాత్మకసుషుప్త్యవస్థ, ప్రాజ్ఞేశ్వరులు = వ్యష్టికారణసుషుప్త్యభిమాని యగుప్రాజ్ఞుఁడనుజీవుఁడు, సమష్టికారణసుషుప్త్యభిమాని యగునవ్యాకృతుఁ డనునీశ్వరుఁడును, మకారార్థమూ = ప్రణవావయవ మగుమకారమున కర్థ మగును. సత్యమూర్తీ = సత్యవాది, సంత...ము-సంతత=ఎల్లప్పుడును, పరిపూర్ణ = నిండియున్న, సత్ = సత్యస్వరూపమైనట్టియు, చిత్ = జ్ఞానస్వరూపమైనట్టియు, ఆనంద = పరమానందస్వరూప మైనట్టియు, ఆత్మతత్త్వము = ఆత్మయొక్క యథార్థస్వరూపము, ఓంకారమూ = ఓంకారమున కర్థమగును. (ఆర్ధమాత్రకు పరబ్రహ్మయని యర్థ మనుట. ఈయర్ధమాత్ర మకారముపై నున్నదని తెలిసికొనవలయును.) ఆట్లు కావునన్, వర్ణత్రయాత్మకము = అకార ఉకార మకారరూపమైనట్టి ప్రణవముయొక్క యర్థము, అనాత్మరూపకమైన = అనాత్మయే (బ్రహ్మముకాని ప్రపంచము) స్వరూపముగాఁగల, వాచ్యార్థ మగటన్ = చెప్పఁదగినయర్థము మాత్రమే యై యుండుటచేత, కాను = నే నావాచ్యార్థ రూపుఁడను కానేరను ప్రణవస్వరూపుఁడన్ = సర్వభేదవినిర్ముక్త మగునోంకారమే స్వరూపముగా గలవాఁడనే, నే నటంచున్ = నేను అని (ఆ ఓంకారమునకు లక్ష్యార్థమగుపరబ్రహ్మమునకును నాకును భేదము లే దనిరి.) తెలిసి = గ్రహించి, భావింపవలయు = ధ్యానము చేయవలయును. శ్లో. "అష్టాంగం చ చతుష్పాదం త్రిస్థానం పంచదైవతం, ఓమి త్యేవం న జానాతి బ్రాహ్మణో న భవే త్సహి."

తా. చక్కనిజ్ఞానముగలిగి సద్గుణములచేనొప్పుచు శుద్ధసత్త్వమయుండవై నిర్దోష మగుచర్యగల వానరశ్రేష్ఠా! సమష్టివ్యష్టిస్థూలశరీరములును సమష్టివ్యష్టిజాగ్రదవస్థలును విరాట్పురుషవిశ్వులును గలసి యోంకారములోనియకారమున కర్థము. ఇట్లే వ్యష్టిసమష్టి సూక్ష్మదేహస్వప్నావస్థలును వాని నభిమానించుతైజసహిరణ్యగర్భులును గలసి యోంకారములోని యకారమున కర్థము. సమష్టివ్యష్టికారణశరీరసుషుప్త్యవస్థలును

వాని నభిమానించు సర్వేశ్వరప్రాజ్ఞులును గలసి యోంకారమునందలి మకారమున కర్థము. అ ఉ మ అను మూఁడక్షరములును గలసి యోంకార మయ్యెను [అ ! ఉ ! ఓ (ఆద్గుణః) ఓ+మ్=ఓం] ఇప్పుడు చెప్పఁబడినవి యీ యకారాదుల వాచ్యార్థములు. గర్వవ్యాపకుఁడై సత్యజ్ఞానానందస్వరూపుఁడై యున్నపరబ్రహ్మమే యోంకారమునకు లక్ష్యార్థము ఈవిషయము నెఱిఁగి వాక్యార్థములు భ్రాంతికల్పితము లగుటచే నసత్య ములు. కావ్రన "ఆవాచ్యార్థములు నేనుకాను" అనియు "లక్ష్యార్థమగుబ్రహ్మమే నేను" అనియు నిశ్చయించుకొనవలయును. మనోదార్ఢ్యము కలుగుటకై పూర్వోక్తనిశ్చయ పూర్వకముగా నాయోంకారమును జపింపవలయును.

అవ. వైఁ జెప్పినయర్థమునే వివరించుచున్నాఁడు:—

వ. ఇట్లు దేహత్రయావస్థాత్రయతాపత్రయసుఖత్రయకర్మత్రయకర్తృ త్రయబుద్ధిత్రయశ్రద్ధాత్రయ ధృతిత్రయగుణత్రయశక్తిత్రయకాల త్రయ లోకత్రయ దేవత్రయ మూర్తిత్రయ వృత్తిత్రయ స్థాన త్రయజీవత్రయేశ్వరత్రయవిరక్తిత్రయ భక్తిత్రయ దీక్షాత్రయ నేత్రత్రయలక్ష్యత్రయ జ్ఞానత్రయ మండలత్రయ ముక్తిత్రయా త్మకంబయిన వర్ణత్రయం బారోపితం బయినవాచ్యార్థంబు గావున నేతత్సర్వంబుం గ్రమంబున నకారంబున నకారంబు నుకారంబున నుకారంబు మకారంబున బుకారంబు నోంకారంబునం బ్రవిలాపంబు నొందించి యంతటఁ దత్ప్రవిలాపంబును విశ్వాధిష్ఠానంబుఁ బరి పూర్ణంబు దురీయంబునక్షరంబు లక్ష్యార్థంబు నయినశుద్ధోంకార మాత్రంబుగా నవలోకించి నిరంతరంబు దత్స్వరూపమాత్రుండ వై ప్రకాశింపుము.

టీ. ఇట్లు = ఈవిధముగా, దేహత్రయ = స్థూలసూక్ష్మకారణము లనుమూఁడు దేహములును, అవస్థాత్రయ = జాగ్రత్స్వప్నసుషుప్తు లనుమూఁడవస్థలును, తాపత్రయ = ఆధ్యాత్మిక ఆధిదైవిక ఆధిభౌతికములను త్రివిధతాపములును, సుఖత్రయ = విష యానందవాసనానందబ్రహ్మానందము లనుత్రివిధానందములును, (శబ్దాదులవలనఁ గలుగు నానందము విషయానందము. మనస్సునందలి తలంపువలనఁ గలుగునానందము వాస నానందము. బ్రహ్మజ్ఞానమువలనఁ గలుగునానందము బ్రహ్మానందము.) కర్మత్రయ = పుణ్య పాప మిశ్రము లను త్రివిధకర్మలును కర్తృత్రయ = జీవేశ్వరకూటస్థ లను త్రివిధకర్తలును (జీవుఁడు స్వయముగ నాచరించువాఁడు. ఈశ్వరుఁ డట్లా ర్పించుఁ జేయువాఁడు. కూటస్థుఁడు తన సన్నిధానమాత్రమున సర్వమును ప్రవర్తింపఁ

జేయునట్టివాఁడు), బుద్ధిత్రయ = సాత్త్వికరాజసతామసబుద్ధులు మూఁడును, శ్రద్ధా త్రయ=సాత్త్వికరాజసతామసశ్రద్ధలు మూఁడును, ధృతిత్రయ = సత్త్వరజస్తమో ధృతులు (ధైర్యములు) మూఁడును, గుణత్రయ=సత్త్వరజస్తమోగుణములు మూఁడును, శక్తిత్రయ=ఇచ్ఛాజ్ఞానక్రియాశక్తులుమూఁడును, కాలత్రయ = భూతభవిష్యద్వర్తమాన కాలములు మూఁడును, లోకత్రయ = స్వర్గమర్త్యపాతాళలోకములును, దేవత్రయ = వసురుద్రాదిత్యులును, మూర్తిత్రయ = బ్రహ్మవిష్ణుమహేశ్వరులును, వృత్తిత్రయ=శాంతి ఘోరమూఢవృత్తులును, (ఇవి క్రమముగా సత్త్వరజస్తమోగుణములవృత్తులు.) స్థాన త్రయ = నాభిహృదయభ్రూమధ్యములును, జీవత్రయ = విశ్వతైజసప్రాజ్ఞులును, ఈశ్వ రత్రయ = అవ్యాకృతహిరణ్యగర్భవిరాట్పురుషులును, విరక్తిత్రయ = ఐహికాముష్మిక మిశ్ర వైరాగ్యములును, భక్తిత్రయ = బాహ్యభక్తి, అనన్యభక్తి, ఏకాంతభక్తులును, దీక్షాత్రయ = దృగ్వాక్స్పర్శదీక్షలును, (గురువు తనదృష్టిని శిష్యునినేత్రములయం దునిచి దానిమూలమున వానికల్మషమునఁ దొలఁగించుట దృగ్దీక్ష. ఉపదేశరూపమున వానిమన స్సును నిర్మలముఁ జేయుట వాగ్దీక్ష హస్తస్పర్శమువలన బరిశుద్ధునిఁ జేయుట స్పర్శదీక్ష. ఈదీక్షలే యిప్పుడు వినోదార్థముగ నుపయోగింపఁబడు నాకర్షణీవిద్య.) నేత్రత్రయ = జ్ఞాననేత్రమునో గలసి మూఁడునేత్రములును (లేక భ్రూమధ్యమును మూఁడవనేత్ర ముగా గ్రహింతురు గావున దానితోఁ గూడ మూఁడు నేత్రములును), లక్ష్యత్రయ = అంతరమధ్యబాహ్యలక్ష్యములును, జ్ఞానత్రయ=సంజ్ఞానవిజ్ఞానప్రజ్ఞానములును, (పరోక్ష పరోక్షజ్ఞానములకును పరజీవునకు నివి క్రమముగా పేర్లు.) మండలత్రయ = సూర్య చంద్రాగ్నిమండలములును, ముక్తిత్రయ = జీవన్ముక్తివిదేహముక్తిక్రమముక్తులును (జీవ బ్రహ్మైక్యజ్ఞానము కలవాఁడు ప్రారబ్ధకర్మము ననుభవించుటకై శరీరమునందు నిలిచి నంతకాలము ననుభవించుస్థితి జీవన్ముక్తి. మిదప కలుగునఖండైక్యము విదేహముక్తి. ఉపాసకులు బ్రహ్మలోకమునకుఁ జని యచట కొంతకాల ముండి పరిశుద్ధులై యా బ్రహ్మ తోఁగూడ ముక్తినిఁ జెందుదురు. ఇది క్రమముక్తి. ఆత్మకంబైన = స్వరూపముగాఁ గల, వర్ణత్రయంబు=అకార ఉకార మకారములు (అనఁగా వాని కర్థ మని చెప్పఁబడియున్న దేవతలు), ఆరోపితంబైన=యథార్థమైనదిగాక కేవల మారోపితము మాత్ర మే యైన, వాచ్యార్థంబు గావునన్=వాచ్యార్థము కాఁబట్టి (అనఁగా: నా యర్థము సామాన్యముగఁ జెప్పఁదగినదే కాని విచారము చేసిన యథార్థము, కాదు గావున), ఏతత్సర్వంబున్ = ఈవాచ్యార్థము నంతయును, క్రమంబునన్=వరుసగా, అకారంబునన్ = అకారమునందు, అకారంబున్=అకారార్థమును, ఉకారంబునన్=ఉకారమునందు, ఉకారంబున్ = ఉకా రార్థమును, మకారంబునన్=మకారమునందు, మకారంబున్ = మకారార్థమును, ఓంకా రంబునన్ = ఓంకార మని చెప్పఁబడు నర్థమాత్రయం దీస్వరమును, ప్రవిలాపంబు

నొందించి=చేర్చి, అంతట=పిదప, తత్పదవిలాపంబుక=ఆచేరికను, విశ్వాధిష్ఠానంబును= సమస్తప్రపంచమున కాధార మైనట్టియు, పరిపూర్ణంబును = సర్వపరిపూర్ణ మైనట్టియు, తురీయంబును=తురీయావస్థాస్వరూప మైనట్టియు (ఉన్మన్యవస్థారూప మైనట్టియు, లేక ప్రణవమునకు నాలుగుపాదములు కల వని చెప్పఁబడియున్నది. కావున శుద్ధబ్రహ్మమయ మగునానాల్గవపాదమే స్వరూపముగాఁ గలిగినట్టియు) అక్షరంబులు = నాశరహిత మైన ట్టియు, లక్ష్యార్థంబును = పైఁజెప్పిన ఓంకారమునకు లక్ష్యార్థభూత మైనట్టియు, ఐన .. బుగాక-ఐన, శుద్ధ=నిర్మలమైన, ఓంకారమాత్రంబుగాక = అర్థమాత్ర తురీయాతు రీయము వికల్పానికల్పము అని చెప్పఁదగిన ప్రణవముగా, అవలోకించి = చూచి, నిరంత రంబు=ఎల్లప్పుడు, తత్స్వరూపమాత్రుండవై=ఆబ్రహ్మమే యై, ప్రకాశింపుము.

తా. ఇంతమాత్రమే కాదు లోకమునందుఁ గలత్రిపుటు లన్నియు నోంకారము నందలి మూఁడక్షరములకు వాచ్యార్థము లగును. ఆయాయుపాధులయం దున్నబ్రహ్మమే యాయాయక్షరములకు లక్ష్యార్థ మగును. స్థూలసూక్ష్మకారణశరీరములును జాగ్రత్స్వప్న సుషుప్తులును ఆధ్యాత్మికాధిభౌతికాధిదైవికతాపములును విషయానంద వాసనానంద బ్రహ్మానందములును పుణ్యపాపమిశ్రకర్మలును జీవేశ్వరకూటస్థకర్తలునుసాత్త్వికరాజసతామస శ్రద్ధలును సాత్త్వికరాజసతామసభృతులును సత్త్వరజ స్తమోగుణములును ఇచ్ఛాజ్ఞానక్రియాశక్తులును భూతభవిష్యద్వర్తమాన కాలములును స్వర్గమర్త్యపాతాళలోకములును వసురుద్రాదిత్యులును బ్రహ్మవిష్ణుమహేశ్వరులును శాంతఘోరమూఢవృత్తులును నాభిహృదయభ్రూమధ్యస్థానములును విశ్వతైజసప్రాజ్ఞు లును ఈశ్వరహిరణ్యగర్భవిరాట్పురుషులును ఐహికాముష్మిక మిశ్రవైరాగ్యములును బాహ్యానైకాంతభక్తులును దృగ్వాక్స్రవ్యదీక్షలును జ్ఞానత్రేత్రముతోఁ గూడినమూఁడు త్రేత్రములును అంతర్బాహ్యలక్ష్యములును సంజ్ఞానవిజ్ఞానప్రజ్ఞానములును సూర్య చంద్రాగ్నిమండలంబులును జీవన్ముక్తి విదేహముక్తిక్రమముక్తులును మఱియుఁ గల త్రిపుటు లన్నియును నోంకారమునందలియక్షరముల కర్థములే. ఇవి భ్రాంతిచే నూఱిక యారోపింపఁబడిన వాచ్యార్థములే కావున వీనిని జ్ఞానదృష్టిచే నిషేధింపవలయును. లక్ష్యార్థమగుబ్రహ్మమును స్వీకరింపవలయును. అప్పుడు మూఁడక్షరములకును అర్థ మొక టియే (బ్రహ్మమే) యగును. కావున నుపాసన చేయుంకాలమున నకారార్థ మగుసర్వ ప్రపంచమును (అనఁగాఁ ఆప్రపంచోపాధియందు బ్రహ్మమును) అకారమునందును ఉకారార్థము నుకారమునందును మకారార్థము మకారమునందును యాయకారోకార మకారముల (అనఁగా వానియర్థముల) నోంకారమునందును జేర్పవలయును. (అనఁగా నాయోంకారము శుద్ధనిర్గుణబ్రహ్మమే యని తెలిసికొనవలయును) ఇట్లు తెలిసికొని జీవ

బ్రహ్మ లొక్కటియే కావున "ఆయోంకారమే నేను" అని యుపాసన చేయవలయును. ఇట్లు చేసి చిత్తదార్ఢ్యమును సంపాదించి యపరోక్షబ్రహ్మజ్ఞానమును బొంది కృతార్థుఁడవు కమ్ము.

ము. అని బోధించిన నాంజనేయుఁ డపుఁ డాత్మారామునిఁ జూచి యో యనఘా! యేవరయుక్తిచే నొకట వాచ్యార్థంబుఁ బోఁ ద్రోచినం తనె లక్ష్యార్థము చూడఁ గావలయు నందం బొప్ప నాయుక్తి హెచ్చినకూర్మి స్వీనుపింపు భక్తవరదా! శ్రీరామ! సీతాపతీ! 67

టీ. అనిబోధించినన్ = అని చెప్పఁగా, ఆంజనేయుఁడు. అపుఁడు, ఆత్మారామునిన్ = అంతర్యామిస్వరూపుఁ డగు శ్రీరాముని, చూచి, ఓ యనఘా = ఓపాప రహితుఁడా! ఏవరయుక్తిచేన్ = శ్రేష్ఠ మగునేమార్గముచే, ఒకటన్ = ఒక్కమాఱే, వాచ్యార్థంబునన్ = సామాన్యముగాఁ జెప్పఁదగినయర్థమును, పోఁద్రోచినంతనే = తొలఁగింపఁగానే, లక్ష్యార్థము = ఊహచే నిర్ణయింపఁదగిన బ్రహ్మరూప మగునర్థము, చూడఁ గావలయున్ = చూడవలెనో, అందంబొప్పన్ = చక్కఁగా, ఆయుక్తి = ఆపద్ధతిని, హెచ్చినకూర్మిన్ = అధికమగుదయతో, భక్తవరదా = భక్తులకోర్కుల నొసంగు నట్టియు, సీతాపతీ = సీతాదేవికి భర్తయైనట్టియుఁ, శ్రీరామా! పరబ్రహ్మస్వరూపుఁడవగు నోరామా! వినుపింపుము.

తా. ఓగౌరీ! ఈవిధముగ శ్రీరాముఁడు సర్వము నుపదేశింపఁగానే యాంజనేయుఁ డిట్లనియె. భక్తులయెడఁ గరుణ గలశ్రీరామా! సీతావల్లభా! వాచ్యార్థములఁ దొలఁగించి లక్ష్యార్థముల నైక్యము నొందించి యభేదజ్ఞానమును సంపాదించుటకుఁ దగినయుక్తి యెయ్యది? ప్రత్యక్షముగఁ గానవచ్చుచున్న వాక్యార్థముల నూఱక లేదనినంతమాత్రమున నెట్లు పోవును? ఈవిషయమును దయతో నాకు నుపదేశింపవలయును.

క. అని తనపదపద్మములకు
ఘనభక్తిని వందనములు గావించుమహా
త్మునిఁ హనుమంతుని గని యి
ట్లనియెన్ శ్రీరామచంద్రుఁ డానందమునన్. 68

టీ. అని యిట్లు ప్రార్థించి, తనపదపద్మములకున్ = తనపాదకమలములకు, ఘనభక్తిన్ = అపరిమిత మగుభక్తితో, వందనములు = నమస్కారములను, గావించు = చేయుచున్న, మహాత్మునిన్ = మహానుభావుఁడైన, హనుమంతునిన్ = ఆంజనేయుని, శ్రీరామచంద్రుఁడు = రామమూర్తి, కని = చూచి, ఆనందమునన్ = సంతోషముతో, ఇట్లనియెన్.

తా. అని యిట్లు ప్రార్థించుచు నానూత్నబుద్ధి గలయాంజనేయుఁడు శ్రీరాముని పాదపద్మములకు సాష్టాంగనమస్కారము గావించెను. ఇట్లతివినయశాలి యగునాతనిఁ జూచి ప్రీతితో శ్రీరాముఁ డిట్లనియె.

పంచకోశముల వివేచనము

అవ. ఈవిధముగాఁ బ్రశ్నమును జెప్పి ఇదివఱకు నిరూపింపఁబడి యున్న జీవ బ్రహ్మైక్యమునే మఱియొకవిధముగా నిరూపించువాఁడై శ్రీరాముని యుత్తరమును జెప్పుచున్నాఁడుఁ—

సీ. అన్నజసంభూత మన్నవర్ధిత మగు
తను వన్నమయకోశ మనఁగనొప్పుఁ
బ్రాణకర్మేంద్రియపంచకంబులు గూడి
వినుఁ ప్రాణమయకోశ మనఁగఁ దనరుఁ
జ్ఞానేంద్రి యోపేతమానసచిత్తంబు
లును మనోమయకోశ మనఁగఁ జెల్లు
శబ్దాదివిషయపంచకసమన్వితబుద్ధి
విజ్ఞానమయ మన వెలయుచుండు

తే. మోహజప్రియమోదప్రమోదవృత్తి
సంయుతోరుసమస్తదృశ్యప్రపంచ
కారణానాద్యవిద్యాంధకారపటల
మంచితానందమయకోశ మనఁగఁ దనరు. 69

టీ. వినుము. అన్న...తము-అన్న = ఆహారపదార్థములనుండి, జ = పుట్టినశుక్ర శోణితములనుండి, సంభూతము=పుట్టినదియుఁ, అన్నవర్ధితము-అన్న=ఆహారపదార్థములచే, వర్ధితము = వృద్ధిఁజెందింపఁబడినదియుఁ, అగు తనువు = పినస్థూలశరీరము, ఆన్నమయకోశ మనఁగన్ = అన్నమయకోశ మనుపేరుతో (ఆన్నమయకోశ మనఁగా అన్నముచేఁ గలిగింపఁబడిన యావరణము), ఒప్పున్ = ప్రకాశించును, ప్రాణ...ములు-ప్రాణ = ప్రాణ వాయువులయొక్కయుఁ, కర్మేంద్రియ = కర్మేంద్రియములయొక్కయుఁ, పంచకంబులు= ఐదులు, కూడి = కలసి, ప్రాణమయకోశమనఁగాన్ = ప్రాణమయకోశ మనుపేరుతో (ప్రాణములచేఁ గల్పింపఁబడిన యావరణము. కర్మేంద్రియములకు ప్రాణములే ప్రేరకములు కావున నీకోశమున నవియే ప్రధానములు, ఇట్లే తక్కినమూఁడుకోశములయొక్కయుఁ త్పత్తిని గ్రహించునది), కనరున్ = ఒప్పును జ్ఞానేం...ములు-జ్ఞానేంద్రియ=జ్ఞానేంద్రియములతో, ఊపేత = కూడిన, మానస చిత్తంబులు=మనస్సును చిత్తమును (అంతఃకరణమును), బుద్ధి = బుద్ధియు, శబ్దాది...ధి-శబ్దాది = శబ్దాదులనెడి, విషయ = విషయములను, పంచక = ఐదింటిని, సమన్వితబుద్ధి = గ్రహించుబుద్ధి, విజ్ఞానమయ మన = విజ్ఞానమయ మనుపేరుతో, వెలయుచుండు = ప్రకాశించుచుండును, మోహజ...వృత్తి-మోహజ = మోహమువలనఁ బుట్టిన, ప్రియ = ప్రియమును, మోద = మోదమును, ప్రమోద = ప్రమోదమును, వృత్తి = వృత్తులతో, సంయుత = కూడిన, ఓరు = విస్తారమైన, సమస్త = సమస్తమైన, దృశ్య = దృశ్యమైన, ప్రపంచ = ప్రపంచమునకు, కారణ = కారణమైన, అనాది = అనాదియైన, అవిద్య = అవిద్యయనెడి, అంధకార = చీఁకటియొక్క, పటల = పొరలతో, మంచిత = మంచిదైన, ఆనందమయకోశ మనఁగఁ = ఆనందమయకోశ మనుపేరుతో, తనరు = ప్రకాశించును. 69

కరణము మనోబుద్ధు లనురెండుభేదములు కలది అనుపక్ష మొకటి కలదు. అందు చిత్త మునకు మనస్సునందును అహంకారమునకు బుద్ధియందు నంతర్భావము కావున నిచ్చట నాపక్ష మవలంబించి మనసుతోడగూడ చిత్తమును జేర్చినాడు), మనోమయకోశ మనఁగన్ = మనోమయకోశ మను పేరుతో, చెల్లుబాటవ్యవహరింపఁబడుచున్నది. శబ్దా... బుద్ధి - శబ్దాది = శబ్దము మొదలుగా, విషయ = విషయములలెక్క (ఇంద్రియగోచ రము లగును కావున వీనికి విషయములని పేరు), కంచక = పంచెటితో, సమన్విత = కూడిన, బుద్ధి, విజ్ఞానమయమునన్ = విజ్ఞానమయకోశ మను పేరుతో (విజ్ఞాన మని బుద్ధికి పేరుకలదు.) వెలయుచుండుక్ = వ్యవహరింపఁబడుచుండును, మోహా ..లము- మోహజ=అజ్ఞానమువలనఁ బుట్టినట్టియు, ప్రియ=ఇష్టవస్తుదర్శన మాత్రముచేఁ గలుగు, సంతోషము, ప్రమోద=అది తనకు దొరకినప్పుడు గలుగు సంతోషము, ప్రమోద = దానిని దా ననుభవించునప్పుడు గలుగు సంతోషము, వృత్తి=అనువృత్తులతో, సంయుత= కూడినదియు ఊరు=విస్తారమైనట్టియు, సుస్థ = నిశ్చేష్టమైనట్టియు, దృశ్య = ఇంద్రియ గోచరమైనట్టియు, ప్రపంచ=ప్రపంచమునకు, కారణ = కారణభూతమైన, అనాది = ఆది లేనట్టియు, అవిద్య = అజ్ఞానరూపమైన, అంధకార = చీఁకటియొక్క, పటలము = సమూహము, ఆనందమయకోశము = శ్రేష్ఠ మగునానందమయకోశము (ఇచ్చట ప్రియమోదాదివృత్తులే ప్రధానములు గావున దీని కానందమయకోశ మని పేరు గలి గెను.), అనఁగన్ = అను పేరుతో, తనరున్ = ఒప్పును.

తా. ఓయాంజనేయా! నీ వడిగిన ప్రశ్నమున కుత్తరమును వివరించి చెప్పెదను వినుము. అన్నమువలనఁ బుట్టి అన్నముచే నభివృద్ధిఁజెందుచు నున్న యీస్థూలశరీరము అన్నమయకోశ మనఁబడును. ప్రపంచప్రాణములును గర్మేంద్రియములును గూడి ప్రాణ మయకోశ మనఁబడును మనసు చిత్తము జ్ఞానేంద్రియములును గూడి మనోమయకోశ మనఁబడును. శబ్దాదివిషయములైదును బుద్ధియు (లేక జ్ఞానేంద్రియములును బుద్ధియుఁ) గూడి విజ్ఞానమయకోశ మనఁబడును. అజ్ఞానమువలనఁ బుట్టినదియుఁ బ్రియమోద ప్రమోదరూప మైనట్టియుం నీ కనంబడు చున్న సర్వప్రపంచమునకును కారణ మైన ట్టియు ననాది యైనట్టియు అజ్ఞానము ఆనందమయకోశ మనఁబడును. ఇందేదియుం బ్రహ్మము కాదు.

పంచకోశాదిక మనాత్మ యని నిరూపించుట

అవ. బ్రహ్మము పంచకోశవ్యతిరిక్తుఁ డని నిరూపించుటకై పూర్వపక్షమున నను వాదము చేయుచున్నారు:—

సీ. మహనీయకలితాన్నమయకోశ మగునాత్మ:
డని ఫల్కుదురు కొంద ఱజ్ఞు లగుచు

మహితేంద్రియప్రాణమయకోశ మగునాత్మఁ
డని పల్కుదురు కొంద ఱజ్ఞు లగుచు
మంజులతరమనోమయకోశ మగునాత్మఁ
డని పల్కుదురు కొంద ఱజ్ఞు లగుచు
మానితవిజ్ఞానమయకోశ మగురాత్మఁ
డని పల్కుదురు కొంద ఱజ్ఞు లగుచు
తే. సుప్తియం దేమి దోఁపనిశూన్యతత్త్వ
మాత్మఁ డని పల్కుదురు కొంద ఱజ్ఞు లగుచు
రూఢి నానందమయకోశరూపుఁ డగుఁమ
హాత్మఁ డని పల్కుదురు కొంద ఱజ్ఞు లగుచు. 70

టీ. కొందఱు=కొంతమంది (విరోచనసిద్ధాంతము నవలంబించిన లోకాయతులు), అజ్ఞులగుచున్=మూఢులై, మహా...శము-మహనీయ=శ్రేష్ఠ మైనట్టియు, కలిత = ఒప్పు చున్నట్టియు, అన్నమయకోశము=స్థూలశరీరమే, ఆత్మఁడగునవి=పరమాత్మ యని (తానని), పల్కుదురు = చెప్పుదురు. కొందఱు=కొంతమంది (లోకాయతులలో నొక తెగవారు), అజ్ఞులగుచున్, మహీ...శము-మహిత = ఒప్పుచున్న, ఇంద్రియ = కర్మేంద్రియముల తోను, ప్రాణమయ=ప్రాణములతోనుగూడిన, కోశము = (ప్రాణమయ) కోశము, ఆత్మఁ డగు నని=పరమాత్మ యని పల్కుదురు. కొందఱు (లోకాయతులలో మఱియొక తెగ వారు), అజ్ఞులగుచున్, మంజు...శము-మంజులతర=మనోహరమైన, మనోమయకోశము= మనోమయ మను పేరుగలకోశమే, ఆత్మఁ డగు నని, పల్కుదురు కొందఱు (బౌద్ధులు), అజ్ఞులగుచున్, మాని...శము-మానితవిజ్ఞానమయకోశము = విజ్ఞానమయ మను పేరుగల కోశమే, ఆత్మఁ డగు నని, పల్కుదురు, కొందఱు (బౌద్ధులలో నొక తెగవారు), అజ్ఞులగుచున్; సుషుప్తియందున్ = సుషుప్త్యవస్థయందు, ఏమితోఁపని శూన్యతత్త్వము= ఉన్న దనికాని లే దనికాని నిర్ణయించుటకు వీలుకానిశూన్యమే, ఆత్మఁ డని పల్కుదురు, కొందఱు, అజ్ఞులగుచున్, రూఢిన్ = నిశ్చయముగా, మహాత్మఁడు=సర్వవ్యాపకుఁ డైన యాపరమాత్మ, ఆనందమయకోశరూపుఁ డగు నని = ఆనందమయకోశమే స్వరూపముగాఁ గలవాఁ డని పల్కుదురు.

తా. కొందఱు (చార్వాకమతస్థులు. ఇదియే విరోచనుని మతము) అన్నమయ కోశమే బ్రహ్మము అని చెప్పుదురు. మఱికొందఱు (చార్వాకమతములోఁ గొంత విరుద్ధాభిప్రాయముగలవారు) ఇంద్రియమునే యాత్మ యనియు మనస్సే యాత్మ యనియు ప్రాణము లాత్మ యనియు ననుచున్నారు. మఱికొందఱు (బౌద్ధులు) విజ్ఞాన మయకోశమె యాత్మ యందురు. వేఱొకకొందఱు (బౌద్ధులలో మఱియొక తెగవారు)

సుషు ప్త్యవస్థయం దందఱిచేత సనుభవింపఁబడుచున్న శూన్యస్థితియే యాత్మ యని పల్కుదురు వెండియుం గొంద ఱవిద్యయే (లేక ప్రకృతియే) యాత్మ యందురు. (వీరు నిరీశ్వరసాంఖ్యులు కావచ్చును.) వీరందఱు నజ్ఞానులే సర్వద్రష్ట యగు శాత్మను సర్వరూపునిగ (ప్రపంచరూపుని) భావించుట యజ్ఞానమే కదా!

క. పరమాణు వనుచు మధ్యము
పరిమాణుం డనుచు విభుఁడు పరుఁ డనుచును ని
ద్ధరఁ గొందఱు వాదింతురు
పరిపూర్ణాత్ముఁ డని యెఱుఁగు ప్రాజ్ఞత లేమిన్. 71

టీ. ఇద్ధరన్ = ఈభూమియందు, కొందఱు=కొన్నిమతములవారు (జైనమతస్థులలో నొకతెగవారు), పరిపూర్ణాత్ముఁ డని = సర్వపరిపూర్ణస్వరూపుఁడే బ్రహ్మ యని, ఎఱుంగు ప్రాజ్ఞత=తెలిసికొనఁగలవిజ్ఞానము, లేమిన్ = లేకపోవుటచేత, పరమాణువనుచున్ = పరమాణువువలె మిగులసూక్ష్మ మగుప్రమాణము గలవాఁ డనియం, మధ్యమపరిమాణుం డనుచున్ = ఏయేశరీరమందు నివసించియుండునో అయా (ఇట్లుచెప్పువారు జైనులు) శరీరముతో సమానమగుపరిమాణము గలవాఁ డనియం, విభుఁడు = సర్వశరీరములతో (ఆకారము గల లేక కార్యముచేయఁగల ప్రతిపదార్థముతో) సంబంధించియున్నాఁ డనియు, (ఇట్లు చెప్పువారు వై శేషికులును నైయాయికులును), పరుఁడనుచున్ = ఇట్టివాఁడని చెప్పుటకు వీలుకానివాఁడనియం (లేక ప్రధానమునకంటె వేఱగుపురుషుఁ డనియు) (ఇట్లు చెప్పువారు సాంఖ్యులు), వాదింతురు=వాదముచేయుదురు.

తా. కొందఱు (జైనమతస్థులలో కొందఱు) బ్రహ్మము అణుపరిమాణము కలవాఁ డందురు. మఱికొందఱు (జైనులు) శరీరముతో సమాన మగుపరిమాణము కల వాఁ డని యందురు. వేఱొకకొందఱు సర్వశరీరములతోను (లేక కార్యము చేయఁ గలప్రతిపదార్థముతోను) సంబంధించి యాపదార్థమునకంటె వేఱై యున్నాఁ డని చెప్పుదురు (వీరు వైశేషికులు నైయాయికులును). వెండియుఁ గొందఱు (సాంఖ్యులు) బ్రహ్మమున్నాఁ డనియె నిరూపించుటకు వీలు లే దనియుఁ (లేక ప్రధానమునకంటె వేఱైయున్నపురుషుఁడే బ్రహ్మ మనియుఁ) జెప్పుచున్నారు. ఆ బ్రహ్మయం జీవేశ్వర ప్రపంచరూపముతో నున్నాఁ డనియు సర్వవ్యాపకుఁ డనియుఁ దెలిసికొనలేక నజ్ఞాన ముచే నందఱు నిట్లనుచున్నారు.

తే. మఱియుఁ జిద్రూపుఁ డనుచుఁ గొందఱు గణిఁతు
రలఘు చిదచిత్స్వరూపకుం డంద్రు గొంద
ఱరసి సదూర్ధ్వపుఁ డనుచుఁ గొందఱు వచింతు
రాత్మ నెఱుఁగక నిజవిమోహాంధు లగుచు. 72

టీ. ఆత్మ = పరబ్రహ్మయొక్క యథార్థస్వరూపమును, ఎఱుఁగక = తెలిసి కొనలేక, నిజవిమోహాంధులగుచుఁ-నిజ = తనకుఁ గల, విమోహ=అజ్ఞానముచే, అంధులగుచుఁ=గ్రుడ్డివారై, మఱియుఁ=ఇంకను, కొందఱు=కొన్నిమతములవారు (మీమాంసకులు), చిద్రూపుఁడనుచుఁ = (పరమాత్మ) జ్ఞానమాత్రుఁ (లేక, చేతనరూపుఁ) డని, గణింతురు = చెప్పుదురు. కొందఱు (విశిష్టాద్వైతులు), ఆల...కుండు-అలఘు =విస్తారమైన, చిత్ = జ్ఞానము, అచిత్=అజ్ఞానము, స్వరూపకుండు = స్వరూపముగాఁ గలవాఁడు, అండ్రు=అని చెప్పుదురు. కొందఱు (వేదాంతులు తప్ప తక్కినయాస్తికులు), అరసి = విచారించి, సద్రూపుఁడనుచుఁ = ఉత్పత్తిస్థితిప్రళయావస్థలయందు నశింపనియంతనికియే స్వరూపముగాఁ గలవాఁ డని, వచింతురు=చెప్పుదురు.

తా. మఱియు నాపరబ్రహ్మముయొక్క సర్వాత్మకత్వమును తెలిసికొనలేక కొందఱు "ఆయన జ్ఞానమాత్రరూపుఁడె" యనియు, మఱికొందఱు "బ్రహ్మము చిదచిద్విశిష్టుఁడు" అనియు, వేఱొకకొందఱు "బ్రహ్మము భావరూపుఁడు" అనియుఁ జెప్పుదురు. అజ్ఞానాంధకారముచే సత్యమును గనుఁగొన లేక యున్నారు.

అవ. ఇట్లు పూర్వపక్షముల వివరించి వేదాంతమతముచే సిద్ధాంతము చేయుం చారై ప్రతిజ్ఞచేయుంచున్నారు:—

క. కావున సచ్చిత్సుఖమయ, భావాతీతాద్వయాత్మపరతత్త్వము సంభా
వించి తెలియఁజెప్పెదఁ, గేవలమతిచే గ్రహింపు కీశాధీశా. 74

టీ. కీశాధీశా=వానరశ్రేష్ఠా, కావునన్=ఈవిధముగా నసేకు లనేకవిధములుగా నాత్మనుగూర్చి చెప్పుదురు గావున, సచ్చిత్సు..త్వమున్-సత్=ఉనికి, చిత్=జ్ఞానము, సుఖమయ = ఆనందము రూపములుగాఁ గలవాఁడును, భావ=తలంపులను, అతీత = అతిక్రమించినట్టి ("సత్యం జ్ఞాన మనంతం బ్రహ్మ", "ఆనందో బ్రహ్మ" "ఉనికి జ్ఞానము ఆనందము అనునవి పరబ్రహ్మరూపములు ఆయనకు నాశను లేదు." అను శ్రుతులు లోకమున ననుభవసిద్ధములుగా నున్నసత్యజ్ఞానానందములను బట్టి పరబ్రహ్మరూపము నూహింపవలయుం ననిమాత్రమే చెప్పుచున్న వని తెలిసికొనవలయును.), అద్వయాత్మక =తనకంటె రెండవపదార్థములేని, పరతత్త్వమున్ = పరబ్రహ్మముయొక్క యథార్థతత్త్వమును, సంభావించి = బాగుగ నూహించి, తెలియఁజెప్పెదన్ = తెలియునట్లు బోధించెదను, కేవలమతిచేన్=సావధానమగుబుద్ధిచే, గ్రహింపుము = తెలిసికొనుము.

తా. ఓవానరశ్రేష్ఠా! బ్రహ్మస్వరూపస్వభావములను గూర్చి యిన్నిసంశయములు కలవు కావున నిప్పుడు సయుక్తికముగ నీవిషయమును సిద్ధాంతము చేసెదను. సావధానచిత్తముతో గ్రహింపుము.

అవ. అందు మొట్టమొదట "పంచకోశములును బ్రహ్మము కాదు" అను విషయ మును వివరించుచున్నారు:—

మహాస్రగ్ధర.—

ఘటము నీక్షించువాఁ డేగతిని ఘటముఁ దాఁ గాక వేఱైనభంగిం
బటుదేహాద్రష్టనై చిత్పరమసుఖమయ బ్రహ్మ మైనట్టినే నె
న్నటికిఁ దృశ్యంబు మాయానగరసదృశసన్నామరూపాత్మకంబుఁ
గుటిలావిద్యాకృతం బాకులద మగుతనూకోశముం గాను వత్సా.

టీ. వత్సా=బాలుఁడా! ఘటముఁ=కుండను, వీక్షించువాఁడు = చూచువాఁడు, ఏగతిఁ = ఏవిధముగా, ఘటము = కుండ, తాఁ గాక = తానుగాక, వేఱైనభంగిఁ = వేఱుగా నున్నాఁడో, పటుదేహద్రష్టనై-పటు=అధికమైన, దేహ = స్థూలసూక్ష్మకారణ దేహములకు, ద్రష్టనై=చూచువాఁడనై, చిత్ప...ము-చిత్ =జ్ఞానము, పరమ=అధికమైన, సుఖమయ = ఆనందమయ స్వరూపముగాఁ గలిగిన, బ్రహ్మము = పరబ్రహ్మస్వరూపుఁడను, ఐనట్టి-నే నెన్నటికిఁ=ఏన నే నెప్పటికిని, దృశ్యంబును=కనఁబడునదియు, మాయానగర సదృశము = ఇంద్రజాలముచే నిర్మింపఁబడిన పట్టణముతో సమానమైనదియు, అసన్నా ...బును-అసత్ =శూన్యములైన, నామ = పేర్లు, రూప = రూపములు, ఆత్మకంబును = ఆకారముగాఁ గలదియు, కుటిలా...బును-కుటిల=కుత్సితమైన, అవిద్యా = అజ్ఞానముచే, కృతంబును = చేయఁబడినదియు, ఆకులదము = వ్యాకులతను గలిగించు నదియు నగు, తనూకోశమును=స్థూలశరీరమును, కాను = (నేను) కాను.

తా. ఓపుత్రా! లోకమున ఘటమును జూచువాఁడు ఆఘటమునకంటె వేఱుగాని యాఘటమే కాదు కదా! ఇట్లే నేనును (ఆత్మయును = తానును) జ్ఞానరూపుఁడనై "ఇది నాస్థూలశరీరము" అని ఈస్థూలశరీరమును దెలిసికొనుచున్నాను. దీనికి "నాకు కాలు నొచ్చుచున్నది. నాచేతిని జూడుము." అను మొదలగులోకవ్యవహారములే ప్రమా ణముకదా. ఇట్లగుటచేత నీసత్యము లగు నామరూపములె యాకారముగఁ గలదియుం జ్ఞానమువే గల్పింపఁబడినదియుం నాకు (ఆత్మకు = తనకు) దృశ్య మైనదియు నింద్ర జాలవిద్యచే గల్పింపఁబడిన పురముతో సమాన మైనదియుం నగు నీ స్థూలదేహము (అన్న మయకోశము) ఎప్పటికిని నేను (ఆత్మ=తాను) కానేరదు.

మ. సమతక్ మేను నెఱుంగుచందమున నీసర్వేంద్రియప్రాణచి
త్తమనోహంకృతులం గనుంగొనుచుఁ జైతన్యంబు నై యొప్పునే
ను మరుత్పుత్ర! తదింద్రియాదికము నెందుం గాను నా కింక ల
క్ష్యమ్ములౌ వానిజనిప్రణాశములు జాగ్రత్సుప్తులం దారయన్. 75

టీ. మరుత్పుత్ర=వాయుకుమారా!, సమతక్ = సమానముగా, మేనుక్ =స్థూల దేహమును, ఎఱుంగుచందమునక్ = తెలిసికొనునట్లే, ఈస...తులక్ - ఈ = ఈకనఁబడు, సర్వ=సమస్తమైన, ఇంద్రియ = జ్ఞానకర్మేంద్రియములను, ప్రాణ = దశవిధప్రాణ వాయువులను, చిత్త=చిత్తమును, మన=మనస్సును, అహంకృతులక్ = అహంకారమును (సూక్ష్మశరీరమును), కనుంగొనుచుక్ = చూచుచు, చైతన్యంబునై = జ్ఞానమాత్రుఁడనై, ఒప్పనేను=ఉన్ననేను, తదింద్రియాదికమును = ఆయింద్రియాదిరూపములు కలవాఁడను, ఎందుక్ కాను=ఎట్లుచూచినను కానేరను, నాకక్, అరయక్ =విచారింపఁగా, ఇంకక్ = ఇఁక, వానిజనిప్రణాశములు = ఆయింద్రియాదులయొక్క యుత్పత్తివినాశములు, జాగ్రత్సుప్తులయందుక్ = మేలుకొనునప్పుడును నిదురపోవునప్పుడును, లక్ష్యముల్ = కానవచ్చుచుండును. (అనఁగా మేలుకొనినప్పు డింద్రియాదులు వ్యవహరించుటయు, నిదురించునప్పు డట్టి వ్యవహారము లేక నశించుటయుం గానవచ్చుచున్నది. ఆ యింద్రియాదులు నేనేయైనయెడల వానితో నుత్పత్తివినాశములను జెందవలసినవాఁడనే కదా యనుట.)

తా. వాయుపుత్రా! వైఁజెప్పినట్లే ఇంద్రియప్రాణమనోహంకారములుకూడ నేను (ఆత్మ=తాను) కాను. ఏల యనఁగా: స్థూలశరీర మెట్లు గోచరమగుచున్నదో అట్లే ఇంద్రి యాదులుకూడ గోచరము లగుచున్నవి దీనికి "నామనసు స్వస్థముగా లేదు" అను మొద లగు వ్యవహారములు ప్రమాణము. ఇదియంగాక యింద్రియాదులు జాగ్రదవస్థల యందుఁ బుట్టును (అనఁగా నావిర్భావమును జెందును) సుషుప్త్యవస్థయందు నశించును (అనఁగాఁ దిరోభావమును జెందును). నేనే (ఆత్మయే) ఇంద్రియాదులైనచో వానితోఁ గూడ నుత్పత్తివినాశముల నొందవలయును గదా. అట్లు చెందుననిన-చో సాక్షి లేఁడు. లోకానుభవమును బట్టి చైతన్యరూపుఁడ నగు నేను అవస్థాత్రయమునకును సాక్షినై యున్నాన్ను కదా? ఇట్లుండుటచే నేనే (ఆత్మయే) ఇంద్రియాదులు అనుట సంభవింపదు. ద్రష్టృదృశ్యములకు నైక్య మెన్నటికిని గలుగదు కదా!

సీ. నామందిరం బిది నాసువర్ణం బిది
నాతల్ప మిది యని నరుఁడు దాను
దన్మందిరసువర్ణతల్పంబులకు వివ
క్షణసాక్షి యై యవి గానిపగిది
నాశరీరం బిది నాయింద్రియము లివి
నాప్రాణ మిది యది నామనంబు
నాయహంకృతి యిది నాబుద్ధి యిది యని
బహువిధదృశ్యరూపముల నెల్ల

తే. నాయవి యటంచుఁ దెలిసి నిర్ణయము సేయ
నేను దత్తచ్ఛరీరాదిసీఖిలవస్తు
సంఘమునకు విలక్షణసాక్షి నగుదు
గాని యం దెద్దియును గాను వానరేంద్ర! 76

టీ. వానరేంద్ర = వానరశ్రేష్ఠా! నరుఁడు = మనుష్యుఁడు, నామందిరం బిది = ఇది నాయిల్లు, నామువర్ణం బిది = ఇది నాధనము, నాతల్ప మిది యని = ఇది నాభార్య యని, తాను = స్వయముగా, తన్మందిరసువర్ణతల్పాంబులపుక్ = ఆగృహధనాములకంటె, విల...క్షీయై-విలక్షణ = వేఱైన, సాక్షీయై = ద్రష్టయై, అవి గాసి పగిదిక్ = ఆగృహా దులు కానియట్లు, నాశరీరం బిది = ఇది నాస్థూలశరీరము, ఇవి నాయింద్రియములు, ఇది నాప్రాణము, ఇది నామనంబు, ఇది నాయహంకృతి = ఇది నాఅహంకారము, నాబుద్ధి యిది యని = ఇది నాబుద్ధి యని, బహు...నెల్లక్ - బహువిధ = అనేకవిధము లైన, దృశ్యరూపములనెల్లక్ = చూడఁబడునట్టియాకారముల నన్నిటిని, నాయవి యటంచుక్ = నావి యనుచు, తెలిసి = జ్ఞానముచే గ్రహించి, నిర్ణయము = నిశ్చయము, చేయునేను = చేయుచున్నట్టినేను, తత్త...నకుక్ - తత్తత్ = ఆయా, శరీరాది = స్థూలశరీరము మొదలగు, నిఖిలవస్తు = సకలపదార్థములయొక్క, సంఘమునకుక్ = సమూహమునకు, విలక్షణసాక్షి నగుదుఁ గాని = వేఱైనద్రష్టనేయగుదునుగాని, అందుక్ = ఆసమూహములో, ఎద్దియును గాను = విషయార్థముగాను. (శరీరాదులలో నేనియు నాస్వరూపము కాదనుట.)

తా. ఓవానరశ్రేష్ఠా! లోకమునఁ బ్రతిమనుష్యుఁడును "ఇది నాయిల్లు, ఇది నాధనము, ఇది నాభార్య" అని వ్యవహరించుచున్నాఁడు కదా! ఈవ్యవహారమువలననే ఇంటికంటె వేఱు, ధనమునకంటె వేఱు, భార్యకంటె వేఱు. అనువిషయమును స్పష్టమగు చున్నది. ఇందు వివాద మేమియు లేదు కదా? ఇట్లే నేనును "ఇది నాస్థూలదేహము, ఇది నాయింద్రియములు, ఇది నా మనస్సు, ఇది నాబుద్ధి, ఇది నాయహంకారము" అని తెలిసికొనుచున్నాను. కావున నీశరీరాదులకంటె నేను (ఆత్మ) వేఱు కావలయును గాని వీనిలో నేదియు కానేరదు.

ఆవ. లోకమునందున్న "నేను" అనువ్యవహారమును బట్టి "పంచకోశము ఆత్మ కాఁదు" (చేతనస్వరూపుఁడు శ్రీరాముఁడు కాఁడు) అని సాధించియున్నారు. అస్మ చ్ఛబ్దమునకు నర్థ మేది యనిన సమాధానముఁ జెప్పుచున్నాఁడు:—

తే. బుద్ధ్యహంకారములకోడిపొందు గలిగి
నేను నే ననువాఁడను నేను జ్ఞుఁడు

నేను నే ననువా డను నే నటంచుఁ
దెలియఁబడువృత్తి నెఱిఁగెడి తెలివి నేను. 77

టీ. బుద్ధ్యహంకార . గలిగి - బుద్ధి = బుద్ధితోను, అహంకారములతోడి = అహంకారముతోను, పొందు కలిగి = సంబంధముఁజెంది, నేను నే ననువాఁడను నేను ఱుమ్లు = "నేను నేను" అని వ్యవహారము చేయుచాఁడను నేనే సుమా!, నేను నే ననువాఁడను నే నటంచుక్ = "నేను నేను" అనుచాఁడను "నేనే" యని, తెలియఁబడు వృత్తిక్ = తెలిసికొనునట్టి చిత్తవృత్తిని, ఎఱిఁగెడి తెలివి= తెలిసికొనుజ్ఞానముకూడ, నేను.

తా. "నేను" అనుశబ్దమునకు నచేతనము లగుశరీరాదు లర్థములు కావు. దీనికి "నాశరీరము" అను మొదలగు వ్యవహారములే ప్రమాణములు. అస్మచ్ఛబ్దమునకు దేహా దులే యర్థ మైనచో 'నేను దేహము" అను వ్యవహారము కలుఁగవలయును గాని నా దేహము అనువ్యవహార ముండుటకు వీలులేదు కావున "నేను" అను పదమునకు సర్వ ద్రష్ట యగు చైతన్యరూపుఁడే (పరబ్రహ్మమే ఆత్మారాముఁడే) యర్థము. ఆజ్ఞానరూపుడ్రష్ట నగు నేనే (శ్రీరాముఁడనే) బుద్ధితోను అహంకారముతోను సంబంధపడి (ఇదియు నవిద్యామాయలతో సంబంధమువలెనే భ్రాంతికల్పితమే యని తెలిసికొనునది) 'నేను నేను" అనుచున్నాను. ఇట్లు కావున నస్మచ్ఛబ్దార్థ మగుచున్నాను. మఱియు బుద్ధ్యహం కారములతో సంబంధపడిన (అనఁగా "నేను" అను బుద్ధ్యహంకారవృత్తియందుఁ బ్రతి బింబించిన) చైతన్యమునకుఁ గూడ సాక్షి నగుటచే "నేను, నేను అనువాఁడను నేను" అని తెలిసికొనువాఁడను (జ్ఞానరూపుఁడను) కూడ నేనే.

సీ. శ్రవణేంద్రియంబుచే వివిధశబ్దంబుల
నేర్పఱించి యెఱుంగు నెఱుక నేను
స్పర్శేంద్రియంబుచే స్పర్శగుణంబుల
నేర్పఱించి యెఱుంగు నెఱుక నేను
నేత్రేంద్రియంబుచే నిఖిలరూపంబుల
నేర్పఱించి యెఱుంగు నెఱుక నేను
రసనేంద్రియంబుచే రసముల నన్నింటి
నేర్పఱించి యెఱుంగు నెఱుక నేను
తే. ఘ్రాణకరణంబుచే సర్వగంధములను
నేర్పఱించి యెఱిఁగెడియెఱుక నేను
ఘనమనముచేత నఖిలసంకల్పములను
నేర్పఱించి యెఱిఁగెడియెఱుక నేను. 78

టీ. శ్రవణేంద్రియంబుచేఁ = చెవులచే, వివిధశబ్దంబులఁ = సమస్తవిధములగుశబ్దములను (ధ్వనిరూపమును వర్ణరూపము నగుశబ్దమును), ఏర్పఱించి = విభాగించి, ఎఱుంగు నెఱుక నేను = తెలిసికొనునట్టి తెలివిని నేను, స్పర్శేంద్రియంబుచేఁ = స్పర్శమునుగ్రహించు నట్టి త్వగింద్రియముచే స్పర్శగుణంబులఁ = శీతోష్ణానుష్ణాశీతములను మూఁడువిధము లగుస్పర్శలను, ఏర్పఱించి, ఎఱుంగునెఱుక నేను, నేత్రేంద్రియంబుచేఁ = నేత్రములచే, నిఖిలరూపంబులఁ = శుక్ల కృష్ణాదిసమస్తవిధరూపములను, ఏర్పఱించి ఎఱుంగునెఱుక నేను, రసనేంద్రియంబులఁ = నాలుకచే, రసములనన్నిటిఁ = ఉప్పు, పులుసు మొదలగు షడ్రసములను, ఏర్పఱించి, ఎఱుంగునెఱుక నేను, ఘ్రాణకరణంబుచేఁ = నాసిక యనెడి నింద్రియముచేత, ("కరణం సాధకతను శ్రోత్రాద్రింద్రియే ష్వపి" అని అమరము.) సర్వగంధములఁ = సురభి అసురభి మిశ్రము అను మూఁడువిధములగు వాసనలను, ఏర్పఱించి, ఎఱిఁగెడియెఱుక నేను, మనముచేఁఁ = మనస్సుచేత, అఖిలసంకల్పములఁ = సర్వవిధములగు తలంపులను (చిత్తవృత్తులను), ఏర్పఱించి, ఎఱిఁగెడియెఱుక నేను.

తా. మఱియుం శ్రవణేంద్రియముచే శబ్దముల నన్నిటినిఁ బ్రత్యేకముగాఁ దెలిసికొనువాఁడను నేనే త్వగింద్రియముచే సర్వస్పర్శలఁ బ్రత్యేకముగాఁ దెలిసికొను జ్ఞానస్వరూపుఁడను నేనే, మఱియుం నేత్రేంద్రియముచే సర్వరూపముల నెఱుంగుచు జిహ్వేంద్రియముచే రుచులను ఘ్రాణేంద్రియముచే గంధమును ప్రత్యేకముగాఁ దెలిసి కొనుచు శబ్దాదివిషయములను గూర్చి కలుగునసంకల్పముల నెల్లను మనస్సుచేఁ ప్రత్యేక ముగ విభాగించి తెలిసికొనుచు నుండువాఁడను నేనే (బ్రహ్మమే), జ్ఞానరూపుఁడ నగు నాయొక్కప్రకాశము నాశ్రయించియే మనసు మొదలగు సర్వపదార్థములును ప్రవర్తించుచున్నవి. నన్నాశ్రయించిన ప్రభావమువలననే మనస్సు మనస్సయినది (అనఁగా సంకల్పించు సామర్థ్యముగలదియైనది). జ్ఞానేంద్రియములును జ్ఞానేంద్రియములైనవి (అనఁగా విషయముల గ్రహించుసామర్థ్యముకలవి యైనవి). "శ్రోత్రస్యశ్రోత్రం మన సో మనఃి"="ఆబ్రహ్మము చెవికిఁ జెవి మననునకు మనసు" అను మొదలగుశ్రుతి యీ విషయమునే స్పష్టము చేయుచున్నది.

క. పలుకుల దానాదానం,బుల గమనాగమనములను మూత్రపురీషం
బుల రాకపోకడలను, దెలియుఁ దెలివి నేను సర్వదృక్కు నగుటచేన్.

టీ. సర్వదృక్కునగుటచేఁ = సర్వసాక్షియై యుండుటచేత పలుకులఁ = మాట్లాడుటను, దానాదానంబులఁ = ఇచ్చి పుచ్చుకొనుటలను, గమనాగమనములఁ = రాకపోకలను, మూత్రపురీషంబుల రాకడసోకడలఁ = మూత్రపురీషములు వచ్చుటను రాకుండుటను, తెలియుఁ తెలివి నేను = తెలిసికొనునట్టి జ్ఞానము నేనే.

తా. ఇదియును గాక కర్మేంద్రియములు చేయుపనులగు సంభాషణలు ఇచ్చి పుచ్చుకొనుటలు రాకపోకలు మూత్రపురీషోత్సర్జనములు ఆనందము అనుదానికిఁ గూడ నేనే సాక్షిని. జ్ఞానేంద్రియములవలెఁ గర్మేంద్రియములును నేనే "వాచోహవాక్ = ఆబ్రహ్మము వాక్కునకు వాక్కు" అనుట శ్రుతికర్మేంద్రియములఁ గూడ బ్రహ్మమే యగుచున్నది.

క. సరోపాధిస్థుఁడ నై,సర్వవ్యాపారములు వెసం జేయుచుఁ ద
త్సర్వము నంటక వెలిఁగెడు, సర్వాత్ముఁడ నేన సుమ్ము సజ్జనతిలకా.

టీ. సజ్జనతిలకా=సత్పురుషులలోశ్రేష్ఠుఁడా, సరోప...డనై-సర్వ=సమస్తములగు, ఉపాధి=శరీరేంద్రియప్రాణాద్యుపాధులయందు, స్థుఁడనై=ఉన్నవాఁడనై, సర్వవ్యాపారములఁ=ఆయాయుపాధులచే నాచరింపఁగలిగినసమస్తకార్యములను, వెసఁ = బాగుగ, చేయుచుఁ, తత్సర్వమున్ =ఆయుపాధిసమూహమంతటిని (తోను), అంటక = సంబంధపడక, వెలిఁగెడుసర్వాత్ముఁడన్ = ప్రకాశించుచున్నట్టి సర్వమయుఁడను, నేను సుమ్ము= నేనే సుమా.

తా. ఓసత్పురుషశ్రేష్ఠా ! ఈజ్ఞానకర్మేంద్రియాదులయం దుండి యాయాయింద్రియములు చేయుకార్యములనెల్లఁ జేయించు నసంగుఁడ నై ఆయింద్రియములతోఁ గాని వాని వ్యాపారముతోఁగాని ఆట్టివ్యాపారములవలనఁ గలుగు ఫలములతోఁగాని సంబంధింపక యవియన్నియు నేనే యై యున్నాను.

అవ. ఇట్లు పంచకోశము ఆత్మకాఁ డనియు పంచకోశములకు సాక్షియుఁ బంచకోశ స్వరూపుఁడునై యున్నాఁ డనియుం జెప్పి యాత్మస్వరూపమును గూర్చినవాదములను నిరాకరించి ఈక్రిందిపద్యముతోఁ బరిమాణమును గూర్చినవాదములను నిరాకరించుచున్నాఁడుఁ—

క. అపరిచ్ఛిన్నావ్యయనిత్యపరంజ్యోతిర్మయుండ నై శశిహుతభు
క్తపనాదుల వెలిఁగించుచు,నెపుడంతట నొక్కరీతి నేను వెలుఁగుదున్.

టీ. అప . డనై-అపరిచ్ఛిన్న = విభాగములు లేనట్టియు, అవ్యయ = నాశరహితమైనట్టియు (లేక తఱుగనట్టియు), నిత్య = త్రికాలములయందు నేకరూపముతో నుండునట్టియు, పరంజ్యోతిర్మయుండనై = జ్ఞానరూపమైన పరమప్రకాశమే స్వరూపముగాఁ గలవాఁడనై, శశి...దుల్ -శశి=చంద్రుఁడు, హుతభుక్ =అగ్నిహోత్రుఁడు, తపన = సూర్యుఁడు,ఆదుల్ = మొదలగు తేజోమయపదార్థములను, వెలిఁగించుచున్ =ప్రకాశింపఁ జేయుచు (అనఁగా వానికి ప్రకాశము నిచ్చుచు, "య దాదిత్యగతం తేజో జగద్భాసయతేఽఖిలం, యచ్చంద్రమసి య చ్చాగ్నౌ తత్తేజో విద్ధి మామకమ్"), ఎప్పుడున్ = ఎల్లప్పుడును, అంతట్, ఒక్కరీతిన్ = ఒక్కటేవిధముగా, వెలుఁగుదున్ = ప్రకాశించుచున్నాను.

తా. ఇంతమా త్ర మే కాదు. పరిమాణమునుగూర్చి యనేకు లనేకవిధములుగాఁ దలంచుచున్నారు. కాని వా స్తవస్థితిలో నాకుఁ (బ్రహ్మకుఁ) బరిమాణములు లేవ్ర. నేను సర్వవ్యాపకుఁడను. "ఈదేశమునం దున్నాఁడుం ఆ దేశమునందు లేఁడు. ఈకాలమునం దున్నాఁడుం ఆకాలమునందు లేఁడుం ఈ వస్తువునం దున్నాఁడుం ఆ వస్తువునందు లేఁడు" అనుభేదములు నాకు లేవు. నేను నాశరహితుఁడను. వృద్ధిక్షయములు లేక యొకరూప ముతో నుండునాఁడను. ప్రకాశస్వరూపుఁడను. నాప్రకాశమువలననే సూర్యచంద్రా దులు దినము ప్రకాశించుచున్నారు. ఇట్లు సర్వప్రపంచమును ప్రకాశింపఁజేయుచు నేను (జ్ఞానము) ప్రకాశించుచున్నాను

అవ. "నీవు (బ్రహ్మము) సర్వోపాధులయందు నుంటివేని నీకు బహువిధము లగు భేదము లుండవలసివచ్చును కదా" యనిన నట్లు కా దని చెప్పుచున్నాఁడుఁ—

క. ఔపాధినామంబులు, రూపంబులు లేవు నాకు రూఢిగ సకల
వ్యాపారముఁ గనుసర్వ, వ్యాపకచిన్మయుఁడు నేను వాయుతనూజా!

టీ. వాయుతనూజా=ఆంజనేయా! ఔ...బులు.ఔపాధిక=ఉపాధిసంబంధము లైన (ఉపాధులవలన వచ్చిన), నామంబులు=పేరులుగాని, రూపంబులు=రూపములుగాని, నాకు లేవు, నేను సకలవ్యాపారముఁ = సర్వపదార్థములచేఁ జేయఁబడుపనులను, కను ...యుఁడఁ-కను = చూచునట్టియు, సర్వ=సమస్తప్రపంచమును, వ్యాపక=వ్యాపించి నట్టియు, చిన్మయుఁండఁ=జ్ఞానమే స్వరూపముగాఁ గలవాఁడను.

తా. సర్వప్రపంచోపాధులయం దున్నను నాకు నుపాధిసంబంధము లగు నామ రూపములు లేవు. సర్వవ్యాపక మగునాకాశము సర్వపదార్థములయందు నుండియుం వానితో సంబంధింపనట్లు నేనును సర్వవ్యాపకుఁడ నగుటచే నాకాశము ఘటపటాదులయం దున్నట్లు సర్వోపాధులయందు నుండుటయే కాని మఱేమియుం లేదు. కావున నేను వానితో సంబంధింప నక్కఱలేదు. వాని నామరూపములతో నాకు సంబంధము కలుగ నక్కఱ లేదు. ఇదియునుగాక నేను ఆయుపాధులకు సాక్షిని గదా! సాక్షియగువానికిని వానిచేఁ (సాక్షిని) జూడఁబడువానికిని సంబంధము (అనఁగా నైక్యము; సాక్షియుం వానిచే, జూడంబడుపదార్థంబు నొక్కటి యనుట) కలుగనేరదు కదా!

సీ. ఏను శరీరంబుగా నింద్రియంబులు
గాను ప్రాణమ్ములు గాను మనము
గాను బిత్తంబును గా నహంకారంబు
గాను శూన్యంబును గాను బుద్ధి
గాను దీర్ఘంబును గాను కుబ్జంబును
గాను స్థూలమును సూక్ష్మమును గాను

గా నతికృష్ణరక్తశ్వేతపీతవ
ర్ణములును బంచభూతములు గాను
తే. గాను గా ననువాఁడను గాను వినుము
కాను గా నవువానిని గాంచువాఁడఁ
గాంచువానిని సతతంబుఁ గాంచువాఁడ
నౌను గా ననువిక్రృతులు లేనివాఁడ. 83

టీ. వినుము, నేను=నేను, శరీరంబు కాను=దేహమును గాను, ఇంద్రియంబులు = జ్ఞానేంద్రియ కర్మేంద్రియరూపుఁడను, కాను, ప్రాణములు కాను=పంచప్రాణరూపుఁడను కాను, మనము కాను=మనస్సును కాను, చిత్తంబు గాను = సందేహారూప మగుచిత్తమును కాను, అహంకారంబును కాను=అహంకారస్వరూపుఁడను కాను, శూన్యంబును కాను = శూన్యరూపుఁడను కాను, బుద్ధి కాను=నిశ్చయాత్మ యగుబుద్ధి కాను, దీర్ఘంబును గాను= దీర్ఘపరిణామము కలవాఁడను (పొడవరి) కాను, కుబ్జంబును కాను = హ్రస్వపరిమాణము కలవాఁడను (పొట్టివాఁడను) కాను, స్థూలమును సూక్ష్మమును కాను=లావుగాని సన్నము గాని కాను, అతి...గాను అతి = మిగుల, కృష్ణ=నలుపు, రక్త=ఎఱుపు, శ్వేత=తెలుపు, పీత=పసుపు, వర్ణములు గాను=అనువర్ణములు స్వరూపముగాఁ గలవాఁడను కాను, పంచ భూతములు గాను = ఆకాశాది పంచభూతస్వరూపుఁడను కాను, కాను కాననువాఁడను కాను="కాను కాను" అని చెప్పుచున్నాఁడని తలంపఁబడువాఁడు నేను కానుఁ ("నేతి నేతి" "ఈప్రపంచము నేను కాను" అని నిషేధించునది చిత్తవృత్తియేకాని పర బ్రహ్మము కా దనుట స్పష్టమే కదా.) కాను కాననువానిని గాంచువాఁడక్=అట్లు "నే నీప్రపంచములో నేపదార్థమును కాను" అని చెప్పువానిని (చిత్తవృత్తిని) సాక్షినై చూచుచుండువాఁడనే నేను, కాంచువానిని సతతంబుక్ కాంచువాఁడక్=నేను దీనినిఁ జూచుచున్నాను? అని యభిమానము గల పురుషుని (చిత్తవృత్తియందు ప్రతిబింబిం చిన చిదాభాసమునే) గూడ సాక్షినై యెల్లప్పుడును చూచుచుండువాఁడను నేను, నౌను గా నను వికృతులు లేనివాఁడక్=ఇట్లయినను "ఈపదార్థము నేను, ఇది నేను కాను" అను వికారములు లేని సర్వవ్యాపకుఁడను, (బ్రహ్మము పరిపూర్ణ మగుటచే నాయనకు భిన్నమగుపదార్థ మే లే దనుట స్పష్టము. "నేతి నేతి" అని మొదలగుశ్రుతు లచే భేదాభిమానము కలవారి ననుగ్రహించుటకై (అనఁగా: శుద్ధపరబ్రహ్మమును వారికి తెలియఁజేయఁటకై) మొట్టమొదట సర్వవస్తునిషేధము చెప్పఁబడె ననియు, బ్రహ్మాత్మైక్య జ్ఞానానంతరమున హేయోపాదేయపరిత్యాగమును (అనఁగా: పరమాత్మ యద్వితీయత్వ మునుఁగూర్చి బోధింపఁబడె ననియు తెలిసికొనవలయును.)

టీ. సద్గుణశాలీ-సద్గుణ = శ్రేష్ఠములైనజ్ఞానవైరాగ్యాదిగుణములతో, శాలీ=కూడి యుండ్నహానుమంతుఁడా! మూర్ఖుఁడు = తెలివి లేనివాఁడు, నే ననినఁ = "నేను" అనఁగా, మే నని వీక్షించుఁగానఁ = "శరీర" మని తలంచును గావున (అహంశబ్దార్థము శరీర మే యని భావించును కావున), మేల్కొని=జాగ్రత్తతో, నన్నుఁ =నాయథార్థస్వరూపమును (అనఁగా: అహంశబ్దార్థమును), సత్యజ్ఞానానందమయుని గాఁ =సత్యజ్ఞానానందస్వరూపుఁ డగు పరబ్రహ్మముగా, జ్ఞానముచేఁ = వివేకముచేత, ఎఱుఁగవలయుఁ = గ్రహింప వలయును.

తా. నేను అనిన శరీరము అని లోకమున వ్యవహార మున్నది. ఇది భ్రాంతిసిద్ధ మైనది. జ్ఞానశూన్యులగువారు (అనఁగా: అవిద్యయందుఁ బ్రతిబింబించి యుండ్న జీవుఁడు) తమయథార్థస్వరూపమును నెఱుంగలేక యిట్లు వ్యవహరించుచున్నారు కావున వివేక దృష్టిచే సత్యజ్ఞానానందస్వరూపుఁడై నిర్వికారుఁడై యున్ననన్నే [సర్వస్వరూపమునే; అనఁగా: బ్రహ్మమునే ("నేను" అనుపదమునకు) అస్మచ్ఛబ్దమునకు] నర్థముగాఁ దెలిసి కొనవలయును.

N. B. "నేను" అనుపదమునకు శరీరాహంకారబ్రహ్మ లర్థము. అందు శరీరా హంకారములు వాచ్యార్థము (లేక గౌణార్థము; అనఁగా కేవలము వ్యవహారసిద్ధమై విచారించిచూచిన నభావరూపము అగునర్థము) బ్రహ్మము ముఖ్యార్థము.

క. నే ననినఁదనువునను నభిమానమునకు నర్థ మగు బ్రహ్మపదమువలనం
గాన నివి రెండనర్థము, తా నే నన నేన కేవలాత్ముఁడ ననఘా. 88

టీ. అనఘా = దోషరహితుఁడా! ఆంజనేయా! ప్రమాదమువలనఁ = అవివేక ముచేఁ జూచిన (అనఁగా: బాగుగ విచారింపకపోయిన), నే ననినఁ="నేను" అని పల్కి నచో, తనువునకుఁ = శరీరమునకును, అభిమానమునకుఁ = అహంకారమునకు, అర్థ మగుఁ = అర్థమగును (అనఁగా:.లోకమున సామాన్యముగ శరీరాహంకారములు రెండే అహంశబ్దార్థములుగాఁ జెప్పఁబడుచున్న వనుట.) కానఁ = కాఁబట్టి (ప్రమాదముచే సంభవించుటవలన), ఈ రెండును = ఈరెండర్థములును, అనర్థములౌఁ = యథార్థములు కానేరవు. నే ననఁ = "నేను అనుపదమునకు, కేవలాత్ముఁడఁ -కేవల = అద్వితీయుఁడ నైన, ఆత్ముఁడఁ = ప్రత్యగాత్మస్వరూపుఁడ నైన, నేన = నేనే (బ్రహ్మమే.)

తా. "నేను" అనుపదమునకు విచారశూన్యముగాఁ జూచిన "శరీరము" అనియుఁ, "అహంకారము" అనియుఁ నర్థమగును. ఓదోషరహితుఁడా! అవిచారసిద్ధములగుటచే వీ రెండును అస్మచ్ఛబ్దమునకు యుక్తములగునర్థములు కావు. ఆశబ్దమునకు నిర్వికారుఁడనగు నేనే ముఖ్యార్థము.

మున నీయుపాధులు కూడ నాకంటె వేఱుకావున యిట్లుకూడ చెప్పుటకు వీలు లేదు. నాకంటె రెండవదిగాఁ గానఁబడుప్రపంచము యథార్థమైన దగునేని "ఇది నాకంటె వేఱు" అని కాని "ఇది వేఱుకాదు" అని కాని చెప్పవచ్చును. ఇచ్చట నీప్రపంచము బొత్తుగనే త్రికాలములయందును లేదు. కావున నెట్లు చెప్పుటకును వీలు లేదు కావున "అగుదును కాను" అను వికారములు కూడ నాకు లేవు.

చ. అచలచరేంద్ర దీపము ఘటాదిపదార్థముల న్వెలుంగఁజే
యుచును వెలుంగురీతిని సముజ్జ్వలమానసచక్షు రాదిదృ
శ్యచయము నెల్ల నాత్మనిషయంబులయందుఁ జరించునట్లు చూ
చుచు మఱి యేను సాక్షి నగుచు న్విలసిల్లుదు నిర్వికారతన్. 84

టీ. అచలచరేంద్ర-అచల = పరబ్రహ్మమునందు, చల = సంచరించుచున్న బ్రహ్మ విద్వరిష్ఠులలో (స్వయముగాఁ గాని, పరులమూలమునఁ గాని చలింపక నిర్వికల్పసమాధి యం దుండు వాఁడు బ్రహ్మవిద్వరిష్ఠుఁడు), ఇంద్ర=శ్రేష్ఠుఁడవగు నాంజనేయా! దీపము, ఘటాదిపదార్థములన్ = ఘటము మొదలగు సమస్తవస్తువులను, వెలుంగఁజేయుచున్ = ప్రకాశించునట్లుచేయుచు, వెలుంగురీతిన్ = తానును ప్రకాశించునట్లు, సము .. నెల్లన్-సముజ్జ్వల=ప్రకాశించునవిగాఁ గనఁబడుచున్న, మానస = మనస్సు, చక్షు = నేత్రములు, ఆది = మొదలైన, దృశ్య = చూడఁదగిన (సాక్షిచే ప్రకాశింపచేయఁదగిన) పదార్థముల యొక్క, చయమునెల్లన్ = సమూహమునంతయు, ఆత్మవిషయంబులందున్ = వానివాని విషయములయందు, చరించునట్లు = ప్రవర్తించు నట్లుగా, చూచుచున్ = ప్రకాశింపఁ జేయుచు (లేక చేయించు), మఱి=మఱియు, ఏను=నేను, సాక్షి నగుచున్ = ఆయింద్రి యాదులకును వాని ప్రవర్తనములకును గూడ సాక్షి నగుచు, నిర్వికారతన్ = వికారము లేవియు లేనివాఁడనై, విలసిల్లుదున్ = ప్రకాశించుచుందును.

తా. బ్రహ్మవిద్వరిష్ఠులలో శ్రేష్ఠుఁడ వగు ఆంజనేయా! లోకమున దీప మెట్లు దీపమునకంటె వేఱైయుఁన్నఘటాదులఁ బ్రకాశింపఁజేయుచుఁ దానును ప్రకాశించుచు నాఘటాదుల వికారములతో సంబంధపడక యున్నదో అట్లే నేనును బ్రహ్మాంబును నాకంటె నితరమై యున్నట్లు తోఁచుచున్నను మనోనేత్రాదులు దమతమవిషయము లనుశూర్చి పరువులిడుచుండ వానిని ప్రకాశింపఁజేయుచు (అనఁగాఁ దెలిసికొనుచు) జ్ఞానమే ప్రకాశమని ఇదివఱకే స్పష్టము చేయఁబడియున్నది. ఆమనోనేత్రాదుల వికారములతో సంబంధింపక నిర్వికారుండనై ప్రకాశించుచున్నాను.

మత్తకోకిల. భానుతేజము నాశ్రయించి స్వభావకర్మములందు నీ
మానవుల్ వ్యవహారించుకైవడి మత్ప్రకాశము నంటి ధీ

మానసేంద్రియము ల్స్వకీయసమ స్తకార్యములం దొగిఁ
మానకం జరియించు నెం దభిమానపూర్వకవృత్తులన్. 85

టీ. ఈ మానవులు=ఈ మనుష్యులు, భానుతేజమున్ = సూర్యునిప్రకాశమును, ఆశ్రయించి=ఆధారముగాఁ జేసికొని, స్వభావకర్మములఁదున్ = తనకు స్వభావసిద్ధము లైన బహువిధకార్యములయందును, విహరించుకైవడిన్ =సంచరించునట్లు (ఆనఁగా: తమ తమకార్యముల నాచరించుచుండునట్లు), మత్స్యకాశమున్ - మత్ = నాయొక్క, ప్రకాశమున్ =జ్ఞానరూపమగు ప్రకాశమును, అంటి = ఆశ్రయించి, ధీ ..ములు-ధీ = బుద్ధి, మానస=సంకల్పరూపమగు మనస్సు, ఇంద్రియములు=జ్ఞానకర్మేంద్రియములు, స్వకీ ...లందున్ -స్వకీయ = తమతమ, సమస్త=సర్వవిధములైన, కార్యములందున్ = పనుల యందును, ఒగిన్ =బాగుగ, మానక = విడువక, ఎందున్ = ఆయావిషయములయందు, అభిమానపూర్వకవృత్తులన్ = అభిమానసహితము లగు వ్యాపారములతో, చరియించున్ = సంచరించుచున్నవి.

తా. అయిన నొక్కవిశేషము కలదు. నే నెట్లు మనోనేత్రాదులం జూచుచున్నానో అట్లే మనోనేత్రాదులును దమవిషయము లగుశబ్దాదులఁ జూచుచున్నవి. సూర్యునితేజస్సు నాశ్రయించి మనుష్యులు తమతమకార్యములయం దెట్లు ప్రవర్తించుచున్నారో అట్లే యవియు నాప్రకాశము నాశ్రయించి ప్రవర్తించుచున్నది. సూర్యునకు మనుష్యులవికారములతో సంబంధము లేనట్లు నాకును మనోనేత్రాదులవికారములతో సంబంధము లేదు. ఇదియుఁ బూర్వముననే నిరూపింపఁబడియున్నది. ఇఁక విశేషమే మనిన:—సాక్షి నగుటచే దృశ్యములగు మనోనేత్రాదులవికారములు నన్నెట్లంటవో అట్లే సాక్షులగు మనోనేత్రాదులకుఁగూడ ప్రపంచవికారము లంటకూడదు. ఇవియును గాక నా మనోనేత్రాదులమూలమున విషయముల గ్రహించుననదికూడ నేనేకదా? ఇట్టియు నను ప్రపంచమున ఇది పరుష మగుశబ్దము, దీనివలనను బాధ కలుగుచున్నది. దీనిని 'నే ర్వలేను' అను మొదలగువ్యవహారములు కలవు. ఈ వ్యవహారములవలన శబ్దాదిజనిత వికారములు మనను మొదలగువాని నంటియున్నట్లు తెలియవచ్చుచున్నది. ఒకసాక్షికి దృశ్యవికారము లంటకుండిన మఱియొకసాక్షికి నవి యంటుట యెట్లు? అను సంశయ మొకటి పైఁజూపిన ప్రపంచానుభవమువలనఁ గలుగుచున్నది. దీనికిఁ దగినసమాధాన మిది వఱకే చెప్పఁబడియున్నది. అనాద్యవిద్యావశమున నంతఃకరణోపాధియం దున్నచైతన్యమే తనకుఁ దాను భోక్తయై విషయముల ననుభవించువాఁడై జీవుఁడై శోఁచి తాను వీనికి విషయములను సాక్షి యనియం తనకు వీనివికారము లంట వనియం నెఱుంగక ఇవి

నాని యని యభిమానించుచున్నాఁడు. ఈ యభిమానమువలన వానివికారములతోఁ దనకు సంబంధమున్నట్లు తలంచుచున్నాఁడు. ఇదియే మనసు మొదలగువానికి విషయ వికారములతో (లేక ప్రపంచవికారములతో) సంబంధ మున్నట్లు లోకమున వ్యవహరింపఁబడుటకుఁ గారణము. శుద్ధచైతన్యస్వరూపుఁడ నగుటచే నాకు నట్టి మమకారము ప్రపంచాభిమానము లేదు. కావున యథార్థస్థితిలో తద్వికారములతో నాకుఁగాని నా కంటె నభిన్నము లగు మనోనేత్రాద్యవచ్ఛిన్నచైతన్యములకుఁ గాని సంబంధము లేదు.

తే. ఎఱుకమఱుపుల నెఱిఁగెడియెఱుక నేను
విధినిషేధములను గాంచునిభుఁడ నేను
దర్క్యాముల నెల్లఁ దర్కించుతత్త్వ మేను
నేను నే నని వివరించునేత నేను. 86

టీ. ఎఱుకమఱుపులక్ = జ్ఞానాజ్ఞానములను (ఇచ్చట జ్ఞాన మనఁగా ప్రమాణ మని వ్యవహరింపఁబడు ప్రత్యక్షాదిరూపజ్ఞాన మనియుం దానియభావ మజ్ఞాన మనియు తెలిసికొనవలయును.) ఎఱిఁగెడిఎఱుకక్ = తెలిసికొనునట్టి నిత్యజ్ఞానస్వరూపుఁడను, నేను, విధి...ములక్ · విధి = ఈకార్యము చేయవలయును అని నియమింపఁబడిన విధిని, నిషేధములక్ = "ఇది చేయరాదు" అనిశాస్త్రమునందు చేయఁబడిన నిషేధమును, కాంచు... డక్ -కాంచు= తెలిసికొనునట్టి విభుఁడక్ =సర్వవ్యాపకుఁడను (లేక సర్వశక్తుఁడను), నేను, తర్క్యములనెల్లక్ = విచారింపవలసినవాని నెల్లను, తర్కించుతత్త్వము-తర్కించు = విచారించునట్టి, తత్త్వము=సూక్ష్మపదార్థము, ఏను=నేను, నేను నే నని వివరించునేతక్ = "నేను నేను" అని చెప్పుసర్వాంతర్యామి నేను (అహం శబ్దమునకు బ్రహ్మమే ముఖ్యార్థమనుట.)

తా. మఱియు తెలివి యనినను మఱపు అనినను చిత్తవృత్తులే కావున వానికి సాక్షియగువాఁడను నేను. "ఇది చేయఁదగినపని. ఇది చేయరానిపని" అని తెలిసికొను సర్వజ్ఞుఁడను నేనే. విచారింప దగినవిషయముల నెల్ల విచారించి నిర్ణయించువాఁడను నేనే. అన్నిచ్ఛబ్దమున కర్థమగుచుఁ బ్రతిపురుషునిచేతను "నేను నేను" అని వ్యవహరింపఁబడు చుండువాఁడను నేనే.

అవ. ఇట్లు పరబ్రహ్మమయొక్క స్వరూపస్వభావముల వివరించి లోకవ్యవహార మజ్ఞానకల్పిత మని చెప్పుచున్నాఁడుఁ—

క. నే ననిన నన్ను మూర్ఖుఁడు, మే ననిన వీక్షించుఁగాన మేల్కొని సత్య
జ్ఞానానందమయునిఁ గా,జ్ఞానముచే నెఱుఁగవలయు సద్గుణశాలీ! 87

టీ. సద్గుణశాలీ-సద్గుణ = శ్రేష్ఠములైనజ్ఞానవైరాగ్యాదిగుణములతో, శాలీ=కూడి యుండువానుమంతుఁడా! మూర్ఖుఁడు = తెలివి లేనివాఁడు, నే ననినన్ = "నేను" అనఁగా, మే నని వీక్షించుఁగానన్ = "శరీర" మని తలంచును గావున (అహంశబ్దార్థము శరీర మే యని భావించును కావున), మేల్కొని=జాగ్రత్తతో, నమ్మున్ = నాయథార్థస్వరూపమును (అనఁగా: అహంశబ్దార్థమును), సత్యజ్ఞానానందమయుని గాన్ = సత్యజ్ఞానానందస్వరూపుఁడగు పరబ్రహ్మముగా, జ్ఞానముచేన్ = వివేకముచేత, ఎఱుఁగవలయున్ = గ్రహింప వలయును.

తా. నేను అనిన శరీరము అని లోకమున వ్యవహార మున్నది. ఇది భ్రాంతిసిద్ధ మైనది. జ్ఞానశూన్యులగువారు (అనఁగా: అవిద్యయందుఁ బ్రతిబింబించి యున్నజీవుఁడు) తమయథార్థస్వరూపమును నెఱుంగలేక యిట్లు వ్యవహరించుచున్నారు కావున వివేక దృష్టిచే సత్యజ్ఞానానందస్వరూపుఁడై నిర్వికారుఁడై యున్ననన్నే [సర్వస్వరూపమునే; అనఁగా: బ్రహ్మమునే ("నేను" అనుపదమునకు) అస్మచ్ఛబ్దమునకు] నర్థముగాఁ దెలిసి కొనవలయును.

N. B. "నేను" అనుపదమునకు శరీరాహంకారబ్రహ్మ లర్థము. అందు శరీరా హంకారములు వాచ్యార్థము (లేక గౌణార్థము; అనఁగా కేవలము వ్యవహారసిద్ధమై విచారించిచూచిన నభావరూపము అగునర్థము) బ్రహ్మము ముఖ్యార్థము.

క. నే ననినఁదనువునను నభిమానమునకు నర్థ మగు బ్రమాదమువలనం
గాన నివి రెండనర్థము, తా నే నన నేన కేవలాత్ముఁడ ననఘా. 88

టీ. అనఘా = దోషరహితుఁడా! ఆంజనేయా! ప్రమాదమువలనన్ = అవివేక ముచేఁ జూచిన (అనఁగా: బాగుగ విచారింపకపోయిన), నే ననినన్ = "నేను" అని చెప్పి నచో, తనువునకున్ = శరీరమునకును, అభిమానమునకున్ = అహంకారమునకు, అర్థ మగున్ = అర్థమగును (అనఁగా:.లోకమున సామాన్యముగ శరీరాహంకారములు రెండే అహంశబ్దార్థములుగాఁ జెప్పఁబడుచున్న వనుట.) కానన్ = కాఁబట్టి (ప్రమాదముచే సంభవించుటవలన), ఆవి రెండును = ఈరెండర్థములును, అనర్థములౌన్ = యథార్థములు కానేరవు. నే ననన్ = "నేను అనుపదమునకు, కేవలాత్ముఁడన్ - కేవల = అద్వితీయుఁడ నైన, ఆత్ముఁడన్ = ప్రత్యగాత్మస్వరూపుఁడ నైన, నేన = నేనే (బ్రహ్మమే.)

తా. "నేను" అనుపదమునకు విచారశూన్యముగాఁ జూచిన "శరీరము" అనియుఁ, "అహంకారము" అనియుఁ నర్థమగును. ఓదోషరహితుఁడా! అవిచారసిద్ధములగుటచే వీ రెండును అస్మచ్ఛబ్దమునకు యుక్తములగునర్థములు కావు. ఆశబ్దమునకు నిర్వికారుఁడనగు నేనే ముఖ్యార్థము.

క. నానానూనుని నని న,న్నే నే నన నిన్ను నన్ను నే నన ననినన్
నే నను నే నన్నానా, నేనను నన్నెన్ని నన్ను నిను నే ననసా. 89

టీ. అన్నా = ఓఆంజనేయా! నన్నే = పరబ్రహ్మమునగు నన్నే, నానానూనునన్ = నానా=అంతట, అనూనిన్ = నిండియుండువానినిగా, అని = నిశ్చయించి, నేను-అనను = చెప్పియుండలేదా? నిన్నున్ = ప్రత్యగాత్మస్వరూపుఁడవుగాఁ దోఁచుచున్న నిన్ను, నన్నని=పరబ్రహ్మరూపుఁడ నైన నన్నుగా నిశ్చయించి (అనఁగాఁ జీవబ్రహ్మ లొక్కటియే యని నిశ్చయించి,) నేను, అనను, నన్ను = బ్రహ్మస్వరూపుఁడనగు నన్ను, ఏనను = అవిద్యాకల్పితములగు సర్వపదార్థములయందు "ఇది నేనే" అని యభిమానించు వానినిగా (కూటస్థునిగా, లేక జీవునిగ,) నే నన్నానా=చెప్పితినా (అనఁగాఁ అహంశబ్దార్థమంటివా) నీవు, నే ననునన్నున్ = "నేను నేను" అని వ్యవహరింపఁబడుచున్నట్టియు పంచకోశాది విలక్షణుఁడ నైనట్టియు నాయొక్క యథార్థస్వరూపమును, ఎన్ని = తెలిసికొని, (మనుష్యుఁడు అనిశేషము.) నన్నున్, నిన్నున్=త్వంపదలక్ష్యార్థమగు జీవసాక్షియైన నిన్నుగా, నేనను = అహంశబ్దార్థమును నిర్ణయించి చెప్పుము.

తా. ఓయాంజనేయా! ఇదివఱకే నేను (పరబ్రహ్మము సర్వవ్యాపకుఁడ) ననియు జీవబ్రహ్మ లొక్కటియె యనియు అవిద్యప్రతిబింబరూపుఁ డైనట్టియుం భోక్త యని యభిమానించుచున్నట్టియుం (అనఁగాఁ కించిద్జ్ఞత్వాది గుణములతోఁ గూడినట్టియుం జీవుఁడు అస్మచ్ఛబ్దార్థము కా దనియు బ్రహ్మరూపుఁ డగుతటస్థుఁడై యాశబ్దమున కర్థమనియు స్పష్టము చేసి యుంన్నాను.) కావున నీవు వివేకవంతుఁడై యస్మచ్ఛబ్దమునకుఁ బంచకోశము లర్థము కావనియు వానికంటె వేఱై జీవసాక్షి నైయున్న నేనే (కూటస్థుఁడే) యర్థ మనియు నిశ్చయించుకొనుము. త్వం అనుపదమునకుఁ గూడ బాగుగ విచారించిన నీదియే (ఈకూటస్థత్వమే) యర్థమగును. ఇట్లు 'త్వమహం' శబ్దార్థముల నిర్ణయించి తెలిసికొని యభిన్నైక్యము ననుభవింపుము.

క. మేనుమనము మానము మును,నే నను మానమ్ముమాని నేనుమ్ము నన
న్నే నే నని నమ్మిన నీ,మాన మనూనానుమాన మైమి మను నెమ్మిన్.

టీ. మును = పూర్వము, మేను = శరీరము (స్థూలశరీరము), మనము = మనస్సు (సూక్ష్మశరీరమున మనసే ప్రధానము గావున నిట్లు చెప్పఁబడెను. కావున నిచ్చట సూక్ష్మశరీర మనియే యర్థము), మానము = అహంకారము (ఇది కారణశరీరము), నే ననుమానమ్ము=ఇవియే "నేను (ఆత్మ)" అనుసభిప్రాయమును, మాని=వదలి, నేనుమ్మున్=నియమముగ, నన్నే=సత్యజ్ఞానానందస్వరూపుఁడనగు నన్నే, నెమ్మిన్ =సంతోషముతో నే నని నమ్మిన్ =అహంశబ్దార్థమనుగా విశ్వసించినచో, నీమానము = నీజ్ఞానము [మాన మనఁగా

ప్రమాణము. అపరోక్ష బ్రహ్మజ్ఞానము లేక మును పా ప్రమాణము (జ్ఞానము) సంశయ యు క్తమై యుండును.] అనూనానుమానమై-అనూన = పరిపూర్ణమైన నిర్దోషమై, అను మానమై=అనుమాన ప్రమాణమై (ఊహయై), మనుఁ = అభివృద్ధిఁ బొందును. చేఁతి మాన మున్నంతకాలము పరోక్షజ్ఞాన మున్నను అపరోక్షజ్ఞానము దొరకక సంశయము కలుగుచుండును. ఆయభిమానమును వదలినచో నా సంశయములు తీఱును. మొట్ట మొదట తనకుఁ గలిగియున్న పరోక్షజ్ఞానరూపమగు ననుమానమున నప్పుడు దోషములు గానరావు.

తా. మటియుం నాస్థూల సూక్ష్మశరీరములే యస్మచ్ఛబ్దార్థ మని యభిమానించుట యసర్థదాయకము. బ్రహ్మ మొకఁ డున్నాఁడనియు ఆబ్రహ్మమునకు జీవునకు భేదము లే దనియుం సామాన్యముగాఁ దెలిసినను దేహాభిమాన మున్నంతకాలమం ఆవిషయమున (బ్రహ్మమే జీవుఁ డను విషయమున) గలుగు సంశయములకు మితియుండదు. కావున నా యభిమానమును వదలి "అస్మచ్ఛబ్దార్థము బ్రహ్మమే" అని సంపూర్ణవిశ్వాసముతో నిశ్చయించుకొనుము. అప్పుడు అపరోక్షబ్రహ్మానుభవము కలుగును. సంశయములు తీరును. కావున బాగుగ విచారించి యస్మచ్ఛబ్దార్థమును నిర్ణయించుకొనుము.

అవ. అట్టైన లోకవ్యవహారమునకు గతి యేమి యనిన చెప్పుచున్నాఁడుఁ—

క. మన మే పనిఁ జేసినఁదది, మన మే చేసితి మటంచు మదిఁ దోఁచు సనా
తనమై దోతన మై చేతన మై తగుమనకుఁ గల్పితం బిది యనఘా.

టీ. అనఘా = నిర్దోషివగు నాంజనేయా! మనము = సత్వరజస్తమోగుణయుక్తమైనమనస్సు, ఏపనిఁ=ఏవిధమగు సంకల్పమును, చేసినఁ=చేసినప్పటికిని, అది=ఆపనిని, మన మే చేసితి మటంచుఁ=మన మే చేసినా మని (అనఁగా: అహం శబ్దార్థమగు కూటస్థుఁడే చేసె ననియు), మదిఁ=మనస్సునందు, తోఁచుఁ, సనాతనమై=అనాదిసిద్ధమైన (సిద్ధులమై), దోతనమై = సర్వమును ప్రకాశింపఁజేయునదియై (చేయువారమై), చేతనమై=జ్ఞాన స్వరూపమై, తగుమనకుఁ=ఒప్పునట్టి మనకు, ఇది=ఈకర్తృత్వము, కల్పితంబు=అవిద్యచే కల్పింపఁబడినది గాని స్వభావసిద్ధమైనది కాదు.

తా. ఓదోషరహితుఁడా! లోకవ్యవహారమంతయు నజ్ఞాన కల్పితము. "నేను" అనుపదమునొక్క యర్థంబునకుఁగాని "నీవు" అను పదమొక్క యర్థమునకుఁగాని ఈవ్యవహారముతో (అనఁగాఁ కర్తృత్వభోక్తృత్వములతో) సంబంధములేదు. కర్తయు మనస్సే. భోక్తయుం మనస్సే. మనసు చేయుకార్యముల కన్నిటికిని అస్మద్యస్మచ్ఛబ్దార్థ ములే [అనఁగా: సమష్టిమనస్సు చేయుకార్యములకు నీశ్వరుఁడును వ్యష్టి మనస్సు చేయు కార్యములకు జీవుఁడును కర్తలుగాఁ దోఁచుచున్నారు. వాస్తవస్థితిలో నిం దొక్కఁ

దును కర్త కాఁడు. అస్మద్యుష్మచ్ఛబ్దార్థము లొక్కటియే (బ్రహ్మమే) కావున నది యనాది సర్వసాక్షి జ్ఞానస్వరూపము ప్రపంచమునకు భిన్నమైయే (జ్ఞానము) స్వరూపము కావున బ్రహ్మభిన్నముగ ప్రపంచము లేదు. ఇట్లగుటచే నొకపక్షమున మనసుకాని దాని కార్యములు కాని బొత్తుగానే లేవు. మఱియొకపక్షమున కర్తృత్వాదులకు సాక్షి యగుటచే నవి (కర్తృత్వాదులు యేవియును బ్రహ్మము నంటవు. మనసునకే కర్తృత్వభోక్తృత్వములు కల వనుటయు ననుభవసిద్ధమే. కూటస్థునిఁ దెలిసికొనకుండు సమయమునందే కదా "నేను కర్తను, నేను భోక్తను" అను నభిమానము కలుగుచున్నది. దీనిని బట్టిచూచిన బుద్ధియందుఁ బ్రతిబింబించిన చైతన్యమునే కర్తగాఁ దలంచుచున్నా రనుట స్పష్టమగుచున్నది కదా! కావున నస్మద్యుష్మచ్ఛబ్దార్థములు బ్రహ్మము) కర్తయును భోక్తయును గావు.]

అవ, ఇట్లు బ్రహ్మస్వరూపము నుపదేశించి దాని ననుభవసిద్ధముగా నిరూపించుచున్నాఁడు:—

ఉ. నమ్ము మనమ్ములో ననుదినమ్ము వెలుంగుచిదాత్మసత్ప్రభా
సమ్ము నిజమ్ము నేను నిధనమ్మును సంజననమ్ము రూపప
ర్ణమ్ములు కర్తృకార్యకరణమ్ములు వర్ణగుణాశ్రమాభిమా
నమ్ములు నాకు లే వను ఘనమ్మగునాఁచనమ్ము నెమ్మదిన్. 92

టీ. మనమ్ములోఁ=మనస్సునందు, అనుదినమ్ము = ప్రతిదినమునను (లేక ఎల్లప్పుడును), వెలుం...నమ్ము-వెలుంగు = ప్రకాశించుచున్న, చిదాత్మ = జ్ఞానస్వరూపుఁడగు కూటస్థునియొక్క, సత్ =సత్తారూపమైన (లేక శ్రేష్ఠమైన) ప్రభాసమ్ము=తేజస్సు, నేను, నిజమ్ము=నిశ్చయము. నమ్ము (అందఱికు ననుభవసిద్ధమై యుండున్న జ్ఞానము పరబ్రహ్మ మనుట, మనస్సు సర్వవిషయముల గ్రహించుచున్న దని సర్వజనులు తలంచుచున్నారుకదా! భూతములవలనఁ బుట్టిన దగుటచే జడము కావున దానికి విషయముల గ్రహించుసామర్థ్యము నొసంగుటకై యవశ్యముగ చేతనసహాయము కావలయును. అట్లు సహాయము చేయఁజున్న చేతనమునే లోకులు జ్ఞానపదముతోఁ జెప్పుచున్నారు. అదియే బ్రహ్మము) నిధనమ్మును = నాశంబును, సంజననమ్మును = పుట్టుకయుఁను, రూప ..మ్ములును-రూప = ఆకారములు, వర్ణమ్ములఁను = నీలపీతాదివర్ణములును (లేక బ్రాహ్మణాదిజాతులును), కర్తృ కార్యకరణమ్మును-కర్తృ = చేయుంవాఁడైయుండుట (కర్తృత్వ మనునర్థమున కర్తృ పద ముపయోగింపఁబడియున్నది. దీనిని భావప్రధాననిర్దేశ మందురు), కార్య=ఒకకర్తచేఁ జేయఁబడుట (లేక నొకదానినిఁ జేయుట), కరణమ్ములను = ఒక కర్తకు సాధన మగుట (లేక ఒక సాధనమున గలిగియుండుటయును), వర్ణ...లును-వర్ణ = జాతులును, గుణ= సత్త్వాదిగుణములును, ఆశ్రమ = బ్రహ్మచర్యాద్యాశ్రమములును, అభిమానమ్ములును =

ఈవర్ణాదులయందలి యభిమానంబును, నాకు లేవు, అను = అనునట్టి, ఘనమ్మగునావచ నమ్ము = సరోత్తమ మైననామాటను, నెమ్మదిన్ = మనస్సునందు, నమ్ముము = నిజ మని నిశ్చయించుకొనుము.

తా. ఇట్లు కర్తయం భోక్తయుఁ గాని బ్రహ్మమే ఇట్లనుభవమునకు వచ్చు ననియెదవేమో వినుము. ఈయనుభవము క్రొత్తగా రా నక్కఱ లేదు. సర్వజనులును ఆబ్రహ్మమును స్వస్వరూపముగా ననుభవించుచున్నారు. "నేను తెలిసికొనుచున్నాను" అను ననుభవమే యావిషయమునఁ బ్రమాణము. లోకమున నందఱు "మనస్సే సర్వ మునుం దెలిసికొనుచున్నది" యని తలంచుచున్నారు. కాని యామనస్సు పంచభూతా త్మకమైనది యగుటచే జడము. దానియం దున్నయాప్రకాశమే సర్వమును దెలిసికొను నని ఇదివఱకే స్పష్టము చేసియుంన్నాను కదా! కావున "సర్వప్రకాశక మైన దేను దీనిని తెలిసికొనుచున్నాను" అను వ్యవహారములచే నస్మచ్ఛబ్దార్థములుగ ననుభవింపఁ బడుచున్న జ్ఞానమె బ్రహ్మ మని నిశ్చయించుకొనుము. ఱంతకంటె నధికముగ ననుభవ మేది కావలయును. మఱియుం బాగుగ విచారించిన నాబ్రహ్మమునకు (స్వస్వరూపము నకు) పొడుగుగా నుండుట మొదలగు రూపములు కాని నలుపు తెలుపు మొదలగు వర్ణములు కాని. జాతిబ్రహ్మచర్యాద్యాశ్రమములు కాని లేవనుటయు నట్లు యనుభవ సిద్ధము. జ్ఞానమునకు నిందేదియు నుండుటకు వీలు లేదు కదా. జ్ఞానము ఈవిషయము లను సాక్షి యగుటయు దీనికి (జ్ఞానమున కివి లే వనుటకు) రెండవకారణము. "నేను బ్రాహ్మణుఁడను, ఎట్టినివాఁడను, పొట్టివాఁడను, బ్రహ్మచారిని" అను మొదలగు వ్యవ హారములవలన నైఁ జెప్పినరూపాదు లన్నియు స్వస్వరూపమునకు నున్నట్లే వ్యవహా రింపఁబడుచున్నవి కదా యనియెదవేమో ఇది భ్రాంతి యని ఇదివఱకే చెప్పియుంన్నాను. "సాక్షియే యాత్మ" యనుటయుం దెట్లు విరోధము లేకో అట్లే 'సాక్షికి దృశ్యము లగురూపాదులతో సంబంధ ముండదు" అనుటలోఁ గూడ విరోధము లేదు కదా. కావున లేనిరూపాదిసంబంధ మున్నట్లు తోఁచుట భ్రాంతి యగుటలో సంశయ మేమి? ఇట్లగుటచేత వాస్తవస్థితిలో నాయాత్మకు నైఁజెప్పినరూపాదులయం దభిమానము లేదు. ఆచైతన్యము జన్మవినాశములు కలది కాదు దృశ్యపదార్థములజన్మవినాశములఁ జూచుసాక్షి యగుటచే దానికి జన్మవినాశము లుండు ననుట సంభవింపదుకదా! ఎట్లు విచారించిన ను ఆశుద్ధచైతన్యమే నీవు (త్వంపదార్థము) అదియే యహంపదార్థము. ఈవాక్యములను దృఢముగ నమ్ముము.

అవ. "జ్ఞానమే బ్రహ్మము" అని సిద్ధాంత మేమి? లోకానుభవమును బట్టి జడపదార్థమే బ్రహ్మము కాఁగూడదా? చార్వాకాదిమతస్థులు కొందఱు జడము లగు

భూతముల నుండియె చైతన్యశక్తి యుత్పన్నించు ననుచున్నారు కదా! అనిన నట్లు కా దని సమాధానమును జెప్పుచున్నాఁడుఁ:—

చ. అరుచి జనింప నిం పగుమహావిషయేచ్ఛలు మాని మానిత
స్ఫురదభిమానమానసవచోఘనకాయనివాసవాసనం
బొరయకు మేను నే ననెడిబుద్ధిక్ కానక చేత నేతరమునుగాను గాన బరతత్త్వమే విశ్వ మభావభావనన్. 93

టీ. విశ్వము = ప్రపంచము, అభావభావనక్-అభావ = లేదనెడు, భావనక్ = తలంపుతో, అరుచి = వైరాగ్యము, జనింపక్ = పుట్టఁగా, ఇంప...చ్ఛలు - ఇంపగు = ఇంతవఱకు నిష్టముగా నున్న, మహత్ = గొప్పవియైన, విషయేచ్ఛలు = శబ్దాదివిషయ ములయందలి యాసలను, మాని=వదలి, మాని...వాసనక్-మానిత = స్తోత్రము చేయఁ దగిన, స్ఫురత్ = ప్రకాశించుచున్న, అభిమాన = అహంకారమువలనఁ బుట్టినట్టియు, మానస=మనస్సునకును, వచ=వాక్కునకును, ఘనకాయ = స్థూలశరీరమునకును (స్థూల సూక్ష్మశరీరముల కనుట), నివాస = ఊనికిపట్టైన, వాసనక్ = ఇచ్ఛను (వాసన యనఁగా ఇచ్ఛలవలన జనించి మనసున నిలిచి యున్నసంస్కారముగాని సామాన్యముగ కామము కా దని తెలిసికొనవలయును), బొరయకుము=పొందవలదు, ఏను = కూటస్థుఁడనైనట్టి నేను పరబ్రహ్మమును, అనెడిబుద్ధిక్ = అనుతెలివిచేత, కానక = విచారింపఁగా, చేత నేతరమునుగాను = చైతన్యమునకంటె నితరమగు జడమును కాను, తోఁచుటచేతక్ = "నేను నేను" అని జడవినాశకాలమైన సుషుప్త్యవస్థయందుకూడ స్ఫురించుచుండుట చేత (ఆయవస్థయందు నేను అనువ్యవహారము లేకున్నను దానియర్థమగు బ్రహ్మము కలదు గావున నిట్లు చెప్పఁబడెను), పరతత్త్వమే పరాత్పరుఁ డని చెప్పఁబడుచున్న పరబ్రహ్మమే నేను.

తా. ఈవిషయమున నించుక యైనను సంశయింపకుము. స్థూలసూక్ష్మశరీరము లాత్మ యని యభిమానింపకుము. అనాద్యవిద్యావశమున ననాదికాలమునుండియు దేహాత్మ భ్రాంతివచ్చుచుండెనుకావున, నీకు నది (దేహాత్మభ్రాంతి) "అహం బ్రహ్మాస్మి" యను జ్ఞానమునకును బ్రతిబంధమును గలిగించుచున్నది. ఇది యహంకారమువలన నింత దృఢ ముగా నేర్పడుచున్నది. ఆయహంకారంబును బాంచభౌతికము కావున శబ్దాదులు నభి మానించుచున్నది. ఈయభిమానమే జన్మపరంపరకుఁ గారణ మగుచున్నది. కర్మలం జేయించుచున్నది. సర్వకర్మలను శబ్దాద్యనుభవార్థములే కదా. కావున మొట్టమొదట నాయహంకారమును జయింపుము. దానికి వైరాగ్యము ముఖ్యసాధనము. వైన నిరూ పించినట్లు ప్రపంచము సంపూర్ణముగా నభావరూపమే కావున నీవైరాగ్యము గలుగు

టయుం దుర్ఘటము కాదు ప్రపంచయథార్థస్థితినిగూర్చి కొంత విచారించిన జాలును. అప్పుడు మొట్టమొదటనుండియు సుఖకరములుగా నున్నశబ్దాదులు దుఃఖకరము లగును. ఆశబ్దాదులయందుఁ దోఁచుచున్నయానంద మంతయు స్వాభావికము కా దవియు బ్రహ్మానందలేశమే యనియుఁ జెప్పితిని కదా. అప్పుడు క్రమక్రమముగ నాశబ్దాదుల యందలి యభిమానము తొలఁగును. దానిచేఁ గర్మలు నశించును. అప్పుడు పునర్జన్మము కలుగదు. లోకమున "ఈధనము నాది" అను మొదలగు వ్యవహారము వైవిషయమునఁ (అనఁగా నహంకారమే జన్మము కలిగించు ననువిషయమున, ఆహంకారమే విషయమును నభిమానించునప్పుడు మమకారరూపముతో పరిణమించును కావున నాయహంకారమమ కారములకు భేదము లేదు) భ్రమాణము. దేహ మెప్పటికిని ఆత్మ కానేర దనుటలో సంశయము కొంచె మైనను లేదు. "నేను" అనుపదమునకు నర్థమును విచారించిన సమయ మున సర్వము స్పష్టము చేయఁబడియే యున్నది. అయినను మఱియొక యంశ్తిని విను ము. సుషుప్త్యవస్థయందు సర్వము లీనమయ్యెను కదా. అప్పటిసర్వాభావమును జూచునది జ్ఞానమా (చేతనమా) లేక యచేతనమా? అచేతనము చూడనేరదు. చేతన మైన నా అచే తనములవలనఁ బుట్టిన దైనయెడల వానిలయకాలమున వానితోఁగూడ లయము నొంద వలయును గాని స్వతంత్రమైయుండదు, కావున నాసర్వాభావమును జూచునది స్వతంత్ర చేతనమై యుండకతప్పదు. ఇఁక సుషుప్త్యవస్థయుఁ జేస్వతంత్రచేతనము సర్వాభావము నెఱుంగుచున్నదో జాగ్రదాదులయందుంగూడ నదియే సర్వము నెఱుంగుచున్న దనువిష యము నెవ్వండును భంగము చేయఁజాలఁడు. నిదురించి మేల్కొనినపిదప "నేను సుఖ ముగ నిదురించితిని" అని సర్వాభావమును తాను కనుఁగొనిన ట్లు చేయువ్యవహారమే వైవిషయమునఁ జాలినంత ప్రామాణ్యము నొసంగుచున్నది. ఇఁక విచారింపుము. "నేను" అనఁగా నెవ్వఁ డగును. నిస్సంశయముగఁ బైఁజెప్పఁబడినస్వతంత్రమే యగును. కావున నోయాంజనేయా! నేను (ఆత్మ) జడ మని యెన్నఁటికిని దలంపకుము.

చ. ఇరవుగ నెన్న నెన్నఁ డొకయించుక లేకయ యున్నయున్నతిం
బొరలువికారకారణ మబోధము దీనికిఁ జెఱుంగు రంగుగా
నెఱిఁగి శమించి మించి పరమేశ్వరభావముఁ బొంది యొందిఁ దా
మఱిచినధీరధీరుచిరమూర్ఖుఁడు మోక్షముఁ జేరుఁ జేరువన్. 94

టీ. ఇరవుగన్=బాగుగా, ఎన్నన్, ఎన్నఁడు = ఎప్పుడు, ఒకయించుక లేకయ= కొంచెమైనను వస్తుస్వరూపము లేకమే (అనఁగా కనఁబడకయే), ఉన్నయున్నతిన్=ఉన్న రీతిగనే, పొరలు...ణము-పొరలు = అభివృద్ధిఁజెందుచున్న, వికార = ఉత్పత్తివినాశాది వికారములయొక్క, కారణము=హేతువు (అనఁగా ఈవికారములు వస్తువులు గాకున్నను

ఉన్నట్లు గానవచ్చుటకుఁ గలహేతువు), అబోధము = అజ్ఞానమే (భ్రాంతివలన నీవికార ములఁ జూచుచున్నా రనుట), దీనితెఱింగుక = ఈయజ్ఞానముయొక్క లోపమును, రంగుగాక = చక్కఁగా, ఎఱిఁగి = తెలిసికొని, శమించి = శాంతి నొంది, మించి = అభివృద్ధిఁ గాంచి, పరమేశ్వరభావముఁబొంది = పరబ్రహ్మత్వమునుజెందిన, ("అహం బ్రహ్మాస్మి" అను జ్ఞానము గలిగి), బొందిక = శరీరమును, తాక = తాను, మఱి...ర్గుఁడు-మఱిచిన, ధీర= స్థిరమైన, ధీ=జ్ఞానముచే, రుచిర = మనోహరమైన, మార్గుఁడు = మార్గము కలవాఁడు, చేరువక = సమీపమున (అనఁగా కరతలామలకముగ, లేక అప్రయత్నముగ), మోక్ష ముక = స్వతస్సిద్ధమై యున్నముక్తిని, చేరుక = పొందును.

తా ఇష్టమైనచో లేనివికారము లేల తోఁపవలయు నందువేమో వినుము. దీని కంతయు నజ్ఞానమే కారణ మని ఇదివఱకే చెప్పియున్నాను. కావున నీవిషయమును స్పష్టముగఁ దెలిసికొనుము. ఎండమావులయందు నీరు లేని దయ్యు నున్నట్లు తోఁచినవిధ మున నద్వితీయుండగుబ్రహ్మమునందు ఈప్రపంచము తోఁచుచున్నది. ఈవిషయమును జక్కఁగ నెఱింగి 'నాకును బ్రహ్మమునకును భేదము లేదు. ప్రపంచము శూన్యము. నేను అద్వితీయుండను.' అను జ్ఞానమును దృఢముఁ జేసికొనవలయును. అప్పుడు ఈశరీరము వాస్తవస్థితిలో శూన్యరూపమే కావున దీనియం దాత్మాభిమానము కలుగదు. ఇట్లు దేహాభిమానమును బరిపూర్ణముగ వదలి సంశయముల మాని "పరబ్రహ్మ మద్వితీయము" అని చూచు మహాత్ముఁడు సమీపమునసే (అనఁగాఁ దా నున్నచోటనే) ముక్తినిఁ జెందును. తెలిసికొనలేకపోవుటయే కాని యాత్మ యెప్పుడును ముక్తుఁడె కదా.

ప్రబోధచంద్రోదయమున "శ్లో. శాంతేఽనంతమహిమ్ని నిర్మలచిదానందే తరంగావళీ, నిర్యుక్తేఽమృతసాగరాంభసి మనా చ్ఛగ్నేఽపి నాచామతి, నిస్సారే మృగతృష్ణికార్ణవజలే భ్రాన్తోఽపి మూఢుఁ పిబ, త్యాచామ త్యనుమోదతేఽభిరమతే మజ్జత్యథోన్మద్యతి." "శాంతమై యపరిమితప్రభావముకలదై శుద్ధమై జ్ఞానానంద రూపమై నిశ్చలమైయున్న మోక్ష మనెడు సముద్రజలమున సంపూర్ణముగ మునింగి యుండియుం దానిజలముల నించుకయైన నాస్వాదింపరు. నిస్సారమై యెండమావులయం దూరకకల్పింపఁబడినదై యున్నజలమున (అనఁగా శూన్యమయ్యు నున్నట్లు తోఁచుచున్న సంసారమున నున్నట్లు అజ్ఞానముచే తలంచుచుండియుం దానిని ఎండమావులలోనినీటినిఁ) బానముచేయుచున్నాఁడు. ఆచమనము చేయుచున్నాఁడు. దానిరుచికి మెచ్చుకొను చున్నాఁడు. అంతకంటె నధిక మైనది లేదని దానియం దభిమానము గలిగియున్నాఁడు. దానియందే మునుఁగుచుఁ దేలుచున్నాఁడు. ఇది యేటి చిత్రము?" అను పద్యముచేఁ జెప్పవిషయమును చిత్రముగఁ గవి వర్ణించియున్నాఁడు.

అవ. ఇట్లు పరమేశ్వరుఁడు సర్వమును వివరించి రామోపదిష్టదృగ్దృశ్యవివే కము నిట్లని చెప్పుచున్నాఁడుఁ—

వ. అని యుపదేశించి మెండియు నాత్మస్వరూపం బతిస్పష్టంబుగా నెఱుంగుకొఱకు నింక నొక్కపరమరహస్యంబుఁ జెప్పెద సావధాన చిత్తుండ వై యాకర్ణింపు మని యిట్లనిరి. 95

టీ. అని యుపదేశించి = ఈవిధముగా బోధించి, మెండియున్ = మఱియు, ఆత్మ స్వరూపంబు = కూటస్థనియథార్థస్వరూపము, అతిస్పష్టంబుగాన్ = మిగుల విశదముగా, ఎఱుఁగుకొఱకున్ = తెలిసికొనుటకై, ఇంకన్ = ఇఁకపై, ఒక్కపరమరహస్యంబున్ = అతిరహస్య మగు నొకవిషయము, చెప్పెదన్, సావధానచిత్తుండవై = మిగుల శ్రద్ధతో, ఆకర్ణింపు మని = వినుమని, ఇట్లనియెన్ = ఈరీతిగా చెప్పఁదొడఁగుచున్నాఁడు.

తా. ఓపార్వతీ! శ్రీరామచంద్రుఁడీవిధముగాఁ దనయథార్థస్వరూపమును అంజ నేయునకు వివరించి చెప్పి మరల సుఖతరముగఁ దెలియఁజేయువాఁడై యీక్రిందివిధ ముగఁ జెప్ప నుపక్రమించుచున్నాఁడు.

దృగ్దృశ్యవివేకము

సీ. కలితశబ్దశ్రోత్ర ఘనమనోహంకృతుల్
దృశ్యములు వీనికి దృక్కు నేను
స్పర్శత్వగింద్రియాంచన్మనోహంకృతుల్
దృశ్యములు వీనికి దృక్కు నేను
సలలితరూపలోచనమనోహంకృతుల్
దృశ్యములు వీనికి దృక్కు నేను
గమనీయరసనసఘ్రాణమనోహంకృతుల్
దృశ్యములు వీనికి దృక్కు నేను

తే. అతిసుగంధినాసికామనోహంకృతులును
దృశ్యములు గాన వీనికి దృక్కునేను
భవవిధాంతర్బహిష్ప్రపంచ మెల్ల
దృశ్య మట్లౌటఁ బరివూర్ణదృక్కు నేను. 96

టీ. కలిత...కృతులు కలిత=ఒప్పుచున్న, శబ్ద=శబ్దమనువిషయము, శ్రోత్రము దానిని గ్రహించునట్టి శ్రోత్రేంద్రియము, ఘన=గొప్పదియగు, మన=అయింద్రియమమూలమున ప్రత్యక్షజ్ఞానరూపముతో మెలుపలికి ప్రసరించునట్టిమనస్సును, అహంకృతులు = 'నేను

శబ్దమును వింటిని' అని పలుకు నహంకారంబును, దృశ్యముల్ = చూడఁబడునవి (శబ్దమును శ్రోత్రము గ్రహించును. మనోవృత్తి యాశ్రోత్రేంద్రియముద్వారా వెలుపలికి ప్రసరించినప్పుడే కాని యాప్రత్యక్షముకలుగదు. మఱియు నప్పుడహంకారము నేను శబ్దమును వింటిని' అని యభిమానించును. ఈచెప్పఁబడినవిషయ మంతయులు తనకు గోచరమగుచున్నదనుట సర్వజనులకును ప్రత్యక్షము. "నే నిప్పుడు వినుచున్నాను" అని యొక పురుషుఁడు భాషించునప్పుడు అది (అనఁగా అస్థితి) స్వయముగా నెఱుంగుచునేయున్నాఁడు కదా? ఇట్లే రూపస్పర్శరసాదిప్రత్యక్షములయందుకూడ నాయావిషయముల నాయాయింద్రియములు గ్రహించుటయు, వానిమూలమున మనోవృత్తియు వెలికి నిర్గమించుచుండుటయు అవి యన్నియుం తనకార్యములుగా నహంకార మభిమానించుచుండుటయు నైజము. (ఈవిషయమునంతయును స్వయముగా నెఱుంగుటకూడ నైజమే యని గ్రహించునది.) వీనికిన్ = ఈ శబ్దశ్రోత్రమనోఽహంకారములకు, నేను = కూటస్థుఁడ నైన నేను, దృక్కున్ = సాక్షినై యున్నాను (తా ననఁగా కూటస్థుఁడే కాని వేఱొకఁడు కాఁడుగదా!) స్పర్శ...తులు-స్పర్శ=శీతోష్ణాదిరూపమగు స్పర్శము, త్వగింద్రియ = దానిని గ్రహించెడు త్వగింద్రియము, అంచన్ = ఒప్పుచున్న, మనోహంకృతుల్ = అచ్చట సహాయముచేయు మనోవృత్తి దానిని స్వకార్యముగా నభిమానించు అహంకారము, దృశ్యములు, వీనికిన్, నేనున్, దృక్కున్, సలలితరూపలోచనమనోహంకృతుల్, దృశ్యము ల్వీనికి దృక్కు నేను, కమనీయ = మనోహరమైన, రస = రుచి, రసజ్ఞా = నాలుక, మనోహంకృతులు = మనస్సు అహంకారము, దృశ్యములు = (స్వయముగా గ్రహించు ననఁగా కూటస్థుఁడే గ్రహించుననుటయే), నేను, వీనికిన్, దృక్కున్, అతి...తులు - అతిసురభి = మిక్కిలి సుగంధము, నాసికా = ఘ్రాణేంద్రియము, మనోహంకృతులు = మనోహంకారములును, దృశ్యములు, కానన్ = చూడఁబడునవియే కావున, వీనికిన్, నేను, దృక్కున్, అట్లగుటన్ = ఈవిధముగా సర్వసాక్షినైయుండుటచే, బహు ..మెల్లన్ - బహువిధ = అనేకవిధములైన (అనఁగా జ్ఞాతృ, జ్ఞాన, జ్ఞేయరూపములైన), అంతర్బహిస్థ్న = లోపలను వెలుపలను నున్న, ప్రపంచమెల్లన్ = మనోబుద్ధ్యాదిరూప మైనట్టియు శబ్దస్పర్శాదిరూపమైనట్టి ప్రపంచమంతయును, దృశ్యము, అట్లౌటన్ = కావున, నేను, పరిపూర్ణ దృక్కున్-పరిపూర్ణ = సర్వపరిపూర్ణుఁడ నైన, దృక్కున్ = సాక్షిని.

తా. శబ్దస్పర్శరూపరసగంధము లను పంచవిషయములును వానిని గ్రహించుటకు సాధనము లైన జ్ఞానేంద్రియము లైదును ఆ యింద్రియములతో సంబంధించి (అనఁగా వానిగుండ వెలికి వ్యాపించి విషయములం బ్రకాశింపజేయుచున్నవనంబును ఆ మనము

నందు "నాది" యను నభిమానము గలిగియున్న యహంకారంబును మఱియు లోపల వెలుపలఁ గల సర్వపదార్థములును దృశ్యములఁ)అనఁగా నాచేఁ బ్రకాశింపఁజేయఁ(దెలిసి కొనఁ)బడుచున్నవి. నేను (జ్ఞానరూప మగు బ్రహ్మము) వీని కన్నింటికిని సాక్షిని [అనఁగా బ్రకాశింపఁజేయఁ (దెలిసికొనఁ) బడువాఁడు] కావున నాకును వీనికిని సంబంధము లేదు.

అవ. వైఁ జెప్పిన విషయము ననుభవపూర్వకముగా సిద్ధాంతము చేయుచున్నాఁడుఁ—

సీ. శబ్దాదివిషయపంచకము దృశ్యం బగు
శ్రవణాదికరణపంచకమునకును
శ్రవణాదికరణపంచకము దృశ్యం బగుఁ
దతమనోబుద్ధ్యహంకృతుల కరయఁ
దతమనోబుద్ధ్యహంకృతులు దృశ్యం బగుఁ
బరిపూర్ణదృజ్మయ బ్రహ్మమునకుఁ
బరిపూర్ణదృజ్మయ బ్రహ్మంబు నగునాకు
దృశ్యత్వ మొందుఁ జింతింప లేదు

తే. గాన నిరతిశయస్వప్రకాశనిర్వి
కారనిర్విషయావ్యయాకాశకల్ప
కల్పనాతీతసచ్చిత్సుఖస్వరూప
సురుచిరాఖండశుద్ధవస్తువును నేను. 97

టీ. అరయఁ=విచారింపఁగా, శ్రవ ..నకుఁ-శ్రవణ=చెవి, ఆది = మొదలుగాఁ గల, కరణ=జ్ఞానేంద్రియములయొక్క, పంచకమునకుఁ=ఐదింటికి, శబ్దాదివిషయపంచకము, శబ్ద=శబ్దము, ఆది = మొదలుగాఁగల, విషయపంచకము = ఐదువిషయములును, దృశ్యంబగుఁ = చూడఁదగిన వగును (అనఁగా జ్ఞానేంద్రియములు శబ్దాదులను బూచు ననుట), తత...తులకుఁ-తత = విస్తారములైన, మనోబుద్ధ్యహంకృతులకుఁ = మనోబుద్ధ్యహంకారములకు, శ్రవణాదికరణపంచకము=చెవి మొదలగుజ్ఞానేంద్రియములైదును, దృశ్యంబగుఁ=చూడఁదగిన వగును (అనఁగా నంతఃకరణము జ్ఞానేంద్రియముం బూచు ననుట), పరి...నకుఁ-పరిపూర్ణ=సర్వవ్యాపకుఁడైన, దృజ్మయ=సర్వసాక్షియైన, బ్రహ్మమునకుఁ = పరమాత్మకు, తత...తులు-తత = విస్తారమైన, మనోబుద్ధ్యహంకృతులు= మనోబుద్ధ్యహంకారములు, దృశ్యంబగుఁ = చూడఁదగిన వగును (సర్వసాక్షి యీయంతఃకరణమును బూచు ననుట), పరిపూర్ణదృజ్మయబ్రహ్మంబునగు నాకుఁ=సర్వవ్యాపకుఁడను

సర్వసాక్షిని, పరబ్రహ్మస్వరూపుఁడ నైన నాకు, ఎందుక్=ఎచ్చటను, చింతింపక్=విచారింపఁగా, దృశ్యత్వము=ఒకదానిచేఁ జూడఁబడుటయనుస్థితి, లేదు. (అనఁగా బ్రహ్మమునకు ద్రష్ట యెవ్వఁడును లేఁ డనుట. శబ్దాదులకు ద్రష్ట కలఁ డనువిషయము అనుభవసిద్ధము. జ్ఞానస్వరూపుఁ డగు పరమాత్మునకుఁగూడ మఱియొక ద్రష్ట కలఁడనుట యన్ననో ప్రత్యక్ష విరుద్ధము. జ్ఞానమును చూచుటకు మఱియొకజ్ఞానము కల దనుట యసంభవము. దృశ్య మగు జ్ఞానమునకును ద్రష్ట యగుజ్ఞానమునకును భేదమును నిరూపించుటయే మొట్టమొదట నశక్యము. రెండును జ్ఞానములే కదా! ఈ యంశమునుగూర్చి వివరణమును గోరువారు నాచే నివరింపఁబడిన బ్రహ్మగీత. 3. అ. 11. శ్లో. చూ.) కానక్=కాఁబట్టి, నేను నిరతి ...పును-నిరతిశయ=(నాకంటె) నధికమగు వస్తువులేని (అనఁగా సర్వాధిక మైనట్టియు), స్వప్రకాశ=రెండవసాక్షితో నవసరములేక స్వయముగానే ప్రకాశించునట్టియు, నిర్వికార=ఉత్పత్తి మొదలగువికారములు లేనట్టియు, నిర్విషయ=నేనే సర్వమయుఁడ నగుట చేత దృశ్యము లని చెప్పఁబడుచు (నాకంటె) భిన్నములగుపదార్థములు లేనట్టియు, అవ్యయ = నాశరహిత మైనట్టియు, ఆకాశకల్ప = ఆకాశముతో సమాన మైనట్టియు (అనఁగా భిన్నము లని తలంపఁబడుచున్న సర్వపదార్థములతో సంబంధపడియుండియు వానివికారముల నంటనట్టియు), కల్పనాతీత-కల్పనా = "ఇతఁ డిట్టివాఁడు" అని నిర్ణయించుటను (లేక తర్కములచే వికల్పము చేయుటను), అతీత=అతిక్రమించినట్టియు (అనఁగా నిర్ణయించుటకు కాని వికల్పములచేయుటకుఁ గాని వీలులేనట్టియు), సత్ = ఉనికియు, చిత్=జ్ఞానమును, సుఖస్వరూపముగాఁ గలిగినట్టియు, సురుచిర = మనోహర మైనట్టియు, అఖండ = పరిచ్ఛేదనములు (విభాగములు) లేనట్టియు, శుద్ధవస్తువును=నిర్మల మగు పరబ్రహ్మవస్తువును, నేను.

తా. అది యెట్టిన వినుము. శబ్దస్పర్శరూపరసగంధములశ్రోత్రత్వక్చక్షుర్జిహ్వాఘ్రాణములు క్రమముగ గ్రహించుచున్న వనుట యనుభవసిద్ధ మగుటచే నీవిషయమును గూర్చి ప్రత్యేకముగాఁ జెప్పనక్కఱలేదు. "నేను కంటితో చూచుచున్నాను" అను మొదలగువ్యవహారము లీవిషయమునఁ బ్రబలప్రమాణంబులు కదా. కావున నింద్రియాదుల ద్రష్టనుగూర్చి కొంత వివరింపవలయును. స్వానుభవమునుబట్టి కొంచెము జాగ్రత్తతో విచారించినఁ దనయింద్రియము చేయు విషయగ్రహణము తనకుఁ దెలియుచున్నదనుట నెవ్వఁడును నిరాకరింపఁజాలఁడు. "నాకంటికి నెదుటఁ దెలుపు కానవచ్చుచున్నది. కన్ను తెలుపును గ్రహించుచున్న దనుటను నేనెఱుంగుదును" అను వ్యవహారము లైవిషయమునఁ బ్రబలప్రమాణము. ఈ ప్రమాణమువలన నింద్రియములకు నస్మచ్ఛబ్దవాచ్యుం డైన యొకద్రష్ట కలఁ డని స్పష్టమగుచున్నది. లోకమున సామాన్యముగ "నేను" అనుపదమునకు నంతఃకరణోపాధియందుఁ బ్రతిబింబించినజీవునిఁ గాని యా

యంతఃకరణముచే నూరక యావరింపఁబడి మా త్ర మై యున్నచై తన్యమునుగాని యర్థ ముగాఁ జెప్పుచున్నారు. కావున ఇంద్రియములకు ద్రష్ట యంతఃకరణ మై. దీనికిని ఈ యంతఃకరణమునకును మఱియొక ద్రష్ట కలఁ డనుటయుం ననుభవవిరుద్ధము కాదు. ఎవ్వం డైనను తనయందుఁ బుట్టుసంకల్పము తనకు తెలియ దని చెప్పఁగలఁడా? "నా మనసు స్వస్థముగ లేదు. మననుసందు కలఁక కల దనుట నే నెఱుంగుదును" అను మొదలగు వ్యవహారములు నీ విషయమునం బ్రమాణములు. సంకల్పమై కదా మనస్సు. అంతఃకరణమంతయుం నొక్కటియే కావున మనసునకు సాక్షీయున్న నంతఃకరణమునకు సాక్షి యున్నట్లే కావున మనసునకు నెవ్వఁడు సాక్షియై యున్నాఁడో వాఁడే నేను (బ్రహ్మము).

నాకు సాక్షి యెవ్వఁడును లేఁడు. ఎట్లు తర్కించినను దాని (నాకు సాక్షి కలఁ డనుటను) నెవ్వఁడును నిర్ణయింపఁజాలఁడు. నేను స్వప్రకాశుఁడను (రెండవసాక్షితోఁ బని లేకయే స్వయముగఁ బ్రకాశించువాఁడను); నాకంటె నధికమగు పదార్థ మెద్ది యును లేదు. ఆట్టిపదార్థ ముండినచో కదా నన్నుఁ బ్రకాశింపఁ జేయవలయును. మఱియుం దృశ్యము లనుపదార్థము లొకప్పుడు కానవచ్చుచు. మఱియొకప్పుడు కాన రాకపోవును (అనఁగా నావిర్భావతిరోభావములఁ జెందుచు; ఈ ఆవిర్భావతిరోభావ ములే యుత్పత్తివినాశనము లని యిదివఱకే చెప్పియున్నాము) నుండును. సాక్షికి నవి (ఉత్పత్తివినాశములు) యెన్నటికిని గలుగఁగూడదుకదా. కావున నాకుం గూడ మఱియొకసాక్షి యుండినచో నుత్పత్తివినాశము లుండి తీరవలయును. మనోహంకా రాదు లన్నియు సుషుప్తిసమయమున నశించినను నేను (సంకల్పసాక్షి యగు బ్రహ్మము) నశింపక వానివినాశమును జూచుచున్నాను. జాగ్రదవస్థలయుం దవి మరల నుత్పత్తి యగు చుండ "నే నేకరూపముతో నుండి చూచుచున్నాను. నేను సుఖముగ నిదురించితిని. అప్పుడు నాకేమియుం దెలియకుండెను" అను వ్యవహార మావిషయమునఁ బ్రమాణ మని యిదివఱకే చెప్పియున్నానుకదా. ఇఁక జూడుము. ఉత్పత్తినాశ సాక్షినగునా ఉత్పత్తివినాశము లెట్లు కలుగును? కావున నేను నాశరహితుఁడ నగుటచే నాకు సాక్షి లేఁడు.

మఱియు కోశము లేకపోవుటచేతనే ఇతరనికాసములు ఉండుట మొదలైం దుట నశించుట మొదలగునవియును లేవు. ఆకాశమువలె నీదృశ్యప్రపంచముతోసంబంధ పడి యున్నను దీనికి సాక్షి నగుటచే దీనివికారములు నన్ను బాధింపవు. నేను సుఖని అను మొదలగు ననుభవములు భ్రాంతిసిద్ధములు కాని వాస్తవములు కావని యిదివఱకే నిరూపించియున్నానుకదా. ఇట్టియిన నీకు సాక్షిలేకపోయిన నీవు (రాముఁడు బ్రహ్మము)

కలవో లేవో నిశ్చయ మెట్లు అనియెదవేమో వినుము. నేను (రాముఁడు బ్రహ్మము) స్వప్రకాశుఁడ నగుటచే నాయునికిని నేనే తెలిసికొందును గాని ఇతం డిట్టివాఁడు అని ఇతరుఁ డెవ్వఁడును నిర్ణయింపలేఁడు. నేను సత్యజ్ఞానానందరూపుఁడను. ఎప్పుడు నొక్క విధముగాఁ బ్రకాశించువాఁడను. నిర్మలుండను.

మఱియొక్కవిశేషము బాగుగఁ దెలిసికొనుటకై (అనఁగా లోకానుభవానుసార ముగా విభాగించి యెఱుంగుటకై) దృశ్యము వేఱు, దృక్కు వేఱు, అని చెప్పితినిగాని వాస్తవస్థితిలో నాస్వరూపమునకు ఖండములే లేవు. నే నద్వితీయుండను. ఇట్లుయిన సిద్ధాంతమునకు విరోధము వచ్చును. నీవు బ్రహ్మము జ్ఞానరూపుఁడ వగుటచే నీకు విషయ ములగుపదార్థము లవశ్యముగా నుండి తీరవలయును కదా యనియెదవేమో అది యొక నియమము కాదు. ఇదివఱకు చేసిననిరూపణ ననుసరించి ప్రపంచము నాకంటె వేఱు కాదని తెలిసికొనియున్నావు. ఇదియంను గాక జ్ఞేయములు లేకున్నను జ్ఞానము జ్ఞానమే కాని వేఱుకానేరదు. భ్రాంతివలన నిప్పుడు లేనిపదార్థము లున్నట్లు తోఁచుచున్నవి. కావున నాస్వరూపము (జ్ఞానరూపమగు బ్రహ్మము. ఈమిథ్యాపదార్థములకు సాక్షిగాఁ దోఁచుచున్నది. ఇంతయేకాని యీప్రపంచమునకు జ్ఞానమే స్వరూపము. కావున నివి నాకంటె వేఱు కానేరదు. వేఱు కాకపోయిన దృశ్యంబును కానేరదు. ఈకారణము వలన నాయందు సాక్షిత్వ ధర్మంబును ఉండనేరదు.

ఆవ. ఇట్లు తనసర్వపరిపూర్ణత్వమును విషయరహితజ్ఞానమాత్రరూపత్వమును బ్రకటించి మరలఁ బ్రకృతము (అనఁగా దృశ్యము వేఱు దృక్కు వేఱు అనుపద్ధతి ననుసరించి) తన మఱియొకసాక్షి లేఁడను విషయమును యుక్తిసిద్ధముగ నిరూపించు చున్నాఁడు:—

వ. అట్టిదృగ్వస్తువు నైననాకు దృశ్యత్వంబు గలుగ దెట్లనిన వినుము. దృక్కును, సంవిత్తును, జిత్తును, జ్ఞప్తియు, జ్ఞానంబును, బోధంబును, చైతన్యంబును ననునివి ఘట కుంభ కలశశబ్దంబులభంగిఁ బర్యాయనామంబు లట్లగుట దృక్కు నైనన న్నువలోకించునది దృగ్వ్యం బనిన దీపభాస్యంబు లై జడంబు లైనఘటాదులు భాసకం బైనదీపంబు ప్రకాశింపఁజేయ నేరనిపగిది నాచేతఁ బ్రకాశ్యం బులై యచేతనంబు లైనయహంకారమనోనేత్రరూపాదికంబులు ప్రకాశకం బైనయత్స్వరూపంబుం దెలియనోపవు. దృగంతరం బనిన నాదృగంతరంబు స్వల్పప్రభారూపంబైనప్రదీపంబనల్పతేజోవంతుం డగుభానుమంతుని వెలిఁగింప లేనిచందంబున నికృష్టం బై యెఱుంగ

సమర్థంబుగాదు. సమానంబై తేజదిల్లం జేయు ననిన రత్నంబు స్వస
దృశరత్నాంతరంబును భాసిల్లం జేయ శ్రమంబు గానిపోలిక మత్స
మంబై విలసిల్లంజేయ శక్తంబుగా దదియునుంగాక వేదాంతంబుల
యందుఁ జైతన్యద్వయం బనుక్తం బది యట్లుండనిమ్ము సముత్కృ
ష్టం బై కాంచు ననిన నదియు మఱియొక దృగంతరంబునకుం దృ
శ్యంబు గావలయు నట్లయిన దానిం గనుంగొనుదృగంతరాంతరం
బింకొక్కటి యసిన నిత్తెఱంగున నసంఖ్యాతదృగంతరాంగీకారంబు
దోఁచునందుచలన నవస్థాదోషంబు ప్రాప్తం బగు నట్లు గాక కొన్ని
దృగంతరంబుల నూహించి యొక్కటి నిలిపి ఇటమీఁద దీనికిద్రష్ట
లేఁ డనిన నన్నింటికిం గలుగ నితని కెట్లు లేకుండు గలం డనిన వానికి
వ్యభిచారంబు వచ్చు నిష్వింబు గాక మొదటిదృగంతరంబు సిరతి
శయం బనిన నెయ్యది సర్వకారణం బై నిష్కారణం బై తనకంటె
నితరం బైనసర్వంబును సాధనంబు లేకయే తాన వీక్షించు నదియొ
నేను గావున స్వప్రకాశపరిపూర్ణదృశ్యబ్రహ్మంబు నగుదు నని
యుపదేశించి మఱియు ని ట్లనియె. 98

టీ. అట్టిదృగ్వస్తువునైననాకున్-అట్టి = పైనఁజెప్పిన, దృగ్వస్తువునైననాకున్ = సాక్షిరూపుఁడనైనను నాకు, దృశ్యత్వంబుగలుగదు = చూడఁబడుట యనుస్థితి సంభవింపదు. (అనఁగా బ్రహ్మమునకు సాక్షి లేఁ డనుట.) ఎట్లనిన్, వినుము, దృక్కును = "దృక్" అనుపదంబును, సంవిత్తును = "సంవిత్" అనుపదంబును, చిత్తును = "చిత్" అను పదంబును, జ్ఞప్తియున్ = "జ్ఞప్తి" యను పదంబును, జ్ఞానంబు = "జ్ఞాన" మనుపదం బును, బోధంబును = "బోధ" మనుపదంబును, చైతన్యంబును = "చైతన్య" మనుపదం బును, అనునివి=ఈపదములు, ఘట...భంగిన్-ఘట = "ఘట" మనుపదంబును, కుంభ = "కుంభ" మనుపదంబును, కలశ = "కలశ" మనుపదంబును, శబ్దంబులభంగిన్ = ఈపద ములలయట్లు, పర్యాయనామంబులు=ఒకపదార్థమునేసెప్పఁబేర్లు, (అనఁగా ఘటాదిపదము లెట్లొకఘటమునే చెప్పునో దృగాదిపదములు కూడ నట్లే పరబ్రహ్మమును చెప్పు ననుట) అట్లగుటన్ = ఈకారణమువలన, దృక్కునైననన్ను = స్వసాక్షినైననన్ను, అవలోకించు నది = చూచు నని చెప్పఁబడునది, దృగ్వస్తువంబనినన్ = దృశ్యమే యనినచో. (అనఁగా దృశ్యము లగు శబ్దాదిపదార్థములే తమకు సాక్షి నగుననున్నఁ జూచు ననినచో) దీప భాస్యంబులై=దీపముచే ప్రకాశింపఁజేయఁదగియున్నట్టియు, జడంబులైన = స్వయముగా ప్రకాశించునట్టి స్వభావము లేని, ఘటాదులు = ఘటాదిపదార్థములు, భాసకంబైన

దీపంబుక్ = తమ్మెఁ బ్రకాశింపఁజేయుదీపమును, ప్రకాశింపఁజేయనేరనిపగిదిక్ = (స్వయముగ) ప్రకాశింపఁజేయలేనట్లు, నాచేతబ్రకాశ్యంబులై = నాచే ప్రకాశింపఁజేయఁదగినవై, అచేతనంబులైన = జడములైన, అహం...బులు-అహంకార = అహంకారము, మనఃమనస్సు, నేత్ర=నేత్రము, రూప = ఆనేత్రముచే గ్రహింపఁబడురూపము, (విషయేంద్రియమనోహంకారములకుఁ గలపరస్పరసంబంధము 95-వ పద్యములో వివరింపఁబడియున్నది.) ఆదికంబులు = మొదలైనవి (ఆదిపదమువలన సర్వవిషయ సర్వేంద్రియములను వానితో సంబంధము గలమనోఽహంకారములనుగూడ గ్రహించునది.) ప్రకాశకంబైన=తమ్మెఁ బ్రకాశింపఁజేయునట్టి, మత్స్వరూపంబుక్ = నారూపమును, తెలియనోపవు = తెలిసికొనఁజాలవు (అనఁగా ప్రకాశింపఁజేయలేవు.) (జ్ఞానమే ప్రకాశ మని యిదివఱకే చెప్పియున్నాము.), దృగంతరం బనినక్ = మఱియొకదృక్కు-నన్ను ప్రకాశింపఁజేయుం నని చెప్పినచో, స్వల్పప్రభారూపంబు = స్వల్పమైనకాంతియే స్వరూపముగాఁ గలది. పెన్ప్రదీపంబు = ఐనచిన్నదీపము, అనల్పతేజోవంతుం డగు = అపరిమితమగుప్రకాశముగల, భానుమంతునివెలిగింపలేనిచందంబునక్ = సూర్యునిఁ బ్రకాశింపఁజేయలేనట్లు, నికృష్టంబై = నన్నుఁ బ్రకాశింపఁజేయుం నని చెప్పఁబడిన రెండవదృక్కు- నాకంటె నల్పప్రకాశము గలదైనయెడల, ఎఱుంగసమర్థంబుగాదు = నన్నుప్రకాశింపఁజేయఁజాలదు. సమానంబై తేజరిల్లఁజేయుంననినక్ = రెండవసాక్షి నాతో సమానమగుప్రకాశముగలదై నన్ను ప్రకాశింపఁ జేయునని నన, రత్నంబు, స్వసదృశరత్నాంతరంబుక్ = తనతోసమానమగు కాంతిగల రెండవరత్నమును, భాసిల్లంజేయక్ = ప్రకాశింపఁ జేయుంటకు, క్షమంబుగానిపోలికక్ = సమర్థము కానట్లు, మత్సమంబై=నాతోసమానమై (యున్న రెండవసాక్షి), విలసిల్లంజేయశక్తంబుగాదు = నన్ను ప్రకాశింపఁజేయనేరదు. అదియునుంగాక=ఇంతమాత్రమేకాక, వేదాంతంబులయందుక్ = వేదాంతశాస్త్రములలో, చైతన్యద్వయంబు = రెండుచైతన్యములు (కలవని), అనుక్తంబు= చెప్పఁబడియుండలేదు. అది యటుండనిమ్ము = ఆవిషయ ముండనిమ్ము ("యుక్తి ననుసరించియే విచారింతము" అని భావము). సముత్కృష్టంబై = నాకంటె నధికమై, కాందునని నక్ = రెండవసాక్షి నన్ను ప్రకాశింపఁజేయునని చెప్పినచో, అదియంక్ = సాక్షీయంను, మఱియొక దృగంతరంబునకుక్ = దానికంటె నధికమగుప్రకాశముగల మఱియొకసాక్షికి, దృశ్యంబు గావలయుంక్ =గోచరము కావలసివచ్చును, అట్టియనక్ = ఆట్లు చెప్పినచో (రెండవసాక్షికి ద్రష్టయగుమూఁడవసాక్షి గలఁ డనినచో), దానిక్ = ఆమూఁడవసాక్షిని, కనుంగొను...రంబు-కనుంగొను=చూచునట్టి, దృగంతరాంతరంబు = మఱియొకసాక్షి (కావలసివచ్చును), ఇంకక్ = మఱియు, ఒక్కటి యనినక్ =దానినిఁ జూచుటకై మఱియొకసాక్షి గావలసివచ్చును అనినచో, ఇత్తెఱంగునక్ = ఈవిధ

ముగా, అసం...రంబు-అసంఖ్యాత = లెక్కకు మిక్కిలియైన, దృగంతర = సాక్షుల యొక్క, అంగీకారంబు = ఒప్పుదల, తోఁచుట = కావలసివచ్చును. (అనఁగా లెక్కకు మిక్కిలియగు సాక్షుల నొప్పుకొనవలసి వచ్చు ననుట.) అందువలనఁ = ఆకారణమువలన, అనవస్థాదోషంబు="అనవస్థ" (అంతము లేక పోవ్వుట) యనుదోషము, ప్రాప్తంబగుట = వచ్చును. అట్లుగాక = అట్లు లెక్కకు మిక్కిలి యగుసాక్షుల నంగీకరింపక, కొన్ని దృగంతరంబులఁ = కొన్ని సాక్షులను, ఊహించి = కల వని నిర్ణయించి, ఒక్కటి నిలిపి = ఒకసాక్షియొద్ద నిలచి, ఇటమీఁదట = ఇఁకమీఁద, దీనికి = ప్రస్తుత సాక్షికి, ద్రష్ట లేఁ డనినఁ = మఱియొకసాక్షి లేఁ డని చెప్పినచో, అన్నింటికిఁగలుగఁ = ఇంతవఱకు నున్నసాక్షులకన్నిటికిని సాక్షియుండ, వీనికెట్లు లేకుండుఁ = ప్రస్తుత సాక్షికిమాత్రము సాక్షి యెట్లు లేకపోవును, కలఁ డనినఁ = దీనికిఁగూడ సాక్షియున్నాఁ డనినచో, వానికిఁ = ఆసాక్షికిఁగూడ (అనఁగా ప్రస్తుత మేసాక్షికి రెండవసాక్షి లేఁడని చెప్పియున్నామో ఆసాక్షికిఁగూడ), వ్యభిచారంబువచ్చుఁ = నిషేధము కలుగును. ఇవ్విధంబుగాక=ఇట్లుచెప్పక, మొదటివృగంతరంబు = మొట్టమొదటిసాక్షి, నిరతిశయం బనినఁ = అతిశయములేనివాఁడు (అనఁగా తనకంటె నన్యమగుసాక్షి యాతనికి లేఁడు) (స్వప్రకాశుఁడు) అనినచో, ఎయ్యది=ఏసాక్షి, సర్వకారణంబై=సమస్తము నకును కారణభూతుఁడై, నిష్కారణంబై = తనకుఁ గారణము లేనివాఁడై, తనకంటె నితరంబైన సర్వంబుఁ = తనకంటె వేఱుగాఁ గనఁబడు సమస్తపదార్థములను, సాధనంబు లేక = రెండవసాధనములతోఁ బని లేక (అనఁగా స్వస్వరూపములతో మాత్రమే), తాను వీక్షించు = స్వయముగాఁ బ్రకాశింపఁజేయునట్టి, ఆదియై = ఆ మొదటిసాక్షియే, నేను గావునఁ = నేను గాఁబట్టి, స్వప్ర...వ్మాంబు-స్వప్రకాశ = తనంతఁ దానే ప్రకాశించునట్టియు, పరిపూర్ణ=సర్వవ్యాపక మైనట్టియు, దృఙ్మయ = జ్ఞానస్వరూప మైనట్టియుఁ, బ్రహ్మంబుఁ = పరబ్రహ్మమును, అగుదుఁ = ఐయున్నాను, అని యుపదేశించి = అని బోధించి, మఱియును, నిట్లనియెఁ = మఱియు నీక్రిందివిధముగాఁ జెప్పఁబోవుచున్నాఁడు.

తా. ఓయాంజనేయా! ఈ ప్రపంచమునకంత్రయును నేను సాక్షి నగుదును; గాని నాకు సాక్షి లేఁడు అని ఇదివఱకు చెప్పియున్నాను. దానిని నిరూపించెదను వినుము. దృక్కు సంవిత్ చిత్ జ్ఞప్తి జ్ఞానము బోధము చైతన్యము అను పదములన్నియు ఘట కుంభాదిశబ్దములవలె నాకుఁ బర్యాయనామములు. కావున నీపదములలో దేనినిఁ గైకొని వ్యవహరించిన నొక్కటియే. ఇఁక యంత్తిని వినుము - నాకు (జ్ఞానమునకు) మఱియొక సాక్షి కలఁ డనిన, వాఁడు చేతనుఁడా? యచేతనుఁడా? అచేతనుఁ డైనచో జ్ఞానమును ప్రకాశింపఁ జేయఁజాలఁడు. దీపముచేఁ ప్రకాశింపఁ జేయఁబడుపదార్థములు (ప్రకాశ

శూన్యములగు పదార్థములు) దీపమును బ్రకాశింపఁజేయఁజాలవు కదా. కంటిచే (లేక జ్ఞానేంద్రియములచే) గ్రహింపఁబడువిషయముల నాజ్ఞానేంద్రియములు గ్రహింపఁ జాలవుకదా. ఇట్లుగాక నాకంటె నితరుం డగు చేతనుఁ డొక్కఁడు కలఁడని చెప్పనచో నది వేదాంతశాస్త్రమునకు విరుద్ధము. యుక్తికింగూడ సరిపడదు. ఎట్లనిన: ఒకజ్ఞానమును మఱియొకజ్ఞానము ప్రకాశింపఁజేయు ననిన నా రెండవజ్ఞానము (ద్రష్ట యగు జ్ఞానము) మొదటిజ్ఞానమునకంటె (దృశ్యమగు జ్ఞానమునకంటె) నధికమా? సమమా? లేక యల్పమా? అల్పమే యనిన-చో దీపము తనకంటె నధికకాంతి గల సూర్యునిం బ్రకాశింపఁ జేయఁజాలనట్లు ఆద్రష్టజ్ఞానము దృశ్యజ్ఞానమును బ్రకాశింపఁజేయఁజాలదు. సమ మనిన-చో ఒకరత్నము తనతో సమానమైన కాంతిగల మఱియొకరత్నమును బ్రకాశింపఁజేయనట్లు మొదటిజ్ఞానమును (అనఁగా దృశ్యజ్ఞానమును) బ్రకాశింప:జేయఁ జాలదు. అధిక మనిచో దానికంటె నధికమగు మఱియొకజ్ఞానము దానికిఁ (ఆ రెండవ జ్ఞానమునకు) గూడ సాక్షియై యుండవలసివచ్చును. ఈపక్షమును ఖండించుట కపకాశ మేదియంను లేదు. ఇట్లు (అనఁగా రెండవజ్ఞానమునకుఁగూడ మఱియొకసాక్షి కలఁడని) చెప్పినచో "నామూఁడవజ్ఞానమునకుఁగూడ మఱియొకసాక్షి కలఁడు. ఆ నాల్గవ జ్ఞానమునకుఁగూడ మఱియొకసాఱి కలడు. దానికిని మఱియొకసాక్షి, దానికిని మఱి యొకసాక్షి" అని లెక్కకు మిక్కిలి యగుసాక్షుల నంగీకరింపవలసివచ్చును. ఇదియే యనవస్థాదోషము (ఎప్పటికిని ముగియకుండుట యనుదోషము), ఇట్లు బహువిధములగు దోషములు కలుగుటచే నీపక్షము జ్ఞానమునకు మఱియొకజ్ఞానము సాక్షి కావలయును. అనుపక్షము సరియైనదికాదు. అనవస్థాదోషము నెట్లును దొలఁగించుటకు వీలు లేదు. కాని సాక్షులవఱకు నంగీకరించి యిచ్చట నిలిపి వీనికి సాక్షి లేదు అని చెప్పుటకు వీలు లేదు. అట్లు చెప్పిన వ్యభిచారదోషము వచ్చును. వాదముకొఱకై యాశ్రయింపఁబడిన నియమమునకు భంగముకలిగెనేని యది వ్యభిచారదోష మనఁబడును. ఇచ్చట వాదము కొఱకై సాక్షి ప్రతిపదార్థమునకు నుండితీరవలయును. సాక్షిలేనిది యేపదార్థమైనను నిశ్చయింపఁబడదు; అనునియమ మాశ్రయింపఁబడియున్నది. అనవస్థాపరిహారమునకు నై కొన్నిసాక్షుల నంగీకరించి యొక్కనికి మాత్రము సాక్షి లేఁ డనిఁ జైనియమమునకు భంగమువచ్చుననుట స్పష్టమేకదా. కావున నెట్లును చెప్పుటకు వీలులేదు. సంకల్పసాక్షి యగు జ్ఞానమే నిరతిశయ (తనకంటె నధికమగు రెండవపదార్థములు లేనిది) యనియు స్వప్రకాశ (స్వయముగఁ బ్రకాశించునది) యనియుం జెప్పితీరవలయును. ఆజ్ఞానమే నేను (రాముఁడు-బ్రహ్మము) కదా! కావున నేను పరిపూర్ణుఁడను. సర్వసాక్షిని. ఓ పార్వతీ! ఈవిధముగాఁ దనతత్త్వము నెఱింగించి సారాంశమును వివరించువాఁడై శ్రీరాముఁ డాంజనేయునితో ని ట్లనియె.

అవ. ఇట్లు దృగ్దృశ్యముల నెఱింగించి సర్వము నుపసంహరించుచున్నాఁడుఁ—

తే. తెలియఁబడుచున్న విశ్వంబు దృశ్య మంచుఁ
దెలివి నై సర్వమును గాంచుదృక్కు నేను
మిగుల నాకంటె నన్య మేమియు లేదు
సత్య మిది సర్వవేదాంతసంగ్రహంబు. 99

టీ. తెలియఁబడుచున్న = జ్ఞానమునకు గోచరమగుచున్న, విశ్వంబు = ప్రపంచము, దృశ్యమంచున్ = దృశ్య మని ఈ ప్రపంచమునందు తెలిసినభాగము కొంతయు తెలియనిభాగము కొంతయుంగూడ కలదు. అందఱును సర్వజ్ఞులు కారుగదా? ఇట్లగుట చేత "తెలియఁబడునది దృశ్యము" అనిన తెలియఁబడనిది దృశ్యమునకంటె వేఱు కావచ్చు ననియు దానివలన దృక్కగు బ్రహ్మము సర్వసాక్షియనుట సంభవింప దనియుం సంశయముతోఁచును. కాని ఇట్టిసంశయ మక్కఱలేదు. "ఇది తెలియును. ఇది తెలియదు" అను రెండువిషయములను పురుషుఁడు స్వయముగా నెఱుంగుచునే యున్నాఁడు. (అనఁగా పురుషుని యథార్థస్వరూప మగు బ్రహ్మము తెలిసికొనుచున్నాఁడు. చిత్తవృత్తికి గోచరమగుదానిని తెలియఁబడినదానినిగాను, గోచరముకానిదానిని తెలియఁబడనిదానిని గాను మనము వ్యవహరించుచున్నాము. కావున నీయుభయరూప మగు ప్రపంచము పరబ్రహ్మమునకు గోచర మగుచునే యున్న దని నిశ్చయించుకొనవలయును.) తెలివినై = జ్ఞానరూపుఁడ నైన నేను, సర్వమున్ = ఈ సమస్తప్రపంచమును (అనఁగా జ్ఞాతా జ్ఞాతరూపమగు నుభయవిధ ప్రపంచమును), కాంచు = చూచునట్టి, దృక్కు = సాక్షిని, మిగులన్ నాకంటెన్ = నాకంటె నధికమగు, అన్య మేమియును లేదు. (సర్వకారణభూతుఁడ నగుటచే యథార్థమును విచారించిన, దృశ్యమగు ప్రపంచముకూడ నేనే) ఇది = ఈ విషయము, సత్యము = నిజము, సర్వవేదాంతసంగ్రహంబు = సమస్తవేదాంతసిద్ధాంత సంగ్రహము.

తా. "ఈ ప్రపంచము నాచే నెఱుంగఁబడుచున్నది. ఇది దృశ్యము "అని జ్ఞానరూపుఁడనై నేను తెలిసికొనుచున్నాను. నైన నిరూపించినయుక్తుల ననుభవముల ననుసరించి ఈవిషయము స్పష్టమైయే యున్నది. మఱియుఁ నీ దృశ్యపదార్థములుకూడ నాకంటె వేఱుకా వనియుఁ గూడ నిరూపించియున్నాను. కావున నాకంటె వేఱైన దేదియు లేదు. ఇది యథార్థము. సర్వవేదాంతములును జెప్పువిషయ మిది.

క. జీవత్రితయతనుత్రిత, యావస్థాత్రితయమునకు నతిరిక్తుఁడుఁ ద
ద్భావాభావజ్ఞుఁడు నగు, కేవలచిన్మయుఁడ నేను కీశాధీశా! 100

టీ. కీశాధీశా = వానరశ్రేష్ఠా! నేను, జీవ...లకుఁ-జీవత్రితయ = విశ్వతైజస ప్రాజ్ఞు లను మువ్వుర జీవులకంటెను, తనుత్రితయ=వానిచే నభిమానింపఁబడు వృష్టిస్థూల సూక్ష్మకారణశరీరములకంటెను, అవస్థాత్రితయమునకుఁ = జాగ్రత్స్వప్నసుషుప్త్యవస్థలకంటెను, అతిరిక్తుఁడుఁ = వేఱైనవాఁడును, తద్భావా...డును-తత్ = ఆజీవాదుల యొక్క, భావ=ఉనికిని, అభావ=లేమిని (అనఁగా ఆవిర్భావతిరోభావములను), జ్ఞుఁడుఁ = తెలిసికొనువాఁడును, అగు...యుఁడఁ - అగు = అయినట్టి, కేవల = పరిశుద్ధుఁడైన (లేక స్వతంత్రుఁడైన), చిన్మయుఁడఁ =జ్ఞానమాత్రరూపుఁడను.

తా. ఓ యాంజనేయా! నాకంటె నితర మగునది యథార్థస్థితిలో లేకున్నను సాంఖ్యయోగావలంబులగువారు ప్రపంచమునుండి నన్ను వేఱుగాఁ జేసి తెలిసికొనువారు కావున వారికి దృగ్దృశ్యజ్ఞాన మావశ్యకము. భ్రాంతులై సర్వత్ర భేదమును జూచు చుండువారల కభేదమును మొట్టమొదటనే గ్రహించుట యశక్యముకదా! కావున స్థూలసూక్ష్మకారణశరీరములకును అందలి జాగ్రత్స్వప్నసుషుప్త్యవస్థలకును వీనియంచెల్ల నభిమానముగల విశ్వతైజసప్రాజ్ఞులకును సాక్షియై సర్వము నెవ్వఁ డెఱుఁగుచున్నాఁడో వాఁడే బ్రహ్మ మని మొదట దెలిసికొనవలయును. ఇట్లు జీవసాక్షి నగు న న్నెఱింగిన నీశ్వరసాక్షి యగు బ్రహ్మమునుగూడ నెఱింగినట్లే యగును. నేనే బ్రహ్మ మని ఇదివఱకే చెప్పితినిగదా. కావున నా స్వరూపము జ్ఞానమే యని తెలిసికొనుము. మొట్టమొదట విభాగపూర్వకముగ జ్ఞానము కలిగినపిదప నవిభాగముగాను తదనంతరము అది పరిశుద్ధము (అనఁగా నిర్విశేషము భేదము త్రికాలములయందును లేకుండుట) గాను జ్ఞానము కలు గును. ఇదియే చక్కని యుపాయము "ద్రష్టా త్వమేవ సకలస్య న దృశ్యమేత దిత్యా కలయ్య తదను త్వదనన్యభూతం, వ్యాకృత్య దృశ్య మపి తా ధియమ ప్యపాస్య సంవి త్సుఖైకరసికా సముపాసతే త్వాఁమ్" "బ్రహ్మానందానుభవరసికు లగువారు మొట్టమొదట నిన్ను (కృష్ణుని) ప్రపంచమునకు ద్రష్టగాను ఆప్రపంచమునకంటె భిన్ననిగాను భావించి పిదప నీవును ప్రపంచము నొక్కటియే యని విచారించి తదనంతరము నీవు నిర్విశేషుఁడ ననియుఁ నెట్టును నిరూపించుటకు వీలులేనివాఁడ వనియుఁ దెలిసికొని సేవింతురు" అని మహాత్ములీవిషయమునుగూర్చి చెప్పియున్నారు.

అవ. పైనఁ జెప్పినవిషయమునే మఱియొకవిధముగా నిరూపించుచున్నాఁడు:—

సీ. భూతపంచకమును బుద్ధ్యహంకారంబు
లవ్యక్తమును నింద్రియములు పదియు
నొక్కటి విషయపంచకమును జేతనే
చ్ఛాద్వేషసుఖదుఃఖసంఘృతులు

క్షరము క్షేత్రం బన గడు నొప్పు నిది యప
రాప్రక్కృతి యనఁగఁ బ్రక్కృతి యనఁగ
నలరు నీప్రక్కృతితోఁ గలసి వ ర్తించు చి
దాభాసుఁ డక్షరుఁ డాత్ముఁ డనఁగఁ
తే. బరఁగు క్షేత్రజ్ఞుఁ డనఁ బరాప్రకృతి నాఁగఁ
బురుషుఁ డనఁగ నీరెంటికిఁ బొందు గలుగ
నొనరఁ గనుఁగొను నేఁ బురుషో త్తముఁ డనఁ
బరుఁ డనఁగ వెల్లుచుండుదుఁ బవనతనయ! 101

టీ. పవనతనయ = ఆంజనేయా! భూతపంచకమును = ఆకాశాది పంచభూతము లును, బుద్ధ్యహంకారంబులు = బుద్ధి అహంకారము, అవ్యక్తమును = వీనికి కారణమగు నవిద్యయు, పదియుఁ బ్జ్ఞానేంద్రియకర్మేంద్రియములుపదియును, ఒక్కటి=అంతఃకరణ మొక్కటియుఁ గలసి, ఇంద్రియములు = పదునొకం డింద్రియములును, విషయపంచక మును = శబ్దాదివిషయము లైదును, చేత...ధృతులు-చేతన=ప్రాణము (లేక, చిత్తవృత్తి), ఇచ్ఛ=కామము, ద్వేష=క్రోధము, సుఖదుఃఖ = సుఖము దుఃఖము, సంఘు=వీనియొక్క సముదాయమును, ధృతులు=ధైర్యంబును, క్షరము=క్షర మనియు (నాశము కలది గావున క్షరము), క్షేత్రంబునఁ = క్షేత్ర మనియు (పరబ్రహ్మమతియొకవి ధముగాఁ గోఁచు విపరీతకల్పనలకు, లేక సృష్టి కాధారము గావున క్షేత్రము; భూమియును వైరు పండి నట్లు దీనియందును ప్రపంచరూపసస్యము ఫలించును), కడుఁ = మిక్కిలి, ఒప్పుఁ = చెప్పఁబడుచు ప్రకాశించును. ఇది = ఈక్షేత్రమే, అపరాప్రకృతి యనఁగఁ=అపరా ప్రకృతి యని (అపరమనఁగా యల్పదేశమున నుండునది "పాదోఽస్య విశ్వాభూతాని" అని శ్రుతి; లేక తుచ్ఛమైనది), ప్రక్కృతి యనఁగఁ=మాయ యనియును (లేక ఉపా దానకారణ మనియు), అలరుఁ=బొల్పుచుండును. ఈప్రకృతితోఁ = ఈక్షేత్రముతో, కలసి = కూడి, వర్తించుచిదాభాసుఁడు = ఈస్ఫుట్టి బ్రహ్మప్రతిబింబము, అక్షరుండు = నాశరహితుఁడు గావున నక్షరుఁ డనియు, ఆత్ముఁ డనఁగఁ = సర్వవ్యాపకుఁడు గావున నాత్మ యనియు, పరాప్రకృతి నాఁగఁ = పరాప్రకృతి యనియు (అపరాప్రకృతి కంటె శ్రేష్ఠుఁడు గావున జీవుని కీపేరు కలిగెను), పురుషుఁ డనఁ = శరీరములయందు వ్యాపించియుండువాఁ డగుటచే పురుషుఁ డనియు, క్షేత్రజ్ఞుఁడనఁ = క్షేత్రమును చెలిసి కొనుచుండువాఁడు గావున (అనఁగా బ్రకాశింపఁజేయుచుండువాఁడు గావున క్షేత్రజ్ఞుఁ డనియు), పరఁగుఁ = ఒప్పుచున్నది. ఈరెంటికిఁ = ఈక్షేత్రక్షేత్రజ్ఞులకు, బొందు గలుగఁగఁ = సంబంధము కలుగుచుండఁగా, ఎనరఁగనుఁగొనునేను=బాగుగచూచుచున్న

నేను, పురుషోత్తముఁడనన్ = క్షరాక్షరపురుషులకంటె శ్రేష్ఠుఁడగుటచేత పురుషోత్తముఁడను పేర, పరుఁడనఁగన్ = పరమాత్మ యను పేర, వెల్లుచుండుదున్ = ప్రకాశించుచుందును.

తా. ఓయాంజనేయా! మఱియొకవిషయమును వినుము. నాయథార్థస్వరూపము స్పష్టముగఁ దెలియవచ్చును. పంచభూతములును బుద్ధియు నహంకారంబును జ్ఞానేంద్రియ కర్మేంద్రియములును అవ్యక్తంబును (ఇదియే యవిద్య) అంతఃకరణంబును చేష్టయును (ఇదియే క్రియాశక్తి) ఇచ్ఛయుం ద్వేషంబును సుఖంబును దుఃఖంబును దేహాది సముదాయంబును ధైర్యంబును (లేక శరీరాదులు దృఢములై నిలుచుటకుఁ దగిన యాధారశక్తియుఁ) గలసి క్షేత్ర మనఁబడును. ఇది సర్వవికారములకు నాధార మగుటవలన దీని కీపేరు కలిగెను. వినాశము కలది యగుటచేత క్షర మనియుం దుచ్ఛమైన ప్రకృతి యగుటచేత నపరాప్రకృతి యనియు సర్వవికారములకు నుపాదానకారణ మగు మాయయే స్వరూపముగాఁ గలది కావునఁ బ్రకృతి యనియు దీనినే వ్యవహరించుచున్నాము. ఈక్షేత్రముతో సంబంధపడి యున్నచిదాభాసుఁడే (జీవుఁ డని పిలువఁ బడుచున్న బ్రహ్మప్రతిబింబమే) క్షేత్రజ్ఞుఁడు. వైఁ జెప్పినక్షేత్రమును దెలిసికొను వాఁ డగుటచే నీతని కీపేరు కలిగినది. మఱియు సర్వవ్యాపకుఁ డగుటచేత నాత్మ యనియు శ్రేష్ఠుఁ డగుటచేతఁ బరాప్రకృతి "మాయాభాసేన జీవేశా కరోతీతి శ్రుతౌ శ్రుతం" "మాయ బ్రహ్మప్రతిబింబములచే జీవేశ్వరులఁ గల్పించుచున్నది. అని వేదములు చెప్పుచున్నవి" అను మొదలగు ప్రమాణములవలన జీవుఁడు కూడ మాయా కార్య మగుటచే మాయయే కావున "జీవుఁడు పరాప్రకృతి" యని చెప్పఁబడు చున్నాఁడు అనియుం పురము లని చెప్పఁబడు శరీరములయుం దుండువాఁ డగుటచేఁ బురుషుఁ డనియుం వానినే పిలుచుచున్నాము. నేను (బ్రహ్మము) ఈరెంటికంటెను వేఱుగువాఁడను. ఈప్రకృతిపురుషులకు నున్న యన్యోన్యసంబంధమును జూచుసాక్షిని. ఇట్లు ప్రకృతిపురుషులకంటె వేఱుగుటచేఁ బరుఁ డనియుఁ బురుషోత్తముఁ డనియు (వైనఁ జెప్పఁబడినక్షరాక్షరములు పురుష లని చెప్పఁబడుచున్నవి. ఈపురుషులకంటె నధికుఁడు కావున బ్రహ్మము పురుషోత్తముఁడు) చెప్పఁబడుచున్నాఁడు.

అవ. ఇట్లు క్షరాక్షరవిభాగమును జెప్పి దానిఫలమును నిరూపించుచున్నాఁడుఁ—

క. నే ననుచు నక్షరుం డజ్ఞానముచే క్షరము నెఱుఁగుచందంబున వి
జ్ఞానముచే నప్పురుషుని, నే నని నీక్షింతు వేఱు నిజముగ లేమిన్.

టీ. అక్షరుండు=అక్షరుఁ డని చెప్పఁబడినకూటస్థుఁడు (జీవసాక్షి), అజ్ఞానముచేత=నిజము నెఱుంగమిచేత, క్షరమున్=క్షేత్రమును, నే ననుచున్=“నేను” అనుచు

(అనఁగా తానే క్షేత్ర మని తలంచుచు), ఎఱుఁగుచందంబునఁ = తెలిసికొను చున్నట్లు (అనఁగాఁ నభిమానించుచున్నట్లు), విజ్ఞానముచేఁ = అనుభవపూర్వకమగు పరిశుద్ధజ్ఞానముచే, అప్పురుషునిఁ = ఆకూటస్థుని, భేదు = భేదము (నాకును కూటస్థు నకును భేదము), నిజముగఁ =యథార్థముగా, లేమిఁ =లేకపోవుటచే, నేనని వీక్షింతుఁ = "నేనే" యని తెలిసికొనుచుందును.

తా॥ లోకమునఁ బ్రతిపురుషుఁడును శరీరమునే యస్మచ్ఛబ్దార్థముగా భావించు చున్నాఁడనుట ప్రత్యక్షసిద్ధము. పురుషుఁడనఁగా నైదేపెప్పఁబడిన యక్షరపురు షుఁడే కాని యన్యుఁడు కాఁడనుటయుం శరీరము క్షర మనుటయు స్పష్టమైన విష యమే కదా! కావున "అక్షరుఁడు క్షరము నాత్మఁగా భావించుచున్నాఁడు" అని చెప్పవలయును. ఇట్లు భావించుట భ్రాంతి (అజ్ఞానము) అనుటలో సంశయము లేదు. యథార్థస్థితిలోఁ దాను నాశరహితుఁ డై యుండి సాక్షియై యుండి తనకు దృశ్యమై నాశముకలదై యున్నపదార్థాంతరము నాత్మఁగాఁ దలంచుట భ్రాంతి కాక మఱి యేమగును? ఈవిధముగా నజ్ఞానమువలన నక్షరుఁడగు జీవుఁడు క్షరమగు శరీరము నె ట్లాత్మఁగా భావించుచున్నాఁడో అట్లే నేను (క్షరాక్షరసాక్షి యగు బ్రహ్మంబును) ఆయక్షరపురుషుని విజ్ఞానదృష్టిచే నాత్మఁగా భావించుచున్నాను; వాస్తవస్థితిలో నాకు నాతనికిని భేదము కలుగదు కదా! నేను జ్ఞానరూపుఁడను, క్షరసాక్షి యగుటచే నాతఁడును జ్ఞానరూపుఁడు. జ్ఞానములు రెండు లేవనియుం వానికిఁ బరస్పరభేదము సంభవింప దనియుం నిదివఱకే నిరూపించియున్నాను. ఇచ్చట నొక యపూర్వవిషయ మును గ్రహింపవలయును. మనసు జడమగుటచేతను నాచేఁ బ్రకాశింపఁజేయఁబడునది యగుటచేతను జీవబ్రహ్మైక్యమును గ్రహింపఁజాలదు. కావున దానిని గ్రహించువాఁ డును నేనే. మనోవృత్తి యంతర్ముఖముగాఁ బ్రవర్తించి దానిని (జీవబ్రహ్మైక్యమును) గ్రహించినట్లు తోఁచినను అది (ఆగ్రహించుట) వృత్త్యవచ్ఛిన్నచైతన్యముచేతనే చేయఁ బడుచున్నది. కావున నాకంటె నన్యమైన దింజేదియుం లేదు కదా! కావున "గ్రహిం చుట" యను కార్యమాత్రయుం నాదియే కాని మఱియొకనిది యెన్నటికినిఁ గాఁ జాలదు.

అవ. తనకును అక్షరపురుషునకును భేదము లేదనువిషయమును అనుభవపూర్వక ముగా నిరూపించుచున్నాఁడు:—

తే. పరుఁడ నగునాకు నక్షరపురుషునకును
భేద మేమియు లేదు కన్నెట్టి చూడఁ
గలదె వే ఱించు కయిన లోకమున ముఖ్య
బింబమునకును దత్ప్రతిబింబమునకు. 103

టీ. పరుఁడ నగునాకుఁ = క్షరాక్షరపురుషులకంటె వేఱుగుటచేత పరమాత్ముఁడని చెప్పఁబడు నాకును, అక్షరపురుషునకుఁ = అక్షరుఁడని చెప్పఁబడియున్న కూటస్థునకును, కన్పెట్టిచూడఁ = విచారించి చూచినచో, భేదము, ఏమియు లేదు = కొంచెమైనను లేదు. (అనఁగా కూటస్థుఁడును నేనును ఒక్కటియే యనుట.) లోకమునఁ = జగత్తునందు, ముఖ్యబింబమునకుఁ = ముఖ్యమైనబింబమునకును (ఏవస్తువు ప్రతిబింబించునో ఆముఖ్యవస్తువు బింబ మనఁబడును. దర్పణాదులయందుఁ దోఁచురూపము ప్రతిబింబ మనఁబడును), తత్ప్రతిబింబమునకుఁ = ఆవస్తువుయొక్క ప్రతిబింబమునకును, వేఱు = భేదము, ఇంతైనఁగలదే=కొంచెమైన నున్నదా! (లే దనుట.)

తా. ఎట్లు చూచినను ఆయక్షరపురుషునకును నాకును (బ్రహ్మమునకును) భేదము కలుగదు. ఎట్లనిన: ఆయక్షరుఁడు నాప్రతిబింబ మని చెప్పియున్నాను; బింబప్రతిబింబము లకు భేదము లే దనుటయు ననుభవసిద్ధ మగుటచే నిర్వివాదాంశము. కావున మా కిరువు రకు భేద మెప్పటికిని లేదు.

తే. ఘటము పోలిసినఁ దద్ఘటాకాశ మాక
సమునఁ జెందినకరణి విజ్ఞానదృష్టి
క్షరము నెడఁబాసి నిర్మలాక్షరుఁడు ననున్ఁ
బొంది క్రమ్మఱిఁ బొరయండు పూర్వసంజ్ఞ. 104

టీ. ఘటముపోలిసినఁ = ఘటము నశించినప్పుడు, తద్ఘటాకాశము = ఆఘటము నందున్నయాకాశము, ఆకసమునఁ = మహాకాశమునందు, చెందినకరణిఁ = చేరినట్లు విజ్ఞానదృష్టిఁ = జ్ఞానదృష్టిచేత, క్షరమునఁ = క్షర మని చెప్పఁబడిన దేహాదులను, ఎడఁ బాసి=విడిచి (అనఁగా: దేహాదుల నభిమానించుట మాని), నిర్మలాకారుఁడు = పరిశుద్ధుఁ డైనకూటస్థుఁడు, ననుఁ = పరమాత్మరూపుఁడనైన నన్ను, పొంది, క్రమ్మఱిఁ = మరల, పూర్వసంజ్ఞఁ = మునుపటియక్షరనామమును, పొరయఁడు = చెందఁడు [పరమాత్మయే యగును కాని జీవాదినామములచే వ్యవహారయోగ్యుఁడు కానేరఁడు. అజ్ఞాన మనాదియే యైనను జ్ఞానముచే నశించును. నశించినపిదప మఱియొకమాఱు పుట్టు ననుట యసంభవము. ఏపదార్థవిషయ మెట్టున్నను అజ్ఞానమాత్ర మొకమాఱు నశించిన రెండవ మాఱు పుట్టునదికాదు. ఒకవిషయ మెన్నిదినములనుండి తెలియకుండినను ఒకమాఱు హితబోధ మొదలగువానివలనఁ దెలిసెనేని మరల నెప్పటికి (ఆవిషయము) తెలియ కుండునది కానేరదుకదా. మఱి పనఁగా జ్ఞప్తిలేకపోవుటయే కాని తెలియకపోవుట కాదు. కావున జ్ఞానమువలన బ్రహ్మైక్యము కలిగినపిదప మరల నజ్ఞానము జనింపదు. అజ్ఞానకార్యములగు జీవాక్షరకూటస్థాదిసంజ్ఞలుకూడ లభింపవు.]

తా. కావున జ్ఞానదృష్టిచే నాయజ్ఞరపురుషుఁడు ఱరమును విడిచి తనకు బింబ భూతుఁ డగు నన్నే యాత్మగాఁ దెలిసికొనవలయును. ఇట్లు తెలిసికొనెనేని ఘటము నశించునప్పుడు ఘటాకారము మహాకాశమునఁ గలసినవిధమున నద్ధమును తీసివేసిన నందలి ముఖప్రతిబింబము బింబభూత మగుముఖమునఁ గలిసినవిధంబున నాయజ్ఞరుఁడు నన్నుఁ జెందును. అజ్ఞాన మొక్కమాఱు నశించిన దెండవమాఱు పుట్టునది కాకపోవ్రటచే నా యజ్ఞరునకు నాత్మబ్రహ్మైక్యజ్ఞానము కలిగినపిదప జీవత్వాదు (జీవాదివ్యవహారము) లెన్నటికిని గలుగవు.

వ. ఇట్లు పృథివ్యప్తేజోవాయ్వాకాశంబులును మనోబుద్ధ్యహంకారము లును వీనికిఁగారణంబై సయవ్యక్తంబును శ్రోత్రత్వక్చక్షుర్జిహ్వాఘ్రాణ వాక్పాణిపాదపాయూపస్థ లనుదశేంద్రియములును శబ్దస్పర్శరూప రసగంధంబు లనుపంచవిషయంబులుంగూడి యిరువదినాలుఁగుతత్త్వం బులగుఁ గొందఱు వాగాదికర్మేంద్రియపంచకంబును శ్రోత్రాదిజ్ఞానేం ద్రియపంచకంబును శబ్దాదివిషయపంచకంబును బ్రాణాదివాయుపంచ కంబును మానసాద్యంతఃకరణచతుష్టయంబునుగూడి యిరువదినాలుగు తత్త్వంబు లని చెప్పుదు రీచతుర్వింశతి తత్త్వంబులను శరీరత్రయం బనియుఁ బంచకోశంబు లనియుఁ బండితులు గణింతు రిది మదీయరూప రాకృతి. ఇది క్షేత్రంబు ఱరంబు ప్రకృతి యనాత్మదృశ్యం బసత్తు జడంబు దుఃఖాత్మకంబు సంసారం బన నొప్పు దప్తాయఃపిండంబుతోఁ గూడి ప్రకాశించుకృశానునిచందంబున మిథ్యాకాదాత్మ్యాధ్యానంబు చేత దీనితో నెనసి ప్రవర్తించుమదంశభూతుండై సజీవుఁడు పంచవింశ కుండితం డస్మదీయప్రకృతిక్షేత్రజ్ఞుండుఱరుఁడుపురుషుం డాత్ముఁ డు ద్రష్ట సద్రూపకుఁడుఁ జేతనుం డానందమయుండు సంసారి యనం దేజరిల్లు చుండు నది యెట్లనినఁ బూర్వోక్తతత్త్వంబులలోఁ బ్రథా నావయవంబు సర్వకార్య కారణాశ్రయంబు సకలవాసనామయం బనాద్యనిర్వచనీయాజ్ఞానకల్పితంబు నైనబుద్ధ్యహంకారాత్మకాంతఃకరణవృత్తివిశేషంబునందు జలఘటంబునం దాదిత్యప్రతిబింబంబును దర్పణంబునందు ముఖాభాసంబుం దోఁచినవిధంబున నస్మచ్ఛాయ ప్రతిఫలించి తదుపాధికుండై కరణభోజ్యజ్ఞానప్రమాణశబ్దవాచ్యం బైనస్థూలగోళకోపహితజ్ఞానకర్మేంద్రియప్రాణపంచకసమన్విత మవ శ్చిత్తాత్మకాంతఃకరణవృత్తివిశేష సాధనంబుచేతఁ గార్యభోగజ్ఞేయ

ప్రమేయశబ్దవాచ్యంబు లైనశబ్దాదివిషయంబుల ననుభవించుచుఁ గర్తయు భోక్తయు జ్ఞాతయుఁ బ్రమాతయు శ్రోతయు స్పృష్టయు ద్రష్టయు రసయితయు ఘ్రాతయు వక్తయు దాతయు గంతయు విసర్జయితయు నానందయితయు బ్రాణియు మంతయు దేహియు జీవుఁడు ననం బ్రసిద్ధుండై సమధికశరీరజాగ్రదవస్థాభిమాని యై విశ్వుండన సూక్ష్మదేహ స్వప్నావస్థాభిమాని యై తైజసుం డనఁ గార ణాంగసుషుప్త్యవస్థాభిమానినియై ప్రాజ్ఞుఁ డన విలసిల్లి నిఖిలవాసనా సమేతుండై యయస్కాంతసాన్నిధ్యంబువలన నయస్సు చలించెడు తెఱంగున సూర్యాలోకంబు నాశ్రయించి స్వస్వవ్యాపారంబులం బ్రవర్తించుజనంబుభంగి సర్వాధిష్ఠానభూతుండుఁ బ్రథానపురుషేశ్వ రుండుఁ బురాణపురుషోత్తమాఖ్యుండు: దనకు ముఖ్యబింబభూతుం డు షడ్వింశకుండుఁ బరుండుఁ బరమాత్ముఁడు నైనసన్నిధానంబు వలన నస్మదీయతేజంబు సంశ్రయించియు నన్నెఱుంగక తన్ను నామ రూపాత్మనునిం గాఁ దలఁచి సంసృతిచక్రబునం బరిభ్రమించుచుండు ని ట్లనాద్యనంతకాలంబుఁ బ్రవర్తించుచుండి యొట్టకేలకు ననేకజన్మా ర్జితపుణ్యపుంజపరిపాకవిశేషంబువలన మదనుగ్రహంబువలనఁ బరి శుద్ధహృదయుండు సాధనచతుష్టయసంపద్విశిష్టుండు నై సద్గురుచర ణంబు శరణంబు నొంది తత్ప్రసాదలబ్ధాత్మానాత్మవివేకజ్ఞానహితుం డై యత్నపరుండు గాయాద్యవాంమృత్యంతం బైనయుపరం బంతయుఁ దానుగా నని నిశ్చయించి కలశజలనాళానంతరంబున నుపసూర్య కంబు మూర్ధ్నాండుఁ జెందినకైవడి ముకురవిలోకనంబగుచుండ వద నాభాసంబు ప్రథానాననంబునఁ గలసినరీతి మృత్పటకుడ్యకుసూల స్తంభఘటాద్యఖిలమూర్తద్రవ్యంబుల వేర్వేఱ విభజించిన నశేష వస్తునిష్ఠావధిభూతంబున మూర్తంబు నగుతగవచ్ఛిన్నాకాశంబు మహాకాశంబైనపగిదిఁ దనుత్రయవిలక్షణుండు నవస్థాత్రయసాక్షి యగుఁ బంచకోశవ్యతిరిక్తుండు నై యఖండాద్వితీయ సచ్చిదానంద స్వరూపపరిపూర్ణపరబ్రహ్మతత్త్వమాత్రుం డగు తురీయాతీత పురుషోత్తమతత్త్వం బే నని చెప్పి మఱియు నిట్లనియె.

టీ. ఇట్లు = ఈవిధముగా, పృథివ్యప్తేజోవాయ్వాకాశంబులును=భూమి మొద లైన పంచభూతములును, మనోబుద్ధ్యహంకారంబులును-మనః = సంకల్పాత్మక మైన

మనంబును, బుద్ధి = నిశ్చయాత్మక యైనబుద్ధియును, అహంకారంబులును = గర్వరూప మైన అహంకారంబును, వీనికిన్ = ఈమనోబుద్ధ్యహంకారములకు, కారణంబైన, అవ్యక్తంబు = మాయయును (లేక మలినసత్త్వప్రధానయును), శ్రోత్ర...స్థలు-శ్రోత్ర= చెవియును, త్వక్=త్వగింద్రియంబును, చక్షుః=నేత్రంబులును, జిహ్వా=నాలుకయును, ఘ్రాణము=నాసికయంను (ఇవి యైదును జ్ఞానేంద్రియములు), వాక్=వాగింద్రియంబును, పాణి=హస్తములును, పాదము=పాదములును, పాయు=గుదంబును, ఉపస్థ=గుహ్యంబును (ఇవి యైదును కర్మేంద్రియములు), అనుపకేంద్రియంబులు = అను పదియింద్రియంబులును, శబ్ద ..బులు-శబ్ద=శబ్దంబులును, స్పర్శ=శీతోష్ణాదిభేదములు గలస్పర్శము, రూప= తెలుపు మొదలగుభేదములు గలరూపంబును, రస=ఆఱువిధములగు రుచులును, గంధంబులు =వాసనలును (ఇవి యైదును విషయములు), అను పంచవిషయంబులతోడ=ఈచెప్పబడిన విషయములతోడ గూడ నన్నియును గలసి, ఇరువదినాలుగుతత్త్వంబులగుట, కొంచెము, వాగాదికర్మేంద్రియపంచకంబును=వాక్కు మొదలగు కర్మేంద్రియము లైదును, శ్రోత్రాది జ్ఞానేంద్రియపంచకంబును=చెవి మొదలగుజ్ఞానేంద్రియము లైదును, శబ్దాదివిషయపంచకంబును=శబ్దము మొదలగువిషయము లైదును, ప్రాణాదివాయుపంచకంబును = ప్రాణము మొదలగువాయువు లైదును, మానసాద్యంతఃకరణచతుష్టయంబునుగూడి=మనసు మొదలగు నంతఃకరణములు నాల్గును గూడి ఇరువదినాలుగు తత్త్వంబు లని చెప్పుదురు. ఈచతుర్వింశతి తత్త్వంబులన్ = ఈ యిరువదినాలుగుతత్త్వంబులను, శరీరత్రయంబునియున్ = స్థూలసూక్ష్మకారణ శరీరము లనియు, పంచకోశంబులనియున్=అన్నమయము మొదలగు, పంచకోశము లనియు, పండితులుగణింతురు=జ్ఞానులగువారు చెప్పుచున్నారు. ఇది = ఈ చెప్పబడినది, మదీయాపరాప్రకృతి = నాసంబంధమైన పరాప్రకృతి ఇది=ఈ చెప్పబడిన పరాప్రకృతి, క్షేత్రంబును=క్షేత్రమనియును, క్షరంబును=నశించునదిగావున క్షరంబనియును, ప్రకృతి = ప్రపంచమున కుపాదానకారణము గావున ప్రకృతి యనియును, అనాత్మ=ఆత్మకంటె వేఱు గావున ననాత్మ యనియును, దృశ్యంబు=ద్రష్టచేఁజూడఁబడునది గావున దృశ్య మనియును, అసత్తు=జ్ఞానముచే నశించునది గావున శూన్యమనియును, జడంబు=స్వయముగాఁ ప్రకాశింపలేదు గావున జడ మనియును, దుఃఖాత్మకంబు=దుఃఖమయమైనదనియును, సంసారంబు=జీవునిఁ ద్రిప్పునది గావున సంసారమనియును, అనన్ = అని యాపేర్లతో, ఒప్పున్ = వ్యవహరింపఁబడుచున్నది. తప్తాయఃపిండంబుతోన్ = కాలిన యినుపముద్దతో, కూడి = సంబంధపడి, ప్రకాశించు కృతామని చందంబునన్ = ప్రకాశించునట్టి యగ్నివలె, మిథ్యా...చేతన్-మిథ్యా = అసత్యమైన (లేని ఉన్నట్లు తోఁచునట్టి), తాదాత్మ్యానంబుచేతన్=ఆదియే నేను అనెడుతలంపుతో, దానితోన్ = ఈ పరాప్రకృతితో, ఎనసి = కలసి, ప్రవ...ర్తించు = సుచరించుచున్న,

మత్ = నాయొక్క (బ్రహ్మముయొక్క), అంశ=భాగముచేత, భూతుండైన=పుట్టిన (లేక భాగమైన), జీవుఁడు...పంచవింశకుండు=ఇరువదిరెండైనతత్త్వము, ఇతండు=ఈజీవుఁడు అస్మ...ప్రకృతి-అస్మదీయ = నాసంబంధమైన, పరాప్రకృతి = పరాప్రకృతి యగును. (పరాప్రకృతి యనఁగా నుత్తమమైన ప్రకృతి) క్షేత్రజ్ఞుఁడు = క్షేత్రమును తెలిసికొను వాఁడు కావున క్షేత్రజ్ఞుఁడు, అక్షరుండు=నశింపఁడు కావున నక్షరుఁడు, పురుషుఁడు= శరీరములయందు వ్యాపించియున్నాఁడు కావున పురుషుఁడు, ఆత్ముండు = సర్వమును ధరించుచున్నాఁడు కావున నాత్ముఁడు, ద్రష్ట=సర్వమును జూచువాఁడు, సద్రూపకుఁడు= బ్రహ్మాంశమగుటచే నాశరహితుఁడు, చేతనుండు = జ్ఞానరూపుఁడు, ఆనందమయుండు= ఆనందరూపుఁడు, సంసారి = సంసారముకలవాఁడు (అవిద్యకు లోఁబడినవాఁడు కావున సంసారి), అనన్ = అనుపేర్లతో, తేజరిల్లుచుండున్ = ప్రకాశించుచుండు, అవి యెట్టిని నన్ = అది యేలా గనిన, పూర్వోక్తతత్త్వంబులలోన్ = ఇదివఱకు చెప్పఁబడియున్న తత్త్వంబులలో, ప్రధానావయవంబును=ముఖ్యమైనదియు, సర్వ...బును, సర్వ=సమస్త మైన, కార్య = కార్యములకును, కారణ = కారణములకును, ఆశ్రయంబును = ఆధార మైనదియును, సకల వాసనామయంబును = అనేకవిధములగు కర్మవాసనలతోఁ గూడి నదియు, అనా...నైన-అనాది=మొదలులేనట్టియు, అనిర్వచనీయ = ఇట్టి దని చెప్పరా నట్టియు, అజ్ఞాన=అజ్ఞానముచేత (మాయచేత), కల్పితంబులైన=ఏర్పఱుపఁబడినట్టియు, బుద్ధ్య...నందు-బుద్ధి=నిశ్చయంబును, అహంకార=అభిమానంబును, ఆత్మక = స్వరూప ముగాఁ గలిగినట్టియు, అంతఃకరణ = అంతఃకరణముయొక్క, వృత్తివిశేషంబునందున్ = నిర్మలవృత్తియందు, జలఘటంబునందున్ = నీటికుండయందు, ఆదిత్యప్రతిబింబంబును = సూర్యునియొక్క ప్రతిబింబంబును, దర్పణంబునందున్ = అద్దమునందు, ముఖాభాసం బును = ముఖముయొక్క ప్రతిబింబంబును, తోఁచినవిధంబునన్ = కనఁబడునట్లు, అస్మ చ్ఛాయ ప్రతిఫలించినన్ = నాచ్ఛాయ ప్రతిఫలింపఁగా, తనుపాధికుండైన=ఆయంతఃకరణ వృత్తియే యుపాధిగాఁ గలవాఁడై. కరణ...బైన-కరణ=సాధన మనెడు, భోజ్య=అనుభ వింపఁజేయు పదార్థ మనెడు, జ్ఞాన=జ్ఞాన మనెడు (జ్ఞాన మనఁగాఁ దెలిసికొనుసాధనము), ప్రమాణ=ప్రత్యక్షాది ప్రమాణములనెడు, శబ్ద=శబ్దములతో, వాచ్యంబైన = చెప్పఁదగి నట్టియు, స్థూల...చేతన్-స్థూల=బాగుగఁ గానవచ్చుచున్న, గోళక = కన్నులు చెవులు మొదలగు నింద్రియస్థానంబులయందు, ఉపహిత = నిలిచియున్న, జ్ఞానకర్మేంద్రియ= జ్ఞానేంద్రియకర్మేంద్రియములయొక్క, ప్రాణపంచక=ప్రాణములయొక్క పంచకముతో, సమన్విత = కూడినట్టియు, మనః = సంకల్పముతో, చిత్త=సంశయము (ఈవృత్తులుగల యంతఃకరణావస్థలకుఁ గ్రమంబుగ మన స్సనియు చిత్త మనియుఁ బేర్లు. ఇచ్చట నుత్తర సందర్భము ననుసరించి మనశ్చిత్తపదములకు సంకల్పసంశయము లనియే చెప్పియున్నాము.),

ఆత్మక = స్వరూపముగాఁగల, అంతఃకరణవృత్తి = ఆంతఃకరణవృత్తు లనెడు, విశేషసాధ నంబులచేతక్ = ప్రత్యేకసాధనములతో (జ్ఞానేంద్రియములు విషయముల గ్రహించు సామర్థ్యము గలిగియున్నను శబ్దాదిరూపములతో వెలికివచ్చు చిత్తవృత్తిసహాయము లేక స్వయముగ నవ్విషయముల గ్రహింపఁజాలవు. కావున విషయగ్రహణమునం దింద్రియ ములు సామాన్యసాధనములు; చిత్తవృత్తులు విశేషసాధనములు అని తెలిసికొనవలయును.); కార్య=కార్యము లనెడు (కార్య మనఁగా నొకదానివలనఁ బుట్టునది), భోగ = సుఖము (లేక అనుభవింపఁదగినది) అనెడు, జ్ఞేయ = తెలియఁబడఁదగినది యనెడు, ప్రమేయ = ప్రమాణములచే నిర్ణయింపఁదగినది యనెడు, శబ్దవాచ్యంబులైన = శబ్దములతోఁ జెప్పఁ బడుచున్న, శబ్దాదివిషయంబులక్ = శబ్దము మొదలగు విషయముల నైదింటిని, అనుభ వించుచుక్, కర్తయుక్ = చేయువాఁడు, భోక్తయుక్ = అనుభవించువాఁడు, జ్ఞాత యుక్ = తెలిసికొనువాఁడు, ప్రమాతయుక్ = ప్రమాణములచే గ్రహించువాఁడు, శ్రోతయుక్ =వినువాఁడు, స్పష్టయుక్ =తాఁకువాఁడు, ద్రష్టయుక్ =చూచువాఁడు, రసయితయుక్ =రుచిఁజూచువాఁడు, ఘ్రాతయుక్ =మూర్కొనువాఁడు, వక్తయుక్ = చెప్పువాఁడు, దాతయుక్ =ఇచ్చువాఁడు, గంతయుక్ =పోవువాఁడు, విసర్జయితయుక్ = మలాదులను విసర్జించువాఁడు, ఆనందయితయుక్ =ఆనందించువాఁడు, ప్రాణియుక్ = ప్రాణము గలవాఁడు, మంతయుక్ = తలంచువాఁడు (లేక సంకల్పించువాఁడు), దేహియుక్ =దేహముకలవాఁడు, జీవుఁడును=జీవుఁడు (అనఁగా: ప్రాణములను బోషించు వాఁడు), అనక్ =అనుపేర్లతో, ప్రసిద్ధుండై = ప్రసిద్ధిఁజెందు (లేక సర్వజనులకును స్పష్ట ముగఁ దెలియుచు), సమ...నియై-సమధికశరీర = స్థూలశరీరమునందును, జాగ్రదవస్థా = జాగ్రదవస్థయందును, అభిమానియై = అభిమానము కలవాఁడై, విశ్వుం డనక్ = విశ్వుఁ డనియుఁ, సూక్ష్మ...నియై-సూక్ష్మదేహ=సూక్ష్మశరీరమునందును, స్వప్నావస్థా=స్వప్నావస్థ యందును, అభిమానియై=అభిమానము గలవాఁడై, తైజసుఁ డనక్ = తైజసుఁ డనియుఁను, కార...నియై-కారణాంగ=కారణశరీరమునందును, సుషుప్త్యవస్థా = సుషుప్త్యవస్థయం దును, అభిమానియై="నేను" అనునభిమానము గలవాఁడై, ప్రాజ్ఞుండనక్ =ప్రాజ్ఞుఁడనియు, విలసిల్లి=ప్రకాశించి, నిఖిలవాసనాసమేతుండై = సకలవిధములగుకర్మవాసనలతోఁగూడి, అయస్కాంతసాన్నిధ్యంబుపలనక్ = అయస్కాంతరత్నము సమీపమునం దుండుట వలన, అయస్కాంతచలించెడు తెఱంగునక్ =ఇనుమునకదలునట్లు, సూర్యలోకంబు నాశ్రయించి= సూర్యునికాంతి నాధారముగాఁ జేసికొని స్వస్వవ్యాపారంబులక్ = తమతమపనుల యందు, ప్రవర్తించుజనంబుభంగిక్ = ప్రవర్తించు మనుష్యులవలె, సర్వాధిష్ఠానభూతుం డును = సమస్తప్రపంచములకును ఆధారమైనవాఁడును. ప్రధానపురుషేశ్వరుండును - ప్రధాన=మాయకును, పురుష = జీవునకును, ఈశ్వరుఁడును = ప్రభువైనవాఁడును (లేక

నియామకుఁడైనవాఁడును), పురాణ...డును-పురాణపురుష = ఋషీశ్వరులలోపెడు ననాది పురుషులకంటె (లేక అనాదిపురుషుఁడును), ఉత్తమాఖ్యుండును = శ్రేష్ఠుఁడని ప్రసిద్ధికలవాఁడును (లేక శ్రేష్ఠమగు పేరుకలవాఁడును), తనకున్ = తనకు (జీవునకు), ముఖ్య బింబభూతుఁడును = ముఖ్యమగు బింబమైనవాఁడును (ఏది ప్రతిబింబించునో అది బింబ మనఁబడును. అద్దమునందు ముఖమును జూచుకొనునప్పుడు మనముఖము బింబము, అద్దములోఁ గానవచ్చుముఖము ప్రతిబింబము.), షడ్వింశకుండును=ఇరువదియాఱవతత్త్వమైనవాఁడును, పరుండును = సర్వప్రపంచవిలక్షణుఁడును, పరమాత్ముఁడును, ఐన నాసన్నిధానంబువలనన్ = పరమాత్మస్వరూపుఁడ నైననేను సమీపమునం దుండుటసలన, ఆస్మదీయ తేజంబున్ = నాసంబంధమైన తేజస్సును, సంశ్రయించియున్ = ఆశ్రయించియుండియుండును, నన్నెఱుఁగక = నా (శ్రీరామునియొక్క, అనఁగా పరబ్రహ్మమునియొక్క) యథార్థస్వరూపమును తెలిసికొనక, తన్నున్ = తన్ను (జీవుని), నామరూపాత్మకునింగాన్ = నామరూపమయ మగు ప్రపంచమే స్వరూపముగాఁ గలవానినిగా, తలంచి, సంసృతిచక్రంబునన్ =సంసారచక్రమునందు, పరిభ్రమించుచుండున్ = తిరుగుచుండును. ఇట్లనాద్యంతకాలంబు ప్రవర్తించుచుండి = ఈవిధముగా నపరిమితకాలము నుండియు సంచరించుచుండి, ఎట్టకేలకున్ =ఎట్లో యొకట్లు, అనేక..వలనన్ -అనేక జన్మ = బహు జన్మలయందు, ఆర్జిత=సంపాదింపఁబడిన, పుణ్యపుంజ = పుణ్యసమూహము యొక్క, పరిపాక=ఫలముయొక్క, విశేషంబువలనన్ =ఆధిక్యమువలనను, మదనుగ్రహంబులవలనన్ = నాయొక్క (పరబ్రహ్మముయొక్క) కృపవలనను, (భగవత్కృప యనఁగా వేదాంతవాక్యశ్రవణాదులయందుఁ బూర్వజన్మ కర్మలసహాయమువలనఁ గలుగుశ్రద్ధ. సద్గురుదర్శనమువలనఁ గలుగు నొకానొకమార్పు. ఈవిషయమున "ప్రసాదో నామ రుద్రస్య కర్మసామ్యేన దేహినాం, దేశికాలోకసాజ్జాతో విశిష్టాతిశయాః సురాః." అని సూతసంహిత.) పరిశుద్ధహృదయుండును = నిర్మలచిత్తముకలవాఁడును, సాధన..మునై-సాధనచతుష్టయ = నిత్యానిత్యవస్తువివేకము (బ్రహ్మనిత్యము ప్రపంచ మనిత్యము అని తెలిసికొనుట), వైరాగ్యము=శమాదిషట్కసంపత్తి (బాహ్యేంద్రియములను అంతఃకరణమును జయించి చిత్తశాంతినొందుట, శీతోష్ణాదులను సహించుట, వేదాంతవాక్యములయందు శ్రద్ధ నమ్మకము అనునివి శమాదులు). మోక్షేచ్ఛ అను నీనాలుగు సాధనములయొక్కయు, సంపత్ = సమృద్ధితో, విశిష్టుండునై = కూడియున్నవాఁడు నగుచు, సద్గురు=సద్గురువుయొక్క, చరణంబు=పాదంబును, శరణంబునొంది=రక్షణంబుగా నాశ్రయించి, తత్పా)...తుండై-తత్ = ఆచార్యులయొక్క, ప్రసాద = అనుగ్రహముచేత, లబ్ధ=పొందఁబడిన, ఆత్మ=బ్రహ్మవిషయమైనట్టియు, అనాత్మ=ప్రపంచవిషయమైనట్టియు, వివేక=వివేచనతోఁ గూడిన, జ్ఞాన=అపరోక్ష (నేనే బ్రహ్మ నను) జ్ఞానముతో, సహ

తుండై=కూడినవాఁడై, అక్షరుండు = జీవుఁడు, కాదూద్యహంకృతిఆంతం బైన=మాయ మొదలు అహంకారమువఱకుఁ గల, క్షేత్రంబంతయుఁ = క్షేత్ర మాకయును, తాను గా నని=నేను గానని, నిరాకరించి=జ్ఞానముచేఁ ద్రోసివేసి, కలశజలనాశానంతరంబునఁ = కుండయు నీరును నశించినపిదప, ఉపసూర్యకంబు = సూర్యప్రతిబింబము, మార్తాండు నిఁజొందినకైవడిఁ = సూర్యునిలో నైక్యమైనవిధమున, ముకురవియోగంబగుచుఁ=ఆద్ద మునుదీసివేసినప్పుడు,వదనాభాసంబు=ముఖముయొక్కప్రతిబింబము, ప్రధానానంబునఁ =ముఖ్యమగు (బింబ మైన) ముఖమును, కలసినరీతిఁ = చేరినట్లు, మఠ ..బులఁ-మఠ= గృహము, ఘట=కుండ, కుడ్య=గోడ, పసూల = బొట్ట, స్తంభ = స్తంభము, పట=గుడ్డ, ఆది=మొదలైన, అఖిల=సమస్తమైన, మూర్త=ఆకారముగల, ద్రవ్యంబులఁ =పదార్థము లను, వేర్వేఱవిభజించినఁ = ప్రత్యేకముగాఁ జేసినయెడల, అశేష...బును-అశేషవస్తు= సమస్తపదార్థములను, నిషేధ=నిషేధింపఁగా, అవధీభూతంబును = శేషించినదియుఁ, అమూ ర్తంబునగు=ఆకారము లేనిదియుఁ నైన,తదవచ్ఛిన్నాకాశంబు=ఆగృహాదులయందలి యా కాశము, మహాకాశంబైనపగిదిఁ=మహాభూతముగా నున్న యాకారమే యైనట్లు, తను త్రయ విలక్షణుండును = స్థూలము మొదలగు మూఁడుశరీరములకు వేఱయినవాఁడును, అవస్థాత్రయసాక్షీయఁ = జాగ్రత్తు మొదలగు మూఁడవస్థలకును ద్రష్టయైనవాఁడును, పంచకోశవ్యతిరిక్తుండునై = అన్నమయము మొదలగుకోశము లైదింటికంటె వేఱయిన వాఁడు నగుచు, అఖం...డగఁ-అఖండ = భేదములు లేనట్టియుఁ, అద్వితీయ=తనకంటె నితర మగుపదార్థము లేనట్టియుఁ, సచ్చిదానందస్వరూప = సత్యజ్ఞానానందస్వరూపుఁ డైనట్టియుఁ, పరిపూర్ణ = సర్వవ్యాపకుఁ డైనట్టియు, పర=లోకాతీతుఁ డైనట్టియు, బ్రహ్మ తత్త్వమాత్రుండగుఁ=బ్రహ్మరూపుఁడే యగును, అట్టి...త్త్వంబు-అట్టి=జీవుఁ డేరూప మును జొందునో అటువంటి, క్షర=ప్రకృతికంటెను, అక్షర = జీవునికంటెను, అతీత=వేఱ యైన, పురుషోత్తమతత్త్వంబు = పురుషోత్తముఁ డని చెప్పఁబడుస్వరూపము. ఏ ననిచెప్పి= నేనే సుమా అని చెప్పి, మఱియుఁ, నిట్లనియె.

తా. లోకమున దేవుఁడు లన్నియుఁ నిరువదినాల్గుతత్త్వములతోఁ గూడియున్నవి యనుట ప్రత్యక్షము. భూతములైదును, అంతఃకరణములు నాల్గును, జ్ఞానేంద్రియకర్మేం ద్రియములు కలసి యింద్రియములు పదియును, శబ్దాదివిషయము లైదును గలసి యిరు వదినాలుగుతత్త్వంబు లగుచున్నవి. మఱికొందఱు పదియింద్రియములును వాయువు లైదును, మనోబుద్ధిచిత్తాహంకారములు నాల్గును గలసి యిరు వదినాల్గుతత్త్వము లను చున్నారు. ఎవ్వ రెట్లు చెప్పినను జ్ఞానవంతు లగువా రీయిరువదినాల్గుతత్త్వములచే స్థూల సూక్ష్మకారణశరీరము లనియుఁ అన్నమయాదిపంచకోశము లనియుఁ జెప్పుచున్నారు. ఇదియే నాయపరాప్రకృతి లోకమనఁ బ్రకృతియనియు క్షేత్ర మనియు క్షర మనియు

నసాత్మ యనియు జడ మనియం దృశ్య మనియం సంసార మనియు అస త్తనియు దుఃఖ రూప మనియం దీనినే పేర్కొనుచున్నారు.

అగ్ని కాలినయినుపముద్దయం దుండుటవలన "ఇనుము కాలుచున్నది. దానిపై చేతి నుంచిన కాల్చును" అను మొదలగు వ్యవహారములు కలుగుచున్నవి. ఈవ్యవహారము తాదాత్మ్యమువలన (అనఁగానినుపముద్ద చే యగ్నియని కలంచుట వలనఁ)గలుగుచున్నది. అట్లుగాకున్న ఇనుమునకు మాఁడు సామర్థ్యము కాని ఇతరపదార్థములఁ గాల్చుసామర్థ్యము కాని స్వయముగఁ గలదా! లేదు. కావున నీతాదాత్మ్యము (అభేదము)అసత్యమనుటలో సంశయము లేదు. కాని యీ యసత్యతాదాత్మ్యమువలననే లోకవ్యవహారము ప్రవర్తించుచున్నది. ఇట్లైపైన నిరూపింపఁబడిన క్షేత్రములకును నాకుఁ బ్రతిబింబమైన క్షేత్రజ్ఞులకును (ఈశ్వరుఁడే జీవుఁడు) వాస్తవ మగుసంబంధము లేదు. ఆశ్వరుఁడు నిర్వికారుఁడగుటచే నెప్పటికిని కూటస్థుఁడే అయినను తాదాత్మ్యమువలన క్షేత్రక్షేత్రజ్ఞులొక్కటియే యని తలంపఁబడుచున్నాఁడు. తలంపఁబడుచున్నాఁ డనుట యేల? తానే తలంచుచున్నాఁడు; తనకంటె నితరుఁడగుచేతనుఁడు బొత్తిగనే లేఁడు కదా! ఇట్టిమిథ్యా తాదాత్మ్యము కల నాప్రతిబింబ మిరుపదియైొదవతత్త్వము. ఈశ్వరుఁడే నాపరాప్రకృతి. క్షేత్రజ్ఞుఁ డనియు, నాత్మ యనియుఁ, జేతనుఁ డనియు, ద్రష్ట యనియు, నానందమయుఁ డనియు, నశ్వరుఁ డనియుఁ, బురుషుఁ డనియు, సద్రూపుఁ డనియు, సంసారి యనియు నీశ్వరుఁడే లోకమున వ్యవహరింపఁబడుచున్నాఁడు.

ఈవ్యవహారము కలిగిన తెఱంగు వినుము. అంతఃకరణ మొక్కటియే యనియు వృత్తిభేదమువలన మనోబుద్ధిచిత్తాహంకారములను పేర్లతో వ్యవహరింపఁబడుచున్నదనియం నినివఱికే స్పష్టమై యున్నది. ఈయంతఃకరణము క్షేత్ర మని నిరూపింపఁబడియున్న యిరువదినాలుగు తత్త్వములలో మిగుల ప్రధానమైన దనుట నిర్వివాదాంశము. కార్యకారణరూప మగుసర్వప్రపంచము సంకల్పాధీనము (మనసుచేతనే కల్పింపఁబడినది) కావునను, లేక వాసనామయము కావునను, లేక జీవసృష్టప్రపంచము కేవలము మనోమయమైనదియే కావునను దాని (ఈప్రపంచమున) కంతయు మనస్సే (అంతఃకరణమే) యాశ్రయభూత మగును. మఱియం జన్మపరంపరలకుఁ గారణములగుకర్మలు వాసనారూపములై యిందే నిలిచియుండును. కావున నీయంతఃకరణమే ప్రకృతి యనియుఁ, మాయ యనియుఁ, నవిద్య యనియుఁ జెప్ప నొప్పియున్నది. ఇదియు నవిద్యాకల్పిత మే యైనను యితరములన్నిటికంటె మిగులఁ బ్రభావము కలది. స్థూలాకారమును బొంది యనుభవ యోగ్యముగాఁ బరిణమించిన మాయయొక్క స్వరూప మిదియే యని చెప్పవచ్చును. దీని యందున్న నాలుగువృత్తిభేదములలో నిశ్చయరూప మైనవృత్తియం నభిమానరూప మైనవృత్తియుఁ దక్కినవానికంటెఁ బ్రధానములు. నిశ్చయాభిమానములు లేక యేకా

ర్యము కాని జరుగ దనుట యనుభవసిద్ధమగుటయ మేకదా. "నే నీ పనిని జేయుదలంచి తిని" అను నిశ్చయంబును "దీనిని చేయువాడను నేనే" అనునభిమానంబును లేక యే పురుషుడు నేకార్యమునందును బ్రవర్తింపడుకదా! కావున నంతఃకరణము నీవృత్తులు రెండును గలబుద్ధ్యహంకారములు ప్రధానములు. విషయానుభవమునందు వీటికి సాధనము లగుటచే సంకల్పసంశయరూపము లగుతక్కినరెండువృత్తులును (అనగా: నావృత్తులుగల మనశ్చిత్తములు రెండును) అప్రధానములు. వైన నిరూపింపబడిన బుద్ధ్యహంకారముల యందు జలఘటమున సర్వప్రకాశకమగు సూర్యబింబము (లేక, సర్వవ్యాపక మగునాకా శము) ప్రతిబింబించినట్లు నేను (బ్రహ్మము) ప్రతిబింబించియున్నాను. ఆప్రతిబింబమున కదియే (బుద్ధ్యహంకారరూపాంతఃకరణ మే) యుపాధి యయ్యెను. ఇట్లు సోపాధికుండై యాప్రతిబింబము (జీవుడు) పదియింద్రియములతోడను, పంచప్రాణములతోడను గూడి చరించుచున్న మనశ్చిత్తరూపాప్రధానాంతఃకరణము సాధనముగా గైకొని శబ్దాది విషయముల ననుభవించుచున్నాడు. ఇంద్రియాదులకు స్థూలగోళకములతో (అనగా: పైకిఁ గానవచ్చుచున్నకన్నులు చెవ్వలు మొదలగుచర్మమాంసాదిరూపగోళకములతో) సంబంధ ముండుటయు మనశ్చిత్తముల కట్టిసంబంధము లేకుండుటయుం స్పష్టమే కావున నింద్రియాదులకంటె నంతఃకరణము వే ఱని చెప్పవలయును. అయినను దర్శనస్పర్శనాది కాలములయం దామనశ్చిత్తములు ఆయాయింద్రియములతోఁ గలయుచుండును. అట్లు కలసినవేకాని విషయగ్రహణము కలుగదు. స్వాభావికముగా చేతనశక్తి దేనికిని లేదు కావున బుద్ధ్యహంకారములయందుఁ బ్రతిబింబించిన పరబ్రహ్మచ్ఛాయయే మనశ్చిత్త రూపము లగు మనోవృత్తులతోఁ గలసి ఇంద్రియములతో సంబంధపడకపోయిన నా యింద్రియములకు విషయగ్రహణసామర్థ్యముకలుగదు. విషయములతో (విషయముల యం దున్నచైతన్యముతో) సంబంధపడ కున్న (అనగా: నింద్రియములద్వారా విషయ ములతో నేకీభవింపకున్న) నావిషయములును ప్రకాశింపవు. కావున మనశ్చిత్తము లింద్రియములతోఁ గూడి యున్నవనుట నిస్సంశయము. ఏపదార్థంబును చేతనసహా యము లేక యేకార్యంబును జేయఁజాలదు. కావున నేనామమతో వ్యవహరించినను ఆయాపదార్థముచే నావరింపఁబడి యున్నచైతన్యమానే వ్యవహరించినట్లని తెలిసికొన వలయుఁను.

ఈమనశ్చిత్తరూపాంతఃకరణవృత్తులకే సాధనము లగుటచేఁ గరణము లనియు విషయముల ననుభవింప:జేయునవి యగుటచే భోజ్యము లనియుఁ, జ్ఞానసాధనము లగుటచే జ్ఞానములనియుం ప్రత్యక్షాదిరూపములచే విషయముల గ్రహించునవి కావున బ్రమాణము లనియుఁ బేర్లు. (ఇట్లే విషయములకు:గూడ సాధింపఁబడఁదగినవి. అనఁగా: తెలిసికొనఁ బడఁదగినవి) యగుటచేఁ గార్యము లన్నియుం ననుభవింపఁబడునని యగుటచే భోగము

లనియు తెలిసికొనఁబడఁదగినవి యగుటచే జ్ఞేయము లనియుం ప్రమాణగమ్యము లైనవి యగుటచేఁ బ్రమేయము లనియుఁ బేర్కొ. ఇట్లు ఆజీవుఁడే మనశ్చిత్తములమూలమున సర్వేంద్రియములతో సంబంధపడి సర్వవిషయముల గ్రహించుచున్నాఁడు. కావున కరణకార్యసంబంధముచేఁ గర్త యనియుం, భోజ్యభోగసంబంధముచే భోక్త (అనుభవించువాఁడు) అనియు, జ్ఞానజ్ఞేయసంబంధముచే జ్ఞాత (తెలిసికొనువాఁడు) అనియుఁ బ్రమాణ ప్రమేయసంబంధముచేఁ బ్రమాత (ప్రమాణములచే విషయముల నిర్ణయించువాఁడు) అనియు, శ్రోత్రాదిజ్ఞానేంద్రియసంబంధముచేఁ గ్రమముగ వినువాఁడును, చూచువాఁడును, రుచిఁజూచువాఁడును, మూర్కొనువాఁడు ననియు, ఈకర్మేంద్రియముల సంబంధముచేఁ గ్రమముగ మాటలాడువాఁడు నిచ్చి పుచ్చుకొనువాఁడు నడచువాఁడు మలమూత్రములు విసర్జించువాఁడు విషయసుఖము ననుభవించువాఁడు ననియుఁ బ్రాణసంబంధముచేఁ బ్రాణియనియుం, మనస్సంబంధముచే మంత (సంకల్పించువాఁడు) యనియు దేహసంబంధముచే దేహి యనియుం, ప్రాణాదులధరించుచుండుటచే జీవుఁడనియుం వ్యవహరింపఁబడుచున్నాఁడు. మఱియు స్థూలశరీరమునందును జాగ్రదవస్థయందును అభిమానము గలిగియుండుటచేత లేక (కలిగియున్నప్పుడు అనఁగా జాగ్రదవస్థ విజృంభించుచున్నసమయమున) నాతఁ డొక్కఁడయ్యీను విశ్వుఁడనియుం సూక్ష్మశరీరమునందును స్వప్నావస్థయందును అభిమానము గలిగియున్నప్పుడు (అనఁగాఁ స్వప్నావస్థయనుభవింపఁబడుచున్నసమయమున) తైజసుఁడనియుఁ గారణ శరీరమునందును సుషుప్త్యవస్థయందును అభిమానము గలిగియున్నప్పుడు (అనఁగాఁ గాఢనిద్రాసమయమున) ప్రాజ్ఞుఁ డనియుఁ బిలువఁబడుచున్నాఁడు.

ఇట్టి ఈ జీవుఁడు మనసునందున్న కర్మవాసనల నన్నింటిని దనయందే యున్న వానినిగా భావించుచు ప్రపంచమువలె తానును నామరూపమయుఁడే యని తలంచుచు సంసారచక్రమునఁ బరిభ్రమించుచున్నాఁడు (అనఁగా సంసారము తనకు బాధకమనియుఁ దాను కర్మకు వశుఁ డనియు జన్మములఁ బొందుచున్నాఁ డనియుం, నాజన్మములయందలి సుఖదుఃఖములఁ దానే యనుభవించుచున్నాఁడనియుఁ దలఁచుచున్నాఁడు.) వాస్తవ స్థితిలో వానికి సంసార మంటనేరదు. ద్రష్టయగువానిని దృశ్యము బాధింపనేరదు కదా? మఱియు నాతఁడు స్వయముగా నాకుఁ బ్రతిబింబభూతుఁ డయ్యీను దా నచేతనమువలె నుండువాఁడగుటచేత నయస్కాంతసాన్నిధ్యమున నినుము చలించునట్లు నాసాన్నిధ్యమునఁ (పరబ్రహ్మమయొక్క సాన్నిధ్యమువలన) జలించువాఁ డయ్యీను యథార్థస్థితిలోఁ దానును స్వతంత్రశక్తి కలవాఁడే కావున సూర్యప్రకాశము నాశ్రయించి జనులు తమతమకార్యములందుఁ బ్రవర్తించునట్లు నాప్రకాశము నాశ్రయించి తన కార్యములందుఁ (అనఁగాఁ చూచుట వినుట మొదలగుకార్యములయందుఁ) బ్రవర్తించు

వాఁడయ్యెను నన్నుఁ జెలిసికొనలే కున్నాఁడు. నే నేమాత్రము వానికి దూరముగా లేను. ఈరాఁపురపురుష లిరువురును నా కభిన్నులై నాయండే నిలిచి యున్నారు. వీ రిరువురును భ్రాంతిసిద్ధులే యగుటచేతను ఆధారము లేనిభ్రాంతి కలుగదు కావునను ఆరోపితమగుపదార్థ మసత్యమయినను ఆధారమగుపదార్థము సత్యమై యుండి తీర వలయుఁను కావునను సచ్చిజ్ఞానానందస్వరూపుఁడ నగునేనే ఈప్రపంచమునకు నధిష్ఠాన భూతుఁడనై యున్నాను. ఈసర్వమును బ్రేరేపించుచు దీనికి నధిపతి నైయున్నాను. ప్రకృతిపురుషాత్మక మైనప్రపంచమునకు నతిరిక్తుఁడ నై జేసితోను సంబంధపడక యుండియు సర్వవ్యాపకుఁడనై సర్వమును స్వరూపముగానే కలిగియున్నాను. ఇదియం తయుఁ గాక యద్దమునందుఁబ్రతిబింబించియున్నముఖప్రతిబింబమునకు ప్రధానముఖ మెట్లు బింబభూతమై ప్రతిబింబమునకంటె వేఱు కాక యున్నదో అట్లే ఈశ్వరము లందుఁ బ్రతిబింబించి యున్న యతీశ్వరపురుషునికంటె నేను వేఱు కాక యున్నాను. ఇట్లన్నివిధములఁ దనకంటె వేఱుకాకున్నను ఆజీవుఁడు నన్ను స్వస్వరూపభూతునిఁగాఁ దెలిసికొనలేక భ్రాంతిసిద్ధమగుసంసారమునఁ బొరలుచున్నాఁడు. పురుషోత్తముఁడని వ్యవహరింపఁబడుచు ఈశ్వరపురుషులకంటె నతిరిక్తుఁడ నై యున్న నేను ఇరువది యాఱవతత్త్వము.

ప్రకృత మాజీవుఁడు అనాదికాలమునుండియు నైన పర్ణింపఁబడి యున్నవిధ ముగా భ్రాంతినొందియే యున్నాఁడు. లెక్కకు మిక్కిలి యగుజన్మముల స్వీకరించు చునేయున్నాఁడు. కొంతకాలమునకు నాయాజన్మములయందుఁ జేయఁబడి పరిపాకము నకువచ్చిన పుణ్యకర్మలప్రభావముచేతను నా (పరమేశునియొక్క) యనుగ్రహముచేతను (గురూపదేశగ్రహణమునకుఁ దగినట్లు చిత్తము పరిపాకమున నుండుటయే పరమేశ్వ రానుగ్రహమునకు రూపము. దృష్టిదీక్షాదివిధానముచే మనసునందలి మాలిన్యము తొలఁ గుటయే భగవదనుగ్రహస్వరూప మని కొందఱు చెప్పుదురు.) ఆజీవునకు చిత్తశుద్ధి కలుగును. "అతఁ డెప్పుడును సిద్ధుఁడే యైనను భ్రాంతివలన నపరిశుద్ధుఁడుగా తన్ను తానే భావించుచున్నాఁడు కావున నపరిశుద్ధుఁడయ్యెను" కావున మనస్సు శుద్ధి చెందఁగానే యాజీవుఁడు తనయథార్థస్థితినిఁ గూర్చి తలంప నారంభించును. మొట్ట మొదట స్వానుభవానుసారముగాఁ బ్రపంచ మనిత్య మనికూఁ బరమేశ్వరుఁడు నిత్యుఁ డనియు నిశ్చయించుకొనును. (ఇదియే నిత్యానిత్యవస్తువివేకము.) పిదప ననిత్యములం దాశ తగ దని ఇహపరలోకభోగములయందు విరక్తుఁ డగును. (ఇదియే ఇహాముత్రార్థ ఫలభోగవిరాగము.) అనంతరమున వైరాగ్యప్రభావములచే నింద్రియములుకాని మన స్సుకాని బాహ్యవిషయములపైఁ బ్రవర్తింపవు. కావున బాహ్యేంద్రియనిగ్రహం బును మనోనిగ్రహంబును చిత్తశాంతిని ఓర్పును సంపాదించుకొనును. తర్వాత వేదాంత

వాక్యముల వినవలయుం ననియుం గురువుల సేవింపవలయుం ననియు శ్రద్ధ జనించి వారి యుపదేశమునందుఁ దృప్తినిఁ గలిగించును. (ఇదియే శమాదిషట్కసంపత్తి.) ఇట్లు సర్వమును కుదిరి వేదాంతవాక్యశ్రవణమువలన సామాన్యముగాఁ దనకును నాకును (బ్రహ్మమునకును) భేదములేవని తెలిసికొని తర్వాత నామభేదము ననుభవపూర్వకముగా నెఱుంగుటకై త్వరపడును. (ఇదియే ముముక్షుత్వము.) ఈవర్ణింపఁబడినదే సాధనచతుష్టయము. ఇట్లు సాధనచతుష్టయసంపత్తి గలిగి పూర్ణాధికారియై సద్గురువు నాశ్రయించును. ఆమహాత్ముని యనుగ్రహమువలనఁ దాను శరీరములకంటెను బంచకోశములకంటెను వేఱనియు జాగ్రదాద్యవస్థలకు సాక్షి యనియు నిదివఱకు భావించుచుండినట్లు దేహాదిరూపుఁడు కాఁ డనియుఁ దెలిసికొని స్వాభావికమైన నారూపమును జెందును. "నారూపమును జెందుట" యనఁగా "వేఱుగా నుండి నన్ను కలిసికొనుట" కాదు. ఇఁక నేమనిన జలఘటము నఖించినప్పు డచ్చటిసూర్యప్రతిబింబము స్వాభావికముగాఁ దనకంటె వేఱు కానిసూర్యునిఁ జెందినట్లు అద్దము తొలగింపఁబడగానే యందలి ముఖప్రతిబింబము ముఖమునుబొందినట్లు మొదటినుండియుం నాకుఁ బ్రతిబింబమై నాకంటె భిన్నుఁడు కాకుండి వివేకదృష్టివలన భ్రమము తొలంగఁగానే నాతో నభిన్నుఁడై నిలుచుటయే; లేక తనయథార్థస్వరూపమును దెలిసికొనుటయే. ఇట్లుచెప్పుటకును వీలు లేదు. రెండుపదార్థములుండిన నప్పు డొకపదార్థము మఱియొకదానిలోఁ బ్రతిబింబించును. ప్రస్తుత మట్లులేదు. ఈప్రపంచమంతయుం మాయం దారోపింపఁబడినదే కావునఁ ద్రాటియం దారోపింపఁబడినసర్పము త్రాటికంటె వేఱు కానట్లు యథార్థస్థితిలో నాకంటె వేఱు కాదు కదా కావున "జీవుఁడు నాకుఁ బ్రతిబింబము" అనుటయే సంభవింపదు. కావున ఘటము! గృహము మొదలగువానియందుఁ బ్రవేశించియున్న యాకాశమాకాశప్రతిబింబము కాకున్నను ఉపాధిభేదముచే మహాకాశమునకంటె భిన్నముగా వ్యవహరింపఁబడుచునుండి ఘటాదులు నశించినపిదప మహాకాశమునందే కలసినట్లు మాయందుఁ గలయుటయే జీవబ్రహ్మైక్యము. ఇట్లు జీవుఁడు నాతో నైక్యమునొంది ముక్తుఁడగును.

వ. అని యుపదేశించి యోపార్వతీ రామఁడు మఱియు నిట్లనియె.

సామాన్యసృష్టి యనియుం విశేషసృష్టి యనియు సృష్టి రెండువిధములు. ప్రపంచమునఁ గానవచ్చు స్త్రీపురుషపశుపక్ష్యాదుల సృష్టి సామాన్యసృష్టి, స్త్రీత్వము పురుషత్వము మొదలగునవి సమానముగానే యుండున్నను. "ఈస్త్రీ నాసోదరి, ఈస్త్రీ నాతల్లి, ఈపురుషుఁడు నావాఁడు, వీఁడు నీవాఁడు, ఈపశువు ఈచిలుక నాది, ఇది నీది వానిది" అను మొదలగువ్యవహారములు మన కనుభవములో నున్నవి. వీని కన్నిటికిని కారణము విశేషసృష్టి. సమానజాతి గలయనేకవస్తువుల నాశ్రయించియుండుధర్మము సామాన్య

మనియు, ప్ర త్యేకవస్తువు, లేక ప్ర త్యేకసంఖ్యము నా శ్ర యించి యుండుధర్మ ము విశేష మనియుం జెప్పఁబడును. ఒకని బంధువు దూరదేశమున మృతిచెందినను ఆనిమయము తనకుఁ దెలియకుండునంతకాలము దుఃఖము కలుగదు. వా స్తవస్థితిలో మృతిఁజెందకుండి నను శ త్రు వులు మొదలగువారు "నీబంధువు మృతిఁజెందెను" అని చెప్పిరేని దుఃఖము కలుగును. ఈయనుభవమువలన సామాన్యసృష్టి కెట్టిమార్పులు కలిగినను విశేషసృష్టికి మార్పు కలుగకుండుటయు, సామాన్యసృష్టికి మార్పులేకున్నను విశేషసృష్టికి మార్పు కలుగుటయు ననుభవసిద్ధము లై యున్నవి. ఈ భేదమువలన సామాన్యవిశేషసృష్టులు పరస్పర భిన్నములయి యుండును. సామాన్యసృష్టి ఈశ్వరకృతమై సమష్టిరూపమై ప్ర పంచము కంతయు సంబంధించియుండును. విశేషసృష్టి జీవకృతమై వ్యష్టిరూపమై మనసు నా శ్ర యించి యుండును.

సాక్షీత్వమననము

ఆ. పంచవిషయములను బంచేంద్రియములచే
గాంచుతెలివి నేను గపివరేణ్య
పంచకోశములను బంచభూతంబుల
నెంచి చూచునట్టి యెఱుక నేను. 107

టీ. కపివరేణ్య=వానరశ్రేష్ఠుఁడ వైనయాంజనేయా! పంచవిషయములక్ =శబ్దము, మొదలగు నైదువిషయములను, పంచేంద్రియములచేక్ = శ్రోత్రము మొదలగు నైదు యింద్రియములమూలమున, గాంచుతెలివి=చూచునట్టి జ్ఞానమును, నేను, (శ్రీరాముఁడు, లేక పరబ్రహ్మము,) పంచకోశములక్ = అన్నమయము మొదలగు నైదుకోశములను, పంచభూతంబులక్ = ఆకాశము మొదలగు నైదుభూతములను, ఎంచి = విభాగించి చూచునట్టి=తెలిసికొనునట్టి, ఎఱుక = జ్ఞానమును, నేను.

తా. ఓవానరశ్రేష్ఠా ! శబ్దాదివిషయముల శ్రోత్రాదీంద్రియములు గ్రహించు చున్న వనుట యనుభవములో నున్నది. వా స్తవస్థితిలో నీ శ్రోత్రాదు లచేతనములు కావున నేనే (బ్రహ్మమే) వానిమూలముగా విషయముల గ్రహించుచున్నాను. మఱియుం బంచకోశములను పంచభూతములను బ్ర త్యేకముగా విభజించి "ఇది యన్నమయకోశము; ఇది యానందమయకోశము; ఇది యాకాశము" అని తెలిసికొనునట్టివాఁడను నేనే. లయవిభాతి.—

తెలిసె నిది నాకిపుడు తెలియ దది లెస్సగను
దెలియ వివరింపుదును దెలిసెద నటంచుఁ

బలికితిని బలుక నీఁకఁ బలికెద నటంచు మదిఁ
దలఁపను దలంచితిని దలఁచెద నటంచుఁ
వెలుపలను లోపలను దెలియఁ బడువృత్తులను
దెలియుచు వెలుంగులను వెలుఁగు లగుచుండఁ
గలయ వెలిఁగించుతొలివెలుఁగు సుమి నేను ననుఁ
దెలియుము వివేకదళగలమనముచేతన. 108

టీ. తెలిసెనిదినాకిపుడు=ఈవిషయము నా కిప్పుడు తెలిసెను, అది=ఆవిషయము, లెస్సగఁ=బాగుగా, తెలియదు. తెలియఁ=తెలియునట్లుగా, వివరింపుదుఁ=విపరించి చెప్పెదను. తెలిసెదనటంచుఁ=తెలిసికొందును అనుచు, పలికితిఁ=చెప్పితిని, ఇఁకఁ=ఇఁకమీఁద, పలుకఁ=చెప్పను, పలికెదనటంచుఁ=చెప్పెదను అనుచును, మదిఁదలఁపఁ=మనసునం దీవిషయము నాలోచింపలేదు, తలంచితిఁ=ఆలోచించితిని, తలంచెదఁ=ఇఁకమీఁద నాలోచించెదను, అటంచుఁ=అనుచును, వెలుపలఁ=మనసునందును (బహిర్ముఖముగాను పుట్టునట్టి,) తెలియఁబడువృత్తులఁ=జ్ఞానగోచరము లగుచిత్తవృత్తులను (మనస్సునం దేసంకల్పము జనించినను "మనకీసంకల్పము కలిగెను" అని మనకుఁ దెలియు చుండుట ప్రత్యక్షము,) తెలియుచుఁ=తెలిసికొనుచు, వెలుఁగులఁ=సూర్యచంద్రాదులను (లేక జ్ఞానము లనఁబడు చిత్తవృత్తులను,) వెలుఁగులగుచుండఁ=ప్రకాశరూపము లగునట్లుగా, కలయఁ=సంపూర్ణముగా, వెలిఁగించు తొలివెలుంగు=ప్రకాశింపఁజేయునట్టి యనాదిప్రకాశము, నేను సుమీ=నేనే సుమీ, నన్నుఁ=నన్ను, వివేకదళగలమనము చేఁ=వివేచనాశక్తిగలమనస్సుతో, తెలిసికొనుము.

తా. "ఇది నా కిపుడు తెలిసెను. ఇది నాకు చక్కఁగా తెలియదు. దీనిని నీకు స్పష్టముగాఁ దెలియఁజేసెదను. నేను దీనిని తెలిసికొనియెదను" అనియును, "దీనిని నేను చెప్పితిని. మఱియొకమాఱు చెప్పను. ఇఁకమీఁదఁ జెప్పెదను. నే నిట్లగు నని తలంపలేదు. తలంచితిని. ఇఁకపైఁ దలఁచెదను" అనియుఁ, వెలుపల నున్నవిషయములను గూర్చియు లోపలనున్న విషయములనుగూర్చియుఁ చిత్తవృత్తు లనేకవిధములుగానుదయించుచుఁ దనకు గోచరములగుచు నున్నవి. ఇది యనుభవసిద్ధమే కదా. మనసునఁ బుట్టుసంకల్పములన్నియు మనకుఁ దెలియుచునే యున్నవనుట నిర్వివాదాంశము. అట్లాసంకల్పము లెవ్వానికిఁ దెలియు చున్నవో వాఁడనే నేను. ఆచిత్తవృత్తులనే మనము జ్ఞానము లని పిలుచుచున్నా మనియుఁ, నవియే ప్రకాశము లనఁబడు ననియుఁ నిదివఱకే స్పష్టమైయున్నది. జడములగునాచిత్తవృత్తుల కిట్టిస్థితి (అనఁగా జ్ఞానాదిపదములచే వ్యవహరింపబడఁదగినస్థితి) కలుగుట నా వలనఁ, నాప్రకాశమే ఆచిత్తవృత్తులయందుఁ బ్రతిఫలించి వాని కట్టిసామర్థ్యము గలి

గించుచున్నది. సర్వమును బ్రకాశింపఁజేయు నాదిప్రకాశము నేనే యని జ్ఞానదృష్టి వేఁ
జలిసికొనుము.

మ. నతదేవా! వెలిలో పదార్థముల నానాఛిద్రభాండోదర
స్థితదీపం బెఱిఁగించుచందమున హృద్ధీప్రాణసర్వేంద్రియా
న్వితదేహస్థుఁడ నైననే ననిశమున్ నిర్హేతుకాజ్ఞానక
ల్పితబాహ్యాంతరనామరూపతతులన్ లీలన్వెలిం గింపుదున్. 109

టీ. నతదేవా = దేవతలకుఁ గూడ నమస్కారయోగ్యుఁడ వగునాంజనేయా! నానా...పంబు-నానా=అనేకములైన, ఛిద్ర=రంధ్రములు గల, భాండ=కుండయొక్క, ఉదర=గర్భమునందు, స్థిత = ఉన్న, దీపంబు = దీపము, వెలిలోపదార్థముల = వెలుపల లోపలనున్నపదార్థములను, ఎఱిఁగించుచందమునన్ = తెలియఁజేయువిధమున, హృద్ధీ...స్థుఁడన్ -హృత్ = మనస్సుతోను, ధీ = బుద్ధితోను, ప్రాణ = ప్రాణములతోను, సర్వేంద్రియ=జ్ఞానకర్మేంద్రియములతోను, అన్విత=కూడిన, దేహస్థుఁడన్ = శరీరమునం దున్న వాఁడును, ఐననేను=ఐనట్టినేను, అనిశమున్ =ఎల్లప్పుడును, నిర్హేతు...తులన్ -నిర్హేతుక = కారణములేవి, అజ్ఞాన=అజ్ఞానముచేత (ప్రస్తుత మనభవములో నున్నయజ్ఞానము వచ్చుటకుఁ గారణమే లే దనుట), కల్పిత=కల్పింపఁబడిన, (అనఁగాఁ ఉన్నట్లు తోపింపఁబడిన) బాహ్యాంతర=వెలుపలను లోపలనున్న, నామరూపతతులన్ =బహువిధము లగునామరూపములను ప్రపంచమును, లీలన్ = విలాసముతో, వెలిం గింపుదున్ = ప్రకాశింపఁజేయుచున్నాను.

తా. దేవతలచేఁ గూడ స్తోత్రముచేయఁబడుచున్న యాంజనేయా! అన్నివైపులను రంధ్రములు గల ఘటమునం దున్నదీపము వెలుపల లోపలనున్నసర్వపదార్థములను ప్రకాశింపఁజేయునట్లు నేను ప్రాణబుద్ధీంద్రియాదులతోఁ గూడినదేహమునం దుండి లోపల వెలుపల నున్నవిషయములను ప్రకాశింపఁజేయుచున్నాను.

ఉ. తమ్ము నెఱుంగ లేవు విహితమ్ముగ దేహము ప్రాణపంక్తి చి
త్తమ్ము దశేంద్రియమ్ము లుచితమ్ముగ నన్యముఁ గాన లేమి స
త్యమ్ముగు నోకపీంద్ర! సతతమ్మును వానిఁ దదీయకార్యజా
తమ్మును నేను గాంతు ననృతమ్ముగ నన్ను బుతమ్ముగాఁ దగన్. 110

టీ. ఓకపీంద్రా = ఓవానరశ్రేష్ఠా! దేహము=శరీరము, ప్రాణపంక్తి=పంచప్రాణములు, చిత్తమ్ము=మనస్సు, దశేంద్రియములు=జ్ఞానకర్మేంద్రియములును, విహితమ్ముగన్ = చక్కఁగా, తమ్ము=తమస్వరూపములను, ఎఱుంగలేవు = తెలిసికొనలేవు, (అట్లు వానిని అవియే తెలిసికొనలేనప్పుడు,) ఉచితమ్ముగన్ =చక్కఁగా, అన్యమున్ =తమకంటె వేఱగు పదార్థములను, కానలేమి = చూడలే వనుట, సత్యమ్ము=నిశ్చయము, అగున్ = అగును,

సతతమ్ము=ఎల్లప్పుడును, వానిక్ =ఆదేహాదిపదార్థములను, తదీయకార్యజాతమ్ముక్ =ఆదేహా దులు చేయునట్టి కార్యములను, నేను, అనృతముగక్ = అసత్యముగాను, (అనగా: ఈదేహాదు లన్నియు నసత్యములనియగు) తగక్ =ఒప్పునటుల, నన్నుక్ = పరబ్రహ్మమైన నన్ను, ఋతమ్ముగాక్ = సత్యస్వరూపునిగాను (అనగా: బ్రహ్మ సత్య మనియును), తాంతుక్ = తెలిసికొనుచుందును.

తా. ఓవానరశ్రేష్ఠా! మనస్సుప్రాణములు దేహము మొదలగునవి తమస్వస్వరూప మును తాము తెలిసికొనలేవు. ఇట్టివి ఇతరపదార్థములఁ దెలిసికొనలే వనుట నిర్వివాదాం శమేకదా! కావున నేనే సర్వమును గ్రహించుచున్నాను. ఈదేహాదులును వానికార్య ములు నసత్యము లనియుఁ నేను సత్త్వస్వరూపుఁడ ననియు స్వయముగా నెఱుంగ చున్నాను. నేను స్వప్రకాశుఁడను.

శా. ధీచేతోవిషయాత్మకంబు లగు జ్ఞాతృజ్ఞానవిజ్ఞేయముల్
సూచించుం దగఁ దల్లయోదయములక్ సుప్తిప్రబోధంబు లే
నాచిత్రంబుల వానిఁ జేయునిజమాయక్ సాక్షినై చూచుచుక్
రోచిష్ణుత్వముచే వసింతు సదసద్రూపాతిరిక్తంబుగాన్. 111

టీ. జ్ఞాతృజ్ఞానవిజ్ఞేయములు-జ్ఞాతృ = తెలిసికొనువాఁడు, జ్ఞాన = తెలివి, విజ్ఞే యములు = తెలియఁబడునవి, ఈమూఁడును, ధీచేతో...బులు- ధీ = బుద్ధి, చేతః = మనస్సు, విషయ = శబ్దాదులే, ఆత్మకంబులు = స్వరూపముగాఁ గలవి, అగుక్ = ఐ యున్నవి, తగక్ = ఒప్పునట్లుగా, తల్లయోదయములక్ - తత్ = ఆజ్ఞాతృజ్ఞానజ్ఞే యములయొక్క, లయ = నాశమును, ఉదయములక్ = పుట్టుకలను, సుప్తిప్రబో ధంబులు = సుషుప్తి జాగ్రదవస్థలు, సూచించుక్ = తెలియఁజేయుంచున్నవి (జ్ఞాతృ జ్ఞానజ్ఞేయంబులు సుషుప్త్యవస్థయందు లేవనుటయుం జాగ్రదవస్థయందు మాత్రమే కల వనుటయుం ప్రత్యక్షసిద్ధ మయియున్నది. కావున నవి యనిత్యములు) ఏను = నేను, ఆచిత్రంబులక్ = ఆయాశ్చర్యములను, వానిక్ =ఆజ్ఞాత్రాదులను, చేయునిజమాయక్ - చేయు = చేయునట్టి (అనఁగా: కల్పించునట్టి) నిజ=స్వకీయమైన, మాయక్ = మాయా శక్తిని, సాక్షినై=ద్రష్టనై, చూచుచుక్, రోచిష్ణుత్వముచేక్ = ప్రకాశస్వరూపముతో, సద...బుగాక్ -సత్ = ఉన్నవి యనియుం, అసత్ = లేని వనియుంఁ జెప్పఁబడుచున్న, రూప = రూపములు గలపదార్థములకంటె, అతిరిక్తంబుగాక్ = వేఱుగా, వసింతుక్ = ఉందును.

తా. లోకమున తెలిసికొనువాఁడు, తెలివి, తెలిసికొనఁబడునది అనునవి యనుభవ మునలో నున్నవి కదా. అవి క్రమముగా బుద్ధియుం చిత్తంబును శబ్దాదులు నైయున్నవి.

మఱియు నివి సుషుప్త్యవస్థయందు లయమునొందుచు జాగ్రదవస్థయందు మరల నుప్ప
త్తియగుచు నున్నవి. వీని నన్నిటిని మాయ కల్పించుచున్నది. నేను స్వప్రకాశుండనై
వీనినెల్ల ను (అనఁగా. మాయను జాగ్రత్సుషుప్తులను జ్ఞాతృజ్ఞానజ్ఞేయములను ప్రకాశింప
జేయుఁచు సాక్షినై యున్నాను.

క. మత్సాన్నిధ్యముపలన న, చిత్సాహంకారపవనచిత్తేంద్రియముల్
వత్సా! చలియించు సు రం,గత్సదయస్కాంతసూచికలచందమునన్.

టీ. వత్సా=ఓబాలుఁడా! మత్సా...వలన=మత్=నాయొక్క, సాన్నిధ్యంబు వలన=సన్నిధానమువలన, (అనఁగా: నేను సమీపమున నుండుటవలన) అచిత్సా...ముల్=అచిత్=జ్ఞానము (లేక మాయ), సాహంకార=ఆహంకారముతోఁగూడిన, పవన=పంచప్రాణములు, చిత్త=మనస్సు, ఇంద్రియముల్=జ్ఞానకర్మేంద్రియములు, సురం...మునన్=సురంగత్=ఒప్పుచున్నట్టియు, సత్=శ్రేష్ఠమైనట్టియు, అయస్కాంత=అయస్కాంతముతో సంబంధపడియున్న, సూచికలచందమునన్=సూదులవలెనే, చలియించున్=కదలును. (అనఁగాఁ దమతమకార్యములయందు ప్రవర్తించుచుండును.)

తా. ఓపుత్రా! నాసన్నిధానమువలననే (అనఁగా: నేను స్వయముగా నేకార్య
మును జేయనివాఁడ నైనను నాసమీపమునం దుండుటవలనమాత్రమే) అయస్కాంత
సన్నిధానమునఁ జలించుసూదులయట్లు చిదాభాసునితోఁగూడినయహంకారప్రాణచిత్త
జ్ఞానకర్మేంద్రియములు వానివానికార్యములందుఁ బ్రవర్తించుచున్నవి; కాని స్వయముగా
కాదు. నాప్రకాశము లేక యివి యేమియుఁ జేయనేరవు.

క. తప్తాయఃపిండాంత, ర్వ్యాప్తానలమండలంబుపడువున మాయా
గుప్తబ్రహ్మాండసము,ద్దీప్తచిదాత్మకుఁడ నేను ధీరవరేణ్యా! 113

టీ. ధీరవరేణ్యా-ధీర=పండితులలో, వరేణ్యా=శ్రేష్ఠుఁడా! తప్తా...న్తునన్=తప్త
=కాలిన, అయఃపిండ=ఇనుపముద్దయొక్క, ఆంతరి = లోపల, వ్యాప్త=వ్యాపించి
యున్న, అనలమండలంబువడువునన్=అగ్నివలె, నేను, మాయా...కుడన్=మాయా=
మాయచే, గుప్త=రక్షింపఁబడిన, బ్రహ్మాండ=ప్రపంచమునందు, సముద్దీప్త=ప్రకాశించు
చున్న, చిదాత్మకుఁడన్=జ్ఞానస్వరూపకుఁడను.

తా. జ్ఞానవంతులలో శ్రేష్ఠుండ వగునోయాంజనేయా! ఈరరూపమగు నీ ప్రప
ంచమునకు జ్ఞాన మున్నట్లు తోఁచుచున్నది. ప్రపంచమే జ్ఞానరూపమనియుఁ దోఁచు
చున్నది. కాలినయినుమునుగూర్చి దానియం దున్నయగ్నినిఁ దెలిసికొనలేనికారణమా
వలన "ఇనుము కాలుచున్నది" అను మొదలగువ్యవహారములు కలిగినట్లు, జ్ఞానరూపుఁడ
నగు నేను సర్వవ్యాపకుఁడనై యుంన్నా నని తెలిసికొనలేనికారణమా "ప్రపంచము జ్ఞాన

రూపమైనది" అనుస్యవహారము కలుగుచున్నది. కావున లోకమున ననుభవములో నున్న జ్ఞానము నాస్వరూపమే కాని వేఱొక్కటి కాదు.

సీ. ధరణీజలానలమరుదంబరాంతరా
విష్టాఖిలాధారద్రష్ట నేను
ఆదిత్యచంద్రగ్రహర్క్ష తారాతటి
త్సంవ్యాప్తదివ్యతేజంబు నేను
అమరమానవతిర్యగాది చేతనధీప్ర
కాశమానజ్ఞానఘనుఁడ నేను
బ్రహ్మాదిదేవతా ప్రార్థనీయానంత
కల్యాణగుణకవిగ్రహుఁడ నేను

తే. కార్యరూపంబు లైనజగంబులకును
స్ఫురదుపాదానకారణంబును నిమిత్త
కారణము నైన నిర్మలాకారసత్త్వ
పరమమాయాసమన్వితేశ్వరుఁడ నేను. 114

టీ. నేను, ధర...ద్రష్ట-ధరణీ=భూమియొక్కయు, జల = నీటియొక్కయు, అనల = అగ్నిహోత్రునియొక్కయు, మరుత్ = వాయువుయొక్కయు, అంబర = ఆకాశముయొక్కయు, అంతర = లోపల, ఆవిష్ట = ప్రవేశించినట్టియు, అఖిలాధార ద్రష్ట=సకలమునకాధారభూతుఁడ నైనట్టియు సాక్షిని నేను, ఆది...జంబు-ఆదిత్యచం ద్ర=సూర్యచంద్రులయందును, గ్రహ = అంగారకాదిసర్వగ్రహములయందును, ఋక్ష =నక్షత్రములయందును, తారా = అశ్వినాద్యు లగునిరువదియేడు తారలయందును, తటిత్ = మెఱుపులయందును, సంవ్యాప్త = వ్యాపించియున్న, దివ్య = అద్భుతమైన, తేజంబుఁ = కాంతిని, నేను, అమర...డఁ-అమర = దేవతలు, మానవ = మనుష్యులు, తిర్యక్ =పశుపక్ష్యాదులు, ఆది=మొదలైన, చేతన=ప్రాణులయొక్క, (లేక, జ్ఞానము గలవారియొక్క) ధీ = బుద్ధియందు, ప్రకాశమాన = ప్రకాశించుచున్న, జ్ఞానఘనుఁ డఁ =జ్ఞానమయుఁడను నట్లుచెప్పుటచేత, (పరబ్రహ్మము ప్రపంచమునందంతటఁ దనజ్ఞాన రూపముతో వ్యాపించియేయున్నాఁ డనియుఁ జేతనములయందుమాత్రము మనసు మొద లగునవి యుండుటచేఁ బ్రకాశించుచున్న దనియుం నచేతనములయం దవి లేకపోవుటచేఁ బ్రకాశింపఁ డనియుం భావము.) నేను, బ్రహ్మ...హుఁడఁ-బ్రహ్మాది = బ్రహ్మమొదలగు, దేవతా=దేవతలచేత, ప్రార్థనీయ=కొనియాడఁదగినట్టియు, అనంత=అమితము లైనట్టియు, కల్యాణగుణక = మంగళకరము లైనట్టియు గుణములుకల, విగ్రహుఁడఁ = శరీరము

కలవాఁడను, నేను, కార్య...లకున్ -కార్యరూపంబులైన = కార్యములైన, (అనఁగాఁ మాయ వలనఁ బుట్టి తోఁచుచున్న,) జగంబులకున్ = ప్రపంచములకు, స్ఫుర...బును-స్ఫురత్ = ప్రకాశించుచున్న, ఉపాదానకారణంబునుఁబట్టి కుండ యైనట్లు కార్యరూప ముతోఁ బరిణమించునట్టి కారణము, నిమిత్తకారణంబునన్ = కుమ్మరివాఁడు కుండకుఁ గారణ మైనట్లు కార్యమునకుఁ గర్త యగునట్టికారణము, ఐన=ఐనట్టి, నిర్మ...రుఁడన్ - నిర్మలాకారసత్త్వ = రజస్తమోగుణములతోఁ సంబంధము లేక నిర్మలమైయున్న సత్వ గుణమే, పరమ=ప్రధానముగాఁ గలిగిన, మాయాసమన్విత = మూలప్రకృతితోఁగూడిన, ఈశ్వరుఁడన్ = ఈశ్వరుఁడను.

తా. అది యెట్టనిన; నేను పంచభూతములకు నాధారభూతుఁడనై వానివలనఁ గలుగు సర్వప్రపంచమును జూచుచున్నాఁడను. సూర్యుఁడు చంద్రుఁడు అంగారకాది గ్రహములు అశ్విన్యాదినక్షత్రములు ఇతరమగు సామాన్యనక్షత్రసమూహము మొదలగు జ్యోతులయందు నిలిచి సర్వసాక్షియై యున్నప్రకాశము నాయదియే. మఱియు దేవ మనుష్యపశుపక్ష్యాదిప్రాణులబుద్ధులను ప్రకాశింపఁజేయు (అనఁగా: వానిని స్వకార్య ములయందుఁ బ్రవర్తింపఁజేయుం) వాఁడను నేనే. నన్ను సమస్తకల్యాణగుణసమన్వితు నిఁగా భావించి బ్రహ్మాదిదేవత లుపాసన చేయుచున్నారు. కార్యములు (అనఁగా సృజింపఁబడినవి) ఐన ఈప్రపంచమున కుపాదానకారణంబును నిమిత్తకారణంబునగుచు నమరసత్త్వప్రధానయగు మాయతోఁ గూడి "ఈశ్వరుఁడు" అని వ్యవహరింపఁబడు వాఁడను గూడ నేనే.

తే. వేదశాస్త్రాగమములచే వేదితవ్య
మైనవస్తువు నేను మహాత్మకులకు
జపతపోదానయజ్ఞసంచయముచేత
వరసమారాధనీయుఁడైవంబు నేను. 115

టీ. వేదశాస్త్రాగమములచేన్ -వేద = చతుర్వేదములచేతను, శాస్త్ర=షట్ శాస్త్ర ములచేతను, ఆగమములచేన్ = పాంచరాత్రము మొదలగు నిరువదియెనిమిదియాగమముల చేతను (లేక, శైవవైష్ణవాద్యాగమములచేతను), వేదితవ్యమైన=తెలియఁదగిన, వస్తువు నేను=తాత్పర్యము నేను (అనఁగా వేదాదులన్నియు నన్నుగూర్చియే చెప్పుచున్న వనుట), మహాత్మకులకున్ = మహానుభావులకు, జప...చేతన్ - జప = మంత్రానుష్ఠానముల యొక్కయు, తప=కృచ్ఛ్రచాంద్రాయణాదివ్రతములయొక్కయు, దాన = దానముల యొక్కయు, యజ్ఞ=యజ్ఞములయొక్కయుఁ, సంచయముచేతన్ =సమూహములచేత, వర...వంబున్ -వర=శ్రేష్ఠముగా, సమారాధనీయ=పూజింపఁదగిన, దైవంబున్ =దేవతను, నేను.

తా. వేదములును శాస్త్రములును ఆగమములును నన్నుగూర్చియే చెప్పుచున్నవి. బుద్ధిమంతులగువారు ఆవేదాదులభేదములను బాటింపక బాగుగా విమర్శించి వాని పరిపూర్ణాభిప్రాయము నట్లే గ్రహించుచున్నారు. తపంబులు దానంబులు యజ్ఞంబులు జపంబులు మొదలగునవి యేయేదేవతలనుగూర్చి యాచరింపఁబడినను నన్నుగూర్చి యాచరింపఁబడనవే యగును. మాయా సహితుఁడనగు నన్నే బహురూపములతో ననేకులుపాసన చేయించుచున్నారని ఇదివఱకే చెప్పియున్నాను కదా.

భగవద్గీత

"యేఽప్యన్యదేవతా భక్తా యజంతే శ్రద్ధయాఽన్వితాః,
తేఽపి మామేవ కౌంతేయ యజంత్యవిధిపూర్వకమ్".

(భగ ౯-అ. ౨౩-శ్లో.)

తా. "ఓ యర్జునా! ఇతరదేవతలయందు భక్తి గలిగి అనఁగాఁ సర్వదేవమయుఁడ పరబ్రహ్మపురుఁడ నాత్మాభిన్నుఁడనగునన్నుఁదలిసికొనలేక రుద్రవిష్ణ్వాదిదేవతలు నాకంటె వేఱని తలంచుచు వారియందు భక్తిగలిగి యెవ్వరు సేవించుచున్నారో వారు నన్ను సేవించువారే అయినను "నన్ను (కృష్ణుని బ్రహ్మమును) సేవించుచున్నాము" అని మాత్రము వారు తెలిసికొనలేరు. "నాస్వరూపమును నెఱింగి యుపాసించువారలకును వీరలకు నింతకంటే భేదమేమియుం లేదు" అని గీతాచార్యుఁడగు శ్రీకృష్ణుఁ డానతిచ్చి యున్నాఁడు.

తే. అనఘ! సాకారుఁడను గాను వినుసమష్టి.
ఘనతనుద్వయతాదాత్మ్యమునకుఁ జొరమి
సరినిరాకారుఁడనుగాను సాక్షి నగుచుఁ
గారణశరీర మే ననుకలఁక లేమి. 116

టీ. అనఘ=పాపరహితుఁడవగు నాంజనేయ! వినుము. సాక్షినగుచున్ = సకలమునకు ద్రష్టనై, సమష్టి...నకున్-సమష్టి = సముదాయరూపంబులైన, ఘనతనుద్వయ = స్థూలసూక్ష్మదేహములయొక్క, తాదాత్మ్యమునకున్ =అభేదమునకు (అనఁగాఁ నాశరీరములు నేను కాకపోవుటవలన), సాకారుఁడనుగాను = రూపముతోఁగూడినవాఁడను కాను. అభివ్యక్తములు కాక నామరూపములు సృష్టికిఁ బూర్వము పరబ్రహ్మమునందు నిలిచియుండెను. "అవి సూక్ష్మసృష్టియందే మొట్టమొదట నభివ్యక్తము లయ్యెను; కావున సూక్ష్మశరీరము గాని దానికిఁ బిదప జనించినస్థూలశరీరము కాని యేపురుషునకుండునో వాఁడే సాకారుఁడగును" అని తెలిసికొనవలయును. సరి=ఈస్థూలసూక్ష్మశరీరములతోసమానమగు కారణశరీరము, ఏననుకలఁక లేమిన్ =నేను భ్రమ లేకపోవుటచేత,

నిరాకారుఁడనుగాను = రూపము లేనివాఁడనుకాను, (కారణశరీర మనఁగాఁ మాయయే. అదియే నామరూపముల నభివ్యక్తములఁజేసినది. ఇట్లు చేసినను స్వయముగా నామరూపము లుండవలసిన పనియేమియుఁలేదు గావున, బ్రహ్మము మాయయే యైనచో నాయనసాకారుఁడు కానేరఁడుఁ. ప్రకృతము బ్రహ్మమాయ కాఁడుఁ నామరూపములును ఆయనయంచే అడఁగియుండినది కావున నాబ్రహ్మము నిరాకారుఁడు కూడఁ గానేరఁడని తెలిసికొన వలయును).

తా. ఓ పాపరహితుఁడ! నాకు రూపము కనవసికాని లేదనికాని చెప్పుటకు వీలు లేదు. ఏల యనిన: నేత్రములకు గోచరము లగుచున్నపదార్థములను గూర్చియే "వీనికి రూపము కలదు. వీనికి రూపము లేదు" అనువ్యవహారము కలుగుచున్నది. బ్రహ్మము నేత్రములకు గోచరము కాఁడు; కావున నిట్టివ్యవహారములు కలుగుటకే వీలులేదు. అది యట్లుండ నామరూపములు సృష్టికి పూర్వము ప్రకాశింపక బ్రహ్మమునందే లీనములై యుండెను. అవి ప్రకాశించుట కారంభము సూక్ష్మసృష్టియే కావున సూక్ష్మస్థూలశరీరము లెవ్వనికుండునో వాఁడే సాకారుఁడగును. ఈబ్రహ్మము సూక్ష్మస్థూలశరీరములకు సాక్షియే కావున నాశరీరములకంటే వేఱుకాని ఆశరీరములతో సంబంధము కలవాఁడు కానేరఁడు. కావున బ్రహ్మమునకు రూపము లేదు. మఱియు నామరూపములు ప్రకాశింపనిసమయ మున సర్వము నిరాకారమైయే యుండెనని యిదివఱకే చెప్పియున్నాను. కారణములు కార్యమునకంటేఁ బూర్వమున నుండి తీరవలసియుండుటచేతను, ఈ నామరూపములు ప్రకాశించుటకు మాయయే కారణ మగుటచేతను నామరూపములు ప్రకాశింపనిసమయ మున మాయకలదు. ఈకారణమువలన నిది నిరాకారము పరబ్రహ్మము, ఆమాయకుఁగూడ సాక్షీయగుటచే దానితో సంబంధపడువాఁడు కానేరఁడు (అనఁగాఁ బ్రహ్మము మాయ కానేరఁడు) ద్రష్టయగువాఁడు దృశ్యమగునా! కావున నాకు (బ్రహ్మమునకు) నిరాకార త్వంబును లేదు. మాయ ప్రపంచరూపముతోఁ బరిణమించును. కావున దానికి నామరూప ప్రకాశానంతరమున సూక్ష్మస్థూలాకారములు కలుగును. ఈకారణములవలన దానిఁగూర్చి సృష్ట్యనంతరమున సాకారత్వవ్యవహారంబును. సృష్టికిఁ బూర్వమున నిరాకారత్వవ్యవహా రంబును గలుగుచున్నది. నేను (బ్రహ్మము) ఎప్పటికిని సాక్షినే (అనఁగాఁ సాకారత్వవ్యవ హారమునకును నిరాకారత్వవ్యవహారమునకుఁ గూడ సాక్షినే) కావున ననున్ఁగూర్చి ఈ వ్యవహారములలోఁ నేనియుఁ బ్రవర్తింపనేరదు.

తే. అఖిలభూతములందు నే నఖిలభూత
ములును నాయందుఁ గలుగంగఁ బొరయ నెందు
వాని నివియు న న్నంటవు వానరేంద్ర!
సమత నొప్పారుగగనంబుచందమునను. 117

టీ. వానరేంద్ర=వానరశ్రేష్ఠా! సమతక్=సర్వసామాన్యముగా (లేక, అంతటను) ఒప్పా...మునను-ఒప్పారు=ప్రకాశించుచున్న, గగనంబుచందమునను = ఆకాశమువలె, అఖిలభూతములందుక్ = సమస్తవస్తువులయందు, ఏను = నేనును, అఖిలభూతములును = సమస్తపదార్థములును, నాయందుక్ =నాలోపలను, కలుగంగక్ =ఉండగా, ఎందుక్ = ఎప్పటికిని, వానిక్ =ఆపదార్థములను, పొరయక్ = పొందను (అనగా: వానితో నేను సంబంధపడను), అవియుక్ =ఆపదార్థములును, నన్నంటవు=నాతో సంబంధపడవు.

తా. ఓవానరశ్రేష్ఠా! నుతీయొకవిశేషము. నేను సర్వభూతములయందు నున్నాను. నాపై నారోపింపఁబడిన పగటిచే సర్వభూతంబులును నాయందున్నవి. అయినను ఆకాశము సర్వపదార్థములయందు నుండియు వాని నంటనియట్లు నే నాభూతముల నంటను. సర్వపదార్థములును దమయందున్న యాకాశము నంటనట్లు (అనఁగా: నాయాకాశము నకు నేవికారమును గలిగింపలేనట్లు,) ఆభూతములు న న్నంటవు.

అవ. ఇది మిగులఁ జిత్రముగ నున్నది. నీకును (రాములకును బ్రహ్మమునకును) సర్వభూతములకును సంబంధము కలిగియు లే దనుట యెట్లు సంభవించును? అనిన సదృష్టాంతముగా సమాధానమును జెప్పుచున్నాఁడు:—

క. మృగతృష్ణికల నెఱింగినఁ
దగ జలము లభావ మగువిధమునఁ దెలివిచే ,
సగుణుఁ డగుననున్నఁ దెలిసిన
జగములు నాయందు లేవు సత్యం బనఘా. 113

టీ. అనఘా=పాపరహితుఁడా ! తగక్ =ఒప్పునట్లుగా, మృగతృష్ణికలక్ = ఎండ మావ్రలను, ఎఱింగినక్ = తెలిసికొనిన, జలములు=అందు భ్రాంతివలనఁ దోఁచునీరు, అభావ మగువిధమునక్ = లేకపోవునట్లు, తెలివిచేక్ = జ్ఞానముచేత, అగుణుఁడగుననున్నక్ = గుణశూన్యుండ నైననన్ను, తెలిసినక్ = తెలిసికొనినయెడల, జగములు=ప్రపంచములు (నామరూపములు), నాయందుక్, లేవు, సత్యంబు = నిశ్చయము.

తా. ఓదోషరహితుఁడ! పైనఁ జెప్పినవిషయమునం దేమియు సంశయములేదు. ఎండమావులయందు జలభ్రాంతి కలిగినపురుషునకు "ఇవి యెండమావులు కాని జలము కాదు" అనుజ్ఞానము కలుగునేని యచ్చట జలములే త్రికాలములయందు లేని వైనట్లు, అవిద్యావశమున నన్నుఁ బ్రపంచరూపునిఁగాఁ దలంచువానికి "ఇది ప్రపంచము కాదు. పరబ్రహ్మమే; మనయజ్ఞానమువలన నట్లు కానవచ్చుచున్నది" అను యథార్థజ్ఞానము కలుగునేని భ్రాంతిసిద్ధమగు నీప్రపంచము త్రికాలములయందును లేనిదే యగును. కావున వాస్తవస్థితిలో నాయందు భూతములును లేవు. నేను భూతములయందును లేను. "ఆకాశంబె (బ్రహ్మమునకంటె) భూతములు వేఱుగా నున్నవి" అను లోకవ్యవహారము

నాశ్రయించి "బ్రహ్మమునకు భూతములతో సంబంధము లేదు" అని తెలియఁజేయఁటకై యీశాశదృష్టాంతముచేఁ బైవిషయమును (114-ఏ పద్యంబునందు చెప్పఁబడిన విషయమును) నిరూపించితిని కాని యథార్థస్థితిలో నాకంటే నిజర మగుపడుచుండే లేదు. ఇది యథార్థము.

అన. అట్లైన ప్రపంచమున కాధారము ఏ పగుసువో కావో నిశ్చయము మెట్లు? ప్రపంచము నిన్ను (బ్రహ్మమును) ఆశ్రయించి యున్నదనుటకు సిద్ధమేమి? అనినఁ జెప్పుచున్నాఁడుఁ—

చ. అనృత మచేతనం బసుఖ మైనజగంబు బుతంబు: జేతనం
బును సుఖ మై విమూఢులకు భోగముగాఁ గనుపట్టు నెల్ల స
న్నెనయుటచేతఁ జు మ్మిది కపీంద్ర ఘృతాన్వితదుగ్ధపూరముల్
ఘనమధురంబు లై వెలయుకైవడి భక్తజనానురంజనా. 119

టీ. భక్తజనానురంజనా-భక్తజన = భక్తులను, అనురంజనా = సంతోషింపఁజేయు నట్టి, కపీంద్ర=వానరశ్రేష్ఠా! ఘృత...ముల్-ఘృత=నేతితో, అన్విత=కూడిన, దుగ్ధపూర ముల్ = పాలు, ఘనమధురంబులై = మిగుల మాధుర్యము కలవియై, వెలయుంకైవడిన్ = ఉన్నట్లు, ఇది=ఈకనఁబడుచున్న, అనృతము = అసత్యమైనట్టిదియుఁ, అచేతనంబు = జ్ఞాన శూన్యమైనట్టియు, అసుఖము = దుఃఖరూపమైనట్టియు, ఐనజగంబు=ఐనట్టి ప్రపంచము, విమూఢులకున్=అజ్ఞానులకు, బుతంబును = సత్యరూపమై, చేతనంబును = జ్ఞానవంతమై, సుఖమై=ఆనందరూపమైయున్నట్లు, భోగముగాన్ = అనుభవింపఁ బగినదై (ఆనందరూప ముతో కనఁబడినదే కాని యనుభవించుటకు శక్యము గాదు), కనుపట్టుటెల్లన్=కనఁబడు చుండుటయంతయుఁ, నన్నున్ = పరబ్రహ్మప్రౌఢ మైన (అనఁగా: సత్యజ్ఞానానంద స్వరూపుండ మైన నన్ను), ఎనయుటచేతన్ = ఆశ్రయించుటచేతనే సుమా.

తా. భక్తజనులయభీష్టమును సిద్ధిఁజొందించు నోయానంజనేయా! భ్రాంతివలనఁ బ్రపంచము నాకంటె వే ఱని చూచువారలు కూడఁ గొంచెము విచారించినచో "ఈప్రపంచము నన్నే (బ్రహ్మమునే) యాశ్రయించి యున్నది" యనియే గ్రహింతురు. దీనికి ననుమానప్రమాణ మాధారము. ఎట్లనిన: ఈప్రపంచము అసత్య మనియుం జ్ఞానశూన్య మనియు దుఃఖరూప మనియు ననుభవశాలుర కందఱికిను దెలియును. దీని యందలి ప్రతిపదార్థంబును బ్రత్యక్షముగా నశించుచుండుటయుం, మనకంటె నధికకాల ముండుపదార్థములకు వాయువు మొదలగువానికిఁ గూడ నవయవము లుండుటచే మనము చూచినపదార్థములవలెనే (అనఁగా: మనము చూడఁగా నశించినపదార్థముల వలెనే యక్షియుం వాయువు మొదలగునదియు) నశించు ననుట సిద్ధాంతమై యుండుఁ

టయం "ప్రపంచము అసత్యము" అని దృఢముగా నిరూపించుచున్నవి. అవయవములు గలపదార్థములకు వృద్ధిక్షయములును సంకోచవికాసములు నుండుటచే నాశముకూడ కలదనుట సిద్ధాంతము. నూతనావయవములు చేరుట వృద్ధి యనియు నున్నయవయవములు విడిచిపోవుట క్షయ మనియుఁ జెప్పఁబడును. అవయవములకు నిట్టిస్వభావ (చేరుట విడుచుట యనుస్వభావ) ముండుటచే నవి (అవయవములు) తా మాశ్రయించి యున్న పదార్థము నొకప్పుడు సంపూర్ణముగ వదలినను వదలవచ్చును. ఇదియే నాశ మని చెప్పఁబడును ధ్వంస మైనను బాధ యైనను అవయవ వినాశమే. ఈరెంటికిని కారణములు వేఱువేఱు అయినను స్వరూప మొక్కటి యగుటలో విరోధము లేదు కదా? "ఒక మనుష్యుఁడు మృతిఁజెందును. అప్పుడు వాని అవయవములు వానిని విడిచి పోలేవు. కావున నిది నాశముకాకూడదు కదా" యని యనియెదవేమో? వినుము. అవయవ వియోగము లేని చెవ్వనికి? శరీరమునకే కదా? ఆశరీరము దహన మగునంతవఱకు నళింప దనుటయుఁ, అప్పుడు దానియవయవము దానిని సంపూర్ణముగా విడిచిపోవు ననుటయు నిర్వివాదాంశమే. కావున మృతియు వినాశమే. అప్పుడు పంచప్రాణములును మనస్సును నేత్రాదిగోళకములయం దుండి పనిచేయు ఇంద్రియములును అను ముఖ్యావయవములు తొలఁగి పోయినవి, మిగిలిన యవయవము లుండినను లేకున్నను నొక్కటియే, కావున సర్వావయవములు నళింపకున్నను ముఖ్యావయవములు నళించుటవలన "మృతి నాశము" అని చెప్పఁబడుచున్నది. ఈ కారణమువలన ప్రపంచమంతయు నవయవములు కలదే కావున నసత్య మైనది.

దీనిని తెలిసికొనువాఁడు మఱియొక్కఁ డున్నట్లు స్పష్టముగాఁ దెలియవచ్చుచున్నది. కావున నిది పరునిచేఁ బ్రకాశింపఁజేయఁబడవలసినదియే (స్వయముగా జ్ఞానము లేనిదే,) కాని జ్ఞానరూపమైనదియఁ గా దనుట నిర్వివాదాంశము.

ఇది దుఃఖరూప మనుట యనుభవసిద్ధమే, సుఖముగాఁ గానవచ్చుప్రతివిషయము నంతమున దుఃఖమే యగుట నందఱకు ననుభవములోనే యున్నది.

ఈవిధముగా నీప్రపంచ మసత్యజడదుఃఖరూప మైనను సత్యజ్ఞానసుఖరూపముగా నవివేకులకుఁ దోఁచుచున్నది. వివేకుల యనుభవమున కైనను, అవివేకుల యనుభవమున కైనను కారణ మొకటి యఁండియే తీరవలయును. కారణము సత్యమా కాదా? యని కూడ మనము విచారింపనక్కఱలేదు. కార్యము సత్యమైనచోఁ గారణము సత్యమగును; అసత్యమైనచో నసత్యమగును. నేను (బ్రహ్మము) సత్యరూపుఁడనయ్యు నసత్యరూపమగు ప్రపంచమునకుఁ గారణభూతుండనై యున్నా ననుట పరిపూర్ణముగ వేఱొక విషయము. యథార్థస్థితిలోఁ ప్రపంచము త్రికాలములయందును లేదుకదా! కార్యము సద్రూపమైనచోఁ గారణమునుగూర్చి విచారింపవలయును; కాని మొదట నదియే లేనిదైనచో దానికిఁ

కారణమే యుండవలసిన పనిలేదు. కావున నేవిచారంబును జేయనక్కఱలేదు కదా! అది యట్లుండనిమ్ము. ప్రకృతమున నీప్రపంచము సత్యజ్ఞానానందరూపమాత్రమే దోచుటకు నేది యైన నొక కారణముండి తీరవలయును. ఈజగంబునకు సత్యజ్ఞానానంద రూపము విదుద్ధము; కావున నట్టిపదార్థమాత్రమే (సత్యజ్ఞానానంద రూపమైన పదార్థమాత్రమే) దీని కవశ్యము సంబంధ మెవ్విధముగా నైన నుండితీరవలయును. నాకంటె వేఱుగా సత్యజ్ఞానానందరూప మగుపదార్థము లేదని ఇదివఱకే యనేకయుక్తులతో నిరూపించియున్నాను. కావున నీప్రపంచ మేదియో యొకవిధముగా నాతోడనే (బ్రహ్మమాత్రమే) సంబంధపడియున్నది. ఈకారణమువలననే నాహమములగు మనికి-ప్రకాశము-ఆనందము ననునవి భ్రాంతివలన దీనికి స్వయముగానే యున్నట్లు తోచుచున్నవి. రుచి నేతికి సంబంధించినదే యైనను, ఆనెయ్యి పాలయందు దున్నప్పు డారుచి పాలకే స్వయముగా నున్నట్లు భ్రాంతివలనఁ దోచును. పచ్చిపాలనుండి వెన్ననుఁ దీసిన నాపాలు రుచిలేక యుండుటయే ఇందుకుఁ బ్రబలదృష్టాంతము. ఇట్లే ప్రపంచమునుండి నన్ను విభాగింపలేని యజ్ఞానులకు నారూపములైన సత్యజ్ఞానానందములే ప్రపంచమునకు స్వరూపములని తోచును. నన్నుఁ బ్రత్యేకముగా విభాగింప గల మహాత్ముల కట్లుతోఁపదు. ఈప్రబలానుమానమువలన "ప్రపంచస్థసత్యజ్ఞానాదిక మన్యదీయం స్వకీయత్వే నవనీత రహితఘృతాదా వివ అనుభవవిరోధాత్" ప్రపంచమునందుండు సత్యత్వాదులు అన్య పదార్థమునకు సంబంధించినవే స్వయముగా కలవియే యనిన, వెన్న లేని పాలయందు మాధుర్యము లేనట్లు బ్రహ్మమును దేనినుండి విభాగించిన మహాత్ముల కట్టియనుభవము (ప్రపంచము సత్యాది రూపమే యను ననుభవము) లేదు. కావున ననుభవవిరోధము వచ్చును. "అన్యదీయ సత్యత్వాది మదన్వత్వ్యబంధి నవనీతయుక్తక్షీరవత్" మఱియొక పదార్థమునం దున్న సత్యత్వాదులు దేనికిఁ గలవో అది మొదటిపదార్థము సత్యత్వాదులు గలపదార్థము నాశ్రయించియే యుండును. వెన్న నాశ్రయించిన పాలీవిషయమున దృష్టాంతము. "తస్మాత్ జగత్ బ్రహ్మణ స్సంబధ్యతే" కావున ప్రపంచము పరబ్రహ్మముతో సంబంధించియేయున్నది; అను ననుమానముచే వైవిక్షము దృఢముఁ జేయుచున్నారు. కావున భ్రాంతులకు ఈప్రపంచమునందు నే నున్నట్లును, ఈప్రపంచము నాయం దున్నట్లు దోచుటలో సంశయము లేదు. ఇట్టి కల్పితసంబంధ ముండుటయే యిట్లు తోచుటకుఁ గారణమని తెలిసికొనవలయును.

అవ. ఇట్లజ్ఞానుల యనుభవమునకుఁ గల్పితకారణము గలదని చెప్పి జ్ఞానుల యనుభవమునుగూర్చి చెప్పుచున్నాఁడు:—

క. జ్ఞానుల కఖండసత్య, జ్ఞానానందస్వరూపసాక్షి నగుచు వి
జ్ఞానముచేఁ దెలియుంబడి, నే నై సాక్షాత్కరింతు నిక్కం బనఘా,

టీ. ఓ అనఘా=పాపరహితుఁడా! జ్ఞానులకున్=పరోక్షబ్రహ్మజ్ఞానము గలవారికి, అఖం...గుచున్-అఖండ=అపరిచ్ఛిన్నఁ డైనట్టియు, సత్య=సత్యస్వరూఁపుడైనట్టియు, జ్ఞాన=జ్ఞానరూపుఁ డైనట్టియు, సాక్షినగుచున్=ద్రష్టనై, విజ్ఞానముచేతన్=వారు సంపాదించిన యనుభవజ్ఞానముచే, తెలియంబడి = తెలిసికొనఁబడి, (అనఁగాఁ జ్ఞాతము జ్ఞానము జ్ఞేయము అను త్రిపుటితో స్వస్వరూపముకంటె భిన్నుండను గాఁ గనఁబడి తర్వాత స్వస్వరూపమునకంటె వేఱు కాక జ్ఞానియే నేనై, సాక్షాత్కరింతున్=ప్రత్యక్ష మయ్యెదను, నిక్కంబు=సత్యము.

తా. ఓ దోషరహితుఁడా! భ్రాంతుల యనుభవముకుఁ గల్పితకారణము కలదని చెప్పితిని గదా! ఇఁక జ్ఞానవంతు లగువాఁ విచారదృష్టిచే నన్ను ప్రపంచమునుండి విభాగింతురు. కూటస్థునికంటె నభిన్నరూపునిఁగాఁ దెలిసికొందురు. వారికి నీప్రపంచమంతయుఁ బ్రపంచరూపముతోఁ గానరాదు. నాస్వరూపముతోఁ గానవచ్చును. నేనేయైతోఁచుదును. వాస్తవస్థితిలో నాకంటె నన్యముగాఁ బ్రపంచమే వారికిఁ దోఁపదు.

తే. అట్లు గావున ననఘ మహాత్ము లెల్ల
సచ్చిదానందమయునిఁ గా సర్వకర్తృ
కరణకార్యములకు సాక్షిగాఁగ నన్ను
దెలిసి యనవరతంబు చింతింపవలయు. 121

టీ. ఆనఘ = కామక్రోధాదులులేనివాఁడా!, అట్లుగావున=పైఁ జెప్పినరీతిగా సర్వమును నేనే కావున, మహాత్ములెల్లన్=సూక్ష్మబుద్ధికలవా రందఱు, నన్నున్, సచ్చిదానందమయునిఁగాన్ = సత్యజ్ఞానానంతస్వరూపునిఁగాను, సర్వకర్తృ...ములకున్-సర్వ=సమస్తము లైన, కర్తృ=కర్తలకును (అనఁగాఁ జేయువాఁడు తెలిసికొనువాఁడు మొదలగు కార్యకర్తలకును) కరణ = వారికి సాధనములగు చిత్తేంద్రియాదులకును, కార్యములకున్=ఆసాధనములచే సాధింప దగిన దర్శనస్పర్శనాది కార్యములకును, సాక్షిగాఁగన్ = ద్రష్టనని (అనఁగాఁ పీని కన్నిటికంటె వేఱని అహంశబ్దార్థమగువస్తువనఁగాఁ దాను (ఆత్మ) ప్రస్తుతము సర్వప్రసిద్ధముగాఁ గానవచ్చుచున్న కర్తృకరణకార్యముకంటె వేఱు)' తెలిసి, అనవతరంబు=ఎల్లప్పుడును, చింతింపవలయున్=ధ్యానముచేయవలయును.

తా. ఓ దోషరహితుఁడా! ఇదియే సిద్ధాంతమగుటవలన జ్ఞాను లందఱును "నేను బ్రహ్మము. సత్యజ్ఞానానందరూపుఁడను. చేయువాఁడు చేయఁబడునది చేత ఆనువానికిని సాక్షిని" అని బాగుగాఁ దెలిసికొని నన్ను స్వస్వరూపునిఁగా నెల్లప్పుడు ధ్యానముచేసి చిత్తదార్ఢ్యము నొందవలయును. దానిచే నసాధ్యవిద్య నశించును. ముక్తి కలుగును.

శ్లో. "భిద్యతే హృదయగ్రంథిః ఛిద్యంతే సర్వసంశయాఃక్షీయంతే చాస్య కర్మాణి తస్మిన్ దృష్టే పరావరే." (ఉపనిషత్తు)

తా. "సర్వప్రపంచరూపుఁ డగుబ్రహ్మమును దెలిసికొనఁగానే యవిద్య (యిదియే హృదయగ్రంథి) నశించును. సంశయములు తొలఁగును. పునర్జన్మహేతువులగుకర్మలు క్షయము నొందును" అని వేద మీవిషయమును నొక్కి వక్కాణించుచున్నది.

క. అన విని హనుమంతుఁడు రా
ముని దివ్యపదారవిందములకుఁ ఘనవం
దనమాచరించి పలికెఁ
వినయము భక్తియును దృఢవివేకము మెఱయన్. 122

టీ. అనవిని=అని చెప్పఁగా నాలకించి, హనుమంతుఁడు, రాము...లకున్ = రాముని=శ్రీరాముని యొక్క, దివ్య=శ్రేష్ఠములయిన, పదారవిందములకున్ = పాదకమలములకు, ఘనవందనమాచరించి=సాష్టాంగనమస్కారముఁ జేసి, వినయమున్ = అడఁకువయును, భక్తియును, దృఢవివేకమున్=నిశ్చలమైన జ్ఞానంబును, మెఱయన్ = ప్రకాశించుచుండఁగా, పలికెఁ=ఇట్లని ప్రశ్న చేసెను.

తా. ఓపార్వతీ! అంత నాంజనేయుఁ డీవిధముగాఁ దనకు సర్వార్థము నుపదేశించిన రామునిఁ జూచి భక్తిజ్ఞానము లుప్పొంగ నీక్రిందివిధముగాఁ బ్రశ్నఁ జేయ నారంభించెను.

ఆవ. ఇట్లు ప్రతిజ్ఞఁజేసి పరమేశ్వరుఁడు పార్వతికి నాంజనేయప్రశ్నమును వివరించి చెప్పుచున్నాఁడు:—

ఉ. ఏనియమంబులుం గలిగి యేసమయంబున నెవ్విధంబున
న్హానమువూనియో యడియు మానియొ మంత్రముతంత్ర మెట్టియో
నీనయరూప మారయఁగ నిర్గుణమో సగుణంబో నెమ్మదిన్
ధ్యానము సేయఁ గా వలయు సన్నియుఁ బ్రేమ నెఱుంగఁ జెప్పవే.

టీ. ఏనియమంబులుంగలిగి = ఏయాచారముల నవలంబించి, ఏసమయంబున్ = ఎప్పుడు, ఎవ్విధంబున్ = ఏరూపముగా, మానమువూనియో = మౌనవ్రతము నవలంబించియో (వాఙ్మౌనము అక్షమౌనము కాష్ఠమౌన మని మౌనము మూఁడువిధములు. మాటలాడకుండుట, ఇంద్రియముల నిర్బంధించుట, చేఁగాలు కదలింపక కూర్చుండుట; అనునవి క్రమముగా వీనిలక్షణములు), ఆవియున్ మానియో = ఆ మౌనవ్రతమునుగూడ విడచియో, మంత్రము, తంత్రము, ఎట్టియో = వీటిలో దేనికో, నీనయరూప మారయఁగన్ = నీ యథార్థస్వరూపము విచారింపఁగా, నిర్గుణమో = సత్త్వరజస్తమోగుణములు లేనిదో, సగుణంబో = లేక ఆగుణములు కలదో, నెమ్మదిన్ = మనసునందు, ధ్యానము సేయఁగా వలయున్ = ఏవిధముగా ధ్యానముచేయఁగావలయునో, అన్నియున్ = సర్వవిషయములను, ప్రేమతోన్ = ప్రీతితో, ఎఱుంగఁజెప్పవే = తెలియ నుపదేశింపుమా.

తా. ఓరామభద్రా! నాపైఁ గరుణకల్గి నాప్రశ్నముల కుత్తరమును జెప్పుము. నిన్ను స్వస్వరూపభూతునిఁగాఁ దలఁచుటకు నియమమములేఁ? కాల మేది? చేయవలసిన విధమేది? త్రివిధహీనములలో దేనినైన నాశ్రయింపవలయునా? లేదా? మంత్రమేది? యనుష్ఠానముఁ జేయునప్పుఁ డాశ్రయింపవలసినరీతి యేది? నీరూపమును సగుణముగా ధ్యానింపవలయునా? నిర్గుణముఁగా ధ్యానింపవలయునా? వీని కన్నిటికిఁ జక్కని యుత్తరముల నిచ్చి నన్నుఁ గృతార్థుఁజేయుము.

అవ. పరమేశ్వరుఁడు రామునియుత్తరము నభివర్ణించువాఁడై యాంజనేయుని యజ్ఞానమును దెలుపుచుఁ బ్రతిజ్ఞ నభివర్ణించుచున్నాఁడుఁ:—

క. అనినఁ జిఱునవ్వునవ్వుచు
మనమున దేహాత్మబుద్ధి మల్లడిగొన ని
ట్లనియెదు నాహానుమంతునిఁ
గనుఁగొని రాముండు పలికెఁ గౌతుక మలరన్. 124

టీ. అనినన్=అని యిట్లుప్రశ్నఁజేయఁగానే, చిఱునవ్వునవ్వుచున్, మనమునన్=మనస్సునందు, దేహాత్మబుద్ధి=దేహమే యాత్మయనెడుతలంపు, మల్లడిగొనన్ = అభివృద్ధి యగుచుండుటచేత, ఇట్లనియెదు నాహానుమంతునిన్=పైని వర్ణించినవిధముగాఁ బ్రశ్నఁ జేసినయా యాంజనేయుని, కనుఁగొని=చూచి, రాముఁడు, కౌతుకమలరన్ = సంతోషముతో, పలికెన్.

తా. ఈవిధముగా నాంజనేయుఁడు తా నెట్లుపదేశించినను దేహాభిమానమును విడువలేక పైవిధముగాఁ దన్నుఁ బ్రశ్నింపఁగానే రాముఁడు నవ్వి ఈక్రిందివిధముగా నుత్తరముఁ జెప్పుట కారంభించెను.

అవ. ఇట్లు తన్నుఁ బ్రశ్నచేసిన యాంజనేయునకు 'బ్రహ్మము నాత్మఁగా ధ్యానించువానికి దేశకాలాదినియమము లక్కఱలేదు' అను విషయమును యుక్తిపూర్వకముగా నిరూపించుచున్నాఁడుఁ:—

ఉ. వానరనాథ దేహమును వాయువు లింద్రియపంక్తి చిత్తముల్
మానసబుద్ధు లే ననుచు మానము పూనినమానవాళికిన్
మానము దేశకాలనియమంబులు మంత్రము తంత్రముల్వీధుల్
వానిని జూచుసాటి ననువానికిఁ గల్గునె తద్వికారముల్. 125

టీ. వానరనాథ=వానరశ్రేష్ఠా! దేహమును = స్థూలశరీరంబును, వాయువులు = ప్రాణవాయువులును, ఇంద్రియపంక్తి=జ్ఞానకర్మేంద్రియములును, చిత్తముల్ = చిత్తంబును, (ఇది యంతఃకరణములోని సంశయాత్మక మగువృత్తి) మానసబుద్ధులు = మనో

బుద్ధులును వీరనుచుక్ = "నేను (అనఁగా నస్మచ్ఛబ్దార్థము) అని, మానము = అభిమాన
మును, భూనివమానవాళికిక్-భూనిన = అవలంబించియున్న, మానవాళికిక్ =పురుషులకు,
భూనము=త్రివిధ నూనములును, దేశకాలనియమంబులు = "ఈస్థలమున నాచరింపవల
యును, ఈకాలమున నాచరింపవలయును" అను నిమ్నవ్నయును, మంత్రము=ధ్యానము
చేయవలసిన మంత్రంబును, తంత్రములు=ఆచరింపవలసిన క్రియాభేదములును, విధులు =
ఆప్తు డవలంబింపవలసినయాచారములును ఉండును. వానిక్ = ఆదేశకాలాదులకు (లేక
దేహప్రాణాదులకు), చూచుసాక్షి నయువానికిక్ = చూచుచట్టిస్వప్రయే నేను అని (అనఁగా:
నస్మచ్ఛబ్దార్థ మని తెలిసికొనినవానికి), తద్వికారములు = ఆదేశకాలాదివికారములు?
కల్గునే=ఉండునా? (ఉండ వచుట.)

తా. ఓయాంజనేయా! నీ విప్పటికిని వత్త్వమును తెలిసికొనలే కున్నావు. శరీర
ప్రాణమనోబుద్ధిచిత్తాహంకారములే యాత్మ యనియుఁ, వనకంటె నీశ్వరుఁడు బ్రహ్మ
విష్ణ్వాదిరూపములతో వేఱుగా నున్నాఁడనియుఁ, దా నుపాసకుఁ డనియుఁ దలఁచు
నజ్ఞానికి దేశకాలాదినియమములు కావలయును. అనియమముల నవలంబింపకపోయిన
స్వభ్రాంతి ననుసరించి తానే నరకాదిబాధల ననుభవించువాఁ డని తలంచుచు శ్రమ
నొందును. అట్లుగాక "ఈదేహములఁ జూచుసాక్షిని గాని నే నీదేహాదులు కాదు"
అని వివేకదృష్టిచే విభాగించి యెఱింగినవానికి నీ దేశకాలానియమము లక్కఱలేదు.
వానివలన (అనఁగా: వాని నాశ్రయింపకుండుటవలనఁ గలుగునరకబాధలు భ్రాంతి
లేకపోవుటచే వానిని బాధింపవు. వాని నాశ్రయించుటవలనఁ గలుగుచిత్తశుద్ధ్యాదులను
చిత్త సాక్షీయగుటచే వానికి నుపకరింపవు. సుఖదుఃఖముల ననుభవించునది క్షరమే
గాని యక్షరపురుషుఁడు గాఁడు కదా! ఈసుఖదుఃఖాదులు మాయాకార్యము లగు
నజ్ఞానాదులు విజృంభించుజాగ్రదవస్థయందే కానవచ్చుచు వానివిజృంభణము లేని
సుషుప్త్యవస్థయందుఁ గానరాకపోవుటచే నవియు మాయాకార్యము లగుదేహాదుల
నాశ్రయించినవే యగుటకు సంశయములేదుకదా! కావున బ్రహ్మమును స్వాత్మనుఁ
గాఁ జూచువానికి చేనితోను బనిలేదు. సాక్షీకి సాక్ష్యవికారము లంటవు. కావునఁ
దన్నివర్తనోపాయముఁ గాని తత్ప్రవర్తనోపాయముగాని చేయ నక్కఱలేదు.

ఆరూఢనిలక్షణము

అవ. ఇట్లు సామాన్యముగా నిరూపించి దానినే విశేషముగా వివరించువాఁడై
మొట్టమొదట తా నిదివఱకు చేసినబోధను సంగ్రహించి చెప్పుచున్నాఁడుఃఁ—

శా. ఆత్తాత్మలు రెండువస్తువ్రులు లక్ష్యంబు ల్గదా యం దనా
త్తాత్మభ్రాంతి యనాదినుండి సహజం బై యుండఁగా నిప్పు డీ

వాత్మజ్ఞప్తి వటంచుఁ జెప్పి తీక నన్యం బేమియు న్లేదు శు
ద్ధాత్మప్రత్యగభిన్నపూర్ణపరమాత్మారామునిం దక్కఁగన్.

టీ. ఆత్మానాత్మలు-ఆత్మ = సత్యజ్ఞానానందస్వరూపు డగుపరబ్రహ్మ మొకటి యు, అనాత్మలు = అనృతజడదుఃఖరూపిణి యగుప్రకృతి యొకటియు, రెండువస్తు వులు=రెండుపదార్థములును, లక్ష్యంబుల్గదా = తెలిసికొనఁదగినవిగదా, అందున్ = ఆరెం టిలో, అనాత్మాత్మభ్రాంతి - అనాత్మ = ప్రకృతియే, ఆత్మ=ఆత్మయనెడు, భ్రాంతి=భ్రమ, అనాదినుండి = చాలకాలమునుండియు, సహజంబైయుండఁగాన్ = స్వభావసిద్ధమై యుండఁగా, ఇప్పుడు, ఈవు = నీవు (త్వంపదార్థము), ఆత్మజ్ఞప్తివి = ఆత్మ యని చెప్పఁ బడుచున్నజ్ఞానమే స్వరూపముగాఁ గలవాఁడవు, అటంచున్ =అని, చెప్పితిన్, ఇఁకన్ = ఇఁక (ఇట్లుగావున), శుద్ధా...మునిన్ -శుద్ధ = నిర్మలమైన, ఆత్మ = కూటస్థునకును (లేక ఈశ్వరసాక్షియగు బ్రహ్మమునకును), ప్రత్యక్ = జీవునకును (లేక జీవసాక్షి యగుకూట స్థునకును), అభిన్న=వేఱుకాని, పూర్ణ = సర్వపరిపూర్ణుఁడైన, పరమ = శ్రేష్ఠుఁడైన, ఆత్మా రామునిన్ = అంతర్యామిస్వరూపుని, తక్కఁగన్ = తప్ప, అన్యంబు=ఇతరపదార్థము, ఏమియున్ లేదు = ఏమాత్రములేదు (సర్వము పరబ్రహ్మమే యనుట).

తా. ప్రపంచమంతయు భ్రాంతులదృష్టి ననుసరించి ఆత్మయు నసాత్మయు నని రెండువిధములుగా విభాగింపఁబడియున్నది. (జ్ఞాన మనఁగాఁ: నీరెంటి యథార్థ స్వరూపమును దెలిసికొనుటయేకదా. అజ్ఞానమువలన నసాత్మ నాత్మనుగా భ్రాంతిచే గ్రహించుచుండుట యనాదికాలమునుండి కలదు. నే నిదివఱకే సర్వమును యుక్తి యుక్తముగా విభాగించి జ్ఞానరూపుఁడగు నాత్మయే నీవు" అని చెప్పియున్నాను. భ్రాంతిసిద్ధమగుటచే నీప్రపంచమునకు త్రాటియందలి పామునకువలె భ్రాంతి) జ్ఞాన మునకంటె వేఱుగురూపము లేకుండుటవలన జ్ఞానరూపుఁడగు నాత్మకంటె వేఱైనపదార్థము లేదనియు నిరూపించియున్నాను.

క. అసమానసమగ్రతురీ,యసమాధినిఁ బొందు మింద్రియమనోబుద్ధి
శ్వసనగ్రసనాభ్యసన,వ్యసనము వెస నుడిగి సమరసాత్ముఁడవగుచున్.

టీ. ఇంద్రి...నము-ఇంద్రియ = ఇంద్రియములయొక్కయు, మనః = మనస్సు యొక్కయు, బుద్ధి=బుద్ధియొక్కయు, శ్వసన=ప్రాణములయొక్కయు, గ్రసన=నిగ్రహ మును, అభ్యసన = అభ్యసించుటయనెడు, వ్యసనము = శ్రమను, వెసన్ =శీఘ్రముగా, ఉడిగి=వదలి, సమరసా...గుచున్ - సమరస = ఏకమైన (అనఁగాఁ: బ్రహ్మాభిన్నుఁడైన), ఆత్ముఁడవగుచున్ =కూటస్థుఁడవై, అస...ధిన్ -అసమాన = సాటిలేని, సమగ్ర=సంపూర్ణ మైన, తురీయసమాధిన్ = నిర్వికల్పసమాధిని, పొందుము.

తా. ఓ యాంజనేయా! ఈజ్ఞానమును దృఢముఁజేసికొని పరిపూర్ణనిర్వికల్పసమాధిని జెందుము. మనోబుద్ధీంద్రియప్రాణముల నిగ్రహింప శ్రమ నొందవలదు. వాస్తవస్థితిలో మనోబుద్ధ్యాదులును నీకంటె నన్యములు కానేరవుకదా! భ్రాంతులపృష్టి నను సరించి చూచిన మనోబుద్ధ్యాదులకు సాక్షివగుటచే నవి (మనోబుద్ధ్యాదులు) నిగ్రహింపఁబడినను నిగ్రహింపఁబడకున్నను వానివలన హానిలేదు. వివేకులపృష్టి ననుసరించిన నవి (ఆ మనోబుద్ధ్యాదులు) బొత్తుగనే లేవు. "కావున నెట్లు చూచినను మనోబుద్ధ్యాదులు నిగ్రహింపఁబడినను నిగ్రహింపఁబడకున్నను నిర్వికల్పసమాధికి భంగమును గలిగింపఁజాలవు. "నేను సర్వసాక్షిని" అనికాని "నేను సర్వాత్మకుండను" అని కాని ధ్యానముఁజేయంట నిర్వికల్పసమాధి యనఁబడును. ఈద్వివిధమగు సమాధికిని బాగుగ విచారించినచో మనోబుద్ధ్యాదు లెట్లును భంగమును కలిగింపంజాలవు.

అవ. పైఁ జెప్పినవిషయమునే వివరించుచు త్వం పదార్థములనుగూర్చి మఱియొక మాఱు వివరించుచున్నాఁడు:—

క. మాయామయజాయాసుత, కాయేంద్రియమానసాదికపరిత్యాగో
పాయజ్ఞేయామేయ, ధ్యేయాత్మఁడ వీవు గురువిధేయాత్మవరా.

టీ. గురు...వరా-గురు=గురువులకు, విధేయ=అనుకూలమైన, ఆత్మ=చనస్సుగల వారలలో, వరా=శ్రేష్ఠుఁడా! ఈవు = నీవు, మాయా...డవు-మాయామయ = మాయా స్వరూపులైన, జాయా = భార్య, సుత = పుత్రుఁడు, కాయ = శరీరము, ఇంద్రియ = ఇంద్రియములు, మానసాదిక=మనస్సు మొదలగువానిని, పరిత్యాగోపాయ = నావి యని యభిమానింపకి విడుచుట యనుసుపాయముచే, జ్ఞేయ = తెలియఁదగినట్టియు (నేతి నేతి యను మహావాక్యమునసరించి సర్వమును నిషేధింపఁగా మిగిలి లక్ష్యమగునట్టియు), అమేయ = ప్రమాణములకు గోచరము కానట్టియుఁ, ధ్యేయాత్మఁడవు = అభేదముగా ధ్యానింపఁదగినట్టియుఁ బరబ్రహ్మంబవు.

తా. గురుజనులకు విధేయులగువారలలో శ్రేష్ఠుఁడా! భార్య పుత్రులు దేహము ఇంద్రియములు మనస్సు మొదలగునవి యన్నియుఁను మాయామయయములే (అనఁగా: నవిద్యాకల్పితములే) కావున వానియం దాత్మాభిమానము చేయఁజనదు. ఇట్లు వాని నభిమానింపకుండుటయే నీయథార్థస్వరూపమును (అనఁగా: సాక్షీయగు కూటస్థుని తత్త్వమును) దెలిసికొనుట యుపాయము. "నేతి నేతి = ఇది కాదు ఇది కాదు" అను మహావాక్యమువలన నన్నిటిని (అనఁగా: క్షీరము నంతయును ద్రోసివేయఁగా మిగిలిన యభిమాన పరిత్యాగసమయమున నీస్వరూపము (కూటస్థుని యథార్థస్వరూపమును) నుస్పష్టమగును. అప్పుడు కూటస్థజీవులకును తన్మూలమగు జీవబ్రహ్మలకును భేదము లేదని ధ్యానించుటకు వీలుకలుగును. వాస్తవస్థితిలో నీవు క్షీరమాత్రో సంబంధపడువాఁడవు కావు కదా.

సీ. ఏదేశమున నైన నేకాలమున నైన
నేమి సేయుచునైన నెట్టులైన
నఖిలవికారంబు లావిద్యకంబులు
నే నవికారుండ నిష్ప్రపంచ
నిర్వికల్పాఖండనిశ్చలనిర్మలా
వ్యయసచ్చిదానందమయనిరీహా
పరిపూర్ణనిర్గుణప్రత్యగాత్మా భిన్న
పరమాత్ముండ నటంచుఁ బరమనిష్ఠ

తే. సంతతంబును దనుఁ గాంచుసజ్జనునకు
మంత్రతంత్రంబు లేల కర్మంబు లేల
జపతపోవ్రతదానయజ్ఞంబు లేల
నాశ్రమావర్ణాశ్రమాభిమానంబు లేల. 129

టీ. ఏదేశముననైనన్ = ఏస్థలమునందైనను, ఏకాలముననైనన్ = ఏసమయమున నైనను, ఏమిసేయుచునైనన్, ఎట్టులైనన్ = ఏవిధముగానైనను, అఖిలవికారంబులు = కనఁబడుచున్న సకలవికారములును, అవిద్యకంబులు = అవిద్యవలనఁ గలిగినవి, నేను, అవికారుండన్ = వికారములు లేనివాఁడను, నిష్ప్ర..త్ముఁడన్ = నిష్ప్ర)పంచ = లోకాతీతుఁడ నైనట్టియు, నిర్వికల్ప = సంకల్ప వికల్పములు లేనట్టియుం (లేక ఇట్టి దట్టి దన రానట్టియు), అఖండ = పరిచ్ఛేదములు లేనట్టియుం, నిశ్చల = చలింపనట్టియు, నిర్మల = పరిశుద్ధమైనట్టియు, అవ్యయ = నాశరహితుఁడనైనట్టియు, సత్ = సత్ స్వరూపుఁడనై నట్టియు, చిత్ = జ్ఞానస్వరూపుఁడనైనట్టియుం, ఆనందమయ = ఆనందరూపుఁడనైనట్టియుం, నిరీహా = చేష్టలు లేనట్టియుం (లేక కోర్కెలు లేనట్టియు), పరిపూర్ణ = సర్వవ్యాపకుఁడ నైనట్టియుం, నిర్గుణ = గుణములులేనట్టియుఁ, ప్రత్యగాత్మ = జీవసాక్షీయగు కూటస్థునకు, అభిన్న = వేఱుగానట్టియుం, పరమాత్ముఁడన్ = పరబ్రహ్మరూపుఁడను, అటంచున్ = అని, పరమనిష్ఠన్ = మిగుల నేకాగ్రతతో, సతతంబున్ = ఎల్లప్పుడును, తనుగాంచుసజ్జను నకున్ = తన్నుఁ దాఁ జూచుకొనుచుండు మహాత్మునకు, మంత్రతంత్రంబులు-మంత్ర = ఓంకారము మొదలగు మంత్రములును, తంత్రంబులు = శాస్త్రములును (లేక అనేకవిధము లగు విధులును), ఏల = ఎందులకు, కర్మంబులేల = కర్మలెందులకు, జపం...బులు-జప = మంత్రానుష్ఠానములును, తప = కృచ్ఛ్రచాంద్రాయణాదులును, వ్రత = ఏకాదశీ శివ రాత్ర్యాది వ్రతములును, దాన = బహువిధములగు దానములును, యజ్ఞంబులు = వైశ్వ దేవాది పాకయజ్ఞములును అగ్నిష్టోమాది హవిర్యజ్ఞములును, ఏల = ఎందులకు, ఆశ్రమ...

బులు-నామ=పేరులయందుఁగాని, వర్ణ = జాతులయందుఁగాని, ఆశ్రమ = ఆశ్రమముల యందుఁగాని, అభిమానంబునుఁ=ఇవి నావి యను నభిమానము, ఏలఁ=ఎందులకు (అనఁగా: ఈ యభిమానముల నవలంబించి చేయఁబడవలసిన కార్యములు వారి కేమియుం లేవు. ఈ యభిమానములు కలిగియుండిన సాధ్యసాధన సాధకభేదములు గలకర్మలు చేయఁబడును.) ముక్తి (అనఁగా: స్వతస్సిద్ధమగు జీవబ్రహ్మైక్యము) కర్మసాధ్యము కాదు కావున దానిని సాధించుటకు వర్ణాద్యభిమానములు పనికిరావు.

తా. కావున నిట్టికూటస్థత్వము నెఱింగి యాకూటస్థునికంటె యభిన్నుఁడై నట్టియుం (సర్వపరిపూర్ణుఁడైనట్టియు) సత్యజ్ఞానానందరూపుఁడైనట్టియు నిశ్చలుఁడై నట్టియు (నాశరహితుఁడైనట్టియుం "ఇట్టివాఁడు" అని నిరూపింపఁబడుటకు వీలులేనట్టియు ప్రపంచమున కతిరిక్తుఁడైనట్టియుం "వీఁడు వాఁడు" అనుభేదములు లేనట్టియు) సాటిలే నట్టియుం నాయద్వితీయపరబ్రహ్మత్వమునే నేను. నాపు వికారము లంటవు. సర్వవికార ములును అవిద్యాకల్పితమువలె యగుటచేత వాస్తవములు కావు. అని యీవిధమున నే మహాత్ముఁడు సర్వదేశసర్వకాలసర్వావస్థలయందు నాత్మావలోకమును జేయంచుండునో వానికి మంత్రములతో నేమిపని? విధులేల? బహువిధకర్మములెందులకు? జపంబులుగాని తపస్సులుగాని దానములుగాని యజ్ఞములుగాని యేమిటికి? "నేను బ్రాహ్మణుఁడను బ్రహ్మచారిని" అని వర్ణాశ్రమాభిమాన మేమిపనిచేయఁను? వీనితో యోగారూఢుఁడగు మహాత్ముఁడు (అనఁగా: బ్రహ్మాత్మైక్యనిష్ఠకలవాఁడు) సాధింపఁదగినకార్యము లేవియుం లేవు. మఱియొకవిశేషము. వర్ణాశ్రమాభిమానము లుండినఁ గాని తత్తదుచితకర్మలనాచరించుటకు వీలులేదు. కావున నన్నింటికంటె మునుపు వర్ణాశ్రమాభిమానమును పిదప కర్మలను తర్వాత సకలవిధము లగుమంత్రాదులను (అనఁగా: 'ఈమంత్రాదుల ననుష్ఠించినచోఁ కాని సిద్ధి కలుగదు" అనుఅభిప్రాయంబును) సంపూర్ణముగ వదలివేయవలయును. కట్లు చెప్పనేటికి పరిపూర్ణజ్ఞానము కలిగినయెడల వానియంత నదియే విడచిపోవును. భ్రాంతిచే నూరక తుచ్ఛాతుచ్ఛపురుషులకు సంబంధము కలవని తలంచుటయేకాని వాస్తవస్థితిలో నది (అసం బంధము) యెప్పటికిని లేదుకదా!

తే. వాయుసుత సర్వవాసనావాసితంబు
సూక్ష్మదేహంబు జడ మగు సుమ్ము దాని
నంటక వెలుంగు చుండు చిదాత్ముఁ డచ్చి
దాత్ముఁ డగువానివిక్రియు లెట్లుంటు ననఘ. 130

టీ. అనఘ = దోషరహితుఁడ వైన, వాయుసుత = వాయుపుత్రుఁడా, సూక్ష్మ దేహంబు=సూక్ష్మదేహము, సర్వవాసనావాసితంబు-సర్వ=సమస్తవిధములైన, వాసనా= కర్మవాసనలచేత, ఆవాసితంబు=నివసింపఁబడియున్నది, జడము=అచేతనమయినది (అనఁగా:

బ్రహ్మప్రకాశము లేక ప్రకాశింపనిది), అగునమ్మ=అయియున్నదిసుమా, చిదాత్ముఁడు = జ్ఞానస్వరూపుఁడగుపరమాత్మ, దానిఁ = అసూక్ష్మశరీరముతో, అంటక = సంబంధపడక, వెలుంగుచుండుఁ = ప్రకాశించుచుండును (దానికి సాక్షీయగుటచే దానితో సంబంధ పడకుండును), అచ్చిదాత్ముఁడగువానిఁ = అట్లు జ్ఞానరూపముగో సాక్షియైయున్న పరబ్రహ్మమును, వికృతులు=వికారములు, ఎట్లంటిఁ = ఎట్లు స్పృశింపఁగలవు (మంత్ర తంత్రములు వర్ణాశ్రమాభిమానములు మొదలగునికారములు ఆత్మ కెప్పటికిని లేనేలేవని భావము).

తా. ఓకోశరహితుఁడా! సకలకర్మవాసనలును సూక్ష్మదేహమును(అనఁగా: నందు ప్రధానావయవ మగునంతఃకరణమును) ఆశ్రయించియే యున్నవి. ఆయంతఃకరణము కూడ బ్రహ్మప్రకాశము లేక ప్రకాశింపదు. కావున నచేతనమేఆత్మజ్ఞానరూపుఁడగుటచే నాసూక్ష్మశరీరమునకు (మనసునకు) సాక్షియై మాత్రమే యుండువాఁడుఁ. చూడఁబడు పదార్థముయొక్క వికారములు చూచువాని నంటు ననుట విరోధము. కావున నీయంతఃకరణమునందలి వాసనలు సాక్షి నేమియుఁ బాధింపఁజాలవు. కావున నాత్మ యెప్పటికిని నిర్వికారుఁడే.

సీ. ఘటగతనానావికారము ల్తత్ప్రకా
శకసూర్యు నంటనిచందమునను
దేహేంద్రియప్రాణధీమనోఽహంకార
తద్ధర్మతతులు తద్భాసకుండు
సాక్షియై యొప్పారు సచ్చిదానందము
యాత్మునిఁ బొరయ వయ్యాత్ముఁ డగుచు
వెలుఁగుపండితున కెవ్విధమునఁ గల్గు వ
ర్ణాశ్రమాచారాదు లరసి చూడఁ

ఆ. గర్త కాఁడు గానఁ గరణకార్యములును
భోక్త గాఁడు గాన భోజ్యభోగ
ములును లేవు సర్వమును గల్గ దతనికి
సర్వరూపుఁ డగుట సాధువర్య. 131

టీ. సాధువర్య=సజ్జనులలోశ్రేష్ఠుఁడా! ఘటగతనానావికారములు-ఘట=కుండను, గత = ఆశ్రయించియున్న, నానా = అనేకవిధములైన, వికారములు = నలుపు వర్తులత్వము మొదలగువికారములు, తత్ప్రకాశకసూర్యున్-తత్=ఆఘటమును, ప్రకాశక = ప్రకాశింపఁజేయుచుండున్న, సూర్యున్ = సూర్యుని, అంటనిచందంబుననను = మొదలగట్లు,

దేహేం...తులు - దేహ=స్థూలసూక్ష్మకారణశరీరము, ఇంద్రియ=జ్ఞానకర్మేంద్రియములను, ప్రాణ=పంచప్రాణములను, ధీ=బుద్ధియును, మనః = మనస్సును, అహంకార = అభిమానంబును, తత్=ఆదేవాదులయొక్క, ధర్మ=ధర్మము లైన యాఁకలి దప్పి మొదలగువానియొక్క, తతులు = సమూహములు, తదధ్యాసకుంగు-ఱట్ = ఆదేవాదులను, భాసకుండు = ప్రకాశింపఁజేయుంగట్టివాఁడును, సాక్షియై = వానినిజూచువాఁడునై, ఒప్పారు...త్తునిక్-ఒప్పారు = ప్రకాశించుచున్న, సత్ = సత్స్వరూపుఁడును, చిత్ = జ్ఞాన స్వరూపుఁడును, ఆనందమయ = ఆనందస్వరూపుఁడును అయిన, ఆత్మునిక్ = తూటస్థుని, పొరయవు = పొందవు. ఆరసిచూడక్ = విచారింపఁగా, అయ్యాత్ముఁడగుచుక్ = కూటస్థుఁడై, వెలుఁగుపండితునకుక్ = ప్రకాశించుచున్న బ్రహ్మజ్ఞానికి, వర్ణా...డులు-వర్ణ=బ్రాహ్మణాదిజాతులు. ఆశ్రమ = బ్రహ్మచర్యాద్యాశ్రమములు, ఆచార = ఆవర్ణాశ్రమములకుఁ దగినయాచారములును, ఆనులు = మొదలగునవి, ఎవ్విధమునక్ = ఎట్లు, కల్గుక్, ఆరసిచూడక్ = ఆలోచింపఁగా, కర్తగాఁడు గానక్ =ఆబ్రహ్మజ్ఞాని బ్రహ్మమే యగుటచేత నేమియంను చేయఁడు కావున, కర...ములును-కరణ = సాధనములుకాని, కార్యములును = సాధ్యములుకాని, భోక్త గాఁడుగానక్ = అనుభవించువాఁడు కాఁడు కావున, భోజ్య...ములును-భోజ్య = అనుభవింపఁదగినవికాని, భోగములును = అనుభవములుకాని, లేవు, సర్వరూపుఁడగుటక్ = సర్వమయుఁడగుటచేత, అతనికిక్ = ఆబ్రహ్మజ్ఞానికి, సర్వమును = ఏదియును, కల్గదు = ఉండదు. (తనకంటె భిన్నమగుపదార్థములేదు. కావున నాబ్రహ్మజ్ఞానికి నభిమానింపఁదగినవస్తు వేదియును లేదు. వికారములు కూడ నాతనికంటె వేఱు కావు. కావున నవికూడ వాని సంటవు.)

తా. ఓసత్పురుషశ్రేష్ఠా! సూర్యుఁడు ఘటమును ప్రకాశింపఁజేయుచున్న యట్లే ఆయాత్మయు సూక్ష్మదేహమును ప్రకాశింపఁజేయుచున్నాఁడు ఘటమునందలి వికారములు వర్ణము మొదలగునవి ఆసూర్యుని సంక్రమింపనియట్లే యీసూక్ష్మాదిశరీర ప్రాణాంతఃకరణాదులయందలి వికారములు ఆఁకలి దప్పి తుంటితనము మూఢత్వము మొదలైనవి యాయాత్ముని సంటవు. కావున యథార్థస్థితి నెఱింగి దేహాత్మాభిమానమును వదలి నిశ్చలపరిపూర్ణబ్రహ్మమే తా నని తెలిసికొనినజ్ఞానికి నవికారములతో సుబంధ మెట్లు కలుగఁగలదు? కలుగనేరదు. మఱియు నాపండితుఁడు (బ్రహ్మము) వాస్తవముగఁ గర్త (జేనినైననుఁ జేయువాఁడు) కాఁడు. కావున కరణములగు చిత్తేంద్రియాదులు కాని కార్యములు కాని యాతనికి లేవు. భోక్త (అనుభవించువాఁడు) కాఁడు. కావున భోజ్యములు (ఇవియుఁ జిత్తేంద్రియాదులేపనినిజేయుటకు సాధనము లగుటచేఁ గరణము లనియుం, క్రియాఫలము ననుభవింపఁజేయుఁనవి యగుటచే భోజ్యములనియుం వీనికే పేరు.) భోగంబులు నీతనికిఁ గలుగవు. కర్తయైనను భోక్తయైనను గరణకార్యములు

కంటెను భోజ్యభోగములకంటెను వేఱై తీరవలయును. ప్రకృత మాత్మ జ్ఞానరూపు డగుటచేతను ప్రపంచము భ్రాంతిసిద్ధమగుటచే దానికి (భ్రాంతికి) జ్ఞానమునకంటె నితర మగుస్వరూపము లేకపోవుటచేతను సర్వము నాత్మయే. కావున నీయాత్మ యేపదార్థమున కంటెను భిన్నుడైయుండుటకు వీలులేదు. కావున నీయనకు బ్రహ్మమునకు బ్రహ్మము నాత్మగాసెఱింగిన విద్వాంసునకు) దేనితోను సంబంధ మున్నదనుటకు సవకాశములేదు. తనకంటె భిన్నమైనపదార్థ మొకటి యుండినచోనే (అనగా: రెండుపదార్థము లుండి నచోనే) సంబంధమునని సిద్ధింపదు కదా.

క. జ్ఞాని యనగ వేఱొక్కఁడె, నేన సుమీ తెలియనాతనికినాకును సు
జ్ఞానముచేఁ బరికించిన, గానఁబడదు భేద మెంచఁగ వినుతచరిత్రా.

టీ. కవినుతచరిత్రా - కవి=బ్రహ్మజ్ఞానులచేత, నుత = స్తోత్రముచేయఁబడుచున్న, చరిత్రా=చరిత్రగలవాఁడా! జ్ఞాని యనగన్ = బ్రహ్మజ్ఞానియనిన, వేఱొక్కఁడే=మఱి యొక్కఁడా (అనగా: నాకంటె భిన్నుఁడా), తెలియన్ = తెలిసినట్లయిన, నేన సుమీ = నేనే సుమా! సుజ్ఞానముచేన్ =చక్కని జ్ఞానముచే పరికించినన్ =విచారించినచో, ఆత నికిన్ =ఆబ్రహ్మజ్ఞానికిని, నాకున్, ఎందున్ =ఎచ్చటను (అనగా, కొంచెమైనను భేదము కానఁబడదు).

త్రా. స్తోత్రము చేయఁదగినసద్గుణములు కలమాంజనేయా! వాస్తవస్థితిని విచారించిన జ్ఞాని యనిన వేఱు, నే ననిన వేఱు నగునా? వివేకదృష్టిచే విచారించిన నాకు నాతనికి నించుక యైనను భేదము కానరాదు. జ్ఞానియే యనఁజేల? యజ్ఞానికిని నాకును మాత్రము భేదము కలదు. భ్రాంతిచే నట్లు భావించుటయే కాని వేఱేమియు లేదుకదా.

క. జ్ఞానికి నేను బరోక్షుఁడఁ, గాను బరోక్షుండు నాకు గాఁ డతఁడిది సు
జ్ఞానం బజ్ఞాన మిది మఁదిఁ, గానఁబడదు తన్ను నన్నుఁ గానమి నఘఘూ!

టీ. అనఘూ=దోషరహితుఁడా! నేను, జ్ఞానికిన్ = బ్రహ్మజ్ఞానికి, పరోక్షుఁడఁ గానుఁ=పేఱుగా నున్నవాఁడను కాను, అతఁడు=ఆబ్రహ్మజ్ఞానియుఁ, నాకున్, పరోక్షుండు గాఁడు, ఇది=ఈవిషయము, సుజ్ఞానంబు = బ్రహ్మజ్ఞాన మనఁబడుచున్నది. తన్నున్ = ఆ జ్ఞాని యైనతనను (జీవుని), నన్నున్ =జ్ఞానరూపుఁడ నైననన్నుఁగా, కానమిన్ = తెలిసి కొనక పోవుటచేత, ఇది=ఈబ్రహ్మజ్ఞానము, అజ్ఞానకున్ =అజ్ఞాని యగువానికి, మదిన్ = మనస్సునందు, కానఁబడదు = గోచరము కాదు. (తెలిసికొనినను తెలిసికొనకున్నను బ్రహ్మ మొకటేవిధముగ నున్నాఁడు. బంధమోక్షములకు అజ్ఞానజ్ఞానంబులు మాత్రమే కారణములు అని భావము.)

తా. ఓదోషరహితుఁడా! జ్ఞానికి నేను కాని నాతు జ్ఞాసి కాని పరోక్షులము (వేఱుగువారము) కాము. ఇదియే (ఇట్టియభేదమే) యనుభవజ్ఞానము. అజ్ఞానికి నిది కలుగదు. యథార్థస్థితిలో నభేదమేయైనను వానికి వివేకహీనతచే గోచరము కాదు. వాఁడు తనస్వరూపమునుగూర్చియు (జీవునియథార్థస్వరూపమును గూర్చియు) నాస్వరూపమును గూర్చినాను (ఈశ్వరుని యథార్థస్వరూపమును గూర్చియు) నిమిత్తమాత్రమేరఁదుకదా.

ఆఏ. ఇవిధముగ "జ్ఞానికి జ్ఞేయకాలసిద్ధియమును లక్కిఱిలేదు" ననిచెప్పి "బ్రహ్మరూపము నిర్గుణమా? సగుణమా?" అను ప్రశ్నమున కుత్తరమును జెప్పుచున్నాఁడు:—

క. త్రిగుణాత్మిక యగుప్రకృతిం
దగిలినచో సగుణుఁ డంచు దాఁకక విడుచుచో
నగుణుఁ డని యంచు నన్నతి
సుగుణులు నీరెండుఁ గాను జూమ్మవి లేమిన్. 114

టీ. అతిసుగుణులు = మిగుల శాంతశమదమాదిసద్గుణములుగలవారలు, నన్నున్, త్రిగుణాత్మిక = సత్త్వరజస్తమోగుణరూపిణి, అగుప్రకృతిన్ = ఐనట్టిమాయను, తగిలిన చోన్ = స్పృశించినచో, సగుణుఁడంచు=గుణములతోఁ గూడియున్నవాఁడనని చెప్పుదురు. దానిన్ = ఆమాయను, విడుచుచోన్ = ఎడబిరియుంటినేని, అగుణుఁడనంచు= నిర్గుణుఁడనని చెప్పుదురు. అవిలేమిన్ = ఆగుణములు బొత్తుగనే త్రికాలములయందును లేకపోవుటచేత, ఈరెండున్ = పైచెప్పినరెండును, కానుజూమ్మ=నేను కానుసుమా! (గుణములు మొట్టమొదట యథార్థము లగునేని నేను తత్సంబంధముచేతను, తత్సంబంధము లేకపోవుటచేతను సగుణుఁడనుగాను, నిర్గుణుఁడనుగాను కావచ్చును. గుణములే యథార్థములు కావు. కావున నే నింటేదియును గానని భావము.)

తా. ఇంక నారూపమును గూర్చినవివరణ మేమి యనిన: భ్రాంతు లగువారు నన్నుఁ ద్రిగుణరూపిణి యగుప్రకృతితోఁ గూడినవానినిగాఁ దలఁచి "సగుణుఁడు" అనియును "ఆప్రకృతి నాకంటె (బ్రహ్మమునకంటె) వేఱుగా నున్నది" యనియు "ఆప్రకృతితో నేను సంబంధపడకున్నాను" అనియుఁ దలంచి "నిర్గుణుఁడు" అనియుఁ జెప్పుచున్నారు. యథార్థస్థితితో నాకు నీరెండుధర్మములును లేవు. వాస్తవస్థితిలో ప్రకృతి గుణంబులు ననునవి నాకంటె భిన్నముగ లేవు కదా!

లయగ్రాహి.—

భృంగములయందును బతంగములయందును వి
హంగములయందును గురంగములయందఁ
సింగములయందును బ్లవంగములయందును దు
రంగములయందును భుజంగములయం దే

కాంగు లగు దేవమునిపుంగవనరాదిఘన
జంగములయందును నజంగమములందుఁ
సంగమును భంగము గలుంగ కొకభంగిని వె
లుంగు నను నే నని కనుంగొనుము నత్సా! 135

టీ. వత్సా=పుత్రా! భృంగములయందుఁ = తుమ్మెదలయందును, పతంగముల యందుఁ = మిడతలయందును, విహంగములయందుఁ = పక్షులయందును, కురంగముల యందుఁ = లేళ్ళయందును, సింగములయందుఁ = సింహములయందును, ప్లవంగముల యందుఁ = కోతులయందును, తురంగములయందును = గుఱ్ఱములయందును, భుజంగముల యందుఁ = సర్పములయందును, ఏకాంగులు = జ్ఞాననిష్ఠులై ఏకాంతవాసులైన (లేక ఏకాంతభక్తి గలవారు), అగు...లందుఁ-అగు = పుట్టి, దేవ=దేవతలు, మునిపుంగన = నారదుఁడు మొదలగు దేవఋషులును వసిష్ఠుఁడు మొదలగు బ్రహ్మర్షులు, నర=మనుష్యులు, ఆది=మొదలగు, ఘన = శ్రేష్ఠులైన, జంగమములందును=సంచరించుభూతములయందును, అజంగమములందుఁ =సంచరింపని పర్వతాదులయందును, సంగముఁ = సంబంధంబును, భంగముఁ =సంబంధము లేకుండుటయును, కలుంగక = చెందక, ఒకభంగిఁ = ఒకవిధముగా (అనఁగా: ఈసర్వపదార్థముల నంటియు నంటక సర్వకాలములయందు నొక్కవిధముగా), వెలుంగు ననుఁ =ప్రకాశించుచున్ననన్ను (పరబ్రహ్మమును), నేనని=అస్మచ్ఛబ్దార్థమని (జీవుఁడని), కనుంగొనుము= తెలిసికొనుము.

తా. ఓపుత్రా! నేను సర్వవ్యాపకుఁడను. దేనితోను సంబంధముగాని వియోగమును కాని చెందువాఁడనుకాను. ఏకరూపముతోఁ బ్రకాశించువాఁడను. తుమ్మెదలు మిడతలు పక్షులు లేళ్లు సింహములు వానరములు గుఱ్ఱములు సర్పములు వీనియందును, జ్ఞానమునుగాని భక్తిగాని కలిగియుండుటకుఁ దగినసామర్థ్యము కలదేవమునిమనుష్యాదులు అను తిర్యగ్రూపము లైనట్టియు నట్లు కానట్టియు ద్వివిధజంగమపదార్థములయందును, స్థావరపదార్థములయందు నొక్కరీతిగ వెలుంగుచున్నాను. ఆపదార్థములతోఁ సంయోగ వియోగములు నాకు లేవు. కావున నారూపము సగుణ మని కాని నిర్గుణ మని కాని నిరూపించుటకు వీలు లేదు.

ఆవ. "దేవాభిమాన మనర్థదాయకము" అను విషయమును నిరూపించుచున్నాఁడుఁ—

తే. తనువు తా ననుదృష్టియె ధనువు కర్త
కనిశము గుణత్రయమ్ములో నెనసి యున్న
యమ్మనమె యమ్ము దానికాయమ్ము లతిన
యమ్ములై తోఁచు దుర్విషయమ్ము లనఘ! 186

టీ. అనఘు = దోషరహితుఁడా! కర్తకున్ = నేనుచేయువాఁడను అని యభిమానించువానికి, తనువు = శరీరము, తానెదృష్టియె=ఆత్మయనెడు నభిమానమే, ధనువు = ధనుస్సు, అనిశముక్ =ఎల్లప్పుడును, గుణత్రయముతోడ్ = సత్త్వరజస్తమోగుణములతో, ఎససియున్న =సంబంధపడియుండగా, అప్పుడమే = ఆమనస్సే, అమ్ము = బాణము. దానికిన్ = బాణమునకు, అతినయమ్ములై = మిగుల రమణీయములై, తోచుదుక్వియమ్ములు = కాసవచ్చుచున్నశబ్దాదులు, ఆయమ్ములు-లక్ష్యములు.

తా. ఓదోషరహితుఁడా! దేహాభిమానయుక్త మైనమనస్సు సర్వానర్థములకును మూలకారణము. "నేను కర్తను భోక్తను" అని యభిమానించువానికి దేహాత్మభావమే ధనుస్సు. సత్వరజస్తమోగుణములతోఁ గూడియున్నమనస్సే బాణము, దుఃఖరూపములయ్యు సుఖమయములై తోఁచుచున్న శబ్దాదులే లక్ష్యములు. కావున దేహాత్మాభిమానము గలకర్త త్రిగుణములతో సంబంధించు మనస్సునకంటెఁ దాను వేఱని తెలిసికొనలేక భ్రాంతుఁడై దుఃఖరూపము లగుశబ్దాదుల సుఖరూపములుగాఁ దలంచుచు, వానిను భవించుటయందే మరగి అదియే సర్వమని తలంచుచు, నాత్మయొక్క యథార్థస్వరూపమును గూర్చి విచారించుటకుఁ గొంచెమైనను ప్రయత్నింపఁడు. ఇట్టివానికి బ్రహ్మజ్ఞానమెట్లు కలుగును? కలుగనేరదు. కావున నన్నిటికంటె మొదలు దేహాభిమానమును విడువవలయును.

అవ. శరీరాభిమానత్యాగమున కుపాయముఁ జెప్పుచున్నాఁడు:—

క. మానస మఖిలంబులకుఁ బ్ర
థానంబు ప్రథానమే ప్రధానము మదిక్
దాని విడిచినను గను మది
తానవమున్ బొంది యంతఁ దా నవిసి చెడున్. 167

టీ. మానసము = మనస్సు, అఖిలంబులకున్ = సమస్తమునకును, ప్రధానంబు = ముఖ్యమైనది (అనఁగా మనస్సు వలననే సర్వమును ప్రవర్తించుచున్నది), మదికిన్ = ఆమనస్సునకు, ప్రధానమే = సత్వరజస్తమోగుణరూపిణి యగుమాయయే, ప్రధానము = ముఖ్యమైనది (అనఁగా ప్రధానము నాశ్రయించియే మనసు సంచరించుచున్నది). దానిన్ =ఆమాయను, విడిచి, ననున్ =పరబ్రహ్మస్వరూపుఁడ నగునన్ను, కనుము = ఆత్మగా తెలిసికొనుము. (మనసు నంతర్ముఖముఁజేయుఁము) ఆది = ఆమనస్సు, అంతన్ = పిదప, తానవమున్ = సూక్ష్మభావమును, పొంది, తాను, అవిసిచెడున్ = శిథిలమై నశించును. (బ్రహ్మమునందు మాయ లేదు; కావున నాధారము లేకపోవుటచే మనసు నశించును)

తా. సర్వమునకును మనస్సే ప్రధానమైయున్నది. మనోజయంబుచే సర్వజయంబు కలుగును; ఆమనస్సునకు త్రిగుణరూపిణి యగుమాయ ముఖ్యము. త్రిగుణములను విడిచి

మనస్సుండదు. మనస్సంతయుఁ ద్రిగుణమయ సంకల్పరూపమే యనుట నిర్వివాదాంశము కదా! కావునఁ ద్రిగుణముల (అనఁగాఁ ద్రిగుణమయసంకల్పముల) జయించిన (అనఁగా "నేను సంకల్పించుటకుఁ గాను. సంకల్పమునకు సాక్షిని" అని దృఢనిశ్చయము చేసి కొనిన-చో) మనోజయము కలుగును. ఈదృఢనిశ్చయము కలుగుట కష్టముకాదు. నీవు (త్వంపదార్థము) భ్రాంతిచే మనస్సు మొదలగువానియందాత్మాభిమానము కలిగియుండు టయే కాని వాస్తవస్థితిలో నాకంటె (బ్రహ్మమునకంటె) వేఱు కావు కదా. కావున ఈవిషయము నెఱింగి ధ్యానించిన నామనస్సు లేక, దేహాభిమానము) క్రమక్రమముగా సూక్ష్మమై యభ్యాసపాటవము కలుగుకొలఁది సంపూర్ణముగా జేణించును. చక్కని యపరోక్షానుభవము కలుగును. ముక్తియు హస్తగత మగును.

ఆ. ప్రకృతి వికృతి డానిప్రకృతి యెటింగి యో
సుకృతి! నన్నుఁ గనుము ప్రకృతి యెఱింగి యో
నాత్మ నెఱుఁగనప్పు డాప్రకృతిమునను
కృతి యొనర్చు చుండు నెపుడు గడఁగి. 138

టీ. ఓసుకృతి=ఓపుణ్యాత్ముఁడా! ప్రకృతి = మాయ, వికృతి = వికారమే (ఈ కనఁబడు భేదము లన్నియును మాయయే), డానిప్రకృతి = డానిస్వభావము, ఎఱింగి = తెలిసికొని, ప్రకృతమునను = ప్రస్తుతకాలమున (లేక తెలిసికొనవలసిన). నన్నుఁ = పర బ్రహ్మస్వరూపుఁడ నైననన్ను, కనుము = తెలిసికొనుము. ఆత్మఁ = ఆత్మస్వరూపమును, ఎఱుఁగునప్పుడు = తెలిసికొనునప్పుడు, ఆప్రకృతియె=ఆమాయయే, ఎపుడు = ఎప్పుడును, కడఁగి=ప్రయత్నపూర్వకముగా, అపకృతి = అపకారమును, ఒసర్చుచుండుఁ = చేయుచుండును.

తా. ఓ పుణ్యాత్ముఁడా! మాయ యనఁగా వికారసమూహమే. ఈవిషయము నెఱింగి యామాయను విడువుము. "నేను మాయకు సాక్షిని కావున నీమాయ సన్నుటదు" అని దృఢనిశ్చయము కలిగి నన్నే (బ్రహ్మమునే) నీయథార్థస్వరూపభూతునిగాఁ జూడుము. ఇట్లు విమర్శపూర్వకముగాఁ దత్త్వమును గ్రహించుటకు నామాయయే సర్వ కాలములయందును భంగము కలిగించుచుండును.

క. ఖంబు సువీ యది విషయసు
ఖంబు సువీ త్రిజగదభిముఖంబు సువీ దుఃఖంబు సువీ యది తద్విముఖంబు సువీ నిరతిశయసుఖంబు కపీంద్రా! 139

టీ. కపీంద్రా = వానరశ్రేష్ఠా! మది=మనస్సు, ఖంబునువీ = ఆకాశమువంటిది శూన్యమ! (అనఁగా స్వతశ్శూన్యమైనది) అది=ఆమనస్సు, విషయసుఖంబువీ = శబ్దాది

విషయముల ననుభవించుటయే స్వరూపముగాఁగలది (అనఁగా బ్రహ్మానందరూపమైనది కాదు), త్రిజగదభిముఖాబుసుమీ = మూఁడులోకములకు నెదురై యుండునది (అనఁగా బహిర్ముఖమైనది). త్రిజగత్ + అభిముఖాబుసుమీ, దుఃఖాబుసుమీ = దుఃఖరూపమైనది సుమా (సుఖమనఁగా బ్రహ్మానంద మొక్కటియే కావున విషయసుఖరూపమైనమనస్సు దుఃఖరూపమైనదే), నిరతిశయసుభాబు = పరిపూర్ణమైన ఆనందము (అనఁగా బ్రహ్మానందము), తద్విముఖంబుసుమీ=ఆమనస్సునకు వ్యతిరిక్తముగా నున్నదిసుమా. (ఆమనస్సు బహిర్ముఖము కావున సచ్చిదానందరూపుడైన బ్రహ్మము దానికిఁ గానఁబడఁడు.)

తా. మఱియు నోవానరశ్రేష్ఠా! మనోజయము కష్టసాధ్యముకాదు. ఏలయనిన మొదట మనస్సుయొక్క స్వరూపమే యభావము. అన్నియు సజ్ఞానకల్పికములే కాని వాస్తవములు కావని ఇదివఱకే చెప్పియున్నాను కదా. "శూన్యమైన ననుభవమునకు వచ్చుట యెట్లు?" అని యనియెదవేమో వినుము భ్రాంతిచే "నేను విషయముల ననుభవించుచున్నాను" అని తలంచుచు నాసంకల్పమును మనస్సనియు, దానికిని దనకును భేదములేదనియుఁ దలంచుచున్నారు; కాని సర్వము నవిద్యాకల్పితమే యగుటచే నభావరూపమే కదా. మఱియు నీమనస్సు బహిర్ముఖ మైనదియే. కావున నాత్మస్వరూపమును జూడనేరదు. కావున నాత్మను బ్రమాణములచే నెఱుంగుటకు వీలులేదు. తన ప్రకాశముచేఁ దానే ప్రకాశించును కాని బ్రహ్మము పరప్రకాశముచేఁ బ్రకాశించువాఁడు కాఁడు. ఈకారణములవలన మనసును సుఖముగా జయింపనగును. "నేను మనసునకు సాక్షిని" అను భావనయైనను "మనసు బొత్తుగనే లేదు" అను భావనయైనను దీనికిఁ (అనఁగా మనోజయమునకుఁ) జాలును. ఈమనోజయ మత్యంతావశ్యకము. అది లేక బ్రహ్మానందము కలుగనేరదు. దుఃఖరూపములగు విషయములనే సుఖరూపములుగా భావించుచు నాత్మానాత్మ వివేకము లేనివానికి బ్రహ్మానందము కలుగదు కదా. "అహం బ్రహ్మాస్మి" యనునదికూడ చిత్తవృత్తియే యనుటకు సంశయము లేదు. అయినను వాస్తవ స్థితినిఁబట్టిచూచిన, నట్టి చిత్తవృత్తియుఁ భేదము నాశ్రయించి వచ్చినదియే కదా! వేలి కొన తన్నుఁ దాను స్పృశింపనేరనియట్లు, చిత్తము తనకంటె వేఱుగాని పరమాత్మను తెలిసికొనలేదనుట నిర్వివాదాంశము.

క. వినువీథికెగయంగున
ఘనఘన మై విభువు సర్వగత మై తగుఁజే
తనుఁ దనుఁ దనతనువున్నఁ గని
ఘనుమనుజుని బ్రతుకుబ్రతుకు మారుతతనయా! 140

టీ. మారుతతనయా = వాయుపుత్రా! వినుము. విభువు = పరమాత్మ, వినువీథి తెఱంగునన్ = ఆకాశమువలె, ఘనఘనమయి = దట్టమై, సర్వగతమయి = అన్నిపదార్థముల యందును వ్యాపించినదియై, తగున్ = ఒప్పుచున్నది, చేతనున్ = అజ్ఞానస్వరూపుఁడగు పరబ్రహ్మమును, తనున్ = తనయుగా (జీవునిగా), తనతనువునన్ = జ్ఞానమయశరీరమునందు, కని=చూచి, మను...బ్రతుకు-మను = బ్రతుకునట్టి, మనుజుని = మనుష్యునియొక్క, బ్రతుకు=జీవనమే, బ్రతుకు=జీవనము.

తా. ఓవాయుపుత్రా! మఱియొకవిషయమును వినుము. పరబ్రహ్మము ఆకాశమువలె సర్వద్రవ్యములతోఁగూడి మిగుల దట్టమై సర్వవ్యాపకుఁడై యున్నాఁడు. అట్టి యజ్ఞానస్వరూపు నాత్మాభిన్ననిఁగా జ్ఞానమయశరీరమున (అనఁగా ననుభవజ్ఞానముచేఁ జూచుచు జీవన్ముక్తుఁడై బ్రతుకు మనుష్యునిబ్రతుకే బ్రతుకు. తక్కినవారలు నిరర్థకజీవనులు.

క. సారాసారవిచార వి,హారదుఁ డగుసుకృతి వికృతిజనికృతితతికిన్
హారదనీరదసారవి,దూరవియత్తలముభంగిఁ దోలఁగి వెలుంగున్.

టీ. సార...దుఁడు-సార = సారభూతమయినట్టియు, అసార = నిస్సారమైనట్టియు బ్రహ్మప్రపంచములనుగూర్చి, నిచార = విచారించుటయందు, విహారదుఁడు = నేర్పరి, అగుసుకృతి=అయిన పుణ్యాత్ముఁడు, వికృతి...తికిన్-వికృతి = వికారములయొక్కయు (లేక వికృతి యని చెప్పఁబడుచున్న మాయవలన), జని = పుట్టిన, కృతి = కార్యముల యొక్క (అనఁగా మనోబుద్ధ్యాదులయొక్క), తతికిన్ = సమూహమునకు, హారద...భంగిన్-హారద=శరత్కాలసంబంధమైన, నీరద=మేఘములయొక్క, వార = సమూహమునకంటె, విదూర = దూరమైన (అనఁగా మేఘములులేని), వియత్తలముభంగిన్ = ఆకాశమువలె, తోలఁగి=ప్రత్యేకమై, వెలుంగున్ = ప్రకాశించును (ఇచ్చట "హారద నీరద" అను మొదలగు నుపమానవాక్యముచే, పరబ్రహ్మ మెప్పటికి నాకాశమువలె నసంగుఁడైయే యున్నాఁడనియు, అజ్ఞానదశయందుఁ బ్రపంచము బ్రహ్మసాక్షాత్కారమును నిరోధించును గాని జ్ఞానదశయం దట్లు చేయదనియుం స్పష్టము చేయఁబడినది).

తా. "ఇది (బ్రహ్మము) సారభూతమైనది, ఇది (ప్రపంచము) నిస్సారమైనది" అని బాగుగ విచారించి తెలిసికొనిన మహాత్ముఁడు శరత్కాలమేఘములతో సహితము సంబంధములేక ప్రకాశించు నాకసమువలె, మాయతోను దానినుండి పుట్టిన మనోబుద్ధి చిత్తాహంకారాదులతోను సంబంధములేక సర్వవ్యతిరిక్తుఁడై ప్రకాశించును. పరోక్ష జ్ఞాన మున్నప్పటికిని యపరోక్షజ్ఞానము దృఢ మగునంతవఱకు మాయ కొంత కొంత ప్రతిబంధమును కలిగించుచునేయుండును. కావున నభ్యాసపాటవమువలన క్రమ క్రమ

ముగా జ్ఞానమును దృఢము చేసికొనవలయును. అప్పుడు శర్కరాకాలమునందలి మేఘ ములు స్వచ్ఛములగుటచే నాకాశము నావరించియుం దానికి నప్రత్యక్షత్వమును గలిగింప నట్లు మాయయయున్నను బ్రహ్మమున కప్రత్యక్షత్వమును గలిగింపదు. జీవన్ముక్తియందు ప్రారబ్ధకర్మ మనుభవింపఁబడవలసి యుండుటచేత నవిద్య (లేక మాయ) సంపూర్ణముగ నశించుటకు వీలులేదు. 'నేను కర్తను నేను భోక్తను" అను నభిమాన మొక్క లేకున్నను ఫలానుభవము భేదములేక గలుగనేరదు కదా. కావున "మాయయున్నను జీవన్ముక్తికి ప్రతిబంధములేదు అపరోక్షానుభవమునకు మాసిలేదు. వివేకప్రభావమువలన నామాయ బ్రహ్మమున కప్రత్యక్షమును గలిగింపఁజాలదు" అని మాత్రమే నొక్కి చెప్పవచ్చును. "నేను సర్వసాక్షిని"అనుచుండ మాయయుండినచేమి? తొలఁగిన చేమి? సాక్షికి సాక్ష్యము యొక్కవికారము లంటుట యసంభవము కదా.

క. పరమై సురుచిరమై సుఖ,కరమై తగు మానసాదికరణావళి స
త్పరమా పరమా దరమా,స్థిరమోదాకరసదాత్మధీరతి గలుగన్. 142

టీ. స్థిర...ధీరతి-స్థిర=శాశ్వతమైన, మోదాకర=బ్రహ్మానందమునకు స్థానమను, సత్=సత్యస్వరూపుఁడే (లేక బ్రహ్మమే), ఆత్మ=తా ననెడు;ధీ=జ్ఞానమునందు(యొక్క), రతి=ఆసక్తి (లేక కూడిక), కలుగన్=జనించెనేని, మాన...వళి-మానస = మనస్సు, ఆది = మొదలగు, కరణావళి = ఇంద్రియసమూహము, పరమై = జ్ఞానవంతమగుటచే గొనియాడఁదగివదియై, సురుచిరమై = పూర్వమువలె బొధించునది కాకుండుటచే మనో హరమై, సుఖకరమై = బ్రహ్మానందము ననుభవింపఁజేయుంచుంటచే సంపూర్ణసుఖమును గలిగించునదియై, తగున్=ఒప్పును. (ఏలయనఁగా), పత్పరమా-సత్ = బ్రహ్మమునకంటె పరమా = ఆయింద్రియపంక్తివేఱా? (కాదనుట) ఆ యింద్రియపంక్తి బ్రహ్మమునకంటె వేఱే యనినచో నది యాయనకంటె శ్రేష్ఠమైనదా? పరమాపరమా-పరమా = జ్ఞానరూప ముగాఁ గనఁబడుచుండుటచేతను, అంతర్ముఖమై పరబ్రహ్మమును దెలిసికొనునట్లు తోఁచు చుండుటచేతను, ఆయింద్రియపంక్తి బ్రహ్మమునకంటె వేఱేయనినచో నది యాయన కంటె శ్రేష్ఠమనియదా? దరమా = అల్పమైనదా (శ్రేష్ఠమైనదనినచో నది బ్రహ్మమును బ్రకాశింపఁజేయంనని చెప్పవలయును. ఆట్లు చెప్పిన నసవస్థాదోషము వచ్చు నని ఇది వఱకే చెప్పియున్నాము. అట్లు కాక యింద్రియసమూహము బ్రహ్మమునకంటె తక్కువ (అనఁగా నల్పప్రకాశము కలది) యనినచో నది బ్రహ్మమును బ్రకాశింపఁజేయునను భ్రాంతి యగును. కావున బ్రహ్మప్రకాశమే ఇంద్రియప్రకాశ మనియుం, ఉపాధివశము వలన నల్పముగాఁ గానవచ్చుచున్నదనియు, ఇంద్రియబ్రహ్మ లొక్కటియె యనియుం చెప్పవచ్చును.)

తా. "శాశ్వతుఁడును, ఆనందరూపుఁడును అగు బ్రహ్మమే నేను" అను నపరోక్ష జ్ఞానము దృఢమగునేని యప్పుడు మనసు మొదలగు ఇంద్రియసమూహము అంతర్ముఖ మగుటచేఁ బ్రళంసాయోగ్యమై తనయంచున్న ప్రకాశము బ్రహ్మప్రకాశమే యను జ్ఞానము కలదగుటచేఁ బూర్వమునకంటె నధికముగాఁ బ్రకాశించునది బ్రహ్మానందమును అనుభవింపఁజేయునది యగుటచేఁ బూర్వమువలె (అనఁగా విషయాభిముఖమై యున్న ప్పటివలెఁ గాకఁ బరమానందకరమై) ప్రకాశించును. వాస్తవస్థితిలో నీయింద్రియ సమూహము బ్రహ్మమునకంటె వేఱు కానేరదు. "ఈయింద్రియసమూహము బ్రహ్మ మునకంటె వేఱే" యనిన నప్పుడు రెండు ప్రశ్నలు వేయవలసియున్నవి. ఏకి యనిన: ఆయింద్రియసమూహము బ్రహ్మమునకంటె నధికమైనదా? యల్పమైనదా? అధికమనిన: ననవస్థాదోషమువచ్చు నని ఇదివఱకే నిరూపించియున్నాను. అల్ప మనిన: నాయింద్రి యములు భౌతికములగుటచే నందుఁ బ్రతిఫలించిన బ్రహ్మప్రకాశము అల్పముగఁ గాన వచ్చుచున్నదనియుఁ, వాస్తవస్థితిలో నాయింద్రియసమూహమునకును (అనఁగా అందలి ప్రకాశమునకును) బ్రహ్మమునకును భేదము లేదనియుఁ జెప్పవచ్చును. కావున నింద్రియ సమూహమునకు బ్రహ్మమునకును భేదము కల దని సాధించుటకు నేయుక్తియును లేదు. భేద మనునదియే భ్రాంతికల్పితము. భేదమును తెలిసికొనవలయు ననిన మొట్ట మొదట రెండువస్తువులనుగూర్చి తెలియవలెను. రెండువస్తువులనుగూర్చి లలియువలె ననిన మొట్టమొదట భేదమును తెలిసికొనవలయును. రెండువస్తువు లున్న వని తెలిసినచే కాని "ఈరెంటికి నీభేదము కలదు" అని తెలియదు. "ఈరెంటికిని భేదము కలదు" అని తెలిసినచే కాని "ఇవి వేఱువేఱువస్తువులు" అని తెలియదు. ఇది యనుభవసిద్ధమే కదా! కావున భేదమును నిర్ణయింపవలయు ననిన ననోన్యాశ్రయ దోషము (రెండు పదార్థము లొకదాని నొకటి యాశ్రయించియుండు ననోన్యాశ్రయదోషము) వచ్చుటచే నది (భేదము) భ్రాంతికల్పితమే కాని వాస్తవమైనది కాదని ఏర్పడు చున్నది. వాస్తవమైనదానిని నిర్ణయించునప్పుడు ఇట్టిదోషములు రావు కదా. కావున భేదమనునది యెప్పటికిని లేదని తెలిసికొనవలయును.

క. తరమా పరమానందే,తరమా జగమనుచుఁ జూడ ధర మూఢునకా
పరమార్థము దెలియుట దు,ష్కరమాగుగుకరుణవడయుసర్వజ్ఞునకున్.

టీ. ధరన్ = భూమియందు, మూఢునకున్ = జ్ఞానశూన్యుఁడగువానికి, జగము = ప్రపంచము, పరమానందేతరమా-పరమానంద = పరమానందరూపుఁ డగుపరబ్రహ్మమున కంటె, ఇతరమా = వేఱుకాదా! అనుచున్ = అని, చూడన్ = విచారించుటకు (లేక, తెలిసికొనుటకు), తరమా = శక్యమా (కాదనుట)? గురుకరుణ = సద్గురుని యనుగ్రహ

మును, పడ బడు...నకుక్ -పడయు = పొందిన, సర్వజ్ఞునకుక్ = జ్ఞానికి, ఆచరమార్థమున్= ఆయథార్థస్థితిని (అనగా: బ్రహ్మప్రపంచము లొక్కటేయొ యట యథార్థమైనది). తెలి యుట = తెలిసికొనుట, (దుష్కరమా = కష్టమా?; కాదు

తా. "ఈజగత్తు పరమానందరూపుడగు బ్రహ్మముకంటె వేఱు కాదు. అని తెలిసికొనుట యజ్ఞానికి శక్యము కాదు. కావున వాస్తవమైన ప్రపంచబ్రహ్మాల వేఱు వేఱుగనే చూచుచుండుట; భ్రాంతి నొందుచుండుట. గురుకరుణను బడసిన మహాత్ము నకు నాపరమార్థము తెలియుట మిక్కిలిసులభము. కావ్రున నభికాంక్షి యగు వాడు పర మార్థజ్ఞానమునకై సద్గురువు నుపాసింపవలయును.

వ. అని యివ్విధంబున నుపదేశించి హనుమంతునితో శ్రీరాము
చంద్రుండు మఱియును. 144

టీ. అని యివ్విధంబునక్ =అని యీప్రకారముగా, ఉపదేశించి=ఆత్మానుభవము నకు దేశకాలనియమములు లే వనిచెప్పి, హనుమంతునితోక్, శ్రీరామచంద్రుడు, మఱియును.

తా. ఓ గౌరీ! ఆరూఢుని విషయమునుగూర్చియు సద్గురువు నుపాసించుట యావశ్యక మనుటనుగూర్చియు శ్రీరామచంద్రుడు ఆంజనేయుల నుపదేశించి శిష్యుని తెఱంగు పివరించువాడై మఱియు నిట్లనియె.

అవ. పరమేశ్వరుడు మఱియు నీక్రిందివిధముగా శ్రీరాముడుపదేశము (ఆరూఢునిగూర్చిన యుపదేశము) నుపసంహరించుచున్నాడు:—

ఉ. మాయను మిథ్యగాఁ దెలియుమా యనుఁ బరకృత మెల్లఁ గల్లసు
మ్మా! యసు మేను నే ననకుమా యను సాక్షిని నీవు చూచుకో
మ్మా! యనుఁ జూడఁగా నితరమా? యసు నే నని నిశ్చయించుకో
మ్మా! యనుఁగాకపోనితరమా? యసునుమాసమునూనుమా! యసున్.

టీ. మాయక్ =మాయను, మిథ్యగాక్ =ఉన్నట్లు తోఁచుచు యథార్థముగా లేని దానినిఁగా, తెలియుమా = తెలిసికొనుము. అనుక్ = అని చెప్పుచు. పరకృతమెల్లన్-పరత్ = ఆమాయచేత, కృతమెల్లన్ = కల్పింపఁబడిన యీప్రపంచ మంతయును, గల్లసుమ్మా= అసత్యము సుమా, అనుక్ =అని చెప్పుచు. మేను నే ననకుమా=శరీరము నాత్మగాఁ దలంప వలదు, అనుక్, నీవు, సాక్షిని = శరీరేంద్రియాదులకు ప్రవృత్త యగుకూటస్థుని, చూచు కొమ్మా = అంతర్ముఖ మైనమనస్సుతో విచారించుకొనుము. అనుక్, చూడఁగాక్ = లట్లు విచారింపఁగా, ఇతరమా=కూటస్థునికంటె నీకు వేఱా, అనుక్, నే నని నిశ్చయించుకొమ్మా= అట్లగుటచేత ఆసాక్షి యగుకూటస్థుఁడే ఆత్మ యని నిశ్చయించుకొనుమా. అనుక్,

కాకపో=ఆసాక్షి నీవు కాకపోవుటకు, ఇతరమా=ఆ సాక్షికంటె నీవు వేఱా (రెండు జ్ఞానములు కల వనిన వానిలో నొకదానికంటె మాఱి యొకదానికి భేదము నిర్ణయించు టకు వీలు లేదు కావున జ్ఞాన మొక్కటియె యని చెప్పట యుక్తియుక్తము. ఈకారణ ములవలన జ్ఞానస్వరూపుఁ డగుసాక్షికంటె జ్ఞానరూపుఁడ వగునీవు వేఱు కానేరవు.) అను మానము=సంశయమును, మానుమా=విడువుము, అనుక=అని యుపదేశించును.

తా. ఓ పార్వతీ! మఱియు నాశ్రీరాముఁడు "ఓ ఆంజనేయా! మాయ యసత్య మని తెలిసికొనుము" అనియు, "అది చేయుంకార్యము లన్నియు నసత్యములే సుమా" యనియు, "శరీరము నాత్మఁగ భావింపవలదు" అనియు, "నీవు శరీరాదులకు సాక్షివికాని శరీరాదిరూపుఁడవు కావు. ఈవిషయమును అనుభవపూర్వకముగఁ దెలిసికొనుము" అనియు, "ఇట్లు సాక్షిని గ్రహించినవానికంటె నీవు వేఱుగానున్నావా చూచుకొనుము" అనియు, "ఆసాక్షిని ఆత్మఁగా నిశ్చయించుకొనుము" అనియు, "నీవు సాక్షివికాకపోవు టకు నేహేతువును లేదు. కావున సంశయములను విడువుము" అనియు, నుపదేశించి యాతని సంశయముల నెల్ల దీర్చెను.

ఆరురుక్షుని లక్షణము

వ. అని వెండియు నిట్లనియె నిదియారూఢునిప్రకారం బింక నారురు క్షునిమార్గంబు వివరించెద. 146

టీ. అని = ఇట్లు చెప్పి, వెండియంక = మరల, ఇట్లనియెక = ఈక్రిందివిధముగా చెప్ప నారంభించెను. ఇది = ఇంతవఱకు చెప్పినయనుభవము, ఆరూఢునిప్రకారంబు = బ్రహ్మానుభవశుద్ధి కలిగినవానివిధము, ఇంకక = ఇఁకమీఁద, అరురుక్షునిమార్గంబు=క్రమ క్రమముగా జ్ఞానభూమికల నవలంబించి బ్రహ్మానుభవసిద్ధినిఁ బొందఁదలఁచినవానియొక్క పద్ధతిని, వివరించెదక = చెప్పెదను.

తా. ఓ గౌరీ! ఇట్లు యోగారూఢుఁ డగుమహాత్ముని విధమును వివరించి సంశయ ములనెల్లఁ దీర్చి యారురుక్షునివిధమును (యోగసిద్ధి నొందవలసిన పురుషుని ప్రకార మును; అనఁగాఁ: నెట్టివాఁడు యోగసిద్ధి నొందునో యావిషయమును) జెప్పఁ బ్రతిజ్ఞఁ జేసెను.

తత్ప్రోపదేశార్హుం డగునారురుక్షుని లక్షణము

అవ. శ్రీరాముఁడు ఆరురుక్షునివిధము యోగసిద్ధిని గోరువాఁ డెట్లుండవలయునో దానిని జెప్పువాఁడై మొదట "ఎట్టివానికి తత్త్వజ్ఞానము నుపదేశింపవలయును" అను విషయమును వివరించుచున్నాఁడు:—

సర్వతఃప్రాసనీసము:—

అస్తోకసద్గురూపాస్తిచే సకలవి
ధ్వస్తకామండు నిరస్తమోహుండు
డస్తంగతాశుండు డపాస్తలోభుండు స
న్యస్తరోషుండు విస్రస్తమదుండు
గ్రస్తనిస్తుల్యేంద్రియస్తోముఁ డక్రాంత
విస్తారితవిధిప్రశస్తుఁ డగుచు
స్వస్తిస్వమస్తకన్యస్తనిజాచార్య
హస్తాబ్జవికసితవిద్వస్తుతత్త్వుఁ
తే. డమితశమదమముఖగుణసముదయయుత
సుముఖసమరసవిమలశ్వాత్మకులుఁ డఖిల
విషమవిషయసకలుపసేవయవిముఖుఁ
డైనమేథావి తత్త్వబోధార్హుఁ డనఘ! 147

టీ. అనఘ=పాపరహితుఁడా! అస్తోక...స్తిచే=అస్తోక=అధికమైన, సద్గురూపా స్తిచే=గురుచరణసేవచేత, సక...ముండు-సకల=ఎల్లప్పుడును, విధ్వస్త=పోఁగొట్టఁబడిన, కామండు = కామము గలవాఁడును, నిరస్తమోహుఁడు - నిరస్త = నిరాకరింపఁబడిన, మోహుఁడు = అజ్ఞానము గలవాఁడు, అస్తంగతాశుండు = నశింపఁజేయఁబడిన యాశగలవాఁడును, (కామ మనఁగా సామాన్య మనఁదెచ్చు; ఆశ యనఁగా నమిత మగు నభీలాష. ని. "ఆశాధిగత తృష్ణమోహ") అపాస్తలోభుండు - అపాస్త = తొలఁగింపఁబడిన, లోభుండు = లోభము గలవాఁడు, సన్యస్తరోషుండు = విడువఁబడినక్రోధము గలవాఁడు, విస్రస్తమదుఁడు - విస్రస్త = జాఱిన, మదుఁడు = మదము గలవాఁడు, గ్రస్త...మాఁడు - గ్రస్త = లోఁబఱిచుకొనఁబడిన, నిస్తుల్య=నీచమైన, ఇంద్రియ = జ్ఞానేంద్రియ కర్మేంద్రియములయొక్క, స్తోమఁడు = సమూహము గల వాఁడు, అక్రాం...స్తుఁడు-అక్రాంత=ఎల్లప్పుడును, విస్తారిత=అభివృద్ధిఁ జేయఁబడిన, విధి=యజ్ఞదానతపోరూపము లైనకర్మలచేత, ప్రశస్తుఁడు=కొనియాడఁదగినవాఁడు, అగు చున్=అయి, స్వస్తి...త్వుఁడు-స్వస్తి=మంగళకరమైనట్టియు, స్వమస్తక=శ్రీశశిరమునందు, న్యస్త=ఉంచఁబడినట్టియు, నిజాచార్య=సద్గురువులయొక్క, హస్తాబ్జ=కరకమల ప్రభావము చేత, విదిత=తెలియఁబడిన, ఛద్వస్తు=జ్ఞానస్వరూపుఁడగుపరమాత్మునియొక్క, తత్త్వుఁడు= యథార్థస్వరూపముగలవాఁడు, అమిత..లుఁడు-అమిత=అపరిమితమై లైనట్టియు, శమ దమముఖ=శమము దమము మొదలుగాఁ గలిగినట్టియు, సగుణసముదయయుత=సద్గుణ

సమూహాములతోఁగూడిన, సుముఖ=ప్రసన్నమైన, సమరస = సమబుద్ధితోఁ గూడిన, విమల = నిర్మలమైన, హృత్కమలుఁడు = హృదయకమలము గలవాఁడు, అఖిల... ముఖుఁడు-అఖిల = సమస్తములైన, విషమ=విరుద్ధము లైనట్టియు, విషసము=విషముతో సమానములై పరిణామకాలమున దుఃఖమును గలిగించునట్టియుం, సకలుష=మాలిన్యముతోఁ గూడినట్టియు, విషయ=శబ్దాదివిషయములకు, విముఖుఁడు = అభిముఖము కానివాఁడు, ఐనమేధావి=అయినట్టిబుద్ధిమంతుఁడు, తత్త్వబోధార్హుండు=బ్రహ్మోపదేశమునకుఁ దగిన వాఁడు, అగుక.

తా. ఓదోషరహితుఁడా! సద్గురు నుపాసించుచు ఆయుపాసనబలమువలన కామాదిశత్రువులను సర్వేంద్రియములనుజయించి వేదోక్తవివిధకర్మల నాచరించి నిర్మల చిత్తుఁడై గురుకరుణచే హస్తమస్తకసంయోగమువలన క్షరమునుండి యక్షరపురుషుని వేఱు చేయఁగలసామర్థ్యముకలవాఁడై శాంతి దాంతి మొదలగుసుగుణములచేఁ బ్రసన్న మగు హృదయము గలిగి సర్వసమభావముతో వర్తించుచు, నాత్మానుభవవిరుద్ధములును మొదట నంత దుఃఖకరములు కాకున్నను విషమువలె పరిణామసమయమున మిగుల దుఃఖము గలి గించునట్టిశబ్దాదులపై నాశలేక పరమవైరాగ్యసంపన్నుఁడై యుండువివేకి "తత్త్వమసి"= "ఆబ్రహ్మమే నీవు" అను యథార్థస్థితి నుపదేశింపఁదగును.

సాధకునిలక్షణము

అవ. ఇట్లు ఉపదేశమున కర్హుఁడగువాని స్వరూపమును జెప్పి సాధనాప్రకార మును వివరించుచు సాధకుని స్వరూపము నిరూపించుచున్నాఁడుఃఁ—

సర్వతఃప్రాససీసము:—

మేధావి మొదలఁ దా సాధూక్తశాస్త్రాది
సాధనాసాధితబోధుఁ డై స
దా ధీంద్రియముల నిరోధించి మనములో
శోధించి కామసుక్రోధముఖవి
రోధియూథంబుల వేధించి బాధించి
బాధయోగ్యాఖిలోపాధులను ని
షేధించి సర్వనిషేధావధీభూత
సాధిభూతాధిదై వాధియజ్ఞ

తే. బోధమయనిరుపాధికాగాధలసద
బాధకానందవిమలపాథోధి యగుచు
వ్యాధుల మహోధుల జయించునట్టిఘనస
మాధిసుఖలోలుఁ డగ్గువాఁడె సాధకుండు. 148

టీ. మేధావి = బుద్ధిమంతుఁ డగువాఁడు, మొదలఁ = మొదట, తాఁ = తాను, సాధూ...ధుఁడై-సాధు = సత్పురుషులచేత, ఉక్త = ఉపదేశింపఁబడిన, శాస్త్ర= వేదాంతశాస్త్రము, ఆది = మొదలైన, సాధన = సాధనములచేత, ఆసాధిత = పరిపూర్ణ ముగా సాధింపఁబడిన, బోధుఁడై = బ్రహ్మజ్ఞానముగలవాఁడై, సదాధీం ..ములఁ-సదా = ఎల్లప్పుడును, ధీంద్రియములఁ = బుద్ధిని జ్ఞానేంద్రియములను, నిరోధించి = నిర్బంధించి (నిశ్చలములఁ జేసి), మనములోఁ శోధించి = మనస్సునందు విమర్శించి, కామ...బులఁ- కామ=కామము, సుక్రోధ = అరిషడ్వర్గములలో మొదట గణింపఁబడిన క్రోధము, ముఖ= మొదలైన, విరోధియూథంబులఁ = ఆంతరశత్రుసమూహమును, వేఱించి = భంగించి, బాధించి = ధ్వంసముఁజేసి, బాధ...ధులను-బాధ = బాధించుటకు, (అనఁగా: ఉన్నట్లు తోఁచుచుండినను లేనివిగా నిశ్చయించుటకు), యోగ్య = తగిన, అఖిల = సమస్తమైన, ఉపాధులను = ప్రపంచమనెడు నుపాధులను, నిషేధించి = భ్రాంతిపుట్టించే దొలఁగించి, సర్వ...గుచుఁ - సర్వ = సమస్త మైన (పదార్థములను), నిషేధ = నిషేధించినపిమ్మట, అవధీభూత = మిగిలిన, సాధిభూత = శబ్దస్పర్శరూపరసగంధములతోఁ గూడినట్టియును, ఆధిదైవ=ఇంద్రియాదిదేవత లగుదిక్కులు వాయువు మొదలగువానితోఁ గూడినట్టియు, ఆధియజ్ఞ = శరీరముల నాశ్రయించియున్న క్షేత్రజ్ఞాదీంద్రియములతోఁ గూడి నట్టియు, బోధమయ = జ్ఞానరూపుఁ డైనట్టియు, నిరుపాధిక = ఉపాధులవలనఁ గలుగు భేద మేమియుంలేనట్టియు, అగాధ = గంభీరుఁడైనట్టియుఁ, లసత్ = ప్రకాశించుచు న్నట్టియు, అబాధక = బాధ లేనట్టియుఁ, ఆనంద = బ్రహ్మానందమనే, విమల = నిర్మలమైన, పాథోధియగుచుఁ = సముద్రమై (అనఁగా బ్రహ్మానందరూపుఁడై), వ్యాధులఁ = శరీర సంబంధము లగుజ్వరాదులను, మహోధులఁ = అంతకంటెఁ దీవ్రములైన మనోవ్యథను, జయించునట్టి = నశింపఁ జేయునట్టి (లేక తిరస్కరించునట్టి), ఘన...వాఁడై-ఘన=అధిక మైన, సమాధి = నిర్వికల్పసమాధియందలి, సుఖ = ఆనందానుభవమునందు, లోలుఁ డగుఁ = ఆసక్తిగలవాఁడు (ఓల లాడువాఁడు) అగును. వాఁడై=ఆట్టివాఁడై, సాధకుండు= బ్రహ్మానుభవమును (లేక సాంఖ్యయోగమును) సాధించువాఁడు.

తా. బుద్ధిమంతుఁ డగువాఁ డీవిధముగా సద్గురునియనుగ్రహమును బడసి యత్న పూర్వకముగా నుపదేశింపఁబడినవాక్యములవలనను శాస్త్రసహాయమువలనను చక్కనిజ్ఞాన మును సంపాదించి పిదప స్వానుభవమునకునై ప్రయత్నింపవలయును. జ్ఞానము కలిగి నను అది దృఢ మగుటకై కొంత ప్రయత్న మావశ్యకము. ఆప్రయత్న మెట్లు సేయ వలయు ననిన: మొట్టమొదట మనస్సును దానిసాహాయ్యముచే నింద్రియములను నిగ్ర హింపవలయును. పిదప మనస్సును వివేకముచే నిర్మలము చేసి కామక్రోధాదివిరోధులను ధ్వంసముచేయవలయును. ఇట్లు సంపూర్ణమగు చిత్తశాంతిని సంపాదించి క్రమక్రమముగ

నుపాధుల నన్నిటి "నేతి నేతి" = "ఇది కాదు ఇది కాదు" అనుమహావాక్యముచే నిషేధించి, యట్లు నిషేధింపఁగా శేషించిన బ్రహ్మము నాత్మగాఁ దెలిసికొనవలయును. ప్రపంచ మంతయు బ్రహ్మమున కుపాధి. మాయయుపాధి నాశ్రయించియే "ప్రపంచ మునఁ గలభేదము లాత్మకుఁ గలవు" అని భ్రాంతి నొందుచున్నాఁడు. ఇట్లు కాక మొట్టమొదట "మాయుపాధులు బ్రహ్మము కాదు" అని నిశ్చయించి యానిశ్చయము వలన "బ్రహ్మము ఏకరూపము. ఉపాధిభేదములతో నాయనకు సంబంధము కలుగదు" అని నిశ్చయించుకొనవలయును. శబ్దాదివిషయములతోను ఇంద్రియాదిదేవతలతోను ఇంద్రియములతోను (అనఁగాఁ సకలవిధ మగు స్థూలసూక్ష్మప్రపంచములతో) నా బ్రహ్మము కలసియే యున్నది. వాస్తవస్థితిలో నీప్రపంచ మజ్ఞానకల్పితము కావున జ్ఞాన ముచే బాధింపఁబడును. ఇట్టిది త్రికాలములయందు నసత్యమే యని ఇదివఱకే చెప్పియున్నాను. ఈకారణమువలన నుపాధుల నాశ్రయించి యున్నవికారములను పర బ్రహ్మము నంటు ననుటయే యసంభవము. మఱియుం బ్రహ్మము జ్ఞానరూపుఁ డగుటచే నాయనకు దృశ్యగతవికారము లేవియుఁ బొత్తుగ నంటవు. ఇట్లగుటచే "బ్రహ్మమున కుపాధికలదు. వికారము లాయనకుస్పృశింపవు" అనుటకంటెను "బ్రహ్మమున కుపాధియే లేమ; ఆయన యెప్పటికిని నిర్వికారుఁడే" యనుట యుక్తముగ నుండును. ఉపాధు లెప్పటికిని నసత్యములే. కదా! ఈవిధముగ బ్రహ్మమును నిర్ణయించి యతిగంభీరుఁ డైనట్టియుఁ బ్రకాశమానుఁ డైనట్టియు (జ్ఞానరూపుఁ డైనట్టియు) నిత్యుఁ డగుటచే నెప్పటికిని బాధ నొందనట్టియు నానందరూపుఁ డైనట్టియుం నాబ్రహ్మమునకంటెఁ దాను వేఱికాఁ డని నిశ్చయించుకొనవలయును. ఇట్లు నిశ్చయించుకొని సకలవిధము లగుశారీరమానసికతాపముల ధ్వంసము చేయునట్టి నిర్వికల్పసమాధి నాశ్రయింపవల యును. అదియే స్వానుభవము. ఇట్టియనుభవము కలవాఁడె సాధకుఁడు. వానికే జీవన్ముక్తి దొరకును. కృతార్థత కలుగును.

సర్వతఃప్రాససీసము.—

శ్రీసదాచార్యానుశాసనాభిజ్ఞుఁ డ
బ్జాసనాసీనుఁ డజ్జాసనాది
వాసనా రాయణోపాసనామ్నాయాంత
రాసనా వాసితోల్లాసహృదయుఁ
డై సనాతనసరాభాసనానార్థావ
భాసకాసందసత్త్వాసమాన
ధీసాక్షివచ్చిదాభాసైక్యసంతకా
భ్యాసవివర్జితాయాసుఁ డగుచుఁ

తే. గాసువీసంబులకై సుదతీసుతార్థ
దాసదాసీజనములపై నాసఁ జేసి
మోసపోవక దోసము ల్లోసికొనక
వాసుదేవాత్ముఁ డై చిద్విలాసుఁ డగుచు. 149

టీ. శ్రీసదా...జ్ఞుఁడు - శ్రీ = శోభాయుక్తుఁడైన, సదాచార్య = సద్గురువు యొక్క, అనుశాసన=ఆజ్ఞను (లేక ఉపదేశమును), అభిజ్ఞుఁడు = బాగుగా గ్రహించిన పురుషుఁడు, అబ్జాసనాసీనుఁడు=పద్మాసనమునఁ గూర్చున్నవాఁడు, అబ్జాస...యుఁడు-అబ్జాసన=బ్రహ్మదేవుఁడు, ఆది=మొదలైనదేవతలకు, వాస = నివాసభూతుఁడైన, నారాయణ = పరబ్రహ్మము యొక్క, ఉపాసనా = ఉపాసనచేత, ఆమ్నాయాంతవాసనా = వేదాంతశాస్త్రజ్ఞానముచేతఁ గలిగినసంస్కారములచేత, ఆవాసిత = నివసింపఁబడిన, ఉల్లాస=సంతోషముగల, హృదయుఁడై = మనసుగలవాఁడై, సనా . సుఁడు-సనాతన= అనాది యైనట్టియు, నిరాభాస = ఛాయారహితుఁ డైనట్టియుఁ, నానా=పలువిధములైన, అర్థ=విషయములను, అవభాసక=ప్రకాశింపఁజేయునట్టియు, ఆనంద = ఆనందరూపుఁ డైనట్టియు, సత్య = సత్యస్వరూపుఁ డైనట్టియుఁ, అసమాన = సాటిలేనట్టియు, ధీ = బుద్ధికి, సాక్షి=ద్రష్టయైనట్టియు కూటస్థునితోఁ, వర = శ్రేష్ఠుఁడైన, చిదాభాస = జీవునకుఁగల, ఐక్య = స్వభావసిద్ధ మగు నేకార్యమును (అనఁగా: నేకత్వధ్యానమును), సంతత = ఎల్లప్పుడును, అభ్యాస = అభ్యసించుటవలన, వివర్జిత = పోఁగొట్టఁబడిన, ఆయాసుఁ డగుచున్=సంసారదుఃఖముగలవాఁడై, ధనాంబులపై = ధనము మొదలైనను, సుపతీ ...పై-సుదతీ=స్త్రీలు, సుత=పుత్రులు, అర్థ=స్వలాభము, దాస=దాసులు, దాసీ=దాసీలు, జనములపై = బంధువులు మొదలైనవారిపై, ఆసఁ జేసి = అభిలాష నుంచుకొని, మోసపోవక = ఆత్మజ్ఞానశూన్యుఁడై చెడక, దోసములు = భార్యాపుత్రాదులకొఱకై ధనార్జనాదులయందు వివిధము లగుపాపములను, మోసికొనక = చేయక, వాసుదేవాత్ముఁడై = బ్రహ్మరూపుఁడై, చిద్విలాసుఁ డగుచున్ = జ్ఞానరూపముతోఁ బ్రకాశించుచు.

సర్వతోభద్రాసనీసము :—

శిష్టవరేణ్యసర్దిష్టోపదిష్టార్థదిష్టవిశిష్టసంతుష్టుఁ డగుచుఁ
గష్టమై మూఢసంజుష్టమై త్రిగుణసంశ్లిష్టమైపరమనికృష్ట మగుచు
దుష్టమై పరఁగునీవ్యష్టిసమష్టిరూపాష్టప్రకృతిమయాదృష్టజగము
భ్రష్టంబుగాఁ గిడునట్టంబుగా నాత్మదృష్టిచేఁ గని యవశిష్టుఁ డగుచు

తే. విష్టపప్రష్టయై తదస్పృష్టుఁ డగుచు
ద్రష్టయై నిత్యనిర్మలోత్కృష్టుఁ డై వి
చేష్టుఁ డగుతన్నుఁ గాంచి విస్పష్టముగ న
భీష్ట ఫలసిద్ధిఁ బొందు నంతుష్టుఁ డగుచు. 150

టీ. శిష్టవ...గుచుక్-శిష్టవరేణ్య = సద్గురుశ్రేష్ఠునిచే, నిర్దిష్ట = నిర్ణయింపఁబడి, ఉపదిష్ట = వివరముగా నుపదేశింపఁబడిన, అర్థ = మోక్షరూప మగువిషయముయొక్క, దిష్ట=దర్శనముచేత (అనఁగాఁ బ్రాప్తిచేత) విశిష్ట = అధికముగా, సంతుష్టుఁ డగుచుక్ = సంతోషించినవాఁడై, కష్టమై = దుఃఖకరమై, మూఢసఁజుష్టమై = అజ్ఞానులచే నాశ్రయింపఁబడినదై (లేక యాత్మరూపముగా నభిమానింపఁబడినదై), త్రిగుణసంశ్లిష్టమై = సత్త్వరజస్తమోగుణములతోఁ జేరినదియై, పరమ నికృష్ట మగుచుక్ = మిగుల నింద్యమై, దుష్టమై = సర్వదోషములకు నాకరమై, పర...ముక్-పరఁగు = ఒప్పుచున్న, ఈ వ్యష్టి = అనేకము లైనట్టియు, సమష్టి = సముదాయకమైనట్టియు, రూప = రూపములు గలది యైన, అష్టప్రకృతిమయ = పంచభూత మనోబుద్ధ్యహంకారరూపమైన, దృష్ట = చూడఁబడుచున్న, జగము = ప్రపంచమును, భ్రిష్టంబుగాక్ = నశించు దానినిగా, కడునష్టంబుగాక్ = మిగుల మిథ్యగా, ఆత్మదృష్టిచేక్ = బ్రహ్మజ్ఞానముచేత, కని = గ్రహించి, అవశిష్టుఁ డగుచుక్ = ఈ ప్రపంచమునకంటెఁ దాను వేఱై, విష్టప ప్రష్టయై=త్రిలోకములకును సృష్టికర్తయై, తదస్పృష్టుఁడగుచుక్=ఆ ప్రపంచములతో గాని సృష్టిరూపకార్యముతోఁ గాని సంబంధపడక, ద్రష్టయై = సాక్షియై, నిత్యనిర్మలోత్కృష్టుఁడై నిత్య, నిర్మల, ఉత్కృష్టుఁడై,=శాశ్వతుఁడై పరిశుద్ధుఁడై సర్వాధికుఁడై, విచేష్టుఁడై=ఏమియుఁజేయనివాఁడై, అగుతన్నుక్=ఉన్నతనను, విస్పష్టముగక్=బాగుగ, కాంచి = తెలిసికొని, సంతుష్టుఁడగుచుక్ = ఆనందించుచు, అభీష్టఫలసిద్ధిక్ = కోరిన మోక్షరూపమగుఫలమును, పొందుక్=పొందును.

తా. ఇట్లు సదాచార్యునియుపదేశమువలన సర్వము నెఱింగి పద్మాసనమునఁ గూర్చుండి బ్రహ్మాదిదేవతలకు నివాసభూతుఁడై నారాయణుని (పరబ్రహ్మమును)ఉపాసన చేయుచు, వేదాంతజ్ఞానమువలనఁ గలిగినసంస్కారముచే నంతకంత కుబ్బొంగుచున్న హృదయముకలవాఁడై యాసాధకుఁడు అనాదియుఁ బ్రతిబింబరహితుండును సర్వప్రకాశకుండును బుద్ధివృత్తులకు సాక్షియు నగు పరబ్రహ్మమే సత్యజ్ఞానానందరూపుఁడే తా నని స్వభావసిద్ధమైన జీవబ్రహ్మైక్యమును నిర్వికల్పసమాధిచే సర్వకాల సర్వావస్థలయందు నభ్యసించుచుండుటవలన హృదయమునందలి వికారములన్నెల్ల ధ్వంసము చేసికొనును. అప్పు డాతనికి దారేషణ పుత్రైషణ ధనేషణములు కలుగవు. కామక్రోధాదులు విజృం

భింపవు. ప్రతికియంన్నంతకాల మన్నియు వచ్చుచు పోవుచు నుండినను పూర్వముపలె నాసాధకుని మోసపుచ్చ నేరవు. రాగద్వేషయుక్తము లగుకర్మలఁ జేయింపనేరవు. కావున నేవికారముచేతను బాధింపఁబడక వాఁడు పరబ్రహ్మరూపుఁడై జ్ఞానప్రకాశ మాత్రుఁడై యుండును. మఱియం "గురు పెట్టిమోక్షమును సంపాదింపవలయు ననియనేక విధములుగా నుపదేశించిరో అట్టిమోక్షము నాకు దొరకెను. కృతార్థుఁడ నైతిని" అని మిగుల సంతోషించును. ఈ సంతోషమువలన సమాధియందు మనసు మిగుల స్థిరమై మఱింత యుత్సాహమును కలిగించును. దుఃఖరూపమై త్రిగుణయుక్తమై ఆకాశాది పంచభూతములను మనోబుద్ధ్యహంకారములను స్వరూపములుగాఁ గలిగి మిగుల నీచమై బహువిధదోషదుష్టమై యున్న వ్యష్టిసమష్ట్యాత్మక ప్రపంచమును అత్మగా నెన్నటికిని భావింపఁడు. ఇది యజ్ఞానుల కాత్మగాఁ దోఁచుచున్నదాని జ్ఞానికి తోఁపదుకదా? యథార్థ స్థితి నెఱింగినవాఁడు కావున "ఈప్రపంచము అభావరూపమైనది. భ్రాంతివలన నున్నట్లు కానవచ్చుటయే కాని, దీనికి యథార్థస్వరూప మేదియు లేదు" అని బ్రహ్మజ్ఞానదృష్టిచే నిశ్చయించుకొని యాసాధకుఁడు "నే నీప్రపంచమునకు సాక్షిని. వాస్తవస్థితిని నెఱసరించి నాకంటె నతిరిక్తమగుపదార్థము లేదు" అని తెలిసికొనును. "ఈ సర్వప్రపంచమును నేనే సృజించితిని. ఐనను సాక్షిగనుటచే నాకు దీనితో సంబంధము లేదు. నేను నిర్మలుఁడను. నాకు నాశములేదు. నే నేమియుఁ జేయువాఁడను కాను, అని నిర్ణయించు కొని సంపూర్ణస్వానుభవము కలిగి జీవన్ముక్తుఁ డగును.

సర్వతఃప్రాససీసము:—

దాంతుఁడై సకలవేదాంతతాత్పర్యప
ర్యాలోచనై కాశయంబుచేతఁ
జేతనాచేతనవ్రాతసంయుతపంచ
భూతాత్మకద్వైతజాత మెల్ల
మెల్లనఁ దనయంద మిథ్యగా భావించి
నిరుపమానందాంబునిధి మునింగి
నింగిభంగి నెసంగి నిరవయవాత్ముఁ డై
కారణకార్యవికారరహిత

తే. హితనిరీహనిరామయనిర్వికల్ప
కల్పనాతీతసచ్చిత్సుఖస్వభావ
భావనాభావశూన్యచిద్బ్రహ్మ మగుచు
సంతసించుచు నుండు సజ్జనవరుండు. 151

టీ. సజ్జనవరుండు=సత్పురుషశ్రేష్ఠుఁడు, దాంతుఁడై=ఇంద్రియమనోనిగ్రహము లతోఁ గూడినవాఁడై, సకల...చేతక్-సకలవేదాంత = సర్వవేదాంతములయొక్క, తాత్పర్య=తాత్పర్యమును, పర్యాలోచన = విచారించుటయందు, ఏకాశయంబుచేతక్=ముఖ్యమైన (అనఁగాఁ అత్యాసక్తమైన) మనస్సుతో, చేతనా...మెల్లన్-చేతనాచేతన ప్రాశసంయుత = చేతనజడసమూహములతోఁ గూడినట్టియు, పంచభూతాత్మక = పంచభూతమయమైనట్టియు, ప్రపంచమెల్లన్ = ప్రపంచము నంతయుఁ, మెల్లనన్ = క్రమక్రమముగా (అనఁగాఁ జ్ఞానదార్ఢ్యము కలుగుకొలఁది), తనయంద = బ్రహ్మాణ్య రూపమునందే, మిథ్యగా భావించి=అభావముగాఁ జూచి (అనఁగాఁ శుక్తియందుఁ దోఁచునట్టి రజతము నభావముగాఁ జూచినట్లు చూచి), నిరు...ధిన్ - నిరుపమ = సాటిలేని, ఆనంద = బ్రహ్మానంద మనెడు, అంబునిధిన్ = సముద్రమునందు, మునింగి, నింగిభంగిన్ = ఆకాశమువలె, నిరవయవాత్ముండై = అవయవములు లేక సర్వపరిపూర్ణస్వరూపుఁడై, ఎసంగి=అభివృద్ధిఁజెంది, కార...గుచున్-కారణ = కారణస్వరూపమైనట్టియు, కార్య= ప్రపంచరూపమైనట్టియుఁ, వికార = వికారములు, రహిత = లేనట్టియుఁ, హిత=సుఖకరుఁడైనట్టియు, నిరీహ=కామాదులు లేనట్టియు, నిరామయ=వ్యాధులులేనట్టియు, నిర్వికల్ప =సంకల్పవికల్పములు లేనట్టియుఁ, కల్పనాతీత = ఇట్టివాఁడని చెప్పుటకు వీలులేనట్టియుఁ, సత్=సత్యస్వరూపుఁడైనట్టియు, చిత్=జ్ఞానస్వరూపుఁడైనట్టియుఁ, సుఖ=ఆనందరూపుఁడైనట్టియు, స్వభావ = స్వభావముగఁ గలిగినట్టియుఁ, భావనా=తలంపు, భావ్య=తలంపఁదగినది యనువికారములు, శూన్య=లేనట్టియుఁ, చిద్బ్రహ్మమగుచున్=సంపూర్ణవిజ్ఞానస్వరూపుఁడగుబ్రహ్మమై, సంతసించుచు నుండున్.

తా. ఇట్లు ప్రపంచము కలదనియుఁ దాను దానికి సాక్షి యనియుఁ నిశ్చయించి సమాధినిష్ఠను సలుపుకొలఁది, క్రమక్రమముగ నాదృష్టి తొలఁగి మఱియొకవిశేష మేర్పడును. వేదాంతశాస్త్రముయొక్క తాత్పర్యము క్రమక్రమముగ విశదమగును. విచారించుకొలఁది చేతనజడస్వరూప మగు నీపంచభూతాత్మకప్రపంచ మంతయుఁ భ్రాంతిసిద్ధ మగుటచే నసత్య మని తోఁచును. ఇట్లుతోఁచి తానే సర్వమయుఁడై యుండినట్లు దృఢ మగుటచే సర్వపరిపూర్ణ మగుతనయానందరూపము స్పష్టముగా ప్రకాశించును. ఆకాశమువలెఁ దాను సర్వవ్యాపకుఁ డగుటయుఁ నవయవములు లేనివాఁ డగుటయు స్పష్ట మగును. ఇట్లు సర్వము స్పష్టము కాఁగానే "నేను సాక్షిని సృష్టికర్తను; ఈప్రపంచము నాకు దృశ్యము, కార్యము" అను వికారములు లేక సంకల్పశూన్యుఁడై దోషరహితుఁడై "ఈతఁ డిట్టివాఁడు" అని నిర్ణయించుటకు వీలులేనివాఁడై చేష్టలు లేక కేవలము సత్యజ్ఞానానందములే స్వభావములుగాఁ గలిగి తలంపు తలంపఁబడఁదగినది, యనుభేదములు లేక ఏకస్వరూపముతోఁ బ్రకాశించు పరబ్రహ్మమే తానై, తానే పరబ్రహ్మమై బ్రహ్మజ్ఞాని ప్రకాశించుచుండును.

సర్వతఃప్రాససీసము:—

డెందంబు నింద్రియబృందంబు నొకచి
న్మందంబుఁ గావించి క్రిందుపఱిచి
యందంబుగ మనోరవిందంబునను మూల
కందంబునౌ చిదానందజలధి
నందంబు బిందు వమందంబుగా నొందు
చందంబునం బొంద ముందు లెల్ల
నిందించినను నభినందించినను మేలుఁ
జెందించినను గీడుఁ జెందునప్పు
తే. డెందుఁ దగులక విందుగా నందకొనుచు
సందియంబులసందడి డింప జేసి
కందు లేనమసీషి సనందనాది
వందనీయుండ నైన నాయందుఁ గలయు. 152

టీ. కందులేనిమసీషి = కోపములేని బ్రహ్మజ్ఞాని, డెందంబుక్ = మనస్సును, ఇంద్రియబృందంబులుక్ = ఇంద్రియసమూహమును, ఒకటిక్ =ఒకమాఱు, నిన్మందంబుగావించి = నిశ్చలముఁజేసి, క్రిందుపఱిచి = అడఁచి, అందంబుగక్ = మనోహరముగా, మనోరవిందంబునకుక్ = మన స్సనుకమలమునకు, మూలకందంబునౌ=మూలాధారమైన, చిదానందజలధిక్ -చిత్ =అపరోక్ష బ్రహ్మజ్ఞానమువలనఁ గలిగిన (లేక జ్ఞానరూపుఁడైన), ఆనంద=ఆనందమనెడు (లేక ఆనందరూపుఁడైన బ్రహ్మయనెడు), జలధిక్ =జలాశయము నందు, అందంబు = సొగసైన, బిందువు=బుద్ధి, అమందంబుగాక్ = దృఢముగా, బిందు చందంబునక్ =కలియునట్లు, పొందక్ = చేరియుండఁగా (అనఁగా బుద్ధి బ్రహ్మానందమున మునిఁగి మరల వెలికి రాకుండుటచే), మందులెల్లక్ = మూఢులందఱును (అనఁగా బ్రహ్మజ్ఞానములేని సంసారులందఱును), నిందించినక్ = తనుతిట్టినను, అభినందించినక్ = స్తోత్రముచేసినను, మేలుఁజెందించినక్ = మేలుచేసినను, కీడు: జెందునప్పుడు=కీడువచ్చినప్పు దును (అనఁగాఁ దనకు వారు కీడుచేసినను), ఎందుఁదగులక = దేనియందును రాగద్వేష ములు లేక, విందుగా నందుకొనుచుక్ = నిశ్చలత్వమునుచే (లేక యాదరముచే) ననుభ వించుచు, సందియంబుసందడిక్ = సంశయపరంపరను, డింపఁజేసి = నశింపఁజేసి, సనంద నాది వందనీయుండక్ = సనందనాదిమహామునులచే స్తోత్రము చేయఁబడినవాఁడను, ఐన నాయందుక్ =ఐనట్టి పరబ్రహ్మరూపుఁడనైన నాయందు, కలయుక్ =కలసిపోవును.

తా. ఈవిధముగ మొదటదృగ్ దృశ్యభేదము నవలంబించి బ్రహ్మరూపమును నిర్ణ యించి స్వానుభవముచే దృఢముచేసికొని పిమ్మట శాస్త్రాదులసహాయముచే దృశ్యముకూడ

నాత్మయే యని నిర్ణయించి, యంతట నాయభిప్రాయమునుగూడ వదలి సర్వము పర బ్రహ్మమే యని నిర్ణయించి, మనస్సునందుగాని ఇంద్రియములందుఁగాని కొంచెమైనను చాంచల్యము లేనివాఁడైయుఁన్న జ్ఞాని మనస్సునకు నాధారభూతమైన (అనఁగా సంకల్ప మునకు నుత్పత్తిస్థానమైన) బ్రహ్మానందసముద్రమునందు (సర్వసంకల్పములును బ్రహ్మము నుండియే జనించును. మరల నచ్చటనే యడంగును) బుద్ధిని పునరుత్థానము లేకుండ ముంచివేయును. అల్పములగు విషయానందముల మరగియున్నంతమాత్రమునచే బుద్ధి యిటు నటు చలింపక నా యానందములయందే నిలిచియుండును. ఇట్టిబుద్ధి పరమానంద రూపుఁడగు పరబ్రహ్మమునందు నిలుచుటకు మరగినచో నిఁక నీవలకు వచ్చునా? ఈవిధ ముగ బ్రహ్మజ్ఞాని పరమానందానుభవమున మునింగి సర్వము దానయై "దీనిని విడువ వలయును. దీనిని స్వీకరింపవలయును" అను భేదము లేనివాఁడై యుండుటవలనఁ బరులు మూఢులై తనను మేలుచేసినను కీడుచేసినను తనను నిందించినను భూషించినను వానిచేఁ గలుగు హర్షశోకముల నొందఁడు. ఏది ఎట్లు వచ్చినను అందు రాగద్వేష యుక్తుఁడు కానేరఁడు. ఇట్లు నిర్దోషియై సిద్ధుఁడైయున్న బ్రహ్మజ్ఞాని సనకసనందనాది వినుతుండగు నాతో (బ్రహ్మముతో) నైక్యమునొందును. ఇట్టి పరిపూర్ణసమాధి (లేక జ్ఞానము) దొరకినవానికిఁ గర్తవ్యము లేదు.

అవ. ఈవిధముగ నా రూఢుని విషయంబును ఆరురుక్షుని విషయంబును నిరూపించి పర్యవసానమును జెప్పుచున్నాను:—

క. కావున నీవును పావన
భావనచే నింద్రియముల భంజించి మనీ
షావిల మడంచి యనిశము
భావింపుము నన్ను విజనపదగుఁడవగుచున్. 153

టీ. కావునన్ = కాఁబట్టి, నీవును, పావనభావనచేన్ - పావన = పరిశుద్ధమైన (అనఁగా బ్రహ్మమే నేనను), భావనచేన్ =తలంపుచేత, ఇంద్రియములన్ = జ్ఞానకర్మేంద్రియములను, భంజించి=బయించి, మనీషాలము-మనీషా = బుద్ధియందలి, ఆవిలము = దోషమును, అడంచి = నశింపఁజేసి, అనిశము = ఎల్లప్పుడును, విజనపదగుఁడవగుచున్ = ఏకాంతప్రదేశముననుండి, నన్నున్ =బ్రహ్మస్వరూపుఁడనైన నన్ను, భావింపుము=నిన్నుఁగా (జీవునిఁగా) ధ్యానింపుము.

తా. ఓయాంజనేయా! నీవును పైనఁ జెప్పిన యారురుక్షునివలెనే తగిన యధికారము గలిగి నన్ను (రాముని) ఆశ్రయించి యుపదేశమును బొందితివికాని యభ్యాసము (అనఁగా నిర్వికల్పసమాధ్యభ్యాసము) లేకపోవుటచే జేహాత్మాభిమానమును వదల నేరకున్నావు. మనస్సును ఇంద్రియములును మోసపుచ్చుచున్నవి కావున చక్కని

వివేకముచే నింద్రియముల జయించి మనస్సునందలి మాలిన్యము నణంచి ఏకాంతవాసుం డవై నన్ను (బ్రహ్మమును) సర్వకాలములయందును ఆకారరూపునిఁగా ధ్యానింపుము. క్రమముగ జీవాభిమానము వదలిపోవును అపరోక్షజ్ఞానము దృఢమగును. ముక్తి కరస్థిత మగును.

అవ. ఇట్లు కర్తవ్యము నుపదేశించి జ్ఞానపార్శ్వమునకై మఱియొకవిధముగఁ దన రూపమును నిరూపించుచున్నాఁడు:—

క. ఆంజనేయ! సచ్చిదానందమయునిఁగా
నన్నుఁ గాంచు తెఱఁగు విన్నవింతు
నమలమనముచేత నవధరింపుము నీదు
సకలసంశయములు సమసిపోవ్. 154

టీ. ఆంజనేయ, నన్నున్ = పరబ్రహ్మరూపుఁడైన నన్ను, సచ్చిదానందమయునిఁగాన్ = సత్యజ్ఞానానందస్వరూపునిఁగా, కాంచు తెఱఁగున్ = తెలిసికొను పద్ధతిని, విన్నవింతున్ = వివరించెదను. అమలమనముచేతన్ = నిర్మల మగుమనస్సుతో, అవధరింపుము = వినుము. నీదు సకలసంశయములు = నీకుఁ గలసందేహము లన్నియును, సమసిపోవున్ = నశించును.

తా. ఓయాంజనేయ! పూర్వమునకంటె విస్పష్టముగ నారూపము నెఱింగించెదను వినుము. నిర్మల మగు మనస్సు కలవాఁడవై విమర్శింపుము. అట్లు విమర్శించిన సత్యజ్ఞానానందరూపముతో సమాధిసమయమున నన్ను వీక్షింప నగును.

సద్రూపలక్షణము

అవ. తనకుఁ గల సత్యజ్ఞానానందరూపములను క్రమముగ విభాగించి చూపువాఁడై మొట్టమొదట సత్యస్వరూపమును వివరించుచున్నాఁడు:—

పంచచామరము—

అనాదికాల మాదిగా ననంతదేహవర్ణగో
త్రనామరూపసౌఖ్యదుఃఖధర్మపాపకోటులున్
వినాశమొందఁజుండఁ బూని వీనిఁ జూచుచుండునే
ననాది నౌట సత్స్వరూపుఁ డంద్రు నన్ను మారుతీ! 155

టీ. మారుతీ = ఆంజనేయా, అనాదికాలమాదిగాన్ = అనాదికాలమునుండియును, అనంత...లున్-అనంతదేహ = లెక్కకు మిక్కిలి యగుదేహములయొక్కయు, వర్ణ = బ్రాహ్మణాదిజాతులయొక్కయుం, గోత్ర = వాసిష్ఠభారద్వాజాదిగోత్రములయొక్కయు, నామ=రామకృష్ణాదినామములయొక్కయు, రూప = మనుష్యపశుపక్ష్యాదిరూపములయొ

క్కయం (లేక నీలపీతాదిరూపములయొక్కయు), సౌఖ్య=సుఖములయొక్కయు, దుఃఖ =దుఃఖములయొక్కయు, ధర్మ=పుణ్యములయొక్కయు, పాప = పాపములయొక్కయు, కోటులుక్ =సమూహములు, వినాశమొందుచుండక్ =నశించుచుండఁగా, నేక్ =పరబ్ర హ్మమునైన నేను, అనాదినొటక్ = అనాదికాలమునుండియు నొకటేవిధముగాఁ బ్రకా శించుచుండువాఁడ నగుటచే, భూని = ప్రయత్నపూర్వకముగా, వీనిఁజూచుచుందుక్ = ఈజేవాదులస్మిటిని (అనఁగాఁ వీనియుత్పత్తివిభాగములకు సాక్షినై) చూచుచున్నాను, నన్నుక్, సత్స్వరూపుఁడండ్రు = నశింపనివాఁడ నని చెప్పుదురు. (చూడఁబడునవి నశించి నను చూపునకు నాశము గలుగదు. లేదా చూడఁబడు పదార్థములయొక్క యుత్పత్తి వినాశములుకూడ చూపుచేఁ జూడఁబడుచునే యుండును. కావున వానితోఁబాటు చూపునకుఁగూడ నాశము గలుగు నని చెప్పుటకు వీలు లేదుకదా! అట్లైతే జ్ఞానరూపుఁ డగుసాక్షికిఁ గూడ నాశము లే దని భావము).

తా. ఓవాయుపుత్రా! నాకు సత్యము జ్ఞానము ఆనందము అను స్వరూపములు గలవు. అందు సత్యస్వరూపము నాశ్రయించి నన్ను "సత్పదార్థము" అనుచున్నారు. దీనికిఁ గారణ మేమి యనిన: నాకాద్యంతములు లేవు. ఏల యనిన: దేహాములు పేరులు రూపములు కులములు పాపపుణ్యములు సుఖదుఃఖములు ఎంతకాలమునుండి వచ్చు చున్నవో చెప్పుటకు నవకాశ మేది యైన కలదా? సృష్టి యనాది యగుటచే నే యవ కాశమును లేదుకదా. మఱియుం సాక్షి లేకపోయిన నీచెప్పఁబడిన దేహాదులలో నేదియుఁ బ్రకాశింపదు కదా. ఇదియును గాక నీదేహాదు లుత్పత్తివినాశములు కలవి కాన సాక్షి కట్టియుత్పత్తివినాశము లుండఁగూడదు. కావున నేను (జ్ఞానస్వరూపుఁడగు నేను) సర్వసాక్షినగుటచే నెప్పటికిని నశింపను. సాక్షియగువాఁడు నశింపఁగూడ దని సయుక్తిక ముగ నిదివఱకే నిరూపించి యున్నాను కదా. కావున నేను (బ్రహ్మము) సద్రూపుఁడను. ఈకారణమువలన లోకంబును శాస్త్రంబులును నన్ను సద్రూపుఁ డని చెప్పుచున్నవిం పంచచామరమ్—

ఖగంబులుక్ తురంగపన్నగంబులుక్ వనంబులుక్
మృగంబులు న్నగంబులుక్ మహీధరాదికంబులుక్
జగంబులుక్ లయంబు నొంద సాక్షినై సమస్తపుక్
దగంగఁ జూచుచుండుదుక్ సదాసదాత్మకుండనన్. 150

టీ. ఖగంబులుక్ =పక్షులును, తురంపన్నగంబులుక్ -తురంగ=గుఱ్ఱములును, పన్న గంబులుక్ = సర్పములును, వనంబులుక్ = అరణ్యములును, మృగంబులుక్ = మృగము

లును, నగంబులున్ = వృక్షంబులును, మహీధరాదికంబులున్ = కొండలుమొదలగునవి యయిను, జగంబులున్ = మటిమీఁ గలసర్వలోకంబులును, లయంబునొందన్ = నశించు చుండఁగా, సదా...త్మకుండనన్ - సదా = ఎల్లపుడును, సచ్చిత్కకుండనన్ = సద్రూపుఁ డనఁబడుచు, సాక్షివై=ద్రష్టవై, సమస్తమున్=వైచెప్పినయచ్చిటిని, తగన్ = ఒప్పు నట్లుగా, చూచుచుండుదున్.

తా. ఇట్లు అందఱును బ్రశంసింప సద్రూపుఁడవై, జ్ఞానరూపుఁడ నగుటచే సర్వ సాక్షివై, పక్షులు మృగములు సర్పములు పర్వతములు వృక్షములు అశ్వములు అరణ్య ములు మొదలగునవియు ఇట్లనవేల? సర్వప్రపంచమును నశించుచున్నను, ఉత్పత్తినొందు చున్నను వానితోఁగూడ నుత్పత్తివినాశముల నొందక సన్నిటికిఁ జూచుచుందును.

అవ. ఈవిషయమున సర్వానుభవసిద్ధ మైన మఱియొకస్థితిని వర్ణించి చెప్పుచు న్నాఁడు:—

సీ. దేహేంద్రియప్రాణధీమనోహంకార
చిత్తము ల్తమతమచేష్ట లుడిగి
యలఘుసుషుప్తియం దజ్ఞానమున లయ
మొందినవేళ నే నుంటఁ జేసి
యేమియు లే దని యెఱుఁగుచు వానియ
భావ మంతయును స్వభావమనను
గావున వినుతదభావానుభవముసు
స్థిరియింతు మేలొక్కన్నసమయమునను
తే. వసుసతోనిట్లు జాగరస్వప్నసుప్తు
లనుదినం బేగుదెంచుచు నరుగుచుండ
నేకరూపుఁడ నై వాని నెపుడుఁ గనుచు
నునికివలనను సదూర్జితుఁడను గపీంద్ర! 157

టీ. కపీంద్ర=వానరశ్రేష్ఠ, వినుము. దేహేంద్రి...మఁల్ - దేహ = శరీరము, ఇంద్రియ=జ్ఞానకర్మేంద్రియములు, ప్రాణ = పంచప్రాణములు, ధీ=బుద్ధి, మన=మనస్సు, అహంకార = అహంకారము, చిత్తమున్ = చిత్తము (సంశయాత్మక మగునంతఃకర ణము), తమతమచేష్ట లుడిగి = తమకార్యములనుమాని, అలఘుసుషుప్తియందున్=అధిక మైనసుషుప్త్యవస్థయందు, అజ్ఞానమునన్ = వానికిఁ గారణభూతమగునవిద్యయందు, లయమొందువేళన్ = లీనములైనప్పుడు, నే నుంటఁజేసి = నేను నిలిచియుండుటవలన, స్వభావమునను = స్వభావముగా (లేక యథార్థముగా, లేక యితరసాధనములతో

పనిలేక స్వయముగా), ఏమియం లే దని = ఇంద్రియాదులలో నేదియం నిప్పుడు లేదని, వానియభావమంతయంను=ఆయింద్రియాదుల యభావమును, ఎఱిగుదుక్ = తెలిసి కొనుచుందును, కావున = కాబట్టి, మేల్కొన్నసమయమునను = మరల జాగ్రదవస్థ గలిగినప్పుడు, తదభావానుభవమును = ఆయింద్రియంబుల యభావము ననుభవించుటను (అనగా: సుషుప్త్యవస్థలయం దనుభవింపబడిన శూన్యభావమును), స్మరియింతుక్ = "నాకు నిదురలో నేమియుం దెలియలేదు" అని స్మరణకుం దెచ్చికొందును, వరుసతో = క్రమముగ, ఇట్లు=ఈవిధముగా, జాగరస్వప్నసుప్తులు = జాగ్రత్ స్వప్నము సుషుప్తి అను మూడవస్థలు, అనుదినంబు=ప్రతిదినమును, ఏగుదెంచుచుక్ =వచ్చుచు, అరుగుచుండక్ = నశించుచుండగా, ఏకరూపుడనై = ఏకస్వరూపుడనై (అనగా భేద మేమియంను లేక), వానిక్ = ఆజాగ్రదాద్యవస్థలను, ఎపుడుక్, కనుచుక్ = చూచుచు, ఊనికివలనను=ఉండుటచేత, సద్రూపుడను=నాశముం బొందని స్వరూపము కలవాడను.

తా. ఓవానరశ్రేష్ఠా! మఱియొకవిషయమును వినుము. లోకమున నెల్లవారికిని నిదురనుండి మేల్కొనిన పిదప "నాకు నిదురయం దేమియుం దెలియలేదు" అని స్మరించుట యనుభవసిద్ధమై యున్నది కదా. పూర్వమున ననుభవింపని విషయము స్మరణకు రా దనుటయు లోకమునఁ బ్రత్యక్షసిద్ధమే. కావున నీస్మృతికి ననుభవ మెట్లు కలిగెనో కొంచెము విచారింపుము. నిదురయందు రెండవస్థ లనుభవింపఁబడుచున్నవి. అందు స్వప్నావస్థయందు బాహ్యేంద్రియములు లేకున్నను మనస్సు కలదు. కావున దానిని గూర్చి మన మంతగా నిప్పుడు విచారింపవలసినది లేదు. సుషుప్త్యవస్థయం దామనస్సు కూడ నశించు ననుటయు, సామాన్యముగ నందఱు మనస్సునే సాక్షినిగాఁ దలంచుచున్నారనుటయు స్పష్టమే. కావున నాయవస్థయం దున్నసర్వాభావము ననుభవించువాఁడు (చూచువాఁడు) ఎవ్వఁడు, అతఁడే సర్వసాక్షి. అతఁడే నేను (బ్రహ్మము), ఈవిధముగా మనస్సులేనప్పుడుకూడ సాక్షి యొక్కఁ డున్నాఁ డనుట సిద్ధాంత మగుటచే మనఃప్రచారము గల జాగ్రదాదులయందుంగూడ నాతఁడే సాక్షిగ నున్నాఁడనుట నిస్సంశయ మగుసిద్ధాంతము. ఉత్పత్తివినాశములు కలవానిని (మనస్సు మొదలగువానిని) సాక్షులనుగాఁ జెప్పుట యసంభవము. "ఇది ఇప్పుడు పుట్టుచున్నది; ఇప్పుడు నశించుచున్నది" అని తెలిసికొనువాఁ డొకఁడు లేకున్న "ఈవస్తువున కుత్పత్తి వినాశములు కలవు" అనుట తెలియఁబడదుకదా! కావున నిర్వికారుఁడ నగు నేనే (బ్రహ్మమే) సర్వావస్థలయందును సాక్షి నైయుందును. ఇట్లుండుట నాకు స్వభావమే కాని క్రియ కాదు. నేను జ్ఞానస్వరూపుఁడను కావున సర్వపదార్థములును ననాశ్రయించి ప్రకాశించుచున్నవి. కాని నాకు వానిని ప్రకాశింపఁజేయవలయు ననుసంకల్పముగాని

దానినిగూర్చిన ప్రయత్నముకాని లేదు. ఏదియైన నొకకార్యము జరుగునప్పుడు ఆ కార్యమునకుఁ బూర్వమున సంకల్పము గాని ప్రయత్నము గాని జనింపవలయును. కావునఁ గర్తకును కార్యమునకును నడుమ సంకల్పాదులలో నేదియైననొకటి యుండ వలయును. ఇచ్చట నట్టిదియు లే దనుట యనుభవసిద్ధము. భ్రాంతివలన నొకచోట జాగ్రత్స్వప్నములయం దాసంకల్పాదు లున్నట్లు తోఁచినను సుషుప్త్యవస్థయం దవి లే వనుట నిర్వివాద మైనవిషయమే. కావున నాకుఁ గర్తృత్వము లేదు. వైచెప్పిన సంకల్పాదుల కెవ్వఁ డాశ్రయభూతుఁ డగునో వాఁడే కర్త యనుట యనుభవసిద్ధమైన విషయము. ఈవిధముగ నేను స్వభావముచేతనే జాగ్రదాద్యవస్థలు వచ్చుచుఁ బోవ్చుచు నున్నను వానియందలి సర్వపదార్థములను సాక్షినై గ్రహించుచు, నొక్కఁడినము నందు వలెనే వారములయందును పక్షములయందును మాసములయఁదును సంవత్సరములయం దును ఏకరూపముతో నున్నాను. భవిష్యత్కాలమునందువలెనే భూతకాలమునందు నున్నాను. ఇట్టివాఁడ నగుటచేత నాకు నాద్యంతములు లేవు. కావున నేను సద్రూపుఁడ నగుదు నని తెలిసికొనుము.

ఆ. జాగరంబునందు స్వప్నసుషుప్తులు
స్వప్నమున సుషుప్తిజాగరములు
సమసుషుప్తియందు స్వప్నజాగరములు
గలుగ నేను వీనిఁ గాంతు నెపుడు. 158

టీ. జాగరంబునందున్ = జాగ్రదవస్థయందు, స్వప్నసుషుప్తులు = స్వప్నసుషుప్త్యవస్థలను, స్వప్నమునన్ = స్వప్నావస్థలయందు, సుషుప్తిజాగరములు=సుషుప్తిజాగ్రదవస్థలను, సమసుషుప్తియందున్ = సమయగు సుషుప్త్యవస్థయందు, స్వప్నజాగరములు=స్వప్నజాగ్రదవస్థలు, కలుగన్ = జనించుచుండఁగా, ఎపుడున్ = ఎల్లప్పుడును, వీనిన్ = ఈయవస్థాభేదములను, ఏను = సాక్షి నగు నేను, కాంతున్ = చూచుచుందును. (సత్త్వరజస్తమోగుణములే జాగ్రత్స్వప్నసుషుప్తు లనియు, నామూఁడుగుణములవలెనే యీయవస్థలుకూడ నొకదానితో నొకటి సంబంధపడియే యుండు ననియఁ దెలిసికొన వలయును.)

తా. సత్త్వరజస్తమోగుణములసాంకర్యమువలన సత్త్వరూప మగుజాగ్రదవస్థయందు రజస్తమోరూపములైన స్వప్నసుషుప్తులును, రజోరూపమైన స్వప్నావస్థయందు సత్త్వతమోరూపములయిన జాగ్రత్సుషుప్తులును తమోరూపమైన సుషుప్త్యవస్థయందు సత్త్వరజోరూపములైన జాగ్రత్స్వప్నములును గలుగుచుండును. ఈవిధముగా నొక్కొక్కయవస్థయందే మనోవికాసమును దానియభావంబును ఇంద్రియప్రచారంబును తదభావంబును గలుగుచున్నను, నేను నిర్వికారుఁడ నగుటచే వాని నెల్లఁ సాక్షినై ప్రకాశిం

జేయుచున్నానుఁ. (అనఁగాఁ దెలిసికొనుచున్నాను.) ఇట్లు సర్వప్రపంచసాక్షినగుటచే ప్రపంచోత్పత్తివినాశములతోఁ నాకు నుత్పత్తివినాశములు కలుగవు. సర్వకాలముల యందు నేకరూపుండనై యుందును. కావున సద్రూపుఁడను.

సీ. భువి నవస్థాత్రయంబున నేకరూపత
నొకదివసంబునం దున్నయట్లు
వినుఁ బతీతాగామిదినవారపక్షమా
సాబ్దయుగప్రకల్పాంతములను
నొక్కచందంబున నుండుదుఁ గావున
సమాధిపుఁడను వినిశ్చయము సుమ్ము
అది గాక బాధయోగ్యము లైనదేహేంద్రి
యప్రాణధీమనో హంకృతులును

తే. నేను గా నని భావింప నిఖిలదృశ్య
చయనిషేధావధిభూతసర్వబాధ
వర్జితాశేషసాక్షి నై వఱలు చునికి
వలన సత్యస్వరూపుఁడ నలఘుచరిత. 159

టీ. ఆలఘుచరిత=శ్రేష్ఠమగుచారిత్రముగల ఆంజనేయ, వినుము, భువిక్=భూమియందు, అవస్థాత్రయంబునక్=జాగ్రదాద్యవస్థల మూఁడింటియందును, ఏకరూపతక్=ఒకటే విధముగా, ఒకదివసంబునందున్నయట్లు = ఒకదినమునందున్నట్లై, అతీ...ములను- అతీత = గడిచినట్టియుఁ, ఆగామి = రాఁబోవునట్టియుఁ, దిన = దినములయందును, వార=వారములయందును, పక్ష=పక్షములయందును, మాస=మాసములయందును, అబ్ద=సంవత్సరములయందును, యుగ = యుగములయందును, ప్రకల్పాంతములక్ = బ్రహ్మకల్పములయందును, ఒక్క- చందంబునక్ = ఒకటే విధముగా, ఉండుదుక్, కావునక్=కాఁబట్టి, సద్రూపుఁడను = నేను నాశనము లేనిస్వరూపము గలవాఁడను, వినిశ్చయముసుమ్ము = ఇది నిశ్చయముసుమా, అదిగాక = మఱియును, బాధయోగ్యమైన = మిథ్య లని త్రోసివేయఁటకు కుచితము లైన, దేహేం...లును - దేహ = దేహములు, ఇంద్రియ=ఇంద్రియములు, ప్రాణ=ప్రాణములు, ధీ=బుద్ధి, మనః=మనస్సు, అహంకృతులును = అహంకారము, నేను కా నని భానింపక్ = అస్మచ్ఛబ్దార్థములు కా వని తలంపఁగ, నిఖిల...సాక్షిగై- నిఖిల = సమస్తమైన, దృశ్యచయ = దృశ్యపదార్థములను, నిషేధ = నిషేధింపఁగా అవధిభూత = మిగిలినట్టియుఁ, సర్వ = సమస్తవిధములైన, బాధ = బాధలచే, వర్జిత = నిడువఁబడినట్టియుఁ (అనఁగాఁ నెప్పటికిని భాధింపఁబడనట్టియుఁ), అశేషసాక్షిగై =

సకలమునకును సాక్షినైనట్టియు స్వరూపముగలవాఁడనై, వఱలుచుఁ = ఒప్పుచు, ఱనికి వలనఁ = ఱందుటచేత, సత్యస్వరూపుఁడఁ = నాశములేని స్వరూపముగలవాఁడను (అనఁగాఁ నా కెప్పటికిని నాశము లేదు.)

తా. ఓగుణవంతుఁడా! జాగ్రత్స్వప్నసుషుప్తులు ప్రతిదినమునం దొక్కమాఱు పోవుచున్నవి. వానికి మూఁటికిని ఉత్పత్తివినాశము లున్నను నే నేకరూపుఁడనై చూచుచున్నాను. ఇట్లే గడచిన దినవారమాససంవత్సరకల్పాదులయందును భవిష్యద్వారాదుల యందును జాగ్రదాద్యవస్థలు వచ్చుచునే యుండును పోవుచునే యుండును. నేను వానికి సాక్షినైయే యుందును. ఇట్లు అనాదికాలముచుండియు అనంతకల్పములవఱకును ఏకస్వరూపముతో నుందును. కావున నేను సత్యస్వరూపుఁడను. ఇదియునుగాక విచారణ యందు దేహాదిపదార్థముల నన్నిటిని "ఇది దృశ్యము కావున నేను దీనికంటె వేఱు" అని నిషేధింపఁగా కట్టకడకు నాస్వరూప మొక్కటియే మిగులును. కావున దేహాదులు బాధితములు. నేను అబాధితుఁడను బాధ యనఁగ జ్ఞానమువే రచింపఁబడునాశ కావునను బాధితములు భ్రాంతిసిద్ధములే. కావునను నే నట్టివాఁడను కాకపోవుటచేతను (నేను) నిత్యరూపుఁడనే. ఈకారణములవలన నన్ను సద్రూపునిగా నెఱింగి యుంపా సింపుము.

పంచప్రళయములవివరణము

వ. మఱియు లఘ్వక్షరోచ్చారణమాత్ర కాలంబు నిమేషం, బట్టినిమేషం బులు పదునెనిమిది యైనఁ గాష్ఠ, యవి ముప్పది యైనఁ గళ, యవి యన్నియైనన్ క్షణం, బవి పండ్రెండు ముహూర్తం, బమ్ముహూర్తం బులు ముప్పది యైన నహోరాత్రంబులు గడచు, నయ్యహోరాత్రంబులందు శరీరేంద్రియ ప్రాణాంతఃకరణంబులు స్వస్వవ్యాపారం బులఁ జాలించి తమకుఁ గారణం బైనసుషుప్తిరూపావిద్యాంధకార మ్మునందు లయంబు నొందఁ, నప్పుడు జాగ్రత్స్వప్నాత్మకం బగునఖిల ప్రపంచంబు వాసనారూపమాత్రం బై పల్లవపత్రపుష్పశాలాటుఫల మూలశాఖోపశాఖాత్మకం బయినవటంబు తదీయబీజంబునండు, నానా విధవర్ణయుక్తంబయినమయూరంబు తదీయాండాంతర్జలంబునందు నున్నచందంబున నుండు, నిది నిత్యప్రళయం బన నొప్పు, నయ్యహోరాత్రపంచప్రళయంబు పక్షం బయ్యె, శుక్లకృష్ణాఖ్యపక్షద్వయంబు మాసం, బిది పితృదేవతల కొక్కదినం బగు, నమ్మాసద్వయంబు

ఋతువు, ఋతుత్రయం బయనంబు, దక్షిణోత్తరసంజ్ఞికాయనద్వయంబు హాయనం, బదివేల్వులకొక్కదినం బగుఁ, దద్దినసవారపక్షమాసక్రమంబుచేత ద్వాదశసహస్రవత్సరంబు లైనఁ గృతత్రేతాద్వాపరకలియుగంబులు నాలుగుం జను, నయ్యుగచతుష్టయంబును మహాయుగం బని చెప్పుదు, రవిడెబ్బది యొక్కటియైన మన్వంతరంబు చెల్లు, నమ్మన్వంతరంబులు పదునాలుగు చనిన నలువకు నొక్కపగలగు, నది చతుర్యుగసహస్రపరిమితం, బాపగటిలోఁజతుర్దశమనుప్రళయంబులు ననేక యుగాంతరప్రళయంబులుఁ బ్రవర్తించు, నవియు నైమిత్తికప్రళయంబు లవాంతరప్రళయంబు లనం బ్రసిద్ధంబులగు, నం దనంతభూతజాతంబులు నశించు, నయ్యహరవసానంబున బ్రహ్మ ణుండు నిద్రించు, నతనినిద్రయవ్యక్తంబనందగు, నందు బ్రహ్మాండంబు నంగలసర్వప్రాణివ్యవహారం బుపరతంబగు, నత్తతీ మహాభూతంబులు మాత్రంబు శేషించు, నది దైనందినప్రళయం బన విలసిల్లు, నయ్యహజాన కహఃపరిమాణంబంతియ రేయి యగు, నట్టిదినసంఖ్యాక్రమంబుచేత శతాబ్దంబులు చనినశతానందుండు నాకంబుఁ జెందు, నయ్యెడ మృత్యువు సరుస్తజీవుల నొక్కపెట్టం బరిమార్చు, రుద్రుండు చిచ్చుకన్ను దెఱచి చూచు, నాదిత్యుండు పండ్రెండు మూర్తులు గైకొని ప్రకాశించు, నవ్వేళ ప్రజ్వలజ్వాలాభీలం బగు మహానలంబు జనియించి, విశ్వంబశ్వంబు భస్మీభూతంబుగాఁ జేయు, సప్తమారుతంబు లొక్కపెట్టి విసరు, నవమేఘుంబు లుప్పతిల్లి యమోఘుంబులై నూఱుదివ్యవర్షంబులు మహావర్షంబు వర్షించు, నందువలన సప్తసముద్రంబులుం గలసి యేకార్ణవం బై మహీమండలంబు నాక్రమించు, నంతట ధరణీచక్రం బమ్మహాసలిలమధ్యంబున మహోదకంబుల స్వల్పలోష్ఠపిండంబువిధంబున విరిసిచెడుఁ, దప్తాయఃపిండం బొకతోయకణంబుం బీల్చినచ్చైవడి బడబాగ్ని విజృంభించి యమ్మహాంభోరాశిఁ బానంబుసేయు, దీపంబు గాలి యార్చినభంగి నమ్మహాతేజోమండలంబును మహావాయువు తెగటార్చు, నమ్మహాజంఝూసమీరంబు నిరాధేయం బగుటంజేసి యంతరిక్షంబునం గలయం దిరిగి యందు సుషుప్తియందుఁ బ్రాణుల పోలిక మ్రగ్గు, శబ్దరూపం బయిననింగి శ్రోత్రరూపంబయినసంకల్పంబు

మ్రింగిన తెఱంగున నయ్యాకాశంబు మహాభూతంబు గ్రసించుఁ, బంచతన్మాత్రసహితం బయిన యమ్మహామానసంబు నిద్రాసమయంబుఁ గబళించుచాడ్పున నహంకారంబుఁ గబళించు, నయ్యహంకృతి మహాబుద్ధి మెసంగు, నమ్మహాబుద్ధియే మహత్తత్త్వం బని చెప్పనొప్పు, నమ్మహత్తత్త్వంబు నవ్యక్తంబు తనయందు లీనంబు గావించి యడంచుకొను, నది మాయావిద్యావ్యక్తతమస్సుషుప్తి ప్రకృత్యానందాదిశబ్దవాచ్యం బయినప్రధాన, బదియే బ్రహ్మప్రళయం బగు, నయ్యనాద్యనిర్వచనీయాజ్ఞానంబు సద్గురూక్తజీవేశ్వరైక్యజ్ఞానానుభవసమయంబున నభావం బగు, నదియే మహాప్రళయం బగు, నిట్టినిత్యనైమిత్తికప్రాకృతాత్యంతమహాప్రళయంబులయం దే నొక్కటిచేత బాధింపంబడక సాక్షినై వాని నన్నిటిం జూచుచు భూతభవిష్యద్వర్తమానకాలంబులయం దేకరూపంబుగా నుండుటం జేసి సద్రూపకుండ నగుదు నని యుపదేశించి పెండియు ని ట్లనియె. 160

టీ. మఱియంక, లఘ్వక్షరోచ్చారణమాత్రకాలంబు = దీర్ఘాదులు లేనియక్షరమును ఉచ్చరించునంతకాలము, నిమేషంబు=నిమిస మగును, అట్టినిమేషంబులు=ఆనిమిసములు, పదునెనిమిది యైనఁ, కాష్ఠ = ఒకకాష్ఠయగును, అవి = ఆకాష్ఠలు, ముప్పది యైనఁ, కళ=కళయగును, అవి=ఆకళలు, అన్ని యైనఁ =ముప్పదియైనయెడల, క్షణంబు= ఒకక్షణమగును, అవి = ఆక్షణములు, పండ్రెండు, ముహూర్తంబు = ఒకముహూర్త మగును, అమ్ముహూర్తంబులు,ముప్పదియైనఁ, అహోరాత్రంబులుగడచుఁ =ఒకపగలును ఒకరాత్రియును (అనఁగా: నొకదినము గడచిపోవును), అయ్యహోరాత్రంబులందుఁ = ఆదినములయందు, శరీర ..బులు-శరీర = శరీరములు, ఇంద్రియ=జ్ఞానకర్మేంద్రియములు, ప్రాణ=పంచప్రాణములు, అంతఃకరణంబులు = మనస్సు, స్వస్వవ్యాపారంబులఁజాలించి = తమకార్యములుమాని, తమకుఁ, కారణంబైన, సుషు...నందుఁ-సుషుప్తిరూప = సుషుప్త్యవస్థయే స్వరూపముగాఁ గల, అవిద్యా=అవిద్య యనెడు, అంధకారంబునందు=చీఁకటియందు, లయంబునొందుఁ = లీనము లగును. అప్పుడు, జాగ్రత్స్వప్నాత్మకంబగు = జాగ్రత్స్వప్నావస్థారూపమైన, అఖిలప్రపంచంబు = సమస్తప్రపంచము, వాసనారూప మాత్రంబై = సంస్కారరూపముతో మాత్రమే, పల్లవ ..కంబు-పల్లవ = చిగురుటాకు, పత్ర=ముదిరినయాకులు, పుష్ప=పువ్వులు, ఫలాటు=కాయలు, ఫల=పండ్లు, మూల=వేళ్ళు, శాఖ=కొమ్మలు, ఉపశాఖ=చిఱుగొమ్మలు, ఇవియే, అత్మకంబు = స్వరూపముగాఁ గలది,

ఏనవటంబు=ఏనమట్టిమ్రాను, తదీయబీజంబునందుక్ = దానివిత్తనమునందును, నానా... బయిన-నానావిధ=అనేకవిధములగు, వర్ణ = నీలపీతాదివర్ణములతో, యుక్తంబయిన = కూడిన, మయూరంబు=నెమలి,తదీయాండాంతర్జలంబునందుక్-తదీయ=ఆ నెమలియొక్క (అనఁగాఁ నెమలికి జన్మకారణమైన), అండ= గ్రుడ్డుయొక్క, అంతఃస్థ=లోపలనున్న, జలంబునందుక్=నీటియందును, ఉన్నచందంబునక్ = ఉన్నట్లు, ఉండుక్, ఇది నిత్యప్రళయం బనఁబోవుక్=దీనికి నిత్యప్రళయ మని పేరు, అయ్యా...కంబు-అయ్యహోరాత్ర=ఆదిన ములయొక్క, పంచదశకంబు=పదునేను (దినంబులు), పక్షంబయ్యెక్ = ఒకపక్షమగును, శుక్లకృష్ణాఖ్యపక్షద్వయంబు = శుక్లపక్షము కృష్ణపక్షము అని చెప్పఁబడు రెండుపక్ష ములు గలసి, మాసంబు = ఒకనెల యగును, ఇది=ఈనెల, పితృదేవతలకుక్, ఒక్కదినం బగుక్=ఒకదినమగును, అమ్మాసద్వయంబు ఋతువు=ఆమాసములు రెండు గలసిన నొక్క ఋతువగును, ఋతుత్రయంబయనంబు=మూఁడు ఋతువు లొక్కయయనము, దక్షిణో త్తరసంజ్ఞికాయనద్వయంబు = దక్షిణాయనము ఉత్తరాయణము అను రెండయనములు, వాయనంబు=ఒక్కసంవత్సరం బగును, ఈది = ఆసంవత్సరము, వేల్పులకుక్ = దేవతలకు, ఒక్కదినంబగుక్ = ఒకదిన మగును. తద్దివస...చేతక్-తత్ = సంవత్సరాత్మక మైన, దివస=దినము, వార=ఏడుదినము లు గలసినవారము, పక్ష = పదునేనుదినములు (అనఁగాఁ పదునేనుదినములు కలసి యొకపక్షము), మాస=అట్టిపక్షములు రెండు (అనఁగాఁ ముప్పది దినములు కలసి యొకమాసము), క్రమంబుచేతక్ = అని యీవరుసగా, ద్వాదశసహస్ర వత్సరంబులైనక్=పండ్రెండువేల దేవసంవత్సరంబులైనచో, కృత...ములు-కృత = కృత యుగము, త్రేతా=త్రేతాయుగము, ద్వాపర = ద్వాపరయుగము, కలియుగంబు = కలి యుగము, నాలుగుక్ = ఈనాలుగుయుగములును, చనుక్=ఒక్కమాఱు గడచిపోవును, అయ్యుగచతుష్టయంబుక్ = ఆనాలుగుయుగము లొక్కమాఱు తిరుగుకాలము, మహా యుగంబని చెప్పుదురు = మహాయుగ మందురు, ఆవి డెబ్బదియొక్కటియైనక్=ఆమహా యుగము డెబ్బదియొక్కమాఱు తిరిగినచో, మన్వంతరంబుచెల్లుక్ = ఒక్కొక్క మన్వంతరమగుచు వచ్చును, అమ్మన్వంతరంబులు, పదునాల్గుచనినక్ = పదునాల్గు గడచి నచో, నలువకుక్ = బ్రహ్మదేవునకు, ఒక్కపగ లగుక్, అది = ఆపగలు, చతు...తంబు-చతుర్యుగ=మహాయుగముల యొక్క, సహస్ర=వేయిచే, పరిమితంబు = లెక్కింపఁబడినది. (అనఁగాఁ వేయుమహాయుగములు బ్రహ్మకుఁ బగలు అగును.) ఆపగటిలోక్, చతుర్దశ మన్వంతరప్రళయంబులును=పదునాలుగుమన్వంతరప్రళయములు (అనఁగాఁ మన్వంతరములుముగియు నప్పుడుకలుగుప్రళయములు పదునాల్గును), అనేకయుగాంతరప్రళయంబును = అనేక = లెక్కకు మిక్కిలియగు (లేక నాల్గువేలు), యుగాంతర=ఒక్కొక్కయుగము ముగియు నప్పుడుకలుగు, ప్రళయంబులును, ప్రవర్తించుక్ = సంభవించును. అవియుక్ = ఆప్రళ

యము లన్నియందును, నైమి త్తిక ప్రళయములు (అనఁగాఁ మన్వంతరము ముగియుంట యుంగము ముగియుఁట అను మొదలగు కారణములచేఁ గలుగుప్రళయములు), అవాంతర ప్రళయంబులన్ = అవాంతరప్రళయములు (అనఁగాఁ నడుమవచ్చి పోవు ప్రళయములు), అని, ప్రసిద్ధంబులగున్ = వ్యవహరింపఁబడుచుండును. అందున్ = ఆయవాంతర ప్రళయములయందు, అనంతభూతజాలంబులు = లెక్కకు మిక్కిలి యగుజంతువులు, నశించున్, అయ్యహరవసానంబునన్ = ఆబ్రహ్మదేవునిపగలు మఁగిసినపిదప, బ్రహ్మాఁడు = బ్రహ్మ, నిద్రించున్ = నిదుర బోవును, అతనినిద్ర = ఆబ్రహ్మదేవునినిద్ర, అవ్యక్తం బనం దగున్ = అవ్యక్త మని చెప్పఁబడుచున్నది, అందున్ = ఆయవ్యక్తమునందు, సర్వప్రాణి వ్యవహారంబు = సమస్తప్రాణులయొక్క చేష్టలును, ఉపరతంబగున్ = నశించును. అత్తఱిన్ = ఆసమయమునందు, మహాభూతంబులుమాత్రంబు = ఆకాశాదిపంచభూతములు మాత్రము, శేషించున్ = మిగిలియుండును. అది, పైనందినప్రళయంబనన్ = అలసిల్లున్ = బ్రహ్మ నిదురించునప్పుడు గలుగు ప్రళయమునకు పైనందినప్రళయ మని (అనఁగాఁ ప్రతిబ్రహ్మదినమందును గలుగు ప్రళయ మని పేరు), అయ్యజునకున్ = ఆబ్రహ్మ దేవునకు, అహఃపరిమాణంబాతియ = పగటిపరిమాణ మొకటియే యంతయే, రేయి యగున్ = రాత్రిపరిమాణమగును (అనఁగాఁ రాత్రియును వేయుమహాయుగములే), అట్టి దినసంఖ్యాక్రమంబుచేతన్ = ఇట్లు రెండువేలమహాయుగముల పరిమాణము గలదినముల సంఖ్య ననుసరించి, శతాబ్దంబులు = నూఱుసంవత్సరములు, చనినన్ = గడచినయెడల, శతానందుండు = బ్రహ్మ, నాకంబున్ = స్వర్గమును (లేక మోక్షమును), చెందున్ = పొందును. అయ్యెడన్ = అప్పుడు, మృత్యువు, సమస్తజీవులన్ = సర్వప్రాణులను, ఒక్కపెట్టన్ = ఒక్కమాఱే, పరిమార్చన్ = నశింపఁజేయఁను, రుద్రుఁడు = ఈశ్వరుఁడు, చిచ్చు కన్నుఁ దెఱచి = మూఁడవకంటిని దెఱచి, చూచున్, ఆదిత్యుండు = సూర్యుఁడు, పండ్రెండు మూర్తులుగైకొని = ద్వాదశరూపములతో (అనఁగా. ద్వాదశాదిత్యులను) ప్రకాశించున్ = ప్రకాశించును, అవ్వేళన్ = ఆసమయమునంద, ప్రజ్వ...లాభీలంబగున్-ప్రజ్వలత్ = మండుచున్న, జ్వాలా = మంటలచే, ఆభీలంబగు = భయంకర మైన, మహాజ్వలంబు = గొప్ప యగ్ని, జనియించి = పుట్టి, విశ్వవిశ్వంబున్ = సకలప్రపంచమును, భస్మీభూతంబుగా జేయును = బూడిదగాఁ జేయును, సప్తమారుతంబులు = సప్తవాయువులును, ఒక్కపెట్టన్ = ఒక్కటై, పిసరన్ = వీచును, నవమేఘంబులు = తొమ్మిది మేఘములును, ఉప్పతిల్లి = ఒకటిగాఁ జేరి, విజృంభించి, ఆమోఘంబులై = మిగులపూనికితో, నూఱుదివ్యవర్షంబులు = నూఱు దేవసంవత్సరముకాలము, మహావర్షంబువర్షించున్ = వాన కురియును. అంతవలనన్ = ఆవానవలన, సప్తసముద్రంబులును = సముద్రము లేడును, కలసి, ఏకార్ణవంబైన్ = ఒక్కటై, మహామహీమండలంబున్ = అధికమగుభూమి సంకలయును, ఆక్రమించున్, అంతట్ =

పిదప, ధరణీచక్రంబు =భూమి, అమ్మహాసలిలమధ్యంబునక్ =తనకంటె నెన్నియో రె ట్లధిక ముగా నున్నజలములో, బహూదకంబులక్ = అధిక మగునీటిలో, స్వల్పలోష్టపిండంబు విధంబునక్ =చిన్నమట్టిపెళ్లవలె, విరిసి చెడుక్ =కరిగి నశించిపోవును, తప్తాయఃపిండంబు = కాలిన ఇనుపముద్ద, ఒకతోయకణంబుక్ =ఒకనీటిబొట్టును, పీల్చినకైవడిక్ = పీల్చినట్లు, బడబాగ్ని = సముద్రమునం దున్నబడబానలము, విజృంభించి = అభివృద్ధియై, అమ్మహాం భోరాశిక్ = ఆమహాసముద్రమును, పానంబుసేయుక్ = పీల్చివేయును, దీపంబుక్ = చిన్నదీపమును, గాలియూర్చినభంగిక్ = పెద్దగాలి యూర్చివేసినట్లు, అమ్మహాతేజోమండ లంబుక్ =ఆయధికమైనయగ్నిని, మహావాయువు తెగటార్చుక్ =వాయుంభూతము నశింప జేయును, అమ్మహాజంఝూసమీరంబు = ఆమహావాయువు, నిరాధేయంబగుటంజేసి = ఆధారము లేని దగుటవలన, అంతరిక్షంబునక్ = ఆకాశమునందు, కలయం దిరిగి = అంత టను సంచరించి, అందుక్ = ఆయాకాశమునందే, సుషుప్తియందుక్ = సుషుప్త్యవస్థయందు, ప్రాణులపోలికక్ = ప్రాణవాయువులు నశించినట్లే, మ్రగ్గుక్ = అడగిపోవును, శబ్దరూపంబైననింగిక్ = శబ్దరూపమైన ఆకాశమును, శ్రోత్రరూపం బైన సంకల్పంబు=శ్రోత్రేంద్రియరూపంబైన మనోవృత్తి, మ్రింగినతెఱంగునక్ =నశింపజేసిన యట్లు, అయ్యాకాశంబుక్ =ఆయాకాశమును, మహామనంబు=సమష్టిరూపమైనమనస్సు, గ్రసించుక్ =మ్రింగును, పంచతన్మాత్రసహితంబైన = ఆకాశాదిపంచసూక్ష్మభూతములతో గూడిన, అమ్మహామానసంబుక్ = ఆమహామనస్సును, నిద్రాసమయంబు = నిద్రాకాలము, కబళించుచాడ్పునక్ = లయముచేసికొనునట్లు, అహంకారంబు = మహదహంకారము, కబళించుక్ = నశింపజేయును, అయ్యహంకృతిక్ = ఆయహంకారమును, మహాబుద్ధి మెసంగుక్ =మహాబుద్ధి మ్రింగును. అమ్మహాబుద్ధియే, మహత్తత్త్వంబని = మహత్తత్త్వ మనుపేరుతో, చెప్పనొప్పక్ =చెప్పఁబడుచున్నది, అమ్మహాతత్త్వంబుక్ = ఆమహాబుద్ధిని, అవ్యక్తంబు=మాయ, తనయందుక్ = తనలో, విలీనంబు గావించి = లయముంజేసి, అడంచికొనుక్, అది=ఆ అవ్యక్తము, మాయా ..నంబు-మాయా = మాయ, అవిద్యా = అవిద్య, అవ్యక్త=అవ్యక్తము, తమః = తమస్సు, సుషుప్తి = సుషుప్తి, ప్రకృతి=ప్రకృతి ఆనంద = ఆనందము, ఆది = మొదలైన, శబ్ద=శబ్దములచే, వాచ్యంబైన = చెప్పందగిన, ప్రధానంబు=ప్రధానము (జగత్కారణమనిచెప్పఁబడినమాయ), అదియే = ఇప్పుడు చెప్పఁ బడిన ప్రళయమే, బ్రహ్మప్రళయంబగుక్ =బ్రహ్మప్రళయమనిచెప్పఁబడును, అయ్యా ..నంబు- అయ్యనాది=ఆయనాదియైనట్టియు, అనిర్వచనీయ=ఇట్టిదనిచెప్పరానట్టియు, అజ్ఞానంబు = అజ్ఞానము (లేక మాయ), సద్గు ..బునక్ =సద్గురు=సద్గురువుచేత, ఉక్త=ఉపదేశింపఁ బడిన, జీవ=జీవుఁకును, ఈశ్వర=పరమేశ్వరునకును, ఐక్యజ్ఞాన=కలయైక్యమును తెలిసికొని, అపరోక్షానుభవించునట్టి, సమయంబునక్ = కాలమునందు, అభావంబగుక్ =లేక

పోవును. అదియే మహాప్రళయంబగుట=ఈ చెప్పబడిన యజ్ఞానవినాశమే మహాప్రళయ మని చెప్పంబడును. ఇట్టి...యందుట-ఇట్టి = ఇట్లు నిరూపింపఁబడిన, నిత్య = ప్రళయము నందును, నైమిత్తిక=నైమిత్తిక ప్రళయమునందును, ద్వైనందిన=ద్వైనందిన ప్రళయమునందును, కల్పాంత=బ్రహ్మకల్పము(అనఁగాఁ బ్రహ్మయొక్క యాయువు ముగిసినపిదపఁ గలుగు బ్రహ్మ ప్రళయమునందును), మహాప్రళయాంబులయందుట=భూంతితొలఁగినపిదపఁ గలుగు మహా ప్రళయమునందును, ఏను=నేను, ఒక్కటిచేత=ఒక్కొక్కదానిచేతనైనను, బాధింపంబడక =నాశముఁ బొందక, సాక్షినై=ద్రష్టనై, వాని నన్నింటిం జూచుట=ఆ ప్రళయముల నన్నిటినిఁ జూచుచు, భూత . యందుట-భూత = గడచినట్టియఁ, భవిష్యత్=రాఁబోవు నట్టియు, వర్తమాన = వచ్చియున్నట్టియు, కాలంబులయందుట=సమయములయందును, ఏకరూపంబుగాట=ఒకటేవిధముగా (అనఁగా మార్పునొందక), ఉండుటంజేసి=ఉండుట వలన, సద్రూపకుండనగుదుట=సద్రూపుండనై యున్నాను, అని యుపదేశించి=అని చెప్పి, వెండియుట=మఱియును, ఇట్లనియెట=ఈక్రిందివిధముగాఁ జెప్పఁబోవుచున్నాఁడు.

తా. ఇనియంనుగాక నిత్యప్రళయము నైమిత్తికప్రళయము ద్వైనందినప్రళ యము బ్రహ్మప్రళయము మహాప్రళయము అని యైమప్రళయములు కలవు. అవి యేవి యనిన: దీర్ఘాదులు లేక లఘువగు నక్షరము నుచ్చరించునంత కాలము నిమిషము. అవి పదునెనిమిది యొక్కకాష్ఠ. ముప్పదికాష్ఠ లొకకల ముప్పదికల లొకక్షణము. పం డ్రెండుక్షణము లొకముహూర్తము. ముప్పదిముహూర్తము లొకయహోరాత్రము. (అనఁగా నొకదినము) దినమున నొకమాఱు జాగ్రత్స్వప్నసుషుప్తులు కలుగుచుండును కదా. అందు సుషుప్త్యవస్థ యజ్ఞానము (అనఁగాఁ సర్వకారణమగు మాయ). దాని యందు జాగ్రత్స్వప్నరూపమైన ప్రపంచము లయము నొందును; ఇది ప్రతిదినమును వచ్చు ప్రళయము కావున నిత్యప్రళయ మనఁబడును. మఱియుం, పదునైదుదినము లొకపక్షము. రెండుపక్షము లొకమాసము. రెండుమాసము లొకఋతువు. మూఁడు ఋతువు లొక అయనము దక్షిణాయన మనియుం ఉత్తరాయణ మనియరుం నయనములు రెండు. ఇవి రెండును గలసి యొక సంవత్సరము. ఇందు మనుష్యమాసము పితరుల కొక దినము. మనుష్యుల సంవత్సరము దేవతల కొకదినము ఈ దినపరిమాణము ననుసరించి షష్టిమాసక్రమములచే పండ్రెండు వేలసంవత్సరములు కడచిన చతుర్యుగములం గొక్క మాఱు కడచును. దీనికి (అనఁగా చతుర్యుగసమూహమునకు) మహాయుగ మని పేరు. ఇట్టి మహాయుగములు డెబ్బదియొకటి గడచిన నొకమన్వంతర మగును. ఇట్టి మన్వంతర ములు పదునాలుగు గడచిన బ్రహ్మకు నొక్క పగలు. దానికి వేయుమహాయుగములు ప్రమాణము. ఈపగటియందు పదునాలుగు మన్వంతర ప్రళయములును, అనేకములగు యుగప్రళయములును గలుగుచుండును. ఆప్రళయములయందు లెక్కకు మిక్కిలి

యగు భూతములు నశించుచుండును. ఇవి నైమిత్తిక ప్రళయము లనియు నవాంతర ప్రళయము లనియుఁ జెప్పఁబడును. ఇట్లు పగలు ముగిసినపిదప బ్రహ్మదేవుఁడు రాత్రి కాలమున నిదురఁబోవును. ఆనిదురయే యవ్యక్త మనఁబడును. ఆయవ్యక్తమున సకల ప్రపంచంబును లీనమగును. ఇది బ్రహ్మదేవుని ప్రతిదినమునందును వచ్చునది కావున దీనికి నైనందినప్రళయ మని పేరు. పగటివలె రాత్రియు బ్రహ్మదేవునకు వేయుం మహా యుగముల ప్రమాణముగలదియే. ఈదినప్రమాణము ననుసరించి పన్నెండాసాది క్రమమున నూఱుసంవత్సరములు గడచిన యాచతుర్ముఖుఁడు ముక్తిఁజెందును. అప్పుడు సర్వ భూతప్రళయము కలుగును. ఎట్లనిన: ద్వాదశాదిత్యులు నొక్కమాఱు చెలరేఁగి ప్రచండా తపముచే భూమిసెల్లఁ గాల్తురు. పిదప నవమేఘములును నొక్కటై విజృంభించి నూఱు దివ్యసంవత్సరము లేకధారగా వర్షించును. దానిచే సప్తసముద్రము లుబ్బొంగి యేకమై భూమినంతయును ముంచును. ఎండగాయునప్పుడే సర్వజంతువులు ధ్వంస మగును పిదప సాభూమి మహాసముద్రములలో మునిఁగి బహూదకంబులయం దొక చిన్నమట్టివెళ్ళ వలెఁ గరఁగి నాశమగును. ఇట్లు పృథివీభూతము నశింపఁగానే యన్నతస్థితిలో నున్నజల భూతమును అగ్నిభూతము నశింపఁజేయును. అగ్నిభూతము విజృంభింపఁగానే తప్త లోహంబున నొక్కనీటిబిందువు నశించినట్లు, ఆజలభూతమంతయుం నొక్కనిమిషమున నశించును. అంత వాయుంభూతము విజృంభించి గాలి దీపము నార్చిన ట్లగ్నిని నార్చి వేయును. తర్వాత నా వాయువుకూడ నిరాధారమగుటచేత నటునిటు తిరిగి నిశ్వాస వాయు వాకసమున నడంగునట్లు, సుప్త్యవస్థయందు ప్రాణవాయువు లీనమగునట్లు, ఆకాశ భూతమున లయమునొందును. శబ్దమును మనోవృత్తిరూప (మనోరూప) మగు చెవి గ్రహించి తనలో నైక్యముఁ జేసికొనునట్లు మహామనస్సు (సమష్టి మనసు) శబ్దరూప మగు నాకాశమును తనలోలయముఁజేసికొనును. సుషుప్తియందు మనస్సు (వ్యష్టిమనస్సు) లయమగునట్లు, ఆమహామనస్సు మహదహంకారమున లయమునొందును. ఆ మహదహం కారము మహాబుద్ధియం దడంగును. ఈమహాబుద్ధియే మహత్తత్త్వ మనంబడును. ఇదియే సమష్టిబుద్ధి ఈబుద్ధి నజ్ఞానము తనలో నడంచుకొనును. ఇదియే మాయ. జగత్కారణము. ఇట్లు మాయావిశేషముఁగా సర్వంబును లయమగుట బ్రహ్మప్రళయ మనఁబడును. సద్గురు కరుణచే బ్రహ్మజ్ఞానము కలిగినప్పుడు ఆయజ్ఞాన మభావరూప మగును. అదియే మహా ప్రళయము ఓయాంజనేయ! ఇట్లు వర్ణింపఁబడిన ఈ అయిదు ప్రళయములచేతనుగూడ నాకు బాధ లేదు నే నెచ్చటను దేనిచేతను నశింపఁజేయఁబడువాఁడను కాను. కావున నాశము లేకపోవుటచే నేను సద్రూపుఁడను.

చిద్రూపలక్షణము

ఆవ. ఈవిధముగా శ్రీరాముఁడు తన సద్రూపమును యుక్తియుక్తముగా నిరూపించి చిద్రూపమును నిరూపించుచున్నాఁడు:—

సీ. ఇది ఘటం బిది పటం బిది గృహం బిది కుడ్య
మిది యరణ్యము శై ల మిది యటంచు
నిది భూమి యిది జలం బితఁడు వై శ్వానరుం
డిది గాలి యాకసం బిది యటంచు
నితఁడు దివాకరుం డితఁడు నిశాకరుం
డివి తారలు గ్రహంబు లివి యటంచు
నివి య చేతనమఁలా నివి చేతనము ఁంచు
నితఁ డాతఁ డతఁ డీతఁ డే నటంచు
తే. నరయ నాకంటె భిన్నంబులై జడంబు
లైనబాహ్యపదార్థసంఘాతుల నెల్ల
సాధనము లేక యొఱిఁగెడిసాక్షి నగుట
నేను జిద్రూపకుఁడ సుమ్ము వానరేంద్ర ! 161

టీ. వానరేంద్ర = వానరశ్రేష్ఠా! ఇది ఘటంబు = ఇది కుండ, ఇదిపటంబు=ఇది గుడ్డ, ఇదిగృహంబు = ఇదియిల్లు, ఇదికుడ్యము=ఇది గోడ, ఇదియరణ్యము=ఇది యడవి, ఇదిశైలము=ఇది కొండ, అంచుక్ =అనియు, ఇది భూమి, ఇదిజలంబు = ఇదినీరు, ఇతఁడు వైశ్వానరుండు = వీఁడు అగ్ని, ఇది గాలి, ఇది యాకసంబు=ఇది యాకాశము, ఆటుం చుక్ =అనియు, ఇతఁడు దివాకరుఁడు=వీఁడు సూర్యుఁడు, ఇతఁడు నిశాకరుండు=వీఁడు చంద్రుఁడు, ఇవి తారలు=ఇవి నక్షత్రములు, గ్రహంబు లివి = ఇవి నవగ్రహములు, అటుంచుక్ = అనియును, ఇవి యచేతనములు = ఇవి జ్ఞానశూన్యములు, ఔక్ = అయియున్నవి, ఇవిచేతనములంచుక్ =ఇవి జ్ఞానవంతములు అనియు, ఇతఁడాతఁడు=వీఁడు వాఁడు, అతఁ డితఁడు = ఆపురుషుఁ డీపురుషుఁడు, ఏ నంటుచుక్ = నేను అనియు, అరయక్ =విచారింపఁగా, నాకంటె భిన్నంబులై = నాకంటె వేఱై, జడంబులైన=జ్ఞా నశూన్యము లైన, బాహ్యపదార్థసంఘాతుల నెల్లక్ = వెలుపల నుండు పంచభూతపదార్థము లను, సాధనములేక = తెలిసికొనుటకు వేఱొకసాధనముతోఁ బనిలేక, ఎఱిఁగెడిసాక్షి నగుటక్ = తెలిసికొనునట్టిస్వతంత్రసాక్షి నగుటచే, నేను చిద్రూపకుండనుమ్ము = చిద్రూపుఁడను (అనఁగా జ్ఞానరూపుఁడను సుమా).

తా. ఓవానరశ్రేష్ఠా! మఱియొకవిశేషమును వివరించెదను. దానినిగూడ సావధాన చిత్తుఁడవై యాకర్ణించి నారూపము నుపాసింపుము నేను జ్ఞానరూపుఁడను. కావున జనులు నన్ను చిద్రూపుఁ డందురు. నేనే బాహ్యవిషయముల నన్నిటినిఁ బ్రకాశింపఁ జేయుచున్నాను. తేజోవంతంబు లని చెప్పఁబడు నక్షత్రాదులు కూడ నాప్రకాశము వలననే ప్రకాశించుచున్నవి. "ఇది కుండ, ఇది వస్త్రము, ఇది యిల్లు, ఇది గోడ" అని

భౌతికపదార్థములను బ్రతివాఁడును దనకంటె భిన్నముగ నెఱుంగుచున్నాఁడు. "ఇది భూమి, ఇది నీరు, ఇది యగ్ని, ఇవి వాయువు, ఇదియాకాశము" అనిభూతములనుగూడ తనకంటె భిన్నములుగ నెఱుంగుచున్నాఁడు. "వీఁడు సూర్యుఁడు, వీఁడు చంద్రుఁడు, ఇవి నక్షత్రములు, ఇవి గ్రహములు" అని తేజోమయపదార్థములనుగూడఁ దనకంటె భిన్నములనుగాఁ దెలిసికొనుచున్నాఁడు. "ఇవి చేతనములు, ఇవి యచేతనములు" అని చేతనాచేతనముల నన్నిటినిగూడఁ దనకంటె భిన్నములనుగా గ్రహించుచున్నాఁడు. "వీఁడు వాఁడు, వాఁడు వీఁడు, వీఁడునేను" అని తచ్ఛబ్దపీతచ్ఛబ్దఅస్మచ్ఛబ్దములయర్థమును గూడఁ దనకంటె నన్యములుగ నిరూపించుచున్నాఁడు. ఈలోకానుభవబలముచే సర్వ పదార్థములును నాకంటె భిన్నములు. నాచేఁ బ్రకాశింపఁజేయఁబడునవి. అస్మచ్ఛబ్దము నకు ముఖ్యార్థమును నేనేయైనను లోకులు దాని కహంకారమునే యర్థమునుగాఁ దలంచు చున్నారు; కావునను ఆయహంకారము నాకు దృశ్యమగుటవలనను "వీఁడు నేను" అను వ్యవహారముకూడ నాకు గోచర మగుచున్నది. వాస్తవస్థితిలో నాకు వేఱొకసాక్షి లేనందున నన్నుఁగూర్చి "వీఁడు" అనుపరోక్షనిర్దేశమే కలుగుటకు వీలు లేదు కదా? మఱియు వీనిని బ్రకాశింపఁజేయుటకై నాకు నితరసాధనములతోఁ బనిలేదు. నాకుఁ గూడ సాధనసంబంధము లేక సాధనాంగీకారము కలదనిన ననవస్థాదోషము వచ్చును. ఎట్లనినఁ నేను సాధనముల నంగీకరింతునేని, ఆదియు (అనఁగా ఆసాధనాంగీకారము) నొక్క పనియే కావున దానిని సాధించుటకుఁగూడ మఱికొన్నిసాధనముల నంగీకరింపవలయును. అదియుఁ బనియే కావున దానిని సాధించుటకుఁ గూడ మఱికొన్నింటి నంగీకరింపవల యును. అదియుఁ బనియే కావున దానికై మఱికొన్నిసాధనంబులను, దానికై మఱికొన్నిం టిని యిట్లు లెక్కలేనిమాఱులు సాధనాంగీకారముల నొనర్పవలయును. ఈసిద్ధాం తము (అనఁగా; "నాకు బ్రహ్మమునకుఁగూడ నితరపదార్థములఁ బ్రకాశింపఁజేయఁటకై ఇతరసాధనములు కావలయును" అనుసిద్ధాంతము)అనవస్థాదోషదుష్టమగుచే నంగీక రింపఁదగినది కాదు. "ఇట్లైన నీచేఁ బ్రకాశనరూపకార్య మెట్లు చేయఁబడునో" అనియెదవేమో వినుము. లోకమునఁ, గార్యముల సాధించుట సాధనాంగీకారము తప్పు వేఱొకయుపాయము లేకపోలేదు. ప్రభువుఅగువాఁడు తనసన్నిధానమాత్రము చేతనే సర్వవ్యవహారములను సాధించుట యనుభవసిద్ధ మైయే యున్నది కదా? నేను నట్లే సన్నిధానమాత్రమున సర్వప్రపంచమును బ్రకాశింపఁజేయుంచు స్వకార్యముల యందుఁ బ్రవర్తింపఁజేయుంచున్నాను. ఈయభిప్రాయముచేతనే పూర్వమున "బ్రహ్మ జ్ఞాని (లేక బ్రహ్మము) కర్త కాఁడు" అని చెప్పియున్నాను. ప్రకృతము సాధనాం తరములతోఁ బనిలేక సర్వమును బ్రకాశింపఁజేయుంసాక్షినై యున్నాను. కావున నేను విద్రూపుఁడను.

ఆవ. భావ్యపదార్థముల నీవే (బ్రహ్మమే) ప్రకాశింపఁజేయుచున్నా వనుట ఏల? ఇంద్రియములు మొదలగువానిని ప్రకాశింపఁజేయువచ్చును. "నీఁడు నేను" అను వ్యవహారము శరీరమును గూర్చియే ప్రవర్తింపవచ్చును. కావున దానినిఁగూడ మనస్సు ప్రకాశింపఁజేయవచ్చును కదా" యనిన నట్లు గాదని సయుక్తికముగ ననుభవనిదర్శన పూర్వకముగ సమాధానమునఁ జెప్పుచున్నాఁడు:—

సీ. ఇది శరీరం బిది యింద్రియదశకంబు
లివి పంచవిషయంబు లిదియ ప్రాణ
మిది మనం బిది చిత్త మిది యహంకారంబు
నిది బుద్ధి యిది విద్య యిది యవిద్య
యిది కామ మిది క్రోధ మిది లోభ మిది మోహ
మిది మహామత్సర మిది మదంబు
నిది జాగరము స్వప్న మిది సుషుప్తి తురీయ
మిది యిది యనుచు నాయెదురఁ దోఁచు

తే. నాంతరపదార్థముల నెల్ల ననవరతము
సాధనం బేమియును లేక సాక్షి నగుచు
నే నెఱుంగుదుఁ గావున నిత్యవిమల
చిత్స్వరూపుఁడ నగుచు రాజితవిచార ! 162

టీ రాజితవిచార-రాజిత = ఒప్పుచున్న, విచార = తత్త్వవిచారములకల యాంజనేయా! ఇది శరీరంబు=ఇది శరీరము, ఇది యింద్రియదశకంబు = ఇవి పది యింద్రియములు, ఇవి పంచ విషయంబులు = శబ్దాదిపంచవిషయములు, ఇదియ ప్రాణము = ఇది ప్రాణవాయువు (వృత్తి భేదములవలనఁ బ్రాణాపానాది నామభేదములఁకల ప్రాణవాయువు', ఇది మనంబు=ఇది మనస్సు. ఇది చిత్తము, ఇది యహంకారము, ఇది బుద్ధి, ఇది విద్య = ఇది జ్ఞానము, ఇది యవిద్య=ఇది యజ్ఞానము, ఇది కామము, ఇది క్రోధము ఇది లోభము, ఇది మోహము, ఇది మహామత్సరము=ఇది యధిక మగు (అనఁగా కామాదులలో నగ్రగణ్యమగు) మాత్సర్యము, ఇది మదంబు, ఇది జాగరము=ఇది జాగ్రదవస్థ, ఇది స్వప్నము=ఇది స్వప్నావస్థ, ఇది సుషుప్తి = ఇది సుషుప్త్యవస్థ, ఇది తురీయము = ఇది తుర్యావస్థ, అనుచున్ = అని, నాయెదుటన్ = నాకు నభిముఖముగా, తోఁచునాంతర పదార్థములెల్లన్ = తోఁచునట్టి లోపలిపదార్థముల నన్నిటిని, అనవరతమున్ = ఎల్లప్పుడును, సాధనంబేమియును లేక = తెలిసికొనుటకు సాధనాంతరముతోఁ బని లేకయె, సాక్షి నగుచున్ = ద్రష్టనై; నే నెఱుంగుదుఁగావునన్ = నేను తెలిసికొనుచున్నాను కాఁబట్టి,

నిత్య . పుఁడక్-నిత్య = శాశ్వతమైనట్టియు, విమల = పరిశుద్ధమైనట్టియు, చిత్స్వ రూపుఁడక్=జ్ఞానమే స్వరూపముగాఁ గలవాఁడను, అగుచుక్ = ఐ యుంన్నాను.

తా. చక్కని వివేకముగల యాంజనేయ! నేను బాహ్యపదార్థముల నెట్లు ప్రకాశింపఁజేయుచున్నానో, అట్లే యాంతరపదార్థములనుగూడ ప్రకాశింపఁజేయు చున్నాను. లోకమునఁ బ్రతిపురుషుఁడును "ఇది శరీరము. ఇవి ఇంద్రియములు. ఇవి శబ్దాదులు. ఇవి ప్రాణములు" అని స్థూలసూక్ష్మశరీరములయందలి సామాన్యతత్త్వములఁ (లేక బాహ్యతత్త్వముల, అనఁగా: మనోగోచరములగు తత్త్వములఁ) దనకంటె భిన్న ములనుగాఁ దెలిసికొనుచున్నాఁడు. "ఇది మనస్సు. ఇది చిత్తము. ఇది బుద్ధి. ఇది యహంకారము" అని యంతఃకరణమునుగూడ తనకంటె నన్యముగ నెఱుంగుచున్నాఁడు. "ఇది జ్ఞానము ఇది యజ్ఞానము" అని జ్ఞానాజ్ఞానములనుగూడఁ దనకంటె నన్యములను గ్రహించుచున్నాఁడు. "ఇది కామము. ఇది క్రోధము. ఇది లోభము. ఇది మోహము. ఇది మత్సరము. ఇది మదము" అని రజోగుణజన్యములైన కామాదివృత్తులనెల్లఁ దన కంటె వేఱుగ గ్రహించుచున్నాఁడు "ఇది జాగ్రత్తు; ఇది స్వప్నము; ఇది సుషుప్తి; ఇది తురీయము" అని యింద్రియాది ప్రకాశకాలంబును మనోమాత్రప్రకాశకాలం బును సర్వాభావకాలంబును జీవబ్రహ్మైక్యకాలంబును దనకంటె భిన్నములనుగా వివే చన చేయుంచున్నాఁడు. ఈయనుభవమువలన సర్వపదార్థములను నాకే (బ్రహ్మమునకే) గోచరము లగుచున్నవనుటయు "ఇంద్రియములు మొదలయినవియే బాహ్యపదార్థములఁ బ్రకాశింపఁజేయును (అనఁగాఁ దెలిసికొనును) అనుట భ్రాంతియే యనుటయు స్పష్ట మగుచున్నది. కావున నేనే యితర సాధనములతోఁ బనిలేక సర్వము గ్రహించు చున్నాను. కావునఁ జిద్రూపుఁడను.

ఆనందలక్షణము

అవ. ఈవిధముగ సచ్చిద్రూపముల వివరించి యానందరూపమును దెలియఁ జేయుంచువాఁడు:—

శా. వరుసం బ్రాప్తములైనదుఃఖములఁ బోవం జూచుచు న్భీరిసు
స్థిరసౌఖ్యోన్నతిఁ జెంది యుండుటకు నై చింతింపుదుం గాని నేఁ
బరమప్రేమసాస్పదుండ నగు నన్ భావింప నట్లౌటచేఁ
బరమానందమయాత్ముడం జుమి జగత్ప్రాణాత్మజా! నిత్యమున్.

టీ. జగత్ప్రాణాత్మజా=వాయుపుత్రా! భావింపన్=విచారింపఁగా, నిత్యమున్= ఎల్లప్పుడును, వరుసన్=క్రమముగా, ప్రాప్తములు=వచ్చినవి, వినదుఃఖములన్=అయి నట్టిదుఃఖములను, భీరించుచున్=సహించుచుండఁగా చూచుచు (లేక ద్వేషించుచు)

భూరి...న్నతిక్-భూరి = అధికమైనట్టియు, సుస్థిర = శాశ్వతమైనట్టియు, సౌఖ్యో న్నతిక్ = ఆనందాధిక్యమును, చెందియుండుటకునై = కలిగియుండుటకు, చింతింపుదుం గానక్=ఆలోచించుచుందును గావున, నేక్=నేను (ఆత్మ), పరమ...దుండక్-పరమ = అధికమైన, ప్రేమరస=ఆనందమునకు, ఆస్పదుండక్=స్థానమైనవాఁడను. అగుదుక్ = ఐ యున్నాను. అట్లౌటచేక్ = అ ట్లుగావున, పరమానందమయాత్ముఁడ ఐమి = ఆనందమే స్వరూపముగాఁ గలవాఁడను ఐమా.

తా. ఓ వాయుపుత్త్రా! ఇంతమాత్రమే కాదు. ఆనందముకూడ నాస్వరూపమే. ఆందఱును (అనఁగా వేఱువేఱుగఁ గానవచ్చుచున్న వారందఱును) తన్నే (తమ యాత్మనే) యన్నిటికంటె నధికముగ భ్రేమించుచున్నారు. లోకమునఁ బ్రతివాఁడును దుఃఖమును ద్వేషించుచుఁ దనకు నెప్పుడును సుఖము కావలయు ననియే కోరుచు నుండుటయే యీవిషయమున ప్రబలప్రమాణము. ఆత్మయందు భ్రేమ లేకపోయిన నాత్మకుఁ గలుగు దుఃఖముల ద్వేషించుట సంభవింపదుకదా! ఏది ప్రేమింపఁబడునో అది యానందమే; లేకయానందమయమే" యనుట యనుభవసిద్ధము. ఎవ్వఁ డేపదార్థ మును గోరినను దానివలనఁ గలుగునానందము ననుభవింపవలయు ననియే కదా. ఈ యనుభవమువలన "ప్రేమింపఁబడునది యెల్ల నానందమయమే" యనుట సిద్ధాంతమై నది. ఇట్లగుటచేఁ బ్రపంచమునందున్న సర్వపదార్థములకంటె నత్యధికముగఁ బ్రేమింపఁ బడుచుండుటచే నే నానందరూపుఁడను.

తే. వివిధదుఃఖాత్మకము లైనవిషయతతులు
తొడరి యత్యంతసుఖము లై తోఁచుచెల్ల
నతులితానందమయుఁడ నైనట్టినాదు
సలలితాభాసమాత్రంబువలనఁ జువ్వె. 164

టీ. వివిధ...ములు-వివిధ = బహువిధములైన, దుఃఖాత్మకములు = దుఃఖములే స్వరూపముగాఁ గలవి (ఇంద్రియముల తేజమును నశింపఁజేయుట, ఆర్జనరక్షణములయందుఁ గష్టమును కలిగించుట, యనుభవకాలమున మిగుల స్వల్పములై యుండుట, యెంత యనుభవించినను దృప్తిని జెందనీక మనసును నిరంతరము బాధించుట మొదలగుదుఃఖ ములే స్వరూపముగాఁ గలవి) ఐనవిషయతతులు = ఐనట్టి శబ్దాదులు, తొడరి = అధికమై, అత్యంతసుఖము లై = మిగుల సుఖమును గలిగించునవిగా, తోఁచుచెల్లన్ = తోఁచుట యంతయు, అతు...యుఁడన్-అతులిత = సాటిలేని, ఆనందమయుఁడన్ = ఆనందమే స్వరూపముగాఁగలవాఁడను, ఐన...వలనన్-ఐనట్టి=ఐయున్న, నాదు=నాయొక్క, సలలిత= మనోహరమైన, ఆభాసమాత్రంబువలనన్ =ఛాయమాత్రమువలననే, చువ్వె = చుమా.

తా. మఱియొకనిదర్శనము వినుము. లోకమునందు సుఖము లని భావింపఁ బడుచు సర్వజనులచేఁ గోరఁబడుచు నున్నశబ్దాదులు చక్కఁగా విచారించినచో దుఃఖ రూపములే యగు నటుల విద్వదనుభవసిద్ధంబు. ఇట్లుండియును ఆవిషయములు సుఖరూప ములై తోఁచుచుండుట యానందమయుఁడ నగునాసంబంధమువలననే. ఈవిషయ మున సంశయ మేమియుం లేదు. అల్ప మైనను అధిక మైనను ఉపాధిభేదములే కాని యానంద మొక్కటియేకదా? రెండానందములు కల వనిన నావిషయమును నిరూపించు టకుఁ దగినయంత్రి యేదియు లేదు. కావున నే నొక్కఁడనే యానందరూపుఁడను. నాసంబంధమువలననే దుఃఖరూప మగుప్రపంచము సుఖరూపమై తోఁచుచున్నది.

తే. దుఃఖ మాగంతుకం బయి తోఁచుచుండు
సుఖము స్వాభావికము నాకు సూరివర్య
యట్లు గావున నిరతిశయాప్ర మేయ
నిరుపమానందమయుఁడను నేను బుత్ర. 165

టీ. సూరివర్య = జ్ఞానులలో శ్రేష్ఠుఁడా, పుత్ర=కుమారా! నాకున్=(జీవునకు) దేహికి, దుఃఖము, ఆగంతుకంబై = అప్పుడప్పుడు వచ్చుచుఁ బోవుచు నుండునదిగా, తోఁచుచుండున్, సుఖము, స్వాభావికము = స్వభావసిద్ధమైనది, అట్లు గావునన్=కాఁ బట్టి, నేను = ఆత్మస్వరూపుఁడనైన నేను, నిర...యుఁడను-నిరతిశయ = అన్నిటికంటె నధిక మైనట్టియుఁ, అప్రమేయ=ప్రమాణమునకు గోచరము కానట్టియుఁ, నిరుపమ=సాటి లేనట్టియుఁ, ఆనంద = ఆనందమే, మయుఁడను = స్వరూపముగాఁ గలవాఁడను.

తా. విద్వచ్ఛ్రేష్ఠ! పుత్రా! మఱియొకయనుభవమును జూడుము. లోకమున నొక్కొకనికి దుఃఖమువచ్చినఁ గొంతకాలము మాత్రమే యుండి నశించుచుండుట యనుభవములో నున్నది. ఈయనుభవమువలన "ఆత్మకు సుఖము స్వభావసిద్ధము" అనియుం "దుఃఖము ఆగంతుకము" అనియుం, అనఁగా "నడుమ నడుమ వచ్చుచుఁ బోవుచు దుఃఖము నించుక యావరించు నది" యనియు సిద్ధాంత మగుచున్నది. కావున ప్రమాణ గమ్యము కానట్టియుం తనకంటె నధికమైన పదార్థము లేనట్టియుం సాగులేనట్టియుం పరి పూర్ణానందమే నాకు (ఆత్మకు) స్వరూపము. స్వరూపభిన్న మగుపదార్థము సహజమై (స్వాభావికమై) యుండుటకు వీలులేదు. "ఏది దేనికి స్వభావసిద్ధమై యుండునో అది దానికి స్వరూపమై యెడతెగనిసంబంధము కలధర్మమై యుండవలెను" అనుట నియమముకదా? ఈయానందము నాకు ధర్మమగుటకు వీలులేదు, అప్పుడు నాకు పరి చ్ఛేదము (అనఁగా నొకచోట లేకుండుట) కలుగును. ఇది సమ్మతముకాదు. నాకంటె రెండవది యగువస్తువుండుటకు వీలు లే దని ఇదివఱకే నిరూపించియున్నాను. "అసంగో

వ్యాయం పురుషః" = "ఈబ్రహ్మము దేనితోను సంబంధపడువాఁడు కాఁడు" అను శ్రుతియు నీవిషయమునే స్పష్టము చేయుచున్నది. కావున నే నానందరూపుఁడను. ఈవిధముగ నాకు సత్యము జ్ఞానము ఆనందము అనునవియే స్వరూపము లని తెలిసికొని లోకమునఁ బ్రత్యక్షసిద్ధములైన యుపాధివశమున నల్పములై కానవచ్చు సత్యాదులను బట్టి నిరతిశయసత్యాదుల నూహించి వానినే నన్నుఁగా నెఱింగి వివేకబలముచేఁ బ్రపంచమునెల్ల (ఉపాధుల నెల్ల) నిషేధించి యభేదముగ నుపాసింపుము.

అఖండలక్షణము

అవ. ఇట్లు తనసచ్చిదానందరూపమును సయుక్తికముగ వివరించి యుపాసనామార్గమును (లేక ధ్యానమార్గమును) దెల్పి పర్యవసానమును జేయుంచుఁ దనసర్వవ్యాపకత్వము నెఱింగించుచున్నాఁడు:—

వ. ఇట్లు కాలత్రయాబాధ్యత్వంబునలనను స్వారోపితాశేషపదార్థభాసకత్వంబువలనను, బరమప్రేమరసాస్పదత్వంబువలనను, సచ్చిదానందస్వరూపకుండ నయిన నేను మణికనకరజతతామ్రలోహకాంస్యమృణ్మయఘటంబులలోపల వెలుపల నంటక నాకాశంబు వ్యాపించియున్న చందంబున వియత్పవన తేజోజల భూదేవమానవతిర్యక్స్థావరాది చరాచరంబులయందు బాహ్యాభ్యంతరంబుల నసంగుండనై నిండి యుండుటంజేసి నాకు దేశకృతపరిచ్ఛేదంబు లే దనాద్యనిర్వాచనీయ మాయాకల్పిత భూతవర్తమానభవిష్యత్సమయములయం దేకరూపత్వంబుచేత సాక్షినై యుండియు వానినెల్ల నెల్లప్పుడు దృశ్యంబుగా నెఱుంగుటవలనఁ గాలకృతపరిచ్ఛేదంబు గలుగదు. మఱియు వృక్షంబునకు వృక్షాంతరంబు సజాతీయంబయి శిలాదికంబు విజాతీయంబయి పత్రపుష్పఫలాదికంబులు స్వగతంబులై యొప్పిన కైవడి, నీయనాత్మప్రపంచం బసద్రూపం బగుటవలన నిరవయవంబు వ్యాపకంబు నసంగంబునైన గగనంబునకు నభావరూపంబ స్వభావం బగుటవలనను శశవిషాణం బెద్దియుం గానిపగిది సజాతీయ విజాతీయ స్వగతంబులు గావేర వట్లగుట వస్తుకృతపరిచ్ఛేదంబు శూన్యంబగు; నివ్విధంబునఁ ద్రివిధపరిచ్ఛేదరహితత్వంబువలన నద్వితీయ పరిపూర్ణ ప్రత్యగభిన్నపరబ్రహ్మచైతన్యం బగుదు నని వెండియు నిట్లనియె. 166

టీ ఇట్లు-ఈవిధముగా, కాలత్రయాబాధ్యశ్వంబునలనను = భూతభవిష్యద్వర్త మానకాలములయం దొక్కరీతిగా నుండుటచేతను, స్వారో...నసు-స్వారోపిత=తనయం దారోపింపబడిన, అశేష = సమస్తమైన, పదార్థ = పదార్థములను, భాసకశ్వంబు వలనను-ప్రకాశింపజేయుచుండుటనలనను, పరమ...సగు-పరమ = అధికమైన, ప్రేమ రస = ఆనందరసమునను, ఆస్పదత్వంబునబనను = ఆధారభూతుడై యుండుటచేతను, సచ్చిదానందస్వరూపకుండనైనవేను = సత్యజ్ఞానానందస్వరూపుడనైనట్టినేను, మణి... పలక-మణి=మణిమయ మైనట్టియు, కనక=సువర్ణమయ మైనట్టియు, రజత=రజతమయ మైనట్టియు, తామ్ర = తామ్రమయ మైనట్టియు, లోహ = అయోమయ మైనట్టియు, కాంస్య = కంచుతోఁజేయఁబడినట్టియు, మృత్=మట్టితో, మయ = చేయఁబడినట్టి యు, ఘటంబుల=పాత్రలయొక్క, లోపలవెలుపలక్, అంటక = సంబంధింపక, ఆకాశంబు = ఆకాశము, వ్యాపించియున్నచందంబునక్ = వ్యాపించియున్నట్లు, వియ...యందుక్-వియత్ = ఆకాశము, పవన = వాయువు, తేజ = అగ్ని, జల=జలము, భూ = భూమి, దేవ = దేవతలు, మానవ = మనుష్యులు, తిర్యక్ = పశుపక్ష్యాదులు, స్థావర = స్థావరము లైనపర్వతములు మొదలగునవి, ఆది = మొదలైన, చరాచరంబులయందుక్ = ప్రపంచములందు, బాహ్యాభ్యంతరంబులక్ = లోపలను వెలుపలను, అసంగుండనై = సంబంధము లేనివాఁడనై, నిండియుండుటంజేసి = వ్యాపించియుండుటవలన, నాకుక్, దేశ...దంబు-దేశ=స్థలములచేత, కృత=చేయఁబడిన, పరిచ్ఛేదంబు = భేదము ("ఇచ్చట నున్నాను అచ్చటలేను." అనుభేదవ్యవహారము), లేను. అనా...యందుక్-అనాది = ఆద్యంతములు లేనట్టియు, అనిర్వచనీయ = 'ఇది యిట్టిది' అని నిరూపింపరానట్టియు, మాయా=మాయచేత, కల్పిత = కల్పింపఁబడినట్టి, భూత = కడచినట్టియు, వర్తమాన = జరుగుచున్నట్టియు, భవిష్యత్ = జరుగఁబోవునట్టియు, సమయంబులయందుక్ = కాలములయందు, ఏకరూపత్వంబుచేతక్ = ఒకటే రూపముతో, సాక్షియై = ద్రష్టనై, ఉండియుండుక్, వానిన్లక్ = ఆకాలముల నన్నిటిని, ఎల్లప్పుడుక్ = ఎప్పుడును, దృశ్యంబుగా నెఱుంగుటవలనక్ = దృశ్యముగా చూచుచుండుటవలన, కాలకృతపరి చ్ఛేదంబు గలుగదు=కాలముచే జేయఁబడిన భేదము గలుగదు (అనఁగా: ఈకాలము నందు నున్నాఁడు, ఆకాలమునందు లేఁడు అనుభేదము లేదు), మఱియుండుక్=ఇంకనుండు గాక, వృక్షంబునకుక్=ఒకచెట్టుకు, వృక్షాంతరంబు = మఱియొకచెట్టు, సజాతీయంబై = సమానజాతి గలదై, శిలాదికంబు = రాయి మొదలగునవి, విజాతీయంబై = విరుద్ధజాతి గలవై, పత్ర...బులు పత్ర = ఆకులు, పుష్ప = పువ్వులు, ఫల=పండ్లు, ఆదికంబులు = మొదలగునవి, స్వగతంబులై=తనలోనే యుండి, ఒప్పినకైడిక్ = భేదమును కలిగించుచు నున్నట్లు, ఈఅనాత్మప్రపంచంబు = ఈయనాత్మయైనజగత్తు, అనద్రూపంబగుటవలనక్ =

లేని దగుటచేతను, నిరవయవంబును = అవయవంబులు లేనిదియు, వ్యాపకంబును = సర్వ వ్యాపకమైనదియు, అసంగంబు = దేనితోను సంబంధింపనిదియు, ఐనగగనంబునకున్ = అయినట్టి ఆకాశమునకు, అభావరూపంబు = శూన్యముగా నుండుటయే, స్వభావంబగుట వలనన్ = స్వరూపము కావునను, శశవిషాణంబు = కుందేటి కొమ్ము, ఎట్టియుంగానిపగిదిన్ = ఉన్నదియు లేనిదియు గానట్లు, సజా...బులు-సజాతీయ = (భూతములు) సమానజాతి కలవి గాని, విజాతీయ = విరుద్ధజాతిగలవి కాని. స్వగతంబులుం = తనయందే యున్నవి కాని, కానేరవు = కావు [అనగా: సజాతీయ, విజాతీయ, స్వగతభేదములను నాకుం (బ్రహ్మకుం) గలిగింపనేరవు], అట్లగుటనలన్ = అట్లుగావున, వస్తుకృతపరిచ్ఛేదంబు శూన్యంబగున్ = వస్తువులచే జేయబడిన భేదము (అనగా: ఈవస్తువునందున్నాడు, ఆవస్తువునందు లేడు, అను భేదము లేదు), ఇవ్విధంబునన్ = ఈవిధముగా, త్రివిధపరి చ్ఛేదరహితత్వంబువలనన్ = దేశవస్తుకాలపరిచ్ఛేదములు లేకుండుటవలన, అద్వితీ... న్యంబున్ - అద్వితీయ = రెండవది లేనట్టియు, పరిపూర్ణ = సర్వవ్యాపకుడైనట్టియు, ప్రత్యగభిన్న = కూటస్థునికంటె వేఱు కానట్టియు, పరబ్రహ్మచైతన్యంబున్ = పరబ్రహ్మ మైనరూపమే స్వరూపముగా గలవాడను, అగుదునని = అయియున్నానని, వెండియున్ = మఱియును, ఇట్లనియెన్ = ఈక్రిందివిధముగా చెప్పెను.

తా. ఈవిధముగా త్రికాలములయందును నాశములేనివాడ నగుటచేత సద్రూపుడనై సర్వవస్తువులం బ్రకాశింపఁజేయుచుండుటచేఁ జిద్రూపుడనై యుండటచేతను సర్వాధికముగఁ బ్రేమింపఁబడుచుండుటచేత నానందరూపుడనై యుండి పరిచ్ఛేద శూన్యుండనగుటచేత సర్వవ్యాపకుండనుగూడ నైయున్నాను. దేశకృతపరిచ్ఛేద మనియుం గాలకృతపరిచ్ఛేద మనియుం వస్తుకృతపరిచ్ఛేద మనియు పరిచ్ఛేదములు మూఁడు విధ ములు. అందు ఒకదేశమునందుండి మఱియొకదేశమున లేకపోవుట దేశకృతపరిచ్ఛేదము. ఒకకాలమునందుండి మఱియొకకాలమున లేకపోవుట కాలకృతపరిచ్ఛేదము. తనకంటె భిన్న మగుపదార్థము తోడొకటియుండుట వస్తుకృతపరిచ్ఛేదము. ఈమూఁడుపరిచ్ఛేద ములలో నొకటైన నుండునేని యది సర్వవ్యాపకము కానేరదు. నా కీమూఁడును లేవు. ఎట్లనిన:—మణిసువర్ణరజత తామ్రలోహమృణ్మయాదులగు సర్వవిధంబులైన అనగా: నెక్కుపక్కువలుగల ఘటాదులయందుం లోపల వెలుపల వ్యాపించి వానితో సంబంధ మేమియు లేక సర్వవ్యాపకమైయుండునాకాశమువలెఁ బంచభూతములయందును దత్కార్యములగు దేవ మనుష్య మృగాదులయందును (అనగా: న్యూనాధికభావములు గల సర్వపదార్థములయందును) నేను వ్యాపించియున్నాను. ఈ చెప్పఁబడినవే ప్రపంచము కావున సర్వదేశములయందు నున్నవాఁడ నగుటచే నాకు దేశకృతపరిచ్ఛేదము లేదు. ఉత్పత్తివినాశములకుఁ గూడ సాక్షి నగుటచే నేను సర్వకాలములయందు నున్నాను.

కావున గాలకృతపరిచ్ఛేదము లేదు. సజాతీయమనియం విజాతీయమనియం స్వగతమనియం వస్తుపరిచ్ఛేదము మూడువిధములు. అందు ఒకవృక్షమునకు మఱియొక వృక్షమునుండి గలుగుపరిచ్ఛేదము (అనగా: "ఆవృక్షమునకంటె నీవృక్షము వేఱు" అను వ్యవహారము నకుఁ గారణ మగుపరిచ్ఛేదము.) (భేదము) సజాతీయవస్తుకృతపరిచ్ఛేదము. ఇట్లే వృక్షము నకు తొయిమొసలగువానిపలనఁ గలుగుపరిచ్ఛేదము విజాతీయ వస్తుకృతపరిచ్ఛేదము. ఆవృక్షమునకే తనయవయవములైన పత్రపుష్పఫలశాఖాదులవలనఁ గలుగుపరిచ్ఛేదము స్వగతవస్తుకృతపరిచ్ఛేదము. "సజాతీయ మనఁగా తనజాతి గలరెండవవస్తువు. విజాతీయ మనఁగా విరుద్ధజాతి గలరెండవవస్తువు. స్వగత మనఁగాఁ దనలోనేయుండియుం భిన్నముగ వ్యవహరింపఁబడువస్తువు" అని తెలిసికొనవలయును. ఈమూఁడువిధము లగువస్తుపరిచ్ఛేద ములలో నొక్కటియైనను నాకుఁ గలుగదు. భ్రాంతివలనఁ బ్రపంచము నాకంటె వేఱుగా నున్నట్లు తోఁచుచున్నది. కాని వాస్తవముగ విచారించిన నది లేనేలేదు. "ఆకాశ భూతము నిరవయవము (అవయవములు లేనిది) దేనితోను సంబంధించునదికాదు. సర్వ వ్యాపకము. ఇట్లగుటచే నది యసద్రూపము కానేరదు. అవయవములుండుటచేఁ దక్కిన నాల్గుభూతములను నశించునవియైనను దీనికి నాశము కలుగదు. కావున బ్రహ్మమునకుఁ దీనితో విజాతీయపరిచ్ఛేనము రావలయును" అనియందువేమో అది సరికాదు. ఆకాశ మెట్టిదైనను దానికి నభావమే స్వరూపము. ఇది యనుభవసిద్ధమే. కావున వంధ్యా పుత్రునివలె మృగతృష్ణికాజలమువలె నిది బ్రహ్మమున కేవిధమగువస్తుపరిచ్ఛేదమును జేయఁ జాలదు. "జలమూ రెండువిధములు: శుద్ధజల మొక్కటి; మృగతృష్ణికాజల మొక్కటి. కమలము రెండువిధములు; సరస్సునందుఁ బుట్టునది యొక్కటి; యాకాశమునందుఁ బుట్టునది యొక్కటి" అని వ్యవహరించుట పరిహాసాస్పద మగు ననుటకు సందియము లేదు కదా! ఈవిధముగా నాకుఁ ద్రివిధపరిచ్ఛేదములును లేకుండుటచే నేను అద్వితీయుండను. (సర్వవ్యాపకుఁడను. కూటస్థునికంటె వేఱుకాని శుద్ధపరబ్రహ్మంబును.) ఓ పార్వతీ! ఈ విధముగాఁ దనయపరిచ్ఛిన్నత్వమును జల్పి సర్వాత్మకునిగ ధ్యానింపు మని యుపదేశించి శ్రీరామఁడు హనుమంతునితో నీక్రిందివిధమునఁ జెప్పెను.

అవ. ఇట్లు సర్వము నుపదేశించి సాంఖ్యయోగము నుపసంహరించుచున్నాఁడు:—

ఆ. ఏ నఖండసచ్చిదానందమయుఁడనై
యిట్లు వెలుఁగుచునికి నెఱిఁగి నన్ను
నే నటంచుఁ దెలియు నిపుణులు మత్స్వరూ
పాత్ము లగుచు ముక్తు లగుదు రనఘ. 167

టీ. అనఘ = దోషరహితుఁడా!, ఏను, అఖండసచ్చిదానందమయుఁడనై = సర్వ పరిపూర్ణసత్యజ్ఞానానందస్వరూపుఁడనై, ఇట్లు=పైన వివరించినవిధముగా, వెలుఁగుచున్

ప్ర కాశించుచు, ఉనికిక్ = ఉండుటను, ఎఱిఁగి = తెలిసికొని, నన్నుక్ = బ్రహ్మ స్వరూపుఁడ నైననన్ను, నే నటంచుఁ దెలియనిపుణులు = అస్మచ్ఛబ్దార్థ మని తెలిసికొను విద్వాంసులు, మత్స్వ...లగుచుక్-మత్ = నాయొక్క, స్వరూప = రూపమే, ఆత్మ లగుచుక్ =స్వరూపముగాఁ గలవారై (నేనే వారై), ముక్తు లగుదురు = మోక్షము ఁదుదురు.

తా. ఓదోషరహితుఁడా! ఈవిధముగా నేను (బ్రహ్మము) సర్వపరిపూర్ణ సచ్చి దానంద స్వరూపుఁడ నగుటఁ "దెలిసికొని" నేనే (ఆబ్రహ్మమే) నేను (అస్మచ్ఛబ్దా ర్థము) అని యపరోక్షజ్ఞానప్రభావముచే గ్రహించువారు నన్నుఁ బొందుదురు. ముక్తిని ఁదుదురు.

అవ. ఇట్లు పరమేశ్వరుఁడు పార్వతీదేవికి సర్వము నెఱిఁగించి శ్రీరామునిఁ ఆంజనేయున కొనర్చినపరమోపదేశమును జెప్పుచున్నాఁడు:—

సీ. అని యిట్లు బోధించి యానందమయుఁడు
శ్రీరాఘవుఁడు నిజశ్రీపదార
విందంబులకు భ క్తి వందనంబులు సేయు
హనుమంతుఁ గనుఁగొని యప్పు డతని
శిర మనుపూర్వాద్రిశిఖరంబుపై స్వక
రార్కమండలము డాయంగఁ జేర్చి
తనరునీహా స్తకు స్తకయోగ మిప్పుడే
తెలివి యెఱుంగు నాతెలివి నీవు

తే. తెలివి నీ వని తెలుపఁగాఁ దెలియు నెడ్డి
యదియె నీ వనువెలుఁగుచే ననిలసుతుని
ఛీగతానాద్యవిద్యాంధతిమిర మెల్లఁ
బాపి కేవలతత్త్వరూపంబుఁ జూపె. 168

టీ. అని, ఇట్లు = ఈవిధముగా, బోధించి = ఉపదేశించి, ఆనందమయుఁడు= ఆనందరూపుఁడు, అగు శ్రీరాఘవుఁడు = ఐనట్టిరాముఁడు, నిజశ్రీపదార...లకుక్- నిజ=తనయొక్క, శ్రీ=శోభాయుక్తమైన, పదారవిందంబులకుక్ = పాదపద్మములకు, భక్తిక్ =భక్తితో, వందనంబులు=నమస్కారములు, చేయుహానుమంతుక్ = చేయఁనట్టి ఆంజనేయుని, కనుఁగొని = చూచి, అప్పుడు=ఆసమయమున, అతని...బుపైక్- అతని= ఆహానుమంతునియొక్క, శిర మను = శిరస్సు అనియెడు, పూర్వాద్రి = పూర్వపర్వతము యొక్క, శిఖరంబుపైక్ = శిఖరమునిఁద, స్వకరార్క-మండలముక్-స్వ=తనయొక్క

కర=హస్తమనెడి, అర్క=మండలమున్=సూర్యమండలమును, డాయంగఁజేర్చి = కలిసి కొనునట్లుగాఁ జేర్చి (శిరముపై చేతినుంచి), తన...గము-తనరు = ఒప్పుచున్న, ఈహస్తమస్తకయోగము=ఈ తలచేతులకలయిక, ఇప్పుడు, ఏతెలివి యెఱుంగున్=ఏజ్ఞానమున తెలిసికొనుచున్నదో, ఆతెలివి నీవు = అజ్ఞానమే నీవు, తెలివి నీవని="జ్ఞానము నీవు" అని, తెలుపఁగాన్ = తెలియఁజేయఁగా, తెలియఁ నెద్ది = ఏది తెలిసికొనుచున్నదో, అదియె నీవను వెలుఁగుచెన్=అజ్ఞానమేనీవు" అనుప్రకాశముచే (బ్రహ్మప్రకాశముచే), అని... ల్గున్-అనిలసుతుని = ఆంజనేయునియొక్క, ధీ = బుద్ధిని, గత = పొందియున్న, అనాది =అనాదియైన, అవిద్య=మాయయనెడు, అంధతిమిర మెల్లన్=గాఢాంధకారమంతయు, పాపి = తొలఁగించి, కేవలతత్త్వరూపంబున్-కేవల = నిర్మలమైన, తత్త్వ = యథార్థమైన (లేక బ్రహ్మముయొక్క), రూపంబున్=రూపమును, చూపెన్=చూపించెను.

తా. ఓగౌరీ! ఇట్లు శ్రీరామచంద్రుఁడలివిశదముగా నాత్మతత్త్వమును దనకుపదేశింపఁగానే యంతకంటె నతిస్పష్టముగ నెఱుంగఁ గోరి హస్తమస్తకసంయోగము ననుభవింపఁగోరి యాయభిప్రాయమును సూచించుచు నాంజనేయుఁడారామునిపద ముల కుసాష్టాంగమాచరించెను. శ్రీరాముఁడు నాయభిప్రాయము నెఱింగి కరుణార్ద్రుఁడై యాతనిశిరమునఁ దనహస్తముఁ జేర్చి "ఓయాంజనేయా! బాగుగ గురుతింపుము ఈ హస్తమస్తక సంయోగము నేతెలివిచే నెఱుంగుచున్నావో, ఆతెలివియే యథార్థస్వరూపము అనుమాటను ఏతెలివిచే నెఱుంగుచున్నానో, అదియే నీయథార్థస్వరూపము: అదియే నాయథార్థస్వరూపము. మనకిరువురకు భేదము లేదు; అని విస్పష్టముగ నుపదేశించి వ్రేలితోఁ జూపినయట్లు కూటస్థుని జూపి యాతనియజ్ఞానము నెల్లను ధ్వంసము గావించెను. ఇట్లు హనుమంతునిశిరంబను నుదయాచలముపై రామహస్తం బనుసూర్యుఁ డుదయించి యజ్ఞాన మను నంధకారమును ధ్వంసము చేసెను.

వ. ఆసమయంబున. 169

చ. అటఁ బొడఁగాంచె మారుతి హృదంబురుహాంతరబింబితస్ఫుర
చ్చటులపునఃపునశ్చలదసద్విషయస్పృశదింద్రియాన్వితో
త్కటపటుధీప్రవృత్తినిహితజ్ఞకళాగ్రనివేశముక్తవిశ్వ
కటనిజభాప్రకాశితజగద్విజకోశము స్వప్రకాశమున్. 170

టీ. అటన్=అచ్చట, మారుతి=ఆంజనేయుఁడు, హృదం...శమున్-హృత్=హృదయమనెడు, అంబురుహ = కమలముయొక్క, అంతర = లోపల, బింబిత = ప్రతిబింబించినట్టిగుఁ, స్ఫురత్=ప్రకాశించుచున్నట్టియు, చటుల=అధికమైనట్టియుఁ, పునఃపునఃమాటిమాటికి, చలత్ = చలించుచున్న, అసత్ = శూన్యములైన, విషయ=శబ్దాది

విషయములను, స్పృశత్ =స్పృశించుచున్న, ఇంద్రియ=ఇంద్రియములతో, అన్విత= కూడియున్న (అనగా: ఇంద్రియమలమూలమున వెలికివచ్చుచున్న), ఊక్కట=లెక్కకు మిక్కిలియైన, పటు=స్ఫుటమైన, ధీప్రవృత్తి=బుద్ధి వృత్తులయందు, నిహిత = ఉంచబడిన (ప్రతిబింబించియున్న), జ్ఞకళా=జ్ఞానకళయొక్క చిదాభాసునియొక్క, అగ్ర= మోద సాక్షియై, నివేశమున్ =ఉన్నట్టియును, విశంకట...కోశమున్ =విశంకట విశాల మైన, నిజ=స్వకీయమైన, భా=కాంతిచేత, ప్రకాశిత=ప్రకాశింపజేయబడిన, జగత్ = ప్రపంచమునొక్క, వ్రజ = సమూహమనెడు, కోశమున్ = ఆవరణమును (అనగా: బ్రహ్మాండము, లేక బ్రహ్మాండములు కలిగినట్టియు), స్వప్రకాశమున్ =స్వయంప్రకాశమును (బ్రహ్మమును), పొడగాంచెన్ =చూచెను.

తా. ఓ పార్వతీ! విదప నాకర్ణింపుము. ఈవిధముగా శ్రీరాముడు స్వప్రకాశమును చూపగనే యది యాంజనేయునకు గోచరమయ్యెను. హృదయకమలమున నిలిచి లేక ప్రతిబింబించి సర్వాధికముగ ప్రకాశించుచు, బాహ్యవిషయములపై కుఱుకుచు, నింద్రియములమూలమున మాటిమాటికి సంచరించుచు, నన్నుమనోవృత్తుల యందుండు చిదాభాసునకు సాక్షియై త్రిభువనముల నేకరూపముతో ప్రకాశింప జేయుచు నున్నపరబ్రహ్మము గోచరుడయ్యెను.

ఆ. అట్టితన్ను గాంచి యానందమూర్తియై
చిత్రరూప మట్లు చేష్ట లుడిగి
తనువు మఱచి కొంతతడ వూరకుండె నా
యాంజనేయుఁ డోహిమాద్రితనయ! 171

టీ. ఓహిమాద్రితనయ = ఓపార్వతీ, ఆంజనేయుఁడు, అట్టితన్ను గాంచి = అట్టు పరమానందస్వరూపుఁ దగునాత్మను జూచి, ఆనందమూర్తియై = ఆనందమయుఁడై, చిత్రరూప మట్లు = చిత్తరువునందు లిఖింపఁబడిన ప్రతిమవలె, చేష్టలుడిగి = ఇంద్రియ వ్యాపారములను వదలి, తనువు మఱచి = శరీరమును మఱచి, కొంతతడవు = కొంతసేపు, ఊరకుండెన్ =.

తా. ఓపార్వతీ! ఈవిధముగ నాయాంజనేయుఁడు తన యథార్థస్వరూపమును జూచి పరమానందమయుఁడై శరీరమును మఱచి చిత్తరువునందు లిఖించిన ప్రతిమవలె నేమియుం జేయక నాయాంజనేయుఁడు కొంతసే పూరకుండెను.

తే. లిప్తమాత్రం బవిద్యావిలిప్తమాత్ర
మైనఘను నెన్న లేరు బ్రహ్మాదు లనఁగ
ఋణము సర్వజగద్వ్యలక్షణమఁ బొందు
వాని నుతియింపఁ దరమె యేవారికైన. 172

టీ. లిప్తమాత్రంబు=ఒకనిమిషమైన ("నిమేషాలిప్తమాత్రా" అని విశ్వప్రకాశిక), అవి...ఘనుఁ-అవిద్యా=అవిద్యచేత, అవిలిప్తమాత్రమైన = సృశింపఁ బడకుండ మాత్రమే యున్న (జయించియుండ నక్క-అలే దనుట), ఘనుఁ = మహాత్ముని, బ్రహ్మాదులు=బ్రహ్మ మొదలగు దేవతలు, ఎన్న లేరు=స్తోత్రము చేయ నేరరు, అనఁగఁ = అని చెప్పఁగా, క్షణము = క్షణకాలము (అనఁగా: పదునెనిమిదినిమిషములు కాష్ఠ, ముప్పది కాష్ఠలు కళ, ముప్పదికళలు క్షణము ఇంతకాలము), సర్వ...ణముఁ-సర్వజగత్ =సర్వ ప్రపంచమునకంటె, విలక్షణముఁ = వేఱగు బ్రహ్మతత్త్వమును, పొందువానిఁ=ఆశ్రయించినవానిని (అనఁగా: బ్రహ్మరూపుఁడై నిర్వికల్పసమాధియందున్నవానిని), ఏవారికైనఁ=ఎవ్వనికైనను, నుతియింపఁ=స్తోత్రము చేయుంటకు, తరమె=శక్యమా?

తా. అవిద్యాసంబంధములేక నొక్కలిప్తయైన నుండిన మహాత్ముని బ్రహ్మాదులు కూడ స్తోత్రము చేయలేరు. ఇట్లుండ రెండుగడియలకాలము బ్రహ్మానుభవము నొంది సర్వమును మఱిచిన యీహనుమంతు నెవ్వఁడు వినుతింపఁగలఁడు.

తే. అట్టివిజ్ఞానయోగసమాధి నొంది
యనుపమానందమూర్తియై యాంజనేయుఁ
డెట్టకేలకు మేల్కాని యెదుర నున్న
రామచంద్రునిఁ జూచి సంభ్రమముతోడ. 173

టీ. ఆంజనేయుఁడు, అట్టి...మాధిఁ-అట్టి = పూర్వోక్తమైన, విజ్ఞాన = అనుభవజ్ఞాన మనియెడు, యోగ = యోగముచేత కలిగిన, సమాధిఁ = నిర్వికల్పసమాధిని, ఒంది = పొంది, అనుప...ర్తియై-అనుపమ=సాటిలేని, ఆనందమూర్తియై = ఆనందమే స్వరూపముగాఁ గలవాఁడై, ఎట్టకేలకుఁ = అతికష్టముతో, మేల్కాని = బాహ్యవృత్తికి మనసును ద్రిప్పి, ఎదుటనున్నరామచంద్రునిఁ జూచి, సంభ్రమముతోడన్=త్వరతో.

క. మూఢత్వ ముడిగి యోగా
రూఢుం డై భక్తి పొదల మ్రొక్కిన నపు డా
ప్రౌఢమతిఁ జూచి రాముఁడు
గాఢాలింగనము చేసె గారవ మలరన్. 174

టీ. మూఢత్వముడిగి=అజ్ఞానమును విడిచి, యోగారూఢుండై = అపరోక్షానుభవమును ఆశ్రయించి, భక్తి, పొదలఁ = అభివృద్ధి యగుచుండఁగా, మ్రొక్కినన్ = నమస్కరింపఁగా, అపుడు=ఆసమయమందు, రాముఁడు, ఆప్రౌఢమతిఁ జూచి=ఆజ్ఞానసంపన్నునిఁజూచి, గారవమలరఁ = గౌరవముతో, గాఢాలింగనముచేసెఁ = గట్టిగా ఆలింగనము చేసికొనెను.

తా. ఈవిధముగఁ గొంతసేపు అపరోక్షానుభవము (అనఁగాఁ నిర్వికల్పసమాధి నొంది పరమానందము ననుభవించుచుండి కొంతసేపటి కెట్లో బాహ్యావృత్తికిఁ దిరిగి మేల్కాంచి యాంజనేయుఁడు తనయెదుట నున్న శ్రీరామునకు సాష్టాంగముగ నమస్కరించెను. ఈవిధముగ నజ్ఞానమును బాసి యోగసిద్ధినొంది తనకు భక్తియుక్తుఁడై నమస్కరించుచున్న యాతని శ్రీరాముఁడును గౌరవపూర్వకముగ వాత్సల్యయుక్తముగ గాఢాలింగనముఁ జేసికొనియెను.

అవ. ఇట్లు పార్వతీపరమేశ్వరసంవాద రూపమున సాంఖ్యయోగమును వివరించి కవి దాని నుపసంహరించుచున్నాఁడుఁ—

వ. ఇట్లు గారవంబుఁ జేసిన నయ్యాంజనేయుం డప్పరమేశ్వరున కనేక విధపూజానమస్కారస్తోత్రంబులం గావించె ననిన విని పార్వతీదేవి యటమీఁద శ్రీరామస్వామి యేమి యుపదేశించె నని శ్రీమహాదేవు నడుగుటయును. 175

టీ. ఇట్లు గారవంబు చేసినన్ = ఇట్లు గౌరవింపఁగా, ఆయాంజనేయుండు, అప్పరమేశ్వరునకున్ = ఆశ్రీరామునకు, అనేక...బులన్-అనేకవిధ=అనేకవిధములైన, పూజా = పూజలను, నమస్కార = నమస్కారములను, స్తోత్రంబులన్ = స్తోత్రములను, గావించెన్ =చేసెను, అనినన్ =అని చెప్పఁగా, విని, పార్వతీదేవి, అటమీఁదన్ = పిమ్మట, శ్రీరామస్వామి = రాముఁడు, ఏమి యుపదేశించె నని, శ్రీమహాదేవున్ = ఈశ్వరుని, అడుగుటయున్ = అడుగఁగా.

తా. ఈవిధముగ రామచంద్రుఁడు తన్ను గౌరవింపఁగాఁ జే యాంజనేయుఁడును ఆశ్రీరాముని బహువిధ పూజానమస్కార స్తోత్రాదులచే సభినందించెను. అనఁగాఁ బార్వతియుం "పిదప శ్రీరాముఁ డేమి యుపదేశించెను" అని పరమేశ్వరునిఁ బ్రశ్న చేసెను.

అవ. 176-177-178 పద్యములును గృతిపతి సంబోధనలుఁ—

చ. కలుషవిదూర! నిర్గతవికార! సురాంబుజసూర! సూరిహృ
జ్జలజవిహార! చారుసుఖసాగర! విశ్వశరీర! భూరిని
ర్మలగుణవార! వారిధిసమానగభీర! సుమేరుధీర! స
న్మలినభవాభవాచ్యుతమునగకలికాత్మవిచారకారణా! 176

టీ. కలుషవిదూర-కలుష=పాపములకు, విదూర=దూరమైనవాఁడ, నిర్గతవికార = వికారము లేనివాఁడ, సురాంబుజసూర-సుర=దేవతలనెడు, అంబుజ = కమలములకు, సూర= సూర్యునివంటివాఁడా, సూరి...హార-సూరి=విద్వాంసులయొక్క, హృజ్జలజ = హృదయ

కమలములయందు, విహార=విహరించెడువాఁడా, చారుసుఖసాగర-చారు=మనోహరమైన, సుఖ=బ్రహ్మానందమునకు, సాగర=సముద్రమువంటివాఁడా, విశ్వశరీర=ప్రపంచస్వరూపా! భూరి...వార-భూరి = అధికమైనట్టియు, నిర్మల=పరిశుద్ధమైనట్టియు, గుణ = గుణముల యొక్క, వార = సమూహముగలవాఁడా, వారిధిసహనగభీర = సముద్రునితో సమానమైనగాంభీర్యము గలవాఁడా, సుమేరుధీర = మేరుపర్వతముతో సమానమైన ధైర్యముగల వాఁడా, సన్నలిన...కారణా - సత్ = శ్రేష్ఠమైనట్టియు, నలినభవ = బ్రహ్మదేవుని యొక్కయు, ఈశ్వర = ఈశ్వరునియొక్కయు, అచ్యుత = విష్ణువుయొక్కయు, మనఃకలిత=మనస్సునందున్న, ఆత్మవిచార = బ్రహ్మవిచారమునకు, కారణ = కారణభూతుఁడైన వాఁడా, (అనఁగా: బ్రహ్మాదులకు సహితము జ్ఞానప్రదుఁడా!).

క. సర్వేశ్వర! సర్వోత్తమ, సర్వవ్యాపారసాక్షి! సర్వాధారా!
సర్వజ్ఞ! సర్వతోముఖ, సర్వాధిష్ఠానభూత! సర్వాకారా! 177

టీ. సర్వేశ్వర = సమస్తమునకు ప్రభువా, సర్వోత్తమ-సర్వ = సమస్తమునకంటె, ఉత్తమ=శ్రేష్ఠుఁడా, సర్వవ్యాపారసాక్షి=సర్వకార్యములకును (అనఁగా: నింద్రియమనో వ్యాపారములకు) సాక్షియగువాఁడా! సర్వాధారా = సర్వమునకు నాధారభూతుఁడా, సర్వజ్ఞ=సర్వమును దెలిసికొనువాఁడా, సర్వతోముఖ = సర్వవ్యాపకుఁడా, సర్వాధిష్ఠాన భూత=భ్రాంతిసిద్ధమగు నీసమస్తమునకు నాధారభూతుఁడా, సర్వాకారా = సర్వ ప్రపంచమే స్వరూపముగాఁ గలవాఁడా!

మాలినీ.—

ప్రణమితమునిజాలా! భాసురానంతలీలా!
ప్రణుతనిఖిలదేవా! భవ్యదివ్యప్రభావా!
ప్రణవజపనిధానా! బ్రహ్మవిద్యానిధానా!
గుణనిధి! జగదీశా! కోటిసూర్యప్రకాశా! 178

టీ. ప్రణమితమునిజాలా-ప్రణమిత = నమస్కరించుచున్న (లేక నమ్రులుగాఁ జేయఁబడిన), మునిజాలా = ఋషిసమూహముగలవాఁడా! (ఋషులందఱు నీమహాదేవా చార్యులకు నమస్కరింతు రనుట,) భాసురానంతలీలా-భాసుర=ప్రకాశించుచున్న, అనంత= అపరిమితములైన, లీలా = విలాసములు (లేక చేష్టలు) గలవాఁడా, ప్రణుత నిఖిలదేవా-ప్రణుత=స్తోత్రము చేయఁబడిన, నిఖిలదేవా = సమస్తదేవతలును గలవాఁడా, (అనఁగా: భేదబుద్ధిలేక సర్వదేవతలయందు నేకభావము గలవాఁడా), భవ్యదివ్యప్రభావా - భవ్య= శుభకరమైనట్టియు, దివ్య = శ్రేష్ఠమైనట్టియు, ప్రభావా = సామర్థ్యముగలవాఁడా, ప్రణవజపనిధానా-ప్రణవజప=ఓంకారజపమునకు, నిధానా = స్థానభూతుఁడా, బ్రహ్మ

విద్యానిధానా=బ్రహ్మజ్ఞానమునకు నాశ్రయభూతుఁడా! గుణనిధి = సమస్తకల్యాణగుణ శాలీ, జగదీశా=ప్రపంచమునకు ప్రభువైనవాఁడా, కోటిసూర్యప్రకాశా=కోటిసూర్యుల వలె ప్రకాశించువాఁడా!

గద్య. ఇది శ్రీమన్నారాయణమహాదేవగురుకరుణాకటాక్ష వీక్షణవిమలీ కృత నిజహృదయ కమలకర్ణికాంత స్సుందర్శికాఖండ సచ్చిదానంద రసైక సూచ్యర్థిషట్చక్రసీతారామమూర్తి పరశురామపంతుల లింగ మూర్తి గురుమూర్తి ప్రణీతంబైన శ్రీసీతారామాంజనేయ సంవాదం బను యోగశాస్త్రంబునందు సాంఖ్యయోగానుభవ విచారం బనునది ద్వితీయాశ్వాసము సంపూర్ణము.

ఈగద్యకు అర్థము ప్రథమాశ్వాసాంతమందలి గద్యకువలెనే.

ఇట్లు వెన్నెలకంటి సుందరరామశర్మచే వివరింపఁబడిన శ్రీసీతారామాంజనేయ సంవాదతాత్పర్యమునందు ద్వితీయాశ్వాసము ముగిసెను.

ద్వితీయాశ్వాసము సంపూర్ణము.

శ్రీ ర స్తు

శ్రీసీతారామాంజనేయసంవాదము

తృతీయాశ్వాసము

అవ. ఇట్లు సాంఖ్యయోగమును వివరించి యమనస్క-యోగమును నిరూపించువాఁడై కవి మొట్టమొదట నాంధ్రకవుల యాచారము ననుసరించి కృతిపతిని సంబోధించుచున్నాఁడు:—

యోగీశ్వరదత్తా
త్రేయపదాంబుజవిధేయ ధీరనికాయ
ధ్యేయా ఘనసచ్చిత్సుఖ
కాయ మహాదేవదేశికప్రభురాయా ! 1

టీ. శ్రీయోగీశ్వరదత్తాత్రేయపదాంబుజవిధేయ-శ్రీ = అణిమ మహిమ మున్నగు నష్టైశ్వర్యములుగల, యోగి = బ్రహ్మవేత్తలకు, ఈశ్వర = ప్రభువగు, దత్తాత్రేయ = దత్తాత్రేయమహాముని యొక్క-, పదాంబుజ = పాదపద్మములకు, విధేయ = విధేయుఁడ పైనవాఁడా, ధీరనికాయధ్యేయా-ధీరనికాయ = బ్రహ్మవేత్తలసమూహము చేత, ధ్యేయా = ధ్యానము చేయఁదగినవాఁడా, ఘనసచ్చిత్సుఖకాయ - ఘన = అఖండమైన, సత్ = త్రికాలాబాధ్యమైన, చిత్ = జ్ఞానస్వరూపమైన, సుఖ = ఆనందమయమైన, కాయ = దేహముగలవాఁడా, మహాదేవదేశికప్రభురాయా-మహాదేవ = మహాదేవ యను పేరుగల దేశిక ప్రభు = ఆచార్యవర్యులలో, రాయా = శ్రేష్ఠుఁడా.

తా. బ్రహ్మజ్ఞానసంపన్నుఁడగుదత్తాత్రేయయోగీంద్రునకు శిష్యుండవును సత్పురుష సమూహములచే స్తోత్రముచేయఁదగినవాఁడవును సచ్చిదానందరూపుఁడవును నగు మహాదేవదేశికేంద్రా !

అవ. ఇట్లు సంబోధించి పరమేశ్వరోత్తరరూపవాక్యముతో నమనస్క-మును విస్తరింప నుపక్రమించుచున్నాఁడు:—

వ. అవధరింపుము శ్రీమహాదేవుం డమ్మహాదేవి కిట్లనియె నట్లాంజనేయుండు పరమసాంఖ్యరాజయోగసమాధివలన మేల్కాని బ్రహ్మ

నంద భరితాంతఃకరణుండై తనమందర నున్న శ్రీసీతారామగురునిం గనుంగొని యనేకసాష్టాంగదండప్రణామంబు లాచరించి నిటలతట ఘటితాంజలిపుటుండై యిట్లని వినుతించె. 2

టీ. అవధరింపుము=వినుము, శ్రీమహాదేవుఁడు = ఈశ్వరుఁడు, అమ్మహాదేవికిఁ = పార్వతీదేవికి, ఇట్టనియెఁ = ఈవిధముగాఁ జెప్పెను. అట్లు = పైనిఁజెప్పినవిధముగా, ఆంజనేయుఁడు, పర...లనఁ-పరమ=శ్రేష్ఠమైన, సాంఖ్య = సాంఖ్యమను పేరుగల, రాజయోగ=రాజయోగముయొక్క, సమాధివలనఁ = నిష్ఠనుండి (అనఁగాఁ నిర్వికల్పసమాధినుండి), మేల్కొని = జాగ్రత్త వహించి, బ్రహ్మా...ణుండై-బ్రహ్మానంద =బ్రహ్మానందముచేత, భరిత = నిండిన, అంతఃకరణుండై = మనస్సుకలవాఁడై, తనముం దరనున్న = తనయెదుటనున్న, శ్రీసీతా...రునిఁ-శ్రీ = శోభాయుక్తుఁడైన, సీతా = చిచ్ఛక్తిస్వరూపిణియైన సీతాదేవితోఁగూడిన, రామగురునిఁ=శ్రీరామునిఁడను గురువును, కనుంగొని=చూచి, అనేక...ఖలు-అనేక=లెక్కకు మిక్కిలి యైనట్టియు, సాష్టాంగ = కరచరణాద్యష్టాంగములతోఁ గూడినట్టియు, దండప్రణామంబులు = నమస్కారములను, ఆచరించి=చేసి, నిటల...డై-నిటలతట = భూమధ్యప్రదేశమునందు, ఘటిత = ఉంచఁబడిన అంజలిపుటుండై = నమస్కారము కలవాఁడై (అనఁగాఁ నమస్కరించుచు;), ఇట్లని వినుతించెఁ=ఈవిధముగా స్తోత్రము చేసెను.

తా. ఈ మూఁడవయాశ్వాసమునందలి విషయమును వినుము. "ద్వితీయాశ్వాసమునఁ జూపఁబడిన రీతిగా పార్వతీదేవి సాంఖ్యయోగోపదేశ మైనపిదప రాముఁడు దేని నుపదేశించెను?" అని ప్రశ్నచేయఁగానే పరమేశ్వరుఁ డిట్లు సమాధానమును చెప్పెను. ఓపార్వతీ! వినుము. ఆట్లు సాంఖ్యయోగోపదేశము కాఁగానే యాంజనేయుఁడు నిర్వికల్పసమాధినిఁ బొందెను. కొంతసేపటికి మేల్కొని యెదుట నున్న సీతారామగురువుల భక్తిపూర్వకముగా నమస్కరించెను. నిటలంబున చేమోడ్చుఁ గదియించెను. ఈక్రింద వివరింపఁబోవువిధముగా వినుతించెను.

ఆంజనేయుఁడు శ్రీరాముని వినుతించుదండకము.

అవ. ఇట్లు ప్రతిజ్ఞఁ జేసి హనుమంతుఁ డొనర్చిన స్తోత్రమును వివరించుచున్నాఁడుఁ —

దం. శ్రీరామరామాత్రిలోకాభిరామా పరంధామ నిష్కామ సంపూర్ణ కామా బుధేంద్రాంతరంగాబ్ధిసోమా లసద్దివ్యనామా విరాజద్గుణ స్తోమ యుష్మత్పరీకాశస్వరూపం బమూచ్యం బచింత్యం బనంతం బసం గం బఖండం బబాధ్యం బబోధ్యం బసాధ్యం బభేద్యం బవిచ్ఛేద్య

మాదర్యంతశూన్యం బజం బప్రమేయం బవిజ్ఞేయమధ్యేయ మద్వంద్వ
మవ్యక్త మగ్రాహ్య మథాత్త మేకం బరూపం బనాఖ్యం బవక్త్రం
బశుక్లం బకృష్ణం బపీతం బపీనం బసూక్ష్మం బదీర్ఘం బహ్రస్వం
బబాహ్యాంతరం బణ్వం బవ్యయం బింద్రియాగోచరం బప్రతర్క్యం
బనిర్దేశ్య మాద్యం బదృశ్యం బకంపం బలఘ్నం బలిష్ఠం బళ్బం
బసంస్పర్శభూతం బరూపం బసుస్వాదుగంధం బవాజ్ఞానసప్రాప్యమై
పూర్ణమై నిత్యమై సత్యమై శుద్ధమై బుద్ధమై ముక్తమై శాంతమై కేవ
లంబై నిరాకారమై సచ్చిదానందరూపాత్మచైతన్యమై సర్వభూతో
రుదేహేంద్రియప్రాణహృద్బుద్ధ్యహంకారచిత్తాది దృశ్యప్రపంచంబు
నాదిత్యుఁ డీవిశ్వ మెల్లఁ వెలిఁగింపఁగాఁజేయురీతిం బ్రకాశింపఁగాఁ
జేయఁగా సాక్షివై యాకసం బేకమై సర్వభాండంబులం దంతటఁ
లోపలఁ వెల్వల నిండియున్నట్లు లాకాశవాయ్వగ్నివారూభమి
నానావిధాశేషభూతంబులందంతటఁ నిర్విలిప్తుండవై యుండి కర్తృ
త్వాభోక్తృత్వ మంతృత్వ భర్తృత్వ హర్తృత్వము ల్నామరూప
క్రియోపాధి వర్ణాశ్రమంబు ల్గుణంబు ల్వివేకావివేకంబులుఁ
శోకమోహాంబులుఁ లేక యీస్థూలసూక్ష్మాదులఁ జాగరస్వప్నసు
ప్త్యాదులఁ బంచభూతంబులఁ బంచకోశంబులఁ జూచుచుఁ నిర్వి
కారుండవై నిర్వికల్పుండవై నిర్వికేల్పుండవై నిష్ప్రపంచుండవై
నిర్విశేషుండవై నిర్గుణబ్రహ్మమాత్రుండవై యొప్పునీదివ్యతత్త్వంబు
నీసత్కృపా సంభృతాంచత్కటాక్షంబుచేతం గనుంగొంటి దేవా
నమస్తే నమస్తే నమస్తే నమః. 4

టీ. శ్రీరామరామ శ్రీ=బ్రహ్మవిద్యాగూఢిణి యైనలక్ష్మీదేవితో, రామ=క్రీడించు
నట్టి, రామ = శ్రీరామా, త్రిలోకాభిరామా = మూఁడు లోకములకు [అనఁగా:
భూర్భువస్సువర్లోకములకు, విషయములం భూలోక మనియం, నింద్రియములు, భువర్లోక
మనియం, దేవతలు, (ఇంద్రియాధిదేవతలును) సువర్లోకమనియంఁ జెప్పఁబడును]అభిరామ
= మనోహరుఁడ (సర్వలోకములును, పరబ్రహ్మమును క్రమించుచున్నవి యని భావము.)
పరంధామ-పరం = పరాప్రకృతుల కతిరిక్తమైన, ధామ = స్థానము లేక తేజస్సుకల
వాఁడా, నిష్కామ = కామము, లేక కామాదిశత్రువులు లేనివాఁడా, సంపూర్ణ
కామా=కోరఁదగినవిషయము లేనివాఁడా ! తానే యానందరూపుఁడు కావునఁ దనకుఁ
గావలసిన చెడ్డియం లే దనుట (ఇది నిష్కామత్వమునకు హేతువు). బుధేంద్ర:...

సోమ - ఋఙ్మేంద్ర = విద్వాంసులయొక్క, అంతరంగ = మనస్సులనెడు, అబ్ధి = సముద్రమునకు సోమా = చంద్రునివంటివాఁడా, లసద్దివ్యనామా - లసత్ = ప్రకాశించుచున్న, దివ్య = శ్రేష్ఠమైన, నామా=పేరుకలవాఁడా, విరాజద్గుణస్తోమ - విరాజత్ = ప్రకాశించుచున్న గుణ = శాంతిదాంత్యాదికల్యాణగుణములయొక్క, స్తోమ = సమూహము గలవాఁడా ! యఁమ్మత్ప్రకాశస్వరూపంబు = నీజ్ఞానరూపము, అవాచ్యంబు = చెప్పుటకు శక్యము కానిది. అచింత్యంబు = మనసుచే ధ్యానించుటకు నలవి కానిది, అనంతంబు = అంతము, (నాశము, లేక, తుది) లేనిది, అసంగంబు = దేని తోను సంబంధింపనిది, అఖండంబు = సర్వవ్యాపకమైనది (పరిచ్ఛేదములు లేనిది.) అబాధ్యంబు = కాలాదులచేఁ గాని జ్ఞానముచేఁ గాని నశింపనిది. అబోధ్యంబు=బుద్ధికి గోచరము కాకుండుటచేఁ దెలిసికొనుట కశక్యమయినది (యథార్థస్థితిలో బ్రహ్మమున కంటె భిన్నమగుపదార్థము లేదు. కావున "బ్రహ్మమును తెలిసికొనుచున్నాను" అనుటయే సంభవింపదు), అసాధ్యంబు = ప్రమాణములచేఁగాని యుక్తులచేఁగాని సాధించుటకు వీలులేనిది (అనఁగా నిత్యసిద్ధమైనది), అభేద్యంబు = తనకంటె (ఆత్మకంటె) వేఱై యున్న దని భేదించుటకు వీలులేనిది, అవిచ్ఛేదము=పరిచ్ఛేదములు లేనిది, (లేక శస్త్రాదులచేభేదించుటకు వీలులేనిది.) ఆద్యంతశూన్యంబు=మొదలు తుదలేనిది, (లేక, యంతట నిండియుండునది), అజంబు=ఉత్పత్తి లేనిది, అప్రమేయంబు = ప్రమాణములకు గోచరముకానిది, అవిజ్ఞేయము=జ్ఞానమునకు గోచరముకానిది, (లేక, "ఇట్టిది యని వీదియొయొక ప్రకారముగ తెలిసికొనుటకు" వీలులేనిది), అధ్యేయము = ధ్యానమున కగమ్యమైనది [వేఱొకధ్యాత (ధ్యానముచేయువాఁడు) లేఁడు, కావున బ్రహ్మమును ధ్యానించుట సంభవింపదు.] అద్వంద్వము=తనకంటె భిన్నమగునది, లేక సాటిలేనిది, అవ్యక్తము = ప్రపంచభ్రాంతిచే స్పష్టము కానిది, అగ్రాహ్యము = ఇంద్రియములచే గ్రహించుట కశక్యమైనది "పరాంచిఖా నిన్యశృణత్స్వయంభూ స్తస్మాపరాఙ్ పశ్యతి నాంతరాత్మన్"="పరమేశ్వరుఁ డింద్రియముల బహిర్ముఖముగఁ గావించెను. కావునఁ బురుషుఁడు బహిర్ముఖముగా చూచునుగాని యంతరాత్మను జూడజాలఁడు" అనుశ్రుతి ఈ విషయంబున ప్రమాణము, లేక కర్మాదులచే గ్రహించుట వీలులేనిది["న కర్మణా న ప్రజయా న ధనేన"="కర్మ సంతానము ధనము మొదలగునవి బ్రహ్మమును (మోక్షమును) సాధింపనేరవు" అనుశ్రుతి ఇందుకు ప్రమాణము], అధ్యాత్మము = ఆత్మకుసంబంధించినవి (అనఁగా ఆత్మయే యనుట) ఏకంబు = అద్వితీయమైనది (అనఁగా: స్వజాతీయాదిభేదములు లేనిది), అరూపంబు = రూపగుణము లేనిది, అనాఖ్యంబు = పేరు లేనిది, అరక్తంబు=ఎఱుపు కానిది, అశుక్లంబు = తెల్లనిదికానిది, అకృష్ణంబు=నల్లనిది కానిది, అపీతంబు=పచ్చనిది కానిది, అక్షీణంబు=బలిసినది కానిది, అసూక్ష్మంబు=సన్ననిది కానిది,

అదీర్ఘంబు=పొడవైనది కానిది, అహ్రస్వంబు = పొట్టిదికానిది, అబాహ్యాంతరంబు= లోపల వెలుపల లేనిది, అక్షరంబు=నాశరహితమైనది, లేక కూటస్థరూపమైనది, అవ్యయంబు=నాశరహితమైనది లేక, క్షీణించుస్వభావములేనిది, ఇంద్రియాగోచరంబు = ఇంద్రియములకు గోచరముకానిది, అప్రతర్క్యంబు = విచారించుటకుపీలులేనిది, అనిర్దేశ్యము="ఇట్టిది"అని నిరూపించి చూపుటకు పీలులేనిది, ఆద్యంబు=అనాదిసిద్ధమైనది, అదృశ్యంబు=సర్వసాక్షి యగుటచే దేనికిని దృశ్యముకానిది, అకంపంబు=చాంచల్యము లేనిది, అలక్ష్యంబు = లక్షణావృత్తిచే గుఱుతించుట కశక్యమైనది, (లేక అతివ్యాప్తి అవ్యాప్తి అసంభవము అనుదోషములు లేకుండునట్లు లక్షణము చెప్పుటకు పీలు లేనిది "ఇది ఈపదార్థము" అని గుఱుతించుటకు పీలుగలుగఁజేయుంచిహ్నము లక్షణ మనియు అట్టిచిహ్నముచే నిర్ణయింపఁబడుపదార్థము లక్ష్య మనియుఁ జెప్పఁబడును. లక్షణము లక్ష్యమందుమాత్రమే యుండక లక్ష్యములు కానిపదార్థములయందు కూడా నున్నయెడల నతివ్యాప్త దోషదుష్ట మనియుం, లక్ష్యము లగుపదార్థములయందే కొన్ని చోట్ల లేకుండిన అవ్యాప్తి దోషదుష్ట మనియు, లక్ష్యములయం దంతటను బొత్తుగనే లేకుండిన నసంభవదోషదుష్ట మనియుఁ జెప్పఁబడును. "కొమ్ము లుండుట గోవునకు లక్షణము" అనిచెప్పిన నతివ్యాప్తిదోషము వచ్చును. ఇచ్చట లక్ష్యము లైనగోవులయందు "కొమ్ములుండుట" యనులక్షణ మున్నను వానికంటె వే ఱగు మహిషాదులయందు కూడా నది కలదుగదా. ఇట్లే ఎట్టిగానుండుట యావునకు లక్షణము అనినయెడల తెల్ల యావులయం దీలక్షణము లేకుండుటచే నవ్యాప్తి. "గిట్టలు చీలకుండునది యావు" అని నచో నాలక్షణ మావులయందు బొత్తుగనే లేదు, కావున నసంభవద్దోషము వచ్చునని తెలిసికొనవలయును.) అలిప్తంబు = దేనితోను సంబంధపడక దేనివికారముల నంటక యుండునది, అశబ్దంబు = శబ్దగుణము లేనిది, అసంస్పర్శభూతంబు=స్పర్శగుణము లేనిది లేక కానిది, అరూపంబు = రూపగుణము, లేక ఆకారము లేనిది, అనుస్వాదుగంధంబు = రసగంధములు లేనిది, అవాఙ్మానసప్రాప్యమై = వాక్కునకును మనస్సునకు నగోచరమై, పూర్ణమై=అంతట నిండినదై, నిత్యమై=శాశ్వతమై, సత్యమై = సత్తాస్వరూపము గలదియై, శుద్ధమై=నిర్మలమై, బుద్ధమై=జ్ఞానరూపమై, లేక జ్ఞానముచేఁ దెలియఁదగినదై, ముక్తమై = ప్రకృతిసంబంధము లేనిదై, శాంతమై = సంక్షోభము లేనిదై, కేవలంబై=అద్వితీయమై, లేక నిరాకారమై, నిరాకారమై = అవయవములు లేనిదై, సచ్చి ..న్యమై=సత్ =సత్యము, చిత్ =జ్ఞానము, ఆనంద = ఆనందము, రూప = రూపములు గల, ఆత్మ=కూటస్థరూప మైన, చైతన్యమై=జ్ఞానమై, సర్వ...చంబుల్ - సర్వభూత=సమస్తభూతములయొక్క, ఉరుదేహ=స్థూలాదిదేహములు, ఇంద్రియ=ఇంద్రియములు, ప్రాణ = ప్రాణములు, మృత్ = మనస్సు, బుద్ధి, అహంకార = అహంకారము,

చిత్త=చిత్తము, ఆది = మొదలయిన, దృశ్య = దృశ్యమైన, ప్రపంచంబుల్ = జగత్తును, ఆదిత్యుండు = సూర్యుఁడు, ఈవిశ్వమెల్లన్ = ఈప్రపంచమంతయు, వెలిఁగింపఁగాఁ జేయుఁరీతిన్ = ప్రకాశింపఁజేయునట్లు, ప్రకాశింపఁగాఁజేయఁగాన్ =ప్రకాశింపఁజేయుచుండఁగ, సాక్షివై = ద్రష్టవై, ఆకసంబేకమై = ఆకాశ మొక్కటియై, సర్వ...దంతటన్ -సర్వ = సమస్తములైన, భాండంబులందంతటన్ = ఘటములయందంతటను, లోపలన్ వెల్పలన్ నిండియున్నట్లులు, ఆకా...లందున్ -ఆకాశ = ఆకాశమునందును, వాయు=వాయువునందును, అగ్ని = అగ్నియందును, వా=జలమునందును, భూమి=భూమియందును, నానావిధ=అనేకవిధములైన, అశేష-మిగులు లేని, భూతంబులందున్ = జాతువులయందును, అంతటన్, నిర్విలిప్తుండవై యుండి = సంబంధము లేనివాఁడవైయుండి, కర్తృ...ములు-కర్తృత్వ = ఒకదానినిజేయువాఁడుగానుండుట, భోక్తృత్వ=ఒకదాని ననుభవించువాఁడుగానుండుట, మంతృత్వ = సంకల్పించువాఁడుగానుండుట, భర్తృత్వ = పోషించువాఁడుగానుండుట, హర్తృత్వములు = సంహరించువాఁడుగా నుండుట యనునవి, నామ...ఖులు - నామ = పేరు, రూప = ఆకారములు, క్రియ=పనులు, ఉపాధి = ఆవరణములు, వర్ణ = బ్రాహ్మణాదిజాతులు, ఆశ్రమంబులు = బ్రహ్మచర్యాద్యాశ్రమములు, గుణంబులు = సత్త్వరజస్తమోగుణములు, వివేకావివేకంబులు = జ్ఞానాజ్ఞానములు, శోకమోహంబులును = దుఃఖమును అజ్ఞానమును, లేక=లేనివాఁడవై, ఈస్థూలసూక్ష్మాదులన్ =స్థూలసూక్ష్మశరీరములను, జాగరస్వప్నసుషుప్త్యాదులన్ = జాగ్రత్స్వప్నసుషుప్తులను, పంచభూతంబులన్ = ఆకాశాదిభూతములను, పంచకోశంబులన్ = అన్నమయాదికోశములను, చూచుచున్, నిర్వికారుండవై = వికారము లేనివాఁడవై, నిర్వచేష్టుండవై = కార్యములు లేనివాఁడవై, నిష్పంచుండవై =ప్రపంచము లేనివాఁడవై, నిర్విశేషుండవై = విశేషములు, (అనఁగా: ధర్మములు లేనివాఁడవై), నిర్గుణబ్రహ్మమాత్రుండవై =గుణశూన్యుఁడగు బ్రహ్మవేత్తయై, ఒప్పునీ...తత్త్వంబున్ - ఒప్పు = ప్రకాశించుచున్న, నీ = నీయొక్క, దివ్య = శ్రేష్ఠమైన, తత్త్వంబున్ = యథార్థస్వరూపమును, నీ...చేతన్ -నీ=నీయొక్క, సత్ =శ్రేష్ఠమైన, కృపా=కరుణతో, సంభృత = నిండిన, అంచత్ = ఒప్పుచున్న, కటాక్షంబుచేతన్ = కడగంటిచూపుతో, కనుఁగొంటిన్ =చూచితిని, దేవా=ఓమహాత్మా! తే=నీకు, నమః=నమస్కారము.

తా. బ్రహ్మవిద్యాస్వరూపిణి యగుసీతాదేవితో క్రీడించునట్టియు, భూర్భువస్సువర్లోకములకు (అనఁగా సర్వేంద్రియములకును) సురనరపశుపక్ష్యాదులకును మనోహరుండవైనట్టియు, ఓంకారపురుషులకంటె నతిరిక్త మగుస్థానము గలిగినట్టియు (లేక యుత్తమప్రకాశము గలిగినట్టియు) స్వయముగా సానందస్వరూపుఁడ వగుటచేతను సర్వజ్ఞు లానందమునే కోరుచుండుటచేతను స్వయముగాఁ గోరఁబడవలసిన యర్థము

లేకపోవుటచేత కార్యమే లేనట్టియు, జ్ఞానులకునప్పులను చంద్రుడు సముద్రము నుప్పొంగంజేయున ట్లుల్లసింపం జేయునట్టియు నో శ్రీరామా! నీనామ మతిపవిత్రము: నీకుఁగల సద్గుణము లత్యధికములు. నీవగు జ్ఞానస్వరూపము వాక్కునకుఁ గాని మనస్సునకుఁగాని గోచరమగునది (అనఁగా: "ఇట్టిది" అని చెప్పుటకుఁగాని యూహించుటకుఁ గాని వీలు) కానిది. తుద మొదలు విభాగములుగల పదార్థములనుగూర్చి మాత్రమే లోకమున వ్యవహారములు జరుగుచున్నవి. నీస్వరూపమునకు నట్లు ఆద్యంతములు గాని విభాగములు గాని లేవు. కావున నెట్టిస్వప్రకారమును చానినిగూర్చి (నీయథార్థ స్వరూపమునుగూర్చి) ప్రవర్తింపవు. మఱియును నీస్వరూపము చేనితోను నేవిధమయి నట్టియు సంబంధము కలదికాదు. సత్యస్వరూప మగుటచేఁ బ్రపంచమువలె బాధనొందు నది కాదు. అద్వితీయ మగుటచేఁ దెలియఁబడఁదగినది (తనకంటె నన్యం డగుపురు షునిచే నెఱుంగఁబడునది) కాదు. నిత్యశుద్ధ మగుటచేఁ బ్రమాణములచే సాధింపఁదగి నది కాదు. నిరాకార మగుటచే ముద్గరాదులచే భేదింపఁబడుటకుఁ గాని ఖడ్గాదులచేఁ ఛేద్యఁబడుటకుఁ గాని శక్యముకానిది; సర్వవ్యాపకమైనది; ఉత్పత్తిలేనిది. కారణ మను రెండవపదార్థ ముండుటకే వీలులేకపోవుటయును, గట్లున్నయెడల జడత్వంబును ప్రపంచ మునకు సాక్షి లేకపోవఁ సివచ్చుటయును, అనవస్థాదోషంబును గలుగుటయు హేతు ఫలు. ప్రమాణము ప్రమాత ప్రమేయము అను త్రిపుటి భ్రాంతిసిద్ధమే యగుటవలన వాస్తవస్థితిలో విచారించినఁ బ్రమాణములకు గోచరముగానిది. పయిన నిరూపించిన కారణములవలననే జ్ఞానముచేఁ దెలిసికొనుటకుఁగాని ధ్యానము నాశ్రయించి ధ్యానించు టకుఁగాని తరము కానిది. సాటి లేనిది. ప్రపంచభ్రాంతియండుటచే స్పష్టము కానిది. స్వభావముగా నెట్లున్నను స్పష్టముగాఁ దెలియఁబడనిది. కర్తాదులచే గ్రహింపరానిది. స్వస్వరూపభూతమైనది. అద్వితీయమైనది. నామరూపములు లేనిది. ఎఱుపు తెలుపు నలుపు పసుపు మొదలగు వర్ణములుకాని, లావు సన్నము పొడవు కుఱుచఁదనము మొద లగు నవయవసంస్థానభేదములు కాని, లోపల వెలుపల నను విభాగములు కాని లేనిది. నాశముకాని, క్రమక్రమముగా క్షీణించు స్వభావముకాని లేనిది. ఇంద్రియములకుఁ గాని యూహకు (అనఁగా: చిత్తమునకు, ఇది సంశయాత్మక మగు చిత్తవృత్తి) బుద్ధికిఁ గాని గోచరముకానిది. విచారనిర్ణయములకు నశక్యమైనది. అనాదియైనది. తా నెద్దాని చేతను జూడంబడక నన్నిటినిఁ జూచునది. చాంచల్యము లేనిది. 'ఇట్టిది బ్రహ్మస్వరూ పము" అని లక్షణము చెప్పుటకు వీలులేనిది. సర్వప్రపంచమునందును వ్యాపించి యున్నను ఏవికారములతోను సంబంధములేనిది. శబ్దస్పర్శరూపరసగంధము లను భూత గుణములు లేనిది. మఱియుం వాక్కునకును మనస్సునకును గోచరము కానిదయ్యును, త్రికాలములయందు సత్తాస్వరూపముతో (సత్యస్వరూపముతో) నుండి ఎట్టికలితయును

లేక నిర్మలమై జ్ఞానమాత్రగమ్యమై ప్రకృతితోఁ గలియక, నాకారములులేక సత్యజ్ఞానానందమాత్రమై నీప్రకాశరూపము సూర్యుఁడు సర్వప్రపంచంబును ప్రకాశింపఁజేయునట్లు శరీరప్రాణమనోబుద్ధ్యహంకారచిత్తాదులగుసర్వదృశ్యపదార్థములను ప్రకాశింపఁజేయుచున్నది (తెలిసికొనుచున్నది.) ప్రకాశమే జ్ఞానమని ఇదివఱకే పెక్కుమాఱులు నిరూపించియున్నాము. ఇట్లు నీస్వరూపము సర్వప్రకాశకమయినది యగుటచేత నీవు సర్వసాక్షివి. సాక్షి వగుటయే కాదు. ఆకాశమొక్కటే యయ్యును సర్వపదార్థముల యొక్కయం లోపలను వెలుపలను వానితో (ఆపదార్థములతో) కొంచెమైనను సంబంధింపకయే నిండియున్నట్లు, నీవును పంచభూతములయందును వానివలనఁ బుట్టిన సర్వపదార్థములయందును సంబంధరహితుఁడవయి నిండియేయున్నావు. వాస్తవస్థితిలో నీకును జీవులకును భేదమే లేదుకదా. ఇట్లైనను కర్తృత్వాదులును స్రష్టృత్వాదులును జ్ఞానాజ్ఞానాదులును నామము రూపము కర్మ వర్ణాశ్రమములు మొదలగు నుపాధులును శోక మోహాములును నీకు లేవు. ఇవి యన్నియు జీవునకు నున్నట్లు తోఁచుచున్నను అది (అట్లు తలంచుట) భ్రాంతియేకదా! కావున నీకు నికారనులుగాని సంకల్పవికల్పములు లేక కల్పనాభేదములు కాని చేష్టలు కాని ప్రపంచముతో సంబంధములేక సంకోచవికాసములుకాని ఇంతయేల? ఏవిధములగు ధర్మములుగాని లేవు. 'స్థూలాదిశరీరములను జాగ్రదాద్యవస్థలను ఆకాశాది భూతములను అన్నమయాదికోశములను' ఇవి నాకు తెలిసినవి; ఇవి నాకు తెలియవు; అని జ్ఞానాజ్ఞానరూపములతో నేదియో యొకవిధముగాఁ ప్రకాశింపఁజేయుచున్నావు. చిత్తవృత్తి దేనిపైఁ ప్రసరించునో అది తెలియఁబడిన పదార్థమనియు, దేనిపైఁ ప్రసరింపదో అది తెలియఁబడనిపదార్థమనియుం వ్యవహరింపఁబడుచుండుట లోకానుభవసిద్ధము. కావున జ్ఞాన (త) రూపముతో పదార్థములు ప్రకాశించినను అజ్ఞాన (త) రూపముతోఁ ప్రకాశించిన నీదృష్టికి (అనఁగాఁ "నీవు సాక్షివి" అనుటకు) నాటంక మేమియుం రాదు. దేశపరిచ్ఛేదముగల (అనఁగా సర్వవ్యాపకముకాని) చిత్తవృత్తి ప్రసరింపలేకపోయినను సర్వవ్యాపకుఁడవగు నీ కట్టి విఘ్నమేమియుఁ గలుగనక్కఱలేదుకదా! ఇట్లుండినను లోకులు భ్రాంతిచేఁ దమ (చిత్తవృత్తి ప్రసరింపలేకపోవుటవలనఁ గలిగిన) యజ్ఞానమును నీయందు (ఆత్మయందు) ఆరోపించుచుందురు. నీప్రకాశము చిత్తవృత్తిమూలమునసే యభివ్యక్తము కావలసియుండుటచేత ఆ చిత్తవృత్తి ప్రసరింపలేనిచోట నీప్రకాశముకూడ ప్రసరింపలే దని భ్రాంతివలనఁ దోఁచుచున్నది. ఇది యథార్థము కానేరదు కదా! ఓ నిర్గుణబ్రహ్మరూపా! నీకరుణాకటాక్షమువలన నేను నీయథార్థస్వరూపము తెలుంగఁగలిగితిని. ఓ స్వప్రకాశస్వరూపా! నీకు మఱ్ఱిమాఱు నమస్కారము.

ఇంద్రవజ్రము:—

విశ్వాంతరావాసక విశ్వమూర్తి! విశ్వజ్ఞ విశ్వోదర విశ్వవంద్యా
విశ్వాక్ష విశ్వాతిగ విశ్వసాక్షీ! విశ్వాది విశ్వేశ్వర విశ్వరూపా. 4

టీ. విశ్వాంతరావాసక-విశ్వ = ప్రపంచముయొక్క, అంతర = లోపల, ఆవాసక=నివసించువాఁడా, విశ్వమూర్తీ=ప్రపంచమే యాకారముగఁ గలవాఁడా, విశ్వజ్ఞ= సర్వమును దెలిసికొనువాఁడా, విశ్వోదర-విశ్వ = ప్రపంచము, ఉదర = గర్భగోళమునందుఁ గలవాఁడా, విశ్వవంద్యా = ప్రపంచముచే నమస్కరింపఁబడువాఁడా, విశ్వాక్ష = సర్వ రూపుఁడ వగుటచే ననేకసంఖ్యగల నేత్రములతో (అనఁగా: నేత్రాదిసర్వావయవములతో) నొప్పువాఁడా, విశ్వాతిగ = ప్రపంచము నతిక్రమించి వెలుంగువాఁడా, విశ్వసాక్షీ = ప్రపంచమునకు (లేక సర్వమునకు) సాక్షిభూతుఁడవై యుండువాఁడా, విశ్వాది=ప్రపంచ మునకు నాదికారణభూతుఁడ, విశ్వేశ్వర = ప్రపంచమునకు నియామకుఁడ, విశ్వరూపా= ప్రపంచమే యాకారముగాఁ గలవాఁడా (విరాట్పురుషుఁడా.)

తా. మఱియు నీవు ప్రపంచమునం దంతయు ప్రపంచమునకంటె వేఱుగా నివసించుచున్నావు. అట్లున్నను ప్రపంచము నీకు స్వరూపభూతమయ్యే యున్నది. ప్రపంచాధ్యాసమున కాధారము నీవేకదా? సర్వసాక్షివయ్యును సర్వజనులచే స్తోత్రము చేయఁబడుచు (అనఁగా: ఆత్మరూపుఁడ వని తెలియక)భిన్నుఁడ వనుభ్రమంపుతో నుపాసింపఁ బడుచునున్నావు. వాస్తవస్థితిలో జీవుఁడుకూడ సాక్షియే కావున వానికంటె భిన్నుఁ డగుచైతన్యము ప్రత్యేకముగా లేఁదు కదా? ఈప్రపంచమునంతయుం దుచ్ఛీయందుంచు కొని ప్రోచుచున్నావు. ఈప్రపంచమునకు కారణభూతుఁడవు; ప్రభువవు; విరాట్పు రుషుఁడవు.

ఉపేంద్రవజ్రము:—

నిరీశ నిష్కారణ నిర్వికల్పా, నిరీహా నిర్వాణద నిర్వికారా
నిరామయా నిర్గుణ నిర్విశేషా, నిరంతరానంద వినిశ్చితాత్మా. 5

టీ. నిరీశ=మఱియొకనియాజ్ఞకు లోఁబడనివాఁడా, నిష్కారణ=ఎప్పటికి (నొకటే రీతిగా నుండువాఁడ వగుటచే, వేఱొకకారణము లేనివాఁడా, నిర్వికల్ప = సంకల్ప వికల్పములు లేనివాఁడా, నిరీహా=కామములు లేనివాఁడా, నిర్వాణద=మోక్షము నొసంగు వాఁడా, నిర్వికారా=ఉత్పత్తి మొదలగువికారములులేనివాఁడా, నిరామయా=వ్యాధులు (లేక దోషములు) లేనివాఁడా, నిర్గుణ = గుణములు లేనివాఁడా, నిర్విశేషా = భేదములు (లేక ధర్మములు) లేనివాఁడా; నిరం...తాత్మా-నిరంతర = న్యూనాధిక భేదములు లేని, ఆనంద = పరమానందముచే (పరమానందమునుబట్టి), వినిశ్చిత = నిశ్చయింపఁబడిన, ఆత్మా = స్వరూపము గలవాఁడా.

తా. నీకు మఱియొక ప్రభువు కాని కారణము కాని కల్పనాభేదములు అనఁగా "ఇతఁడిట్టివాఁడు; ఇట్టివాఁడు కాఁడు" అనువ్యవహారములుకాని చేష్టలుకాని వికారములుకాని వ్యాధులు మొదలయినవికాని గుణములుకాని ఇంత యేల ఏవిధములగు ధర్మములు గాని లేవు. నీవే మోక్షము నొసంగువాఁడవు. పరమానందస్వరూపుఁడ వగుటచే మహాత్ములు లౌకికానందమునుబట్టి నీస్వరూపమును నిర్ణయింతురు.

పృథ్వీవృత్తము:—

చరాచరకృతప్రపంచమయసర్వసంసారభృ
త్క్షరాక్షరవిలక్షణా గతవికారచిల్లక్షణా
పరాపరసనాతనా పరమపావనోద్యోతనా
పురాణపురుషోత్తమా పురుషపూర్ణవిద్వత్తమా. 6

టీ. చరా...క్షణా-చర = జంగమరూపమైనట్టియు, అచర = స్థావరరూపమైనట్టియు, కృత = మాయాకార్యమైనట్టియు, ప్రపంచమయ=ప్రపంచమేస్వరూపముగాఁగల, సర్వసంసార=సంసారమునంతయు, భృత్=ధరించిన, క్షర=దేహాదిక్షరములకంటెను, అక్షర = కూటస్థునికంటెను (ఈకూటస్థుఁడే సంసారి. క్షరమే సంసారము), విలక్షణా = వేఱుగువాఁడా, గతవి...క్షణా-గత=పోయిన, వికార=జన్మాదివికారములుగల (అనఁగా నిర్వికారమైన), చిత్=జ్ఞానమే, లక్షణా=రూపముగాఁ గలవాఁడా, పరా...తనా-పరా=ప్రకృతికంటె (కూటస్థునికంటె), అపర = అపరాప్రకృతికంటె) శరీరాదులకంటె, లేక మాయకంటె,) సనాతనా = అనాదియగువాఁడ, పర...తనా-పరమ=మిగుల, పావన = పరిశుద్ధమైనవాఁడా, ఉద్యోతనా=సర్వమును ప్రకాశింపఁజేయువాఁడా, పురాణపురుషోత్తమా-పురాణపురుష = అనాదులగు క్షరాక్షరపురుషులకంటె, ఉత్తమా=శ్రేష్ఠుఁడా, పురుషపూర్ణవిద్వత్తమా-పురుష=కూటస్థునితత్త్వమును, పూర్ణ=సర్వపరిపూర్ణమైన బ్రహ్మతత్త్వమును, విద్వత్తమా=తెలిసినవారలలో శ్రేష్ఠుఁడా(బ్రహ్మ యద్వితీయముండు కావున నాయన తన్నుఁ దానే తెలిసికొనవలయును కాన మఱియొకనిచేఁ దెలియఁబడఁ డని భావము.)

తా. స్థావరజంగమరూపమైన ప్రపంచమే సంసారము క్షరము. దానిని ధరించు సంసారియే జీవుఁడు; ఇతఁడే కూటస్థుఁడు. భ్రాంతిచే సంసారము కలవాఁడుగా భావింపఁబడుచున్నాఁడు. వీరిరువురికంటె నీవు భిన్నుఁడవు. నిర్వికారమైనజ్ఞానమే (అనఁగా సంకోచవికాసాదులు లేనిజ్ఞానమే) నీస్వరూపము. ఈక్షరాక్షరములు రెండును నీయందే కల్పింపఁబడినవి; కావున నీవు వీనికంటె ననాదివి, నిర్మలుఁడవు, సర్వప్రకాశకుఁడవు; పురాణ పురుషోత్తముఁడవు, స్వప్రకాశుఁడవు. (అనఁగా నిన్ను నీవే తెలిసికొందువు. వాస్తవస్థితిలో నీకంటె నన్యుఁడు లేఁడు కదా.)

భుజంగప్రయాతము:—

పరంధామ! దివ్యప్రభావాభిరామా!
పరాకాశ! సంపూర్ణభవ్యప్రకాశా!
పరానంద! దేవాధిపా! విశ్వతుందా!
పరానందసచ్చిత్స్వభావాత్మరూపా! 7

టీ. పరంధామ-పరం = సరోత్తమమైన ముక్తియే, ధామ = స్థానముగా గల వాడా(లేక సరోత్తమమైన ప్రకాశముకలవాడా), దివ్య...రామా-దివ్య=శ్రేష్ఠమైన, ప్రభావ=సామర్థ్యముచేత, అభిరామా = మనోహరుడా, పరాకాశ=చిదాకాశస్వరూపుడా, సంపూర్ణ=సర్వవ్యాపకమైన, భవ్య=శ్రేష్ఠమైన, ప్రకాశా = సర్వప్రకాశముగల వాడా, పరానంద=పరమానందమున కాశ్రయుడా, దేవాధిపా = సకలదేవతలకు(లేక సకలేంద్రియములకు నధీశ్వరా), విశ్వతుందా-విశ్వ=సర్వప్రపంచము, తుందా=గర్భము నందుగలవాడా, పరానందసచ్చిత్స్వభావాత్మరూపా=సచ్చిదానందస్వరూపుడా.

తా. నీప్రకాశము (లేక నీస్థానము మోక్షము) సరోత్తమమైనది. నీప్రభావమునకు మితిలేదు. నీవు సర్వజనమనోహరుడవు, చిదాకాశరూపుడవు, సర్వవ్యాపకమైన స్వప్రకాశము కలవాడవు; పరమానందమున కాధారభూతుడవు; సర్వేంద్రియములను ప్రవర్తింపఁజేయుచుండుటచే వాని కధీశ్వరుడవు. ప్రపంచమును గర్భమునందుంచుకొనినవాడవు; సచ్చిదానందస్వరూపుడవు.

క. మాయాప్రతిబింబేశ్వర
మాయామయదివ్యదేహ మాయాతీతా
మాయావి మాయమాయా
మాయారహితాత్మతత్త్వమయజయరామా. 8

టీ. మాయాప్రతిబింబేశ్వర-మాయాప్రతిబింబ=మాయయందు ప్రతిబింబించిన, ఈశ్వర=ఈశ్వరుడా, మాయా...దేహ-మాయామయ=మాయారూపమైన, దివ్యదేహా=శ్రేష్ఠమైన శరీరముగలవాడా, మాయాతీతా=మాయ నతిక్రమించినవాడ, మాయావి=మాయగలవాడ, మాయమాయా=మాయను నశింపఁజేయువాడ, మాయా...రామా-మాయా=మాయచే, రహిత=శూన్యమైన, ఆత్మతత్త్వనుయ=జీవని యథార్థస్వరూపమే స్వరూపముగాగల, జయరామా=శ్రీరామా!

తా. ఓశ్రీరామా! మాయయందుఁ బ్రతిబింబించినవాడని చెప్పంబడునీశ్వరుఁడు నీవే. నీశరీరము మాయామయమైనది. నీవు మాయ నతిక్రమించినవాడవు, మాయావంతుఁడవు. (అనఁగాఁ మాయచే సర్వవ్యవహారముల జరిపించువాడవు). మాయను

నశింపఁజేసి జ్ఞానమును బ్రకాశింపఁజేయుదువు. యథార్థస్థితిలో నీయందు మాయ బొత్తుగనే లేదు.

క. భూతకర! భూతభావన, భూతభరణ! భూతహారణ! భూతావాసా!
భూతేశ్వర!భూతాశ్రయ!భూతాత్మ!భూతసాక్షీ! భూతాత్మ! హరీ.

టీ. భూతకర=పంచభూతములను సృజించినవాఁడా, భూతభావన = జీవసమూహములచే ధ్యానింపఁబడువాఁడా, (జీవసమూహములను తనస్వరూపమున ధ్యానించునట్లు చేయువాఁడా,) భూతభరణ = పంచభూతాత్మక ప్రపంచమును రక్షించువాఁడా, భూతహారణ = తమోగుణము నాశ్రయించి భూతముల సంహరించువాఁడా, భూతావాసా= భూతములయందు అంతర్యామిరూపుఁడవై నివసించువాఁడా, భూతేశ్వర = సమస్తభూతములను స్వకార్యములయందుఁ బ్రేరేపించుచు ప్రభువైయుండువాఁడా, భూతాశ్రయ= సర్వభూతములకు నధిష్ఠానభూతుండ వైనవాఁడా, భూతాత్మక=సర్వభూతములే స్వరూపముగాఁగలవాఁడా, భూతసాక్షీ=భూతములకు సాక్షియగువాఁడా, భూతాత్మ=నీవే భూతములైయున్నవాఁడా, హరీ=నారాయణ, లేక సంసారనాశకా.

తా. ఓనారాయణా ! నీవు జీవునిచే స్వస్వరూపములు ధ్యానింపం జేయుదువు. సర్వజంతువులను సృజింతువు. పెంతువు. సంహరింతువు. ఆభూతములయం దాత్మరూప ముతో నివసింతువు. మఱియు సకలభూతములకు నధిపతివై యాధారభూతుండవై సాక్షివై యున్నాఁడవు. సర్వభూతములును నీవే, నీవే సర్వభూతములును.

స్రగ్విణిః—

యోగ యోగాంగసంయు క్త! యోగ ప్రియా!
యోగముద్రాన్వితా! యోగనిద్రాంచితా!
యోగలక్ష్యావనా! యోగసిద్ధిప్రదా!
యోగమాయాశ్రయా? యోగ యోగీశ్వరా! 10

టీ. యోగ...యుక్త-యోగ = మంత్రలయ హఠ రాజయోగాదియోగముల తోను, యోగ = ఆయోగములయొక్క (లేక, అందు ముఖ్యమయినరాజయోగము యొక్క), అంగ=అవయవము లగు యమనియమాదులతో, సంయుక్త = కూడుకొనిన వాఁడా, యోగప్రియా = ఆరాజయోగమునఁదు ఇష్టముఁగలవాఁడా, యోగముద్రాన్వితా=జీవబ్రహ్మైక్యమును దెలుపుయోగముద్రతోఁ (అంగుష్ఠతర్జనిసంయోగము యోగముద్ర) గూడినవాఁడా, యోగనిద్రాంచితా-యోగనిద్ర = నిర్వికల్పసమాధి యనెడు నిష్పంచస్థితిచే, అంచిత=ఒప్పుచున్నవాఁడా, యోగ...వనా-యోగ = యోగముచేత లక్ష్య = గుఱుతింపఁదగిన (లేక ధ్యానము చేయఁదగిన) జీవేశ్వరులను, అవనా=రక్షించు

వాఁడా,యోగసిద్ధిప్రదా-యోగ = యోగములయొక్క, సిద్ధి = సిద్ధిని, ప్రదా = ఇచ్చు వాఁడా, యోగ...శ్రయా-యోగమాయా = సర్వప్రపంచమును సృజించినమాయకు, ఆశ్రయా=నివాసభూతవైనవాఁడా, యోగయోగీశ్వరా-యోగ=బ్రహ్మనిష్ఠతోఁగూడిన, యోగి=సనకాదిమహామునులకు, ఈశ్వరా=ప్రభువైనవాఁడా!

తా. యోగములును యోగాంగములును నీయందే యున్నవి. యోగముల నా శక్తితోనీవే యాచరింతువు. యోగముద్రచే జీవబ్రహ్మైక్యమును బ్రకటింతువు. నిర్వికల్ప సమాధిచే నొప్పుచుందువు. నీకంటె నన్యు లెవ్వరును సంపూర్ణముగనే లేరు కదా. మఱియుం, యోగముచే ధ్యానింపందగిన జీవేశ్వరులను రక్షించువాఁడవును, యోగసిద్ధి నొసంగువాఁడవును నీవే. యోగమాయకు నాధారభూతుఁడవును సర్వయోగులలో నుత్తముఁడవును నీవే.

వసంతతిలకము:—

వేదాగమావిషయవిగ్రహ! వేదవేద్యా!
వేదాంగ! వేదసుత! వేదవివేకశీలా!
వేదాది! వేదమయ! వేదగ! వేదజిహ్వా!
వేదాంతతత్త్వసువివేచనవేదితవ్యా! 11

టీ. వేదా...విగ్రహా-వేద=వేదములకును, ఆగమ = ఇరువదియొనిమిది ఆగమ ములకును, అవిషయ = విషయముకాని (అనఁగా: ఆ వేదాదులచే నిరూపింపఁబడుట కశక్యమయిన), విగ్రహా=స్వరూపముగలవాఁడా, వేదవేద్యా-వేద=వేదములచే, వేద్యా= తెలియఁదగినవాఁడా (అనఁగాఁ లక్షణావృత్తిచే నెఱుంగఁదగినవాఁడా! వేదములు లక్షణా వృత్తిచే నైనను బ్రహ్మమును నిరూపింపఁగలవు. ఇతరశాస్త్రములట్లును నిరూపింప లే వనుట.) వేదాంగ=వేదములే అవయవములుగాఁ (లేక విశ్వాసముగాఁ) గలవాఁడా, వేదసుత=వేదముచే అనేకవిధములుగా (అనఁగాఁ బ్రహ్మవిష్ణ్వాది రూప భేదములచే) స్తోత్రము చేయఁబడువాఁడా, వేదవివేకశీలా-వేద = వేదవిషయమయిన (అనగా వేదార్థ విషయమైన), వివేక=జ్ఞానమే, శీలా = స్వభావముగాఁ గలవాఁడా, వేదాది = వేదముల కాది కారణభూతుఁడా (లేక ప్రణవరూపుఁడా), వేదమయ=వేదములే యాకారముగాఁ గలవాఁడా, వేదగ-వేద=వేదములను గ=పొందినవాఁడా ("తం త్వౌపనిషదం పురుషం పృచ్ఛామి = ఉపనిషత్తులచేత మాత్రమే ప్రతిపాదింపఁబడు నాపురుషునిగూర్చి నిన్నుఁ బ్రశ్న జేసెదను" అను ప్రమాణము ననుసరించి వేద మొక్కటియే బ్రహ్మమును ప్రతి పాదించునది. కావున "వేదగ" యని చెప్పఁబడినది.) వేదజిహ్వా-వేద = వేదములతోఁ గూడిన, జిహ్వా=నాలుక గలవాఁడా! (అనఁగా వేదములను లోకహితార్థమై యుపదేశిం చినవాఁడా,) వేదాన్త...దితవ్యా-వేదాన్త = వేదాంత శాస్త్రమునందలి, తత్త్వ =

యథార్థరూపమునొక్కఁ, సువివేచన = చక్కని విమర్శచే, వేదితవ్యా = తెలిసికొనఁదగినవాఁడా.

తా. నీ స్వరూపమునుగూర్చి వేదములుగాని యాగములుగాని విమర్శించి చెప్పనేరవు. అట్లైనను (అనఁగాఁ అభిధానవృత్తిచే, "గౌఃఅవు" అని ప్రత్యక్షపదములతో విషయముల నిర్ణయించుట యభిధానవృత్తి-చెప్పలేకున్నను) నిన్నుఁ దెలిసికొనుటకు వేద ములకంటె నితరసాధనములు లేవు. అవి మాత్రమే నిన్ను లక్షణావృత్తిచే (వాక్యము లందుఁ బ్రయోగింపఁబడిన పదములయర్థమువలనఁ దాత్పర్యము కుదురనప్పుడు అందలి పదముల ననుసరించి వేఱొకయర్థము నూహించుట లక్షణావృత్తి) నైనను గొంతవఱకుఁ జెప్పఁగలవుగాని ఇతరములగు నాగమాదులు బొత్తుగనే చెప్పనేరవుకదా! ఆవేదములు నీకు నవయవభూతము లే. బహుదేవతలనుగూర్చి చెప్పినవియైన ఆయారూపములతో నిన్నే స్తోత్రము చేయునవియే. అద్వితీయుండవగుటచేత వేదముల సహాయమువలన నీ స్వరూపము నెఱుంగువాఁడవు కూడ నీవే. మఱియుం నా వేదములకు నీవే సృష్టికర్తవు. ఆవేదములును నీకంటె వేఱుకావు. వేదములచేఁ బ్రతిపాదింపఁబడువాఁడవును, వాని నుపదేశించి లోకహితము నాచరించువాఁడవును నీవే. నీస్వరూపము వేదాంతశాస్త్రమును విమర్శించుటవలనంగాని విస్పష్టము కాదు.

క. శాస్త్రాగమపరికల్పక, శాస్త్రాచార్యోపదేశసారార్థజ్ఞా
శాస్త్రాగమార్థతత్పర, శాస్త్రార్థవిచారగమ్య శాస్త్రప్రవరా. 12

టీ శాస్త్రాగమపరికల్పక-శాస్త్ర = శాస్త్రములను, ఆగమ=శైవాద్యాగమములను, పరికల్పక=కల్పించినవాఁడా, శాస్త్రా...ర్థజ్ఞా-శాస్త్ర=శాస్త్రములయొక్కయు, ఆచార్య=సద్గురువులయొక్కయు, ఉపదేశ = ఉపదేశవాక్యములయొక్కయు, సార = సారాంశమయిన, అర్థ=జీవబ్రహ్మైక్యవిషయమును, జ్ఞా=తెలిసినవాఁడా, శాస్త్రాగ...తత్పర-శాస్త్ర=శాస్త్రములయొక్కయు,ఆగమ=ఆగమములయొక్కయుం,అర్థ=విషయమగుజీవబ్రహ్మైక్యమునందే, తత్పర=ఆసక్తిగలవాఁడా, శాస్త్రార్థవిచారగమ్య-శాస్త్ర=శాస్త్రములయొక్క, అర్థ=అర్థములను, విచార = విచారించుటచేత, గమ్య=తెలియఁదగినవాఁడా, శాస్త్రప్రవరా-శాస్త్ర=శాస్త్రములయందు, ప్రవరా=శ్రేష్ఠుఁడా (అనఁగా సమర్థుఁడా.)

తా. శాస్త్రములను ఆగమములను కల్పించినవాఁడవును, వాని నుపదేశించు నాచార్యులబోధలయందలి సారాంశము నెఱుంగువాఁడవును, వానియర్థము నాసక్తితో విమర్శింపవలయు ననునిచ్ఛకలవాఁడవును, అట్లు విమర్శించువాఁడవును, ఆవిమర్శవలనఁ దెలియఁబడువాఁడవును నీవే; ఆ శాస్త్రములును నీవే. శాస్త్రాభ్యాసమునందు సిద్ధినొందినవాఁడవును నీవే.

క. విద్యానిధి! విద్యాప్రద, విద్యావిద్యాతిరిక్త! విద్యావేద్యా!
విద్యాపతి! విద్యామయ, విద్యాసందానితాత్మ! విద్యాసారా! 13

టీ. విద్యానిధి— విద్యా = విద్యలకు, (లేక జ్ఞానమునకు,) నిధి = ఆధార భూతుఁడ, విద్యాప్రద-విద్య=జ్ఞానమును, ప్రద=ఇచ్చువాఁడా, విద్యా...రిక్త-విద్యా = జ్ఞానమునకును, అవిద్యా=అజ్ఞానమునకును, అతిరిక్త=వేఱైనవాఁడ, విద్యావేద్యా-విద్యా = జ్ఞానముచేమాత్రమే, వేద్యా = తెలియంబగినవాఁడ, విద్యాపతి = జ్ఞానమునకు ప్రభువా, విద్యామయ=జ్ఞానరూపుఁడా, విద్యా...తాత్మ-విద్యా=జ్ఞానముచే (లేక వేదవిద్యచే)సం దానిత=బద్ధమైన (అనఁగా: నేర్పఱిచఁబడిన) ఆత్మ = దేహము గలవాఁడ, విద్యాసారా-విద్యా=సర్వవిద్యలకును, సారా=సారభూతమైనవాఁడా.

తా. సమస్తవిద్యలకు (లేక జ్ఞానమునకు) నాశ్రయమై దాతవై దానిచే నెఱుం గఁదగినయంశంబవై వానికి ప్రభువవై సారాంశంబవై యున్నావు. అవిద్యయే నీవు. నీశరీరము దానిచేతనే నిర్మింపఁబడియున్నది. ఇట్టైనను యథార్థస్థితియే నీవు. విద్యావిద్యల కంటె భిన్నుఁడవు.

మానిని—

యజ్ఞవిధాయక! యజ్ఞనియామక! యజ్ఞఫలాశ్రయ! యజ్ఞకరా!
యజ్ఞఫలావస! యజ్ఞఫలాశన! యజ్ఞఫలప్రద! యజ్ఞధరా!
యజ్ఞవిధిప్రియ! యజ్ఞసమర్చిత! యజ్ఞసుసాధన! యజ్ఞపతీ!
యజ్ఞశరీరక! యజ్ఞరహస్యక! యజ్ఞపరాయణ! యజ్ఞమయా! 14

టీ. యజ్ఞవిధాయక = "యజ్ఞమును జేయవలయును" అని విధించువాఁడ, యజ్ఞనియామక=యజ్ఞమును నియమించువాఁడా, యజ్ఞఫలాశ్రయ = యజ్ఞఫలమునకు (యజ్ఞములకును వాని ఫలభూతము లగుస్వర్గాదులకును) ఆధారమయినవాఁడ, యజ్ఞకరా=యజ్ఞమును చేయువాఁడ, యజ్ఞఫలావన = యజ్ఞములను దానిఫలములను రక్షిం చువాఁడ, యజ్ఞఫలాశన=యజ్ఞఫలమును అనుభవించువాఁడ, యజ్ఞఫలప్రద = యజ్ఞఫల ముల నొసంగువాఁడ, యజ్ఞధరా = యజ్ఞమును ధరించువాఁడ (అగ్నిలో యజ్ఞకర్మ కాధార మగువాఁడ, యజ్ఞవిధిప్రియ = యజ్ఞమును జేయుటవలన సంతసించువాఁడ, యజ్ఞసమర్చిత=యజ్ఞముచే బూజింపఁబడువాఁడ, యజ్ఞసుసాధన = యజ్ఞసాధనములగు స్రుక్స్రువాదులు స్వరూపముగాఁ గలవాఁడ, యజ్ఞపతీ = యజ్ఞమునకు ప్రభువా, యజ్ఞశరీరక=యజ్ఞమేశరీరముగాఁగలవాఁడ, యజ్ఞరహస్యక = యజ్ఞములోని రహస్యార్థ మైనవాఁడ, యజ్ఞపరాయణ-యజ్ఞ=యజ్ఞమే, పర = శ్రేష్ఠమైన, అయన = స్థానముగాఁ గలవాఁడ, యజ్ఞమయా = యజ్ఞస్వరూపుఁడా.

తా. ఇట్టే యజ్ఞమును విధించినవాఁడవును, నియమించినవాఁడవును, అనఁగా 'దీని నవశ్యము చేయవలయును. ఇట్టి దేశమున నిట్టికాలమున దీనిఁ జేయవలయును. ఇట్లు చేయవలయును'అని నిర్ణయించువాఁడవును, అట్ల సేయువాఁడవును, దాని ఫలమునకు నాశ్రయుఁడవును, దానిని దానివలనఁ గలుగుఫలమును సురక్షితముగాఁ బ్రోచువాఁడవును, తత్ఫలము ననుభవించువాఁడవును, ఆయజ్ఞము నొనర్చుటవలన సంతసించుదేవతయును, దానిని ధరించు అగ్నిహోత్రుఁడవును, దానిచేఁ బూజింపఁబడువాఁడవును, తత్సాధనములగు స్రుక్ స్రువాదులును నీవే. ఆయజ్ఞము నీకు శరీరభూతమే. అదియే నీకుఁ బరమగతి. దానియందలి రహస్యార్థముఁగూడ నీవే.

క. మంత్రప్రభావదర్శక, మంత్రప్రియ సకలమంత్రమంత్రార్థజ్ఞా
మంత్రార్థగమ్య మంత్రీ, మంత్రాధిష్ఠానదేవమయ మంత్రాత్మా. 15

టీ. మంత్ర...దర్శక-మంత్ర= మంత్రములయొక్క, ప్రభావ = శక్తిని, దర్శక= చూపువాఁడ, మంత్రప్రియ = మంత్రములయందు ఇష్టముగలవాఁడ, సకలమంత్ర మంత్రార్థజ్ఞా = సకలమైనమంత్రములకు మంత్రార్థములను తెలిసినవాఁడ, మంత్రార్థగమ్య= మంత్రార్థముచేఁ దెలియఁదగినవాఁడ, మంత్రీ = మంత్రానుష్ఠానము చేయువాఁడ, మంత్రాధిష్ఠానదేవమయ = మంత్రముచే నుపాసింపఁబడు దేవతలే యాకారముగాఁ గలవాఁడ, మంత్రాత్మా = మంత్రస్వరూపుఁడా!

తా. మంత్రమును దాని ననుష్ఠించువాఁడును తత్ప్రభావము నెఱింగించువాఁడును తదనుష్ఠానముచే పూజింపఁబడువాఁడును (దేవతయును) తదర్థము నెఱింగిన విద్వాంసుఁడును దానిచే సూచింపఁబడు పరమార్థంబును తదధిష్ఠానదేవతలును నీవే.

క. జపకల్పక! జపతల్పక!, జపకోట్యారాధనీయ! జపతత్త్వజ్ఞా!
జపజప్యజాపకాత్మక!, జపయజ్ఞఫలస్వరూప! జపలక్ష్యాత్మా! 16

టీ. జపకల్పక-జప = జపమును, కల్పక = ఏర్పఱిచినవాఁడ, జపతల్పక = జపమే పాన్పుగాఁ గలవాఁడ, జపకోట్యారాధనీయ - జపకోటి = అనేకజపములతో, ఆరాధనీయ = సేవింపఁదగినవాఁడ, జపతత్త్వజ్ఞా = జపమునందలి యథార్థతత్త్వమును దెలిసిన వాఁడ, జప...కాత్మక - జప = జపము, జప్య = జపింపఁ దగినదేవత, జాపక = జపించువాఁడు, ఆత్మక = స్వరూపముగాఁ గలవాఁడ, జపయజ్ఞఫలస్వరూప-జపయజ్ఞ = జపయజ్ఞమునయొక్క, ఫలస్వరూప = ఫలమే స్వరూపముగాఁగలవాఁడ, జపలక్ష్యాత్మా = సర్వజనులకును లక్ష్యభూతమైనవాఁడ. (ఏదేవతనుంగూర్చి జపముచేసినను పరబ్రహ్మమునుగూర్చి చేసినట్లే యని భావము.)

తా. 'జపము చేయవలయును' అని విధించినవాఁడును దానిచే నారాధింపఁదగిన దేవతయును దానియథార్థతత్త్వము నెఱింగినవిద్వాంసుఁడును నీవే. ఆజపము నీకు

శయనమువంటిది. మఱియు జపము సేయుటయందు జపింపఁదగినమంత్రమును జపించు పురుషుఁడును జపఫలమును దానికి గుఱిసేయఁదగినదేవతలును నీవే.

క. ధ్యానప్రియ! సంతతహృ,ద్ధ్యానధ్యేయాత్మరూపతత్త్వ! ధ్యాతృ
ధ్యానధ్యేయాధ్యాత్మ, ధ్యానపరాయణ! సమస్తతత్త్వాతీతా. 17

టీ. ధ్యానప్రియ = ధ్యానమునం దిష్టముగలవాఁడ, సంత...తత్త్వ-సంతత = ఎల్లప్పుడును, హృత్ =హృదయమునందు, ధ్యాన = నిదిధ్యాసనము చేయుటచేత, ధ్యేయ= ధ్యానింపఁదగిన లేక తెలిసికొనఁదగిన, ఆత్మరూపతత్త్వ = బ్రహ్మరూపమైన యథార్థ తత్త్వము కలవాఁడ, ధ్యాతృ = ధ్యానము చేయువాఁడ, ధ్యాన...ధ్యాత్మ - ధ్యాన =ధ్యానము, ధ్యేయ = ధ్యానముచేయఁదగినపదార్థము, అధ్యాత్మ =శరీరము గాఁగలవాఁడ, ధ్యానపరాయణ-ధ్యానపర = ధ్యాన మను శ్రేష్ఠమగు, అయన=స్థానముగలవాఁడ, సమస్త తత్త్వాతీతా-సమస్తతత్త్వ=సర్వతత్త్వములకును; అనఁగా దేహేంద్రియాదుల కన్నిటికిని, అతీతా = వ్యతిరిక్తమైనవాఁడా !

తా. ధ్యానముచే సంతోషించుదేవతయును సర్వకాలములయందును ధ్యానింపఁదగినస్వరూపము గలవాఁడవును ధ్యానించుకర్తయుఁను ధ్యానంబును ధ్యానింపఁదగిన పదార్థంబును నీవే. నీకు శ్రేష్ఠమగు నాశ్రయము ధ్యానమే. ఇట్లుండియును నీవు అన్నితత్త్వముల అతిక్రమించియున్నావు.

క. పూజావిధానదర్శక!, పూజాతద్వస్తుపూజ్యపూజకరూపా!
పూజాఫలప్రదాయక!, పూజాప్రియ! పూజనీయ! పూజావిషయా!

టీ. పూజా...దర్శక - పూజావిధాన = పూజచేయవలసిన క్రమమును, దర్శక = చూపువాఁడ, పూజా...రూపా-పూజా = పూజయు, తద్వస్తు = దానికి నుపయోగించు పదార్థములును, పూజ్య = పూజింపఁదగిన దేవతయును, పూజక = పూజచేయువాఁడును, రూప = స్వరూపముగాఁ గలవాఁడ, పూజాఫలప్రదాయక-పూజాఫల = పూజకుఁ దగిన ఫలమును, ప్రదాయక = ఇచ్చువాఁడ, పూజాప్రియ = పూజయందు (అనఁగాఁ పూజ చేయుటయందు లేక చేయించుకొనుటయందు) ఇష్టము గలవాఁడ, పూజనీయ=పూజింపఁ దగినవాఁడ, పూజావిషయా-పూజా = పూజకు, అవిషయా=గోచరము కానివాఁడ, (జీవ బ్రహ్మలకు భేదము లేకపోవుటచే పూజ్యాపూజాభేదము లే దని తాత్పర్యము.)

తా. పూజను చేయవలసినవిధిని జూపునట్టి యార్యుఁడును, పూజయును, దానికి సాధనము లగుపదార్థంబులును, దానిచే నారాధింపఁదగినదైవంబును, దానిఁ జేయువాఁడును, దానిఫలము నిచ్చువాఁడును, దానిచే సంతసించువాఁడును నీవే. ఎవ్వని పూజించినను నిన్నే పూజించిన ట్లగును. యథార్థస్థితిలో నీవు పూజకు విషయ మగువాఁడవు కావు.

క. నామప్రియ! నారాయణ,నామక! విశ్వాద్యనంతనామార్థజ్ఞా!
నామప్రభావదర్శక!, నామాదివికారరహిత! నతవిబుధహితా! 19

టీ. నామప్రియ = నామస్మరణయందు, (లేక నామస్మరణచేయించుకొనుట యందు) ఇష్టముకలవాఁడ, నారాయణనామక = నారాయణుఁ డనుపేరుకలవాఁడ, విశ్వాద్యనంతనామార్థజ్ఞా = "విశ్వం విష్ణు ర్వషట్కారో" అనుమొదలగు నసేకనామములయొక్కయర్థమును దెలిసికొనినవాఁడ, నామప్రభావదర్శక = నామస్మరణము వలనఁ గలుగుశక్తినిజూపువాఁడ, నామాదివికారరహిత=నామము మొదలయినవికారములు లేనివాఁడ,నతవిబుధహితా-నత=నమస్కరించిన, విబుధ=దేవతలకు, హితా=క్షేమకరుఁడా!

తా. శరణాగతులగుదేవతలకు (లేక విద్వాంసులకు) మేలు చేయునట్టి యో శ్రీరామా! నామస్మరణచేయుంటయందును జేయించుకొనుటయందును ఇష్టముకలవాఁడును, 'విశ్వం విష్ణు' అనుమొదలగు నామములయర్థము నెఱింగినవిద్వాంసుఁడును, నామప్రభావమును జూపువాఁడవును నీవే. నామము మొదలగు వికారము లేవియు లేనివాఁడవైనను నారాయణనామముచే నీవే లోకమున వ్యవహరింపఁబడుచున్నావు.

క. గురుశిష్యభావకల్పక!, గురుశిష్యాచారధర్మగుణపరిపాలా!
గురుశిష్యరూపధారీ!, గురుశిష్యైక్యావబోధగుణ! గురుమూర్తి! 20

టీ. గురుశిష్యభావకల్పక-గురుశిష్య=గురువు అనియు శిష్యుఁడనియుఁ, భావ = అభిప్రాయమును, కల్పక = కల్పించువాఁడ, గురు...పాలా-గురుశిష్య = గురుశిష్యులయొక్క, ఆచార = ఆచారములను, ధర్మ=ధర్మములను, గుణ = శాంత్యాదిగుణములను, పరిపాలా=రక్షించువాఁడ, గురుశిష్యరూపధారీ = గురుశిష్యరూపమును ధరించినవాఁడా, గురుశిష్య=గురుశిష్యులకుఁగల, ఐక్యావబోధ = ఏకతత్త్వమును దెలియుఁటచే, గుణ = స్వభావగుణముగాఁగలవాఁడ, గురుమూర్తీ = గురుస్వరూపము (లేక, గౌరవనీయమగు ప్రపంచమయశరీరము) గలవాఁడా.

తా. 'ఇతఁడు గురువు ఇతఁడు శిష్యుఁడు' అనుసంకల్పములను కల్పించినవాఁడవును, ఆగురుశిష్యులయాచారములను ధర్మములను గుణములను రక్షించునాయకుఁడవును నీవే గురుశిష్యులిరువురును, వానియైక్యము నెఱుంగువాఁడవును నీవే. నీరూపము మిగుల గౌరవనీయమైనది, పూజనీయమయినది.

విద్యున్మాలావృత్తము:—

ధర్మారాధ్యా ధర్మాధ్యక్షా!, ధర్మీ! ధర్మాత్మా! ధర్మజ్ఞా!
ధర్మాధారా! ధర్మాకారా!, ధర్మాధర్మాతీతాంతాభావా! 21

టీ. ధర్మారాధ్యా-ధర్మ = ధర్మముచే, ఆరాధ్యా = సేవింపఁదగినవాఁడ, ధర్మాధ్యక్షా-ధర్మ=ధర్మమునకు, అధ్యక్షా=అధిపతీ, ధర్మీ = ధర్మశీలుఁడా, ధర్మాత్మా=ధర్మమే

ఆకారముగాఁగలవాఁడ (లేక ధర్మమే మనస్సుగాఁగలవాఁడా), ధర్మజ్ఞా=ధర్మమునెఱిఁగినవాఁడ, ధర్మాధారా = ధర్మమునకు ఆధారభూతుఁడైనవాఁడ, ధర్మాకారా=ధర్మమే స్వరూపముగాఁగలవాఁడ, ధర్మాధర్మాత్యంతాభావా - ధర్మ = ధర్మముయొక్కయు, అధర్మ=అధర్మముయొక్కయు, అత్యంతాభావా = లేమికలవాఁడ, (లేనఁగా: ధర్మాధర్మములు లేనివాఁడ).

తా. ధర్మముచేఁ బూజింపఁదగినదేవతయును దానికి ప్రభువగుపరమేశ్వరుఁడును దాని నాచరించుపురుషుండును దానియం దిష్టముగల మహాత్ముఁడును దానియాథార్థ్యము నెఱిఁగినవిద్వాంసుఁడును దాని కాధార మగువాఁడును నీవే. ఆధర్మమే నీయాకారము. ఇట్లైనను యథార్థస్థితిలో నీయందు ధర్మాధర్మములు లేవు. నీవు ధర్మాధర్మములలో నొక్కటియుఁ గానేరవు.

సుకాంతివృత్తము:—

ధనార్జనా! ధనప్రియా! ధనాధిపా! ధనంజయా! 22

టీ. ధనార్జనా=ధనమును సంపాదించువాఁడ ! (లేక ధనమును సంపాదించుటయే స్వరూపముగాఁ గలవాఁడ.) ధనప్రియా = ధనమునం దాసక్తిగలవాఁడ, ధనాధిపా=ధనమున కధీశ్వరుఁడా, ధనంజయ = ధనమును జయించి తెచ్చువాఁడ.

తా. ధనమును సంపాదించుట యనునదియే నీరూపము. మఱియు ధనమునం దిష్టము కలిగినట్టియు దానికి నధిపతియైనట్టియు దానిని సాధించి తెచ్చునట్టియు పురుషుఁడవు నీవే.

ఉపజాతివృత్తము:—

కామాది ! కామాదివికారశూన్యా !
సమస్తకామప్రద ! సత్యకామా !
కామఘ్ను ! కామప్రియ ! కామ కామినీ !
క్షమారమాకాముక ! కామరూపీ ! 23

టీ. కామాది-కామ = కామములకు, ఆది = కారణభూతుఁడ, కామాదివికార శూన్యా=కామము మొదలగువికారము లేనివాఁడ, సమస్తకామప్రద=భక్తులకుఁ గోరిన కోర్కలనిచ్చువాఁడ, సత్యకామా=కోరినట్లు సర్వకార్యముల సిద్ధింపఁజేయఁగల సామర్థ్యముకలవాఁడ, కామఘ్ను=కామవేగమును జయించువాఁడ, కామప్రియ=కోరుటయందిచ్ఛగలవాఁడ, కామ=కోరికయే స్వరూపముగాఁ గలవాఁడ, కామా=కోర్కె గలవాఁడ, క్షమారమాకాముకా-క్షమా = శాంతియనెడు, రమా=లక్ష్మికి, కాముక=భర్తయగువాఁడ, కామరూపీ=స్వేచ్ఛాధీనమగు నాకారము గలవాఁడ.

తా. మఱియు కామమునకుఁ గారణభూతమైన మనంబును కామాదివికారములు లేని నిర్గుణపరబ్రహ్మంబును కోరినకోర్కుల నొసఁగు బహువిధదేవతలును నీవే. నీ కామమునకు (సంకల్పమునకు) నెందును విఘ్నము లేదు. కామమును జయించునట్టి యోగంబును లేక యోగియంను దానియుం దివ్యమగలభోగియంను నీవే. కామమే నీస్వరూపము. శాంతి (కామాదులు లేకుండుట) యను లక్ష్మికి భర్తవును కామము నాశ్రయించినవాఁడవును నీవే. యథార్థస్థితిలో నీ కేదియుం లేకున్నను భ్రాంతినిబట్టి యన్నియుఁ గలవు కదా. మఱియుం నీరూపము స్వేచ్ఛాధీన మైనది. ఎవ్వ రెట్లు ధ్యానించిన వాని కట్లు ప్రత్యక్ష మగుదువు.

విభూతివృత్తము:—

మోక్షలక్షణేక్షణా! మోక్షధర్మరక్షణా!
మోక్షసౌఖ్యదాయకా! మోక్షరాజ్యనాయకా! 24

టీ. మోక్షలక్షణేక్షణా-మోక్ష=మోక్షమే, లక్షణ=గుఱుతుగాఁగల, ఈక్షణా = అనుగ్రహదృష్టిగలవాఁడ, మోక్షధర్మరక్షణా-మోక్ష=మోక్షమునకు సంబంధించిన, ధర్మ =ధర్మములను, రక్షణా=రక్షించువాఁడ, మోక్షసౌఖ్యదాయకా=మోక్షసుఖమును ఇచ్చువాఁడా, మోక్షరాజ్యనాయకా=మోక్ష మనురాజ్యమున కధీశ్వరుఁడా.

తా. నీదృష్టి భక్తులకు మోక్షము నొసఁగును. లేక నీదృష్టికి మోక్షమే స్వరూపము. మోక్షధర్మమును రక్షించు ప్రభువు నీవే. మోక్షసౌఖ్యము నొసఁగువాఁడవును, మోక్షరాజ్యమున కధిపతియును నీవే.

క. లక్ష్మీకర! లక్ష్మీధర!, లక్ష్మీముఖకుముదచంద్ర! లక్ష్మీనాథా!
లక్ష్మీనివాస! విద్యా! లక్ష్మీప్రదసత్కటాక్షలవ! లక్ష్మీశా! 25

టీ. లక్ష్మీకర-లక్ష్మీ=సంపత్తును, కర = కలిగించువాఁడ, లక్ష్మీధర=లక్ష్మిని వక్షస్థలమునఁ దాల్చువాఁడ, లక్ష్మీముఖకుముదచంద్ర-లక్ష్మీముఖ=లక్ష్మీదేవియొక్క ముఖమనెడి, కుముద = కలువకు, చంద్ర = చంద్రునివంటివాఁడ, లక్ష్మీనాథా = లక్ష్మీనాయక, లక్ష్మీనివాస=లక్ష్మికి (లేక కాంతికి) నివాసభూతుఁడగువాఁడ, విద్యా...లవ-విద్యా = జ్ఞాన మనెడు, లక్ష్మీ=సంపదను (లేక జ్ఞానమను సంపదను) ప్రద = ఇచ్చునట్టి, సత్=శ్రేష్ఠమయిన, కటాక్ష = కడకంటిచూపుయొక్క, లవ = లేశము గలవాఁడ, (శ్రీరాముని కరుణాలేశముచే బ్రహ్మజ్ఞానంబును సంపదయంను గలుగు నని భావము.) లక్ష్మీశా=లక్ష్మీదేవికి ప్రభువైనవాఁడ (లేక కాంతికి అధీశ్వరుఁడ; అనగా కోటిసూర్యప్రకాశుఁడ.)

తా. సంపద నొసంగునట్టియు లక్ష్మిని ధరించినట్టియు లక్ష్మీముఖ మనెడు కలువకుఁ జంద్రునివంటియు (అనఁగాఁ లక్ష్మీదేవికి నానందమును గలిగించునట్టియు) లక్ష్మీనాయకుఁడవు నీవే. మఱియుం నీవు లక్ష్మియందును లక్ష్మి నీయందును నివసించుచుండుము.

నీకరుణాకటాక్షలేశము దొరకిన బ్రహ్మజ్ఞానంబును మహత్సమృద్ధియు కలుగును. కోటి సూర్యప్రకాశుఁడవు.

మందాక్రాంతవృత్తము:—

సర్వాధారా! సగుణవిగుణా! సర్వభూతాధివాసా!
సర్వాధ్యక్షా! సకలవరదా! సర్వవాగీశ్వరేశా!
సర్వవ్యాపీ! సదయహృదయా! సర్వసర్వాంతరాత్మా!
సర్వాతీతా! సమరసమయా! సచ్చిదానందరూపా! 26

టీ. సర్వాధారా-సర్వ = సమస్తములకును, ఆధారా = ఆధారభూతుఁడ, సగుణ విగుణా=సత్త్వరజస్తమోగుణములతోఁ గూడియును, (వానితో సంబంధింపకపోవుటచేతఁ) గూడియుండనివాఁడ, సర్వ...వాసా-సర్వభూత = సమస్తజంతువులకును (లేక, సమస్త జీవులును), అధివాసా = నివాసస్థానముగాఁగలవాఁడా (లేక, నివాసస్థాన మగువాఁడ,) సర్వాధ్యక్షా=సర్వమునకు నధీశ్వరా, సకలవరదా=శత్రుమిత్రులనుభేదము, (లేక, సర్వ జనులయందు సనుగ్రహదృష్టి) కలవాఁడ, సర్వ...రేశా-సర్వవాక్ = సర్వశబ్దరూప మగునోంకారమునకు, ఈశ్వర = ప్రభువులైన బ్రహ్మవిష్ణ్వాదులకు, ఈశా = ప్రభువైన వాఁడ, సర్వవ్యాపీ = సర్వవ్యాపకుఁడ, సదయహృదయ-సదయ = దయాయుక్తమైన, హృదయ = మనస్సుకలవాఁడ, సర్వసర్వాంతరాత్మా-సర్వ = సకలవిధములైన, సర్వ = సమస్తప్రపంచములకును, అంతరాత్మా = అంతర్యామిస్వరూపుఁడ, సర్వాతీతా = సర్వ మును అతిక్రమించినవాఁడ, సమరసమయా = ఐక్యమే స్వరూపముగాఁ గలవాఁడ, సచ్చిదానందరూపా-సత్ = సత్యము, చిత్ = జ్ఞానము, ఆనంద=ఆనందము, రూపా = స్వరూపముగాఁ గలవాఁడ.

తా. నీవు సకలప్రపంచమునకు నాధారభూతుఁడవు. యథార్థస్థితిలో గుణములు లేనివాఁడ వైనను గుణములు కలవానివలెఁ దోఁచుచుందువు. భ్రాంతిసిద్ధములుకాని స్వాభావికములు కాని యేవియైనను నీస్వరూపములే కదా! సర్వభూతములును నీయందు నివసించును. నీవును సర్వభూతములయందు నివసింతువు. సర్వమునకు నధీశ్వరుఁడవును కోరినకోర్కెల నొసంగువాఁడవును నీవే. ఓంకారమునకు నధిదేవత లగుబ్రహ్మవిష్ణురుద్రు లకు నీవే నాయకుఁడవు ఈసర్వపదార్థములయందును నీ వేకరూపముతో వ్యాపించి యున్నావు. నీహృదయము మిగుల కరుణావంత మైనది. నీవే సమస్తభూతములందు నంతర్యామిరూపుఁడవై యున్నావు. భూతములలో నెన్ని భేదములున్నను నీకుమాత్రము భేదము లేదు. ఇట్లున్నను నీవు సర్వప్రపంచమునకంటె నన్యుఁడవు. ఏకస్వరూపుఁడవు. సత్యజ్ఞానానందములే నీప్రధానరూపములు.

సీసదశకము:—

ప్రకటపరాపరప్రకృతిమంతుండవు
మఱియు వశీకృతమాయుండవును
సర్వజ్ఞుండవు సర్వశక్తియుక్తుండవు
సర్వకర్తవు సర్వజనకుండవును
సర్వరక్షకుండవు సర్వసంహర్తవు
సర్వేశ్వరుండవు సర్వగుండవు
సర్వగురుండవు సర్వతోముఖుండవు
సర్వసాక్షివి సర్వసముండవగుచు

తే. నిర్వికల్ప నిరంజననిర్వికార
నిర్గుణబ్రహ్మమై యొప్పు నిను భజింతు
సంతతం బాత్మమయత సాక్షాత్కరింపు
రామ! రాఘవ! శ్రీరామ! రామ! రామ! 27

టీ. ప్రక...డవు-ప్రకట = ప్రసిద్ధమైన, పర=జీవరూపమై పరశబ్దముచే వ్యవహరింపఁబడుచున్నట్టియు, అపర=దేహాదిరూపమై క్షరమై యపరశబ్దముచే వ్యవహరింపఁబడుచున్నట్టియు, ప్రకృతిమంతుఁడవు = ప్రకృతులుగలవాఁడవు, మఱియుఁ=ఇదిగాక,వశీకృతమాయుఁడవును-వశీకృత = స్వాధీనము చేసికొనఁబడిన, మాయుఁడవును = మాయగలవాఁడవు, సర్వజ్ఞుఁడవు=సర్వమునెఱిఁగినవాఁడవు, సర్వశక్తియుక్తుండవు = సర్వవిధములగు సామర్థ్యములతోఁ గూడినవాఁడవు, సర్వకర్తవు = సమస్తమును సృజించువాఁడవు, సర్వజనకుఁడవును = నిమిత్తకారణభూతుఁడ వగుటచే సర్వమునకును దండ్రివంటివాఁడవు, సర్వరక్షకుఁడవు = సమస్తమును బోషించువాఁడవు, సర్వసంహర్తవు = తమోగుణము నాశ్రయించి సర్వమును లయము నొందించువాఁడవు, సర్వేశ్వరుండవు = సర్వమునకు నియామకుఁడవు, సర్వగుఁడవు = అన్నిపదార్థములను బొందియుఁన్నవాఁడవు, సర్వగురుండవు = సర్వమునకంటె నధికుఁడవు (లేక కడతేరు చారలక్కందఱికి బ్రహ్మజ్ఞానము లుపదేశించువాఁడవు), సర్వతోముఖుఁడవు = అన్నివైపుల నున్నవాఁడవు, సర్వసాక్షివి=సర్వమునకును ద్రష్టవు, సర్వసముఁడ వగుచుఁ = అందఱియందును సమభావముకలవాఁడవును, నిర్వి...బ్రహ్మమై-నిర్వికల్ప = సంకల్పవికల్పములు లేనట్టియు, నిరంజన = సాధనాంతరములతోఁ బని లేనట్టియు, నిర్వికార = ఉత్పత్తి మొదలగు వికారములు లేనట్టియు, నిర్గుణ = గుణములు లేనట్టియు, బ్రహ్మమై=బ్రహ్మస్వరూపుఁడవై, ఒప్పుచునినుఁ = ప్రకాశించుచున్న నిన్ను, భజింతుఁ = సేవించెదను, సతతంబు = ఎల్లప్పుడు, ఆత్మమయతఁ=తనకంటె నభిన్నముగా, సాక్షాత్కరింపుము = ప్రత్యక్షము కమ్ము. రామ

...రామ-రామ = ఆనందస్వరూపుఁడవైనట్టియు, రాఘవ = రఘువంశమునం దవతరించి నట్టియు, శ్రీరామ=లక్ష్మీనాయకుఁడవైనట్టియుం, రామ = రామశబ్దవాచ్యుఁడవైనట్టియు, రామ=ఓ తారకమంత్రాధివైవమా (బ్రహ్మమా)

తా. రఘువంశమునందు భక్తసంరక్షణార్థమై యవతరించిన శ్రీమన్నారాయణా! ఆనందరూపా! రామశబ్దవాచ్య మగు నో పరబ్రహ్మమా! పరాపరప్రకృతులకు రెంటికిని నీవే యధీశ్వరుండవు. అయినను జీవునకువలె మాయ నీకు బంధమును కలిగింపనేరదు. ఆది నీకే లోఁబడియుండును. జ్ఞానరూపుఁడ వగుటచే నీవే సర్వము నెఱుంగుదువు. నీయందే సర్వవిధము లగుసామర్థ్యములు నున్నవి. సర్వోపాధులయందు నున్నవాఁడ వగుటచే నీవే సర్వకార్యముల (అనఁగా: సర్వజీవులను జేయు కార్యముల) నాచరింతువు. సృష్టిస్థితిసంహారములఁ జేయువాఁడవు నీవే. సర్వప్రపంచమునకు నధిపతివై సర్వభూత ములయందు నేకరూపముతో వ్యాపించినవాఁడవై యున్నావు. మఱియుం నీవే సర్వ మునకు నాచార్యుఁడవు. సర్వవ్యాపకుఁడవు (లేక ఏవైపునకుఁ జూచిన నేకరూపముతో నుండువాఁడవు). సర్వసాక్షివి. సర్వభూతములయందును సమబుద్ధికలవాఁడవు. సంకల్ప వికల్పములు లేనివాఁడవు. సృష్ట్యాదులయందు నీకు నితరసాధనము లక్కఱలేదు. నీవెన్ని కార్యముల నాచరించినను అభిమానము లేనివాఁడ వగుటచే వాని వికారము లేవియుం ని న్నంటవు. సత్త్వాదిగుణములతో నీకు సంబంధము లేదు. ఇట్టి నిన్ను నేను సర్వకాల ములయందును సేవింతును. ఆత్మరూపముతో ప్రత్యక్షము కమ్ము.

సీ. విశ్వంబునం దేను వెలుఁగుచు నుండుదు
విశ్వంబు నాయందు వెలయు ననుచు
నరసి యట్లౌటయ వ్యతిరేకముగఁ జూచు
యుక్తియే భవదీయయోగమాయ
యీయోగదృష్టిచే నెప్పుడు నిను నీవ
కనుఁగొంచు సుతకాఖండసచ్చి
దానందమయుఁడవై యలరారునీయున్కిఁ
గంటి భవత్కటాక్షంబుచేత

తే. నైన నిఁక నొకవర మిపు డడుగవలసె
గరిమ నీస్థితి నాస్థితి గా భజించు
సలలితాభేదదృష్టి నొసంగు మయ్య
రామ! రాఘవ! శ్రీరామ! రామ! రామ! 23

టీ. ఏను=నేను, విశ్వంబునందున్ = ప్రపంచమున, వెలుఁగుచు నుండుదున్ = ప్రకాశించుచుండుదును, విశ్వంబు = ప్రపంచము, నాయందున్=నాలోపల, వెలయు

నను-చుక్ = ఉన్నది యని, అట్లౌటయ = ఆవిధముగా ఋరాఋరము లొకదానియం దొకటియుండుటను, ఆరసి=విచారించి, వ్యతిరేకముగక్ = విరుద్ధముగ అనఁగాఁ వాస్తవ స్థితిలోఁ బ్రపంచము తనయందుఁగాని తాను ప్రపంచమునందుఁగాని లేఁడని (బ్రహ్మ మద్వితీయఁడుకావున ప్రపంచ మనునదియే లేదు కదా), చూచుయుక్తియే = చూచు నట్టివివేకమే, భవ...మాయ-భవదీయ = నీసంబంధ మైన, యోగమాయ = యోగశక్తి, ఈయోగదృష్టిచేక్ = ఇప్పుడు వివరించిన జ్ఞానదృష్టిచేత, ఎప్పుడు = ఏసమయమున, నినుక్ = నిన్ను (అనఁగాఁ బ్రహ్మమును), నీవ = నీవే (స్వయముగా), కనుగొంచుక్ = చూచుకొనుచు (బ్రహ్మమునకంటె వే అగువస్తువులేదు. కావున నాయనను జూచుటకు మఱియొకడులేఁడు,) సంత...డవై-సంతత = సర్వపరిపూర్ణమైనట్టియు, అఖండ=పరిచ్ఛేద ములు (విభాగములు) లేనట్టియు, సత్ = సత్యము, చిత్ =జ్ఞానము, ఆనంద=ఆనందము, మయుఁడవై = స్వరూపముగాఁ గలవాఁడవును ఐ, అలరారు నీయంక్కుక్-అలరారు= ఉన్నట్టి, నీయంక్కుక్ = నీస్థితిని, భవత్కటాక్షంబుచేతక్ = నీయనుగ్రహముచేత, కంటిక్ = చూచితిని, ఐనక్ =అట్లైనను, ఇఁకక్ =ఇఁకమీఁద, ఒకవరము, ఇపు డడుగవల నెక్ =ఇప్పు డడుగవలసివచ్చినది, గరిమక్ =చక్కఁగా,నీస్థితిక్ =నీయునికిని, నాస్థితిగాక్ = నాయునికినిగా, భజిం...దృష్టిక్ - భజించు = సేవింపఁగల, సలలిత = మనోహరమగు, అభేద=ఐక్యరూపమైన, దృష్టిక్ =అనుభవదృష్టిని, ఒసంగుమయ్య=దయసేయుమా! రామ రాఘవ='రామరాఘవ శ్రీరామరామరామ' అను పాదమునకు మునుపటివలెనేయర్థము).

తా. రఘువంశమునందు భక్తసంరక్షణార్థమై యవతరించిన శ్రీమన్నారాయణా! ఆనందరూపా! రామశబ్దవాచ్యమగు నోపరబ్రహ్మమా! "ప్రపంచమువేఱు తాను వేఱు" అని తెలిసికొనువారు సహితము "ప్రపంచను నాయం దున్నది. నేను ప్రపంచమునం దున్నాను" అనియే తలంతురు. వాస్తవస్థితిలో "ప్రపంచమే లేదు" అనుట నెఱుంగ నేరరు కావున నోరామా! శ్రేష్ఠ మగుజ్ఞానము (అనఁగాఁ ప్రపంచము లే దనుజ్ఞానము) నీయోగమాయయొక్క స్వరూపము. ఇట్లామాయ జ్ఞానరూపిణి యగుటచేతనే, యజ్ఞాన రూపిణి యగునవిద్య జీవు నావరించినయట్లు ని న్నావరింపదు. ఈమాయయే నీదృష్టి. ఇట్టియోగదృష్టిచేత నీవు సర్వకాలములయందును స్వస్వరూపావలోకనముఁ జేయుచుం దువు. అద్వితీయుఁడ వగుటచే నిన్నుఁ జూచు నితరుఁ డుండుటకే వీలులేదుకదా! నీ దయచే నైన వివరించిన నీయథార్థస్వరూపమును తెలిసికొంటిని అయినను మఱియొక వరము నపేక్షించుచున్నాను. వాస్తవస్థితిలో నీకును నాకును భేదములేదు. కావున నీస్థితిని నాస్థితినిగా భావించుటయే నాకుఁ గర్తవ్యఁము. ఈకార్యమునందు మనస్సు స్థిరము కాకున్నది. కావున కరుణచే నాహృదయమున కట్టిస్థైర్యమును గలిగింపుము.

సీ. నారాయణియును వైష్ణవియును దేవియుఁ
త్రిగుణాత్మికయుఁ బ్రకృతియు ననంగ
నలరుభవచ్ఛక్తి యపరాప్రకృతి పరా
ప్రకృతి నా ద్వివిధయై పరఁగు నందుఁ
దతచతుర్వింశతిత త్త్వరూపిణి యైన
యపరయే దైవియు నాసురియును
ననఁ రెండుతెఱఁగుల నమరు నాదైవియౌ
విద్యయు మాయయా విమల గాన
తే. నాసురి యవిద్య యా రెంటి నంటి యీవ
యీశజీవాత్మసంజ్ఞల నెసఁగు టంత
గలిగి యవికారుఁడవు వేనిఁ గాంచుకతన
రామ! రాఘవ! శ్రీరామ! రామ! రామ! 29

టీ. నారాయణియును = నారాయణిమునియు, వైష్ణవియును=వైష్ణవియనియు, దేవియఁగ = దేవియనియు, త్రిగుణాత్మికయఁగ = త్రిగుణమయ త్రిగుణరూపిణియనియు, ప్రకృతియు ననంగ = ప్రకృతి యనియు ప్రసిద్ధయై, అలరుభవచ్ఛక్తి-అలరు=ఒప్పుచున్న, భవత్ = నీయొక్క, శక్తి=జగన్నిర్మాణశక్తి, అపరాప్రకృతిపరాప్రకృతినాఁ = అపరాప్రకృతియు పరాప్రకృతియు నని, ద్వివిధయై = రెండువిధములు గలదియై, పరఁగు = ఒప్పుచున్నది. అందు = ఆరెండుప్రకృతులలో, తత ...రూపిణి-తత=వ్యాపించిన, చతుర్వింశతితత్త్వ = ఇరువదినాలుగుతత్త్వములు, స్వరూపిణి = స్వరూపముగాఁ గలది, ఐనయపరయే = అయినట్టియపరాప్రకృతియే, దైవియఁగ = దైవియనియు, ఆసురియఁగ=ఆసురియనియు, అనఁ=చెప్పినట్లుగా, రెండుతెఱఁగులఁ = రెండువిధములుగా, అమరుఁ = ప్రకాశించుచుండును. ఆదైవియే=ఆదైవీప్రకృతియై,విమలగానఁ = నిర్మలయగుటచే, విద్యయఁ = జ్ఞానము, మాయయఁ=మాయ, ఔఁ=అగుచున్నది. ఆసురి=ఆసురియగు రెండవయపరాప్రకృతి, అవిద్య = అజ్ఞానము, ఆరెంటిఁ=ఆమాయావిద్యలరెంటిని, అంటి = రెంటినిసంబంధించి, ఈవ = నీవొక్కఁడవే, ఈశజీవాత్మసంజ్ఞలఁ-ఈశ = ఈశ్వరుఁడనియు, జీవాత్మ=జీవుఁడనియు, సంజ్ఞలఁ = పేర్లతో, ఎసఁగుదు = అభివృద్ధిచెందుచున్నావు. అంతగలిగి = ఈసర్వము గలిగియుండియుఁ, వీనిఁ=ఈమాయాదులను, కాంచుకతనఁ = చూచుటవలన, అవికారుఁడవు = వికారములులేనివాఁడవు, రామరాఘవ.

తా. రఘువంశమునందు భక్తసంరక్షణార్థమై యవతరించిన శ్రీమన్నారాయణా! ఆనందరూపా! రామశబ్దవాచ్య మగునోపరబ్రహ్మమా! నీమాయ నారాయణి యనియు

వైష్ణవి యనియు దేవియనియు త్రిగుణాత్మక యనియుఁ బ్రకృతి యనియుం వ్యవహరింపఁబడుచున్నది. అపరాప్రకృతి యసియుఁ బరాప్రకృతి యనియుం మాయ రెండు విధములు కలది. అందు నిరువనినాలుగుతత్త్వములు గలసి యపరాప్రకృతియైయున్నది. వైవి యనియుం మాసురి యనియుం నదియుం రెండువిధములు. అందు వైవి నిర్మలయైనది (అనఁగాఁ శుద్ధతత్త్వప్రధాన యైనది) యగుటచేత మాఁయ యని వ్యవహరింపఁబడును. ఆసురి యట్టిది కాకపోవుటచే నవిద్య యని చెప్పఁబడును. నీవు ఈరెంటియందును బ్రతిబింబించి ఈశ్వరజీవనామములచే వ్యవహరింపఁబడుచున్నావు. అయిసను వానికన్నిటికి సాక్షి వగుటచే నీకుఁ దద్వికారములతో సంబంధము లేదు.

సీ. అపరాప్రకృత్యవిద్యాక్షరక్షేత్రపదాదిశబ్దైకవాచ్యాత్మశక్తి
సన్నిధానజపరస్పరపరచ్ఛాయాప్రసక్తిచే మిథ్యాభియుక్తిచేత
నది పరాప్రకృతి విద్యాక్షరక్షేత్రజ్ఞ సత్పురుషాదిసంజ్ఞనొప్పు
నేన తద్దృష్టనై నిర్వికారాసంగసాక్షినై విలసిల్లుచందమెఱిఁగి
తే. రమణ ద్రష్టృత్వనిర్వికారత్వసాక్షి
తాదివిద్యోక్తధర్మజాతమును దొఁటి
పగిదిఁ గడఁద్రోచి నీస్వరూపము భజింతు
రామ! రాఘవ! శ్రీరామ! రామ! రామ! 10

టీ. అపరా...క్తిచేక-అపరాప్రకృతి=అపరాప్రకృతి, అవిద్యా=అవిద్య, క్షర=క్షరము, క్షేత్ర=క్షేత్రము, పద=స్థానము, ఆది=మొదలగు, శబ్ద = శబ్దములచేత, ఏక = ముఖ్యముగా, వాచ్య=చెప్పఁదగిన, ఆత్మశక్తి = బ్రహ్మశక్తి (మాయ), సన్నిధాన = పరబ్రహ్మయొక్క సాన్నిధ్యమువలన, జ = పుట్టిన, పరస్పర = ఒండొరులయొక్క, పర = శ్రేష్ఠమైన, ఛాయా=కాంతియొక్క (లేక నీడయొక్క), ప్రసక్తిచేక = సంబంధముచేతను, మిథ్యాభియుక్తిచేతక=అసత్యమగుకూడికచేతను, అది = ఆయపరాప్రకృతియే, పరాప్రకృతి=పరాప్రకృతి, విద్యా=జ్ఞానము, అక్షర=అక్షరపురుషఁడు, క్షేత్రజ్ఞ=క్షేత్రజ్ఞుఁడు, సత్=సద్రూపుఁడు పురుష=పురుషుఁడు, ఆదిక=మొదలైన, సంజ్ఞక = పేర్లతో, ఒప్పుక = ప్రకాశించుచున్నది. ఏన=నేనే, తత్=ఆప్రకృతికి, ద్రష్టనై=సాక్షినై, నిర్వికారాసంగసాక్షినై-నిర్వికార=ఆప్రకృతివికారములతో సంబంధము లేనట్టియుఁ, అసంగ=అహంకారాదులతో కలయిక లేనట్టియుఁ, సాక్షినై = చూచువాఁడనై (ప్రకృతిని విభాగించి యెఱుంగువాఁడనై), విలసిల్లుచందమున-విలసిల్లు=ప్రకాశించునట్టి, చందమున = ప్రకారమును, ఎఱిఁగి = తెలిసికొని (మొట్టమొదట "నేను ద్రష్టను, ప్రపంచము దృశ్యము" అను నభిప్రాయమును దృఢముచేసికొని), రమణ...తమును రమణ=యుక్తమయిన (లేక చక్కఁగా), ద్రష్టృత్వ=చూచువాఁడుగా నుండుట, నిర్వికారత్వ=వికార

ములతో సంబంధము లేకుండుట, సాక్షిత్వ = తనకంటె భిన్నమగుపదార్థమును దెలిసి కొనుట, ఆది = మొదలగునట్టియు, విద్యా = జ్ఞానమునందు (లేక బ్రహ్మవిద్యయందు), ఉక్త=చెప్పఁబడినట్టియు, ధర్మ = స్వధర్మములయొక్క, జాతమును = సమూహమును, తొంటిపగిదిక్ = పూర్వమువలెనే (అనఁగా: ప్రపంచసాక్షి యగుటచే, ప్రపంచవికారములు, బ్రహ్మమున కంటువని నిర్ణయించినట్లె), కడఁద్రోచి = నిషేధించి (అనఁగా: బ్రహ్మధర్మములకుఁగూడ సాక్షి యగుటచే ఈధర్మములు, వానిక్ =బ్రహ్మమును, అంటవు అని నిషేధింపవలయును), నీస్వరూపమున్ = నీయర్థస్వరూపమును, భజింతున్ = అభేదముగా సేవించెదను. రామరాఘవ.

తా. రఘువంశమునందు భక్తసంరక్షణార్థమై యవతరించిన శ్రీమన్నారాయణా! ఆనందరూపా! రామశబ్దవాచ్యమగు నోపరబ్రహ్మమా! వీమాయ అపరాప్రకృతి అవిద్య క్షరము క్షేత్రము పరము అను మొదలగుశబ్దములచే వ్యవహరింపఁబడునో అదియే నీసాన్నిధ్యము. స్వాభావికముగా నుండుటవలనను నీచాయ దానియందును దానిచాయ నీయందును సంబంధించియుండుటచేతను, ఆభాసమాత్రమగు కలయికచేతను, పరాప్రకృతి జ్ఞానము అక్షరపురుషుఁడు కూటస్థుఁడు సద్బ్రహ్మపురుషుఁడు మొదలగు పదములచే వ్యవహరింపఁబడుచుండును. కాని క్రొత్త దేమియు లేదు. యథార్థస్థితిలో నాకు (జీవునకు) సంబంధము లేదు. ఏలయనిన: నేను ఆప్రకృతికి సాక్షిని, దానిని చూచువాఁడను. కావున నిర్వికారుఁడను. మొట్టమొదట నిట్టియథార్థస్వరూపమును దెలిసికొని పిదప మఱింతసూక్ష్మముగ విచారించి చూచెదను. అప్పుడు "ద్రష్టృత్వము మొదలగుధర్మములకుఁగూడ నేను సాక్షినే. కావున నా కీధర్మములతోఁ గూడ సంబంధముండుటకు వీలులేదు" అని స్పష్టమగును. ఇట్టిపరిపూర్ణజ్ఞానము నవలంబించి యభేదభావనతో నేను నిన్ను సేవింతును.

సీ. పరమవైరాగ్యంబు భాసురాత్మజ్ఞాన మతులితైశ్వర్య మనంతవీర్య
మమితయశంబుసమగ్రలక్ష్మియుఁగల్గిసంపూర్ణ కారుణ్యశమదములులు
మహనీయతేజంబు మహితతపస్సత్యశౌచధైర్యక్షమార్జవగుణంబు
లొప్పారు నిజదివ్య యోగమాయామహాశక్తి సర్వప్రపంచంబు దీర్ప

తే. సచ్చిదానందలక్షణసగుణనిర్గు
ణాత్మక బ్రహ్మ మైనసీ వాత్మయయత
సంతత మతిస్ఫుటముగ పాకొత్కఁటింపు
రామ! రాఘవ! శ్రీరామ! రామ! రామ! 31

టీ. పరమవైరాగ్యంబు-పరమ = అత్యధికమైన, వైరాగ్యంబు = వైరాగ్యమును, భాసు...నము-భాసుర=ప్రకాశించుచున్న,ఆత్మజ్ఞానము=బ్రహ్మజ్ఞానము,అతులితైశ్వర్యము-అతులిత=సాటిలేని, ఐశ్వర్యము=ప్రభుత్వమును, అనంతవీర్యము=అపరిమితపరాక్రమంబును, అమితయశంబు=మితిమీఱినకీర్తియును, సమగ్రలక్ష్మీయుక్త=సంపూర్ణమైనకాంతియును, కల్గి, సంపూ...ములు-సంపూర్ణ = సంపూర్ణములైన, కారుణ్య = దయ, శమ=శాంతి, దమములు=దాంతి యనఁగా మనోనిగ్రహము, మహనీయతేజంబు-మహనీయ=స్తోత్రముచేయనర్హమైన, తేజంబు=కాంతియును, మహిత...బులు-మహిత=శ్రేష్ఠమైన, తపః=తపస్సు, సత్య=సత్యము, శౌచ=పారిశుద్ధ్యము, ధైర్య = ధైర్యము, క్షమా=ఓర్చు ఆర్జవ = నిష్కపట్యము, గుణంబులు = అనుగుణములును, ఒప్పారుచు = ప్రకాశించుచుండును, నిజ...శక్తి-నిజ=తనయొక్క-దివ్య=శ్రేష్ఠమైన, యోగ=జీవబ్రహ్మైక్యమును గలిగించి, మాయా=మాయయనెడు (ఈమాయయే, విద్య జ్ఞానము అనఁబడును.) మహాశక్తి=గొప్పసామర్థ్యము, సర్వప్రపంచంబుచే = సకలప్రపంచమును, తీర్పఁ=నిర్వహింపఁగ, సచ్చిదా...మైన-సత్=సత్యము, చిత్=జ్ఞానము, ఆనందలక్షణ=ఆనందము లక్షణములుగాఁ గలిగినట్టియు, సగుణ=గుణసహితంబును, నిర్గుణ = గుణరహితంబును, ఆత్మక=అగుస్వరూపము గల, బ్రహ్మమైన=పరబ్రహ్మరూపుఁడవైన, నీవు, సంతతము=ఎల్లపుడు, ఆత్మమయతచే = జీవరూపముతో, అలిస్ఫుటముగచే = మిగుల స్పష్టముగా, సాక్షాత్కరింపు=ప్రత్యక్షము గమ్ము, రామ రాఘవ.

తా. రఘువంశమందు భక్తసంరక్షణార్థమై యవతరించిన శ్రీమన్నారాయణా! ఆనందరూపా! రామశబ్దవాచ్య మగు నో పరబ్రహ్మమా! శ్రేష్ఠ మగువైరాగ్యము ఆత్మస్వరూపజ్ఞానము మహాఐశ్వర్యము అపరిమితశక్తి చక్కనికీర్తి తేజస్సు అనునవి కలవాఁడవై, శమము దమము ప్రతాపము తపస్సు సత్యము శౌచము దయ నిష్కపట్యము ధైర్యము ఓర్పు అను సకలసద్గుణములును దనరార స్వశక్తి సృష్టిస్థితిసంహారములు నిర్వహింప సత్యజ్ఞానానందస్వరూపుఁడవై సగుణ నిర్గుణాకారములతో నీవు ప్రకాశింతువు. ఓశ్రీరామా! ఇట్టి నీవు కూటస్థస్వరూపముతో నాకు ప్రత్యక్షము కమ్ము.

సీ. ఘనఘటాకాశ మాకాశాంశ మగుచు నా
కాశంబునకు వేఱు గాని పగిది
ఉరముతోఁ గూడి యచ్చెరుఁడ నై విలసిల్లు
నేను నీయంశంబు నిశ్చయంబ
యైన ననాద్యవిద్యాశక్తిగుణరాశి
నాయందు నారోపణముగఁ జేసి

జీవుఁడ నంచు సంస్కృతిఁ జెంది యుండితి
నిండాఁక నది యిపు డెజ్జోఁగికొంటిఁ
తే. గాన వివరింప భేద మింతైన గలుగ
దిట్టివిజ్ఞానసంపద నెల్లప్రొద్దు
చిత్తమునను బ్రకాశింపఁ జేయుమయ్య
రామ! రాఘవ! శ్రీరామ! రామ! రామ! 32

టీ. ఘనఘటాకాశము-ఘన=శ్రేష్ఠమైన, ఘట = ఘటావరణమునందున్న, ఆకాశము, ఆకాశాంశము-ఆకాశ=మహాకాశమునొక్క, అంశము=భాగము, అగుచున్=ఐ, ఆకాశంబునకున్ = మహాకాశమునకంటె, వేఱు, కానిపగిదిన్ = లేకుండునట్లు, క్షర మతోన్ = క్షరమనంబడు పరాప్రకృతితో, కూడి=కలసి, అక్షరుఁడనై = అక్షరుఁడను పేరుతో వ్యవహరింపఁబడుచు,వీఁడిల్లు నేను=ప్రకాశించు నేను(జీవుఁడు ఆంజనేయుఁడు), నీయంశంబు=రాముని యంశము (బ్రహ్మాయంశము), నిశ్చయంబ = సత్యము, పిదప్ = అయినప్పటికిని, అనాద్యవిద్యాశక్తిగుణరాశి-అనాది = ఉత్పత్తిలేని, అవిద్యా = అవిద్య యనెడు, శక్తి=మాయాశక్తికి సంబంధించిన, గుణ = సత్వాదిగుణములయొక్క, రాశి= సమూహమును, నాయందుక్ =(జీవునియందు), ఆరోపణముగఁ జేసి=ఆరోపించి, జీవుఁడ నంచుక్ ="నేను జీవుఁడను" అని, ఇంతకాలక్ =ఇంతకాలమువఱకు, సంసృతిక్ =సంసారమును, చెంది=పొంది, ఉండితిక్ =ఉంటిని, అని = మొదలియర్థార్థము, ఇపుఁడు, ఎఱిఁగికొంటిక్ = తెలిసికొంటిని, కానక్ = కాఁబట్టి, వివరింపక్ =విచారింపఁగా, భేదము="నీవు వేఱు, నేను వేఱు" అను భేదము, ఇంతైనఁ గలుగదు = కొంచెమైనను లేదు, ఇట్టివిజ్ఞాన సంపదక్ -ఇట్టి=పూర్వోక్తమైన, విజ్ఞాన=అనుభవజ్ఞానముయొక్క, సంపదక్ =సమృద్ధిని, ఎల్లప్రొద్దు=సర్వకాలములయందును, చిత్తమునక్ = మనస్సునందు, ప్రకాశింపఁజేయు మయ్య=ప్రకాశించునట్లు చేయుమయ్య, రామ రాఘవ శ్రీరామ రామ రామా.

తా. రఘువంశమునందు భక్తసంరక్షణార్థమై యవతరించిన శ్రీమన్నారాయణా! ఆనందరూపా! రామశబ్దవాచ్యమగు నో పరబ్రహ్మమా! ఘటమునందున్నయాకాశము మహాకాశమలోని భాగమగుటచేత నామహాకాశమునకంటె భిన్నము కా దనుట లోకానుభవసిద్ధమే కదా? ఇట్లే జ్ఞానరూపుఁడ నగు నేను క్షరముతోఁ గలసి యక్షరనామ ముచే వ్యవహరింపఁబడుచున్నానుగాని నీయంశము కాకపోలేదు. నీయంశముకాక పోయిన జ్ఞానరూపమే సంభవింపదుకదా! కావున నాకును నీకును భేదమే లేదనుట నిశ్చయము. అయినను అనాది యగుననవిద్యవలన క్షేత్రమగుదేహాదుల ధర్మముల నాయం దారోపించుకొని "నేను జీవుఁడను" అని తలంచుచు సంసారమును జెందుచుంటిని. ఇది

కేవల మజ్ఞానమువలన మాత్రమే వచ్చినది కావున నిప్పుడు జ్ఞానము కలుగుటతోడనే నివర్తించును. నాకును భేదము లే దనుట స్పష్ట మయ్యెను. ఓమహాత్మా! కరుణచే నీజ్ఞానమును నాహృదయమునందు నిశ్చలముగా నిలుపుము.

సీ. నీకంటె నన్యంబు నే నెన్నఁ డెఱుఁగ నే
ట్లనిన నాయనుభవ మవధరింపు
వివిధేంద్రియములకు విషయ మీవిశ్వ మీ
విశ్వరూపుఁడ వీవు వెదుక నేల
కావున నీవు సాక్షాత్కరించితివి యీ
విశ్వంబు నీ కగు వే ఱటంచుఁ
దలఁచు నజ్ఞానమంతయుఁ బోయె నీదయా
మయదృష్టి నానందమయుఁడ నైతి

తే. సంశయము లేదు గాని యీసర్వరూప
సమరసజ్ఞానభావన సంతతంబు
గలుగ వరము ప్రసాదింప వలయు దేవ
రామ! రాఘవ! శ్రీరామ! రామ! రామ!. 33

టీ. దేవా=ఓస్వప్రకాశస్వరూప, నీకంటెక్, అన్యంబుక్=ఇతరుని, ఏక్=నేను, ఎన్నఁడు=ఎప్పటికిని, ఎఱుఁగక్ = ఎఱుంగను. ఎట్లనినక్ = అది యెట్లనఁగా, నాయనుభవము, అవధరింపుము=వినుము. వివిధేంద్రియములకుక్ -వివిధ=అనేకవిధములైన, ఇంద్రియములకుక్, ఈవిశ్వము=ఈప్రపంచము, విషయము = గోచర మగునది, ఈవు = నీవు, ఆవిశ్వరూపుఁడవు=ఆప్రపంచస్వరూపుఁడవు, వెదుక నేల=ఏల వెదకవలయును? కావునక్ = కాఁబట్టి, ఈవు=నీవు, సాక్షాత్కరించితివి=నాకు నెప్పటికిని ప్రత్యక్షమయ్యేయున్నావు. ఈవిశ్వంబు = ఈప్రపంచము, నీకుక్ =నీకంటె, వేఱుఅగుక్ =భిన్నమైనది, అటంచుక్ తలఁచు = అనెడు, అజ్ఞానమంతయుఁక్ = భ్రాంతియంతయును, నీదయామయదృష్టిక్ = నీయొక్క కరుణాకటాక్షముచే, పోయెక్ =నశించెను. ఆనందమయుండనైతిక్ = ఆనంద రూపుఁడ నైనాను, సంశయంబులేదుగాని = సందేహము లేదుకాని, ఈసర్వ...భావన - ఈసర్వరూప = ఈసమస్తరూపములను, సమరస=ఏకముగా, జ్ఞాన = తెలిసికొనుటయును, భావన=అట్లు ధ్యానించుటయును, సతతంబు = ఎల్లప్పుడు, కలుగక్ = కలుగునట్లుగా, వరము, ప్రసాదింపవలయుఁక్ = ఇయ్యవలయును.

తా. రఘువంశమునందు భక్తసంరక్షణార్థమై యవతరించిన శ్రీమన్నారాయణా! ఆనందరూపా! రామశబ్దవాచ్యమగు నో పరబ్రహ్మమా! జ్ఞానము కలిగినప్పుడుకాని తే

నప్పుడుకాని నీకంటె నితర మగుపదార్థ మెద్దియు నాకు గోచరముకానే లేదు. ఎట్లనిన: ననుభవపూర్వముగా వివరించెదను వినుము. సర్వేంద్రియములును జ్ఞానికి నజ్ఞానికినిగూడ నేకరూపములు. అవి వానికి విషయములగు శబ్దాదులనుగూర్చి పరువు లిడుచుండును. శబ్దాదులే ప్రపంచము. అది నీకంటె వేఱుకాదుకదా! కావున నాకునెప్పటికిని (అనగా: సంసారదశయందును సంసారాభావదశయందును గూడ) నీవే కానవచ్చుచున్నావు. ఇప్పుడు జ్ఞానము కలుగుటచే "నీవు ప్రపంచమునకంటె వేఱుకావు" అని తెలిసికొంటిని. పూర్వమున్న యజ్ఞానమంతయు నశించినది. ఇందు సందేహ మేమియు లేదు. అయినను ఈసర్వసమరసజ్ఞానము శాశ్వతముగా నిచ్చునట్లు వరము ననుగ్రహింపుము. స్వయం ప్రకాశస్వరూపా! ఇదియే నాప్రార్థన.

సీ. తతచతుర్వింశతితత్త్వనాయకుండవు
పంచవింశకుండవు ప్రకృతి కంటె
బరుండవు గురుండవు పరమేశ్వరుండవు
పురుషోత్తముండవు నెప్పుడుం బ్రధాన
పురుషేశ్వరుండవు పూర్ణుండ వనుచు ని
న్నెఱిఁగితిఁ గాని యీయెఱుక దృఢము
గా నిట్టి యజ్ఞానకార్యదేహాదికా
ర్థధ్యానసంతతాభ్యాసవశత
తే. నట్లు గావునఁ గేవలాత్మాత్మయోగ
దృష్టి మనమున నేప్రొద్దుఁ దేజరిల్ల
భూరికృపచే ననుగ్రహింపుము పొసంగ
రామ! రాఘవ! శ్రీరామ! రామ! రామ! 34

టీ. తత...డవు-తత=విస్తారమైన, చతుర్వింశతితత్త్వ = ఇరువదినాలుగుతత్త్వము లకు, నాయకుఁడవు=ప్రభువైనవాఁడవు, పంచవింశకుఁడవు = ఇరువదియైదవతత్త్వమైన వాఁడవు, ప్రకృతికంటెక్ = మాయకంటె, పరుఁడవు = శ్రేష్ఠుఁడవు, గురుఁడవు = సద్గురు స్వరూపుఁడవు, పరమేశ్వరుండవు-పరమ = శ్రేష్ఠమైన, ఈశ్వరుండవు = నియామకుఁడవు, పురుషోత్తముఁడవు-పురుష=క్షరాక్షరపురుషులకంటె, ఉత్తముఁడవు=శ్రేష్ఠుఁడవు, ఎప్పుడు= వీకాలమునందును, ప్రధానపురుషేశ్వరుండవు-ప్రధాన=మాయకును, పురుష=జీవునకును, ఈశ్వరుండవు=అధిపతివి, పూర్ణుండవు=సర్వవ్యాపకుఁడవు, అనుచుక్ =అని, నిన్నెఱిఁగితిఁ గాని=నిన్ను తెలిసికొంటినిగాని, ఈఎఱుక = ఈజ్ఞానము, అజ్ఞా...శతక్ -అజ్ఞాన=అజ్ఞాన మునకు, కార్య=కార్యమునైన (అనఁగా: అజ్ఞానమువలనఁబుట్టిన), దేహాదిక = దేహాము మొదలగువానియందు, ఆత్మ=తానను, ధ్యాన=ధ్యానముయొక్క, సంతత=సార్వకాలిక

మయిన, అభ్యాసవశతక్=వాడుకవలన, దృఢముగా = నిశ్చలముగా, నిల్వదు = స్థిరము కాదు, అట్లు గావునక్ = కాఁబట్టి, కేవలా...దృష్టి - కేవలాత్మ = పరబ్రహ్మమునకును, ఆత్మ=కూటస్థుఁడైనతనకును, యోగదృష్టి=ఐక్యముగల దనుజ్ఞానము, మనమునక్=మనస్సు నందు, ఏ ప్రొద్దును = సర్వకాలములయందును, తేజరిల్లక్=ప్రకాశించునట్లుగా, భూరి కృపచేక్=పరమదయచేత, పొసంగక్ = చక్కఁగా, అనుగ్రహింపుము=కటాక్షింపుము, శ్రీ.....

తా. రఘువంశమునందు భక్తసంరక్షణార్థమై యవతరించిన శ్రీమన్నారాయణా! ఆనందరూపా! రామశబ్దవాచ్యమగు నో పరబ్రహ్మమా! నీవు యిరువదినాలుగుతత్త్వము లకు నధీశ్వరుఁడవు. ఇరువదియైదవవాఁడవు. ప్రకృతికంటె నన్యుఁడవు. సర్వాధికుఁడవు. (లేక త్రిలోకాచార్యుండవు.) పరమేశ్వరుఁడవు. క్షరాక్షరపురుషులకంటె విలక్షణుఁడవు. సర్వకాలములందును ప్రకృతిపురుషులకు నియామకుఁడవు. సర్వవ్యాపకుఁడవు. ఇట్టి నీయథార్థస్వరూపమును మాయనుగ్రహముపలనఁ దెలిసికొంటిని. అట్లైనను ఈజ్ఞానము శాశ్వతముగ నిలుచుట కష్టము. అనాది నుండియు విడువక వచ్చుచున్న దేహాత్మభ్రాంతి దీనికి భంగమును గలిగించును. కావున నోమవాత్మా! యట్టిభంగము కలుగక ఈజీవ బ్రహ్మైక్యజ్ఞానము హృదయమున స్థిరమగు ట్లనుగ్రహింపుము.

సీ. అజుఁడ వవ్యయుఁడ వీ వాదినారాయణా
స్వామివి సాక్షీవి సర్వమయుఁడ
వై యొప్పునిన్ను మాయామానుషశరీర
ధరుఁడుఁ గించిజ్ఞుండు నరుఁ డటంచు
నజ్ఞానవశత మోహాంబుచేఁ దలఁచితి
నిందాక నది తమిందాంచుకొఱకు
సర్వజ్ఞ! సర్వేశ! సర్వభూతావాస!
సర్వభూతాత్మక! సర్వమూర్తి!

తే. సర్వకర్మఫలాధ్యక్ష! సర్వరూప!
యని నుతించుచు మ్రొక్కెద ననవరతము
నెలయు నామది నీయందు నిల్పఁ జేయు
రామ! రాఘవ! శ్రీరామ! రామ! రామ! 35

టీ. ఈవు=నీవు, అజుఁడవు=ఉత్పత్తి లేనివాఁడవు, అవ్యయుండవు=నాశరహితుఁడవు, ఆదినా...మివి-ఆది=సర్వకారణమైన, నారాయణస్వామివి=నారాయణస్వరూపుఁడవు, సాక్షీవి = సర్వము నెఱుంగువాఁడవు, సర్వమయుఁడవై = సర్వస్వరూపుఁడవును ఐ,

ఒప్పునిన్నున్ = ప్రకాశించుచున్న నిన్ను, మాయా...డున్ -మాయా="మాయామయ మైన, మానుషశరీర=మనుష్యశరీరమును, ధరుఁడున్ =ధరించినవాఁడును, కించిజ్ఞుండును= స్వల్పజ్ఞానము కలవాఁడును, నరుఁడు = మనుష్యుఁడును" అటంచున్ = అని, అజ్ఞాన వశత్ = అజ్ఞానమువలన, మోహంబుచేన్ = భ్రాంతిచేత, ఇందాఁకన్ =ఇప్పటివఱకు, తలఁచితిన్ = తలంచుచుంటిని, అది=ఆతలంపు, క్షమియించుకొఱకున్ = క్షమించుటకై, సర్వజ్ఞ="సర్వము నెఱింగినవాఁడ, సర్వేశ = సర్వమునకు ప్రభువా! సర్వభూతావాస= సర్వభూతములయందును నివసించువాఁడ (లేక సర్వభూతములకును నివాసస్థాన మైన వాఁడా), సర్వభూతాత్మక = సర్వభూతస్వరూప, సర్వమూర్తి=సర్వమునకును స్వరూప భూతుఁడ, సర్వకర్మఫలాధ్యక్ష-సర్వ=సమస్తమైన, కర్మ=కర్మలయొక్క, ఫల=ఫలములకు, అధ్యక్ష = అధికారియైన (అనఁగాఁ కర్మఫలముల నిచ్చునట్టి), స్వరూప=స్వరూపము గల వాఁడ" అని, అనవరతము = ఎల్లప్పుడు, నుతించుచున్ = స్తోత్రముచేయుచు, మ్రొక్కెదన్ = నమస్కరించెదను. నెఱియన్ = అధికమగునట్లుగా, నామది = నామనస్సు, నీయందున్ = నీస్వరూపమునందు, నిల్వఁజేయుము = స్థిరమగునట్లు చేయుము.

తా. రఘువంశమునందు భక్తసంరక్షణార్థమై యవతరించిన శ్రీమన్నారాయణా! ఆనందరూపా! రామశబ్దవాచ్యమగు నో పరబ్రహ్మమా! నీవు ఉత్పత్తి వినాశములు లేనివాఁడవు. ఆదినారాయణుఁడవు. సర్వసాక్షివి. స్వరూపుఁడవు. ఇట్టి నీస్వరూపమును దెలిసికొనలేక మాయామానుషశరీరధారియనియు కించిద్జ్ఞుఁడనియు మనుష్యమాత్రుఁ డనియు నింతవఱకుఁ దలంచుచుంటిని. అపరాధముచేసితిని. అజ్ఞానమువలన నిట్టి కార్యము జరిగినది. కరుణచే దానిని క్షమింపవలయును. అట్లు క్షమించుటకై యాత్మద్యా థార్థస్వరూపవిజ్ఞానపురస్కారముగా సర్వజ్ఞుఁడా! సర్వమునకు అధీశ్వరుఁడా! సర్వభూతములయందును నివసించువాఁడా! సర్వభూతరూపా! ప్రపంచాకారా! యనియు, సర్వకర్మఫలముల నొసంగువాఁడా! విరాట్స్వరూప యనియు సర్వకాలముల యందు స్తోత్రము జేసెదను. నీకు సర్వకాలములయందును నమస్కారముల నాచరించె దను. నాయందు దయయుంచి నాహృదయమున నీపాదములయందలి భక్తిని నీస్వరూప ధ్యానమునందలి యేకాగ్రతను స్థిరముఁ జేయుము.

సీ. తతచతుర్వింశతితత్త్వాత్మకం బగు
క్షరము నేఁ గాను నిక్కముగ నరయఁ
దత్కృతంబులు మత్కృతంబులు గావు కా
వున సర్వధర్మములును ద్యజించి
యక్షరపురుషుఁడనై క్షరాక్షరత త్త్వ
ముల మీఱి పురుషో త్తముండు నాత్మఁ

డన నొప్పు నొకని నిన్నాశ్రయించెద శర
ణముగ నే నొగి ననన్యత్వ మలర
తే. నట్లగుట నింక నేసంశయములు నన్ను
బొరయకుండఁగఁజేసి యీపూర్ణబోధ
మతిదృఢంబుగ వరమిమ్ము సతత మాత్మ
రామ! రాఘవ! శ్రీరామ! రామ! రామ! 36

టీ. తత...కంబు-తత=వ్యాపించిన, చతుర్వింశతితత్త్వ = ఇరువదినాలుగుతత్త్వ ములే, ఆత్మకంబు = స్వరూపముగాఁగలది, అగుక్షరము=అయినక్షేత్రము, నిక్కముగన్ = నిశ్చయముగ, నేఁగాను = నేను కాను. అరయన్=విచారింపఁగా, తత్కృతంబులు=అక్షరముచే (అనఁగా: దేవాదులచేఁ) జేయంబడినవి, మత్కృతంబులు గావు=నేను చేసినవి కావు, కానన్=కాఁబట్టి, సర్వధర్మములను = సమస్తకర్మలను, త్యజించి=విడిచి పెట్టి, అక్షరపురుషుండవనై = కూటస్థస్వరూపుఁడవనై, క్షరాక్షరతత్త్వములన్ = పిదప క్షరాక్షరస్వరూపములను, మీఱి = అతిక్రమించి, పురుషోత్తముండును = క్షరాక్షర పురుషులకంటె శ్రేష్ఠుండును, ఆత్ముఁడు = పరమాత్మ, అనన్ = అనఁగా, ఒప్పునొకని నిన్నున్ = ప్రకాశించుచున్న ఏకస్వరూపుఁడవైననిన్ను, నేన్ = నేను, ఒగిన్=అధిక ముగా, శరణముగన్ = రక్షకునిఁగా, ఆశ్రయించెదన్, అట్లగుటన్ = కాఁబట్టి, అన న్యత్వము=అభేదము, అలరన్=ఒప్పుచుండఁగా (లేక ఒప్పుటవలన), ఇంకన్=ఇఁక పై, వీసంశయములు=వీసందేహములును, నన్ను బొరయకుండంగఁజేసి = నాకుఁ గలుగకుండు నట్లు చేసి, సంతతమున్=ఎల్లప్పుడు, ఆత్మన్=మనసునందు, ఈపూర్ణబోధము=ఈసర్వ పరిపూర్ణవిజ్ఞానము, అతిదృఢంబుగన్=మిగుల నిశ్చలముగా, వర మిమ్ము.

తా. రఘువంశమునందు భక్తసంరక్షణార్థమైయవతరించిన శ్రీమన్నారాయణా! ఆనందరూపా! రామశబ్దవాచ్య మగు నాపరబ్రహ్మమా! చక్కఁగా విచారించినచో క్షర మని చెప్పఁబడు దేవాదిచతుర్వింశతితత్త్వంబులకు నాస్వరూపము (జీవస్వరూపము) కాదు. ఈకారణమువలన ఆదేవాదులు చేయంబడువిధకార్యములను నాచేఁ (జీవునిచే) చేయఁబడునవి కానేరవు. కాఁబట్టి మొట్టమొదట సర్వధర్మములను పరిత్యజించి "నేను సర్వమునకును సాక్షిని" అని గ్రహించి "యక్షరుఁడని చెప్పఁబడు కూటస్థుఁడే నేను" అని నిశ్చయించుకొనవలయును. పిదప యథార్థస్థితి ననుసరించిచూచిన క్షరాక్షరతత్త్వ ములు మాయాకల్పితములే కావున "క్షర మొక్కటి కలదు" అనియం, దానికి నేను సాక్షిని అనియు వైఁజేసిననిశ్చయమును కూడ విడువవలయును. సర్వాధికుఁడును సర్వ జ్ఞుయఁడును పురుషోత్తముఁడును నగు నిన్నభేదముగా (అనఁగా: 'బ్రహ్మమే నేను;

నాకంటె వేఱుపదార్థము లేదు. నాకు ఋరత్వము కాని యఋరత్వము కాని లేదు" అను నిశ్చయముతో) నాశ్రయింపవలసినను. ఓమహాత్మా! మీయనుగ్రహమువలన నాకు నిట్టి పరిపూర్ణవిజ్ఞానము కలిగినది. నిన్నే శరణముగా నాశ్రయించి యున్నాను. కాబట్టి నాకు సంశయము లేవియుఁ గలుగకుండ నాత్మజ్ఞానము మనస్సునుండి తొలంగకుండ వరము నొసంగుము.

అవ. ఇట్లు పరమేశ్వరుఁ డాంజనేయుఁ డొనర్చిన స్తోత్రమును విస్తరించి శ్రీరాముఁ డొనర్చిన యుపదేశమును వివరించువాఁడై ప్రస్తుతము నుపసంహరించుచున్నాఁడుఁ:—

వ. అని యిట్లఖండపాండిత్యంబుచేతఁ బెక్కుభంగుల వినుతించుహనుమంతుని సాదరంబుగాఁ గరుణాకటాక్షవీక్షణంబుచేతఁ గనుంగొని భూరిప్రేమధామముండుఁ బరంధామముండు నైనయాత్మారాముండిట్లనియె. 87

టీ. అని, ఇట్లు = ఈవిధముగా, అఖం...చేతక్ -అఖండ=అడ్డము లేని, పాండిత్యంబుచేతక్ =జ్ఞానముచేత, పెక్కుభంగులక్ = అనేకవిధములుగా, వినుతించుహనుమంతునిక్ = స్తోత్రముచేయునట్టి ఆంజనేయుని, సాదరంబుగాక్ = ప్రీతిపూర్వకముగా, కరుణాకటాక్షవీక్షణంబుచేతక్ = దయాయుక్తమగు కడగంటిచూపుతో, కనుంగొని = చూచి, భూరి...ముండు-భూరి = అధికమైన, ప్రేమ=ప్రేమకు, ధామముండును = ఆధారభూతుఁడైనవాఁడును, పరంధామముండును నైన = మోక్షమే స్థానముగాఁ గలవాఁడును ఐన, ఆత్మారాముఁడు = అంతర్యామియైన శ్రీరాముఁడు, ఇట్లనియెక్ = ఈవిధముగా చెప్పెను.

తా. ఓపార్వతీ! పయిన వివరించినవిధముగా సంపూర్ణవిజ్ఞానముతో ననేకవిధములుగాఁ దన్ను వినుతించుచున్న యాంజనేయుని గనుంగొని యాపరంధామముఁ డగునాత్మారాముఁడు కరుణ వెలయ నీక్రిందివిధంబుగా నుపదేశింప నారంభించెను.

శ్రీరాముఁ డాంజనేయుని కమనస్కయోగంబుఁ దెలుపుట

అవ. ఇట్లు స్తోత్రము నుపసంహారము చేసి రామోపదిష్ట మగునమనస్కయోగమును వర్ణించువాఁడై మొట్టమొదట ప్రతిజ్ఞావిధమును దెలుపుచున్నాఁడుఁ:—

తే. సంతసము మీఱఁ జిత్తవిశ్రాంతికొఱకు
సతత మాత్మసమాధిఁ గోరితివి గానఁ
గడఁగి యమనస్కరాజయోగంబు నీకుఁ
దెలియఁజెప్పెద వినుము సందేహ ముడిగి. 88

టీ సంతసమువిూఱక = సంతోషమధికమగుచుండఁగా, చిత్తవిశ్రాంతిఁబొఱకఁ = చిత్తము శాంతినొందుటకై, సతతము=ఎల్లప్పుడును, ఆత్మసమాధిక = నిర్వికల్పసమాధిని, కోరితివిగానఁ = కోరి యున్నావు గావున (మనస్సు బ్రహ్మమునందు నిశ్చలముగా నిలుచునట్లు చేయవలయునని యాంజనేయుఁడు ప్రార్థించెను. ఆట్టినిశ్చలత్వము నిర్వికల్పసమాధియందుఁ గాని కుదురదు. కావున నాంజనేయుఁడు సమాధినే కోరిన ట్లని తెలిసికొనునది.) కడఁగి=ప్రయత్నపూర్వకముగా, నీకు, అమనస్కరాజయోగంబు =అమనస్కమను పేరు గలరాజయోగము, తెలియఁగ = చక్కఁగాఁ దెలియునట్లు, చెప్పెదఁ, సందేహ ముడిగి=సంశయము మాని, వినుము.

తా. ఓహనుమంతుఁడా! నీవు చిత్తవిశ్రాంతికై సమాధిని గోరితివికదా! కావున దానిని వివరించెదను. ఆసమాధికి అమనస్కయోగమని పేరు. దానిని సంశయము విడిచి సావధానచిత్తుండవై యాకర్ణింపుము.

అవ. ఇట్లు శ్రీరాముఁడు ప్రతిజ్ఞఁ జేసి ఆయోగమునం దభిరుచి గలిగించుటకై వాదము నుపక్రమించుచున్నాఁడు:—

చ. అలయక సప్తవారిధుల నావలి కీవలి కొక్కరీతిగాఁ
గలయఁగ నీఁదవచ్చును నగంబుల నచ్చనగుండ్లుగాఁ గరం
బులఁ గొని యాడవచ్చు నభమున్ గబళింపఁగవచ్చుఁ గాని యి
య్యిల నమనస్కయోగము గ్రహింపఁగరాదు దలంప నేరికిన్. 49

టీ. అలయక=అలుపులేక, సప్తవారిధులన్ = ఏడుసముద్రములను, ఆవలికిన్ = ఆవలితీరమునకును, ఈవలికిన్ = ఈవలితీరమునకును, ఒక్కరీతిగాన్ = ఒక్కటేవిధముగా, కలయఁగన్ =కలయునట్లు, ఈఁదవచ్చున్ =ఈఁదుటకైనను సాధ్యమగును, నగంబులన్ = సప్తకులపర్వతములను, అచ్చనగుండ్లుగాన్ = అచ్చనకాయలుగా, కరంబులన్ =హస్తములతో, కొని=గ్రహించి, ఆడవచ్చున్ = ఆడుటకైనను సాధ్యమగును, నభమున్ = ఆకసమును, కబళింపఁగవచ్చున్ =మ్రింగుటకును సాధ్యమగును, కాని=ఆయినను, ఇయ్యిలన్ = ఈభూమియందు, తలంపన్ =విచారింపఁగా, ఏరికిన్ = ఎవ్వరికైనను, అమనస్కయోగమున్ =అమనస్కరాజయోగమును, గ్రహింపఁగరాదు=గ్రహించుటకు శక్యముకాదు.

తా. ఓయాంజనేయ! యీయమనస్కయోగమును గ్రహించుట మిగులఁ గష్టసాధ్యము. కొంచెమైన నాయాసము నొందక సప్తసముద్రముల నీవలిదరిచుండి యీవలిదరివఱకు నీఁదిన నీఁదవచ్చును. కులపర్వతముల నచ్చనగాయలుగాఁ జేసి యాడవచ్చును. ఆకాశమునైనను మ్రింగవచ్చును. కాని యీయోగమును మాత్రము పరిశుద్ధచిత్తులు కానివారలు గ్రహింపనే లేరు.

భూతిలకవృత్తము:—

కావున నయ్యమనస్కయోగము గాఢదుర్లభ మారయక
కేవలతత్త్వవిచారము బరికింపనేరనివారికిక
భావమునందు ననాత్మ నాత్ముని బాగుగా విభజించుమే
ధావికి నిత్యసుఖంబుగా విశదంబుగా సులభం బగున్. 40

టీ. కావునక = కాబట్టి, అయ్యమనస్కయోగము = ఆయమనస్కరాజయోగము, ఆరయక = విచారింపఁగా, కేవలతత్త్వవిచారముక - కేవల=ఏకమైన, తత్త్వవిచారముక = పరమాత్మతత్త్వముయొక్క తత్త్వస్వరూపమును, పరికింపనేరనివారికిక = విచారింపనేరనివానికి, గాఢదుర్లభము=సంపూర్ణముగా పొందరానిది, భావమునందుక = మనస్సునందు, అనాత్మక = అనాత్మయగు (శరీరాదులను), ఆత్మునిక = ఆత్మయగుజీవుని, బాగుగాక = లెస్సఁగా, విభ ..వికిక -విభజించు= తెలిసికొనునట్టి, మేధావికిక = బుద్ధిమంతునకు, నిత్య...బుగాక -నిత్య=శాశ్వతమైన, సుఖంబుగాక = ఆనందకరము అయినదిగా, విశదంబుగాక = స్పష్టముగా, సులభంబగుక = సుఖముగా పొందఁదగినది యగును.

తా. ఈకారణమువలన తత్త్వవిమర్శన చేయలేనియజ్ఞానులకు నాయమనస్కయోగము మిగుల దుర్లభము. ఆత్మానాత్మల విభాగింపఁ గలమహాత్ములకు నన్ననో మిగుల సానందకరమై స్పష్టమై సులభమై యొప్పును.

తోదకవృత్తము:—

చెలువుగఁ బువ్వులు చీఱుటకంటెక
బొలుపుగఁ గన్నవ మూఁయుటకంటెక
నలు వగునీయమనస్కపదంబే
సులభము సౌఖ్యము సూక్ష్మము వత్సా! 41

టీ. వత్సా=పుత్రఁడా! చెలువుగక =మనోహరముగ, పువ్వులుచీఱుటకంటెక = పూలను చీల్చుటకంటెను, బొలుపుగక =చక్కఁగా, కన్నవక = కన్నులను, మూయుటకంటెక, నలువగు=సులభమైన (లేక మనోహరమైన), ఈయమనస్కపదంబే=ఈయమనస్కయోగమ్మే, సులభము=సుఖముగా నాచరింపఁదగినది. సౌఖ్యము = ఆయాసకరము కానిది, సూక్ష్మము= తెలియఁటకు మిగుల సూక్ష్మమైనది.

తా. ఓపుత్రా! ఆత్మానాత్మవివేకము గలబుద్ధిమంతునకు పూలను చీల్చుటకంటెను కన్నులను మూయఁటకంటెను యీయమనస్కరాజయోగమును గ్రహించుటయే మిగుల సులభము; ఆనందకరము; సూక్ష్మము.

తోటకవృత్తము:—

అమృతంబు సుఖంబుగ నానినయ
ట్లమనస్కముఁ బూని యహార్నిశముఁ
సమతం దనుఁ గన్గొనుసజ్జను న
య్యమృతాంగన చేకొను నందముగాన్. 42

టీ. అమృతంబు = అమృతమును, సుఖంబుగన్ = సౌఖ్యముగ, ఆనినయట్లు = పానముచేసినవిధమున, అమనస్కముఁన్ = అమనస్కరాజయోగమును, పూని=ప్రయత్న పూర్వకముగా, అహార్నిశమున్ = తెయింబగలు, సమతన్ =ఒకటేవిధముగా, తనున్ =తన యథార్థస్వరూపమును, కన్గొనుసజ్జనున్ = చూచునట్టిమహాత్ముని, అమృతాంగన = ఆమోక్షకాంత, అందముగాన్ =మనోహరముగా, చేకొనున్ =కయ్యొనును.

తా. ఇట్టి యమనస్కయోగమును గ్రహించి అమృతపానముఁ జేసినట్లు సర్వ కాలములందు నాత్మావలోకమువలనఁ బరమానందము ననుభవించు పుణ్యాత్ముని మోక్ష లక్ష్మి చేకొనును.

సీ. పాలు చాలఁగఁ గ్రోలఁ జాలునే తగ నాల
పొదుఁగులఁ బిణుఁదులు పొదలుచున్న
లోపలిరస మాన నోపునే యిలఁ గోతి
నారికేళఫలంబుఁ జేరి కన్న
సొంపార రతులచే సుఖమొంపనేర్చునే
షండుండు మఱి రంభసరస నున్నఁ
దనమోమునొగసు: గన్గొనునె పుట్టంధుండు
మించుటద్దంబు చే నుంచుకొన్నఁ
తే. గలుగునే నిత్యనిర్మలాఖండసుఖము
నలఘుతారకసాంఖ్యయోగాశ్రితులకుఁ
దత్తదుచితోరుధర్మలబ్ధతలపగిది
విలసదమనస్కయోగాప్తివలనఁ గాక. 43

టీ. ఆలపొదుఁగులన్ -ఆల=ఆవులయొక్క, పొదుఁగులన్ = పొదుఁగులయందు, పిణుఁదులు=పిణుఁదు లను పేరుగల పురుగులు, పొదలుచున్నన్ =ఉన్నప్పటికిని, తగన్ = ఒప్పునట్లుగా, పాలు=పాలు, చాలఁగన్ =అధికముగా, క్రోలఁజాలునే = పానము చేయ సమర్థము లగునా? ఇలన్ = భూమియందు, గోతి, నారికేళఫలంబున్ = టెంకాయను, చేరి=పొంది, కన్నన్ =చూచినప్పటికిని (అనఁగా సంపాదించినప్పటికిని), లోపలిరసము = ఆటెంకాయయందున్న మాధుర్యమును, ఆన నోపునే = అనుభవింప సమర్థమగునా? మఱి=

మఱియును, షండుండు=నపుంసకుఁడు, రంభసరస నున్నక్ =రంభయొక్క-పార్శ్వమునందు నున్నను, సొంపారక్ =మనోహరముగా, రతులచేక్ = రతిక్రీడచే, సుఖియింపనేర్పునే = సుఖమునొందఁగలుగునా? పుట్టింధుండు = పుట్టుగ్రుడ్డి, మించుటద్దంబు = పెద్దయద్దము, చేకుంచుకొన్నక్ = చేతియందు నుంచుకొన్నను, తనమోమునొగసుక్ = తనముఖము యొక్క యందమును, కన్గొనునె = చూడఁగలఁడా? తత్తత్...గిదిక్-తత్తత్ = ఆయా యోగములకు, ఉచిత=తగిన, ఊరు = అధికములైన, ధర్మ = ధర్మములయొక్క, లబ్ధతల పగిదిక్ =పొందుటవలనవలె (అనఁగా: దేనికిఁ దగినధర్మమును సంపాదించినఁగాని యవి దొరకనట్లు)అలఘు...లకుక్-అలఘు=అధికములైన, తారక=తారకము, సాంఖ్యయోగ= సాంఖ్యము అనునట్టి యోగములను, ఆశ్రితులక్ = ఆశ్రయించినవారికి, నిత్య...ఖము-నిత్య=శాశ్వతమైనట్టియు, నిర్మల = పరిశుద్ధమైనట్టి, అఖండ = అపరిచ్ఛిన్నమైనట్టియు, సుఖము=బ్రహ్మానందము, విల...గాక-విలసత్ = ప్రకాశించుచున్న, అమనస్కయోగ = అమనస్కయోగముయొక్క, ఆప్తివలనఁ గాక = పొందుటవలనఁ గాక, కలుగునే = దొరకునా?

తా. ఆవులపొదుఁగులయందే యున్నను పిణుఁదులు లోపలిపాలను త్రాగలేనట్లు, టెంకాయను పట్టుకొనియే యున్నను మర్కటమందలి రసమును పానము సేయనేరని భంగి, రంభ తనపార్శ్వమునం దున్నను లేక తాను రంభపార్శ్వమున నున్నను నపుంసకుఁడు రతిసుఖము ననుభవింపలేనికైవడి, నిలువుటద్దమును జేతనుంచుకొనినను పుట్టింధుఁడు తనముఖమును దాఁ జూడలేనిమాడ్కి, సాంఖ్యతారకయోగముల నవలంబించినవారు మోక్షరూప మగుపరమానందమును జెందంజాలరు. అమనస్కయోగము నాశ్రయించిన వారికి మాత్రమే యాయానందము దొరకును. ఏసాధనమువలన నేఫలము కలుగవల యునో యాసాధనమువలననే యాఫలము కలుగును గాని మఱియొకదానిచేఁ గాని ముఖ్య మగు సాధనము లేక తక్కిన వన్నియుం నున్నప్పుడు కాని కలుగనేరదు కదా!

అవ. అట్లు ఫలనిదర్శనపూర్వకముగా నమనస్కయోగమునం దభిరుచిని కలిగించి దానిస్వరూపమును నిరూపించుచు మఱికొంత ప్రశంసించుచున్నాఁడుఁ:—

తరల. స్ఫురితతారకసాంఖ్యము ల్వీను పూర్వపక్షము లుత్తమం
బరయఁగా నమనస్కయోగ మనాద్యముం గడు హృద్యముం
బరమగుహ్యము రాజయోగము బ్రహ్మవిద్యసుహృన్నికో
తారము గేవలనిర్వికల్పసమాధి సుమ్మిది మారుతీ! 44

టీ మారుతీ = ఆంజనేయ!, వినుము, స్ఫురి...ములన్-స్ఫురిత = ప్రకాశించుచుండఁగా, తారకసాంఖ్యములు = తారకసాంఖ్యయోగములు, పూర్వపక్షములు = సిద్ధాంతమైనవికావు. (అనఁగాఁ: మనోనిగ్రహార్థంబును భ్రాంతు లగువానిఁ గ్రమముగా, నుద్ధ

రించుటకై వారిభేదదృష్టి నాశ్రయించియుఁ జెప్పఁబడినవే కాని యథార్థస్థితిని జెప్పినవి కావు.) అరయఁగాఁ = విచారింపఁగా, అమనస్కయోగము = అమనస్కమను యోగము, ఉత్తమంబు = సాంఖ్యతారకములకంటె శ్రేష్ఠమైనది, ఇది=ఈ అమనస్కము, అనాద్యమును = అనాదిసిద్ధమయినది, కడుఁ=మిక్కిలి, హృద్యమును = మనోహరమైనది, పరమగహ్యము = మిగులరహస్యమైనది, రాజయోగము = యోగములలో నుత్తమమైనది, బ్రహ్మవిద్య=బ్రహ్మజ్ఞానరూపమైనది, సుహృన్మనోహరము-సుహృత్=విద్వాంసులకు, మనోహరము=రమ్యమైనది. (అనఁగాఁ జ్ఞానులగువా రన్నిటిని విడిచి యీయమనస్కమునే యాశ్రయింతు రనుట.) కేవల...నుమ్ము-కేవల = ముఖ్యమయిన, నిర్వికల్ప= సంకల్పవికల్పములులేని, సమాధినుమ్ము = యోగము ఐయున్నది సుమా.

తా. ఓ యాంజనేయా! ఇదివఱ కుపదేశించిన తారకసాంఖ్యయోగములు పూర్వపక్షములు, శబ్దాదులపైఁ బరువులిడుమనస్సును నిలుపుట మొదలగుదానికై చెప్పఁబడినవే కాని సిద్ధాంతములు కావు. ఈయమనస్కయోగము అనాదిసిద్ధమయినది. మిగుల రహస్యమైనది. మనోహరమైనది. ఇదియే నిర్వికల్పసమాధియోగములలో నుత్తమమయినది.

క్రొంచపదవృత్తము:—

సారపదార్థం బారయుచుం దా సకలనిగమములు చదివిన నైనన్
జారువిశిష్టాచారఘనుం డై జపములు తపములు సలిపిన నైనన్
స్ఫారసమస్తోదారసుతీర్థాచరణము లనిశము జరిపిన నైనన్
గారవముం జేకూఱఁగ నీయోగజపరమసుఖము గలుగదు వత్సా!45

టీ. వత్సా = ఓపుత్రా, సారపదార్థంబు-సార = శ్రేష్ఠమగు, పద=మోక్షస్థానమునొక్క, అర్థంబు=విషయమును, ఆరయుచున్ = విచారించుచు, తాన్ = తాను, సకలనిగమములు = సమస్తశాస్త్రములును, చదివిననైనన్ = చదివినప్పటికిని, చారు...నుండై-చారు = మనోహరమైనట్టియు, విశిష్ట = సత్పురుషులచే నాశ్రయింపంబడునట్టియు, ఆచార = సదాచారముచేత, ఘనుండై = అధికుఁడై, జపములు = జపములను, తపములు= తపస్సులును, సలిపిననైనన్ = చేసినప్పటికిని, స్ఫార...ములు - స్ఫార = విస్తార మైనట్టియు, సమస్త = సమగ్రమైనట్టియు, ఉదార = అధికమైనట్టియు, లేక ఉత్తమమయినట్టియు, సుతీర్థాచరణములు = తీర్థయాత్రలును, అనిశము = ఎల్లప్పుడు, జరిపిననైనన్ = చేసినప్పటికిని, గారవమున్ = గౌరవము, చేకూఱఁగన్ = కలుగునట్లుగా, ఈయోగజపరమసుఖము - ఈయోగజ = ఈఅమనస్కయోగమువలనఁగలిగిన, పరమ = నిరతిశయమైన, సుఖము = ఆనందము, కలుగదు = సంభవింపదు.

తా. ఓ పుత్రా! 'వేదశాస్త్రములకు పార మెవ్వరి?' అని విచారించుచు సర్వశాస్త్రములం బఠించినప్పటికిని మనోహరము లగు శిష్టాచారములు గలిగి జపతపముల

నాచరించినను, సమస్తము లగుమహాతీర్థముల నెల్లప్పుడును సేవించినను ఈయమనస్క యోగసుఖము దొరకునది కాదు. వివేకముచే సంపాదింపవలయునుం

తే. అట్లు గావున బరమరహస్య మైన
విలసదమనస్క యోగంబు విస్తరించి
నీ కెఱిఁగింతు విమలవివేకయుక్త
సూక్ష్మదృష్టిని గను మతిసుకరముగను. 46

టీ. అట్లుగావున = కాఁబట్టి, పరమరహస్యమైన=మిగుల రహస్యమగు, విల... గంబు-విలసత్ = ప్రకాశించుచున్న, అమనస్కయోగంబు = అమనస్క మను రాజ యోగంబు, విస్తరించి=స్పష్టముచేసి, నీకుక్, ఎఱిఁగింతుక్ = తెలియఁజేయుందును. విమ... దృష్టిక్ - విమల = నిర్మలమైన, వివేకయుక్త = జ్ఞానయుక్తమైన, సూక్ష్మదృష్టిక్ = సూక్ష్మదృష్టిచే, అతిసుకరముగక్ = మిగుల సులభముగా, కనుము = చూడుము (లేక తెలిసికొనుము).

తా. గావున నత్యుత్తమ మగు నా యమనస్కయోగమును నీకు వివరించి చెప్పె దను, నిర్మలమగు జ్ఞానముతోఁ గూడినసూక్ష్మదృష్టిచే గ్రహింపుము.

అవ. ఇట్లభిరుచిని జనింపఁజేసి యమనస్కయోగమును వివరించువాఁడై మొట్ట మొదట మనస్సుయొక్క స్వరూపమును, ప్రభావమును నిరూపించుచున్నాఁడు:—

పంచచామరము.—

మనంబె స్థూలసూక్ష్ములప్రమాతృమాన మేయముల్
మనంబె కామరోగరోషమత్సరాదివృత్తులుక్
మనంబె సర్వధర్మముల్ మనంబె బంధమోక్షముల్
మనంబె దృశ్య మంతయుం గ్రమంబుచే నెఱింగినన్. 47

టీ. స్థూల...ముల్ - స్థూల = స్థూలప్రపంచము, సూక్ష్మముల్ = సూక్ష్మ ప్రపంచము, ప్రమా...ముల్ -ప్రమాతృ = ప్రమాణముచే నొకవిషయమును నిర్ణయించు వాఁడు, మాన=ఒకవిషయమును నిర్ణయించుటకు సాధనములైన ప్రత్యక్షాదిప్రమాణములు, మేయములు = ఆప్రమాణములచే నిర్ణయింపఁదగినవస్తువులు, మనంబె = మనస్సే, కామ ...లుక్ - కామ = కామము, రాగ = రాగము (అనఁగాఁ తన కున్నవాని అనుభవింప వలయు ననుని చ్ఛ), రోష = క్రోధము, మత్సర = మాత్సర్యము, ఆది = మొదలయిన, వృత్తులఁక్ = వ్యాపారములును (లేక సంకల్పములును), మనంబె = మనస్సే, సర్వధర్మ ములుల్ = సమస్తమయిన ధర్మములును, మనంబె = మనస్సే, బంధమోక్షముల్ -బంధ = బంధము (అనఁగాఁ సంసారములు), మోక్షములుల్ =ముక్తి (అనఁగాఁ సంసారాభావంబును),

మనంబె=మనస్సే, దృశ్యమంతయున్=కనంబడు సర్వపదార్థములును, క్రమంబుచేన్=క్రమముగా, ఎఱింగినన్=తెలిసికొనినయెడల, మనంబె=మనస్సే(అగును.)

తా. ఓయాంజనేయా! బాగుగ విచారించినచో నీప్రపంచమంతయు మనస్సునకంటె భిన్నము కాదు. స్థూలశరీరంబును సూక్ష్మశరీరంబును ప్రమాణములచే విషయములగ్రహించుప్రమా(మా)త. వానికి సాధనమగుప్రమాణము. ఆసాధనముచే ప్రమేయము కామరాగాదిసర్వవృత్తులును సర్వధర్మంబులును బంధమోక్షంబులును మఱియుం గల సర్వప్రపంచంబును మనస్సే.

తే సర్వసంసారమును మానసమున నొదవు
సర్వసంసారమును మానసమున నుండు
సర్వసంసారమును మానసమున నడఁగు
సర్వసంసారమును మానసంబె యగును. 48

టీ. సర్వసంసారమును-సర్వ=సమస్తమైన, సంసారమును = సంసారము, మానసమునన్=మనస్సునందు, ఒదవున్ = పుట్టును. సర్వసంసారమును = సమస్తసంసారమును, మానసమునన్ = మనస్సునందే, ఉండున్ = నిలిచి యుండును. సర్వసంసారమును, మానసమునన్, అడఁగున్ = లయమగును, సర్వసంసారమును, మానసంబె = మనస్సే (అనఁగా మనోరూపమే), అగున్ = అయియున్నది.

తా. ఇంతయేల సర్వసంసారంబును మనస్సే. దాని కుత్పత్తిస్థితిప్రళయకారణంబును మనస్సే.

వ. అది యెట్లంటేని. 49

అవ. పై నిరూపించినవిషయమునకు నిదర్శనమును జూపుచున్నాఁడు:—

ము. మనసు సుషుప్తియం దెనసి మ్రగ్గిన నేమియుఁ దోఁపకుండు న
మ్మన మటు మేలుకొన్నను సమస్తజగంబులు గల్గి తోఁచు నీ
ఘనతరబంధమోక్షమయకారణకార్యము లెల్లఁ దాన యై
యనిళము లో వెలిం దిరుగు నాశయ మెమ్మన మట్లు గావునన్. 50

టీ. ఆరయన్ = విచారింపఁగా, మనసు=మనస్సు, సుషుప్తియందున్=సుషుప్త్యవస్థయందు, ఎనసి = స్వకారణ మగు నవిద్యతోఁ గూడి, మ్రగ్గినన్ = లయమునొందిన, ఏమియున్ = ఏపదార్థంబును, తోఁపకుండున్ = కానరాదు, అమ్మనము = ఆమనస్సు, అటుమేలుకొన్నను = జాగ్రదవస్థయందు మేల్కొనఁగానే, సమస్తజగంబులు = సర్వప్రపంచంబులు, కల్గి = యథార్థరూపములై, తోఁచున్ = కానవచ్చును. ఘనతర...ములు - ఘన=పెంపొందిన, ఘనతర=అధికము లైన, బంధ=బంధసంసా

రంబును, మోక్ష=మోక్షంబును (అనఁగా: ప్రపంచము, కానవచ్చుటయుఁ గానరాకుండుటయు ననునవియే), మయ = స్వరూపముగాఁగల, కారణ = కారణమగునవిద్యాదులు, కార్యములు = వానివలనఁ బుట్టిన వగు శబ్దాదులు, ఎల్లక్ = అన్నియం (కారణకార్యరూప మగు నీప్రపంచమే యాత్మను "నాది' యని తోఁచినప్పుడు, బంధంబును అట్లు తోఁపక లయ మైనప్పుడు మోక్షంబును సహజముగనే కలిగించుచున్న దని భావము.) తానయై = తానే యై, అనిశము = ఎల్లప్పుడును, నెమ్మనము = మనస్సే (ఈప్రపంచము మనస్సునకంటె వేఱు కాదనుట.), లోక్ = లోపలను (అనఁగా: ఆంతర్ముఖముగాను), వెలిక్ = వెలుపలను (అనఁగా: బహిర్ముఖముగాను), తిరుగుక్ = సంచరించుచుండును, అట్లు గావునక్ = కాఁబట్టి.

తా. సుషుప్త్యవస్థయందు మనస్సు లయమునొందిన నప్పు డేమియుఁ దోఁపకుండుటయు జాగ్రదవస్థయం దది మేలుకొనఁగానే సర్వమును దోఁచుటయు ననుభవసిద్ధమైయున్నది. కావున 'మనస్సే ప్రపంచము' అనుటలో సంశయము లేదు కదా. ఇట్లు బంధమోక్షరూపము (అనఁగా: 'నాది' యని తోఁచినప్పుడు బంధంబును, అట్లు తోఁపనప్పుడు మోక్షంబును గలిగించు నీప్రపంచమంతయుం స్వస్వరూపముగా నొప్పుచుండ నామనస్సు లోపలను వెలుపలను స్వేచ్ఛగా సంచరించుచుండును). ఇట్లగుటచేత.

అవ ఇట్లు మనస్స్వరూపస్వభావముల నెఱింగించి యమనస్కరూపము నెఱిం గించుచున్నాఁడు:—

వ. మఱియు నమ్మనంబు కార్యాకారం బై సంకల్పంబు సంసారంబు సర్వవాసనామయంబు బంధమోక్షకరంబు నన నొప్పుఁ; గారణాకారంబై యవిద్య ప్రకృతి యజ్ఞానంబు మాయ యనం దనరు; నట్టిమానసంబు లేమియ యమనస్కం బట్లగుటంజేసి. 51

టీ మఱియుంక్-అమ్మనంబు = ఆమనస్సు, కార్యాకారంబై = కార్యము లగు శబ్దాదులయాకారముగలదియై, సంకల్పంబు = సంకల్పమనియు, సంసారంబు = సంసారమనియు, సర్వవాసనామయంబు = సర్వకర్మవాసనలతోఁ గూడినది, బంధమోక్షకరంబుక్ = బంధమోక్షములు కలిగించునదియు, అనక్ = అని, ఒప్పుక్ = ప్రసిద్ధమైయున్నది. కారణాకారంబై = ప్రపంచకారణస్వరూపమై, అవిద్య = అవిద్యయం, ప్రకృతి = మూలప్రకృతియం, అజ్ఞానంబు, మాయ, అనందనరుక్-అని ప్రసిద్ధి వహించును. అట్టిమానసంబు = ఈవిధముగా సర్వరూపమైన మనస్సు, లేమియ = లేకుండుటయే, అమనస్కంబు = అమనస్కమౌఁగ మనంబడును. అట్లగుటంజేసి=కాఁబట్టి.

తా. ఈప్రపంచము కారణప్రపంచ మనియుఁ, కార్యప్రపంచ మనియుఁ రెండు విధములు. సర్వప్రపంచంబును మనస్సే కావున దానికి కారణరూపము నాశ్రయించి ఆవిద్య అజ్ఞానము మాయ అను మొదలగు వ్యవహారములును, కార్యరూపము నాశ్రయించి సుకల్పము సంసారము సర్వవాసనామయము బంధమోక్షములు కలిగించునది అను మొదలగు వ్యవహారములును కలుగుచున్నవి. ఇట్టి సర్వరూప మయినమనస్సు యేయోగమున నుండదో అదియే యమనస్కయోగము. కావున,

అవ. ఇట్లు అమనస్కస్వరూపము నెఱింగించి ఆయోగమును సాధించుటకై క్రొత్తగాఁ జేయవలసిన దెద్దియుం లే దనియుం విజ్ఞానము మాత్రమే చాలుననియు నిగూపించుచున్నాఁడు:—

సీ. ఆరోపితభుజంగ మమరఁ గన్పట్టునే
స్ఫురదధిష్ఠానరజ్జువును గనిన
నారోపితమనుష్యాఁ డలరఁ జూపట్టునే
భువి నధిష్ఠానదారువును గనిన
నారోపితోదకం బరయంగఁ దోఁచునే
కనదధిష్ఠానార్కకరమునఁ గనిన
నారోపితాచ్ఛరౌప్యము లక్ష్య మగునె య
ధిష్ఠాన మైనశుక్తికను గనినఁ
తే. దలఁప నారోపితాసిత త్త్వంబు మఱలఁ
గాన నగునె యధిష్ఠానఖంబుఁ గనినఁ
దెలియ నారోపితమనంబు దృశ్య మగునె
తగ నధిష్ఠానపూర్ణత త్త్వమును గనిన. 52

టీ. స్ఫుర...వును - స్ఫురత్ = ప్రకాశించునట్టియు (అనఁగా: త్రికాలముల యందును ఏకరూపముతో నున్నట్టియుం), అధిష్ఠాన=భ్రాంతికి నాధారమైనట్టియు, రజ్జువుక్ = త్రాటిని, కనినక్ =చూచినయెడల, ఆరోపితభుజంగము-ఆరోపిత = ఆరోపింపఁబడిన, భుజంగము=సర్పము, అమరక్ =ఒప్పునట్లుగా, కన్పట్టునే=కనంబడునా? భువిక్ = భూమియందు, అధిష్ఠానదారువుక్ - అధిష్ఠాన, దారువుక్ = స్తంభమును, కనినక్ = చూచినయెడల, ఆరోపితమనుష్యుఁడు-ఆరోపిత, మనుష్యుఁడు = పురుషుఁడు, అలరక్ = ఒప్పునట్లుగా, చూపట్టునే = కనంబడునా? కనదధి...మక్-కనత్ =ప్రకాశించుచున్న (అనఁగా భ్రాంతికిఁ బూర్వమునను భ్రాంతికాలమునను భ్రాంతి తొలఁగినపిదపను ఒక్కరీతిగనే యున్న), అధిష్ఠాన,అర్కకరమున్=ఎండమావులను, కనినక్, ఆరోపితోదకంబు=

ఆరోపింపఁబడినజలము, ఆరయంగన్ = విచారింపఁగా, తోఁచునే = కానవచ్చునా ? అధిష్ఠానమైనశుక్తికను=భ్రాంతి కాధార మగు ముత్యపుచిప్పను, కనినన్, ఆరోపితాచ్ఛ రౌప్యము-ఆరోపిత, అచ్ఛ=స్వచ్ఛమైన, రౌప్యము=వెండి, లక్ష్యమగునె=కానవచ్చునా ? అధిష్ఠానఖంబుఁగనినన్=ఆధారమగునాకసమును చూచినయెడల, తలఁపన్=విచారింపఁగా, ఆరోపితాసితత్వంబు-ఆరోపిత అసితత్వంబు = నలుపు, మరలన్ = తిరిగి, కాననగునె= చూచుటకు శక్యమగునా? తగన్ = ఒప్పునట్లుగా, అధిష్ఠానపూర్ణ తత్త్వమును-అధిష్ఠాన= మనోభ్రాంతికాధారమైన,పూర్ణ=సర్వవ్యాపకమైన(లేక అద్వితీయమైన) తత్త్వమున్= బ్రహ్మస్వరూపమును, తెలియన్ = తెలియునట్లుగా, కనినన్ = చూచినచో, ఆరోపిత మనంబు=ఆబ్రహ్మమునందు ఆరోపింపఁబడియున్నమనస్సు, దృశ్యమగునే=కానవచ్చునా, (కానరాదు).

తా. ఈయమనస్కయోగము సిద్ధించుటకై క్రొత్తగా సంపాదింపవలసిన సాధనము లేమియు లేవు. ఆయోగము విజ్ఞానవంతులకు కరతలామలక మైయే యున్నది. వాస్తవస్థితిలో ఆమనస్సుభ్రాంతిచే పరబ్రహ్మమునం దారోపింపఁబడినదే కావున బ్రహ్మ స్వరూపము నెఱింగినవారికి ఆమనస్సు కనఁబడనే కనుపడదు. రజ్జువునందు సర్పభ్రాంతి నొందినవానికి 'ఇది రజ్జువు' అని యధిష్ఠానమును దెలిసికొనఁగానే ఆరోపితమగు సర్పము కానరానట్లు, అధిష్ఠాన మగు స్తంభమును దెలిసికొనిన దానియం దారోపింపఁబడిన మనుష్యుండు తోఁపనివిధంబున, నెండమావులఁ దెలిసికొనినపిదప నం దారోపింపఁబడిన జలము దృష్టిగోచరము కానిధింగి, 'ఇది మృత్యపుచిప్ప' అని యథార్థస్థితినిఁ దెలిసి కొనఁగానే దానిపై భ్రాంతిచే నారోపింపఁబడిన వెండి మరల కానఁబడనిమాడ్కి, 'ఇది యాకాశముకాని నలుపు కాదు' అని గ్రహించినపిదప నానలుపు మరలఁ గానరాని పోలిక, సర్వాధిష్ఠాన మగు బ్రహ్మమును విజ్ఞానముచే నెఱింగినయాయనయం దారో పింపఁబడినమనస్సు బొత్తుగనే కానరాదు. కావున నిట్టిమనోభావమును సాధించుటకు విజ్ఞానమునకంటె నితరసాధనము లేల ?

అవ. వైవిషయమునే వివరించుచున్నాఁడు:—

వ. అది యిట్లనిన వినుము. సాధనచతుష్టయసంపత్తిపూర్వకంబుగాఁ బూ ర్ణాధికారివై యున్నసమయంబున స్వాధిష్ఠానచిదాభాసుండ వైన నీకు నావరణంబులైనచతుర్వింశతితత్త్వాత్మక పంచకోశంబుల వేర్వే ఱి విభజించి 'నేతినేతి' యను మహావాక్యంబు చెప్పినవిధమున నేనుగా నని నిషేధించి కేవలకూటస్థచైతన్యమాత్రుండ నైతి నని తెలిసి, యంతట నీప్రకారంబున దేవతిర్యఙ్మనుష్యాదిసర్వభూతంబులఁ బంచ కోశంబులఁ బంచమహాభూతంబుల నొక్కఁ బెట్టి నిరాకరించి, యచ్చటఁ

బరబ్రహ్మచైతన్యం బుండ భావించి, యామీఁదటఁ ద్వంపదాహం పదాత్మపదప్రజ్ఞానపదలక్ష్యార్థీభూతప్రత్యగాత్ముండ నైననేన తత్పద బ్రహ్మపదలక్ష్యార్థభూతపరమాత్ముండ ననియుఁ దత్త్వజ్ఞానానంద స్వరూపపరమాత్ముండ సచ్చిదానందలక్షణప్రత్యగాత్ముండ నైనవే ననియు నిట్లనోన్యాఖండనమకైక్యం బనుభవించి, నిరావరణాధి ష్ఠాన పరిపూర్ణాద్వితీయశుద్ధచైతన్యప్రకాశమాత్రుండ వై ప్రకా శించు నీకుఁ బ్రచండమార్తాండున కంధకారంబుగనుపట్టనితెఱంగున సర్వకారణకార్యాత్మకంబైనమనంబు గలుగదు.రజ్జ్వారోపితసర్పంబుఁ గని యది సర్పంబు గాదని తన్నిరసనంబు గావించి, మఱి యిది రజ్జు వని విధించి యయ్యధిష్ఠానంబు నెఱింగినపిమ్మటఁ గల్పితభుజంగం బభావం బై రజ్జుమాత్రంబు శేషించుతెఱంగున శరీరత్రయం బాత్మ కాదని కడఁద్రోచి, యాత్మమాత్రుండ వైననీకు మనంబు లేదు మఱియును. 58

టీ. అది=ఆమనోభావము, ఎట్లనిన్ = ఎట్లు కలుగు ననఁగా, వినుము. సాధ... బుగాన్ - సాధనచతుష్టయ = నిత్యానిత్యవస్తువివేకము మొదలగు నాలుగుసాధనముల యొక్క, సంపత్తిపూర్వకంబుగాన్ = సంపదయే ప్రధానముగా, పూర్ణాధికారివి - పూర్ణ=పరిపూర్ణుఁడవైన, అధికారివి = బ్రహ్మజ్ఞానాధికారివి, ఐయున్నసమయంబునన్ = అయి యున్నప్పుడు, స్వాధి...డవు-స్వాధిష్ఠాన = తానే (అనఁగాఁ బ్రహ్మమే యాధా రముగాఁగల), చిత్=జ్ఞానరూపుఁడగు బ్రహ్మము యొక్క, ఆభానుండవు = ప్రతిబింబమైన వాఁడవు, ఐననీకున్ = అయినట్టినీకు, ఆవరణంబైన = ఆచ్ఛాదనములైన, చతు...లన్ - చతుర్వింశతితత్త్వాత్మక = ఇరువదినాలుగు తత్త్వములే స్వరూపములుగాఁగల, పంచ కోశంబులన్ = అన్నమయాదిపంచకోశంబులను, వేర్వేఱన్ = ప్రత్యేకముగా, విభజించి= విభాగించి, 'నేతినేతి' యను మహావాక్యంబు-'నేతి = ఇది కాదు' అనునట్టివేదవాక్యము, నెప్పినవిధమునన్ = చెప్పినట్లు, ఏను గా నని = 'ఈపంచకోశములు నేను కాను' అని, నిషేధించి=నిరాకరించి, కేవల ...డన్ - కేవల=అద్వితీయుండైన, కూటస్థ=జీవసాక్షియైన, చైతన్యమాత్రుండన్ =జ్ఞానమాత్రస్వరూపుఁడను (అనఁగాఁ బ్రహ్మమాత్రస్వరూపుఁడను), ఐతి నని తెలిసి = ఆయియున్నాను అని గ్రహించి, అంకటన్ = తర్వాత, ఈప్రకా రంబునన్ = ఇదియేవిధముగా (అనఁగాఁ బంచకోశముల నిరాకరించినట్లే), దేవ...: బులన్ - దేవ=దేవతలు, తిర్యక్ = పశువులు, మనుష్య = మనుష్యులు, ఆది = మొదలైన, సర్వభూతంబులన్ = సమస్తజంతువులను, పంచకోశంబులన్ = అన్నమయాదికోశము

లైదింటిని, పంచమహాభూతంబులన్ = ఆకాశాదిపంచభూతంబులును, ఒక్కపెట్టన్ = ఒక్కమాఱే, నిరాకరించి = నిషేధించి, అచ్చట = ఆదేవాదులయందు, పరబ్రహ్మచైతన్యంబు=జ్ఞానరూపుండగుపరబ్రహ్మయై, ఉండన్ = ఉన్నాఁడని, భావించి = తలంచి, ఆమీఁదటన్ = ఆపైన, త్వం...నేన-త్వంపద='తత్త్వమసి' అను మహావాక్యమునందలి త్వం పదమునొక్కయు, అహంపద = 'అహం బ్రహ్మాస్మి' అను మహావాక్యమునందలి యహంపదమునొక్కయు, ఆత్మపద = 'అయమాత్మా బ్రహ్మ' అను మహావాక్యమునందలి యాత్మపదమునొక్కయు, ప్రజ్ఞానపద = 'ప్రజ్ఞానం బ్రహ్మ' అను మహావాక్యమునందలి ప్రజ్ఞానపదమునొక్కయు; లక్ష్యార్థీభూత=లక్ష్యార్థమైన (అనఁగా: కేవలము చెప్పఁదగిన యర్థముగాక బ్రమాణసిద్ధముగా నిరూపింపం దగిన యర్థమైన) ప్రత్యగాత్మండనైన=కూటస్థుఁడనైన, నేన = నేనే, తత్పదబ్రహ్మపదలక్ష్యార్థభూతపరమాత్మండన్ = 'తత్త్వమసి' అను మహావాక్యమునందలి తచ్ఛబ్దమునకును 'అహం బ్రహ్మాస్మి అయమాత్మా బ్రహ్మ ప్రజ్ఞానం బ్రహ్మ' అను మహావాక్యములందలి బ్రహ్మపదమునకును లక్ష్యార్థమైన పరమాత్ముఁడను, అనియన్ = అనియుఁను, తత్సత్య...పరమాత్మండ-తత్ = ప్రసిద్ధమైనట్టియు, సత్య = సత్యము, జ్ఞాన = జ్ఞానము, ఆనందస్వరూప = ఆనందము, ఇదియే స్వరూపముగాఁ గలిగిన, పరమాత్మండ = పరమాత్మయే, సచ్చి...త్మండన్ - సత్ = సత్యము, చిత్=జ్ఞానము, ఆనందం = ఆనందము, లక్షణ=గుర్తులుగాఁ గలిగిన, ప్రత్యగాత్మండన్ = కూటస్థరూపుఁడను (కూటస్థునికిఁ గల వని చెప్పఁబడుచున్న సత్యజ్ఞానానందములు పరిచ్ఛిన్నములని శరీరోపాధివశమునఁ దలంపఁబడుచున్నవి. బ్రహ్మకుఁ గల సత్యజ్ఞానానందములు సమష్ట్యుపాధివలన నపరిచ్ఛిన్నము లని తలంపఁబడుచున్నవి. ఈభేదమునుబట్టి జీవబ్రహ్మలకుఁ గల సత్యజ్ఞానానందములు పరస్పరభిన్నములుగాఁ జెప్పంబడియున్నవి. వాస్తవస్థితిలోఁ బ్రహ్మమునకుఁ గాని కూటస్థునికిఁ గాని సత్యజ్ఞానానందరూపములే లేవని తెలిసికొనవలయును.), ఐన నే ననియున్ = అయినట్టి నేను అనియుఁను, ఇట్లు=ఈవిధముగా, అన్యోన్యాఖండసమరసైక్యంబు-అన్యోన్య = పరస్పరము, అఖండ = అపరిచ్ఛిన్నమైనట్టియు, సమరస = స్వతస్సిద్ధమైనట్టియు, ఐక్యంబు = ఏకత్వమును, అనుభవించి, నిరావరణా..డలై-నిరావరణ=ఆవరణరహితమైన, అధిష్ఠాన = సర్వాధారమైన, పరిపూర్ణ=సర్వవ్యాపకమైన, అద్వితీయ = రెండవది లేని, శుద్ధ = నిర్మలమైన, చైతన్యప్రకాశమాత్రుండవై = జ్ఞానప్రకాశరూపుఁడవై, ప్రకాశించునీకున్ = ప్రకాశించుచున్న నీకు, ప్రచండమార్తాండునకున్ = బాగుగ ప్రకాశించుచున్నసూర్యునకు, అంధకారంబు=చీఁకటి, కనుపట్టనితెఱంగునన్ = కనఁబడనట్లు, సర్వ...బైన-సర్వ = సమస్తమైన, కారణ=కారణములు, కార్య=కార్యములు, ఆత్మకంబైన = స్వరూపముగాఁగల, భ్రమంబు=మనస్సు, కలుగదు = కానరాదు, రజ్జ్వా...ము-రజ్జు = త్రాటియందు, ఆరో

పితఁ=ఆరోపింపఁబడిన, సర్పంబుక్ = సర్పమును, కని=చూచి, ఇది సర్పంబు గాదని, తన్ని రసనంబు-తత్ =ఆసర్పముయొక్క నిరసనంబు = నిరాకరణమును, గావించి=చేసి, మఱి= మఱియుఁ, ఇదిరజ్జువనివిధించి = 'ఇది త్రాడు' అని నిశ్చయించి, అయ్యధిష్ఠానంబుక్ = ఆయాధారమును, ఎఱిఁగినపిమ్మటక్ = తెలిసికొనినతరువాత, కల్పితభుజంగంబు=భ్రాంతిచేఁ గల్పింపఁబడిన పాము; అభావంబై=లేనిదై,రజ్జుమాత్రంబు=త్రాడె, శేషించు తెఱంగునక్ = మిగులునట్లు, శరీరత్రయంబు = స్థూలసూక్ష్మకారణశరీరమును, ఆత్మ కాదని = కూటస్థుఁడు కాఁడు అని, కడఁద్రోచి=నిరాకరించి, ఆత్మమాత్రుండవైన నీకుక్ =కూటస్థుఁడుమాత్రము అయియున్న నీకు, మనంబులేదు=మనస్సులేదు. (మనస్సు కూడ నాత్మయం దారోపింపఁ బడినదే కదా యని భావము.) మఱియుఁ.

తా. 'మనస్సు నశించుటకు జ్ఞానముకంటె నితరసాధనములతోఁ బని లేదు' అను విషయమును వివరించెద వినుము. నిత్యానిత్యవస్తువివేకము వైరాగ్యము శమాదిషట్క సంపత్తి మోక్షేచ్ఛ అను నాలుగుజ్ఞానసాధనములు సంపాదించి సంపూర్ణాధికారము కలిగిన పిదప నీవు నీయథార్థస్వరూపమును గూర్చి విచారించి నిర్ణయింపవలయును.

ఎట్లనిన:—ప్రస్తుతము నీవు 'నేను జీవుఁడను' అని తలంచుచున్నావు. ఱేపు నంతయుం నాత్మగా భావించుచున్నావు. అధిష్ఠాన మగుబ్రహ్మము నెఱుంగనేరకున్నావు. కావున నీభ్రాంతిని వదలి మొట్టమొదట 'నేతినేతి' (ఇది జడమగుటచే బ్రహ్మము కాదు) అనువాక్యము ననుసరించి 'ఇవి పంచకోశములు' అని ఱేపునంతయుం (అనఁగాఁ వ్యష్టి దేహాదుల నన్నిఁటిని) విభాగించి 'ఇవి నాకంటె వేఱు. వీనిని నేను చూచుచున్నాను. కావున నివి నాకు స్వరూపభూతములు కానేరవు' అని నిర్ణయించుకొనవలయును. అప్పుడు ప్రతిబింబభూతుఁడవగు నీకు నధిష్ఠానభూతమగుబ్రహ్మమే (లేక కూటస్థుఁడే) స్వస్వరూపభూతుఁ డని తెలియవచ్చును. వాస్తవస్థితిలో 'ఇతఁడు జీవుఁడు' అనుతలంపు 'ఇది పాము' అని త్రాటిని జూచుచున్నను భ్రాంతిచేఁ గలిగినతలంపువలె, సర్వపరిపూర్ణ బ్రహ్మమును జూచుచున్నను భ్రాంతిచేఁ గలుగుచున్నదియే కదా. కావున వైవిధ్యముగ వ్యష్టినుండి నీస్వరూపమును విభాగించి కూటస్థమాత్రముగాఁ దెలిసికొని పిదప సమస్త దేవమనుష్యాదిపంచకోశములను, అట్లే వానికిఁ గారణములగు పంచభూతములను 'ఆత్మ కాదు' అని నిషేధించి బ్రహ్మరూపమును వానికంటె వేఱుగా నిర్ణయింపవలయును. ఈవిధముగా కూటస్థబ్రహ్మలను వ్యష్టిసమష్టులనుండి వేఱు చేసి పిదప ప్రపంచమంతయుం భ్రాంతిసిద్ధమే కావునను దానికి జ్ఞానముకంటె భిన్నమగుస్వరూపమే లేకపోవుటవలనను 'ప్రపంచము శూన్యరూపము. అది బ్రహ్మమునకంటె వేఱుకాదు' అని 'సర్వత్ర కూటస్థబ్రహ్మలుమాత్రమే కలరు. ఇతర మేమియుం లేదు' అని నిశ్చయముగా తెలిసికొన వలయును.

అట్టిజ్ఞానము కలిగినపిదప 'అహం బ్రహ్మాస్మి, ప్రజ్ఞానంబ్రహ్మ, అయమాత్మా బ్రహ్మ, తత్త్వమసి' అను మహావాక్యములను ననుసరించి 'యీకూటస్థబ్రహ్మలకును భేదములేదు' అని శ్రుతియుక్త్యసంభవపూర్వకముగాఁ దెలిసికొనవలయును. సమష్టిప్రపంచరూప మగు వాచ్యార్థమును దొలఁగింపఁగాఁ దత్పదమునకు బ్రహ్మపదమునకు లక్ష్యార్థ మగుపర బ్రహ్మంబును, వ్యష్టిప్రపంచరూప మగువాచ్యార్థమును దొలంగించినపిదప అహంపద మునకును ప్రజ్ఞానపదమునకును ఆత్మపదమునకు త్వంపదమునకును లక్ష్యార్థమగు కూట స్థుఁడు నీయిరువురును జ్ఞానరూపులే. కావున వీరలకు భేదము గలుగదని నిశ్చయించు కొనవలయును ఇట్టినిశ్చయము కుదిరి జీవబ్రహ్మైక్య మనుభవమునకు వచ్చినపిదప సూర్యునకుఁ జీఁకటి కానరానట్లు నీకు కారణకార్యరూప మైనమనస్సు కానరాదు. వాస్తవస్థితిలో నీసర్వప్రపంచము (అనఁగాఁ సర్వప్రపంచాకార మైన మనస్సు) నీ యందు (పరబ్రహ్మమునందు) ఆరోపింపఁబడినదే కావున, శ్రాంతియం దారోపింపఁబడిన పాము ఆరోపితనిరాకరణపూర్వక మగు నధిష్ఠానరజ్జుజ్ఞానమువలన నభావరూపమైనట్లు త్రికాలములయందును లేనిదే యగును. జ్ఞానసమయమునందుఁ గాని యజ్ఞానసమయము నందుఁగాని యథార్థస్థితి ఇదియే. కావున నీకు నెప్పుడును మనస్సు లేదు. కావున నమన స్కస్థితి స్వభావసిద్ధమే కాని సాధనసాధ్యము కాదు. మఱియును.

అవ. మైన సంక్షేపవిస్తరములచే నిరూపింపఁబడినవిషయమునే సుఖముగాఁ దెలి యంటకై మఱియొకమాఱు సంగ్రహించి చెప్పుచున్నాఁడు:—

క. లోభితస్వాధిష్ఠానచి,దాభాసుఁడ వైన నీకు నఖిలముఁ దోఁచుఁ
శోభితకేవలనిత్యని,రాభాసుఁడ వైన దృశ్య మంతయు నడఁగున్.54

టీ. లోభిత...వైనఁ - లోభిత = కామక్రోధాదియుక్తుఁడ వైనట్టియుఁ, స్వ = తానే (బ్రహ్మమే), అధిష్ఠాన = ఆధారముగాఁ గల, చిత్ = జ్ఞానరూపుండయిన బ్రహ్మము యొక్క, ఆభాసుఁడవైనఁ = ప్రతిబింబరూపుఁడ వైనయొడల (అనఁగాఁ నట్టియభిమాన మున్నయొడల జీవుఁడుకూడ మాయాకల్పితుఁడే కావున పరబ్రహ్మమునందు భ్రాంతిచేఁ జూడంబడుచున్నవాఁడే కావున 'జీవభ్రాంతి యన్నసమయమునందు' అని భావము.) నీకుఁ, అఖిలముఁ = యీసమస్తసంసారంబును, తోఁచుఁ = కానవచ్చును, శోభి... డవు-శోభిత = స్వయంప్రకాశుఁడ వైనట్టియుఁ, కేవల = ఏకస్వరూపుఁడ వైనట్టియుఁ, నిత్య = శాశ్వతుఁడ వైనట్టియుఁ, నిరాభాసుఁడవు = ప్రతిబింబశూన్యశుద్ధపరబ్రహ్మంబవు, ఐనఁ = ఐనయొడల (అనఁగాఁ జీవభ్రాంతి తొలఁగించినయొడల), దృశ్యమంతయుఁ = కానఁ బడుచున్న సంసారమంతయును, అడఁగుఁ = నశించును (అనఁగా స్వస్వరూపమునకంటె భిన్నముగాఁ గావరాదు).

తా. నీవు ఏసమయమునందు జీవభ్రాంతి (అనఁగా అధిష్ఠాన మగుబ్రహ్మము కొఱంగ లేక 'నేను జీవుఁడను; బ్రహ్మమునకు ప్రతిబింబమను. నాకు కామక్రోధాదులు కలవు' అనుభ్రాంతి) కలిగియుందువో అప్పుడు ఈదృశ్యప్రపంచ మంతయుం (అనఁగా ప్రపంచాకార మైనమనస్సు) కానవచ్చును. చేతనుఁ డగుజీవునకును జడ మగుప్రపంచమునకును పరబ్రహ్మమే (స్వస్వరూపమే) యాధారము కావున 'నేను జీవుఁడను' అని తనకు జీవత్వమున్నదని తోఁచినట్లే యధిష్ఠానజ్ఞానముచే 'ఇది ప్రపంచము' అనికూడ ప్రపంచభ్రాంతి కలుగును. ఇట్లు కాక యథార్థస్వరూపవిజ్ఞానము కలిగి 'నేను బ్రహ్మమను' అని తోఁపఁగానే భ్రాంతి లేకపోవుటచే నీదృశ్యము (అనఁగా దృశ్యప్రపంచాకార మైనమనస్సు) కానరాదు. యథార్థస్థితిలో బ్రహ్మకు ప్రతిబింబ మనునదియే లేదు కదా. ఈకారణమువలన నమనస్కస్థితి స్వాభావికమే కాని సాధన సాధ్యము కాదు.

క. కను మూసినఁ గను దెఱచిన
ఘనసచ్చిత్సుఖమయాత్మఁ గనుఁగొన కున్నం
గను మూసినఁ గను దెఱచినఁ
గనఁబడు వెలి లో మనోవికారమె వత్సా! 55

టీ. వత్సా=పుత్రా! కనుక=కన్నవను, మూసినక=మూసినప్పుడును, కనుతెఱిచినక=నేత్రములు తెఱిచినప్పుడుగాని (అనఁగా లోపల వెలుపలనున్న సర్వపదార్థముల యందును), ఘనసచ్చిత్సుఖమయాత్మక=శ్రేష్ఠుఁడైన సత్యజ్ఞానానంద స్వరూపబ్రహ్మమును, కనుఁగొనకున్నక=చూడకుండినయెడల (నామరూపభ్రాంతిని వదలి సర్వమును బ్రహ్మమే యని యెఱుంగకున్నయెడల), కనుమూసినక, కనుతెఱిచినక, వెలిక=వెలుపలను, లోక=లోపలను, మనోవికారమె=మనస్సుయొక్క వికారములే (అనఁగా మనోమయమైన ప్రపంచమే), కనఁబడుక=చూడఁబడును.

తా. ఓపుత్రా! ఇట్టి యఖండజ్ఞానము సంపాదించినఁ గన్ను మూసినను తెఱిచినను బాహ్యాభ్యంతరములయందు సచ్చిదానందరూప పరబ్రహ్మమే కానవచ్చుచుండును. అట్టిజ్ఞానము లేకుండిన నెచ్చటఁ జూచినను మనోవికారములే తోఁచుచుండును.

ము. ఘనతం దారకసాంఖ్య యోగములచేఁ గట్టింపఁగా నేల నె
మ్మనముం బట్టఁగ నేల యింద్రియములన్ మర్దింపఁగా నేల చ
క్కనగా ముందటఁ గానిపించు ఘటముం గన్నట్లు బ్రహ్మాంబుగాఁ
దనుఁ దాఁ గాంచినయంతలో నిఖిలముం దానై వెలుంగుం దగన్.

టీ. ఘనతక్ = అధికముగా, తారకయోగసాంఖ్యములచేతక్ = తారకయోగము చేతను సాంఖ్యయోగముచేతను (లేనఁగా వాని నాశ్రయించి), కష్టింపఁగా నేల=ఏల కష్టపడవలయును, నెమ్మనముక్ = మనస్సును, పట్టఁగనేల = ఏల నిగ్రహింపవలయును, ఇంద్రియములక్ =దశేంద్రియములను, మర్దింపఁగానేల = తమతమ వృత్తులయందు సంచరింపకుండున ట్లేల నిర్బంధింపవలయును (ఏమియుఁ జేయ నక్కఱ లేదనుట), చక్కగాక్ = బాగుగా, ముంచటక్ = ఎదుట, కానిసించు ఘటముక్ = కనఁబడుకుండను, కన్నట్లు = చూచినవిధమున, తనుక్ = స్వస్వరూపమును, బ్రహ్మంబుగాక్ = పరబ్రహ్మమునుగా, తాఁ గాంచినయంతలోక్ =స్వయముగా చూడఁగానే, నిఖిలముక్ = సమస్త ప్రపంచము, తగక్ =ఒప్పునట్లుగా, తానై వెలుంగుక్ =స్వస్వరూపమే యై ప్రకాశించును.

తా. పై కారణమువలన మనమును నిగ్రహించుటకై కాని యమనస్కస్థితిని సాధించుటకై కాని ప్రయత్నమేమియు నక్కఱలేదు. మనస్సే లేకుండిన దానిని నిగ్రహించుట యనునది ఎచ్చటనుండి వచ్చును? దానిని నశింపఁజేయవలయు ననుట యెట్లు సంభవించును? ఎదుట నున్నఘటముఁ జూచునంత సులభముగా వివేకదృష్టిచే బ్రహ్మమును జూడవచ్చును. అట్లు సర్వకాలములయందును స్వస్వరూపమును జూడఁగలిగిన మహాత్ముఁడు సర్వమయుఁడగును. వానికి మనస్సు బొత్తిగానే కానరాదుకదా! ఇట్లుండ మనోనిగ్రహమునకై తారకసాంఖ్యయోగముల నాశ్రయించి కష్టము నొందనేల? మొట్టమొదట మనోనిగ్రహమే యసావశ్యకముకదా! ఇంద్రియములను బంధింప నేల? ఆవియుం లేనివేకదా!

క. తనుఁ దాఁ గాననిమనుజుని
మనము నిరోధింపఁబడక మఱలుచుఁ దిరుగుక్
దనుఁ దాఁ గనుసత్పురుషుని
మన మానందాబ్ధియందు మగ్నత నొందున్. 57

టీ. తనుక్ = తనయథార్థస్వరూపమును (బ్రహ్మమును), తాక్ = స్వయముగా (బ్రహ్మము స్వప్రకాశుండే కాని యిత్తరప్రమాణములకు గోచరమగువాఁడు కాఁడని ఇదివఱకే చెప్పియున్నాము.), కానని...నము-కానని=చూడనట్టి, మనుజుని=మనుష్యునియొక్క, మనము=మనస్సు, నిరోధింపఁబడక = నిశ్చలముగాక, మఱలుచుక్ = పరుగులిడుచు, తిరుగుక్, తనుక్, తాక్, కను...మనము-కను = చూడఁగలిగినట్టి, సత్పురుషుని=సజ్జనునియొక్క, మనము=మనస్సు, ఆనందాబ్ధియందుక్ = పరమానందసముద్రమునందు, మగ్నతనొందుక్ =మునిఁగిపోవును. (అనఁగా బ్రహ్మానందానుభవమునందు మునిగి యుండు రా దనుట.)

తా. ఆత్మావలోకనము చేయలేనివానిమనస్సు యథార్థజ్ఞానశూన్యత్వమున నిగ్ర హింపఁబడకుండును. భ్రాంతివశగతుఁ డగుటచే వానిని జిక్కులఁ బెట్టును. అట్లుగాక యాత్మావలోకనము గలమహాత్మునిమనస్సు లేనిదైననగును. బ్రహ్మానందసముద్రమున మునిఁగి నిశ్చలమైన నగును. కావున నమనస్కునకు విజ్ఞానమునకంటె నితర మగు సాధన మేమియుఁ బనిలేదు.

మ. వనితానందనచందనాదివిషయవ్రాతంబులం బొంది చ
య్యన నంతంతకుఁ జొక్కు నెమ్మనము బ్రహ్మానందవారాశివా
సన యొక్కించుక సోఁకెనేనిఁ బ్రవినాశం బొందు నానాద్రుపు
ష్పనటద్భృంగము చంపకప్రసవసంస్పర్శాప్తిఁ గూలుంగతిన్. 53

టీ. వని...లక్-వనితా=భార్య, నందన = పుత్రులు, చందన=గంధము, ఆది = మొదలయిన, విషయ = విషయములయొక్క (శరీరేంద్రియములకంటె వేఱై యనుభవ యోగ్యమగునది విషయ మనంబడును.) వ్రాతంబులన్ = సమూహములను, పొంది = ఆశ్రయించి, చయ్యనన్ =విశేషముగా (లేక శీఘ్రముగా), అంతంతకున్ = క్షణ క్షణ మునకు, చొక్కు నెమ్మనము = ఆనందించునట్టి మనస్సు, బ్రహ్మ...వాసన-బ్రహ్మానంద = బ్రహ్మానందమనెడు, వారాశి=సముద్రముయొక్క, వాసన=సంస్కారము, ఒక్కించుక = కొంచెము, సోఁకెనేనిన్ =తగిలినయెడల, నానా...గము-నానా=అనేకములైన, ద్రు = వృక్షములయొక్క, పుష్ప=పుష్పములయందు, నటత్ = పంచరించుచున్న, భృంగము = తుమ్మెద, చంప...ర్శాప్తిన్-చంపక = సంపెగచెట్టుయొక్క, ప్రసవ=పుష్పముయొక్క, సంస్పర్శాప్తిన్ = స్పర్శకలిగినంతమాత్రమున, కూలుగతిన్ = మృతిఁజెందునట్లు, ప్రవి నాశంబొందున్ =నశించును. (బ్రహ్మానందమును రుచిచూచిన నితరానందములు మనసు లోని కెక్కవనుట.)

తా. తుమ్మెద సర్వపుష్పములయందును దిరుగునది యైనను సంపెంగ పుష్ప యొక్క వాసన తగిలినతోడనే మృతిఁజెందునట్లు, ఈమనస్సుకూడ భార్య పుత్రులు చందనము మొదలగు విషయముల ననుభవించుచు నానందించునది యైనను బ్రహ్మానంద సముద్రవాసన ఇంచుకయైనను సోఁకినచోఁ దత్క్షణమే నశించును. (అనఁగా: సభావ రూప మగును)

క. చక్కెరయుఁను లవణంబును
గ్రక్కున నుదకములయందుఁ గరఁగినరీతిన్
మిక్కిలి తనుఁ గనుఘనుమది
చొక్కుచు నానందజలధి నుడిసి నశించున్. 59

టీ. చక్కెరయును, లవణంబును=ఉప్పును, గ్రక్కునన్ = శీఘ్రముగ, ఉదక ములయందున్=నీటియందు, కరఁగినరీతిన్ = కరఁగిపోవునట్లు, మిక్కిలి = చక్కఁగా, తనున్=తన యథార్థస్వరూపమును (ఆనందస్వరూపమును), కనుఘనుమది = చూచునట్టి మహాత్మునిమనస్సు, ఆనందజలధిన్ = ఆనందసముద్రమునందు, నుడిసి=నుడిదిరిగి, చొక్కుచున్=ఆహ్లాదమును జెందుచు, నళించున్.

తా. చక్కెర ఉప్పు మొదలగు పదార్థములు నీటియందుఁ గలుపఁగానే కొంత సేపటికి దానిలో నైక్య మగు విధమున నాత్మావలోకనముఁ జేయంపురుషుని మనస్సు ఆనందసముద్రమున నైక్యము నొందును.

తే. ఇతరసంకల్పములు లేక యెప్పుడు దాను
సచ్చిదాత్ముఁడ నని సుప్రసన్నవృత్తిఁ
దన్నుఁ గనువానిచిత్తంబు తనకుఁ దాన
పొలియుఁ దనయంద నింధనానలము పగిది. 60

టీ. తాను=తాను, ఇతర సంకల్పములులేక = రెండవసంకల్పములువిడిచి, సుప్రసన్న వృత్తిన్=శాంతవృత్తితో, ఎపుడున్=సర్వకాలములయందును, సచ్చిదాత్ముఁడనని=నేను సత్యజ్ఞానానంద రూపుఁడను అని, తన్నుఁ గనువానిచిత్తంబు=తన యథార్థస్వరూపమును జూచువానిమనస్సు, తనకుఁదాన=తనంతనే, ఇంధ...పగిదిన్-ఇంధన = కట్టెలయందలి అనలముపగిదిన్=అగ్నివలె, తనయంద=తనలోపలనే, పొలియున్=నళించును.

తా. సంకల్పములన్నియు విడిచి సర్వకాలములందును "నేను పరబ్రహ్మమును" అని శాంతమగు చిత్తవృత్తితో ధ్యానించువాని మనస్సు వాస్తవముగా శూన్యరూప మైనదే. కావున కట్టె నిప్పువలె స్వయముగనే నళించును.

క. ఇనుఁ డస్తమించుతఱి నా
తనికిరణము లతనితోడఁ దగఁ జనురీతిం
బెనుమానసంబు పొలిసిన
మునుకొని తద్గతవికారములు పొలియుఁ గడున్. 61

టీ. ఇనుఁడు = సూర్యుఁడు, అస్తమించుతఱిన్ = అస్తమానమగునప్పుడు, అతని కిరణములు, అతనితోడన్ = ఆసూర్యునితో, తగన్=ఒప్పునట్లుగా, చనురీతిన్=పోవు నట్లు, పెనుమానసంబు = ప్రధాన మైనమనస్సు, పొలిసినన్ = నళించినయెడల, మును కొని = సంపూర్ణముగ (లేక సామనస్సుతోఁ గూడనే), తద్గతవికారములు = ఆమనస్సు నకు సంబంధించిన సర్వవికారములును (లేక మనోవికారరూప మగుప్రకృతియును), కడున్=మిగుల, పొలియున్=నళించును.

తా. ఈవిధముగా మనస్సు నశింపఁగానే సూర్యుఁడస్తమించునప్పుడాతని కిరణములు తోడనే యస్తమించునట్లు, జ్ఞానకర్మేంద్రియము లన్నియు తోడనే నశించును.

శా. నానాకర్మజవాసనాన్వితమనోనాశంబుఁ గాఁ కున్న బ్ర
హ్మానందానుభవంబు గల్గునె యనాయాసంబుగా నిప్పు డీ
యాన్మానందాంబుధి నోలలాడకయ బాహ్యాభ్యంతరార్థానుసం
ధానోద్భూతనితాంతదుఃఖమయసంతాపంబు చెల్లారునే? 62

టీ. నానా...శంబు-నానా = అనేకవిధములైన, కర్మజ = కర్మలవల్ల పుట్టిన, వాసనా=సంస్కారములచే, అన్విత=కూడిన, మనోనాశంబు = మనస్సుయొక్క వినాశము, కాకున్నన్ = కాకపోయినయెడల, బ్రహ్మానందానుభవంబు = బ్రహ్మానందమునొక్క యనుభవము, కల్గునె = కలుగునా (కలుగనేరదు), ఇప్పుడు, అనాయాసంబుగాన్=కష్టము లేకుండ, అయ్యానందాంబుధిన్ = ఆబ్రహ్మానందసముద్రమునందు, ఓలలాడకయ = మునుంగకుండిన, బాహ్య...తాపంబు-బాహ్య = వెలుపలనున్నట్టియు, అభ్యంతర = లోపలనున్నట్టియు, అర్థ = విషయములయొక్క, అనుసంధాన = "నాది" అను ధ్యానముచేత, ఉద్భూత = పుట్టిన, నితాంత=అధికమైన, దుఃఖమయ సంతాపంబు= దుఃఖరూపమైన సంతాపము, చెల్లారునే (చెల్లారదనుట).

తా. ఈవిధముగా మనస్సు నశింపకుండిన బ్రహ్మానందానుభవము కలుగదు. అట్టి యనుభవము కలుగకున్న సనాదినుండియు లోపల వెలుపల నుండు సర్వనిర్ణయముల నభిమానించుటవలన కలుగుదుఃఖములును ఆదుఃఖములే స్వరూపముగాఁ గల తాపత్రయములును నశింపవు.

అవ. ఇట్లు సయుక్తికముగా సదృష్టాంతముగా సఫలముగా నమనస్కయోగమును నిరూపించి దాని నుపసంహరించుచున్నాఁడు:—

వ. అని మఱియు నిట్లనియెఁ; బరమభాగవతోత్తమా! నీవు దేహావ్యక్తి రిక్తుం డవగుటంజేసి జన్మాస్తిత్వవృద్ధిపరిణామాపక్షయ వినాశంబులును, బాల్యకౌమారయౌవనజరావస్థలును, వర్ణాశ్రమకులగోత్ర నామరూపదేశకాలాదికంబులును, స్థూలత్వకృశత్వదీర్ఘత్వహ్రస్వత్వ సీలత్వరక్తత్వాదికంబులును, నిరింద్రియుండ వగుటంజేసి వచనాదానగమనవిసర్గానందకర్మంబులును, శబ్దస్పర్శరూపరసగంధవిషయ సంగంబును, నప్రాణుండ వగుటంజేసి చలనధావనకంపనాకుంచన ప్రసారణాదికంబులును, క్షుత్పిపాసాదికంబులును, నమనస్కుండ

వగుటంజేసి సంకల్పవికల్పంబులును, రాగద్వేషకామక్రోధలోభ మోహమదమత్సరేర్ష్యాసూయాదంభదర్పాహంకారేచ్ఛాతృష్ణావిచి కిత్సాలజ్జాదయా భయ శోకధైర్యాధైర్యదైన్యాదికంబులును,నిత్యా నిత్యవస్తు వివేకవైరాగ్య శమదమోపరతితితిక్షా శ్రద్ధా సమాధాన ముముక్షుత్వశ్రవణమనన నిదిధ్యాసనజ్ఞానాదికంబులును, ధీనిలక్ష ణుండవు నిరహంకారుండ వగుటంజేసి వక్తృత్వదాతృత్వగంతృత్వ విసర్జయితృత్వానందయితృత్వంబులును, శ్రోతృత్వ స్పష్టృత్వ ద్రష్టృత్వ రసయితృత్వ ఘ్రాతృత్వంబులును, గర్తృత్వభోక్తృత్వ స్మర్తృత్వ జ్ఞాతృత్వమంతృత్వాహంతృత్వ ప్రమాతృత్వధ్యాతృత్వా దికంబులును నీకు లేవు; నీవు కేవల శుద్ధచిద్రూపప్రత్యగభిన్నబ్రహ్మ చైతన్యప్రకాశమాత్రుండవు గావున నేను శరీరేంద్రియప్రాణ మనోబుద్ధిచిత్తాహంకారంబులును గాను; స్వయంప్రకాశసచ్చిదానంద స్వరూపమాత్రుండ నని నిన్ను నీవు విలోకించుసమాధిసమయం బున సకలవికారసమన్వితమనోరహితుండవు గావే! భూతభవిష్య ద్వర్తమానకాలంబుల నిర్వ్యాఘంబునఁ బ్రకాశించుటవలన నిరతం బును నిర్వికల్పుండవై యేకరూపుండవై యుండుటగాదె సర్వ వికారశూన్యసహజాత్మనస్కరాజయోగసమాధి యని తెలిపినం దెలిసి మానుమంతుండు సీతాకాంతున కిట్లనియె. 63

టీ. అని = ఇట్లుపదేశించి, మటియుంక, ఇట్లనియెక, పర...త్తమా-పరమ = శ్రేష్ఠ మైన, భాగవత = భగవద్భక్తులలో, ఉత్తమా = శ్రేష్ఠుఁడైనవాఁడవు, నీవు, దేహ వ్యతిరిక్తుండవు-దేహ = దేహమునకంటె, వ్యతిరిక్తుండవు = వేఱుగువాఁడవు, అగుటంజేసి= కాఁబట్టి, జన్మా...లును-జన్మ = పుట్టుక, అస్తిత్వ = ఉండుట, వృద్ధి = వృద్ధిఁబొందుట, పరిణామ = పరిణామమునుబొందుట, అపక్షయ=క్షీణించుట, వినాశంబులును = నాశము అనువికారములును, బాల్యకౌమారవయోజరావస్థలును = బాల్యము కౌమారము వయస్సు ముదుసలితనము అను నవస్థాభేదములును, వర్ణా...లును-వర్ణ = బ్రాహ్మణాదిజాతులును, ఆశ్రమ=బ్రహ్మచర్యాద్యాశ్రమములును, కుల = వంశములును, గోత్ర = కాశ్యపభార ద్వాజాది గోత్రములును, నామ = రామకృష్ణాదినామములును, రూప = రక్తనీలపీతాది రూపములును, దేశ = రాష్ట్ర గ్రామాదిభేదంబులు గలస్థలములును, కాల = భూత భవిష్యద్వర్తమానాదికాలములును, ఆదికంబులును=మొదలగునవియం, స్థూలత్వ...లును-స్థూలత్వ = లావుగా నుండుట, కృశత్వ = సన్నముగా నుండుట, దీర్ఘత్వ = పొడవుగా

నుండుట, హ్రస్వత్వ = పొట్టిగా నుండుట, నీలత్వ = నలుపుగా నుండుట, రక్తత్వ = ఎఱ్ఱగా నుండుట, ఆదికంబులును = మొదలగునవియును, నిరింద్రియుండవగుటంజేసి = ఇంద్రియములు లేనివాఁడ వగుటచే, వచ...లును - వచన = మాటలాడుట, ఆదాన = ఇచ్చుట పుచ్చుకొనుట, గమన=నడచుట, విసర్గ = మలమూత్రములు విడుచుట, ఆనంద= విషయానందములు అనుభవించుట, కర్మంబులును = అనుపనులును (ఇవి కర్మేంద్రియ కార్యములు.), శబ్ద...బును-శబ్ద = శబ్దము, స్పర్శ=స్పర్శము, రూప = రూపము, రస= రుచి, గంధ = వాసన, విషయ = అనువిషయములతో, సంగంబును = కూడికయును, అప్రాణుండ వగుటంజేసి = ప్రాణములు లేనివాఁడ వగుటచేత, చలన...లును, చలన = కదలుట, ధావన = పరుగెత్తుట, కంపన = వణఁకుట, ఆకుంచన=వంచుట, ప్రసారణ= చాచుట, ఆదికంబులును = మొదలగునవియును, క్షుత్పిపాసాదికంబులును - క్షుత్ = ఆఁకలి, పిపాస = దప్పి, ఆదికంబులును = మొదలగునవియును, అమనస్కుండవగుటం జేసి=మనస్సు లేనివాఁడ వగుటచే, సంకల్పవికల్పంబులును, రాగ...లును-రాగ = తన కున్నవాని ననుభవించుటయం దిచ్ఛ, ద్వేష = విరోధము, కామ = కోరిక, క్రోధ = కోపము, లోభ = అత్యాశ, మోహ = భ్రాంతి, మద=మదము, మత్సర=మాత్సర్యము, ఈర్ష్య = ఓర్వలేనితనము, అసూయ = తనకంటె నధికుఁడగువానిని జూచి సహింపలేక వానియందు దోషము నారోపించు దుర్గుణము, దంభ = డంబము, దర్ప = గర్వము, అహంకార=అభిమానము, ఇచ్ఛా = సంకల్పము, తృష్ణ = ఆశ, విచికిత్సా = సంశయము, లజ్జా = సిగ్గు, దయా = దయ, భయ=భయము, శోక=దుఃఖము, ధైర్య = ధైర్యము, అధైర్య = ధైర్యము లేకపోవుట, దైన్య = దీనత్వము, ఆదికంబులును = మొదలగునవి యయును, నిత్య...లును-నిత్య = (బ్రహ్మము) నిత్యము, అనిత్య = (ప్రపంచము) అనిత్యము అను, వస్తు = వస్తువులయొక్క, వివేక = యథార్థజ్ఞానము, వైరాగ్య=విషయములయం దిచ్ఛ లేకపోవుట, శమ=మనోనిగ్రహము, దమ = ఇంద్రియనిగ్రహము, ఉపరతి=చిత్త శాంతి, తితిక్ష=శీతోష్ణాదులయోర్పు, శ్రద్ధా = గురువేదాంత వాక్యములయందు శ్రద్ధ, సమాధాన = ఆయుపదేశములయందలి విశ్వాసము, ముముక్షుత్వ = మోక్షమునందలి దృఢానురాగము, శ్రవణ = వినుట (బ్రహ్మమునుగూర్చి వేదాంతశాస్త్రములను వినుట), మనన = వినినవిషయమును యుక్తుల ననుసరించి విచారించి సిద్ధాంతము చేసికొనుట, నిదిధ్యాసన = (సిద్ధాంతముచేసిన జీవబ్రహ్మైక్యమును రెండవతలంపు లేకుండ) ధ్యానము చేయుట, జ్ఞాన=అపరోక్షజ్ఞానంబును, ఆదికంబులును = మొదలగునవియును, ధీవిలక్షణుం డవు-ధీ=బుద్ధికంటె, విలక్షణుండవు = వేఱైన వాఁడవు, నిరహంకారుండవు=అహంకారము లేనివాఁడవు, అగుటంజేసి=ఐయుండుటవలన, వక్తృ...లును-వక్తృత్వ=చెప్పువాఁడుగా నుండుట, దాతృత్వ=ఇచ్చువాఁడుగా నుండుట, గంతృత్వ=నడచువాఁడుగా నుండుటయు,

విసర్జయిత్రృత్వ=మలమూత్రములు విడుచువాఁడుగా నుండుటయు, ఆనందయిత్రృత్వంబులును = ఆనందించువాఁడుగా నుండుటయును, శ్రోత్ర...లును-శ్రోత్రృత్వ=వినువాఁడుగా నుండుటయు, స్పృష్టృత్వ=స్పృశించువాఁడుగా నుండుటయు, ద్రష్టృత్వ=చూచువాఁడుగా నుండుటయు, రసయిత్రృత్వ=రుచిచూచినవాఁడుగా నుండుటయు, ఘ్రాతృత్వంబులును= వాసన చూచువాఁడుగా నుండుట అనుభవియు, కర్తృ...లును-కర్తృత్వ=చేయువాఁడుగా నుండుట, భోక్తృత్వ = అనుభవించువాఁడుగా నుండుట, స్మర్తృత్వ = స్మరించువాఁడుగా నుండుట, జ్ఞాతృత్వ = తెలిసికొనువాఁడుగా నుండుట, మంతృత్వ = సంకల్పించువాఁడుగా నుండుట, హంతృత్వ = సంహరించువాఁడుగా నుండుట (లేక, అహంకర్తృత్వ = అహంకారము గలవాఁడుగా నుండుట), ప్రమాతృత్వ = ప్రమాణములచే విషయముల నిర్ణయించువాఁడుగా నుండుట, ధ్యాతృత్వ = బుద్ధిచే ధ్యానించువాఁడుగా నుండుట, ఆదికంబులును = మొదలగునవియును, నీకు, లేవు, నీవు, కేవల... డవు-కేవల = ఏక మైనట్టియు, శుద్ధ = నిర్మలమైనట్టియు, చిద్రూప = జ్ఞానస్వరూపుఁడైనట్టియు, ప్రత్యక్ = కూటస్థునికంటె, అభిన్న = వేఱుగాని, బ్రహ్మ చైతన్య = పరబ్రహ్మరూపమగు జ్ఞానమొయొక్క, ప్రకాశమాత్రుండవు = ప్రకాశమే యైన వాఁడవు, కావున = కాఁబట్టి, నేను, శరీర...గాను - శరీర = శరీరంబు, ఇంద్రియ =ఇంద్రియములును, ప్రాణ = ప్రాణంబులును, మనః = మనస్సును, బుద్ధి = బుద్ధియును, చిత్త = చిత్తంబును, అహంకారంబులును = అహంకారంబును, కాను = కానేరను, స్వయం...నని-స్వయంప్రకాశ = స్వప్రకాశరూపుఁడైన, సత్ = సత్యము, చిత్ = జ్ఞానము, ఆనంద = ఆనందము, స్వరూపమాత్రుండ నని = స్వరూపముగాఁ గలవాఁడను అని, నిన్నిక = నీయథార్థస్వరూపమును, నీవు = నీవు స్వయముగా, విలో...నక - విలోకించు = చూచునట్టి, సమాధిసమయంబునక = యోగనిష్ఠాకాలమునందు, సక... డవు-సకల=సమస్తమైన, వికార = వికారములతో, సమన్విత = కూడిన, మనోరహితుండవు=మనస్సు లేనివాఁడవు. కావే = కాకుందువా (అగుదు వనుట), భూ...లక-భూత= జరిగినట్టియు, భవిష్యత్ = జరుగఁబోవునట్టియు, వర్తమాన = జరుగుచున్నట్టియు, కాలంబులక = కాలములయందు, ఇవ్విధంబునక = ఈవిధముగా (అనఁగాఁ మనస్సు లేనివాఁడవై), ప్రకాశించుటవలనక = ప్రకాశించుచుండుటచేత, నిరంతరంబును = ఎల్లప్పుడును, నిర్వికల్పుండవై = సంకల్పము వికల్పము లేనివాఁడవై, ఏకరూపుఁడవై = అద్వితీయుఁడవై, ఉండుటకాదే = ఉండుటేకదా. (యథార్థస్థితిలో నెప్పుడును నీకు మనస్సే లేదనుట దృష్టాంతమేకదా యనుట.) సర్వ...ధియని-సర్వవికారశూన్య=సమస్త వికారములు లేని, సహజ = స్వభావసిద్ధమైన, అమనస్క = మనస్సు లేని, రాజ యోగ = రాజయోగమొయొక్క, సమాధియని = నిష్ఠ (స్వభావముగా మనస్సు లే దని,

యొఱుంగుటయే యమనస్కయోగసమాధి) యని, తెలిపినన్ = తెలియఁజేయఁగా, తెలిసి = తెలిసికొని, హనుమంతుండు = ఆంజనేయుఁడు, సీతాకాంతునకున్ = శ్రీరామచంద్రునకు, ఇట్లనియెన్ = ఈక్రిందివిధముగా చెప్పెను.

తా. ఓపరమభాగవతోత్తమా! ఈవిషయమును ననుభవమునఁ జెప్పెదను వినుము. నీవు దేహేంద్రియాదులకు సాక్షి వగుటచే వానికంటె వేఱని చెప్పియున్నాను. నీవును సాంఖ్యయోగానుభవముచే నట్లే తెలిసికొని కూడనున్నావు కదా! ఆకారణమువలన దేహాభిన్నుఁడ వగుటచే పుట్టుట మొదలగు షడ్వికారములును బాల్యాద్యవస్థలును పొడవు పొట్టి మొదలగు సంస్థానభేదములును నీకు లేవు. ఇంద్రియముల కంటె వేఱగుటచే మాటలాడుట ఇచ్చిపుచ్చుకొనుట మొదలగు కర్మేంద్రియకర్మలును జ్ఞానేంద్రియకర్మ లగుశబ్దాదివిషయ సంబంధంబులును (అనఁగా శబ్దాదివిషయగ్రహణములును) నీకు నుండవు. ప్రాణములకంటె నన్యుఁడవు. కావున కదలుట పరుగెత్తుట ఱెప్పలు వంచుట చూచుట మొదలగునవియును, ఆఁకలియుం దప్పియుం నీకుఁ గల్గవు. మనస్సునకంటె బరుఁడ వైనకారణంబున సంకల్పవికల్పములును, కామక్రోధములును, అసూయ ఈర్ష్య రాగద్వేషములు అభిమానము మొదలగు దుర్గుణములును, సాధనచతుష్టయసంపత్తి మొదలగుసద్గుణములును నీకు సంభవింపవు. మఱియును నీవు బుద్ధ్యహంకారములు కాకపోవుటచే వక్తృత్వము (వాగింద్రియకర్మ మగుమాటలాడుటను జేయువాఁడుగా నుండుట, అనఁగా మాటలాడువాఁడుగా నుండుట) దాతృత్వము (పాణీంద్రియకర్మ మగు నిచ్చిపుచ్చుకొనుటను చేయువాఁడుగా నుండుట) మొదలగునవియు, శ్రోతృత్వము (శ్రవణేంద్రియకర్మ మగు వినుటను జేయువాఁడుగా నుండుట), స్పృష్టృత్వము (త్వగింద్రియకర్మ మగు స్పృశించుటను జేయువాఁడుగా నుండుట) మొదలగు జ్ఞానేంద్రియకర్మ కర్తృత్వములను, కర్తృత్వము (నేను చేయుచున్నాను' అని సంకల్పపూర్వకముగాఁ జేయువాఁడుగా నుండుట), భోక్తృత్వము (అనుభవించువాఁడుగా నుండుట), స్మర్తృత్వము (స్మరించువాఁడుగా నుండుట), జ్ఞాతృత్వము (జ్ఞానముచేఁ దెలిసికొనువాఁడుగా నుండుట), మంతృత్వము (సంకల్పించువాఁడుగా నుండుట), హంతృత్వము (అభిమానించువాఁడుగా నుండుట), ప్రమాతృత్వము (ప్రమాణముచేఁ బదార్థముల నిర్ణయించువాఁడుగా నుండుట), ధ్యాతృత్వము (ధ్యానముచేయువాఁడుగా నుండుట) మొదలగునవియుం నీకు తటస్థింపవు. నీవు పరిశుద్ధుఁడవు. బ్రహ్మప్రకాశమే స్వరూపముగాఁ గలవాఁడవు. కావున "నేను దేహేంద్రియాదులు కాను. శుద్ధబ్రహ్మరూపుఁడను" అని యాత్మావలోకనముఁ జేయుసమాధి సమయమున "నీకు మనస్సులేదుకదా! మనస్సు లేకపోయిన సంకల్పాది వికారములు లేవు కదా! నీవు త్రికాలములయందు నిట్టే యుంన్నావు కదా! ఎప్పుడు

నిట్లే మనోరహితుఁడవై యుండుటవలన నీకు నమనస్క-సమాధి స్వతస్సిద్ధమే కదా! కావున దీనిని సాధించుటకు నితరసాధనములతోఁ బని లేదు కదా! ఎప్పుడును నిర్వికల్పరూపముతో నున్నా వనుట స్వభావసిద్ధ మగుటచే నమనస్క-సమాధియుఁ స్వభావసిద్ధమే యనుటకు సంశయము లేదు" అని ఓపార్వతీ! ఈవిధముగా సర్వము నుపదేశింపఁగానే సంశయావిష్టుఁడై యాహానుమంతుఁ డీక్రిందివిధముగాఁ బ్రశ్నించెను.

సమాధియందు మనస్సు కలదా లేదా యని ప్రశ్న వేయుట

అవ. ఇట్లు పరమేశ్వరుఁడు పార్వతికి అమనస్క-యోగోపదేశప్రకారము నెఱిం గించి దానిని మఱింత దృఢముఁ జేయుటకై హానుమత్ప్రశ్నస్వరూపమును దెలుపు చున్నాఁడు:—

క. ఇది యది యనాత్మ నేఁ గా
నిది బ్రహ్మము నే నటంచు నెఱుఁగునపుడు నె
మ్మది కలదో లేదో యిది
విదితంబుగఁ దెలియఁజెప్పవే శ్రీరామా! 64

టీ. శ్రీరామా-శ్రీ = బ్రహ్మజ్ఞానసంపన్నుఁడవైన, రామా = రఘురామా, ఇది = ఈకానవచ్చునది, అది = ఆలోనిప్రపంచమును, అనాత్మ = ఆత్మకాదు, నేఁగాను, (కావున ఈయనాత్మపదార్థములు నాస్వరూపములు కావు.) ఇది = అపరోక్షజ్ఞానమువలన గోచర మైన ఈవస్తువు, బ్రహ్మము = పరబ్రహ్మము, నే నటంచుక్ = ఈబ్రహ్మము నే 'నేను అని. ఎఱుఁగునపుడు = తెలిసికొనునప్పుడు, నెమ్మది = మనస్సు, కలదో లేదో = ఉన్నదా లేదా? ఇది = ఈవిషయమును, విదితంబుగక్ = స్పష్టముగ, తెలియక్ = తెలియునట్లుగా, జెప్పవే = జెప్పుమా.

శా. "ఇది యనాత్మ, ఇది నేను కాను, ఇది బ్రహ్మము, ఇది నేను" అని విభా గించి తెలిసికొనునప్పుడు మనస్సు ఉన్నదా లేదా? ఓ శ్రీరామాచార్య! ఈవిషయమును విశదముగా నిరూపింపవలయును.

వ. సమాధియందు మనంబు గలదంటేని. 65

టీ. సమాధియందుక్ = యోగనిష్ఠయందు, మనంబు = మనస్సు, కలదంటేని = ఉన్న దని చెప్పినయెడల.

శా. అందు "సమాధిలో మనస్సు కలదు" అని చెప్పినయెడల.

అవ. ఇట్లు ప్రశ్నించి మొదటిపద్యమున దోషమును జెప్పుచున్నాఁడుఁ—

సీ. మనసు గల్గిన బుద్ధియును దశేంద్రియములు
ప్రాణాదులును జతపడి వసించు
నవియు నిస్థూలదేహాంబును విడిచియుం
డవు గాన నదియు నుండంగ వలసె
ఘనకారణము లేనికార్యంబు లిల లేవు
కావున వానినిల్కడయు నొప్పు
మూఁడుమేనులనంటి మొదలును దుది లేని
సంసార మంత యచ్చముగ నుండు

తే. నట్లు లుండినచో సహజామనస్క—
రాజయోగసమాధి నిరంతరంబు
నెవ్విధంబున సిద్ధించు నెంచి చూడ
జానకీరామ! దేవతాసార్వభౌమ! 66

టీ. దేవతాసార్వభౌమ = దేవతలలోశ్రేష్ఠుఁడవగు, జానకీరామ = సీతారామా! మనసు = మనస్సు, కల్గినట్ = ఉండెనేని, బుద్ధియును = నిశ్చయాత్మకమైనబుద్ధియును, దశేంద్రియములు = పదియింద్రియములును, ప్రాణాదులును = ప్రాణాదిదశవాయువులును (అనఁగా సూక్ష్మశరీరమంతయును), జతపడివసించుట్ = కూడనేయుండును, అవియంట్ = ఆబుద్ధ్యాదులు, ఈస్థూలదేహాంబుట్ = ఈస్థూలశరీరమును, విడిచియుండవుగానట్, అదియట్ = ఆస్థూలదేహముకూడ, ఉండంగవలసెట్ = ఉండవలసివచ్చును, ఇలట్ = ఈభూమియందు, ఘనకారణము లేని-ఘన = అధికమైన, కారణము లేని = కారణము లేకుండ, కార్యంబులు = కార్యములు, లేవుగావునను = లేవు కాఁబట్టి (అనఁగా: కారణమున్నప్పుడె దానివలనఁగార్యములు కలుగును కావున), దాని = ఆకారణశరీరముయొక్క, నిల్కడయంట్ = ఊనికియును, ఒప్పుట్ = కావలసినదియే, మూఁడుమేనులట్ = ఈవిధముగానున్న శరీరత్రయమును, అంటి = సంబంధించి, మొదలునుతుదిలేని = ఆదియం అంతంబును లేని, సంసారమంత = సంసారమంతయును, అచ్చముగనుండుట్ = చక్కఁగా నిలిచియుండును, అట్టులుండినచోట్ = ఆవిధముగా సంసార మున్నయెడల, సహజా...సమాధి-సహజ = స్వభావసిద్ధమైన అమనస్క— = మనస్సులేని, రాజ = శ్రేష్ఠమైన, యోగ = యోగముయొక్క, సమాధి = నిష్ఠ, ఎంచిచూడట్ = విచారింపఁగా, నిరంతరంబును = ఎల్లప్పుడును, ఎవ్విధంబునట్ = ఎట్లు, సిద్ధించుట్ = సిద్ధినొందును. (సిద్ధినొందనేరదనుట.)

తా. దేవతలలోశ్రేష్ఠుఁడవగు శ్రీరామా! సమాధియందు మనస్సు కలిగినదానితోఁగూడ దశేంద్రియములును ప్రాణాదులు నుండును. ఆస్థూలదేహసంబంధము విడువఁ

కావున నప్పుడు స్థూలదేహముకూడ నుండవలసివచ్చును. ఇట్లు సమాధియందు స్థూల సూక్ష్మశరీరములు రెండు నుండు ననిన వానికిఁ గారణమగు కారణశరీరముకూడ నుండ వలసివచ్చును. కారణము లేక కార్యము లుండవుక దా! ఇట్లు 'సమాధియందుమనస్సుకలదు' అనిన శరీరత్రయంబును దానిఁ బ్రయించి సర్వసంసారంబును సమాధియందుండవలసి వచ్చును. ఇట్లు సర్వము నుండిన నమనస్కసమాధి 'నేను బ్రహ్మమును' అను నపరోక్షాను భవము స్థిరము కానేరదు కదా!

వ. అట్లగుటంజేసి మనంబు లే దంచేని. 67

టీ. అట్లగుటంజేసి = కాఁబట్టి, మనంబులేపంటేని = 'మనస్సులేదు' అనినయెడల.

తా. ఈదోషమువలన 'సమాధియందు మనస్సు లేదు' అనుచెడెడల.

అవ. ఇట్లు మొదటిపక్షమున (అనఁగా 'సమాధియందు మనస్సు కలదు' అనుపక్ష మున) దోషముఁజూపి ఇప్పుడు 'సమాధియందు మనస్సులేదు' అను రెండవపక్షమునందు దోషమును జూపుచున్నాఁడు:—

మ. తనరన్నెమ్మదియంతయుం బొలియఁగాఁ దత్త్వాత్ముఁ డై యుండినం
బునరుత్థానము గల్గ దాతనికి నీపాం దొప్పిన ధ్వాత్రిపైఁ
గనఁ డాత్మానుభవంబు గాంచి యమనస్కంబెంచి బోధించుస
జ్జనులాచార్యులు గల్గ రంచు మదిలో శంకింతు సీతాపతీ! 63

టీ. సీతాపతీ=శ్రీరామా! తనరన్ = ఒప్పునట్లుగా, నెమ్మదియంతయుఁ=మనస్సం తయును, బొలియఁగాన్ =నశింపఁగా, తత్త్వాత్ముఁ డై యుండినన్ =బ్రహ్మస్వరూపుఁడై యుండినచో, ఆతనికిన్ =అట్టున్నపురుషునికి, పునరుత్థానము=మేల్కాంచుట యనునది, కల్గదు=సంభవింపదు, ఈపాందొప్పినన్ = ఇట్లుంటయే నిక్కమైనచో, ధ్వాత్రిపైన్ = భూమిమీఁద, ఆత్మానుభవంబున్ =అపరోక్షానుభవమును, కనఁడు = (ఎప్పుడును) పొంద నేరఁడు (అనుభవ మనునది మనస్సుచేతనే సాధింపఁబడవలయును. కావున నామనస్సు లేనిది యనుభవ మనుమాటయే సంభవింపదుకదా యని భావము). కాంచి = అట్టియపరో క్షానుభవమును పొంది, అమనస్కంబు = అమనస్కరాజయోగమును, ఎంచి = విమర్శించి, బోధించుసజ్జనులు-బోధించు = శిష్యులకు బోధ చేయుంనట్టి, సజ్జనులు = సత్పురుషులైన, ఆచార్యులు=సద్గురువులు, కల్గరంచున్ = ఉండనేరరని, మదిలోన్ = మనస్సునందు, శం కింతున్ = సంశయించుచున్నాను.

తా. ఓశ్రీరామా! "సమాధియందు మనస్సు లేదు" అనిన నామసమాధిస్థితునకుఁ బునరుత్థానము కల్గుటకు వీలు లేదు కదా! అట్లు సమాధినిష్ఠునకుఁ బునరుత్థానమే లేకున్న నమనస్కయోగానుభవము కలిగి దాని నుపదేశించు గురువులే భూమిపై నుండు టకు వీలులేదు.

అవ. ఇట్లు రెండవపక్షమున నొకవిరోధమును జూపి దానినాశ్రయించిన మఱి యొకవిరోధమును జూపుచున్నాఁడు:—

క. బోధాచార్యులు లే రని, సాధించిన రాజయోగిసంతతికిని ద
ద్బోధంబునకుఁ దదీయస, మాధికి బాధకము వచ్చు మది కడు లేమిన్.

టీ. బోధాచార్యులు=గురువులు, లేరు అని=లేరు అని, సాధించినన్ = యుక్తులచే సిద్ధాంతము చేసినయెడల, రాజయోగిసంతతికిని = రాజయోగము నాశ్రయించిన సత్పురుషుల సమూహమునకును, తద్బోధంబునకున్ = ఆరాజయోగోపదేశమునకును, తదీయసమాధికిన్ = ఆరాజయోగనిష్ఠకును, మది = మనస్సు, కడులేమిన్ = సంపూర్ణముగా లేకపోవుటచేత, బాధకమువచ్చున్ = బాధ వచ్చును. (అనఁగా: నప్పుడు రాజయోగులు గాని రాజయోగోపదేశముగాని రాజయోగసమాధిగాని యుండుటకే వీలు లేదు అని భావము.)

తా. వైనఁ జూపినదోషము పోవుటకై యుక్తిబలమున నెట్లో యొకవిధమున "ఆచార్యులే లేరు" అని సాధించిన-చో నప్పుడు రాజయోగులకును ఆయోగమును గూర్చినబోధకును దానిసమాధికిని బాధ వచ్చును. (అనఁగా: నది యుండుటకే వీలు లేక పోవలసివచ్చును) యోగనిష్ఠులకు మనస్సే లేదు కావున రాజయోగము నెవ్వ రుపదేశింతురు? ఉపదేశింపకుండిన శిష్యులు యోగు లెట్లగుదురు? సమాధి యెట్లు ప్రపంచమున విస్తరించును? ఇవియన్నియు "సమాధియందు మనస్సులేదు" అనిన సంభవింపదు.

అవ. ఇట్లు రెండుపక్షములను దూషించి మఱియొకపక్షము నుద్ధరించి యూహింపుచు హనుమంతుఁడు తనప్రశ్నను నుపసంహరించుచున్నాఁడు:—

వ. ఇవ్విధంబు గాక జ్ఞానవిజ్ఞానసంపన్నులైనమహానుభావులు సమాధియందుఁ గొంతతడవు మనోరహితులైయుండి కొండొకసేపునకు మేల్కాని మెలంగుదు రనినఁ బరమపదంబునొందినవారికిఁ బునరావృత్తి ప్రాప్తించు నట్లైన మోక్షంబున కనిత్యత్వంబు వచ్చు; నిట్లు బహువికల్పసమన్వితం బైనయీసంశయంబు నిశ్శేషంబుగా నివర్తించునట్లు పరమరహస్యార్థం బుపదేశించి నిరతిశయకరుణాకటాక్షవీక్షణంబుచేత ననుగ్రహింపవే యని ప్రార్థించిన నయ్యాంజనేయుని కుశలతీవ్రసూక్ష్మప్రజ్ఞావిశేషంబునకు మెచ్చి సచ్చిదానందస్వరూపాభిరామం బైనయాత్మారాముండు పరమానందభరితాంతఃకరణుండును వికసితముఖారవిందుండు నై సాదరంబుగా నిట్లనియె. 70

టీ. ఇవ్విధంబుగాక=ఇట్లు కల దనికాని లే దనికాని చెప్పక, జ్ఞానవిజ్ఞానసంపన్ను లైన-జ్ఞాన = పరోక్షజ్ఞానముచేతను, విజ్ఞాన = అనుభవజ్ఞానముచేతను సంపన్నులైన = కూడియున్న, మహానుభావులు, సమాధియందుక్ =నిర్వికల్పసమాధియందు, కొంతతడవు= కొంతకాలము, మనోరహితులైయుండి = మనస్సు లేనివారై యుండి, కొండొకసేపున కుక్ =మఱికొంతసేపటికి, మేల్కొని = సమాధిని విడిచి లేచి, మెలంగుచు రనిక్ =సంచరింతురు అని చెప్పినచో, పరమపదంబుక్ = మోక్షమును, పొందినవారికిక్, పునరావృత్తి=కొంతకాలము మోక్షమునం దుండి మఱికొంతకాలము సంసారమునం దుండుట, ప్రాప్తించుక్ = వచ్చును (లేక సంభవించును). అట్లైనక్ = అట్లు సంభవించినచో, మోక్షంబునకుక్, అనిత్యత్వంబు = వినాశిత్వము, వచ్చుక్ =సంభవించును. ఇట్లు = ఈ విధముగా, బహు...బైన-బహు = అనేకవిధము లైన, వికల్ప = దోషములతో, సమన్వి తంబైన=కూడియున్న, ఈసంశయంబు = ఈసందేహము, నిశ్శేషంబుగాక్ = మిగుల కుండఁగా, నివర్తించునట్లు = పోవునట్లు, పరను...ర్థంబు-పరమ = అధికముగా, రహ స్య=దాఁచఁదగిన, అర్థంబు = సూక్ష్మవిషయమును, ఉపదేశించి, నిరతి...చేతక్-నిరతిశయ =అన్నిటికంటె నధికమగు, కరుణా = దయతోఁ గూడిన, కటాక్షవీక్షణంబుచేతక్ =కడ గంటిచూపుతో, అనుగ్రహింపవేయని = దయ చూడుమా అని, ప్రార్థించినక్ = వేఁడు కొనఁగా, అయ్యా...నకుక్ -అయ్యాంజనేయుని=ఆయంజనేయునియొక్క,కుశల=నేర్పు కలిగినట్టియు, తీవ్ర=తీక్ష్ణమైనట్టియుం(అనఁగా చుఱుకు కలిగినట్టియు), సూక్ష్మ=సూక్ష్మమైన ట్టియుం, ప్రజ్ఞావిశేషంబునకుక్ =బుద్ధ్యతిశయమునకు,మెచ్చి,సచ్చి...డైన-సచ్చిదానంద= సత్యజ్ఞానానందము లే, స్వరూప=స్వరూపముగాఁ గలిగినట్టియు, అభిరాముండైన=మనో హరుం డైనట్టియుం (అనఁగా: పరమప్రేమాస్పదుం డైనట్టియుం బోలే సత్యజ్ఞానానంద రూపములచే మనోహరుఁడైనట్టియు), ఆత్మారాముఁడు=అంతర్యామియగు శ్రీరాముఁడు, పర...డును-పరమ=అధిక మైన, ఆనంద=శిష్యునకుఁ గలయభివృద్ధివలనం గలిగిన యానం దముచే, భరిత=నిండిన, అంతఃకరణుండును = మనస్సుకలవాఁడును, వికసిత...డునై-వికసిత=వికసించిన (అనఁగా: చిఱునగవుతోఁ గూడిన), ముఖారవిందుండనై = ముఖకమలము గలవాఁడును అగుచు, సాదరంబుగాక్ = ఆదరముతో, ఇట్లనియెక్ = ఈవిధముగా చెప్ప నారంభించెను.

తా. ఈ రెండుపక్షముల నాశ్రయింపక "జ్ఞాన విజ్ఞాన సంపన్నులగు మహాత్ములు స్వేచ్ఛాధీనముగాఁ గొంతసేపు సమాధియందు మనస్సులేనివారై యుండి మఱికొంత సేపు మేల్కొని మనస్సహితులై వ్యవహరించుచుందురు" అనిన మోక్షమునకుఁ బోయిన వారు సహితము కొంతసేపు బ్రహ్మానందము ననుభవించి మఱికొంతసేపు సంసారము ననుభవించుచుండవలయునం గదా! అట్లైన మోక్ష మనిత్యము కావలసివచ్చును. "న చ

వునరావర్తతే" "మోక్షమునకు పోయినవాఁడు మరల జన్మింపఁడు" అను శ్రుతి కప్పుడు విరోధము వచ్చును. ఇది సమ్మతము కాదు కదా! కావున నో శ్రీరామా! బహుదోషదూషితమగు నీ సంశయమును నిశ్శేషముగాఁ దొలఁగించి రహస్యార్థము నుప దేశించి కరుణచే ననుగ్రహింపుము. ఓ పార్వతీ! ఈ విధముగా నాంజనేయుఁడు ప్రశ్న నేయఁగానే యాతని తీవ్రబుద్ధికి నేర్పరితనమునకు విషయగ్రహణ సామర్థ్యమునకు విమర్శనాశక్తికి మెచ్చి కరుణాసమన్వితుఁడై యయ్యాత్మారాముఁ డిట్లని సమాధానముఁ జెప్ప నారంభించెను.

సమాధియందు మనస్సుగల్గినను తద్వికారంబు లంట వనుట

అవ. ఇట్లు హనుమంతుఁడు చేసిన ప్రశ్నమునకు శ్రీరాముఁ డుత్తరమును జెప్పు చున్నాఁడు:—

క. ఇది యిది యనాత్మ యేఁ గా
నిది బ్రహ్మము నే నటంచు నెఱుఁగునె జడమై
కదలని మది యిటు లావదిఁ
గదిసి తెలియునతఁడె స్వప్రకాశాత్ముఁ డగున్. 71

టీ. ఇది="ఈకనఁబడునది, అనాత్మ = జడమైనది, ఇది = ఈదృశ్యప్రపంచము, ఏఁగాను=నేను కాను, ఇది=అపరోక్షజ్ఞానమువలనఁ దెలియవచ్చునది. బ్రహ్మము = పర బ్రహ్మము, నే నటంచున్=ఈబ్రహ్మమునే నేను" అని, జడమై = జ్ఞానశూన్యమై, కదలని మది=చలింపనేఱని నామనస్సు, ఎఱుఁగునె=తెలిసికొనఁగలదా? (తెలిసికొనలే దనుట) ఇటులు=ఈవిధముగా "ఇది యనాత్మ, ఇది యాత్మ, నే నాత్మరూపుఁడను, అనాత్మ కాను" అని, ఆమదిన్=ఆమనస్సును, కదిసి = పొంది, తెలియునతఁడె=తెలిసికొనువాఁడె, స్వప్రకాశాత్ముఁడగున్=స్వప్రకాశస్వరూపుఁడై యున్నాఁడు.

తా. "ఇది యనాత్మ, ఇది బ్రహ్మము, నేను అనాత్మను కాను, బ్రహ్మమును" అని తెలిసికొనునప్పుడు మనస్సు కలదా? లేదా? యని ప్రశ్నఁజేసితివి కదా? వినుము. మనస్సు జడము. చైతన్యప్రధానములేక ప్రకాశింపదు. కావున పిట్టి మనస్సు "ఇది యనాత్మ" అను మొదలగు విషయముల గ్రహింపలేదు. జడమునకు జ్ఞానశక్తి లేదు కదా! కావున మనస్సు నాశ్రయించి "ఇది బ్రహ్మము" అను మొదలగు సర్వవిషయ ములను గ్రహించువాఁడు స్వప్రకాశరూపుఁడగు పరబ్రహ్మమే కావున సమాధినిగూర్చి చెప్పునపుడు మనోవిషయమగు నాక్షేపము సంభవింపదు.

అవ. ఇట్లు సంక్షేపముగా హనుమంతుని సంశయమును నివారించి "ఇట్టిప్రశ్నకే యవకాశములేదు" అనియు, "మనస్సు ఉన్నను లేకున్నను సమాధికి భంగ మేమియు రాదు" అనియు నిరూపించుచున్నాఁడు:—

చ. మనసు జడంబు దృశ్య మణుమాత్ర మసన్నియతావితర్క్యముఁ
జననవినాశయుక్తమును సంశయరూపము దీనియున్కిచే
తను సుఖచిత్ప్రకాశమయతం దగునీకుఁ గళంక మేమి చ
క్కనిశశిశృంగదోషములు గల్గునె సూర్యుని కెన్నఁడేనియున్. 72

టీ. మనసు=మనస్సు, జడంబు=జ్ఞానశూన్యమైనది, దృశ్యము = నీకు గోచరమగునది, అణుమాత్రము=అణుస్వరూపమైనది, అసత్...ముక్-అసత్ = శూన్యస్వరూపమైనది, నియత = నిశ్చయముగ (లేక నియమముగ నుండునది), అవితర్క్యముక్ = ఊహింప (లేక నిర్ణయింప) శక్యముకానిది. జనన వినాశయుక్తమును=ఉత్పత్తి వినాశములు కలది, సంశయరూపము=సందేహమే స్వరూపముగాఁ గలది (లేక ఉన్నదనికాని, లేదనికాని నిర్ణయించుటకు వీలులేనిది), దీని యున్కిచేతను=ఇది యుండుటచేత, సుఖచిత్ప్రకాశమయతక్-సుఖ=ఆనందము, చిత్ = జ్ఞానము, ప్రకాశమయతక్ = స్వయంప్రకాశము అనునవియే స్వరూపముగా, తగునీకుక్=ఒప్పుచున్న నీకు, కళంక మేమి = ఏలోపము కలుగును (ఏమియుఁ గలుగనేరదని భావము.) ఏన్నఁడేనియుంక్=ఎప్పటికైనను, సూర్యునికిక్, చక్కని శశి శృంగదోషములు-చక్కని = సొగసైన, శశి = చంద్రుని యొక్క, శృంగ=కళలయొక్క (లేక శృంగములయొక్క), దోషములు=వృద్ధిక్షయాది దోషములు (లేక ఔన్నత్య తదభావాది దోషములు), కల్గునే = కలుగనేర్చునా? (సూర్యుని తేజస్సునందలి యంశమే చంద్రునిందేరి రాత్రులయందుఁ బ్రకాశించును. ఇట్లున్నను చంద్రునకుఁ గలవికారములు సూర్యునంటవు. దీనికి చంద్రుఁడు దృశ్యమగుటయే కారణము అని తెలిసికొనవలయును.)

తా. బాగుగా విచారించిన మనస్సు జ్ఞానశూన్య మైనది. నీచేఁ బ్రకాశింపఁ జేయఁబడినది. ఈరెండు కారణములవలనను అది నీకంటె భిన్నమైనది యగును కదా. ఇట్లు లోకానుభవానుసారముగా "నీకంటె భిన్నమైన మనస్సొక్కటి యున్నది" అని తలంచినను వైన నిరూపించిన కారణమువలననే యది నీకుఁ గళంకమును గలిగింపఁ జాలదు. జడమగుటచే జ్ఞానరూపుఁడవగునీకు నే విశేషమును గలిగింపనేరదు. సర్వమును జూచు సూర్యునికిఁ బ్రపంచగతవికారము లేవియుఁ జేందనట్లు, ఆమనస్సును బ్రకాశింపఁ జేయం నీకు యథార్థస్థితిలో దానివికారము లంటకూడదు. ఇదియం లోకానుభవసిద్ధమే కదా! మఱియు కేవలలోకానుభవమును విడిచి కొంత శాస్త్రానుగుణముగాఁ జర్చించిన నామనస్సు అణురూపము కలది. "ఏపదార్థమునకు నవయవము లుండునో అపదాన

మవశ్యము నళించును" అనునియమము సర్వశాస్త్రసమ్మతమై యున్నది. ఈనియమమును బట్టి చూచిన మనస్సు ఒకప్పుడు కాకున్న మఱియొకప్పుడైనను నళించునదియే యగును. నీవు నిత్యుఁడవు కావున నామరూపాత్మకమైన నీస్వరూపమునకు వానిని కలిగింపలేము. సావయవ మగుపదార్థము నిరవయవ మగు వస్తువునకు నేవికారమును గలిగింపఁగలదు? ఇట్లుగాక యథార్థస్థితిని (వేదాంతసిద్ధాంతమును) బట్టి చూచిన నామనస్సు శూన్యరూప మైనది. "ఉన్నది అనఁగాఁ బ్రహ్మమునకంటె భిన్నముగ నున్నది" యని తలంచుటకే వీలులేనిది. సర్వప్రపంచంబును నీయందే యారోపింపఁబడియున్నది; కావున ఈమనస్సు కూడ నీకంటె నన్యము కానేరదు. మఱియు "ఉన్నదా లేదా" అనుసంశయమునకు నాశ్రయ మైనది. (లేక సందేహమే స్వరూపముగాఁ గలది.) ఈయభేదపక్షము నాశ్రయించిన "మనస్సు నిన్నేమియుఁ జేయనేరదు" అని మఱియొకమాట చెప్ప నక్కఱలేదు కదా! ఆత్మరూపమైన యాత్మ నేమిచేయఁగలదు? ఇదియునుగాక నామనస్సున కుత్పత్తి వినాశము లుండుటయుఁ, నీకు నవి లేకుండుటయుఁ-ఈకారణమువలన నశ్వర మగుమనసు శాశ్వతుండ వగు నిన్నేమియుఁ జేయలేకుండుటయు, లోకమునందుఁ గూడ ననుభవసిద్ధ మైయేయున్నది. కావున భేదాభేదపక్షములబట్టి చూచినను శాస్త్రానుభవములనుబట్టి విచారించినను ఆమనస్సు నీకు వికారకారి కానేరదు. ఇదియంత్రయుం నట్లుండ సమాధియనిన సహజస్థితియే. కావున మనస్సుగాని మఱియేదిగాని నిత్యశుద్ధబుద్ధముక్తస్వరూపుఁడ వగు నీస్వభావమునకు భంగమును కలిగింపనేరదు. కావున సమాధిని జెఱుపనేరదు. ఈకారణమువలన లోకానుభవాదులనుబట్టి "సమాధియందు మనస్సుకలదు" అని తలంచినను "సమాధియందు మనస్సులేదు. అని తలంచినను ఆసమాధికిమాత్రము భంగము కలుగదు. త్రికాలములయందును లేని కుందేటికొమ్ముతో సర్వసాక్షి యగుసూర్యునికి సంబంధము లేనట్లు, లేని నాకుందేటికొమ్మువలనఁ గలుగుదోషములు సూర్యునిఁజెందనట్లు శూన్యరూప మగు మనస్సువలనఁ గలుగుదోషములు నిన్నుఁ జెందవు కావున సమాధియందు మనస్సు వలన కలుగుచోప మేమియుంలేదు. సమాధినుండిమేల్కొనుట యనునదియుఁ గూడ లేదు. భ్రాంతికాలమున భిన్నభిన్నములుగాఁ దలంపఁబడుచున్న సర్వపదార్థములను బ్రహ్మముగా నెఱింగినపిదప నీకు విక్షోభమె కలుగదుకదా? "దేహాభిమానే గళితే విజ్ఞాతేచచిదాత్మని, యత్రయత్రమనో యాతి తత్రతత్ర సమాధయః"-"దేహాభిమానము వదలి పరబ్రహ్మమును సర్వమయునిగా నెఱింగినపిదప మనస్సు ఏద్రవ్యముపైఁ బ్రసరించినను ఆసర్వస్థలములయందును సమాధియే (నిర్వికల్పసమాధియే) యేర్పడును"అను ప్రమాణము ననుసరించి సర్వమును బ్రహ్మముగా భావించువానికి నెప్పుడును సమాధియే కావున సర్వసంశయములను విడువుము.

అవ. ఇట్లు సర్వసంశయనివారకంబగు రహస్యార్థము నుపదేశించి దానినే మఱియింత విశదము చేయుచున్నాఁడుఁ:—

తే. శశవిషాణంబునకు నాకసంబునకును
గలుగునె పొసంగ సంగంబు దలఁచి చూడ
మనమునకు సచ్చిదానందమయుఁడ వైన
నీకుఁ బొందిక యెన్నఁడేనియును గలవె? 73

టీ. తలఁచిచూడఁ=విచారింపఁగా, శశవిషాణంబునకుఁ = కుందేటికొమ్మునకును, ఆకసంబునకుఁ = ఆకాశమునకును, సంగంబు = కూడిక, పొసంగఁ = ఒప్పునట్లుగా, కలుగునే = సంభవించునా? మనమునకుఁ = మనస్సునకును (శూన్యరూపమైనమనస్సునకును), సచ్చిదానందమయుఁడవైననీకుఁ =సత్యజ్ఞానానందరూపుండవైననీకును, పొందిక=కూడిక, ఎన్నఁడేనియును గలదే = ఎప్పటికైన నున్నదా? (ఎప్పటికిని లేదనుట.)

తా. శూన్యరూపమగు కుందేటికొమ్మునకును శాశ్వతమగు నాకసమునకును సంబంధములేనట్లు జ్ఞానాజ్ఞానములలో నెప్పుడును మనస్సునకును నీకును సంబంధము లేదు.

తే. స్వప్రకాశుండ వగునిన్ను సన్మనోవి
కారములు పొందునే పటికంపుఁగొండ
నెన్నఁడేనియుఁ గలలోనఁ గన్నయట్టి
సంజకెంజాయ లంటునే యాంజనేయ! 74

టీ. ఆంజనేయా! స్వప్రకాశుండవగునిన్నుఁ = స్వప్రకాశస్వరూపుఁడవైననిన్ను, సన్మనోవికారములు-సత్ =శ్రేష్ఠమైన, మనః = మనస్సుయొక్క, వికారములు, పొందునే పొందునా? (పొందవనుట.) ఎన్నఁడేనియుఁ =ఎప్పటికైనను, పటికంపుఁగొండఁ = స్ఫటికశైలమును, కలలోనఁ, కన్నయ...యట్ట-కన్నయట్టి = చూచినయట్టి, సంజ = సంధ్యాకాలపు, కెంజాయలు = ఎఱుపు, అంటునే = అంటునా? (అంటవనుట.)

తా. ఓయాంజనేయా! కలలోఁ జూచినసంధ్యారాగము వాస్తవమగు స్ఫటికపర్వతము నంటనియట్లు అసత్యరూపమగు మనస్సువలన జనించువికారములును అసత్యరూపములే యగుటచేత నిన్నంటవు.

వ. కపీంద్రా! జడఘటపటాదియుక్తంబులైనచిద్రాచ్ఛిద్రత్వోష్ణత్వాష్ణత్వస్పృష్టిమత్వాస్పృష్టిమత్వాదివికారంబులు విశ్వప్రకాశకుండైనయాదిత్యునిం బొరయనేరనితెఱంగున నహంకారాదిమూనేంద్రియశరీరాదివిషగుణదోషంబులు స్వయంప్రకాశాత్మకుండవైన నిన్ను బొందవు; వాయుతేజోజలభూములును దత్కార్యంబులును

దనయందుఁ గలిగియుఁ దా నన్నిటియందు వ్యాపించియు నేమిటి
నంటని మింటిపగిదిఁ జిత్తాదిసర్వకారణకార్యంబులు ని న్నాశ్రయించి
నీయందు నిలిచియుండ సర్వవ్యాపకుఁడవయ్యు నసంగుండవై న
నీ వేమిటికిం జెంద వట్లగుటం జేసి. 75

టీ. కపీంద్రా=వానరశ్రేష్ఠా ! జడ...లు-జడ=జ్ఞానశూన్యములైన, ఘట = కుండ, పట = వస్త్రములు, ఆది = మొదలగువానితో; యుక్తంబులు = కూడియున్నవి, ఐన..., ఖలు-ఐన = అయినట్టి, ఛిద్రత్వ = రంధ్రములు గలిగియుండుట (లేక రంధ్రరూపము లేకుండుట), అచ్ఛిద్రత్వ=రంధ్రములు లేకుండుట (లేక రంధ్రరూపము రాకుండుట), శ్లక్ష్ణత్వ = సన్నముగా నుండుట, అశ్లక్ష్ణత్వ = లావుగా నుండుట, స్పృష్టిమత్వ=స్పృశింప నర్హమైయుండుట, అస్పృష్టిమత్వ=స్పృశింప నర్హము కాకుండుట, ఆది=మొదలయిన' వికారంబులు, విశ్వప్రకాశుండైన=సర్వప్రపంచమును ప్రకాశింపఁజేయునట్టి (అనఁగా: ఆఘటపటాదులఁ ప్రకాశింపఁజేయునట్టి), ఆదిత్యునిన్=సూర్యుని, పొరయనేరని తెఱఁగునన్ = పొందనట్లు, అహం...బులు-అహంకార=అహంకారము, ధీ = బుద్ధి, మానస = మనస్సు, ఇంద్రియ = దశేంద్రియములు, శరీర = శరీరము, ఆది = మొదలగు, విషయ = విషయములయొక్క (అనఁగా: పదార్థములయొక్క), గుణ=గుణములును, దోషంబులు = దోషములును, స్వయంప్రకాశాత్మకుండవైన = స్వయంప్రకాశరూపుఁడవైన, నిన్నుపొం దవు. వాయు...లును - వాయు = వాయువు, తేజ = అగ్ని, జల = నీరు, భూములును= భూమియను భూతములును, తత్కార్యంబులును = ఆభూతములవలనఁ బుట్టినప్రపంచం బును, తనయందుఁగలిగియున్ = తనయందుండినను, తా నన్నిఁటియందున్, వ్యాపించియున్=వ్యాపించి యుండియును, ఏమిటన్ = దేనితోను, అంటనిమింటిపగిదిన్ = సంబంధపడనియాకాశమువలె, చిత్తాది...బులు-చిత్తాది=మనస్సు మొదలయిన, సర్వ = సమస్తములైన, కారణ=కారణములును, కార్యంబులు = ఆకారణములవల్లఁజనించినప్రపంచం బును, నిన్నాశ్రయించి = పరమాత్మరూపుఁడవగు నిన్నాశ్రయించి, నీయందు నిలిచి యుండన్, సర్వవ్యాపకుండవయ్యున్ = సర్వమునందును నీవు వ్యాపించి యుండియును, అసంగుండవైనీవు = దేనితోను సంబంధపడుస్వభావములేని నీవు (అనఁగా: నీ కట్టిస్వభావము లేకపోవుటచే అట్టిస్వభావము లేకపోవుటకు సాక్షీయగుటయే కారణము; సాక్షికిని సాక్ష్యమునకును సంబంధ మెన్నటికిని కలుగదుకదా.), ఏమిటం జెందవు = దేనితోను సంబంధపడవు, అట్లగుటంజేసి = కాఁబట్టి.

తా. సూర్యునిచేఁ ప్రకాశింపఁజేయఁబడు ఘటాదుల నాశ్రయించియున్న ఛిద్రత్వము (రంధ్రరూపమై యుండుట) అచ్ఛిద్రత్వము (నీరై యుండుట) సన్నముగా నుండుట లావుగా నుండుట కాఁకుటకు శక్యమగుట కాకుండుట మొదలగు ధర్మము

లాశూర్యునిఁ జెందని విధంబున నీకు దృశ్యమగు మనస్సునకుఁగల సంకల్పాది వికార ములు ని న్నంటవు; మఱియుం పృథివ్యాపస్తేజోవాయువు లనువానివలనఁ బుట్టిన సర్వ పదార్థములును దనయందున్నను, తా నన్నిటియందు వ్యాపించియున్నను ఆకాశము వేని లోను సంబంధపడనట్లు, నీవును సర్వపదార్థములతోఁ గూడి సర్వపదార్థములకును ఆధారమై యున్నను వాని నంటవు కావున.

అవ. ఇట్లు సంశయమును నిశ్శేషముగాఁ దీర్చి యనుభవమును నుపదేశించు చున్నాఁడు:—

తే. ఇంద్రియమనంబు లటు చలియించెనేని
నేఁ జలించితి నంచు నీ వెఱుఁగఁబోకు
నిశ్చలుఁడ నంచుఁ దెలియుము నిన్నుఁ గాంచి
యవియు నతినిశ్చలము లగు నంతమీఁద. .76

టీ. ఇంద్రియమనంబులు-ఇంద్రియ=ఇంద్రియములును, మనంబులు = మనస్సును, అటు చలియించెనేనిక్ -అటు, చలియించెనేనిక్ =కదలినయెడల, ఏఁ జలించితినంచుక్ = నేను కదలితిని అని, నీ వెఱుఁగఁబోకు=నీవు తెలిసికొనవలదు. నిన్నుక్ =పరబ్రహ్మరూపుఁడ వై నన్ను (అనఁగాఁ నీయథార్థస్వరూపములు), కాంచి = చూచి, నిశ్చలుఁడనంచుక్ = నేను చలించువాఁడను కాను అని, తెలియుము=నిశ్చయించుకొనుము, అంతమీఁదక్ = పిదప, ఆవియుక్ =ఆయింద్రియాదులును, అతినిశ్చలములగుక్ = సంపూర్ణముగఁ జలింప నివియే యగును.

తా. పైకారణమువలన ఇంద్రియములుకాని మనస్సుకాని చలించినను నీవు స్వయముగా జనించినట్లు భావింపకుము. నీకు సహజస్థైర్యము నవలంబించితివేని ఆ యింద్రియాదులును కదలనేరవు. నీవు అభిమానించుటవలననేకదా సర్వముఁ బ్రవర్తించు చున్నది. కాఁబట్టి దీని చాంచల్యము ని న్నేమియుఁ జేయదని విశ్వసింపుము.

తే. ఆత్మ తేజంబు వీక్షించు నతనిమాన
సేంద్రియంబులు చేష్టల నెడల విడిచి
యొదిగి చెదరక కదలక యూరకుండు
సింగములఁ గన్న గజములభంగి ననఘ ! 77

టీ. అనఘ=ఓదోషరహితుఁడ, ఆత్మ తేజంబుక్ = స్వస్వరూపమును, వీక్షించునతని ...బులు-వీక్షించునతని=చూచువానియొక్క, మానస=మనస్సు, ఇంద్రియంబులు=ఇంద్రి యములు, చేష్టలక్ =తమతమకార్యములను, ఎడలక్ =సడలునట్లుగా, విడిచి, ఒదిగి = లీన మై, చెదరక, కదలక, సింగములక్ =సింహములను, కన్న గజములభంగిక్ = చూచిన యేనుఁగులవలె, ఊరకుండుక్ ,

తా. ఓవిశోషరహితుఁడ! సింహమును చూచిన యేనుఁగువలె, స్వస్వరూపము నవలోకించు పురుషుని చిత్తేంద్రియములు ఇటునటు దిరుగవు. బెదరవు. ఊరక యుండును. నీకు వానియం దాత్మాభిమాన ముండకపోవుటచేతను, స్వయముగాఁ దమకుఁ జనించు సామర్థ్యము లేకపోవుటచేతను అవి కదలనేరవు.

చ. అవి యచలంబు లైనయెడ నారయ వే నచలుండ నంచు నీ
ప్రవిమలదృష్టిఁ జూడకుము పావని వానిచలాచలత్వముల్
దవులవు నిన్ను నీవు సతతంబును వాని నెఱుంగుచుండుసా
క్షీవి హృదయేంద్రియావిషయకేవలనిర్గుణమూర్తి వెప్పుడున్. 78

టీ. పావని=వాయుపుత్త్రా, అరయక=విచారింపఁగా, అవి=ఆయింద్రియాదులు, అచలంబులైనయెడక=కదలకుండునప్పుడు, నేక=నేను, అచలుండనంచుక=కదలలేదు అని, నీప్రవిమలదృష్టిక=నీ=నీయొక్క, ప్రవిమల=నిర్మలమైన, దృష్టిక=జ్ఞానదృష్టిచేత, చూడకుము=విచారింపవలదు (లేక చరింపవలదు), వాని చలాచలత్వముల్=వాని కదలికయును కదలకుండుటయును, నిన్ను=బ్రహ్మరూపుఁడవైననిన్ను, తవులవు=అంటవు, నీవు, సతతంబులను=ఎల్లప్పుడు, వానిక=ఆయింద్రియాదులు (లేక వాని కదలికలు) మొదలగువానిని, ఎఱుంగుచుండు సాక్షీవి=తెలిసికొనుచుండుసాక్షీవి, ఎప్పుడును, హృదయ...ర్తివి-హృదయ=మనస్సునకు, ఇంద్రియ=ఇంద్రియములకును, అవిషయ=గోచరముకాని, కేవల=అద్వితీయమైన, నిర్గుణ=గుణశూన్యమైన, మూర్తివి=ఆకారము గలవాఁడవు.

తా. ఓ వాయుపుత్త్రా! మఱియు నా చిత్తేంద్రియాదులు నిశ్చలములై యున్నప్పుడుకూడ నీవు స్వయముగా (అనఁగా నీకే నిశ్చలత్వము కలిగినట్లు) భావింపకుము. ఆ చిత్తేంద్రియాదుల చలనముతోఁగాని నిశ్చలత్వముతోఁగాని నీకు సంబంధము లేదు. నీవు సర్వసాక్షివి. సాక్ష్యగత వికారముతో సాక్షికి సంబంధము లేదనుట యనుభవసిద్ధమేకదా! మఱియు నిర్గుణమగు నీస్వరూపము మనస్సునకుఁ గాని ఇంద్రియములకుఁ గాని గోచరమగునది కాదు.

అవం ఇట్లు జీవబ్రహ్మైక్యజ్ఞానముపలన నమస్కారయోగము సిద్ధించు ననియు, అప్పుడు మనస్సు కల దనినను లేదనినను విరోధము లేదనియుఁ జెప్పి యీవిషయమునే మఱియొకవిధముగా నిరూపించువాఁడై మొదట దృష్టాంతమును వివరించుచున్నాఁడు:—

సీ. మును దండకారణ్యమున నొక్కపుణ్యాశ్ర
మమునఁ దాపసవేష మమరఁ దాల్చి
బ్రహ్మర్షిలోకసభామధ్యమంబున
నురుసుఖాసీనత నొప్పుచున్న

నను జూడఁగాఁ గోరి మునికన్యకలు సీత
ముంచట నిడుకొని ముదిత యితఁడొ
యతఁడొ సీపతి యని యచటివారులఁ బ్రీతి
విభజించి యడుగ నవ్వెలఁది సిగ్గు
తే. కలిమి వాసల నందఱిఁ గాఁడు కాఁడ
టంచుఁ దల యూఁచుచుండి న న్గాంచినప్పు
డొకఁడ నౌఁ గాఁ డనక యూఁక కుండె నత్తె
అంగుఁ గని సంతసిల్లి రారమణు లెల్ల. 79

టీ. మును = పూర్వమున, దండకారణ్యమునక్, ఒక్కపుణ్యాశ్రమమునక్ =ఒక పవిత్రమగు నాశ్రమమునందు, తాపసవేషము = ఋషివేషమును, అమరక్ =చక్కఁగా, తాల్చి = ధరించి, బ్రహ్మ...ఖినక్ - బ్రహ్మర్షిలోక = బ్రహ్మర్షిసమూహముయొక్క, సభా=సభయొక్క, మధ్యంబునక్ = నడుమను, ఊరుసుఖాసీనతక్ -ఊరుసుఖ=మిగుల సుఖముగ, ఆసీనతక్ =కూర్చుండి, ఒప్పుచున్ననుక్ = ఉన్ననన్ను, మునికన్యకలు=ఋషి కన్యలు, చూడఁగాఁ గోరి=చూడవలయుం ననుతలంపుతో, సీతక్ = సీతాదేవిని, ముంద టక్ =తమయగ్రభాగమున, ఇడుకొని = ఉంచుకొని, ముదిత = ఓసీత, సీపతి = నీభర్త, ఈతఁడో యతఁడో, అని, ప్రీతిక్ =ప్రేమతో, అచటివారులక్ =అచ్చటనున్నమునులను, విభజించి = ప్రత్యేకముగాఁ జూపి, అడుగక్ = ప్రశ్నచేయఁగా, అవ్వెలఁది = ఆస్త్రీ (సీత), సిగ్గుకలిమిక్ = సిగ్గుచేత, వారలనందఱిక్, కాఁడుకాఁడటంచుక్ = ఈతఁడు నాభర్త కాఁడు, అని తల యూఁచుచుండి, న న్గాంచినప్పుడు = నన్నుఁజూడఁగానే, ఒకటక్ = ఒకరీతిగా, నౌఁగాఁడనక = "ఇతఁడే నాభర్త" అని కాని, "ఇతఁడు నాభర్త కాఁడు" అని కాని చెప్పక, ఊరకుండెక్, ఆరమణు లెల్లక్ = ఆకన్య లందఱును, అత్తెఱుంగుక్ = ఆవిధమును, కని = చూచి, సంతసిల్లిరి = సంతోషము నొందిరి.

తా. పూర్వమున ఋషివేషములు దాల్చి దండకారణ్యమున విహరించుచు నొక యాశ్రమమున మానులతోఁ గూడి నేను గూర్చుండియున్నప్పుడు ఋషిభార్య లందఱును నన్నుఁజూడవలయుం ననుతలంపుచే సీతనుముందిడుకొని యాప్రదేశమునకు వచ్చిరి; సీతను జూచి "ఇచ్చట కూర్చుండి యున్నవారలలో నీభర్త యెవ్వఁడు?" అని ప్రశ్నఁ జేయుచు నచ్చట నున్నమునుల వేర్వేఱఁజూపుచువచ్చిరి. ఈసీతయు "ఇతఁడు కాఁడు" అని మానుల నందఱినిషేధించుచువచ్చి నన్నుఁజూపఁగానే ఇతఁడు నాభర్త అని కాని అతఁడు నాభర్త కాఁడు అని కాని చెప్పక యూరకుండెను. దానివలన హృదయము నందలి యభిప్రాయము నెఱింగి యాఋషిపత్ను లందఱును సంతసించిరి.

అవ. ఇట్లు దృష్టాంతమునుజెప్పి దార్ష్టాంతికమును జూపుచున్నాఁడు:—

మ. స్థిరవైరాగ్యవివేకయుక్తయగుసద్బీవృత్తి యీరీతి న
ప్పరమాభాసునకాత్మచిత్సుఖరసప్రత్యక్షపర్యంతమున్
గరిమన్ దేహగతేంద్రియాసుహృదహంకారంబులం దోఁచునా
త్మగతి న్నేనది కాను గాననిన నంత న్నిల్చుఁ గాష్ఠాకృతిన్. 80

టీ. స్థిరవైరాగ్యవివేకయుక్తయగు - స్థిరవైరాగ్య=స్థిర మైన వైరాగ్యముతోను, వివేక=జ్ఞానముతోను, యుక్తయగు = కూడియున్నట్టి, సద్బీవృత్తి=శ్రేష్ఠమైన బుద్ధివృత్తి, ఈరీతిన్ = అట్లే (అనఁగా సీత నావిషయమునఁ బ్రవర్తించినట్లే), అప్పరమాభాసున కున్ = ఆశ్రేష్ఠమగు బ్రహ్మప్రతిబింబమునకు (జీవునకు), ఆత్మచిత్సుఖరసప్రత్యక్షపర్యంతమున్ - ఆత్మ = స్వస్వరూపమైన, చిత్సుఖరస = జ్ఞానానందరసముయొక్క, ప్రత్యక్ష పర్యంతమున్ =ప్రత్యక్షస్థితివఱికును, గరిమన్ = గౌరవముతో, దేహ...బులన్ -దేహ= దేహమునందును, గత=ఆదేహమునందున్న, ఇంద్రియ = ఇంద్రియములయందును, అసు= ప్రాణములయందును, హృత్ = మనస్సునందును, అహంకారంబులన్ = అహంకారమునం దును, తోఁచున్ =తోఁచునట్టి, ఆత్మరతిన్ = ఆత్మాభిమానమును, నేనది కాను కాననిన్ = ఈదేహము మొదలగునవి నాయథార్థస్వరూపములు కావు అని నిషేధించుచువచ్చి, అంతన్ = పిదప (అనఁగా బ్రహ్మసాక్షాత్కారముకలుగఁగానే), కాష్ఠాకృతిన్ =స్థంభము వలె (ఏమియుఁజేయక) నిల్చున్.

తా. పైదృష్టాంతమునందు నావిషయమున సీత యాచరించిన విధముననే వివేక వైరాగ్యసంపన్న యగుధీవృత్తి పరబ్రహ్మవిషయమున నాచరించుచు. జీవునకును బ్రహ్మ సాక్షాత్కారము కలుగునంతవఱకు దేహాదులయం దదివఱి పున్నయాత్మాభిమానమును దొలఁగించుచు "నేను దేహమును కాను! ఇంద్రియములును కాను" అనునప్పు డంతయు నాధీవృత్తి యుండును బ్రహ్మమును జూడఁగానే "ఇది నాస్వరూపము" అని కాని "ఇది నేను కాను" అని కాని చెప్పక స్థంభమువలె నూర కుండును.

అవ. ఇట్లు దృష్టాంతదార్ష్టాంతికముల వివరించి పర్యవసానమును జెప్పు చున్నాఁడు:—

తే. ఆచిదాభాసుఁ డాబుద్ధి నధిగమించి
యాత్మచైతన్యతేజంబునందుఁ దనదు
వెలుఁగు నైక్యంబుఁ జేయ ధీవృత్తి లేక
యుండఁలో దీప మున్నయట్లుండు ననఘ! 8

టీ. అనఘు = దోషరహితుఁడా, ఆచిదాభాసుఁడు = ఆజీవుఁడు, ఆబుద్ధిక్, అధిగమించి=పొంది, ఆత్మ...నందుక్-ఆత్మ=స్వస్వరూపభూతమైన, చైతన్య=జ్ఞానమనెడు, తేజంబునందుక్ = దివ్యప్రకాశమునందు, తనదువెలుఁగుక్ = తనకాంతిని (తనను), ఐక్యంబుచేయక్ = సర్వపదార్థములను క్రమముగ నిషేధించి యేకముఁ జేయఁగానే, ధీవృత్తి = బుద్ధివృత్తి, లేక = శూన్యరూపమై, ఎండలోక్, దీప మున్నయ ట్లుండుక్ = స్వరూపహీనమైయుండును.

తా ఓనిర్దోషరహితుఁడ! ఇట్లు బుద్ధివృత్తిశూన్య యై నిలుచునంతవఱకు ఆజీవుఁడును దాని నాశ్రయించి సర్వమును నిషేధించుచు వచ్చి తుదకు స్వస్వరూపభూత మగుకూటస్థచైతన్యము గానరాఁగానే తానంద్వైక్య మగును. అప్పుడు బుద్ధియుం నిశ్చలయగుటచేత నుండియు లేనిదై యెండలోని దీపమువలె స్వరూపశూన్యయై యుండును. ఇదియే సహజస్థితి కావున సమాధియందు మనస్సు కలదా లేదా! అనుప్రశ్నమునకే యవకాశము లేదు.

అవ. వైవిషయమునే మఱియొకవిధముగాఁ దెలిపి యమనసోక్-పదేశము నుప సంహరించుచున్నాఁడుఁ—

వ. ఇట్లు శరీరేంద్రియప్రాణమనోబుద్ధిసమన్వితం బైనయహంకారంబుతో సహజతాదాత్మ్యంబు గలస్వాధిష్ఠానచిదాభాసుండు నిద్రావసరంబున సర్వవ్యాపారంబులఁ జాలించి శయ్యాతలంబున స్థూలదేహాంబు డించి యింద్రియంబుల విడనాడి ప్రాణంబుల డిగ్గవిడిచి మనశ్చిత్తంబుల సహంకారంబునం దడంచియయ్యహంకృతిని ధీవృత్తియం దొఁదిగించి యంతర్ముఖుం డై యవిద్యాధిష్ఠానచైతన్యసాన్నిధ్యంబునకు సుఖంబుగా నరిగి ప్రియమోదప్రమోదాదివృత్త్యాత్మకానందమయకోశంబునం దనకు నుపాధిభూతంబై నానావిధవాసనావాసితం బగు ధీవృత్తి దిగనాడి యనాద్యనిర్వచనీయాజ్ఞానతమోభిభూతుం డై యంతట నిత్యనిరుపాధిక నిరతిశయ బ్రహ్మానుభవసాగరమగ్నుం డైన చందంబునఁ బూర్ణాధికారియై సమాధిసుషుప్తియంబున మొదల నేదృశ్యంబు గాను ద్రష్ట ననియు ద్రష్టను గాను ద్రష్ట ననువృత్తియు దృశ్యంబుగావున దీనికి ద్రష్టననియు నివ్విధంబున విజాతీయప్రత్యయ శరీరేంద్రియతిరస్కార సజాతీయప్రత్యయవ్యవహారాంగీకారపూర్వకంబుగాఁ గేవలనిజానందానుభవపర్యంతం బశేషదృశ్యవృత్తి నిషేధం బొనరించుచు ధీవృత్తిసాక్షికూటస్థ చైతన్యసాన్నిధ్యంబు

నకుఁ జనుచుండ నెప్పు డఖండసచ్చిదానంద స్వరూపాత్మ సాక్షా
త్కారం బగు నప్పుడు ప్రచండాతపమధ్య నిక్షిప్తకర్పూరదీపంబు
భంగిఁ బరిపూర్ణప్రత్యగభిన్నపరబ్రహ్మచైతన్యంబుతో నేకీభూతుం
డై యానందించు చుండు ని ట్లుండు నతండు తన్నుఁ దాఁ గనుంగొ
నుచుఁ దనకు నభిముఖుండై యుండమిం జేసి యస్మదంబు జడంబు
గావున నివాతదీపంబుభంగిఁ గదలక యుండియు సంకల్పరూపం
బుగాఁ బరిణమింపమిం జేసి లేనియ ట్లుండు నిదియే సహజామనస్క-
రాజయోగసమాధి యిదియే జీవన్ముక్తి యని యుపదేశించునెడ
నిజముఖారవిందంబు విలోకించుచు ముసిముసి నగవులునగు సీతా
దేవినెమ్మొగంబు వీక్షించి వికసితవదనకమలుం డై యవ్విశుద్ధసత్వ
బ్రహ్మైక్యజ్ఞానాకారవృత్తియే యిప్పరమపతివ్రతాశిరోమణి యగుఁ
జిమ్మి నాకు నిత్యానపాయినియు సర్వాభీష్టఫలప్రదాయినియు
వశవర్తినియు నైయుండు నే నీధీవృత్త్యధిష్ఠానవిశుద్ధచైతన్యంబు
మత్స్వరూపానుభవంబు సేయు మని జ్ఞానముద్రచే నభినయించి
చూపి క్రమ్మఱి ని ట్లనియె. 82

టీ. ఇట్లు = ఈవిధముగ, శరీర...బైన-శరీర=శరీరములతోను, ఇంద్రియ = ఇం
ద్రియములతోను, ప్రాణ=ప్రాణములతోను, మనఃమనస్సుతోను, బుద్ధి = బుద్ధితోను,
సమన్వితంబైన = కూడియున్న, అహంకారంబుతోఁ = అభిమానముతో, సహజతాదా
త్మ్యంబు - సహజ = స్వభావసిద్ధమైన (అనఁగా అవిద్యాకల్పిత మైన), తాదాత్మ్యంబు
=అభేదభావన, కలస్వాధిష్ఠాన...నుండు-కల = కలిగియున్న, స్వాధిష్ఠాన = స్వస్వరూ
పము ఆధారముగాఁగల, చిదాభాసుండు=జీవుఁడు, నిద్రావసరంబునఁ = నిద్రయందు,
సర్వవ్యాపారంబులఁ = సమస్తకార్యములను, చాలించి, శయ్యాతలంబునఁ = పడక
యందు, స్థూలదేహంబుఁ = స్థూలశరీరమును, డించి=విడిచి, ఇంద్రియంబులఁ = ఇం
ద్రియములను, విడనాడి = వదలి, ప్రాణంబులఁ, డిగ్గవిడిచి, మనఃచిత్తంబులఁ,
అహంకారంబునందుఁ = అభిమానంబునందు, అడంచి = లయము చేసి, అయ్యహం
కృతిఁ =ఆయహంకారమును, ధీవృత్తియందుఁ =బుద్ధి వృత్తియందు, ఒదిఁగించి=లీనము
గావించి, అంతర్ముఖుండై = బ్రహ్మాభిముఖుఁడై, అవిద్యా...నకుఁ -అవిద్యా=అవిద్యకు,
అధిష్ఠాన = ఆధారభూతుఁడైన, చైతన్య = బ్రహ్మమయొక్క, సాన్నిధ్యంబునకుఁ
= సమీపమునకు, సుఖంబుగాఁ, అరిగి = పోయి, ప్రియ...బునఁ - ప్రియ =
ఇష్టవస్తుసందర్శనమువలనఁ గలుగు నానందము, మోద = తత్ప్రాప్తివలనఁ గలుగు
నానందము, ప్రమోద = దాని యనుభవమువలనం గలుగు నానందము, ఆది = మొద

లైన, వృత్త్యాత్మక = మనోవృత్తులే స్వరూపముగాఁగల, ఆనంద మయకోశంబునక్ = ఆనందమయకోశంబునందు, తనకుక్, ఉపాధిభూతంబై = ఆవరణమై (అనఁగా జీవత్వ మునుగలిగించినదై) నానా...తంబు-నానావిధ = అనేకవిధములైన, వాసనా=కర్మవాస నలచేత, ఆవాసితంబు = నివసింపఁబడినది, అగుధీవృత్తిక్ = అయినట్టి బుద్ధివృత్తిని, దిగ నాడి=వదలి, అనా...తుండై-అనాది=మొదలు లేనట్టియు, అనిర్వచనీయ = "ఇట్టిది" అని చెప్పరానట్టియు, అజ్ఞానతమః = అజ్ఞానాంధకారముచే, అభిభూతుండై = తిరస్క రింపఁబడియుండియు, అంతటక్ = బుద్ధివృత్తిని విడిచినపిదప, నిత్య...గ్నుఁడు-నిత్య= శాశ్వతమైనట్టియు, నిరుపాధిక=ఉపాధిలేనట్టియు, నిరతిశయ=సర్వాధిక మైనట్టియు, బ్రహ్మానుభవసాగరమగ్నుండైనచందంబునక్ = బ్రహ్మానుభవమున మునుఁగునట్లు, పూర్ణాధి కారియై=సంపూర్ణమైనయధికారము కలిగి (అనఁగా నజ్ఞానమును ధ్వంసము చేసినపిదప), సమాధిసమయంబునక్ =నిర్వికల్పసమాధియందు, మొదలక్ = మొట్ట మొదట, నే దృశ్యం బుగానున్=నేను దృశ్యపదార్థమును (ప్రపంచమును) గాను, ద్రష్ట నని యంక్ = 'చూచు వాఁడను' అనియును, ద్రష్టనుగానున్='నేను' చూచువాఁడనుగాను, ద్రష్టనువృత్తియంక్ =నేను ద్రష్ట అనుచిత్తవృత్తియు, దృశ్యంబుగావునక్ = చూడఁబడుచున్నదియే కావున, దీనికిక్ = ఈచిత్తవృత్తికి, ద్రష్టననియంక్ =నేనే ద్రష్టను (అనఁగా సాక్షిని) అనియును, ఇవ్విధంబునక్ = ఈవిధముగా, విజా...బుగాక్-విజాతీయ = విరుద్ధజాతిగల, (అనఁగా స్వస్వరూపమునకు విరుద్ధములైన,) ప్రత్యయ =జ్ఞానములను (అనఁగా సంకల్పములను), శరీరేంద్రియ=శరీరములను ఇంద్రియములను, తిరస్కార = తిరస్కరించుటయును, సజా తీయ=సమానజాతిగల (అనఁగా స్వస్వరూపావిరుద్ధములయిన) ప్రత్యయ = జ్ఞానములను, వ్యవహార=అట్టివ్యవహారములను, అంగీకార = అంగీకరించుటయును, పూర్వకంబుగాక్ = మొదలుగా, కేవల...తంబు-కేవల = అద్వితీయమైన, నిజ = స్వకీయమైన, (అనఁగా స్వస్వరూపభూతమైన), ఆనంద = బ్రహ్మానందమయొక్క, అనుభవసపర్యంతంబు = అను భవము గలుగువఱకు, అశేష...దంబు-అశేష = సమస్తములైన, దృశ్యవృత్తి = చూడఁ బడునట్టి చిత్తవృత్తులయొక్క, నిషేధంబు = నిరాకరణము, ఒనరించుచుక్ =చేయించు, ధీవృత్తి...నకుక్-ధీవృత్తి = బుద్ధివృత్తికి; సాక్షీ=ద్రష్టయైన, కూటస్థచైతన్య = కూటస్థ బ్రహ్మమయొక్క, సామీప్యంబునకుక్ =సమీపమునకు, చనుచుండక్ =పోవుచుండఁగా, ఎప్పుడు = ఏసమయమున, అఖండ...బగుక్ - అఖండ = అపరిచ్ఛిన్న మయిన, సచ్చిదానందస్వరూప = సత్యజ్ఞానానందస్వరూపమైన, ఆత్మ = బ్రహ్మమయొక్క, సాక్షాత్కారంబగుక్ = ప్రత్యక్షమగునో, ఆప్పుడు = ఆసమయమునందు, ప్రచండ... భంగిక్ - ప్రచండ = తీవ్రమైన, ఆతప = ఎండయొక్క, మధ్య = మధ్యయందు, మోహిత = మించఁబడిన, కర్పూరదీపంబుభంగిక్ = కర్పూరదీపమువలె, పరి...బుతోక్-

పరిపూర్ణ = సర్వవ్యాపక మైనట్టియు, ప్రత్యక్ =కూటస్థునికంటె, అభిన్న = వేఱు కాన
ట్టియు, పర = ప్రపంచమునకంటె వేఱైనట్టియు, బ్రహ్మైచైకన్యంబుతోడ్క =బ్రహ్మస్వరూప
ముతో, ఏకీభూతుండై = ఐక్యమునొంది, ఆనందించుచుండుక్, ఇట్టుండునతండు=ఇట్లున్న వాఁడు, తన్ను = తన యథార్థస్వరూపమును, తాక్ = స్వయముగా, కనుంగొను చుక్ =చూచుచు, తనకుక్ (మనస్సునకు), అభిముఖుండై =ఎదురై, ఉండమిం జేసి=ఉండ కుండుటవలన, ఆమ్మనంబు=ఆమనస్సు, జడంబుగావునక్ = స్వాభావికముగా జ్ఞానశూన్య మైన దగుటచే, నివాతదీపంబుభంగిక్ = గాలిలేనిచోటనున్న దీపమువలె, కదలక యుం డియుక్, సంకల్పరూపంబుగాక్ = సంకల్పరూపముతో, పరిణమింపమిం జేసి = వెలికిరా కుండుటవలన, లేనియట్లుండుక్ = శూన్యమయినవిధమున నుండును, ఇదియే, సహజా మనస్క...సమాధి-సహజ = స్వభావసిద్ధమైన, అమనస్క=మనస్సులేని, రాజ = శ్రేష్ఠ మైన, యోగ=యోగముయొక్క, సమాధి=నిష్ఠ, ఇదిగ్నే, జీవన్ముక్తి యని=జీవన్ముక్తి యని, ఉపదేశించునెడక్ = ఉపదేశించునప్పుడు, నిజముఖారవిందంబుక్ =తన (రాముని) ముఖకమలమును, విలోకించుచుక్ = చూచుచు, ముసిముసినగవులు నగు = మందస్మిత ముచేయుచున్న, సీతాదేవి నెమ్మొగంబు = సీతాదేవియొక్క ముఖమును, వీక్షించి=చూచి, వికసి...లుండై-వికసిత = వికసించిన, వదనకమలుండై = ముఖకమలము గలవాఁడై, అవ్వి...వృత్తియే-అవ్వికుద్ధసత్వ = అనిర్మలసత్వము గలిగినట్టియు, బ్రహ్మ=పరబ్రహ్మము, ఆత్మ=తాను, ఐక్య = ఒక్కటియే అను, జ్ఞానాకార = జ్ఞానమే యాకారముగాఁగల, వృత్తియే=బుద్ధివృత్తియే, ఇప్పరమపతివ్రతాశిరోమణి = ఈపరమపతివ్రత (సీత), అగుఁ బుమ్మి=అయియున్నదిసుమా, నాకుక్, నిత్యానపాయినియుక్-నిత్య = ఎల్లప్పుడును, అన పాయినియుక్ = తొలఁగిపోనిదియుఁను, సర్వాభీష్టఫలప్రదాయినియుఁ-సర్వాభీష్ట=సర్వ విధములైనకోరికలయొక్క, ఫల = ఫలములను, ప్రదాయినియుక్ = ఇచ్చునట్టిదియును, వశవర్తినియునై =నాకుస్వాధీనమైనదియంనునై, ఉండుక్, నేక్ =నేను, ఈధీ . బుక్-ఈ =ఈవైచెప్పఁబడిన, ధీవృత్తి=బుద్ధివృత్తికి, అధిష్ఠాన=ఆశ్రయభూతమైనట్టియుఁ, విశుద్ధ = నిర్మలమైనట్టియు, చైతన్యంబుక్ = జ్ఞానమేస్వరూపముగాఁ గలవాఁడును, మత్స్వరూ పానుభవంబు-మత్ = నాయొక్క, స్వరూప = సచ్చిదానందస్వరూపముయొక్క, అను భవంబు=అపరోక్షానుభవమును, చేయుమని, జ్ఞానముద్రచేక్ = అంగుష్ఠతర్జనీసంయోగ రూపమైన చిన్ముద్రచేత, అభినయించి=అభినయముచేసి, చూపి, క్రమ్మఱిక్ = మఱియు, ఇట్లనియెక్ =ఈవిధముగాఁ జెప్పెను.

తా. భ్రాంతివశగతుఁడైనజీవుఁడు సహితము నిద్రాసమయమునందు పరబ్రహ్మమున నైక్య మగుచుండును. దేహేంద్రియాదులతోఁ గూడినయహంకారమునం దాత్మాభి మానము గలిగి ఒక్కొక్కఁడును (ప్రతిజీవుండును) జాగ్రదవస్థలయందు వ్యవహరించు

చున్నాఁడుగదా! ఇట్టివ్యవహారమును మాని స్వప్నావస్థయందు (అనఁగా నిద్రాసమయ మున) స్థూలదేహమును శయ్యపై వైచి యహంకారసహితుఁడై యంతర్ముఖముగా వెడ లును. సుషుప్త్యవస్థయం దహంకారమును గూడ బుద్ధివృత్తియం దడంచి క్రమముగా ప్రియమోద ప్రమోదరూప మగునానందమయకోశమున నాబుద్ధివృత్తిని కూడ నిలిపి బ్రహ్మమున నైక్యమునొందును. ఇట్లే భ్రాంతిరహితుం డగుయోగియం నంతర్ముఖుండైన ప్పుడు మొట్టమొదట "నేను దృశ్యపదార్థమును కాను సాక్షిని" అని మొట్టమొదట దృశ్యపదార్థముల నన్నిటిని నిషేధించును. పిదప 'నేను ద్రష్టను అనువృత్తియును దృశ్యమే కావున నదియు నేను కానేరను." అని ద్రష్టృత్వమును కూడ నిషేధించును. ఇట్లు సర్వమును నిషేధించుచు నాత్మాభిముఖుఁడై పోవఁగాఁ బోవఁగా నెప్పుడు స్వస్వ రూపావలోకనము కలుగునో యప్పుడు సర్వసంబంధవర్జితుఁడై నిర్వికారుఁడై నిలుచును. ఈవిధముగా స్వరూపావలోకనమును జేయువాఁడు మనస్సు (లేక బుద్ధి) నభిమానింపఁడు. కావున నది (మనస్సు) యుండియు లేనిదే యగును. ఎండయం దున్నకర్పూరదీపమువలె స్వరూపశూన్యమైనదే యగును. ఇదియే యమనస్కయోగము ఇదియే జీవన్ముక్తి. ఓ పార్వతీ! శ్రీరామఁ డీవిధముగా సర్వము నుపదేశింపఁగానే సీతాదేవి తనస్వరూపము నెఱిఁగింపలే దను నభిప్రాయమున చిఱునగవుతో నారామునిమొగము నవలోకించెను. దానివలన సర్వము నెఱింగి యమ్మహాత్ముఁడును నగుచు నానందముతో నయ్యాంజ నేయునిఁ జూచి ఇట్లనియె. ఓపుత్రా! మఱియొకవిశేషమును వినుము. పైవర్ణింపఁబడిన బుద్ధివృత్తియే ఈపతివ్రతాశిరోమణి; నన్నెప్పుడు విడిచియుండదు. భక్తులకు సర్వాభీష్ట ముల నొసంగుచుండును. బ్రహ్మాకారము గలబుద్ధివృత్తికి) సీతకు-మూలప్రకృతికి) నాధార భూతుఁడ నైనబ్రహ్మరూపుఁడను నేనే. దీని నంతయుం నెఱింగి వివేకయుక్తుఁడవై నా స్వరూపమును ననుభవింపుము. ఓగౌరీ! ఇట్లు సర్వము నెఱింగించి చిన్ముద్రచే జీవబ్రహ్మై క్యము నభినయించి చూపెను. మరల నీక్రిందివిధముగా నారంభించెను.

అవ. ఇట్టిమనస్కయోగమును సమగ్రముగా నుపదేశించి మంత్రపూర్వకముగా తదనుభవము నెఱిఁగించుచున్నాఁడు:—

తే. ప్రేమ మీఱంగ శ్రీరామ! రామ! రామ!
యనుచు సతతంబు మత్స్వరూపానుభవము
జేయువారలఁ దక్క నీసీత మిగుల
నెట్టివారలఁ బిక్కలఁ బెట్టు ననఘ! 54

టీ. అనఘ = ఓ పాపరహితుఁడ, ప్రేమమీఱంగ = మిగులప్రీతితో, శ్రీరామ రామరామయనుచు, సతతంబు=ఎల్లప్పుడును, మత్స్వరూపానుభవము=మత్స్వరూప

=ఆ ద్వితీయస్వరూపమునొక్క, అనుభవమున్=ఆపరోక్షానుభవమును, చేయువారలం దక్క=చేయునట్టివారలనుగాక, ఈసీత (మాయ), ఎట్టివారలన్=ఎంతసామర్థ్యముగల వారినైనను, మిగులన్=అధికముగా, చిక్కులఁబెట్టున్.

తా. ఓదోషరహితుఁడా! "శ్రీరామరామరామ" అనుమంత్రము ననుష్ఠించుచు నేపురుషుఁడు మత్స్వరూపానుభవమును జేయునో వానికి నేసమాధివిఘ్నములును రావు. ఇట్లుకాక నీక నేయన్యమార్గము నాశ్రయించినను ఈసీత వారలను కలవర పెట్టకమానదు.

అవ. మాయాప్రభావమును వివరించుచున్నాఁడు:—

సీ. ఉన్నది లే దని యూహింపఁగా నేర్చు
లేనిది కల దన లెస్స నేర్చు
నజడంబు జడ మని యూగడింపఁగ నేర్చు
జడ మజడం బని చాట నేర్చు
సుఖము దుఃఖంబుఁగాఁ జూపి చెప్పఁగ నేర్చు
దుఃఖంబు సుఖ మనఁ దొలుత నేర్చు
నిది యది గా దని యింపుగా ననఁ నేర్చు
నది యిది గా దని యనఁగ నేర్చుఁ
తే. బిదపఁ గలదియ గలదు లేనిదియ లేదు
కడఁగి యజడంబె యజడము జడ మజడము
సుఖమె సుఖము తలంప నసుఖ మసుఖము
అదిరొ యిది యిది యది యని యాడ నేర్చు. 84

టీ. ఉన్నది = సత్యమైనపదార్థమును, లే దని = అసత్యమైనదని, ఊహింపఁగా నేర్చున్=అనుమానముచే చెప్పుటకు సమర్థురాలు, లేనిది = అసత్యమైనది, కలదనన్ = సత్యమయిన దని చెప్పుటకు, లెస్సనేర్చున్=బాగుగ నేర్చును, అజడంబున్=జడముగాని పదార్థమును, జడ మని=జడపదార్థ మని, ఆగడింపఁగనేర్చున్ = అల్లరిచేయసమర్థురాలు, జడము, అజడంబని, చాటనేర్చున్=చాటిచెప్పసమర్థురాలు, సుఖమున్, దుఃఖంబుగాన్, చూపి, చెప్పఁగనేర్చున్, దుఃఖంబున్, సుఖమనన్ = సుఖమనిచెప్పుటకు, తొలుతన్ = ముఖ్యముగా, నేర్చున్, ఇది=ఈకనఁబడుచున్నపదార్థము, అదిగా దని = నీవు తలంచుచున్నది కాదు అని, ఇంపుగాన్ =యం_క్తియం_క్తముగా, అననేర్చున్, అది=ఆపదార్థము, ఇది గాదని=నీవు చెప్పినది (లేక, నీవు చూచునది) కా దని, అనఁగనేర్చున్, పిదపన్ = తర్వాత, కలదియ కలదు = సత్యమే సత్యము, లేనిదియ లేదు = అసత్యమే అసత్యము,

"నాసతో విద్యతే భావో నాభావో విద్యతే సతః"="అసత్యమునకుఁ గలిమియుం సత్యమునకు లేమియుం నెప్పటికిని లేదు" అని గీతావాక్యము. కడఁగి = చక్కఁగా, అజడంబె యజడము = చేతనమే చేతనము, జడము జడము = జడమే జడము, సుఖమే సుఖము, తలంపక్ =విచారింపఁగా, అసుఖమసుఖము = దుఃఖమే దుఃఖము, అదియే యిది = నీవు చూచునది నీవు తలంచినదియే, ఇదియది యని=నీవు చూచునదియే నీవు చెప్పుపదార్థము అని, ఆడనేర్చున్ =చెప్పఁగలఁగును.

తా. ఈసీతయొక్క సామర్థ్యము వినుము. ఉన్నపదార్థమును లేనిదానిఁగాను లేనిదాని నున్నదానినిగాను సిద్ధాంతము చేయఁగలదు. జడపదార్థమును 'చేతనపదార్థము' అనియు, చేతనము 'జడము' అనియుఁ జెప్పఁగలదు. సుఖమును దుఃఖముగాను దుఃఖమును సుఖముగాను నిరూపింపఁగలదు. 'ఇది యదికాదు' అనియు, 'అది ఇదికాదు' అనియు వాదింపఁగలదు. ఇట్లు మొట్టమొదట సర్వమును విరుద్ధముగాఁ జెప్పి తర్వాత 'ఉన్నపదార్థమే యున్నది' యనియు, 'లేనిదే లేను' అనియుం నిట్లు విశ్వమును యథార్థముఁగానే నిరూపింపఁగలదు.

అవ. ఇట్లు మాయాప్రభావమును జెప్పి కర్తవ్యము నుపదేశించుచున్నాఁడు:—

వ. అట్లు గావున నతిదుర్ఘటకారిణిఁయు బ్రహ్మైక్యవిద్యాస్వరూపిణియు మదీయయోగమాయాశక్తియు నిత్యానపాయినియుఁ బరమపావనియుఁ బ్రసన్నముఖియు నైన యీ సీతాభగవతి నభిముఖం గావించుకొనుము. నీ కతిశీఘ్రంబుగా నిత్యనిరుపాధిక నిరతిశయ నిర్మలనిజానందానుభవంబు గలుగు నయ్యుపాయంబుఁ జెప్పెద నాకర్ణింపు మని యిట్లనియె. 85

టీ. అట్లుగావునక్ =కాఁబట్టి, అతి...ణియుక్ -అతి=మిగుల, దుర్ఘటఁ=అసాధ్యములగువానిని, కారిణియుక్ =చేయఁనదియు; బ్రహ్మ...ణియుక్ -బ్రహ్మ = పరబ్రహ్మము, ఆత్మ=జీవుఁడు, ఏకత్వ = వీరలకుఁగల స్వభావసిద్ధైక్యమును, విద్యాస్వరూపిణియుక్ = తెలిసికొనునపరోక్షజ్ఞానమే స్వరూపముగాఁగలదియు, మదీయ...శక్తియుక్ -మదీయ = నాసంబంధమయిన, యోగ=ఐక్యరూపమయిన, మాయాశక్తియుక్ =మాయయైనట్టియుం, నిత్యానపాయినియుక్ = నశ్నొప్పుడు విడువనిదియు, పరమపావనియుక్ = పరమపవిత్రయుం, ప్రసన్నముఖియుక్ = అనుగ్రహయుక్తమైన ముఖము కలదియుం, ఐన...వలెక్ -ఐన=ఐనట్టి, ఈసీతాభగవతిక్ = ఈసీతాదేవిని, అభిముఖం గావించుకొనుము = నీయం దనుగ్రహము గలుగునట్లుచేసికొనుము, నీ కతిశీఘ్రంబుగాక్ = నీకు మిగుల త్వరలో, నిత్య..లుగుక్ - నిత్య = శాశ్వతమైనట్టియుం, నిరుపాధిక = ఆవరణశూన్య

మైనట్టియు, నిరతిశయ = సర్వాధికమైన, నిర్మల = పరిశుద్ధమైన, నిజ = ఆత్మరూప మైనట్టియు, ఆనందానుభవంబు=బ్రహ్మానందానుభవము, కలుగుక్ = దొరకును, అయ్యుపాయంబు = ఆమాయను స్వాధీనము చేసికొను నుపాయమును, చెప్పెదక్, ఆకర్ణింపు మని, ఇట్లు, అనియెన్.

తా. పైనిరూపించినవిధముగా అసాధ్యములగు కార్యములఁ జేయుసామర్థ్యము గలదియు బ్రహ్మాత్మైక్యమును దెలిసికొనుటయే స్వరూపముగాఁ గలదియు ఎప్పుడును నన్ను (పరబ్రహ్మమును) విడువనిదియు యోగమాయాస్వరూపిణియు అతిపరిశుద్ధయు నీయందను గ్రహదృష్టితో నున్నదియునగు నీసీతను ప్రసన్నురాలినిఁగాఁ జేసికొనుము. అట్లుచేసికొంటివేని నీకు శాశ్వతమైనట్టియుఁ బరిశుద్ధమైనట్టియు నుపాధిరహిత మైనట్టియు స్వస్వరూపానందము శీఘ్రకాలమునఁ గలుగును. అట్లు సీతకుఁ బరమానుగ్రహము కలుగునట్లు సేయుటకు నుపాయమును చెప్పెదను వినుమ.

అవ. 'శ్రీరామరామరామ' యని జపము సేయుంచు నాత్మానుభవము సేయువానిని సీత (మాయ) యేమియుఁ జేయదని ఇదివఱకె చెప్పియున్నాఁడు గదా? దానినే మం త్రార్థకథనపూర్వకముగా వివరించుచు మొట్టమొదట రామపదమున కర్థము నెఱింగించు చున్నాఁడు:—

క. గౌరీశివాదు లాత్మా, కారాకారితసువృత్తిగతి నాయందుం
జేరి రమించుచు నుండుట, కారణముగ రామపదము గలిగెన్నాకున్.

టీ. గౌరీశివాదులు-గౌరీ = పార్వతియును, శివ = ఈశ్వరుఁడు, ఆదులు=మొదలగువారు, ఆత్మా...గతిక్-ఆత్మ = ప్రత్యేకభిన్నపరమాత్మయొక్క, ఆకార = ఆకారము చేత, ఆకారిత=ఏర్పడిన, సువృత్తిగతిక్ = ధీవృత్తి నాశ్రయించి, నాయందుక్, చేరి, రమించుచునుండుట = క్రీడించుచుండుట (అనఁగా నానందము ననుభవించుచుండుట), కారణముగక్ = కారణముగా, నాకుక్, రామపదము గలిగెక్ = రామనామము వచ్చెను.

తా. ఆత్మాకారమగల చిత్తవృత్తిచే (అనఁగా 'అహం బ్రహ్మాస్మి' అనువృత్తిచే) పార్వతీపరమేశ్వరులు మొదలగుసర్వదేవతలను సర్వమునులు, ఇంత మిగిలి సర్వజ్ఞానులు సర్వకాలములయందును, నాయందే (బ్రహ్మయందే) క్రీడించుచుండుటచే 'రమయతి రమంతే అస్మిక్ ఇతి వా రామః'='క్రీడింపఁజేయువాఁడు, లేక నందఱు నీతనియందుఁ గ్రీడింతురు కావున ఈతఁడు రాముఁడు, అను వ్యుత్పత్తి నాశ్రయించి నాకు (బ్రహ్మమునకు) రామనామము కలిగెను.

ఆ. జగతి నిట్లు రామశబ్దవాచ్యుఁడ నైన
నేను బుధులు బుద్ధిమానసేంద్రి
యాంగముల ననాత్మ యని కడఁ దోయఁగ
మిగులుదును జిదాత్మ నగుచు నెపుడు. 87

టీ. జగతిక్ = భూమియందు, ఇట్లు = ఈవిధముగ, రామ .. నేను-రామశబ్ద = రామశబ్దముచేత, వాచ్యుఁడనైన నేను = చెప్పఁదగిన నేను, బుధులు=విద్వాంసులు, బుద్ధి... ములక్-బుద్ధి=బుద్ధిని, మానస=మనస్సును, ఇంద్రియ = ఇంద్రియములును, అంగములక్ = శరీరములను, అనాత్మయని = ఆత్మకాదని, కడద్రోయంగక్ =నిషేధింపఁగా, ఎపుడుక్ = ఎప్పుడును, చిదాత్మనగుచుక్ =జ్ఞానరూపుఁడ నగుచు, మిగులుదున్.

తా. ఈవిధముగా నేను రామశబ్దముచేఁ జెప్పంబడుదును; బ్రహ్మజ్ఞానులు అంతర్ముఖులై బుద్ధిమనోదేహాదుల నిరాకరింపఁగ జీవరూపుఁడనై (లేక, కూటస్థరూపుఁడనై) శేషింతును.

అవ. ఈవిధముగా రామశబ్దార్థము నెఱింగించుటచే సంక్షేపముగా మంత్రార్థమునుచెప్పి ఇప్పుడు నామత్రయమును ప్రయోగించుటయందుఁ గలయభిప్రాయవిశేషములను క్రమముగాఁ దెలుపుచున్నాఁడు:—

క. సారబ్రహ్మాకారా, కారితధీవృత్తి నాకుఁ గలుగుటవలనక్
శ్రీరామనామ మొప్పెను, శ్రీరమ్యబ్రహ్మవిద్య శ్రీయనఁ దగుటన్.

టీ. నాకుక్, సార...వృత్తి-సార = శ్రేష్ఠమైన, బ్రహ్మ=పరబ్రహ్మముయొక్క, ఆకార=స్వరూపముచేత, ఆకారిత=ఏర్పడిన (అనఁగా బ్రహ్మాకారరూపమయిన) ధీవృత్తి= బుద్ధివృత్తి, నాకుఁ గలుగుటవలనక్ =నా కుండుటచేత, శ్రీరమ్య = కాంతిచే మనోహరమైన, బ్రహ్మవిద్య=బ్రహ్మజ్ఞానము, శ్రీయనఁదగుటక్ = శ్రీశబ్దముచేఁ జెప్పఁదగియుండుటవలన, శ్రీరామనామ మొప్పెను = శ్రీరామనామము కలిగెను.

తా. ఇఁక నామత్రయప్రయోజనమును వినుము. బ్రహ్మవిద్యకు 'శ్రీ'అని పేరుండుటవలనను, నాకు బ్రహ్మవిద్య (అనఁగా బ్రహ్మాకారముగాఁ గలబుద్ధివృత్తి) నిత్యానపాయినియై యుండుటచేతను, 'మాయాసహిత (లేక మాయాభిన్న) మగు పరబ్రహ్మమా, యనునర్థమును బోధించుటకై మంత్రమున 'శ్రీరామ' యనునామము ప్రయోగింపఁబడియున్నది.

తే. తలఁప ధీవృత్తి కేప్రొద్దు ద్రష్ట నగుచుఁ
బ్రత్యగాత్ముఁడ నైననాభావ మరసి
తెలియుటకు నొప్పు మఱి యాద్వితీయరామ
నామము సరు స్వవేదాంతధామ మగుచు. 89

టీ. తలఁపఁగా=విచారింపఁగా, ధీవృత్తికిన్=బుద్ధివృత్తికి, ఏప్రొద్దు=ఎప్పుడును, ప్రత్యగాత్మునగుచున్=సాక్షియై, ప్రత్యగాత్ముండనైన=కూటస్థుండనైనట్టి, నాభావము=నాస్వభావమును, అరసి=విచారించి, తెలియఁటకున్=తెలిసికొనుటకు, మఱి=మఱియుఁ, అద్వితీయ రామనామము-అద్వితీయ=రెండవదియైన, రామనామము=రామపదము (శ్రీరామ రామ రామ అనునామములలోని రెండవరామనామము), సమస్త...చున్-సమస్త=సమస్తము లైన, వేదాంత = వేదాంతములకు, ధామమగుచున్ = స్థానమై, ఒప్పున్=ప్రకాశించు చున్నది (ప్రయోగింపఁబడుచున్నది.)

తా. బుద్ధివృత్తికి నెప్పుడును సాక్షియై నిర్వికారుండ నైయున్న నాస్వభావమును సవిశేషముగా నెఱింగి భావించుటకై (అనఁగా: నట్లు భావింపవలయునని సూచించుటకై) రెండవరామనామము ప్రయోగింపఁబడియున్నది. ఇట్లు చెప్పుటవలన 'బ్రహ్మవిద్యాసహితుండవగు నోరామశబ్దవాచ్యపరబ్రహ్మమా! నీవే వ్యష్ట్యుపాధికకూటస్థుండవు' అని యర్థమేర్పడును. ఇదియే వేదాంతసారము.

తే. ఆతతప్రత్యగాత్ముఁడ నైన నేను
బ్రహ్మరూపుఁడ నని నాస్వభావ మరసి
తెలియుటకు నొప్పు మఱి యాతృతీయరా-మ
నామము ఈరాక్షరవిలక్షణంబు నగుచు. 90

టీ. ఆతతప్రత్యగాత్ముఁడన్ - ఆతత=విస్తారమైన, ప్రత్యగాత్ముఁడన్=కూటస్థుఁడను, ఐనట్టినేను=ఐనట్టినేను, బ్రహ్మరూపుఁడ నని=పరబ్రహ్మమునే యని, నాస్వభావము - నా=నాయొక్క, స్వభావము=నిజస్థితిని, అరసి=విచారించి, తెలియుటకున్=తెలిసికొనుటకు, మఱి, ఆతృతీయరామనామము=ఆమూఁడవరామనామము, ఈరాక్షర... చున్-క్షర=క్షరమగుప్రపంచమునకంటెను, అక్షర=అక్షరుండగు జీవునికంటెను, విలక్షణంబగుచున్=వేఱై, ఒప్పున్=ప్రకాశించును.

తా. మఱియుం 'కూటస్థరూపుఁడనైన నేనే పరబ్రహ్మంబును' అని నిశ్చయించి భావించుటకై మూఁడవరామనామము ప్రయోగింపఁబడియున్నది. దీనివలనఁ గూటస్థునకును బ్రహ్మమునకును భేదము లేదు' అని యర్థమేర్పడుచున్నది. కావున 'మాయాసహిత రామశబ్దవాచ్య పరబ్రహ్మమా! నీవే కూటస్థుండవు. కూటస్థుఁడే నీవు,' అని మంత్రమున కంతయుం నర్థము.

అవ. ఇట్లు మంత్రార్థము నెఱింగించి తదుపాసనాఫలమును జెప్పుచున్నాఁడుఁ:—

తే. ప్రేమచే నట్లు శ్రీరామ! రామ! రామ!
యనుచు నన్ను భజించుమహాత్ములకును

మిగుల నిత్యానపాయిని యగుచు యోగ
సిద్ధిఁ గావించుచుండు నీశ్రీవధూటి. 91

టీ. ప్రేమచేఁ=ప్రీతితో, ఇట్లు=ఈవిధముగా నర్థజ్ఞానము గలిగి, శ్రీరామరామ రామ యనుచుఁ = శ్రీరామరామ రామ యని, నన్ను భజించుమహాత్ములకుఁ=నన్ను సేవించు మహానుభావులకు, ఈశ్రీవధూటి=ఈబ్రహ్మవిద్యాస్వరూపిణియైనసీత, మిగులఁ= అధికముగా, నిత్యానపాయిని యగుచుఁ=ఎప్పుడును విడువనిదియై, యోగసిద్ధిఁ=అమసస్కాయోగసిద్ధిని, గావించుచుండుఁ=చేయుచుండును.

తా. పైన నిరూపించినవిధముగా మంత్రార్థము నెఱింగి యర్థభావనాపూర్వక ముగా నుపాసించు మహాత్ములకు నీసీత శీఘ్రముగా యోగసిద్ధిని గలిగించును. వారి నెప్పుడును విడువక యనువర్తించుచుండును. కావున నీ మాయాశక్తిని స్వాధీనము చేసి కొనుట కిదియే (అనఁగా నన్నాశ్రయించుటయే) చక్కని యుపాయము. 'దైవీ హ్యేషా గుణమయీ మమ మాయా దురత్యయా, మామేవ యే ప్రపద్యంతే మాయా మేతాం తరంతి తే' = 'దైవియగు నీశుద్ధతత్త్వప్రధాన త్రిగుణాత్మక (అనఁగాఁ శుద్ధ తత్త్వము ప్రధానముగాఁ గల దనుటయే) కాని త్రిగుణములు నిందుఁ గలవు, ఇదియే నా యోగమాయ. దీనినిఁ దరించుట మిగులఁ గష్టసాధ్యము. అయినను నన్నాత్మరూపు నిఁగా నెఱింగి సేవించువారు ఈ మాయను సుఖముగాఁ దరింపఁగలరు.' అను వాక్య ముచే గీతాచార్యుఁ డీ విషయమునే స్పష్టము చేసియున్నాఁడు

అవ. ఇట్లు సర్వము నుపదేశిం చి యర్థవాదము నుపక్రమించుచున్నాఁడుఁ:—

ప. తలఁపం బూర్ణము నిర్వికార మగుతత్త్వం బిట్లు భాసిల్లఁగాఁ
దెలియన్నేరక మూఢులైనవరు లీదేహేంద్రియప్రాణబు
ద్ధుల నెల్లప్పుడు నిగ్రహించుటకు నెంతోరక్తులై యాత్మునిం
దెలియం జూతురు వారికిం గలుగునే ధీసాక్షీ నీక్షింపఁగన్. 92

టీ. తలఁపఁ=విచారింపఁగా, పూర్ణము=సర్వవ్యాపకము, నిర్వికారము = వికార శూన్యము, అగు తత్త్వంబు=పైన పరమాత్మస్వరూపము, ఇట్లు = ఈవిధముగా, భాసిల్లఁ గాఁ = ప్రకాశించుచుండఁగా, మూఢులైనవరులు = అజ్ఞానులైనమనుష్యులు, తెలియ న్నేరక=ఈ యథార్థస్థితినిఁ దెలిసికొనలేక, ,ఈదే...బుద్ధులఁ -ఈ, దేహ=దేహములను, ఇంద్రియ=ఇంద్రియములను, ప్రాణ=ప్రాణములను, బుద్ధులఁ =బుద్ధిని, ఎల్లప్పుడుఁ = ఎప్పుడును, నిగ్రహించుటకుఁ =నిర్బంధించుటకు (లేక, జయించుటకు), ఎంతోరక్తులై = ఎంతోప్రయత్నము చేయువారై, ఆత్మునిఁ = పరబ్రహ్మమును, తెలియం జూతురు = తెలిసికొనవలయు ననిప్రయత్నింతురుఁ వారికిఁ = అట్టివారికి, ధీసాక్షీఁ -ధీ = బుద్ధికి,

సాక్షిక్ = ద్రష్టనైన బ్రహ్మమును, ఈక్షింపఁగక్ = చూచుటకు, కలుగునే = సాధ్యమగునా, (కాదనుట)

తా. ఓ యాంజనేయా! సర్వపరిపూర్ణమగు పరబ్రహ్మతత్త్వ మాత్మభిన్నమై ప్రకాశించుచుండ నెదుటనున్న ఘటమును జూచిన ట్లా బ్రహ్మమును జిత్తేంద్రియ నిగ్రహముతోఁ బనిలేకయే చూచుటకు శక్యమైయుండ నజ్ఞానులగువారు మనస్సును ఇంద్రియములను నిగ్రహించుటకై ప్రజల ప్రయత్నములఁ జేయించు నాత్మను సాక్షాత్కరింపఁ దలంతురు. ఈ చిత్తేంద్రియములు శూన్యరూపము లగుటను దెలిసికొనలేక పీనినిగ్రహము వలననే కాని బ్రహ్మసాక్షాత్కారము కలుగదని భావించుచున్నారు. ఇట్టివారికి వేయి జన్మములకైనను బుద్ధిసాక్షిని జూడఁ దరమగునా? జ్ఞానము సమగ్రము కాక పోవుటచేఁ దరముకాదు.

క. సర్వేంద్రియములచేఁ దత్సర్వవిషయముల నెఱుంగుచందంబునఁ దత్సర్వజ్ఞు సర్వగతునిఁ, సర్వమయుం దెలియవచ్చు సమరసదృష్టిన్.

టీ. సర్వేంద్రియములచేఁ = సమస్తేంద్రియములచేతను, తత్సర్వవిషయములఁ = ఆయాయింద్రియముల విషయములను, ఎఱుఁగు చందంబునఁ = తెలిసికొనునట్లే, తత్సర్వజ్ఞుఁ = ఆ యింద్రియములను వాని విషయములనుగూడఁ దెలిసికొనునట్టి సాక్షిని, సర్వగతునిఁ = సర్వవ్యాపకుని, సర్వమయుఁ = సర్వరూపుని (బ్రహ్మమును,) సమరసదృష్టిఁ = ఐక్యజ్ఞానముచే, తెలియవచ్చుఁ = సుఖముగఁ దెలిసికొనవచ్చును.

తా. శ్రోత్రాదీంద్రియములచే శబ్దాది విషయముల నప్రయత్నముగ సనాయాసముగాఁ దెలిసికొనునట్లు సర్వవ్యాపకుఁడగు నింద్రియసాక్షిని సమరసభావనచే (అనఁగా "ప్రపంచమంతయును శూన్యము కావున సర్వమును పరబ్రహ్మమే" అను భావముచేఁ) దెలిసికొనవచ్చును కదా! ఇంతమాత్రమున కంత శ్రమ యేటికి?

సీ. ఘటశరావాదిమృత్కార్యజాతంబుల
నెంచి మృత్తిక యని కాంచుపగిది
నరులకుండలకిరీటాదిభూషణముల
స్వర్ణం బని యెఱుంగుచందమునను
నసికుంతశూలచక్రాదికంబుల నెల్ల
నిను మని యరసి కన్గొనినభంగిఁ
బొలుపారు ఫేనబుద్బుదతరంగంబుల
మంచినీ రని విలోకించురీతిఁ

తే. దనరు బహువిధపటములఁ దంతు వనుచుఁ
దెలియుకైవడి మొదలిసందియము విడిచి
భ్రాంతిని దొరంగి సర్వంబు బ్రహ్మ మనుచు
సుఖముగా సంతతంబును జూడు మనఘ! 94

టీ. అనఘ=దోషరహితుఁడ, ఘట...బులక్-ఘట=కుండ, శరావ=మూఁకుడు, ఆది=మొదలైన, మృత్కార్య=మృణ్మయపదార్థములయొక్క, జాతంబులక్=సమూహములను, ఎంచి=విభాగించి (లేక, విమర్శించి) మృత్తికయని = "ఇవి యన్నియు మృత్తికయే" యని, కాంచుపగిదిక్ = తెలిసికొనినట్లును, అమల...ముల-అమల=పరిశుద్ధమైన, కుండల = కర్ణకుండలములు, కిరీట=కిరీటము, ఆది = మొదలయినవి, భూషణములక్ = సొమ్ములను, స్వర్ణంబని="ఇవి యన్నియు సువర్ణమునకంటె వేఱుకావు" అని, ఎఱుఁగు చందంబునక్ = తెలిసికొనునట్లును, అసి...సెల్లక్ - అసి=ఖడ్గము, కుంత=బల్లెము, శూల=శూలము, చక్ర=చక్రము, ఆదికంబులసెల్లక్ = మొదలయినవాని నన్నిటిని, ఇను మని="ఇని యన్నియు నినుమే. (నామరూపములే తప్ప మఱేమియు నిం దధికము లేదు") అని, అరసి = విచారించి, కన్గొనినభంగిక్ = తెలిసికొనినట్లును, పొలు...బులక్-పొలు పారు=ఒప్పుచున్న, ఫేన=నురుగు, బుద్బుద=బుడగలు, తరంగంబులక్=అలలు అనువానిని, మంచి నీరని = శుభ్రమైనజలమే" అని, విలోకించురీతిక్ = చూచునట్లును, తనరు...ములక్-తనరు=ఒప్పుచున్న, బహువిధ=అనేకవిధములైన, పటములక్ = వస్త్రములను, తంతువనుచుక్=దారమే యని, తెలియుకైవడిక్ = నామరూపభేదములను పాటింపక గ్రహించునట్లును, మొదలి సందియము విడిచి=అనాదియగు సంశయమును ("అసత్యజడ దుఃఖాత్మకమగు ప్రపంచము సత్యజ్ఞానానంద రూపుఁడగు బ్రహ్మమే యెట్లగును" అను సంశయమును) వదలి, భ్రాంతిని దొరంగి = "ప్రపంచము వేఱు బ్రహ్మము వేఱు కావున ప్రపంచాంతర్గతుండనగు నేను (జీవుఁడు) బ్రహ్మమునకంటె వేఱు" అను భ్రాంతినివిడిచి, సర్వంబు బ్రహ్మమనుచుక్=అంతయు బ్రహ్మమే యని, సతతంబును=ఎల్లప్పుడును, సుఖముగాక్, చూడుము.

తా. కావున నో దోషరహితుఁడా! నీవు వారివలె నిరర్థకశ్రమను జెందకుము. కుండ మూఁకుడు మొదలగు మృణ్మయపదార్థముల నామరూపనిషేధపూర్వకముగా 'ఇది మృత్తిక" యని కేవల కారణమాత్ర రూపములుగాఁ దెలిసికొనునట్లును, కిరీటకుండలాది భూషణముల "ఇవి సువర్ణములకంటె వేఱు కావు. నామరూపములకంటె నిందు విశేష మేమియుం లేదు." అని తెలిసికొనునట్లును, ఖడ్గములు బల్లెములు శూలములు చక్రములు మొదలగువాని నామరూపములు నిషేధించి 'ఇవియన్నియుం నినుమ

మాత్రమే!' యని గ్రహించు విధంబునను, నురుగు బుడగలు అలలు మొదలగువానిని నీటినిగా భావించుచందంబునను, వస్త్రములన్నిఁ దంతు మాత్రంబులునుగాఁ దలంచు రీతిని, మిగుల సులభముగ "ఈ సకలప్రపంచమునంతను నామరూపములకంటె వేఱుగు పదార్థము లేదు" అనియం కావున నీ నామరూపములు సత్యములు కావు. ఘట శరావాది నామరూపములవలె నసత్యములైనవే యనియు, ఘటశరావాదులు మృత్తికకంటె వేఱు కానట్లు ఈ ప్రపంచంబును కారణమగు బ్రహ్మమునకంటె వేఱుకాదు అనియును తెలిసికొనుము.

అమ. ఇట్లర్థవాదమును ముగించి ఫలమును జూచుచున్నాఁడు :—

సీ. స్థూలశరీరంబు సుస్థిరంబుగ నుండు
సకలేంద్రియము లుపశాంతి నొందు
సన్మనఃపవనముల్ సంచలింపక యుండుఁ
గామాదిశత్రువర్గము నశించు
స్ఫురదమానిత్వాదిసుగుణము ల్నఱుకూరు
ఘనగుణానీతలక్షణము లొదవుఁ
బొలుపారు వైరాగ్యబోధోపరతులు సం
పూర్ణంబు లైమదిఁ బొదలుచుండుఁ

తే. బరమసుఖవార్ధి యుప్పొంగి పాఱుచుండు
ముందట వసించు మోహించి మోక్షలక్ష్మి
సంశయము లేక దృఢముగా సంతతంబు
సర్వమును బ్రహ్మ మని చూచు శాంతినిధికి. 95

టీ. సంశయము లేక = సందేహముమాని, దృఢముగాఁ = నిమ్మర్వగా, పతతంబుఁ = ఎల్లప్పుడును, సర్వముఁ = అంతయును, బ్రహ్మమని, చూచుశాంతినిధికిఁ = చూచు = తెలిసికొనునట్టియు, శాంతి = చిత్తశాంతికి, నిధికిఁ = స్థానభూతుఁడైనట్టియు సాధకునకు, స్థూలశరీరంబు, సుస్థిరంబుగనుండుఁ = కదలకనిలుచును. సకలేంద్రియములు = పదియింద్రియములును, ఉపశాంతినొందుఁ = తమతమవిషయములపైకుఱుకక నిలుకడను జెందును, సన్మనఃపవనముల్ -సత్ = శ్రేష్ఠమైన, మనః=మనస్సును, పవనములు = వాయువులును, సంచలింపకయుండుఁ = చలింపకనిలుచును, కామాదిశత్రువర్గము = కామక్రోధాదులు, నశించుఁ, స్ఫుర...ముల్ -స్ఫురత్ = ప్రకాశించుచున్న, అమానిత్వ = అభిమానము లేకుండుట, అది=మొదలైన, సుగుణముల్ = సద్గుణములు, నఱుకూఱుఁ = కలుగును, ఘన...ములు-ఘనగుణ=శ్రేష్ఠములైన సత్త్వరజస్తమోగుణములను, అతీత=అతిక్రమించినవానియొక్క, లక్షణములు=వృత్తులును, ఒదవుఁ = లభించును, పొలుపా...తులు-

పొలుపారు=ఒప్పారుచున్న, వైరాగ్య = విషయములందు ఇచ్ఛలేకపోవుట, బోధ=జ్ఞానము, ఊపరతులు = చిత్తశాంతి అనునవి, సంపూర్ణంబులై, మదిన్ = మనస్సునందు, పొదలు చుండున్=అభివృద్ధి చెందుచుండును, పరమసుఖవార్ధి-పరమసుఖ = పరమానందమనెడు, వార్ధి=సముద్రము, ఊప్పొంగి, పాఱుచుండున్ = ప్రవహించుచుండును, మోక్షలక్ష్మి = మోక్షమనెడు లక్ష్మి, మోహించి, ముందటన్ = ఎదుట, వసించున్=నివసించి యుండును (మోక్షము హస్తగత మగు ననుట.)

తా. ఈవిధముగా 'సర్వము బ్రహ్మమే' అని దృఢనిశ్చయము గలిగి సర్వకాల ములయందు నాత్మానుభవముఁ జేయుంశాంతిపరునకు స్థూలశరీరము స్వయముగనే నిశ్చల మగును. ఇంద్రియములు వానివానివిషయములపై కురుకక శాంతి నొందును. మనస్సు కాని ప్రాణవాయువులు కాని ఇటునటుఁ గదలవు. కామక్రోధాదులు స్వయముగా నడంగును. అమానిత్వము మొదలగుసద్గుణములు స్వయముగనే చేరవచ్చును. గుణాతీత లక్షణములు కలుగును. వైరాగ్యము, బోధ, ఊపరతి యను నీమూఁడును పరిపూర్ణములై మనసున నెలకొనును. పరమానందసముద్రము ప్రవహించును. అమ్మహాత్ముని మోక్షకాంత వరించును.

అమానిత్వాదివివరణము

1. 'అమానిత్వ మదంభిత్వ మహింసా క్షాంతి రార్జవమ్,
ఆచార్యోపాసనం శౌచం స్థైర్య మాత్మవినిగ్రహః.'
2. 'ఇంద్రియార్థేషు వైరాగ్య మనహంకార ఏవచ,
జన్మమృత్యు జరావ్యాధి దుఃఖదోషానుదర్శనమ్.'
3. 'అసక్తి రనభిష్వంగః పుత్రదారగృహాదిషు,
నిత్యం చ సమచిత్తత్వ మిష్టానిష్టోపపత్తిషు.
4. 'మయి చా నన్యయోగేన భక్తిరవ్యభిచారిణీ
వివిక్తదేశసేవిత్వ మరతి ర్జనసంసది.
5. 'అధ్యాత్మజ్ఞాననిత్యత్వం తత్వజ్ఞానార్థదర్శనమ్,
ఏతత్ జ్ఞానమితి ప్రోక్త మజ్ఞానం యదతోఽన్యథా.'

1. అభిమానము డంబము వాక్కాయకర్మములచే పరులను హింసించుట యను దుర్గుణములు లేకుండుట, ఓర్పు నిష్కపట్యము గురువులసేవించుట బాహ్యాభ్యంతర పారిశుధ్యము:స్థిరచిత్తత్వము దేహేంద్రియాదులను మోక్షార్థమున నుపయోగించుటయు.

2. ఇంద్రియ విషయములగు శబ్దాదులయం దిచ్ఛలేకపోవుట, అహంకారము లేకుండుట, పుట్టుక చావు ముసలితనము వ్యాధులు తాపత్రయము మొదలగువానివలనఁ గలుగుదోషముల నెఱింగి వానిఁ దుచ్ఛములుగా భావించుటయు.

3. పుత్రులు భార్య గృహాములు మొదలగువానియందు 'ఇవి నావి' అను నభిమానముకాని వానికిఁ గలసుఖదుఃఖములు దగినవిగాఁ భావించుటకాని లేకుండుటయుం, ఇష్టముగాని యనిష్టముగాని వచ్చినప్పుడు హర్షశోకముల నొందక సమచిత్తముతోనుండుటయుం.

4. నాయందు (కృష్ణునియందు) దృఢమై యైక్యభావనతోఁగూడిన భక్తియును, ఏకాంతదేశమున నిలిచి యాత్మభావనఁ జేయవలయుం ననుతలంపును, జనసమూహమధ్యమున నివసింప నిష్టము లేకపోవుటయుం.

శ్లో. ఎప్పుడును బ్రహ్మజ్ఞానమునందు దృఢచిత్తము గలిగియుండుటయు, బ్రహ్మజ్ఞానమువలనమాత్రమే మోక్షముకలుగుననువిషయము నెఱింగి యామోక్షమునందాశకలిగియుండుటయుం ననునీయిరువదియంను జ్ఞానసాధనము లగుటచే 'జ్ఞానము' అని చెప్పఁబడుచున్నవి. వీనికంటె భిన్నములగు నభిమానాదులు సంసారదుఃఖము గలిగించునవి యగుటచే 'అజ్ఞానము' అని చెప్పఁబడుచున్నది. అనియమానిత్వాదులు శ్రీకృష్ణపరబ్రహ్మముచే గీతలయందు వివరింపఁబడియున్నది.

గుణాతీతలక్షణములవివరణము

1. 'ప్రకాశం చ ప్రవృత్తిం చ మోహ మేవ చ పాండవ,
న ద్వేష్టి సంప్రవృత్తాని న నివృత్తాని కాంక్షతి.'

2. 'ఉదాసీనవ దాసీనో గుణై ర్యో న విచార్యతే,
గుణా వర్తన్త ఇత్యేవ యోఽవతిష్ఠతి నేఙ్గతే.'

3. 'సమదుఃఖసుఖస్స్వస్థ స్సమలోష్టాశ్మకాఞ్చనః,
తుల్యప్రియాప్రియో ధీర స్తుల్యనిందాత్మసంస్తుతిః.'

4. 'మానావమానయో స్తుల్య స్తుల్యో మిత్రారిపక్షయోః,
సర్వారమ్భపరిత్యాగీ గుణాతీత స్స ఉచ్యతే.'

5. 'మాం చ యోఽవ్యభిచారేణ భక్తియోగేన సేవతే,
స గుణాన్ సమతీత్యైతాన్ బ్రహ్మభూయాయ కల్పతే.'

1. "ఓయర్జునా! సత్త్వకార్య మగుజ్ఞానము కాని రజోగుణకార్య మగు వ్యాపారము (కర్మలు) చేయవలయుఁ ననునిచ్ఛ కాని తమోగుణకార్య మగు భ్రాంతి (లేక మూర్ఖ) కాని వచ్చినప్పుడు వాని నెప్పుడు ద్వేషింపఁడో, రానిశుభముల (జ్ఞానము మొదలగువానిని) నెవ్వఁడు కోరఁడో."

2. "మధ్యస్థునివలె స్థిరుఁడై యెప్పుడు గుణములచేఁ గదలింపఁబడక (అనఁగాఁ రాగద్వేషాధీనుఁడై చలింపఁజేయఁబడక) 'గుణములు వానికార్యములందుఁ బ్రవర్తించుచున్నవి' అని స్థిరచిత్తముతోనుండునో, యించుకయైన - నిటునటుఁ జలింపఁడో."

3. "ఎవ్వనికి సుఖదుఃఖములును మట్టిపెళ్ళ తాయి బంగారము అనునవియు (అనఁగాఁ నట్టిహీనాధికపదార్థంబులును) ప్రియాప్రియములును నిందాస్తోత్రంబులును సమానములై యుండునో పరమచిత్తశాంతి కలిగి యెవ్వఁడు జ్ఞానవంతుఁడై (లేక ధైర్యవంతుఁడై) యుండునో."

4. "పరులు తన్ను గౌరవించినను అవమానించినను ఎవ్వఁడు సమచిత్తముతోనుండునో, శత్రుమిత్రుల నెవ్వఁడు సమచిత్తముతోఁ జూచునో, యెవ్వనికి నేప్రయత్నమును కాని లేదో, వాఁడు గుణాతీతుఁడగును."

5. "మఱియు దృఢమగు నభేదభావనకలిగి న న్నెవ్వఁడు సేవించునో (అనఁగాఁ నాత్మానుభవము చేయునో) వాఁడును గుణాతీతుఁడై బ్రహ్మరూపుఁడగును."

అని గీతలయందు గుణాతీతలక్షణములు వివరింపఁబడియున్నవి.

క. రాజత్వ మమరినంతనె
భూజనములు వానిఁ జేరి పూజించుగతిఁ
రాజిలి సర్వముఁ దనుఁ గా
యోజించినయపుడె పొందు నుత్తమగుణముల్. 96

టీ. రాజత్వము = రాజుగా నుండుట, అమరినంతనె = కలుగఁగానే, భూజనములు = భువిలో నున్నమనుష్యులు, వానిఁ = ఆపురుషుని, చేరి, పూజించుగతిఁ = పూజచేయునట్లు (అనఁగాఁ గౌరవించునట్లు), రాజిలి = ప్రకాశించి, సర్వముఁ = ఈసమస్తప్రపంచమును, తనుఁగాఁ = స్వస్వరూపముగా, యోజించినయపుడె = తెలిసికొను తత్క్షణమే, ఉత్తమగుణములు = సద్గుణము లన్నియును, పొందుఁ = ఆపురుషుని చేరును.

తా. ఇంతయేల? పురుషుఁ డెట్టివాఁ డైనను వానికి రాజరికము వచ్చెనేని తత్క్షణమే సర్వజనులును వానిని సేవించునట్లు, మొట్టమొదట భ్రాంతికిఁ జిక్కియే యున్నను అమానిత్వము మొదలగుసుగుణములచే విడువఁబడియే యున్నను భ్రాంతి వదలి 'సర్వము బ్రహ్మమే' అని తెలిసికొనినతత్క్షణమే సర్వగుణములును నప్పురుషు నాశ్రయించును.

అవ. ఇట్లగుటకుఁ గారణమును జెప్పుచున్నాఁడుఁ—

తే. తరుణివేషంబుఁ గైకొన్న పురుషుఁ డరయఁ
బురుషుఁ డగుఁ గాక పరికింపఁ దరుణి యగునె
జీవభావంబుఁ జేకొన్న కేవలాత్ముఁ
డాత్ముఁ డగుఁ గాక మఱి జీవుఁ డగునె తెలియ? 97

టీ. అరయఁ = విచారింపఁగా, తరుణివేషంబుఁ = స్త్రీవేషమును, కైకొన్న పురుషుఁడు = అంగీకరించినపురుషుఁడు, పరికింపఁ = విచారింపఁగా, పురుషుఁడగుఁ గాక

=పురుషుఁడే యగునుగాని, తరుణియగునె = స్త్రీయగునా! తెలియక్ = విచారింపఁగా, జీవభావంబుక్ =జీవత్వమును, కైకొన్న కేవలాత్ముఁడు=అంగీకరించిన యద్వితీయబ్రహ్మము, ఆత్ముఁడగుఁగాక=బ్రహ్మమే యగునుగాని, మఱి, జీవుఁడగునె=జీవుఁ డగునా? (ఎప్పటికిని గాఁ డనుట.)

తా. ఒకపురుషుఁడు స్త్రీవేషమును దాల్చినంతమాత్రముననే వానిపురుషత్వము నకు భంగము లేనట్లు' బ్రహ్మము జీవరూపముతో నున్నను ఆయనకుఁ గల బ్రహ్మత్వమున కెప్పటికిని భంగము లేదు కదా! అమానిత్వాదిగుణములును బ్రహ్మమునకు స్వాభావికములే (అనఁగాఁ బ్రహ్మమునకు మనస్సు లేదు కావున మానదంభాదు లుండుటకే వీలులే దనుట) కావున యోగి బ్రహ్మము నాత్మగా నెఱుఁగఁగానే యాగుణములు కలుగుటకు సంశయ మేమి? స్వభావగుణములై యుండి యవి యజ్ఞానబలముచే బ్రహ్మసాక్షాత్కారమునకుఁ బూర్వము తిరోధానమును జెందియుండును. జ్ఞానానంతరమునఁ బ్రకాశించును. ఇందుఁ గొత్తగా వచ్చుట యనునదియే లేదుకదా.

తే. దంతిరూపంబుచే నొప్పుదారు వరయఁ
దారు వగుఁ గాక పరికింప దంతి యగునె?
విశ్వరూపంబుచేఁ దోఁచువిష్ణుమూర్తి
విష్ణుఁ డగుఁ గాక పరికింప విశ్వ మగునె? 98

టీ. అరయక్ =విచారింపఁగా, దంతిరూపంబుచేక్ = ఏనుఁగుగా, ఒప్పుదారువు= ఉన్నకొయ్య, దారువగుఁగాక = కొయ్యయే యగునుగాని, పరికింపక్ = విచారింపఁగా, దంతియగునె = యథార్థమగు నేనుంగగునా, విశ్వరూపంబుచేక్ = ప్రపంచస్వరూపముతో, తోఁచు విష్ణుమూర్తి = కానఁబడునట్టి పరబ్రహ్మము, విష్ణుఁడగుఁగాక = పరబ్రహ్మమే యగునుగాని, పరికింపక్ = విచారింపఁగా, విశ్వమగునె = ప్రపంచమగునా? (కానేర దనుట.)

తా. మఱియు కొయ్యతోఁ జేయంబడినయేనుఁగు యేనుఁగగునా? కానేరదు. కావున గజరూపముతో నున్నదారువు ఎప్పటికిని దారువే; అట్లే ప్రపంచరూపముతో నున్న పరబ్రహ్మ మెప్పటికిని పరబ్రహ్మమే కాని ప్రపంచము కాదు కదా!

ఉ. వారణ మంచు భ్రాంతుఁడగువానికి దారువు తోఁప దాక్రియక్
దారు వటంచుఁ గాంచు విహితజ్ఞునకుం బరికింపఁ గల్గునే?
వారణ మట్లు సర్వ మనువానికి బ్రహ్మము గానిపింప ద
ట్లూరక బ్రహ్మమంచుఁ గనుయోగికి సర్వము గల్గి తోఁచునే. 99

టీ. వారణమంచుక్ = యథార్థమగునేనుఁగు అని, భ్రాంతుఁడగువానికిక్ = భ్రాంతిచేఁ దలంచువానికి, దారువు దోఁపదు = కొయ్య కానంబడదు, ఆక్రియక్ =అట్లు,

దారువటంచుక=ఇది కొయ్య అని, కాంచు...నకుక-కాంచు=యథార్థస్థితిని దెలిసి కొనునట్టి, వివేకవంతునకు, పరికింపక=విచారింపఁగా, వారణము=ఏనుఁగు, కల్గునే=కానఁబడునా (కనఁబడదు). అట్లు = అదియేవిధముగా, సర్వమనువానికిక=‘ఇది ప్రపంచము’ అని భ్రాంతిఁ జెందువానికి, బ్రహ్మముగానుపింపదు=సర్వాధిష్ఠాన మగు పర బ్రహ్మము కానరాదు, అట్లు=ఆవిధముగానే, ఓరక, ‘బ్రహ్మమంచుక=ఇది యంతయుం బ్రహ్మమే యని, కనుయోగికిక = చూచినట్టి రాజయోగికి, సర్వము = నామరూపభేద ములుగల ఈప్రపంచము, కల్గితోఁచునే=ఉన్నట్లు కానవచ్చునా? (కానరా దనుట.)

తా. యథార్థస్థితి ఇదియే యైనను ‘ఇది యేనుఁగు’ఁటని తలంచువానికి ‘ఇది దారు వేకాని వేఱు కాదు’ అని తోఁపదు. ‘ఇది దారువు’ అని యథార్థజ్ఞానము గలవానికి గజభ్రాంతియుఁ గలుగదు. ఇట్లే ‘ఇది ప్రపంచము’ అనుభ్రాంతునకు బ్రహ్మస్వరూప జ్ఞానంబును ‘ఇది బ్రహ్మము’ అను జ్ఞానికి ప్రపంచభ్రాంతియును గలుగదు.

వ. అనిన విని హానుమంతుండు సీతారామున కిట్లనియె. 100

టీ. అనినక = అని ఇట్లు చెప్పఁగా, విని, హానుమంతుండు, సీతారామునకుక, ఇట్లనియెక.

తా. స్పష్టము.

సర్వము బ్రహ్మ మనువానివృత్తము

అవ. ఇట్లు రాజయోగోపదేశము ముగియఁగానే ‘బ్రహ్మజ్ఞానముపలన లోకవ్యవహారమునకు హాని వచ్చును’ అని సందేహించి, హానుమంతుఁడు ప్రశ్నఁ జేయుచున్నాఁడుఃఁ—

క. మీరలు నుడివినవడువున, నారసిసర్వంబు బ్రహ్మ మని కనుఘనుఁడే
ప్రారబ్ధవ్యవహారం, బేరీతిం జేయు దీని నెఱిఁగింపుఁడనన్. 101

టీ. మీరలు=మీరు, నుడివినవడువునక=చెప్పినట్లు, ఆరసి=విచారించి, సర్వంబు=సమస్తప్రపంచము, బ్రహ్మమని=పరబ్రహ్మ మని, కనుఘనుఁడు = తెలిసికొనునట్టి మహాత్ముఁడు, ఏప్రారబ్ధవ్యవహారంబుక-ప్రారబ్ధ = ప్రారబ్ధకర్మవలన కలిగిన, ఏవ్యవహారంబుక = ఏక్రియాకలాపమును, ఏరీతిక జేయుఁక=ఎట్లు నిర్వహించును, దీనిక = ఈవిషయమును, ఎఱిఁగింపుఁడు=తెలియ నుపదేశింపుఁడు, అనక=అని ప్రశ్నింపఁగ.

తా. ఓ శ్రీరామా! మీరు చెప్పినవిధమున ‘సర్వము బ్రహ్మమే’ యనుమహాత్ముఁడు సాధనసాధ్యసాధకాదిభేదసాధ్య మగు ప్రారబ్ధకర్మము నేవిధమున నిర్వహించును? ఈవిషయమును గరుణించి వివరింపవలయునుఃఁ, అనఁగా,

వ. అనిన శ్రీరామచంద్రుండవ్వానరేంద్రునకిట్లనియె. 102

టీ. అనినన్, శ్రీరామచంద్రుండు, అవ్వానరేంద్రునకున్=అవానరశ్రేష్ఠుండైన హనుమంతునకు, ఇట్లనియెన్=ఈవిధముగా నుపదేశింప నారంభించెను.

తా. అనిన రాముఁ డిట్లని సమాధానముఁ జెప్ప నారంభించెను.

అవ. 'బ్రహ్మజ్ఞానమువలన లోకానుభవమునకు (లేక లోకవ్యవహారమునకు) హాని లేదు' అను విషయమును దృష్టాంతపూర్వకముగా నిరూపించుచున్నాఁడు:—

చ. ఘటకటకోర్మికాపటనికాయములం సువివేకదృష్టిచేఁ
దటుకున మృత్సువర్ణజలతంతువు లంచు నెఱింగినంతఁ ద
త్తత్ఘటతకనామరూపములు పోవమి నన్నియుఁ గార్యకోటి కే
ప్పటివలె వచ్చు వచ్చినను బాధకమున్నదె హేతుదృష్టికిన్. 103

టీ. ఘట...ములన్=ఘట = కుండ, కటక=కడియములు, ఊర్మిక=అలలు, పట=వస్త్రము, నికాయములన్=అనువానియొక్కసమూహములను, సువివేకదృష్టిచేన్=చక్కని జ్ఞానముచే, తటుకునన్=ఏకకాలమునందు, మృత్సువర్ణ...లంచున్ - మృత్=మృత్తిక యనియు, సువర్ణ = స్వర్ణమనియు, జల = నీరనియు, తంతువులంచున్ = దారమనియు, ఎఱింగినంతన్=తెలిసికొనఁగానే, తత్ఘట...ములు-తత్ = ఆఘటాదులయొక్క, స్ఫుట తర=స్పష్టమైన, నామరూపములు=నామములును ఆకారములును, పోవమిన్=నశింపకుండుట, కావున, అన్నియున్ = ఆనామరూపములన్నియు, కార్యకోటికిన్ = అవసరము కలిగినప్పుడు, ఎప్పటివలెన్=భ్రాంతి యున్న సమయమునందు వలెనే, వచ్చున్, వచ్చినను = వ్యవహారమునకు వచ్చుచున్నను, హేతుదృష్టికిన్ = యథార్థజ్ఞానమునకు, బాధకము ఉన్నదె=విరోధము సంభవించునా? (సంభవింపనేరదనుట.)

తా. ఘటమును మృత్తిక గాను కటకములు మొదలగువానిని సువర్ణముగాను అలలను జలముగాను వస్త్రములను తంతువులను గాను తెలిసికొనినను, వ్యవహారసమయమున నాఘటకటకాదులు మృత్తికాదిరూపములతోఁ గాక ఘటాదిరూపములతోనే వచ్చుచుండును. ఇట్లు వచ్చుటవలన 'కార్యము లన్నియుఁ గారణములకంటె భిన్నములు కావు' అనుజ్ఞానదృష్టికి భంగ మేమియు లేదు కదా.

అవ ఇట్లు దృష్టాంతమును నిరూపించి దార్ష్టాంతికమున నాయోజనఁజేసి బ్రహ్మవేత్తయొక్క యనుభవము నెఱింగించుచున్నాఁడు:—

శా. ఆరీతిన్ సకలంబు తత్త్వమని దివ్యాధ్యాత్మయోగంబుచే
నారూఢిం గనుయోగి కెయ్యెడఁ దదీయాంగేంద్రియాత్మాళికిం

ప్రారబ్ధానుభవంబు గల్గునటు లొప్పారంగఁ దా ద్రష్టయై
సారోదారవిచారదృష్టి నరయఁగ్ సర్వంబు బ్రహ్మంబుగాన్. 104

టీ. ఆరీతిక్ =ఆవిధముగా, సకలంబు=సమస్తము, తత్త్వ మని=బ్రహ్మస్వరూప మని, దివ్యా...బుచేక్ -దివ్య=శ్రేష్ఠమయిన, అధ్యాత్మయోగంబుచేక్ =జ్ఞాన యోగముచే, ఆరూఢిక్ =దృఢముగా, కనుయోగికిక్ =చూచునట్టిజ్ఞానయోగికి, ఎయ్యెడక్ = ఎచ్చట నైనను, తదీ...ళికిక్ -తదీయ=ఆయోగిసంబంధమయిన, అంగ = శరీరములయొక్కయు, ఇంద్రియ=ఇంద్రియములయొక్కయు, ఆత్మ = జీవులయొక్కయు, ఆళికిక్ = సమూహములకు, ప్రార...వంబు-ప్రారబ్ధ = పూర్వజన్మకర్మలయొక్క (అనఁగా: తత్ఫలముల యొక్క), అనుభవంబు=అనుభవము, కల్గునే=సంభవించునా, అటు౮=ఆవిధముగ, ఒప్పారంగక్ = శరీరాదులకుఁ బ్రారబ్ధానుభవము కలుగుచుండఁగా, తాక్ = బ్రహ్మస్వరూపుఁడైనతాను, ద్రష్టయై=సాక్షియై (అనఁగా: ఆ ప్రారబ్ధానుభవమునకును, దానిననుభవించు దేహాదులకును, సాక్షియగుచు తా ననుభవించువాఁడు కాక), సారోదారవిచారదృష్టిక్-సార=శ్రేష్ఠమైనట్టియు, ఉదార=గంభీర మయినట్టియు, విచారదృష్టిక్ =జ్ఞాననేత్రముల చేతను, సర్వంబుక్ =సమస్తప్రపంచమును, (అనఁగా: ప్రారబ్ధంబును తదనుభవంబును దాని ననుభవించు దేహాదులనుగూడ), బ్రహ్మంబుగాక్ = పరబ్రహ్మం బని, అరయఁక్ = నిర్ణయించును. (మొట్టమొదట 'నేను ప్రారబ్ధానుభవమునకు సాక్షినే గాని ప్రారబ్ధము ననుభవించువాఁడను కాను' అని నిశ్చయించి పిదప ఈ ప్రారబ్ధకర్మము కూడ బ్రహ్మరూపుఁడగు నాకంటె వేఱైనది కాదు. ఈప్రారబ్ధానుభవము దీని ననుభవించు దేహాదులును నాకంటె భిన్నములైనవి కావు అని నిశ్చయించుకొనుము.)

కా. అట్లే సర్వమును పరబ్రహ్మమునుగా భావించుదృఢవిజ్ఞానము కలిగినవానికి వ్యవహారదశయందు దేహాదులు గానవచ్చినను లోప మేమియుఁ గలుగదు. సర్వము భ్రాంతియే? కావున ప్రారబ్ధానుభవము కలుగుచున్నట్లు తోఁచుట కూడ భ్రాంతియే; కాని యథార్థము కాదు. ఎట్లైన నేమి? జ్ఞాని (బ్రహ్మము) సర్వసాక్షియే కావున నాప్రారబ్ధానుభవమునుగూడఁ జూచును. సర్వము స్వస్వరూపమునకంటె భిన్నము కాని దానినిగా దృఢవిజ్ఞానముచే భావించుచుండును. ఈకారణమువలన 'సర్వము బ్రహ్మమే' యను తలంపునకును కల్పితభేదసాధ్య మగువ్యవహారంబునకును విరోధమేమియుం లేదు. ఆపరమార్థవిషయముతోఁ బరమార్థవిషయమునకు విరోధము వచ్చు ననుట తగదు కదా! 'చిత్తరువునందు వ్రాయఁబడియున్న పులి మనుష్యులఁ జంపును' అనుట యెంత హాస్యాస్పదమో అదియుం (అనఁగాఁ నయథార్థమై భ్రాంతికల్పితయై యున్నవ్యవహారము యథార్థస్థితిని బాధించు ననుటయుం) అంత హాస్యాస్పదమే.

అవ. మఱియు ననేకదృష్టాంతములచే వైవిధ్యమునే వివరించుచున్నాఁడు:—

శా. గానంబు న్నటనంబుఁ దాళగతులం గావించుచుం జారువి
ద్యానైపుణ్యముఁ జూపుచుఁ శిరముమీఁదం గల్గుపెందొంతరం
బూనం గైకొనునాట్యశీలునిగతిఁ బుంభానుపుంఖోజ్జ్వల
న్నానార్థానుభవజ్ఞుఁడయ్యు బుధుఁ డానందాత్మఁ గాంచుఁ మదిన్.

టీ గానంబుఁ = పాటను, నటనంబుఁ = ఆటను, తాళగతులఁ - తాళ = తాళమునెయొక్క, గతులఁ =నడకల ననుసరించి, గావించుచుఁ = చేయించుచుండియును, చారు...ణ్యముఁ -చారు = మనోహరమైన, విద్యా = గానసాట్యాదివిద్యలయందలి, నైపుణ్యముఁ = నేర్పును, చూపుచుఁ, శిరముమీఁదఁ = తనతలపై, కల్గుపెన్దొంత రఁ -కల్గు = ఉన్నట్టి, పెఁ = పెద్దదైన, దొంతరఁ = కుండలదొంతిని, పూనఁ -మోప కుండ ధరించుటకు, గైకొనుసాట్యశీలునిగతిఁ = నేర్చినట్టినటునివలె, పుంభా... డయ్యు - పుంభానుపుంభ = వరుసలువరుసలుగా, ఉజ్జ్వలత్ = ప్రకాశించుచున్న, నానార్థ = అనేకవిషయములయొక్క, అనుభవజ్ఞుఁడయ్యుఁ = అనుభవమును తెలిసి కొనుచున్నవాఁడయ్యును, బుధుఁడు = జ్ఞాని, ఆనందాత్మఁ = ఆనందరూప మగు స్వస్వరూపమును, మదిఁ = మనసునందు, గాంచుఁ = చూచుచుండును. (ప్రారబ్ధ వ్యవహారము లెన్నియున్నను ఆత్మనిష్ఠకు భంగము కలుగదని భావము.)

తా. ఆడుచుఁ బాడుచు భరతశాస్త్రప్రావీణ్యమునంతయుఁ జూపుచునుండియుఁ జమత్కారి యగునటుఁడు తనశిరమునపై నున్నదొంతర నించుక యైన నేమరక చిత్తము నంతయుం నందే నిలిపియుండుట లోకమునఁ జూచుచున్నాము. ఇట్లే బ్రహ్మజ్ఞాని సర్వేంద్రియములతో సర్వవిషయముల ననుభవించుచున్నను సర్వకారణమగు స్వస్వ రూపమును జూచుచునే యుండును.

చ. స్వకృతవిచిత్రపట్టణ మసన్నయ మంచు నెఱింగి భ్రాంతి నొం
దక యిల నింద్రజాలకుఁడు దాని సృజించువిధంబున న్నిజ
ప్రకృతికృతప్రపంచము నభావముగా వివరించి కాంచి త
ద్వికృతులఁ జెందకే ఘనవివేకి యొనర్పు సమస్తకార్యముల్. 106

టీ. ఇలఁ = భూమియందు, ఇంద్రజాలకుఁడు = ఇంద్రజాలము చేయువాఁడు, స్వకృ...ణము-స్వ = తనచే, కృత=చేయఁబడిన, విచిత్ర = చిత్రమైన, పట్టణము, అస న్నయమంచుఁ = అభావరూపమని, ఎఱింగి = తెలిసికొని, భ్రాంతినొందక = భ్రమలేక (అనఁగా: 'ఈ పట్టణము యథార్థమైనది' అని యెన్నఁటికిని తలపఁక), దానిఁ =ఆపట్టణ మును, సృజించు విధంబునఁ = కల్పించునట్లు, ఘనవివేకి = మహాజ్ఞాని, నిజ...చమునఁ =

నిజ=తనయొక్క (బ్రహ్మమునకును జ్ఞానికిని భేదము లేదు కావున నిట్లు చెప్పఁబడెను.) ప్రకృతి = మాయచేత, కృత = చేయఁబడిన (అనఁగా సృజింపఁబడిన), ప్రపంచమున్, అభావముగాన్ వివరించి=అభావరూపముగా విమర్శించి, కాంచి=తెలిసికొని, తద్వికృతులన్ = ఆ ప్రపంచసంబంధమయిన వికారములను, చెందకే = పొందకయే, సమస్త కార్యముల్, ఒనర్చున్ = చేయును.

తా. మఱియు ఐంద్రజాలికుఁడు తనమాయచేఁ గల్పింపఁబడిన పట్టణము శూన్యరూపమే యని యెఱిఁగినవాఁడగుటచే భ్రాంతిలేక సర్వమును జేయునట్లు, జ్ఞానియుఁ దనమాయచేఁ (జ్ఞానికిని బ్రహ్మమునకును భేదము లేదు. కావున నిట్లు చెప్పఁబడెను) గల్పింపఁబడు ప్రపంచము మిథ్య యని యెఱిఁగినవాఁడు కావున సర్వకార్యముల నాచరించుచున్నను దానివికారములతో సంబంధపడఁడు.

మ. శివజీవైక్యసమాధియందు విలసచ్చిన్మాత్రతత్త్వంబుఁ దా
నవలీలం గని పూర్ణుఁడై పిదప మాయాసంసృతిం జెందినం
దవులన్నేర్చునె యోగి పాలు పెరుఁగై ద్రచ్చంగ వేఱైన యా
నవనీతం బిఁకఁ జల్లలోఁ గలయునే నానాప్రకారంబులన్. 107

టీ. యోగి = జ్ఞానయోగి, శివ ..యందున్ -శివ = పరమాత్మకు, జీవ=జీవునకుఁ గల, ఐక్యసమాధియందున్ = ఏకత్వరూపయోగ నిష్ఠయందు, విలస...త్వంబున్ -విలసత్ = ప్రకాశించుచున్న, చిన్మాత్ర = జ్ఞానమాత్రమైన, తత్త్వంబున్ =పరబ్రహ్మతత్త్వమును, తాన్ =స్వయముగా, అవలీలన్ =సుఖముగా, కని=సాక్షాత్కరించి, పూర్ణుఁడై = తద్రూపమును దాల్చి (అనఁగా: దృఢమగు సైక్యజ్ఞానము కలిగి), పిదపన్ = తర్వాత, మాయాసంసృతిన్ = మాయారూపమైన సంసారమును, చెందినన్ = పొందినప్పటికిని, తవులన్నేర్చునే = ఈ సంసారమునకును అతనికిని సంబంధము కలుగునా? (కలుగనేరదనుట), పాలు, పెరుఁగై, (మాఱి) ద్రచ్చంగన్ =చిలుకఁగా, వేఱైన=ఆ పెరుఁగులోనుండి వేఱుగా వచ్చిన, ఆనవనీతంబు=ఆవెన్న, ఇఁకన్ =పిదప, నానాప్రకారంబులన్ = ఎన్నివిధములుగాఁ ప్రయత్నించినను, చల్లలోన్ = మజ్జిగలో, కలయుంనే = కలియుంనా?

తా. ఇదియును గాక భ్రాంతి దొలఁగి జీవబ్రహ్మైక్యమును దెలిసికొని సర్వపరిపూర్ణుఁడై యోగారూఢుండైయున్న మహాత్ముఁడు కల్పితసంసారమును జెందినను వానిని వికారము లంటవు. పాలను పెరుఁగుచేసి దానిని మథించి తీయఁబడిన వెన్న ఆపాల కంటెను పెరుఁగునకంటెను వేఱే యగును కాని యెప్పటికైన దానియందు కలియునా! కలియదు కదా! అట్లే బ్రహ్మజ్ఞానియుం దేనితోను సంబంధపడఁడు.

తే. ప్రజ్వలత్పావకావృతపర్వతంబు
నాశ్రయించునె మృగవిహంగాదికములు
బ్రహ్మమయుఁడై ప్రకాశించు బ్రహ్మవిదుని
నంటునే పుణ్యపాపంబు లాంజనేయ. 108

టీ. ఆంజనేయ! ప్రజ్వల...తంబుక్-ప్రజ్వలత్=అమంచుచున్న, పావక=అగ్ని హోత్రముచేత, ఆవృత = చుట్టఁబడిన, పర్వతంబుక్, మృగ...ములు-మృగ = మృగములు, విహంగ=పక్షులు, ఆదికములు=మొదలగునవి, ఆశ్రయించునె, బ్రహ్మమయుఁడై=బ్రహ్మరూపుఁడై, ప్రకాశించు బ్రహ్మవిదునిక్=ప్రకాశించుచున్న బ్రహ్మజ్ఞానిని, పుణ్యపాపంబులు, అంటునే=తగులునా? (తగుల వనుట.)

తా. ఆంజనేయా! మండుచున్న యగ్నిచే నావరింపఁబడిన యగ్నిపర్వతమును మృగములుకాని పక్షులుకాని యాశ్రయింపనట్లు బ్రహ్మవేత్తయు బ్రహ్మరూపుండగు మహాత్ముని పుణ్యపాపములు (అనఁగా: మంచి చెడ్డలు; సర్వవికారములును మంచివనియుం చెడ్డవనియుం రెండువిధములుగా విభాగించుట యుక్తిహీనముకాదు కావున నిట్లు చెప్పఁబడెను.) అంటనేరవు.

కవిరాజవిరాజితము:—

తరణి సమస్తరసంబులఁ గ్రోలుచుఁ దద్రసనిష్ఠవికారములం
బొరయనిచందమునన్వితయంబులఁ బొందుచుఁ దద్గుణదోషములక్
నిరతము నంటక యోగివరుం డతినిర్మలనిశ్చలమానసుఁ డై
పరమసుఖామృతవార్ధిని గ్రుంకుచుఁ బావనుఁడై విలసిల్లుఁదగన్.

టీ. యోగివరుండు = శ్రేష్ఠుండగు జ్ఞానయోగి, తరణి = సూర్యుఁడు, సమస్త రసంబులక్=సర్వవిధములైన ద్రవపదార్థములను, క్రోలుచుక్ = కిరణములచే నాకర్షించుచు; తద్రస...ములక్-తత్ రస = ఆరసద్రవపదార్థములయందు, నిష్ఠ=ఉన్న, వికారములక్=ఊష్మ మొదలగువికారములను, పొరయనిచందమునక్ = పొందనట్లు, విషయంబులక్ = శబ్దాదులనన్నిటిని, పొందుచుక్ = ఆశ్రయించుచుండియును, తద్గుణదోషములక్-తత్=ఆవిషయములయందలి, గుణ = గుణములను గాని, దోషములక్=దుర్గుణములను గాని, నిరతముక్ = ఎల్లప్పుడు, అంటక=పొందక, అతి...నుఁడై-అతి = మిగుల, నిర్మల=పరిశుద్ధమైనట్టియు, నిశ్చల = చలింపనట్టియుం, మానసుఁడై = మనస్కులవాఁడై, పరమసుఖామృతవార్ధిక్-పరమ = శ్రేష్ఠమయిన, సుఖ=ఆనందమనెడు, అమృత = అమృతమునెయొక్క, వార్ధిక్=సముద్రమునందు, క్రుంకుచుక్=మునుఁగుచు, పావనుఁడై=నిర్మలుఁడై, తగక్=ఒప్పునట్లుగా, విలసిల్లుక్=ప్రకాశించును.

తా. మఱియు సూర్యుఁడు సర్వద్రవపదార్థముల నాకర్షించు చున్నను వాని యం దున్నలవణాదిరసములను కాని సుగంధదుర్గంధములను కాని పొందనట్లు, ఈరాజ యోగియు సర్వవిషయముల ననుభవించుచున్నను అందలిగుణదోషములఁ జెందఁడు. పరిశుద్ధ మైనట్టియు నిశ్చల మైనట్టియు మనస్సు గలవాఁడై బ్రహ్మానందసముద్రమున నోదలాడుచు సతినిర్మలుఁడై యుండును.

తోదకవృత్తము:—

చారువివేకి యసారమహాసం,సారముఁ జెంది యసంగత నుండక్
నీరజపత్రము నీరము నేప్రా,ద్దారయ సంటియు నంటనిభంగిక్.

టీ. ఆరయక్ = విచారింపఁగా, చారువివేకి=చక్కనిజ్ఞానము కలవాఁడు,అసార మహాసంసారముక్-అసార=నిస్సార మయిన, మహత్ = గొప్పదయిన (అనఁగా: తొలఁగించుకొనుటకు వీలులేని) సంసారముక్, చెంది = ఆశ్రయించి (అనఁగా: సంసారమున కనుగుణముగాఁ బ్రవర్తించుచుండియుండును) నీరజపత్రము = తామరయాకు, నీరముక్ = నీటిని, ఏప్రొద్దుక్ =ఎప్పుడును, అంటియుక్ =తాఁకియును, అంటనిభంగిక్ =తాఁకనట్లు, అసంగతనుండుక్ = సంబంధపడనివాఁడై యుండును.

తా. నీటియందే సర్వకాలములయందు నుండియు దానితో సంబంధపడని తామరయాకువలె, దివ్యజ్ఞానసంపన్నుఁడు సర్వవ్యవహారముల నాచరించుచు సంసారమునం దున్నను దానితో సంబంధపడక యసంగుఁడై యుండును.

ఆ. పావకుండు సర్వభక్షకుం డయ్యు ని
ర్దోషుఁ డైనభంగి దూరదర్శి
విషయరాగి యయ్యు వీతరాగియు నై వె
లుంగుచుండు ముక్తసంగుఁ డగుచు. 111

టీ. పావకుండు=అగ్ని, సర్వభక్షకుండయ్యుక్ = సమస్తపదార్థములను భుజించు వాఁడయ్యును (అనఁగాఁ గాల్చువాఁ డయ్యును), నిర్దోషుఁడైనభంగిక్ = దోషములేని వాఁడైనట్లు, దూరదర్శి=జ్ఞాని, విషయరాగియయ్యుక్ -విషయ = శబ్దాదులయందు, రాగి యయ్యుక్ =ఇచ్ఛగలవాఁడయ్యును, వీతరాగియుంనై = వైరాగ్యవంతుఁడుకూడ నగుచు, ముక్తసంగుఁడగుచుక్ -ముక్త = విడువఁబడిన, సంగుఁడగుచుక్ =అభిమానము గలవాఁడై, వెలుంగుచుండుక్ = ప్రకాశించుచుండును.

తా. అగ్నిహోత్రుఁడు పరిశుద్ధము లైనపదార్థములను గాని యపరిశుద్ధములైన పదార్థములను గాని భక్షించువాఁడైనను పరిశుద్ధుఁడే యైనట్లు రాజయోగియు సకలవిష యముల ననుభవించుచున్నను వైరాగ్యవంతుఁడే (అనఁగా: నిత్యపరిశుద్ధుఁడే) యగును.

తే. తనరుసాత్వికరాజసతామసములఁ
బొంది పొందఁడ నిర్గుణానందపరుఁడు
మంటి నంటియు నంటక యొంటి మెలఁగు
విమలమృత్కుటకంబు చందమున ననఘు! 112

టీ. అనఘు=ఓదోషరహితుఁడ, మంటిక్, అంటియఁక = తగిలియు, అంటక = తగులక, ఒంటిక్ = స్వతంత్రముగా, మెల...మునక్-మెలఁగు = సంచరించునట్లు, విమల = పరిశుద్ధమయిన, మృత్కుటకంబుచందమునక్ = కుమ్మరిపురుగువలె, నిర్గుణానంద పరుఁడు-నిర్గుణ=సత్వాదిగుణశూన్యమైన, ఆనంద=బ్రహ్మానందమునందు, పరుఁడు=ఆళగల వాఁడు (లేక బ్రహ్మానందమే ముఖ్యస్థానముగాఁ గలవాఁడు), తనరు ..ములక్-తనరు= ఒప్పునట్లు, సాత్వికరాజసతామసములక్ = సత్వరజస్తమోగుణములు, పొంది పొందఁడ= ఆశ్రయించియు ఆశ్రయింపనివాఁడే.

తా. ఓదోషరహితుఁడా! కుమ్మరపురుగు మట్టియందే తిరుగుచున్నను దాని నంటనట్లు, బ్రహ్మానందానుభవరసికుఁడు సత్వరజస్తమోగుణములను (అనఁగా వానివలనఁ గలుగు ప్రకాశప్రవృత్తిమోహాములను) జెందియు వానితో సంబంధపడఁడు.

చ. పరపురుషానురక్తి గలభామిని యెల్లపనుల్ గృహంబునం
బోరిఁబోరిఁ జేయుచుం బ్రియునిపొందు సుఖంబుగఁ జూచురీతి భా
స్వరపరతత్త్వ వేది నిజవర్ణనిజాశ్రయయోగ్యధర్మముల్
నిరతము సల్పుచుం బరమనిర్మలసౌఖ్యము గాంచు నెమ్మదిన్. 113

టీ. పర...మిని-పర = ఇతరుఁడైన, పురుష = పురుషునియందు, అనురక్తిగల = ప్రీతిగల, భామిని=స్త్రీ, ఎల్లపనులు=సమస్తకార్యములను, గృహంబునక్ = తనయింటియందు, పోరిక్ పోరిక్ = శిక్షణముగా, చేయుచుక్, ప్రియునిపొందుక్ = తనచేఁ గావింపఁబడిన పురుషునియొక్క సంబంధమును, సుఖంబుగక్ =సుఖమని, ఎంచురీతిక్ = సర్వకాల సర్వావస్థలయందును దలంచునట్లు, భాస్వర...వేది-భాస్వర = ప్రకాశించుచున్న, పరతత్త్వ=పరబ్రహ్మతత్త్వమును వేది = తెలిసికొన్నవాఁడు, నిజ...ముల్-నిజవర్ణ = స్వకీయమైన జాతికిని, నిజాశ్రమ = స్వకీయమైన ఆశ్రమమునకును, యోగ్య= తగిన, ధర్మముల్ =విధులను, నిరతము = ఎల్లప్పుడును, సల్పుచుక్ = చేయుంచును, నెమ్మదిక్ =మనస్సునందు, పరమ...ముక్-పరమ = శ్రేష్ఠమైన, నిర్మల=పరిశుద్ధమైన, సౌఖ్యముక్ =బ్రహ్మానందమును, కాంచుక్ =సర్వకాల సర్వావస్థలయందును జూచుచుండును.

తా. పరపురుషానురాగముగల స్త్రీ యింటియందలి సర్వకార్యములను చక్కఁగా నిర్వహించుచున్నను, ఆపరపురుష సమాగమసుఖముచే మనసున సర్వకాలములయందును

భావించుచున్నట్లు జీవబ్రహ్మైక్యము నెఱింగిన యోగి తన వర్ణాశ్రమధర్మములు పూని కతో నాచరించుచున్నను సర్వకాలములందును మనసున బ్రహ్మానందమునే కనుఁగొను చుండును.

వ. అట్టిమహానుభావుండు ప్రారబ్ధవశంబుచే స్వవర్ణాశ్రమోచితధర్మంబుల
యందుఁ బ్రవర్తించు సమయంబున. 114

టీ. అట్టి మహానుభావుఁడు, ప్రారబ్ధవశంబుచేఁ-ప్రారబ్ధ = పూర్వజన్మకర్మము యొక్క, వశంబుచేఁ=స్వాధీనమం దుండుటవలన, స్వవర్ణా...యందుఁ-స్వవర్ణ=తన జాతికిని, ఆశ్రమ=తన యాశ్రమమునకును, ఉచిత=తగిన, ధర్మంబులయందఁ = విధుల యందు, ప్రవర్తించు సమయంబునఁ = ప్రవర్తించుచున్నప్పుడు (అనఁగాఁ నాయా కర్మల నాచరించుచున్నప్పుడు.)

తా. స్పష్టము.

ద్విరదగతిరగడ: —

మొదలు సరిగాఁగఁ గనుమోదమును ఖేదమును
వదలుకొనియుండుఁ బరవాదమును ఖేదమును
గలఁతపడి సల్పఁడు వికర్మమును గర్మమును
దలఁపఁ డొకయించుక యధర్మమును ధర్మమును
మరులుకొని చేయఁ డభిమానమును మానమును
వఱచియును మానఁ డతిమానమును జ్ఞానమును
గ్రందుకొని పొందఁడు సుఖాంతలను వింతలను
జెందఁ డతిదుర్విషయచింతలను వంతలను
సొలయక జయించు నతిసుప్తియు నసుప్తియును
దెలిసి కను నాత్మసుఖతృప్తియును జ్ఞప్తియును
లోల్యమతిఁ దాల్పఁ డభిలాషమును వేషమును
దుల్యముగఁ గాంచు ఘనతోషమును రోషమును
జెలులపై నుంచఁ డిల స్నేహమును మోహమును
దెలియఁ డిది సత్య మని దేహమును గేహమును
విరసముగ నెంచు నలవిత్తముల మొత్తములు
సరసముగ నెంచు మది సత్తములఁ జిత్తములు
భ్రమ గొని భజింపఁ డిలఁ బ్రాత్రులను బుత్రులను
సమముగఁ దలంచు నురుశత్రులను మిత్రులను

గర మభిలషింపఁ డొకకల్మియును బల్మియును
సిరి యనుకొనుఁ బుధులచెల్మియును దాల్మియును
సడలఁ డొకయింతయును శాంతియును దాంతియును
గడ కరుగనీఁడు ముఖకాంతియును జొంతియును
బ్రాపనుచుఁ జూచు గురుభక్తియు విరక్తియును
నోపిక నెఱుంగు శ్రుతియు క్తియును ముక్తియును. 115

టీ. మోదమును=సంతోషమును, ఖేదమును=దుఃఖమును, మొదలుసరిగాఁగ = సమానముగా, కనుఁ=చూచును, పరవాదమును = ఇతరులతో వాదించుటయును, భేదమును=భేదబుద్ధియును, వదలుకొనియుండుఁ=విడిచిపెట్టును. వికర్మమును = నిషిద్ధకర్మమును, కర్మమును=విహితకర్మమును, కలఁతపడి=(ఇది నిషిద్ధమే. దీనినెట్లు చేయుదును? ఇది విహితకర్మమే. దీని నెట్లు చేయకుందును? అని) కలఁతచెంది, సల్పఁడు=చేయఁడు (అనఁగా దాను కర్తకాఁడు. కావున విధియైనను నిషిద్ధమైనను సమచిత్తముతో నాచరించుచుండు ననుట). అధర్మమును, ధర్మమును, ఒకయించుక = కొంచెమైనను, తలంపఁడు=విచారింపఁడు, అభిమానమును=అహంకారమును, మానమును=గర్వమును, మరులుకొని=ఆసక్తుఁడై, చేయఁడు=కలుగఁజేసికొనఁడు, అతిమానమును=అధికమగు మానమును, జ్ఞానమును=బ్రహ్మజ్ఞానమును, మఱచియుండును=ప్రమాదముఁ జెందియైనను, మానఁడు = విడువఁడు, సుకాంతలను = చక్కని స్త్రీలను, వింతలను = ఆశ్చర్యకరములగు (లేక ఆనందకరములగు) వానిని, క్రందుకొని=అధికముగా, పొందఁడు=ఆశ్రయింపఁడు, అతిదుర్విషయచింతలను=శబ్దాదివిషయములను అందలి యాలోచనములును, వ్రతలను = ఆ విషయములు దొరకకపోవుటవలనఁ గలుగు దుఃఖములను, చొందఁడు, అతినుప్తియుఁ=అతినిద్ర, అనుప్తియును=నిద్ర లేకుండుటయఁను, పొరయక, సుఖముగఁ, జయించుఁ, ఆత్మసుఖతృప్తియఁను-ఆత్మ = బ్రహ్మరూపమైన, సుఖ = ఆనందముచే, తృప్తియుఁ, జ్ఞప్తియును=జ్ఞానమును (లేక జ్ఞానరూపమయిన బ్రహ్మమును), తెలిసి = శాస్త్రయుక్త్యనుభవములచేఁ దెలిసి, కనుఁ=చూచును, లౌల్యమలిఁ = ఆసక్తమగుచిత్తముతో, అభిలాషమును = కామమును, వేషమును=వస్త్రాలంకారాదులను, తాల్పఁడు = ధరింపఁడు. ఘనసంతోషమును=అధికమగు సంతోషమును (అనఁగాఁ బరులకుఁ దనమోఁదంగల మంచియభిప్రాయమును). రోషమును = (పరులకుఁ దనపై కలిగిన) రోషమును, తుల్యముగఁ = సమానముగా, కాంచుఁ = చూచును, ఇలఁ = ఈ భూమియందు, స్నేహమును = అనురాగమును, మోహమును=భ్రాంతిని, చెలఁలపైఁ = స్త్రీలపై (లేక మిత్రులపై) ఉంచఁడు, దేహమును=ఈదేహమును, గేహమును=గృహమును, ఇది సత్య మ: = "ఇది

యథార్థము" అని, తెలియఁడు = తలంపఁడు; అలవిత్తములన్ = ఆధనములను, మొత్తములన్=బంధుసమూహములను, విరసముగనెంచున్=రసహీనములని తలంచును, మదిన్ = మనస్సునందు, సత్తములన్=శ్రేష్ఠులను (అనఁగా బ్రహ్మజ్ఞాననిష్ఠులను), చిత్తములన్ = బ్రహ్మాకారవృత్తులను, సరసముగన్ = సారవంతములుగా, ఎంచున్ = నిశ్చయించును, పౌత్రులను=మనుమలను, పుత్రులను=కుమారులను, భ్రమగొని=(వీరు నావారు; నేను వీరివాఁడను; మాకిరువురకు సంబంధము కలదు అని) భ్రాంతి చెంది, భజింపఁడు=సేవింపఁడు (అనఁగా నభిమానింపఁడు), ఉరుశత్రులను=గొప్పశత్రువులను, మిత్రులను = స్నేహితులను, సమముగఁదలంచున్=సమానముగాఁజూచును, ఒకకల్మియును=వివిధమగు సంపదనుగాని, బల్మియును = బలమునుగాని, కరము = మిగుల, అభిలషింపఁడు = ఘోరఁడు, బుధులచెల్మియును=విద్వాంసులస్నేహమును, తొల్మియును=ఓర్పును, సిరియనుకొనున్=మహాసమృద్ధిగాఁ దలంచును, శాంతియును=చిత్తశాంతిని, దాంతియును= ఇంద్రియనిగ్రహమును, ఒకయింతయును=కొంచెమైనను, సడలఁడు=విసువఁడు, ముఖకాంతియును, తితిక్షయును=శీతోష్ణసహనంబును, కడకరుగనీఁడు=తొలఁగిపోనీయఁడు (అనఁగా నెప్పుడును విశేషమగు ముఖకాంతినిగలిగి శీతోష్ణాదుల సహించుచు నుండును.) గురుభక్తియున్, విరక్తియును = వైరాగ్యంబును, ప్రాపునుచూఁజొచ్చున్ = "ఇవియే మనకు శరణము" అని తలంచును, శ్రుతియుక్తియును=వేదయుక్తులను (లేక వేదములనుయుక్తులను.) ముక్తియును=మోక్షంబును, ఓపికనెఱుంగున్=పరిశ్రమముఁజేసి తెలిసికొనును

తా. మఱియు నా బ్రహ్మజ్ఞాని వ్యవహారములు చేయునప్పుడు సుఖదుఃఖముల సమముగాఁ జూచును; పరు లెట్లుచెప్పినను "అవును కాదు" అనఁడు. "నావారు కారు; వీరు నావారు; నేను వేఱు; వాఁడు వేఱు" అని భేదసంకల్పమును జేయఁడు. "ఇది నిషిద్ధకర్మ. ఇది విహితకర్మ. దీనిని చేయరాదు. దీనిని చేయవచ్చును" అని కొంచెమైనను లక్ష్యము చేయఁడు. మనసున కలఁత నొందఁడు. ధర్మాధర్మములఁ గొంచెమైనను విమర్శింపఁడు. (అనఁగా నేది యెప్పటికిఁ దటస్థించునో దాని నప్పుడు కలఁత యేమియుం లేకుండ నొనర్చును.) అహంకారగర్వముల నెన్నఁటికినిఁ జెందఁడు. త్రివిధజ్ఞానములను బ్రహ్మజ్ఞానంబును విడువఁడు. స్త్రీలను గాని యాశ్చర్యకరములగు నితర విషయములను గాని యాశ్రయింపఁడు. విషయానురాగమును గాని అవి దొరకకుండుటవలన దుఃఖమును గాని పొందఁడు. నిద్రను జాగ్రత్తనుకూడ జయించును. బ్రహ్మానందానుభవమునఁ గలుగుతృప్తిని తూటస్థరూపమగు నిత్యజ్ఞానప్రకాశమును వివేకదృష్టిచే నెఱుంగును. ఏవిషయమునందైనను గోర్కినిగాని వస్త్రభూషణాద్యలంకారములనుగాని యాసక్తుఁడై

చేయఁడు. అట్టివానికిఁ బరు లేమి చేసినను వికార ముండకపోవుటచే దోషము లేదు కదా! తన్నుఁ జూచి ఇతరులు సంతసించినను కోపించిన నొక్కటిగాఁ జూచును. మిత్రులపై స్నేహభావమును కాని స్త్రీలపై ననురాగము (లేక భ్రాంతిని) కాని యుంచఁడు. ఈదేహమును గృహమును సత్యములుగా నెన్నఁడును భావింపఁడు. ధనసమూహములను బంధువులను నిస్సారభూములుగాఁ జూచును. సత్పురుషుల జ్ఞానముచేఁ బ్రసన్నములగు దివ్యహృదయములను సారభూతములునుగాఁ జూచును. పుత్రులైనను పౌత్రులైనను వారియెడ భ్రాంతి నుంచఁడు. శత్రుమిత్రుల సమముగాఁ జూచును. తనకు సంపదను గాని బలమును గాని కొంచెమైనను గోరఁడు. విద్వాంసులతో స్నేహముచేయుటయుం గోర్పు కలిగియుండుటయుం ననునవియే మహైశ్వర్య మని భావించును. చిత్తశాంతిని ఇంద్రియనిగ్రహమును కొంచెమైన వదలఁడు. ముఖకాంతిని ఓర్పును ఇటునటులఁ జలింప నీయఁడు. (అనఁగా: నెప్పుడును ముఖకాంతితోఁగూడియే యుండును.) గురుభక్తివైరాగ్య ములే శరణము లని నమ్మియుండును. వేదములను వానికనుగుణములగు యుక్తులను (లేక వేదమునందలి యుక్తులను) మోక్షమును (అనఁగా మోక్షస్వరూపమును) బుద్ధితో విచారించును.

వ. అని మఱియు నిది శాస్త్రోక్తప్రకారం బింక ననుభవంబు వినుము.

టీ. అని, మఱియున్, ఇది=ఈచెప్పినదంతయుఁ, శాస్త్రోక్తప్రకారంబు=శాస్త్రము ననుసరించి చెప్పంబడినది, ఇంకన్, అనుభవంబు = అనుభవమునుననుసరించి చెప్పంబడుదానిని వినుము.

తా. ఓపార్వతీ! ఈవిధముగాఁ జెప్పి శ్రీరాముఁడు హనుమంతునితో నిట్లనియెఁ. ఓయాంజనేయుఁడా! పైఁజెప్పినబ్రహ్మజ్ఞచర్యయంతయుం శాస్త్రోక్తమైనది. ఇఁక మహాత్ముల యనుభవము ననుసరించి సర్వమును వివరింతును.

అవ. ఇట్లు ప్రతిజ్ఞఁ జేసి దృష్టాంతపూర్వకముగా ననుభవము నెఱింగించు చున్నాఁడు:—

మ. తలఁపన్ గాఢవిరక్తియున్ స్ఫుటతరాద్వైతాత్మవిజ్ఞానము
జ్జ్వలసర్వేంద్రియమానసోపరతియున్ సంపూర్ణమై నిత్యమున్
వెలయంగాఁ దనుఁ గాంచుకేవలునకున్ విశ్వంబు చూపట్టునే
కలలోఁ గన్నగజంబు మేలుకొనినం గన్పట్టునే మారుతీ! 117

టీ. మారుతీ=ఓవాయుంపుత్రా, తలంపన్=విచారింపఁగా, గాఢవిరక్తియున్=గాఢ= అత్యధికమైన విరక్తియున్=వైరాగ్యంబును, స్ఫుట...నమున్, స్ఫుటతర=స్పష్టమైన, అద్వైత=ఏకరూపమైన, ఆత్మ=పరబ్రహ్మముయొక్క, విజ్ఞానమున్ = అనుభవజ్ఞానమును

ఊజ్జ్వల...రతియుండ్-ఊజ్జ్వల=ప్రకాశించుచున్న, సర్వ=సమస్తములయిన, ఇంద్రియ=ఇంద్రియములయొక్కయు, మానస=మనస్సుయొక్కయు, ఉపరతియుండ్=శాంతియును, నిత్యముక్=ఎల్లప్పుడును, సంపూర్ణమై, వెలయుంగాక్=అభివృద్ధిచెందుచుండఁగా, తనుక్=తనస్వరూపమును, కాంచు కేవలునకుక్=చూచునట్టియేకస్వరూపునకు, విశ్వంబు=ప్రపంచము, (అసత్యమైన ప్రపంచము), చూపట్టునే=కానవచ్చునా? (కానరాదు.) కలలోక్, కన్నగజంబు=చూచినయేనుఁగు, మేలుకొనినక్, కన్పట్టునే=కానవచ్చునా? (అనఁగా కానరాదు.) కలలోనిపదార్థములవలె భ్రాంతియున్నప్పుడుమాత్రమే కనంబడుప్రపంచము భ్రాంతిలేని సిద్ధునకు గానరాదు అని భావము.

తా. ఓయాంజనేయా! దృఢమగు వైరాగ్యంబును ఆత్మస్వరూపవిజ్ఞానంబును దానివలనఁ గలిగి చిత్తేంద్రియశాంతియును గలమహాత్మునకు సర్వకార్యములయందు నాత్మావలోకనముఁ జేయంగలధన్యులకు నీప్రపంచము బొత్తిగనే కానరాదు. భ్రాంతికల్పిత మగుటచే నీప్రపంచము స్వప్నతుల్య మైనది. పారమార్థికమగుటచే నాత్మరూపము జాగ్రదవస్థాతుల్య మైనది. కావున యథార్థజ్ఞానముకల మహాత్మునికి స్వప్నదృష్టమైన గజము జాగ్రతయందుఁ గానరానిభంగి నీప్రపంచము బొత్తిగనే కానరాదు. ఇది యనుభవసిద్ధమే కదా! కావున బ్రహ్మజ్ఞాని ప్రారబ్ధానుభవముఁ జేయుచున్నట్లు భ్రాంతులకుఁ దోఁచు నంతియే కాని వాని కాయనుభవమే లేదని నిశ్చయించుకొన వలయును.

బ్రహ్మవిద్బ్రహ్మవిద్వర బ్రహ్మవిద్వరీయ బ్రహ్మవిద్వరిష్ఠులలక్షణము.

వ. ఇంక నొక్కవిశేషతాత్పర్యంబు వివరించెద నాకర్ణింపుము బ్రహ్మవిందు బ్రహ్మవిద్వరుండు బ్రహ్మవిద్వరీయుండు బ్రహ్మవిద్వరిష్ఠుండన చతస్స్వరూపతత్త్వజ్ఞులు నలువురు గలరందు దేహేంద్రియాదికర్తృత్వంబును కర్మఫలకాంక్షయు లేక నిత్యనైమిత్తికంబులైన యజ్ఞదానతపఃప్రముఖవైదికకర్మంబుల యథావిధిగా నాచరించుచుఁ గామ్యకర్మంబుల విడిచి శాస్త్రగర్హితంబులు గాని లౌకికకర్మంబుల యథోచితంబుగా నొనర్చుచుఁ బుత్రమిత్రకళత్రవిత్తక్షేత్రాదులయందు వైరాగ్యంబు గలిగి యదృచ్ఛాలాభసంతుష్టుండుఁ గామరాగద్వేషభయలోభమోహమదమత్సరాదినానావిధ చిత్తవికారరహితుండు సతతవిజితషడింద్రియప్రాణాంతఃకరణుండు నిరహంకారుండు నిత్యప్రసన్నచిత్తుండుఁ బరమకారుణికుండుఁ బరమశాంతుండు జ్ఞానవిజ్ఞానసంపన్నుండు నంతస్సుఖుండు నంతరారా

ముండు నంతగ్రప్రకాశుండు నాత్మరహితుఁడు నాత్మతృప్తుండు నాత్మ
సంతుష్టుండు నై సంచరించు నతండు బ్రహ్మవిదుండు మఱియు సకల
వైదికలౌకికకర్మంబుల విధిపూర్వకంబుగా సన్యసించి పూర్వోక్త
లక్షణంబుల విలసిల్లి సంప్రాప్తదుఃఖంబుల ద్వేషింపక నివృత్త
సుఖంబుల: గోరక ప్రకాశవృత్తిమోహంబుల నుదాసీనునిచందం
బునఁ జూచుచు సుఖదుఃఖమోహాదికార్యకార్యగుణంబులయందుఁ
జిత్తేంద్రియాదివికారకారణగుణంబులు ప్రవర్తించుచుండ వాని
చేతం జలింపఁజేయఁబడక నిశ్చలుండు సమదుఃఖసుఖుండు స్వస్థుండు
సమలోష్టాశ్మకాంచనుండుఁ దుల్యప్రియాప్రియుండుఁ దుల్య
నిందాస్తోత్రుండుఁ దుల్యమానావమానుండుఁ దుల్యశత్రుమిత్ర
పక్షుండు సంపరిత్యక్తసర్వారంభుండు నగుగుణాతీతుండు బ్రహ్మ
విద్వరుం డనందగు మున్ను వివరించిన గుణంబు లన్నియుఁ బ్రకా
శించుచుండ సంతతసమాధినస్కరాజయోగనిష్ఠాగరిష్ఠుండై యెడ
నెడఁ బరులవలన మేలుకొలుపంబడి కించిదాహారంబు గొనుచు సుప్తుం
డైనవాని తెఱంగున విశ్వంబును మఱచి యుండునతండు బ్రహ్మ
విద్వరీయుండు దనవలన నొరులవలనఁ బునరుత్థానంబు లేక బాహ్యా
భ్యంతరంబుల మఱచి నిరంతరనిర్వికల్పసమాధినిష్ఠుం డై పరిపూర్ణ
ప్రత్యగభిన్నపరబ్రహ్మచైతన్యప్రకాశమాత్రుండై వెలుంగునతండు
బ్రహ్మవిద్వరిష్ఠుం డనందగు నందు మొదలియిరువురకుఁ బ్రారబ్ధంబు
దోఁచియు మిథ్యాభూతం బై యుండు వరీయానందుఁ గలిగియు
లేకుండు వరిష్ఠున కేమాత్రంబు లేదు గావున నిమ్మహానుభావుల
యనుభవంబులు నీ వడిగినప్పటినుండి యేర్పఱిచి చెప్పితిఁగాదే యని
వెండియు నిట్లనియె. 118

టీ. ఇంక, ఒక్కవిశేషతాత్పర్యంబుక=మఱియొక ప్రధానాంశమును, వివరం
చెదక, ఆకర్ణింపుము=వినుము, బ్రహ్మవిదుండు=బ్రహ్మవిదుఁ డనియు, బ్రహ్మవిద్వరుండు=
బ్రహ్మవిద్వరుఁ డనియు, బ్రహ్మవిద్వరీయుండు=బ్రహ్మవిద్వరీయుఁ డనియుఁ, బ్రహ్మవిద్వ
రిష్ఠుండు=బ్రహ్మవిద్వరిష్ఠుం డనియు, ఆనక, మత్స్వ...జ్ఞులు-మత్స్వరూప=వాయథార్థ
స్వరూపమునొక్క, తత్త్వజ్ఞులు = నిజమును దెలిసినవారు, నలువురు గలరు, అందుక
=వారిలో, దేహేం...త్త్వంబు-దేహ=దేహము, ఇంద్రియ = ఇంద్రియములు, ఆది=
మొదలగువానియొక్క, కర్తృత్వంబు = కర్తృత్వము (అనఁగా దేహాదులు చేయుకార్య

ములఁ దానే చేసినట్లు భావించుట, కర్మఫలకాంక్షయుఁ - కర్మ = తనచేఁజేయఁబడిన కర్మలయొక్క, ఫలకాంక్షయుఁ = ఫలములయందలియాశయమును, లేక, నిత్యనైమిత్తి కంబులైన = ప్రతిదినము నాచరింపవలసిన సంధ్యావందనాదులును కారణాంతరమువలన నాచరింపఁబడు శ్రాద్ధాదులును, యజ్ఞదానతపంబులు-యజ్ఞము=యజ్ఞము మొదలయిన భూజలు, దాన=దానంబు, తపంబులు = తపస్సులు, ప్రముఖ = మొదలైన, వైదికకర్మంబులఁ = వేదోక్తకర్మములను, యథావిధిగాఁ = శాస్త్రోక్తప్రకారముగా, ఆచరించుచుఁ = చేయుచు, కామ్యకర్మంబులఁ = ఫలాపేక్షచేనాచరించునగ్నిష్టోమాదులను, విడిచి, శాస్త్రగర్హితంబులుగాని = శాస్త్రమునందు నిషేధింపఁబడని, లౌకికకర్మంబులఁ = లోకోచితములకు ధనార్జనాదికర్మంబులను, యథోచితంబుగాఁ = తగినట్లు, ఒనర్చుచుఁ = చేయుచు, పుత్ర...యందుఁ-పుత్ర= పుత్రులు, మిత్ర=స్నేహితులు, కళత్ర= భార్య, విత్త=ధనము, క్షేత్ర-భూములు, ఆదులయందుఁ = మొదలగుసర్వపదార్థముల యందును, వైరాగ్యంబుగలిగి = విరక్తుఁడై, యదృచ్ఛాలాభసంతుష్టుండును = అప్రయత్నముగా దొరకినదానితో తృప్తినొందువాఁడును, కామ...తును - కామ = కోరిక, రాగ=తన్నదాని ననుభవింపవలె నను నిచ్ఛ, ద్వేష=వైరము, భయ=భయము, లోభ=తనకున్నదానిని నొకరి కియ్యకుండవలె నను దుర్వృత్తి, మోహ=మోహము, మద=మదము, మత్సర=దీర్ఘక్రోధము, ఆది = మొదలైన, నానావిధ = అనేకవిధములైన, చిత్తవికార రహితుండును = మనోవికారములు లేనివాఁడును, సతత...డును-సతత = ఎల్లప్పుడును, నిజిత = జయింపఁబడిన, శరీర=శరీరములు, ఇంద్రియ = ఇంద్రియములు, ప్రాణ=ప్రాణ వాయువులు, అంతఃకరణుండును = మనోబుద్ధిచిత్తాహంకారములును కలవాఁడును, నిరహంకారుండును = అభిమానము లేనివాఁడును, నిత్య...చిత్తుండును-నిత్య = ఎల్లప్పుడు, ప్రసన్న = శాంతినిపొందిన, చిత్తుండును=మనస్సుకలవాఁడును, పరమకారుణికుండును = మిగుల దయగలవాఁడును, పరమశాంతుండును-పరమ = మిగుల, శాంతుండును = చిత్త శాంతి గలవాఁడును, జ్ఞాన...డును-జ్ఞాన = అపరోక్షజ్ఞానముతోను, విజ్ఞాన=అనుభవ జ్ఞానముతోను, సంపన్నుండును = కూడినవాఁడును, అంతర్ముఖుండును = బ్రహ్మానందమే యానందముగాఁ గలవాఁడును, అంతరారాముండును = తనలోనే క్రీడించువాఁడును, అంతఃప్రకాశుండును = ఆత్మప్రకాశమే ప్రకాశముగాఁ గలవాఁడును, ఆత్మరతుండును-ఆత్మ = పరబ్రహ్మమునందు (లేక తనయందు), రతుఁడును = ఆసక్తిగలవాఁడును, ఆత్మతృప్తుండును = తనయందె తృప్తినొందువాఁడును, ఆత్మసంతుష్టుండునై=తనయందే సంతోషించువాఁడు నయి, సంచరించుననఁడు =తిరుగుపురుషుండు, బ్రహ్మవిదుండు=బ్రహ్మవిదుం డనఁబడును మతియుఁ, సకల...,ములఁ-సకల=సమస్తమైన, వైదిక=వేదోక్తమయినట్టియు, లౌకిక=లోకోచితమైనట్టియు, కర్మంబులఁ = కార్యములను, విధిపూర్వ

కంబుగాఁ = శాస్త్రోక్తముగా, సన్యసించి = సన్యాసముచేసి (అనఁగా: సన్యాసాశ్రమము నంగీకరించి), పూర్వోక్తలక్షణంబులఁ - పూర్వోక్త = పూర్వము చెప్పఁబడిన, లక్షణం బులఁ = బ్రహ్మవిదునిలక్షణములతో, విలసిల్లి = ప్రకాశించి, సంప్రాప్తదుఃఖంబులఁ = వచ్చుచుండుదుఃఖములను, ద్వేషింపక = వద్దనక, నివృ...లఁ-నివృత్త=పోయిన, సుఖా ఖులఁ=సౌఖ్యములను, కోరక, ప్రకా...బులఁ-ప్రకాశ=జ్ఞానము (ఇది సత్వగుణమభి వృద్ధియగునప్పుడు కలుగువృత్తి) వృత్తి = కర్మాసక్తిని, (ఇవి రజోగుణమభివృద్ధియగు నప్పుడు కలుగునది.) మోహంబులఁ = అజ్ఞానమును (ఇది తమోగుణమభివృద్ధియగు నప్పుడు కలుగునది), ఉదాసీనునిచందంబునఁ = మధ్యస్థునివలె, చూచుచుఁ, సుఖ... యందుఁ-సుఖ = సుఖము (ఇది సత్వగుణజన్యము), దుఃఖ = దుఃఖము (ఇది రజోగుణ జన్యము), మోహ=భ్రాంతిలేక మైమఱపు, (ఇది తమోగుణజన్యము), ఆది=మొదలైన, కార్య = విహితకర్మములయొక్కయుఁ, అకార్య = నిషిద్ధకర్మలయొక్కయుఁ, గుణంబుల యందుఁ = ఫలములయందు (అనఁగా రాగద్వేషములతోఁగూడి సుఖఫలములయందు రాగంబును దుఃఖములయందు ద్వేషంబునునుండుట), చిత్తేం...బులు - చిత్త = మనస్సు, ఇంద్రియ = ఇంద్రియములు, ఆది = మొదలగువానియొక్క, వికార=వికారంబులు (లేక వృత్తులకు), కారణ=కారణములైన, గుణంబులు = సత్వాదిగుణములు, ప్రవర్తించుచుం డఁగ, వానిచేతఁ = ఆస్వభావములచేత, చలింపఁజేయఁబడక = కదలింపఁబడక (అనఁగా: 'సుఖదుఃఖఫలములకై నేను ప్రవర్తించుచున్నాను' అనునభిమానము కలుగునట్లు చేయం బడక), నిశ్చలుండును = చలనములేనివాఁడును, సమదుఃఖసుఖుండును = దుఃఖసుఖము ల యం దనుభవముగలవాఁడును, స్వస్థుండును = చిత్తశాంతిగలుగుటచే సుఖముగా నుండు వాఁడును, సమలో...నుండును సమ = సమానమయిన, లోష్ట=మట్టిపెళ్ళ, అశ్మ=రాయి, కాంచనుండును = బంగారముగలవాఁడును, తుల్యప్రియాప్రియుండును=ప్రియమైనవిష యములనందును కానివిషయములనందును సమబుద్ధిగలవాఁడును, తుల్యనిందాస్తోత్రుండును = ఒకఁడు తన్ను నిందించినను భూషించినను సమచిత్తముతోనుండువాఁడును, తుల్యమానావ మానుండును = ఒకఁడు తన్ను గౌరవించినను అవమానించినను ఒకటిగా నుండువాఁడును, తుల్యశత్రుమిత్రపక్షుండును = శత్రుమిత్రులనేకరూపముతోఁ జూచువాఁడును, సంపరి... క్షుండును-సంపరిత్యక్త = విడువఁబడిన, సర్వ = సమస్తములయిన, ఆరంభుండును, ప్రయ త్నములు (లేక, కార్యములు) గలవాఁడును, అగుగుణాతీతుండు-అగు = అయినట్టి, గుణ= సత్త్వరజస్తమోగుణములను, అతీతుండు = అతిక్రమించినవాఁడు, బ్రహ్మవిద్వరుండనంద గుఁ = బ్రహ్మవిద్వరుఁడని చెప్పఁబడును. మున్ను = పూర్వమున, వివరించినగుణంబు లన్నియుఁ = సద్గుణము లన్నియు, ప్రకాశించుచుండఁ = ప్రకాశించుచుండఁగా, సం తత...క్షుండై-సంతత = ఎల్లప్పుడును, సహజ=స్వభావసిద్ధమయిన, అమనస్క=అమనస్క-

మనెడు,రాజయోగ=రాజయోగముయొక్క,నిష్ఠా=నిష్ఠచేత,గరిష్ఠుఁడై=గొప్పగాఁబ్రచున్న వాఁడై, ఎడనెడక=నడుమనడుమ, పరులవలనక=ఇతరులకారణమున, మేలుకొలుపంబడి=సమాధిని విడిచి లేచునట్లు చేయఁబడి, కించిదాహారంబుక-కించిత్ = కొంచెము, ఆహారంబుక, కొనుచుక=అంగీకరించుచు, సుస్థుండైనవాసి తెఱంగునక=నిదురించువానివలె, విశ్వంబు=ప్రపంచమును, మఱచియుండునతఁడు = మఱచియుండువాఁడు, బ్రహ్మవిద్వరీయుండు=బ్రహ్మవిద్వరీయుఁడనఁబడును. తనవలనక=స్వయముగాఁగాని, ఒరులవలనక=ఇతరులమూలమునంగాని, పునరుత్థానంబులేక = సమాధినుండి లేచుట యనునదియేలేక, బాహ్యాభ్యంతరంబులమఱచి=లోపలవెలుపల నున్నపదార్థములన్నిటిని మఱచి, నిరంతర = .. ష్ఠుండై-నిరంతర = సర్వకాలము, నిర్వికల్ప = సంకల్పవికల్పములులేని, సమాధి=అవసస్థరాజయోగ సమాధియందు, నిష్ఠుండై = స్థితిగలవాఁడై, పరి ..త్రుఁడై-పరిపూర్ణ=సర్వవ్యాపకమైనట్టియు, ప్రత్యగభిన్న = జీవాభిన్నమైనట్టియు (అనఁగా కూటస్థునికంటె వేఱుకానట్టియు, పరమశ్రేష్ఠమైనట్టియు), బ్రహ్మచైతన్య = బ్రహ్మరూపమగుజ్ఞాన మనెడు, ప్రకాశమాత్రుండై=ప్రకాశమే తానై, వెలుంగునతండు=ప్రకాశించువాఁడు,బ్రహ్మవిద్వరిష్ఠుండనందగుక=బ్రహ్మవిద్వరిష్ఠుఁడనఁబడును అంనుక=ఈనలుగురిలో, మొదలియిరువురకుక = బ్రహ్మవిదునకును, బ్రహ్మవిద్వర్యునకును, ప్రారబ్ధంబు=ప్రారబ్ధకర్మము, తోఁచియుక = కానవచ్చుచుండియు, మిథ్యాభూతంబైయుండుక=అసత్యమైయుండును. వరీయునందుక=బ్రహ్మవిద్వర్యునియందు, కలిగియు లేకుండుక=ప్రారబ్ధముండియుఁను లేనిదేయగును, వరిష్ఠునకుక = బ్రహ్మవిద్వరిష్ఠునకు, ఏమాత్రంబు = అల్పముగా నైనను లేదు. కావునక=కాఁబట్టి, ఇమ్మ...ఱుబు ఇమ్మహానుభావుల = ఈమహాత్ములయొక్క, అనుభవంబులు, నీ వడిగినప్పటినుండి, వీర్పఱచి=విభాగించి, చెప్పితిఁగాదే=చెప్పితినిగదా (బాగుగాఁ దెలిసికొంటివా, అని వాక్యశేషము.) అని, వెండియుఁక = మఱియును, ఇట్లనియెక = ఈవిధముగా చెప్పసారంభించెను.

తా ఓయాంజనేయా! మఱియొకవిశేషమును నిరూపించెదను వినుము. బ్రహ్మవిదుఁడనియుం బ్రహ్మవిద్వరుఁడనియుం బ్రహ్మవిద్వరీయుం డనియుం బ్రహ్మవిద్వరిష్ఠుండనియుం బ్రహ్మజ్ఞానులు నాలుగువిధములు గలవారై యున్నారు. అందు బ్రహ్మవిదుఁడు బ్రహ్మవేత్త యయ్యును సర్వప్రపంచంబును పరబ్రహ్మంబుగా భావించుచు దేహేంద్రియాదులకుఁ గలకర్తృత్వమును దనపై నారోపించుకొనక ఫలకాంక్షారాహిత్యముగా నిత్యనైమిత్తిక కర్మముల వేదోక్తప్రకారంబుగా నాచరించును. కామ్యకర్మములను నిషిద్ధకర్మములను బరిత్యజించును. పుత్రమిత్రకళత్రాదులయందు వైరాగ్యము కలవాఁడయ్యును అప్రయత్నముగా దొరికినధనమతో వారలఁ బోషించుచు, శాస్త్రమునందు దూషింపఁబడని లౌకికకర్మమాత్రమే యాచరించును. కామాదినికారములు లేక సర్వ

కాలములయందును శరీరేంద్రియప్రాణముల జయించి సర్వభూతములయందును,దయకలిగి పరమశాంతుఁడై యాత్మాలోకనముచే నానందించుచు నాత్మప్రకాశముచేఁ బ్రకాశించుచు నాత్మయందుఁ దృప్తిఁ బొంది యాత్మస్వరూపావలోకనముచే సంతసించుచు నెన్ని కార్యము లాచరించుచున్నను స్వస్వరూపావలోకమునందే యాసక్తుఁడై సంచరించుచుండును. జ్ఞానము, అనుభవము పరిపూర్ణమైయుండ సర్వవ్యవహారముల నహంకారరహితముగా నాచరించుచు సర్వదా యాత్మనిష్ఠతో నొప్పుచుండును. బ్రహ్మవిద్వరుఁడు సకలలౌకికవైదికకర్మంబుల సన్యసించును. తక్కినశాంత్యాదిగుణము లీయిరువురకును సమానములే అయిన నీబ్రహ్మవిద్వరునికి గుణాతీతలక్షణములు ప్రధానము లైయుండును. ఇఁక బ్రహ్మవిద్వర్యుఁడు వైలక్షణములతో నొప్పుచుండును. ఇఁక విశేషమేమనిన, నతఁడు సర్వకాలములయందును నిదురించువానివలె నిర్వికల్పసమాధియందే యుండును. అయినను ఉచితసమయములందు పరులచే మేలుకొలుపంబడును. తగినంతవఱకు నాహార విహారాదుల నంగీకరించును. బ్రహ్మవిద్వరిష్ఠుఁ డిట్లుగాక నెప్పటికిని స్వయముగాఁగాని పరులప్రేరేపణచేఁగాని మేలుకొనఁడు. ఎల్లప్పుడును కూటస్థునకంటె నళిన్నుఁ డైనపర బ్రహ్మమే తానై ప్రపంచమునంత్రయుఁ మఱిచి యుండును. ఈనలువురిలో మొదటియిరువురకును ప్రారబ్ధము కలదు; కాని, యది శూన్యరూపమై యుండును. మూఁడవవానికిఁ గొంచె ముండును; కాని లేనిదే యగును. నాలవవానికి బొత్తిగనే లేదు. ఇట్లు వీరి యనుభవములఁ బ్రత్యేకముగా నెఱుంగుము. ఓపార్వతీ! ఇట్లు చెప్పి యారఘురాముఁడు మరల నిట్లనియె.

{ వైరాగ్యబోధోపరతుల తారతమ్య కారణరూప కార్యాచార ప్రకారము }

అవ. ఇట్లు విభాగించి వారలకుఁ గలభేదముల నెఱింగించుచున్నాఁడు:—

తే. అతులవైరాగ్యబోధోపరతులు మూఁడు
గలవు తారతమ్యంబుల నలువురకును
సుఖము లారీతి నించుమించులుగ నలరుఁ
గాని కేవలమోక్ష మొక్కటియె వత్స! 119

టీ. వత్స = పుత్రా! నలువురకుఁ = బ్రహ్మవిదుఁడు మొదలగునీనలుగురకును, మూఁడు, అతుల...రతులు-అతుల=శ్రేష్ఠమైన, వైరాగ్య=విరక్తి, బోధ=జ్ఞానము, ఉపరతులు విత్తశాంతి యనునది, తారతమ్యంబులఁ = ఎక్కువతక్కువలుగా, కలవు=ఉన్నవి. సుఖములు=ఆనందములును, ఆరీతిఁ = వైరాగ్యాదులపలెనే, ఇంచుమించుగఁ = పెంచ్చు తక్కువలుగా, అలరుఁగాని = ఉండునుగాని, కేవలమోక్షము = ప్రధానమగు మోక్షము ఒక్కటియే=ఏకమే.

తా. ఓపుత్రా! వైరాగ్యము జ్ఞానము ఉపరతి యనుమూఁడును వైనఁ జెప్పఁబడు నలువురకును తారతమ్యములుగా నుండును. ఈతారతమ్యమువలన నానందముకూడ తారతమ్యము గల దై యేయుండును. ఇట్లుండుటవలన హాని యేమియులేదు. జ్ఞాన మందఱికి నొక్కటియే కావున జ్ఞానసాధ్య మగు మోక్ష మందఱికి నొక్కటియే.

అవ. ఇట్లు చెప్పి ప్రస్తావవశమున వైరాగ్యబోధోపరతుల వివరించు చున్నాఁడు:—

తే. అతులవైరాగ్యబోధోపరతులు యతుల
మతుల నెడఁబాయ వన్యోన్యగతుల నెనసి
సూటిఁ దప్పి యొకానొకచోట మెండు
రెండు ప్రతిబంధవశమున నుండు ననఘ. 120

టీ. అనఘ=దోషరహితుఁడ! అతుల...రతుల-అతుల=శ్రేష్ఠములైన, వైరాగ్య=విరక్తి, బోధ=జ్ఞానము, ఉపరతుల=చిత్తశాంతి యనునవి, అన్యోన్యగతుల=అన్యోన్య సంబంధములతో, ఎనసి=కలసి, యతులమతుల - యతుల=బ్రహ్మానుభవమునకై ప్రయత్నించువారియొక్క, మతుల=మనస్సులను, ఎడఁబాయవు=విడిచియుండవు, ప్రతిబంధవశమున=ఆగామివర్తమానభూతప్రతిబంధమువలన (ఒకవస్తువునందు అత్యధికమగునభిభూనము కలిగియుండుట మొదలగు పునర్జన్మకారణము. ఆగామిప్రతిబంధములు రాగద్వేషాదులు తొలఁగిపోకుండుట మొదలగునవి. వర్తమానప్రతిబంధములుగడచినవిషయము నందలి ప్రేమ మొదలగునవి; ఇవి సంస్కారరూపములై మనసునం దుండి సమయమున బాధించుచుండుట, (అనఁగా సమాధియందు మనసు స్థిరముగా నీకుండుట భూతప్రతిబంధము అని తెలిసికొనవలయును.) సూటిదప్పి=సంబంధములు విడిచి, ఒకానొకచోటన్=ఒకానొకస్థలమునందు, ఒండు=ఒకటిమాత్రమే, రెండు=రెండుమాత్రమే, ఉండున్=నిలిచియుండును. (అనఁగా వైరాగ్యబోధోపరతులు మూఁడును నేకముఖముగా నుండుటకు ప్రతిబంధములు భంగము కలిగించుటయుఁగూడ కలదు).

తా. ఓనిష్కళంకుఁడా! ఆవైరాగ్యబోధోపరతులు పరస్పరము నిత్యసంబంధము కలవై బ్రహ్మానుభవప్రయత్నము గలవారిమనస్సులను విడిచియుండవు. ఒకానొకచోట ప్రతిబంధబాహుళ్యముచే నొకటిమాత్రమే యుండుటయుం రెండుమాత్రమే యుండుటయుఁగూడఁ గలదు.

తే. వీనిలో బోధ మెక్కు డజ్ఞానమునకు
గడమ రెండును దగ సహకారు లరయ
వరుస నీమూఁడు గలిగినవారలకును
గరతలామలకంబు మోక్షంబు ఘన్న. 121

టీ. వత్స=బిడ్డా! వీనిలోన్ =ఈమూఁడింటిలో, బోధము=జ్ఞానము, ఎక్కుడు= ఉత్తమమైనది (లేక, 'ముఖ్యమైనది), అజ్ఞానమునకున్ =అబోధమునకు, కడమ రెండును = మిగిలిన రెండును, (అనఁగా వైరాగ్యోపరతులు రెండును), తగన్ =ఒప్పునట్లుగా, అరయన్ = విచారింపఁగా, సహకారులు = సహాయ్యము చేయునవి. (అనఁగా నభివృద్ధిఁజేయునవి), వరుసన్ =క్రమముగా, ఈమూఁడు గలిగినవారలకున్ =వైరాగ్యబోధోపరతులు మూఁడు నున్నవారలకు, మోక్షంబు, కరతలామలకంబు-కరతల=చేతియందలి, ఆమలకంబు=ఉసిరిక కాయవంటిది. (సులభమైనది.)

తా. ఈమూఁడింటిలో జ్ఞాన మధికము (ఇదియే బోధ మనంబడును.) తక్కిన రెండు నాబోధమునకు సహాయకారులు. ఓపుత్రా ! ఈమూఁడును ఏపురుషునికిఁ గలవో అతనికి మోక్షము కరతలామలకము.

క. అక్షరతత్త్వజ్ఞానము
సాక్షాన్మోక్షప్రదంబు సాంసారికదుఃఖక్షయకర మగుఁ దక్కిన
లక్షణములు సుఖతరములు లలితాత్ములకున్. 122

టీ. లలితాత్ములకున్ =నిర్మలచిత్తులకు, అక్షరతత్త్వజ్ఞానము-అక్షర=జీవునియొక్క, (లేక, కూటస్థునియొక్క,) తత్త్వజ్ఞానము = యథార్థస్వరూపపరిజ్ఞానము (బోధము) సాక్షాన్మోక్షప్రదంబు-సాక్షాత్ =ప్రత్యక్షముగా (అనఁగా ఇతరసాధనముల నపేక్షింపకయే 'జ్ఞానాదేవ తు కైవల్యం=జ్ఞానమువలననే మోక్షము కలుగును' అను శ్రుతి ఈవిషయమునఁ బ్రమాణము) మోక్షప్రదంబు=మోక్షము నిచ్చునది,సాంసారికదుఃఖక్షయకరము-సాంసారిక=సంసారసంబంధమైన, దుఃఖ=దుఃఖమును, క్షయకరము = నశింపఁ జేయునది, అగున్ =అయియున్నది. తక్కినలక్షణంబులు=తక్కినవి అనఁగా వైరాగ్యోపరతులు). సుఖకరములు=చిత్తశాంతిని గలిగించునవియగుటచే సుఖమును గలిగించునవి, అగున్ = అగుచున్నవి.

తా. మఱియుం నిర్మలచిత్తులకు ప్రత్యక్షముగా(అనఁగా మఱియొకదాని సహాయముతోఁ బనిలేకయే) మోక్షము నొసంగునది జ్ఞానమే. "జ్ఞానాదేవ తు కైవల్యం" అను శ్రుతి ఈవిషయమునే చెప్పుచున్నది. ఇట్లగుటచే నీజ్ఞానమే (బోధమే), సంసారదుఃఖమును సంపూర్ణముగా నశింపఁజేయును. తక్కినవైరాగ్యోపరతులు రెండును చిత్తశాంతిని గలిగించునవి యగుటచే సానందకరములు.

అవ. ఇట్లు వైరాగ్యబోధోపరతులలోని విశేషముల నెఱిఁగించి వానికారణములను స్వరూపములను కార్యములను క్రమముగా నెఱిఁగించుచున్నాఁడు:—

క. కారణము దోషదృష్టియె
వైరాగ్యమునకు జీవసవరరూపము సాం
సారికసుఖముల మరలం
గోరక యుండుటయె సుమ్ము గురుకార్యమగున్. 123

టీ. వైరాగ్యమునకుఁ, దోషదృష్టియై='విషయములు దోషయుక్తములు' అని తెలిసికొనుటయే, కారణము, (విషయములయందలి దోషముల నెఱుంగుటవలన వైరాగ్యము జనించును), జీవస=సర్వప్రపంచమును విడుచుటయే, వరరూపము=దాని శ్రేష్ఠమగుస్వరూపము, సాంసారికసుఖములఁ=సంసారసౌఖ్యములను, మరలఁ=తిరిగి, కోరక యుండుటయే, గురుకార్యము-ఆవైరాగ్యవునకు పని (అనఁగా వైరాగ్యముగలవారు సంసారసౌఖ్యములను కోర రని భావము), అగునుమ్ము=అగుచు నుమా!

తా. అందు "విషయములును వానివలనఁ గలుగుసుఖములు దోషయుక్తములే" అనుజ్ఞానమే వైరాగ్యమున కుత్పత్తికారణము. ఆవిషయాదులయం దిచ్ఛ లేకపోవుటయే దానికి స్వరూపము. మరల నెన్నటికి విషయాదులకై నభిమానము నొందకుండుటయే దానికి పని. (అనఁగా నావైరాగ్యమువలన గలుగుఫలము)

మ. శ్రవణాదిత్రితయంబు కారణ మసత్సత్సంవిభాగంబు శు
ద్ధవిబోధంబునకుఁ స్వరూపమున నాత్మ స్వాత్మ తాదాత్మ్యసం
భవరాహిత్యకు కార్య మీ యమముఖభ్యాసాత్మధీనిగ్రహా
వ్యవహారక్రియము ల్తలంప నుపరత్యాదిస్వరూపార్థముల్. 124

టీ. శుద్ధవిబోధంబునకుఁ-శుద్ధ = నిర్మలమైన, విబోధంబునకుఁ = జ్ఞానమునకు, శ్రవ...యంబు-శ్రవణ=శ్రవణము (అనఁగా వేదాంతవాక్యములను వినుట), ఆది = మొదలయిన, త్రితయంబు=మూఁడును, అనఁగా శ్రవణ మనన నిదిధ్యాసములు మూఁడును (వేదాంతవాక్యముల వినుట శ్రవణము. తాను వినినయర్థమును యుక్తులచే స్థిరపఱుచుకొనుట మననము. ఇట్లు స్థిరపడిన బ్రహ్మైక్యమును ఏకాగ్రచిత్తముతో ధ్యానించుట నిదిధ్యాసము. ఇదియే నిర్వికల్పసమాధి లేక యపరోక్షజ్ఞాననిష్ఠ), కారణము, అసత్సత్సంవిభాగంబు-అసత్ = 'ఇది శూన్యరూపమైనది' యనియు, సత్ = 'ఇది (బ్రహ్మము) సద్రూపమైనది' అనియు, సంవిభాగంబు=విభజించి యెఱుంగుట, స్వరూపమును='జ్ఞానమయొక్క' స్వరూపమును, అనాత్మ...త్యము-అనాత్మ = అత్మగానిప్రపంచమునకును, స్వాత్మ=కూటస్థుఁడైనతనకును, తాదాత్మ్య = అభేదభావమునయొక్క (లేక, అభేదమునయొక్క), సంభవరాహిత్యము=లేకపోవుట అనఁగా తోఁచకపోవుట, కార్యము=ఈజ్ఞానముచే నాచరింపఁబడునని, చెప్పఁ=ఆవుచున్నది. యమ...ములు-యమముఖ=యమము నియమము మొదలయినవానియొక్క, అభ్యాస = వాడుకయును, ఆత్మ = శరీరము

యొక్కయు, ధీ=బుద్ధియొక్కయు, నిగ్రహ=జయించుటయును, వ్యవహారక్షయములు= సర్వవ్యవహారములును క్షయించుటయు ననునది, తలంపన్=విచారింపఁగా, ఉపరత్యాది స్వరూపార్థములు-ఉపరతి=ఉపరతికి, ఆది=కారణము, స్వరూప=స్వరూపము, అర్థములు= కార్యము. వెంక=క్రమముగా నగుచున్నవి. (అనఁగా యమనియమాద్యభ్యాసము యంఁబ రతికిఁ గారణము; శరీరబుద్ధుల నిగ్రహించుట యఁపరతికి స్వరూపము. సర్వవ్యవహారములు నశించుట యంపరతిచేఁ జేయంబడు కార్యము.)

తా. ఇట్లే జ్ఞానమునకు శ్రవణమనననిదిధ్యాసములు, అనఁగా వేదాంతవాక్యముల గురుశాస్త్రములమూలమున వినుటయు, యుక్తులచే విన యర్థమును మనసున స్థిరముచేసి కొనుటయు, నట్లు స్థిరమైనజీవబ్రహ్మైక్యమును సర్వకాలములందును రెండవసంకల్పము లేకుండ ధ్యానించుటయు, ననునవి యుత్పత్తికారణములు. "ఇది సత్పదార్థము. అనఁగా నిత్యము. ఇది యసత్పదార్థము. అనఁగా నెప్పటికిని లేనిది" అని తెలిసికొనుటయే లేక విభాగించుటయే దానిస్వరూపము. భ్రాంతిని విడిచి ఇదివఱకు నున్న దేహాత్మాభిమాన మును బరిపూర్ణముగా వదలుటయే యాబోధమువలనఁ గలుగుఫలము. మఱియు యమ నియమాదుల నభ్యసించుట యఁపరతికి నుత్పత్తికారణము. మనోబుద్ధుల నిగ్రహించుటయే దానిస్వరూపము వ్యవహారము నశించుటయే దానిఫలము.

అవ ఇట్లు సర్వము నెఱింగించి ఈవైరాగ్యాదుల సంపాదించుటవలనఁ గలుగు ఫలమును జెప్పుచున్నాఁడుఁ—

శా. వైరాగ్యంబు దృఢంబుఁ జేసి పరతత్త్వజ్ఞాన మార్జించి స
ర్వారంభోపరమంబుఁ గైకొని తురీయం బంది యీరీతి యో
గారూఢుం డగువారికిం గలుగునే యాగామియు న్సంచిత
ప్రారబ్ధంబులు సంతతంబును బ్రహ్మోత్తుఁడై యుండఁగాన్. 115

టీ. వైరాగ్యంబుఁ = వైరాగ్యమును, దృఢంబుఁజేసి, స్థిరమఁజేసి, పరతత్త్వ జ్ఞానము-పర=ఈరాత్మరూలక్షణమైన పరబ్రహ్మమయొక్క, తత్త్వ=యథార్థస్వరూపము యొక్క, జ్ఞానము=జ్ఞానము (అనఁగా బోధము)ను. ఆర్జించి=సంపాదించి, సర్వారంభో పరమంబుఁ - సర్వ=సమస్తమైన, ఆరంభ=ప్రయత్నముల యొక్క, ఉపరమంబుఁ=శాం తిని (అనఁగా నుపరతిని); కైకొని=ఆశ్రయించి, తురీయం బంది = తుర్యసమాధినిఁజెందిన, ఈరీతిఁ = ఈవిధముగా యోగారూఢుండగువానికిఁ - యోగ = రాజయోగమును, ఆరూఢుండగువానికిఁ=అధిష్ఠించినవానికి (అనఁగా యోగసిద్ధినిఁజెందిన). ఆగామియుఁ = రాఁబోవునట్టియు, సంచి . . ఱులు - సంచిత = సంపాదింపఁబడినట్టియుఁ, ప్రార బ్ధంబులు = ప్రస్తుతజన్మమున ఫలము నీ నారంభించినట్టియు, కలుగునే=అయినకర్మమం

డునా? సతతంబు = ఎల్లప్పుడు, పరబ్రహ్మాత్మఁ డైయుండఁగాఁ = పరబ్రహ్మరూపుండైయుండఁగా.

తా. పైన వివరింపఁబడినవైరాగ్యము దృఢముఁ జేసి దానిప్రభావమువలన చక్కనియర్థ జ్ఞానమును సంపాదించి చిత్తేంద్రియశాంతినొంది నిర్వికల్పసమాధి ననుష్ఠించుచు యోగారూఢుఁ డైయున్నమహాత్మునకు ద్వివిధకర్మములు నుండవు. ఆగామికర్మ వానికి జన్మపరంపరము గలిగింపనేరదు సంచితము వాసనారూపముగా పరిపాకకాలము వచ్చునంతవఱకు నిలువనేరదు. ప్రారబ్ధకర్మము శరీరము నారంభించినను ఫలముబలాత్కారముగా ననుభవింపఁజేయనేరదు. పరులకు నన్నియుఁ, నున్నట్లు తోఁచినను వాని కేమియును లేదు. సర్వము నజ్ఞానకృత మగుటచే జ్ఞానము కలుగఁగానే నశించు ననుటలో నాక్షేప మేమియుం లేదు కదా!

శ్లో. "యథైధాంసి సమిద్ధోఽగ్నిర్భస్మసాత్కురుతేఽర్జున!
జ్ఞానాగ్ని స్సర్వకర్మాణి భస్మసాత్కురుతే తథా".

"ప్రజ్వలించుచున్నయగ్ని ఇంధనముల నెన్నిఁటినైన క్షణములో భస్ముకావించునట్లు జ్ఞానాగ్ని యుత్పత్తియైనక్షణముననే సర్వకర్మములను భస్ముగావించును" అనుగీతావాక్య మీవిషయమునఁ బ్రమాణము.

వైరాగ్యశబ్దార్థవిమర్శనము

అవ. ఇట్లు సామాన్యముగా సర్వము నుపదేశించి విశేషమును దెలుపుచున్నాఁడు:

క. వైరాగ్యం బింతటికిని, గారణ మానందకరము గావున నది చే
కూరిన సమస్తమును సమ,కూఁటుం దనుదానపఁగుమ్యామిదిసుతా!

టీ. సుతా=పుత్రా! ఇంతటికిన్ = ఈవైరాగ్యబోధోపరతులకన్నింటికిని, వైరాగ్యంబు=వైరాగ్యమే, కారణము, ఆనందకరము=ఆనందమును కలిగించునది, గావునన్ = గాఁబట్టి, అది చేకూరినన్ =ఆవైరాగ్యము కలిగినచో, తనుదాన=స్వయముగానే, సమస్తమును = బోధోపరతులఁకూడ, సమకూఁటున్ = సంభవించును, ఇది=ఈవిషయము, పరమగుహ్యము = మిగుల రహస్యమయినది.

తా. ఓపుత్రా! పైఁజెప్పిన జీవన్ముక్తస్థితిని సంపాదించుటకు వైరాగ్యమే ప్రధానకారణము. బ్రహ్మానందమునకు నిదియే ముఖ్యకారణము. గావున నది దృఢమైనచో నప్రయత్నముగనే బోధోపరతులు స్వయముగా వచ్చిచేరును. గావున వైరాగ్యమొక్కటియే ప్రయత్నపూర్వకముగ సంపాదింపఁబడవలసినది. ఈవిషయము పరమరహస్యము.

అవ. ఇట్లు సంక్షేపముగాఁ జెప్పినవిషయమునే వివరించుచున్నాఁడు:—

వ. అది యిట్లనిన వినుము. మూలప్రకృతి యాలవాలంబు, సుఖదుఃఖంబులు ఫలంబులు, త్రిగుణంబులు మూలంబులు, ధర్మార్థకామమోక్షం

బులు రసంబులు, పంచేంద్రియంబు లూడలు, షడూర్మ్ములు స్వభావం బులు సప్తధాతువులు పౌర,లష్టప్రకృతులు విటపంబులు, నవరంధ్రం బులు కోటరంబులు, దశవిధప్రాణంబులు పత్రంబులు, శబ్దాదివిషయం బులు పల్లవంబులు, రాగద్వేషాదు లుపశాఖలు, నానావిధకర్మంబులు పుష్పంబులు, జీవేశ్వరులు షట్పుణ్యపాపవిధేయుండై జీవుం డంతటం దిరిగి తిరిగి చీకాకుపడి యొచ్చోట విశ్రాంతిం గానక విసివి ముందరం గాంచి యనంతం బని వెనుకం జూచి యనాది యని కలయంగనుంగొని య సాధ్యం బని తెలిసి మహాగాఢదుఃఖభయశోకవ్యాకులితచిత్తుండుఁ దాపత్రయాదిత్యప్రదీప్తాతపసంతప్తుండు నై యంతట నిరంతరనిరాం తరాగమచ్ఛాయల నాశ్రయించి స్రక్చందనవనితాధనధాన్యపశు సుతానళయాన్నికేతనోద్యాన ప్రముఖవిషయ సంపాదనసాధ నంబు లైనకృషివాణిజ్య సేవాయాచ్ఞాదిలౌకికకర్మంబులఁ బరిహా రించి స్వర్గాదిసత్యాంతపరలోక విషయసుఖసాధనంబు లైననిత్య నైమిత్తికాదికర్మంబుల ఫలకాంక్షచేతఁ జేయక పరమేశ్వరార్పణం బుగా నాచరించి యపరమేశ్వరానుగ్రహంబువలనఁ బరిశుద్ధహృద యుండై యమానిత్వమదంభిత్వ మహింస యార్జవంబు క్షాంతి యాచార్యోపాసనంబు శౌచంబు స్థైర్యం బాత్మవినిగ్రహ బింద్రి యార్థంబుల వైరాగ్యం బనహంకారంబు జన్మమృత్యు జరావ్యాధి దుఃఖదోషానుదర్శనంబుఁ బుత్రదారగృహాద్యనాసక్తి యనభిష్వం గంబు నిత్యేష్టానిష్టోపపత్తిసమచిత్తత్వంబు మదనన్యయోగవిశ్చల భక్తి వివిక్తదేశసేవిత్వంబు జనసంగాసక్తివిసర్జనం బధ్యాత్మజ్ఞాన నిత్యత్వంబుఁ దత్త్వజ్ఞానార్థదర్శనం బనువింశతిగుణంబు లెప్పుడు

సంగ్రహించు నప్పు డాత్మబ్రహ్మైక్యసాక్షాత్కారవిచారాధికారి యగు నింతవట్టుంగూడి వైరాగ్యశిబ్బంబుసకుఁ దాత్పర్యార్థం బింక బోధ్యస్వరూపం బెఱిఁగించెద నాకర్ణింపు మని యి ట్లనిరి. 127

టీ. అది యెట్టనిన్ = వైరాగ్యమువలన సర్వమును గలుగుట యెట్టనఁగా, వినుము. మూలప్రకృతి = సృష్టిస్థితిసంహారకారణభూతమగునాసక్తి, ఆలవాలంబు = పాదు, సుఖ దుఃఖాబులు, ఫలంబులు=పండ్లు, త్రిగుణంబులు = సత్త్వరజస్తమోగుణంబులు, మూలంబు లు=వేరులు, ధర్మా...బులు-ధర్మ = ధర్మము, అర్థ = ధనము (ఇది రెండవపురుషార్థము,) కామ=కామసుఖము (లేక, భోగములు), మోక్షంబులు = ముక్తి యనునాలుగుపురుషా ర్థములును, రసాబులు = రుచులు (లేక పాలు, సంసారవృక్షమునకు పాలు), పంచేంద్రి యంబులు = జ్ఞానేంద్రియములును, ఊడలు, షడూర్మలు=ఆఁకలి దప్పి దుఃఖము భ్రాంతి మునలితనము మరణము అను నాఱును, స్వభావంబులు, సప్తధాతువులు = రసము రక్తము మాంసము మేదస్సు ఎముకలు మజ్జ శుక్లము అను నేడును, బారలు, అష్టప్రకృతులు = పంచభూతములు మనోబుద్ధ్యహంకారములు అను నెనిమిది ప్రకృతులును, విటపంబులు = కొమ్మలు, నవరంధ్రంబులు = నేత్రశ్రోత్రనాసికావక్త్ర పాయూపస్థరంధ్రములు తొమ్మి దియం, కోటరంబులు = తొఱ్ఱిలు, దశవిధప్రాణంబులు = పంచప్రాణాబులును పంచోప ప్రాణంబులును గలసి పదివాయంవులును, పత్రంబులు = ఆకులు, శబ్దాదివిషయంబులు = శబ్దము మొదలగునైదువిషయంబులును, పల్లవంబులు=చిగుళ్లు, రాగద్వేషాదులు-రాగ = రాగము, (తన కున్నవాని ననుభవింపవలయు ననునభిలాష), ద్వేష=విరోధము. ఆదులు= మొదలగునవి, ఉపశాఖలు = చిఱుగొమ్మలు, నానావిధకర్మంబులు = అనేకవిధము లగుపనులు, పుష్పాబులు = పూలు, జీవేశ్వరులు = అవిద్యాప్రతిబింబ మైనజీవుఁడును మాయాప్రతిబింబమైన యీశ్వరుండును, పక్షులుగాఁగలిగి = పక్షులుగాఁగలవై, మంది... బులు-మందిర = ఇల్లు, ఆరామ=తోఁటలు, క్షేత్ర = భూములు, పుత్ర=పుత్రులు. హిత= హితులు, కళత్ర=భార్య, బంధు=బంధువులు, మధ్యస్థ=(శత్రువై కీడుచేయక మిత్రుఁడై హితమునీయక యూరకుండువాఁడు మధ్యస్థుఁడు) ఇట్టిమధ్యస్థుఁడును, ద్వేష్యజన = వైరులును, తీక్ష్ణ = వాడియైన, దుష్కంటక = చెడ్డముండ్లతోను, తరు = చిన్నచిన్నచెట్ల తోను (లేక, ముండ్లచెట్లతోను), గుల్మ=పొదలతోను (మొదలు బోదెలేనిచెట్లు గుల్మము లనఁబడును—"అప్రకాండాస్తంబగుల్మా" అని యమరము) లతా = తీఁగలతోను, సంకీ ర్ణంబును = కూడియున్నదియును (లేక వ్యాపింపఁబడియున్నదియును), కామా...రం బులు-కామ = కామము (తనకు లేని పదార్థము కావలయు ననికోరుట), ఆవి = మొద లైనవానిచేఁ, చోర = దొంగలచేత (అనఁగా: దొంగలించుటచేత), దుస్సంచారంబు = సంచరించుట కశక్యమైనదియు, రోగ...రంబు - రోగ = రోగములచేఁ, వ్యాఘ్ర = పులులచేత, భయంకరంబు = భయమును కలిగించునదియు, దుఃఖ...తంబు-దుఃఖ = దుఃఖ

మనెడు, దావానల = కార్చిచ్చుచే, సమావృతంబు = ఆవరింపఁబడినదియు, మృత్యు...స్తంబు-మృత్యు = మరణ మనెడు, సింహ = సింహముయొక్క (లేక సింహముబలనఁ గలుగు), భయ = భయముచే, గ్రస్తంబు = ఆవరింపఁబడినదియు, జరా...తంబు-జరా = ముసలితనమనెడు, పిశాచ = పిశాచముతో, సమన్వితంబు = కూడినదియుఁ, దైన్య...టంబు-దైన్య = దీనత్వమనెడు, పర్వత=కొండలచేత, సంకటంబు = ఇఱుకైనదియు, దురి...రంబు-దురిత = పాపమనెడు, రాక్షస = రాక్షసులచేత, ఘోరంబు = భయంకరమైనదియు, తృష్ణా = ఆశ యనెడు, భీకర = భయంకరములైన, కాకోదర = సర్పములచేత, సమాకులంబు = వ్యాపింపఁబడినదియు, హర్ష ...అంబు-హర్ష = సంతోషమునుట్టియు, అమర్ష=రోషమునుట్టియు, జంఝానిల=జంఝూవాతముచే, దూషితంబు= దూషింపఁబడినదియు, స్వర్గ...నైన-స్వర్గ=స్వర్గ మనునట్టియు, నరక=నరకమనునట్టియు, దుర్మార్గ=తప్పుత్రోవలచేత, తిరోహిత = కప్పఁబడిన, అపవర్గ=మోక్షమనెడు, సన్మార్గంబునైన=చక్కనిత్రోవ గలది (లేక స్వర్గనరకములఁ బొందించుకర్మలనెడు తప్పుత్రోవలచే మరుగుపఱుపఁబడిన మోక్షమార్గము అనఁగా మోక్షమును బొందించుమార్గము కలదియైన) మహాదుఃఖారణ్యంబునన్ =సంసారదుఃఖ మనెడునరణ్యంబున, గాఁడుగ్రుడ్డి=దిక్కుతెలియక, పుణ్యపాపవిధేయుండు-పుణ్య = పుణ్యమునకు, పాప = పాపమునకు, విధేయుండై = స్వాధీనుండై, జీవుండు = జీవుఁడు, అంతటన్, తిరిగితిరిగి, చీకాకుపడి = వ్యాకులతం జెంది, ఎచ్చోటన్ = ఎచ్చటను, విశ్రాంతింగానక = విశ్రమించుటకు స్థలమును జూడలేక, విసివి, ముందరంగాంచి = తనయెదుటఁ జూచి, అనంతంబని = "ఈసంసారారణ్యమునకుఁ గొనలేదు" అనియుం, వెనుకంజూచి = తనకు వెనుకభాగమునందు తిరిగిచూచి, ఆనాది యని = "ఈసంసారారణ్యమునకు మొదలు లేదు" అనియుం, కలయం గనుంగొని=అంతటంజూచి, అసాధ్యంబని=దీనిని సాధించుట (అనఁగా దీనిని దాఁటుట యశక్యము అని,) తెలిసి = తెలిసికొని, మహా ..డును-మహాగాఢ = మిగుల భీకరమైన, దుఃఖ=దుఃఖముతోను, భయ=భయముతోను, శోక = దిగులుతోను, వ్యాకులిత = కలతఁ జెందిన, చిత్తుండును=మనస్సు కలవాఁడును, తాప...డుతునై-తాపత్రయ=ఆధ్యాత్మికాదితాపములనెడు, ఆదిత్య = సూర్యులయొక్క, ప్రదీప్త=తీక్ష్ణమైన, ఆతప = ఎండచేత, సంతప్తుండు నై = తాపము జెందినవాఁడై, అంతటన్ = వీదప, నిరం...యలన్ = నిరంతర = దట్టము నైనట్టియుం, నితాంత = అధికము లైనట్టియుఁ, ఆగమ = వేదశాస్త్రములనెడు వృక్షములయొక్క, ఛాయలన్ =నీడలను, ఆశ్రయించి= జొంది (అనఁగా వేదశాస్త్రార్థముల నెఱింగి), స్రక్చం ..రించి-స్రక్ = పుష్పమాలికలు, చందన=శ్రీగంధము, వనితా=స్త్రీలు, ధన=ధనము, ధాన్య=ధాన్యము, పశు = పశువులుఁ, సంతాన = సంతానము, భయ్యా=పడక, నికేతన=గృహము ఉద్యాన = ఉద్యానవనము,

ప్రముఖ=మొదలయిన, విషయ=విషయములను, సంపాదన = సంపాదించుటకు, సాధనం బులైన = కారణము లైన, కృషి = వ్యవసాయము, వాణిజ్య=వర్తకము, సేవా = సేవ, యాచ్ఞా=యాచించుట, ఆది = మొదలైన, లౌకికకర్మంబులు=లోకవ్యవహారములను, పరిహరించి = విడిచిపెట్టి, స్వర్గా...లైన-స్వర్గాది = స్వర్గము మొదలు, సత్యాంత=సత్యలోకమువఱకుఁగల, పరలోక=పరలోకములయందలి, విషయసుఖ = విషయసుఖములను, సాధనంబులైన = సాధించునట్టి, నిత్యనైమిత్తికాదికర్మంబులు = నిత్యకర్మములైన సంధ్యావందనాదులును నైమిత్తికకర్మములైన శ్రాద్ధాదులును కామ్యకర్మములైన యజ్ఞాదులు మొదలగు నన్నిటిని (కామ్యకర్మ లనఁగా ప్రత్యేకఫలముల సంపాదించుటకై చేయంబడు యజ్ఞాదికర్మలు) ఫలకాంక్షచేతఁజేయక = ఫలమునుగోరిచేయక (అనఁగా అనిత్యఫలములను కలిగించునవి యగుటచేత లౌకికవైదిక కర్మల నన్నింటిని విడిచియుం గావశ్యకములగుటచే నిత్యనైమిత్తికములమాత్ర మాచరించుచు), పరమేశ్వరార్పణంబుగాఁ = పరమేశ్వరప్రీతిగా, ఆచరించి = చేసి, అపరమేశ్వరానుగ్రహంబువలనఁ=అపరమేశ్వరుని యనుగ్రహమువలన (అనఁగా చిత్తశుద్ధివలన; చిత్తసిద్ధియే పరమేశ్వరానుగ్రహ మని ఇదివఱకే చెప్పియున్నాము.) పరిశుద్ధహృదయుండై = నిర్మలచిత్తుఁడై, అమానిత్వంబు = అభిమానము లేకపోవుట, అదంభిత్వంబు = డంబము లేకపోవుట, అహింస = మనోవాక్కాయములచేఁ బరులనుహింసింపకుండుట, ఆర్జవంబు = చక్కఁగ (అనఁగా వికారము లేవియు లేకుండ నిష్కపటమైన చిత్తముతో నుండుట), క్షాంతి = ఓర్పు, ఆచార్యోపాసనంబు = గురుసేవ, శౌచంబు = బాహ్యాభ్యంతరశుద్ధి, స్థైర్యంబు=స్థిరచిత్తము, ఆత్మవినిగ్రహంబు = ఇంద్రియజయము, ఇంద్రియార్థంబుల వైరాగ్యము = ఇంద్రియవిషయములం దాశలేకపోవుట, అనహంకారంబు=అహంకారము లేకుండుట, జన్మంబును, జన్మ = పుట్టుకయందును, మృత్యువు=మరణమునందును, జరా=ముసలితనమునందును, వ్యాధి=రోగమునందును, దుఃఖ=దుఃఖమునందును (లేక జన్మాదులయందలి దుఃఖమునందు), దోషం = దోషమును, అనుదర్శనంబు = పలుమాఱు చింతించుటయును, పుత్ర...సక్తి-పుత్ర = పుత్రులు, దార=భార్య గృహ = ఇల్లు, ఆది = మొదలగువానియందు, అనాసక్తి = ప్రేమ లేకపోవుటయు, (అనఁగా 'ఇవి నాకుఁ గావలసినవాని' అనుతలంపు లేకపోవుటయు) అనభిష్వంగంబు='ఇవి నావి' అనునభిమానము లేకుండుటయుం, నిత్య...త్వంబు-నిత్య=ఎల్లప్పుడును, ఇష్టానిష్ట=ప్రియాప్రియములయొక్క, ఉపపత్తి = సంప్రాప్తులయందు (అనఁగా ఇష్టానిష్టములు వచ్చినప్పుడు), సమచిత్తత్వంబు = రాగద్వేషములు లేక సమానమైన మనస్సు కలిగియుండుట, మదనన్యయోగనిశ్చలభక్తియఁను-మత్ = నాయందు, (పరమేశ్వరునియందు) అనన్యయోగ = రెండవతలంపులేని (లేక, ఇతరదేవవిషయముకాని), నిశ్చలభక్తి = స్థిర

భక్తియును, వివిక్తదేశసేవిత్వంబు = ఏకాంతదేశనివాసంబును, జన...నంబు జన = మనుష్యులతో, సంగ=కలసియుండుటయందలి, ఆసక్తి=ఆశను, విసర్జనంబు = విడుచుట యును, అధ్యా...త్వంబు-అధ్యాత్మజ్ఞాన=స్వస్వరూపవిజ్ఞానమునందు, నిత్యత్వంబున్ = స్థిరచిత్తము కలిగియుండుటయు, తత్త్వ...నంబు- తత్త్వజ్ఞాన=యథార్థస్వరూపజ్ఞానము యొక్క, అర్థదర్శనంబు = ప్రయోజనమును [అనఁగా: మోక్షమును చూచుచుండుటయు,(అనఁగా మోక్షేచ్ఛయు], అనువింశతిగుణంబులు=అనునట్టి యిరువదిగుణములను, ఎప్పుడు సంగ్రహించున్ = ఎప్పుడు సంపాదించునో. అప్పుడు, ఆత్మ...కారి-ఆత్మ= తనకును, బ్రహ్మ=పరబ్రహ్మమునకును గల, ఐక్య=సహజాభేదమును, సాక్షాత్ = ప్రత్యక్షముగా, కార = చేయుటయందును (లేక చేసికొనుటయందును), విచార=దానినిగూర్చి విచారించుటయందును, అధికారి = అర్హుఁడు, అగును, ఇంతవట్టుంగూడి = అంతయుఁ గలసి, వైరాగ్యశబ్దంబునకున్ = వైరాగ్యమనుశబ్దమునకు, తాత్పర్యంబు, ఇంకన్=ఇఁక, బోధస్వరూపంబున్=జ్ఞానస్వరూపమును, ఎఱింగించెదన్ = చెప్పెదను, ఆకర్ణింపుము = వినుము, అని, ఇట్లనియెను.

తా. "వైరాగ్యమే సర్వమునకు మూలము" అనువిషయమును బాగుగా వివరించె దను వినుము. ఈసంసారారణ్యమునకు మూలప్రకృతి కుదురు. సత్త్వరజస్తమోగుణ ములు మూలములు. సప్తధాతువులు పొరలు. పంచేంద్రియము లాడలు. అష్టప్రకృతులు కొమ్మలు. షడూర్మ్ములు (ఇవియే షడ్వికారములు) స్వభావములు. ధర్మార్థకామమోక్ష ములు రసములు. రాగద్వేషాదులు లుపళాఖలు. శబ్దాదులు చిగుళ్లు. సకలకర్మలును పువ్వు ములు. సుఖదుఃఖములు ఫలములు. జీవేశ్వరులే వానిఁ దినుపక్షులు. నవరంధ్రములు తొట్టిలు. ఇండ్లు తోఁటలు భూమి ధనము మిత్రులు శత్రులు బంధువులు మధ్య స్థులు అను మొదలగువారే ముండ్లు పొదలు వృక్షములు మొదలగునవి. ఆయరణ్యమున కామాదిచోరులు సంచరించుచుందురు. రోగము లనుపులులు భయంకరములై యుండును. దుఃఖ మనుదావాగ్ని యేవైపుననైనను ప్రజ్వలించుచునే యుండును. మృత్యు వను సింహ మెప్పుడు నందు సంచరించుచు వారికి భీతిని గలిగించుచుండును. ముసలితన మను పిశాచి యం దెప్పుడును నివసించుచుండును. దీనత్వ మనుపర్వతములచే నందలిమార్గము లన్నియును సంచారమున కశక్యములై యుండును. పాపము లనుకాఱ్చిచు లతిభీకరులై యుండు నిలిచియుందురు. ఆశయనుమహాసర్పము లెందుఁ జూచినను సంచరించుచుండును. ఎప్పుడు చూచినను హర్షశ్లోకము లనెడు జంఝామారుతములు వీచుచుండును. అందు మోక్షమునకుఁ బోవు చక్కనిమార్గము కలదు. గాని దానిని స్వర్గనరకమార్గములు కప్పి యున్నవి. ఆయరణ్యమున సంచరించువారు స్వర్గనరకమార్గములలోఁ బడి మోసపోవు దురు కాని మోక్షమార్గమును గురుతింపఁజాలరు. జీవుఁడు ఈమహారణ్యమున నీవల

కావలకుఁ దిరిగితిరిగి పుణ్యపాపవశగతుఁడై యెటుఁబోయినను విశ్రాంతిఁ గానక చిక్కువడి కొంతకాలమునకును విసుకుఁజెందును. (అనఁగాఁ "ఈసంసారము దుఃఖరూపము. దీనిని అనుభవించుటవలన నెన్నఁటికిని శాంతి లేదు. కావున దీనిని విడువవలయును" అని తలఁచును). ఇట్లు శ్రలఁచి ముందు చూచినను వెనుక చూచినను ఏవైపు పరికించినను వానికి త్రోవ దొరకదు. దానివలన "ఈయరణ్యము నెట్లు దాఁటుటకును వీలులేకున్నది. ముందు చూచిన దీనియంతము కానరాదు. వెనుకఁ జూచిన నేదియుఁ దెలియలేదు. ప్రక్కఁజూచిన దఱి కానరాలేదు. దీనిని దాఁటుట యసాధ్యమై యున్నది. ఎట్లుదాఁటుదునో కదా! అని మిగుల దిగులునొంది భయముఁజెంది మిగుల కలతఁజెందినమనస్సుతో లోపత్రయ మనుసూర్యసంతాపముచే గలుగుబాధతో శ్రమనొందుచు వేదము లను మహావృక్షములనీడ నాశ్రయించును. ఇదివఱకే విసికియున్నవాఁడు కావున స్త్రీలు ధనము తోఁటలు గృహములు మొదలగుసాంసారికభోగములను సంపాదించుటకు సాధనమైన కృషివాణిజ్యాదులును బరిపూర్ణముగాఁ బరిత్యజించును. శ్రమఁ జెందినవాఁడు మఱలఁ దనకు శ్రమగలిగించినవానిఁగాని వానిసాధనములను గాని యెన్నఁటికిని గోరఁడు కదా! ఇట్లు లౌకికకర్మముల వదలి యావశ్యకము లగునిత్యనైమిత్తికములను భగవదర్పణముగా నాచరించును. ఇట్లాచరించుటవలన నాజీవునియందుఁ బరమేశ్వరునకు ననుగ్రహము కలుగును. దానివలన నాపురుషునికి (జీవునకు) క్రమక్రమముగా నమానిత్వాది గుణము లిరువదియును గలుగును. ఆగుణము లన్నియు నెప్పుడు పరిపూర్ణము లగునో అప్పుడే పరబ్రహ్మసాక్షాత్కారము కలుగును. ఈయిరువదిగుణములకే కదా జ్ఞాన మని పేరు. వైని నిరూపించిన విసుకు లేకుండిన నీజ్ఞానము కలుగదు. ఆవిసుకే వైరాగ్యము కావున నీవైరాగ్యము జ్ఞానమునకు ముఖ్యకారణము. వైరాగ్యము కలిగినపిదప నీజ్ఞానము (అనఁగాఁ నమానిత్వాదిగుణములుకూడ నప్రయత్నముగనే వచ్చు ననుట) స్పష్టమయ్యెను కదా! ఓపార్వతీ! ఇట్లు చెప్పి శ్రీరాముఁడు "బోధరూపము నెఱిఁగించెను" అని ఇట్లు చెప్ప నారంభించెను. రసము రక్తము మాంసము మేదస్సు (ఇది చర్మమునకును మాంసమునకును నడుమ నుండునీరు) ఎముకలు మజ్జ (ఇది ఎముకలలో నుండునొత్తు) శుక్లము అను నీయేడును సప్తధాతువు లనంబడును. ఆకాశాదిపంచభూతములును మనోబుద్ధ్యహంకారములు మూఁడును గలసి యష్టప్రకృతు లనఁబడును. ఉండుట పుట్టుట వృద్ధినొందుట పరిణమించుట క్షీణించుట నశించుట యను నీయాఱును షడూర్మ్మలు.

బోధశబ్దార్థవివరణము

అవ. ఈవిధముగా వైరాగ్యస్వరూపమును వివరించి జ్ఞానోత్పత్తికారణవ్యాఖ్యాన పూర్వకముగా జ్ఞానరూపము నెఱిఁగించుచున్నాఁడు:—

తే. అట్టిసుగుణాభిరాముఁడత్యార్తితోడ
శాంతచిత్తుండు గారుణ్యసాగరుండు
జ్ఞానవిజ్ఞానసంపన్నుఁడైనగురుని
వినయభయభక్తులమర సేవించు ననఘ! 128

టీ. అనఘ = ఓదోషరహితుఁడా! అట్టిసుగుణాభిరాముఁడు-అట్టి=పూర్వోక్తమైన, సుగుణ = సద్గుణములచే, అభిరాముఁడు = మనోహరుఁడైనవాఁడు, అత్యార్తితోడన్ = మిగులసంసారబాధకు వెఱచి, శాంతచిత్తుఁడు = చిత్తశాంతి గలిగినట్టియు, కారుణ్యసాగరుండు=దయాసముద్రుఁడైనట్టియు, జ్ఞాన...డును-జ్ఞాన=పరోక్షజ్ఞానము చేతను, విజ్ఞాన=అనుభవజ్ఞానముతోడను, సంపన్నుఁడును=కూడినట్టివాఁడును, ఐన=ఐనట్టి, గురునిన్=సద్గురుని, వినయభయభక్తులు-వినయ=వినయము, భయ=భయము, భక్తులు = భక్తి, అమరన్=ఒప్పునట్లుగా, సేవించున్=సేవఁజేయుఁను.

తా. ఓదోషరహితుఁడా! అట్టిమానిత్వాదిగుణములు గలపురుషుఁడు మిగుల శ్రద్ధాయుక్తుండై శాంతుఁడును కరుణాసముద్రుఁడును బ్రహ్మైక్యజ్ఞానతదనుభవనిష్ఠుఁడును నగుసద్గురు నాశ్రయించును.

గురువే పరబ్రహ్మ మని బోధించుట

క. గురుఁడజుఁడు గురుఁడు విష్ణుఁడు
గురుఁడు మహాదేవుఁడఖిలగురుఁడు గురుఁడు స
ద్గురుఁడై పరబ్రహ్మం బని
గురుని నుపాసించు నతఁడు గురుతరభక్తిన్. 129

టీ. అతఁడు=ఆశిష్యుఁడు, గురుఁడు=గురువు, అజుఁడు=చతుర్ముఖుఁడు, గురుఁడు, విష్ణుఁడు, గురుఁడు, మహాదేవుఁడు=రుద్రుఁడు, గురుఁడు, అఖిల=సమస్తమునకంటెను, గురుఁడు=అధికుఁడు, సద్గురుఁడే, పరబ్రహ్మం బని='పరబ్రహ్మము' అని, గురుతరభక్తిన్ = అధికభక్తితో, గురునిన్=తనగురువును, ఉపాసించున్=ఉపాసనచేయుఁను.

తా. ఇట్లాశ్రయించి బ్రహ్మవిష్ణుమహేశాది సర్వదైవంబులును తుదకు పరబ్రహ్మం బును గూడ గురువే యనియుఁ గురువునకంటె నధికు లెవ్వరు నిందును లే రనియుఁ గతి భక్తితో నాతని సేవించును.

గురుశుశ్రూష ముఖ్యం బని చెప్పుట

అవ. ఇట్లు ప్రస్తావవశమున "గురువే సర్వాధికుఁడు" అని తన యభిప్రాయము నెఱింగించి ఇప్పుడు గురుశుశ్రూషయే జ్ఞానసాధనము" అని చెప్పుచున్నాఁడుఁ—

సీ. గురుపదాంభోజములఁ గొలువక కల్గునే
ప్రవిమలవై రాగ్యభాగ్యమహిమ
గురుపాదతీర్థంబు గ్రోలక కల్గునే
జ్ఞానవిజ్ఞానయోగానుభవము
గురుసుప్రసాదంబుఁ గొనకున్నఁ గల్గునే
ప్రతిలేనిచిత్తోపరతిసుఖంబు
గురుతత్త్వ మాత్మఁ గన్గొనకున్నఁ గల్గునే
నిరతిశయం బైనపరమపదము

తే. అట్లు గావున విద్యార్థి యైనయోగి
వినయభయభక్తు లెదలోనఁ బెనఁగొనంగ
నలచతుర్విధశుశ్రూష లాచరించి
కొనుచు ననిశంబు గురువులఁ గొలుచు ననఘ. 130

టీ. అనఘ = దోషరహితుఁడా, గురుపదాంభోజములు = సద్గురునిపాదపద్మంబు లను, కొలువక = సేవింపక, ప్రవి...మహిమ-ప్రవిమల = పరిశుద్ధమయిన, వైరాగ్య= వైరాగ్య మనెడు, భాగ్యమహిమ=అదృష్టము, కల్గునె=దొరకునా, గురుపాదతీర్థంబుక్ = గురు=సద్గురువుయొక్క, పాద = పాదములయొక్క, తీర్థంబుక్ =జలమును, గ్రోలక= పానముచేయక, జ్ఞాన...భవము - జ్ఞాన=జ్ఞానముయొక్కయు, విజ్ఞాన=అనుభవజ్ఞానము యొక్కయు, యోగ=నిర్వికల్పసమాధియొక్కయు, అనుభవము, కల్గునే=సంభవించునా? గురుప్రసాదంబు = సద్గురుప్రసాదమును, కొనకున్నక్ = భుజింపకుండిన, ప్రతి... సుఖంబు-ప్రతిలేని=సాటిలేని, చిత్తోపరతిసుఖంబు=చిత్తశాంతి, కల్గునే, గురుతత్త్వమున్ =గురునియథార్థరూపమును, ఆత్మక్ = తనయందు, కన్గొనకున్నక్ = తెలిసికొనకుండిన, నిరతిశయంబు=సర్వాధికము, ఐనపరమపదము=అయినట్టిమోక్షము, కల్గునే=దొరకునా, అట్లుగావునక్ = కాఁబట్టి, విద్యార్థియైనయోగి-విద్యార్థియైన = బ్రహ్మజ్ఞానమునుగోరు, యోగి=రాజయోగి, వినయభయభక్తులు-వినయ=వినయము, భయ = భయము, భక్తులు= భక్తి, ఎదలోనక్ = మనసునందు, పెనఁగొనఁగక్ = అభివృద్ధిఁ గుచుండఁగా, అల... షలు-అల=చతుర్విధస్థానాంగభావాత్మరూపములైన (వీనిలక్షణములను ప్రథమాశ్వాసమున వివరించియున్నాము.), శుశ్రూషలు = గురుసేవలను, ఆచరించి = చేసి, అనిశంబు=ఎల్ల ప్పుడు, గురువులక్, కొలుచుక్ =సేవించును.

తా. గురువునకు నమస్కరింపకున్న నిర్మలవైరాగ్యము దృఢము కానేరదు. బ్రహ్మ జ్ఞానంబును తదనుభవంబును సమాధినిష్ఠయుం గురుపాదతీర్థమును పానముఁ జేయకున్న భంగపాటిదు. గురుప్రసాదము నంగీకరింపకున్న సాటిలేని యాచిత్తశాంతిసుఖము దొర

కదు. గురుని యథార్థస్వరూపమును దెలిసికొనకున్న సర్వాధిక మగు మోక్షముఁ బొందుట యశక్యము. సర్వంబును గురునియనుగ్రహమువలననే కాని చేకూరదు కదా? ఓదోషరహితుఁడా! ఈకారణమువలన బ్రహ్మజ్ఞానమును గోరుయోగి గురువు నాశ్రయించి వినయ భయభక్తులు మెఱయ చతుర్విధశుశ్రూషల నాచరించుచు సేవించును.

క. వారలయుపదేశముచే, దారకసాంఖ్యామనస్కతత్త్వాత్మకమా
శ్రీరాజయోగమార్గం, బారూఢముగా నెఱుంగునంతట ననఘా!

టీ. అనఘ = పాపరహితుఁడ, అంతట = పిదప, వారలయుపదేశముచే - వారల = ఆగురువులయొక్క, ఉపదేశముచే = ఉపదేశమువల్లను, తారకసాంఖ్యామనస్కతత్త్వాత్మకమా = తారకసాంఖ్యామనస్కరూపమయిన, శ్రీరాజయోగమార్గంబు-శ్రీ = సంపద్వ్యక్తమైనట్టియు, రాజ = సర్వయోగములలో నుత్తమమైనట్టియు, యోగ=జ్ఞానయోగమునొక్క, మార్గంబు = త్రోవను, ఆరూఢముగాన్ = చక్కఁగా, ఎఱుంగున్ = తెలిసికొనును.

తా. ఓదోషరహితుఁడా! ఇట్లు సేవించుచుండి వారియనుగ్రహమును సంపాదించును. అప్పుడు వారును తారకసాంఖ్యామనస్కయోగములఁ గ్రమముగ నుపదేశింతురు. ఇట్లు వారియుపదేశమువలన రహస్యార్థముల నన్నింటి నాపురుషుఁ డెఱుంగును.

మహావాక్యార్థవివరణము

అవ. ఇట్లు శిష్యునియభిపృచ్ఛిప్రకారం బెఱింగించి గురువులయుపదేశము నభివర్ణించుచున్నాఁడు:—

మ. క్రమమొప్పార నహంపదంబునకు నీకాయేంద్రియప్రాణచి
త్తమనోహంకృతిబుద్ధిరూపజడజాతంబెల్ల వాచ్యార్థ మా
ద్యము సచ్చిత్సుఖరూపమై తనరు శుద్ధప్రత్యగాత్మప్రకా
శము లక్ష్యార్థము వేదశాస్త్రగరహస్యం బింత నిక్కంబగున్. 132

టీ. క్రమమొప్పార = క్రమముగా, అహంపదంబునకున్ = 'అహం బ్రహ్మాస్మి' అను యజుర్వేదమహావాక్యమునందలి యహంపదమునకు, ఈకాయే...జాతంబు - ఈ, కాయ=శరీరములు, ఇంద్రియ=ఇంద్రియములు, ప్రాణ = ప్రాణములు, చిత్త = మనస్సు (లేక సంశయాత్మకమయిన యంతఃకరణము), మనః = మనస్సు (ఇది సంకల్పాత్మకమైన యంతఃకరణము) అహంకృతి=అహంకారము, బుద్ధి=బుద్ధి, రూప = అనునదియే స్వరూపముగాఁగల, జడ=జ్ఞానశూన్యమైన ప్రపంచపదార్థముయొక్క, జాతంబెల్ల = సమూహమంతయును, వాచ్యార్థము=చెప్పఁదగినయర్థము, ఆద్యము=అనాది యైనట్టియు, సచ్చిత్సుఖరూపమై=సత్యజ్ఞానానందస్వరూపము నగుచు, తనరు...శము-తనరు = ఒప్పుచున్న, శుద్ధ=పరిశుద్ధమయిన, ప్రత్యక్ = కూటస్థుఁడైన, ఆత్మప్రకాశము=స్వప్రకాశమే, లక్ష్య

ర్థము=ఊహించి నిర్ణయింపఁదగినయర్థము, వేదశాస్త్రగరహస్యంబు-వేద = వేదములయం దును, శాస్త్రగ=శాస్త్రములయందు నున్న, రహస్యంబు=రహస్యార్థ మిదియే, ఇంత=ఈ చెప్పఁబడినదంతయు, నిక్కంబగుట=యథార్థము.

తా. వారు 'అహం బ్రహ్మాస్మి' అనుమహావాక్యమున కర్థము నీరీతి నుపదేశింతురు. 'అహం = నేను' అనుపదమునకు శరీరము ఇంద్రియము ప్రాణము బుద్ధి మనస్సు అహం కారము అను మొదలగువానియొక్క సమూహము వాచ్యార్థము. (అనఁగా: సర్వజనుల చేతను, సామాన్యముగా విచారశూన్యదృష్టితోఁ జెప్పఁబడు నర్థము. వీని కన్నిటికిని సాక్షీయగు కూటస్థుఁడు లక్ష్యార్థము. (అనఁగా: విచారణచేసి నిర్ణయింపఁదగిన యర్థము.) ఇది సత్యముగ వేదశాస్త్రములు బోధించునర్థము. ఇదియే సర్వసార మగునంశము.)

క. సర్వము వాచ్యార్థము త
త్సర్వాధిష్ఠాన శుద్ధచైతన్యము చి
త్పూర్వకలక్ష్యార్థంబు సు
పర్వవినుత వినుము బ్రహ్మపదమున కరయన్. 133

టీ. సుపర్వవినుత-సుపర్వ = దేవతలచే, వినుత = స్తోత్రము చేయఁబడినవాఁడా, వినుము. బ్రహ్మపదమునకున్ = బ్రహ్మశబ్దమునకు, అరయన్ = విచారింపఁగా, సర్వము= సర్వప్రపంచము, వాచ్యార్థము = చెప్పఁదగినయర్థము. తత్సర్వాధిష్ఠానచైతన్యము-తత్=ఆ, సర్వ = సమస్తమునకును, అధిష్ఠాన = ఆధారభూతుఁడైన, శుద్ధ=నిర్మలమైన, చైతన్యము = జ్ఞానరూప మగు బ్రహ్మము, చిత్పూర్వకలక్ష్యార్థము=వివేకముచే విచారించి నిర్ణయింపఁదగిన యర్థము.

తా. దేవతలచేతఁ గూడ వినుతింపఁబడునో యాంజనేయా! "బ్రహ్మ పర బ్రహ్మము" అనుపదమునకుఁ గూడ సర్వప్రపంచము, వాచ్యార్థము. ఆప్రపంచమున కాధారభూతుఁడైన శుద్ధచైతన్యస్వరూపుఁడు లక్ష్యార్థము.

తే. ఉభయవాచ్యార్థములతోడ నొప్పుచున్న
యుభయలక్ష్యార్థముల క్కైక్య మొదవ దట్లుఁ
గాన వాచ్యార్థముల రెంటిఁ గడకుఁ ద్రోచి
యెనయ లక్ష్యార్థ మొకటిగా నెఱుఁగనలయు. 134

టీ. ఉభయవాచ్యార్థములతోడన్-ఉభయ = ఈచెప్పినరెండు, వాచ్యార్థముల తోడన్=వాచ్యార్థములతో (అనఁగా: విచారరహితమగు దశయం దూరక చెప్పఁదగిన యర్థములగు దేవాదులతో), ఒప్పుచున్నన్=కూడియున్నచో, ఉభయలక్ష్యార్థములకున్-ఉభయ=రెండువిధములయిన, లక్ష్యార్థములకున్ = విచారముచే నూహింపఁదగినయర్థము

లగు (అనఁగా: కూటస్థబ్రహ్మలతో), ఐక్య మొదవదు=ఏకత్వము సిద్ధింపదు, అట్లుగానక్ =కాఁబట్టి, వాచ్యార్థములరెంటక్ = రెండువాచ్యార్థములను, కడకుఁద్రోచి = తొలఁగించి, ఎనయక్ = ఒప్పునట్లుగా, లక్ష్యార్థములు=లక్ష్యార్థము లైనకూటస్థబ్రహ్మలు, ఒకటిగాక్ =అభిన్నులుగా, ఎఱుంగవలయుఁక్ = తెలిసికొనవలయును.

త్వం ఇఁక "అస్మి=అయియున్నాను (అనఁగా: నేను బ్రహ్మంబు నొక్కటియే)" అనుపదమునకు జీవబ్రహ్మైక్యమే, లేక కూటస్థబ్రహ్మైక్యమే యర్థ మగు ననుట స్పష్టమే. అట్టియైక్యము వాచ్యార్థసహితము లగులక్ష్యార్థమునకుఁ గలుగనేరదనుటయు సుప్రసిద్ధము. కావున నవిచారపూర్వకములగువాచ్యార్థముల నిషేధించి లక్ష్యార్థముల రెంటినిమాత్రమే యంగీకరింపవలయును.

సీ. అద్వితీయప్రత్యగాత్ముండ నగునేను
బరిపూర్ణనిర్గుణబ్రహ్మమగుదుఁ
బరిపూర్ణనిర్గుణబ్రహ్మంబె యద్వితీ
యప్రత్యగాత్ముండ నైన నేన
టంచు నీరీతి నహంబ్రహ్మపదముల
వాచ్యార్థముల నెల్ల వదలి శుద్ధ
లక్ష్యార్థములఁ గొని లక్షణచేఁ దత్త
దనోన్యసమరసైక్యంబు గనుట
తే. 'యస్మి' యనుపదమున కర్థమగును గాన
నిమ్మహావాక్యతాత్పర్య మిట్లు సద్గు
రుప్రసాదంబువలన నిరూఢముగ న
బాధకంబుగ నెఱుఁగుట బోధ మనఘ! 135

టీ. అనఘ = ఓదోషరహితుఁడా! అద్వితీయ...త్ముండక్ -అద్వితీయ = రెండవ పదార్థము లేని (అనఁగా: ఏకరూపుఁడయిన), ప్రత్యగాత్ముండక్ = కూటస్థుఁడను, అను నేను=అయినట్టినేను, పరి...గుణక్ - పరిపూర్ణ=సంపూర్ణమైన, నిర్గుణ=గుణశూన్యమైన, బ్రహ్మ మగుదుక్ =పరబ్రహ్మమెయుఁన్నాను.పరి...బ్రహ్మంబె=పరిపూర్ణ,నిర్గుణ,బ్రహ్మంబె, అద్వి...నేను-అద్వితీయ, ప్రత్యక్, ఆత్ముఁడ నైననేను = జీవుఁడనైననేను, అటంచుక్ =ఱని, ఈరీతిక్ = ఇట్లు, అహం బ్రహ్మపదముల వాచ్యార్థములక్ -'అహం=నేను' అను పదముయొక్కయర్థము, బ్రహ్మ = పరబ్రహ్మము అనుపదముయొక్కయర్థం, వాచ్యార్థములను (అనఁగా: దేహాదులును సర్వప్రపంచంబును), వదలి = విడిచి (అనఁగా: వివేకదృష్టిచే నిరాకరించి), శుద్ధలక్ష్యార్థములక్ =నిర్మలమైన లక్ష్యార్థములను (అనఁగా: కూటస్థబ్రహ్మ

లను), కొని=గ్రహించి, లక్షణచేత=లక్షణావృత్తిచేత, తత్తత్ = ఆయాకూటస్థబ్రహ్మ లకు, అన్యోన్య = పరస్పరముగల, సమరస=సమానమైన, ఐక్యంబు = స్వభావసిద్ధమైన యేకత్వమును, కనుట = తెలిసికొనుట, అస్మియనుపదమునకున్ - 'అస్మి=అయితిని' అను పదమునకు, అర్థమగున్=అర్థమైయయున్నది. కానన్=కాఁబట్టి, ఇమ్మహావాక్యతాత్పర్యము ='అహం బ్రహ్మాస్మి' అను మహావాక్యముయొక్క తాత్పర్యార్థమును, ఇట్లు = పైచెప్పిన విధముగా, సద్గురుప్రసాదంబువలనన్ = సద్గురుని యనుగ్రహమువలన, నిరూఢముగన్ =స్పష్టముగా, అబాధకంబుగన్=బాధలేకుండ (అనఁగా: భంగములేకుండ స్థిరంబుగా), ఎఱఁగుట=తెలిసికొనుట, బోధము=జ్ఞానము.

తా. "అద్వితీయకూటస్థుఁడ నగు నేనే సర్వపరిపూర్ణబ్రహ్మము. ఆసర్వపరిపూర్ణ బ్రహ్మమే నేను" అని పిదప (అనఁగా: వాచ్యార్థముల నిషేధించి లక్ష్యార్థముల నంగీకరించిన పిదప) లక్షణావృత్తిచే (అనఁగా: జహదజహల్లక్షణచే) సమరసైక్యమును గ్రహించి యనుభవింపవలయును. (జహదజహల్లక్షణయును మహావాక్య తాత్పర్యార్థమును నిర్ణయించువిధంబును ద్వితీయాశ్వాసమున సవిమర్శముగా వివరించియున్నాము.) ఇట్టియైక్యమే 'అస్మి' అను పదమున కర్థము. కావున నీమహావాక్యార్థమును గురూపదేశపూర్వకముగా నెఱిఁగి శ్రుతియుక్త్యనుభవములమూలమున నిర్ణయించుకొనుటయే 'బోధము' అనంబడును. ఓకోమరహితుఁడా! ఇదియే జ్ఞానముయొక్క స్వరూపము. దీనికి వైరాగ్యమే మూల మనుట. (అనఁగా: వైరాగ్యము దృఢముగాఁ గలిగిన నీబోధము తనంత నదియే వచ్చు ననుట ఇంతకుముందే వివరించియున్నాము కదా?)

అవ ఇట్టు గురూపదేశమును వివరించి ప్రస్తుత మనుభవమును బ్రకటించుచున్నాఁడు:—

క. నిత్యముగా దేహాత్మ, ప్రత్యయ మజ్ఞానకు గల్గుపరిపాటిఁ దగం
ప్రత్యగభిన్నబ్రహ్మ, ప్రత్యయ మొప్పారవలయుఁ బండితున కిలన్.

టీ. అజ్ఞానకున్ = అజ్ఞానికి, నిత్యముగాన్ = సర్వకాలములయందును, దేహాత్మ ప్రత్యయము-దేహ = దేహమే, ఆత్మ = జీవుఁడు, ప్రత్యయము = అనుభ్రాంతిజ్ఞానము కల్గుపరిపాటిన్=కలుగునట్లు, పండితునకున్=జ్ఞానికి, ఇలన్ = ఈభూమియందు, ప్రత్యగభిన్న=కూటస్థునికంటె వేఱుకాని, బ్రహ్మప్రత్యయము=పరబ్రహ్మమే 'నేను' అనుతత్త్వజ్ఞానము, తగన్=ఒప్పునట్లుగా, ఒప్పారవలయున్=అభివృద్ధి చెందవలయును

తా: లోకమున నజ్ఞాను లగువారు 'దేహమే నేను' అని యెట్లు సామాన్యముగాఁ దలంతురో అట్లే బ్రహ్మజ్ఞాని యగువాఁడు 'కూటస్థునకంటె భిన్నుఁడు కాని బ్రహ్మమే నేను అని తలంచును. పైన నిరూపింపఁబడిన యధికారి సంపూర్ణ మగు వైరాగ్యమును

సంపాదించి దానివలనఁ బూర్వోక్తజ్ఞానము (అనఁగాఁ మహావాక్యతాత్పర్యజ్ఞానము) నార్జించి యట్టి యనుభవమును బొందును. ఇదియే జ్ఞానమునకు ఫలము. ఈనిశ్చయము కలిగినచో నాని పురుషుఁడు కృతార్థుఁడు కానేరఁడు.

తే. ఇదియె బోధప్రకార మా నింక నీకు
నుపరతివిధంబు వినిపింతు నొనర వినుము
ఉత్తమోత్తమమై యొప్పుచిత్తశాంతి
బ్రహ్మవిద్యాగమమునకు ఫలము వత్స ! 137

టీ. వత్స=పుత్రా! ఇదియే=పైనఁజెప్పినదియే, బోధప్రకారము = బోధలక్షణము, కా = ఐ యన్నది, నీకున్, ఇంకన్=ఇఁకపైన, ఉపరతిసుఖంబున్ = ఉపరతిసౌఖ్యమును గూర్చి, వినిపింతున్ = తెలియఁజేసెదను, ఒనర్=ఒప్పునట్లుగా, వినుము, ఉత్తమోత్తమమై = సర్వసుఖములలోను శ్రేష్ఠమై, ఒప్పుచిత్తశాంతి - ఒప్పు = ప్రకాశించుచున్న, చిత్తశాంతి=చిత్తశాంతి, బ్రహ్మవిద్యాగమమునకున్ -బ్రహ్మవిద్యా=బ్రహ్మజ్ఞానము, ఆగమమునకున్ =వచ్చుటకు, ఫలము, కౌన్=అయియున్నది.

తా. ఓపుత్రా! బోధమునుగూర్చి సర్వము నెఱింగించితిని. 'వైరాగ్యము బోధమైనంతమాత్రమునచే బోధ యెట్లు స్వయముగ జనించునదియు వివరించితిని. ఇఁక నుపరతినిఁగూర్చి తెల్పెదను, ఉపరతి యనఁగాఁ చిత్తశాంతి, అదియే బ్రహ్మజ్ఞానమునకు ఫలము.

అవ ఇట్లు ప్రతిజ్ఞఁ జేసి యాయుపరతినిఁ బ్రశంసించుచున్నాఁడు:—

చ. ఉపకృతిదానభోగముల కొప్పనిమర్త్యునికల్మి శీల మె
ల్లపుడును లేనివిప్రునిగమాధ్యయనంబును నెమ్మనంబునన్
విపులశమంబు నైకొననివీరతపస్వితపంబు నింద్రియా
ద్యుపరతిసౌఖ్యముం గననియోగివివేకము రిత్తయారయన్. 103

టీ. ఉప ..లకున్-ఉపకృతి = పరోపకారమునకును, దాన = దానము చేయుంటకును, భోగములకున్ = స్వానుభవమునకును, ఒప్పనిమర్త్యునికల్మి - ఒప్పని = రానట్టి మర్త్యుని = మనుష్యునియొక్క, కల్మి = సంపదయును, శీలము=సదాచారమును, ఎల్లపుడును=ఎప్పటికిని, లేనివిప్రుని నిగమాధ్యయనంబును-లేని=లేనట్టి, విప్రుని = బ్రాహ్మణుని యొక్క, నిగమ=వేదములయొక్క, అధ్యయనంబును = పాఠమును, నెమ్మనంబునన్ =మనస్సునందు, విపులశమంబున్-విపుల = అధికమగు, శమంబున్ = శాంతిని, నైకొనని వీరతపస్వితపంబును-నైకొనని=అంగీకరింపని, వీరతపస్వి = మహాదీక్షతో మాడియున్న మానియొక్క, తపంబును = తపస్సును, ఇంద్రియాద్యుపరతి సౌఖ్యమున్-ఇంద్రియ=ఇంద్రి

యములు, ఆది = మొదలగువానియొక్క. ఉపరతి=శాంతి యనెడు, సౌఖ్యమున్ = సుఖమును, కననియోగివివేకము-కనని=పొందని, యోగి=రాజయోగియొక్క, వివేకము=జ్ఞానమును, అరయన్ =విచారింపఁగా, రిత్త=నిరర్థకంబు.

తా. విచారింపఁగా పరోపకారమునకును దానమునకును స్వానుభవమునకు నుపయోగింపనిధనికుని ధనమువలె నాచారహీనుఁ డగుబ్రాహ్మణుని వేదాధ్యయనముమాడ్క్ శాంతిలేని మునీశ్వరునితపమువందమున చిత్తేంద్రియశాంతి (అనఁగాఁ నుపరతి) యను సౌఖ్యమును జెందనిరాజయోగి యోగాభ్యాసముకూడ నిరర్థకమే.

సీ. వేదశాస్త్రంబులు వివరించి బుధులచేఁ
జదివింపవచ్చుఁ దాఁ జదువవచ్చు
యజ్ఞదానతపంబు లధికారిజనముచేఁ
జేయింపవచ్చుఁ దాఁ జేయవచ్చు
నిలలోనఁ గలతీర్థముల కేఁగ నన్యుల
బోధింపవచ్చుఁ దాఁ బోవవచ్చు
నష్టాంగయోగవిద్యల నార్యులకు నుప
దేశింపవచ్చు సాధింపవచ్చు

తే. గాని యెవ్వారికైన విజ్ఞానయోగ
గతిని దేహేంద్రియము లరికట్టి మనము
నాఁగి యంతర్ముఖముఁ జేసి యనవరతము
నిశ్చలసమాధినిష్ఠచే నిలుపరాదు. 139

టీ. బుధులచేన్ = పండితులచే, వేదశాస్త్రంబులు-వేద = వేదములును, శాస్త్రంబులు=శాస్త్రంబులును, వివరించి=విమర్శించి, తాన్ =తాను, చదివింపవచ్చున్ =చదువునట్లు చేయవచ్చును. చదువవచ్చున్ =స్వయముగాఁ గూడ నభ్యసింపవచ్చును, అధికారిజనముచేన్ =తగినవారిచేత, యజ్ఞదానతపంబులు-యజ్ఞ = యజ్ఞములును, దాన=దానములును, తపంబులు = తపస్సులును, చేయింపవచ్చున్ = చేయునట్లు చేయవచ్చును, తాఁ జేయవచ్చున్, అన్యులన్ = ఇతరులను, ఇలలోనన్ = భూమిలో, కలతీర్థములకున్ - కల=ఉన్న, తీర్థములకున్, ఏఁగన్ =పోవుటకు, బోధింపవచ్చున్ =బోధచేయవచ్చును, తాఁ బోవవచ్చున్ = స్వయముగా పోవచ్చును, అన్యులకున్, అష్టాంగయోగవిద్యలన్ - అష్ట = ఎనిమిదియగు, అంగ = యమనియమాద్యంగములతోఁ గూడిన, యోగ=యోగములయొక్క, విద్యలన్ = విద్యలను, ఉపదేశింపవచ్చున్ సాధింపవచ్చున్ = తాను స్వయముగా కూడ నాచరింపవచ్చును, కాని=అయినను, ఎవ్వారి కైనన్ =ఎవ్వరి

కైనను, విజ్ఞానయోగగతిక్ -విజ్ఞాన=అనుభవజ్ఞానమనెడు, యోగ = యోగముయొక్క, గతి=రీతిచేత, దేహేంద్రియములు-దేహ=దేహములను, ఇంద్రియములు = ఇంద్రియములను, అరికట్టి = నిరోధించి, మనమున్ = మనస్సును, ఆఁగి = నిర్బంధించి, అంతర్ముఖముఁజేసి=బాహ్యావృత్తులనుండి మఱలించి, అనవరతము = ఎల్లప్పుడును, నిశ్చలసమాధి నిష్ఠచేక్ - నిశ్చలసమాధి = చలనము లేనిసమాధియొక్క, నిష్ఠచేక్ = స్థితిచేత, నిలఁప రాదు = నిలుపుట యశక్యము (సర్వకార్యములకంటె మనోనిగ్రహము దుష్కర మని భావము).

తా. మఱియు వేదశాస్త్రాదుల శిష్యులకు బోధించుటయుఁ దా నభ్యసించుటయుఁ గూడ సాధ్య మైనపనియే. యజ్ఞదానతపోరూపము లైనకర్మలఁ దగినవారలచే నాచరింపఁజేయుంటయుం స్వయముగ నాచరించుటయును సులభమే. "పుణ్యతీర్థములకు నవశ్యముగఁ బోవలయును" అని పరులకు బోధ చేయుంటయును స్వయముగ నట్లాచరించుటయును శక్యమే. యమనియమాద్యష్టాంగయుక్తము లగుయోగములఁ బరులకు బోధించి వారిచేత ననుష్ఠింపఁజేయవచ్చును. తానును సాధింపవచ్చును. ఇట్లెన్ని కార్యములనైనను జేయఁగలిగియున్నను ఇంద్రియముల నిగ్రహించి మనస్సును నిరోధించి లోనికిఁ ద్రిప్పి సర్వకాలములయందును నిర్వికల్పసమాధినిష్ఠుండై నిలుచుట (అనఁగాఁ నుపరతిఁ బొందుట) యెట్టివారికైన నశక్యము.

క. చిత్తేంద్రియోపరమము
మహత్తర మిది యెల్లవారి కబ్బదు వినుమా
యుత్తమదశగలిగిన
విద్వత్తముఁడతిదుర్లభుండు సదామన్మయుఁడున్.

టీ. వినుము, చిత్తేంద్రియోపరమము - చిత్త=మనస్సుయొక్కయు, ఇంద్రియ=ఇంద్రియములయొక్కయు, ఉపరమము=శాంతి, మహత్తరము=మిగుల శ్రేష్ఠమైనది (లేక అసాధ్యమయియున్నది), ఇది = ఈచిత్తశాంతి, ఎల్లవారికిక్ = అందఱికిను, అబ్బదు= దొరకదు. ఆయుత్తమదశ=ఆయుత్తమస్థితి, కలిగినవిద్వత్తముఁడు = కలవిద్వాంసుఁడు, అతిదుర్లభుండు = మిగులకష్టముతో కాని దొరకఁడు (కోటిమందిలో నొక్కఁడయిన నుండఁడని భావము), సదామన్మయుఁడుక్ =ఎప్పుడును ఆవిద్వాంసుఁడు నాస్వరూపమునందే యుండును.

శా. చిత్తేంద్రియశాంతి (అనఁగాఁ నుపరతి) యందఱికిను దొరకదు. ఇది మిగుల గొప్పది. ఈయుపరతి యెవ్వరికి నుండునో వాఁడు దుర్లభుఁడు. అట్టివానికిని నాకును రామునకు (పరబ్రహ్మమునకును) గొంచెమైనను భేదము లేదు. వానిని బ్రతివారును పరమేశ్వరునివలెఁ బూజింపవలెను.

తే. కొంద రాత్మతత్త్వము నెఱుంగుదు మటంచు
గర్వ్వాలై నిక్కి చిత్తనిగ్రహము లేమి
నుపరతిసుఖంబుఁ గానక విపులవిషయ
రాగలోలతఁ జెడుదు రూరక మహాత్మ ! 141

టీ. మహాత్మ = గొప్పబుద్ధిగల ఆంజనేయా! కొందఱు, ఆత్మతత్త్వమున్ = పర బ్రహ్మస్వరూపమును, ఎఱుంగుదు మటంచున్ = తెలిసికొన్నా మని, గర్వ్వాలై=గర్వించి, నిక్కి, చిత్తనిగ్రహము లేమిన్ = చిత్తజయము లేకుండుటవలన, ఉపరతిసుఖంబున్ = చిత్తశాంతిసుఖమును, కానక=పొందక, విపులవిషయరాగలోలతన్ -విపుల=అధికములైన, విషయ=శబ్దాదులయందలి, రాగ=కోర్కిచేత, లోలతన్ = చంచలులై, ఊరక=నిరర్థక ముగా, చెడుదురు=చెడిపోవుదురు.

తా. ఓగొప్పబుద్ధిగల యాంజనేయ! కొందఱు "మేము పరబ్రహ్మము నెఱుఁగు దుము" అని గర్వించి తగినంతమనోనిగ్రహము లేకపోవుటచే నుపరతిసుఖమును జెంద లేక నిరర్థకముగా చెడిపోవుచున్నారు.

తే. జ్ఞానవిజ్ఞానయుతుఁ డయ్యు సంతతంబు
నాత్మభావన లేకున్న యతనియింద్రి
యంబులు మనంబు తమకు వశంబుచేసి
విషయసుఖములచవిఁ జూపి వెతలఁ బెట్టు. 142

టీ. జ్ఞాన...డయ్యున్ -జ్ఞాన = పరోక్షజ్ఞానముతోను, విజ్ఞాన=అనుభవజ్ఞానము తోను, యుతుఁడయ్యున్ = కూడియుండియును, సతతంబున్ = ఎల్లప్పుడును, ఆత్మ భావన = నిర్వికల్పసమాధి (అనఁగాఁ కూటస్థుండై పరబ్రహ్మ మని ధ్యానముచేయఁట), లేకున్న యతనియింద్రియంబులు=లేనివానియింద్రియములను, మనంబు=మనస్సు, తమకు వశంబుచేసి = ఆపురుషునిఁ దమకు స్వాధీనుని జేసికొని, విషయసుఖములచవిన్ -విషయ సుఖముల = విషయసుఖములయొక్క, చవిన్ = రుచిని, చూపి = కనుపఱచి, వెతలఁ బెట్టున్ = కష్టపెట్టును.

తా. మఱియు పరోక్షాపరోక్షజ్ఞానములు గలపురుషుఁ డైనను చిత్తమును నిగ్ర హించి సర్వకాలములయందును నిర్వికల్పసమాధినిష్ఠుఁడై యుండవలయును. అట్లుండక పోయిన ననాదియగువిషయాభిలాష లేక "విషయములే సుఖకరములు" అనుతలంపు తొలఁగదు. దీనినిబట్టి యింద్రియమును మనస్సును వానికి స్వాధీనములు కావు. దీనిచే వాఁడు మిగులఁ గష్టపడును. కావున నెట్టివానికైన నుపరతిసుఖము నొందుట (లేక సం పాదించుట) యావశ్యకము.

స్థితప్రజ్ఞనిలక్షణము

అవ. ఇట్లు ఉపరతిప్రాముఖ్యతను దెల్పి తత్స్వరూపనిరూపణపూర్వకము స్థితప్రజ్ఞనియునికి నభివర్ణించుచున్నాఁడుఁ—

సీ. అట్లు గావున నింద్రియమనంబుల నజస్ర
మాత్మభావనచేత నాఁగఁబట్టి
యంతర్ముఖములుగా నలరించి యావిరాఁదఁ
గామాదిశత్రువర్గము నడంచి
విమలబోధాకారవృత్తిచేఁ గేవల
పరిపూర్ణతత్త్వరూపంబుఁ గాంచి
యానందమూర్తియై యఖిలంబుఁ దనయందు
సమయించి చిత్తవిశ్రాంతి నొంది

తే. యెఱుకమఱపులఁ బొరయనియెఱుక యైన
పరమపురుషుండు స్థితప్రజ్ఞుఁ డన గు
ణత్రయాతీతుఁ డన నమనస్కుఁ డాజ
యోగనిద్రాసమేతుఁ డై యుండు ననఘ! 143

టీ. అనఘ = దోషరహితుఁడా! అట్లుగావున = కాఁబట్టి, ఇంద్రియమనంబులన్ = ఇంద్రియమనంబులను, ఇంద్రియములను, మనంబులన్ = మనస్సును, అజస్రము = ఎల్లప్పుడును, ఆత్మభావనచేన్ = ఆత్మధ్యానముచేత (అనఁగా: నిర్వికల్పసమాధిచేత), ఆఁగఁబట్టి = నిలిపి, అంతర్ముఖములుగాన్ = బాహ్యావృత్తులపైకి పోకుండ, అలరించి = ఏర్పఱిచి, ఆవిరాఁదన్ = పిదప, కామాదిశత్రువర్గమున్ = కామాది = క్రోధ లోభ మోహ మద మాత్సర్యము లనెడు, శత్రు = శత్రువులయొక్క, వర్గమున్ = సమూహమును, అడఁచి = నళించఁజేసి, విమలబోధాకారవృత్తిచేన్ = విమల = నిర్మలమైన, బోధాకార = జ్ఞానరూపమయిన, వృత్తిచేన్ = చిత్తవృత్తిచే, కేవలపరిపూర్ణతత్త్వరూపంబున్ = కేవల = ఏకస్వరూపమైనట్టియు, పరిపూర్ణ = సర్వవ్యాపకమైనట్టియు, తత్త్వ = కూటస్థుని యథార్థమైన, రూపంబున్ = బ్రహ్మస్వరూపమును, కాంచి = చూచి, ఆనందమూర్తియై = బ్రహ్మానందరూపుఁడై, అఖిలంబున్ = సర్వప్రపంచమును, తనయందున్ = తనలో, సమయించి = లయముచేసి, చిత్తవిశ్రాంతినొంది = చిత్తశాంతినినొంది, ఎఱుకమఱపులన్ = జ్ఞానాజ్ఞానములను (బాహ్యవిషయములఁ బ్రకాశింపఁజేయుంటకు వెలుపలికిఁ బ్రసరించు చిత్తవృత్తి జ్ఞాన మనియుఁ, అట్లు ప్రసరింపని సమయమున, లేక యింద్రియగోచరములు కాని విషయములనుగూర్చి ప్రసరించుచున్న చిత్తవృత్తి నజ్ఞాన మనియుఁ జెప్పుచున్నాము అని

తెలిసికొనవలయును) పొరయని = పొందని, ఎఱుకయైన పరమపురుషుఁడు = నిత్యజ్ఞాన రూపుఁడైన (లేక బ్రహ్మరూపుఁడైన) విద్వాంసుఁడు, సుస్థితప్రజ్ఞుఁడనఁగా - సుస్థిత = స్థిరమైన, ప్రజ్ఞుఁడనఁగా = జ్ఞానముకలవాఁడని, గుణత్రయాతీతుఁడనఁగా = త్రిగుణముల నతిక్రమించినవాఁడనియు, ప్రసిద్ధుఁడై. అమనస్క...తుఁడై-అమనస్కఁ = మనస్సులేని, రాజ = శ్రేష్ఠమైన, యోగనిద్రా=జ్ఞానయోగనిద్రతో, సమేతుఁడై = కూడినవాఁడై, ఉండుఁగా =ఉండును.

తా. ఓదోషరహితుఁడా! ఇట్టుపరతి యత్యావశ్యకమైనది కావున వివేకులగు వారందఱును దాని నీక్రిందివిధముగా సంపాదింపవలయును అది చిత్తేంద్రియశాంతియే యనియు సమాధినిష్ఠుఁడు కాకుండిన నవి పూర్వవాసనను మాన వనియు నిదివఱకే చెప్పియున్నాను. కావున దివ్యజ్ఞానసంపన్నుఁడగుచో మొట్టమొదట బ్రహ్మైక్య ధ్యానమును (ఇదియే నిదిధ్యాసనము) గావించుచు నాయింద్రియాదుల శబ్దాదులపై కుఱుకకుండ నిరోధింపవలయును ఇట్టు చిత్తేంద్రియముల విషయములనుండి త్రిప్పి యం తర్ముఖములఁ జేసినపిదప వానిచాంచల్యమునకుఁ గారణము లగు కామక్రోధాదుల జయింపవలయును. చిత్తము బాగుగ స్వాధీన మయ్యెనేని దానికి బ్రహ్మసంబంధముచే సత్వగుణ మబ్బును గావున రజోగుణము నళించుటచే దానివలనఁ బుట్టు కామాదులు స్వయముగనే నళించును. "అహం బ్రహ్మాస్మి" అనుచిత్తవృత్తిచే సర్వపరిపూర్ణబ్రహ్మము నాత్మరూపముగాఁ బిదప నవలోకింపవలయును. ఇట్టియవలోకనము చిత్తశాంతి లేనివా రలకు ధారకుటయే దుర్ఘటము కదా ? ఇట్లు పరబ్రహ్మావలోకనముఁ జేయువాఁడు పరమా నందరూపుఁడై యగును. అట్టివాని మనస్సు పరమశాంతి నొందును. (అనఁగా: నెప్పటికిని బహిర్ముఖము గాదు.) ఇదియే యుపరతి. ఇట్టియుపరతినిఁ బొంది జ్ఞానాజ్ఞానములు (జ్ఞానా జ్ఞానములనుగూర్చి ద్వితీయాశ్వాసమున వెక్కుమాఱులు వివరింపఁబడినది.) లేక చిన్మం విజ్ఞానస్వరూపుఁ డై యున్న మహాత్ముఁడు స్థితప్రజ్ఞుఁ డనియు గుణాతీతుఁ డనియుఁ జెప్పఁబడును. సర్వకాలములయందును అమనస్కరాజ యోగనిద్ర నొంది సుఖించు చుండును.

తే. ధర్మవిధి నెవ్వఁడు మనోగతంబులైన
సర్వకామంబులను గడు సన్యసించి
యంచితాత్మాత్మసంతుష్టుఁ డగుచు నుండు
నాతఁ డాత్మస్థితప్రజ్ఞుఁ డగుఁ గుమార ! 144

టీ. కుమార=పుత్రా! ఎవ్వఁడు=ఏమహాత్ముఁడు, ధర్మవిధిఁ - ధర్మ = ధర్మమైన, విధిఁ =వియమముచే, మనోగతంబులైన=మనస్సునందున్న, సర్వకామంబులఁ =కోర్కెల నన్నింటిని, కడుఁ = మిగుల, సన్యసించి = విడిచి, అంచితాత్మాత్మసంతుష్టుఁడగుచుఁ,

అంచిత=ఒప్పుచున్న, ఆత్మా=పరమాత్మునియందె, ఆత్మ సంతుష్టుఁడగుచుఁ = మనస్తృప్తి గలవాఁడై, ఉండునాతఁడు = ఉన్నవాఁడు, ఆత్మస్థితప్రజ్ఞుఁ డగుఁ -ఆత్మ=పరమాత్మునియందు (లేక తనయందు), స్థిత=ఉన్న(లేక, నిశ్చల మయిన, అనఁగా నంతర్ముఖమయిన), ప్రజ్ఞుండఁ =బుద్ధిగలవాఁడగును. (యోగసిద్ధిఁ బొందినవానికి స్థితప్రజ్ఞుఁ డని పేరు.)

తా. ఓపుత్రా! శాస్త్రోక్తరీతిగా మనసునందలి సర్వకామములను (అనఁగా వానికి సాధనములగుకర్మలనుగూడ) పరిత్యజించి సర్వకాలములయందు నేమహాత్ముఁ డాత్మసమాధినిష్ఠుఁడై యుండునో అట్టివాఁడు స్థితప్రజ్ఞుఁ డనఁబొప్పును. "ప్రజయతి యదా కామాఁ సర్వాఁ పార్థ మనోగతాఁ, ఆత్మన్యేవాత్మనా తుష్టఃస్థితప్రజ్ఞస్తదోచ్యతే" అనువాక్యముచే గీతాచార్యుఁ డీవిషయమునే వివరించియున్నాఁడు. (ఇచ్చట నుదహరింపంబడు గీతావాక్యములకుఁ గూడ పైన వ్రాయఁబడియున్నదే తాత్పర్యము కావున మఱల వ్రాయలేదు.)

తే. ప్రాప్తదుఃఖములకు భయపడక యొర్చి
కొసరి యప్రాప్తసుఖములఁ గోరికొనక
వీతరాగభయక్రోధుఁ డై తనర్చు
నాతఁ డాత్మస్థితప్రజ్ఞుఁ డగుఁ గపీంద్ర ; 145

టీ. కపీంద్ర = వానరశ్రేష్ఠా! ప్రాప్తదుఃఖములకుఁ -ప్రాప్త = వచ్చిన, దుఃఖములకుఁ, భయపడక, ఓర్చి, కొసరి, అప్రాప్తసుఖములఁ - అప్రాప్త = రాని, సుఖములఁ, కోరికొనక=కావలయు ననక, వీతరాగభయక్రోధుఁడై-వీత = పోయిన, రాగ=తనకున్న వాని ననుభవింపవలయుఁననునిచ్ఛయం, భయ=భయమును, క్రోధుఁడై = కోపంబును గలవాఁడై, తనర్చునాతఁడు=ఉన్నవాఁడు, ఆత్మస్థితప్రజ్ఞుఁ డగుఁ.

తా. వానరశ్రేష్ఠా! దుఃఖములు వచ్చినప్పుడు కలఁతనొందక రానిసుఖములఁ గోరక రాగము (ఇదితనకుఁ గలవాని ననుభవింపవలయు ననునిచ్ఛ) భయము కోపము అనునవి లేక నిర్వికారుండై యుండువాఁడు స్థితప్రజ్ఞుఁ డనంబడును.

శ్లో. "దుఃఖేష్వనుద్విగ్నమనా సుఖేషు విగతస్పృహః,
వీతరాగభయక్రోధః స్థితధీ ర్మునిరుచ్యతే"

అను గీతావాక్య మీవిషయమునే బోధించుచున్నది.

తే. అఖిలవిషయానభిస్నేహుఁ డగుచు శుభము
నొంది మురియక యశుభంబు నొంది కినియ
కుండు నెవ్వాఁడు సమత కప్పుండితుండు
సంస్థితప్రజ్ఞుఁ డగు సూరిజనవరేణ్య. 146

టీ. సూరిజనవరేణ్యా = విద్వాంసులలో శ్రేష్ఠుఁడా! అఖిలవిషయ...గుచుఁ - అఖిలవిషయ=సమస్తవిషయములయందును. అనభిస్నేహుఁడగుచుఁ = ప్రేమలేనివాఁడై, శుభమునొంది మురియక = శుభమునుపొంది సంతోషింపక, అశుభంబునొంది కినియక = దుఃఖమును పొంది దానిని ద్వేషింపక, సమతఁ = సమచిత్తముతో, ఎవ్వాఁడు = ఏ పురుషుఁడు, ఉండుఁ, అప్పండితుండు = ఆజ్ఞాని, సంస్థితప్రజ్ఞుఁడగుఁ = స్థిరజ్ఞానము గలవాఁ డగును. (స్థితప్రజ్ఞుఁ డని పిలువఁబడును.)

తా. విద్వాంసులలో శ్రేష్ఠుఁడా! ఏపురుషుఁడు సర్వపదార్థములయందును ప్రేమ నుంచఁడో శుభము వచ్చిన సంతోషింపఁడో యశుభము వచ్చిన దుఃఖింపఁడో వాఁడు స్థితప్రజ్ఞుఁడు.

శ్లో. "యస్సర్వత్రానభిస్నేహ స్తత్తత్ప్రాప్తం శుభాశుభమ్,
నాభినన్దతి న ద్వేష్టి తస్య ప్రజ్ఞా ప్రతిష్ఠితా."

అను గీతావాక్య మీవిషయమునం బ్రమాణము.

తే. కూర్మ మఖిలావయవములఁ గుదియ ముడుచు
మాడ్కి నేయోగి యింద్రియమానసముల
నమర మరలించు నింద్రియార్థములవలన
నాతఁ డాత్మస్థితప్రజ్ఞుఁ డగు మహాత్మ!. 147

టీ. మహాత్మా=గొప్పబుద్ధి గలయాంజనేయ! ఏయోగి=ఏరాజయోగి, కూర్మము=తాఁబేలు, అఖిలావయవములఁ = సమస్తములైన అవయవములను, కుదియ ముడుచు మాడ్కిఁ=తనకర్పరములో నిముడ్చుకొన్నట్లు, ఇంద్రియమానసములఁ = ఇంద్రియ ములను మనస్సును, ఇంద్రియార్థములవలనఁ = ఇంద్రియవిషయములైనశబ్దాదుల నుండి, అమర మరలించుఁ = చక్కఁగా త్రిప్పునో, ఆతఁడు=ఆయోగి, ఆత్మస్థితప్రజ్ఞుఁ డగుఁ.

తా. ఓగొప్పబుద్ధిగలయాంజనేయా! ఏరాజయోగి తాఁబేలు సర్వావయవము లను లోనికి ముడుచుకొనునట్లు చిత్తేంద్రియముల వానివానివిషయములనుండి మరలిం చునో అతఁడు స్థితప్రజ్ఞుఁ డనఁబడును.

శ్లో. 'యదా సంహరతే చాయం కూర్మోఽఙ్గానీవ సర్వశః,
ఇన్ద్రియాణీన్ద్రియార్థేభ్య స్తస్య ప్రజ్ఞా ప్రతిష్ఠితా."

అనువాక్య మీవిషయమునఁ బ్రమాణము.

తే. వినుమొకరహస్య మెఱిఁగింతు వేయు నేల?
యేమహాప్రాజ్ఞునకు మానసేంద్రియములు

పంచిన ట్లజ్ఞులో నిల్చి పనులు సేయు
నతఁడు నాత్మస్థితప్రజ్ఞుఁ డగు బుధేంద్ర ! 148

టీ. బుధేంద్ర=విద్వాంసులలో శ్రేష్ఠుఁడా! ఒకరహస్యము, ఎఱిఁగింతున్=తెలియ చేయుదును, వినుము, వేయునేల = వేయుమాటలు చెప్పనేటికి, ఏమహాప్రాజ్ఞునకున్ = ఏమహాజ్ఞానికి, మానసేంద్రియములు=ఇంద్రియములును మనస్సును, అజ్ఞలోన్, నిల్చి, పంచినట్లు=ప్రేరేపింపఁబడినట్లు (లేక చెప్పినట్లు అనఁగాఁ ఆపురుషుని ఇష్టానుసారముగ), పనులు=కార్యములను, చేయున్=చేయుచుండునో, అతఁడు=ఆమహాత్ముఁడు, ఆత్మస్థిత ప్రజ్ఞుఁడు, అగున్.

తా. విద్వాంసులలో శ్రేష్ఠుఁడా! వేయఁ దెప్పనేటికి? పరిపూర్ణాభిప్రాయము సంక్షేపములుగా వివరించెదను. ఏజ్ఞానికి వశవర్తులై మనంబును ఇంద్రియంబులును ప్రవర్తించుచుండునో, వాఁడె స్థితప్రజ్ఞుండు. శ్లో. "వశీహి యస్యేంద్రియాణి తస్య ప్రజ్ఞా ప్రతిష్ఠితా" = "ఏజ్ఞానవంతునికి నింద్రియములు స్వాధీనమున నుండునో వాఁడె స్థిత ప్రజ్ఞుఁడు" అను గీతావాక్య మీవిషయమునఁ బ్రమాణము.

ఆ. ఎల్లభూతములకు నెద్ది శర్వరి దాని
యందు మేలుకని మహాత్ముఁ డలరు
నఖిలజగము దేనియందు మేల్కొనియుండు
నదియె నిశి జితేంద్రియాత్మునకును. 149

టీ. ఎల్లభూతములకున్ = భ్రాంతులైనసర్వజీవులకును, ఎద్ది=ఏది (అనఁగాఁ ఏ బ్రహ్మరూపము, లేక యేయథార్థతత్వము), శర్వరి=తెలిసికొన నశక్యమగుటచే నంధకార ప్రాయమై యుండునో, లేక నశేంద్రియములకును విలయకాల మగు రాత్రియో (అనఁగా సుషుప్తియో), దానియందున్=ఆయథార్థ తత్వమునందు (లేక ఆసుషుప్త్యవస్థ యందు), మహాత్ముఁడు=విజ్ఞానవంతుఁడు, మేలుకని=జాగరూకుండై (అనఁగాఁ సంపూర్ణ ప్రకాశవంతుఁడై,) అలరున్=ఒప్పును. జితేంద్రియాత్మునకును=ఇంద్రియనిగ్రహముగల యోగికి, అఖిలజనము=సర్వజీవులును, దేనియందున్=ఏసంసారమునందు (లేక యేపగటి యందు), మేల్కొనియుండున్=(అసత్యమయ్యును భ్రాంతివశమున సత్యరూపముగాఁ గానవచ్చుచుండుటచే "ఇదియే యథార్థతత్వము. ఇంతకంటె వేఱేమియుంలేదు" అని) జాగరూకులై, లేక ప్రకాశముగలిగి యుందురో, అదియే = ఆసంసారమే లేక, అపగలే, నిశి=రాత్రివంటిది. (అనఁగాఁ నది యథార్థస్థితిలో నసత్యమైనది కావున జ్ఞాని దానియందు చిత్తవృత్తినిఁ బ్రసరింపనీయఁడు).

తా. మఱియు, పరబ్రహ్మతత్వము సృష్టము కాకుండుటచే, నజ్ఞానాంధకార మయం దున్న సర్వభూతములకు నది రాత్రిప్రాయమై యుండును. సంసారమాత్రము

శూన్యరూపమేయైనను భ్రాంతివలన సత్యముగాఁదోఁచును. కావున నది పగటివలె (అనఁగా ప్రకాశరూపమై) ఉండును. బ్రహ్మస్వరూపానుభవము కలవాఁడగుటచేతను ప్రపంచమును శూన్యరూపముగా (లేక తనకంటె నభిన్నముగాఁ) జూచువాఁ డగుటచేతను బ్రహ్మజ్ఞాని యగువానికి భూతములరాత్రియే (అనఁగా పరబ్రహ్మమే) పగలు (అనఁగా ప్రకాశరూపమైనది). వానిపగలే (అనఁగా సంసారమే) రాత్రి (అనఁగా నప్రకాశ స్వరూపమైనది.) వాస్తవస్థితిలో వానికి (బ్రహ్మజ్ఞానికి) సంసారమే (లేక ప్రపంచమే) కానరాదు కదా.

రెండవతాత్పర్యము

తా. సర్వజీవులును చిత్తేంద్రియ లయమగుటచేత రాత్రికాలమునందు మైమఱతురు (లేక అప్రకాశస్వరూపులై యుందురు). పగటియందు భ్రాంతిసిద్ధసంసారమును సత్యముగాఁగలంచి వ్యవహరించుచుండుటచే మేల్కొని (అనఁగా 'ప్రకాశరూపులము' అని తలంచుచు) ఉందురు. ఆత్మానుభవముగల మహాత్ముఁడు బ్రహ్మనిష్ఠుఁ డగుటచే నింద్రియలయమైనను (అనఁగా సుషుప్త్యవస్థ వచ్చినను) 'నాకుఁ బ్రకాశము లేదు' అని తలంపఁడు. స్వప్రకాశరూపముతోఁ నుండును గావున నప్పుడు నిదురింపఁడు. పగటి యందును వానికి భ్రాంతి లేకపోవుటచే ప్రపంచవ్యవహారములఁ జేయఁడు. కావున నప్పుడు 'నాకుఁ బ్రకాశము కలిగినది, ఇప్పుడు నా కన్నియుఁ దెలియుఁచున్నవి.' అని తలంపఁడు ఈకారణమువలన జీవులరాత్రి జ్ఞానికి పగలు, వారలపగలు జ్ఞానికి రాత్రి యని తెలిసికొనవలయును. "యా నిశా సర్వభూతానాం తస్యాం జాగర్తి సంయమీ, యస్యాం జాగ్రతి భూతాని సా నిశా పశ్యతో మునేః." అను గీతావాక్య మీవిషయమునఁ బ్రమాణము.

వ. అట్లు గావున నింద్రియమనంబుల ననాత్మనిషేధపూర్వకాత్మాలోకనంబుచేత జయించి వశీకృతమానసేంద్రియుం డైనపుణ్యపురుషుండు సర్వభూతాద్వేష్టయు సకలలోకమిత్రుండు పరమకారుణికుండు నిర్మముండు సదుఃఖసుఖుండు నిరహంకారుండు క్షమావంతుండు నిత్యసంతుష్టుండు యోగారూఢుండు నియతాత్ముండు దృఢాత్మనిశ్చయుండు నిఖిలజనాభయప్రదుం డఖిలలోకభయరహితుండు ముక్తహాస్యావష్ట యోద్వేగుండు నిరపేక్షుండు శుచియు దక్షుం డుదాసీనుండు గతవ్యథుండు పరిత్యక్తసర్వారంభుం డిష్టానిష్టప్రాప్తిహర్షద్వేషవిహీనుండు సంప్రాప్తేష్టవియోగదుఃఖవిరహితుం డప్రాప్తార్థకామశూన్యుండు యదృచ్ఛాలాభసంతుష్టుండు శుభాశుభపరి

త్యాగియు సమశత్రుమిత్రుండు సమలోష్టాశ్మకాంచనుండు సమ
శీతోష్ణసుఖదుఃఖుండు తుల్యప్రియాప్రియుండు తుల్యనిందాస్తు
వుండు మానావమానతుల్యుండు మౌనశీలుం డనికేతనుండు
సుస్థితప్రజ్ఞుండు గుణాతీతుండు మద్భక్తుండు మదర్పితమనోబుద్ధియు
మత్పరాయణుండు నై ప్రకాశించు యోగీంద్రుండు సంతతసహజా
మనస్కరాజయోగ సమాధియందు సూర్యుండు సమస్తరసంబులం
బీల్చినతెఱంగున, బడబానలంబు జలరాశిం బూనంబు చేసినకైవడి;
మహాదవానలం బరణ్యంబునం గలతృణాదిసర్వపదార్థంబులం గబ
ళించినతెఱంగున నవిద్యాకంబు లైనయనంతగుణంబుల నశేషంబుగా
మ్రింగి కేవలపరిపూర్ణశుద్ధచిన్మాత్రస్వరూపకుండై యుండునద్దా
విశేషం బుపరతి యననొప్పు నయ్యుపరతి ప్రాప్తికి యమనియమ
త్యాగమౌనదేశ కాలాసనమూలబంధదేహ సామ్యదృక్స్థితిప్రాణా
యామప్రత్యాహారధ్యానధారణసమాధు లనుపంచదశయోగాం
గంబులు గాన వాని వేర్వేఱ విభజించెద నాకర్ణింపుము. 150

టీ. అట్లుగావున్క = కాబట్టి, ఇంద్రియమనంబులక్-ఇంద్రియ = ఇంద్రియ
ములను, మనంబులక్ = మనస్సును, అనా...చేతక్-అనాత్మ=అత్మగాని ప్రపంచము
యొక్క, నిషేధపూర్వక=నిరాకరణమే ముందుగాగల, ఆత్మ=స్వస్వరూపమును, ఆలో
నంబుచేతక్ = చూచుటచేత, జయించి, వశీకృతమానసేంద్రియుండు-వశీకృత=స్వాధీన
ముగా చేసికొనబడిన, మానస=మనస్సును, ఇంద్రియుండు=ఇంద్రియములును గలవాడు,
ఐనపుణ్యపురుషుండు = అయినట్టిపుణ్యాత్ముడు, సర్వభూతాద్వేష్టయుక్ - సర్వభూత=
సమస్తజంతువులను, అద్వేష్టయుక్ = ద్వేషింపనివాడును, సకలలోకమిత్రుండు=సకల
లోకములకును హితుం డగువాడును, పరమకారుణికుండు=దయామయుండును, నిర్మ
ముండు=మమకారము లేనివాడును, సమదుఃఖసుఖుండు=దుఃఖసుఖములయందు సమ
చిత్తముగలవాడు, నిరహంకారుండు=అహంకారములేనివాడు, క్షమావంతుండు=ఓర్పు
గలవాడును, నిత్యసంతుష్టుండు=సర్వకాలములయందును దృప్తిగలవాడును, యోగా
రూఢుండు=యోగసిద్ధిం బొందినవాడును, నియతాత్ముండు=ఆత్మనిగ్రహముకలవాడును,
దృఢాత్మనిశ్చయుండు = ఆత్మబ్రహ్మైక్యనిశ్చయము కలవాడును, నిఖిలజనాభయ
ప్రదుండు=సమస్తజనులకు అభయము నొసంగువాడును (అనగా: నెవ్వానిని బాధిం
పనివాడును) అఖిల...తుండు-అఖిలలోక=సమస్తలోకమువలనను, భయరహితుండు=
భయము లేనివాడును, ముక్త...గుండు-ముక్త = విడువబడిన, హర్ష = సంతోషము

అమర్ష = రోషము, భయ = భయము, ఉద్వేగుండు = త్వరయందును గలవాఁడును, నిర
పేక్షుండు = దేనిని గోరనివాఁడును, శుచియుక్ = పరిశుద్ధుఁడును, దక్షుండు=నేర్పరి
యును, ఉదాసీనుండు=సర్వేంద్రియములును తమతమకార్యములయందుఁ బ్రవర్తించు
చున్నను దాను వానియం దభిమానమును బూనక సాక్షియై యూరక చూచువాఁడును,
గతవ్యథుండు-గత = పోయిన, వ్యథుండు = తాపములుగలవాఁడును, పరిత్యక్తసర్వారం
భుండు = సర్వసంకల్పములును (లేక సర్వకార్యములును) విడిచినవాఁడును, ఇష్టా...
నుండు-ఇష్ట=ప్రియమైనదిగాని, అనిష్ట = అప్రియమైనదిగాని, ప్రాప్తి=వచ్చినప్పుడు కలు
గుటచే, హర్ష=సంతోషముగాని, ద్వేష = దుఃఖముకాని, విహీనుండు = లేనివాఁడును,
సంప్రా...తుండు-సంప్రాప్త=వచ్చిన, ఇష్ట=ప్రియమయినపదార్థము, వియోగ=పోవుట
చేతం గలిగిన, దుఃఖ = దుఃఖము, విరహితుండు = లేనివాఁడును, అప్రా...న్యుండు-
అప్రాప్త=రాకుండిన, అర్థ = విషయములపై, కామశూన్యుండు = కోర్కిలేనివాఁడును,
యదృచ్ఛాలాభసంతుష్టుండు = అప్రయత్నముగా దొరకినదానితోఁ దృప్తినొందిన
వాఁడును, శుభాశుభపరిత్యాగియుక్ =శుభాశుభముల రెంటిని విడిచినవాఁడును, సమ
శత్రుమిత్రుండు = శత్రుమిత్రులయందు సమభావముకలవాఁడును, సమలోష్టాశ్మ
కాంచనుండు=మట్టి రాయి బంగారము నొక్కటిగఁ జూచువాఁడును, సమశీతోష్ణసుఖ
దుఃఖుండు=శీతోష్ణ సుఖదుఃఖములయందు సమచిత్తము గలవాఁడును, తుల్యప్రియా
ప్రియుండు=ఇష్టానిష్టములయందు సమభావముఁ గలవాఁడును, తుల్యనిందాస్తవుండు=
త నొక్కఁడు నిందించినను దూషించిన నొక్కటిగఁ జూచువాఁడును, మానావమాన
తుల్యుండు=గౌరవాగౌరవములయందు సమచిత్తము గలవాఁడును, మౌనశీలుండు=
త్రివిధమౌనములనాచరించువాఁడును (మౌనములనుగూర్చి, రెండవ యధ్యాసమున వివ
రింపఁబడియున్నది), అనికేతనుండు="ఇది నాకు నివాసము" అని లేక (అనఁగా అభి
మానము లేక) సర్వస్థలములయందు నుండువాఁడును, సుస్థితప్రజ్ఞుండు=స్థిరమగు బ్రహ్మ
జ్ఞానముగలవాఁడును, గుణాతీతుండు=త్రిగుణములనతిక్రమించినవాఁడును, మద్భక్తుండు=
నాయందు (బ్రహ్మయందు) దృఢభక్తి (అనఁగా: ఆత్మసమర్పణము; నాకై బ్రహ్మ మని
తెలిసికొని తనను బ్రహ్మమునందు సమర్పించుట; అనఁగా నైక్యభావముతోఁ జూచుట)
గలవాఁడును, మదర్పితమనోబుద్ధియుక్ =మనోబుద్ధుల నాయందే సమర్పించిన వాఁడును
(అనఁగా: సర్వకాలసర్వావస్థలయందును నిదిధ్యాసనము జేయువాఁడును), మత్పరాయణుం
డునై = నేనే (బ్రహ్మమే) శ్రేష్ఠమగు గతిగాఁగలవాఁడగుచు, ప్రకాశించుయోగీం
ద్రుండు=ప్రకాశించుయోగి, సంత...యందుక్ -సంతత=ఎల్లప్పుడును, సహజ=స్వాభా
విక మైనట్టియు, అమనస్క=అమనస్కము (మనస్సులేనిది) అను పేరుగలిగినట్టియు,
రాజ=సర్వయోగములలో నుత్తమమైనట్టియు, యోగ=జ్ఞానయోగమనియొక్క, సమాధి

యందున్ =నిర్వికల్పసమాధియందు, సూర్యుండు, సమస్తరసంబులన్ = సర్వవిధములగు బలములను, పీల్చినతెఱంగునన్ = ఆకర్షించినట్లును, బడబానలంబు = బడబాగ్ని, జలరాశిన్ =సముద్రమును, పానంబుచేసినకైవడిన్ = పీల్చుచున్నట్లు, మహాదవానలంబు= గొప్పదియగుదవాగ్ని, అరణ్యంబునన్ = అరణ్యమునందు, కలతృణాదిసర్వపదార్థంబులన్ =ఉన్నగడ్డిమొదలగు సమస్తవస్తువులను, కబళించినతెఱంగునన్ =మ్రింగినట్లును, అవిద్యకంబులైన=అవిద్యామయములైన, అనంతగుణంబులన్ -అనంత= పెక్కుగు (మిక్కిలియగు), గుణంబులన్ =స్వభావములను, అశేషంబుగాన్ =మిగులులేనట్లుగా, మ్రింగి= నశింపఁజేసి, కేవల...కుండై-కేవల=ఏకస్వరూపుఁడైనట్టియు, పరిపూర్ణ = సర్వవ్యాపకమైనట్టియు, శుద్ధ=నిర్మలమైన, చిన్మాత్రస్వరూపకుండై =జ్ఞానమాత్రరూపుఁడై,ఉండున్ = ఉండును. అద్దశావిశేషంబు = ఇప్పుడు వర్ణించినస్థితి, ఉపరతియననొప్పున్ = ఉపరతియని చెప్పఁబడును. అయ్యుపరతిప్రాప్తికిన్ = ఆయుపరతి కలుగుటకు, యమనియమత్యాగమానదేశ కాలాసనమూలబంధదేహసామ్యదృక్స్థితిప్రాణాయామప్రత్యాహారధ్యానధారణసమాధులు=యమము, నియమము, త్యాగము, మానము, దేశము, కాలము, ఆసనము, మూలబంధము, దేహసామ్యము, దృక్స్థితి, ప్రాణాయామము, ప్రత్యాహారము, ధ్యానము, ధారణ, సమాధి, అనుపంచదశయోగాంగంబులు = అనుపేర్లుగల పదునైదు యోగాంగంబులును, సాధనంబులుగావునన్ =సాధనములగును కాఁబట్టి, వానిన్ =ఆపదునైదింటిని, వేర్వేఱన్ =ప్రత్యేకముగా, విభజించెదన్ = విభాగించి చెప్పెదను, ఆకర్ణింపుము=వినుము.

తా. ఓయాంజనేయా! నైనఁ జెప్పినవిధముగా నేనహాత్ముఁడు "అనాత్మయగు ప్రపంచము నేను కాను" అని సర్వపదార్థముల నిషేధించి, పరబ్రహ్మరూపునిగాఁ దనను దలంచి, స్వస్వరూపానుభవబలములచే మనస్సును ఇంద్రియములను నిగ్రహించియుండునో అట్టివాఁడు ఎవ్వనియందును ద్వేషము ఱంచఁడు. సర్వజీవులయెడ మైత్రి గలిగి యుండును. దయ గలిగియుండును. "నేను నాది" అను నభిమానమును బొందఁడు. సుఖదుఃఖములయందు సమచిత్తముతో నోర్పు గలిగియుండును. యదృచ్ఛాలాభముచే సంతోషించును. యోగమునందే యాసక్తి గలిగియుండును. చిత్తేంద్రియాదిసమూహమును నిగ్రహించి దృఢమగు బ్రహ్మాత్మైక్యనిశ్చయముతోఁ బ్రకాశించును. సకలభూతములకును భయప్రదుఁడుగాక స్వయముగాఁ గూడ నన్యులవలన భీతినొందక సంతోషము రోషము భయము బెదురు అనునవి లేక నిర్వికారుఁడై యుండును. మఱియు దేనియందు నాశలేనివాఁడుగాను సర్వకాలములయందు బాహ్యాభ్యంతరపరిశుద్ధిము కలవాఁడుగాను సర్వకాలములయందును (లేక ఆవశ్యకములగుకార్యములయందు) కాలోచితముగాఁ బ్రవర్తించువాఁడుగాను పక్షపాతము (లేక మనోవ్యథను) జెందక

యేకార్యములనుగాని యహంకారపూర్వకముగా నారంభింపక యారంభింపఁబడిన కార్యములవలన సుఖమువచ్చిన సంతోషింపక దుఃఖమువచ్చిన ద్వేషింపక ఆసుఖము పోయినప్పుడు దుఃఖింపక రానిదానిని గోరక సమచిత్తుఁడుగా నుండును వానికి శుభాశుభములతోఁ బనిలేదు. మఱియుం నామహాత్ముఁడు దొరకినదానితోఁ దృప్తినొందును. శత్రువులందుఁగాని మిత్రులయందుఁగాని మానావమానములయందుఁగాని శీతోష్ణసుఖదుఃఖముల యందుఁగాని యిష్టానిష్టములయందుఁగాని నిందాస్తోత్రములయందుఁగాని రాగద్వేషముల నుంపఁడు. ఎప్పుడును త్రివిధమానముల ననుష్ఠించును. "ఇది నాయిల్లు" అని యొకచోట గృహాభిమానము నుంపఁడు. స్థితప్రజ్ఞుండును గుణాతీతుఁడు నగుచు మనోబుద్ధుల నాయందే (బ్రహ్మమునందే) సమర్పించి మద్భక్తుండైయుండును. ఆతనికి నాకంటె వేఱగు శరణము లేదు. ఇట్టియోగి సూర్యుండు ద్రవపదార్థముల నన్నిటిని బీల్చినవిధమున బడబాగ్ని సముద్రజలమును పానముచేసినట్లు దావాగ్ని యరణ్యమునంతయు భస్ముఁజేసినకైవడి యవిద్యాకృతములగు సర్వవికారములను నశింపఁజేసి (అనఁగా యథార్థస్వరూపము నెఱుంగుటచే నసత్యము లని తెలిసికొని) సర్వకాలములయందును నిర్వికల్పసమాధినిష్ఠుఁడైయుండును. ఇదియే యంపరతి. దీనియందు యోగి పరిపూర్ణబ్రహ్మచైతన్యమాత్రుఁడైయుండును ఇట్టియంపరతి దొరకుటకు యమము నియమము త్యాగము మానము దేశము కాలము ఆసనము మూలబంధము దేహసామ్యము దృక్స్థితి ప్రాణాయామము ప్రత్యాహారము ధ్యానము ధారణ సమాధి యని పదునైదుసాధనములు శలవు. వీనిస్వరూపములఁ బ్రత్యేకముగాఁ దెలియఁజేసెదను వినుము.

పంచదశయోగాంగముల విభాగము

అవ. ఇట్లు ప్రతిజ్ఞఁ జేసి యాపదునైదంగములఁ గ్రమముగా నిరూపించు చున్నాఁడుఁ—

మ. సమత న్భూజలవహ్ని వాయుఖతనూసర్వేంద్రియప్రాణచి
త్తమనోహంకృతిబుద్ధిరూపబహిరంతర్దృశ్యముక్ దృక్స్వరూ
పముగాఁ జూచుచుఁ దద్దృగాత్మకపరబ్రహ్మంబు దా నంచు ని
ర్ణయముం భావించిన నీ యమం బిది యచింత్యం బఁజనానందనా!

టీ. ఆంజనానందనా=ఆంజనేయా, సమతక్=చక్కఁగా, భూజల...ముక్=భూ=భూమి, జల=నీరు, వహ్ని=అగ్ని, వాయు=వాయువు, ఖ=ఆకాశము, తనూ=స్థూలశరీరము, సర్వేంద్రియ=జ్ఞానకర్మేంద్రియములు, ప్రాణ పంచప్రాణములు, చిత్త=చిత్తము, మనస్=మనస్సు, అహంకృతి=అహంకారము, బుద్ధి=బుద్ధి, రూప=తెలిపేయే స్వరూపముగాఁగల, బహిరంతర్దృశ్యముక్-బహిస్=వెలుపలనున్నట్టియు, అంతస్=లోపలనున్నట్టియు,

దృశ్యముక్ = దృశ్యపదార్థమును (అనఁగా సాక్షిచేఁ జూడఁబడుపదార్థము), దృక్స్వరూపముగాక=సాక్షికంటె నభిన్నముగా (సాక్షి జ్ఞానరూపుండే కావునను, ఈప్రపంచము [అనఁగా దృశ్యము] భ్రాంతిసిద్ధమై యగుటచేత దీనికి జ్ఞానమే స్వరూపము కావునను, దృశ్యమునకును సాక్షికిని భేదములేదు. అని ద్వితీయాశ్వాసమునసే యనేకవిధముల నిరూపించియున్నాము.) చూచుచుక = భావించుచు, తద్దృగాత్మకపరబ్రహ్మంబు=ఆసాక్షిరూపుఁడైన బ్రహ్మమే, తానంచుక = తానని (అనఁగా: కూటస్థుని యథార్థరూపమని), నిత్యము=ఎల్లప్పుడును, భావించినక = తలంచుచుండినయెడల, యమంబు=ఈస్థితియునం బడునది, కౌక=అగును. అచింత్యంబు=ఇది అవాఙ్మానసగోచరమైనది (అనఁగా: మిగులఁ గష్టసాధ్య మైనది.)

తా. ఓయాంజనేయా! పృథివ్యాదిపంచభూతముల దేహత్రయము ఇంద్రియ ములు ప్రాణము మనోబుద్ధ్యహంకారములు మొదలగు దృశ్యపదార్థముల నన్నిటిని జ్ఞాన మాత్రరూపములుగా (అనఁగా: సర్వసాక్షియగు పరబ్రహ్మమునకంటె వేఱు కానివానినిగా) దెలిసికొనుటయు భ్రాంతిసిద్ధములగు రజ్జుసర్పాదులకు భ్రాంతిజ్ఞానవ్యతిరిక్తమగురూప మేమియుఁ లేనట్లు ప్రపంచమునకుఁ గూడ జ్ఞానవ్యతిరిక్తమగు రూపము లేదు. పిదప 'పర బ్రహ్మమే తాను' అని నిర్ణయించుకొనుటయు యమమను యోగాంగము. ఇది లేక యా స్థితి యవాఙ్మానసగోచరము.

సీ. వినుచు ముట్టుచుఁ గనుఁగొనుచు నానుచు మూరు
కొనుచుఁ బల్కుచుఁ బనుల్ గొనుచుఁ జనుచు
వర్ణాశ్రమోచితవ్యాపారముల నిచ్ఛ
సలుపుచుఁ దలఁచుచు మెలఁగునెడల
నీయింద్రియంబు లీయింద్రియార్థంబులఁ
బూని వర్తించు నే వీని కెల్ల
సాక్షిని కేవలసచ్చిదానందస్వ
రూపుఁడ గుణజాతిరూపనామ

తే. రహితుఁడ నటంచుఁ దెలిసి నిరంతరంబుఁ
దన్నుఁ దాఁ జూచుకొనుచు.సత్యముగ నీయ
ఖండనియమంబు వదలక యుండు. టరయ
నియమయోగం బనం దగు నిర్మలాత్మ! 103

టీ. నిర్మలాత్మ=పరిశుద్ధమైనమనస్సుకలవాఁడా, వినుచుక, ముట్టుచుక=చేతికో కొకపదార్థమును తాఁకుచును, కనుఁగొనుచుక = కంటితో చూచుచును, ఆనుచుక =

నాలుకచే రుచిచూచుచును, మూరుకొనుచుక్ = ఘ్రాణముచే వాసనఁజూచుచును, పల్కుచుక్ =మాటలాడుచును, పనుల్గొనుచుక్ =ఒకరిచేఁ జేయంబడు కార్యముల నంగీకరించుచును, చనుచుక్ =నడచుచును, వర్ణాశ్రమోచితవ్యాపారములక్ -వర్ణ=బ్రాహ్మణాదిజాతులకును, ఆశ్రమ=బ్రహ్మచర్యాద్యాశ్రమములకును, ఉచిత=తగిన, వ్యాపారములక్ = కార్యములను, నిచ్చసలుపుచుక్ = నియమముతో నాచరించుచును, తలఁచుచుక్ =మనస్సునే సంకల్పించుచు, మెలఁగునెడలక్ = ఉన్నప్పుడు, ఈయింద్రియంబులు=ఈశ్రవణేంద్రియములు, ఈయింద్రియార్థంబులక్ = వానివానిపనులయందు, భూనివర్తించుక్ = ప్రయత్నపూర్వకముగా సంచరించును, ఏక్ = నేను, వీనికెల్లక్ = ఈశ్రవణాదుల కన్నిటికిని, సాక్షిని = ద్రష్టను, కేవల సచ్చిదానందస్వరూపుఁడక్ -కేవల = ఏకస్వరూపుఁడను, సత్ = సత్యము, చిత్ = జ్ఞానము, ఆనంద = ఆనందము, స్వరూపుఁడక్ = అనునదియే స్వరూపముగాఁగలవాఁడను, గుణ...డక్ -గుణ = స్థూలత్వాదిగుణములుకాని, జాతి = బ్రాహ్మణాది జాతులుకాని, రూప=నీలపీతాదిరూపములుగాని, నామ = రామకృష్ణాది నామములుగాని, రహితుఁడక్ = లేనివాఁడను, (లోకమున నేపదార్థమునైనను దానిగుణమును బట్టిగాని, జాతినిబట్టిగాని క్రియను బట్టిగాని, రూపమునుబట్టిగాని వ్యవహరింతురు. ఈబ్రహ్మమునకు గుణాదులలో నేదియుం లేదుగావున నీయఁనకు నామమే లేదు. దీనిని గూర్చినవివరమును నాచేవివరింపఁబడిన బ్రహ్మగీతద్వితీయాధ్యాయమున చూచునది.) అటంచుక్ = అని, తెలిసి = గ్రహించి, నిరంతరంబుక్ = ఎల్లప్పుడును, తన్నుక్ = స్వస్వరూపమును, తాక్ = స్వయముగా, చూచుకొనుచుక్ = అపరోక్షజ్ఞానముచే ననుభవించుచు (అనఁగా: సమాధినిష్ఠఁ డగుచు, లేక, సర్వవ్యవహారములను చేయుచున్నను చిత్తము నాత్మస్వరూపమునందె నిలుపుచు), సత్యముగక్ =యథార్థముగా (లేక, దృఢముగా) ఇయ్యభండ నియమంబుక్ =ఈప్రకృష్ట విధిని, వదలకయుండుట = విడువకుండుటయే, అరయక్ =నిచారింపఁగా, నియమయోగంబనందగుక్ =నియమయోగమని చెప్పఁబడుచున్నది.

తా. ఓనిర్మలచిత్తుఁడా ! శ్రోత్రేంద్రియముచే శబ్దమును గ్రహించుచున్నను, పాణింద్రియముచేఁ బదార్థముల స్పృశించుచున్నను, నేత్రేంద్రియముచేఁ జూచుచున్నను, జిహ్వేంద్రియముచే రుచుల గ్రహించుచున్నను, ఘ్రాణేంద్రియముచే సకలగంధముల నాఘ్రాణించుచున్నను, పరులచేఁ బరులను జయించుచు వాని నధికారిత్వమొ చూచుచున్నను, మనస్సునే సంకల్పించుచున్నను ఇంద్రియములు తమతమ కార్యముల యందుఁ బ్రవర్తించుచున్నవి; కాని నాకు చాంచల్యము లేదు. నేను వీనికి సాక్షిని, అని జ్ఞానిష్ఠఁ డగుయోగి తలంచును. (లేక, తలంపవలయును). ఈనియమము నెప్పుడును విడువకుండుటయే నియమ మనుయోగాంగము.

తే. ప్రత్యగాత్మస్వరూపుఁడై పరఁగుతనకు
నన్యమైనట్టి దేహేంద్రియాదిదృశ్య
వితతి యంతయు నొల్లక విడుచు టరయఁ
ద్యాగ మన నొప్పు నిది రాజయోగతిలక ! 153

టీ. రాజయోగతిలక = రాజయోగులలోశ్రేష్ఠుఁడా ! అరయన్ = విచారింపఁగా, ప్రత్యగాత్మస్వరూపుఁడై = కూటస్థరూపుఁడై, పరఁగుతనకున్ = ఉన్నతనకంటె, అన్యమైనట్టి = వేఱైయున్న, దేహేంద్రియాదిదృశ్యవితతి అంతయున్ - దేహ = దేహము, ఇంద్రియ = ఇంద్రియంబులు, ఆది = మొదలైన, దృశ్య = కనఁబడుచున్న పదార్థముల యొక్క, వితతియంతయున్ = సమూహము నంతయును, ఒల్లక = అభిమానింపక, విడుచుట = (భ్రాంతి సిద్ధమని యథార్థస్వరూపజ్ఞానముచే) విడిచివేయుట (అనఁగా: దేహాదులయందు దేహాదిబుద్ధిని వదలి బ్రహ్మబుద్ధిని స్థిరముచేయుట,) ఇది = దృశ్యపరిత్యాగమే, త్యాగమననొప్పున్ = త్యాగ మనుయోగాంగ మగును.

తా. రాజయోగులలో శ్రేష్ఠుఁడవగు నోకూఁంజనేయా ! తాను కూటస్థస్వరూపుఁడుకదా ! కావున తనకంటె నన్యమై దృశ్యమై (అనఁగాఁ దనచేఁ జూడఁబడునదియై) యుండు దేహాదిసమూహము నంతయును యోగియగువాఁడు సంపూర్ణముగాఁ బరిత్యజించును (అనఁగాఁ వానియందాత్మభావము నుంపఁడు) ఇదియే త్యాగ మనుయోగాంగము. కవిరాజవిరాజితవృత్తము:—

పలుకులకందక భావము నంటక భాసిలు బ్రహ్మము దా నగుచుం
బలుమఱుఁ బల్కక పల్కినచో నవి పల్కితినంచుఁ దలంపక యే
తలఁపులు లేక నిరంతరసౌఖ్యసుధారస మానుచు నుండుట ని
ర్మలమగువాఁనము మారుతనందన! మానక దీని భజింపఁదగున్. 154

టీ. మారుతనందన = వాయుపుత్రా, పలుకులకున్ = వాక్కులకు, అందక = అలవిగాక (అనఁగా చెప్పుటకు సాధ్యము గాక,) భావమున్ = మనస్సును, అంటక = తగులక (అనఁగా మనస్సునకు గోచరుఁడుగాక,) భాసిలుబ్రహ్మము = ప్రకాశించుపరబ్రహ్మమే, తానగుచున్ = తానైై, పలుమఱుపల్కక = పలుమాఱులు మాటలాడక, పల్కినచోన్ = ఎప్పుడైైనను మాటలాడినను, అవిపల్కితిన్ = 'ఆమాటలను నేను మాటలాడితిని', అంచున్ = అని, తలంపక = సంకల్పింపక (తాను వాగింద్రియమునకును అదిచేయు కార్యములకును శిక్షయై కావున 'మాటలాడినవాఁడను నేనే' యని తనకుఁ గర్తృత్వము కల దని యభిమానింపక), ఏతలఁపులులేక = ఏసంకల్పమును లేక, నిరంతరసౌ:..సమ- నిరంతర = సర్వకాలములయందును లేక అవిచ్ఛిన్నమైన, సౌఖ్య = బ్రహ్మానందమనెడు,

సుధారసము = అమృతరసమును, ఆనుచుక్ = పానముచేయుచు, ఉండుట, నిర్మలము =పరిశుద్ధము, అగుమానము = అయినట్టిమానమను యోగాంగము, దీనిక్ = ఈమాన మును, మానక=విడువక, భజింపఁదగుక్ = సేవింపవలయును.

తా. ఓవాయుపుత్రా! అవాఙ్మానసగోచరమైన బ్రహ్మమే స్వస్వరూపభూతమైన దని నిశ్చయించి, యెప్పటికైనను ఏమాటలనైనను మాటలాడక యోగి సదాయాత్మాను భవనిష్ఠుండైయుండును. ఒకవేళ మాటలాడినను 'నేను మాటలాడితిని' అని తలంపఁడు. ఇంతయేల? యాతనికి సంకల్పములే యుండవు. ఇట్టిస్థితి కలిగి సర్వకాలములయందును స్వస్వరూపానందానుభవమును బొందుచుండుటయే మౌన మనుయోగాంగము. దీనిని సర్వ కాలములయందు సాశ్రయింపవలయును.

సీ. ధీరులచేత నేదేశ మాచార్యోప
దేశంబుచే నర్థిఁ దెలియఁబడియెఁ
బరమపవిత్రమై భాసిల్లు నేదేశ
మేదేశ మన్నింటి కెక్కుడయ్యె
నేదేశ మురుమానసేంద్రియప్రాణాది
సంచారశూన్యమై సమత నొప్పు
నేదేశమున సాధ్వసేచ్ఛారుదక్రోధ
దుఃఖగంధలవంబు దోఁపకుండుఁ

తే. గరము నిరుపద్రవంబు నిష్కంటకంబు
నిరతిశయమును నిత్యంబు నిర్మలంబు
దివ్య మౌనంద మగుచు నేదేశ మలరు
నదియె యేకాంతదేశమౌ నాంజనేయ! 155

టీ. ఆంజనేయ!, ఏదేశము=ఏస్థలము, ధీరులచేతక్ =పండితులచేత, ఆచార్యోప దేశంబుచేక్ =గురూపదేశమూలమున, అర్థిక్ =ఆశతో, తెలియఁబడియెక్ = తెలిసినఁబడియెను, ఏదేశము, పరమపవిత్రమైభాసిల్లుక్ =మిగులపరిశుద్ధమై ప్రకాశించునో, ఏదే శము, అన్నింటికిక్ =అన్నిటికంటెను, ఎక్కుడయ్యెక్ = శ్రేష్ఠమైయున్నదో, ఏదేశము, ఉరు...న్యమై=ఉరు = అధికమైన, మానస = మనస్సు, ఇంద్రియ = ఇంద్రియములు, ప్రాణ=ప్రాణములు, ఆది = మొదలైనవానియొక్క, సంచారశూన్యమై = సంచారము లేనిదై, సమతక్ = ఏకరూపముతో (లేక నిర్వికారరూపముతో), ఒప్పుక్ =ప్రకాశిం చునో, ఏదేశమునక్ = ఏస్థలమునందు, సాధ్వస...లవంబు = సాధ్వస = భయము యొక్కయు, ఇచ్ఛా=కోరిక్కయొక్కయు, మద = మదమయొక్కయు, క్రోధ=కోపము యొక్కయు, దుఃఖ=దుఃఖమయొక్కయు, గంధ=స్పర్శయొక్క, లవంబు = లేశమైనను,

తోఁపకుండుట=కానరాకుండును, ఏదేశము, కరము=మిగుల, నిరుపద్రవంబు=ఉపద్రవములు (అనఁగా బాధలు) లేనిదియు, (అనఁగా: ఏదేశము నాశ్రయించిన పెట్టిబాధయుఁ గలుగదో) నిష్కంటకంబు = ముండ్లు, (అనఁగా: ముండ్లవలె క్షణక్షణమునకు బాధించు నట్టి విక్షేపములు) లేనిదియుఁ, నిరతిశయమును=సర్వాధిక్యమైనదియు, నిత్యంబు=నాశము లేనిదియు, నిర్మలంబు = పరిశుద్ధమైనదియు, దివ్యము = లోకోత్తరమైనదియు, ఆనందరూపమైనదియుఁ, అగుచుఁ=ఐ, ఆలరుఁ=ఒప్పుచున్నదో, అదియె = ఆస్థలమే, (బ్రహ్మమే) (ఈలక్షణములు పరబ్రహ్మమునకుఁ దప్ప మఱియొకపదార్థమున కుండుట అసంభవమగుటచే నిట్లు చెప్పఁబడెను.) ఏకాంతదేశమూఁ = యోగాంగమగు నేకాంతదేశ మనంబడును.

తా. ఓయాంజనేయా! విద్వాంసు లగువారు (లేక బ్రహ్మజ్ఞానార్థు లగుబుద్ధిమంతులు) సద్గురువు నాశ్రయించి మిగుల శ్రద్ధతో నేదేశమును (బ్రహ్మమును) దెలిసికొందురో, ఏది పవిత్రము లగుపదార్థములకంటెఁ బవిత్రమైయున్నదో, దేనికంటె నధికమగునది మఱియొక్కటి లేదో, దేనియందు మనస్సు నింద్రియములు మొదలగునవి సంచరింపవో, దేని నాశ్రయించిన భయము కామక్రోధాదులు దుఃఖము అనువిక్షోభకారణము లించుకయైనను గానరావో, ఏది మిగుల పరిశుద్ధమై యానందరూపమై లోకోత్తరమై శాశ్వతమై సర్వాధికమై యుండునో, దేని నాశ్రయించిన నేవిధము లగుబాధలును గలుగవో, చిత్తాదిచాంచల్యము కలుగదో అట్టిబ్రహ్మమే (లేక బ్రహ్మైక్యసమాధియే) యేకాంతదేశ మనఁబడును. ఇదియే దేశ మనుయోగాంగము.

అవ. ఇట్లు దేశమును వివరించి దానిని వినుతించుచున్నాఁడు:—

తే. అట్టిసువివిక్తదేశంబు నధిగమించు
ఘనునకు నిరంతరసుఖంబు గలుగుఁగాని
యన్యవిజనంబు నొందుదేహాత్మవాది
కబ్బునే నిర్మలానంద మనిలతనయ! 156

టీ. అనిలతనయ = వాయుపుత్రా! అట్టి సువివిక్తదేశంబున్-అట్టి = పూర్వోక్తమైన, సువివిక్త = అతినిర్మలమైన, దేశంబున్ = స్థలమును, అధిగమించుఘనునకున్ = పొందినమహాత్మునకు, నిరంతరసుఖంబు-నిరంతర = శాశ్వతమైన, సుఖంబు = ఆనందము, గలుగుఁగాని = దొరకును గాని, అన్యవిజనంబున్ = ఇతరమైన నిర్జనస్థలమును. ఒందు దేహాత్మవాదికిన్-ఒందు = పొందునట్టి, దేహ = "దేహమే, ఆత్మ = కూటస్థుఁడు" అని, వాదికిన్ = వాదించువానికి, నిర్మలానందము-నిర్మల=పరిశుద్ధమైన, ఆనందము = బ్రహ్మానందము, అబ్బునే=దొరకునా? (దొరక దనుట.)

తా. ఓవాయుపుత్రా! వైన వివరింపఁబడిన బ్రహ్మరూపమైనదేశము నాశ్ర యింపఁగలమహాత్ములకు శాశ్వత మగుమోక్షసుఖము కలుగును, గాని సామాన్యమగు నిర్జనప్రదేశము నాశ్రయించువారికి నట్టిసుఖము లభించునా? దేహాత్మాభిమానము కల వారు మాత్రమే బ్రహ్మరూప మగునేకాంతదేశము లే దనుతలంపుతో దానినే యాశ్ర యింతురు. అజ్ఞానులగుటచే వారికి ముక్తి కలుగదనుట నిర్వివాదాంశమే కదా!

అవ. ఇఁక రెండుపద్యములచే కాల మనుయోగాంగమును వివరించుచు దాని సన్నుతించుచున్నాఁడు:—

తే. కాల మెద్దానిచేఁ బరికల్పితంబు
నెల్ల కాలంబు నొకరీతి నెద్ది వెలుఁగుఁ
గాలనియమంబు లెందేనిఁ గానిపింప
వదియొ కాలం బనాది యనంత మనఘ!. 157

టీ. అనఘ = ఓదోషరహితుఁడా, ఎద్దానిచేఁ = దేనిచేత, కాలము = లోకము నందు వ్యవహారములోనున్న నిమిషఋణాదికాలము, పరికల్పితంబు = కల్పింపఁబడెనో, ఎద్ది=ఏది, ఎల్లకాలంబుఁ=సర్వకాలములయందును, ఒకరీతిఁ = ఒకరూపముగా, వెలుఁ గుఁ = ప్రకాశించునో, ఎందేనిఁ=ఎచ్చట, కాలనియమంబులు = కాలనియమములు, కానిపింపఘ = కానరావో, అదియె = అట్టిపదార్థమే, కాలంబు = కాలమనుయోగాం గము, అనాది=ఆకాలమున కాది లేదు, అనంతము=అంతమును లేదు.

తా. ఓదోషరహితుఁడా! దేనిచే (ఏబ్రహ్మముచే)ఁ గాలము సృజియింపఁబడెనో, ఏది సర్వకాలములయందును మార్పులేక నొక్కరీతిగాఁ బ్రకాశించునో, దేనికి భూత భవిష్యద్వర్తమానాదికాలములు (అనఁగాఁ వానిచేఁ గల్గువికారములు, లేక భేదములు) లేవో అట్టిబ్రహ్మమే, (లేక అట్టిబ్రహ్మమునందు నిలుచుటయే) కాలము, అనఁగా ఉప రతిని సంపాదించుట కుచిత మైనకాలము. ఈకాలమున కాదియు నంతంబును లేవు. యోగి యీకాలమునే యాశ్రయించును. ఇదియే కాల మను యోగాంగము.

తే. అట్టియాద్యంతరహిత కాలాత్మకాత్ముఁ
డై నిమేషాది యై ప్రళయాంత మైన
కాలమును దూలకణము నఖండదావ
శిఖిపగిది మ్రింగి యోగి భాసిల్లు ననఘ! 158

టీ. అనఘ=దోషరహితుఁడా, యోగి=రాజయోగి, అట్టి...త్ముఁడై-అట్టి = అటు వంటి, ఆద్యంతరహిత=మొదలును తుదయును లేని, కాలాత్మక=కాలరూపమైన బ్రహ్మ మే, ఆత్ముఁడై = స్వరూపముగాఁ గలవాఁడై, నిమేషాదియై=నిమేషము మొదలు, ప్రళ

యాంతమైనకాలమున్ = బ్రహ్మప్రళయమువఱకుఁ గలకాలము నంతయు, తూలకఱ్ఱ-
మున్ = స్వల్పమగు దూదిని, అభ్రుడదావళిఖగీదిక్ = గొప్పదియగు దావాగ్నివలె, మ్రింగి=లయింపఁజేసికొని (అనఁగా కాలము నతిక్రమించి), భాసిల్లున్ = ప్రకాశించును.

తా. ఓవిశ్వరహితుఁడా ! పైన వర్ణింపఁబడినకాలరూపుఁడగుబ్రహ్మమే తానై ప్రకాశించుయోగి నిమేషము మొదలు ప్రళయమువఱకుఁ గలవ్యవహారసిద్ధమైనకాలము నంతయుంను దూదిపింజను దావాగ్ని తనయం దడంచికొనునట్లు, తనస్వరూపమునందే లీనముఁ జేసికొనును. ఈకాలమును దనకంటె భిన్నముగాఁ జూడఁడు.

క. చలనము కాయక్లేశము, నలసతయును జాడ్యనిద్రలాయాసం బి
మ్ముల నెట్టియునికివలనను, గలుగ వది సుఖాసనం బకల్పిత మనఘా!

టీ. అనఘా=నిర్మలుఁడా, చలనము=కదలికయంను, కాయక్లేశము=శరీరకష్టంబును, అలసతయంను=సోమరితనమును, జాడ్యనిద్రలు=జడత్వంబును నిద్రయంను, ఆయాసంబు=శ్రమము, ఇమ్ములక్=అధికముగా, ఎట్టియంనికివలనను=ఏస్థితివలనను, కలుగవు = సంభవింపవో, అది=అట్టిస్థితియే, సుఖాసనంబు = సుఖమైన యాసన మనుయోగాంగము, అకల్పితము = ఈయోగాంగము (లేక నీయాసనము) ఎప్పుడుగాని యెవ్వనిచేతను కల్పింపఁబడినది (అనఁగా నిర్మింపంబడినది) కాదు.

తా. ఓవిశ్వరహితుఁడా ! తారకసాంఖ్యయోగులయాసనము లవయవసంస్థాన భేదములచేఁ గల్పింపఁబడినవే; యొకానొకప్పుడు చాంచల్యము శరీరకష్టము పాలుమాలిక జడత్వము నిద్ర అనువానిని గలిగించునవియే; అమనస్కయోగియొక్కయాసనము శాశ్వతసుఖప్రద మగుబ్రహ్మమే (లేక బ్రహ్మనిష్ఠయె) కావున స్వతస్సిద్ధము. చలనాదులను గలిగింపదు. ఇదియే (యీ బ్రహ్మనిష్ఠయే) యాసన మనుయోగాంగము.

ఆ. ఎద్ది సిద్ధ మగుచు నేప్రొద్దు విలసిల్లు
నరసి చూచి యెద్ది యైన యపుడె
సర్వసిద్ధు లొకట సమకూఱు నదియొ సి
ద్ధాసనంబు కేవలాత్మరూప! 160

టీ. కేవలాత్మరూప-కేవల = ఏకరూపమైన, ఆత్మరూప = పరబ్రహ్మమే స్వరూపముగాఁగలవాఁడా, ఎద్ది=ఏది, సిద్ధమగుచున్ = స్వతస్సిద్ధమై (అనఁగా: స్వభావముగానే సర్వకాలములయందు నుండునదియై), ఏప్రొద్దు = అన్నిసమయములయందును, విలసిల్లున్ = ప్రకాశించునో, అరసి చూచి=విచారించి తెలిసికొని, ఎద్దియైనయపుడె = దేని స్వరూపమైనప్పుడు, సర్వసిద్ధులు=సమస్తయోగసిద్ధులు, ఒక్కటన్ = ఒక్కమాఱే, సమకూఱు=ధారకునో, అదియే=అదే (బ్రహ్మమే), సిద్ధాసనంబు=సిద్ధాసన మగును.

తా. పరబ్రహ్మరూపమై మఱియు నేది సర్వకాలములయందును నిత్యసిద్ధమై యున్నదో, విచారపూర్వకముగా దేని నాశ్రయించిన సర్వ సిద్ధులు నొక్కమాఱు కలుగునో, అట్టిస్థితియే (సహజమైన ముక్తియే) సిద్ధాసనమగును.

ఆ. బంధములకు మూలబంధంబు ప్రకృతి త
దబంధ మెద్ది గనినఁ బాయునపుడె
యఖిలతత్త్వములకు నాదిమూలం బెద్ది
యదియె మూలబంధ మాంజనేయ! 161

టీ. ఆంజనేయ!, బంధములకున్ = సమస్తసంసారబంధములకును, మూలబంధంబు = ఆధారమగుకుదురు, ప్రకృతి=మాయ, తదబంధము = ఆమాయాబంధము, ఎద్దిగనినపుడె = దేనిని చూచినప్పుడె, పాయున్ = తొలఁగునో, ఆఖిలతత్త్వములకున్ = సమస్తమైన తత్త్వములకును (అనఁగా: క్షణచిత్తములగు నిరువదినాలిగింటికిని అక్షరతత్త్వమగు నిరువదియై దవదానికిని), ఆదిమూలంబు=ఆదికారణము, ఎద్ది=ఏదియో, అదియె=ఆబ్రహ్మమే, మూలబంధము=మూలబంధ మనుయోగాంగము.

తా. ఓయాంజనేయా! సమస్తబంధములకును (అనఁగా: సర్వవిధప్రపంచములకును) ప్రకృతియే మూలబంధము (అనఁగా గుదురు). అట్టిప్రకృతి యేమూలకారణము నెటింగిన లయము నొందునో, యేది సర్వాధార మైనదో అదియే మూలబంధము.

క. వారినిధియందుఁ జెందిన
యేఱులగతిఁ జిత్సుఖమున నింద్రియవృత్తుల్
చేరి సమభావ మొందుట
యారయఁగా దేహసామ్య మగు వాయుసుతా! 162

టీ వాయుసుతా=వాయుపుత్రా, వారినిధియందున్ = సముద్రమునందు, చెందిన యేఱులగతిన్ =కలిసిననదులవలె, చిత్సుఖమునన్ = జ్ఞానరూపమగు బ్రహ్మానందమునందు, ఇంద్రియవృత్తుల్ = సర్వేంద్రియవ్యాపారములును, చేరి=కలసి, సమభావమొందుట=ఏకత్వమును బొందుట, ఆరయఁగాన్ = విచారింపఁగా, దేహసామ్యము = దేహసామ్యమను యోగాంగము, అగున్.

తా. ఓవాయుపుత్రా! సముద్రంబునందుఁజేరి నామరూపవిహీనములై యైక్యము నొందునదులవలె, నీసర్వేంద్రియములును బ్రహ్మానందసముద్రమున మునిఁగి యందే తృప్తి నొంది యుండుట దేహసామ్య మనుయోగాంగ మగును.

అవ. ఇఁక దృక్కృతి సభివర్ణించుచు దృగ్దృశ్యదర్శనముల విభజించుచున్నాఁడు. అందు మొదట దర్శనమును గూర్చి వివరించుచున్నాఁడు:—

సీ. వీచూపు సకలబాహ్యేంద్రియార్థంబులఁ
గను నది వెలిచూపు కపికులేంద్ర !
యీచూపు వివిధాంతరింద్రియవృత్తులఁ
గను నది లోచూపు కపివరేణ్య !
యీచూపు బాహ్యాంతరింద్రియార్థంబులఁ
గను నది మధ్యలక్ష్యము కుమార !
యీచూపు తగ మానసేంద్రియషట్కంబుఁ
గను నది షణ్ముఖి దనుజవైరి!

తే. చూచు నేచూడ్కి యీనాల్గుచూపులను న
జస్ర మది శాంభవీదృష్టి సంగరహిత!
యిదియె యన్నిటిలో నెక్కు డిట్టులగుటఁ
బరమగుహ్యాతమం బగుఁ బవనతనయ! 163

టీ. కపికులేంద్ర = వానరశ్రేష్ఠా ! వీచూపు, సకల...బులక్ = సమస్తమైన, బాహ్యేంద్రియ=వెలుపలనుండు నింద్రియములను, అర్థంబులక్ = వాని వెలియంబడు విషయంబులను, కనుక్ =చూచునో (లేక తెలిసికొనునో), అది = ఆచూపు, వెలిచూపు= వెలుపలిచూపు, అగుక్ =ఐయున్నది కపివరేణ్య = వానరులలో నుత్తముఁడ! వీచూపు, వివిధాంత...త్తులక్ -వివిధ = బహువిధములయిన, అంతరింద్రియ = అంతఃకరణములను, వృత్తులక్ =వానివృత్తులను, కనుక్, అది లోచూపు=లోపలిచూపు, అగుక్, కుమారా= పుత్రా, వీచూపు, బాహ్యాంతరింద్రియార్థంబులక్ = లోపల వెలుపల నున్నసర్వేం ద్రియములను వానిచేఁ బ్రకాశింపఁజేయఁబడువిషయములను, కనుక్, అది, మధ్య లక్ష్యము=మధ్యలక్ష్యము, అగుక్, దనుజవైరి = రాక్షసులను మర్దించువాఁడ. వీచూపు, తగక్ =ఒప్పునట్లుగా, మానసేంద్రియషట్కంబుక్ = జ్ఞానేంద్రియములు అయిదును మనస్సు ఒకటి కలిసి ఆఱింటిని, కనుక్, అది, షణ్ముఖి=షణ్ముఖీముద్రయందలి లక్ష్యము, అగుక్, సంగరహిత = అభిమానము లేనివాఁడా, వీచూడ్కి = వీచూపు, ఈనాల్గు చూపులక్ = పయి చెప్పిననాలుగుదృష్టులను, అజస్రము = ఎప్పుడును, చూచుక్ = చూచుచుండునో, అది, శాంభవీదృష్టి = శాంభవీముద్ర, పవనతనయా = వాయుపుత్రా, ఇదియె=ఈశాంభవీదృష్టియే, అన్నిటిలో నెక్కుడు = అన్నిటికంటె శ్రేష్ఠమైనది, ఇట్టు లగుటక్ = కాఁబట్టి, పర...బగుక్ - పరమ = అధికముగా, గుహ్యాతమంబగుక్ = రహస్యమగును.

తా. ఓవానరశ్రేష్ఠా! ఇఁక దృక్స్థితిని (అనఁగా దృక్‌రూపముతో; సాక్షిరూపముతో నుండుట) యనుయోగాంగమును వివరించెదను వినుము. దీనిని తెలిసికొనుటకు మొట్టమొదట దృశ్యమును (అనఁగా : 'ఇవి చూడఁబడుపదార్థములు.) తెలిసికొనవలయును. దర్శనమును (అనఁగా చూపును) గూర్చియుం నెఱుంగవలెను. అందు దర్శనమునుగూర్చి యిప్పుడు వివరింతును. తారకయోగంబునందుఁ జెప్పఁబడినట్లే యిచ్చట చూపునకు బాహ్యాంతరమధ్యభేదములును షణ్ముఖశాంభవీముద్రలును గలవు.

అది యెట్లనిన: జ్ఞానరూపుఁడగుసర్వసాక్షికి (స్వస్వరూపభూతుఁడగుబ్రహ్మము) వెలుపల నున్నశబ్దాదులను లోపలనున్న చిత్తేంద్రియాదులను జూచుచునే యుండున్నాఁడు. కావున నిందు బాహ్యపదార్థములఁ జూచుచూపు "వెలిచూపు=బహిర్లక్ష్యము" అనియు చిత్తేంద్రియాదులఁ జూచుచూపు 'లోచూపు = అంతర్లక్ష్యము' అనియు చెప్పఁబడును. ఓపుత్రా! ఇట్లే బాహ్యాంతరపదార్థములఁ గలయఁ జూచుచూపు మధ్యలక్ష్య మనియు, మనస్సునకును జ్ఞానేంద్రియములకును గలసంబంధమును, లేక మనస్సు జ్ఞానేంద్రియమూలముగా వెలుపలికి వ్యాపించి విషయములఁ బ్రకాశింపఁజేయుటయందును, లేక మనస్సాక్షికి జ్ఞానేంద్రియము లైదును గలిసి యాతింటిని జూచుచూపు 'షణ్ముఖముద్ర' యనియు, పైఁజెప్పిన నాల్గుచూపులను జూచునట్టిచూపు 'శాంభవీ' యనియుఁ జెప్పఁబడుచున్నది. ఈశాంభవీ సర్వోత్తమము; పరమరహస్యము; ఇదియే దర్శనము; దీని నెఱుంగుటయే దర్శనస్వరూపము నెఱుంగుట.

ఎట్లనిన: పైఁజెప్పినవిషయముల నన్నిటిని సర్వసాక్షియొక్కఁడై చిత్తేంద్రియము మూలముగా వ్యాపించి ప్రకాశింపఁజేయఁచున్నను, (అనఁగా చూచుచున్నను) తత్త్వజ్ఞానము లేనివారు బహువిధములుగా భావించుచున్నారు బాహ్యవిషయములఁ జూచునవి యింద్రియములే యనియుం నాయింద్రియములఁ జూచునది చిత్తవృత్తియే యనియు దానిని బుద్ధి చూచుననియుఁ దలంతురు. ఇందు ఇంద్రియములదృష్టి 'వెలిచూపు' అనియు చిత్తవృత్తియొక్కయు బుద్ధియొక్కయు లేక అంతఃకరణమంతయు నొక్కటియే యను పక్షమునాశ్రయించి మనస్సుయొక్కదృష్టి 'లోచూపు' అనియుఁ జెప్పఁబడును. కొంత విచారించిన మనస్సును జూచునదియే యింద్రియములను బాహ్యపదార్థములను గూడఁ జూడఁగలదని యేర్పడును. గావున నాబుద్ధిదృష్టియే 'మధ్యలక్ష్యము' అని వ్యవహరింపఁబడుచున్నది. ఆకారణమువలననే (అనఁగా ఇంద్రియమనంబులను జూడఁగలది యగుటచేతనే) అదియే (ఆబుద్ధివృత్తియే) 'షణ్ముఖముద్ర' యనియు వర్ణింపఁబడియున్నది. ఈవిధముగా భ్రాంతుల యనుభవమునుబట్టి వారి నుద్ధరించుటకై దర్శనముల సోపానక్రమమున బోధించి శాంభవీముద్ర యను పేర పరమార్థతత్త్వము బోధింపఁబడియుఁన్నది.

"పైవివరించిన దర్శనములు నాలుగును తనకు దృశ్యము లగుచున్నవి" (అనఁగాఁ దనచేఁ జూడఁబడుచున్నవి) యనుటకు సందియము లేదు. "నేను శ్రోత్రేంద్రియముచే వినుచున్నాను. నాచెవికి నేమియుం వినరా లేదు. నామనస్సు పుణ్యకార్యములనే సంకల్పించును. నేను బుద్ధిచే సర్వమును దెలిసికొనుచున్నాను" అను మొదలగు నను భవమువిషయమునఁ బ్రమాణములు కదా! కావునఁ దాను సర్వసాక్షి; తనస్వప్రకాశమే నాల్గుచూపులఁ జూచునట్టి శాంభవీముద్ర. ఈవిషయము నంతయు బాగుగా వివరించి శాంభవీముద్రయే సరోత్తమము; ఇదియే దర్శనము అని వివరింపఁబడెను. వాస్తవస్థితిలో పరబ్రహ్మప్రకాశమే చిత్తాదిమూలమున సర్వమును జూచుచున్నది గాని యన్య మేమియు లేదు. కావున దర్శన మనఁగా నిదియే కదా.

మానినీవృత్తము:—

దృశ్యమె నాకము దృశ్యమె వాయువుదృశ్యమెభూజలతేజములుల్
దృశ్యమె దేశముదృశ్యమెకాలముదృశ్యమె దేహమునింద్రియముల్
దృశ్యమెప్రాణము దృశ్యమె చిత్తము దృశ్యమహంకృతిధీమనముల్
దృశ్యమెవిద్యయుదృశ్యమనిద్యయు దృశ్యముగానిదిదృక్కరయన్.

టీ. అరయన్=విచారింపఁగా, నాకము = ఆకాశము, దృశ్యమె = చూడఁదగినదియె, వాయువు, దృశ్యమె, భూజలతేజములున్ = భూమి నీరు అగ్ని, దృశ్యమె, దేశము = స్థలము, దృశ్యమె, కాలము, దృశ్యమె, దేహమును, దృశ్యమె, ఇంద్రియములు, దృశ్యమె, ప్రాణము, దృశ్యమె, చిత్తము = సంశయాత్మకమైన యంతఃకరణవృత్తి, దృశ్యమె, అహంకృతిధీమనముల్-అహంకృతి = అహంకారము, ధీ = బుద్ధి మనముల్=మనస్సు, దృశ్యమె, విద్యయున్ = జ్ఞానమును, దృశ్యమె. అవిద్యయున్ = అజ్ఞానంబును, దృశ్యమె, దృశ్యముగానిది = ఏది పరులచేఁ జూడంబడక తా నన్నిటినిఁ జూచునో అదియే, దృక్కు=సాక్షి (ఇదియే దృక్‌స్థితి యను యోగాంగము)

తా. బాహ్యములగు నాకాశాది పంచభూతములును దేశకాలములును స్థూలదేహ స్థూలేంద్రియములును అంతరములగు సూక్ష్మకారణ దేహములును ఇంద్రియప్రాణచిత్త మనోహంకారబుద్ధులును జ్ఞానాజ్ఞానములును దృశ్యములే (అనఁగా: పైన నిరూపింపఁబడిన దర్శనములచే నెఱుంగఁదగినవియే). ఈవిధముగా నిరూపింపఁబడిన దృశ్యముల నెఱుఁగువాఁ డెవ్వఁడో వాఁడే దృగ్రూపుఁడు. వాఁడే స్వస్వరూపభూతుఁడు. "ఈదృగ్రూపుఁడే తాను" అని స్థిరచిత్తముతో తెలిసికొనుటయే దృక్‌స్థితి అను యోగాంగము.

తే. ద్రష్టృదర్శనదృశ్యవిరామ మెచట
నగు నచట దృష్టి నిలుపంగ నగును గాని

చెదరి నాసాగ్రమునఁ జూపుఁ జేర్పఁదగదు
కోరి యమనస్కయోగులకు వత్స! 165

టీ. వత్స=పుత్రా! అమన...గులకుఁ-అమనస్క=అమనస్కమనెడు, రాజ = శ్రేష్ఠమైన, యోగులకుఁ = జ్ఞానయోగము గలవారికి (అనఁగా; జ్ఞానయోగము శాస్త్ర యించినవారికి), ద్రష్ట...మము-ద్రష్ట=చూచువాఁడు, దర్శన = చూపు, దృశ్య = చూడఁబడునది, విరామము=వీనినిలయము, ఎచటనగుఁ=ఏస్థలమునందగునో, అచటఁ = ఆస్థలమునందె, దృష్టి నిలుపంగనగునుగాని=లక్ష్యమును నిలుపవలయును గాని, చెదరి = అచ్చట నిలుపనేరక, నాసాగ్రమునఁ = ముక్కుకొనవై, చూపుఁ, చేర్పఁదగదు = నిలుపకూడదు.

తా. ఓపుత్రా! చూపు చూచువాఁడు చూడఁబడునది అను భేదము లెచట నుండవో అట్టి స్థలమునందే (స్వస్వరూపమునందే) దృష్టిని నిలుపవలయుఁను గాని తారకయోగులవలె నాసాగ్రమునందు (దృష్టిని) నిలుపరాదు. అమనస్కయోగి యట్లు జేయఁడు. దానివలనఁ బ్రయోజన మేమియు లేదుకదా! ఇదియే దృక్స్థితి యను యోగాంగము.

అవ. ఇఁక ప్రాణాయామము నిరూపించుచున్నాఁడు:—

శా. ప్రాణాంతఃకరణేంద్రియాదఖిలసద్భావంబులఁ భూషణ
శ్రేణిఁ స్వర్ణముగా నెఱింగినగతిం జిన్మాత్రముం గాఁగఁ ద
త్ప్రాణాంతఃకరణాదివృత్తులు నశించుం దన్నఁగాఁ గాంచినం
ప్రాణాయామ మనంగ నొప్పు నిది సంభావ్యంబు మేధానిధీ! 166

టీ. మేధానిధీ-మేధా = సూక్ష్మబుద్ధికి ("ధీర్ధారణావతీమేధా" = సూక్ష్మముగా గ్రహించి చిరకాలము జ్ఞప్తియందుంచుకొనఁగల సామర్థ్యము గలిగిన బుద్ధి మేధ యనఁ బడును). నిధీ = ఆధారభూతుఁడా, భూషణశ్రేణిఁ = అనేకవిధములగు సొమ్ములను, స్వర్ణముగాఁ = సువర్ణముగా, ఎఱింగినగతిఁ = తెలిసికొనునట్లు, ప్రాణా...బులఁ, ప్రాణా=ప్రాణములు, అంతఃకరణేంద్రియాది=అంతఃకరణములు ఇంద్రియములు మొదలగు, అఖిల = సమస్తమయిన, సత్ = "ఉన్నది" అని చెప్పఁబడు (అనఁగా సత్తుతోఁ గూడిన), భావంబులఁ = భావపదార్థములను, చిన్మాత్రముగాఁగఁ = జ్ఞానరూపముగా, తన్నఁగాఁగాంచినఁ = స్వస్వరూపముగా నెఱింగినచో, తత్ప్రాణాం...వృత్తులు = తత్ప్రాణ = ఆప్రాణములు, అంతఃకరణాది = అంతఃకరణములు మొదలగువానియొక్క, వృత్తులు=వ్యాపారములు, నశించుఁ = శూన్యరూపములగును. ఇది = ఈవర్ణించినస్థితియే, ప్రాణాయామ మనంగనొప్పుఁ = ప్రాణాయామ యోగమని చెప్పఁబడును. సంభావ్యంబు= ఈయోగాంగము మిగుల గౌరవనీయమైనది.

తా. ఓ బుద్ధిమంతుఁడా! ప్రాణము మనస్సు ఇంద్రియములు మొదలగు సర్వ దృశ్యపదార్థములను, కిరీటకుండలాది భూషణములను స్వర్ణమాత్రములుగా నెఱుఁగునట్లు బ్రహ్మమాత్రములుగా నెఱుంగవలయును. కారణములకంటె కార్యములు వేఱు కానేరవు కదా! ఇట్లు గ్రహించిన నాప్రాణాదులన్నియు శూన్యరూపము లగును. (అనఁగా; వాని వృత్తులు ఆపురుషుని బాధింపవు.) ఈవిధముగా సర్వమును స్వస్వరూపమాత్రమఁగాఁ జూచుటయే ప్రాణాయామ మను యోగాంగము. యథార్థస్థితి నెఱుంగునది యగుటచే నిది మిగుల గౌరవనీయము. భ్రాంతిసిద్ధమగుటచే నీప్రపంచమునకు జ్ఞానమునకంటె నితరమగురూపమే లేదనియు, ఆజ్ఞానమే బ్రహ్మము కావున నదియే జగత్కారణమనియుం, కారణకార్యములకు భేదము లేదనియుం నిదివఱకే వివరించియున్నాము కదా!

అవ. ఇట్లు ప్రాణాయామమును వర్ణించి రేచక పూరక కుంభకముల స్వరూపము నెఱింగించుచున్నాఁడు:—

మ. వెలిలోఁ గన్పడు నామరూపవితతిన్ వేమాఱు రేచించి యి
మ్ముల సచ్చిత్సుఖరూపతత్త్వము మదిం బూరించి యావిర్భవ
ద్భ్రమలై తన్మయమై తగన్ మనము నశ్రాంతంబు కుంభించినన్
నలువొప్పన్ బుధసేవ్యమైతనరుప్రాణాయాముయోగంబగున్. 167

టీ. వెలి లోన్=వెలుపలను లోపలను, కన్పడు...వితతిన్-కన్పడు=తోఁచునట్టి, నామ = నామముల యొక్కయు, రూప=రూపములయొక్కయు (అనఁగా నామరూపాత్మకము లైనప్రాపంచిక పదార్థములయొక్క) వితతిన్=సమూహమును, వేమాఱు = పలుమాఱు, రేచించి=వెలుపలికి పాఱఁదోలి (అనఁగా నిషేధించి), ఇమ్ములన్=బాగుగా, సచ్చిత్సుఖరూపతత్త్వమున్=సచ్చిదానందరూప మగుపరబ్రహ్మతత్త్వమును, మదిన్=మనస్సునందు, పూరించి = నిండించి (అనఁగా మనసునందు రెండవసంకల్పము లేకుండఁ జేసి), ఆవిర్భవద్=పిదప, నిశ్చలమయి=చాంచల్యము లేనిదై, తన్మయమయి=బ్రహ్మరూపమై, తగన్=ఒప్పునట్లుగా, అశ్రాంతంబు=ఎల్లప్పుడును, మనమున్=మనస్సును (లేక అంతఃకరణము), కుంభించినన్=నిరోధించినచో, నలువొప్పన్=యుక్తముగా, బుధసేవ్యమయి = పండితులచే సేవింపఁదగినదై, తనరు ప్రాణాయామయోగంబు = ఒప్పునట్టి ప్రాణాయామయోగము, అగున్=ఐ యున్నది.

తా. నాసికారంధ్రములనుండి వాయువును విడుచుట రేచక మనియుం, లోపలికిఁ బూరించుట పూరక మనియుం, లోపలనే నిలిపియుండుట కుంభక మనియుఁ దారక యోగమునఁ జెప్పఁబడియున్నది కదా! అట్లే యిచ్చటను ప్రాణాయామయోగాంగమునను రేచకపూరకకుంభకములు కలవు. వెలుపల తనకంటె నన్యముగాఁ గానవచ్చు

నామరూపముల నన్నిటి నాత్మ కాదని విడుచుట రేచకము. సర్వపదార్థములయందు నాత్మను జూచుట సర్వప్రపంచమునందు నాత్మను నింపుట పూరకము. లేక మనస్సునందు 'పరమేశ్వరుఁడే సర్వవ్యాపకుఁడు' అని తలంచుచు నేయే సంకల్పములు గలిగి ఏయేవస్తువులు గోచరము లైనను వానినంతయుం నాత్మమాత్రముగానే చూచుట పూరకము. మనస్సును నిశ్చలముఁ జేసి సర్వకాలములయందును పరబ్రహ్మమునందే నిల్పుట కుంభకము. ఈమూఁడును గలసి ప్రాణాయామ మనుయోగాంగ మగును.

క. సత్యానృతవిషయంబుల, ప్రత్యగ్బోధస్వరూపపరమాత్మునిఁగా
నిత్యము నవలోకించుట, ప్రత్యాహారం బనంగఁబరఁగుఁ గపీంద్రా!

టీ. కపీంద్రా=వానరశ్రేష్ఠా! సత్యానృతవిషయంబులక్-సత్య=సత్యములని చెప్పం బడునట్టియం, అనృత = అసత్యము లని (అనఁగా లేవని) చెప్పంబడునట్టియం, విషయం బులక్ = పదార్థములను, ప్రత్య...నిఁగాక్-ప్రత్యగ్బోధస్వరూప=కూటస్థజ్ఞానరూపుఁ డైన, పరమాత్మునిఁగాక్ =పరబ్రహ్మమునుగా, నిత్యముక్ =ఎల్లప్పుడును, అవలోకించుట= తెలిసికొనుట, ప్రత్యాహారం బనంగఁబరఁగుక్ = ప్రత్యాహారయోగాంగ మని చెప్పఁ బడును.

తా. మఱియం ఓవానరశ్రేష్ఠా! భ్రాంతులగువారు ప్రపంచమునందలి కొన్నిపదార్థములు సత్యము లనియు మఱికొన్నిటి నసత్యము లనియుం జెప్పుచున్నారు. వాస్తవస్థితిలోఁ బ్రపంచ మంతయు శూన్యరూపమే యైనను, అల్పకాలము నివసించి యుండు వాని నసత్యము లనియుం గొంతయాలస్యముగా నుండువానిని సత్యము లనియు వ్యవహరించుచున్నారు. ఇట్టి సత్యత్వాసత్యత్వములఁదొలఁగించి సర్వకాలములయంనును సర్వపదార్థములను కూటస్థమాత్రములనుగాఁ జూచుట ప్రత్యాహార మను యోగాంగము. ప్రత్యాహార మనఁగా మఱలించుట యని యర్థము. పైన వర్ణింపఁబడిన స్థితియందు విషయములయందలి విషయత్వము త్రిప్పఁబడి బ్రహ్మత్వ మారోపింపఁబడినవి గావున నీస్థితికి ప్రత్యాహార మనుపేరు కలిగినది.

తే. మహిత దేహేంద్రియప్రాణమానసాది
దృశ్యములు గాను నే వీనిఁ దెలియుచుండు
దృక్స్వరూపుఁడ ననుచుఁ బింతించు టరయ
ధ్యానయోగంబు బ్రహ్మవిద్యానిధాన! 169

టీ. బ్రహ్మవిద్యానిధాన=బ్రహ్మజ్ఞానము కలవాఁడా, మహిత...ములు-"మహిత =ఒప్పుచున్న, దేహ = దేహములు, ఇంద్రియ=ఇంద్రియములు, ప్రాణ=ప్రాణములు మానసాది = మనస్సు మొదలగు, దృశ్యములు = సాక్షిచేఁ జూడఁబడుపదార్థములు

కాను=నేను కాను, నేక=నేను, వీనిక=ఈదృశ్యములనన్నిటిని, తెలియుచుక=తెలిసి కొనుచు, ఉండుదుక స్వరూపుడక = ఉన్నట్టిసాక్షిరూపుడను", అనుచుక = అని, చింతించుట = ఎప్పుడును ధ్యానించుట, అరయక=విచారింపఁగా, ధ్యానయోగంబు= ధ్యాన మనుయోగాంగము.

తా. బ్రహ్మజ్ఞానమున కాధారభూతుఁడవగు నోయాంజనేయా! మనస్సు దేహము ఇంద్రియములు మొదలగు దృశ్యపదార్థములు నాకు స్వరూపభూతములు కావు. నేను వీనికి 'సాక్షిని' అని సర్వకాలములయందును దలంచుచుండుటయే ధ్యానమగుయోగాం గము.

క. మది రొద్ది దలఁచు మది రొ
య్యది గనుఁగొను నదియె బ్రహ్మ మను నగ్గుఱి నా
హృదయంబున నిలుపుట దీ
నదయాపర! పరమధారణా యోగ మగున్. 170

టీ. దీనదయాపర=దీనులయందు దయగలవాఁడా, మది=మనస్సు, ఎద్దిదలఁచుక = దేనిని సంకల్పించునో, ఎయ్యది గనుఁగొనుక = దేనిని చూచునో, అదియే = అదే, బ్రహ్మము=పరబ్రహ్మము, అనునగ్గుఱిక = అనులక్ష్యమును, ఆహృదయంబున నిలుపుట = ఆమనసునందు స్థిరముఁజేయుట, పరమధారణాయోగము = శ్రేష్ఠమగుధారణ యను యోగాంగము, అగుక =ఐయున్నది

తా. మఱియు దీనులయందు దయగల యోయాంజనేయా! మనస్సు దేనిదేనిని సంకల్పించునో, తనవృత్తిచే దేనిదేనిని ప్రకాశింపఁజేయునో, దానిదానిని బ్రహ్మమాత్ర మునుగానే (అనఁగా నాత్మకంటె నభిన్నముగానే) చూచుట ధారణ యను యోగాం గము.

క. సర్వావస్థలయందును, సర్వంబును బ్రహ్మ మనుచు సతతము గనినక్
సర్వవికృతిరహితసహజ, నిర్వాణసమాధి యగు వినిర్మలరూపా!

టీ. వినిర్మలరూపా = పరిశుద్ధమగు స్వరూపము గలవాఁడా, సర్వావ...యం దును-సర్వ = సమస్తమైన, అవస్థలయందుక = స్థితులయందును, సర్వంబును = సమస్త పదార్థములును, బ్రహ్మ మనుచుక="పరబ్రహ్మమే"యని, సతతము గనినక=ఎప్పుడును తెలిసికొనుచుండినచో, సర్వ...మాధి-సర్వ = సమస్తమయిన, వికృతి = వికారములు, రహిత=లేని, సహజ=స్వభావసిద్ధమైన, నిర్వాణసమాధి = నిర్వికల్పసమాధి (లేక మోక్ష రూపమైన సమాధి), అగుక =అగును.

తా. నిర్మలమగు బ్రహ్మరూపముగల యోమవాత్మా! జాగ్రదాదిసర్వావస్థల యందును అనుభవింపఁబడు సర్వపదార్థములను (అనఁగా; భ్రాంతులచే భిన్న భిన్న ములుగా భావింపఁబడుచున్న ద్రష్టృదర్శన దృశ్యములను మాఁటిని) పరబ్రహ్మమాత్ర ములుగాఁ జూచుచు నుండుటయే సమాధి యను యోగాంగము. ఇదియే ముక్తి. ఇది స్వభావసిద్ధమేకాని సాధనసాధ్యము కాదు. సాధనసాధ్యము లయినవాని కన్నిటికి ననిత్యత్వము కలదు. మోక్షమున కది లేదుకదా. మఱియుం పరబ్రహ్మమే (అనఁగా నాత్మయే) మోక్షము. కావున నది యోగాంతక మనుటకే వీలు లేదు కదా!

అవ. ఇట్లు యోగాంగముల వివరించి యుపసంహరించుచున్నాఁడు:—

క. ఈపదియేనంగంబుల, దీపితవిజ్ఞానసూక్ష్మదృష్టి ననిశమున్
జేపట్టి యభ్యసించుమ, మాపురుషున కబ్బుఁ బరమమగునుపరమమున్.

టీ. ఈపదియేనంగంబులన్-ఈపదియేను = ఈచెప్పఁబడిన పదునైదు సంఖ్యలు గల, అంగంబులన్=అవయవములచే, దీపిత...దృష్టిన్-దీపిత=వెలుఁగుచున్న, విజ్ఞాన= అనుభవజ్ఞానమయమైన, సూక్ష్మదృష్టిన్,=సూక్ష్మదృష్టిని, అనిశమున్=ఎల్లప్పుడును, చేపట్టి =అంగీకరించి, అభ్యసించుమమాపురుషునకున్=ఆలవాటు చేయునట్టి మహాత్మునకు, పర మము=మిగులశ్రేష్ఠము, అగు=ఐనట్టి, ఉపరమమున్=ఉపరతి, అబ్బున్=దొరకును.

తా. ఈవిధముగా నైన వర్ణింపఁబడిన పదునేనుసాధనములను సంపాదించి జ్ఞాన వంతుఁడై సర్వకాలము నాత్మబ్రహ్మైక్యనిష్ఠ నభ్యసించిన నాయోగికి సంపూర్ణమగు నుపరతిసుఖము కలుగును.

చిత్తలయము గలపురుషునిలక్షణము

క. చిత్తోపరమము గలపురు
షోత్తముఁడు జగంబు మఱిచి యుండుఁ బాలో
న్మత్తపిశాచనిభుం డై
యొత్తఱి సుప్తునికరణి నిరింద్రియుఁ డగుచున్. 173

టీ. చిత్తోపరమము గలపురుషోత్తముఁడు = చిత్తశాంతి గలపురుషశ్రేష్ఠుఁడు, నిరింద్రియుండగుచున్=ఇంద్రియములు (అనఁగా నింద్రియవికారములు) లేనివాఁడై, బాలో...భుండై-బాల=బాలునితోను, ఉన్మత్త = పిచ్చివానితోను. పిశాచ = గ్రహా వేశముగలవానితోను, నిభుండై = సమానుఁడై, ఎత్తఱిన్ = సర్వకాలములయందును, సుప్తునికరణిన్=నిదురించువానివలె, జగంబున్=ప్రపంచమును, మఱిచియుండున్

తా ఇట్లు చిత్తశాంతి కలిగినపురుషశ్రేష్ఠుఁడు సర్వకాలములయందును ప్రపం చమును మఱిచి యింద్రియవికారములు లేక బాలునివలెను పిచ్చివానివలెను గ్రహా విష్టునివలెను నిదురించువానివలెను ప్రవర్తించుచుండును.

శా. గాలిం దూలిన వానచేఁ దడిసినఁ గాఢాగ్నిచేఁ గాలినఁ
వ్యాలం బొత్తవిముక్తకంచుకముపై వ్యామోహముం దాల్పనట్లూలోలాంగముపై నిరూఢమమతాహంకారము ల్లేక యాత్మాలోకస్థితి నుండుఁ బండితుఁడు నిత్యానందమున్ బొందుచున్.

టీ. గాలిం దూలినఁ=గాలిచే కదలినను, వానచేఁ దడిసినఁ, గాఢాగ్నిచేఁ=అధికమగునగ్నిచే-కాలినఁ, వ్యాలంబు = సర్పము, ఆత్మ...ముపైఁ = ఆత్మ = తనచే, విముక్త=విడువఁబడిన, కంచుకముపైఁ=కుబుసముమీఁద, వ్యామోహముం దాల్పనట్లు=అభిమానమును వహింపనట్లు, పండితుఁడు = బ్రహ్మజ్ఞాని, ఆలోలాంగముపైఁ-ఆలోల = చంచలమైన (అనఁగా: నాశయుక్తమైన, లేక యసద్రూపమైన), అంగముపైఁ = శరీరముమీఁద, నిరూఢ...ముల్-నిరూఢ = అనాదినుండియు దృఢమైయున్న, మమతా = మమకారము (అనఁగా: ఇది నాది యను నభిమానము), అహంకారముల్ = అహంకారము (అనఁగా: నేను అను నభిమానము), లేక, నిత్యానందముఁ=శాశ్వతమగు బ్రహ్మానందమును, పొందుచుఁ, ఆత్మా...స్థితిఁ-ఆత్మ=స్వస్వరూపమును, ఆలోక = చూచుట యనెడు, స్థితిఁ=అవస్థయందు, ఉండుఁ.

తా. మఱియం నాబ్రహ్మని యెల్లప్పుడును పరమానందము ననుభవించుచు 'నాత్మావలోకన పరాయణుండై యుండుచుఁ దనశరీరముపై (లేక శరీరములపై) సహంకార మమకారముల (అనఁగా 'నేను నాది' అను నభిమానముల) నించుకయైనను నుంపఁడుం సర్పము తాను విడిచిన కుబుసము గాలి కటు నిటుఁ దిరిగినను వానచేతఁ దడిసినను అగ్నిచే మండినను దానిపై నించుకయైన నభిమానము నుంపనట్లు (ఆయోగియం) తనదేహ మెట్లైనను లక్ష్యము సేయఁడుం

మ. మదిరాపానమదాంధుఁ డాత్మపటముఁ జేసినఁ జూడఁడు
వదులై వ్రేలినఁ జూడఁ డప్పగిది జీవన్ముక్తుఁ డుద్యత్సమా
ధిదశాప్రాప్తసుఖామృతానుభవతృప్తి న్మత్తుఁడై మేను నె
మ్మదిఁ గూర్చుండిన లేచినఁ నడచినఁ దన్నింపఁ డే నంచుఁ దాన్.

టీ. మదిరా...ధుఁడు-మదిరాపాన = మద్యపానమువలనఁ గలిగిన, మద=మదము చేత, అంధుఁడు= గ్రుడ్డియైనవాఁడు (అనఁగా నొడలెఱుంగనివాఁడు), ఆత్మపటముఁ= తనవస్త్రమును, జేసినఁ = శరీరముమీఁద నిలిచినను, జూడఁడు = క్రిందపడినను, వదులై=వదలి, వ్రేలినఁ = వ్రేలాడినను, చూడఁడు, అప్పగిదిఁ=అట్లే, జీవన్ముక్తుఁడు= జీవన్ముక్తినిఁ బొందినవాఁడు, ఉద్యత్...తృప్తిఁ-ఉద్యత్ = అధికమైన, సమాధిదశా = నిర్వికల్పసమాధిస్థితియందు, ప్రాప్త=కలిగిన, సుఖ=బ్రహ్మానందసుఖముయొక్క, అమృత =

అమృతముయొక్క, అనుభవ = అనుభవించుటవలనఁ గలిగిన, తృప్తిన్ = తృప్తిచేత, మత్తుఁడై =మదించి, మేను=శరీరము, నెమ్మదిన్ =శాంతముగా, కూర్చుండినన్, లేచినన్, నడచినన్, తాన్ =స్వయముగా, ఏనంచున్ = "నేను కూర్చుంటిని, నేను లేచితిని, నేను నడచితిని" అని, మన్నింపఁడు=తలంపఁడు.

తా. మద్యపానమువలన మత్తుఁడైనపురుషుఁడు తనవస్త్రము వీడినను వీడకున్నను జాఱుచున్నను లక్ష్యము సేయనట్లు, యోగియఁ దనశరీరము కూర్చున్నను లేచినను నడచినను లక్ష్యము చేయఁడు. అం దాత్మాభిమానము నుంపఁడు.

మ. తరుణీనందనబంధుసాధురిపుమిత్రవ్రాతము ల్తన్నుఁ బ
ల్మరు నిందించిన సన్నుతించిన మహామానావమానాదులన్
నెఱి నొందించిన నిర్వికారుఁ డగుచున్ నిశ్చేష్టుఁడై యుండుఁ బ్ర
స్ఫురతత్త్వానుభవజ్ఞుఁ డెయ్యెడల జీవన్ముక్తదేహస్థితిన్. 176

టీ. భాస్వర...జ్ఞుఁడు - భాస్వర = స్వయంప్రకాశమైన, తత్త్వానుభవజ్ఞుఁడు = బ్రహ్మస్వరూపాపరోక్షానుభవముగలవాఁడు, ఎయ్యెడలన్ = ఎప్పటికిని, తనున్ =తనను, పల్మరున్ =పలుమాఱు, తరుణీ...ముల్ -తరుణీ = స్త్రీలయొక్కయు, నందన = పుత్రుల యొక్కయు, బంధు=బంధువులయొక్కయు, సాధు = సత్పురుషులయొక్కయు, రిపు= శత్రువులయొక్కయు, మిత్ర = మిత్రులయొక్కయు, వ్రాతముల్ = సమూహములు, నిందించినన్, సన్నుతించినన్ = కొనియాడినను, మహామానావమానాదులన్ = అధిక మగు పూజనుగాని తిరస్కారమునుగాని, నెఱిన్ =క్రమముగా, ఒందించినన్ = పొందు నట్లు చేసినప్పటికిని, నిర్వికారుఁడగుచున్ = వికారములను బొందక, నిశ్చేష్టుఁడై = సత్కర్మలను (అనఁగా: పరిహారోపాయములు మొదలగువానిని) చేయక, జీవన్ముక్తదేహస్థితిన్ =ప్రాణములేని శరీరమువలె, ఉండున్.

తా. మఱియం స్త్రీలు పుత్రులు బంధువులు శత్రువులు మిత్రులు సజ్జనులు దుర్జనులు మొదలగువారందఱును దన్ను నిందించినను స్తోత్రముచేసినను సన్మానించినను అవమానించినను రాగద్వేషములఁబొందక ప్రాణహీనమగు దేహమువలె నిశ్చేష్టుండై యుండును.

ఆ. బహుళసంకటములు ప్రాప్తంబు లైనచో
డల్లడింపఁ డాత్మతత్త్వవిదుఁడు
వాయుశీతవహ్నివర్షాతపఃబుల
కించు కైన గిరి చలించనట్లు. 177

టీ. గిరి=కొండ, వాయం...లకుక్=వాయం = గాలికిని, శీత=చలికిని, వహ్ని=నిప్పు కును, వర్ష=వానకును, ఆతపంబులకుక్=ఎండకును, ఇంచుకైనక్=కొంచెమైనను, చలించ నట్లు = కదలకుండునట్లు, ఆత్మతత్త్వవిదుఁడు =తన యథార్థస్వరూపము నెఱింగిన మహా త్ముఁడు, బహుళ ..ములు-బహుళ = అనేకములైన, సంకటములు=కష్టములు, ప్రాప్తంబు లైనచోక్ = వచ్చినప్పుడు, తల్లడింపఁడు = కలఁతఁజెందఁడుఁ.

తా. గాలి వాన చలి ఎండ మొదలగువానికి పర్వతం మించుక యైనను కదలని విధమున బ్రహ్మాత్మైక్యజ్ఞానము కలయోగి యెన్నికష్టములు వచ్చినను కలఁతనొందఁడు.

వైరాగ్యబోధోపరతులుగల యోగిలక్షణము

వ. ఇట్టి వైరాగ్యబోధోపరతియుక్తుం డైనజీవన్ముక్తుఁడు ప్రత్యగభిన్న బ్రహ్మతత్త్వసాక్షాత్కార ప్రచండమార్తాండప్రకాశ నిరస్తానాద్యనిర్వచనీయాజ్ఞానాంధకారపటలుఁడుపరిత్యక్తవర్ణాశ్రమాచారశాస్త్ర కోలాహలుండు నిరంతరచిత్తవిశ్రాంతిపరాయణుండు విషయాసక్తివివర్జితుండు ప్రబలప్రారబ్ధినశరీరచేష్టుఁడునిచ్ఛేష్టుం డంతస్సుఖుం డంతరారామముం డంతఃప్రకాశుం డాత్మరతుం డాత్మతృప్తుండాత్మ సుతుష్టుండు దూరీకృతదుఃఖక్రియుండు ప్రశాంతమానసుండు విజి తేంద్రియుండు కృతకృత్యుండు ప్రాప్తాప్రాప్తవిహీనుండు సర్వస్వ హారాతీతుం డశరీరుండు సర్వశరీరస్థుండు నిరింద్రియుండు సర్వేం ద్రియద్రష్టయు నప్రాణుండు సర్వప్రాణిప్రేరకుండు సర్వేంద్రి యోపశాంతిసుఖరసికుండు వివేకహృత్సంగుండు నిత్యాసంగుండు ప్రజ్ఞాప్రౌఢసఖీసహాయుం డసహాయుండు దృఢాపరోక్షాత్మనిశ్చయ సంపన్నుండు వర్ణాశ్రమసదాచారదురాచార కామక్రోధలోభ మోహదంభదర్పకుహకక్రౌర్యశౌర్యజాడ్య మాత్సర్యద్వేష కా ర్పణ్య నిందాస్తుతి మానావమానేర్ష్యాసూయాదయా నైష్కర్మ్య వాక్పారుష్యాది నానావిధచిత్తవికారరహితుండు స్త్రీవాసనార్థ వాసనా ప్రతిష్ఠావాసనా శాస్త్రవాసనా దేహవాసనా లోకవాసనా కర్తృత్వభోక్తృత్వాది వాసనావివర్జితుండు విగతబ్రహ్మవేత్తృ త్వాభిమానవాసనుండు నిత్యనిర్మలుండు నిత్యశాంతుండు నిత్యో దాసీనుండు నిష్ప్రపంచుం డవ్యక్తమహదహంకార పంచతన్మాత్రా కాశాది సర్వప్రపంచ మాయాగంధర్వనగరాశ్రయుండు నిరాశ్ర యుండు సర్వాభావ కేవలచిదాకాశమాత్రుండు పరమసుఖైక

స్వరూపస్థుండు దూరీకృతసంసారుండు దేహేంద్రియగుణాతి రిక్తుండు దేవతాస్పృహణీయశీలుండు నానాపాశవినిర్ముక్తుండు రాజసతామసవస్తుసేవాదూరుండు సాత్వికవస్తుసేవావిజితనిద్రుండు క్రియాత్మపూజాపరుండు మానసజపపరాయణుండు డచింత్యధ్యాన నిష్ఠుండు డనిచ్ఛాసుఖతత్పరుండు విశ్వవంద్యుండు యథేచ్ఛాసంచార శీలుండు ధీకుండు దాంతుండు నిత్యప్రబుద్ధచిత్తుండు స్వాత్మసమాధి నిష్ఠుండు జగదింద్రజాలద్రష్టయు ప్రాప్తాశేషపురుషార్థుండు త్యక్తా శేషవిశేషదుఃఖుం డధిగతపరమస్వాస్థ్యుండు సంగృహీతచిత్తుండు మితవాక్కుండు పరమకారుణికుండు సర్వభూతమిత్రుండు వేళలా చారమధురుండు పాణిపాత్రనిపతితమాత్రాశసుండు యోగా రూఢుండు తితిక్షుండు పరమైకాంతికుండు నిష్కళంకుండు నిస్పృహుండు. ప్రారబ్ధవశప్రాప్తదేహేంద్రియాది వ్యాపారరూప పుణ్యపాపక్రియా కర్తృత్వాభిమానపూర్వక ముఖవికాసదైన్య శూన్యుండు సదాప్రసన్నచిత్తుండు వికసితముఖుండు దుష్టశిష్టజన సంగదూరుండు . సాధువిద్వజ్జనసంగుండు సర్వపదార్థోపేక్షాబుద్ధి యుక్తుండు కుశలాకుశలక్రియాదూరుండు వేదాంతశాస్త్రవిచార ఘోరదావానలభస్మీకృత సర్వవేదశాస్త్రాగమపురాణ గుర్వీశ్వర విధి ప్రతిషేధాదివాసనారణ్యుం డవ్యక్తలింగుం డవ్యక్తాచారుం డేకచారియు ననికేతనుండు గిరిగుహావిహారుండు మృత్యుభయ విపర్జితుండు పరలోకభయవిరహితుం డనిర్వ్యాజశాంతాత్మకుండు బంధమోక్షసిరాకాంక్షుండు సర్వాతీతసర్వపరిపూర్ణాప్రతిద్వంద్వ బ్రహ్మచైతన్యప్రకాశస్వరూపమాత్రుండు నై ప్రకాశించు మతీ యును.

టీ. ఇట్టి...డైన-ఇట్టి=పైనవివరింపఁబడిన, వైరాగ్య=వైరాగ్యముతోను, బోధ= జ్ఞానముతోను, ఉపరతి = చిత్తశాంతితోను, యుక్తుండైన = కూడుకొనియున్న, జీవ న్ముక్తుఁడు = జీవన్ముక్తిఁబొందిన మహాత్ముఁడు, ప్రత్య...లుండు-ప్రత్యక్ =కూటస్థునికంటె, అభిన్న=వేఱుకాని, బ్రహ్మతత్త్వ = పరబ్రహ్ముయొక్క యథార్థస్వరూపమును, సాక్షా త్కార=ప్రత్యక్షముచేసికొనుట యనెడు, ప్రచండ = తీవ్రమైన, మార్తాండప్రకాశ = సూర్యప్రకాశముచేత, నిరస్త = పోఁగొట్టఁబడిన, అనాది = ఆదిలేనట్టియు, అనిర్వచ నీయ = "ఇది యిట్టిది" అని చెప్పరానట్టియు, అజ్ఞాన = అజ్ఞాన మనెడు, అంధకార =

చీఁకటియొక్కఁ, పటలుండు = సమూహము గలవాఁడును, పరి...లుండు పరిత్యక్త = విడువఁబడిన, వర్ణ=బ్రాహ్మణాదిజాతులయొక్కయు, ఆశ్రమ = బ్రహ్మచర్యాద్యాశ్రమములయొక్కయు, ఆచార=ఆచారములయొక్కయు, శాస్త్ర = వానినివిధించు శాస్త్రములయొక్కయు, కోలాహలుండు=సంక్షోభము కలవాఁడును, నిరంతర...ణుండు-నిరంతర = సర్వకాలములయందును, చిత్తవిశ్రాంతి=చిత్తశాంతియే, పర=శ్రేష్ఠమగు, అయనుండు = ఆధారముగా (లేక ఆశ్రమముగాఁ) గలవాఁడును, విష...తుండు-విషయ శబ్దాది విషయములయందలి, ఆసక్తి = ప్రేమచేత, వివర్జితుండు = శూన్యుఁడును (అనఁగా విషయేచ్ఛలేనివాఁడును), ప్రబ...ష్ఠుండు-ప్రబల = మిగుల బలవంతమగు, ప్రారబ్ధ = పూర్వజన్మకర్మమునకు, అధీన=స్వాధీనమైన, శరీరచేష్టుండు = శరీరసంబంధములైన భోజనాది వ్యాపారములు కలవాఁడును, నిశ్చేష్టుండు = స్వభావముగాఁ గర్మలులేనివాఁడు, అంతస్సుఖుండు = లోపలనె (అనఁగాఁ దనయందే) యానందించువాఁడును, అంతరారాముండు=లోపలనే క్రీడించువాఁడును, అంతఃప్రకాశుండు = లోపలనే ప్రకాశించువాఁడును, ఆత్మరతుండు=తనయందే తృప్తినొందువాఁడును, ఆత్మతృప్తుండు=తనయందే తృప్తినొందువాఁడును, ఆత్మసంతుష్టుండు = తనయందే సంతోషించువాఁడును, దూరీ...యుండు-దూరీకృత=తొలఁగింపఁబడిన, దురితక్రియుఁడు=పాపకృత్యములు గలవాఁడును, ప్రశాంతమానసుండు-ప్రశాంత=శాంతిఁజెందిన (లేక సంకల్పములేని), మానసుండు = మనస్సుకలవాఁడును, విజితేంద్రియుండు = ఇంద్రియజయముము కలవాఁడును, కృతకృత్యుండు = చేయవలసినపనిని (అనఁగా నాత్మస్వరూపానుభవమును) జేసినవాఁడును, ప్రాప్తాప్రాప్తవిహీనుండు=కలిమిలేములు లేనివాఁడును, సర్వవ్యవహారాతీతుండు = సమస్తలోకవ్యవహారములను మించినవాఁడును, అశరీరుండు = స్వభావముగా శరీరములు లేనివాఁడును, సర్వశరీరస్థుండు=భిన్నభిన్నములుగాఁ గానవచ్చుచున్న శరీరములయందుండువాఁడును, నిరింద్రియుండు=స్వభావముగా నింద్రియములు లేనివాఁడును, సర్వేంద్రియద్రష్టయుఁ = సర్వేంద్రియములను (అనఁగా వానికార్యములను) జూచువాఁడును, అప్రాణుండు=ప్రాణములు స్వభావముగా లేనివాఁడును, సర్వప్రాణిప్రేరకుఁడు = సమస్తజంతుచయములను ప్రేరేపించువాఁడును, సర్వే...కుండు-సర్వేంద్రియ = సమస్తప్రాణములయొక్కయు, ఉపశాంతి = శాంతివలన (అనఁగాఁ బ్రత్యాహారమువలనఁ) గలిగిన, సుఖరసికుండు=ఆనందానుభవజ్ఞుఁడును, వివేకహృత్సంగుండు-వివేక = జ్ఞానయుక్తమైన, హృత్ =మనస్సుతో, సంగుండు=సంబంధము కలవాఁడును, నిత్యాసంగుండు = ఎప్పుడును దేనితోను సంబంధము స్వాభావికముగా లేనివాఁడును, ప్రజ్ఞా...యుండు-ప్రజ్ఞా=బుద్ధియనెడు (లేక అనుభవజ్ఞాన మనెడు), ప్రౌఢసఖి = ప్రౌఢ (అనఁగా సంపూర్ణయౌవన) యగు భార్యతో, సహాయుండు = కూడినవాఁడును, అసహాయుండు = స్వభావముగా

నద్వితీయుఁడగుటచే తోడులేనివాఁడును, దృఢా...న్నుండు-దృఢ=స్థిరమైనట్టియు, అపరోక్ష=ప్రత్యక్షమైనట్టియు, ఆత్మ=స్వస్వరూపవిషయమైన (అనఁగా "నేనే బ్రహ్మమును" అను), నిశ్చయసంపన్నుండు=నిశ్చయము కలవాఁడును, వర్ణా...తుండు-వర్ణ = జాతులు, ఆశ్రమ=ఆశ్రమములు (అనఁగా: వీనియందలి యభిమానములు), సదాచార = చక్కనియాచారములు, దురాచార=చెడ్డయాచారములు, కామ = కోర్కి, క్రోధ = కోపము లోభ=అత్యాశ, మోహ=భ్రాంతి, దంభ=డంబము, దర్ప=గర్వము కుహక = మోసము, క్రౌర్య=క్రూరత్వము, శౌర్య=శౌర్యము, జాడ్య=మొద్దుతనము, మాత్సర్య = దీర్ఘక్రోధము, ద్వేష=ద్వేషము, కార్పణ్య=దీనత్వము, నిందా = నిందించు స్వభావము, స్తుతి=కొనియాడుస్వభావము, మాన = గౌరవము, అవమాన=అగౌరవము, ఈర్ష్య=ఓర్వలేనితనము, అసూయ = గుణములయందును దోషముల నారోపించు స్వభావము, అదయా=దయలేకుండుట, సైష్ఠుర్య=పరుషముగా నుండుట, వాక్పారుష్య = కఠినముగా మాటలాడుట, ఆది=మొదలైన, నానావిధ=అనేకవిధములైన, చిత్తవికార=మనోవికారములు, రహితుండు=లేనివాఁడును, స్త్రీవాసనా...తుండు-స్త్రీవాసనా=స్త్రీజనితసంస్కారంబును, అర్థవాసనా=ధనజనితసంస్కారంబును, ప్రతిష్ఠావాసనా = కీర్తిజనితసంస్కారంబును, శాస్త్రవాసనా=శాస్త్రజనితసంస్కారంబును, దేహవాసనా=దేహజనితసంస్కారంబును, లోకవాసనా = లోకజనితసంస్కారంబును, కర్తృత్వ = "నేను కర్తను" అను ననుభవమువలనఁ గలిగిన సంస్కారంబును, భోక్తృత్వ = "నేను అనుభవించువాఁడను" అను ననుభవమువలనఁ గలిగిన సంస్కారంబును, ఆది=మొదలైన, వాసనా=సంస్కారములు, వివర్జితుఁడు=లేనివాఁడును, విగత...నుండు-విగత=పోయిన, బ్రహ్మవేత్తృత్వ = "నేను బ్రహ్మజ్ఞానిని" అను, అభిమాన=అభిమానమువలనఁ గలిగిన, వాసనుండు=సంస్కారము కలవాఁడును, నిత్యనిర్మలుండు=సర్వదా పరిశుద్ధుఁడగువాఁడును, నిత్యశాంతుండు=ఎప్పుడును శాంతి కలవాఁడును, నిత్యో...నుండు - నిత్య = ఎల్లప్పుడును, ఉదాసీనుండు=ఒకదానియం దపేక్షలేకయుండువాఁడును, నిష్ప్రపంచుండు=ప్రపంచము (అనఁగా ప్రపంచవికారములు) లేనివాఁడును, అవ్యక్త...యుండు-అవ్యక్త=అవిద్య, మహత్ = సమష్టిబుద్ధి, అహంకార=సమష్ట్యహంకారము, పంచతన్మాత్ర=ఆకాశాది సూక్ష్మభూతములు, ఆకాశాది=ఆకాశాది మహాభూతములును మొదలగు, సర్వప్రపంచ = సమస్తప్రపంచమనెడు, మాయా = మాయామయమైన, గంధర్వనగర = ఇంద్రజాలిక పట్టణమే, ఆశ్రయుండు=ఆశ్రయముగాఁ గలవాఁడును, నిరాశ్రయుండు=స్వభావముగా నేయాశ్రయమును లేనట్టివాఁడును, సర్వ...త్రుండు-సర్వ=సమస్తంబును, అభావ=లేనట్టి, కేవల = అద్వితీయమైన, చిత్=జ్ఞానమనెడు, ఆకాశమాత్రుండు=ఆకాశమే స్వరూపముగాఁగలవాఁడును, పరమ...కుండు-పరమ=సరోత్తమమైన, సుఖ=ఆనందమే, ఏక=ముఖ్యమైన, స్వరూపకుండు=స్వరూపముగాఁగలవాఁడును, దూరీకృతసంసారుండు-దూరీకృత=విడువఁ

బడిన, సంసారుండు=సంసారము కలవాఁడును, దేహేం...క్తుండు-దేహ=దేహములయొ
క్క_యు (లేక దేహములకంటెను), ఇంద్రియ=ఇంద్రియములకంటెను, గుణ=సత్వాదిగుణ
ములకంటెను, అతిరిక్తుండు=వేఱుగువాఁడును, దేవ...లుండు-దేవతా=ఇంద్రాదిదేవతలకుఁ
గూడ, స్పృహణీయ=కోరఁదగిన, శీలుండు = సత్స్వభావము కలవాఁడును, నానా...
క్తుండు-నానా=అనేకములైన, పాశ = బంధములచేత, విసిర్ముక్తుండు = విడువఁబడినవాఁ
డును, రాజ...రుండు-రాజస=రజోగుణసంబంధములు (అనఁగాఁ రజోగుణము నభివృద్ధిఁ
జేయుంనట్టియు), తామస = తమోగుణసంబంధము లైనట్టియు (అనఁగాఁ తమోగుణము
నభివృద్ధిఁజేయుంనట్టియుం), వస్తు = ఆహారపదార్థములను, సేవా = సేవించుటను,
దూరుఁడు = విడిచినవాఁడును, సాత్విక...ద్రుండు-సాత్వికవస్తుసేవా = సత్వగుణము
నభివృద్ధిసేయుంనట్టియాహారపదార్థముల సేవించుటవలన, విజిత = జయింపఁబడిన,
నిద్రుండు = నిద్రకలవాఁడును, అక్రియాత్మభూజాపరుఁడు-అక్రియా=క్రియాశూన్య
మైన, ఆత్మభూజా = బ్రహ్మస్వరూపముయొక్క_ పూజసేయుటయందు, పరుండు =
ఆసక్తిగలవాఁడును, మానజపపరాయణుండు మాన = కార్యములఁ జేయకుండుట (లేక
మాటలాడకుండుట) యను, జప = జపమునందు, పరఅయనుండు = ఆళగలవాఁడును,
అచింత్యధ్యాననిష్ఠుండు - అచింత్య = తలంపరానిబ్రహ్మము (లేక తలంపులేకపోవుట)
యనెడు, ధ్యాననిష్ఠుండు = ధ్యానము సాచరించువాఁడును, అనిచ్ఛాసుఖతత్పరుండు -
అనిచ్ఛా=కోర్కి_లేకపోవుట యనెడు, సుఖ = ఆనందమునందు, తత్పరుండు = ప్రేమగల
వాఁడును, విశ్వవంద్యుండు-విశ్వ = ప్రపంచముచే, వంద్యుండు = నమస్కరింపఁదగిన
వాఁడును, యథేచ్ఛాసంసారశీలుండు-యథేచ్ఛా = స్వేచ్ఛగా, సంచార = సంచరించు
టచే, శీలుండు=స్వభావముగాఁగలవాఁడును, ధీరుండు=ధైర్యవంతుఁడును, దాంతుండు =
ఇంద్రియనిగ్రహము కలవాఁడును, నిత్యప్రబుద్ధచిత్తుండు-నిత్య = ఎప్పుడును, ప్రబుద్ధ =
మేల్కొనిన, చిత్తుండు = మనస్సుకలవాఁడును, స్వాత్మసమాధినిష్ఠుండు-స్వ = స్వస్వరూప
భూతుఁడైన, ఆత్మ=పరబ్రహ్మమువిషయమైన, సమాధి = యోగమునందు, నిష్ఠుండు=స్థితి
గలవాఁడును, జగదింద్రజాలద్రష్టయుఁ-జగత్ = ప్రపంచ మనెడు, ఇంద్రజాల=ఇంద్ర
జాలమును, ద్రష్టయుఁ = చూచువాఁడును, ప్రాప్తా...ర్థుండు-ప్రాప్త = పొందఁబడిన,
అశేష=సంపూర్ణమైన, విశేష=లోకోత్తరమైన, పురుషార్థుండు=మోక్షరూపమైన పురుషా
ర్థము కలవాఁడును, త్యక్తా...ఖుండు - త్యక్త = విడువఁబడిన, అశేష = సంపూర్ణమైన,
విశేష=అత్యధికమైన, దుఃఖుండు=దుఃఖములు కలవాఁడును, అధి...స్థుండు-అధిగత =
పొందఁబడిన, పరమ=సరోత్తమ మైన, స్వాస్థ్యుండు = శాంతి కలవాఁడును, సంగృహీత
చిత్తుండు = బాగుగనిగ్రహింపఁబడినమనస్సుకలవాఁడును, మితవాక్యుండు = మితముగా
మాటలాడువాఁడును, పరమకారుణికుండు = మిగుల దయగలవాఁడును, సర్వభూత

మిత్రుండు=సకలజంతువులకును స్నేహితుఁడును, పేశ...రుండు-పేశల=మనోహరమైన, ఆచార=వర్తనములచే, మధురుండు = రమ్యముగువాఁడును, పాణి...నుండు-పాణి=హస్తమునెడు, పాత్ర=పాత్రమునందు, నిపతితమాత్ర=పడినదానినే, అశనుండు=భక్షించువాఁడును, యోగారూఢుండు-యోగ=యోగమును, ఆరూఢుండు=అధిష్ఠించినవాఁడును, తితిక్షుండు=ఓర్పుకలవాఁడును, పరమైకాంతికుండు = ఏకాంతస్థలమునం దుండువాఁడును, నిష్కించనుండు = లోప మేమియులేనివాఁడును, నిస్పృహుండు = ఆశలేనివాఁడును, ప్రార...న్యుండు-ప్రారబ్ధవశ = ప్రారబ్ధవశమువలన, ప్రాప్త=వచ్చిన, దేహ = దేహాములు, ఇంద్రియ=ఇంద్రియములు, ఆది = మొదలగువానియొక్క, వ్యాపార = వ్యాపారములే, రూప=స్వరూపముగాఁగల, పుణ్యపాపక్రియా = పుణ్యపాపకర్మములయొక్క, కర్తృత్వాభిమానపూర్వక = 'నేను వీనిని చేయుచున్నాను' అనునభిమానమువలనఁగలిగిన, ముఖవికాస=సంతోషము, దైన్య=దీనత్వము (అనఁగా మంచిపని చేసినవాఁడు అని లోకులు చెప్పికొనుటవలన సంతోషము కాని చెడ్డపనిచేసినవాఁడు అని నిందించుటవలన చిన్నదనముగాని), శూన్యుండు = లేనివాఁడును, సదాప్రసన్నచిత్తుండు = ఎప్పుడును పరిశుద్ధచిత్తము కలవాఁడును, వికసితముఖుండు = వికసించిన ముఖము కలవాఁడును, దుష్టశిష్టజనసంగదూరుండు=చెడ్డవారు మంచివారు నగుజనులయొక్క సమూహములతో చేరనివాఁడును, సాధువిద్వజ్జనసంగుఁడు = సత్పురుషులును బ్రహ్మజ్ఞానులు నగువారితోఁ జేరువాఁడును, సర్వపదార్థోపేక్షాబుద్ధియుక్తుండు = సమస్తపదార్థములను ఉపేక్షించునట్టిబుద్ధితోఁగూడినవాఁడును, కుశలాకుశలక్రియాదూరుండు = పుణ్యపాపకర్మలవిడిచినవాఁడును, వేదాంత ... ణ్యుండు - వేదాంతశాస్త్రవిచార = వేదాంతశాస్త్రవిచారమునెడు, ఘోరదావానల = భయంకరమైనదావాగ్నిచే, భస్మీకృత = భస్మముచేయఁబడిన, సర్వ = సమస్తమైన, వేద = వేదములు, శాస్త్ర = శాస్త్రములు, ఆగమ = శైవాద్యాగమములు, పురాణ = పురాణములు, గురు = గురువు, ఈశ్వర = ప్రభువులు, విధి = విధులు, ప్రతిషేధ=నిషేధములు, ఆది=మొదలైనవానియొక్క, వాసనా=సంస్కారములనెడు, అరణ్యుండు = అడవికలవాఁడును, అవ్యక్తలింగుండు-అవ్యక్త = కనఁబడని, లింగుండు = చిహ్నములు గలవాఁడును, అవ్యక్తాచారుండు = తెలియఁబడని ఆచారముకలవాఁడును, ఏకచారియగు = ఏకాకియును, అనికేతనుండు = నివాసస్థానము లేనివాఁడును, గిరిగుహావిహారుండు=పర్వతగుహాలయందు సంచరించువాఁడును, మృత్యుభయవివర్జితుండు = మరణభయము లేనివాఁడును, పరలోకభయవిరహితుండు = పరలోకభయము లేనివాఁడును, నిర్వ్యాజ...కుండు-నిర్వ్యాజ=నిష్కపటమైన, శాంత = పరిశుద్ధమైన, ఆత్మకుండు = మనస్సుకలవాఁడును, బంధమోక్షనిరాకాంక్షుండు-బంధ = బంధమనందుగాని, మోక్ష=మోక్షమనందుఁ గాని, నిరాకాంక్షుండు = కోర్కిలేనివాఁడును, సర్వాతీత...డున్నై -

సర్వాతీత = సమస్తము నతిక్రమించినట్టియు, సర్వపరిపూర్ణ = సమస్తమువ్యాపించినట్టియు, అప్రతిద్వంద్వ = సాటి లేనట్టియు, బ్రహ్మచైతన్య = బ్రహ్మయొక్క, ప్రకాశస్వరూప మాత్రుండునై = ప్రకాశరూపుండై, ప్రకాశించుచ్ = ప్రకాశించుచుండును, మఱియున్ = మఱియును.

తా. ఈవిధముగా వర్ణింపఁబడిన వైరాగ్యబోధోపరతులు గలిగిన యోగి అనాదియు "అది యిట్టిది" అని చెప్పరానట్టిదియు నైనయజ్ఞానాంధకారమును బ్రహ్మైక్య జ్ఞాన మనుసూర్యప్రకాశముచే ధ్వంసము గావింపఁగలఁడు. అప్పుడు వానికి పామరులకు వలె వర్ణాశ్రమాచారములకు సుబంధించినకలఁత యించుకయైన నుండదు. మనసు సర్వకాలములయందును విశ్రాంతి నొందియుండును. విషయేచ్ఛ లేకున్నను ప్రారబ్ధకర్మవశముచే గొన్నివ్యాపారముల నసంగుఁడై యాచరించుచుండును. వ్యవహారము లెట్లు ప్రవర్తించుచున్నను అతఁడు సర్వకాలములయందు నంతర్ముఖుఁడై క్రీడించుచు స్వప్రకాశస్వరూపుఁడై పరమానందము ననుభవించును. ఆత్మయందే ప్రీతిగలవాఁడై స్వస్వరూపానుభవముచేతనే తృప్తినొందుచు సంతసించుచునుండును. ఇంద్రియములును మనంబును శాంతి నొందియుండుటచే నెప్పుడును పాపకర్మములను సంకల్పింపఁడు. ఇట్టివాఁడగుటచేఁ గృతార్థుఁడగును. "ఇది దొరకినది. దీనిని సంపాదింపవలయును." అను సంకల్పములు లేకుండుటచే సర్వవ్యవహారముల నతిక్రమించియుండును. ఇట్లు బ్రహ్మరూపుఁడగుటచే శరీరము లేనివాఁడయ్యును సర్వశరీరమునందును వ్యాపించి యింద్రియవిహీనుఁడయ్యును వానికిఁబ్రేరకుండై ప్రాణములకంటె వేఱై (లేక ప్రాణము లేని వాఁడయ్యును సర్వభూతములఁ బ్రేరేపించువాఁడై) సర్వకాలములయందు పరమసుఖమునుభవించుచుండును. మఱియును స్వాభావికముగా దేనితోను సంబంధము లేనివాఁడయ్యును జ్ఞానవంతమగుమనస్సుతో మాత్రము సంబంధము గలిగియుండును. అద్వితీయుఁడగుటచే తోడులేనివాఁడయినను అనుభవజ్ఞాన మనుభార్యతో సర్వకాలములయందును గూడియే యుండును. బ్రహ్మైక్యమునందు దృఢనిశ్చయముకలిగి వర్ణములు ఆశ్రమములు సదాచార దురాచారములు అనువానియు దభిమానమును విడిచి కామక్రోధాదులు రాగద్వేషములు శోకమోహాములు శౌర్యధైర్యాదులు ఈర్ష్యాసూయాదులు డంబము గర్వము మాయ కఠినత్వము దయ మొదలగుచిత్తవికారము లేమియుం లేక నిర్వికారుఁడై యుండును. స్త్రీలు ధనము కీర్తి శాస్త్రములు దేహము లోకము "నేను కర్తను నేను భోక్తను" అనువ్యవహారము మొదలగువానివలనఁ గలిగిన సంస్కారములు లేనివాఁడై నిర్మలచిత్తముతో నిలిచియుండును. ఇంత యేల?"నేను బ్రహ్మము నెఱుంగుదును" అనుసభిమానమువలన జనించినసంస్కారము కూడ వానిమనంబున నుండదు. వాస్తవస్థితిలో సంస్కారములన్నియుఁ బ్రతిబంధములే కదా ! సర్వకాలములయందును పరి

శుద్ధుఁడై శాంతుఁడై యేదివచ్చినను రాగద్వేషములులేక సముచిత్తుఁడై ప్రపంచరహితుఁడై (అనఁగాఁ ప్రపంచవికారరహితుఁడై) యుండును. స్వభావముగా నివాసస్థానమేదియు లేనివాఁడయ్యును, అవ్యక్తము మహదహంకారము పంచన్మాత్రలు భూతములు మొద లగుసర్వప్రపంచమను మాయాపట్టణము నాశ్రయించి సర్వమును దేహేంద్రియాదుల యందలి అభిమానమును విడచి దేవతలకుఁ గూడఁ గోరఁదగినస్వభావము కలవాఁడై యెప్పుచుండును. మఱియు నతనికి నెట్టిబంధములును కలుగవు. రజస్తమోగుణముల నభి వృద్ధిసేయఁవస్తువులఁ బరిత్యజించి సత్వగుణము నభివృద్ధిఁ జేయఁగల మధురాదిపదార్థముల భుజించుటచే తమోగుణరూపిణి యగునిద్ర వానిస్వాధీనములో నుండును. మఱియు కర్తృశూన్యమైన స్వస్వరూపమును బూజించుటయందును, మాన మనుజపము నాచరిం చుటయందును మనస్సునకు నగోచర మగు రూపమును ధ్యానించుటయందు నిలుకడ కలవాఁడును, ఇచ్ఛలేకపోవుట యనుపరమానందము ననుభవించువాఁడును అయియుం డును. సంసారమును స్వేచ్ఛగా నాచరించుచు ధైర్యవంతుఁడై మనోనిగ్రహము కలిగి జ్ఞానప్రకాశయుక్త మగుమనస్సుతో నాత్మసమాధియందే నిలిచి ప్రపంచము నింద్ర జాలప్రాయముగాఁ జూచుచు, సర్వపురుషార్థముల నిశ్శేషముగా సంపాదించి సర్వదుఃఖ ముల నిషేధించియుండువాఁడగుటచే సర్వజనులచేతను స్తోత్రనమస్కారములఁ జేయఁ బడుచు నుండును. ఇట్లు పరిపూర్ణ మగుచిత్తనిగ్రహముకలవాఁడు సర్వాధిక మగుసుఖమును జెంది మితవాక్యములఁ బల్కు దయామయుఁడై సకలభూతముల కును మిత్రుఁడై మనోహర మగు నాచారమునలన సర్వజనచిత్తముల నాకర్షించుచు నుండును. తనహస్తమునం దప్రయత్నముగాఁ బడినదానిని మాత్రమే భుజించుచు నధిక మును గోరఁడు. ఇట్లు యోగసిద్ధి నొంది యోర్వు గలిగి యేకాంతవాస యగుచు కళంకంబును ఆశయం లేక ప్రారబ్ధవశమున వచ్చినదేహేంద్రియాదులు చేయుకార్య ములయందు (అనఁగాఁ పుణ్యపాపములయందు) కర్తృత్వాభిమానము లేక యెప్పుడు గలుగు చైన్యశోకములు నొందక నిర్మలచిత్తుడై యుండును. బ్రహ్మానందానుభవముకల వాఁడగుటచే సర్వదా సంతోషము గలిగియుండును. ఎవ్వనితోను సంబంధములేని వాఁడయ్యును సత్పురుషులతోను బ్రహ్మజ్ఞానులతోను చెలిమి గలిగియుండును. ఇతరు లగు దుష్టులతోఁగాని శిష్టులతోఁగాని చేరఁడు. సర్వపదార్థముల నుపేక్షించును. మంచి కార్యములనుగాని చెడ్డకార్యములనుగాని లేక శుభాశుభముల నొందించు కార్యములను గానిచేయఁడు. వేదాంతశాస్త్రవిచార మనుదావాగ్నిచే నన్యశాస్త్రాగమము లను నర ణ్యమును ధ్వంసముచేయును. (అనఁగాఁ ఇతరశాస్త్రముల నన్నింటిని వర్జించి వేదాంత శాస్త్రాభ్యాసమునందే, లేక పరతత్వనిష్ఠయందే యాస్తకుండై యుండును.) గురుపుఈశ్వ రుఁడు విధిప్రతిషేధము మొదలగువానివలనఁ గలుగుసంస్కారంబులు వానియం దుండవు.

'ఇతఁడిట్టివాఁడు' అని గుఱుతులచేతఁగాని యాచారముచేతఁగాని యాయోగిని నిర్ణయించుటకును వీలులేదు. నివాసమనునది లేక యేకాకియై పర్వతగుహాలయందు మృత్యుభయవర్జితముగా విహరించుచు పరులవలన (లేక నరకాదులవలన) బాధనొందక పరిపూర్ణశాంతి గలమనస్సుతో బంధమోక్షములం గోరక యాయోగి విహరించుచుండును. మోక్షము స్వతస్సిద్ధమే కావున దానిని కోరుట యనునదియే సంభవింపదు; కోరినయెడల నదియుఁ గామమేయగు ననుటకు సందియము లేదు కదా! కావున యోగికి మోక్షకామముకూడ నుండదు. ఇట్టివాఁడు సర్వప్రపంచము నతిక్రమించినట్టియు సర్వవ్యాపకమైనట్టియు సాటిలేనట్టియు పరబ్రహ్మమే తానైయుండును. మఱియును సాత్వికరాజస తామస ఆహారముల వివరణము:

శ్లో. "ఆయుఃసత్త్వబలారోగ్యసుఖప్రీతివివర్ధనాః,
రస్యాస్నిగ్ధాస్థిరా హృద్యా ఆహారాస్సాత్త్వికప్రియాః.
కట్వామ్లలవణాత్యుష్ణతీక్ష్ణరూక్షవిదాహినః,
ఆహారా రాజసస్యేష్టా దుఃఖశోకామయప్రదాః.
యాతయామం గతరసం పూతి పర్యుషితం చ యత్,
ఉచ్ఛిష్టమపి చామేధ్యం భోజనం తామసప్రియమ్."

"ఆయుస్సు ఉత్సాహము దేహబలము ఆరోగ్యము సౌఖ్యము పరులయందలిఅనురాగము వీని వృద్ధిచేయునట్టియు మంచిరుచియు చమురును గలిగినట్టియు శరీరమునకు జాలకాల ముండునట్టియు మనస్సున కింపైనట్టియు నాహారములు సత్వగుణము కలవానికిఁ బ్రియములు. కారము పులుసు అధికమగునప్పు వేఁడి చమురులేకపోవుట దాహముం గలిగించుట లేక మంటలను బుట్టించుట అనుగుణములు కలిగి దుఃఖము మనస్సునందు సంతాపమును బహువిధములగువ్యాధులను కలిగించునట్టియాహారములు రజోగుణవంతుల కిష్టములు. వండినపిదప నొక్కజాము గడచినట్టియు రుచిలేనట్టియు దుర్గంధమైనట్టియు నాహారంబును చల్లియాహారంబును ఉచ్ఛిష్టాన్నంబును దేవతార్పితము కానియన్నంబును తమోగుణవంతులకు నిష్టములు." ఏమి ఆహారము లేయేగుణములుగలవారల కిష్టమైయుండునో ఆయాయాహారము లాయాగుణముల నభివృద్ధి సేయు నని తెలిసికొనవలయును.

క. శాంతినరగామధేనుప్ర
సంతోషమె కల్పలత వివేకవితతి యనుక
ల్పాంతాటవి యని నెమ్మని
జింతించునతండు సుఖకృచ్ఛ్రకోడు బుధేంద్ర!

టీ. బుధేంద్రా = పండితులలో శ్రేష్ఠుఁడా, శాంతి=చిత్తశాంతి, వర=శ్రేష్ఠమైన కామధేనువు, సంతోషమె=తృప్తియే, కల్పలత = కల్పవృక్షము, విషయవిరతి-విషయ = విషయములయందలి, విరతి=వైరాగ్యను, చింతామణి, అగునని=అని, నెమ్మదిన్ =మనస్సు నందు, చింతించునతండు=తలఁచువాఁడు, సుఖముఁజెందున్ =బ్రహ్మానందమును జెందును.

తా. ఓవిద్వాంసుఁడా! శాంతిని కామధేనువుగాను సంతోషమును గల్పవృక్షము గాను విషయములయం దిచ్ఛ లేకుండుటయే చింతామణి యనియుం మనసున భావించు వాఁడు మోక్షసుఖము నొందును.

తే. పరమతృష్ణను భయదవైతరణి గాఁగఁ
గామమును ఘోరతరనరకంబు గాఁగ
దారుణక్రోధమును దండధరుని గాఁగఁ
జూచునాతండు నిర్వాణసుఖను నొందు. 180

టీ. పరమతృష్ణన్=అధిక మైనయాశను, భయదవైతరణిగాఁగన్ = భయంకర మైన వైతరణినదిగాను, కామమున్=కోర్కిని, ఘోరతరనరకంబుగాఁగన్=భయంకరమైన నరకముగాను, దారుణ క్రోధమును = భయంకర మైనకోపమును, దండధరునిగాఁగన్ = యమధర్మరాజునుగాను, చూచునాతండు = చూచునట్టిపురుషుఁడు, నిర్వాణసుఖను నొందున్=మోక్షసుఖమును జెందును.

తా. ఆశను వైతరణినదిగాను కామమును నరకముగాను క్రోధమును యమునిగాను చూచువాఁడు మోక్షము నొందును.

సీ. తతవియన్నీలవితానభూషిత మగ్ని
రవిచంద్రదీపవిరాజితంబు
నతులభూచక్రసింహాసనాలంకృతం
బనిలవ్యజనమరుద్వ్యాపితంబు
ధనికసేనక సేవితం బైతనర్చుజ
గత్పురంబున వివేకప్రకాశ
మానేంద్రియతురంగ మానస ప్రగ్రహా
బుద్ధిసారథియు క్తపురుశరీర
తే. మంజులరథాధిరూఢుఁ డై మహిమతోడ
నమరు ప్రజ్ఞాంగనాయుక్తుఁ డగుచు నిత్య
విభవుఁడై సర్వజనము సేవించు చుండ
రాజయోగీశ్వరుం డలరారు ననఘ! 181

టీ. అనఘ=పాపరహితుఁడా! తత...తము-తత=వ్యాపించిన, వియత్=ఆకాశమనెడు, నీలవితాన=నల్లని మేల్కట్టుతో, భూషితములు=అలంకరింపఁబడినదియు, అగ్ని...తంబు-అగ్ని=అగ్ని యనునట్టియు, రవి=సూర్యుండనునట్టియు, చంద్ర=చంద్రుఁడనునట్టియు, దీప=దీపములచే, విరాజితంబు=ప్రకాశించునది, అతుల...తంబు-అతుల=సాటిలేని, భూచక్ర=భూమి యనెడు, సింహాసన=సింహాసనముచేత, అలంకృతంబు=అలంకరింపఁబడినదియు, అని...తంబు-అనిల=వాయువనెడు, వ్యజనమరుత్=వింజామరనుండివచ్చుగాలితో, వ్యాపితంబు=వ్యాపింపఁబడినదియు, ధనిక...తంబై-ధనిక=ధనికులనెడు, సేవక=భటులచేత సేవితంబై=సేవింపఁబడినదై, తనర్చు...బునక్-తనర్చు=ఒప్పుచున్న, జగత్=ప్రపంచమనెడు, పురంబునక్=పట్టణమునందు, రాజయోగీశ్వరుండు=రాజయోగి, వివే...డై-వివేక=జ్ఞానముచేత, ప్రకాశమాన=ప్రకాశించుచున్న, ఇంద్రియ=ఇంద్రియములనెడు, తురంగ=గుఱ్ఱములచేత, మానసప్రగ్రహ=మనస్సనెడు పగ్గములచేతను, బుద్ధిసారథియుక్త=బుద్ధి యనెడుసారథిచేతను గూడిన, పురుశరీర=స్థూలశరీర మనెడు, మంజులరథాధిరూఢుండై=శ్రేష్ఠమైనరథమునెక్కి, మహిమతో డక్=అభివృద్ధితో, అమరు...డగుచుక్-అమరు=ఒప్పుచున్న ప్రజ్ఞ=బుద్ధియనెడు, అంగనా=స్త్రీతో, యుక్తుండగుచుక్=కూడియుండి నిత్యవిభవుఁడై=శాశ్వతసమృద్ధిగలవాఁడై, సర్వజనము సేవించుచుండక్=సమస్తజనులు సేవ సేయుచుండఁగా, అలరారుక్=ఒప్పుచుండును.

తా. ఓ దోషరహితుఁడా! ఆకాశమను నల్లని మేల్కట్టుతో నొప్పునదియు సూర్యచంద్రాగ్నులను దీపములచే ప్రకాశించుచుండునదియు భూమి యనెడి సింహాసనముచే నలంకరింపఁబడినదియు వాయువను వింజామరలు లేక వింజామరలనుండి వచ్చుగాలిని కలిగినదియు ధనికులను సేవకులచే సేవింపఁబడుచున్నదియు నగు లోకమను పురమున జ్ఞానయుక్తేంద్రియము లగు గుఱ్ఱములతోను, మనస్సను పగ్గములతోను బుద్ధి యను సారథితోను గూడిన స్థూలశరీరము రథమునెక్కి యనుభవజ్ఞానమను భార్యతోఁ గూడి శాశ్వతసమృద్ధికలవాఁడై సర్వజనులును తనను సేవించుచుండ రాజయోగి ప్రకాశించుచుండును.

జీవన్ముక్తుని లక్షణము

మ. అన పేక్షు డసమానుఁ డై ధనికదీనాలాపముల్ వీనులన్
వినకే కర్మత దేహచేష్టల నొగిన్ వీక్షింపకే నిత్యమున్
దనుఁ దాఁ జూచుచుఁ బావనాత్ముఁడు సుతీర్థశ్రేణి నత్యంతపా
వనముంగా నొనరించుచుం జెలఁగు జీవన్ముక్తుఁ డానందుఁడై. 182

టీ. జీవన్ముక్తుఁడు = జీవన్ముక్తిని జెందినవాఁడు, ఆనందుఁడై = ఆనందయుక్తుఁడై, అనపేక్షుండు=కోర్కిలేనివాఁడును, అసమానుఁడై = సాటిలేనివాఁడై, ధనిక...ములు-ధనిక=ధనికులయొక్క, దీన=దీనములైన, ఆలాపములు=వాక్యములును, వీనులన్ = చెవులతో, వినకే=వినకుండనే, కర్మత...ట్టలన్-కర్మత=కర్మయుక్తమైన, దేహచేష్టలన్ = దేహములయొక్క పనులను, ఒగిన్ =అధికముగా, వీక్షింపకే = చూడకయే, నిత్యమున్ = ఎల్లప్పుడు, తనుఁ దాఁజూచుచున్ =తన్నుఁదాను జూచుకొనుచు,పావనాత్మ...శ్రేణిన్ - పావనాత్మక=పరిశుద్ధరూపములైన, సుతీర్థశ్రేణిన్ = శ్రేష్ఠమగు తీర్థములను, అత్యంత పావనముగాన్ =మిగుల పవిత్రములను, ఒనరించున్ =చేయుచు, చెలఁగున్ =ఒప్పును.

తా. ఇట్లు జీవన్ముక్తుఁడగు మహాత్ముఁడు పరమానందరూపుఁడగుటచే నేపదార్థమునైనను గోరఁడు. సర్వజనులచేతను గోరఁబడునది యానందమే కావున నదియే స్వరూపభూతముగాఁ గల తానె కోరుట కేపదార్థంబును లేదుకదా? కావున నాశలేక సర్వాధికుఁడై ధనవంతులయొక్క దీనులయొక్క సంభాషణముల నించుక యయిన నాలకింపక దేహము ప్రారబ్ధానుసారముగాఁ గర్మల నాచరించుచున్నను కోర్కి లేనివాఁడగుటచే వానివైపుఁ జూడక సర్వకాలములయందు నాత్మాలోకనముఁ జేయుచుఁ దనసంచారమునే స్వభావపరిశుద్ధము నగు తీర్థముల నతిపవిత్రములఁ గావించుచు నామహాత్ముఁడు విహరించుచుండును.

సీ. ఒక వేళఁ దనయందు సకలప్రపంచంబు
కల్పితం బని యెంచి కాంచి నవ్వు
నొకవేళ సర్వభూతోపాధితతియందుఁ
దనుఁ జూచి మిగుల సంతసముఁ జెందు
నొకవేళ దేహాదు లొప్పుగా విహరింప
సర్వసాక్షి నటించు సంభ్రమించు
నొకవేళ నన్య మించుక లే దొకండ నే
నని నిర్వికల్పసమాధి నొందు
తే. నతులవై రాగ్య బోధోపరతులఁ గలుగు
నతనిమహిమలు గణుతించి యభినుతింప
హారిహారహిరణ్యగర్భుల కైన దగమె
యపరిమితసద్గుణనికాయ! యాంజనేయ! 183

టీ. అప...నికాయ-అపరిమిత =అధికమైన, సద్గుణ=సద్గుణములయొక్క,నికాయ= సమూహముగల, ఆంజనేయ, ఒకవేళన్ =ఒకసమయమునందు, తనయందున్ = తనలో,

సకలప్రపంచంబులు=సర్వప్రపంచంబులు, కల్పితంబని = కల్పింపఁబడినవని, ఎంచి=విచారించి, కాంచి=చూచి, నవ్వుక=నవ్వును, ఒకవేళక=ఒకసమయమున, సర్వ...యందు-సర్వభూత = సమస్తభూతములనెడు, ఉపాధి = ఉపాధులయొక్క, తటియందుక = సమూహమునందు, తనుఁజూచి = తనస్వరూపమును చూచి, మిగులక=అధికముగా, సంత సమునొందుక = సంతోషించును, ఒకవేళక, దేహాదులు = దేహము మొదలగునవి, ఒప్పుగాక = చక్కఁగా, విహరింపక = సంచరించుచుండఁగా, సర్వసాక్షినటంచుక = "నేనన్నిఁటికిని సాక్షిని" అని, సంభ్రమించుక = సంతోషమును జెందును. ఒకవేళక, అన్యము=తనకంటె భిన్నమైనది, ఒకండు = ఒకఁడనే నేను, ఇంచుకలేదు = కొంచెమైనదియం లేదు, నే నని=నేను అని, నిర్వి...నొందుక-నిర్వికల్పసమాధినొందుక = నిర్వికల్పసమాధినిఁజెందును, అతులవైరాగ్య...తులు-అతుల = సాటిలేని, వైరాగ్య = వైరాగ్యము. బోధజ్ఞానము, ఉపరతులు=చిత్తశాంతి, కలుగునతనిమహిమలు=కలవాని ప్రభావములను, గణుతించి=విమర్శించి, అభినుతింపక = స్తోత్రముచేయుంటకు, హరిహరహిరణ్యగర్భులకైనక=విష్ణురుద్రబ్రహ్మలకైనను తరమె=శక్యమా ?

తా. సద్గుణములుగల యో యాంజనేయా ! ఆమహాత్ముఁడొక్కసమయమున సమస్తప్రపంచమును కల్పితముగా నెఱిఁగి దానిని జూచి నవ్వును. మఱియొకవేళఁ దనను సర్వభూతోపాధులయందును గన్గొని సంతోషము నొందును. మఱియొకసమయమున దేహాదిపదార్థములు క్రమతమకార్యములయందు సంచరించు చుండఁగా 'తాను సర్వసాక్షి' యని తృప్తినొందును. మఱియొకసమయమున "ప్రపంచము శూన్యము. నాకంటె నన్యము లేదు" అని తలంచి నిర్వికల్పసమాధినిష్ఠుఁడై నిలుచును. కావున వైరాగ్యబోధోపరతులుకలమహాత్మునిగుణముల విమర్శించి వర్ణించుట హరిహరహిరణ్యగర్భులకుఁగూడ నలవికాదు.

సీ. తనపాదధూళి సోఁకినఁ జరాచరము ల
త్యంతపావనములై యలరుచుండఁ
దనదునెమ్మేను సందర్శించుజనములు
నిష్పాపులై కడు నెఱయుచుండఁ
దను నిరంతర ముపాసనము చేయుమహత్తు
లతులితైశ్వర్యంబు లనుభవింపఁ
దనయనుగ్రహము నొందినభక్తులకు ముక్తి
కరతలామలకంబుకరణిఁ దోఁపఁ

తే. దనదువంశ్యులు ముయ్యేడుతరము వారు
స్వర్గమున దివ్యసుఖ మొంది సంతసింప
నార్యులు నుతింపఁ ద్రిభువనాచార్యుఁ డగుచు
నెలమి విహరించు రాజయోగీశ్వరుండు. 184

టీ. రాజయోగీశ్వరుండు = రాజయోగి, తన...సోఁకినన్-తన = తనయొక్క, పాద=పాదమునకంటిన, ధూళి = పరాగము, సోఁకినన్ = కాఁకినంతమాత్రముతోడనే, చరాచరములు = జంగమస్థావరరూపమైన సర్వప్రపంచంబులు, అత్యంతపావనములై = మిగుల పరిశుద్ధములై, అలరుచుండన్ = ప్రకాశించుచుండఁగా, తన.. ములు-తనదు = తనయొక్క, మేన్మేను=శరీరమును, సందర్శించు = చూచునట్టి, జనములు = మనుష్యులు, నిష్పాపులై=పాపము లేనివారై, కడున్ = మిగుల, సొలయుచుండన్ = ప్రకాశించుచుండఁగా, తనున్ = తనను, నిరంతరము = ఎప్పుడును, ఉపాసనముచేయుమహాత్ములు = సేవించునట్టి మహానుభావులు, అతుల...రమ్యంబులు-అతులిత=సాటిలేని, ఐశ్వర్యంబులు = భాగ్యములను, అనుభవింపన్ =అనుభవించుచుండఁగా, తనయనుగ్రహమున్ = తనదయను ఒందినభక్తులకున్ =చెందినభక్తులకు, ముక్తి = మోక్షము, కరతలామలకంబు కరణిన్ = చేతిలోని యుసిరికాయవలె, తోఁపన్ = కానఁబడుచుండఁగా, తనదువంశ్యులు = తన వంశము వారు, ముయ్యేడుతరమువారు=21 తరములవఱకు, స్వర్గమునన్ = స్వర్గలోకము నందు, దివ్యసుఖము=అపరిమితమగు సౌఖ్యమును, ఒంది = పొంది, సంతసింపన్ =సంతోషించుచుండఁగా, త్రిభువనాచార్యుఁడగుచున్ = త్రిలోకములకు గురువై, ఎలమిన్ = సంతోషముతో, విహరించున్ = సంచరించుచుండును.

తా. మతీయం నా యోగియొక్క పాదధూళి సోకఁగానే సర్వస్థావరజంగమంబులును పరిశుద్ధము లగును. అతనిశరీరమును జూడఁగలిగిన జనులందఱును సమస్తపాప వినిర్ముక్తులగుదురు. ఆతని సేవించు మహానుభావులందఱు మహాసమృద్ధి ననుభవింతురు. ఆమునినివలన నుపదేశమునొందిన మోక్షము కరతలామలక మగును. ఏ యంపదేశమైనను అనుభవజ్ఞానము కలవారిచేఁ జేయఁబడెనేని యధిక ఫలవంతము (లేకపోయినను) గురుముగ ఫలమును గలిగించునది) అగును గదా? మతీయం నా బ్రహ్మజ్ఞానియొక్క వంశస్థులు ఱువదియొక్కతరములవారు స్వర్గలోకమున నివసించి పరమసౌఖ్యమును నను భవింతురు. ఈవిధముగా సమస్త కళ్యాణమయుఁడై త్రిలోకగురువై మహాత్ములచే పిను తింపఁబడుచు నాజీవన్ముక్తుఁడు సంతోషముతో విహరించుచుండును.

అవ. ఇట్లు జీవన్ముక్తుని లక్షణములు నిరూపించి వానివరణమును మోక్షప్రాప్తిని వర్ణించుచున్నాఁడు.——

వ. అట్టిజీవన్ముక్తుండు ప్రారబ్ధభోగావసానసమయంబున జలంబున జలంబు క్షీరంబున క్షీరంబు ఘృతంబున ఘృతంబుఁ దేజంబునఁ దేజం బాకాశంబునం దాకాశంబు పొందినచందంబున భూతకార్యంబులైన చతుర్వింశతి తత్త్వంబు లాయాకారణంబులఁ గలియుచుండఁగా వానితోఁ దాదాత్మ్యంబు లేమిం జేసి తమంబు దేజంబు గాక కేవలంబు దతంబు స్తిమితంబు గంభీరం బనాఖ్యం బనభివ్యక్తం బవాచ్యం బచింత్యంబు నిర్వికల్పంబు నిష్ప్రపంచానందమాత్రంబు సర్వశూన్యంబు సనాతనం బప్రమేయం బాదిమధ్యాంతవిరహితం బపర్యంతంబు హేతుదృష్టాంతనివర్జితంబు సర్వాధిష్ఠానం బీశ్వరావ్యాకృత హిరణ్యగర్భవిరాట్ప్రజ్ఞతైజస విశ్వరూప చిత్ప్రతిబింబప్రకాశభూతంబు బింబప్రతిబింబభావకల్పనావిరహితంబు పరిపూర్ణంబు నైనపరమమోక్షస్వరూపంబునం బొందు సుదేహంబు లేదు నీ విప్పు డట్టిమోక్షస్వరూపమాత్రుండవు గావే యని యానతిచ్చి వెండియు ని ట్లనిరి. 185

టీ. అట్టి జీవన్ముక్తుఁడు = పైనవివరింపఁబడిన జీవన్ముక్తుఁడు, ప్రారబ్ధ...బునన్ ప్రారబ్ధ=పూర్వజన్మకర్మయొక్క, భోగ=అనుభవముయొక్క, అవసానసమయంబునన్ = అంతకాలమునందు, జలంబునజలంబు = జలభూతమునందు జలభూతము, క్షీరంబున క్షీరంబు=పాలయందు పాలు, ఘృతంబున ఘృతంబు = నేతియందు నెయ్యి, తేజంబున దేజంబు = నిప్పున నిప్పు, ఆకాశంబున నాకాశంబు, పొందినచందంబునన్ = చేరినట్లు, భూత...బులు-భూత=పంచభూతములకు, కార్యంబులైన=కార్యములు (అనఁగా భూతములవలనఁ బుట్టినవి) ఐన, చతుర్వింశతి తత్త్వంబులు = ఇరువదినాలుగు తత్త్వంబులు, ఆయాకారణంబులన్ =వానివానికిఁ గారణములగు భూతములందు, కలియుచుండన్ = కలసిపోఁగా, తాన్ = తాను, వానితోన్ =ఆతత్త్వములతో, తాదాత్మ్యంబు లేమిఁజేసి= "ఈదేవుఁడు లే నేను" అను భేదభావన లేకుండుటవలన, తమంబు = చీఁకటియును, తేజంబుగాక = తేజస్సునుకాక (కానివియు), కేవలంబు = తనకంటె రెండవపదార్థము లేదనియు, తతంబు = సర్వవ్యాపకమైనదియు, స్తిమితంబు = నిశ్చలమైనదియు, గంభీరంబు=అగాధమైనదియుఁ, అనాఖ్యంబు = పేరులేనిదియుఁ, అనభివ్యక్తంబు=ప్రకాశింపనిదియును, అవాచ్యంబు = పలుకరానిదియుఁ, అచింత్యంబు = తలంపరానిదియు, నిర్గుణంబు=గుణశూన్యమైనదియుఁ, నిర్వికల్పంబు = సంకల్పవికల్పంబులు లేనిదియుఁ, నిష్ప్రపంచ...మాత్రంబు-నిష్ప్రపంచ=భేదము లేని, ఆనందమాత్రంబు=ఆనందమే స్వరూపముగాఁగలదియు, సర్వశూన్యంబు=ఏవికారములును లేనిదియు, సనాతనంబు=అనాదియైనదియు,

అప్రమేయంబు=ప్రమాణముల కగోచరమైనదియం, ఆదిమధ్యాంతవిరహితంబు=మొదలు తుది నడుము లేనిదియు, అపర్యంతంబు=కొనలు లేనిదియు, హేతు...తంబు-హేతు=కారణములుగాని (లేక లింగములు అనుమానప్రమాణముచే నొకపదార్థమును నిర్ణయింపవలసినప్పుడు దానినిర్ణయమునకై "ఇచ్చట పొగయున్నది కావున నగ్నియున్నది" అని యేపదార్థము గుఱుతుగా (లేక సాధనముగా) నాశ్రయింపఁబడునో దానికి లింగమని పేరు (కాని, దృష్టాంత = సాధన సాధ్యములకుఁ గల సంబంధమును నిరూపించు వ్యాప్తి దృష్టాంతంబును "పొగయున్నచోట నగ్నియుండును. వంటయిల్లు మొదలగు స్థలములయందు మన కీవిషయము ప్రత్యక్షమై యున్నది." అను నియమము వ్యాప్తి యనఁబడును. వంటయిల్లు మొదలగునవి దృష్టాంతంబులు), వివర్జితంబు = లేనిదియు, (పరబ్రహ్మము అనుమానప్రమాణమునకు గోచరము కాదు. కావున నీయనను నిశ్చయింపవలసినప్పుడు లింగాదులు లేవు), సర్వాధిష్ఠానంబు-సర్వ=సమస్తప్రపంచమునకును, అధిష్ఠానంబు=ఆధారమైనదియు, ఈశ్వర...భూతంబు-ఈశ్వర = ఈశ్వరుఁడు, అవ్యాకృత = అవ్యాకృతుఁడు (లేక నామరూప ప్రసిద్ధిలేనివాఁడు; ఈరెండును సమష్టికారణశరీరమునందలి ప్రతిబింబమునకుఁ బేర్లు.) హిరణ్యగర్భ=హిరణ్యగర్భుఁడు (ఇది సమష్టి సూక్ష్మశరీరప్రతిబింబము), విరాట్ = విరాట్ పురుషుఁడు (ఇది సమష్టి స్థూలశరీరాభిమానియగు నీశ్వరుని ప్రతిబింబము). ప్రాజ్ఞ=ప్రాజ్ఞుఁడు (ఇతఁడు వ్యష్టికారణ శరీరాభిమానియగు జీవుఁడు), తైజస=తైజసుఁడు (వీఁడు వ్యష్టి సూక్ష్మశరీరాభిమాని), విశ్వరూప = విశ్వరూపుఁడు (వీఁడు వ్యష్టిస్థూల శరీరాభిమాని., అను, చిత్=జ్ఞానముయొక్క, ప్రతిబింబ = ప్రతిబింబములయొక్క, ప్రకాశభూతంబు = ప్రకాశమైన స్వరూపముగాఁగలదియం, బింబప్రతి...తంబు-బింబ=ఇది ముఖ్యబింబము. ప్రతిబింబ = ఇది దానియొక్క ప్రతిబింబము, భావ=అను, కల్పన = స్థితి (లేక ఏర్పాటు), విరహితంబు = లేనిదియం, పరిపూర్ణంబునైన = అంతట నిండినదియునైన, పర ..బునక్-పరమ = సర్వాధికమైన, మోక్షస్వరూపంబునక్ = మోక్షరూపమునందు (లేక మోక్షరూపముతో, బ్రహ్మరూపముతో), పొందుక్ = పొందును, సందేహంబులేదు = సంశయములేదు. నీవు, ఇప్పుడు, ఆట్టి, మోక్షస్వరూపమాత్రుండవు గావె=మోక్షస్వరూపుఁడవేకదా, అని యూనతిచ్చి=అనిచెప్పి, వెండియుక్ = మఱియం, ఇట్లనియెక్ =ఇట్లు చెప్పెను.

తా. ఈవిధముగా నాజీవన్ముక్తుఁడు ప్రారబ్ధఫలము ననుభవించి ముగియంవఱకు (అనఁగా ప్రారబ్ధము దేహమును గల్పించును కావున దేహాంతరమే ప్రారబ్ధభోగావసానము. ఇదియునుగాక యొక్కొక ప్రారబ్ధము జ్ఞానికిఁ గూడ నొకటికొండు జన్మములఁ గలిగించుటయఁ గలదు, మైన వర్ణించినవిధముగా విహరించుచుంటును. పిదప (అనఁగా అంతకాలమున) వానిదేహేంద్రియాదులన్నియు నీటియంటు నీరు పాలపాలు

నేతిలో నేయి అగ్నియం దగ్ని ఆకాశమున నాకాశము కలిసిపోవునట్లు తమతమ కారణము లగుభూతములయందుఁ గలియును. ఈయోగి యాయింద్రియాదులతో నభే దాభిమానము (అవియే నేను అనునభిమానము) లేనివాఁడగుటచేతఁ బ్రత్యేకముగా నిలు చును. చీఁకటియు ప్రకాశమును గానిదియు నేకరూప మైనదియు సర్వవ్యాపకమైన దియు సర్వజనులకు బయలుగాఁ ప్రకాశింపనిదియు నిర్గుణంబును సంకల్పవికల్పములు లేనిదియును భేదరహిత మగుపరమానందమే స్వరూపముగాఁగలదియుఁ, నేమియు (అనఁగా నేవికారములును) లేనిదియు ననాదియు ప్రమాణముల కగోచర మైనదియుఁ నాదిమధ్యాంతములు లేనిదియు మితిలేనిదియు 'ఇది యిట్టిది' అని యనుమానము చేయఁ టకుఁ దగిన దృష్టాంతంబును కారణంబును లేనిదియు సర్వమునకు నాధారమైనదియుఁ అవ్యాకృతుఁడు హిరణ్యగర్భుఁడు విరాట్పురుషుఁడు ప్రాజ్ఞుఁడు తైజసుఁడు విశ్వుఁడు (వీరు సమష్టివ్యష్టి దేవాభిమానులగునీశ్వరజీవులు) అను ప్రతిబింబముల ప్రకాశమే స్వరూపముగాఁ గలదియుఁ (అనఁగాఁ వానికంటె భిన్నము కానిదియుఁ) బింబప్రతిబింబ భావము లేనిదియుఁ సర్వపరిపూర్ణమైనదియుఁ నగు మోక్షరూపమే (బ్రహ్మమే) స్వస్వ రూప మగుటచేత దానియందే యైక్యమును జెందును. దీనికేమియుఁ సంశయము లేదు. "ప్రారబ్ధావసానమునఁ దిట్టిరూపము నొందును." అన నేల? సర్వకాలములందును స్వత స్సిద్ధస్థితి యిదియే కదా? నీవు ఇప్పు డిట్టివాఁడవే కదా? పరులకు దేహము కానపచ్చు చున్నపు డీస్థితి యుఁండిన జీవన్ముక్తి యనియుఁ దేహము కానరానప్పు డిది విదేహముక్తి యనియుఁ జెప్పఁబడును గాని ముక్తియుఁ దెప్పటికిని భేదము లేదు కదా?

ఖా. ఏవేళఁ భువి నెట్టిచోట మఱియే యేబాధలం బొందుచుఁ
జీవన్ముక్తుఁడు దేహము న్విడిచినఁ సిద్ధం బనాద్యంతముఁ
ఖావాతీతము నిర్వికల్పము పరబ్రహ్మాత్మకం బైనయా
కైవల్యంబును బొందు సత్య మనహంకారాత్మతత్త్వాత్మకా ! 136

టీ. అనహంకా...త్మకా-అనహంకార = అహంకారశూన్యమైన (లేక లోకము నందు అస్మచ్ఛబ్దార్థ మని తలంపఁబడుచున్న యహంకారములకంటె వేఱైన), ఆత్మ తత్త్వాత్మకా=పరమాత్మతత్త్వమేస్వరూపముగాఁగలవాఁడా, జీవన్ముక్తుఁడు, భువిఁ = భూమి యందు, ఎవ్వేళఁ = ఏసమయమునందుఁగాని, ఎట్టిచోటఁ = ఏస్థలమునందుఁగాని, మఱి, ఏయేబాధలఁ = ఎట్టిశ్రమలనైన, స్థూలోపాధికిఁ = స్థూలశరీరమునకు, బొందుచుఁ, దేహముఁ = స్థూలసూక్ష్మదేహములను, విడిచినఁ = వదలిపెట్టినను (అనఁగాఁ మృతిఁజెందిన), సిద్ధంబు = నిశ్చయముగా, అనాద్యంతమును = ఆద్యంతములు లేనిదియు, ఖావా

తీతము=సంకల్పమునకు అతీతమైనదియు; నిర్వికల్పము = సంకల్పవికల్పములు (లేక భేదములు లేనిదియు), పరబ్రహ్మోత్తకంబు-పర = ఈశ్వరపురుషులకంటెవేఱైన, బ్రహ్మోత్త కంబు=పరబ్రహ్మమే స్వరూపముగాఁ గలదియనుఁ, బినయ...బుక్-బిన, ఆ,కైవల్యంబుక్ = మోక్షమును, బొందుక్=బొందును. సత్యము = నిశ్చయము (బ్రహ్మజ్ఞానము కలవానికి నుత్తరాయణాదిపుణ్యకాలములతోఁ గాని పుణ్యక్షేత్రములతోఁ గాని పనిలేదు. ఏవ్యా ధులు కలిగినను లోపము లేదు. అన్నియు పూర్వకర్మాధీనములై స్థూలశరీరమునకు మాత్రమే వచ్చును. కావున సర్వసాక్షి యగుబ్రహ్మము నేమియుఁ జేయనేరవు. కావున ఈస్థూలదేహ మెప్పుడు పోయినను ముక్తికలుగుటకు హాని లేదని భావము.)

తా. అహంకారములేనట్టి (లేక నహంకారముకంటె వేఱైనయాత్మయే) స్వరూపముగాఁ గలవాఁడా! మఱియొకవిశేషము. కర్మనిష్ఠులకుఁ గాని యుపాసనాపరులకుఁ గాని సామాన్యజనులకుఁగాని మరణమునందు దేశకాలనియమములు కలవు. దుర్మరణాదులవలన నధోగతియుఁ గలదు. ఈయమనస్కయోగికి మాత్ర మట్టినియమములు లేవు. ఎచ్చటనైనను ఏసమయమునందైనను ఏవిధముగానైనను ఏబాధచేతనైనను మృతిఁ బొందవచ్చును. దేశకాలాదులెంతదుష్టములైనను వానిమోక్షమునకు భంగము రానేరదు.

వ. అని యుపదేశించి.

టీ అని యుపదేశించి = అని బోధించి,

అవ. ఇట్లు సర్వము నుపదేశించి యుపసంహరించుచున్నాఁడు:—

ఉత్సాహ—

ఇదియె వేదశాస్త్రసార మిది యనంతసౌఖ్యదం
బిదియె రాజయోగశాస్త్ర మిదియె బ్రహ్మవిద్య మ
ద్ధృదయ మిదియె దీని నిరత మెవ్వఁడేని భక్తితో
సదమలాత్మఁ డగుచు మిగులఁ జదువ వినిన వ్రాసినన్. 188

టీ. ఇదియె = ఈపైనవివరించినదియె, వేదశాస్త్రసారము-వేద = వేదములయొక్కయును, శాస్త్ర = శాస్త్రములయొక్కయును, సారము = నిష్కృష్టార్థము (అనఁగాఁ వేదశాస్త్రముల విమర్శించిన పైనఁజెప్పినవిషయమే యగును) ఇది, అనంత = అపరిమితమైన, సౌఖ్యదంబు= మోక్షసుఖము నిచ్చునది, ఇదియె, రాజయోగశాస్త్రము, ఇదియె, బ్రహ్మవిద్య=బ్రహ్మజ్ఞానము, ఇదియె, మద్ధృదయము = నామనసునందున్న విషయము, దీనిన్ = ఈచెప్పినవిషయమును (లేక ఈశ్రీరామహృదయమును), నిరతము = ఎల్లప్పుడును, ఎవ్వఁడేనిన్ = ఎవ్వఁడైనను, భక్తితోన్, సదమ...గుచున్-సత్=శ్రేష్ఠమైనట్టియుఁ, అమల= నిర్మలమైనట్టియు, ఆత్మఁ డగుచున్ =మనస్సుకలవాఁడై, మిగులన్ =మిక్కిలి, చదువన్ = చదివినను, వినిన = వినినను, వ్రాసినన్ = వ్రాసినను, (వైపద్యముతో నన్వయము.)

సుందరీవృత్తము.—

యుక్తియు నస్మద్భక్తియు జీవ
న్ముక్తియు సాక్షాన్ముక్తియుఁ గలుగున్. 189

టీ. యుక్తియును = రాజయోగంబును, అస్మద్భక్తియున్ = నాయందు భక్తియంను, జీవన్ముక్తియున్ =శరీరముతో నున్నను బంధరాహిత్యంబును, సాక్షాన్ముక్తియున్ = విదేహకైవల్యంబును, కలుగున్ =కలుగును.

తా. ఓయాంజనేయా! వేదశాస్త్రము లన్నియుఁ జెప్పువానిలో సారాంశమైనదిదియే (అనఁగాఁ నధికారభేదము ననుసరించి, యేవేవి యెట్లెట్లు చెప్పినను అన్నిటియొక్క పరిపూర్ణాభిప్రాయ మిదియే.) ముఖ మనఁదగిన మోక్షము దీనివలనమాత్రమే కలుగును. బ్రహ్మవిద్య యనఁగా నిదియే. రాజయోగశాస్త్ర మనఁగా నిదియె. నాహృదయమునం దున్న పరమాభిప్రాయ మిదియె కావున నేపురుషుఁడైనను దీనిని శ్రద్ధతో చదివినను వినినను వ్రాసినను వానికి చక్కని బ్రహ్మైక్యయుక్తియు నాయందలి భక్తియు జీవన్ముక్తియు విదేహకైవల్యంబును గలుగును.

వ. అట్లు గావున బరమేశ్వరుం డైననాసౌమ్యనంబునఁ బరమనిక్షేపం బుగాఁ బ్రకాశించుసరోపనిషత్సారభూతం బైనయీదివ్యజ్ఞానం బునుఁ మద్భక్తుఁడవు మత్పూజాపరుఁడవు మదర్పితమనోబుద్ధిని మత్పరాయణుండవు నగుటంజేసి నీకుపదేశించితి నింతకంటె రహస్యం బైనయర్థంబు నాదొందంబున లే దట్లగుట నిప్పరమార్థతాత్పర్యంబు దెలిపి తమఃపూర్ణంబు రజోమానంబు గ్రోధవక్రంబు గామశైవాలంబు జన్మమరణతరంగంబు రోగబుద్బుదంబు లోభఫేనంబు మోహావేలయు దుఃఖగాధజలప్రవాహగంభీరం బైన సంసారపారావారంబుఁ దరించి మోక్షపారంబుఁ గాంచి కృతకృత్యుండవై మత్స్వరూపసమాధినిష్ఠుండవై యానుదింపు మని పలికిన నప్పవననందనుండు సీతాదేవి లక్ష్మీదేవియనియు లక్ష్మణుఁడు శేషుం డనియు భరతశత్రుఘ్నులు పాంచజన్య సుదర్శనంబు లనియు సింహాసనంబు సుపర్ణుఁ డనియు శ్రీరామచంద్రుం డాదినారాయణుం డనియు నిప్పుడుపదేశించినపరబ్రహ్మతత్త్వజ్ఞానంబు సకలవేదశాస్త్రపురాణాగమేతిహాస స్మృతిసారం బనియు నెఱింగి పరమానందకందళితహృదయారవిందుండై యాశ్రీసీతారామాచార్యులచరణారవిందంబుల కనేకవంద

నంబులు గావించి నిలువఁబడి కరకమలంబులు ముకుళించి నిరతిశయ
వినయపూర్వకంబుగా ని ట్లనియె. 190

టీ. ఆట్లుగావునక్ = కాఁబట్టి, పరమేశ్వరుండైన = ఈశ్వరుండ నైన, నానెమ్మ నంబునక్ = నామనస్సునందు, పరమనిక్షేపంబుగాక్ = అధికమగునిధిగా, ప్రకాశిం... నైన-ప్రకాశించు=ప్రకాశించుచున్న, సర్వోపనిషత్ =సమస్తములైనయుపనిషత్తులకును, సారభూతంబైన = సారాంశమైన, ఈదివ్యజ్ఞానంబును = ఈబ్రహ్మజ్ఞానమును, మద్భక్తుండవు=నాయందు భక్తిగలవాఁడవును, మత్పూజాపరుండవు = నన్నుపూజించువాఁడవును, మద...బుద్ధివి-మత్ =నాయందు, అర్పిత=అర్పింపఁబడిన, మనోబుద్ధివి=మనస్సుబుద్ధియు గలవాఁడవును, మత్ ...నుండవు-మత్ =నేనే, పర=శ్రేష్ఠమైన, అయనుండవు=గతిగాఁగల వాఁడవును, అగుటఁజేసి = అయియుండుటవలన, నీకుపదేశించితిన్ =నీకు బోధించితిని, ఇంతకంటెన్, అతిరహస్యంబైన = మిగులరహస్యమైన, అర్థంబు=విషయము, నాడెందంబున లేదు=నామనస్సునందు లేదు, అట్లగుట = కాఁబట్టి, ఇప్పర...బు - ఇప్పరమార్థ= ఈసత్యమయిన - (శ్రేష్ఠమగునిర్ణయమునుం గూర్చిన), తాత్పర్యంబున్ = యథార్థాభి ప్రాయమును, తెలిసి=తెలిసికొని, తమికూర్మంబు = తమోగుణమును తాఁబేలు గలదియు (తాఁబేలు సర్వాంగములఁ గానరాకుండ ముడుచునట్లు తమోగుణము సర్వవిషయములఁ బ్రకాశింపకుండ నావరించును. కావున తమోగుణమును తాఁబేటితోఁ బోల్చియు న్నాఁడు.), రజోమీనంబు=రజోగుణ మనుచేపగలదియు (రజోగుణము చేపవలెను మిగులఁ జనించు స్వభావముకలది), క్రోధనక్రంబు = కోపమనెడు మొసలి గలదియు (మొసలి తానుబట్టిన జంతువును లోనికి (లేక క్రిందికి) నిశ్చయముగా నీడ్చికొనిపోవు నట్లు క్రోధంబుచు దానుబట్టినవాని నధోగతినొందించును), కామశైవాలంబు = కోర్కి యనుసూచకలదియుం (పాచివలె కోర్కలప్ప టప్పటికి పుట్టుచు నప్పటప్పటికి తొలఁగు చుఁ స్వచ్ఛత్వమునకు భంగమును గలిగించును), జన్మమరణతరంగంబు=చావుపుట్టుక లను నలలు కలదియు (సముద్రమున నలలవలె సంసారమున జననమరణములు ముందరకును వెనుకకును వచ్చుచుపోవుచు తిరుగుచుండును), రోగబుద్బుదంబు=రోగములను బుడగలు గలదియుం (నీటియందు బుడగలవలె నీరోగములును వచ్చుచుఁ బోవుచుండును). లోభ ఫేనంబు=అత్యాశయను నురుఁగుకలదియుం (నీరుండిన నురుఁగవశ్యముగానుండునట్లు సంసా రాభిమానముండిన నత్యాశ యవశ్యముగానుండును. కావున నిట్లుపోల్పంబడెను), మోహా వేలయుక్ = మోహా మను చెలియలికట్ట గలదియు (చెలియలికట్ట సముద్రమును నిలుపు చున్నట్లు అజ్ఞానము సంసారమును నిలుపుచున్నది), దుఃఖా...రంబు - దుఃఖ = దుఃఖ మనెడు, అగాధ=లోతైన, జలప్రవాహ = జలప్రవాహములచేత, గంభీరంబు = భయం

కరమైనదియు(సముద్రములం దెచ్చటఁ జూచినను లోఁతగు జలప్రవాహము లుండుటచే నడుగు పెట్టుటకు నశక్యమైనట్లు సంసారమునందును సర్వము దుఃఖమయమె యగుటచేత స్పృశించుటకైన నది (సంసారము) యశక్యమై యున్న దనిభావము), ఐన = ఐనట్టి, సంసారపారావారంబున్ = సంసారసముద్రమును, తరించి=దాఁటి, మోక్షపారంబున్ = మోక్ష మనెడు నావలితీరమును, కాంచి = చూచి, కృతకృత్యుండవై=కృతార్థుఁడవై, మత్స్య...డవై-మత్=నాయొక్క, స్వరూపసమాధి స్వరూపమునాశ్రయించిన యోగ నిష్ఠయందు, నిష్ఠుండవై=స్థిరుఁడవై, ఆనందింపుమని పలికిన=ఆనందింపు మనిచెప్పఁగా, అప్పవననందనుండు=ఆయాంజనేయుఁడు, సీతాదేవిలక్ష్మీదేవియనియు, లక్ష్మణుండు శేషుండనియు=లక్ష్మణుఁడు ఆదిశేషుఁడెయనియు, భరతశత్రుఘ్నులు పాంచజన్యసుదర్శనంబులనియు=భరతుఁడు శంఖమనియు శత్రుఘ్నుఁడు చక్రమనియు, సింహాసనంబు సుపర్ణుఁడనియు=రామునఁ డధిష్ఠించినసింహాసనము గరుత్మంతుఁడనియు, శ్రీరామచంద్రుండాదినారాయణుండనియు=శ్రీరాముఁడు మహావిష్ణువనియు, ఇప్పుడు, ఉపదేశించిన=బోధించిన, పరబ్రహ్మ=పరబ్రహ్మమయొక్క, తత్త్వ = యథార్థస్వరూపమునుగూర్చిన, జ్ఞానంబు=జ్ఞానము (లేక విమర్శ), సకలయున్=సకల = సమస్తమైన, వేద=వేదములయొక్కయు, శాస్త్ర = శాస్త్రములయొక్కయు, పురాణ = పురాణముల యొక్కయుం, ఆగమ=శైవవైష్ణవాద్యాగమములయొక్కయు, ఇతిహాస = భారతరామాయణాదితిహాసములయొక్కయుఁ, స్మృతి=స్మృతులయొక్కయు, సారం బనియున్ = సారాంశ మనియును, ఎఱిఁగి=తెలిసికొని, పరమ...దుండై-పరమ=శ్రేష్ఠమైన, ఆనంద = ఆనందముచేత, కందళిత=మొలకలెత్తిన (అనఁగా వికసించిన), హృదయారవిందుండై = హృదయకమలముగలవాఁడై, ఆశ్రీ...లకున్-ఆ=మహోత్తులగు, శ్రీ=శోభాయుక్తుఁడైన, సీతా=సీత యనెడు, రామ = రాముఁ డనెడు, ఆచార్యుల=గురువులయొక్క, చరణారవిందంబులకున్ = పాదకమలములకు, అనేక వందనంబులు గావించి=అనేక నమస్కారములుచేసి, నిలువఁబడి, కరకమలంబు=హస్తకమలములను, ముకుళించి = మొగిడ్చి, నిరతిశయవినయపూర్వకంబుగాన్=లోకోత్తరమైన వినయముతో, ఇట్లనియెన్.

తా. కావున ఓయాంజనేయా! నాహృదయమునఁ బ్రబలనిధాననుఁగా నుంచుకొనినట్టియుం సర్వోపనిషత్సారాంశమైనట్టియు వీవిషయమును, నాయందు భక్తిగల వాఁడవును మనోబుద్ధుల నాయంద సమర్పించి నాకంటె నితరమగుగతి లేదని తలంచువాఁడవును సర్వకారములయందును నన్నే సేవించువాఁడవు నగుటచే ననుగ్రహబుద్ధిచేత నీ కుపదేశింబితిని. నాహృదయమున నింతకంటె నధికమగువిషయము లేదు. కావున నీయభిప్రాయమును సంపూర్ణముగాఁ గ్రహించి, తమోగుణము కాఁబోలుగాను రజోగుణము చేఁతగాను కోపము చిఱుసలిగాను గామము నాచుతీఁగెలుగాను పుట్టుగ చావు

అనువు యలలుగాను రోగములు బుడగలుగాను ఆశ నురుగుగాను మోహము చెలియలి కట్టగాను దుఃఖము మహాజలప్రవాహములుగాను గలిగి మిగుల భయంకరమైయున్న సంసారసముద్రమును దాటుము. మోక్షమను నావలితీరమును జేరుము. కృతార్థుడవై యాత్మానందము ననుభవింపుము. నిర్వికల్పసమాధినిష్ఠుండవు కమ్ము. ఓ పార్వతీ! ఈవిధముగా శ్రీరాముఁడు సర్వము నుపదేశింపఁగానే యాహనుమంతుఁడు "సీతాదేవి లక్ష్మీ, భరతశత్రుఘ్నులు శంఖచక్రములు, లక్ష్మణుఁడు శేషుఁడు, సింహాసనము గరుత్మంతుఁడు, శ్రీరాముఁ డాదినారాయణుఁడు, ఈబోధ సర్వశాస్త్రసారము" అని తెలిసికొని పరిపూర్ణానందము నొందెను. ఆసీతారామగురునకు నానేకనమస్కారంబు లాచరించి హస్తములు ముకుళించి యిట్లని వినుతింప నారంభించెను.

ఆంజనేయుఁడు శ్రీ రాముని వినుతించుట

అవ. పరమేశ్వరుఁ డీవిధముగా శ్రీరామహృదయమును పార్వతికి నుపదేశించి యాంజనేయుని స్తోత్రవాక్యముల నుపన్యసించుచు నుపసంహరించుచున్నాఁడు:—

క. శ్రీ రామ! రామ! రామ! ర,మా రామామణిమనోరమారమణా శ్రీ
నారాయణ! నారాయణ!,నారాయణ! నిజసహస్రనామస్తుత్యా!

టీ. శ్రీరామ=బ్రహ్మవిద్యతోఁ గూడినవాఁడా! రామ = సృష్టిస్థితిలయములే క్రీడలుగాఁ గలవాఁడా, రామ = సమస్తయోగులును దనయందును తాను సమస్తయోగులయందును విహరించువాఁడా, రమా...రమణా-రమా = లక్ష్మీయనెడు, రామా మణి=స్త్రీరత్నమయొక్క, మనః = మనస్సును, రమా =రమింపఁజేయఁనట్టి, రమణా = భర్త యగువాఁడా, శ్రీనారాయణ-శ్రీ = జ్ఞానశక్తితోఁగూడినట్టియు, నారాయణ = సకలతత్వములును ఆశ్రయములుగాఁ గలిగినట్టియు, (లేక, సకలతత్త్వములకు నాశ్రయుండవైనట్టియు 'రిజ్ ఋయే' అను ధాతువు నాశ్రయించిన "రః" అనుపదము నకు "నశించువాఁడు" అని యర్థ మేర్పడును. కావున "నరః" అనఁగా నశింపని వాఁడు; బ్రహ్మము అని యర్థమగును. సకలతత్త్వములును బ్రహ్మమునుండి జనించినవి కావున వానికి 'నరాజ్ఞాతాని నారాణి' అను వ్యుత్పత్తి నాశ్రయించి 'నారములు' అని పేరు. ఆనారములు ఆశ్రయములుగాఁ గలవాఁడు, లేక నారములకు నాశ్రయమైన వాఁడు, 'నారాః అయనం యస్య సః, అను వ్యుత్పత్తిచేఁగాని 'నారాణా మయనం' అను వ్యుత్పత్తిచేఁ గాని నారాయణుఁ డగును.) నారాయణ = అపరోక్షజ్ఞానమున కాశ్రయ మగువాఁడ (లేక అపరోక్షజ్ఞానమే యాశ్రయముగాఁ గలవాఁడ), నార మనఁగా జ్ఞానము. నారాయణ=సర్వశబ్దవాచ్యుఁడా! 'శ్రైశబ్దే' ధాతు నాశ్రయించిన

'రః' అనుపదమునకు 'శబ్దము' అని యర్థ మేర్పడును, కావున శబ్దములకు గతి అనఁగా శబ్దములచేఁ బొందఁదగినవాఁడు; రాణా మయనః' 'రాః అయనం యస్యసః' అను వ్యుత్పత్తులచేత రాయణుఁ డగును. రాయణుండు కానివాఁ డరాయణుండు. అరాయణుండు కానివాఁడు అనఁగా రాయణుండె నారాయణుండు నిజ ..స్తుత్యా - నిజ = స్వకీయమయిన, సహస్రనామ = సహస్రనామములచేత, స్తుత్యా = స్తోత్రముచేయఁదగినవాఁడా!

తా. బ్రహ్మవిద్యతోఁ గూడినట్టియు సృష్టిస్థితిసంహారములఁ జేయునట్టియు, రాజయోగులకు క్రీడాస్థాన మైనట్టియు, రాజయోగులయందు నివసించునట్టియు, లక్ష్మికి భర్తయయినట్టియు, సమస్తతత్వములకు నాశ్రయభూతుఁడవై సమస్తతత్వములు నాశ్రయముగాఁ గలిగినట్టియు, అపరోక్షజ్ఞానమునకు నివాసభూతుఁడ వైనట్టియు, సర్వశబ్దవాచ్యుఁడ వైనట్టియు నోమహామత్తా !

శ్లో. దేహబుద్ధ్యాఽస్మి దాసోఽహం జీవబుద్ధ్యా త్వదంశకః,
ఆత్మ బుద్ధ్యా త్వమేవాహ మితి మే నిశ్చితా మతిః. 142

టీ. అహం = నేను, దేహబుద్ధ్యా = "శరీరమే లేదు" అనుతలంపుచే, (అనఁగాఁ అనాది యగు నజ్ఞానముచే), దాసః=నీకు సేవకుఁడను, అస్మి=ఐయున్నాను 'జీవబుద్ధ్యా'= "నేను దేహములకంటె భిన్నుఁడను జీవుండను" అనుతలంపుచే (అనఁగాఁ పరాపరా ప్రకృతులను వేఱుచేసిన వివేకముచే), త్వదంశకః = నీయంశము, అస్మి = ఐయున్నాను. ఆత్మబుద్ధ్యా = "నేను జీవుండను కాను జీవసాక్షి యగుకూటస్థుండను" అనుతలంపుచే (అనఁగాఁ దృశ్యవివేకముచే), అహం = నేను, త్వమేవ = నీవే (అనఁగాఁ నీకంటె వేఱు కానివాఁడను.), అస్మి, ఇతి=ఈవిధముగా, మే=నాయొక్క, మతిః=మనస్సు, నిశ్చితా= దృఢమై యున్నది.

తా. దేహాత్మాభిమాన మున్నప్పుడు నేను నీకు దాసుఁడను జీవాత్మాభిమాన మున్న నీలోనిభాగము నగుదును. ఈరెండభిమానములును వదలి "కూటస్థుఁడే" నేను అని నిశ్చయించితినేని యిప్పుడు మన కిరువురకును భేద మీ లేదు. ఈవిషయము మీఅనుగ్రహము వలన నామనస్సునందు స్థిర మైనది.

వ. అని పల్కి సాదరంబుగా ననుజ్ఞాతుం డై నిజాశ్రమంబున కరిగి యథాహానుమంతుం డొక్కపథమైకాంతస్థలంబున సుఖాసీనుం డై శ్రీరామచరణకమల భక్తియుక్తుండును శ్రీరామనామజపపరాయణుండును శ్రీరామ బ్రహ్మతత్త్వావలోకన నిరతిశయనిర్వికల్పసమాధినిమ్నుండునై జీవన్ముక్తిసుఖం బనుభవించుచు నిమ్ముహూర్తంబున నున్నవాఁ డని శ్రీమహాదేవుం డప్పార్వతీదేవి కిట్లనియె. 143

టీ. అనిపల్కి = అనిచెప్పి, సాదరంబుగాఁ = ప్రీతిపూర్వకముగా, అనుజ్ఞాతుండై = రామునియొద్దనుండి యాజ్ఞనుగైకొని, నిజాశ్రమంబునకుఁ = తనయాశ్రమమునకు, అరిగి = పోయి, ఆహనుమంతుండు, ఒక్కపరమైకాంతస్థలంబునఁ = ఒకయేకాంతస్థలమునందు, సుఖాసీనుండై = సుఖముగాఁ గూర్చుండి శ్రీరామచరణకమల...డును - శ్రీ = శోభాయుక్తుఁడైన, రామ = ఆత్మారాముని యొక్క, చరణకమల = పాదకమలములయందలి, భక్తి = భక్తితో, యుక్తుండును = కూడినవాఁడును, శ్రీ...డును-శ్రీ = బ్రహ్మరూపిణి యగుసీతాదేవిని, రామనామ = రమింపఁజేయునట్టి శ్రీరాముని యొక్క నామమును, జప = జపమునేయుటయే, పరాయణుండును = ముఖ్యమైనరీతిగాఁ గలవాఁడును, శ్రీరా..డునై-శ్రీరామబ్రహ్మ = శ్రీరామరూపుఁడగుపరబ్రహ్మమునొక్క, తత్త్వ = యథార్థరూపమును, అవలోకన = చూచుటయనెడు, నిరతిశయ = లోకోత్తరమైనట్టియు, నిర్వికల్ప = సంకల్పవికల్పములు లేనట్టియుఁ, సమాధి అమనస్కరాజయోగమునందు, నిష్ఠుండునై = స్థైర్యముగలవాఁడును అగుచు, జీవన్ముక్తిసుఖంబు = జీవన్ముక్తి సుఖమును అనుభవించుచుఁ, ఇమ్ముహూర్తమున నున్నవాఁడు = మనముమాటలాడునసమయమునందుఁ గూడ నున్నాఁడు (హనుమంతుఁడు చిరంజీవికావున నిట్లు చెప్పఁబడెను—"అశ్వత్థామా బలి ర్వ్యాసో హనుమాంశ్చ విభీషణః, కృపః పరశురామ శ్చ సప్తైతే చిరజీవినః" అనువాక్య మిందుకు ప్రమాణము.) అని పలికి = అనిచెప్పి, శ్రీమహాదేవుండు = ఈశ్వరుఁడు, అపార్వతీదేవి కిట్లనియెఁ.

తా. ఓ పార్వతీ! ఆంజనేయుఁ డీవిధముగా శ్రీరాముని వినులించి యమ్మనోత్ముని వలన సాజ్ఞ గైకొని స్వాశ్రమమునకుఁ జనియెను. అచ్చట శ్రీరామతత్త్వానుభవముఁ జేయుచు శ్రీరామనామమును జపించుచు శ్రీరామభక్తిని వదలక నిర్వికల్పసమాధియందు నిలిచి మోక్షసుఖము ననుభవించుచుఁ జిరంజీవి యగుటచే నిప్పటికి నున్నవాఁడు.

అవ. ఇట్లు సర్వము నుపదేశించి పార్వతికి పరమేశ్వరుఁ డిట్లనిః సారాంశమును జెప్పుచున్నాఁడుఃఁ—

తే. మంత్ర మంత్రార్థ మంత్రాభిమానదేవ
తాస్వరూపంబులను నీకుఁ జూపఁ జేసి
నటులుగ నుపదేశ మిచ్చితి నితకంటె,
ఘననిధానంబు లేదు నామనమునందు. 194

టీ. నీకున్, నేను = నేను, మంత్ర...బులను = మంత్ర = తారకమంత్రమును, మంత్రార్థ = దానియర్థమును, మంత్రాభిమానదేవతా = మంత్రాధిదేవతయొక్క, స్వరూపంబులన్ = స్వరూపములను, చూపక = చూపుగాఁ బెట్టక, ఎట్లుగన్ = బాగుగఁదెలియునట్లుగా,

ఉపదేశమిచ్చితిఁ, ఇంతకంటెఁ=దీనికంటెను, నామనమునందుఁ=నామనస్సునందు ఘన...నంబు-ఘన=అధికమైన, నిధానంబు=నిధి (లేక నిక్షేపము), లేదు.

తా. ఓగౌరీ! నీ వడిగిన ప్రశ్నమునకు సంపూర్ణముగా నుత్తరమునుఁ జెప్పితిని. శ్రీరామమంత్రమును దానియర్థమును తద్దేవతాస్వరూపమును ఇతిహాసకథనద్వారముగఁ దెల్పితిని. అంతకంటె రహస్యమగువిషయ మెద్దియుఁ నామనస్సునందు లేదు.

క. నిఖిలకలుషసంక్షయకర,మఖిలాభీష్టప్రదం బనంతవ్యయచి
త్సుఖదము జగదధిపత్యభి,ముఖకర మగు మంత్ర రాజము మహాదేవీ!

టీ. మహాదేవీ=ఓపార్వతీ, మంత్రరాజము = ఈతారకమంత్రము, నిఖిలకలుష సంక్షయకరము = సమస్తపాపములను నశింపఁజేయునది, అఖిలాభీష్టప్రదంబు = సమస్తమైనకోరికలను నిచ్చునది, అనంత...త్సుఖము-అనంత=తుదిలేనట్టియు, అవ్యయ=నాశము లేనట్టియు, చిత్=జ్ఞానము నెడు (లేక జ్ఞానరూపమైనట్టి), సుఖ=సౌఖ్యమును (అనఁగాఁ బ్రహ్మానందమును), దము=ఇచ్చునట్టిదియు, జగదధి...కరము-జగత్ = ప్రపంచమునకు, అధిపతి=ప్రభువైనపరమాత్మను, అభిముఖ=ఎదురగునట్లు, కరము=చేయునదియు.

తా. సమస్తపాపముల నశింపఁజేయునదియుఁ సర్వకామముల నొసంగునదియు నపరిమితము నక్షయము నగుబ్రహ్మానందము నిచ్చునదియు ప్రపంచమున కధీశ్వరుఁడగు పరబ్రహ్మను నభిముఖునిఁగా నాచరించునదియుం నగుమంత్రోత్తము మిదియే. ఓమహాదేవీ! దీనికంటె నధిక మైనది లోకమున లేదు.

సీ. బహుజన్మసంచితపాపంబులు నశించు
విమలధర్మము లభివృద్ధినొందు
నాయురారోగ్యంబు లధికంబులై యొప్పుఁ
బటుతరైశ్వర్యసంప్రాప్తియగును
ధృతియును గీర్తియుఁ దేజంబు బలమును
శాంతిదాంతిక్షమార్జవము లబ్బు
ధనధాన్యపుత్రపౌత్రకళత్రబాంధవ
పశుగజాశ్వాదిసలపచలు గలుగుఁ

తే. బుడమిలో నెన్ని సద్గుణంబులు చెలంగు
నన్ని గుణములు ప్రాప్తించు నార్తితోడ
సతత మీరామహృదయంబు చదువుకొనుచుఁ
దద్విచారంబుఁ గావించు ధన్యుఁ డకుఁడు. 196

టీ. ఆర్తితోడన్=ఆతురతతో, సతతము=ఎల్లప్పుడును, ఈశ్రీరామహృదయంబు=ఇంతవఱకు వర్ణింపఁబడియున్న శ్రీరామహృదయ మనుకథను, చదువుకొనుచున్, తద్విచారంబు=దానియర్థముయొక్కవిచారము, కాంచుధన్యులకున్, బహు...లు-బహుజన్మ=పెక్కుజన్మములయందు, సంచిత=ఆర్జింపఁబడిన, పాపంబులు, నశించుచున్, విమల...ర్మములు-విమల=నిర్మలమైన, ధర్మములు, అభివృద్ధినొందుచున్, ఆయురారోగ్యంబులు-ఆయుఃఆయంస్సు, ఆరోగ్యంబులు=ఆరోగ్యము, అధికంబులై, ఒప్పుచు = ప్రకాశించును, పటుతరైశ్వర్యసంప్రాప్తి-పటుతర=అధికమైన, ఐశ్వర్య=ఐశ్వర్యముయొక్క (లేక ధనముయొక్క), సంప్రాప్తి=దొరకుట, ధృతియుంచు = ధైర్యంబుచున్, కీర్తియుంచున్, తేజంబుచున్ = ప్రతాపమును, బలముచున్, శాంత...ములు-శాంతి, దాంతి=ఇంద్రియనిగ్రహంబు, ఓమ=ఓర్పు, ఆర్జవములు=నిష్కాపట్యము అనునవి, అబ్బు = కలుగును, ధన...దలు-ధన=ధనము, ధాన్య=ధాన్యము, పుత్ర=పుత్రులు, ప్రపౌత్ర=మనుమలు, కళత్ర=భార్య, బాంధవ=బంధువులు, పశు=పశువులు, గజ=ఏనుఁగులు, అశ్వ=గుఱ్ఱములు, ఆది = మొదలైన, సంపదలు=సంపత్తు, కలుగుచున్, పుడమిలో = భూమియందు, అన్నిసద్గుణంబులు చెలంగుచున్=ఏసద్గుణము లున్నవో, అన్నిగుణములు=ఆగుణము లన్నియును, ప్రాప్తించుచున్=వచ్చును.

తా. శ్రీరామహృదయమును చదువుచు నర్థవిచారము చేయుమహాత్ములకు ననేకజన్మములనుండి యార్జింపఁబడిన పాపములు హరించి పుణ్యములభివృద్ధియగును. ఆయుస్సు ఆరోగ్యము వృద్ధియై మహైశ్వర్యము కలిగి యిహలోకసౌఖ్యము సంపూర్ణముగఁ గలుగును. ధైర్యము కీర్తి ప్రతాపము బలము శమదమములు ఓర్పు నిష్కాపట్యము ధనము ధాన్యము సుశీలయగుభార్య విద్యావంతుఁడగుపుత్రుఁడు గజములు అశ్వములు మొదలగుసంపదలును ప్రాప్తించును. ఇంతయేల? భూమిలో నుత్తమము లనంబడునవి యేవి యేవి కలవో యవి యన్నియు నబ్బును.

క. శ్రీరామహృదయమును బ
ల్మారు నీక్షించు బుధసమాజంబునకున్
శ్రీరామతత్త్వసాక్షా
త్కారం బగుఁ గలుగుఁ బరమకైవల్యంబున్. 197

టీ. శ్రీరామహృదయమున్=శ్రీరామహృదయ మను నీచరిత్రను, పల్మాఱున్ = ఎల్లప్పుడును, వీక్షించు...నకున్-వీక్షించు = చూచునట్టి, బుధ = విద్వాంసులయొక్క, సమాజంబునకున్ = సమూహమునకు, శ్రీరా...రంబు - శ్రీరామతత్త్వ = శ్రీరాముని

యథార్థస్వరూపమురొక్క, సాక్షాత్కారంబు = ప్రత్యక్షమును (అనఁగా: అపరోక్ష జ్ఞానము), పరమకైవల్యంబుక్ = శ్రేష్ఠమగు మోక్షంబును, కలుగుక్ = దొరకును.

తా. ఈయితిహాసము మాటిమాటికి విమర్శించువిద్వాంసులకు ఆశ్రీరాముని యథార్థతత్త్వస్వరూపసాక్షాత్కారము గలిగి మోక్షము దొరకును.

క. ఆతతముగ నెఱిఁగించితి, సీతారామాంజనేయచిత్సంవాదం
బీతత్త్వామృతమాని ని, రాతంకసుఖాబ్ధి నోలలాడుము గిరిజా ! 198

టీ. గిరిజా = ఓపార్వతీ! ఆతతముగక్ = వివరముగా, సీతారా...దంబుక్ - సీతా=సీతకును, రామ=రామునకును, ఆంజనేయ = ఆంజనేయులకును, జరిగిన, చిత్సం వాదంబు=బ్రహ్మస్వరూపవిషయక మైనసంవాదమును, ఎఱిఁగించితిక్ = తెలియఁజేసితిని, ఈతత్త్వామృతముక్ = ఈబ్రహ్మతత్త్వమనెడు అమృతమును, ని=పానముఁజేసి, నిరా ...బ్ధిక్-నిరాతంక = ఆటంకములేని (అనఁగా: భంగములేని), సుఖాబ్ధిక్ = బ్రహ్మానంద సముద్రమునందును, ఓలలాడుము = మునుంగుము.

తా. కావున నోపార్వతీ! సీతారామాంజనేయులకుఁ గలిగినబ్రహ్మవిషయసంవా దము పరిపూర్ణముగాఁ దెలియఁజేసితిని. కావున నీవును ఈసర్వము నెఱింగి ఏవిఘ్నములు లేక పరమానందసముద్రమున నోలలాడుము.

అవ. కవి యీవిధముగా రాజయోగమునువర్ణించి యుపసంహరించుచున్నాఁడుఁ—

వ. అని పలికి యయ్యనాదిదంపతులు రామబ్రహ్మానందామృతరసపాన మదపరవశు లై యన్యోన్యాలింగనంబులు గావించి పరమసుఖైక స్వరూపు లై నిజచరణకమల సేవాసక్తులైన భక్తుల రక్షించుచుఁ బ్రకాశించుచుండి రంత. 199

టీ. అనిపలికి=ఇట్లుచెప్పి, అయ్యనాదిదంపతులు = ఆ యనాది సతీపతులు, రామ ...వశులై-రామబ్రహ్మ = రామపరబ్రహ్మరూపమగు, ఆనంద = ఆనందమనెడు, అమృత రస=అమృతమును, పాన = పానముచేయుంటచేత, పరవశులై = అస్వాధీనచిత్తులై (లేక నిశ్చేష్టులై), అన్యో...బులు-అన్యోన్య = ఒకరొకరియొక్క, ఆలింగనంబులు, గావించి= చేసి, పరమసుఖైకస్వరూపులై = పరమానందరూపులై, నిజ...చుచుక్ - నిజ = తమ యొక్క, చరణకమల = పాదకమలములయొక్క, సేవ=సేవయందు, ఆసక్తులై=ఆశగల, వారైన, భక్తులక్ = భక్తులను, రక్షించుచుక్, ప్రకాశించుచుండిరి. అంతక్=తర్వాత.

తా. కృతినాయకుఁడ వగునోమహాదేవాచార్యా! ఈవిధముగ నప్పరమేశ్వరుండు పార్వతికి సర్వము నుపదేశించెను. అప్పుడు బ్రహ్మానందరసమగ్నులై వారిరువురు ననన్యో

స్యాత్మలింగనములఁ గావించి సుతుష్టులైరి. తమపాదముల భక్తితో సేవించువారల కిష్టార్థముల నొసంగుచుఁ బ్రకాశించుచున్నాను.

అవ. ఈక్రిందిపద్యముచే కవి స్వాహంకారనిరాకరణపూర్వకముగ గ్రంథమును మొగించుచున్నాఁడు:—

మత్తకోకిల.—

నీవు నాహృదయాంబుజంబున నిల్చి భానుసికైవడిం
గేవలాత్మవివేకమున్ వెలిఁగించుచుం బరికింపఁగాఁ
బావనం బగు రాజయోగము పల్కితిం దగ శ్రీమహా
దేవ! సద్గురురాయ! కావుము దీని నీయిల రంజిలన్. 200

టీ. శ్రీమ...రాయ-శ్రీ = జ్ఞానవంతుఁడైన, మహాదేవ = మహాదేవుఁడను పేరు గల, సద్గురురాయ = సద్గురుశ్రేష్ఠా! నీవు, నాహృదయాంబుజంబునన్ = నాహృదయ కమలమందు, నిల్చి = ఉండి, భానునికైవడిన్ = సూర్యునివలె, కేవలా...కమున్ = కేవల=అద్వితీయమైన, ఆత్మవివేకమున్ = ఆత్మజ్ఞానమును, వెలిఁగించుచున్ = ప్రకాశింపఁ జేయుచు, పరికింపఁగాన్ = విచారింపఁగా, పావనంబు = పరిశుద్ధము, అగు రాజయో గము=అయినట్టిరాజయోగమును, తగన్ = ఒప్పునట్లుగా, పల్కితిన్ = వర్ణించిచెప్పితిని. (అనఁగాఁ గ్రంథముగా వచింపఁగలిగితిని), దీనిన్ =ఈగ్రంథమును, ఇయ్యిలన్ = ఈభూమి యందు, రంజిలన్ =అభివృద్ధిఁ బొందునట్లుగా, కావుము=రక్షింపుము.

తా. గురుశ్రేష్ఠుఁడ వగునోమహాదేవాచార్యా! నీవు నాహృదయమునందు నిలిచి సూర్యునివలె నామనఃకమలమును ప్రకాశింపఁజేయుచు నాత్మబ్రహ్మైక్యజ్ఞానమును ప్రకాశింపఁజేయించుండుటచే నీగ్రంథమును జెప్పఁగలిగితిని. కాని దీనియందు నా సామర్థ్య మేమియుం లేదు. దయచే దీనిని భూమిపై నభివృద్ధి నొందునట్లుగా రక్షింపుము.

అవ. 201-202-203 పద్యములచేఁ గృతిపతిని సంబోధించుచున్నాఁడు:—

శా. దత్తాత్రేయగురుస్వరూప! నిజభక్తాంతస్తమోదీప! స
చ్చిత్తానందకరానులాప! ఖమరుచ్చిత్రాంశువారూథప! ధీ
వృత్తిత్యాగకలాప! నివ్యసుఖసంవిద్వ్యాప! శుద్ధాత్మశ
శ్వత్తేజోభిమతాదిపాప! సుజనేష్టప్రాపకా! వ్యాపకా! 201

టీ. దత్తాత్రే...రూప - దత్తాత్రేయగురు = దత్తాత్రేయుండనెడుగురువే (ఈ యన మహాదేవాచార్యునిగురువు), స్వరూప = స్వరూపముగాఁ గలవాఁడ, నిజ...దీప -

నిజ=తనయొక్క, భక్త = భక్తులయొక్క, అంతః = హృదయమునందలి, తమః = అంధకారమునకు (అనఁగాఁ నజ్ఞానాంధకారమునకు), దీప = దీపమువంటివాఁడా (అనఁగా దానిని నశింపఁజేయువాఁడా), సచ్చి..లాప-సత్ = సత్పురుషులయొక్క, చిత్త = మనస్సులకు, ఆనందకర = ఆనందమును గలిగించునట్టి, అనులాప = వాక్యములు గల వాఁడా, ఖమరు...ర్భూప-ఖ = ఆకాశమునకును, మరుత్ = వాయువునకును, చిత్రాంశు = అగ్నికిని, వార్ = జలమునకును, భూ = భూమికిని, స = ప్రభువా! ధీవృత్తీత్యాగకలాప - ధీ = బుద్ధియొక్క, వృత్తి = వృత్తులకు (అనఁగాఁ కామక్రోధాదులను), త్యాగ=విడుచుటయే, కలాప = భూషణములుగాఁ గలవాఁడా నిత్య...ద్వ్యాప-నిత్య=శాశ్వతమైనట్టి, సుఖ=ఆనందరూపమైనట్టి, సంవిత్ = పరబ్రహ్మ రూప మగుజ్ఞానమునందు, వ్యాప=వ్యాపించియున్నవాఁడా (లేక జ్ఞానము నాత్మస్వరూపముగాఁ జెందినవాఁడా), శుద్ధా...పాప-శుద్ధాత్మ = నిర్మలమగు మనస్సుకలవాఁడా, శశ్వత్=అపరిమితమైన, తేజః = ఆత్మప్రకాశముచేత, అభిహత = కొట్టఁబడిన, ఆది= అనాదియైన (లేక మొదటినుండి వచ్చుచున్న) పాప = పాపము కలవాఁడా (లేక అజ్ఞానము గలవాఁడా), సుజ...ప్రాపకా-సుజన=సత్పురుషులయొక్క, ఇష్ట=ఇష్టమును, ప్రాపకా=కలుగఁజేయువాఁడా, వ్యాపకా=సర్వవ్యాపకుఁడా!

క. ప్రణవాత్మక! సదసత్కా,రణ! సంపూర్ణప్రభాభిరామ! సగుణ! నిర్గుణ! నిర్వికార! నారా,యణ! సీతారామగురుమహాదేవ! శివా!

టీ. ప్రణవాత్మక=ఓంకారరూపుఁడ!, సదసత్కారణ = నేత్రములకు గోచరములగు భూతములకును, అట్లు కాని వాయ్వాకాశములకును కారణభూతుఁడ!, సంపూర్ణ= సర్వపరిపూర్ణమయిన, ప్రభ = కాంతిచే, అభిరామ=మనోహరుఁడా! సగుణ = గుణవంతుఁడా!, నిర్గుణ = గుణరహితుఁడా!, నిర్వికార = పుట్టుక మొదలగు వికారములు లేనివాఁడా!, నారాయణ = పరబ్రహ్మస్వరూపుఁడా!, శివా = ఆనందస్వరూపుఁడా!, సీతారామగురుమహాదేవ-సీతారామ = సీతారామరూపుఁడవైన, గురుమహాదేవ = మహాదేవాచార్యా!

మాలినిః—

ఘనతరసువివేకా! కల్పితాశేషలోకా!
వినమితబుధలోలా! విశ్వవిఖ్యాతలీలా!
జననుతగుణతంత్రా! సర్వతంత్రస్వతంత్రా!
మునిసరసిజమిత్రా! మోక్షలక్ష్మీకళత్రా! 205

టీ. ఘనతర...వేకా-ఘనతర=మిగులశ్రేష్ఠమైన, సువివేకా = అపరోక్షజ్ఞానము గలవాఁడా, కల్పి...లోకా-కల్పిత = సృజింపఁబడిన, అశేష=సమస్తములగు, లోకా= లోకములు గలవాఁడా, విన...లోలా-వినమిత = నమ్రులైన, బుధ = పండితులయందు, లోలా=ఆసక్తిగలవాఁడా, విశ్వ...లీలా-విశ్వ = ప్రపంచమునందు, విఖ్యాత = ప్రసిద్ధమైన, లీలా = విలాసముగలవాఁడా, జన...తంత్రా-జన = లోకముచేత, నుత=స్తోత్రముచేయఁబడిన, గుణ=త్యాగము భోగము మొదలగుగుణములే, తంత్రా=పరివారముగాఁ గలవాఁడా, సర్వ...తంత్రా-సర్వతంత్ర=సమస్తశాస్త్రములందును, స్వతంత్రా=కర్తృత్వము గలవాఁడా! ('తంత్రం స్వరాష్ట్రచింతాయాం తంతువాయే పరిచ్ఛదే, యాగప్రయోగే సిద్ధాన్తే శాస్త్రే' అని రత్నమాలానిఘంటువు), ముని...మిత్రా - ముని=బుషులనెడి, సరసిజ = కమలములకు, మిత్రా=సూర్యుఁడైనవాఁడా! మోహ...కళత్రా-మోహలక్ష్మీ=మోహసంపదయే, కళత్రా=భార్యగాఁ గలవాఁడా!

గద్య. ఇది శ్రీమన్నారాయణమహాదేవగురుకరుణాకటాక్షవీక్షణవిమలీకృతనిజహృదయకమలకర్ణికాంత సందర్శితాఖండ సచ్చిదానందపరమైక స్ఫూర్తిపట్టాభిరామసీతారామమూర్తిపరశురామపంతుల లింగమూర్తిగురుమూర్తిప్రణీతం బైన శ్రీసీతారామాంజనేయసంవాదం బను యోగశాస్త్రంబున నమనస్క-యోగానుభవవిచారం బనునది సర్వంబును తృతీయాశ్వాసము.

ఇట్లు వెన్నెలకంటి సుందరరామశర్మచే రచియింపఁబడిన సీతారామాంజనేయ సంవాదతాత్పర్యము సమాప్తము.

శ్రీసీతారామాంజనేయసంవాదము

సంపూర్ణము.

చెన్నపురిః వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్ వారి
'వావిళ్ల' ప్రెస్సున ముద్రితము.—1953.